సీ. వేదాంతశాస్త్రముల్ వెదజల్లి విలసిల్లు
శంకరాచార్యుల శక్తితోడ
శబ్దాగమములెల్ల సాధించి నిపుణుడౌ
పాణినీయుల మహాప్రతిభతోడ
న్యాయశాస్త్రములెల్ల నయమొప్ప రచియించు
భాస్కరాదుల ప్రభావంబుతోడ
నాటకాలంకార నయగుణయుక్తుడౌ
కాళిదాసునిలసత్కళలతోడ

తే. గీ. నిన్ను నిర్మించె భారతీనేత గాక
అనుపమాద్వైత తర్కశాస్త్రాదులందు
ని ట్లపరిమితపాండిత్య మేరికుండు
ప్రథిత కల్లూరి వేంకటరామశాస్త్రి.

ఒకపండితుడు



ఉకారసంధివచ్చి 'నమ్మకిటు' అని యయ్యెను. 'నమ్మకుమిటు' అనులోపములేని రూపాంతరము కూడనుండును.

49. సూ—ఆమ్రేడితంబు పరంబగునపుడు మధ్యమపురుషము డుక్కులకు లోపంబు విభాషనగు

ఉండుము ... ...ఉండుము ... ... { ఉండుండుము / ఉండుముండుము

కొట్టుఁడు... ... కొట్టుఁడు ... ... { కొట్టుకొట్టుఁడు / కొట్టుఁడుకొట్టుఁడు

వ్యా.—ఆమ్రేడితము పరంబగునపుడు మధ్యమపురుషమునందలి యేకవచనమువర్ణకంబునకును, బహువచనమైన డుక్ వర్ణకమునకును, లోపము విభాషగా నగును. ఉదా. 'ఉండుము + ఉండుము' ఇచ్చట నామ్రేడితమైన రెండవ 'ఉండుము' పరంబగునపుడు మొదటి 'ఉండుము'లోని మువర్ణకమునకు లోపమువచ్చి, ఉకారసంధి కలిగి 'ఉండుండుము' అనియయ్యెను. విభాషయనుటచే మువర్ణకము లోపింపనియప్పుడు 'ఉండుముండుము' అనియుండగలదు. 'కొట్టుకొట్టుఁడు, కొట్టుఁడు కొట్టుఁడు' అనునపుడు మధ్యమపురుషబహువచనడుక్ వర్ణకమునకు వైభాషికలోపంబు గలిగి రూపద్వయంబు సిద్ధించెను. 'డుక్' తెల్పగాని 'జిత్తుపిట్లను ప్రాగ్వర్ణకంబగు' అను తత్సమపరిచ్ఛేదములోని పంచాశీతమైన సూత్రముచే సద్ధించును డుక్ వర్ణకమునకు ముందువచ్చెను. నలుబది యేడవసూత్రమును నీసూత్రము అపవాదము కాఁబట్టి బాధించెడిని. అపవాదమనఁగా సామాన్యసూత్రమునకన్నఁ బ్రబలమైన లక్ష్యంబులయందుఁ బ్రవర్తించునది.

50. సూ—విసర్గంబునకనుకరణంబున లోపంబగు.

వర్ధతాంశ్రీః-అనియె-వర్ధతాంశ్రీయనియె॥

వ్యా.—విసర్గమునకు (ః) అనుకరణపు (కథనము) చేర్చిచెప్పునప్పుడులోపం

[illegible]. [illegible] '[illegible] + అనిరమ' [illegible] 'అనిరమ' అనునప్పుడు 'అను కారణప్రయుక్తము [illegible] (అనుకృతా[illegible]) + అనిరమ' అయినది. [illegible] [illegible] [illegible] ([illegible]) + [illegible] + అనిరమ) అనుకరణము [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] 'అను' [illegible]. ([illegible] [illegible] [illegible]).

51. సూ—అనుకృతిపదసంస్కృతముతుదియత్వనకారత్వము విభాషనగు.

తుష్యంతమః ... ...అని ... ... { తుష్యంతమహాయని / తుష్యంతమయని

ఈకార్యముల్లాంటివో [illegible] ! గతానుగతికో లోకో యటంచు॥

వ్యా.—అనుకరణమందు [illegible], అనుశబ్దముయొక్క [illegible] అకారమునకు [illegible]కారము విభాషగా నగు. [illegible]. [illegible] + [illegible] [illegible], అను వాని [illegible] [illegible] [illegible] ఉంచి [illegible] అకార[illegible] [illegible]. సంధిలేమి [illegible] ([illegible] + [illegible] + [illegible]) [illegible] [illegible] [illegible], అనుకరణము [illegible]. సీ. గీ, [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] గాని పరా-త్రి, నొ. (సూ. వ్యా.) [illegible] ([illegible]) [illegible] [illegible]. అనగా [illegible] [illegible] [illegible] [illegible] యర్థము. ఉదా. [illegible], సంస్కృతభాషలో "గతానుగతికోలోకః" అని [illegible] [illegible] ననుకరణంబు

సందు లోపంబుగలిగి విసర్గంబునకు ముందున్న కకారంబుమీఁది అకారంబునకు ఓత్వంబు గలిగెను. నమశ్శబ్దము కొంటియే కాకుండ నిట్టి ఓకారాంత ప్రయోగంబులు విరళంబుగా నుండవచ్చును.

52. సూ.—అనుకరణంబునం దపదాదిహల్లునకు ద్విర్వచనంబగు.

కింతత్ ... ... అనియె ... ... కింతత్తనియె
కస్త్వమ్ ... ... అనియె... ... ...కస్త్వమ్మనియె

వ్యా.—అనుకరణమునందుఁ గడపటిహల్లునకు ద్విత్వమువచ్చును. ఉదా. 'కింతత్ + అనియె' ఇచ్చటఁ గడపటిహల్లు 'తత్' అనుదానిలోని రెండవతకారము దానికి ద్విత్వమువచ్చి 'కింతత్తనియె' (కింతత్ + త్ + అనియె) అనియయ్యెను. 'కస్త్వమ్మనియె' ఇచ్చటఁ గడపహల్లు మకారము దీనికి ద్విత్వము పూర్వమునందుంబలెఁ గలిగెను. 'శా|| జ్ఞాతిశ్రేష్ఠ నలేనకిమ్మనాడి వాచారూఢిసత్యమ్ముగన్' వసు. 3 ఆ 'శా|| ఆత్మార్థంపృథివీంత్యజేదితి వచస్సాక్ష్యం బ్రుతంబే నృపా' కాశీఖండము.

53. సూ.—అనుకరణంబునం దహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు.

దాసోహమ్ ... ...అనె ... ... { దాసోహమ్మనె / దాసోహమనె }

తత్కర్తవ్యమ్ ... అనె ... ... { తత్కర్తవ్యమ్మనె / తత్కర్తవ్యమనె }

వ్యా.—అనుకరణమునందు 'అహమ్' మొదలైనశబ్దముల మకారమునకు ద్విత్వము విభాషగానగును. ఉదా. 'దాసోహమ్ + అనె' ఇచ్చట 'అహమ్' అనుదానికి 'అను' ధాతువు పరముకాఁగా మకారమునకు ద్విత్వమువచ్చి 'దాసోహమ్మనె' (దాసోహమ్ + మ్ + అనె) అను రూపముకలిగెను. విభాషయగుటచే ద్విత్వముకలుగక

'వాసోహమనా' అను మాముడిచేని రూపముగూడఁ గలదు. ఇట్లే తత్కర్తృవ్యా కర్తా, తత్కర్తృవ్యమనా, మొదలైనవి.

54. సూ—ఉదంతనామంబునకనుకరణంబునందు వుగాగమంబగు.

ఇయంధేనుః ... ...అనె ... ...ఇయంధేనువనె ॥

అనుకృతినిడుదలగుఁగుఱుచ యగునని యొకండువలికెనది ని రాకరంబు। దుర్బలస్యబలం రాజాయనవినవే.

వ్యా.—హ్రస్వోకారము (హ్రస్వ + ఉకారము;) అంతమందుఁగలనామవాచకములకు అనుకరణమునందు వుగాగమంబు గలుగును. అనఁగా కిత్తుకావున ఉకారంబునకు నంతాగమంబుగా వచ్చును. ఉదా. 'ఇయంధేనుః + అనె' ఇచ్చట నేఁబదియవ సూత్రమునఁ 'ధేను' శబ్దముయొక్క విసర్గము లోపింపఁగాఁ బకృతసూత్రంబున వకారమంతాగమంబుగావచ్చి 'ఇయంధేనువనె, (ఇయంధేను + వ్ + అనె) అనురూపము సిద్ధించెను. (సూ. వ్యా.) అనుకరణమందు నిడుదకు, (దీర్ఘమునకు) కుఱుచ (హ్రస్వము) గలుగునని యొక్కఁడుచెప్పెనుగాని యది నిరాకరము (నిష్ప్రమాణము!) ఉదా. దీర్ఘాంతము సంస్కృతఇచ్చట 'రాజా' అను రాజాయనవినవే' (దుర్బలస్యబలం రాజా లోఁ (బ) మైకనవనము. ఇట్టి దీర్ఘంబులకు హ్రస్వంబు గలుగదు.

55. సూ.—వాక్యావసానంబునసంధిలేమిదోషంబుగా దని యార్యులంద్రు.

సత్యముసర్వశ్రేయము - అదిలేనిచోసర్వధర్మములు వ్యర్థము లు ॥ ఇట్లుసంధి విరహంబు కావ్యంబులం బాదాంతమందచూపట్టెడు

వ్యా.—వాక్యసమాప్తియైనపుడు సంధిలేకపోవుట దోషముకాదని పెద్దలందురు. ఉదా. సత్యము సర్వశ్రేయము—అదిలేనిచో సర్వధర్మములు వ్యర్థములు. 'శ్రే

యము + అని' ఇచ్చట ఉకారమునకు నిత్యసంధి విధించినను, వాక్యాంతముగనుక సంధిలేకపోవుట దోషముగాదని యభిప్రాయము. ఇట్లు సంధిలేకపోవుట పద్యకావ్యములలో పాదపరిసమాప్తియందును గనఁబడుచున్నవి. పద్యకావ్యములలోఁ బద్యములోని వాక్యాంతమందు సంధియేయుండవలెనుగాని పాదాంతమందుంబలె లేకపోఁగూడదు. మూలంబులో ఉకారంబునకే సంధిరానియందులకు నుదాహరణము చూపంబడెనుగాని తక్కిన యికారాదులకుఁ గూడ సంధిలేకపోవచ్చును. 'గీ॥ పడగనున్న హనుమ భయవిహ్వలుఁడు గాఁడు। అరదమునకు సూతుఁడచ్యుతుఁడు' 'గీ॥ సర్వతీర్థాభిగమనంబు సర్వవేద। సమధిగమము సత్యంబుతో సరియుఁగావు। ఎఱుఁగుమెల్ల ధర్మములకు నెందుఁబెద్ద। యందురిసత్యంబు ధర్మజ్ఞులైనమునులు' భార. ఆది. 4ఆ. ఇత్యాది బహుప్రయోగంబు లీసూత్రంబుచే సాధితంబులయ్యె కొందఱు 'విహ్వలుఁడుగాఁడు-అరద' అని పద్యంబులో నున్న 'విహ్వలుఁడు' శబ్దంబు పూర్ణబిందుయుక్తముగా వచించి గణభంగంబు సవరించుకొనుచుఁ బద్యంబులయందును సంధి నిత్యంబుగా రావలయునేకాని భయవిహ్వలుండుగాఁ డరదమునకు) సంధివిరహంబుకూడదని వక్కాణించెదరు. ఇట్టిచోట్లను యథేష్టసంధి నన్నయభట్టారకాదుల మతమందు నిర్వివాదంబుగాన మతాంతరుల యభిప్రాయంబు ప్రామాదికంబని ద్వితీయోదాహరణంబుచే నైన నూహింపవలయును.

ఇదిసంధిపరిచ్ఛేదము.

తత్సమపరిచ్ఛేదము

సంస్కృత శబ్దంబు తెలుంగు ప్రత్యయంబులను బొందునప్పుడు వికారాగమాదులను బోధించుభాగము తత్సమపరిచ్ఛేదము.

డుమువులు ప్రథమ ॥ 1 ॥ నువర్ణంబుద్వితీయ ॥ 2 ॥ చేతతోడతృతీయ ॥ 3 ॥ కొఱకుకయిచతుర్థి ॥ 4 ॥ వలనకంటెపట్టిపంచమి ॥ 5 ॥ కుయొక్కలోపలషష్ఠి ॥ 6 ॥ అందునసప్తమి ॥ 7 ॥

1 సూ—డు, ము, వు, లు, ప్రథమ.
2 సూ—నువర్ణకంబు ద్వితీయ.
3 సూ—చేత, తోడ, తృతీయ.
4 సూ—కొఱకు, కై, చతుర్థి.
5 సూ—వలన, కంటె, పట్టి, పంచమి.
6 సూ—కు, యొక్క, లోపల, షష్ఠి.
7 సూ—అందు, న, సప్తమీవిభక్తి.

'డు, ము, వు, లు ప్రథమావిభక్తి,' అనుసూత్రము మొదలు 'అందు, న' సప్తమీవిభక్తి అను నేడవ సూత్రము, మూడుకు సుల భంబౌగావున వివరింపఁబడలేదు.

8 సూ—తృతీయాదులకు నుగాగమంబగు.

రామునిచేతను - రామునితోడను - రామునికొఱకును - రామునివలనను - రామునికంటెను - రామునకును - రామునియందును.

వ్యా.—తృతీయమొదలు సప్తమివఱకు విభక్తులకు నువర్ణకంబంతాగమంబగును ఉ. రామునిచేతను. ఇచ్చటఁ బైసూత్రముచేఁ గడపట నుకారము వచ్చినది. ఇట్లే తక్కినయుదాహరణంబులలో విభక్తి తుదనుకారమాగమంబని తెలియఁదగినది.

9 సూ—కయిపట్టియొక్కలకు నుగాగమంబు లేదు.

రామునికయి - జ్ఞానముఁబట్టి - రామునియొక్క.

వ్యా.—'కయి, పట్టి, యొక్క, వీనికి నెనిమిదవసూత్రంబుచే నుగాగమంబు ప్రాప్తింప నీసూత్రంబుచే నిషేధింపఁబడియె. కాన 'కయి, పట్టి, యొక్క, ఇయ్యవి విభక్తులలోఁ గలవని యెఱుంగునది. కావున 'కయిని, పట్టిని, యొక్కను' అని

పదచ్ఛేదాదికాలములయందు నకారాంతంబులుగా నుచ్చరింపఁ గూడదు. ఉ. రామునికయి, మొ.

10 సూ.—చేతతోడలోపలవర్ణకంబుల ప్రథమాక్షరంబులు వైకల్పికంబుగా శేషించు.

ప్రత్యయంబువర్ణకంబని ప్రాచీనులువ్యవహరింతురు.
రామునిచే - రామునితో - వనములలో.

వ్యా.—'చేత, తోడ, లోపల' అను నీవర్ణకములయొక్క మొదటియక్షరములు మిగిలి 'చే' ఇత్యాదులగును. ఎనిమిదవసూత్రంబుచే నుగాగమంబువచ్చి 'చేను, తోను, లోను' ఇత్యాదికముగా నగును. వైకల్పికమనుటచే 'చేతను' ఇత్యాదులు పక్షమునవగునని యెఱుఁగునది. ప్రత్యయంబునకు వర్ణకంబనుసంజ్ఞ తెలుఁగు వ్యాకరణంబునందే వ్యవహరింపఁబడును. ఉ. రామునిచే. మొ.

11 సూ.— డుమువునలేక వచనంబులు.

ఏకత్వసంఖ్యను బోధించుప్రత్యయం బేకవచనంబు. రాముఁడు - సోముఁడు - వనము - ధనము - ధేనువు - భానువు॥

వ్యా.—'డు, ము, వు, న' అను వర్ణకంబులేకవచనంబులు. ఈవర్ణకంబుల వలనఁ బదార్థమొకటియై యున్నయట్లు బోధింపఁ బడును. ఉ. రాముఁడు, వనము, ధేనువు, మొ. నవర్ణకంబునకు నుదాహరణమ్ము పుస్తకంబునందియ్యఁ బడలేదు. నకారము సప్తమీవిభక్తి. ఉ. గృహమున.

12 సూ.—లువర్ణంబు బహువచనంబు.

బహుత్వసంఖ్యనుబోధించుప్రత్యయంబుబహువచనంబు॥

రాములు - సోములు - వనములు - ధనములు ధేనువులు - భానువులు

వ్యా.—'లు' అను వర్ణకంబు బహువచనము. అనఁగా ననేకపదార్థములను బోధించు నట్టి ప్రత్యయము బహువచనము. ఉ. రాములు. మొద. ఈసూత్రంబున లువర్ణంబని యున్నది. లువర్ణకంబనుట యుక్తంబు.

13 సూ.—తక్కినవి యుభయంబులు.

మిగిలినప్రత్యయము లేకత్వ బహుత్వములకు బోధకములనియర్థము॥ వనమును - వనములను - వనముచేతను - వనములచేతను - వనముతోడను - వనములతోడను.

వ్యా.—'మిగిలినవర్ణకంబు లేకవచనంబును, బహువచనంబును, బోధించునవి. అనఁగా 'డు, ము, వు, న' అను వర్ణకంబులునక్క మిగిలినద్వితీయావిభక్తియొక్క వర్ణకంబైన 'ను' మొదలయినవి యేకవచనంబునందును, బహువచనంబునందును గలుగునని భావము. ఉదా. వనమును. బహు. వనములను. ఇచ్చట 'ను' అను ద్వితీయావిభక్తి వర్ణకంబేకవచన బహువచనంబులయందు వచ్చినది. ఇట్లే వనముచేతను, వనములచేతను, మొదలైనవి.

14 సూ.—ఓయామంత్రణంబునందగు.

ఓయనుశబ్దము సంబోధనంబునందగుననియర్థము - ఇదిసంబోధ్యవాచకంబునకు ముందే ప్రయోగింపంబడును - ఓశబ్దంబుతోఁ బంగియుసంబోధ్యవాచకంబు ప్రయోగింపవచ్చును - ఓరాముఁడ - ఓరాములార - రాముఁడ - రాములార.

వ్యా.—'ఓ' అనునది పిలుచుట (ఆమంత్రణంబున) యందుఁ గలుగును. అనఁగా 'ఓ' యనుశబ్దంబు సంబుద్ధిపదంబునకు నుపయోగింపఁబడును. ఆయుపయోగించుటలోఁ బిలువఁ దగినపదార్థములఁ జెప్పునట్టిపదంబునకు (సంబోధ్యవాచకంబునకు) ముందుపయోగింపఁబడును. (మూ వ్యా) ఓశబ్దమువిడిచిపెట్టియు (తోఁ బంగియు) సంబోధ్యవాచక ముపయోగింపవచ్చును. ఉ. ఓరాముఁడ. ఇచ్చట రాముఁడు సంబోధ్యుఁడు

గనుక ఓశబ్దము రామశబ్దంబునకుముందు ప్రయోగింపఁబడ్డది. రాముఁడ. ఇచ్చట ఓ' శబ్దము లేకుండఁ బ్రయోగింపఁబడ్డది. ఇట్లే బహువచనమందు. ఉ. ఓరాములార ౹ రాములార.

15 సూ— ఓశబ్దంబునకుం బురుషనీచ స్త్రీపురుషామంత్రణంబులందు యి సి రి వర్ణంబులు విభాషనంతాగమంబులగు.

ఓయి రాముఁడ - ఓరాముఁడ - ఓసిదుష్టురాల - ఓదుష్టురాల ఓరిదుష్టుఁడ - ఓదుష్టుఁడ.

వ్యా.— 1 పురుషామంత్రణంబునందును, 2 నీచ స్త్రీయామంత్రణంబునందును, 3 నీచపురుషామంత్రణంబు నందును, క్రమంబుగ 1 'యి' 2 సి, 3 రి' అనువర్ణంబులు ఓశబ్దంబునకు విభాషనంతాగమంబులగును. ఉ. ఓయి రాముఁడ ఓరాముఁడ— ఓసి దుష్టురాల-ఓదుష్టురాల. ఓరిదుష్టుఁడ. ఓదుష్టుఁడ. ఈ విభాషయనుటచే 'యి, సి, రి వర్ణంబులు లేకయుఁ గేవలమోకారంబుతోఁ బై యుదాహరణంబులు పక్షంబునఁ జూపఁబడినవి.

16 ఓరి యోసి మైత్రియందుం గలవు.

ఓరిచిన్నికృష్ణ - ఓసిముద్దుబాల॥ ఓయి మొదలయినవానికి స్వతంత్రప్రయోగముంగలదు ॥ సంగతియేమోయి ॥ ఓసిపోవే ॥ ఓరోరి యింకెందుఁబోవచ్చు ॥ వీనికిదీర్ఘంబుంగలదు ॥ ఓయీవిప్రకులావతంస ॥ ఓరీదుష్టనిశాటులార ॥ ఓసీననుఁ జెనకరాకు.

వ్యా.— 'ఓరి, ఓసి' అనునవి స్నేహమందుపయోగింపఁబడుఁగలవు. అనఁగా నీచత్వమందే కాక స్నేహమందును, పురుషులకు 'ఓరి' అనునదియు, స్త్రీలకు 'ఓసి' అనునదియు నుపయోగింపవచ్చునని భావము. పురుషునకు- ఓరిచిన్నికృష్ణ. స్త్రీకి- ఓసిముద్దుబాల. ఓయి మొదలైన వానికి సంబుద్ధి పదము లేకుండఁ బ్రయోగంబుగలదు.

ఉ. సంగతియె యేమాయి (ఏమాయీ! సంగతియే? = సంగతేమి?) మొ. 'ఓయి' ఇత్యాదుల యికారంబునకు దీర్ఘంబును గలదు. ఉ. ఓయీ ప్రియా ... ఇట్లే మిగిలినవి. స్త్రీలింగములైన సంబోధ్యవాచకముల తుదను 'రో' అను నవ్యయంబు గానంబడి యెడి. (తత్సమంబైన రీశబ్దంబు సనార్థకంబు.) ఈరోశబ్దంబు హ్రస్వాంతంబును న య్యెడిని- చ. 'కమలపత్రనేత్రరో వనమునగా కలయొక్కటి కంటివే సఖా' ప్రభా-1ఆ. చ. రమణిరో ధృతుల్యలంపు నపరాధము గద్దినదాయనల్ ... | తమ్ముడలహాసి యుగ్రతరశాసనముం దెగవేయఁడు' భాగ-4 స్కం. సంబోధ్యవాచకంబులైన దేశ్య స్త్రీవాచక స్త్రీసమశబ్దంబులపైని సేకత్వంబున 'కాన' అను శబ్దంబులును, 'అల' అనునవ్యయంబును, సంబుద్ధిద్యోతకంబులుగా నుపయోగింపఁబడును, కాని 'అల' 'కాన' శబ్దంబులు నామవాచకంబులకన్నను మాత్రము ప్రయోగంబులుగాఁ బ్రయోగంబును అపూర్వము. సప్తమిప్పుడు. తే. గీ. ధన్యపతి దేవతాచారపరమపుణ్య! ... కాన. నై-7 ఆ. మానామికాన, 'సా. 1ఆ. సీ. ... సుదతన్న ధర్మమన్నఁ బ్రాణనాథుండు సుమ్మనూయన్నకాన, కవిజ- 9ఆ. ఉ. అక్కట కన్యకాత్వమిటు లాంఛితమైన నకాలంబనే! ఇక్కడి మాలువన్న, ... 2ఆ. 'అల' అనునది దీర్ఘాంతంబును నయ్యెడిని. క. 'ప్రేలెడు వెంగ్రలి ... సుదతుల యమాంఛు దొప్ప దొప్పున నోకి | నేల నడిచికొను కిలప్రలి ... నన్నలాయని యొల్లుక, ఉ- ... 4ఆ.

(17) సూ. తిర్యగ్జడభిన్నంబులును వానివిశేషణంబులును మహత్తుల నంబడు.

తిర్యక్కులనఁగాఁ బశుపక్ష్యాదులు - జడములనఁగా నచేతనములు.

వ్యా.—స్త్రీలును, తిర్యక్కులును, (పశువులు, పక్షులు) జడములును, (చల నము లేనివి) గాక తక్కిన పదార్థములును వానివిశేషణంబులును, మహత్తులనంబడు. అనఁగా—స్త్రీలు, పశువులు, పక్షులు, గమనహీనములైనవస్తువులు మొదలైనవి యమహత్తులనియుఁ, బురుషవాచకంబులును, వానివిశేషణంబులును, మహత్తులనియు, భావము. స్త్రీలకుఁ బ్రత్యేకముగా మహాతి యనియుం గలదు.

18 క్లీబంబులు మిత్రాదులు మహద్వాచకంబులు విభాషం బుంలింగతుల్యంబులగు.

మిత్రశరప్రధానపాత్రాదులు మిత్రాదులు॥

వ్యా.—నపుంసకలింగంబులగు మిత్ర, మొదలైన మహద్వాచకశబ్దంబులు విభాషగాఁ బుంలింగంబులతో సమానంబులగు. అనఁగా మిత్ర, మొదలైనశబ్దంబులు మహద్వాచకంబులు సంస్కృతంబునందు నపుంసకలింగంబులు. వీనిని దెనుఁగులోనికి నుపయోగించునపుడు డుమంతకము చేర్చి పుంలింగంబుగాను, మువర్ణకంబుచేర్చి నపుంసకలింగతుల్యంబుగాను, నుపయోగింపవచ్చును. ఉ. మిత్రుఁడు, మిత్రము. సూత్రములోని నపుంసకలింగమని చెప్పుటచేత మిత్ర, శబ్దము సూర్యపరమైనపుడు మిత్రుఁడనియు, మహత్త్వనిచెప్పుటచేత, "సింగంబు మిత్రము గజంబు కంబు" అనునప్పుడు మిత్రుఁడనియు, నుపయోగింపఁ గూడదని తెలిసికొనవలెను. మిత్ర, శర, ప్రధాన పాత్ర, అను నీశబ్దంబులకు మిత్రాదులని పేరు. ముఖ్యము మిత్రాదిశబ్దంబులకు రూపద్వయంబని ముప్పదితొమ్మిదవసూత్రము క్రింద నుదాహరింపఁబడ్డది. శర శబ్దంబునకు శరము, అనియు రూపాంతరంబుగలదు. గృహవాచకశరశబ్దంబు సర్వదా మువర్ణకాంతంబై యుండును. తే॥ గీ॥ "ఇంకనైన నన్ను నేల గూర్పింపవు! నాకు శరణము నా నయనము, భార - ౩౨-౨౩. పక్షులింగలమిత్రాది శబ్దంబులకుఁ బ్రయోగంబులు గలిగినను బ్రయోగింపఁ బడవయ్యె.

19 సూ.— ఇత్తులకు నుమాద్యంబగు.

ఇకారమిత్తుగాఁగలదానికి ముందు బిందువు వచ్చునని యర్థము. కార్యార్థము ప్రత్యయాదులందు నిబద్ధమయి ప్రయోగించునపుడు మాత్రం బగు వర్ణమిత్తునాఁబడు - ఉదాహరణము మీఁద స్పష్టంబగు.

వ్యా.—ఇకారము, ఇత్తుగాఁగలదానికి ముందు బిందువు గలుగును. ఇత్తనఁగా కార్యనిమిత్తము ప్రత్యయములు మొదలైనవానియందుఁ గూర్పఁబడ్డ లక్ష్యమునం

ను విడిచి చెప్పఁబడినవి కొన్ని. [illegible] శబ్దంబులకుం జెప్పఁబడిన [illegible].

20 సూ—డుమ్వర్ణకంబగు ప్రకృతియందు [illegible] స్పష్టము.

వ్యా—డుమ్, అనునది ప్రకృతియందు [illegible].

21 సూ—పుంలింగంబయి మహద్వాచకంబయిన నామంబు ప్రథమయం దత్వంబున కుత్వంబగు.

నామంబులు: గోత్ర ప్రాతిపదికము - సిద్ధ - రామ - భార్గవ - రామచంద్ర - డుమ - ఇత్యాది ప్రాతిపదికములు ! సిద్ధ - రాము - భార్గవు - రామచంద్రుడు ॥

వ్యా—పుంలింగమై (శబ్దంబు) మహత్తును జెప్పునట్టి నామవాచకములకు కడపటి అకారంబునకు ఉకారంబు వచ్చును. ఉదా. సిద్ధ, సిద్ధు - రామ, రాము, ఇత్యాదులు.

22 సూ—పుంలింగమగు మహద్వాచకమునకు డుఙ్గగు.

ఇచ్చట మహత్తును దానియందు జకారము ఇత్తుగాపున జిత్తు బిందుపూర్వంబగునను సూత్రముచేత డుప్రత్యయమునకు ముందు సున్న వచ్చును పిమ్మట జకారము లోపించును ॥ ఉ ॥ సిద్ధుఁడు - సిద్ధుండు - రాముఁడు - రాముండు - భార్గవుఁడు - భార్గవుండు॥

వ్యా—పుంలింగంబైన మహద్వాచక శబ్దంబునకు డుజ్, అగును. ఇచ్చట డుజ్ అనుదానియందలి జకారం బిత్తుగనుక 'జిత్తుబిందుపూర్వంబగు' అను పందొమ్మిదవ సూత్రంబుచే డుప్రత్యయంబునకు ముందు బిందువువచ్చి పిమ్మట జకారము లోపించును. ఉదా. సిద్ధుఁడు, రాముఁడు, భార్గవుఁడు, ఇత్యాదులు. ఇచ్చట నియమవిధియొకండు [illegible] సూ

త్రింబున 'డిథ' శబ్దంబునకు ఊకారమువచ్చి 'డిథు' అని కాఁగా నీసూత్రింబున బిందువు ముందుగలిగిన దువర్ణకమువచ్చి 'డిథుఁడు' అనిఁగానగు. తరువాత హ్రస్వము మీఁద నున్న యుకారమున్న నిఁడుకున్న యుడును' అను సత్రమిచ్చ్య సంజ్ఞాపరిచ్ఛేదమందలి పదునాల్గవ సూత్రింబున 'డిథుండు' అని యగును. రాముండు మొదలైన వానికి గ్రహింపవలెను.

23 సూ.— మహాంతంబునకు ద్వితీయాద్యేకవచనంబు పరంబగునప్పుడు నిగాగమంబు సర్వత్రవిభాషనగు.

రామునిని — రాముని - రామునిచేతను - రాముచేతను - రాము నికిని - రామునకును ॥ సర్వత్రయనుటనగాగమ బాధనార్థము॥

వ్యా.— మహాంతంబనఁగా 'ము' అను ప్రథమావిభక్తి యుండుటకు యోగ్యమైన 'డిథు - రాము - మన' ఇత్యాదులు. ఇట్టి శబ్దంబునకు ద్వితీయావిభక్తి మొదలైనవాని యేకవచనంబు పరంబగునప్పుడు 'ని' అనునది యెల్లెడలను (అన్నివిభక్తుల యందును) విభాషగా నగును. ఉ. రామునిని- రాముని. రామునిచేతను- రాము చేతను. రామునికిని- రామునకును. ఇ. ఇచ్చట నికారము విభాషయనుటచే 'రామునిచేతను' 'రాముచేతను' అనియును చెప్పవచ్చును. 'సర్వత్ర' అని చెప్పుటచేత నిరువదియాఱవ సూత్రింబున షష్ఠీవిభక్తియందే విధింపఁబడిన నగాగమంబును సయి తము వికల్పంబుగా బాధింపవలెనని భావము. ఉ. రామునకును- రామునికిని. 'రాము నిని' ఇచ్చటఁ బ్రక్రియ సుబోధముగాఁ వ్రాయఁబడును. అకారాంతమైన 'రామ' శబ్దంబు ఇరువదియొక్కట సూత్రింబున 'రాము' అగును. ఇది మహాంతంబు గావున ద్వితీయైకవచనంబు పుట్టి 'రాము + ను' ఇట్లుండును. ఇరువదిమూఁడవదగు నీసూత్రింబున నువర్ణకంబునకు ముందు నిగాగమంబువచ్చి 'రాము + ని + ను' అగును. ఇటవక్ష్యమాణం బైన 'ఇకారంబు మీఁది' అను నిరువదియాఱవసూత్రంబున నిగాగమంబుయొక్క యి కారము తరువాతనున్న ద్వితీయావిభక్తి నువర్ణకంబునకు నిత్యంబు వచ్చి 'రామునిని' అగును, నిగాగమంబు విభాష గావున రానిపక్షమందు 'రాము + ను' ఇట్లుండఁగా,

డుమంతంబు మీఁది, అను నిరువదియేడవసూత్రంబున సువర్ణకంబునకు నిత్యంబుగ శ్రీ రాముని, అగును. ఇట్లే నిగాగమ వికల్పంబుచేతఁ దృతీయాదివిభక్తులయందుఁ గూడ రూపద్వయం బేర్పడును.

24 సూ — అనుదంతంబగు తెనుఁగుటుమంతమునకు నిగాగమము నిత్యముగా నగును.

మగనిని - మగనిచేతను - మగనికిని ॥ అనుదంతంబను పర్యుదాసముచేత - తమ్మునిని - తమ్ముని - తమ్మునిచేతను - తమ్ముచేతను ॥ అల్లునిని - అల్లుని - అల్లునిచేతను - అల్లుచేతను ॥ బల్లిదునిని - బల్లిదుని - బల్లిదునిచేతను - బల్లిదుచేతను - ఇత్యాదులందునిగాగమంబు పాక్షికంబనియెఱుంగునది॥

వ్యా.— హ్రస్వోకార (హ్రస్వ + ఉకార) మంతమందులేని తెనుఁగుటుమంతంబులకు నిగాగమము నిత్యముగా నగును. ఉ మగనిని- మగనిచేతను- మొ. మగ, ఇది యుకారము తుదలేని టుమంతంబు దీనికి ద్వితీయైకవచనము చేర్పఁగా మగ + ను, అని యగును. ఈయిరువదినాల్గవ సూత్రంబుచేత సువర్ణకంబునకు ముందు నిగాగమంబు నిత్యంబుగానయి మగని + ను, ఇకారంబు, అను నిరువదియాఱవసూత్రంబుచే నువర్ణకంబున కిత్వంబువచ్చి మగనిని, అగును. ఇట్టి శబ్దంబులయందు నిగాగమంబు నిత్యంబుగాన మగనిచేతను, ఇత్యాది తృతీయాది విభక్తులు నిగాగమంబుతోఁ గూడికొన్నవై యొక్కొక రూపంబుతోనే యుండును. నిగాగమంబువిడిచి మగచేతను, ఇత్యాదికముగాఁ బ్రయోగింపఁ గూడదు. (మూలము) అనుదంతంబను పర్యుదాసముచేత, "తమ్మునిని, తమ్మునితమ్మునిచేతను, తమ్ముచేతను, అల్లునిచేతను, అల్లు చేతను" ఇత్యాదులందు నిగాగమంబు పాక్షికంబని యెఱుంగునది. (వ్యా.) పర్యుదాసప్రసజ్యప్రతిషేధంబులకు లక్షణము— శ్లో॥ ప్రసజ్యప్రతిషేధోయం క్రియయా సహయత్రనఞ్। పర్యుదాసస్సవిజ్ఞేయో యత్రోత్తరపదేననఞ్, అర్థము నషేధార్థకమైననకారము క్రియతో నన్వయించినచోఁ బ్రసజ్యప్రతిషేధమనంబడు. ఉ. రాముఁడు బ్రాహ్మణుం

డుకాఁడు. ఇచ్చట (కాఁడు, అనుక్రియతో నిషేధము సంబంధించినది కావున రాముఁడు బ్రాహ్మణజాతిలోనివాఁడు కాఁడనియుఁ, దక్షిణవర్ణంబులలో నెవర్ణస్థుఁడో యనియు, భావము తెల్పును. నిషేధార్థము (క్రియతో నన్వయింపక) సమాసంబులోని యుత్తరపదంబుతో నన్వయించినప్పుడు పర్యుదాసంబు నాఁబడు. ఉ. రాముఁడబ్రాహ్మణుఁడు. ఇచ్చట రాముఁడు అబ్రాహ్మణుఁడు, అనఁగా జాతిమాత్రంబుచే బ్రాహ్మణుఁడైనను కొన్ని గుణంబులచే బ్రాహ్మణోచితంబులకు భిన్నుఁడని చెప్పఁబడినవాఁడని భావము. నిషేధార్థకనకారశబ్దంబు సమాసంబులో మిళితమైనప్పుడు సాదృశ్యమును, భేదమును, గూడఁ దెల్పును. కావున రాముఁడు కొన్ని గుణములచే బ్రాహ్మణభిన్నుఁడనియు, మఱికొన్ని గుణంబులచే బ్రాహ్మణసదృశుఁడనియు, నర్థమును గాని ప్రసజ్యప్రతిషేధమునందుఁబలె రాముఁడు బ్రాహ్మణవర్ణేతరుఁడని స్ఫురింపదు. అట్లే (అనుదంతంబైన తెనుఁగు సమాసంబు, అను సూత్రంబులో నిషేధార్థక నకారము, ఉదంతశబ్దంబుతో నన్వయించినది కాన సమాసంబులుకాని (మగ, పాప, ఇత్యాదులు కొన్నిధర్మంబులచే నుదంతశబ్దంబులతో సమానము లైనచో యీసూత్రంబునందు గ్రహింపఁ బడును. ఇచ్చట నఁగశబ్దంబకారాంతము గావున నట్టిధర్మంబుచేత నుకారాంతదుమంతంబుతో సాదృశ్యములేనిదయ్యెను. ఈ యగారాంతశబ్దంబే మహత్త్వధర్మంబుచేత నుకారాంతదుమంతంబులతోఁ దుల్యంబైనదై యుండవలెను. అట్టిధర్మముగల తెలుఁగుశబ్దంబులు (మగ, పసుపు, పాప, కే, త్రే, ఈకారప్రత్యయాంతంబులు ఇత్యాదులగును. ఇట్టిశబ్దంబులకు నిత్యంబుగా నిగాగమంబగును. (ఉదంతదుమంతంబులైన తమ్ము, అల్లు, బల్లిదు' ఇత్యాదిశబ్దంబులకు (దుమంతంబునకు, అను నిరువదిమూఁడవ సూత్రంబుచే వైకల్పికంబుగా నిగాగమంబు వచ్చును.

25 సూ — దుమంతంబువిూఁదినువర్ణకంబునుత్వంబునకిత్వంబగు.

నువర్ణంబుద్వితీయయగును సూత్రముచేత - రామును - అనిప్రాప్తింపఁగా నీసూత్రముచేత నువర్ణకోత్వమున కిత్వంబు సిద్ధించె - రాముని - భార్గవుని॥

వ్యా — దుమంతము తరువాతి నువర్ణకముయొక్క ఉకారంబునకు ఇకారము

[illegible] అనఁగా [illegible] ద్వితీయా[illegible] [illegible] బహువచనము, అనువాని [illegible] [illegible], అభిప్రాయము. [illegible] [illegible] [illegible], అని [illegible]. [illegible]

26సూ.— ఋకారాంతంబులగు నామంబులకును క్రియావిభక్తులయుత్వంబున కిత్వంబగు. పాలిని - పాలికిని - స్త్రీని - స్త్రీకిని - వారిని - వారికిని.

[illegible]— [illegible] [illegible] ను, కు, వు, అనువానియొక్కయుఁ, క్రియ [illegible] [illegible], ఇకారంబగును. ఉ. పాలిని. [illegible] [illegible] అనువాని [illegible] [illegible], అభిప్రాయము. [illegible] - [illegible], [illegible] [illegible]. క్రియావిభక్తి — [illegible] ([illegible] + ని) [illegible] [illegible], అనుటంజేసి దీర్ఘంబైన [illegible] [illegible], స్త్రీకిని, స్త్రీని, ఇత్యాదిరూపంబులయందు [illegible] [illegible] [illegible] [illegible].

27 సూ.— ఈనాముంబుయుష్మదర్థంబులగు నాంతనామంబులయుత్వంబున కిత్వంబగు.

ఈగు - ఈవు - ఈను - ఈము - ఈరు-నీరు - మీరు.

[illegible]— ఈ, అను ధాతువుయొక్కయు, నీ, మీ, అనువానియొక్కయు, [illegible] [illegible], [illegible]. ఉ. ఈగు (ఈయగు, అనియర్థము) ఇక్కడ, ఇవ్వుధాతువుయొక్క వ్యతిరేకార్థకమైన ఈగు, అనువానియందలి ఈకారము [illegible] ఇకారము, ఇకారముగాఁజేసి ఈకి, అనికాదు. నీ, మీ, శబ్దంబుల విభక్తులయొక్క ఉకారమునకు, ఇకారముపచ్చి నీకి, మీకి, ఇత్యాదికముగా

సుంకేసు ఇట్లే మునిగినవి. కొందఱు [illegible] (నీక, మూకి, అని నామమటలోక ప్రసిద్ధము.

28 సూ—కువర్ణకంబుపరంబగునపు డుకారఋకారంబులకునగాగ మంబగు.

రామునకును-విష్ణునకును-సవితృనకును-విధాతృనకును.

వ్యా—(యిత్యాది) [illegible] పరంబగునపుడు, ఉకారంబునకుం గాని ఋకారంబునకుం గాని, (న) అనునది యాగమంబుగా వచ్చును. ఉ. రామునకును — విధాతృనకును. [illegible] ఉకారంబునకును, [illegible] ఋకారంబునకును, [illegible] దాహరణంబులు. తెలుఁగులో ఋకారాంతంబులైన ప్రాతిపదికంబులు, ఏఁబదియాఱవసూత్రంబులోఁ జెప్పఁబడెను. ఇట్టి తత్సమంబునందేని ఉకారాంత ఋకారాంతశబ్దంబులకు షష్ఠీవిభక్తి పరంబగునపుడు నగాగమంబు నిత్యంబైనను బాహుళకవిప్రయోగంబులు మాత్రము నగాగమశూన్యంబుగాఁ గొన్ని కానవచ్చుచున్నవి. దీనికిఁ గారణము సంస్కృతవ్యాకరణంబులోఁ బ్రసిద్ధమైన (ఆగమశాస్త్రమనిత్యం,) అను పరిభాషయే తెనుఁగువ్యాకరణంబులోఁ గూడ శరణంబని కొందఱు చెప్పుచున్నారు. ఈపరిభాష [illegible] అను [illegible], [illegible] అని [illegible], [illegible] అని, [illegible] చెప్పుదురు. ప్రకృతి భాషయందుం బోలె వికృతియందుం గూడఁ బైపరిభాషయే శరణంబుగా నెంచుకొని షష్ఠీవిభక్తియందలి నగాగమంబు లేకుండినను దోషంబులేదని చెప్పుదురు. నగాగమంబు లేనిచోఁ బుష్ఠ్యంతనామవాచకములమీఁద షష్ఠీవిభక్తిసంబంధంబన్నలదోషభ్రాంతి కరంబయి [illegible] గాన నట్టిస్థలంబులందు నగాగమప్రయోగము తప్పక యుండుట మేలు. (సీ. నీకూఁపుకోర్వక నిటలాక్షుఁడును వనూఫలకంబుచాటున, [illegible], [illegible]. దనుజరిపుకు, ఇట్టిచోట నగాగమముండినచో [illegible]. (సీ॥ [illegible] గ్రిమ్మున

[illegible]

29 సూ.—ఉకారఋకారంబుల కందువర్ణకము పరంబగునపుడు నుగాగమంబగు.

రామునందును- విష్ణునందును - విధాతృనందును॥

వ్యా.—ఉకారంబునకును, ఋకారంబునకును, 'అందు' అనుసప్తమీ విభక్తి ప్రత్యయము పరంబగునపుడు నకారాగమంబంతాగమంబుగావచ్చును. ఉ. రామునందును. విధాతృనందును. ఇచ్చట 'రాము + అందు' అనియుండఁగా నందువర్ణకంబు పరంబగునపుడు, 'ఉకారఋకారంబులకును నవర్ణకంబువచ్చును' అను దానింబట్టి 'ను' రాఁగా 'రామునందును' (రాము + ను + అందును) అని యయ్యెను. ఋకారాంతంబునకును నిట్లేగ్రహింపవలెను.

30 సూ—ఆగమయువువర్ణకంబుల కందువర్ణకము పరంబగునపుడు నుగాగమంబు విభాషనగు.

వనమునందును - వనమందును - ధేనువునందును - ధేనువందును

వ్యా—ఆగమములైన 'ము, వు' అను వర్ణకంబులకు 'అందు' అనునది పరంబగునపుడు నకారంబంతాగమంబై విభాషనగును. ఉ. వనమునందును, వనమందును. ధేనువునందును, ధేనువందును, ఇచ్చట 'వన' అను శబ్దంబునకు ముగాగమమువచ్చి 'వనము' అయ్యెను. దీనికి 'అందు' పరంబగునపుడు నకారమంతమందు రాఁగా 'వనమునందును' అయ్యెను, ఈమువర్ణము నలువదియవసూత్రముచేత నాగమముగాని ప్రథమావిభక్తికాదు ప్రథమావిభక్తియేయైనచో సప్తమీవిభక్తికిని, ఈప్రథమకును నెట్లుసాంగత్యముకూడును? కాన నిట్టిస్థలంబుల ముకారవుకారంబులు విభక్తులని భ్రమింపవలదు. విభాషయగుటచే నకారము రానియపుడు ఉకారసంధికలిగి 'వనమందు' అయినది. వువర్ణాంతంబును నిట్లేగ్రహింపనది.

31 సూ—బహువచనంబునద్వితీయాదివిభక్తులకు లడాగమంబగు.

రాములను - రాములచేతను - విధాతృలను - విధాతృలచేతను॥

వ్యా—'బహువచనమందు ద్వితీయ మొదలైన విభక్తులకు మొదట లకారము వచ్చును. ఉ. రాములను రాములచేతను, విధాతృలను, విధాతృలచేతను, ఇచ్చట

బహువచనము చెప్పఁబడినదిగనుక ద్వితీయయైన నువర్ణకమునకు మొదట లకారమువచ్చినది. 'రాములచేతను, ఇత్యాది మిగిలిన విభక్తులయందును నిట్లే గ్రహింపవలెను.

32 సూ—సంబోధనంబునం దేకార్థంబయిన పదంబుతుదియుకారంబునకకారంబగు.

ఓరాముఁడ - ఓవృక్షమ - ఓశంభువ - ఓకొడుక॥

వ్యా—సంబోధనంబునందు, ఏకవచనాంతమైన మాటయొక్క కడపటి ఉకారంబునకు' అకారంబగు. ఉ. ఓరాముడ. ఇచ్చట 'రాముఁడు, అనునుకారాంతశబ్దం బేకవచనంబుగనుకను, సంబోధకముగనుకను, కడపటనున్న ఉకారంబునకు అకారము వచ్చి 'ఓరాముఁడ, అనియయ్యెను. ఇట్లే 'ఓవృక్షమ, ఇత్యాదులు గ్రహింపవలెను.

33 సూ.—సంబోధనంబునందుఁబదంబుతుదియకారేకారంబులకుదీర్ఘంబువిభాషనగు.

ఓరాముఁడా - ఓరాముఁడ - ఓచెలియా - ఓచెలియ - ఓహరీ - ఓహరి - ఓతండ్రీ - ఓతండ్రి॥

వ్యా—సంబోధనమందు మాటయొక్క తుదనున్న అకారమునకును, ఇకారంబునకును దీర్ఘంబు విభాషగానగును ఉ. ఓరాముఁడా—ఓరాముఁడ ఓహరీ—ఓహరి మొ. ఇచ్చట సంబోధనమందు చివరనున్న అకారమును, ఇకారంబును, విభాషగా దీర్ఘంబులౌనుగనుక దీర్ఘాంతంబుగా నొకసారియు, హ్రస్వాంతంబుగా నొకసారియుఁ బ్రయోగింపఁబడెను.

34 సూ—కృతోత్కంబగుసంస్కృతనామంబు సంబుద్ధియుజ్జనకు లోపంబువిభాషనగు.

ఓరామ - ఓకృష్ణ - పూర్వసూత్రముచేత దీర్ఘంబు - ఓరామా

ఓకృష్ణా॥ సంస్కృతనామంబనుటంజేసి - ఓతమ్ముఁడ - ఓబల్లిదుఁడ - ఇత్యాదులందులోపంబు లేదు॥

వ్యా.—(శాస్త్రముచే సాధింపఁబడిన ఉకారముగల సంస్కృతనామంబుల డువర్ణకంబునకు లోపము విభాషగాఁ గలుగును. ఉ. ఓరామ. ఇచ్చట (రామ) శబ్దము సంస్కృతనామము. దీనికి నిరువదియొకటి యిరువదిరెండు సూత్రంబులచే సత్వ డుజ్ఞులు గలిగి రాముఁడు, అయ్యెను. తరువాత ముప్పదినాల్గవసూత్రంబుచే సంబుద్ధి డువర్ణకములోపించి, ముప్పదిరెండవసూత్రంబుచే నుకారంబునకు నకారమువచ్చి (ఓ) రామ, అనియైనది. దీనికి ముప్పదిరెండవసూత్రంబున దీర్ఘంబువచ్చి (ఓ) రామా, అని యైనది. ఈసూత్రంబులో సంస్కృతనామమని చెప్పుటచేత (ఓ) బల్లిదుఁడా, అను నపుడు డువర్ణకము లోపాదికార్యంబులుగలిగి (ఓ) బల్లిద, ఇత్యాది దుష్టరూపంబులు కావయ్యె. ఈసూత్రంబులోఁ గృతోత్కంబను విశేషణంబు లేకపోయెనేని దోషంబు గల్గును. నలువదినాల్గవసూత్రంబుచేతను ఇకారాంతాది శబ్దంబులకుఁ బ్రథమైకవచనమునకు లోపంబు నిత్యంబుగఁ జెప్పబడ్డది. ఈముప్పదినాల్గవసూత్రంబులో సంస్కృత నామంబు సంబుద్ధిడుజ్ఞునకు లోపంబు విభాషయని సూత్రింపఁబడె. నలువదినాల్గవసూత్రము సామాన్యసూత్రమై యీసూత్రంబువిశేషసూత్రంబగు. కాన సంబుద్ధికాని ప్రథమైకవచనంబునకు లోపంబుచేసి సావకాశమైననలువదినాల్గవ సూత్రంబును సంబుద్ధి డుజ్ఞు విషయంబులో నీముప్పదినాల్గవసూత్రంబు బాధించును. అందున (హరి, ఇత్యాది శబ్దంబులు సంబుద్ధ్యేకవచనంబులో విభాషగా డుజ్ఞుతోనిల్చి (హరిడా, ఇత్యాదిరీతిగా దుష్టరూపంబు కావలసివచ్చును. ఆదోషము నివారింప నీముప్పదినాల్గవసూత్రములో(కృతోత్కం, బనినవిశేషణంబుంపఁబడినది. అందున శాస్త్రంబుచే నుకారాంతంబులైన (రాము, డిద్ధు, ఇత్యాదుల సంబుద్ధిడుజ్ఞునకేలోపంబు గలుగునుగాని (హరి) ఇత్యాదిశబ్దంబులందు నైభాషికసంబుద్ధిడుజ్ఞులోపము ప్రసక్తింపనేరదు. కృతోత్కంబని సూత్రించుచు శాస్త్రముచేగలిగిన ఉకారముగలవియే యనుటంజేసి సహజముగా నుకారాంతంబులైన (శంభు, విష్ణు, భాను, ఇత్యాది సాంస్కృతికంబులమీఁది సంబుద్ధి డుజ్ఞునకు విభాషగాలోపంబుగలిగి (శంభో' విష్ణో, భానో, ఇత్యాద్యనిష్టరూపంబులు కలుగుచు 'శంభూ' విష్ణూ, భానూ ఇత్యాది ప్లుతాంతసంబుద్ధి సాధురూపం బు

లనోఁ బర్యాయంబుగా నుండవేనవు. 'శంభుఁడు' విష్ణుఁడు, భానుఁడు' ఇత్యాదికముగా నే విభాషగాఁ బ్రయోగింపవలెను. అసహోత్థులుకూడ సహోత్థులుగా వివక్షింపఁబడిన పుడు ఉత్వవర్ణకంబులగును. సంబుద్ధియందుఁ బాక్షికలోపంబు సీ. సహకార మ త్రియసహకారుఁ బున్నాగపున్నాగుఁ దిలక భూభూషణతిలకుఁ । జంపకబుధమాత్రి చంపకుఁబుష్పితాశోక సుహృజ్జనాశోకపనును । వకుళకుసుమైక దీపకువిభీతకభయభీతార్తిహా రునలుఁగ్రీతితోడ' భాగ. 2 ఆ.

35 సూ—ఉదంతసంస్కృతనామంబుమీఁద సంబుద్ధిడుజునకునూ కారంబుప్లుతంబాదేశంబువిభాషనగు.

ఓవిష్ణూ 3 - ఓశంభూ 3 - పక్షంబునందు - విష్ణుఁడ - శంభుఁడ - ఇత్యాది.

వ్యా—ఉకారమంతమందుఁగల సంస్కృతనామంబుమీఁది సంబుద్ధి డువర్ణకంబునకు, ఉకారప్లుతంబువిభాషగా నాదేశంబగును. ఉ. ఓవిష్ణూ3. ఓశంభూ3. హ్రస్వం బేకమాత్రికాలము. దీర్ఘంబు ద్విమాత్రికాలము. ప్లుతంబు త్రిమాత్రోచ్చారణకాలము అని ప్రసిద్ధంబు. 'ఓవిష్ణు'అనునపుడు ప్లుతమువచ్చి 'ఓవిష్ణూ' అని యయ్యెను. 'విభాష' యనుటచేత ముప్పదిరెండవ సూత్రంబుచే డుజంతంబునకు నకారమువచ్చి 'విష్ణుఁడ' అని పక్షంబుననగును. ఇట్లే 'శంభూ. శంభుఁడ' గ్రహింపవలెను. ఈసూత్రంబులో నుదంతసంస్కృతనామంబులు సహజముగానుండిన ఉకారములుకలవియని గ్రహింపవలెను. లక్షణగ్రంథంబులలో హ్రస్వంబులు లఘువులనియు, దీర్ఘంబులు గురువులనియు, నిర్ణయింపఁబడియె ప్లుతప్రశంసమాత్రము గురులఘువిచారణలోఁ జేయఁబడలేదుగాని యియ్యది గురువే యనవలయును. ద్విమాత్రకాలికమైన దీర్ఘమే గురువైనపుడు త్రిమాత్రకాలికమైనప్లుతము గురువని చెప్పుట వేఱయవసరంబుండదనియు నియ్యది గురువగుట కైముత్యన్యాయంబుననే ప్రాప్తించుననియు, లక్షణకర్తలుమిన్నకుండిరి. కాన 'విష్ణూ3' శంభూ3. ఇత్యాది ప్లుతసంబుద్ధ్యంతంబులు పైయచ్చులతో సంధిచేయంబడక పద్యంబులందు సర్వకృతంబులలో గణింపవలెను.

36 సూ—సంబోధనంబునందు బహువచనంబున కారగాగమంబగు

ఓరాములార - ఓకృష్ణులార - దీనికిం బాక్షికంబుగదీర్ఘంబగు - ఓరాములారా - ఓకృష్ణులారా॥

వ్యా—సంబోధనంబునందు బహువచనంబునకు ఆరగాగమంబువచ్చును. ఇదికకాలేత్వముగాన సంబోధ్య వాచకములకుమాత్రమునొందవచ్చును. ఇచ్చట 'రాములు' అనునది బహువచనము. దీనికి 'ఆర' అనునది సంబోధనంబునందు రాఁగా నుకారసంధి కలిగి రాములార, రాములారా, కృష్ణులార, కృష్ణులారా. ఇత్యాదులగును. సంబోధ్యవాచకంబులును, వానికిక్రియలును, బహువచనాంతంబులైనను క్రియయందు వచ్చెడి యమ్మాగులు మాత్రమేకవచనాంతంబులగును. ఉ. ఆ. వె. మనయశోద చిన్ని మగవానిఁ గనెనట చూచివత్తమమ్మసుదతులార' భాగ.. 10 స్కం— పూ.

37 సూ—మధ్యమపురుషయోగంబునందారగాగమంబువిభాషనగు

వినుఁడు బాలకులు - వినుఁడు బాలకులార - వచ్చితిరి కాంతలు - వచ్చితిరి కాంతలార॥ అన్నలారమిమ్మునడిగెద నొకమాట - ఇచ్చటమధ్యమపురుషయోగంబు లేమిం జేసి యారగాగమంబునిత్యంబు॥

వ్యా— మధ్యమపురుషంబుతో సంబంధించినప్పుడు సంబుద్ధ్యంతంబునకు ఆరగాగమంబు వైకల్పికంబుగా నగును. ఉ. వినుఁడు బాలకులు— వినుఁడుబాలకులార ఇచ్చట 'వినుఁడు' అను క్రియకుబాలకులే కర్తలుగావున బహువచనాంతంబైన బాలశబ్దంబునకు ఆరగాగమంబు విభాషగానయి 'బాలకులారా, బాలకులు' అని రూపద్వయమైనది. 'అన్నలార మిమ్మునడిగెద నొకమాట' అనువాక్యంబులోఁ క్రియయైన 'అడిగెదన్' అను దానికి 'నేను' అనునది కర్త సంబంధించును గాని 'అన్నలార' అను బహువచనాంతంబున సంబోధ్యులైనయన్నలు కర్తలుకారు కావున 'అన్నలుమిమ్మునడిగెద నొకమాట' అని చెప్పఁగూడదు. ఇట్టిచోట్లను, ఆరగాగమంబు నిత్యంబుగా నుండుచున్నది. క. ఒప్పులు గలిగిన మెచ్చఁడు। తప్పులుగలిగిన నెత్తిం గి

తనఁ దిద్దుఁడుతె। ప్పనకుఁ డొప్పుతప్పని। చెప్పుఁడీకవులుపాస్తిచేసెదమిమ్ముఁ జేఁ. ఆంధ్రభాషాభూషణము. వ. అనఘ మదీయనర్తనమునందొక దోషము గన్నవారో సా। యనుజుఁడు లక్ష్మణుండు తనకర్తృముగానిగతిం జరించెనో! । జనకతనూజ నాకు బరిచర్యలు సేయుత జేఁ దపస్వినీ । జనపరిచర్య లేమయెనో ! సంభ్రమకారణమేమి సంయములా, రామాయణము. గీ. దిక్ప్రదర్శనముగఁ దెలిపుదు నిందుల । క్షణము కాన బూర్వకవుల లక్ష్య । ములను లాఁతిలక్ష్యములఁ గాంచి తప్పుల। క్షణమెఱింగికొనుఁడు చతురమతులు, బాలవ్యాకరణము.

38 సూ—అదంతంబయిదీర్ఘపూర్వలోపధంబయినమహత్తుమీఁది విభక్తిలకారంబునకు రేఫంబగు.

బాలుఁడు - బాలురను - బాలురచేతను - నృపాలురు - నృపాలురను - నృపాలురచేతను ॥ దయాళుశబ్దంబున కిట్లు రేఫంబుగానంబడియెడి ! దయాళుఁడు - దయాళురను - దయాళురచేతను॥

వ్యా—హ్రస్వాకార (హ్రస్వ+అకార) మంతమందుఁగలదై దీర్ఘముముందు గల లకారము, ఉపధగాఁగలదైనమహద్వాచకముమీఁది విభక్తిలకారమునకు రేఫము వచ్చును. ఉ. బాలురు. మొ. ఇచ్చట బాల,శబ్దంబు. పుంలింగము,అకారాంతశబ్దము ఈశబ్దంబునకునుపధ లకారము. (శబ్దంబులకుఁదుదివర్ణంబునకు ముందువర్ణము. ఈబాల శబ్దమందుఁ దుదివర్ణము అకారము. దానికి ముందువర్ణము లకారము. అయ్యది ఉపధయనంబడును.) ఈలకారంబునకుఁ బూర్వాక్షరము బకారముమీఁది దీర్ఘాకారము. (బాలురు.) బాల+లు, అని యుండఁగా బాలశబ్దము హ్రస్వాకారాంతంబును, దీర్ఘపూర్వ లకార ముపధగాఁగలదియును, మహద్వాచకంబును, గాననిచ్చటివిభక్తిలకారంబునకు రేఫంబుగలిగి 'బాల+రు' అయ్యెను. ఇరువదియొకండవసూత్రంబునఁ బ్రకృతికి నుత్వంబుగలిగి 'బాలురు' అయ్యెను. ఇట్లే 'నృపాల, గుణశీల' ఇత్యాదిశబ్దంబులును హ్రస్వాకారాంతమై సూత్రోక్తమైన లక్షణంబులు గలవిగావున బహువచనలకారమందు రేఫాదేశంబునుబొంది (నృపాలురు, నృపాలురచేతన్ - గుణశీలురు, గుణశీలుర

యొక్క, ఇత్యాదికముగానుండును. ప్రకృతము తత్సమపరిచ్ఛేదము కావునను, సంస్కృతనామపదంబుతో మిళితంబైనముప్పదినాలుగు ముప్పదియైదు సూత్రంబులకు నీసూత్రంబు సన్నిహితమైనదికావునను, దీనిలో సంస్కృతనామంబని వేఱచెప్పనక్కఱలేదు. తెలుఁగుశబ్దంబులగుటచే 'గోల, జేల, మాల' ఇత్యాదిశబ్దంబులకును, అదంతంబగుటచే 'కరుణాశాలి, వృథతాలు' అనువానికిని మహచ్ఛబ్దంబగుటం జేసి 'పుష్పమాల, మొదలైనవానికిని నీరేఫవిధి సెల్లనేరదు. దయాళుశబ్దంబును గుఱించి యొకవిశేషంబుగలదు. 'దయాంలాతి (గృహ్ణాతి) అనునర్థమునందు సంస్కృతవ్యాకరణంబుచేఁ కప్రత్యయంబుగలిగి 'దయాల, అనెడి యకారాంతరూపంబు 'బాలశబ్దంబువలె నుండును. అట్టిశబ్దంబుయొక్క బహువచనలకారంబునకు రేఫంబు నిర్బాధంబు గావచ్చును. ఇట్లే 'కరుణాల. అనుశబ్దంబుగూడ నకారాంతంబుండును. దానిబహువచనలకారము సయితము రేఫాదేశంబును బొంది 'కరుణాలురు, ఇత్యాదికముగా నగును. 'సంస్కృతంబులో 'దయ,ధాతువునకు.ఆలుచ్,ప్రత్యయంబున్నదికాని కరుణాశబ్దంబుకంటె నట్టి ప్రత్యయం బుప్పతిల్లనేరదు. కరుణాలశబ్దంబు చిన్నయసూర్యాదు లకారాంతత్వమతిచేఁ బ్రయోగించినారు. (నీతిచంద్రికలో) అట్లేఅకారాంతమైన దయాలశబ్దంబైనపుడు రేఫాదేశంబునకు బాధలేకున్నను 'ఆలుచ్, ప్రత్యయాంతంబై ఉకారాంతదయాలుశబ్దంబునకుఁ బ్రకృతసూత్రంబు సంబంధింపనేరదు కావున 'దయాలులు, ఇత్యాదిలకారసహిత దుష్టరూపంబులు కాకుండ నీసూత్రమునొద్ద రేఫాదేశంబు దానికివిశేషించి చెప్పవలసివచ్చెను. రేఫాదేశంబునకు లక్ష్యములు— తే|| గీ|| దేవతాభర్తృశంభుప్రతిష్ఠఁ జేసి | సురగణంబులలోకపాలురను జూచి, భీమఖండము - చ ||జలస్తోమంబునల్పంకలం | దెలరన్నాభిచయంబులోఁగొనియె వానింజాలగాంభీర్యశ్రీ | లురుసంక్షోభము నొందువారినెచటన్ లోఁగొంచువర్తింపరే,' పారి - 4ఆ. క|| ఇరువదియేవురుపాంచాలురు నూర్వురుకేకయులును లూనాంగకులై | ధరఁదొరఁగిరి పెఱమొత్తము | కరినికరముఁదోంపిఁబడినగతినుండేనృపా., భార - ద్రో- 3 ఆ.

39 సూ.—అమహన్నపుంసకముల కదంతంబులకు ముర్ణవకంబగు.

వృక్షము - ఋక్షము - దైవము — కళత్రము - అపత్యము||

...బంబులను ద్రావిడ నను సూత్రంబుచేఁ బాక్షికంబుగాఁ బులింగత్వంబతి దేశింపబడుటంజేసి మిత్రాదిశబ్దంబులకు వైకల్పికంబగుచున్నది —ఉ॥ మిత్త్రుఁడు - మిత్త్రము - కిరణుఁడు కిరణము.

వ్యా— హ్రస్వాకారము (హ్రస్వ + అకారము) తోఁ గూడుకొనియున్న మహత్తులైన నపుంసకలింగశబ్దంబులకు ముప్రత్యయంబు వచ్చును. అనఁగా మహద్వాచకములు కానివై నపుంసకలింగములై హ్రస్వాకారాంతంబులైన శబ్దానికి ముప్రత్యయము వచ్చును. ఉ. వృక్షము. ధనము, వనము అపత్యము, క్షేత్రము. మొ. కళత్రశబ్దంబు స్త్రీవాచకము గనుక మహత్తులలోఁ జేరినది. ఈ శబ్దంబు నపుంసకలింగము గనుకఁ గడపట నున్న అకారమునకు ముప్రత్యయమువచ్చి కళత్రము, అని యైనది ఇట్లే మిగిలినవి. (క్లీబంబులు మిత్త్రాదులు, అను పదునెనిమిదవసూత్రంబుచే నిత్యముగాఁ బులింగత్వంబు నారోపింపబడుటచేత మిత్త్రాదిశబ్దంబులకు రామాదిశబ్దంబులకుంబోలెఁ బ్రథమైకవచనంబున రూపములు రెండురూపంబులు. ఉ. మిత్త్రుఁడు - మిత్త్రము. కిరణుఁడు - కిరణము మొ. పదునెనిమిదవసూత్రంబున వ్రాయఁబడెది.

40 సూ—వానికి మువర్ణకేతరంబయిన విభక్తి పరంబగునపుడు ముగాగమంబగు.

వృక్షములు - వృక్షమును - ఋక్షములు — ఋక్షమును॥

వ్యా—వానికి (పైసూత్రముచే నంతమైన వృక్షాదిశబ్దంబులకు) మువర్ణముకంటె నన్యమైనవిభక్తి పరంబగునపుడు మువర్ణము వచ్చును. అనఁగాఁ పై వృక్షము, మొదలైన శబ్దంబులకుఁ బ్రథమాబహువచనము మొదలు మిగిలిన విభక్తులు పరమైనపుడును ముగాగమము వచ్చును. ఉ. వృక్షము. ఇయ్యది ప్రథమావిభక్తి ఏకవచనము దీని బహువచనము. వృక్షములు. ఇచ్చట లువర్ణకము పరంబగునపుడు ముందున్న ముకారము ముగాగమముగాని వర్ణకంబుగాదని యెఱుంగునది. (ద్వితీయకు,) వృక్షమును- వృక్షములను. ఇట్లే మిగిలినవి.

41 సూ—ఋవర్ణకంబునకు విధించు కార్యము ఋగాగమంబునకునగు.

ఋవర్ణకంబునకు విధించులోపాదేశాది కార్యములు ఋగాగమమునకు సహితము వచ్చునని యర్థము॥

వ్యా—ఋవర్ణకంబునకు విధించుకార్యము ఋగాగమమునకునువచ్చును. అనఁగా ఋవర్ణకమునకు వచ్చులోపము, ఆదేశము, మొదలగు కార్యములు బహువచనమునకు ముందున్న ఋవర్ణమునకును గలుగుననియర్థము.

42 సూ—ఋవర్ణకంబునకు మాముడియేనిం బూర్ణబిందుపూర్వకబువర్ణంబేని విభాషనగు.

వృక్షమ్ము - వృక్షంబు॥ ఋక్షమ్ము - ఋక్షంబు పూర్వసూత్రముచేత ఋగాగమమునకీకార్యంబగు - వృక్షమ్ములు — వృక్షంబులు ఋక్షమ్ములు - ఋక్షంబులు॥

వ్యా—ఋవర్ణకంబునకు ద్విత్వమకారముగాని పూర్ణబిందుపూర్వకబువర్ణకంబు వగాని విభాషగానగును. ద్విత్వమునకు - వృక్షమ్ము. పూర్ణబిందుపూర్వకబువర్ణంబున వృక్షంబు ఇట్టే ఋక్షమ్ము మొదలైనవి. (ఋవర్ణకంబునకు వచ్చు కార్యము బహువచనము మొదలైనవానియందువచ్చు ఋగాగమంబునకును గలుగును, అను నలువదియొకటవ సూత్రమునుబట్టి ద్విత్వము రాఁగా వృక్షములును, పూర్ణబిందుపూర్వకబువర్ణంబు రాఁగా వృక్షంబులును, అయ్యెను. ఇట్టేమిగిలినవి.

43 సూ—లులనలుపరంబులగునపుడు కానోకచో ఋగాగమంబునకులోపంబునుదత్పూర్వస్వరంబునకు దీర్ఘంబునువిభాషనగు.

వజ్రాలు - వజ్రాలను - వజ్రాన ॥ పగడాలు - పగడాలను

పగడాన ॥ ఒకానొకచోటననుటచే నీకార్యంబునకుం బ్రయోగవైరళ్యంబు సూచింపంబడియె॥

వ్యా.—లు, ల, న, లుపరంబగునపుడు, ఒకానొకచోట ముగాగమంబునకు లోపంబును,దానిముందున్న యచ్చునకుదీర్ఘంబునువిభాషగా నగును. ఉ. వజ్రములు వజ్రాలు, వజ్రాలను, వజ్రాన, పగడాలు, పగడాలను. ఇచ్చట బహువచనమునకు ముందాగమముగావచ్చిన మువర్ణంబునకు లోపంబువచ్చి 'వజ్రలు' అయినది. పిమ్మటఁ బూర్వమైన రేఫముమీఁదిఅకారమాకారముకాఁగా 'వజ్రాలు' (వజ్ర్ + ఆ + లు) అయినది. విభాషయనుటసే వజ్రములనియుంగలదు. ఇట్లే పగడాలు మొదలైనవి. పైసూత్రంబునందు 'ఒకానొకచోట, అనుటంజేసి యిట్టి ప్రయోగంబులు తఱుచుగా నుండవు.

44 సూ—ఇగ్లౌరాయుగంతంబులప్రథమైకవచనంబునకులోపంబగు.

ఇకారాంతములకు గ్లౌరైశబ్దములకు మఱియుగాగమాంతంబులకుం బ్రథమైకవచనలోపంబగు ॥ హరి - గిరి - శ్రీ - ధీ.

వ్యా.—ఇ, గ్లౌ, రాలయొక్కయు, ఉగాగమాంతంబులయొక్కయుఁ, బ్రథమావిభక్త్యేకవచనంబునకు లోపంబుగల్గును, అనఁగా ఇకారాంతశబ్దంబులకును గ్లౌ. రై, అను శబ్దంబులకును, ఉగాగమాంత శబ్దంబులకును, (అజుపదయెనిమిదవ సూత్రంబుచేత ఉగాగమము విధింపఁబడుచున్నది.) ప్రథమావిభక్త్యేకవచనము లోపించును. అనఁగా డువర్ణకము మొదలైనవి కనఁబడవు. ఇకారాంతంబునకు- హరి ఇచ్చటఁ బుంలింగంబునకుఁ బ్రథమైకవచనము ప్రుట్టిలోపించినది. ఉగాగమాంతశబ్దంబునకు- రుక్కు. ఇకారమనుటచే దీర్ఘంబులకును గ్రహణంబు గలిగె, శ్రీ, ధీ, ఇత్యాది శబ్దంబులమీఁదనున్న ప్రథమైకవచనంబునకును లోపంబు గలిగెను.

45 సూ—ఇత్తునకుబహువచనంబు పరంబగునపుడుత్వంబగు.

హరులు - గిరులు కవులు - రవులు - యామినులు - భామి

నులు ॥ తపరకరణంబుచే దీర్ఘంబునకుత్వంబులేదు ॥ శ్రీలు - స్త్రీలు - లకోరీలు॥

వ్యా.—హ్రస్వేకారంబునకు బహువచనంబు పరంబగునపు డుత్వమగును ఉ. హరులు. ఇచ్చట 'హరి, అనుశబ్దంబునకు బహువచన ప్రత్యయంబగు 'లు'వర్ణకముగా 'హరి + లు, అయినది అప్పుడు ఇకారముపోయి ఉకారము రాఁగా హరులు (హర్ + ఉ + లు) అయినది. ఇట్లే గిరులు, కవులు, రవులు, యామినులు, భామినులు. మొదలైనవి. (విశేషము) 'రశ్మి, రాశి, పరదేశి, పేశి' ఇత్యాది శవర్ణపూర్వకేకారాంతంబులకు బహువచనంబు చేర్చినపుడు వాని శవర్ణంబు సవర్ణంబగు. ఉ. రస్ములు రాసులు, పరదేసులు, పేసులు. 'రోచి, వాజి' ఇత్యాది తత్సమశబ్దంబుల తాలవ్యచజలకు బహువచనంబు పరంబగునపుడు దంత్యచజలుంబోలెఁ బైశబ్దంబులయందలి తాలవ్యశవర్ణంబునకు బహువచనంబులందు దంత్యంబైన సవర్ణాదేశము కవులప్రయోగంబులఁ గాన్పించుచున్నది. పైసూత్రంబునందుఁ దపరకరణంబున హ్రస్వేకారమే గ్రహింపఁబడినది కాన 'శ్రీ, ధీ' ఇత్యాదులందలి దీర్ఘేకారంబులకు నుత్వంబురాదు. ఉ. శ్రీలు, స్త్రీలు, లకోరీలు. 'నవదేశ్యపదే' అనువాగనుశాసను సూత్రంబుంబట్టి దేశ్యంబుల దీర్ఘంబు హ్రస్వంబు కానేరదు కావున వాగనుశాసనమతంబునే యనుసరించి సూరిగారు 'లకోరీ' శబ్దంబు దీర్ఘాంతముగానే యిచ్చట నుదాహరించిరి కాని 'నవలా, నేజా, లకోరీ, తేజీ' ఇట్టి దీర్ఘాంత శబ్దంబులకు హ్రస్వమును గలదు. మఱియు 'నేజా' శబ్దంబునకు 'నేజము' అను రూపంబును గలదు. దీర్ఘమునకు- మ. 'నతనాభిన్నవలానోకానోకపరున్నాకశిరోరత్నమున్' మను - 2ఆ. హ్రస్వంబునకు— క. 'అన్నవల ముద్దుమోమును। దిన్నని సెన్నడుమునగవు దేటనుకన్నుల్' విక్ర-5ఆ. నేజాకు—ఉ. 'కల్వమొగ్గనే। జూనటుచిమ్మి' భాను 3ఆ. నేజకు- సీ. 'అనుఁగుఁ జుట్టంబైన యలవసంతుని రాక విరవాజి బలునేజనిఱుగఁ జూచి' చంద్రి - 3 ఆ. నేజమునకు— క. 'నేజముగాని యిప్పోటున। నేజమునింజేర్తునను' శశాం-5 - ఆ. లకోరికి— ఉ. 'హెచ్చిన బొమ్మవిండ్లగదియించిన చూపులకోరికోలలన్' చంద్రి - 1ఆ. లకోరీకి— క. 'ఈరీతిం గొందఱిరుల। కోరీసురతాణికాఁకఁ గూర్చుచకోరీ' చంద్రి. సీ. 'రాణనొప్పారు పైఠాణంబు

సింగిణి శఘుపలకోకిల కలకలంబు, మను - 4ఆ. క. తెల్లని యొకకత్తళాని తేజీహాయముఙ్, వైజ - 5ఆ. ఉ. కోమటి తెల్ల వస్త్రములు గ్రుమ్ముల తెల్లను తేజులప్పరిఙ్, విక్ర-1ఆ. ఇయ్యవి యిట్లుండంగా గొందఱు 'పర్యంకస్యాపి శబస్య దీర్ఘాంతత్వం క్వచిద్భవేత్' అను వ్యాకరణాచార్యుల సూత్రంబుంబట్టి సంస్కృతంబైన 'పల్లకి, శబ్దంబు, 'పల్లకీ, అని దీర్ఘాంతము గూడనున్నదని చెప్పుదురు. అప్పుడును బహువచనంబున 'పల్లకీలు, పల్లకులు, అని రూపద్వయంబు. మఱికొందఱు 'ప్రోక్త సల్పల్లకీశబ్దే, అని సంస్కృతమునందుగూడఁ బల్లకీశబ్దంబు ప్రయోగింపఁబడినదిగనుక సంస్కృతశబ్దంబని యందురు అప్పుడు తెనుఁగునందు దీర్ఘాంతంబుగాఁ బ్రయోగింపఁ గూడదు. చ. పల్లకీలును గంధలములు వాహనంబులును దంతులు నాదిగఁ గల్గువాహనంబు , కళా- 2ఆ. ఉ. పల్లకులఙ్ మహోష్ట్రముల భద్రగజంబుల నందలంబులఙ్ గొల్లనబంధువుల్ నడవ, జై-2ఆ.

(46) సూ—వికృతియందికారాంతములయుపోత్తమేత్వంబునకు బహువచనముపరంబగునపుడుత్వంబగు.

ఇచ్చట వికృతిశబ్దముచే సంస్కృతసమేతరంబు గ్రహింప వలయు. కలికి - కలుకులు మలికి మలుకులు చెలిమి - చెలుములు - బలిమి - బలుములు ॥ ఉపోత్తమేత్వంబున కనుటంజేసి - జిగి నిసి - ఇత్యాదులందుత్వంబులేదు-జిగులు-నిసులు॥

వ్యా.—'త్ర్యాదీనామంత్యముత్తమం తస్య సమీపముపోత్తమం. అనువచనముం బట్టి:— ఉత్తమమనఁగా - మూఁడక్షరములు మొదలుకొని కలిగినశబ్దంబులోఁ గడపటియక్షరము. ఉపోత్తమమనఁగా ఉత్తమమునకుఁ బూర్వాక్షరము. తెనుఁగునందు హ్రస్వేకారమంతమందుఁగల శబ్దంబుల యుపోత్తమముయొక్క ఇకారంబునకు బహువచనంబు పరంబగునపు డుత్వముకలుగును. సూత్రంబునందు 'వికృతి, అని చెప్పుట చేత సంస్కృతసమములు కావని గ్రహింపవలెను ఉ. 'కలికి, ఈశబ్దంబులో మూఁడక్షరములున్నవి కాన మూఁడవదియైనకివర్ణంబుత్తమమును రెండవదియైన లివర్ణంబుపోత్తమంబునగును. ఈకలికిశబ్దంబునకు బహువచనంబైన లువర్ణకము పరమైనది కావున నలు

వదియైనసూత్రంబుచే కలి, వర్ణంబుయొక్క ఇకారంబునకు ఉకారంబువచ్చి కలికులు, అగును. (కల్ + ఉ + లు) పరికృతసూత్రంబుచేత నుపోత్తమంబైన లివర్ణంబుయొక్క ఇకారంబునకు ఉత్వంబువచ్చి కలుకులు, (కల్ + ఉ + క్ + ఉ + లు) అయినది. తెలుగుశబ్దంబుల కనుటచే సమితి, మొదలగు సంస్కృతసమంబుల ఉపోత్తమమైన మివర్ణంబునకు ఉత్వంబురానియందున సమితులు, అగును. ముక్కి, చెలిమి, బలిమి, మొదలైనవానికి రూపసిద్ధి కలికి శబ్దంబునకుంబోలె గ్రహింపవలెను ఉపోత్తమమైన ఇకారమనుటంజేసి రెండక్షరంబులుగల గిరి, నిసి, ఇత్యాదిశబ్దంబుల మొదటి ఇకారంబునకు ఉకారముగలుగదు. ఉ. గిరులు, నిసులు,

47 సూ — రలడాంతపద్నవార్థాదుల యుపోత్తమేత్వంబునకుత్వంబు గలుగదు.

పందిరి - పందిరులు ॥ పిడికిలి - పిడికిళ్లు ॥ రాపిడి - రాపిడులు॥ తొమ్మిది - తొమ్మిదులు.

వ్యా.— ర, ల, డ, అనునవి ఉపధగాంగలిగినవానియొక్కయు, నవసంఖ్యార్థకప్రకృతిశబ్దంబులయొక్కయు, ఉపోత్తమమైన ఇకారంబునకు ఉకారంబురాదు శేషోపక్రమ— పందిరి, ఇచ్చట రేఫ ముపధగాంగలది గనుక దీనియుపోత్తమమైన దకారంబుమీఁది ఇకారంబునకు ఉత్వంబురాక పందిరులు, అని యగును. పిడికిళులు, రాపిడులు మొదలైనవిట్లే గ్రహింపవలెను. తొమ్మిది, ఇచ్చటఁ గూడ నుపోత్తమమైన మకారద్వయంబుమీఁది ఇకారంబునకు ఉత్వము రాదు. ఉదా. తొమ్మిదులు. ఈసూత్రంబునందు పదార్థాదిశబ్దంబునచే ఆది, శబ్దంబు ప్రకారార్థంబుగావున ఎనిమిది, పదిది, చెయిది ఇత్యాదిశబ్దంబుల ఉపోత్తమేత్వంబునకు ఉత్వంబురాదు.

48 సూ — ఉకారాంతగోశబ్దంబుల కంతటవువర్ణకంబగు.

తరువు-ధేనువు-మధువు - గోవు॥ అంతటననుట స్త్రీలింగ ప్రథమైకవచనలోపబాధనార్థము॥

వ్యా.— ఉకారాంతంబులకును, గోశబ్దంబునకును, అస్త్రీలింగంబులయందును, 'వు' వర్ణాగమంబగును. ఉ. 'తరువు, ధేనువు, గోవు'. మొదలైనవి. 'తరు' అనుశబ్దంబు ఉకారాంతంబు. దీనికి వువర్ణకంబు రాఁగా 'తరువు' అని యైనది. 'గో' అనుశబ్దంబునకు వువర్ణకంబు రాఁగా 'గోవు' అని యైనది. అంతటనుండియే 'స్త్రీలింగంబుల' అను నేఁబదియేడవసూత్రంబుచే విధింపఁబడిన ప్రథమైకవచనలోపంబు ఉకారాంత స్త్రీలింగ గోశబ్దంబులపైఁ జెల్లునని తెలిసికొనునది.

49 సూ— వువర్ణకేతరవిభక్తిపరమగుచో నుకారాంతంబులకు బహుళంబుగా గోశబ్దంబునకు నిత్యంబుగా వుగాగమంబగు.

తరువులు - తరులు - ధేనువులు - ధేనులు — గోవులు॥

వ్యా.— వువర్ణకంబుకంటె నితరవిభక్తి పరంబగుచో నుకారాంతపదంబులకు బహుళముగాను 'గో' శబ్దంబునకు నిత్యంబుగాను, వుగాగమంబగును. ఉ. తరువులు, ధేనువులు, గోవులు. ఇచ్చట 'తరు + లు' అనియుండఁగా నీసూత్రంబుచేత వువర్ణంబు బహువచనంబునకు ముందు చేరి 'తరువులు' అయినది. ఈవిధి బహుళంబు గావునఁ బక్షంబున 'తరులు' అయినది. 'గోవులు'. ఇచ్చట గోశబ్దంబునకు వుగాగమవిధి నిత్యంబు కాఁబట్టి రూపాంతరంబులేదు. మఱియు 'రాహు, బాహు, కేతు, బిందు' శబ్దంబుల ప్రథమావువర్ణకంబునకు లోపంబు వికల్పంబని కొందఱందురు. ఉ. 'రాహు,— రాహువు. బాహు— బాహువు' ఇత్యాదులు. 'క॥ పర్వములేకయును రాహు భానుని బట్టెన్, భార, శల్య. 2ఆ. సీ॥ విద్యుత్సహస్రముల్ విలసిల్లెనాఁటి రాహు పర్వంబుగా కయు భానుఁగప్పె; భార- సభా 2 ఆ. తే॥ అగ్గలించి నాయెదుర బాహాప్పళించి కడవజాలినమల్లురఁగాన నెందు, భార- విరా- 2ఆ. మొ. ఇట్టిలోపంబు సంస్కృతశబ్దంబులకే కాక 'పుట్టు, చుట్టు, తట్టు, గట్టు' మొదలైన తెలుఁగుశబ్దంబులకు నేకవచనంబందు వువర్ణకలోపంబు వైకల్పికంబు గానగును. ఉ. పుట్టు, పుట్టువు. మొ.

50 సూ— ఉకారాంతంబగు మహత్తునకు వువర్ణకము బహుళముగా నగు.

విష్ణువు - విష్ణుఁడు ॥ శంభువు - శంభుఁడు ॥ వసువు - వసుఁడు.

వ్యా.—ఉకారమంతమందుఁగల మహద్వాచకములకు వువర్ణకము బహుళముగా నగును. ఉ. విష్ణువు, విష్ణుఁడు ఈసూత్రంబుచేత నుకారాంతశబ్దంబుకంటె వువర్ణకంబు పైకల్పంబుగావున గతించిన యిరువదిరెండవసూత్రంబుచేత డువర్ణకము పక్షంబున వచ్చి విష్ణుఁడు అను రెండవరూపమయ్యె, ఇట్లె శంభువు, శంభుఁడు. వసువు. వసుఁడు, ఇత్యాదులు. చ॥ సతినడిగెం మభవ్యగుణశాలి వసుండటు. వేఁడవచ్చువాఁ | డతులిత దేవరాజ్యభరణైకధురంధరుఁడైన సూశత | క్రతుండటు. వసు- ఆ- తే॥ గీ॥ వటులు భవ్యవి భావి భావసుఁడు వసుఁడు' వసు. ఆ...చిన్నయసూరిగారు మన్వాదిశబ్దంబులకు డువర్ణకముం గూర్చి యేమియుఁ జెప్పక విడిచిపెట్టిరి. అయినను నియ్యది వివాదాంశంబుగావున దీనింగుఱించి కొంత స్థాలీపులాకన్యాయంబుగ విమర్శించువాఁడ. 'మనుపట్వాదిశబ్దానాం నడుప్త్నైశ్చప్రయుజ్యతే' అని యథర్వణాచార్యులును, అహోబలపతియున్నగువారలును డువర్ణకమును నిగాగమమును నిషేధించిరి. (మను, మధు, పటు, వటు, కటు, దను మొదలైనవి మన్వాదులు) కాని మధువటుశబ్దంబులకుఁ బ్రయోగంబులు కానంబడుచున్నవి, చ. అలర వృషావటుండు బలియాచన సేయుటకైనివేశముల్ వెలువడె' తే గీ॥ యాగశాలకువచ్చె మాయావటుండు, తే॥ గీ॥ అంతఁ జిఱునవ్వుతోడ మాయావటుండు' దశావతారచరిత్ర. శా॥ చండస్ఫూర్తివటుండు గాంచె, భాగవతము. ఆ వె. వేశ్యమాఁగనిరొమవిజనకాంతాశ్రయా | కృతవటుండు శాంబవీవటుండు, వైజయంతీవిలాసము. ఉ॥ కుతుకితమానసుండుఁగలదే| భూమండలిలోననిప్పుడే వేచక్రపాని నా జ్ఞోమగునలాగ మధువు| మానమ్మగునతని మేనమామన్నధునిక్షా, వైజయంతీవిలాసము ఆ॥ వె॥ నరపుప్రభుపునాఁగనరుఁడు ప్రభుఁడనంగ | శర్మవర్మనాఁగశర్ముఁడనఁగ | వర్ముఁడనఁగఁజెల్లు; పటువును మనువును | బహువు డులనుఁబాసిపరఁగుచుండు, ఆంధ్రభాషాభూషణము. అథర్వణాచార్యులతో నేకీభవించి కేతనకవీంద్రుఁడు డువర్ణకాంతంబైన మన్వాదిశబ్దంబులను యేసిద్ధాంతీకరించుచున్నాఁడు.

51 సూ.—క్రుదునవాగమాత.

క్రుదువ - క్రుదువలు - క్రుదువను - క్రుదువలను॥

వ్యా—కద్రూశబ్దంబు నాగమాతయర్థమైనపుడు సంస్కృతభాషయందూకారాంతము. దీనికిఁ జెప్పఁబడినాప్తసూత్రంబున హ్రస్వము వచ్చి నలువదియెనిమిదవసూత్రంబుచేత వుగాగమము వచ్చి 'కద్రువు' అనుశబ్దరూపము కలుగుచుండఁగా నీప్రకృతసూత్రంబున 'కద్రువ' అని నిపాతింపఁబడినది. నాగమాతయర్థముకాని కద్రూశబ్దంబు పుల్లింగంబై యుండఁగలదు. అప్పుడు గోధూమవిశేషమని యర్థము. అయ్యర్థమందు 'కద్రువు', అని యుండును స్త్రీవాచకశబ్దంబును వర్జింపఁదలంచి సూత్రంబులో 'నాగమాత', అనియర్థము మాత్రము గ్రహింపఁబడినది. 'కద్రువ', స్త్రీవాచకంబుగావున దీనిప్రథమైకవచనలోపము, చెప్పఁబడియెడుసూత్రంబులోఁ దెలిపెదను. నిపాతమనఁగా:—సామాన్యశాస్త్రమువలన నొక్కరీతిగాఁ బ్రయోగము ప్రాప్తింపనుండఁగా దానికి వ్యతిరేకముగా శాస్త్రకారులచే ప్రయోగింపఁబడునది. ఉ. కద్రువ, కద్రువలు. కద్రువను, కద్రువలను.

52 సూ—ఋకారాంతంబునకత్వంబును స్త్రీవద్భావంబునగు.

భ్రాత - జామాత - కర్త - భర్త - హర్త - గంత - హంత.

వ్యా—ఋకారమంతమందుఁగలశబ్దంబులకు అకారంబును, స్త్రీత్వధర్మంబును, నగును. అనఁగా భ్రాతృమొదలైన ఋకారాంతపదంబులు తెలుఁగులోనికివచ్చునపుడు, అత్వమును స్త్రీలింగధర్మంబు, గలిగి, 'భ్రాత', అనియైనది, స్త్రీత్వధర్మాతిదేశంబునఁ బ్రథమైకవచనలోపంబు కలుగును, ఉ. జామాత, కర్త, భర్త, హర్త, గంత, హంత. మొదలైనవిట్లే గ్రహింపవలెను.

53 సూ—విధాతృధాతృదాతృసవితృనేతృశబ్దంబులకు మహత్తులకత్వస్త్రీవద్భావంబులువిభాషనగు.

విధాత - విధాతృఁడు - ధాత - ధాతృఁడు - దాత - దాతృఁడు - సవిత - సవితృఁడు నేత - నేతృఁడు.

వ్యా.—మహత్తులైనవిధాతృ మొదలైనశబ్దంబులకు అకారమును స్త్రీవద్భావమును విభాషగానగును. విధాత, విధాతృఁడు. ఈసూత్రమందు అత్వస్త్రీవద్భావంబులు మసాహచర్యముగా విధింపఁబడుటంజేసి యుదాహరణంబులయందుఁ బ్రవర్తించునపుడును, నివర్తించునపుడును, అవినాభావముగానుండును (ఒండొంటినివిడువకుండుట)

ఇట్టివిధిని సన్నియోగశిష్టమందురు. సన్నియోగశిష్టమనఁగా నొక్కసూత్రంబునందు విధింపంబడిన కార్యద్వయంబులో నొకటి వచ్చినప్పుడు రెండవదియుం గూడఁ దప్పక వచ్చుట. విధాతృశబ్దంబునకు స్త్రీత్వాపాదకాతిదేశంబుచేతఁ బ్రథమైకవచనలోపంబును, శబ్దాంత్యవర్ణంబునకు నత్వంబును గలిగెను. విభాషకాఁబట్టి పక్షంబున ఋకారమునకు ద్వర్ణకంబులతో 'విధాతృఁడు' అనురూపంబగును. ఇట్లే ధాత, ధాతృఁడు మొదలైనవి.

54 సూ—నామంబులతుదిదీర్ఘంబునకు హ్రస్వంబగు.

రమా - రమ - వనితా - వనిత - విద్యా - విద్య - లక్ష్మీ - లక్ష్మి - సేనానీ - సేనాని - ఇట్లు కృతహ్రస్వములకు హ్రస్వాంతములకుంబోలెఁ గార్యంబగు - లక్ష్ములు - సేనానులు - సిరులు.

వ్యా—నామవాచకంబుల కడపటి దీర్ఘంబునకు హ్రస్వముకలుగును. ఉ, రమా. ఇది నామవాచకంబుగనుక దీనితుదనున్న దీర్ఘంబునకు హ్రస్వముకలిగి 'రమ' అనియైనది. ఇట్లే వనిత, విద్య, లక్ష్మి, సేనాని, మొదలైనవి. సహజముగా దీర్ఘంబులై యీసూత్రంబుచే హ్రస్వంబు విధింపఁబడిన యికారోకారాంతశబ్దంబులకు సహజహ్రస్వాంతంబులకుంబోలెఁ బైసూత్రవిధులు సెల్లును. లక్ష్మీశబ్దవధూశబ్దంబులు సంస్కృతంబునందు దీర్ఘాంతంబులైనను నీసూత్రంబుచే హ్రస్వంబుగలిగి పూర్వోక్తవిధులచే 'హరి, ధేను' శబ్దంబులవలె నీభాషయందుఁ బ్రయోగింపఁబడు. ఇట్లే సకలదీర్ఘేకారోకారాంతంబులకుఁ గార్యంబగునని యెఱుంగునది. ఉ. లక్ష్మి లక్ష్ములు. వధువు, వధువులు, ఇత్యాదులు.

(1) సాంస్కృతికంబులైనదీర్ఘంబులకు హ్రస్వంబు తెలుంగుభాషయందు నిత్యంబుగాఁ గలుగును. సంస్కృతభాషలో నయితము, ఒకానొకప్పుడు సమాసమందు దీర్ఘాంతంబులు హ్రస్వాంతంబులగును. ఉ. అజక్షీరము, రేవతిపుత్రుఁడు. ఈహ్రస్వము 'ఙ్యాపోస్సంజ్ఞాఛన్దసోర్బహుళం' (ఙీబంత ఙీషంతంబులకును, ఆబంతంబునకును (ఈకారాంతంబులును ఆకారాంతంబులును అగును.) సంజ్ఞయందును, వేదమందును, బహుళముగా హ్రస్వము) అనుసంస్కృత వ్యాకరణసూత్రంబునఁ గలిగెను. అజాశబ్దరేవతీశబ్దంబులు వ్యస్తంబులో దీర్ఘాంత స్త్రీలింగంబులు. 3॥ పదిపదములైనప్రొద్దులు | పదపడి

రేవ్నాఘృతౌ కృశసగుంచారే యుక్తా । గమనం యోనే యమునిసిరి ! నదిసుతగురుకర్ణశల్య నాగపురీశులా' భార. ఆది. 1ఆ. ఇందులోని 'నదిసుత' శబ్దంబు పైసూత్రంబుచేతనే సాధువగును. నదీసుతయని యుండవలెను సంస్కృతము. ఇట్లే 'కాశిదాసు' కాశీదాసు. కాశిపతి కాశీపతి, ఇత్యాదిసంజ్ఞావాచకములు బాహుళ్యము అప్రవాస్థానివర్తన్తే భాష్యమ్- వార్తికం (కార్యవిపరిణామాద్వాసిద్ధిః ----- ననుచకార్యాబుద్ధిః) విపరిణామాదితి భవితవ్యమ్। సంతి హి సంజ్ఞా ప్రకృతీని హ్రస్వత్వాని ॥ ప్రదీప ॥ సంతీతి॥ జ్యాపారిత్యత్ర బహులగ్రహణాత్ ॥ ఉద్ద్యోత ॥ సంజ్ఞాఛందసోర్భావాదాహ ॥ బహులేతి ॥ కార్యవిపరిణామశబ్దంబునం బలె సంజ్ఞాభావంబునను హ్రస్వత్వంబగు. కనుకనె "క్లిష్టపుష్పశయనాల్లతాగృహా । న్నిర్యయౌ విదితమార్గదర్శనః । అన్వయుః పరిజనాంగనారవం । సోఽఙ్గనాః ఘయోవేపథూత్తరాః"॥ రఘు—19సర్గ-23శ్లో. "ప్రతిపద్యమనోహరం వపుః । పునరప్యాదిశతావదుత్థితః । రతిదూతిపదేషు కోకిలాం । మధురాలాపనిసర్గపండితామ్" కుమారసం - 4సర్గ, 16 శ్లో. జ్యాపారితి బహులగ్రహణాత్ హ్రస్వ ఇతివల్లభః॥ అపిమాషం మషంకుర్యాచ్ఛందోభంగంత్యజేద్గిరామ్ ॥ "శ్లో. కలత్రవనిందాగురుణా కిలైవ । మహ్యామహారం కీర్తిపర్యాయేణ । అహో హినసేనాయ ఇవాభితప్తం । వైదేహిబంధోర్హృదయం విదద్రే॥- మల్లినాథకృతసంజీవనీ వ్యాఖ్యా—వైదేహిబంధోః వైదేహీవల్లభస్య "సూ॥ జ్యాప్రహస్వ సంజ్ఞాఛందసోర్బహులం" ఇతిహ్రస్వః । కాళిదాసవత్ ॥ అని వైదేహిబంధుశబ్దము సంజ్ఞావాచకంబుగాన (శ్రీరామమూర్తిని జెప్పినందున) బాహులకంబగు. హ్రస్వమని గ్రహింపఁబడియె. వైదేహిబంధుశబ్దమే సంజ్ఞావాచకమైనప్పుడు "నదిసుత" శబ్దము సంజ్ఞావాచకముగుట యేమిచింత? (2) । 'గ్రామణిపుత్రుండు ఇప్పుడు 'గ్రామణీ' శబ్దంబు గ్రంథంబులలో దీర్ఘాంతమైనను సమాసమందు వైకల్పికహ్రస్వాంతంబగును. ఉ. 'గ్రామణిపుత్రుండు. ఈవిధి 'ఇకో హ్రస్వోఽఙ్యో గాలవస్య' అను సూత్రంబునం గలిగె. భ్రూశబ్దంబు దీర్ఘాంతమైనను సమాసంబులలో వికల్పంబుగ హ్రస్వంబగును. ఉ. 'భ్రుకుంసుఁడు, భ్రూకుంసుఁడు, భ్రుకుటి, భ్రూకుటి' ఈ విధి ప్రయోగానుసారిగాని సార్వత్రికముగాదు (3) సమాసంబులందేగాక వ్యస్తమందు సహితము స్త్రీవాచకంబులైన ఈకారాంతశబ్దంబులు వికల్పంబుగా హ్రస్వాంతంబులగు. ఉ. 'ధరణిః, ధరణీ. శ్రోణిః, శ్రోణీ. పురంధ్రిః, పురంధ్రీ. యువతిః, యువతీ. రాత్రిః, రాత్రీ. రజనిః, రజనీ. ఇత్యాదులు. 'కృదికారాదక్తినః, సర్వతోఽక్తిన్నర్థా

దిత్యేకే, అనుగుణార్థికంబులగు హ్రస్వదీర్ఘోభయాంతంబులుగానుండందగు. పైనిం జూపిన సాంస్కృతిక వ్యాకరణసూత్రలబునం జేసియే యాక్రింపను దాహరించు హ్రస్వాంతంబులు సాధువులయ్యె. తే॥ గీ॥ ధరణినవనత్తవివిధోపధావిధాస। మార్జితశ్రీవినిర్జితనిర్జరాల। రోశ్వరుడు తిమ్మభూపతిరాజేశ్వరుండు' ఆము॥ఆ. మ॥ కనకక్షోణిధరంబుకార్ముకముగాఁ గ్రమంబునాజిని' హర. 'శ్లో॥ పురంధ్రిభిశ్చక్రమశః ప్రయుక్తం, అని కాళిదాసుసంస్కృతప్రయోగము. చ॥ అప్పుడు పురంధ్రివర్గవృతయై వరణాంకకృతార్థమైన, వసు. ఇత్యాదులు గ్రహింపునది.

55 సూ—ఏకాక్షరంబులకు హ్రస్వంబు లేదు.

గ్మౌ - భూః - ధీః - శ్రీ - స్త్రీ - హ్రీ - ధీ-భీ - భ్రూవు॥

వ్యా—ఒకయచ్చుగలపదంబులకు హ్రస్వంబు రాదు. ఉ. గ్మౌ - మా - భా ఇవి యేకాచ్చుగలవి. కనుక నీశబ్దంబులయందు నేఁబదినాల్గవసూత్రంబు నిషేధింపఁబడు చున్నది. క॥ సకలక్ష్మాపాలురు నా సకలజనేత్రా' క్ష్మాదీనవర్జించె, ఇత్యాద్యాంధ్రకవితాపితామహప్రయోగంబులు గ్రహింపవలెను. భ్రూవు, ఇయ్యది ఊకారాంతశబ్దంబుగావున నలువదియొనిమిదవసూత్రంబుచేఁ గ్రహింపఁదగియుండుటచే ఊకారాంతనోశబ్దంబులనిసూత్రించుటచే వృథాకంబు గాదు.

56 సూ—స్పృధాదులయందుఱుకు లోపంబు విభాషనగు.

స్పృధా = స్పృధుండు - మూర్ఖ - మూర్ఖుండు - నీచు - నీచుండు
గృహస్థు - గృహస్థుండు - చార్వాకు = చార్వాకుండు.

వ్యా—స్పృధ మొదలైనశబ్దంబులయందు డుత్వంబునకు లోపంబు విభాషగా నగును. ఉ. స్పృధు - స్పృధుండు. ఈశబ్దంబులు ప్రథమాంతసమానాధికరణంబుగావున నిరువది యొకండవసూత్రంబుచేతను త్వంబుగాని యిరువదిరెండవసూత్రంబుచేతను గలిగినడుజునకుఁ బ్రకృతసూత్రంబుచే నుత్వలోపంబుగాని పైరూపద్వయంబయ్యె. ఇట్లే మూర్ఖ - నీచ - గృహస్థ - చార్వాక, మొదలైనవి. క॥ కలఁడేని క్షోణీపాలుఁడైనఁ గడు

వృద్ధమహీశ!' భార - ఆర - 3 ఆ' వ॥ నీవుమా । న్యవు శిశుపాలయింకఁ బలుకఁగ వలసెఁ సభలోననున్నయా । యవనిపులెల్ల నాతని కయంత్రబినిముక్తులు' భార-సభా-ఆ. క॥ అనిపలికిన పలుకులకుం । ఘనకోపము గదిరి నీమ గావున, భార - విరా-2ఆ, శే॥ సీ॥ విదురుఁడు శిష్టులనియు నిటిమొకకార్యంబు । గాంగ్రబునియుం దాఁగదనుగాని। దుష్టబుద్ధి నీమసుగ్రీవునందునా । నాటబనినాని సుకథినాన్నమందు, భార-ఉద్యో-3ఆ. ఇచ్చట దుష్టబుద్ధి నీమసుగ్రీవునందు. అని యేకపదముగాఁ జెప్పఁబడిన (అవిమృష్టవిధేయాంశము, అను కావ్యదోషము సంభవించును. ఇచ్చట సుగ్రీవునియందు నీవత్వము విధేయముకావున నీమశబ్దార్థము ప్రధానముగానుండవలయును. సమాసమునందుఁ జేరినచోఁ దుష్టబుద్ధి శబ్దార్థము ప్రధానముగాఁ గలది కావున నీమ శబ్దార్థము అప్రధానమగును. (అవిమృష్టవిధేయాంశంగుణీభూతవిధేయకమై, అనఁగా విధేయాంశంబును దెలుపునట్టి శబ్దము సమాసములోఁ జేర్చిచెప్పుట అవిమృష్టవిధేయాంశము, కావున (దుష్టబుద్ధి, నీమ, సుగ్రీవునందు, అని వ్యస్తపదంబులు గానే యుండవలయును. (నీమ, శబ్దంబునకు దుష్టకలోపం బీసూత్రంబుచేతఁ గలిగినది.

57 సూ—స్త్రీలింగంబులు ప్రథమైకవచనంబునకులోపంబగు.

రమ-క్షమ - వనిత - ఘనత - విద్య - దేవత - మీననేత్ర

వ్యా—స్త్రీలింగంబులయొక్క ప్రథమైకవచనంబునకు లోపంబుగలుగును. అనఁగా స్త్రీవాచకపదములకెల్లపట్టి ప్రథమైకవచనంబునకు లోపంబుగలుగును. ఉ. (రమ ఇచ్చటఁ బ్రథమైకవచనముపుట్టి లోపించినది. ఇట్లే క్షమ, వనిత, ఘనత, విద్య దేవత, మీననేత్ర మొదలైనశబ్దంబులు.

58 సూ—చరిత్రాదులమువర్ణకంబునకులోపంబు బహుళంబుగానగు.

చరిత్ర - చరిత్రము - చరిత - చరితము ॥ అలక -అభిలాష-అక్షత - ఘోష - తరంగ - భ్రమ - విజృంభణ - వధ - వేగ స్ఫు

రణ - హంస - ఇత్యాదులుచరిత్రాదులు॥ బాహుళకమువలన దర్భాదులకు ములోపంబు నిత్యంబు - దర్భ - పనస - ఇత్యాదులు.

వ్యా—చరిత్ర మొదలైనశబ్దంబులయొక్క మువర్ణకంబునకు లోపంబు బహుళంబుగఁ గలుగును. అనఁగా 'చరిత్ర' మొదలైనవానియొక్క కడపటనున్న మువర్ణకమునకు వికల్పంబుగాఁ లోపంబుగలిగి 'చరిత్ర—చరిత్రము' అని యుండును. ఇట్లే అలక - అక్షత - హంస - చరిత - అభిలాష - ఘోష - తరంగ - భ్రమ- విజృంభణ - దక్ష - వేగ - స్వగణ- మొదలైనవానికి రూపద్వయంబు గ్రహింపవలెను. క॥ 'నెరవేసుపద్మలకువిధునిటలాలకముల్' కవికర్ణరసాయనము. సీ. 'నిటలాలకములంటి నిఘ్నగజుంబున్నాని ముఖసరోజమునకు ముసరుదేంట్లు' భాగ - అష్ట- స్కం. 'అలక' అనుట సులభము. తే. గీ. 'రాజుఁడప్పుడు వేడ్కతో బుధసతీవి। తానముల తోడ నార్ద్రాక్షతములతోడ' ఇందుమతీకల్యాణము. తే. గీ. 'అహిమభానుఁడు చనుచేర నస్తశిఖరి। సగవినర్పించుకుంకుమాక్షతములయ్యె' కవికర్ణరసాయనము. రెండవరూపము సులభము. క॥ 'బలశాలియైన హంసముఁ। బిలిచితి బురణించిపారఁబోలుచఁదనకునన్' భార- కర్ణ. ఉ. 'ఇందునిభాస్యలప్పుడు సమీక్షణఁజేసిరి రాజహంసముల్' నైషధము. చరిత్రాదులలోఁ జేరినతక్కుంగలశబ్దంబులు సులభంబులు కావున లక్ష్యంబు లుదాహరింపఁబడవయ్యె. ఈసూత్రంబులో మువర్ణంబునకే లోపంబు చెప్పఁబడినది. కాని తక్కినవిభక్తులయొద్దవచ్చుముగాగమంబునకుఁ గూడఁ లోపంబున్నదని తెలియుచున్నది. ఉ. చరిత్రను, చరిత్రమును. చరిత్రలను- చరిత్రములను. వ్యా. దర్భ మొదలైనవానియందునున్న మువర్ణకలోపంబు నిత్యముగాఁ గలుగును. ఉ. 'దర్భ-పనస' ఇత్యాదులు ఇట్లే 'కుశ, కుండ' మొదలైనవి. 'కుండ, పనస' శబ్దంబులు ప్రాకృతంబులని కొందఱయభిప్రాయము- 'కుశ' శబ్దంబునకు 'నీరు' అను నర్థమిచ్చునప్పుడు 'కుశము' అని చెప్పవచ్చును.

59 సూ—స్వార్థివాచిదేవసురశబ్దంబు లేకత్వబహుత్వంబులం బ్రయోగింపంబడు.

దేవుఁడు - సకలసురలు ॥ స్వార్థివాచియనుటచే భూదేవులు - భూసురుఁడను ప్రయోగంబులబాధితంబులయ్యె.

వ్యా — స్వర్గనివాసులగు దేవశబ్దమును, సురశబ్దంబును గ్రామముగా నేకవచనమందును, బహువచనమందును బ్రయోగింపఁబడును. ఉ. 'దేవుఁడు' ఇచ్చట స్వర్గనివాసియర్థము. కాన నేకవచనముగలది. 'సకలసురులు' ఇత్యాది కర్మధారయసమాసము. నిత్యబహువచనము. 'భూదేవులు' 'భూసురులు' ఇచ్చట నీశబ్దంబులకు బ్రాహ్మణులర్థము. ఈ సురశబ్దాంతంబులైన యుపమానసంబులచే భూనివాసులు బోధింపఁబడినందున నైవిధంబున సామాన్యముగా నేకవచనబహువచనంబులు కలిగెను.

60 సూ — సురశబ్దంబు నిత్యంబుగా నసురశబ్దము వైకల్పికముగా స్త్రీత్వంబులకు సంస్కృతసమాసంబునఁగావు.

సురలు - అసుర - అసురుఁడు ॥ నిఖిలసురలు - రావణాసురుఁడు ॥ ఎల్లసురలు - ఎల్లయసురలు - ఎల్లయసురులు.

వ్యా — 'సుర' అనుశబ్దంబు నిత్యంబుగాను, 'అసుర' అనుశబ్దంబు వైకల్పికంబుగాను, స్త్రీలింగంబులతో సమానంబులగును; కాని సంస్కృతసమాసంబునమాత్రంబునఁగావు. ఉ. సురలు. ఇచ్చట 'సుర' శబ్దంబు నిత్యంబుగా స్త్రీలింగంబుతో సమానంబుగావున నుకారమువచ్చి 'సురులు' అనికాలేదు. 'అసుర' శబ్దంబు వైకల్పికంబుగా స్త్రీలింగసమంబగునుకఁ బ్రథమైకవచనలోపంబుగలిగి 'అసుర' అనియును. బక్షంబున నుత్వ మహద్వాచకంబులతో 'అసురుఁడు' అనియును రూపంబులైనవి; కాని సంస్కృతసమాసంబున స్త్రీత్వాతిదేశంబు లేనియందున నుత్వంబు గలిగి 'రావణాసురుఁడు' అనియయ్యెను. 'సుర' శబ్దంబునకుఁ దెలుఁగుసమాసమందు స్త్రీత్వసత్త్వంబు నిత్యంబు. ఉ. ఎల్లసురలు. 'అసుర' శబ్దంబునకు వైకల్పికము, ఉ. 'ఎల్లయసురలు' ఎల్లయసురులు. మొ

61 సూ — దూతాదులకు స్త్రీత్వంబు బహుళంబుగనగు.

దూత - దూతుఁడు - యోధ - యోధుఁడు - శుంఠ - శుంఠుఁడు॥ బహుళగ్రహణముచే నమహత్త్వంబునందు స్త్రీత్వంబు నిత్యంబు ॥ సింగంబు దూతయగు జంబుకంబు.

వ్యా.—మాత మొదలైనశబ్దంబులకు స్త్రీసద్భావము బహుళముగాఁ గలుగును. 'మాత' ఇచ్చటఁ బ్రిక్మైకవచనలోపము. మాతుఁడు, స్త్రీసద్భావంబు పాక్షికంబు. గావున మత్వమున్వర్ణకంబులు కలిగెను. ఇట్లేయోధ- యోధుఁడు. శంక- శంకుఁడు. ము. సీ. నిత్యసత్యవ్రత నిప దేశ నీవు మాకమరంగ మాతవైయభిమతంబు। సేయుము భార - ఆర- 2ఆ. క॥ కోపింపం। జనదు జననాధుర కుమా। తునిజంపుటనరకమౌట ధ్రువమని రార్యుల్, భార - శాంతి. మఱియు బహుళమని చెప్పుటచేత నమహత్తును జెప్పునపుడుమాత్రము స్త్రీసమముగానుండుట నిత్యమని భావము. ఉ. 'సింగంబు మాతయు న జంబుకంబు' ఇచ్చట 'సింగంబు మాతుఁడను జంబుకంబు, అనిమహత్తుగాఁ బ్రయోగింపఁగూడదు. మహాద్వాచకశేయుఁనపుడు మున్వర్ణకంబులోఁ బ్రయోగింపఁబడ్డును. ఉ. పితుఁడు, మాతుఁడు. ముద్రారాజా రామన్నకవిజనసంజీవని యందుమాతయనియేకాని మాతుఁడని లేదను గాని రెండును గలవు, అని తిమ్మ కవీంద్రుఁడువచించెను.

62 సూ.—పృథ్వీవాచిభూశబ్దంబునకుభువియగు.

భువి - భువులు - భువిని _ భువులను.

వ్యా.—భూమ్యర్థకమైనభూశబ్దంబునకు నామవాచకము 'భువి, అగును. ఉ. భువి- భువిని- భువులను- ము.

63 సూ.—నౌశబ్దంబునకు నావయగు.

నావ - నావలు - మహానావ - కొందఱునౌవియనియునావాదేశం బగునందురు.

వ్యా.—'నౌ, అనుశబ్దంబునకు నామవాచకము 'నావ, అనియగును. ఉ నావ- నావలు- మహానావ. కొందఱు 'నౌ, అనుశబ్దంబునకు 'నావి, అనికూడ నామ వాచకముండునందురు.

64 సూ.— రైగ్లౌశబ్దంబులు కోత్వంబు విభాష నగు.

ఇగ్లౌ సూత్రముచేత ప్రాప్తమైనదానికిది లోపంబు॥ రో — రై
గ్లో - గ్లౌ.

వ్యా— రై, గ్లౌ, అనుశబ్దంబులకు ఓకారము విభాషగా నగును. అనఁగా:— రో, అనియు, గ్లో, అనియుఁ, జెప్పవచ్చునని భావము. ఉ॥ రోగలవాఁడు—రైయిచ్చును. గ్లోలు-గ్లౌలు. ఇత్యాదులు. రై, గ్లౌ, ఈశబ్దంబులకు ఇగ్లౌ, అనునలువది నాల్గవ సూత్రంబుచేఁ బ్రాప్తమైనలోపంబుగలిగెను.

65 సూ.— ఐకారం బీకారతుల్యంబు.

రైని - రైకి — కైని - కైకి — పైని— పైకి.

వ్యా— ఐకారం బీకారాంతములతో సమానము. అనఁగా నీకారాంతంబులకు నిరువదియాఱవసూత్రంబుచే, సనువుకిద్వి తీయా విభక్తుల ఉత్త్వంబున కిత్వంబగు,నని చెప్పంబడియె. అది ఐకారాంతంబులకునుం బట్టును. రై + ను, ఐకారం బీకారతుల్యంబు గావున నున్నకముయొక్క ఉకారంబునకు నిరువదియవసూత్రంబుచే నిత్వంబు కలిగి రైని, అయ్యెను. ఇట్లే కైని, రైకి— కైని-కైకి, ఇత్యాదులు. పైనన్, అని పెక్కు-, రు తప్పుగాఁ బ్రయోగింతురు. ఈసూత్రంబుచేత పైనిన్, అనవలయును.

66 సూ.— కంధరాదులు క్లీబతుల్యంబులు బహుళంబుగా నగును.

కంధరము - కంధర॥ విధాతృశబ్దమునకుఁ గ్లీబతుల్యత్వంబు నిత్యంబు — విధము॥ కంధరా నాసికా భిక్షాదంష్ట్రా గ్రీవా పాదుకో ల్కాప్రభృతులు కంధరాదులు.

వ్యా— కంధర మొదలైనశబ్దంబులు నపుంసకలింగసమంబులు బహుళంబుగా నగును. కంధర, మొదలైనశబ్దంబులు సంస్కృతంబున స్త్రీలింగంబులు. తెలుంగున

బహుళేంబుగా నపుంసకత్వము అతిదేశింపఁబడుచున్నది. కావున స్త్రీత్వంబునఁ బ్రథమైకవచనలోపంబుచే 'కంధర' అనియు, క్లీబత్వాతిదేశంబుచేత 'కంధరము' అనియు రూపద్వయంబేర్పడును. విధాశబ్దంబునకు నపుంసకలింగసమత్వంబు నిత్యంబుగానగును. అనఁగా 'విధము' అని నపుంసకలింగముగానే ప్రయోగముగాని 'విధ' అని ప్రయోగింపఁగూడదు, ఇత్యాది కొన్ని నిఘంటువులయందుఁ బ్రకారార్థమునందుఁ పుంలింగముగాఁ బ్రయోగింపఁబడ్డది. 'విధో విధానే హస్త్యన్నే ప్రకారే వేతనేపిచ' అని పుంలింగమందునజయుని ప్రయోగము. పంక్తి శబ్దంబును బుంలింగంబుగాఁ గానంబడుచున్నది. 'కంధర, నాసిక, భిక్ష, దంష్ట్రి, గ్రీవ, పాదుక, ఉల్క, ఇత్యాదిశబ్దంబులు కంధరాదులు.

[illegible]

హలంతప్రకరణము.

67 సూ—హలంతంబు ప్రథమైకవచనాంతతుల్యం బందు నామంబగు.

దుక్ - వాట్ - మరుత్ - విద్యుత్ - కర్మ - వర్మ॥ శ్వాశబ్దంబు దప్ప నకారాంతంబు లెల్లం బ్రథమైకవచన తుల్యంబులె యగు నని యెఱుంగునది.

—హలంతశబ్దంబులం గూర్చి చెప్పెడిభాగము.—

వ్యా—సంస్కృతమునందుఁ బ్రథమావిభక్త్యంతమెద్దియో యాశబ్దంబు తెలుంగుభాషయందు హలంతంబులకు నామవాచకంబగు. నామమనఁగా:—ధాతువుకానిదియుఁ, బ్రత్యయముకానిదియుఁ, బ్రత్యయంబు కడపటలేనిదియు, నగునర్థముగలరూపము. ఉ॥ దుక్' మొదలైనవి హలంతంబులు. 'శ్వ' అనుశబ్దంబుతక్క 'కర్మ' వర్మ, మొదలైన నకారాంతంబులెల్లను సంస్కృతప్రథమైకవచనములే యిందు నామవాచకములగును.

68 సూ—ఉగాగమంబును ద్విత్వంబును దుదిహల్లునకగు.

ఉగాగమాంతంబుల కిగ్లోసూత్రముచేఁ బ్రథమైకవచనలోపం బగు॥ రుక్కు — రాట్టు - మరుత్తు - వీరుత్తు॥ ఉగాగమంబు లేమిం జేసి యిచటనాంతంబుల కస్త్రీలింగంబులకుం బ్రథమైకవచనలోపంబు లేదు॥ కర్మము —వర్మము — చర్మము — సుధన్వుండు సుత్రాముండు.

వ్యా—తుదిహల్లునకు ద్విత్వంబై ఉకారంబంతాగమంబుగా వచ్చును. ఉగాగమంబంతమందుఁగల శబ్దంబులకు 'ఇగ్లో' అను నలువదినాల్గవసూత్రంబు చేతఁ బ్రథమైకవచనంబునకు లోపంబు కలుగును. ఉ. రుక్కు - రాట్టు - మరుత్తు - మొదలైనవి. స్పష్టార్థము ప్రక్రియాక్రమంబించుక వ్రాయఁబడును. 'రుక్' ఇది సంస్కృతంబులోఁ బ్రథమైకవచనాంతంబు. ఈప్రథమైకవచనమే (రుక్) తెలుఁగులో నామంబగు. (ప్రాతిపదికము) పిమ్మట నీశబ్దంబుయొక్క యంత్యమైనకకారంబునకు ద్విత్వంబును, అంతాగమంబైన ఉకారంబును, ఈప్రకృత సూత్రంబుచేఁ గలిగి 'రుక్కు' అగును. ఇయ్యది ఉకారాంతంబు కావున నలువదియెనిమిదవ సూత్రంబుచే వుదర్థకంబు పుట్టి నలువదినాల్గవసూత్రంబుచేత లోపించినది. ఇట్లే. 'రాట్టు - మరుత్తు - వీరుత్తు' ఇత్యాదులయందుఁ బ్రక్రియాక్రమంబూహించుకొనునది. 'కర్మన్' ఈశబ్దంబు సంస్కృతంబులో నకారాంతంబు. నకారంబునకు లోపంబువచ్చి దీనిప్రథమైకవచనము 'కర్మ' అని యుండును. పైసూత్రంబుచే నీసంస్కృతప్రథమైకవచనరూపంబె యీ తెలుఁగుభాషయందు నామంబగు. అమహన్నపుంసకంబు గావున నీయదంతంబునకు ముదర్థకంబుకలిగి 'కర్మము' అని యుండును. ఇట్లే. 'వర్మము, చర్మము' మొ. ఇవి సంస్కృతంబులో నకారాంతశబ్దంబులైనను తెలుఁగులో అకారాంతంబులైన 'కర్మ వర్మ - చర్మ' ఇత్యాదులే ప్రాతిపదికములై తుదిహల్లు లేమింజేసి ద్విత్వంబును, ఉగాగమంబును, రావయ్యెను. గొప్పపండితులు సయితము 'కర్మ' అను ప్రథమైకవచనాంతరూపంబు సంస్కృతభాషలో వాక్కునకు నభ్యస్తంబగుటంజేసి తెలుఁగులో ముదర్థకంబు లేకుండ 'కర్మ' అని సంస్కృతప్రథమైకవచనంబే ప్రయోగింతురు; కాని 'కర్మము' అని యుపయోగింపవలయును. 'కర్మము' అనుదానికి 'కర్మువు' అను

రూపాంతరంబు గ్రంథంబులఁ గవులువాడుచుండిరి. ఇట్లే. ధర్మము - ధర్మువు. అర్ఘము - అర్ఘువు. వర్గము - వర్గువు. (వర్గు, అనియు మఱియొకరూపంబు) మొదలైనవియు గ్రంథంబులయందుఁ గలవు. ఇందులకుఁ బ్రమాణము. ఖవేద్ధర్మాది శబ్దానాంయుశ్చవృత్త్యాత్రికుత్రిచిత్, అని యహోబలపండితీయమునందుదాహరింపఁ బడినది. చ॥ అవని యరాజకంబయినయప్పుడు భూప్రజలందు సర్వధర్మువులు దొలంగుఁదేవమునిముఖ్యులు వాయుదురోలి వృష్టిలే। దవు మఱియర్ఘువుల్ దరుగునందురు గావునఁ గాలయాపనం। బనితగవాక్యచేయకరయంబున రాజ్యము నిల్పుమిత్త్రజిన్, భార-ఆది - 4ఆ. నకారాంతమైన, సుధన్వన్, అను శబ్దంబుయొక్క ప్రథమైకవచనంబులు సంస్కృతంబులో, సుధన్వా, అని దీర్ఘాంతంబుగ నుండును. ఈదీర్ఘాంతంబే తెలుఁగుభాషలో నామంబై, నామంబులకుడు, అను నేఁబదినాల్గవసూత్రిప్రకారంబు ప్రాప్తంబుకాగి మహద్వాచకశబ్దంబగుటచే నిరువదియొకటి యిరువదిరెండవసూత్రింబులచేత నుత్వడుజ్ఞులు గలిగి, సుధన్వుఁడు, అయినది. ఇట్లే, సుత్రాముఁడు, ఇత్యాది మహద్వాచకనకారాంతశబ్దంబు లూహించుకొనవలయును.

69 సూ—దీర్ఘంబుమీఁది హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.

వాక్కు - వాకు॥ స్వరాట్టు - స్వరాటు.

వ్యా—దీర్ఘముతరువాతవచ్చు హల్లునకు ద్విత్వము బహుళముగా నగును. వాక్, అను నీశబ్దంబున కంతంబైన కకారంబునకు ముందుదీర్ఘంబుండుటచే ద్విత్వంబు బహుళంబై, వాక్కు, అనియుఁ, బాక్షికంబై, వాకు, అనియు నగును. ఉగాగమంబు మాత్రింబు అఱువదియెనిమిదవసూత్రింబుచే నిత్యంబుగానగును. అఱువదియెనిమిదవసూత్రింబులో ఉగాగమద్విత్వంబులు సన్నియోగశిష్టంబులైనను, ఈప్రకృతసూత్రంబులో ద్విత్వంబొక్కటియే బాహుళకంబుగ నివర్తింపఁబడినది. కావున ద్విత్వములేనియప్పుడుకూడ, ఉగాగమంబు నిర్బాధంబుగావచ్చును అందున వాకు-స్వరాటు ఇత్యాది ద్విత్వరహితరూపంబు లుగాగమంబుతో నుండదగు.

70 సూ.—మతుబాదికంబు ద్వితీయైక వచనాంతతుల్యంబు నామంబగు.

శ్రీమంతమ్ — గుణవంతమ్ — విద్వాంసమ్ — అనడ్వాహమ్ — శ్వానమ్ — ఉపానహమ్ — అప్సరసమ్ — ఇత్యాదులు.

[illegible] తంబులుం గలిగిన సంస్కృతపదంబులు ద్వితీయైకవచనమై తెలుంగునందు నామంబగు. (ప్రాతిపదికము), అనఁగా సంస్కృతంబునందు ద్వితీయైకవచనంబులు మకారాంతంబగును. అనఁగా [illegible] ప్రాతిపదికంబు [illegible] లేదు. [illegible] అను నకారాంతము (శ్రీమత్, [illegible]వత్, [illegible] శబ్దంబులు. [illegible] ఈ శబ్దంబులే ద్వితీయైకవచనంబున శ్రీమంతమ్ గుణవంతమ్, అని సంస్కృతంబునందుఁ బ్రయోగింపఁబడు. మకారాంతంబులైన శ్రీమంతమ్ గుణవంతమ్, విద్వాంసమ్, అనడ్వాహమ్ శ్వానమ్, ఉపానహమ్, అప్సరసమ్, ఇత్యాది సంస్కృతద్వితీయాంతంబులు తెలుఁగునందు నామంబులగునని యెఱుంగునది.

71 సూ.—దాని యంతిమమకారంబునకు లోపంబగు.

శ్రీమంత - గుణవంత - విద్వాంస - అనడ్వాహ - ఇత్యాది వీనికజంతములకుంబోలె ప్రత్యయాదులు యథాయోగ్యంబులగు ॥ అతఁడు శ్రీమంతుఁడు - ఇతఁడు గుణవంతుఁడు - వానిచేతను శ్రీమంతము - విసవంతము గుణవంతము ॥ [illegible] అనడ్వాహము - శ్వానము - అప్సరస ॥ [illegible] గుణంబుచే స్త్రీత్వంబున మతుబాదులుఙ్యంతంబులై యిందుఁ గ్రహింపఁబడు - శ్రీమతి - గుణవతి విదుషి - శుని ॥ మహత్తివాచ్యంబగునపుడు శ్రీమంతురాలు - గుణవంతురాలు - విద్వాంసురాలనియుఁ బ్రయోగింపఁదగు.

వ్యా.—శ్రీమంతమ్, అనుదాని తుదిమకారంబునకు లోపంబు కలుగును. ఉ. శ్రీమంత్, గుణవంత్, విద్వాంస, మొదలైనవి. వీనికి, (శ్రీమంత మొదలైనవానికి) అజంతంబులైన రామ, మొదలగు శబ్దంబులకుంబలె డుజ్ఞాదులు వచ్చును. ఉ, అతఁడు శ్రీమంతుఁడు [illegible] నపుంసకలింగమైనయపుడు మువర్ణకము వచ్చి వాని వంశము శ్రీమంతము, అని యగును. ఇట్లే వారివంశము గుణవంతము, మొ. అప్సరస, అనుదానికి అప్సరస్సు, అను రూపాంతరంబు గలదని యొకానొకరు చెప్పిరి; కాని యది [illegible] బుచేత (కరిబలా) స్త్రీ [illegible] మాతుప్పు, మొదలైనవి జ్యంతంబులే (జీ + అంత=జ్యంత. అనఁగా నకారాంతంబులమాత్రమే) యిందు గ్రహింపఁబడును. మఱి [illegible] ప్రత్యయాంతంబులు [illegible] చేయుచున్నపుడు శ్రీమంతమ్, ఇత్యాది సంస్కృత[illegible] నామంబులనవియుఁ, త్రైప్రత్యయాంతంబులే సంస్కృతంబున స్త్రీలింగంబున [illegible] శ్రీమతీ, గుణవతీ, విదుషీ, తనీ, ఇత్యాది ప్రకారంబుగా సాంస్కృతిక ప్రాతిపదికములై యుండును గాన నట్టిదీర్ఘాంతంబులే యీ భాషయందు నామంబులుగా గ్రహింపఁబడునని భావము. పిమ్మట [illegible]ఁబదినాల్గవసూత్రంబుచే దీర్ఘంబులకు హ్రస్వంబులుగలిగి యేఁబదియేడవసూత్రంబునఁ బ్రథమైకవచనలోపంబుగలిగి, శ్రీమతి, గుణవతి, విదుషి, ఇత్యాదికముగా హ్రస్వాంతంబులై యుండును. శ్రీమంతురాలు, ఇచ్చట శ్రీమంత, శబ్దాదులు మహతికి విశేషణంబుగానే విభాషింపఁబడి [illegible]గలది, అన్య[illegible]ము చెప్పునప్పుడు వృత్తియందు స్త్రీ [illegible] శబ్దంబుతో సమాసంబుచేయుచో సంధిపరిచ్ఛేదములోని [illegible] సూత్రంబునే సవర్ణదీర్ఘంబులుగలిగి, శ్రీమంతురాలు, [illegible] ఇత్యాదికముగా నుండును. సిరిగలస్త్రీ, గుణముగల స్త్రీ, ఇత్యాదికముగా [illegible]బడును. ఈమతుప్ప్రత్యయాంతరూపంబులు సంస్కృతంబుతో [illegible] ప్రకారంబులు [illegible]గా భ్రమతోఁ బ్రయోగింతురు. అనఁగా బుద్ధిమంతుఁడు, అనుటకు బుద్ధివంతుఁడు, అనియును, గుణవంతుఁడు, ఇత్యాదిస్థలంబులయందు [illegible]ంతుఁడు, అనియు నపభ్రంశంబుగా వాడుదురు. ఈ చెప్పినట్టియంశంబు సంస్కృత వ్యాకరణంబులోనిదియైనను తెలుంగుకవులకుఁ దెలి

యగుట యవసరంబు గావున నిక్కడ స్పష్టపఱుపఁబడుచున్నది. మకారాకారాంతంబులైన శబ్దంబులనియును, మకారాకారోపధకంబులైన శబ్దంబులనియును, వమ్ము మతుప్ప్రత్యయమకారము సాధారణంబుగ వకారంబగును. ఉ. (బుద్ధి-మతి-శ్రీ), ఇత్యాదులకారాంతంబులు కావు గావున, బుద్ధిమంతుఁడు, మతిమంతుఁడు శ్రీమంతుఁడు, ఇత్యాదికముగా మకారముతోనే యుచ్చరింపఁబడును, ధన, ఆచార, విద్యా, ఇత్యాదులకారాంతంబులును, దీర్ఘాకారాంతంబులును, గావున మతుప్ప్రత్యయము వకారంబును బొందఁగా ధనవంతుఁడు, ఆచారవంతుఁడు, విద్యావంతుఁడు, ఇత్యాదికముగా వకారంబులతో నుచ్చరింపఁబడును. (రశ్మి, లక్ష్మి. ఇత్యాదిశబ్దంబు లికారాంతంబులైనను మకారోపధకంబులు గావున (రశ్మివంతుఁడు లక్ష్మీవంతుఁడు, ఇత్యాదికముగా వకారంబుతోడ నేయుండును. (యశస్ తేజస్, ఇత్యాదిశబ్దంబులు అకారోపధకంబులు గావున (యశస్వంతుఁడు, తేజస్వంతుఁడు ఇత్యాదికముగా వకారసహితంబుగానే యుండును. పక్షంబున సకారాంతంబులు మతుబర్థంబునందు (యశస్వి. తేజస్వి, ఇత్యాదికముగ (విని, ప్రత్యయాంతంబుగా నుండును. తెలుఁగుకవిత్వంబునఁ బ్రాయికంబుగా నవసరంబు గావునఁ బ్రసక్తానుప్రసంగంబున నిచ్చట నీయంశము వివరింపఁబడ్డది.

72సూ -ముదాదులకు బ్రథమైకవచన లోపంబులేదు

ముదము - ఉపానహము - స్రజము.

వ్యా — (ముత్, మొదలైనశబ్దంబులకుఁ బ్రథమైకవచనలోపంబు గలుగదు అనఁగా ముచ్ఛబ్దంబు మొదలైనవి హలంతస్త్రీలింగంబులు గావున నలువదియేనిమిదవ సూత్రంబుచే నాగమద్విత్వంబులు గలిగి నలువదినాల్గవసూత్రంబుచేఁ బ్రథమైకవచనలోపంబు గలిగి (ముత్తు, ఇత్యాదికముగా ననిష్టరూపంబు కావలసియుండె. తన్నివారణార్థము ముదాదులు డెబ్బదియవసూత్రములోని మతుబాదికగణంబులోఁ బఠింపఁబడియె. అందున (ముదమ్, ఉపానహమ్, స్రజమ్, ఇత్యాది మకారాంత సంస్కృత ద్వితీయైకవచనాంతంబులే ప్రాతిపదికంబై డెబ్బదియొకండవసూత్రంబుచేత మకారలోపంబుగలుగు స్త్రీలింగత్వహేతుకమైన ప్రథమైకవచనలోపంబు (ముగ్ధకలోపము

ఏఁబదియేడవసూత్రంబుచేఁ బ్రాప్తించుచుండఁగాఁ బ్రకృతసూత్రంబుచే నిషేధింపఁబడి మువర్ణకంబుతో 'ముదము', 'ఉపానహము', 'స్రజము', ఇత్యాదిరూపంబులు సిద్ధించెను.

73 సూ- ఋత్విగాదులుద్వితీయైకవచనాంత తుల్యంబులువిభాషనగు

ఋత్విజుఁడు - ఋత్విక్కు - నీవృతము - నీవృత్తు॥ ఋత్విగాదికంబాకృతిగణంబు.

వ్యా—ఋత్విక్కు మొదలైనశబ్దంబులు సంస్కృతద్వితీయైకవచనాంతంబులతో సమానమై విభాషగానగును. అనఁగా ఋత్విక్ఛబ్దముయొక్క సంస్కృతద్వితీయైకవచనము 'ఋత్విజమ్', అనియుండు. ఇదియే తెలుఁగులోఁ బ్రాతిపదికము కాఁగా డెబ్బదియొక్కటవసూత్రంబుచే నంత్యమకారంబు లోపించి 'ఋత్విజ', అయినది. పిమ్మట నిరువదియొకటి యిరువదిరెండు సూత్రంబులచే నుత్వడుజ్వర్ణకంబులు కలిగి 'ఋత్విజుఁడు', అయినది. విభాషయనుటచే ఋత్విక్ఛబ్దము హలంతంబు గావున నలుబదియేనిమిదవ సూత్రంబుచే నుగాగమ ద్విత్వంబుగలిగి నలువదినాల్గవసూత్రంబుచే నైన ప్రథమైకవచనలోపంబుతో 'ఋత్విక్కు', అనురూపంబు పక్షంబునవచ్చె. నీవృచ్ఛబ్దముయొక్క సంస్కృతద్వితీయైకవచనము 'నీవృతమ్', దీనియంతిమమకారంబు డెబ్బదియొకటవ సూత్రంబుచే లోపించియు మహదాద్యనకంబుగావున ముప్పదితొమ్మిదవ సూత్రంబుచే మువర్ణకంబువచ్చి 'నీవృతము', ఇట్లయ్యె. విభాషయగుటచే నీవృచ్ఛబ్దంబు హలంతంబు గావున నలుబదియేనిమిదవ సూత్రంబుచే నుగాగమ ద్విత్వంబులు గలిగి నలుబదినాల్గవసూత్రంబుచే నైన ప్రథమైకవచనలోపంబుతో 'నీవృత్తు', అను రూపంబు పక్షంబునవచ్చె. వణిక్కు - వణిజుఁడు. పుష్పముక్కు - పుష్పముచుఁడు. వేదవిత్తు - వేదవిదుఁడు. పాలితకకుప్పు - పాలితకకుభుఁడు. ఘృతస్పృక్కు - ఘృతస్పృశుఁడు. సుపద్విట్టు - సుపద్విషుఁడు, అమృతలిట్టు - అమృతలిహుఁడు. త్వక్కు - త్వచము. తటిత్తు - తటితము. జలముక్కు - జలముచము. మధులిట్టు - మధులిహము. కకుప్పు - కకుభము. ప్రావృట్టు - ప్రావృషము. మొదలైనశబ్దంబులు. ఆకాగసావృ

ళ్యంబునందేని బుత్వాగామ్యాకృతిగాంబులోనివని యూహింపదగునది. మఱియు. ఆపత్తు–ఆపద. తృప్తు - తృప. సంపత్తు - సంపద. విపత్తు - విపద. కృశక్కు—కృశ. దిక్కు—దిశ. ఋక్కు - ఋచ. త్విట్టు — త్విష, ఈమొదలైన శబ్దంబులు బుత్వాగమంబులో నివి. ఇవి తత్సమంబులు. పక్షాంతర ద్వితీయైకవచనాంతతుల్యంబులు తత్సమంబులు ప్రాతిపదికములైనప్పుడు అజంతరూపమొసంగు సూత్రంబుచే నుగాగమ ద్విత్వంబులు గలిగి నలుగని సూత్రంబుచే బహుళముగ లోపంబుతో ఆపత్తు, సంపత్తు, తృప్తు, ఇత్యాదికములుగా రూపంబులు. పక్షాంతర ద్వితీయైకవచనాంతతుల్యంబులైన చో ఆపదమ్, తృపమ్, సంపదమ్, ఇత్యాది యకారాంత సంస్కృతద్వితీయైకవచనంబులే ప్రాతిపదికంబులై సంస్కృతభాషలో స్త్రీలింగంబులైన యాశబ్దంబుల ప్రథమైకవచనముల్లోపంబు ఏబడిరేఫసూత్రంబుచే లోపింప ఆపద, తృప. సంపద ఇత్యాదిరూపంబులనొండు.

74సూ-ఒకానొకచో మహత్వంబునందు మతుప్తకారంబున కానా దేశంబు విభాషనగు.

హనుమానుఁడు - హనుమంతుఁడు - భగవానుఁడు - భగవంతుఁడు - ఇత్యాది.

వ్యా—ఒకానొకచోట మహత్వార్థకమునందు మతుప్ప్రత్యయతకారంబునకు ఆన, అనునది విభాషగావచ్చును. ఉ. హనుమానుఁడు. దీనిప్రాతిపదికము మతుబంతము 'హనుమత్' అనియుండుటచేతను ప్రత్యయతకారంబునకు 'ఆన' అను నాదేశము గలిగి పరికృతసూత్రంబున 'అనుమ + ఆన' ఇట్లయి అపవాదిస్వరసంధి (సూ11|| సంధి-ప) చేనయిన హనుమాన, శబ్దంబునకు నిరువదియొకటి యిరువదిరెండు సూత్రంబులచే నుత్వమున్వర్ణకంబులు వచ్చి హనుమానుఁడు, అనురూపంబయ్యె. హనుమంతుఁడు హనుమచ్ఛబ్దంబు మహత్తును బోధింపనప్పుడు ద్వితీయావిభక్తిలో హనుమంతమ్, అని సంస్కృతంబునందుఁ బ్రయోగింపఁబడును. మకారాంతంబైన హనుమంతమ్, ఇత్యాది సంస్కృతద్వితీయాంతంబులు తెలుంగునందు నామంబులుకాఁగా డెబ్బదియొక్కటవ సూత్రంబుచే హనుమంతమ్, అనునాంతమగు మకారంబునకు లోపంబుగలిగి

'హనుమంత, అయినది. పిమ్మట నిరువదియొకటి యిరువదిరెండు సూత్రింబులచే మత్వ ధుజ్వర్ణకంబులుగాగి 'హనుమతుండు, అయినది. ఇట్లే భగవానుఁడు - భగవంతుఁడు మొదలైనవి. మఱియు 'హనుమంతుఁడు, అనుదానికి 'హనుమ, అనియు రూపంబు గలదు. ఆ॥ వె॥ పడగనున్న హనుమభూషణవిహ్వలుఁడుగాఁడు । అరదమునకు సూతుఁ డచ్యుతుండు' భార- క॥ నారూపం। బనుపమ మగునని హనుమ కనిలజుఁడనియెన్ భార - ఆర - 3 అ.

75 సూ—విశ్వకర్మాదులకు స్త్రీత్వంబగు.

స్త్రీలింగత్వాతి దేశంబుచేతనుత్వడుజ్ఞులులేవని యెఱుంగునది ॥ విశ్వకర్మ - కృష్ణవర్త్మ - అశ్వత్థామ - యువ - యజ్వ - ఇత్యాదులు.

వ్యా—విశ్వకర్మ మొదలైనశబ్దంబులు స్త్రీలింగతుల్యంబులు. అనఁగా స్త్రీలింగ ధర్మం బారోపించుటచేత నుత్వడుజ్ఞులు రాక ప్రథమైకవచనలోపంబు గలుగును. ఉ. విశ్వకర్మ సంస్కృతంబులో 'విశ్వకర్మన్' శబ్దంబు నకారాంతము. మహద్వాన కంబు. దీని ప్రథమైకవచనము 'విశ్వకర్మా, అని దీర్ఘాంతంబుగానుండును. ఇదియే తెలుఁగులో నలువదిరెండవసూత్రింబుచేఁ బ్రాతిపదికంబుగా నెంచఁబడును. తరువాత నేఁబదినాల్గవసూత్రింబుచేత హ్రస్వంబుగలిగి పరికృతసూత్రింబున స్త్రీత్వాతిదేశంబుచే నేఁబదియేడవసూత్రంబుచేఁ (బథమైకవచనలోపంబుగలిగి 'విశ్వకర్మ, అనురూపం బేర్పడినది. ఇట్లే 'కృష్ణవర్త్మ, అశ్వత్థామ, (అశ్వ + స్థామ.) ఇది పృషోదరాదిగణంబులో నిది గాన సకారమునకుఁ దకారముగాగి "అశ్వత్థామ" అయినది. చిన్నయసూర్యాది (గంథంబులందు 'అశ్వత్థామ, అనియుంటప్రాసాదికము) యువ, యజ్వ, మొదలైనవి. మఱియుఁ (దిలింగలక్షణశేషమందు 'సీ॥ విశ్వకర్మని సూఁతువికెవలావణ్య సముజ్జ్వల జేసిని మూరిఁబోయి' 'హరి- ఉ- 4ఆ. అనులక్ష్యంబునుజూచి 'విశ్వకర్ముఁడు, అనురూపంబు గలదని తద్గ్రంథకర్తగారు నుడివిరి. కాని 'విశ్వకర్మకు సూఁతు, అని సవరించినచో గంభంగము గలుగక సలక్షణంబుగ నుండునని యెఱుంగునది. ఉ. స్వార్థేన ఇట్లు. భార. ఆది 4 ఆ23 బస. క॥ పడయం గానలయువాఁడు పంతతిఁగావించు విచిత్రవీర్యక్షేత్రములన్ (విచిత్రవీర్యక = స్వార్థేన.

76 సూ—మహద్వాచకమయిన పుంలింగంబగు బ్రహ్మశబ్దమునకు స్త్రీత్వంబగు.

బ్రహ్మ - ఈశబ్దము చతుర్ముఖ ఋత్విగ్విప్రులకు వాచకంబు॥ తత్త్వతపోవేదయోగ వాచకంబగు నేని బ్రహ్మము నాఁబడు.

వ్యా—మహత్త్వంబునం బుంలింగంబగు బ్రహ్మశబ్దంబునకు స్త్రీత్వంబుగలుగును. అనఁగా 'బ్రహ్మ' అనునపుడు 'బ్రహ్మదేవుఁడు, యజ్ఞములోని కర్మకారకుఁడు, బ్రాహ్మణుఁడు' అనునర్థంబగు. 'బ్రహ్మన్, శబ్దంబు నకారాంతము. ప్రథమైకవచనము. 'బ్రహ్మా, అని దీర్ఘాంతంబుగానుండును. పిమ్మట నేఁబదినాల్గవసూత్రంబుచేత హ్రస్వంబుకలిగి ప్రకృతిసూత్రంబుచే 'బ్రహ్మ, అని హ్రస్వాంతంబుగాఁ దెలుంగు ప్రథమారూపంబగు. 'బ్రహ్మ, శబ్దంబునకు 'పరమాత్మ, వేదము, తపస్సు, ఒకగ్రహయోగము' అను నర్థము చెప్పునపుడు 'బ్రహ్మము' అని మువర్ణకంబుతోఁ జెప్పవలెను,

77 సూ—ఆత్మమనిజంతంబులకు నాంతములగు మనుజసంజ్ఞలకు స్త్రీత్వంబు బహుళంబుగానగు.

ఆత్మ - ఆత్మము - ఆత్ముఁడు - మహిమ - మహిమము - అణిమ - అణిమము - గరిమ - గరిమము - లఘిమ - లఘిమము - దేవశర్మ - దేవశర్మము.

వ్యా—'ఆత్మన్' శబ్దంబునకును, 'ఇమనిచ్, ప్రత్యయాంతంబులకును, నకారాంతంబులైన మనుజసంజ్ఞావాచకంబులకును, స్త్రీత్వంబు బహుళంబుగా నగును. ఉ. ఆత్మ - ఆత్మము - ఆత్ముఁడు. ఇచ్చట స్త్రీలింగత్వంబుచే 'ఆత్మ అయినది. 'ఆత్మము' ఇది బ్రహ్మము మనస్సు శరీరము స్వభావము, ఇత్యాదికము తెలియజేయునపుడు మువర్ణకాంతంబుగా నిల్చుండును. 'ఆత్ముఁడు, ఇచ్చట స్త్రీవద్భావము వైకల్పికంబుగావునఁ బక్షంబున నున్నడువర్ణకంబులు గలిగెను. 'మహిమ, గరిమ' మొదలైనవి. 'ఇమనిచ్' ప్రత్యయాంతంబులు స్త్రీవద్భావంబున నేఁబదియేడవసూత్రంబుచే మువర్ణ

కంబు లోపించియుఁ బక్షంబున ముపర్ణకంబుతోనుండియుఁ రూపద్వయంబగును. ఉ. మహిమ - మహిమము- ఇట్లే అణిమ - అణిమము- గరిమ- గరిమము- లఘిమ- లఘిమము. మొ. 'దేవశర్మ' ఇత్యాదినాంతము- సంజ్ఞావాచకము. ప్రత్యయముబహుళ మనుటచేత 'దేవశర్మ' అనియుఁ, బక్షంబున 'దేవశర్ముఁడు' అనియు రెండురూపంబులు ఇట్లేకృతవర్మ- కృతవర్ముఁడు మొ. ఉ. ఉజ్జ్వలసునశకి వెచి కృతవర్మని బాహువలనొంచి ధైర్యనిశ్చలమతి'భార. ద్రో- 4ఆ.

78 సూ—మహత్త్వంబునస్వార్థపరంబగురాజశబ్దమురాజునాఁబడు.

రాజు-ఖగరాజు ॥ అమహత్త్వంబునందు - రాజము- వృక్షరాజము ॥ ఉపసర్జనత్వంబునందు - హతరాజుఁడుపరశురాముఁడు.

వ్యా.—మహత్త్వంబునందు 'రాజ' శబ్దార్థము విశేషణంబు గాకుండఁ బ్రధానముగా నెంచఁబడునపుడు 'రాజు' అనఁబడును ఉ. రాజు- ఖగరాజు-ఇవి మహద్వాచకంబులు, 'ఖగరాజు' అనునపుడు పక్షులకు రాజని యర్థము కావున షష్ఠీతత్పురుష సమాసము 'ఉత్తరపదప్రధానస్తత్పురుషః' అనుటంజేసి సమాసంబులో నుత్తరపదంబైన రాజశబ్దంబుయొక్క యర్థమే ప్రధానమైనది; కావున డుమువర్ణకలోపంబుతో నుకారాంతమయ్యె. అమహద్వాచకమందు నకారాంత 'రాజన్' శబ్దము అజునదియేడవ సూత్రంబుచే సంస్కృతప్రక్రియానుసారముగా తత్పురుషంబై యుండఁగా 'రాజ' అని దీర్ఘాంతంబై యేఁబదినాల్గవసూత్రంబుచే హ్రస్వంబుగలిగి ముప్పదితొమ్మిదవ సూత్రంబునంజేసి మువర్ణకంబుతో 'రాజము' అను రూపమేర్పడెను. 'వృక్షరాజ' శబ్దంబు టచ్ప్రత్యయాంతంబై 'రామ' శబ్దంబువోలె సంస్కృతంబులో నదంతంబు. అమహదర్థకంబు గావున ముప్పదితొమ్మిదవ సూత్రమ్మచే 'వృక్షరాజము' అయినది. ఇట్లే 'ఖగరాజ' శబ్దము సంస్కృతంబులో నదంతంబైనను మహద్వాచకంబగుటంజేసి యీసూత్రప్రకారంబున డుమువర్ణకలోపంబు నిపతింపఁబడినది కావున 'ఖగరాజు' అని యుత్వమాత్రంబుతోనే ప్రయోగింపంబడియె. ఉపసర్జనత్వంబునందు (అప్రధానార్థమందు.) 'హతరాజుఁడు పరశురాముఁడు' పరశురామునిచంపఁబడ్డరాజులుగలవాఁడు

యర్థము, ఇచ్చట రాజశబ్దార్థము ప్రాధాన్యంబుగాక పరశురామునికి విశేషణంబైనందున నుత్వవిధులతో 'రాము' శబ్దంబునకే యైనుండెఁ. దీనిలోని 'హతరాజుఁడు' ఇత్యాది ఉద్వర్ణకాంత రాజశబ్దస్థలంబులలో జకారము తాలవ్యంబుగా నుచ్చరింపవలయును. రాజు ఇత్యాద్యుకారాంతస్థలంబులయందు జకారము దంత్యముగా నుచ్చరింపవలయును. తత్సమమైన రాజశబ్దంబు దంత్యజకారఘటితంబను నీసంగతి సంజ్ఞాపరిచ్ఛేదపంచదశసూత్రము నొద్దఁ జెప్పియున్నారి గనుకనే చెప్పంబడినది. ఈశబ్దంబు విషయమై సందియంబు గలదు. ఈశబ్దంబు తత్సమమైనపుడు తాలవ్యజకారంబుతోనే యుచ్చరింపవలెననియు, దానం జేసియే రాఘవపాండవీయంబునందు 'అకుంఠితోరురాజయశోవిస్తృతైః' 1ఆ. అనుప్రయోగంబు భారతరామాయణార్థములయందు సమంజసమైనదనియుఁ జెప్పుదురు. భారతార్థమునందు 'పాండురాజయశము' (ఇచ్చట పాండురాజశబ్దంబు సంబుద్ధ్యంతము) ఇచ్చట రాజశబ్దంబులోని జకారము తత్సమశబ్దఘటితంబుగానఁ దాలవ్యంబుగా నుచ్చరింపవలెననియు, నందునే రామాయణార్థంబునందుఁ గూడ 'రాంకః + అజ యశము' అని పదచ్ఛేదమై తెల్లనయినయజమహారాజు కీర్తియన్న యర్థమిచ్చునప్పుడు తాలవ్యజకారఘటితమైన 'అజ' శబ్దము వలనఁ బ్రకృతికార్థంబు చెడలేదనియు, మహాకవి ప్రయోగంబును దృష్టాంతీకరింపుచున్నారు. రాజశబ్దము వైకృతమైనపుడు దానియందలి జకారంబు దంత్యముగాఁ బలుకవలయునందురు. జకారంబు దంత్యంబుగాను, తాలవ్యంబుగాను, నుచ్చరించుభేదంబువలనే తత్సమంబనియు, వైకృతంబనియు, నీశబ్ద మేర్పడినది కాని రూపంబులో భేదంబు లేదని తాత్పర్యంబు. ఇట్లు దంత్యతాలవ్యభేదంబున వైకృతంబును, తత్సమంబును నైనశబ్దంబు లనేకంబులుగలవు.

తత్స	వైకృ	తత్స	వైకృ
పంజరము	పంజరము	జవాది	జవాది
లజ్జ	లజ్జ	జాలము	జాలము
జగము	జగము	నండి	నండి
మంచము	మంచము	కాంచనము	కాంచనము
లంచము	లంచము	వంచన	వంచన

ఇత్యాదులు పెక్కులుగలవు. పైశబ్దంబులువోలె రాజుశబ్దము ప్రైకృతంబుగాను, తత్సమంబుగాను, నుపయోగింపఁబడుచుండును. ఆధునికులచేఁ [illegible] వ్రాయఁబడిన పెక్కు ప్రబంధంబులందును. నిఘంటువులయందును, రాజశబ్దంబుపయోగింపఁబడినది. అయ్యది వైకృతమనక [illegible] అప్పకవీయము [illegible] గొన్నింటి నుదాహరించెద. సీ॥ రాచవాఁడనఁగను రాజన క్షితియుఁ జొప్ప నేలికసామి యొడయఁడుదొర। రాయఁడు రాజేఁడు రాజేకినీపతి వసుధాపాలసంజ్ఞల పరఁగుచుండు' ఆంధ్రభాషార్ణవము బ్రహ్మవర్గము. సీ॥ వాసిఁజెందు రారాజు వడచక్కియొకిమీఁదుతత్తడికెక్కెడిదంట యనఁగ' సాంబనిఘంటువు–దేవవర్గము. తే. వెలయు తెల్లతేజి గలుగురాజ' ఆంధ్రరత్నాకరము. 1ఆ. [illegible] గీ॥ వెలయుఁ జెలువంబు తెల్లతేజికలుగురాజ' ఆంధ్రరత్నాకరము 1ఆ [illegible] గీ॥ [illegible] వలరాజు మరుఁడు మలచ్చి। కొమరుఁడు'ఆంధ్రనామసంగ్రహము [illegible]. [illegible]॥ [illegible] యంతటి। రాజుల మేలష్ప యనుమరాఁగాఁ జనితాఁ' యు [illegible] ప్పు। అరులు రాజుశేఖ యలకమ్మలు నంటుకేము చెల్వపుం బోలుచు మెరుఁగు నాననల [illegible] పెక్కుగూ। వ్రుజు' యయాతి–4ఆ. ఇట్టి [illegible] కాన్పించుచున్నవి గాని తత్సమ రాజుశబ్దంబు తాలవ్యజకారంబుతో [illegible] ప్రయోగింపఁబడినదిగానుండును. 'రాజు' అనితాలవ్యంబుగా [illegible] పండితులలో సయితము లోకంబులోవినవచ్చు [illegible] రాజశబ్దభేదంబుపృథఙ్నిశ్చయంబుతో నుండుకొని యిట్టి [illegible] తాలవ్యంబుగనుచ్చరింపరా దాసించినను నది శ్రోతలైనవారలకు [illegible] కలిగింపకమానదు. కాఁబట్టి సంజ్ఞాపరిచ్ఛేదదశమసూత్రంబునందుఁ [illegible] శబ్దములవంటి [illegible] ప్రకరణంబులో రాజుశబ్దము దంత్యఘటితమని యుదాహరించి [illegible] యుదాహరణిగానున్నది. రాజశబ్దంబుతత్సమమే కాని వైకృతము [illegible] ప్రయోగింపరాదని యిట్టిశబ్దంబు కవులెల్లరు [illegible] లక్షింపవలెనని [illegible]. మహాకవులు గ్రామ్యశబ్దములుసయితము గ్రంథములలోఁ బ్రయోగించినచోనవి గ్రామ్యములుగా నెంచవలెననియు, నార్యప్రయోగంబు లన్నవాదులకుఁ బ్రమాదములనియు, శిరసావహించుచు 'నిరంకుశాః కవయః' అను న్యాయంబు జ్ఞప్తినుంచుకొని బహూకరింపవలెనని పెద్దలు చెప్పుదురు.

అట్టి గ్రామ్యం [illegible] మహాకవులు ప్రయోగించినంతమాత్రన గ్రామ్యం బైనప్పుడు నుశబ్దంబై తత్సమం[illegible]బన్న తెనుంగులోఁ బ్రయోగింపఁబడినంతమాత్రన నేల గ్రామ్యం బగాను? [illegible] గ్రంథంబులని చెప్ప[illegible] దేశ్య[illegible] వేసవేలు ప్రయోగించియున్నారు. మహాకవులు [illegible] యన్యదేశ్యపదంబులనచ్చతెనుంగులోనికి [illegible] లయు ప్రసిద్ధంబైన తత్సమరాజుశబ్దంబును [illegible] తోఁచుచున్నది. కావుననే తిమ్మకవిగారు తత్సమశబ్ద[illegible] "సీ॥ [illegible] భూభృత్పదంబునకు భూ[illegible] రాజపదంబొప్పురాజ సంగ॥పద్యాల'—అనుపద్యంబున రాజశబ్దంబు నుదాహరించిరి. వైకృతంబుగూడనున్నదని వారికిఁ[illegible] శబ్దంబు వైకృతమన్న[illegible] గలదని యేలచెప్పకుందురు? విశేషపరి[illegible] సీతారామాచార్యులవారును [illegible]వునందు రాజుశబ్దము నిరూపించునప్పుడు, [illegible] వైకృతంబుగా వాడియున్నారనియు, నయ్యది చింత్యమైనయంశంబనియుఁ జెప్పిరి. వారు రచించిన ప్రౌఢవ్యాకరణంబునందుఁ గూడ రాజుశబ్దంబు వైకృత[illegible] కొండ[illegible]రో వ్రాసిరి కాని సర్వకవిసమయసిద్ధంబని [illegible]రి. తాలవ్యజకారంబుతో నుండుట విధియని యంగీకరించి రాజశబ్దంబును [illegible] భావముతోఁ బరిహాసాస్పదమైనవిరసోచ్చారణ సేయుచు[illegible] తెనుంగులో నీశబ్దంబును సకలజనప్రసిద్ధంబగుటంజేసి మహాకవులు వన్యదేశ్యములతోఁ బాటుగఁ బ్రయోగించిరయని సంతృప్తిజెందుచు నీశబ్దంబు దంత్యజకారఘటితమైన[illegible] జేయని [illegible]ంబుగా నంగీకరించుట మేలని మదాశయము.

(79) సూ—జగదింద్రజిత్తులతకారంబునకులోపంబువిభాషనగు.

జగము - జగత్తు - ఇంద్రజి - ఇంద్రజిత్తు - ఋత్విగాదియగుటంజేసియింద్రజితుండనియువాడంబడు.

వ్యా—‘జగత్’, అనుశబ్దంబుయొక్కయు, ‘ఇంద్రజిత్’, అనుశబ్దంబుయొక్కయు, తకారంబునకు లోపము వైకల్పికంబుగానగును. ‘జగత్’’ అనుశబ్దంబునకు త

కారము ప్రకృతిసూత్రంబున లోపింపఁగా నపుంసకంబు గావున ముప్పదితొమ్మిదవ సూత్రంబున ముకర్ణాగంబు వచ్చి 'జగము" అనియైనది. వైకల్పికంబనుటచే లోపము రాని యపుడు అరువదియేడవసూత్రంబుచే "జగత్" అను తకారాంతంబై ప్రాతిపదికంబై యరువదియెనిమిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులుగఁగి "జగత్తు" అనియైనది. 'ఇంద్రజిత్' అనునపుడు ప్రకృతిసూత్రంబుచే, తకారము లోపింపఁగా "ఇంద్రజి" అని యొకరూపంబును, తకారలోపము లేనియపుడు అరువదియెనిమిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులు గఁగి "ఇంద్రజిత్తు" అను మఱియొకరూపంబును, డెబ్బదిమూఁడవసూత్రంబుంబట్టి యుత్వాగమలతోఁ జేరినపుడు ప్రాతిపదికము ప్రథమైకవచనాంతతుల్యంబుగావున "ఇంద్రజితమ్" అనికాఁగా డెబ్బదియొకండవసూత్రంబుచే నంత్యమకారము లోపించి యిరువదియొకటి యిరువదిరెండు సూత్రంబులచే నుత్వాసువర్ణకంబులు రాఁగా "ఇంద్రజితుఁడు" అను రూపాంతరంబును నయ్యెను. నాకొమరుఁ డింద్రజిత్తుఁడు । లేకుండుట చెటునాటిలెక్క" అచ్చ-రా-యుద్ధకాం. ఆ॥ వె॥ ఇంద్రజిత్తుఁడెప్పుడేనకులోనపున్నినే ! మాన్చనొంద తెలిసె మార్గగతిని' మొల్ల-యుద్ధ- ఆ॥ వె॥ చారులరుగంచి సౌమిత్రిచే నింద్రజిత్తుఁడీల్గెననుచుఁ జెప్పుటయును" మొల్ల-యుద్ధ-2 ఆ. పైప్రయోగంబులు, ఈ గాగమద్విత్వంబులపై దుత్వాన్వకంబులతోఁ బ్రయోగింపఁబడినట్లు యసాధుత్వంబునకు సంశయాస్పదంబుగ నున్నవి. పైమూఁడవ ప్రయోగంబు "ఇంద్రజిత్తుఁడీల్గెననుచుఁ జెప్పుటయును" అని సాధించినసలక్షణంబుగనుండును. అచ్చతెలుఁగు రామాయణంబందు మాత్రము 'ఇంద్రజిత్తుఁడు' అను ప్రయోగము సాధీయముగా జెప్పఁబడినది. ఇంద్రజి, ఇంద్రజిత్తు" శబ్దంబులకు నింద్రజితుండనుపదంబు రూపాంతరంబేకాన దీనియర్థము-ఇంద్రుని జయించువాఁడు. మఱియునీశబ్దంబు-ఇంద్రునిచేత జయింపఁబడినవాఁడనియు, నర్థమిచ్చును. కావున "ఇంద్రజితుండు" అను శబ్దంబునకు-ఇంద్రుని జయించినవాఁడు మేఘనాధుఁడును, ఇంద్రునిచే జయింపఁబడినవాఁడును ననియు, నర్థము శ్లేషయగును, ! ప్రయోగంబుచేతఁ జమత్కృతిగానుండును.

80 సూ—సాంతంబులగుతద్దిసకారంబునకు లోపంబు బహుళంబు గానగు.

ఉరము - ఉరస్సు - వక్షము - వక్షస్సు — అర్చి-అర్చిస్సు - ధనువు - ధనుస్సు - ఆయువు - ఆయుస్సు ॥ బహుళగ్రహణంబునం జేసి పయఃప్రభృతులు సకారంబునకు లోపంబులేదు ॥ పయస్సు - వయస్సు - సరస్సు.

వ్యా—సకారాంతంబులగు సంస్కృతపదముల కడపటిసకారంబునకు లోపంబుబహుళంబుగా నగును. ‘ఉరస్’ అనుశబ్దము సకారాంతపదము. దీనియందలి యంత్యాక్షరంబైన సకారము ప్రకృతసూత్రంబున లోపింప నకారాంతపుంసకలింగమవుటచే ముప్పదితొమ్మిదవసూత్రంబున ముగర్ణకంబు రాఁగా ‘ఉరము’ అనియైనది. సవర్ణములోపింపనియప్పుడు అటుపదియెనిమిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులతో ‘ఉరస్సు’ అనియైనది. ‘వక్షము’ అనుశబ్దంబు పైదానివలెనే యెఱుంగునది. ‘అర్చిస్’ అనుశబ్దంబునందలి కడపటి యక్షరంబైన సకారంబు ప్రకృతసూత్రంబున లోపింపఁగా ‘అర్చి’ అని యైనది. మఱియు నలువదినాల్గవసూత్రంబుచేఁ బ్రథమైకవచనంబునకు లోపంబు గలిగెనని యెఱుంగునది. సవర్ణలోపము కలుగనియప్పుడు అటుపదియెనిమిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులచే ‘అర్చిస్సు’ అయినది ‘ధనుస్’ అనునపుడు కడపటియక్షరంబగు సకారంబు ప్రకృతసూత్రంబున లోపించి నలువదియెనిమిదవసూత్రంబుచే వువర్ణకంబువచ్చి ‘ధనువు’ అనియు, సవర్ణములోపింపనియప్పుడు అటుపదియెనిమిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులుగలిగి ‘ధనుస్సు’ అయినది. ఇట్లే ‘ఆయువు’ మున్నగు శబ్దంబులు గ్రహించునది. బహుళమని చెప్పుటచేత ‘పయః’ మొదలైన వానియొక్క సకారంబునకు లోపంబుకలుగదు. అనఁగాఁ గడపటివర్ణమైన సకారంబునకు లోపంబు కలుగక ‘పయస్సు’ అనియేకాని ‘పయము’ అనియుండదు. అయినను ‘జాకండు పయము’ అని ప్రయోగించెను, ఇయ్యది కావ్యంబుల నగ్రాహ్యంబు. ‘వయస్’ అనుశబ్దము పక్షికర్థమైనపుడు ‘వయస్సు’ అనియు, ప్రాయమునకర్థమైనపుడు వయస్సు, వయసు, అను రెండురూపంబులుగలవు. కాని ‘వయస్సు’ అనునపుడు పక్షిపర్యాయముగాఁ దెలుఁగునఁ బ్రయోగంబు మృగ్యంబు. ‘ఓజస్సు’, అనస్సు, అంభస్సు, వర్చస్సు, రక్షస్సు, పాథస్సు, సరస్సు, ఆయుస్సు, హవిస్సు, చేతస్సు, మహస్సు, అంహస్సు, ఆగస్సు, ఇత్యాది శబ్దంబులకు ముఖర్ణకంబు రాదు. తుదిసలోపంబు బహుళంబుగ నగు ‘పథిన్’ శబ్దంబునకు ‘పథము’, ‘ప్రాచ్’ అనుశబ్దంబునకు ‘ప్రాకము’, ఇయ్యవి ప్రథమైకవచనాంతంబు

లగును. ‹సరము› అనుటకు- సీ॥ తే॥ గీ॥ ఘుటితకిసలయసమజటాపటలనిటల। ఫలకతిల కితశశిసితభసితలసిత। రసితపరమసమాధి సాధ్వసరరుచిర। రసఘురభరంబు వొల్చుమానస సరంబు॥ ఘుటికాచల మాహాత్మ్యము- 1 ఆ, అను సీసపద్యముయొక్క- మొదటి సీసమం దలి ప్రతిపాదాంత్యమందును గ్రమముగా, పరిసరంబు, కలధురంబు, మౌక్తికసరత రంబు, రోలంబపరికరంబు, అను సంత్యనియమముతో ‹మానససరంబు; చేర్పంబడి ప్రయోగింపఁబడినది. ఈప్రయోగంబునకు సహాయమైన ప్రయోగాంతరంబుగాఁ నిపింపదు.

81 సూ.—మహదాద్యచకంబులగుసాంతంబులకంతలోపంబేనిద్వి తీయైకవచనాంతతుల్యత్వంబేనగు.

అంగిరుఁడు - అంగిరసుఁడు - ఉగ్రశ్రవుఁడు - ఉగ్రశ్రవసుఁడు - ప్రచేతుఁడు - ప్రచేతసుఁడు - ఊర్ధ్వరేతుఁడు - ఊర్ధ్వరేతసుఁడు.

వ్యా.—మహదాదులను జెప్పునట్టి సకారాంతశబ్దంబులకుఁ గణపటియక్షరములోపిం చుటగాని ద్వితీయైకవచనసమత్వముగాని గలుగును. ఉ. అంగిరుఁడు - అంగిరసుఁడు. ఇచ్చట ‹అంగిరస్› అనియుండఁగా గణపటియక్షరంబగు సకారంబు ప్రకృతి సూత్రంబున లోపింపఁ బడినయనంతరము సూత్రంబులచే నుత్వమున్వర్ణ కంబులు రాఁగా ‹అంగిరుఁడు› అయినది. సకారాంత ‹అంగిరసమ్› అను ద్వితీయైక వచనాంతంబే [illegible] ప్రకృతియై [illegible] సూత్రంబుచే మకారంబు లోపించి మువర్ణకము [illegible] సూత్రంబుచే నుత్వమున్వర్ణకంబులతో ‹అంగిరసుఁడు› అయినది. ఇట్లే, ఉగ్రశ్రవుఁడు, ప్రచేతసుఁడు, ఊర్ధ్వరేతసుఁడు, మొద లైనవానికి [illegible] తే॥ గీ॥ [illegible] ఊర్ధ్వ రేతుఁ । [illegible] పట్టమును [illegible] దీని। నాకు [illegible] భా- ౫ఆ- ౪౩. [illegible] సుతు లనఘులు వేపురుపమ। యములయు [illegible] జేసి ముక్తులయి భూరి [illegible] లంద ఱుగ నూర్ధ్వరేతసులైరి, భా- ౫ఆ- ౬౩.

82 సూ—వేధఃపురోధఃపురోధసుఁడు.

వేధశ్శబ్దమునకు నిత్యంబుగాఁ బురోధశ్శబ్దమునకు వైకల్పికముగా సలోపస్త్రీత్వాద్యభావంబులు నిచేనిపతింపంబడియె.

వ్యా—వేధ - పురోధ - పురోధసుఁడు. అనఁగా పైయెనుబదియొకండవ సూత్రంబునేత నవి సాంతంబులకుంబచే వేధుఁడు - వేధసుఁడు - పురోధుఁడు—ఇట్లు నిష్టరూపంబులగుచుండఁ (వేధ) శబ్దంబునకు సకారలోపంబును; స్త్రీత్వాదిదేశంబును, నిత్యంబుగాను; (పురోధ) శబ్దంబునకు సకారలోపంబును, స్త్రీత్వాతిదేశంబును, నీసూత్రంబునేత వైకల్పికముగాను; నిపతింపఁబడినవి, (నిపాతమనఁగా—ఒకటియొక రీతిప్రయోగము సామాన్యసూత్రముచేతఁ గలుగకయుండఁగా దానికి విరుద్ధముగాఁ బతించిన, రూపము.) (వేధ) ఇచ్చట సకారములోపించి స్త్రీత్వాతిదేశంబుచేఁ బ్రథమైకవచనలోపంబుగలిగెనది. (పురోధ— పురోధసుఁడు, ఇచ్చట సకారములోపించి స్త్రీత్వాతిదేశంబుచేఁ బ్రథమైకవచనలోపంబుకలిగి (పురోధ), అయినది పక్షంబున (పురోధసమ్, అను ద్వితీయాంతము ప్రాతిపదికంబై డెబ్బదియొకండవసూత్రంబుచే నంతిమమకారలోపంబును; ఇరువదియొకటియిరువది రెండుసూత్రంబులచే నుత్వడుప్వర్ణకంబులు గలిగి (పురోధసుఁడు, అయినది.

83 సూ—మనః ప్రభృతులసకారంబునకు ద్విత్వంబు విభాషనగు.

మనసు - మనస్సు - శిరము - శిరస్సు - సదసు - సదస్సు - సలోపంబయ్యేనేని - మనము - శిరము - సదము.

వ్యా—(మనస్, మొదలైనశబ్దములయొక్క సకారంబునకు ద్విత్వంబు విభాషగానగును. ఉ. మనసు- మనస్సు. ఇచ్చట "మనస్" అనియుండఁగా నిరువదియొని మిదవసూత్రంబుచే నుగాగమద్విత్వంబులురాఁగా (మనస్సు), అయినది. పిమ్మట నీసూత్రంబునందు ద్విత్వంబు విభాషగావున నేకసకారంబుతో నుగాగమాంతరూపంబును నుండు. ఉ. మనసు- మనస్సు. ఇట్లే (శిరసు. సదసు, తపసు- వచసు- యశసు-

తపసు - తమసు - తేజసు - మొదలైనవి గ్రహింపవలయును. వీనియంత్యసకారంబునకు నెనుబదియవసూత్రంబుచే లోపంబుగలిగి యదంతనపుంసకలింగంబుగావున ముప్పదితొమ్మిదవసూత్రంబుచే ముగాగమంబు రాఁగా మనము, శిరము, సరము, ఉరము- వక్షము- యశము- తపము- తమము- తేజము, మొదలైనవి యయ్యెను.

84 సూ— ద్యుహృచ్ఛబ్దంబులకుదివిహృదియగు.

దివి - దివులు - హృది - హృదులు॥

వ్యా— దివ్, అను వకారాంతశబ్దంబునకు దివి అనియు, హృద్, అను దకారాంతశబ్దంబునకు "హృది" అనియుఁ బ్రథమావిభక్తి యగును. ఉ. దివి-దివులు హృది-హృదులు.

85 సూ— స్త్రీలింగంబులెల్లస్వస్వనియతంబులగుస్త్రీప్రత్యయంబులంగూడియిందుఁబ్రవర్తిల్లు.

నామము...	...స్త్రీప్రత్యయాంతము...	...తత్సమము.
కర్తృ...	... కర్త్రీ ...	... కర్త్రి
జనయితృ...	...జనయిత్రీ ...	...జనయిత్రి
భాగ్యశాలిన్	...భాగ్యశాలినీ...	...భాగ్యశాలిని
బుద్ధిశాలిన్	...బుద్ధిశాలినీ ...	...బుద్ధిశాలిని
మతిమత్...	...మతిమతీ ...	...మతిమతి
గుణవత్...	...గుణవతీ ...	...గుణవతి
విద్వస్...	...విదుషీ ...	...విదుషి
వనజముఖ ...	వనజముఖీ ...	...వనజముఖి
	వనజముఖా...	...వనజముఖ
మీననేత్ర...	...మీననేత్రా ...	...మీననేత్ర

అంగాదులకుఁ దక్క సంయోగోపధంబులకు ఙీప్రత్యయంబు లేమిం జేసి - మీననేత్రి - పద్మనేత్రి - ఇత్యాదులసాధువులు.

వ్యా:—సంస్కృతభాషలో స్త్రీత్వము బోధింపఁబడినపుడు స్త్రీప్రత్యయంబు లేనిచో సంస్కృతవ్యాకరణంబునఁ గలుగును. ఋత్ప్రత్యయాంతంబులే యీభాష యందు గ్రాహ్యంబులగును. ఉ. కర్త్రి, జనయిత్రి, బుద్ధిశాలిని, గుణవతి, మీననేత్రి- మొదలైనవి. కర్త్రి; జనయిత్రి; ఈశబ్దంబులకు సంస్కృతభాషలో కర్తృ జనయితృ, శబ్దంబులు మూలరూపంబులైనపుడు ఋకారాంతంబులుగా నుండును. సాంస్కృతికంబులైన ఋకారాంతశబ్దంబులు స్త్రీలింగంబులో నీకారాంతంబులై "కర్త్రీ-జనయిత్రీ" అని దీర్ఘాంతంబులగును. ఇవ్విధము తెలుగుబడి నాల్గవసూత్రంబుచే హ్రస్వాంతంబులగు. "భాగ్యశాలిన్- బుద్ధిశాలిన్" ఇత్యాదిసాంస్కృతికనకారాంత పుంలింగంబులు సంస్కృతభాషలో నీకారాంతంబులై తెలుఁగున హ్రస్వాంతంబులై "భాగ్యశాలిని, బుద్ధిశాలిని" అగును. మతిమత్, గుణవత్ ఇత్యాదితకారాంత సాంస్కృతికపుంలింగంబులు స్త్రీత్వంబున నీకారాంతంబులై తెలుఁగున హ్రస్వాంతంబు లగును. ఉ. మతిమతి-గుణవతి. సంస్కృతభాషలో ఋకారాంత నకారాంత తకారాంతశబ్దంబులు సామాన్యంబుగా నీకారాంతంబులగు. తెలుఁగులో నట్టిదీర్ఘంబునకు, హ్రస్వంబు కలుగును. ధాతృ-ధాత్రి. దుష్టశాసితృ-దుష్టశాసిత్రి. నేతృ-నేత్రి గుణిన్ - గుణిని. ధనిన్ - ధనిని. కాశీవాసిన్ — కాశీవాసిని. ధీమత్ —ధీమతి. మహత్ - మహతి. సౌందర్యవత్ - సౌందర్యవతి. (సూత్రము) అంగాదులకుఁ దప్ప సంయోగోపధంబులకు ఙీప్రత్యయంబు లేమిం జేసి, మీననేత్రి, పద్మనేత్రి, ఇత్యాదు లసాధువులు. (వ్యా) అంగాదులైన శబ్దంబులకుఁ దక్క. హల్ సముదాయంబు పధాస్థానమందుఁగల తక్కిన శబ్దంబులకు ఙీప్రత్యయము! (స్త్రీలింగబోధకమైన ఈకారము) లేకపోవుటచేత మీననేత్రి — పద్మనేత్రి, మొదలైనశబ్దంబులు దుష్టములు. ఉపధయనఁగా:—శబ్దంబుకొననుండి లెక్కించినచో రెండవదియైన యక్షరము. కాఁబట్టి ప్రకృతంబున శబ్దముయొక్క యక్షరంబుల చివరినుండి లెక్కించుతఱిని సంయోగము (హల్లులకుమి) రెండవస్థానమం దుండవలయును. మీననేత్రి, అనుశబ్దంబులో దువర్ణంబకారము. పూర్వవర్ణంబులు తకారరేఫంబులు.

ఆవర్ణంబులకే సంయోగమనిపేరు. ఈశబ్దంబులలోసంయోగముపరమైనందున నీకారాంతం బుకాలేదు. ఇట్లే పద్మనేత్ర మొదలైనవి. (మీననేత్రి, ఇత్యాదులు, 'మత్స్యములవంటి నేత్రములుగలది, అనుసర్థంబునను సాధువులైనను (మీనంబులకు నాయకురాలు, అనునర్థంబున సాధువేయగును. మీనంబులకు నాయకురాలనఁగాఁ దననేత్రంబులుమీనంబులనుమించి యున్నవిగావునవట్టివియంబుల [illegible] మీనంబుల నేలుచున్నదని నేత్రంబులకు నుత్కర్షములభించును. మీనంబులు కన్నులకుసమానములట్టు జగద్విదితంబుగావున నయనార్థకశబ్దంబులేకపోయినను, ఉపమానవాచకమీనశబ్దంబుచేతనే నేత్రంబులూహింపఁబడు. ఇట్టియర్థము సౌందర్యాతిశయప్రకటనంబునందుఁ బైశబ్దంబులు ప్రయోగింపనప్పుడు స్ఫురింపుననియెఱుంగునది. (నాసిక - ఉదర-ఓష్ఠ - జఙ్ఘ - దన్త - కర్ణ - శృఙ్గ - అఙ్గ - గాత్ర- కణ్ఠ, ఈశబ్దంబు లీకారాంతస్త్రీలింగంబులుగను, ఆకారాంతస్త్రీలింగంబులుగాను నుండును; గాన దెలుఁగులో ప్రాప్యంబుగలిగిఇకారాంతంబులుగాను అకారాంతంబులుగాను నుండును. ఉ. చంపకనాసికి-చంపకనాసిక. కలకణ్ఠి కలకణ్ఠ. పల్లవోష్ఠి-పల్లవోష్ఠ. మొదలైనవి. ఇట్టి రెండువిధంబుల స్త్రీబోధకములైనప్పుడు వాడవచ్చును. మిగిలిన బహ్వచ్క-శబ్దంబులకు (రెంటికన్న నెక్కువయచ్చులుగలశబ్దంబులకు) స్త్రీత్వబోధకంబగు ఙీప్రత్యయంబురాదు. ఉ. (పద్మలోచన-కుటిలకుంతల-పల్లవాధర' మొదలైనవీనిని, పద్మలోచని, కుటిలకుంతలి, పల్లవాధరి, ఇత్యాదికమికారాంతబుగా వాడవలదు. పెక్కుచోట్లయందు 'నేత్రి' అనియే ప్రయోగింపఁబడినది. గీ॥ శరణు జగదంబ లలితవాచాకదంబ । కుందరదన [illegible] పూర్ణేందువదన । సత్ప్రణామంబు మృగనేత్రి చారుగాత్రి । నందమునినేఁడె నీకుఁ బద్మజునిరాణి' వట్సు. 4అ. తే॥ గీ॥ పద్మపత్ర నేత్రి (ప్రాణప్రాణాలపుత్రి) । చిక్కనిదుపాజి మరునిరాచిల్క తేజి' చాటుధార. ఇవ్వీనిప్రయోగములున్నవి. ఈప్రయోగమునకు సాధునికవులగ్రంథములయందు తెక్కుడేలేదు. [illegible] 'సు' వర్ణంబుపూర్వమందున్న చో 'మతి' గా [illegible] పెక్కురు 'సుమతి' అనుటకు 'సుమంతి' అని ప్రయోగించిరి. సీ॥ [illegible] నాడిమీఫలము సుమంతికి [illegible] అన్న [illegible] గా నుండును) క॥ తానూరక [illegible] అక్కఁ-రెడ్డి. (ఇవ్వి; తానూరక యూరిగి యూ సుమతిరింపరె [illegible] సుమంతికిఁ బోలంతీ షాంతి

సౌభాగ్యవంతుఁడై [illegible] నాంచా-రితి. ఇచ్చోఁ 'సౌభాగ్యమైనపంతంబులుగలది' అ స్త్రీయొక్క [illegible]' అనిచెప్పిరి [illegible]; కాని స్త్రీలకు గజయాన లక్ష్మప్రసిద్ధములుగావున నటులే చెప్పఁబడినదని యర్థము చెప్పుకొనుచుఁ బైశబ్దంబులన్నియు [illegible] ప్రయోగింపవచ్చును.

(86) సూ—మహతోత్తరంబులగు స్త్రీలింగంబులవిశేషణంబులకుం గ్లీబత్వంబు విభాషనగు.

పద్మలతమనోహారి - పద్మలతమనోహారిణి - హృద్యంబగువిద్య - హృద్యయగువిద్య॥ మొదవులలోఁగపిల వరిష్ఠంబు - కపిలవరిష్ఠ

వ్యా—మహతులుకాని స్త్రీలింగంబుల విశేషణంబులకు నపుంసకలింగధర్మంబు విభాషగానగును. అనఁగాఁ దిర్యగ్జడబోధకములైన స్త్రీలింగంబులవిశేషణంబులు స్త్రీలింగముగాను, నపుంసకలింగంబుగాను, నుండును. ఉ. పద్మలతమనోహారి — పద్మలతమనోహారిణి. ఇచ్చట 'లత' అనునది జడంబుగావున 'మనోహారి' అనినపుంసకలింగముగాను, 'మనోహారిణి' అని స్త్రీలింగంబుగాను, విశేషణంబుచెప్పనవచ్చును. 'మనోహారిణ్' శబ్దము సంస్కృతంబులో నాంతంబుగనుక చెనుబదియైదవసూత్రప్రకారంబున స్త్రీలింగరూపము 'మనోహారిణి' అనవలయును. ఇట్లే 'హృద్యంబగువిద్య-హృద్యయగువిద్య' మొదవులలోఁగపిలవరిష్ఠంబు, మొదవులలోఁగపిలవరిష్ఠ, మొదలైనవి గ్రహింపవలెను.

(87) సూ—భవచ్ఛబ్దాదులకిందుఁ బ్రయోగంబులేదు.

భవదాదులగు హలంతసర్వనామంబులకును శత్రు రేఫాంతాదులకును దెనుఁగుభాషయందువ్యవహారంబు లేదనియర్థము - సమాసంబులందొలుతంగడసి యుండుఁ బ్రయుక్తంబులగు॥ భవద్గుణంబులు - త్వదాశయము - మత్ప్రియ = ఒస[illegible]రూపము - భవిష్యత్కాలము- ధూర్వహము -ఇత్యాదులెఱుంగునది

వ్యా—భవత్ మొదలైనశబ్దంబులును, శతృప్రత్యయాంతరూపంబులును, రేఫాంతంబులును, తెనుఁగుభాషయందుఁ బ్రయోగింపఁగూడదు. అనఁగా భవత్-త్వత్-మత్, మొదలైనశబ్దంబులును, లసత్-భవిష్యత్, మొదలైనశతృప్రత్యయాంతంబులును, ధూర్-గిర్, మొదలైన రేఫాంతశబ్దంబులును, తెనుఁగుభాషయందుఁ బ్రయోగింపఁదగవు కాని సమాసాంతంబులయందుఁ గాక తక్కిన సమాసాదిమధ్యభాగంబులయందుఁ బ్రయోగింపవచ్చును. ఉ. భవద్గుణంబులు - త్వదాశ్రయము - మత్సాహాయ్యము, ఇత్యాది సమాసస్థలంబులయందు భవత్ - త్వత్ - మత్. మొదలైనశబ్దంబులు సమాసాంతర్భాగంబుగాఁ బ్రయోగింపఁబడెను. సమాసాంతంబునందును, వ్యస్తంబునందును వీనికిఁ బ్రయోగములేదు.

ఆచ్ఛికపరిచ్ఛేదము.

అచ్చతెనుఁగుంగూర్చి తెలుపునట్టిభాగమునకు నాచ్ఛికపరిచ్ఛేదమని పేరు

1 సూ—సంస్కృతసమేతరంబయిన యీభాష యచ్చయనంబడు స్పష్టము.

వ్యా—సంస్కృతసమములుకాని యీభాష యచ్చతెనుఁగనఁబడును.

2 సూ—ఆచ్ఛికశబ్దంబులెల్లం దఱచుగ స్త్రీసమంబులుంక్లీబసమంబులునయియుండు.

స్త్రీసమత్వాతిదేశంబుచేఁ బ్రథమైకవచన లోపాదికంబును గ్లీబసమత్వాతిదేశంబుచే మువర్ణకంబునగునని యెఱుఁగునది। అన్న-మిన్న-

అద్ద - గద్ద - జాణ - గాణ - ఓడ - గోడ - ఇత్యాదులు స్త్రీసమంబులు. ఇయ్యము - కెయ్యము - అల్లము - ముల్లము - సున్నము - సన్నము - ఇత్యాదులు క్లీబసమంబులు ॥ లేఖచూడగ మాటచే బుంలింగతుల్యంబులుం గొన్నిగలవని తాత్పర్యము ॥ కొమరుఁడు- చందురుఁడు - జముఁడు - కంబుఁడు - ఇత్యాదులు.

వ్యా—అచ్చతెనుఁగు శబ్దంబులన్నియు సాధారణంబుగ స్త్రీలింగసమంబులు గాను, నపుంసకలింగసమంబులుగాను, నుండును. స్త్రీప్రత్యయలోపంబుచేతఁ (స్త్రీలింగసమములని చెప్పుటచేత) ప్రథమైకవచనంబునకు లోపంబుగల్గుట మొదలైనవియు నపుంసకలింగప్రత్యయలోపంబుచేత (నపుంసకలింగసమములని చెప్పుటచేత) మువర్ణకము వచ్చుటయుఁ గలుగునని తెలియవలెను. ఉదా. అక్క—మిక్క—అద్ద—గద్ద—జాణ—గాణ—ఓడ—గోడ మొదలైనవానికిఁ బ్రథమైకవచనలోపంబు గలుగుగావున స్త్రీలింగసమంబులు. ఇయ్యము—కెయ్యము..అల్లము—ముల్లము—సున్నము—సన్నము మొదలైనవానికి మువర్ణకము చేరినదిగనుక నపుంసకలింగసమంబులు. (ప్రాయముగ, (సాధారణముగ) అని సూత్రంబునయందుఁ జెప్పుటచేత స్త్రీలింగసమంబులును, నపుంసకలింగసమంబులును మాత్రమే కాక పుంలింగముతో సమానంబులును కొన్నికొన్ని (కొన్ని) కలవని తాత్పర్యము. ఉదా. కొమరుఁడు — చందురుఁడు — జముఁడు — కంబుఁడు — మొదలైనవి, ఇచ్చటఁ బుంలింగసమంబులని చెప్పుటచేత డువర్ణకంబు ప్రాప్తించినది.

(3) సూ—బల్లిదాదులు సంస్కృతతుల్యంబులు.

మహత్త్వంబున విసర్గకు డాదులు, నమహత్త్వంబున మువర్ణకాదులును, స్త్రీత్వంబునందాలు శబ్దములతో సమానంబునుగలుగునని యెఱుంగునది ॥ బల్లిదుఁడు - బల్లిదము - బల్లిదురాలు ॥ బల్లిద - అక్కజ - కావలి - బెట్టిద - బెడిద - మిసిమింత - మొక్కలి - ఇత్యాదులు బల్లిదాదులు.

వ్యా—బల్లిద, మొదలైనశబ్దంబులు సంస్కృతశబ్దంబులతో సమానములు. అనఁగా మహత్త్వంబునందు బల్లిద, మొదలైనవానికి, తత్సమపరిచ్ఛేదమందలి యిరువదియొకటి యిరువదిరెండు సూత్రంబులచే నుత్వ ఋత్వర్ణకాదులును (ఆదులనుటచే నిగాగమనగాగమంబులు) అమహత్త్వంబునందు ముత్వర్ణకాదులును (ఆదిశబ్దంబుచే ముగాగమంబును) స్త్రీత్వంబునందు ఆలు, శబ్దంబుతో సమాసముకలుగునప్పుడు సంధిపరిచ్ఛేదమునందలి ముప్పదియొకండవసూత్రంబుచే నుత్వరుగాగమంబులును, కలుగునని తెలిసికోవలెను. ఉ. బల్లిదుఁడు – బల్లిదము – బల్లిదురాలు. మొ. ఇట్టి అక్క–జ–కావల–బెట్టిద–బెడిద–మిసిమింత– మొక్కల– మొదలైనవానికి బల్లిదశబ్దంబునకువలెనే రూపత్రయంబు గ్రహింపవలెను.

4 సూ—మహాత్పలగుమగాదులకుం గయిరాదులకునుదుజ్గును త్వంబుగాదు.

మగఁడు – మనుమఁడు ॥ కయిరఁడు – కత్తళఁడు ॥ మగ – మనుమ – రాయ – పాప – ప్రే – ఱే– ఈకాప్రత్యయాంతంబులు – ఇత్యాదులుమగాదులు ॥ కయిర – కత్తళ – జన్న – నీల – ఇత్యాదులు కయిరాదులు.

వ్యా—మహద్వాచకములైన 'మగ, మొదలైనశబ్దంబులకును, 'కయిర' మొదలైనశబ్దంబులకును, డుజ్విధానంబునప్పును ఉత్వంబు రాదు. ఉ. మగఁడు–మనుమఁడు రాయఁడు–పాపఁడు–ప్రేఁడు–ఱేఁడు–ఈ–కా– ప్రత్యయాంతంబులు మగాదులు. కయిరఁడు–కత్తళఁడు–జన్నఁడు–నీలఁడు–మొదలైనవి కయిరాదులు ఈమగాదులకును, కయిరాదులకును,ద్వితీయాద్యేకవచనంబునందుబల్లిదాదులకువలెనిగాగమంబుపాక్షికంబుగా తత్సమపరిచ్ఛేదమునందలి యిరువదినాల్గవసూత్రంబుచే నిత్యంబగ్గ ప్రాప్తించుకోవలెను. ఈకాప్రత్యయాంతంబులు=ఈప్రత్యయంబును, కాప్రత్యయంబును, నంతమందుఁగల శబ్దంబులు ఈప్రత్యయాంతంబునకు – ఉ. అడవిఁడు. మొ. (సూ – తద్ధి–15సూ) కాప్రత్యయాంతంబునకు– ఉ. ఆనకాఁడు– మొ. (సూ– తద్ధి– 11సూ) ఈమగాది

గ శబ్దంబులు 'మగనికిన్, రాయనికిన్, మనుమనికిన్' ఇత్యాదికముగా నిత్యనిగాగమము బులోఁ బ్రయోగింపఁబడుట. ప్రస్తుతకాలంబున నొకానొకరు 'రాయ' శబ్దంబు కారాంతం బని భ్రమించి 'రాముఁడు' అన్నట్లు 'రాయుఁడు' అని ప్రయోగించెదరు. అయ్యది ప్రామాదికంబు. ఈశబ్దంబునకు రామశబ్దంబునకువలె సంబుద్ధియందు డుజ్వర్ణకలోపంబు మాత్రంబు మహాకవిప్రయోగంబులఁ గానంబడియెడి. కాని నిగాగమంబునకు వైకల్పికత్వంబును, ఉకారాంతత్వంబును, ఆకారాంతత్వంబును, కనుకనే ఏకవచనలక్ష్యంబు లకారఘటితంబులు సంగతమ్ములుగానున్నవి. మ॥ కృష్ణరాయల బాహాపృగనాభి సంకుమదసాంద్రాక్షేపపంకంబునన్. మను- 1ఆ- చ॥ కనితనురాజు వెన్నుఁగానఁగాఁ జెనుపాఁచులతో నిరంగరా! యనికడకేగి మాటలనె మాయనఁదేలెవి తప్పుమల్కుకున్. య మా. 1ఆ. మ॥ అ | గ్గలిక న్నావహులచేతనా ... శ్రీరంగరా! యలచిత్తంబుగురింప రాయసము వ్రాయం... సుధీ! తిలకా! లక్ష్మీవిలాసము. 1ఆ.చ॥ వనజభవాత్మశంకరులు వార్ధికిసద్రికిఁబోలెఁ గృష్ణరా | యనికి సమున్నతుల్ ... తనరుఁగ్ నవపక్షమాధవుండు' కాకుస్థ 1ఆ మ॥ కలఁగెన్ శత్రుధరాయకరప్రకటదోర్గర్వస్ఫురత్కృష్ణరా | యలసద్భేరిఘణంఘణస్వనములాశాంతంబులం బర్వఁగన్॥' కృష్ణరా- 3- ఆ తే॥ గీ॥ అతఁడు దీవించి తనురాయలకొనిచ్చె | హాత్తురాలని మదిలోన హర్షమలర కృష్ణరా - 4- ఆ. మ॥ శ్రీకృష్ణరా | యలనొసంచు వచించుమన్ని యెడనత్యైశ్వర్య'-మొప్పారఁద | ల్లలనారత్నము పింఛమౌళినొక చిల్కంబంపె నచ్చోటికిన్' కృష్ణరా 4 ఆ. తే॥ గీ॥ తనకుఁ జోడగు నొకరాజు ఘనతరాన్వ!యమునఁగలిగెను గృష్ణరాయలయి సత్య'ము కృష్ణరా 4 ఆ. తే॥ గీ॥ అప్పుడప్పాజి కృష్ణరాయలను బెండ్లి | సేయుకుఁ జేయంగనెంచి పుత్త్రికమొకంప' కృష్ణ - 4 ఆ

5. సూ— పగతాదుల బహువచనలకారంబునకు రేఫంబగు.

పగతురు - అల్లురు - నెయ్యురు - బలియురు - మార్తురు.

వ్యా—'పగత' శబ్దము మొదలైనవానియొక్క బహువచనలకారంబునకు రేఫంబగు. ఉ. పగతురు. ఇచ్చట 'పగత + లు' అనియుండఁగా, తత్సమపరిచ్ఛేద మందలి యకారదమొకంపన సూత్రంబుచేతనుత్వం ... ...

ంబునకు రేఫంబు కలుగఁగా 'పగటురు' అనిష్టమైనది. ఇట్లే అల్లురు-నెయ్యురు-కలియురు- మార్తురు మొదలైనవి గ్రహింపవలెను. 'మల్ల' శబ్దము సాంస్కృతికంబైనను దానిబహువచనలకారంబునకు రేఫంబు పాక్షికంబుగఁ గానిపించెడిని. ఉ. మల్లలు మల్లురు. చ. పలమును విద్యలావు మెయిపర్వముఁ బేర్చి పెనంగుజెట్టిమల్లులవిఱుతుఁగ మఱిఁగడియలోననమూర్ఛిల్లి వెన్కకేయుమఁగా' భార- విరా. 2 ఆ. మవీరారిమ| ల్లురకున్ గ్రేఁటియు సంపదియు బలభూములఁ సంగడాలౌవియు | న్పురకాంతానవపాళివిన్న రడి కాశ్చర్యంబు నర్చింపఁగన్' రామాభ్యుదయము. 1 ఆ.

6 సూ—కొన్ని డుమంతంబుల బహువచనలకారంబునకు రేఫంబును దానికిముందు పూర్ణబిందుపూర్వకడకారంబునగు.

గండండ్రు - మిండండ్రు - ఇత్యాదులు.

వ్యా—'కొన్ని డుమంతంబులయొక్క- బహువచనలకారంబునకు రేఫంబును, ఆరేఫంబునకుఁ బూర్వము నిండుసున్న దాపలఁగలిగిన డకారంబునువచ్చును. ఉ. గండఁడు- గండండ్రు. మిండఁడు - మిండండ్రు. ఇచ్చట 'గండ + లు' అనియుండఁగాఁ బ్రకృతసూత్రంబున లకారంబునకు రేఫంబురాఁగా 'గండ + రు, అయ్యె. ఆరేఫంబునకుముందు దాపలసున్నగల డకారంబురాఁగా 'గండండ్రు. అయినది. ఇట్లే 'మిండండ్రు, గ్రహింపునది. సంస్కృతవ్యాకరణకారపునియమతంబున 'గండలు, మిండలు, అను బహువచనరూపంబులునుగలవు.

7 సూ—కాఁప్రత్యయంబుమీఁది బహువచన లకారంబునకు లఘ్వలఘు రేఫంబులును లఘురేఫంబునకు ముందు బిందుపూర్వకడకారంబునగు.

విలుకాండ్రు - విలుకాఱు - వేఁటకాండ్రు - వేఁటకాఱు - వేడుకకాండ్రు - వేడుకకాఱు.

వ్యా.—కా ప్రత్యయంబు తరువాతి బహువచనలకారంబునకు లఘురేఫంబును, అలఘురేఫంబును, కలుగును. అలఘురేఫంబునకు దాపలనున్న గలడకారంబు వచ్చును. ఉ. విలుకాండ్రు - విలుకాలు. ఇచ్చట విలుకా, అనునది ప్రాతిపదికము. దీనికి బహువచనార్థమందు విలుకా + లు, ఇట్లుండఁ బ్రకృతసూత్రంబునఁ బ్రత్యయలకారంబునకు లఘురేఫంబును, దానికిముందు దాపలనున్న గలడకారంబును రాఁగా, విలుకాండ్రు, అయ్యెను. పక్షంబున విలుకా, శబ్దంబుపైని బహువచనలకారంబునకు నలఘురేఫంబుమాత్రమే కలుఁగగా విలుకాఱు, అయ్యెను. ఇట్లే వేటకాండ్రు—వేఁడుకకాండ్రు అను నవియు గ్రహింపవలెను. ఉ. వేఁడుకకాండ్రకై తిరుగు వేశ్యలనాడిన జాడ నన్ను నిట్లాడఁగఁ బాడియౌనె, ఉ- రా 4 ఆ. క. పాకెండు నీరెడఁత్రెవ్వఁగఁ దాఱఁబెడిరమైనయొండవనుకఁ గని ఘరం । బాజినుడువంత వేఁడుక । కాఱులుజాలరులు నూచి క్రందుకొనంగన్, భార- శాంతి- 3ఆ.

8 సూ.—ఱేప్రభృతుల బహువచనమునకు ముందు డుఙ్గగు.

ఱేఁడులు - ఱేండ్లు.

వ్యా.—ఱే, మొదలైనశబ్దంబులు బహువచనంబునకుముందు డుజ్వర్ణకంబు వచ్చును. ఉ. ఱేఁడులు— ఱేండ్లు ఱేఁడులు, అనుశబ్దంబునందు డుఙ్గుజకారేత్కంబు గావున బిందువు పూర్వమందుఁ గలిగె. ఱేశబ్దంబు దీర్ఘాంతంబగుటచే నర్ధానుస్వారంబుమాత్రింబే కలిగెను. ఱే + లు, ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున లువర్ణకంబునకు ముందు డుజ్వర్ణకంబుగలిగి ఱే + డు + లు, ఇట్లుండఁ బండెండవసూత్రంబుచే బహువచనలకారంబునకు ముందున్న డుజ్వర్ణకంబుయొక్క ఉకారంబునకు లోపంబు కలుఁగగా డకారలువర్ణకంబులు సంయుక్తంబులయ్యె (ఱే + డ్లు) పిమ్మట నీపరిచ్ఛేదమునందలి పదునేడవసూత్రంబున డలకారసంయోగంబునకుఁ బూర్వమందున్న యఱసున్న బిందుసున్నయయి ఱేండ్లు, అయ్యెను. ఇట్లే ఱేఁడులను— ఱేండ్లను. మొదలయిన ద్వితీయాదులు.

9 సూ.—కూఁతుశబ్దము ప్రథమైకవచనంబునకు రువర్ణంబగు.

కూఁతురు - కూఁతులు కూఁతురులు - కూఁతుళ్లు - కూఁతురిని త్యాదిరూపంబులు గ్రాహ్యంబులని యెఱుంగునది.

వ్యా—'కూఁతు' అనుశబ్దంబుయొక్క ప్రథమైకవచనంబునకు 'రు' అనువర్ణంబు వచ్చును, ఉ॥ కూఁతురు—దీని బహువచనము—కూఁతులు, కూఁతురులు—కూఁతుళ్లు—కూఁతురిని, ఇత్యాదిరూపంబులు దుష్టంబులు. 'కూఁతు' శబ్దంబు నామవాచకంబు; కావున దానిపైని బహువచనప్రత్యయమొక్కటియె యుండునుగాని యేకవచనంబగు రువర్ణంబుండ నేరదు. ఏకవచనబహువచనంబులకు! నొక్కవచనాంతంబున సమావేశంబు విరుద్ధము కావున "కూఁతురులు" ఇత్యాదిప్రయోగంబు లసాధువులు.

10 సూ.—చెయువు బహువచనలకారంబున కలఘురేఫంబు విభాషనగు.

చెయువుఱు - చెయువులు - చెయువుఱను - చెయువులను.

వ్యా—'చెయువు' అనుశబ్దంబుయొక్క బహువచనలకారంబునకు శకటరేఫం బువిభాషగానగును. ఉ॥ చెయువుఱు—చెయువులు. చెయువుఱను—చెయువులను. ఈ శబ్దంబుయొక్క యకారంబుమీఁది యుకారంబునకు లోపంబును గాన్పించెడిని. ఉ॥ ఇంపు దళ్కొత్తఁగ నొక్కచో నొకటి నొక్కటిగాంచి యెలర్చు చెయ్వులం జిత్రజుకేళిఁదేలె విలసిల్లుచు జక్కవదోయి నేమవత్ (భార—ఉద్యో—2ఆ.) శా॥ చేరం జోటొకతెందుఁ గానక భ్రమంజెయ్వాది భృంగావలిం! గారామారఁగ నుద్ధసించె, వప్త్రప్రెగడ హరివంశము. సీ॥ మతివక ప్రాణమై మనువువరూధిని చెయ్వులన్నియు, దక్కఁ జిత్రరేఖ (వసు—5 ఆ.) ఉ॥ శింగంబులు నిబాలికల్ దిరుగుచుం జెయ్వాది మోడంచుసా । రంగంబుల్దురగంబహాప వసకుల్రాజీవముల్ గోయుటల్ ఉత్తర రామాయణము.

11 సూ.—అల్వాదుల బహువచనలకారంబునకు రేఫంబును ముందఱి లువర్ణంబునకు బిందుపూర్వకడకారంబునగు.

అంపుఱ్ఱి - అంపఱ్ఱిను - ఆలు - చెలియలు చెల్లెలు - కోడలు మఱఁదలు- ఇవి యాల్వాదులు.

వ్యా— ‘ఆలు,’ మొదలైనశబ్దంబుల బహువచనలకారంబునకు లోపంబును ముందఱనున్న ప్రకృతిలువర్ణంబునకు దాపలనున్నగల డకారంబును వచ్చును. ఉ. ఆలు-ఆండ్రు. ఇచ్చట ‘ఆలు + లు,’ ప్రత్యయలకారంబునకు లోపంబురాఁగా ‘ఆలు + రు,’ ప్రకృతిలువర్ణంబునకు దాపలనున్నగలడకారంబు రాఁగా ‘ఆండ్రు,’ (ఆండ్ + రు) ఆయ్యెను. ద్వితీయాబహువచనము- ఆండ్రను. ఇట్లే చెలియలు-చెల్లెలు, కోడలు- మఱఁదలు. మొదలైనవి. గ్రహింపవలెను.

(12) సూ—బహువచనము పరంబగునపుడు డలటరలయుత్వంబునకు లోపంబు బహుళంబుగానగు.

గుండ్లు - గుండులు-గిండ్లు - గిండులు - కాళ్లు - కాలులు మొసళ్లు - మొసలులు - గోండ్లు - గోంటులు - తుంట్లు - తుంటులు గోర్లు - గోరులు - సీవిర్లు - సీవిరులు - బహుళగ్రహణముచే విల్లులు పిల్లులు పులు లిత్యాదులందు లోపంబులేదు ॥ తత్సమంబులంగోటి పిప్పలిశబ్దంబుల కీకార్యంబు చూపఁబడెడు ॥ కోట్లు - కోటులు-పిప్పళ్లు -పిప్పలులు.

వ్యా.—బహువచనలకారము వచ్చునప్పుడు ‘డ - ల - ట - ర’ ఈయక్షరంబుల ఉకారంబునకులోపంబు బహుళంబుగాఁ గలుగును. ఉ. గుండులు-గుండ్లు. ఇచ్చట ‘గుండు’ అనునప్పుడు బహువచనలకారంబురాఁగా డకారముయొక్క ఉకారంబు లోపించి ‘గుండ్లు’ (గుండ్ + లు) అయినది. బహుళమని చెప్పుటచేత ‘గుండులు’ అని సంయోగరహితంబుగనుగలదు. ఇట్లే ‘గిండ్లు’ మొదలైనవి. ‘కాలు’ శబ్దంబునకు ‘కాలులు— కాళ్ళు’ అని రూపద్వయంబు. ఇచ్చట ‘కాలు + లు’ అనియుండఁగా ప్రకృతసూత్రంబునఁ బ్రకృతిలువర్ణముయొక్క ఉకారంబునకు లోపంబురాఁగాఁ బిద

సౌలభ్యసూత్రంబుచేతను బహువచనసంశ్లిష్టమయిన ప్రకృతిలకారంబునకు వలఘులకా రంబు గలిగి 'కాళ్లు' అయ్యెను. వచనాంతేవసూత్రంబున 'కాళులు' అనియునుండవచ్చును. ప్రకృతసూత్రంబున నుకారలోపంబు బహుళంబుగావునఁ బక్షంబున 'కాలులు' అని సంయోగరహితంబుగ నుండును. గొంటులు – గొంట్లు. తుంటులు – తుంట్లు. ఈశబ్దంబులు 'గుండు' శబ్దంబునకుంబలె గ్రహింపవలె. గోరులు – గోర్లు. సీవిరులు – సీవిర్లు. ఈశబ్దంబులు ప్రకృతసూత్రంబున నుత్వలోపంబుచేతనే గ్రహింపవలెను. పైనుదాహరింపఁబడిన 'గుండులు – కాలులు – తుంటులు – సీవిరులు' శబ్దంబులు క్రమముగా 'డ – ల – ట – ర' లకు దాహరణంబులు మఱియు శ్లో॥ వాసకక్రమస్సమచ్ఛత్రోఽవ్యపృథుత్వం ఘేవసంఘేః ఈసాయముగుపాయశ్చ 'వ' పూర్వాః పతితా ఇమె ॥ శకటరేఫనిర్ణయము. ఈశ్లోకమునందలి 'వత్రి' శబ్దంబునకు గ్రంథకర్తగారు 'సీవిరులు' అని తెలుఁగువ్రాసి, 'పిఱికిపులు' అని యర్థము వ్రాసిరి. కాని వింజామరలను నర్థము సరియైనది. సీ॥ వింజామరములనవింజామలసంగపీచోపులనఁ సీవిరులనంగఁ । జామరాహ్వయములు' వేంకటేశ్వరాంధ్రము – నామవర్గము. క॥ సీవిరులనవీచోపులు । నావింజామరములకును నామములయ్యెన్' వేంకటేశ్వరనామార్థకోశము. శకటరేఫనిర్ణయంబును, శబ్దాంధ్రపదపారిజాతంబును, బట్టిచూడఁగా 'సీవిరులు' అను బహువచనరూపంబును నున్నయట్టులు గానిపించుచున్నది. కాని 'పీచోపులనఁగ సీవిరులనంగ' అను వేంకటేశ్వరాంధ్రనిఘంటుపద్యమందలి యతిస్థానంబు సూచినను, దల్సను పరిచ్ఛేదమునందలి నలువదియేడవసూత్రంబుచే యోజించినను 'సీవిరులు' అనియేకాని 'సీవురులు' అని యుత్వకారంబు గాదు. సీతారామాచార్యులవారు 'సీవిరుల్ కవలింపన్' భార– శాంతి. 1 ఆ. అనుప్రయోగంబు దాహరించి '(ఇది వ్రాంతప్రతులయందలి పాఠము)' అని వ్రాయుటఁ ఇప్పటికాలపువారలను సడిపురూపం చేసియని గ్రహింపవలెను. సీవిరులనఁగా వింజామరములను బడు భారతప్రయోగంబులు. శా॥ సారథ్యంబు వహింప భీముఁడు సితచ్ఛత్రంబు గాండీవి చే । ల్వారంబట్టఁగ సీవిరుల్గవలిదన్' భార– శాంతి– 1 ఆ. క॥ రచియించిన వజ్రంబుల । రుచులం బొలుపారు సీవిరులు చెరయంగన్, భార క॥ ద్వరదంబుల వరసంబులఁ । దురగంబులఁ గాల్బలములఁ దూర్యంబులసీ । విరులన్గొడుగులఁ బడగలఁ । బరిస్ఫురితమామ్రవరి సమరంబు గదున్, భార. పైనూలమందు

బహుళమని చెప్పుటచేత (విల్లులు, పిల్లులు, పులులు, ఇత్యాదులందు నత్వలోపంబు లేదు. తత్సమపదంబులలో (కోటి-పిప్పలి, శబ్దంబులను నుకారలోపంబును, గనంబడు చున్నది. ఉ. కోట్లు - కోటులు. పిప్పళ్లు -పిప్పలులు. మొదలైనవి. అప్పకవి తే॥ గీ॥ యుష్టపంచకమునఁ బ్రక్కయొజ్జెపా ౘాగాళ్ళటంచు రచించుటఁ గాంచికవులు అనియుష్టపంచకంబులలోఁ దక్కనసోమరాజులు కాళ్ళని ప్రయోగించినాఁడనియు, దానంజేసి మీఁగాళ్ళని కవులు తఱచుగఁ బ్రయోగింతురన్నారనియు, వక్కాణించు చు, సారంగధరచరిత్రయందలి (సీ॥ ఉమ్మెత్తపువ్వనానొక పైనిసుచ్చిళ్లు నెలఁగి మీఁ గాళ్ళపైఁ జిందులాడ' అను ప్రయోగంబును జూపెను అప్పకవిగారి మతంబున (హరి మత్స్యకాళ్లనుళ్ళవఁగరాదు, అనుపన్యంబునే (కాళ్లు, అని ప్రయోగింపఁగూడదనియే సిద్ధాంతపఱచిరి; కాని కాళ్ళనుటకుఁ గవిశేఖరుల ప్రయోగంబులు భారతమునందుఁ బెక్కులుగలవు. క॥ ఉ తుగకరక ప్రవాహ మొలుసమనుంపం | గడకాళ్లుకట్టివానిని' భార- ఆది. క॥ వినికోయుతీఁగకాళ్ళం | బెనఁగొఁగదాయఁచుఁ బొంగిభీష్ముఁడు ద్రోణుఁడా, భార - ఆది - 5 ఆ. సీ॥ కాళ్ళ యొప్పినమాడుకట్ల నజ్వలముచేయంగ నంకుల బాహులంప మెడల, భార - విరా - 1 ఆ. ఇంకను ప్రయోగంబులు పెక్కులుగలవు.

(13) సూ—బహువచనము పరంబగునపుడ సంయుక్తంబులయి యుదంతంబులయిన డలరలకలఘు లకారంబు బహుళంబుగా నగు.

త్రాడు - త్రాళ్ళులు - గుమ్మళ్లు - గుమ్మడులు - మొగిళులు మొగిలులు - పిడికిళులు - పిడికిలులు - ఊళులు - ఊసులు-పందిళులు పందిరులు.

వ్యా—బహువచనంబు పరంబగునపుడు సంయుక్తంబులు కానివై ఉదంతంబు లైన (డ - ల - ర, లకు వలఘు లకారంబు బహుళంబుగానగును. ఉ. త్రాడు - త్రాడులు - త్రాళులు. (త్రాడు, ఇచ్చట బహువచనలకారమువచ్చి (త్రాడు + లు' అని కాఁగాఁ బ్రకృతసూత్రంబున డకారంబునకు వలఘు లకారంబు (ళ) గలిగి త్రా

ళులు' అనురూపాంతరంబయ్యెను. గుమ్మడి + లు, ఇట్లుండఁ దత్సమపరిచ్ఛేదమునందలి నలువదియైదవసూత్రంబుచే ఇకారంబునకు ఉకారంబువచ్చి ఉదంతంబైనదిగనుక ప్రకృతసూత్రంబున గుమ్మళులు - గుమ్మడులు, అనురూపంబులయ్యెను. ఇట్లే పిడి కిలిపందిరి ఇత్యాదులయందు ఇకారాంతస్థలంబులయందుఁ దత్సమపరిచ్ఛేదమందలి నలువదియైదవసూత్రంబుచే నుత్వంబుగలిగినపిమ్మట నీప్రకృతసూత్రంబు ప్రవర్తిల్లుననియె యెఱుంగునది. త్రాడు - మొగులు - ఊరు, ఇవి సహజంబుగానే, ఉకారాంతంబులు. ఈసూత్రంబుచే బహువచనమందు నలఘు లకారంబుమాత్రంబు కలుగును.

✓14 సూ — బహువచనలిఙ్గంబులయి యద్విరుక్తంబులయిన డకారలకారంబుల కలఘు లకారంబు నిత్యంబుగనగు.

<u>త్రాళ్లు</u> - గుమ్మళ్లు - మొగిళ్లు - మొసళ్లు - విళ్లు - సిళ్లు.

వ్యా — బహువచనలకారముతో సంయుక్తములై ద్విత్వములేని డకారంబునకును, లకారంబునకును, నలఘులకారంబు నిత్యంబుగానగును. ఉ. త్రాళ్లు. 'త్రాడు + లు' ఇచ్చటఁ బండ్రెండవసూత్రంబుచే డకారంబుమీఁది ఉకారంబునకు లోపంబుగలిగి ప్రకృతిడకారంబునకును, ప్రత్యయలకారంబునకును, సంయోగంబుగలిగి 'త్రాడ్లు' అయ్యెను. పిమ్మటఁ బ్రకృతసూత్రంబుచే డకారంబునకు నలఘులకారంబు గల్గి త్రాళ్లు, అనురూపంబు నిష్పన్నంబయ్యె. పండ్రెండవసూత్రంబుచే నుత్వలోపంబు బాహుళకంబుగావునఁ బదునాఱవసూత్రంబున త్రాడులు - తాడులు, అని యుత్వలోపాభావమందు రూపద్వయము సిద్ధించును. గుమ్మళ్లు - మొగిళ్లు - మొసళ్లు - విళ్లు - సిళ్లు, వీనికి నేకవచనంబులు క్రమంబుగా గుమ్మడి - మొగిలు - మొసలి - విడి - సిడి, అనియుండును. వీనిలో నికారాంతనామంబులకు బహువచనలకారంబు పరంబగునప్పుడు తత్సమపరిచ్ఛేదమందలి నలువదియైదవసూత్రంబున వీని ఇకారంబునకు ఉకారంబుగలిగి యాపరిచ్ఛేదములోని పండ్రెండవసూత్రంబున లోపంబుగలుఁగగాఁ బ్రకృతసూత్రంబున నలఘులకారంబు నిత్యంబుగనయి పైబహువచనరూపంబులు సిద్ధించినని యెఱుంగునది.

15సూ—సమానపదంబునందు సంయోగంబుపరంబగునపుడెల్లచో ఖండబిందునకుం బూర్ణంబగు.

అనఁటులు - అనంట్లు - పనఁటులు - పనంట్లు - గోఁటులు - గోంట్లు తేఁటులు - తేంట్లు - ఏఁడులు - ఏండ్లు॥ కాఁడులు - కా-ళ్లు ఏండ్లు కాండ్లిత్యాదులందు డాకులోదేశంబుం కొందఱు క్కాణించిరి - తెనుఁగున బిందుపూర్వకస్థిరంబు లేమిం జేసి యది గ్రాహ్యంబుగాదు.

వ్యా—సమానపదంబునందు (ఏకపదంబునందు) బహువచనలకారంబుతోఁ బ్రకృతిహల్లు సంయుక్తమైనపుడంతటను నఖసున్న నిండుసున్నయగును. ఉ. అనఁటులు – అనంట్లు. ఇచ్చట 'అనటులు' అనునది యేకపదము. దీనిలోని టకారంబు యొక్క ఉకారంబునకుఁ బ్రండ్రెండవసూత్రంబున లోపంబుగలిగి టకారలకారంబులు సంయుక్తంబులు కాఁగాఁ బ్రకృతసూత్రంబున నామంబులోని నకారంబుమీఁది ఖండబిందువు పూర్ణబిందువై 'అనంట్లు' అనురూపము సిద్ధించె. ఇట్లే 'పనఁటులు-గోఁటులు-తేఁటులు – ఏఁడులు – కాఁడులు' ఇత్యాదిశబ్దంబులలో నామంబుయొక్క హల్లునకును, బ్రత్యయలకారంబునకును, సంయోగంబుగలిగినపుడు నామంబులయందలి యరసున్నలు నిండుసున్నలయి 'అనంట్లు - గోంట్లు - తేంట్లు - ఏంట్లు – కాంట్లు' ఇత్యాదులగును. 'ఏండ్లు – కాండ్లు' ఇత్యాదిరూపంబులందు బాహుళకంబుగాఁ బదునేనవ సూత్రంబున నలఘులకారంబుగలిగి 'ఏఁళ్లు' పదునాల్గవసూత్రంబున 'ఏండ్లు' ఇత్యాదికంబుగా నుండునని కొందఱు భ్రమించుచుండిరి. తెలుఁగుభాషయందుఁ బరుషసరళంబులకు ముందుబిందువుండునుగాని స్థిరంబునకు ముందు బిందువుండదు. వీరిమతంబున నలఘు లకారంబునకు ముందుబిందువును, అంగీకరింపవలసియున్నది. అయ్యది యశాస్త్రీయంబు గావున నట్టిరూపంబులు గ్రాహ్యములుకావు. 'వ్రేఁడు' అనుశబ్దంబులోనిది దువర్ణకంబుగాని యది ప్రకృతిలోనిది కాదు గావున 'ఏఁడు – కాఁడు' అనుశబ్దంబులయందుం బోలె నీశబ్దంబునకు రూపనిష్పత్తి యగునని భ్రమింపఁగూడదు 'వ్రే', దీనికి నేకవచ

వంబు. ప్రేఁకను బహువచనంబు. ప్రేఁకలు (గొల్లలు) స్త్రీప్రత్యయాంతరూపము ప్రేఁకి (గోపికాస్త్రీ)

16 సూ—ఔపవిభక్తికంబుల లివర్ణంబులకు బహువచనంబు పరం బగునపుడు పూర్ణబిందుపూర్వక డువర్ణంబు బహుళంబుగానగు.

కొడవలి - కొడవండులు - ఉల్లోపంబు - కొడవండ్లు - పక్షంబునం దలఘులకారంబు - కొడవళులు - కొడవళ్లు - కొడవలులు॥ రోఁకలిప్రభృతులకిట్లు రూపంబు లెఱుంగునది ॥ ఇల్లు - ఇండులు - ఇండ్లు - ఇల్లులు ॥ ఇట్లు - కల్లు - పల్లు ముల్లు - విల్లు శబ్దంబులకు రూపంబులు తెలియునది ॥ మద్యనిమ్నార్థకంబులయిన కల్లు పల్లుశబ్దంబులును ఔల్లు ప్రభృతి శబ్దంబులు ననౌపవిభక్తికంబు లగుటంజేసి వాని కీకార్యంబు లేదు.

వ్యా—ఔపవిభక్తికంబులనఁగా విభక్తిసంబంధంబున మార్పునొందు శబ్దంబులు. అట్టిశబ్దంబుల లివర్ణంబునకును, లకారముతోఁ గూడిన లువర్ణంబునకును, (సలలువర్ణంబునకు = లకారముతోఁ గూడిన లువర్ణమునకు - ఉ. ఇల్లు - విల్లు మొ) బహువచనంబు పరంబగునపుడు నిండుసున్న పూర్వమందుఁ గలిగిన డు, అనునక్షరము బహుళంబుగావచ్చును. కొడవలి, ఇచ్చట బహువచనమందు లువర్ణకంబురాఁగా నాలివర్ణంబునకు నిండుసున్న పూర్వమందుఁగల డువర్ణంబువచ్చి కొడవండులు, అనియును, డువర్ణంబుయొక్క ఉకారంబునకుఁ బండ్రెండవసూత్రంబుచే లోపంబుగలిగి కొడవండ్లు, అనియును, డకారయుక్తమైనరూపంబులు రెండేర్పడును. డువర్ణంబుపాక్షికంబుగావున కొడవలి, శబ్దంబునకు బహువచనలకారంబు పరంబగుచుండఁ దత్సమపరిచ్ఛేదంబునందలి నలువదిరెండవసూత్రంబుచే నుత్వంబుగలిగి యీపరిచ్ఛేదంబులోని పదుమూఁడవసూత్రంబున నలఘు లకారంబు రాఁగా కొడవళులు, అనియును, పదునాల్గవ సూత్రంబుచే కొడవళ్లు' అని బహువచనశిష్టంబుగాను, లకారయుక్తమైన రూపస్థ

యంబేర్పడినది. అలఘులకారంబునకు బాహుళకంబునంజేసి 'కొడవలులు' అని లఘు లకారయుక్తరూపంబొందుండు. ఇట్టిశబ్దంబులకు బహువచనలకారంబునందు రూపపంచకంబగును. 'గోడలి' మొదలైన శబ్దంబుల కివియునుంబునసే రూపంబులని తెలిసికొనవలెను. ఇయ్యది లివర్ణమంతమందుఁగల యౌపవిభక్తికాంతపదంబుల కుదాహరణము. ఇఁక ద్విత్వలువర్ణంబునకు — 'ఇల్లు' దీనికి బహువచనంబున లువర్ణకంబునచ్చి 'ఇల్లులు' అనియును, పూర్ణబిందు పూర్వకడువర్ణము వచ్చినపుడు 'ఇండులు' అనియును, పండ్రెండవసూత్రంబుచే డువర్ణంబుయొక్క ఉకారంబునకు లోపంబుగలుగఁగా 'ఇండ్లు' అనియును, రూపంబులు. ఇట్లే 'కల్లు — ముల్లు — పల్లు — విల్లు' మొదలైనశబ్దంబుల రూపంబులు గ్రహింపవలెను. మఱియు 'కల్లు' శబ్దంబునకు మద్యమర్థమైనపుడును, 'పల్లు' శబ్దంబునకుబల్లమర్థమైనపుడును, తెల్లు మొదలైనశబ్దంబులును, ఔపవిభక్తికంబులు కీసూత్రవిధిజేసి వానికాకపోవుటంజెల్లగు, కల్లుశబ్దంబునకు నేత్రపుపొరయోడియర్థ మరుదుగాఁ గానఁబడియెడి. సీ॥ ఏవేల్పుతలఁపంగనిచంద్రులనుబంతిఁ గల్లుగాఁ గండ్లుగాఁ జనత జేసిభల్లా— 1 ఆ. ఔపవిభక్తులనుఁగుఱించి యౌపవిభక్తికప్రకరణంబులో వివరింపబడును.

17 సూ—ఒకానొకచో నామంబు సంశ్లిష్టబహువచనాంతతుల్యం బయిబహువచనంబు నెనయు.

కొడవండ్లులు - కొండవండ్లులను - కొడవళ్లులు - కొడవళ్లులను ఇట్లుప్రయోగదృష్టంబులు గ్రహించునది.

వ్యా—ఒకానొకచోటఁ బ్రాతిపదికము (నామము) బహువచనలకారంబుతోఁ గూడికొని పునరుక్తంబుగ బహువచనంబు నొందును. ఉ. కొడవండ్లులు మొదలైనవి. 'కొడవళ్లు' ఇచ్చట బహువచనలకారాంతంబై ప్రాతిపదికమై వేఱొకబహువచనలకారంబును బొంది 'కొడవళ్లులు' అయినది. ఇట్టిరూపంబు కవిప్రయోగంబులనుసరించి యుపయోగింపవలయును. 'క॥ సుందరి నాకొడవండ్రుర। యందఱ్కర్తి తవునీవ, భారసభా — 2 ఆ. తే॥ గీ॥ అచ్చెరువుగాదె యెన్నరి [illegible]రింకఁ। బరిభవంబునుబొందక

(బహుకుమారు, భార - విరా - 3ఆ. వ|| (వినిమదిమారునల్లభకు వీం(డురు(గహ్ల నింతచేసికే, భార-విరా - 3 ఆ. తే|| గీ|| ఒక్కసతికిఁబతులు పెక్కం(డ్రాఁగుటిది పతులకోర్కి గానవతికన్య, భార - అది - 4 ఆ. సీ|| వెలహూం(డురనుగొండియల బరిచారిక(శ్రేణుల నొండొంటిరేఁటులునట్టి, హరి - ఉ. 6ఆ క|| వేదకకాండు9రవర నిచ్చు వివిధార్థంబుల్, వి(క్ర - 2 ఆ. క|| పెక్కం(డు9రలోడన్నెనఁ బెనఁగఁగఁజెల్లుఁగా విజ్ఞా - వ్య - తే|| గీ|| (చూపఱులమాఱ్కి లోకవింతసాబగొనర్చి, కళా - 7 ఆ ఇంకను బహువచనాంతంబుపై బహువచనంబు గలశబ్దంబులు (ప్రయోగంబులం బెక్కు లుగలవు.

18 సూ—కలన్యాదుల నువర్ణంబు కుజగు బహువచనము పరంబగునపుడు నిత్యముగానగు.

కలఁకు-కలను-కలఁకులు || కలను- కెలను-కొఱను - కొలను - గవను - నెఱను - మూ9ను - వరను - వలను - ఇవికలన్యాదులు.

వ్యా—కలను మొదలైనశబ్దంబులయొక్క నువర్ణంబునకు (కుజ్, అనునదివచ్చును. (కుజ్' జకారేత్కమగుటచేత జిత్తు బిందుపూర్వకంబగు, ననుసూ(త్రంబుచే బిందుపూర్వకువర్ణంబని (గహింపవలెను. బహువచనంబునందు (కుజ్, అనునది నిత్యంబు గానగును. అనఁగా నేకవచనంబున వైకల్పికము. ఉ. కొలను — కొలఁకు. బహువచనంబున నిత్యంబగుటంజేసి (కొలఁకులు, పక్షంబున హ్రస్వంబుపైన నఱసున్న నెఱసున్నయై 'కొలంకులు, అనియుంగలను. (కలను - కెలను - కొఱను - గవను - నెఱను (మాను — వరను, మొదలైనవానికి నేకవచనంబునఁ బైదానిఁబలె రూపద్వయంబును, బహువచనంబున రూపంబొకండును, (గహింపవలెను. మ|| (గాం తురున(మత్వముగానలో మగాఁ విభక్తి-పఁగాఁ, వసు- 1ఆ. పైరెఖాని ర్దిష్టంబైన శబ్దంబునకు తురుష్కులును, జీర్ణవృక్షంబులును, (బకృతంబున నర్థద్వయంబు చెప్పికొనవలెను. గృక్షపగమైనపుడు (మాకుల్, అనియుండవలెను. అయినను శ్లేషాలంకారతత్పరత్వంబునఁ (గౌఢముగాఁ జెప్పఁబడినదని వ్యాఖ్యానంబున (వాయంబడియెను. ఇట్టివి పెక్కులుగలవు గాని కొన్నింటినిమా(త్రము యుదాహరించెదను. మ|| (జరు

శో॥ యసుకుటుంబరత్నకణముగాఁ బ్రాణ్మణి చింతన్నివం । రసతా ... సంపుటప్రకరకాం తారంబునంపర్థుం । దెరువాటుల్ దగగొట్టి తజ్జపరిషద్విజ్ఞాతచార్యక్రియా । విరసుండై కొఱఁతంబడుంగుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్, మను - 1ఆ. ఇచ్చట నొకయర్థంబునందు కొఱఁత, అనియుకారమధ్యంబుగాను, నొకయర్థంబునందు కొఱఁత, అని యకారమధ్యంబుగాను, నుండవలయు. అయినను కొఱఁత, అని యకారమధ్యంబుగానే యర్థద్వయమందును పెద్దనార్యులచేఁ బ్రయోగింపఁబడియె, సీ॥ రాజరాజలకనూరకయున్న నలకనూరక విహింపనియట్టి రాజరాజు, పట్టా. 2 ఆ. అలకశబ్దంబు కేశార్థకంబగునపు డుకారమధ్యముగాని యకారమధ్యముగాదు. పట్టణవాచకమగు నలకాశబ్దము సంస్కృతము. అకారమధ్యము. ఈశబ్దంబుతోడ శ్లేషకై దేశ్యశబ్దంబగు నలుకశబ్దంబు నకారమధ్యముగాఁ బ్రయోగించుట శబ్దశాస్త్రవిరుద్ధంబై చ్యుతసంస్కారమిష్యతే, అను శ్లోకంబుంబట్టి చ్యుతసంస్కారంబని గ్రహించునది. సీ॥ వీరివాల్గన్నులు విస్ఫుటతారకల్ శ్రీనాసంగతిగాంచి ప్రబలుటరుదె, పట్టా. 2 ఆ. ఇచ్చటఁ బ్రకాశించునట్టి గ్రుడ్లుకలవి యనునర్థంబున విస్ఫుటతారకము, లని యుండఁదగినను శ్లేషను నిర్వహించుటకు నిట్లు చెప్పెను. మహాకవులు గావున వారిప్రయోగంబుల నభినందింపవలయును.

19 సూ.—అట్లు రేనుగోనుశబ్దంబుల నువర్ణంబుగుజ్ఞగు.

రేఁగు - రేను - రేఁగులు ॥ గోఁగు గోను - గోఁగులు.

వ్యా—పైసూత్రంబునంబలె నేకవచనంబునందు వైకల్పికంబుగాను, బహువచనంబునందు నిత్యంబుగాను, రేను, గోను, శబ్దంబులయొక్క నుకారంబునకు గుక్, అనువర్ణకంబగును. ఉ. రేను = రేఁగు. బహువచనమందు రేఁగులు, ఇట్లే గోనుశబ్దంబు గ్రహింపవలెను,

20 సూ.—బహువచనంబు పరంబగునపుడు చేను పేను మీను శబ్దంబుల నువర్ణంబులోపించు.

చేను – చేలు ॥ పేను - పేలు - మీను - మీలు.

వ్యా — బహువచనలకారంబు పరంబగునపుడు 'చేను, పేను, మీను' అనుశబ్దంబుల కడపటియక్షరంబైననువర్ణంబులోపించును. ఉ. చేలు. 'చేను' ఇచ్చట లువర్ణకంబు రాఁగా 'చేను + లు' అయ్యెను. పిమ్మటఁ బ్రకృతసూత్రంబున నువర్ణంబులోపింపఁగా 'చేలు' అయినది. ఇట్లే పేను మొదలైనశబ్దంబులు గ్రహింపవలెను. 'మీనుఁ' అనుశబ్దంబునకు బహువచనంబు 'మీనులు' అను ప్రయోగంబొండుగలదు. వ॥ 'జలజములఁ మృణాళములఁ జక్రయుగంబుల గండుమీనులఁ', కవికర్ణరసాయనము. ఇచ్చోట 'గండుమీలఁ' అని పఠించినచో నిర్దుష్టంబు.

21 సూ — బహువచనంబుపరంబగునపుడు రేయిప్రభృతులతుదియక్షరంబులోపించు.

రేయి - రేలు॥ బాయి - బాలు॥ వేయి - వేలు॥ ప్రాయి - ప్రాలు॥ ఇత్యాదులు॥ ఈలోపంబు సమాసంబులందుం జూపట్టెడు.
రేరాజు - మగబాపతకము - వేవెలుఁగు.

వ్యా — బహువచనలువర్ణకంబు పరంబగునపుడు 'రేయి' మొదలైనశబ్దంబుల కడపటియక్షరంబులోపించును. ఉ. రేలు. 'రేయి' ఇచ్చట లువర్ణకంబు పరంబగునపుడు కడపటియక్షరంబైన యివర్ణములోపింపఁగాఁ 'రేలు' బహువచనరూపంబేర్పడెను. ఇట్లే 'బాయి - వేయి - ప్రాయి' శబ్దంబులందు గ్రహింపఁగ 'బాలు — వేలు — ప్రాలు' అనురూపంబులు గ్రహింపవలెను. సీ॥ 'పలుగబాలోల్లక తోలఁగివచ్చినఁగంటె పలుగు బాలిడిగానఁబడితిమినిఁకను | [illegible] నయ్యెనిపుడు' రామాభ్యు — 5 ఆ. క॥ 'నీలంపుమేనిసూత్రపు | బాలకనుంగవముఁబువ్వారగపుటెన్నఁ', చంద్రభానుచరిత్రము. కొందఱు 'బాయి' శబ్దంబునకు బహువచనరూపము 'రాళ్ళు' అని వ్యాకరణంబులయందును, గ్రంథంబులయందును బ్రయోగించుచుండిరి. అయ్యది ప్రామాదికము. ఈపైయంత్యాక్షరలోపము సమాసంబులయందుఁగూడఁ గనఁబడుచున్నది. రేరాజు (రేయి + రాజు) వేవెలుఁగు (వేయి + వెలుఁగు) మగబాపతకము (మగబాయి + పతకము).

22 సూ.—బహువచనంబు పరంబగునపు డావు ప్రభృతుల తుది యక్షరంబునకు లోపంబు విభాషనగు.

ఆవు - ఆలు - ఆవులు ॥ జాము - జాలు-జాములు ॥ చుట్టము చుట్టలు - - చుట్టములు ॥ మీసము -మీసలు-మీసములు

వ్యా—బహువచనలకారంబు పరంబగునపుడు 'ఆవు' మొదలైనశబ్దంబుల కడ యక్షరంబునకు లోపంబు వైకల్పికంబుగానగును. ఉ. ఆవులు — ఆలు. 'ఆవు + లు' ఇచ్చటఁ బరమున్న 'వు' వర్ణంబులోపించి 'ఆలు' అయ్యెను. ఇట్లే 'జాము - చుట్టము మీసము' మొదలైనవానికి బహువచనంబులు రెండురూపంబులు గ్రహింపవలెను. 'ఆవు' శబ్దంబునకు బహువచనమందే కాక వృత్తియందును నంత్యాక్షరలోపంబగును. ఉ. 'ఆదోఁక-ఆఁగదుపు-ఆఁబెయ్య-ఆఁబోతు' ఇచ్చట నర్ధానుస్వారంబును, ఉత్తరపదపరుషంబునకు సరళంబును విశేషంబు. 'ఆమూఁడ' ఇచ్చట లోపంబుమాత్రమే కలుగును. సీ॥ తే॥ గీ॥ 'ఆలగాపరి వేత్రితల మేలువాఁడు' ఆంధ్రనామ-దేవ. ఉ॥ 'అశ్రువుల్ జాలుగ నాల్గుజాలునిఁక జాలు భవంబనునంతకాఁకతో | బాలయి రాత్రిపంచశరుబారికిఁ జిక్కితినీవుఁ దక్కితిక్' మను - 3ఆ. మ॥ 'చెలులుం జుట్టలునిష్టభృత్యులు మహాజింబ్రాణముల్ డాపకు | జ్వలులై' భార- ఉద్యో - 2ఆ. క॥ 'చెలులుం జుట్టలు దేశం | బులరాజులు వినఁగ నీదుపుణ్యచరిత్రం | బులు,' భార - ఉద్యో - 3ఆ. తే॥ 'నిడుద బాహుయుగంబును వెడదయురము | గొప్పమీసలు దీర్ఘనేత్రములు మెఱయ,' రాజశే- 2ఆ. తక్కుఁగలరూపంబులు సులభము.

23 సూ.—ఇయయుమాంతంబుగా నామాంతంబున కెత్వంబు బహుళముగానగు.

కన్నియ - కన్నె॥ జన్నియ-జన్నె॥ వన్నియ - వన్నె॥ కొంచియము - కొంచెము॥ కొండియము ॥ కొండెము ॥ బహుళగ్రహణముచే సందియము కాఁటియము మొదలగుశబ్దంబులం దెత్వము లేదు। ఇయు

శబ్దంబునందికారలోపంబు గొందఱు వక్కాణించిరి - అయ్యది ప్రయో
గంబులందు వ్యక్తంబు. ముత్తియశబ్దంబునందు మాత్రమిత్వలోపంబు
గానంబడియెడి - ముత్తియము - ముత్తెము - ముత్యము.

వ్యా—'ఇయ' అను దానికి నూఱుగా నామముయొక్క కడపట, ఏకారము బహుళముగాఁగలుగును. ఉ. కన్నియ-కన్నె - జన్నియ - జన్నె - వన్నియ-వన్నె - కొండియము - కొండెము. కొండియము. - కొండెము. ము. 'కన్నియ' ఇచ్చట 'ఇయ' అనుశబ్దాంశంబునకు ఏకారంబు వచ్చి 'కన్నె' (కన్న్ + ఎ) అయ్యెను. ఇట్లే జన్నె [దేవతాదుల నుద్దేశించి యథేష్టముగా విడిచిన గూర్పు (తేఁ) యొద్దు] ము. (మా. వ్యా.) బహుళంబునుం జేసి 'నందియము - కాడియము' మొదలగు శబ్దంబులయందు 'ఇయ' అనుదానికి ఏత్వము లేదు. 'ఇయ' శబ్దంబునందలి ఇకారలోపంబు కలదని కొందఱు చెప్పిరి; కాని యయ్యది ప్రయోగంబులయందుఁ గనఁబడదు. ముత్తియ శబ్దంబునకు మాత్రము ఇత్వలోపంబు గనఁబడుచున్నది. ఉ. ముత్యము - ముత్తియము ముత్తెము. 'ముత్తియము' ఇచ్చట ఇకారలబునకు లోపంబుగలిగి 'ముత్యము. (ముత్. + యము) అయ్యెను. కొందఱు పూర్వులు 'నల్లియ' మొదలైనశబ్దంబు లనుపత్వంబుగలుగును. క॥ నల్లెయు, లంజెయు, గద్దెయు | నొల్లెయు, ననుపగిదిఁ బలుకులొప్పుగఁ గృతులన్! నల్లియ, లంజియ, గద్దియ, యొల్లియ, యనిపల్కనేని యొప్పుంగృతులన్, ఆంధ్రభాషాభూషణము. పైచెప్పినదానిలో ఇత్వలోపంబుగలుగదు. పైపద్యంబుయొక్క క॥ నల్లెయు, లంజెయు, గద్దెయు| నొల్లెయు ననుపగిదిఁ బలుకులొప్పవు కృతులన్ అనుపాఠంబునుబట్టి చిన్నయసూరిగారి బహుళపులు నిరాకరించుట సమంజసంబు. మాలమాలల నల్లెలంజెటి మోహమోహిత దాక్షిణావిత। వేలయేలకిశోదలు వెదకెడ వింతవింతలె యొంపు । ఆంధ్ర నసుంధర). క॥ లంజెతనమునందుఁ గోముకులను గెలు వనోకో, హరి - ఉ. 1 ఆ. కీ॥ పెద్దలయం ముత్యాలగద్దెయొక్క | వసునఁబారెంను నేకోష్ణవాంఛముగ' కాళింపము తే॥ నాతికే సవప్రఁదీపుఃపాయశాలయ | వలిపె యొంటె నెత్తో సుస్థలల 'హాకు' కుమ్ము నాల్గ వ నా॥. ఒకటి పరిశుద్ధపుసైకపుటొల్లె గట్టి' ప్రభా- 4 ఆ. తిరిగిరంపకు చేసకొనుచు ముత్తియపుస్తేనంబులవస నంమన్

నిత్యలోపంబు మాపట్టైడి, అనిచెప్పెను. ఉ. కన్నియ — కన్య — దివ్వియ — దివ్య కల్లియము — కల్యము. పళ్లియము — పళ్యము. వీడియము — వీడ్యము. మొ. సీ॥ "ప్రకృతిసంతతిఁ బ్రదభూపతులనెయ్యపుఁగన్యకలనవవాలుఁదూపులజయించి, రాఘ 1 ఆ. ఇచ్చట 'కన్య' శబ్దంబు రామాయణార్థమందు సయితము తత్సమపదంబని కొందఱయభిప్రా యంబు; కాని 'కన్యా' శబ్దంబునకు వికృతియంటే 'క్రొత్త' అనునర్థమువచ్చును. సం స్కృతంబునందు లేనియర్థంబులు వికృతియందుఁ గలుగుటసహజంబులుగావునఁ దత్సమ పదంబని భ్రమపడవలదు. ఉ. అగ్గిన - (అఘ్నః) అలికి - (ఆలకా) (అవగడ్డము-)అవక టః) అసదు (అసత్) కంచము (కంసః). గంపము-(గర్ధః) తొంపము - శుల్కమ్)నాన - (జ్ఞానమ్(నిచ్చ- (నిత్యమ్) నిజము (నిజమ్) మొదలగునవి. ఇందులకు నథర్వణాచా ర్యులు - శ్లో॥ క్వచిదాద్యస్యశబ్దస్య వికారే త్వన్యవాచ్యతా॥ అనిచెప్పినారు. తే॥ గీ॥ "సవ్వగ్రద్ద దివ్వెలుపుఁ బ్రువ్వగూబ। యిల్లుసొచ్చిన శాంతిసేయింపవలయు" భార - అను - 4 ఆ. సీ॥ కన్యలఁ బడిలంబు గాని స్తంభంబులఁ గ్రొత్తముట్టున కియ్యకొలుపు "జెరవు" భార - విరా - 1ఆ. ఉ॥ అంబుజబాంధవాన్వయ నృపాగ్రణిబోనము నేఁడు సూర్యపా। కంబున నాయితంబయిన కజ్జము భోజనశాలలోనఁ బెట్టించినారు పంకజదళాక్షులు రెండవజాముగంటవేయ్యెంబటె నారగింప సమయంబని చెప్పెరవిన్న వించినన్, కాశీ - 5 ఆ. ఇప్పద్యముంబట్టి చూడఁగాఁ బూర్వము మనవారు సూర్యకిర ణంబులచే వంటచేయుట కనుపెట్టినట్లు తెలుచున్నది. మనప్రాచీనులుపూర్వకాలమందు ప్రకృతిశాస్త్రప్రవీణులయి సుకరంబును, జమత్కారంబును, నైనకార్యంబులు సలిపి నట్లు లీపద్యంబువలన గ్రహింపవలెను. తే॥ గీ॥ తరుణభావన స్థగితగద్దశనవణులు/పొత్తు కొల్పిరి శ్వేతవీడ్యములనాఁగ, రాఘ - 3 ఆ తే॥ గీ॥ కిడియము వక్కలాకులు విడెము తమ్మలంబు వీడెంబు వీడ్యమనంబు రారి" ఆంధ్రనామసంగ్రహము, మానవవర్గు. సీ॥ తే॥ తనరుదాంబూలనామంబు తమ్మలమన। వీడెమన వీడియమ్మనవీడ్యమనఁగ। విడియమన విడ్యమనఁగను విడెమనంగ, భూరిఫణభంగశాస్త్రమాత్మకథాతరంగ" ఆంధ్రభాషార్ణవము, మనుష్యవర్గము. "పరియాచకము - పర్యాచకము - పరేచకము" ఇట్లు రూపత్రియం బని యహోబలపతి. ఉ॥ నన్నుఁబర్యాచక మేల చేసెను సుహృద్గుముచేఁ గరుణింపవే చెలీ" అనిప్రయోగము. పైప్రయోగంబులంబట్టి చూడఁగా సూరిగారు సెలవిచ్చినట్లు

గాక ముత్తియశబ్దేతరంబులయందుఁ గూడ, ఇకారంబునకు లోపంబుగలదని గ్రహింప వలెను. "నామములయందె కాక క్రియలయందును, ఇత్వంబు చూపఁబడెడి" నని యహోబలపతి. ఉ. కదియంబడె - కదెబడె" ఇత్యాదులు.

సర్వనామప్రకరణము.

విశేష్యములయొక్క పునరుక్తిదోషంబు కలుగకుండఁగ వానికి బదులుగా ప్రయోగింపఁబడుపదంబులు సర్వనామంబులు. (పూర్వోక్తపదార్థపరామర్శకములు) అట్టివానిం గూర్చి తెలుపునట్టిభాగంబు సర్వనామప్రకరణము.

(24) సూ— అన్నిప్రభృతులు సర్వనామంబులు.

అన్ని - ఇన్ని - ఎన్ని - కొన్ని - పెక్కు - పలు - ఆ - ఈ - ఏ - నీ - నా - మన - తా - సంఖ్యావాచకంబులు - అన్నిప్రభృతులు॥ వీనికిం బ్రథమాంతరూపంబు లుదాహరించెద- వీనిలో డుమంతంబులకెల్ల న్యాగమంబు పూర్వోక్తంబు స్మరించునది ॥ బహువచనలకారంబునకు రాదేశంబును బూర్వాగమంబును బ్రథమాబహువచనంబునకుంబోలె నెఱుంగునది ॥ విశేషాకారంబులు గలిగెనేనిఁ గొండొకచో ద్వితీయవఱకును గొండొకచోఁ దృతీయయందొక్కరూపంబువఱకును రూపభేదంబులు వక్కాణించెద - శేషంబూహించునది ॥ అన్ని మొదలగుశబ్దంబులాఱు నుద్విప్రభృతిసంఖ్యావాచకంబులును మహదర్థంబులు బహువచనాంతంబులగు - అమహదర్థంబులేక వచనాంతంబులగు ॥ ఇందు నీమొదలగునాలుగుశబ్దంబులు సర్వార్థంబులం దుల్యరూపంబులయి యుండు.

మ - అనునది మహదర్థమనుటకు - అ- అనునదియమహదర్థమనుటకు - ప్ర - మొదలయినవి ప్రథమావిభక్త్యాదులకును సంకేతములుగా నిందు గ్రహించునది.

మ. అ.

సర్వతావదర్థకము.

ప్ర { అందఱు / అందోఱు } ...అన్ని.

ఇయదర్థకము

ప్ర॥ ఇందఱు......ఇన్ని.

కియద్యావదర్థకము.

ప్ర॥ ఎందఱు......ఎన్ని.

కతిపయార్థకము

ప్ర॥ కొందఱు......కొన్ని,

బహ్వర్థకము. పెక్కు

ప్ర { పెక్కండ్రు / పెక్కురు } దీనికిబహువచనముంగలదు॥ పెక్కులు

ఈశబ్దంబులు లోపవిభక్తికంబులగుటంజేసి - అన్నిటి - అన్నింటి - ఇన్నిటి - ఇన్నింటి - ఎన్నిటి - ఎన్నింటి - కొన్నిటి - కొన్నింటి - పెక్కిటి - పెక్కింటి - యనురూపంబులు ద్వితీయాద్యేకవచనంబులు పరంబగునపు డమహత్త్వంబునందగునని తెలియునది.

బహ్వర్థకము.

ప్ర॥ { పలుగురు / పలువండ్రు } అమహత్త్వంబున దీనికిద్వ్యర్థప్రయోగంబు లేదు.

మ.

తదర్థకము.

ప్ర॥ వాడు..... { వారు / వారలు / వాండ్రు }

ద్వి॥ వానిని..... { వారిని / వారలను / వాండ్రను }

అ.

ప్ర { అది.........అవి / ఇది... ...ఇవి / అయది......అయవి / అయ్యది.....అయ్యవి }

ద్వి { దానిని / ఆదానిని / అద్దానిని } ...... వానిని..

మ.

ఇదమర్థకము.

ప్ర॥ వీఁడు { వీరు / వీరలు / వీండ్రు }

ద్వి॥ వీనిని { వీరు / వీరలను / వీండ్రను }

అ.

ప్ర { ఇది............ఇవి / ఇద్ది............ఇవ్వి / ఈయది....... ఈయవి / ఇయ్యది........ఇయ్యవి }

ద్వి { దీనిని... / ఈవానిని / ఇద్దానిని } వీనిని

మ.

యత్కిమర్థకము

ప్ర

ఏఁడు............ఏరు

ఏవాఁడు { ఏవారు / ఏవారలు / ఏవాండ్రు }

ఎవ్వాఁడు { ఎవ్వారు / ఎవ్వారలు / ఎవ్వాండ్రు }

ఎవ్వఁడు { ఎవ్వరు / ఎవ్వఁడ్రు }

ఎవఁడు { ఎవరు / ఎవండ్రు }

ద్వి

ఏనిని........ఏరిని

ఏవానిని { ఏవారిని / ఏవారలను / ఏవాండ్రను }

ఎవ్వానిని { ఎవ్వారిని / ఎవ్వారలను / ఎవ్వాండ్రను }

ఎవ్వనిని { ఎవ్వరిని / ఎవ్వండ్రను }

ఎవనిని { ఎవరిని / ఎవండ్రను }

ఏది... ... ...ఏవి
ఏది... ... ...ఏవి
ప్ర. ఎద్ది... ... ...ఎవ్వి
ఏయది ... ...ఏయవి
ఎయ్యది ... .. ఎయ్యది

ద్వి { దేనిని.........వేనిని
ఏదానిని......ఏవానిని
ఎద్దానిని......ఎవ్వానిని

మహతివాచ్యంబగు నేనేకత్వంబున యత్క్యర్థకశబ్దంబు - ఎవ్వరిత - ఎవర్తు - ఎవ్వత - ఎవరిత - ఎవర్తు - ఎవత - ఎవ్వరితి - ఎవ్వర్తి - ఎవ్వతి - ఎవరితి - ఎవర్తి - ఎవతి - ఎవ్వరితె - ఎవ్వర్తె - ఎవ్వతె - ఎవరితె - ఎవర్తె - ఎవతె - ఎవ్వర్తుక - ఎవ్వతుక - ఎవర్తుక - ఎవతుక - అని యిరువది రెండురూపంబులు వడయు

తదాదులు మూఁడు మహద్వాచకంబు లేకత్వంబునం బూజవివక్షించునపుడు - అతఁడు - ఆతఁడు - ఇతఁడు — ఈతఁడు - ఎతఁడు - ఏతఁడు అనురూపంబులువడయు ॥మహతీవాచకంబులు. ఆమె - ఆపె - ఆకె - ఈమె - ఈపె - ఈకె - ఏమె - ఏపె - ఏకె-అను — రూపంబులు వడయు.

యుష్మదర్థకము.

ప్ర { నీవు / ఈవు } { మీరు / మీరలు / ఈరు / ఈరలు

ద్వి॥ నిన్నును... ...మిమ్మును
తృ॥ నీచేతను ... మీచేతను

అస్మదర్థకము,

ప్ర { నేను / ఏను } ... { మేము / నేము / ఏము

ద్వి॥ నన్నును... ...మమ్మును

తృ॥ నాచేతను......మాచేతను

ఉభయార్థకము.

నిత్యబహువచనాంతము.

ప్ర॥ మనము. ద్వి॥ మనలను.
తృ॥ మనచేతను – మనలచేతను

ఆత్మార్థకము.

ప్ర॥ తాను... { తాము / తారు / తమరు

ద్వి॥ తన్నును...తమ్మును.

తృ॥ తనచేతను...తమచేతను

ఇంక సంఖ్యావాచకంబులు

వక్కాణించెద.

మ.

ఏకార్థకశబ్దము.

ప్ర.

ఒకఁడు.... { ఒకరు / ఒకండ్రు

ఒకాఁడు...... { ఒకారు / ఒకాండ్రు

ఒక్కఁడు...... { ఒక్కరు / ఒక్కండ్రు

ఒక్కాఁడు... { ఒక్కారు / ఒక్కాండ్రు

ఒకరుఁడు...... { ఒకరులు / ఒకళులు / ఒకళ్లు

ఒకారుఁడు... { ఒకారులు / ఒకాళులు / ఒక్కళ్లు

ఒక్కరుఁడు { ఒక్కరులు / ఒక్కళులు / ఒక్కళ్లు

ఒక్కారుఁడు... { ఒక్కారులు / ఒక్కాళులు / ఒక్కాళ్లు

ఒకరువుఁడు.........ఒకరువులు
ఒకారువుఁడు......ఒకారువులు
ఒక్కరువుఁడు......ఒక్కరువులు

ఒక్కొరువ్రుడు. ఒక్కొరువులు
ఒరుఁడు ... ... ఒరులు
ఒరువ్రుఁడు ... ... ఒరువ్రులు

ఒండు...... { ఒండులు / ఒండ్లు

ఒడ్డు ..... { ఒడ్డులు / ఒడ్లు

ద్వితీయాది విభక్తిరూపంబులూహించుకొనునది.

అ.

ప్రథమైకవచనాంతములు.

ఒకటి - ఒకొటి - ఒక్కటి - ఒక్కొటి - ఎక్కటి - ఒకఁడు - ఒకొఁడు - ఒక్కఁడు - ఒక్కొఁడు ఒండు - ఈశబ్దంబునకు సంఖ్యావాచకంబునకు బహువచనంబు లేదు.

దీనికి మహతి వాచ్యంబగునపు డేకత్వంబున వక్ష్యమాణ రూపంబు లెఱుంగునది.

మహత్త్వార్థకము.

ఒకరిత - ఒకర్త - ఒకర్తు - ఒకర్తుక - ఒకత - ఒకతుక - ఒకొరిత - ఒకొర్త - ఒకొర్తు - ఒకొర్తుక - ఒకొత - ఒకొతుక - ఒక్కరిత - ఒక్కర్త - ఒక్కర్తు ఒక్కర్తుక - ఒక్కత - ఒక్కతుక - ఒక్కొరిత - ఒక్కొర్త - ఒక్కొర్తు ఒక్కొర్తుక - ఒక్కత - ఒక్కొతుక - ఒకరితి - ఒకర్తి - ఒకతి - ఒకొరితి - ఒకొర్తి - ఒకొతి - ఒక్కరితి - ఒక్కర్తి - ఒక్కతి - ఒక్కొరితి - ఒక్కొర్తి - ఒక్కొతి - ఒకరితె - ఒకర్తె - ఒకతె - ఒకొరితె - ఒకర్తె - ఒకొతె - ఒక్కరితె - ఒక్కర్తె - ఒక్కతె - ఒక్కొరితె - ఒక్కరితె - ఒక్కొర్తె ఒక్కొతె - ఒర్త - ఒర్తి - ఒర్తు - ఒర్తుక.

ఇంక ద్విప్రభృతి సంఖ్యావాచకంబులు ప్రథమాంత రూపంబులు వక్కాణించెద.

ము. అ. పదునొకొరు ... పదునొకటి

ఇత్యాదులు

ఇద్దఱు ... / ఇరువురు ... }	... రెండు
మూగురు ... / ముగ్గురు ... / ముగురు ... }	... మూడు
నలుగురు ...	... నాలుగు
అయిదుగురు	... అయిదు
ఏగురు ...	... ఏను
ఆఱుగురు ...	... ఆఱు
ఏడుగురు ...	... ఏడు
ఎనమండ్రు	... ఎనిమిది
తొమ్మండ్రు	... తొమ్మిది
పదుగురు / పదురు / పదుగుండ్రు / పదుండ్రు }	... పది
పదునొకరు ...	... పదునొకటి

ఇచ్చట శేకశబ్దాధరూపబులెల్లన స్థానరూపంబుగం గూర్చుకొనునది.

పన్నిద్దఱు / పన్నిరువురు }	పండ్రెండు
పదుమూగురు / పదుముగ్గురు / పదుముగురు }	పదుమూడు
పదునలుగురు ...	పదునాలుగు
పదునయిదుగురు ...	పదునయిదు
పదునేగురు ...	పదునేను
పదునాఱుగురు ...	పదునాఱు
పదునేడుగురు ...	పదునేడు
పదునెనమండ్రు ...	పదునెనిమిది
పందొమ్మండ్రు ...	పందొమ్మిది
ఇరువండ్రు	ఇరువది
ఇరువదియొకరు ...	ఇరువదియొకటి

ఇత్యాద్యూహ్యంబులు.

ముప్పండ్రు ...	ముప్పది
నలువండ్రు ...	నలువది
ఏబండ్రు ..	ఏబది
అఱువండ్రు ...	అఱువది

డెబ్బండ్రు ...	డెబ్బది	నూటుండ్రు...	నూఱు
ఎనుబండ్రు...	ఎనుబది	వేగురు... ...	వేయి
తొంబండ్రు...	తొంబది	పదివేగురు ...	పదివేలు

రెండు మొదలగు సంఖ్యావాచకశబ్దంబులు [illegible] అగుటం జేసి ద్వితీయావిభక్తులు పరంబులగునప్పుడు [illegible] గాగమంబగునని యెఱుంగునది ॥ రెండిటిని - రెంటింటిని - రెంటి ॥ మూటిని - మూంటింటిని - మూటిని ఇత్యాదులు॥ ఏకశబ్దమునకు - ఒంటి - ఒకానొకండు - ఒకానొకటి - ఒకానొకరి - ఒకిమ - ఒంటొరు - ఒరట్టు - అనురూపంబులును - ద్విశబ్దంబునకు - ఇనుమడి - ఈరెండు - అనురూపంబులు సర్వవిశేషంబులం జూపట్టెడును.

"వ్యా—అన్ని - ఇన్ని - ఎన్ని - కొన్ని - పెక్కు - పలు - ఆ - ఈ - ఏ - నీ - నా - మన - తా - సంఖ్యావాచకంబులు - అన్నిప్రభృతులు. వీనికిం బ్రథమాంతరూపంబు లుదాహరింపఁబడె. వీనిలో మొదటి నాలుగింటికిన్ [illegible] ప్రాప్తంబు స్మరింపనది. బహువచనాంతంబులకు రావిశేషంబును బూర్వాగమంబును, ప్రథమాబహువచనంబున [illegible]. విశేషాకారంబులు గలుగనేని గొండొకచో ద్వితీయ [illegible] రూపంబులుండును, రూపభేదంబులు వక్కాణించెద. శేషం బూహించునది. అన్ని మొదలగుశబ్దంబులాయును, ద్విప్రభృతి సంఖ్యావాచకంబులును [illegible] బహువచనాంతంబులగు. ఆమహదర్థంబు లేకవచనాంతంబుల [illegible] ఇందు 'నీ' మొదలగు నాలుగుశబ్దంబులు సర్వార్థంబులం దుల్యరూపంబులయి యుండు. నా- అనునది [illegible]. అ- అనునది. యుమదర్థమునకు ప్ర- మొదలైనవి [illegible] సంకేతములుగా నిందు గ్రహించునది."

వ్యా—'అన్ని - ఇన్ని' మొదలైనవియును, సంఖ్యావాచకంబులును, సర్వనామంబులు. వీనికిఁ బ్రథమా [illegible] రూపంబులు [illegible]. వీనిలో [illegible]

తంబులకుఁ బహువచనపరిచ్ఛేదంబులోని [illegible] నాగమంబు కలుగునని జ్ఞప్తి నుంచుకొనునది. బహువచన[illegible] రేఫాదేశంబును, (వా + లు = వారు) బూర్వాగమంబును [illegible] ప్రాక్పూర్వకడకారములోనైనవి. ఉ. వాండ్రు) కలిగిన ప్రత్యయ[illegible]. [illegible] మొదలైనవి పుస్తకంబునం దుదాహరింపఁబడెను. [illegible] ద్వితీయా[illegible] నాగమంబైన లకారాదుల[illegible] కూడఁ బ్రత్య[illegible] ప్రత్యయాదులు వచ్చునని గ్రహింపవలెను. రూపభేదంబు [illegible] ద్వితీయావిభక్తి నబకును, కొన్ని చోటులఁ దృతీయావిభక్తి [illegible] నుదాహరింపఁదగును. తక్కినవిభక్తుల చోట్లను జైనింజెప్పినరీతినే [illegible]. "అన్ని" శబ్దంబు మొదలు "పలు" శబ్దంబువఱకు నాటుడు, [illegible] మొదలైన సంఖ్యార్థకశబ్దంబులును, మహత్తును బోధించునప్పుడు బహువచనంబులైన '[illegible]' [illegible] లందుఁ గలవియగును. అమహదర్థంబుతో [illegible] [illegible] 'అన్ని — ఇన్ని — ఎన్ని — కొన్ని' ఇత్యాదిగా నికారాంతంబులకిందవి ప్ర[illegible] బహువచనపరిచ్ఛేదంబులోని 'ఇగ్లాగాదుయుగంపెంబులు' అను [illegible] లోపంబుగలిగి నామసమానంబులే నిలుచును. ద్వితీయా[illegible] విభక్త్యంతంబులు 'అన్నిటి — అన్నింటి. ఇన్నిటి — [illegible] [illegible]కారంబులతో నుండునని యెఱుంగునది. ఇందు 'ఏ — నా — [illegible] — [illegible] [illegible]మహదర్థమందును. అమహదర్థంబునందును, [illegible] మహదర్థంబునను దుదాహరణము [illegible] సంకేతంబున వ్రాయఁబడును. అ[illegible]హదర్థ[illegible] బ[illegible]విభక్తికి 'ప్రి' అనియు. నిట్లు గుఱుతులు వ్రాయఁబడెను. ఉదాహరణము — [illegible] మహదర్థంబునందు 'అంద' అను శబ్దంబా [illegible]. [illegible] లక్ష్యార్థంబునకు శకటరేఫంబుగలిగి (రా[illegible] [illegible]లనంద్రి రేఫంబు శకటరేఫంబునకు సయిత్తము (గ్రామ[illegible]) '[illegible]' అనురూపంబగు. రూపాంతరంబు 'అందొఱు' (ప్రౌఢవ్యా[illegible] [illegible], [illegible] శబ్దస్వ[illegible]ంబును గ్రహింపఁ బద్వితీయశబ్దంబులోని [illegible] లోప[illegible], [illegible]రేఫంబునకు నలఘురేఫాదేశంబును, పూర్వశబ్దంబులోని తకారంబునకు [illegible] 'అంగఱు' [illegible]

రూపంబయ్యెనని శబ్దనిష్పత్తి చూపఁబడినది. కానియీమార్గము ద్వితీయాదివిభక్తులందు బాధకంబగును. ఏలయన ద్వితీయాదివిభక్తులయందు పైనిం జెప్పినట్లు 'అంద + వారిన్' అనియుండ, వాలోపంబును, లఘురేఫంబున కలఘురేఫాదేశంబును, పూర్వ శబ్దంబులోని తకారంబునకు డాదేశంబును, జేయఁగా 'అందఱిన్' అను నిష్టరూపంబు కావలసి వచ్చును. ఇట్లే 'అంతవారికిన్', ఇత్యాదులకు బదులుగా "అందఱికిన్" ఇత్యాది ఇకారాంతశకటరేఫయుక్తరూపంబులు కావలసివచ్చును. కాన నట్టి ప్రక్రియ ప్రామాదికంబు. ఇఁక సూరిగారి శబ్దరత్నాకరసంగ్రహంబునందు "అన్ని" లోనగువానికి బహువచనలోపంబగు. 155 సూ. మహత్తుల కలఘురవర్ణకంబును, నిర్ణంబునకుఁ దప ర్ణంబునకు. 156 సూ. శబ్దప-' అని వ్రాయఁబడినది. ఇయ్యది సంగ్రహీయంబులోనే యున్నయది; కాని మహార్థంబునందు 'అన్ని' శబ్దవ్యాకరణంబులో మొదటిదానికి ననుస్వారంబును నౌనని భావించుకొనవలయును. ద్వితీయాబహువచనము. 'అంద + లన్' శకటరేఫాదేశంబు అందఱన్ - అందఱిన్ మొ. బహువచనలకారంబునకే శకటరేఫాదేశంబుగావున 'అందఱిమఱియు - కొందఱిమఱియు' ఇత్యాది ఇకారాంతశకటరేఫసహితరూపంబులు గ్రాహ్యంబులు 'అందఱిని - కొందఱిని', అనవలయును. కావుననే సూరిగారు సంజ్ఞాపరిచ్ఛేద ద్వితీయసూత్రంబునందు 'కొందఱిమంబున' అని యకారాంత శకటరేఫసహితంబుగానే వక్కాణించిరి. 'అందఱు' శబ్దంబునకు సమూహదర్థకము- అన్ని. ఈశబ్దంబుయొక్క ప్రథమైకవచనంబునకుఁ దత్సమపరిచ్ఛేదములోని నలువదినాల్గవసూత్రంబుచే - లోపంబుగలుగును. ద్వితీయైకవచనము అన్నిటిని - అన్నింటిని. 'ఇన్ని - ఎన్ని - కొన్ని' ఇత్యాది యసమూహార్థక ప్రథమైకవచనంబులు - వీని మహదర్థంబులు. ఇందఱు - ఎందఱు - కొందఱు. ఈ శబ్దంబుల ద్వితీయాదివిభక్తులు సమూహమహదర్థంబులయందు 'అన్ని' శబ్దంబునకుంబలె రూపంబులేర్పడునది. అందఱు మొదలైనశబ్దంబులయందు శకటరేఫంబునకు- తే॥గీ॥

అందఱెందఱు కొందఱు నందఱనఁగ। బద్ధశకటమధ్యద్విత్వదజేయనఁ బడలు పైదు

లటయనఁదగు పల్కులెల్ల శకటరేఫంబులందుర జశకలమాలి' సర్వ- శకట- 8 ల.

తే॥ సర్వకర్తి ద్విక్రియ పయస్సబ్దగాచ్చ । ములతన ప్రత్యయంబులు పూర్వస్థిత

సగళవర్గపరంబున గురువులైన కాని ॥ లఘువు లేదర్థ చంద్రికాప వినుతి' ద్విరేఫ గవర్గ

మహాభారతము. ఆ. ॥ పెక్కు రంధికర్ణక నావిరి పనిరి భీష్ముఁ జేఁచి వీరరథికులు! పలు

భారతము. ॥ సుకవుల్ దొలుగక వాడందఁగ రథికులు రాజసుతుల్

భారత ఆది - తొమ్మి. ఉక్కిరిసన సుంభము.

పెక్కు, శబ్దంబునకు బహువచనలకారంబు పరంబగునపుడు రేఫాదేశంబును బక్షంబున బిందుపూర్వకడకారాదులును, గలిగి పెక్కురు - పెక్కండ్రు అను రూపద్వయంబు సిద్ధించు. ద్వితీయాద్యర్థంబులందును నీరేఫాదేశంబు చేసినచో రూపద్వయంబేర్పడును. ఉ. పెక్కురను - పెక్కండ్రను. పెక్కురచేతన్ - పెక్కండ్రచేతన్. దీని యసమాసార్థకవచనము పెక్కు. దీనికి బహువచనంబును గలదు. ఇదియే యీశబ్దంబునందలి విశేషము ఉ. పెక్కులు. దీనికి ద్వితీయాద్యేకవచనంబులు పెక్కింటిని - పెక్కంటిని. పెక్కింటిచేతన్ - పెక్కంటిచేతన్, ఇత్యాదికములుగా నుండును.

పలు, శబ్దంబునకు సమూహార్థంబునందు బహువచనలకారంబు పరంబగునపుడు రేఫాదేశంబును, పూర్వమందు సవర్ణంబును, గలుగును. ఉ. పలుగురు. పక్షంబున బహువచనరేఫాదేశంబునకు ముందు సవర్ణంబును, బిందుపూర్వకడకారంబునగును. ఉ. పలుగండ్రు. ద్వితీయాది బహువచనంబులు పలుగురన్ - పలుగండ్రన్. పలుగురచేతన్ - పలుగండ్రచేతన్, ఇత్యాదులు. పలుశబ్దంబునకు సమూహార్థంబునందు సమాసమందే ప్రయోగము గాని వ్యస్తమందు లేదు. ఉ. పలుమాఱు = పలుపులుంగులు

సాదర్థక వర్తకయాత్మ్యార్థకములైన ఆ - ఈ - ఏ, శబ్దంబులు మహత్తును బోధించునపుడు వాగమంబును బొందును. ఏశబ్దంబునకు వైకల్పికంబు. వృత్తిశ్రుతి కావున. కానిచో అకారంబులకు రేఫ ముందు కాలసగాన క్రమముగా వాఁ-వీఁ-వేఁ లగును. ఇవియే ప్రకృతులగును. ఉ. వాఁడు - వీఁడు - వేఁడు. వైకల్పికమగుటచేఁ బక్షంబున ఏఁడుఁ అనియుంగల్గును.

వా, శబ్దంబు. ఏకవచనము వాఁడు. వా, శబ్దంబు డుమంతంబు గావున న్యాగమంబు ద్వితీయాద్యేకవచనంబులందుఁ గలిగి వానిని - వానిచేతను, ఇత్యాదులగు. తక్కుంగలవి గ్రహింపవలెను. వా, శబ్దంబునకు బహువచనలువర్ణంబు పరంబగునపుడు రేఫా

దేశంబు. ఉ, వారు. దకారాంతంబునకుం బహుళంబుగ బిందుపూర్వకడకారంబగు. ఉ. వాండ్రు లువర్ణకంబునకుం ముందు రకారంబగు. ఉ. వారలు. ఇట్టి 'వా' శబ్దంబునకు బహువచనరూపంబులు యెట్లనన్- ద్వితీయాదిబహువచనంబులు 'వారిని- వాండ్రను - వారలను, ఇత్యాదికముగాం బ్రథమాబహువచనమునందలి శేషాదేశాదులతో రూపత్రయంబగు.

అమహదర్థకమైన 'ఆ' శబ్దము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర	అది	అవి	ద్వి	దానిని	వానిని
	అద్ది	అవ్వి		ఆదానిని	
	ఆయది	ఆయవి		అద్దానిని	
	అయ్యది	అయ్యవి			

మహదర్థకమైన 'వా' శబ్దంబుయొక్క రూపంబులవలెనే 'వీ' శబ్దంబుయొక్క ప్రథమాదివిభక్తుల యేకవచనబహువచన రూపంబులగును.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర.	వీఁడు	వీరు	ద్వి.	వీనిని	వీరిని
		వీరలు			వీరలను
		వీండ్రు			వీండ్రలు

అమహదర్థకమైన 'ఈ' శబ్దము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర	ఇది	ఇవి	ద్వి	దీనిని	వీనిని
	ఇద్ది	ఇవ్వి		ఈదానిని	
	ఈయది	ఈయవి		ఇద్దానిని	
	ఇయ్యది	ఇయ్యవి			

తృతీయాదులు వీనినిబట్టి యూహించుకొనునది. మహత్తు నమహదర్థకమైనప్పుడు, ఈ, శబ్దంబుయొక్క బహువచనంబు ,వీనిని, అనియుండుటకు నిదర్శనము నప్పకవిగారు చతుర్థాశ్వాసమునందు గంధపద్యలక్షణ [illegible] ,సీ॥ వీటిలోపల నొక మాఁటి చేపడిలేని హీనపాదము ముందు [illegible] అని ప్రయోగించిరి. ,వీని, అని దిద్దినచోఁ [illegible] ఆర్యవచనము లిట్లు పఠయించి యుండినచోఁ ప్రామాదికంబు.

మహదర్థకయత్తు మహదర్థకమైన ,వే, శబ్దము ,వా, శబ్దముయొక్క రూపంబువలెనే ప్రథమాదివిభక్తుల యేకవచనబహువచనరూపంబులు గ్రహించునది.

ఏ.	బ.	ఏ.	బ.
ప్ర. ఏఁడు	ఏరు	ద్వి. ఏనిని	ఏరిని
ఏవాఁడు	ఏవారు, ఏవారలు, ఏవాండ్రు	ఏవానిని	ఏవారిని, ఏవారలను, ఏవాండ్రను
ఏవ్వాఁడు	ఏవ్వారు, ఏవ్వారలు, ఏవ్వాండ్రు	ఏవ్వానిని	ఏవ్వారిని, ఏవ్వారలను, ఏవ్వాండ్రను
ఎవ్వఁడు	ఎవ్వరు, ఎవ్వండ్రు, ఎవరు	ఎవ్వనిని	ఎవ్వరిని, ఎవ్వండ్రను, ఎరిని
ఎవఁడు	ఎవండ్రు	ఎవనిని	ఎవండ్రను

ఏ.	బ.	ఏ.	బ.
ప్ర. వే.వు	వేరు	ద్వి. వేనిని	వేరిని

తృతీయాది విభక్త్యేకవచనబహువచనరూపంబులు ,ఇ, శబ్దము మొదలు ,ఏ, శబ్దంబువఱకును ద్వితీయావిభక్తుల రూపంబులంబట్టియే గ్రహించునది. తే॥ నిలిచిచారులరాఁ గాంచి యులయాదివిధము ! [illegible] ! [illegible] ముఖ్యలెవ్వారు [illegible]

(పాఠాంతరము. వీరిలో ముఖ్యులెవ్వారు లేరు రాముఁడు.) క॥ ఓ శిఖిష్ఠా, యేను రణమునఁ । గ్రీడికిఁ గెల్చింబి రాక గెలుపేయుతేఁడుకా । వేఁడీడా గ్రనొక్కో! మ్రాత్తో డిబ్బవర్ష ముప్పుద్ధాను వొలఁగంజను నే? భార — ద్రో — 1. అ. (పాఠాంతరము. గెలుపే యుండే । చో ప్రాణాగిపోయెనొక్కొమా! తోడిబవ మిగ్గ దాను దొలఁగినజనునే?) శా॥ ఈ క్షోణిన్నినుఁ బోలుసత్కవులు కేరీ నేఁటికాలంబునన్, కాశీ — 1 ఆ (పాఠాంతరము. ఈక్షోణిన్నినుఁ బోలుసత్కవులు వేరీ నేఁటి కాలంబునన్) ఏఁడు, యొక్క రూపాంతరంబు, వేఁడు, అనుట తిమ్మకవి సీతారామాచార్యుల వారి మతంబుగాని సూరిగారి మతంబుగాదని తోఁచుచున్నది.

అమహదర్థకమైన 'ఏ' శబ్దము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర.	ఎది	ఎవి	ద్వి.	దేనిని	వేనిని
	ఏది	ఏవి		ఏదానిని	ఏవానిని
	ఎద్ది	ఎవ్వి		ఎద్దానిని	ఎవ్వానిని
	ఏయది	ఏయవి			
	ఎయ్యది	ఎయ్యవి			

తృతీయాదివిభక్త్యేకవచనబహువచనరూపంబులు వీనిబట్టి గ్రహించునది. 'ఏ' శబ్దంబు స్త్రీవాచకమైనపుడు ఏకవచనంబున నిరూపించు రూపంబులు. ఎవ్వరిత — ఎవ్వర్తె — ఎవ్వతె — ఎవరిత — ఎవర్తె — ఎవతె — ఎవ్వరితి = ఎవ్వర్తి — ఎవ్వతి — ఎవరితి — ఎవర్తి — ఎవతి — ఎవ్వరితె — ఎవ్వర్తె — ఎవ్వతె — ఎవరితె — ఎవర్తె — ఎవతె = ఎవ్వర్తుక = ఎవ్వతుక = ఎవర్తుక = ఎవతుక ఈశబ్దంబులయొక్క బహువచనములు మాత్రము పుంలింగమైన 'ఏ' శబ్దంబుయొక్క బహువచనంబులే. అ — ఈ — ఏ శబ్దంబులు మహదర్థకంబులై పూజ్యతను బోధించుచోఁ గ్రమంబుగా అతఁడు — ఆతఁడు, ఇతఁడు — ఈతఁడు, ఎతఁడు — ఏతఁడు, అనురూపంబులు పొందును, ఆ — ఈ ఏ — శబ్దంబులు మహత్యర్థకంబులు పూజ్యార్థబోధకంబులైనచోఁ గ్రమంబుగా ఆమె — ఆపె — ఆకె, ఈమె — ఈపె — ఈకె, ఏమె — ఏపె — ఏకె, అనురూపంబులు పొందును.

ఆ—ఈ—ఏ—శబ్దంబులకుం బూజ్యతయందు మహదేకవచనంబునం దవర్ణాగగమంబును, దీని దీర్ఘంబునకు వికల్పంబుగా హ్రస్వంబును; మహత్యేకవచనంబున వానికంటెం బరంబైన, అక—అప—అమ, అనుశబ్దంబుల తొలియకారమునకు లోపంబును, తుదియకారంబున నేకారాదేశంబునగు. ఉ. అతఁడు—ఆతఁడు. మొ. మహదర్థకములు. ఆమె. (ఆ + అమ + ఎ) ఈపె. (ఈ + అప + ఎ) ఏకె (ఏ + అక + ఎ) మొ. మహత్యర్థకములు. ప్రౌఢ—శబ్ద—ఇట్టిమిగిలిన రూపంబులు గ్రహింపవలెను.

యుష్మదర్థకము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర.	నీవు ఈవు	మీరు మీరలు ఈరు ఈరలు	ద్వి.	నిన్నును	మిమ్మును
			తృ.	నీచేతను	మీచేతను

అస్మదర్థకము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర.	నేను ఏను	మేము నేము ఏము	ద్వి.	నన్నును	మమ్మును
			తృ.	నాచేతను	మాచేతను

ఉభయార్థకము.

నిత్యబహువచనము,

ప్ర. మనము. ద్వి. మనలను. తృ. మనచేతను — మనలచేతను.

ఆత్మార్థకము.

	ఏ.	బ.		ఏ.	బ.
ప్ర.	తాను.	తాము తారు తేమరు	ద్వి.	తన్నును	తమ్మును.
			తృ.	తనచేతను	తమచేతను

సంఖ్యావాచకంబు.

మ.

ఏకార్థకశబ్దంబులు.

	ఏ.	బ.	ఏ.	బ.
ప్ర	ఒకఁడు	ఒకరు / ఒకండ్రు	ఒక్కఁడు	ఒక్కరు / ఒక్కండ్రు

	ఏ.	బ.	ఏ.	బ.
	ఒకొఁడు	ఒకొరు / ఒకొండ్రు	ఒక్కొఁడు	ఒక్కొరు / ఒక్కొండ్రు
	ఒకరుఁడు	ఒకరులు / ఒకళులు / ఒకళ్ళు	ఒకరువుఁడు	ఒకరువులు
			ఒకొరువుఁడు	ఒకొరువులు
పు	ఒకొరుఁడు	ఒకొరులు / ఒకొళులు / ఒకొళ్లు	ఒక్కరువుఁడు	ఒక్కరువులు
			ఒక్కొరువుఁడు	ఒక్కొరువులు
	ఒక్కరుఁడు	ఒక్కరులు / ఒక్కళులు / ఒక్కళ్లు	ఒరుఁడు	ఒరులు
			ఒరువుఁడు	ఒరువులు
	ఒక్కొరుఁడు	ఒక్కొరులు / ఒక్కొళులు / ఒక్కొళ్లు	ఒండు	ఒండులు / ఒండ్లు
			ఒడ్డు	ఒడ్డులు / ఒడ్లు

ద్వితీయాదివిభక్తిరూపంబు లూహించుకొనునది. అవ్యయార్థంబునందు ఒక, ఒ [illegible] ఒకటి - ఒకొటి - ఒక్కటి - ఒక్కొటి - [illegible]

ఒకఁడు – ఒకోఁడు – ఒక్కఁడు – ఒక్కొఁడు – ఒంటు: సీ॥ కనలుబింకపుఁగింక- గలుగువేఁడిమి యొల్లనెక్కటియై పొంపులెత్తైనవఁగ, లక్ష్మీ – 2 ఆ. తక్కుఁగలవి సులభము.

ఒక, శబ్దంబునకు స్త్రీలింగైకవచనరూపంబు లేఁబదిరెండు. ఉ. ఒకరిత – ఒకర్త – ఒకస్తు – ఒకస్తుక – ఒకతె – ఒకతుక – ఒకొరిత – ఒకొర్త – ఒకొస్తు – ఒకొస్తుక – ఒకొతె – ఒకొతుక – ఒక్కరిత – ఒక్కర్త – ఒక్కస్తు – ఒక్కస్తుక – ఒక్కతె – ఒక్కతుక – ఒక్కొరిత – ఒక్కొర్త – ఒక్కొస్తు – ఒక్కొస్తుక – ఒక్కొతె – ఒక్కొతుక – ఒకరితి – ఒకర్తి – ఒకతి – ఒకొరితి – ఒకొర్తి – ఒకొతి – ఒక్కరితి – ఒక్కర్తి – ఒక్కతి – ఒక్కొరితి – ఒక్కొర్తి – ఒక్కొతి – ఒకరితె – ఒకర్తె – ఒకతె – ఒకొరితె – ఒకొర్తె – ఒకొతె – ఒక్కరితె – ఒక్కర్తె – ఒక్కతె – ఒక్కొరితె – ఒక్కొర్తె – ఒక్కొతె – ఓర్త – ఓర్తి ఓస్తు – ఓస్తుక —

సంఖ్యను జెప్పు రెండు మొదలైన శబ్దంబులకు మహదమహదర్థకప్రథమాంత రూపంబులు.

మ	అ	మ	అ
ఇద్దఱు ఇరువురు	రెండు	పదుమూవురు పదుముగ్గురు పదుముగురు	పదుమూఁడు
మూవురు ముగ్గురు ముగురు	మూఁడు	పదునలుగురు పదునయిదుగురు	పదునాలుగు పదునయిదు
నలుగురు	నాలుగు	పదునాఱుగురు	పదునాఱు
అయిదుగురు	అయిదు	పదునేడుగురు	పదునేడు
ఏవురు	ఏను	పదునెనమండ్రు	పదునెనిమిది
ఆఱుగురు	ఆఱు	పందొమ్మండ్రు	పందొమ్మిది

ఏడుగురు	ఏడు	ఇరువండ్రు	ఇరువది
ఎనమండ్రు	ఎనిమిది	ఇరువదియొకరు	ఇరువదియొకటి
తొమ్మండ్రు	తొమ్మిది	మొదలైనవి గ్రహింపఁదగినవి.	
పదుగురు, పదురు, పదుగుండ్రు, పదుండ్రు	పది	ముప్పండ్రు	ముప్పది
		నలువండ్రు	నలువది
		ఏఁబండ్రు	ఏఁబది
		అఱువండ్రు	అఱువది
పదునొకరు	పదునొకటి	డెబ్బండ్రు	డెబ్బది
ఇచట 'ఒకటి' అనునర్థ		ఎనుబండ్రు	ఎనుబది
మిచ్చు 'ఒకొరు, ఒక్కరు' ఇత్యాది		తొంబండ్రు	తొంబది
రూపంబులన్నియు నర్థమునను సరిం		నూఱుగురు	నూఱు
చి చేర్చుకొనునది. ఉ. పదునొకొరు		వేగురు	వేయి
పదునొకటి మొదలైనవి.		పదివేగురు	పదివేలు

పన్నిద్దఱు, పన్నిరుగురు } పండ్రెండు

'ఒకరు' అనుశబ్దంబునకుం దక్కఁ దక్కిన 'ఇద్దఱు' మొదలైన సంఖ్యావాచకంబులకు ద్వితీయాదివిభక్తిబహువచనంబులు పరంబగునప్పు డికారాంతంబులుగా నుచ్చరింపఁబడును. ఉ. ఇద్దఱిన్—ఇద్దఱిచేతన్, మొ. తత్సమపరిచ్ఛేదములోని ముప్పదియొకండవ సూత్రంబుచే విధింపఁబడిన లఘాగమంబునకుఁ బైశబ్దంబులలోని లఘ్వలఘులోపంబులాదేశింపఁబడినవిగాన నట్టిశబ్దంబులు విభక్తులకు ముందదంతంబులయ్యెనని యెఱుంగునది. 'ఒకరు' అనుదానికి ద్వితీయాదులు పరంబగునపుడికారాంతంబగు. ఉ. ఒకనిన్—ఒకరిచేతన్. మొ: "మహద్విశేషణసంఖ్యావాచకంబులకుం గొన్నియెడల నమహత్త్వంబు చూపట్టెడి" ప్రౌఢ—శబ్ద—104సూ. సీ॥ జనవంద్యుఁడగుధర్మతనయుని బంతినిత్యంబు పసిఁడి। పళ్లెరంబులఁగుడుచు బ్రాహ్మణులతిపుణ్యులెనిమిదివేలు (ఎనిమిదివేగురు) సమిద్ధమతులు॥ తే॥ గీ॥ యతులు పదివేలు (పదివేగురు) వారకనుదినంబు। నన్నపానంబులందు సహాయనగుడు' భార—అర—5ఆ. సీ॥ వారాక

రంబులో నటుపట్టికయగు దౌష్ట్యాభాసము నాలుగైదుపదులు (నాలుగేబండ్లుఁ దొలక ను ఁ దోఁబండ్లు, కా ౹—6ఆ. సీ॥ మూఁడిర్వదులు (మూఁడిర్వదుల సంఖ్యలవారు సముద్రముద్రాంకోపరిజలాధారేయము ఱిపభీంబులు! కై—5 ఆ. ఉ॥ నేఁడిదెలుంగు లోఁగఁబదినేల సహస్రములు (పదినేలసహస్రముల సంఖ్యలవారు) స్వభంగిరా! వ్యాఁడు వెలుఁగునట్టిబాహువహ్నులుఁదేరా నప్పుళ్ళనూరి ద్యో, భో జ—4ఆ.

రెండుమొదలైనశబ్దంబులావిభక్తికశబ్దంబులగుటచే ద్వితీయమున్నగు విభక్తులు పరంబగునప్పుడు (టి—ంటి, అనునవి వచ్చునని తెలిసికోవలెను. ఇచ్చట స్పష్టార్థము ప్రక్రియ వ్రాయఁబడుచు. ద్వితీ॥ రెండు + ను; ద్విత్వతసూత్రంబున టివర్ణాగమ. రెండు + టి + ను; తత్సమపరిచ్ఛేదములోని (ఇకారంబుమీఁది, అను నిరువదియవసూత్రంబున మువర్ణకంబుయొక్క ఉత్వంబునకిత్వంబగు. రెండు + టిని; ఆచ్ఛికపరిచ్ఛేదములోని మూఁడవసూత్రంబున పూర్ణముయొక్క ఉకారంబునకు ఇత్వంబు రెండిటిని పక్షంబున (రెండు, శబ్దంబు (ంటి, వర్ణంబుకలుగుచోఁ బూర్వసూత్రంబులచే నిత్వంబులు గలిగి (రెండింటిని, అనును. (రెంటిని, తత్సమపరిచ్ఛేదములోని ముప్పదియొకండవ సూత్రంబుచే నంతిమసువర్ణంబునకు టివర్ణాదేశంబు రాఁగా నైనది. ఇట్లే (మూఁడిటిని 'మూఁడింటిని - మూఁటిని' ఇత్యాదులందు రెండుశబ్దంబునొద్ద నుపయోగింపఁబడిన సూత్రంబులన్నియుఁ బ్రక్రియలో నూహించుకొనునది. సామాన్యము విశేషించి నిరూపింపనియప్పుడు 'ఒక, శబ్దంబునకు (ఒకాను, శబ్దంబు పర్యాయంబగు. ఉ. దేవతులలో నొకానొకఁడు. ఇచ్చట నామంబు విశేషించి చెప్పఁబడలేదు, (ఒకానొకటి, ఇత్యాదులూహనార్థకము. 'ఒకానొకరితో' ఇది సామాన్యార్థకము. ఒకిపొందిక మర్యాదము. (ఒండొకరు' పరస్పరమని భావార్థము. (ఒకట్టి = ఏకత్వసంఖ్యాబోధకము, (ఇను మడి, రెండుశబ్దంబునకు (ఇను, శబ్దాదేశంబును, మూఁడుశబ్దంబునకు వృత్తియందు (ము డి. శబ్దాదేశంబును, అగును. ద్విగుణమనియర్థము. ఇట్లే ముమ్మడి (త్రిగుణము) నలుమడి (చతుర్గుణము) 'ఈరాఱు, ఇచ్చట (ఇరు' శబ్దంబునకు నచ్చుపరమైనది కాన నాద్యక్షరంబు దీర్ఘంబయ్యె. (ఈరాఱు, అనుటకుఁ తిమ్మకవిగారు తమరుక్మిణీపరిణయమందు (ఇరాఱు, అనిప్రయోగించిరి. దీనికిఁ బ్రయోగాంతరంబు గానఁబడదు

వ్యా — పదముయొక్క మధ్యమందుఁ గాని పదముయొక్క హల్లుతోఁ గూడుకొని గకారమునకు వకారంబు వైభాషికంబుగాఁ గలుగును. ఉ. పలుగురు - పలువురు. ఇచ్చట గకారము సాధ్యమైనదియు, హల్లుతోఁ గూడనిదియుఁ గావున విభాషగా వకారంబయ్యె. వ్యవస్థితవిభాషకావున 'గొడుగు-గొడుగు-నిగారము' ఇత్యాదులయం దుపత్వము లేదు. అసంయుక్తమగుటచే 'నిగ్గు-ఉంగరము' ఇత్యాదులయందును వత్వంబు రాదు. 'ఇరువదు-పేరుగ-తీగ-పగలు-పాగ-పగతుఁడు-పగిది-తెగ-తెగడు — ' ఇత్యాదులకుఁ బలుగురుశబ్దంబునకుం బలె వత్వముగ్రహించునది. తే॥ తీఁగతీవయునుమ దివిరిపల్కుఁ గవన్ను! బగవనుసంగనొప్పుఁ బవనమనఁగ! పోఁగుపావకనఁగ బోడిమిపా రేమి! తేగ వేవనాఁగ వెలయుఁ గృష్ణ' అనంతుని ఛందము.

ఔపవిభక్తికప్రకరణము.

విభక్తిసామీప్యంబునం జేసి వచ్చువికారంబులను బోధించుభాగము, ఔపవిభక్తికప్రకరణము

28 సూ — ఇటితివర్ణంబులు వక్ష్యమాణంబు లౌపవిభక్తికంబులు.

విభక్తినిమిత్తంబులయి యాదేశాగమాత్మకంబులయిన ఇ-టి-తి- అనువర్ణంబు లౌపవిభక్తికంబు లనంబడు.

వ్యా — 'ఇ - టి - తి' అనునక్షరంబులు రాఁబోవు సూత్రంబులచే విధింపఁబడునవి యౌపవిభక్తికంబులను నామంబున వ్యవహరింపఁబడును. ఈయౌపవిభక్తికంబు లాదేశాగమస్వరూపమైన 'ఇ — టి-తి' అనునక్షరంబులే యని గ్రహించునది.

29 సూ — ఇవి ద్వితీయాద్యేకవచనంబులు పరంబులగునపుడు నామంబులకుం గొన్నిటికిం బ్రాయికంబుగనగు.

కాలు - కాలిని- కాలిచే॥ నాఁగలి - నాఁగటిని - నాఁగటిచే॥ నేయి - నేతిని - నేతిచే॥ ద్వితీయైకవచనంబు పరంబగు నపుడౌపవిభక్తికంబులు రావని కొందఱువక్కాణించిరి-అయ్యది లక్ష్యలక్షణవిరుద్ధంబగుటంజేసి యనాదరణీయంబు.

వ్యా—‘ఇ-టి-తి’ అనువర్ణంబులు ద్వితీయ మొదలైనవిభక్తులయొక్క యేకవచనంబులు పరంబులగునపుడుకొన్ని ప్రాతిపదికంబులకుఁదఅనుగాఁగలుగును. ఉ. కాలు. ద్వితీయావిభక్తి ‘కాలిని’ ఇచ్చట ‘కాలు + ను’ అనియుండఁగా నీసూత్రంబుచే ‘కాలు’ శబ్దంబుయొక్క ఉకారంబునకు ఇకారంబు వచ్చి ‘కాలి + ను’ ఇట్లుండె. పిమ్మట ‘ఇకారంబుమీఁది’ అను తత్సమపరిచ్ఛేదమందలి యిరువదాఱవసూత్రంబున నువర్ణకంబుయొక్క ఉకారంబునకు ఇత్వంబుగలిగినది. ‘కాలినొప్పి’ ఇత్యాది సమాసస్థలంబులయందలి షష్ఠ్యాదివిభక్తులు లోపించినను, ఇత్వంబనపాయంబుగనుండును. ‘కాలిచేఁ’ ఇత్యాదులిట్లే. ‘నాగలి - నాగటిని - నేయి - నేతిని’ ఇత్యాదులయందు ‘టి - తి’ వర్ణంబులు క్రమంబుగనయ్యెను. పైద్వితీయాంతంబులయందు ‘కాలిని’ అనుచోటునందుంబలె సూత్రంబులచేఁ బ్రక్రియయూహించుకొనునది. ద్వితీయావిభక్త్యేకవచనంబు పరంబగునపుడు, ఔపవిభక్తికంబులు రావని కొందఱు చెప్పిరనియు, ఆవచనములక్ష్యలక్షణవిరుద్ధంబనియు, సూరిగారు వ్రాసిరి. ఉ॥ ‘వినృనవేగుతానురల విందుకిలాతపునీపలెప్పుడున్’, యయా- 2ఆ. క॥ ‘పీఁచునదిచించెనయ్యెడ । పీచనివేమకబలారివిబుధులతోనే। పీచుమణులనఁగఁదగుతన। పీచునఁగలమానికములు వివిధాంబరముల్’, వసు- 6ఆ. క॥ కనకమయమైనయూప్రా। లునఁ దపనుతులాపహఁబులోనమరులచే, భార- ఆర- 4 ఆ. ఇట్లు, ఔపవిభక్తికశూన్యంబులను ప్రయోగంబులు గలవు. కావునఁ బైవిధికొన్ని యెడల నిత్యంబుగాదు.

30 సూ—ఊరు మొదలగువాని కిత్వంబగు.

ఊరు — ఊరిని-కాలు-కాలిని-మ్రాను-మ్రానిని-నోరు - నోరిని. చోటు - చోటిని.

వ్యా—ఊరు మొదలైన నామములకు ఇత్వంబుగలుగును. ఊరు - ఊరిని. ఇచ్చట ఊరు + ను, అనియుండఁగాఁ బ్రకృతసూత్రంబున రేఫంబుయొక్క ఉకారంబునకు ఇత్వంబుగలిగి తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదియాఱవసూత్రంబున నువర్ణంబుయొక్క ఉకారంబునకు ఇత్వంబుగలిగినది. మ్రానిని - నోరిని - నీరిని — చోటిని, ఇత్యాదులయందుఁ బైసూత్రంబులచే శబ్దశుద్ధిను హించుకొనవలయును క॥ నకులుఁడు సహదేవుఁడును। బ్రికటభుజాస్ఫారముననంటిబలముచే। లకగోలకుఁ జేర్తురనో। రికి వచ్చినయట్టులాడిరే యిబ్బంగిన్, భార- కర్ణ- 8 ఆ ॥ సీ॥ నీరిలోనఁ దోఁచు తారకప్రతిబింబ। మొక్కొయనఁగ వెలుఁగుచున్నదాని, రాచకొడుకులెల్లఁ జూచుచునుండిరి। దానిఁ బుచ్చికొను విధంబులేక, భార-ఆది- 5 ఆ.

(31) సూ— టివర్ణంబు గొన్నింటి యంత్యాక్షరంబున కాదేశంబును గొన్నింటికంతాగమంబును గొన్నింటికిం బర్యాయంబున రెండును బ్రాయికంబుగనగు.

ఆదేశము - త్రాడు - త్రాటిని॥ కాడు — కాటిని॥ నోరు - నోటిని॥ ఏఱు - ఏటిని॥ ఆగమము - అన్ని — అన్నిటిని॥ ఎనిమిది - ఎనిమిటిని వేయి - వేయిటిని॥ ఉభయము - ఏమి - ఏటిని - ఏమిటిని॥ పగలు - పగటిని - పగంటిని (పగలిటిని) మొదలు — మొదటిని - మొదలిటిని॥ రెండు - రెంటిని రెండిటిని ॥ మూఁడు - మూఁటిని — మూఁడిటిని॥ నూఱు - నూటిని - నూఱిటిని.

వ్యా—'టి' అనునక్షరము కొన్నిశబ్దంబుల కడపటియక్షరంబునకు నాదేశముగావచ్చుటయు, గొన్నిటికి శబ్దంబులకుఁ గడపట నాగమంబుగవచ్చుటయు, మఱికొన్ని శబ్దంబులకు నాదేశాగమంబులు రెండునుగలుగుటయు, నగును. ఆఆదేశంబునకు—త్రాడు-త్రాటిని. ఇచ్చట నాదేశమనుటచేఁ గడపటియక్షరమైన డువర్ణంబునకు టివర్ణంబు గలిగి తత్సమపరిచ్ఛేదమునందలి యిరువదియాఱవసూత్రంబున నువర్ణంబుయొక్క ఉకా

రంబునకు నిత్యంబు గడ్గినది. ఇట్లే 'కాటిని-నోటిని-ఏటిని' అనునవి గ్రహింపవలెను ఆగమంబునకు — అన్ని-అన్నిటిని. ఇచ్చట నాగమంబనుటచేఁ గడపటియక్షరంబునకు సామీప్యంబున 'టి' అనునక్షరంబుచేరి 'అన్నిటిని' అయినది. ఇట్లే 'ఎనిమిదిటిని-వేయిటిని' మొదలైనవి. ఉభయంబునకు — ఏమి-ఏటిని-ఏమిటిని. ఇచ్చట బహుళంబనుటచే 'టి' వర్ణము ఆదేశంబును. ఆగమంబును నైనదని గ్రహింపవలెను. 'ఏమిని' ఇచ్చట 'మి' అనునక్షరంబునకు బదులు టివర్ణంబువచ్చి 'ఏటిని' అయినది. 'ఏమిటిని' ఇచ్చట 'మి' అనునక్షరంబునకు సామీప్యంబున టివర్ణంబుచేరినదిగనుక నాగమంబు. ఇట్లే 'పగటిని-పగలిటిని, మొనటిని-మొనలిటిని. రెంటిని - రెండిటిని' మూఁటిని - మూఁడిటిని, నూటిని - నూఱిటిని.' ఇత్యాదులు గ్రహింపవలెను. అహోబలపతి యౌపవిభక్తికాంతంబగు నీరు శబ్దంబు సంస్కృతసమంబని చెప్పెను; కాని తత్సమంబునకు నౌపవిభక్తికంబు దుర్ఘటంబు. ఇయ్యది నీరశబ్దభవంబేయని గ్రహింపవలెను. 'నీరము' ఇయ్యది తత్సమంబు. చ॥ 'అనిన సుమోహనుండు దనుయుక్యకు నిట్లను నిజ్జగంబులన్ని నొకట మ్రింగనేరియును నెట్టన సర్వము గావనేరియుఁ । న్వివము ముసంయుఁ డజ్ఞుని నెచ్చెరి నాఁజెవులారవించునిం । కనతని నొక్కజాముసకుఁ గా ధృతి పెంపఱ నాశ్రయింతునే' భార- ఉద్యో- 2 ఆ' అనుపద్యమందు "అన్నిటిని" అను ద్వితీయాంతం బుండవలయుననియు 'అన్నిని' అనునది యసాధువనియుఁ, గొందఱు భ్రాంతిచెందిరి. ఇయ్యది సముచ్చయార్థకక్రమతాంతంబైన ప్రథమాంతంబు. ద్వితీయార్థమందున్నదని గ్రహింపవలెను. 'నీకేమిని వేగిరపడక' హరి - పూ- 8 ఆ. ఇచ్చటను సముచ్చయక్రమతాంతంబైన ప్రథమా విభక్త్యంతము.

2 ✓(32) — సూ — హ్రస్వముమీఁది టివర్ణంబునకు ముందు పూర్ణబిందువు బహుళముగానగు. Ind

అన్నింటిని - ఎనిమిదింటిని - పగంటిని పగలింటిని - రెండింటిని - మూఁడింటిని.

సున్న బహుళంబుగాఁ గలుగును. ఉ. అన్నింటిని. ఇచ్చట ఁన్ని, అను నక్షరము హ్రస్వముగనుక దీనికి ఁటి, వర్ణంబు పరంబగునపుడు పూర్ణబిందువాగమంబయ్యె. ఇట్లే ఁఎనిమిదింటిని, పగంటిని, పగలింటిని, రెండింటిని, మూఁడింటిని, ఇత్యాదులయందుఁ బర్యాయంబుగ ననుస్వార పూర్వకటివర్ణంబుండునని యూహింపవలెను.

33 సూ—పదాద్యంబగు హ్రస్వంబుమీఁది టివర్ణంబునకు ముందు పూర్ణబిందువగు.

కన్ను - కంటిని ॥ మిన్ను - మింటిని ॥ ఇల్లు - ఇంటిని ॥ పల్లు- పంటిని.

వ్యా—పదముయొక్క మొదటిహ్రస్వంబునకు టివర్ణంబు పరంబగునపుడనుస్వారం బాగమంబుగనగు. ఉ. కన్ను - కంటిని. ఇచ్చటను ద్విత్వంబునకును ముప్పదియొకండవ సూత్రంబున టివర్ణంబాదేశంబు కాఁగా నీముప్పదిమూఁడవ సూత్రంబున టివర్ణంబునకుముందు బిందువాగమంబయ్యెను. ఇట్లె ఁమింటిని ఇంటిని- (ఇల్లు) పంటిని (పల్లు) వింటిని (విల్లు), ఇత్యాదిశబ్దంబులయందు ముప్పదియొకండవ సూత్రంబున టివర్ణంబు గలిగి ప్రకృతసూత్రంబున ననుస్వారాగమంబుగలుగును.

34 సూ—అఱ్ఱు మొదలగు శబ్దముల కంతాగమంబు తివర్ణంబును రేఫంబున కొక్కటి లోపంబునగు.

అఱ్ఱు - అఱితిని ॥ అఱ్ఱు - కఱ్ఱు-కొఱ్ఱు - గొఱ్ఱు - మిఱ్ఱు - వఱ్ఱు- ఇవి యఱ్ఱు మొదలయినవి.

వ్యా—అఱ్ఱు మొదలైన శబ్దంబులకు నంతమందు ఁతి. అనునక్షరంబు వచ్చుటయు శకటరేఫంబొక్కదానికి లోపంబును గలుగును. ఉ. అఱ్ఱు. అఱితిని. ఇచ్చట

ఱుజ్జు + ను, ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున నాముంబుచివరతివర్ణాగమంబును, శకట రేఫంబొక్క దానికి లోపంబును గలుగ, అఱు + తి + ను, ఆయ్యెను. తత్సమపరిచ్ఛేదంబు నందలి యిరువదియాఱవ సూత్రంబున, తి, వర్ణంబుమీఁది నువర్ణకంబుయొక్క ఉకారంబునకు ఇత్వంబుగలిగి, అఱు + తి + ని, అయ్యెను. పిమ్మట నీక్రిందిముప్పది యాఱవసూత్రంబుచేత శకటరేఫంబుయొక్క ఉకారంబునకు ఇత్వంబు గలిగి, అఱితిని, అనురూపము సిద్ధించెను. ఇట్లే, కఱ్ఱు-కొఱ్ఱు-గొఱ్ఱు-మిఱ్ఱు-వఱ్ఱు, ఇత్యాదుల ద్వితీయాదివిభక్తులందు రూపసిద్ధి యూహింపనది.

35 సూ—విభక్తిపరంబగునప్పుడు గోయిప్రభృతుల తుదియక్షరంబు తివర్ణంబగు.

గోయి - గోతులు - గోతిని - గోతులను ॥ గోయి - చేయి- దాయి - నూయి - నేయి - వాయి - రోయి - ఇత్యాదులు.

వ్యా—విభక్తి పరంబగునప్పుడు (ప్రథమాబహువచనాదివిభక్తులు) గోయి మొదలైనశబ్దంబుల కడపటి యివర్ణంబునకు, తి, అనునక్షరంబాదేశంబగును. ఉ. గోయి - గోతులు. గోతిని - గోతులను. గోయి ప్రభృతులు స్త్రీసమంబులు గావునఁ బ్రథమైకవచనము లోపించెడిని. అందున విభక్తిపరత్వంబులేమింజేసి ప్రథమైకవచనాంతమందు యివర్ణంబునకు, తి, వర్ణాదేశంబు రాదు. గోయి + లు, ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున యికారంబునకు, తి, వర్ణాదేశంబు గలిగి గోతి + లు, అయ్యెను. పిమ్మటఁ దత్సమపరిచ్ఛేదమందలి నలుపదియేనవసూత్రంబునఁ దివర్ణంబుయొక్క ఇకారంబునకు ఉత్వంబుగల్గి, గోతులు, అయ్యెను, గోతిని, ఇచ్చట గోయి + ను, ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున ఇకారంబునకు, తి, వర్ణంబుగల్గి తత్సమపరిచ్ఛేదమందలి యిరువదియాఱవ సూత్రంబున నువర్ణంబుయొక్క ఉత్వంబునకు ఇత్వంబుగలిగెను. ఇట్లే, చేయి-దాయి-నూయి-నేయి - వాయి- రోయి' ఇత్యాదిశబ్దంబుల శబ్దసిద్ధి యూహింపనది. ఈతివర్ణాదేశంబు జౌపవిభక్తికమైన టివర్ణంబువలె; ద్వితీయాద్యేకవచనమందే కాకుండఁ బ్రథమాబహువచనంబులు మొదలుగాని యేకవచనబహువచనంబులయందును నామాంత్యవర్ణంబు

లకారాదేశంబగు. 'చేదుతుద్రవాయి తివర్ణంబగునండ్రడు' శబల-శబప- 212 సూ. ఉ. చేదబీర - చేతిసౌర-చేతిపాట్లు=చేతిపుచ్చు. మొ.

36· సూ-టితివర్ణంబులు పరంబులగునపు డుత్వంబునకిత్వంబగు.

రెండిటికి - మూ.డిటికి - నాలుగిటికి - పగలిటికి - మొదలిటికి - పెక్కిటికి - కొండొకచో నుత్వంబున కిత్వంబు మూపట్టదు ॥ నెత్తుటికి.

వ్యా—టి-తి, అనునక్షరంబులు పరంబగునపుడు ఉకారంబునకు ఇకారంబు గలుగును. ఉ. రెండిటికి. ఇచ్చట రెండు + కు, ఇట్టుండ ముప్పదియొకండవ సూత్రంబున రెండు, శబ్దంబుపైని టివర్ణాగమంబు కలుగఁగా రెండు + టి + కు, అయ్యెను తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదియూఱవసూత్రంబున టివర్ణముపైని కు, వర్ణంబు యొక్క ఉత్వంబున కిత్వంబుగలిగి 'రెండు + టి + కి అయ్యెను. పిమ్మటఁ బ్రకృత సూత్రంబున 'రెండు, శబ్దంబు యొక్క యంత్యాక్షరడువర్ణోత్వంబునకు నిత్వంబు గలిగి రెండిటికి, అయ్యెను. ఇట్లే మూడిటికి, నాలుగిటికి, పగలిటికి, మొదలిటికి, పెక్కిటికి, ఇత్యాదిశబ్దంబుల నూహించునది. (మూ. వ్యా.) కొన్నిచోట్ల టివర్ణంబు పరంబగునపు డుత్వంబునకు ఇత్వంబురాదు. ఉ. నెత్తుటికి, ఇచ్చట టివర్ణంబు పరంబయినను, తకారద్వయంబుమీఁది ఉకారంబునకు ఇత్వంబు రాలేదు. ఇట్లే ప్రొద్దుటికి మొదలైనవి, కొన్నిచోట్ల వైకల్పికంబును గలదు. ఉ, చవుటి. చవిటి, మొదలైనవి.

37 సూ—టివర్ణంబుపరంబగునపుడు క్రిందు మీఁదు ముందు పువర్ణంబులకత్వంబగు.

క్రిందు - క్రిందటిని — మీఁదు - మీఁదటిని - ముందు - ముందటిని - మాపు - మాపటిని — అప్పుడు - అప్పటిని.

వ్యా— 'టి' అనునక్షరంబు పరంబగునప్పుడు 'క్రిందు, మీఁదు, ముందు' శబ్దంబుల ఉత్వంబునకును, పువర్ణంబునకును. అత్వంబు గలుగును. ఉ. క్రిందు- క్రిందటిని ఇచ్చట 'క్రిందు' శబ్దంబునకు ద్వితీయయందు 'టి' అనునక్షరంబు పరంబగునప్పుడు ముప్పదియారవ సూత్రంబున ఉకారంబునకు ఇకారంబు ప్రాప్తించుచుండఁగా నపవాదవిధియైనసూత్రంబున ఉకారంబునకు అకారాదేశంబు కలిగి 'క్రిందటిని' అయ్యెను ఇట్లే మీఁదటిని, ముందటిని, మొదలైనరూపములందు సూత్రప్రక్రియ యూహింపవలయు. పువర్ణంబునకు- ఉ. మాపు, మాపటిని. అప్పుడు. అప్పటిని. అప్పుడుశబ్దంబున డువర్ణంబునకు టివర్ణంబాదేశంబయి వచ్చెను. తక్కినపైయుదాహరణంబులయందు టివర్ణంబాగమంబు. టివర్ణంబు పరంబగుచుండ నీసూత్రంబుచే పువర్ణంబునకు అత్వంబు గలిగి 'అప్పటిని' అయ్యెను.

38 సూ— ఔపవిభక్తికముల తృతీయాసప్తముల కత్వంబాదేశంబు బహుళంబుగానగు.

గోరనుగీఱెను - ఊరనున్నాఁడు ॥ గొడ్డటనఱికెను ॥ ఇంటలేఁడు ॥ వఱుతఁగలిసె ॥ కఱుతదూఁటె ॥ పక్షంబునందు గోరిచేత- నూరియం దిత్యాదులు.

వ్యా— ఔపవిభక్తికంబులయొక్క తృతీయావిభక్తికిని, సప్తమీవిభక్తికిని, అకారంబు బహుళంబుగానగును. ఉ. గోరనుగీఱెను. ఊరనున్నాఁడు. ఇచ్చట 'గోరు + (చేత)ను' అని యుండఁగాఁ బ్రకృతసూత్రంబున విభక్తిలోని చేవర్ణ తవర్ణంబులు రెండింటికిని అకారాదేశంబు సర్వాదేశంబయ్యెను. పిమ్మట 'గోరు + అను' అనియుండె. ఉకారసంధికల్గి 'గోరను' అయ్యె. సప్తమికి- 'గోరు + (అందు)ను' ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున 'అందు' వర్ణంబులు రెండిటికిని అకారంబు సర్వాదేశంబయి 'గోరు + అను' అయ్యె. పిమ్మట ఉకారసంధికలిగి 'గోరను' అయ్యెను. ఇట్లే ఊరను మొదలైనవి. ఉ: గోరమఖోవు సేతలకు గొడ్డలియన్నఁ దొరంగితో! వినం । గోరెద, కన్నప్పచరిత్ర (కంచిరాజు సూరయ ప్రణీతము) గొడ్డటనఱికెను, 'గొడ్డలి + (చేత)ను' అని

యుండఁ(బ్ర)కృతసూత్రంబున చేవర్ణతవర్ణంబులు రెండిటికిని అకారంబును, ఇరువదితొమ్మిదవసూత్రంబున శవర్ణంబునకు టివర్ణంబును గలుగఁగ (గొడ్డటి + అను, అయ్యెను. పిమ్మట సంధిపరిచ్ఛేదంబులోని పదునొకండవసూత్రంబున టివర్ణంబుయొక్క ఇకారంబు అపదాదిస్వరంబుగావున సంధిగలిగి పరస్వరాదేశంబై (గొడ్డటను (గొడ్డట్ + అను) అయ్యెను. గొడ్డటను=గొడ్డటిచేతను గొడ్డటియందును. వఱుతను-వఱ్ఱు + (చేత)ను, ఇట్లుండ (ప్ర)కృతసూత్రంబున చేవర్ణతవర్ణంబులకు రెంటికిని అకారంబాదేశంబయి (వఱ్ఱు + అను, ఇట్లుండె. పూర్వోక్తంబైన ముప్పదినాల్గవసూత్రంబుచే (తి, వర్ణాగమంబును రేఫద్వయంబులో నొక్కదానికి లోపంబుగలిగి (వఱుతి + అను, అయ్యె. పిమ్మట సంధిపరిచ్ఛేదంబులోని పదునొకండవసూత్రంబున (తి' వర్ణంబుయొక్క ఇకారంబు అపదాదిస్వరంబగుటచే సంధిగలిగి (వఱుతను, అయ్యెను. గోరుశబ్దంబునకుం బలె రువర్ణాంతశబ్దంబులకును, గొడ్డలిశబ్దంబునకుంబలెలికారాంతశబ్దంబులకును, వఱ్ఱుశబ్దంబునకుంబలెద్విరేఫాంతశబ్దంబులకును, తృతీయాసప్తంబులయందు రూపంబు లెఱుంగునది. చేతశబ్దంబును స్వీకరించి యుదాహరణంబు చెప్పఁబడినది కాని (చేన్' (తోన్, (తోడన్, వర్ణంబులకును, ఈసూత్రంబుచే నకారాదేశంబుగల్గి (గోరను, ఇత్యాదికముగానే రూపంబులుగ్రహింపునది. (చేతను, ఇత్యాదివిభక్తులయందు చేవర్ణతవర్ణంబులకుబోలె నుకారంబునకుఁ గూడనేల యకారాదేశంబురాదని శంకింపవలదు. ఆనుకారము విభక్తికిఁ దత్సమపరిచ్ఛేదంబులోని యేనిమిదవసూత్రంబున నాగమంబుగా వచ్చినది: కావున దానిని విడిచి కేవలవిభక్తికే అకారాదేశంబగునని తెలిసికొనునది. ఈవిధి బాహుళకంబైనందువఁ బక్షంబున (గోరిచేతను గోరియందును, గొడ్డటిచేతను, గొడ్డటియందును, వఱుతిచేతను, వఱుతియందును, ఇత్యాదిరూపంబులగును.

ఇది యాచ్ఛికపరిచ్ఛేదము.

కారకపరిచ్ఛేదము

ప్రథమాదికారకంబులనుగుఱించి చెప్పునట్టి భాగము. ఇయ్యది కర్తృకారకము, కర్మకారకము, కరణకారకము, సంప్రదానకారకము, అపాదానకారకము, అధికరణకారకము, అని షడ్విధంబు. కారకమనఁగాఁ గ్రియాన్వయంబు గలదని కొందఱును, క్రియాజనకంబని మఱికొందఱును, లక్షణంబును జెప్పుదురు. అనఁగాఁ గ్రియతో నన్వయించునది కారకంబని కొందఱి యభిప్రాయము. క్రియను బుట్టించునదియని మఱికొందఱియభిప్రాయము. లక్షణద్వయంబును బర్యవసానంబున నిర్వివాదంబు.

1 సూ—ప్రాతిపదిక సంబోధనోక్తార్థంబులం బ్రథమయగు.

ప్రాపదికార్థమునందు - రాముఁడు ॥ రావణుఁడు - నియతోపస్థితికము ప్రాతిపదికార్థము ॥ సంబోధనమునందు - ఓరాముఁడ - ఓరావణుఁడ॥ఉక్తార్థమందు - రాముఁడు రావణునిసంహరించెను - ఉక్తమనఁగాఁ జెప్పఁబడినది - ఈవాక్యమందు నాఖ్యాతము కర్తను జెప్పినదిగావునఁ దద్వాచకమగు రామశబ్దమునకుఁ బ్రథమయయ్యె ॥ రామునిచే రావణుఁడు సంహరింపఁబడియె - ఈవాక్యమందాఖ్యాతముకర్మమును జెప్పినదిగావునఁ దద్వాచకంబగు రావణశబ్దంబునకుం బ్రథమయయ్యెనని యెఱుఁగునది.

వ్యా—ప్రాతిపదికార్థంబునందును, సంబోధనార్థంబందును, ఉక్తార్థమ్మునందును, ప్రథమకలుగును. (మూ) ప్రాతిపదికార్థమునందు — రాముఁడు; రావణుఁడు నియతోపస్థితికము ప్రాతిపదికార్థకము. (వ్యా) ప్రాతిపదికార్థములు '1 జాతి, 2 వ్యక్తి, 3 లింగము, 4 సంఖ్య, 5 కారకము' అని పంచకంబుగాఁ జెప్పంబడెను. ఇందులకుఁ బ్రమాణము. వైయాకరణభూషణసారము. 'శ్లో॥ ఏకంద్వికంత్రికంచాథచతుష్కంపంచకంతథా ।

నామార్థ ఇతి సర్వేచపక్షాశ్శాస్త్రేనిరూపితాః' ఇట్లు జాతివ్యక్తిసంఖ్యాకారకంబులలోఁ బ్రాతిపదికార్థము క్రమంబుగా 'నేకంబనియు, (జాతి) ద్వికంబనియు, (జాతివ్యక్తులు) త్రికంబనియు, (జాతివ్యక్తిలింగములు) చతుష్కంబనియు,(జాతివ్యక్తిలింగవచనంబులు) పంచకంబనియు, (జ్యాతివ్యక్తిలింగవచనకారకంబులు)' అని వివిధమతంబులు గలవు. అనఁగా జ్యాతివ్యక్తిలింగసంఖ్యాకారకంబు లైదింటిని నామవాచకమేబోధించుననియు నామంబుమీఁది ప్రథమాదివిభక్తులు. అగ్నికి సహజంబైన దహనశక్తిని బ్రకటింపఁజేయుటలో శుష్కేంధనము (ఎండుకట్టె) సాధనమైనట్టులు పైనిం జెప్పిన నామవాచకార్థంబులను నామంబుమీఁది ప్రథమావిభక్తి స్ఫుటీకరించుననియు, (ద్యోతకమనియు) శాస్త్రజ్ఞులయభిప్రాయంబు. 'రాముఁడు' ఇచ్చట రామత్వము జాతి. (రామత్వధర్మముతోఁ గూడిన) రాముఁడు వ్యక్తి. ఈశబ్దంబు పుల్లింగము; ఏకవచనము; కర్తృకారకము. ఈయైదర్థంబులును రామశబ్దంబునకే కలవనియు, ప్రథమావిభక్తియైన డుప్రత్యయంబుపైని నిరూపించిన నామార్థంబులకు ద్యోతకంబనియు; (నామములకున్న యర్థములను స్పష్టపఱుచుటలో సహాయమైనది తాత్పర్యము. 'రాముఁడు' అన్నప్పుడు 'రామత్వరూపజాతియును, రాముఁడనెడివ్యక్తియును, పుంలింగంబును, ఏకవచనంబును, కర్తయనునర్థంబును,' ఈయైదును బుద్ధికి గోచరమవుచున్నవి. జాతియనునది పదార్థంబులనేకంబులైనచో వానియందు వర్తిల్లుధర్మము వృక్షంబు లనేకంబు లున్నచో వృక్షత్వజాతి యాచెట్లయందుండును. బ్రాహ్మణులనేకులున్నచో బ్రాహ్మణత్వజాతి వారియందు వర్తిల్లును. ప్రకృతంబున 'వ్యక్తేరభేదస్తుల్యత్వం' అనుశాస్త్రంబున నేకవ్యక్తియేయుండునప్పుడు జాతి సంభవింపనేరదు గావున నేకవ్యక్తియైన దశరథజ్యేష్ఠాపత్యరామునియందు రామత్వజాతి యెట్లుసంఘటిల్లునని శంకింతురనియే యాకర్ణింపుఁడు. కల్పభేదంబులచే మత్స్యాది దశావతారంబులునుబ్రతికల్పంబునను నవతరించునని శాస్త్రంబులుద్ఘోషించుచున్నవి. కనుక రామాద్యవతారంబులు కల్పంబుల బాహుళ్యంబున ననేకంబులు సంభవిల్లును. అందువఁ గల్పభేదంబున ననేకులైన రాములను నాశ్రయించుకొని రామత్వజాతి వర్తిల్లుట నిర్బాధంబని యెఱుంగునది. కొందఱు శాస్త్రజ్ఞులు జాతివ్యక్తిలింగంబులే నామంబున కర్థంబులనియు, సంఖ్యాకారకంబులుమాత్రము విభక్త్యర్థంబులేయనియు, వక్కాణింతురు. పైనిఁజెప్పినజాతివ్యక్తిలింగవచనకారంబులైదును 'రావణుఁడు' అనెడి యుదాహరణంబునొద్దఁగూడఁ పూర్వోక్తప్రకారంబున సమన్వ

యించుకోవలెను. 'నియతోపస్థితికము ప్రాతిపదికార్థము' అనఁగా: ఏప్రాతిపదికంబును (నామవాచకంబును) ఉచ్చరింపఁగా నెట్టియర్థంబునకు నియతంబుగ (సర్వదా) స్ఫురణగలుగునో యట్టియర్థము నియతోపస్థితిక మనంబడును. నియతోపస్థితికము; నియత = యెల్లప్పుడును గలుగునట్టి ఉపస్థితికము = స్ఫూర్తిగలయర్థము. అనఁగా నిత్యలింగంబులుగల పదంబు లర్థనియతోపస్థితికి నుదాహరణంబులగును. ప్రకృతంబున రామరావణశబ్దములు సర్వదా పుంలింగంబులై రామ రావణులనెడి పురుషులను దెలుపుచున్నవి కాఁబట్టి ప్రాతిపదికార్థనియతోపస్థితికి నుదాహరణంబులయ్యె. 'లక్ష్మి' ఈశబ్దంబు సర్వదా స్త్రీలింగంబై లక్ష్మీరూపస్త్రీని బోధించుచున్నదిగాన స్త్రీలింగంబులో నియతోపస్థితికి నుదాహరణము. 'జ్ఞానము' ఈశబ్దంబు సర్వదానపుంసకలింగమై తెలివిని బోధించుచున్నది కావున నపుంసకలింగంబులో నియతోపస్థితికి నుదాహరణమ్మని యెఱుంగునది. ప్రాతిపదికార్థము నియతోపస్థితికము కానియందులకు నుదాహరణంబేదనఁగా వినుండు. పరమాత్మశబ్దంబులోనైన శబ్దంబులకు డువర్ణవిభక్తిలోపమువర్ణకంబులు గలుగునప్పుడే పుంస్త్రీనపుంసకలింగంబులు (పరమాత్ముఁడు, పరమాత్మ, పరమాత్మము) క్రమంబుగా స్ఫురించుచున్నవి. కాని కేవలనామవాచకమువలనను నెట్టి లింగంబును నియతంబుగ స్ఫురించుచుండలేదు కావున నేతాదృశలింగరూపార్థము ప్రాతిపదికముచేత నియతోపస్థితికముగాదని యెఱుంగునది. కాఁబట్టి యిట్టి యనియత లింగశబ్దంబులకుఁ బ్రాతిపదికార్థంబునందు మూలసూత్రముచేత బ్రథమవచ్చుననుట యుసందర్భంబు. కావున సూత్రంబులో 'ప్రాతిపదికలింగసంబోధనోక్తార్థంబులం బ్రథమయగు' అని సూత్రము రచియించుట యుక్తమ్ము. 'నియతోపస్థితికము ప్రాతిపదికార్థము' అని చిన్నయసూరివివరణము చేయకుండిన యుక్తంబుగానుండును. అప్పుడు జాతివ్యక్తిలింగసంఖ్యాకారకంబులైనను, పైనింజూపిన వైయాకరణభూషణసారశ్లోకప్రామాణ్యముచేఁ బ్రాతిపదికార్థమే కావున ననియతలింగ ప్రాతిపదికంబులమీఁద సయితము ప్రాతిపదికార్థమందే నిర్బాధంబుగాఁ బ్రథమవచ్చును. మిత్రశబ్దము సంస్కృతభాషలో నిత్యనపుంసకమైనను దెలుఁగునందుఁ దత్సమపరిచ్ఛేదంబులోని పదునేడవ సూత్రంబుచేఁ బుంలింగంబునునయి యుండునని చెప్పంబడినది. కనుక మిత్రశబ్దంబు సర్వదా నపుంసకలింగార్థబోధకంబేగాక పుంలింగార్థబోధకంబునగును. ఈశబ్దంబునకుఁ

బులింగనపుంసకలింగంబులు పాక్షికంబులగుటం జేసి మిత్రశబ్దార్థము నియతోపస్థితికము గాదు. కాఁబట్టి 'మిత్రము' అనుచో మువర్ణకంబును, 'మిత్రుఁడు' అనుచో డువర్ణకంబును, ప్రాతిపదికార్థమందే వచ్చునని చెప్పం గూడదు. ఈయుదాహరణంబునందు మిత్రశబ్దంబు సఖుఁడన్న యర్థంబును దీనిపైనుండు డువర్ణకమువర్ణకంబులు పుంలింగనపుంసకంబులనెడిలింగార్థంబును బోధించునని యెఱుంగునది. 'రాముఁడు-రావణుఁడు' అనునుదాహరణంబులయందుఁ బ్రాతిపదికార్థంబులు రామరావణులని చెప్పినవెంటనే పుల్లింగార్థముకూడ భాసిల్లుచున్నది. కావునలింగమనెడి యర్థము ప్రాతిపదికార్థంబులో నంతర్భూతమైనది. మిత్రనామవాచకమునొద్దసఖిరూపార్థంబు స్ఫురించినవెంటనే పుల్లింగనపుంసకంబులు స్ఫురింపక యాశబ్దంబుపై డువర్ణకమువర్ణకంబులు చేర్చినప్పుడే పుల్లింగనపుంసకలింగంబులన్న యర్థము స్ఫురించును. గాన నిచ్చట విభక్తి ప్రాతిపదికార్థమందుఁ గాక లింగార్థమందని యెఱుఁగునది ఇట్లనేక లింగంబులు గలశబ్దంబులయొద్ద లింగము ప్రాతిపదికార్థంబులో నంతర్భూతంబని యంగీకరింపక విభక్త్యర్థమే యని గ్రహించుకొనునది. ఈసూత్రంబుచేఁ బంచకంబులో నొక్కటియైన కారకార్థమునం దుసహితము ప్రథమావిభక్తిసామాన్యంబుగా విధింపఁబడినప్పటికిని పరునాతి సూత్రంబులచేఁ గర్మకారకాద్యర్థంబులయందు విశేషించి విధింపంబడిన ద్వితీయాదివిభక్తిప్రత్యయంబులు ప్రథమావిభక్తికి బాధకంబులని యెఱుంగునది. ఈప్రాతిపదికార్థాంశంబునందు నింకనువ్రాయవలసియున్నను గ్రంథవిస్తరంబునకు భీతిల్లిసంగ్రహమ్ముగాసారాంశంబు ప్రదర్శింపంబడెను. (మూలము) సంబోధనంబునందు ఓరాముఁడ; ఓరావణుఁడ.

వ్యా-ఇచ్చటరామరావణశబ్దంబులమీఁది ప్రథమావిభక్తులకుసంబోధనమర్థము. సంబోధనంబన వక్త (పిలుచువాఁడు) తనకునితరుల నభిముఖముగాఁ జేసికొనుట(మూలము) ఉక్తార్థమందు-రాముఁడు రావణునిసంహరించెను: ఉక్తమనఁగాఁ జెప్పఁబడినది. ఈవాక్యమందు నాఖ్యాతము కర్తను జెప్పినది కావునఁ దద్వాచకమగు రామశబ్దమునకు బ్రథమయయ్యె. (వ్యా) పైనుదాహరించిన 'సంహరించెను' అనుశబ్దంబునయందు భూతార్థకలిట్ప్రత్యయంబు కర్త్రర్థంబునందు విధింపంబడియె. కావుననే 'సంహరించెను.' అనిచెప్పుటతోడనే 'ఎవ్వఁడు' అని ప్రథమావిభక్త్యంతంబునకుఁ బ్రశ్నవేసికర్తను నాకర్షించుకొనుచున్నది. అందున "సంహరించెను" అనుచో లిట్ప్రత్యయంబుచేతనే కర్త:

చెప్పంబడియె. కనుక రామశబ్దంబుకంటెఁ బ్రాతిపదికార్థమాత్రమునందే ప్రథమావిభక్తి యుంబు వచ్చినదని యెఱుంగునది. ఆఖ్యాతంబునఁ దిజ్విభక్తి (క్రియావిభక్తి). (మూలము) రామునిచే రావణుండు సంహరింపఁబడియె. ఈవాక్యమందాఖ్యాతము కర్మమును జెప్పినది కావునఁ దద్వాచకంబగు రావణశబ్దంబునకుం బ్రథమయగుననియెఱుంగునది. (వ్యా) 'సంహరింపఁబడియె' అనుశబ్దంబునందు భూతార్థకప్రత్యయము కర్మార్థమందు విధింపఁబడియె. కావుననే 'ఎవ్వఁడు సంహరింపఁబడెను' అని కర్మకారకమాకర్షింపఁబడుచున్నది. పైవాక్యంబునందు సంహరించుటయను గర్త రాముఁడును కర్మకారకము రావణుండును. కర్మకారకంబు క్రియావిభక్తిచేతనే చెప్పఁబడినది. కావున రావణశబ్దంబుకంటెఁ బునరుక్తంబుగఁ గర్మార్థంబునందు ద్వితీయావిభక్తి రాక ప్రాతిపదికార్థమాత్రంబునందుఁ బ్రథమావిభక్తి వచ్చినదని తెలిసికొనునది.

2 సూ—కర్మంబునద్వితీయయగు.

ధాత్వర్థఫలాశ్రయంబుకర్మమునాఁబడు ॥ దేవదత్తుఁడువంటకమును వండెను ॥ ఇటవండెననుమాటకు వంటచేసెననియర్థము - వంటఫలము - చేయుటవ్యాపారము - వంటయనఁగాఁ బాకము - పాకమునకాశ్రయముకావుటంజేసి వంటకము కర్మంబయ్యెనని యెఱుంగునది.

వ్యా—కర్మార్థంబున ద్వితీయావిభక్తియగును. ద్వితీయకు విస్తృతియని వ్యవహారము కానిపించెడిని. (మూలము) ధాత్వర్థఫలాశ్రయంబు కర్మమునాఁబడు. వ్యా—ధాతువుయొక్క యర్థమైన ఫలమునకు నాధారము కర్మమనఁబడును. అనఁగా ఫలమును బొందునది యనియర్థము. ఉ. దేవదత్తుఁడు వంటకమును వండెను. ఇచ్చట వండెననఁగా వంటచేసెనని యర్థము. చేయుటవ్యాపారము. వంటయనఁగాఁబాకము (విక్లిత్తి=మెత్తన) మెత్తనకు నాశ్రయమైనది వంటకము (అన్నము) కనుకఁ గర్మసంజ్ఞగలదైనది. కావునఁ గర్మమైన యన్నమర్థమిచ్చునట్టి వంటకముశబ్దంబునకు ద్వితీయావిభక్తియయ్యెను. ధాతువునకు ఫలమును వ్యాపారమును అర్థములు. వంటఫలము. చేయుటవ్యాపారము. ఫలాశ్రయము కర్మమగును, వ్యాపారాశ్రయము కర్తయగును, ప్రకృతమందు

'వంటచేయుట' అనెడుక్రియకు నాశ్రయుఁడు దేవదత్తుఁడు కావున నతండు కర్తయయ్యె. అట్టియాశ్రయుఁడు 'చేసెను' అనుశబ్దంబులోని చేయుధాతువుపైని విధింపఁబడిన లిట్ప్రత్యయముచేఁ జెప్పంబడెను అనఁగా లిట్ప్రత్యయంబునకు నాశ్రయుఁడర్థము. కావున నే వైయాకరణభూషణసారంబునందు నిట్లు సెప్పబడినది. శ్లో॥ ఫలవ్యాపారయోర్ధాతు రాశ్రయేతుతిఙస్స్మృతాః। ఫలేప్రధానం వ్యాపారస్తిఙర్థస్తువిశేషణం॥ అర్థము— ఫలమును, వ్యాపారమును, ధాతువునకు నర్థంబులు. తిఙునకు (క్రియపైఁ బ్రయోగింపఁబడు భూతాదికాలబోధకప్రత్యయమునకు) నాశ్రయ మర్థము. ధాత్వర్థఫలంబు ధాత్వర్థవ్యాపారంబునకు విశేషణంబగు. వ్యాపారంబు విశేష్యంబగు. అనఁగా దేవదత్తునివ్యాపారంబు వంటకమందలి మెత్తనను గలిగించినది; కావున వ్యాపారంబు విశేష్యంబును, వంటకంబుయొక్క మెత్తనవిశేషణంబునునయ్యెను. 'మెత్తన' అనుఫలంబునకు నాశ్రయం బన్నంబు కావున వంటకము (అన్నము) కర్మంబాయెను.

3 సూ— చేతవర్ణకంబు కర్తకగు.

ధాత్వర్థవ్యాపారాశ్రయంబు కర్తనాఁబడు ॥ దేవదత్తునిచే తవంటకము వండఁబడియె - వండఁబడియెననఁగా వంటచేయఁ బడియెననియర్థము - చేయుటకాశ్రయుండగుటంజేసి దేవదత్తుండుకర్తయయ్యె.

వ్యా— 'చేత' అను ప్రత్యయంబు కర్తృవాచకశబ్దంబుకంటెఁ గలుగును. (సూ) ధాత్వర్థవ్యాపారాశ్రయంబు కర్తనాఁబడు. వ్యా- ధాతువుయొక్క యర్థంబైన వ్యాపారంబునకు నాధారంబగు పదార్థంబు కర్తయనంబడును. ఉ: దేవదత్తునిచేత వంటకము వండఁబడియె ననఁగా వంటచేయంబడియెనని యర్థము. ఇచ్చట 'చేయుట' అనుక్రియకు నాధారభూతుఁడు గనుక దేవదత్తుఁడుకర్తయాయెను. అట్టి కర్తృవాచకపదంబుకంటె 'చేత' విభక్తి కలిగెను. ఇచ్చట ధాత్వర్థమైన 'వంట' (విక్లిత్తి = మెత్తపడుట) అనుఫలంబునకు నాధారంబన్నంబు కాఁబట్టి తద్వాచకంబైన పదంబు వంటకమనెడిశబ్దంబు. ఇచ్చట వంటకము ఫలాశ్రయమైనది. కాన, వంటకము గర్మమైనను 'వండఁబడియె' అనుక్రియచేఁ నాకాంక్షింపఁబడి యభిహితమై (తిఙ్ప్రత్యయం

బునఁ జెప్పంబడినది) కావున బ్రాహ్మసూత్రప్రకాశ ముక్తార్థంబులవంటు [illegible] సన్నాహకం

బైన సంయోగమును శబ్దంబునకుం బోలె బ్రాహ్మణి [illegible] కలిగెను.

4 సూ—చేతవర్ణకంబు హేతుకరణంబులకు గ్రహ్యాదియోగజంబగు పంచమికిని బహుళంబుగానగు.

ఫలసాధనయోగ్యంబగుపదార్థంబు హేతువు ॥ క్రియాసిద్ధిం బ్రకృష్టోపకారకంబు కరణంబు ॥ హేతువునకు - ధనముచేత సౌఖ్యంబుగలుగు - విద్యచేత యశంబుగలుగు - [illegible]ంబునవలన వర్ణకంబగు - కరణంబునకు - ఖడ్గంబుచేతఖండించె - కోలచేతఁగూలనేసె - పశువులునం దోషవర్ణకంబగు ॥ గ్రహ్యాదియోగంబునందు - జరాసంధుండు రాజులచేఁ గప్పంబుగొనియె - మైత్రింద మైత్రుని చేత ఋణంబుగొనిరి - ఈయర్థంబును నీచేత నెఱింగితి — ఈవృత్తాంతంబు వానిచేత వింటి - పశువులవలనవర్ణకంబగు ॥ ఇత్యాదికంబు లెఱుంగునది.

వ్యా—హేత్వర్థమందును, కరణార్థమందును, గ్రహించుటకు [illegible] నైనధాత్వర్థంబులతోఁ సంబంధించునపంచమ్యర్థమందును, బహుళంబుగా, చేత, అను ప్రత్యయంబు వచ్చును. (సూలయు) ఫలసాధనయోగ్యంబగు పదార్థంబు హేతువు. వ్యా—ఫలమును సాధించుటకు [illegible] పదార్థంబు హేతువనంబడును. ఈహేతువు ద్రవ్యముతోడను, గుణముతోడను, అన్వయించునది. ఉ. ధనముచేత సౌఖ్యంబు గలుగు; విద్యచేత యశంబు గలుగు. [illegible] సౌఖ్యము, అనునది గుణమును [illegible] జేయుచున్నది [illegible] ధనంబును జెప్పుపదంబుకంటె, చేత, వర్ణకంబు గలిగెను, [illegible] యశము, అనునది [illegible] జేయుచున్నది [illegible] విద్యను జెప్పునట్టి పదంబుకంటె చేత, వర్ణకంబుగలిగెను. వీనికి వికల్పంబుగ వలన, అను ప్రత్యయంబు కూడవచ్చును. ఉ. ధనమువలన సౌఖ్యంబు గలుగును. [illegible] గుణంబును, ఫలంబును హేతువగు. మూలంబులో ద్రవ్యము హేతువైనంగులకే యుదాహరణంబు లీయబడెను. గుణఫలంబులు హేతువులుగా నున్నం

దులకు నుదాహరణమ్ములు — పుణ్యంబుచేత హరిమోదంబడసిరి. అధ్యయనంబుచేత నివసించెను. ప్రథమోదాహరణంబునందలి పుణ్యము గుణము. ఇయ్యది హరిదర్శనంబునకు హేతువుకావున ౘేత, వర్ణంబుగలిగె. ద్వితీయోదాహరణంబునందు నివాసమునకు ఫలంబు విద్యాభ్యసనంబుకావునఁ దద్వాచకపదంబుకంటె ౘేత, వర్ణకంబుగలిగె (మూలము) క్రియాసిద్ధింబ్రకృష్టోపకారకంబు కరణంబు. వ్యా— క్రియసిద్ధించుటలో నతిశయంబుగనుపకరించునది కరణము. అనఁగాఁ గ్రియాసాధనంబు. ఉ. ఖడ్గంబుచేత ఖండించె; కోలచేతఁ గూలనేసె. మొదటిదానియందు ఖండించుటకు సాధనంబు ఖడ్గంబుగావున దానిం జెప్పునట్టిశబ్దంబుకంటె ౘేత, వర్ణకంబుగలిగె. రెండవదానియందుఁ గూలనేయుటకు సాధనము కోలగానఁ దదర్థంబునందు ౘేత, వర్ణంబుగలిగె. వీనికి వికల్పంబుగ తోడ, వర్ణకంబునగు. ఉ. ఖడ్గముతోడ ఖండించె. మొ! గ్రహ్యాదియోగంబునకు- జరాసంధుఁడు రాజులచేతఁ గప్పంబుగొనియె: గొనియెననఁగా గ్రహించుట, ఇచ్చట గ్రహించుటతో రాజులన్వయించిరి కావునఁ దద్వాచకరాజశబ్దంబుకంటెఁ దృతీయ వచ్చెను. ఇట్లే ఎఱుంగుట, వినుట, తెలిసికొనుట, మొదలైనవానికి గ్రహింపనగును. మైత్రుఁడు చైత్రునిచేత ఋణంబుగొనియె; ఈయర్థంబును నీచేత నెఱింగితి; ఈవృత్తాంతంబు వానిచేత వింటి. మొ. వీనికి వికల్పంబుగ వలన, అనుప్రత్యయంబుగలుగును ఉ. జరాసంధుఁడు రాజులవలనఁ గప్పంబుగొనియె. ఇత్యాదికముగాఁ దక్కుంగలయుదాహరణంబులు గ్రహించునది. కొన్నియెడలఁ జేతవర్ణకార్థకప్రత్యయంబులకును, వలనవర్ణకంబునకును ౘేసి, అనుక్త్వాంతంబనుప్రయుక్తంబగు. ఉ॥ కావనకిట్టిపాటియుపకారముఁ దక్షకుఁడే కవిప్రపసం| బోధనఁ జేసి జేసె. భార- ఆది-1 ఆ. చ॥ మజ్జనకుఁ బరీక్షితున్ భుజగజాలుస్త్రఁ డసహ్యవిషోగ్రధూమకే॥ తనహుతిఁ జేసి చేసెనతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్, భార-ఆది-1ఆ. చ॥ ప్రీతినేనుజెం|చిరి బహువేదఘోషములఁ జేసి నిరస్తసమస్తకిల్బిషో| త్కరులగుచున్న ధన్యులు, భార-ఆర- 1ఆ. ఇత్యాదిప్రయోగంబులు పెక్కులు గలవు. చేతవర్ణకార్థకప్రత్యయాంతంబులు పెక్కులు సముచ్చయంబుగా నున్నయప్పుడు వానిలో నంతిమపదంబునకు ౘేసి, అను ప్రయుక్తంబగు. సీ॥ వలరాజు సచివులవడువున చెలఁగు [illegible] శస్త్రముల గరమువాఁడి| చూడ్కులనతిరాగ సురిచిరాధరముల మదవిలాసాలసమందగతుల| వక్రాలకంబుల వలుద పిఱుందుల దర్పగద్గదభాషితములఁ జేసి, భార-ఆది- 8ఆ. ఇచ్చోఁ జేతవర్ణకార్థకలవర్ణకంబుపై

నెల్ల రూపలనుండవలసిన ‘చేసి, యొక్క’ లోనుగునవి యున్నయవి ‘తోడ’, అనుదానికి స్వతంత్రప్రయోగంబును గొంతొకచోఁ గానంబడియెడి. తే॥ గీ॥ స్తంభగతరత్నపుత్రి కతనము బోఁటి। యనిపిలోకించి తోడమాటాడకునికి। నలుగడలు సూచి తెలిసి యప్స్స లువదెగరి। వెడలనుంకింపఁ జేఁదమిత్తి యొడిసిపట్టె’ రామా – 4 ఆ. ఇచ్చోఁ దోడనఁ దనతోడనని గ్రహించునది. కొన్నిప్రతులయందు ‘వెడల నూహింప’ అను పాఠముం గలదుగాని పైపాఠమే సందర్భశుద్ధిగ నున్నయది. ఒకానొకచో సముచ్చయార్థకశబ్దంబుతో నన్వయంబుగలుగునప్పుడు ‘తోడ’ కుఁలోపంబును, వ్యవధానంబును, బహువచనంబునం గానంబడియెడి. ఆ॥ వె॥ అమపురికిఁ జనినవతనికిఁ బరలోక। విధులశాస్త్రదృష్టి వెలయఁ జేసె। నాపగాతనూజుఁడఖిలబాంధవులయు। బ్రాహ్మణులయుఁ దోడ భానునిభుఁడు’ భార-ఆది- 4ఆ. క॥ నెమ్మినిధర్మజువలువురు। దమ్ములుఁ దమసత్త్రీములయుఁ దవు శ్రీప్రవరధర్మములతోడను సకలహి। తమ్ముగఁ బాయుంగవలయు దాస్యమువలనన్, భార-సభా-2ఆ. ‘అఖిలబాంధవులయు’ అనుచోటునఁ దోడకులోపంబుగలిగె ‘బ్రాహ్మణులయుఁదోడ’ అనులక్ష్యంబునఁ దోడవర్ణకంబునకును, బానిషాగమంబు లన్వాగమంబునకు, సముచ్చయార్థకయుశబ్దంబు వ్యవధానంబుగఁ గలిగించె. ఇత్యాదులూహించునది. ఒకానొకచోఁ దోడకుఁ దోడుతనను రూపాంతరం బుపయోగింపంబడును. తే॥గీ॥ కౌరవాన్వయజాతులై గారవమునఁ। బెరిగినట్టి మీరొంటొకనరునిఁ గొలిచి ! మానహస్తల్లిమానావమానములకు। నోర్చియడఁకువతోడుతనునికియరిది’ భార – విరా– 1 ఆ. చ॥ పగతురచేతిలోఁ బడక ప్రాణముతోడుత నున్నవాఁడవే’ భాగ 10 – స్కం.పూ. జడార్థకపదంబుమీఁది ‘తోడ’ వర్ణకంబునకు, బాహుళకంబుగ ‘మెయి, పై, ’ ఆదేశంబగు. ఉ॥ అందఱుఁగూడి పోసలకునర్థి మెయింజనుదెంచి నిర్వ– 2ఆ. చ॥ ఏ। గృహనొనరించుచో మఱిశక్తిమెయి స్వగృహ సేవసేయుచు । పతివతినాలకించుఁ బలుకాంపుల బరాకగుఁ గొంతవింతగన్, కావ్యా-6ఆ. చ॥ ముక్తికు । న్మఖితవహింపఁగావలయు మోహముఁబాయఁగఁ ద్రోచిభక్తిమై, లక్ష్మీ-4ఆ. సీ॥ ఓర్మిమైనుప్పిండి యుపవాసముం ధనీమగనాలిసరిఁబోల్పఁదగదువిధవ, కాశీ – 2ఆ. కొన్నిప్రతులయందు ‘ఓర్పుమైనుప్పిడియుపవాసములనుండి,అనియుంగలదు. (ఉప్పు + ఇఁడి) ఇచ్చట ‘ఇఁడి, ప్రత్యయంబ భావార్థకంబు. (చూ–తద్ధిత-24సూ) ‘ఉప్పిఁడి, అనునప్పుడు సంజ్ఞాపరిచ్ఛేదంబునందున్

పదునాల్గవసూత్రంబునంజేసి నెఱుసున్నగల్గి (ఉప్పిండి, అనురూపంబునునయ్యె. (ఇఁడి, ఎఁడు, ఇత్యాదిప్రత్యయంబులు తొలిహ్రస్వంబుమీఁద నఱసున్నగలవైనను బదంబులు కావు గావున సంధిపరిచ్ఛేదమునందలి యిరువదిరెండవసూత్రంబులోని పరిగణనకు విరోధంబు లేదని యెఱుంగునది. (చూ-సంధి 22సూ)

5 సూ— కరణసహార్థతుల్యార్థయోగంబులం దృతీయకుం దోడవర్ణకంబగు.

కరణంబునందు — కోలతోడఁ గూలనేసె ॥ సహార్థంబునందు- రాజు సేనలతోడవచ్చె - సేనాసహితుండయి వచ్చెనియర్థము ॥ తుల్యార్థయోగంబునందు - చైత్రునితోడ మైత్రుండు తుల్యుఁడు - తృతీయకనుటంజేసి చైత్రునకు మైత్రుండు తుల్యుండని తుల్యార్థయోగంబున షష్ఠియునగు.

వ్యా—కరణంబునందును, సాహచర్యార్థంబునందును, ఉపమానార్థమందును, తృతీయకుఁ దోడవర్ణకంబుకల్గు. కరణంబునందు— కోలతోడఁగూలనేసె. ఇచ్చటఁగూలనేయుటయను క్రియకు విశేషసాధనమ్ము బాణమ్ముగావునఁ గోలశబ్దంబునకంటెఁదోడ వర్ణకంబుగలిగె. సహార్థంబునందు—రాజు సేనలతోడవచ్చె, ఇచ్చట సేనాసహితుండని యర్థంబు కావున సేనశబ్దంబుకంటెఁ దోడవర్ణకంబు. తుల్యార్థయోగంబునందు— చైత్రునితోడ మైత్రుండు తుల్యుండు. ఇచ్చట సామ్యంబును దెలియఁజేయుచున్నది. కాఁబట్టి యుపమానార్థకశబ్దంబుకంటెఁ దోడవర్ణకంబు. (మూలము) తృతీయకనుటంజేసి చైత్రునకు మైత్రుండు తుల్యుండని తుల్యార్థయోగంబున షష్ఠియునగు. వ్యా— మూలసూత్రంబునయందుఁ దృతీయకుఁ దోడవర్ణకంబని చెప్పుటవలనఁ దృతీయావిభక్తి వివక్షింపఁబడునపుడే తోడవర్ణకంబు వచ్చునుగాని షష్ఠివివక్షింపఁబడునప్పుడు తోడవర్ణకంబు షష్ఠికి నాదేశంబుగాదని భావము.

6 సూ—వచ్యర్థా-ముఖ్యకర్మంబు కు దోడకువర్ణకంబులు ప్రాయికంబుగానగు.

మైత్రుండు చైత్రునితోడ నిట్లనియె - మైత్రుండు చైత్రునకిట్లనియె - ప్రాయికంబనుటచే నొకానొకచో ద్వితీయయునగు.

వ్యా—అను, పలుకు మొదలగునవి వచ్యర్థకంబులు. వీనిలో నముఖ్యకర్మంబునకు, తోడ, కు, అను ప్రత్యయమ్ములు తఱచుగాఁగలుగును. అనఁగా, అను, ఇత్యాది ధాతువులు ప్రయోగించునప్పుడు ముఖ్యకర్మమనియు, నముఖ్యకర్మమనియుఁగర్మంబులు రెండుండు. ఏశబ్దంబుపై ద్వితీయయేకాని యితరంగలవిభక్తులు సంపర్కింపవో యయ్యది ముఖ్యకర్మార్థకంబు. ఏశబ్దంబుపై ద్వితీయయేకాక తృతీయాదివిభక్తులు సంపర్కవశంబున నుంపఁదగునో యది ముఖ్యకర్మార్థకంబులు. అముఖ్యకర్మంబునకు గౌణ (అప్రధానము) కర్మంబనియు వ్యవహారంబుగలదు. ఇట్టి యముఖ్యకర్మంబునకుఁదోడ, కువర్ణకంబులువచ్చును. ఉ. మైత్రుండు చైత్రునితోడనిట్లనియె. ఇచ్చట సంధి విరహంబున 'చైత్రునితోడన్ + ఇట్లు + అనియె,' అనికలదు ఇచ్చట 'అనియె,' అనునది వచ్యర్థక ధాతువు, 'ఇట్లు,' (ఈప్రకారమైనవాక్యము) అనునది ముఖ్యకర్మంబు. 'చైత్రునితోడన్,' అనునది యముఖ్యకర్మంబు, అట్టి యముఖ్యకర్మంబునకుఁ దోడ కువర్ణకంబులు గలుగును గావున "మైత్రుండు చైత్రునితోడ నిట్లనియె; మైత్రుండు చైత్రునకిట్లనియె" అని రూపద్వయంబు మూలంబునఁ బ్రాయికంబనుటచే నొకానొకచో ద్వితీయావిభక్తియుఁ గలుగును. కావుననే "మైత్రుండు చైత్రునిట్లనియె" ఇత్యాదిప్రయోగంబులు సాధువులు తే॥ గీ॥ కొంతప్రొద్దు । జనఁ గుంతీసుతాగ్రణి సంయమీంద్రుఁ బలికెనిట్లని వినయసంపదలయు" [illegible] ఇచ్చట "పలుకు" అనునది వచ్యర్థకధాతువు గావున నముఖ్యకర్మమైన సంయమీంద్రుని ద్వితీయ యుక్తమగును. సంయమీంద్రుననఁగా సంయమీంద్రునితోడ నని యర్థము.

7 సూ—ఉ. యోగంబునఁ బ్రాఖ్యాతృవుంగోడ వర్ణకంబగు.

నియమపూర్వక విద్యాస్వీకారంబుపయోగంబనంబడు ॥ రామకృష్ణులు సాందీపునితోడ వేదంబులం జదివిరి - సాందీపునివలన నని యర్థము.

వ్యా—ఉపయోగంబునందు, ఆఖ్యాతకుఁ దోడ, ప్రత్యయంబు కలుగును. (మూలము) నియమపూర్వకవిద్యాస్వీకారంబుపయోగమనంబడును. వ్యా—శ్రద్ధాపూర్వకంబుగా విద్యను గ్రహించుట యుపయోగమనంబడును. నియమంబున గురుపుచ్ఛరించిన దానిని దప్పిబుప్పులులేకుండ శిష్యుండుచ్చరించుట, గ్రహించుట మొదలైనవి. ఆఖ్యాత యనఁగా బోధకుఁడు ఉ. రామకృష్ణులు సాందీపునితోడ వేదంబులం జదివిరి. ఇచ్చోట సాందీపుఁడు బోధకుండుగావునఁ దద్వాచకపదంబుకంటెఁ దోడవర్ణకంబు గలిగెను. సాందీపునితోడ ననఁగా సాందీపునివలనని యర్థము. సహార్థము. వివక్షింపఁబడునప్పుడు బూర్వోక్తంబైన తోడవర్ణకంబును నగును. ఉ. రాముఁడు కృష్ణునితోఁ జదివె. ఇచ్చట బలరాముఁడు కృష్ణునకు సహాధ్యాయియనియర్థము. ఇట్టియర్థభేదంబులు ప్రకరణసందర్భంబున గ్రహించుకొనునది.

(8) సూ—సంప్రదానంబునకుం జతుర్థియగు.

త్యాగోద్దేశ్యంబు సంప్రదానంబనఁబడు ॥ జనకుండు రాముని కొఱకుఁ గన్యనిచ్చెను ॥ కొన్నియెడలనుద్దేశ్యమాత్రంబున కగు - పురుషార్థంబుకొఱకు యత్నింపవలయు॥ చతుర్థికిమాఱుగా షష్ఠియు తఱచుగాఁ బ్రయోగంబులం గానంబడియెడి - జనకుండు రామునకుం గన్యనిచ్చెను ॥ పురుషార్థంబునకు యత్నింపవలయు.

వ్యా—సంప్రదానమునకుఁ జతుర్థీవిభక్తియగును. (మూలము) త్యాగోద్దేశ్యంబు సంప్రదానంబనఁబడు. వ్యా—త్యాగంబునకు నుద్దేశింపఁబడిన పదార్థంబు సంప్రదానంబనఁబడును. ఉ. జనకుండు రామునికొఱకుఁ గన్యనిచ్చెను. ఇచ్చట కన్యాదానంబు విధేయము. కన్యాదానంబున కుద్దేశింపఁబడినవాఁడు రాముఁడు; కావున నుద్దేశ్యవాచకమైన రామశబ్దంబుకంటెఁ జతుర్థి (కొఱకు) యయ్యె. కొన్నియెడలఁ ద్యాగంబునకుఁ నుద్దేశింపఁబడినదే సంప్రదానంబుకాక త్యాగంబు లేకున్నను నుద్దేశింపఁబడినంతమాత్రంబుననే సంప్రదానసంజ్ఞ కలిగి తద్వాచక శబ్దంబుకంటెఁ జతుర్థియగును. ఉ. పురుషార్థంబుకొఱకు యత్నింపవలయు. ఈవాక్యంబునందు పురుషార్థముద్దేశింపఁబడి

నది. త్యాగక్రియలేదు, అయినను నుద్దేశ్యవాచకమైన పురుషార్థశబ్దంబుకంటెఁ జతుర్థి కలిగె చతుర్థీవిభక్తికిమాఱునా షష్ఠీవిభక్తియే సామాన్యంబుగాఁ బ్రయోగంబులఁ గానంబడుచున్నది. ఉ. జనకుండు రామునకుం గన్యనిచ్చెను. ఇచ్చట రాముడుద్దేశ్యుండు కానఁ దదర్థకంబైన రామశబ్దంబునకంటె షష్ఠికలిగెను. ఉ. పురుషార్థంబునకు యత్నింపవలయు. ఇచ్చోట నుద్దేశమాత్రమైన పురుషార్థంబును బోధించునట్టి పురుషార్థశబ్దంబుకంటె షష్ఠీవిభక్తి కలిగెను. నిమిత్తార్థమందును గొఱనువర్ణకంబగు. నిమిత్తంబునాఫలము. ఆట్టికొఱనువర్ణకంబునకు 'పొంటె', అను నన్వయంబును నాదేశంబయ్యెడిని. మధ్యాక్కర. ధరణిఁ జరాచరభూతసంఘంబుదమవిషవహ్ని । నురగంబు తేర్చుచుననికిఁ బయోరుహాగర్భుఁ । డురగవిషాపేతజీవసంజీవనోపదేశంబు। కరుణఁగశ్యపునకునిచ్చె నఖిలలోకహితంబుపొంటె" భార-ఆది-2 ఆ. క॥ అనఘుల శాస్త్రవిధిజ్ఞుల । ననురక్తులఁ బితృపితామహక్రమమునవ। చ్చినవిప్రులమంత్రులగా । నొనరించితె కార్యసంప్రయోగముపొంటెన్" భార-సభా-1ఆ. అఖిలలోకహితంబుపొంటెన్ = సమస్తలోకంబుల యొక్క హితంబునిమిత్తమని యర్థము. కార్యసంప్రయోగముపొంటెన్ = కార్యము యొక్క చక్కని ప్రయోగము (నెఱవేర్పు) నిమిత్తము.

౪ సూ—అపాయభయజుగుప్సాపరాజయప్రమాదగ్రహణభవనత్రాణవిరామాంతర్ధివారణంబు లర్థంబులగు దానికి వలన వర్ణకంబగు.

అపాయము - విశ్లేషము ॥ భయము - వెఱపు ॥ జుగుప్స-ఏవ॥ పరాజయము - డయ్యుట ॥ ప్రమాదము - పరాకు॥ గ్రహణము - కొనుట - ఎఱుంగుట - వినుట - ఇత్యాది ॥ భవనము - పుట్టుట ॥ త్రాణము - కాచుట॥ విరామము - విరమించుట॥ అంతర్ధి - మఱుగుట॥ వారణము - వారించుట॥ అపాయంబునకు - మైత్రుండు రాజ్యంబువలనభ్రష్టుండయ్యె ॥ భయంబునకు - దొంగవలన భయపడెను॥

జుగుప్సకు - పాపంబువలన నేవగించె ॥ పరాజయమునకు - అధ్యయనమువలన నోస్సె ॥ ప్రమాదంబునకు - పాఠమువలనం బరాకుపడియె ॥ గ్రహణంబునకు - మనువువలనం బ్రజలుపుట్టిరి ॥ త్రాణంబునకు - చోరునివలనం గాచె ॥ విరామంబునకు భోగంబులవలన విరమించె ॥ అంతర్ధికి - కృష్ణునందుఁ దల్లివలన దాఁగె ॥ వారణంబునకు - శోకంబువలన వారించె ॥ ఈపంచమికి షష్ఠియుఁ గొన్నిచోట్ల నగు - చోరునకు వెఱచె - పాపంబున కేవగించె - అధ్యయనంబునకు నోస్సె - పాఠికిం బరాకుపడియె - మనువునకు నిక్ష్వాకుండు పుట్టె ఇత్యాదు లూహింపనగు.

వ్యా—అపాయము, (విశ్లేషము = వేఱుపాటు) భయము, (వెఱపు) జుగుప్స (ఏవగించుట = నిందు) పరాజయము, (ఓడుట = [illegible]) ప్రమాదము, (పరాకు) గ్రహణము, (కొనుట, గ్రహించుట, తీసికొనుట, వినుట, [illegible] మొదలగునవి) భవనము, (పుట్టుట) త్రాణము' (కాచుట) విరామము, (విరమించుట=మానుట) అంతర్ధి (మఱుగుట=దాఁగుట) వారణము, (నివారణము) ఇయ్యర్థంబుల చెలిమివలనఁ గలుగునదియు నావస్తువును జెప్పునట్టి శబ్దంబునకు వలనవర్ణకంబగు. అపాయంబునకు - మైత్రుండు రాజ్యంబువలన భ్రష్టుండయ్యెను. ఈవాక్యంబునందు "భ్రష్టుండయ్యెను" అనఁగా నెడఁబాసినాఁడని యర్థము. రాజ్యంబునుండి యెడఁబాటు కలిగినందున నట్టియెడఁబాటునకు నవధి (మేర) భూతమైన రాజ్యంబును బోధించునట్టి రాజ్యశబ్దంబునకు వలనవర్ణకంబుగలిగినది. భయంబునకు — చోరునివలన భయపడియె. ఇచ్చోట భయంబునకు నవధి (మేర) యైన చోరుని దెలుపునట్టి చోరశబ్దంబునకు వలనవర్ణకంబుగలిగినది, ఈసూత్రంబువలన భీత్యాదులైనయర్థంబులతో యోగంబునఁ బంచమియే విధింపఁబడినందున, చోరభీతి, ఇత్యాదిసమాసంబులయందుఁ బంచమీతత్పురుషంబే చెప్పఁ జెప్పుకొనవలయును. షష్ఠీతత్పురుషాదు లశాస్త్రీయంబులు. షష్ఠీతత్పురుషంబు చెప్పికొనినచోఁ జోరుసంబంధియైన భయం బనినయట్లు లర్థమిచ్చును. అట్టియర్థంబునకు శాస్త్రస్వరూపంబుల కెంతేనివలనను, శీఘ్రస్ఫురణంబు కలుగనేరదు. కావుననే సమాసపరిచ్ఛేదంబునందలి [illegible]-

బునొద్ద (దొంగభయము, అనునది పంచమీతత్పురుషంబునకు నుదాహరణమ్ముగా నీయబడినది, జుగుప్సకు— పాపంబువలన జేవగించె. ఇవాక్యంబున జేవగించుటకునవధి (మేర) పాపంబుగావునఁ బాపశబ్దంబునకంటె వలనర్థకంబు లెకెను. పరాజయమునకు- అధ్యయనమువలన డస్సె. ఈ వాక్యంబునందు శ్రమపడుటకు బుద్ధికృతంబైన యవధి యధ్యయనంబుకాఁబట్టి తద్వాచకంబునకంటె వలనర్థకంబుగల్గెను. ప్రమాదంబునకు— పాఠకులనంబరాసుపడిరి. ఈవాక్యంబునయందుఁ బాఠి (ధర్మము) యవధిగా భావింపబడినందున దానికంటె వలనర్థకంబువచ్చె. గ్రహణంబునకు—మిత్రునివలన ధనంబు గొనిరి. ఇందు (ధనంబు) ప్రాప్తికొనుటలో మిత్రునికిని ధనంబునకును నెడఁబాటు కలిగినందున దానికి సాక్షియైన మిత్రుని బోధించు మిత్రశబ్దంబునకంటెఁ బంచమికల్గెను. జననంబునకు— మనువులవలనఁ బ్రజలుపుట్టిరి. ఇచ్చట ప్రజలు పుట్టుటకు హేతువు మనువు కావునఁ దద్వాచకమైనశబ్దంబునకంటె వలనర్థకంబాయెను. త్రాణంబునకు— చోరునివలనఁ గాచె. ఇచ్చట సకర్మకధాతుప్రయోగంబునందున్న భయంబునకుఁ గారణంబైన చోరునియట్టి పదార్థంబును జెప్పుశబ్దంబునకంటె వలనర్థకంబువచ్చునని యెఱుంగనగునది. ఇచ్చట భయహేతువు చోరుఁడుగావునఁ దద్వాచకశబ్దంబునకు వలనర్థకంబయ్యె. విరామంబునకు—భోగంబులవలన విరమించె ఇచట భోగించుటానికిని భోగంబులకును నెడఁబాటు తెలియంబడుచున్నందున సాక్షియైన భోగంబును బోధించుశబ్దంబుకంటె వలనర్థకంబు ప్రయోగింపఁబడియె; అంతర్ధికి—కృష్ణుండు తల్లివలనఁ దాఁగె. ఇట దాఁగుటకుఁ దల్లి యవధికావున వలనర్థకంబు. వారణంబునకు-శోకంబులవలన వారించె. ఇచ్చట శోకవంతునకును, శోకంబులకు, నెడఁబాటు తోఁచుచున్నది. కావుననవధి భూతశోకార్థకశబ్దంబునకంటె వలనర్థకంబు ప్రవృత్తి: ఇట్లు వలనర్థకంబునకుఁ గొన్నిచోటులఁ గుపష్ఠియుఁగలుగును ఉ. చోరునకు వెఱచె. ఇచ్చోటఁ జోరునివలన నని యర్థము. ఇట్లే తక్కుంగల యుదాహరణంబుల షష్ఠికిఁ బంచమ్యర్థము భావించుకొనవలయును పాపంబునకేవగించె. అధ్యయనంబునకు డస్సె, పాఠకులంబునకుఁ బడిరి, మనువునకు నిష్పన్నుండుపుట్టె; మొదలైనవి యూహించుకొనునది.

10 సూ—ఉండిపదంబు కానోకచో వలన వర్ణకంబునకనుప్రయుక్తంబగు.

హిమగిరివలననుండి గంగవొడమె - నాకంబువలననుండి నారదుండువచ్చె.

వ్యా—"ఉండి అనుక్త్వార్థకావ్యయంబు పంచమీవిభక్త్యర్థంబునుస్ఫుటపఱచుచు సహాయమైనవలన వర్ణకంబును వెంబడించునని యర్థము. ఉ. హిమగిరివలననుండి గంగ వొడమె. ఇట హేత్వర్థంబునందు వలనవర్ణకంబు విధింపఁబడియెను. గంగయుత్పత్తికి హిమపత్పర్వతము హేతువన్న యర్థంబును స్ఫుటపఱచుటకై వలన వర్ణకంబునకు 'ఉండి' అనుక్త్వార్థకావ్యయంబు జతపఱుపఁబడినది. 'నాకంబువలననుండి నారదుండు వచ్చెను. ఇచ్చట నారదుండు నాకంబునువిడిచివచ్చెనని ఫలితార్థము. నారదుని రాకపాటునకు స్వర్గమవధి (మేర) యైనదకావున నట్టియర్థమందు వలనవర్ణకంబు విధింపఁబడఁగాఁ దాదృశార్థంబును స్పష్టపఱచునిమిత్తము 'ఉండి' పదంబు వలనవర్ణకంబునకు జోడింపఁబడియె కాఁబట్టి 'ఉండి' అనుదానికిని వసియించియున్నయర్థంబిట్టిచోటుల నెప్పుడును లేదని యెఱుంగునది:

11 సూ—ఉండిశబ్దము పరంబగునపుడు వలనకు ద్వితీయాసప్తములు ప్రాయికంబుగనగు.

వనమునుండివచ్చె - వనమందుండివచ్చె - ఊరినుండివచ్చె - ఊరనుండివచ్చె ॥ వనమునుంచి ధనమునుంచి యనియుంచి శబ్దానుప్రయోగంబులోఁ గొందఱు వ్యవహరించెదరుగానియది సాధుకవిప్రయోగారూఢంబుగాదని యెఱుంగునది.

[illegible]

12—సూ. [illegible]

కగు.

[illegible]

నితరంబులోపములులేదు - ఇచటషష్ఠియునగు - రామునకన్యుండు ధాను ష్కుండులేడు - అన్యము - ఇతరము- పూర్వము పరము-ఉత్తరము- ఇత్యాదులన్యాదులు.

వ్యా—అన్యము మొదలైన యర్థములతో సంబంధంబున్నయప్పుడు పంచకిమి (కంటె, వర్జకంబగు. ఉ. రామునికంటె నన్యుండు ధానుష్కుండు లేడు ఇచట నన్యార్థముపయోగింపఁబడినది. కావున రామశబ్దంబుమీఁద (కంటె, వర్జకంబువచ్చెను' (లోభంబుకంటె నితరంబు దోషంబులేదు, ఇచ్చటఁ గూడనితరశబ్దంబన్యార్థకంబే కా వున (కంటె, వర్జకంబయ్యె. ఇచ్చట షష్ఠియునగును. ఉ. రామున కన్యుండు ధాను ష్కుండులేడు. లోభంబునకు నితరంబు దోషంబులేదు, అనఁగా రామునికంటె నన్యుండనియు. లోభంబుకంటె నిగతంబనియు, షష్ఠికి బంధ్యనుర్థంబు చెప్పికొనవ లయును (అన్యము, పూర్వము, పరము, ఉత్తరము, దక్షిణము, దూరము, సమీపము, ఇత్యాదు లన్యాదులు. (లాఁతి, పెఱ, దవ్వు, దగ్గఱ, తూర్పు, పడమర, ఇత్యాదు లన్యాద్యర్థకంబులు కావున నిట్టి పర్యాయపదయోగంబునయందుఁ బంచమికిఁ గంటె వర్జకంబగును.

13—సూ. కంటెవర్జకంబునిర్ధారణ పంచమికగు.

ఎచ్చటనిర్ధార్యమాణంబు జాత్యాదులచే భేదంబుకలిగియుండు నచటంబంచమియగు - ఆపంచమికింగంటె వర్జకంబగుననియర్థము - జా నపదులకంటె నాగరులువివేకులు - మానహానికంటె మరణముమేలు.

వ్యా—ఒకానొకహేతువుచేతనొక పదార్థంబుకంటె వేఱొకవానికిఁ బృథక్క రణంబు (వేఱుచేయుట) తోఁచునప్పుడవధి వాచకశబ్దంబుమీఁద (కంటె, వర్జకంబగు నని పర్యవసానార్థము. (మూలము) ఎచ్చటనిర్ధార్యమాణంబు జాత్యాదులచే భేదంబె కలిగియుండు నచటంబంచమియగు. వ్యా—ఎచ్చోటను (ఏవాక్యమునందు) బృథక్క చేయఁబడుచున్నపదార్థము (వేఱుచేయఁబడుచున్నది) జాతిగుణక్రియలచేఁ దారతమ్య ముకలిగి యుండునో యచ్చట (ఆవాక్యమునందు) నవధి (మేరను) బోధించు శబ్దంబు

కంటెఁ బంచమియగు. అట్టిపంచమికిఁ గంటెవర్ణకంబగునని యర్థంబు ఉ: జానపదుల కంటె నాగరులు వివేకులు. జానపదులు = పల్లెయందుండువారు. నాగరులు = నగర నివాసులు. కుత్సితత్వంబును. ప్రావీణ్యంబును, తోఁచుచున్నప్పుడు నాగరకులనఁబడుదురు. చోరశిల్పకులు నాగరకులు. నాగరులనఁగా బురనివాసులనియె తోఁచునుగాని కుత్సితత్వప్రావీణ్యంబులు వివక్షితములు కావు. కొందఱాధునికకవులు గ్రంథంబులయందు నాగరికులని యికారాంతరేఫఘటితంబుగ వాడుచున్నారు. శబ్దరత్నాకరాది నిఘంటువులయందును నట్లే యున్నది. అయ్యది ప్రామాదికంబు. నాగరకులని యకారాంతరేఫంబుతో నుండవలయును. పైయుదాహరణంబునందు నాగరత్వ జానపదత్వ ధర్మంబులొండొరులలో నంతర్భూతంబులు గాకుండ నత్యంతభిన్నంబులు. అట్టిభేదం బిచ్చట స్పష్టంబగుచున్నది కావున నిర్ధారణకు నవధిభూతులైనజానపదులను బోధించునట్టి జానపదశబ్దంబుమీఁద కంటె, వర్ణకంబు గలిగెను సామాన్యవిశేష ధర్మంబులుండి పృథక్కరణంబున్నచోటనె పదునాఱవసూత్రంబుచే నిర్ధారణషష్ఠి వచ్చునని యెఱుంగునది. 'మానహానికంటె మరణము మేలు' ఇచ్చట మానహానిమరణ క్రియలన్యోన్యము నంతర్భూతంబులు కాక యత్యంతభేదవంతంబులు. కావున నిర్ధారణంబునకు నవధియైనమానహానిని బోధించునట్టి మానహానిశబ్దంబుమీఁద కంటె. వర్ణకంబాయె.

14—సూ. పట్టివర్ణకంబు హేతువులగు గుణక్రియలకగు.

జ్ఞానముఁబట్టి ముక్తుఁడగు - నీవువచ్చుటంబట్టి ధన్యుఁడనైతిని. - ఇచటవలనవర్ణకంబునగు - జ్ఞానమువలన ముక్తుండగు.

వ్యా—'పట్టి', అను పంచమీవిభక్తి కారణంబులగు గుణంబులకును, క్రియలకును, గలుగును, గుణమునకు — ఉ. జ్ఞానముంబట్టి ముక్తుండగు. ఇచ్చటను ముక్తుండగుటకు హేతువు జ్ఞానంబు. జ్ఞానంబనునది గుణంబు కావున దీనికంటె 'పట్టి', విభక్తి వచ్చెను. క్రియకు— ఉ. నీవు వచ్చుటంబట్టి ధన్యుండనైతి. ఇచట ధన్యుండను కాఁగుటకు వచ్చుట యనుక్రియ హేతువయ్యెంగావునఁ దద్వాచకశబ్దంబుకంటె 'పట్టి', వచ్చెం బాయె. ఇచట వలనవర్ణకంబునగు. ఉ. జ్ఞానమువలన ముక్తుండగు.

15 — సూ. శేషషష్ఠికియు క్త యునగు.

ఇచట శేషంబనఁగా సంబంధంబు - రామునియొక్క గుణములు నాయొక్క మిత్రుండు - వానియొక్క తమ్ముండు - గుణవర్ణకులును గొన్ని యొకట సంబంధంబునందగు నాకుఁ దమ్ముఁడు - మామకు చెప్పెను.

వ్యా — శేషంబనఁగా

కర్తృకరణాదులు చెప్పంబడు తత్తదర్థములయందుఁ బ్రథమాద్వితీయాతృతీయాదివిభక్త్యా గులు విధింపఁబడినవి. అట్టియర్థంబులకంటె మిగిలినదనియని తాత్పర్యంబు. అనఁగా స్వస్వామిభావము (సేవకత్వంబును, స్వామిత్వంబును) [illegible], మొదలైనవి. అట్టి సంబంధంబులు [illegible] షష్ఠీవిభక్తియగును. ఉ. రామునియొక్క గుణములు. గుణములు [illegible] (సంబంధంబునను) [illegible] నుండును. కాఁబట్టి రామునియొక్క గుణములన్న వాక్యంబున శేషషష్ఠియగు యొక్క విభక్తిచే [illegible]. [illegible] (నిత్య సంబద్ధము) [illegible] ఇట్లే నాయొక్క మిత్రుండు - వానియొక్క తమ్ముండు, మొదలైనచోటులందు షష్ఠ్యర్థంబులు స్వస్వామిభావజన్యజనకాది సంబంధంబులు [illegible]. [illegible] గొన్నిచోటులఁగాక షష్ఠిరాదు [illegible] [illegible] మొదలైనవి.

16 — సూ. నిర్ధారణషష్ఠికి లోపంబు వైకల్పికంబగు.

జాతిగుణక్రియాసంజ్ఞలచేత సముదాయమునుండి యేకదేశంబు నఁబృథక్కరణంబు నిర్ధారణంబనంబడు - అట్టి నిర్ధారణంబగు షష్ఠి షష్ఠికిలోపం వైకల్పికంబగునని యర్థము. మనుష్యులలోపలక్షత్రి యుఁడు శూరుండు - గోవులలో [illegible] [illegible] [illegible]

బాలుఁడు శీఘ్రుఁడు గాని - ఛాత్రులలోపల మైత్రుఁడు సమర్థుండు ఇచటన పశుయుంగలదు - మనుష్యులయందు క్షత్రియుండు శూరుండు - ఇత్యాదు లెఱుంగునది.

వ్యా — నిర్ధారణంబైన షష్ఠీవిభక్తి, లోపల, అనుప్రత్యయంబులున్నను. (మూలము) జాతిగుణక్రియాసంజ్ఞలచేత సముదాయంబునుండి యేకదేశంబునకుఁ బృథక్కరణంబు నిర్ధారణం బనంబడును (వ్యా) జాతిచేతను, గుణంబుచేతను, క్రియచేతను, సంజ్ఞచేతను, సముదాయమునుండి (విశిష్టమునుండి) యేకదేశంబునకు, (అంతర్వ్యాప్తమైన వస్తువునకు) వేఱుచేయుట నిర్ధారణమనంబడును. పైచెప్పిన జాత్యాదులు నాలుగింటి లో నొక్కొక్కదానిం బురస్కరించుకొని యర్థానివలన (యేవస్తువు [illegible] కొని) నిర్ధారణంబునో యట్టియర్థమని చెప్పఁదగియు శబ్దంబుయొక్క షష్ఠీ లోపలర్థంబు బగునని యర్థము. జాతికి - మనుష్యులలోపల క్షత్రియుండు శూరుండు. మనుష్యత్వము విశిష్టధర్మము. (సామాన్య ధర్మము) క్షత్రియత్వము మనుష్యత్వధర్మంబులో నేకదేశ ధర్మము. అనఁగా నంతర్వ్యాప్తమైన విశేషధర్మము, మనుష్యత్వరూపమైన సామాన్య ధర్మంబుతో విశిష్టులైన మనుష్యులకంటె క్షత్రియత్వరూపవిశేషధర్మంబును బురస్కరించుకొని క్షత్రియుండు వేఱుచేయఁబడినందున నిర్ధారణార్థమందున్న మను ష్యులను [illegible] లోపలర్థం బగును. క్షత్రియత్వము [illegible] గోవులలోపల [illegible] గోవు [illegible] లోపలర్థంబు [illegible] బడినది. క్రియకు - [illegible] లోపల [illegible] అవస్థానాన్మైన [illegible] లోపల [illegible] పల మైత్రుని సమర్థుండు. ఇట మైత్రుండు [illegible] త్వము సామాన్యధర్మంబును, మైత్రత్వంబు విశేషధర్మంబు [illegible] [illegible]

శబ్దంబుకంటె లోపలవర్ణకంబుగలిగె. పదుమూఁడవసూత్రంబులోను, ప్రకృతసూత్రంబులోను, నిర్ధారణంబు సమానంబైనను నిర్ధారపంచమిచోటున సామాన్యవిశేషధర్మస్ఫురణలేదు కావునఁ గంటె వర్ణకంబునకే కాని 'లోపల' వర్ణకంబునకుఁ బ్రసక్తిలేదని యెఱుంగునది. ఇచట సప్తమీవిభక్తియుం గలదు. ఉ. మనుష్యులయందు క్షత్రియుండు శూరుండు. తక్కుంగల యుదాహరణమ్ములకు నిట్టే పంచమీవిభక్తి గ్రహింపవలెను.

17—సూ. అధికరణంబునకు సప్తమియగు.

అధికరణంబు నా నాధారంబు ॥ ఔపశ్లేషికంబు వైషయికంబభివ్యాపకంబని యాధారంబు త్రివిధంబు ॥ ఘటమందు జలమున్నది - మోక్షమందిచ్ఛగలదు - అన్నింటియందీశ్వరుండు గలండు.

వ్యా—అధికరణార్థమందు సప్తమీవిభక్తి ప్రత్యయంబయిన 'అందు' అనునది కలుగును. (మూ-వ్యా) అధికరణంబన నాధారంబు (ఆశ్రయము) ఆధారము—'ఔపశ్లేషికము, వైషయికంబు, అభివ్యాపకంబు' అని త్రివిధంబులు. ఔపశ్లేషికంబనఁగా సంయోగ (కూడిక) సంబంధంబుతో నున్నది. దీనికి వ్యుత్పత్తి; శ్లేషంబునకు (సంబంధంబునకు) సమీపము శ్లేషంబు. తత్కృతంబౌపశ్లేషికంబు. వైషయికంబనఁగా విషయతా సంబంధంబు ప్రయోజనంబుగాఁగలది. విషయంబులనఁ బదార్థంబులు. విషయిభూతంబులు జ్ఞానేచ్ఛాకృతులు (ప్రయత్నము) ఇయ్యవి పదార్థంబులయందు విషయతా సంబంధంబుతో సంబంధించును. అభివ్యాపకంబనఁగా నేవస్తువు సర్వపదార్థంబును నాధారంబుగఁ జేసికొని వ్యాపించియుండునో యావస్తువుయొక్క యాధారంబు. ఔపశ్లేషికంబునకు—ఘటమందు జలమున్నది. ఇచట జలము సంయోగసంబంధంబుచే ఘటంబును నాధారంబుగాఁ జేసికొనియున్నయది కావున నౌపశ్లేషికాధారమున కుదాహరణము. 'చాపయందు మనుష్యుండు కూర్చుండెఁ' అనువాక్యంబులోఁ జాపలో నేకదేశంబందు మనుష్యుండు కూర్చున్నందున మనుష్యావయవంబు చాప యావత్తును నాధారంబుగాక యేకదేశంబే యాధారంబైనను నట్టియేకదేశసంబంధంబునకు మిగిలిన చాపసమీపస్థంబగుటచేఁ జాపయంతయు నాధారంబుగ భావింపఁబడి చాపశబ్దంబుపై సప్తమీవిభక్తి వ్యవహరింపఁబడుచున్నది. ఇట్లు ఘటంబున స్వల్పజలంబుండి తక్కిన యధికభాగము శూన్యంబుగా నున్నను జలసంబంధి ఘటభాగంబునకుఁ దక్కిన ఘట

భాగము సమీపస్థంబగుటచే యావత్తు ఘటంబును నాధారంబుగ నెంచం బడి లోకంబులో సప్తమీవిభక్తి వాడఁబడుచున్నది. కావున నౌపశ్లేషిక (ఏకదేశసంబంధ సామీప్యముచే నెన్నంబడిన విశిష్టాధారము) శబ్దంబనర్థసంజ్ఞ గలది యయ్యెను. వైషయికంబునకు—మోక్షమందిచ్ఛ గలదు. ఇచ్చట నిచ్ఛ విషయకపదార్థంబుగావున మోక్షంబును విషయతా సంబంధంబుచే నాధారంబుగాఁ జేసినారు. ఆధారవాచకమైన మోక్షశబ్దంబుకంటె సప్తమీవిభక్తి కలిగినది. అభివ్యాపకంబునకు—అన్నింటియందీశ్వరుండు గలఁడు. ఇచట సర్వపదార్థంబులను వ్యాపించి యీశ్వరుండున్నందున నభివ్యాపకాధారంబును దెలియఁ జేయు 'నన్ని' శబ్దంబుకంటె సప్తమీవిభక్తి కలిగినది.

18—సూ. ఉకారాంతజడంబునకు నవర్ణకంబగు.

ఘటంబున జలంబున్నది. దేవదత్తునకు మోక్షమునని చ్ఛగలదు.

వ్యా—ఉకారంబంతమందుఁగల జడవాచకశబ్దంబునకు 'న' వర్ణకంబువచ్చును. ఉ. ఘటంబునజలంబున్నది. ఇచ్చట ఘటంబుశబ్దం బుకారంబంతమందుఁగలజడవాచకంబు (జ్ఞానహీనమైనవస్తువు) గావున 'న' అనుసప్తమివచ్చెను. ఉ. దేవదత్తునకు మోక్షమున నిచ్ఛగలదు. ఇట మోక్షమను శబ్దంబుకారాంతజడవాచకంబుగావున దీనికంటె నవర్ణకంబుగలిగె. మూలసూత్రంబున 'జడంబునకు వర్ణకంబని, విధింపఁబడినది. జడపదార్థంబుకంటె నశబ్దంబుండుట యసందర్భము గావున జడవాచకశబ్దంబునకని లక్ష్యార్థంబూహింపవలయును.

19—సూ. విశేష్యంబునకుంబోలె విశేషణంబునకు లింగవిభక్తివచనంబులగు.

నందతనయుండు కృష్ణుండునాకుదిక్కు - దేవకీపుత్రుహరిని దలంతునెపుడు - శుభవిధాయులరామకృష్ణులభజింతు - భువనవంద్యారుక్మిణీభోగడుచుండు.

వ్యా.—విశేష్యంబునకుం జెప్పెడి విశేషణంబునకును లింగము, విభక్తి, వచనము, గావలెను. ఈ సంబంధమునందు కృష్ణుండు నాయకుండు. ఈవాక్యంబునందు కృష్ణుండు అనుకర్తృకు (అనుట), అనిపించి [illegible] నన్వయము. [illegible]యుండును, అనుపపన్నంబునకు కృష్ణుండు [illegible] వ్యాప్యంబునకు క్రియాన్వయంబు కాని ♦ సాక్షాదన్వయంబు లేదు కాని విశేషణంబునకైన [illegible] విభక్త్యాదులు ప్రాప్తింపక పోవునంతేగా నీసూత్రంబుచే నవి యప్రాప్యంబుగా విధింపబడినవి! దేవకీపుత్రుండగు హరిని [illegible] హరిని, అనునది [illegible] విశేష్యము, దీనికి విశేషణంబగు (దేవకీపుత్రుని), అనుశబ్దంబునకు (హరిని). అనుది విశేష్యంబు వ్యాప్యంబునం క్రియాన్వయంబే కాని సాక్షాత్తు (నుతింతు), అనుక్రియతో నన్వయంబు లేదను [illegible] నందునం గర్మకత్వద్వితీయావిభక్త్యాదుల ప్రాప్తి [illegible] నప్రాప్యంబుగా నీసూత్రంబుచేవి విశేషణంబైన దేవకీపుత్రశబ్దంబునకు గర్మకత్వద్వితీయావిభక్త్యాదులు బోధింపబడుచున్నవి. (శోభనధామములం [illegible] ములకు, ఇచ్చట [illegible] విశేషణమైన (శోభనధామములకు), అనుదానికి [illegible], అనుదానికి క్రియతో సాక్షాదన్వయంబు లేదనుకొన్నందునం బ్రకృతసూత్రంబుచే ద్వితీయావిభక్త్యాదులు విధింపబడెను. (భవ్యవసంధ్యమగుకైలాసంబునకు [illegible], ఇచ్చట [illegible] వాక్యంబులయందు విశేషంబునకు విభక్త్యాదికంబులు [illegible] విశేష్యంబులు [illegible] శబ్దార్థంబులచే నాటకు బొప్పబడు చుండగలదు. తే॥ గీ॥ భక్తవరిష్ఠుండయిన [illegible] స్వామి। గృష్ణుడయిన [illegible] ఇచ్చట విశేషణ విశేష్యంబులు రెండును క్రియాద్యైన [illegible] యింతుడ, అనుదానికే [illegible].

20—సూ. స్త్రీసమంబులగు విశేషణంబులయును సర్వనామంబు విశేషణంబులయు బహువచనంబున కేకవచనంబు బహుళంబుగానగు.

♦ శాస్త్రంబున నాలోచింపంగా విశేష్యంబునకుంబోలె విశేషణంబునకును కృష్ణుండు [illegible], [illegible] అని [illegible] యంబు కలదని యంగీకరింపకతీరదు. కావుననే గీర్వాణాదిభాషలలో విశేషణంబుల పైనింగూడం గారకవిభక్తి గలుగుచున్నది. కారకవిభక్తి పుట్టినపిమ్మట విశేషణవి శేష్యభావము కల్పింపబడెను,

మాటలు పెక్కేల - మాటలు పెక్కులేల - కులిశధారల్కుంఠితంబులయ్యె - ఇష్టమగుపదార్థములు - ఇష్టములగు పదార్థములు.

వ్యా— స్త్రీసమంబులగు విశేషణంబుల యొక్కయు, ముపర్ణకంబు కడపటంగలవిశేషణంబుల యొక్కయు, బహువచనంబునకు నేకవచనంబు బహుళంబుగ నగు. స్త్రీసమంబులనం బ్రథమైకవచనలోపంబుగలవి. ఈసూత్రంబునందు స్త్రీసమంబులును, ముపర్ణకాంతంబులును, [illegible] విశేషణంబులతో నిర్దేశింపంబడెను. ఇందులకుం బ్రమాణములు. క॥ తెలుగునఁ బ్రాతిపదంబులు। [illegible] బహువచనమునకు విస్పష్టముగా। నిలుచును విశేషణంబై। [illegible] నేకవచనము [illegible], సర్వల— క్రియా ప్ర 3 ల. క॥ జడపదబహువచనములకు। [illegible] విశేషణముల నేకవచనముల్। [illegible] కీర్తులు [illegible] [illegible] - 20 ల. ఈ. మాటలు పెక్కేల; మాటలు పెక్కులేల, ఇచ్చట పెక్కు, శబ్దము ప్రథమైకవచనలోపంబుగలది గావున స్త్రీసమంబు. ఇచ్చట మాటలు, అను బహువచనంబునకు విశేషణంబైన ప్రకృతిసూత్రంబు పూర్వసూత్రంబునకు (సూ 19) బాధకంబుకావున నేకవచనాంతంబై వికల్పంబుగ నుండవచ్చును. ముపర్ణకాంతవిశేషణంబునకు— కులిశధారల్కుంఠితంబయ్యె. కులిశధారల్కుంఠితంబులయ్యె" ఇచ్చట కుంఠితంబు, అనునది ముపర్ణకాంతంబు. (తత్సమపరిచ్ఛేదంబందలి నలువదిరెండవసూత్రంబుచే ముపర్ణకంబునకుం బూర్ణబిందుపూర్వకంబుపర్ణము విధింపఁబడెను) ఇచ్చట నేకవచనంబైనను ప్రకృతసూత్రంబున కులిశధారల్ అను బహువచనాంతంబునకు విశేషణంబు కావచ్చును. ఇష్టమగుపదార్థములు, ఇష్టములగుపదార్థములు, ఇట పదార్థములు, అను బహువచనాంతంబునకు ఇష్టము, అను నేకవచనాంతంబు ఈసూత్రంబుచేత విశేషణంబు కావచ్చును. మా॥ని॥ సురపతిసభఁజూడం [illegible] గుంఠితంబయ్యె దివ్యంబు। [illegible] సర్వదిక్పాలకాంత [illegible] ద్వేగంబునన్ [illegible]. భార- ఆది- 2ఆ. శా॥ [illegible]

స్త్రీ భూసురభూమీశ్వరాంబుజాక్షుల బాహుళ్య బహు| శ్రోత్రస్వర్భులనంఘుయంత్రాదిసతీకృతత్రోప్తక్షేత్ర గో యతీశ్వరముల్, ఆను- 2 ఆ.

21—సూ. కొన్నిచోట్ల నొకవిభక్తికి మఱియొక విభక్తి యగును.

సూర్యుండు గృహమును వెడలెను - గృహమునుండియని యర్థము|| వాఁడు వాహనమును దిగెను - వాహనమునుండి యని యర్థము|| వాఁడు సుఖమున్నాఁడు| సుఖముతో నని యర్థము - ఇత్యాదుల నెఱుంగునది.

వ్యా —కొన్నిచోట్ల నొకవిభక్తికి మఱియొక విభక్తి వచ్చును. సూర్యుండు గృహమును వెడలెను; వాఁడు వాహనమును దిగెను.— అనఁగా గృహమునుండియనియు వాహనమునుండియనియు నర్థము. ఇచ్చటఁ బంచమీవిభక్తికి బదులు ద్వితీయావిభక్తి వచ్చెను. వాఁడు సుఖమున్నాఁడు, వాఁడు సుఖముతో నని యర్థము. ఇచ్చటఁ దృతీయావిభక్తికిఁ బ్రథమ వచ్చెను. ఉ॥ నాకములకొప్ప [illegible] గని [illegible] సముద్ర ద్వీపవనప్రదేశములు వ్యాపకత నొప్పుచుండె సుఖముననుండెన్, భార-ఆది-7 ఆ. సీ॥ తే॥ గీ॥ ఎవ్వరికి నిట్టి సకలసంపదలుండఁగ [illegible] కామసుఖంబులందు రతియు దీర్ఘాయువుండు, భార-ఆది-7ఆ. సప్తమికిఁ బ్రథమావిభక్తి ప్రయోగము. ఉ॥ వ్రతములు లేనివారు నుపవాసపరాఙ్ముఖులైనవారు దు| ర్మతులు విహీన [illegible] గ్రమంబున, తీర్థములాడ నోపరు, భార-ఆర- 2 ఆ. (తీర్థములందు) తే॥ గీ॥ ఎలుఁగుననమ్ము లేసిన శరములు| నెఱకులాడినాను నిశితదివ్య| విశిఖతతులనట్లు చేసెనమానింపఁ| నిది యపూర్వవిహితం [illegible], భార-ఆర- 1ఆ. (నెఱకులందు) ఉ॥ [illegible] మోము [illegible] పురము గన్నంగ [illegible] భా- శల్య- 1ఆ. (మోమునందు) సీ॥ తే॥ గీ॥ [illegible] నాకమిచ్చిన, [illegible] భా-స్త్రీ-1ఆ. ([illegible])

శా॥ ప్రాణంబుల భయమున్ జ్జగించి [illegible] దీర్ఘమాత్రి [illegible] హరి-ప్రు-7 ఆ (చాటువందు) మా॥ కనుఁగొంటిం బరమేష్టిఁ గోటిసురసంఘంబేకతంబుంటఁగన్ హరి-ప్రు- 5ఆ. (సంఘమందు) క॥ అదియుఁగాక సేమమువచ్చి, రా- ఆర, కాం-2ఆ. (సేమమునందు) సీ॥ వినుకేవల ధీశ్వరుని కాత్మయుండు [illegible] మహాత్ముని వినయంబులకు ప్రైగులు పదిత్తి జనమందు సంవాదమునఁ బెచ్చె। జనయిత్రి చిమ్ముటలకు [illegible] జైమిని-8ఆ. (చిమ్మునందు) తే॥ గీ॥ పంకము నొరి జడిగఁబడి పట్టపలేవు। [illegible] కొరేగటిమన్నులందు, మను- 4ఆ. (పంకమునందు) ఇత్యాది ప్రయోగంబులందు నే ౹ఆ న్యస్యాశ్వ చిద్భవేన్నా॥ హాలంత- 41 సూ., అనుశబ్దానుశాసనుల సూత్రంబు సార్థకంబగుచున్నయది.

22—సూ. జనకంబుతో తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబు గానగు.

రాముఁడు వాలినొక్క కోలం గూలనేసె – కోలతోననియర్థము. లంకఁ గాఁగ కలంబు పుట్టె – లంకయందనియర్థము. బాహుళకంబుచే ప్రకార్యాంబు [illegible] తంబునకు బహుళత్వమునఁ దెయగు – అర్జునుండు శరాసనంబును బాణంబులను రూపుమాపె – బాణములచే ననియర్థము ॥ మీనంబు జలంబులనుండు – జలంబులందని యర్థము.

వ్యా— జనకవాచకశబ్దంబుమీఁద తృతీయావిభక్తికిని, సప్తమీవిభక్తికిని, ద్వితీయావిభక్తి బహుళంబుగానగును. తృతీయకు— ఉ. రాముఁడు వాలినొక్క కోలంగూలనేసె. ఇచ్చట కోలన్, అనునది ద్వితీయావిభక్తి. తృతీయావిభక్తికి వచ్చెను. కాఁబట్టి కోలతోనని యర్థమును జెప్పవలసివచ్చెను. సప్తమికి— లంకఁగాఁగ కలంబుపుట్టె, ఇచ్చట లంకన్, అనుచో ద్వితీయ సప్తమీవిభక్తికి బాధకంబాయెను. కాన నీద్వితీయకు [illegible] (ఇ) [illegible]

బుదంతంబునకు బహుత్వమందెయగు. వ్యా— బహుత్వగ్రహణంబుచేనీద్వితీయావిభక్తియు దంతశబ్దంబులకు బహువచనంబునందేయగును. ఉ. అగ్నిహుందు శత్రుసేనలను బాణంబులనురూపుమాపె, బాణంబులను బాణంబులచే ననియర్థము. ఇచ్చట బాణంబు, అనునది యుకారాంతంబు. దీనిపై బహువచనద్వితీయావిభక్తియే తృతీయాదివిభక్త్యలయర్థంబును, జెప్పునుగాని యేకవచనంబు తాదృశార్థంబును బోధింపలేదు. సప్తమికి— నిదానంబు జలంబులనుండు, ఇచ్చట జలంబులన్, అను బహువచనద్వితీయావిభక్తి జలంబులంగూర్, అను సప్తమ్యర్థంబునందు వచ్చెను. జలంబున్, అను ఏకవచనద్వితీయావిభక్తి జలమునందుర్, అనెడి సప్తమ్యర్థమందు రాదు. అజంతంబు తృతీయాసప్తములకును గొన్నింటి బహుత్వంబున ద్వితీయ గానంబడియెడి. తృతీయకు— సీ॥ గీ॥ అతని దర్శనస్పర్శనసనిరోధమున్న। ఘనతపస్తవచక్రవాకములవలను। నీజనసురేంద్రముకుంగు రింపొంగగనియె, హరి- ఉ- 7అ. (చక్రవాకములచేత) సీ॥ సీ॥ గీ॥ బలిమిఁ గొనినవారము పదివేల యొంటెలఁ। బెట్టికిరంగ నైరిభీకటుండు ఇచ్చెనిసులఁ సమితవాహినీపవహతిఁ। దల్లడిల్లుమంచు ధరణితలము, భార-సభా- 1ఆ. (ఒంటెలయందు) సీ॥ గీ॥ అనిననలుగాలివాన గోవును నరేశ। శబ్దములమంత్రములు లోకపావతిం గాంచ। నను మనుజుల విప్రుండు సమధికత్వ। భాజనములంద్రు వేదప్రపంచవిదులు, భార- శాంతి- 1ఆ. (మనుజులయందు) మొ.

23 సూ— ఉదంతజడంబుతృతీయకు ననర్థకంబగు.

రాముఁడొక్క— బాణంబున వాలింగూలనేసె — బాణముచేనని యర్థము.

వ్యా— హ్రస్వోకారాంబు వెనుపటఁగలజడవాచకశబ్దంబునొక్క- తృతీయావిభక్తికిన, ప్రత్యయంబువచ్చును. ఉ. రాముఁడొక్క- బాణంబున వాలింగూలనేసె. ఇచ్చట బాణంబు, అనునది జడవాచకశబ్దంబు. దీని తృతీయకు నాదేశంబుగ ననర్థకంబయ్యెను. బాణంబుననఁగా బాణంబుచేత నని యర్థంబు. కొండొకచో నుపంతంబగునజడవాచకశబ్దంబుమీఁది తృతీయకును న, వర్ణకంబు మాపట్టెడిని. ఉ. నీపువఁ

గిట్టి యేనుఁగున నేనుఁగుసైదుదు కాళినాగినో! నూపురగంగపోఁడునుడు, దా-
యు. కాం.

24 సూ— జడంబు ద్వితీయకుఁ బ్రథమ బహుళంబుగా నగు.

వాఁడు పశువులు దెచ్చె - వాఁడు పశువులను దెచ్చె॥ ఆకె సొమ్ములు దాల్చె ఆకె సొమ్ములను దాల్చె॥ వాఁడిల్లు వెడలె - వాఁడింటిని వెడలె॥ బాహుళకముచేఁ దృతీయాసప్తములను విశేషించిన ద్వితీయకుఁ బ్రథమ రాదు.

వ్యా— జడంబులగు శబ్దంబులయొక్క ద్వితీయావిభక్తికిఁ బ్రథమావిభక్తి బహుళంబుగాఁగల్గును. ఉ. వాఁడు పశువులు దెచ్చెను; (పశువులను దెచ్చెనని యర్థము.) ఇచ్చట పశువులు అనునది జడశబ్దంబుగాన ద్వితీయార్థంబునందుఁ బ్రథమవచ్చెను. వాఁడు పశువులను దెచ్చె, ఆకె సొమ్ములు దాల్చె; ఆకె సొమ్ములను దాల్చెను. వాఁడిల్లు వెడలె; వాఁడింటిని వెడలె. (ఇంటినుండియని యర్థంబు. సూ-21 సూ.) ఇత్యాద్యుదాహరణమ్ములయందు ద్వితీయార్థంబునందుఁ బ్రథమయని గ్రహింపవలెను. (మూలము) బాహుళకముచేఁ దృతీయాసప్తములను విశేషించిన ద్వితీయకుఁ బ్రథమ రాదు. వ్యా—బాహుళ గ్రహణంబుచేఁ దృతీయాసప్తమ్యర్థంబులయందు నిరూపించిన సూత్రంబుచేత విధింపఁబడిన ద్వితీయకుఁ బ్రథమరాదు. అనఁగాఁ గర్మార్థక ద్వితీయావిభక్తికే ప్రథమావిభక్తి వచ్చునుగాని కరణాద్యర్థకమైన ద్వితీయకుఁ బ్రథమరాదని నిష్కృష్టార్థము. (సిద్ధాంతము) వానినొక్కకోలం గూలఁజేసె, అనువాక్యంబులో కోలన్, అనెడి ద్వితీయావిభక్తి కోలతోన్, అని కరణార్థంబును జెప్పుచున్నది. లంకఁగలలంబుపుత్రి అనువాక్యంబులో లంకన్, అనిన ద్వితీయావిభక్తి లంకయందున్, అని యాధారార్థంబును (అధారార్థము) జెప్పుచున్నది, కాఁబట్టి యీయర్థద్వయంబును దెలుపునట్టి ద్వితీయావిభక్తికిఁ బ్రకృతసూత్రంబునఁ బ్రథమరాదు. ఈపరిచ్ఛేదంబులోఁ జెప్పిన సూత్రంబుచే సామాన్యంబుగాఁ గర్మార్థంబునందే ద్వితీయ విధింపఁబడినందున నట్టి ద్వితీయకే ప్రకృతసూత్రంబునఁ బ్రథమయని యెఱుఁగునది. కొన్ని యెడలఁ జడంబు ద్వితీ

యనును ప్రథమ కారకంబగియెడి. ఉ|| అనిలతనయుంబనుపుమనవుడు పనుపుమని విభుఁడు ... ప్రమ్మతిలో చినపరికాఁడువోలెఁ గరుసింహావతారమునికిల్లప్రమ్మతింమునె, భారత-ఆది ४आ. న|| కరినికరంబుతోఁ గదఁగి గర్వమునందై తనవారకేంద్రమా తక్కరదునులవీరుమీఁద సెనకొన్నవఁ బ్రసస్తకంబులకా, భారత-ఆది. (ననవారకేంద్రము | నదులు ... అని పాఠాంతరము) ఉ|| ... వ్రక్కతునుకమై ... మొక్క ... గట్టు ... ముకా, ... (... అని పాఠాంతరము.)

25 సూ—కాలాధ్వములకుం బ్రాయికంబుగాఁ బ్రథమ యగు.

వాఁడు నిన్న వచ్చె - వీఁడు నేఁడు వోయె - మాపు నిలుపుము - రేపు పొమ్ము - వారు క్రోశము నడచిరి - వీఁడామడ వోయెను.

వృ—కాలవాచకపదంబులకును, మార్గవాచకపదంబులకును, తఱచుగాఁ బ్రథమావిభక్తి యగును. కాలవాచకపదంబులకు—ఉ. వాఁడు నిన్న వచ్చె. నిన్నటిదినమందని యర్థము. ఇచ్చట 'నిన్న' అనునది కాలంబును దెలియఁజేయుచున్నది కావున సప్తమ్యర్థంబునఁ బ్రథమ వచ్చెను. వీఁడు నేఁడు వోయె. నేఁటిదినమందని యర్థంబు. ఇచ్చట 'నేఁడు' అనుదానికి సప్తమ్యర్థంబునఁ బ్రథమ కలిగె. 'మాపు నిలుపుము' సాయంకాలమందని యర్థము, ఈవాక్యంబునందు 'మాపు' అనుదానికి సప్తమ్యర్థంబునఁ బ్రథమ. 'రేపు పొమ్ము' ప్రాంతఃకాలమందని యర్థము. ఇందు 'రేపు' అనుదానికి సప్తమ్యర్థంబునఁ బ్రథమావిభక్తి. మార్గవాచకపదంబులకు—'వారు క్రోశము నడచిరి' క్రోశదూరమార్గమున నడచిరని యర్థము. ఇచ్చట 'క్రోశ' శబ్దంబు మార్గవాచకంబుగావున సప్తమ్యర్థంబునఁ బ్రథమ వచ్చెను. 'వీఁడామడ వోయెను' యోజనమాత్రమార్గంబున నడచెనని యర్థము. ఇచ్చట నధ్వవాచకంబైన 'ఆమడ' శబ్దంబధికరణార్థకప్రథమాంతము. ఇందులకుఁ గణచింతామణి: సూ|| కాలవాచకములు గడమున్న సప్తమి| ప్రథమగు

యను రాత్రి పవ్వళించె । దానఁగాల మెంతవానికిఁ బోరాదు। రేయినో యి పగలు వ్రేలవచ్చె,

26 సూ—సర్వనామసంఖ్యాభిధానతద్విశేష్యంబులయందె య్యది ముందుప్రయోగింపఁబడుదాని ద్వితీయాదులకుం బ్రథమ బహుళంబుగానగు.

అన్నిగుఱ్ఱములకు-అన్నింటికిఁగుఱ్ఱములకు-గుఱ్ఱములన్నింటికి-గుఱ్ఱములకన్నింటికి - సాహిణులుముప్పురు ॥ రెండుగుఱ్ఱములకు రెండింటికి గుఱ్ఱములకు - గుఱ్ఱములు రెండింటికి - గుఱ్ఱములకు రెండింటికి - సాహిణులునలుగురు ॥ లక్షగుఱ్ఱములకు - లక్షకుగుఱ్ఱములకు - గుఱ్ఱములు లక్షకు - గుఱ్ఱములకులక్షకు రవుతులు లక్ష॥ ఇత్యాదులెఱుంగునది.

వ్యా—సర్వనామంబును, దానివిశేష్యంబును, ఈరెంటియందు నెయ్యది ముందు ప్రయోగింపఁబడునో దాని ద్వితీయాదివిభక్తులకుఁ బ్రథమబహుళంబుగానగును. అట్లే సంఖ్యావాచకశబ్దంబును, దానివిశేష్యంబును, వీనిలో ముందు ప్రయోగింపఁబడు దాని ద్వితీయాదులకుఁ బ్రథమావిభక్తి బహుళంబుగానగునని భావము, సర్వనామవిశేష్యములకు—అన్నిగుఱ్ఱములకు అన్నింటికి గుఱ్ఱములకు, గుఱ్ఱములన్నింటికి, గుఱ్ఱములకన్నింటికి సాహిణులుముప్పురు. ఇచ్చట (అన్ని) శబ్దము సర్వనామము. (గుఱ్ఱములకు) అనునది విశేష్యము. వీనిలోఁ బ్రథమోదాహరణంబునందు సర్వనామంబైన (అన్ని) శబ్దంబు మొదటఁ బ్రయోగింపఁబడినది కావున (అన్నిగుఱ్ఱములకు) అని ప్రథమావిభక్తి యొకసారియును, వేఱొకసారి (అన్నింటికి గుఱ్ఱములకు) అనివిశేష్యంబులైన గుఱ్ఱములకుంబలె (అన్ని) శబ్దంబునకు షష్ఠీవిభక్తియును గలిగెను. రెండవయుదాహరణమందు విశేష్యంబులైన గుఱ్ఱములు సర్వనామంబునకు ముందు ప్రయోగింపఁబడి నందునఁ బ్రథమావిభక్తి యొకపర్యాయంబును, (అన్నింటికి) శబ్దంబునకుంబోలె గుఱ్ఱములకు అను, అనివష్ఠీ వేఱొకపర్యాయంబును, గల్గును. సంఖ్యావాచకతద్విశేష్యంబులకు—

రెండు గుఱ్ఱములకు: రెండింటికి గుఱ్ఱములకు — గుఱ్ఱములు రెండింటికి; గుఱ్ఱములకు రెండింటికి సాహిణులు నలుగురు. ఇచ్చట ప్రథమోదాహరణంబునందు సంఖ్యావాచకమైన 'రెండు' శబ్దంబు ముందు ప్రయోగింపఁబడినందున 'రెండు' అను ప్రథమావిభక్తి యొక పర్యాయంబును, విశేష్యంబులైన గుఱ్ఱములకుం బోలె 'రెండింటికి' అని షష్ఠీవిభక్తి వేఱొక పర్యాయంబును, గలిగె. రెండవయుదాహరణంబున సంఖ్యావాచకమైన 'రెండు' శబ్దంబునకు విశేష్యంబులైన గుఱ్ఱములు ముందుగఁ ప్రయోగింపంబడినందున 'గుఱ్ఱములు' అని ప్రథమావిభక్తి యొకసారియును, 'రెండింటికిన్' అని సంఖ్యావాచకంబునకుం బోలె 'గుఱ్ఱములకు' అను షష్ఠి యొకసారియును. గలిగె. లక్ష గుఱ్ఱములకు,— లక్షకు గుఱ్ఱములకు గుఱ్ఱములు లక్షకు; గుఱ్ఱములకు లక్షకు రవుతులు లక్ష. ఇచ్చట పైనిం జెప్పిన సంఖ్యావాచకవిశేష్యంబుల యుదాహరణంబుల పోలె లక్షణంబు సమన్వయింపఁ బడినది కావున నిచ్చటను నట్లే సమన్వయించుకోవలెను. పైని 'రవుతులు లక్ష' అనునపుడు సామాన్యవిశేషసంఖ్యావాచకంబునకు సమానాధికారణ్యంబు గానంబడినందులకు లక్ష్యంబులు అన్నియు సూ- 24- వ్యాఖ్యయందు నుదాహరింపఁ బడియె. కావున నచ్చటఁ జూచుకొనునది. (రవుతులనసంఖ్యవారని భావించుకొనునది.)

27 సూ.— ఒకానొకచో విశేషణంబులు షష్ఠ్యంతంబు ప్రథమ విభాషనగు.

సుగుణాభిరాముఁడు, రామునకు జోహారువానర్చెద - సుగుణాభిరామునకు జోహారువానర్చెద.

వ్యా— కొన్నిచోట్ల షష్ఠ్యంతవిశేషణంబులకుఁ బ్రథమావిభక్తి వైకల్పికంబు గానగును. ఉ. సుగుణాభిరాముఁడు రామునకు జోహారువానర్చెద; సుగుణాభిరామునకు రామునకు జోహారువానర్చెద. ఇచ్చట 'రామునకు' అనునది షష్ఠ్యంతవిశేష్యంబు

దీనికి విశేషణంబైన సురనాథారామశబ్దంబునకుం బ్రథమావిభక్తియును, విశేష్యంబు ననుసరించి షష్ఠీవిభక్తియును, బర్యాయంబుగా నయ్యెను. తే॥ గీ॥ భేదభేద్యకముల భేదంబు చెల్లును । పదవిభక్తి లింగవచనములకు । నొండు భేదకమున నుండును బ్రథమయు । [illegible] సూరికృతుల [illegible] విలోకించితే [illegible]. ఇందులకు సర్వలక్షణసారసంగ్రహావిభక్తిప్రకరణ [illegible] ॥ ప్రథితముగఁ గృతుల షష్ఠిం । బ్రథమావిశేషణము చెల్లుఁబడి [illegible] । [illegible] మున కొనయే పృథివిం [illegible] అను లక్ష్యంబు చూపఁబడె పారిజాతాపహరణంబులోనిది. ఉ॥ ఇట్టి నా । [illegible] గుణశ్రీపరిష్కృతమ్మైన సతుల్ పదియూలు వేలసకున్' అను లక్ష్యం బుదాహరింపఁబడెను. శ్రీసూర్యకవిగారు 'సతుల్ పదియూలువేలకున్' అను షష్ఠ్యంతవిశేషణంబు ప్రథమాంతమైనందులకు నుదాహరణంబుగా గ్రహించిరి. 'పదియూలువేలకున్' అను సంఖ్యావాచకంబునకు 'సతుల్' అనునది విశేష్యమే కాని విశేషణముకాదు. ఈయుదాహరణంబు సంఖ్యాభిధానతద్విశేష్యంబులకు నిదర్శనంబుగా నీయుదాహరణమాత్రముయొక్క సందర్భమునఁ జూపినచో రమణీయముగా నుండెను. క॥ అసం[illegible]సమయమునని । [illegible]మతీతాతిఘోర యుద్ధంబయ్యెన్ । రిపుభయదభుజుండగు భీష్మున । కపరిమితబలుండగు గౌరవాధిపునకున్' భార- భీష్మ — 2 ఆ. 'భీష్మునకు' కౌరవాధిపునకున్, అను షష్ఠీవిశేష్యంబులకు 'రిపుభయదభుజుండు, అపరిమితబలుండు' అను ప్రథమావిశేషణంబులు క్రమంబుగాఁ బ్రయోగింపఁబడెను. శా॥ [illegible]వ్యాజపవిత్రగోత్రవిమలాపస్తంబసూత్రుండు। ద్వ్యారాకేశవపుత్రుండు మారయకుఁ బుణ్యాచారభీమాంబకున్, వైజ. 1 ఆ. (మారయకు అను షష్ఠీవిశేష్యంబునకు 'భవుండు' అను ప్రథమావిశేషణము ప్రయోగింపఁబడెను) మ॥ అకలంకోప[illegible]స్వమ్ముండె[illegible] మా[illegible]కాసంతతికా । [illegible]గర్భాద్రప యోగముల జే సేవింప సిద్ధించెనం । [illegible]రిపు[illegible] వ్యక్తమైనోం । [illegible] గదాశ్రీత్రియుల్, మను — 2 ఆ. (ఇమ్మంతుకొందెను. అను షష్ఠీవిశేష్యంబునకు, [illegible] రామావారిపు[illegible], అను ప్రథమావిశేషణంబు ప్రయోగింపంబడెను.) సమాహార[illegible] ప్రథమాంతవిశేషణంబుగాఁ గొండొకచో

సమన్వయించు. క॥ నీపాపమువున రాజ్యము శ్రీపాండుతనూభవులకు నీకున్నభుజా । టోపభయంకరుఁడర్జును కోపానలమునఁబరి ముట్టిపోనదే నారికా, భార-ఉద్యో-1ఆ. ఉ॥ నీకు మాయెడఁగా । విగ్రహామేల సెయ్యమున విన్వుఁడు కౌరవరాజ బార్థివ । ప్రాగ్రసరుండు ధర్మసుతు పన్పినినీకు సలంస్యమిత్తుఁడీ, భార-ఆర-6ఆ. ప్రథమపద్యంబులో భుజాటోపభయంకరుఁడు, అనుప్రథమాంతము (అర్జునకోపానలము, అను షష్ఠీతత్పురుషంబులోని నేకదేశంబునులుప్తషష్ఠీకంబును నైనయర్జునశబ్దంబునకు విశేషణంబుగా నన్వయించుచున్నదిద్వితీయపద్యంబులో (పార్థివప్రాగ్రసరుండు, అను ప్రథమాంతంబు, ధర్మసుతుపన్పు అను షష్ఠీతత్పురుషంబులోని నేకదేశంబును, లుప్తషష్ఠీకంబును, నైనధర్మజాశబ్దంబునకు విశేషణంబుగా నన్వయించుచున్నది. ఇట్టివి పెక్కులు ప్రయోగంబులుగలవు ఇట్టిప్రయోగంబులుశాస్త్రదృష్టిచే నాలోచింపఁగాభ్రాంతిమూలకమైనవి కావని చెప్పవలయును. సమాసపరిచ్ఛేదంబులోఁ బ్రథమసూత్రంబుచే సామర్థ్యంబుగలపదంబులకు సమాసంబు విధింపఁబడినది. సామర్థ్యంబనఁగాఁబ్రత్యేకగృహీతంబులగునర్థంబుల కేకార్థీభావంబనియుఁ, బ్రకృతిప్రసిద్ధార్థంబులగు పదంబుల కేకార్థంబునందు వృత్తిసామర్థ్యంబనియు, వివరింపంబడియె. కనుక (అర్జునకోపానలంబు, అన్నసమాసంబులో నర్జునుండును, కోపాగ్నియు నిట్లు వేర్వేఱుగా నుండుపదార్థంబులు స్ఫురించుచున్నను నర్జునుండు కోపాగ్నికి విశేషణంబై కోపాగ్ని విశేష్యంబై విశేషణవిశేష్యభావంబున నర్జునసంబంధి కోపాగ్నియనెడి యఖండార్థంబు స్ఫురించుచున్నయది. లోకంబులో వేఱువేఱుగా నున్నతంతువు (దారములు) లనెడి బహుపదార్థంబుల నన్యోన్యము మేళగించినపిమ్మట వస్త్రమనెడి యేకపదార్థంబగుచున్నది. బహుసంఖ్యగానున్న యిష్టకలను (ఇటుకలను) నొంటొంటిపై దృఢంబుగాఁ జేర్చినపిదపఁ గుడ్య (గోడ) మనెడి యేకపదార్థంబు కలుగుచున్నయది. చిందఱవందఱలై భిన్నంబులుగానున్న శిరోజంబు లల్లిబిల్లికతో నల్లంబడినపుడు జడయనెడి యేకపదార్థంబు జనించుచున్నయది. తంతువులకుఁ బటంబ (వస్త్రము) నెడివ్యాజంబున, నేకార్థవ్యక్తి కలిగినపిమ్మట వేఱుగానున్న యింకొకతంతువునకుఁ బటాంతర్గతమైన తంతువుతోఁ గలియుట దుర్లభంబు. పరస్పరమిళితంబులైన యిష్టకలు కుడ్యంబనెడి వ్యవహారంబును బొందినపిమ్మట నట్టికుడ్యంబులోని యేకదేశభూతమైన యిష్టకతో వేఱొకయిష్టకకు సంబంధంబు దుర్లభంబు. శిరోరుహంబులు పరస్పరమే

శిరంబున వేణి (జడ) యైన యనంతరంబునఁబట్టి వ్యత్యంతర్భూతశిరోజంబులతోఁ బ్రవా దవశంబున దిగవిడిచిన యితరశిరోజంబు కాయుట దుర్లభంబు. అట్లే సమాసంబు నందుఁ బరస్పరభిన్నంబుగా నున్న పదార్థంబు లేకార్థీభావశక్తిచే నేకపదార్థంబుగా భావింపఁబడినపిమ్మటను నట్టిసమాసైక దేశంబైనయర్థంబుతో సమాసబహిర్భూతప దార్థంబునకు నన్వయంబు దుష్టంబు. కాన సంస్కృతభాషలో ఋద్ధస్య (సంపదగల) రాజమాతంగః (రాజుయొక్క యేనుఁగు), అన్న యుదాహరణమునందు షష్ఠీతత్పురుషాంతర్భూతంబైన ఋద్ధషష్ఠీవిభక్తికి రాజశబ్దార్థంబుతో ఋద్ధస్య, అనెడి షష్ఠ్యంతవిశేషణం బన్వయించుట దుష్టమైన యట్లు భూజానాసహయంకరుఁడు, అనువిశేషణంబు భుగ్నుకోపానలంబు, అనుసమాసంబులో నేకదేశవర్తియైనయగ్ని పదార్థంబుతో నన్వయించుటయు పార్థివప్రాగ్రసరుండు, అను విశేషణంబు ధర్మసు తుఁడన్నది, అనుసమాసంబులో నంతర్భూతంబైన ధర్మసుతపదార్థంబుతో విశేషణ భావంబున నన్వయించుటయు దుష్కరంబు. ఐనను సంస్కృతవ్యాకరణంబులో కేదారో దనంశాలీనాం; కేషాంశాలీనా మోదనమిత్యర్థః (ఏశాలిధాన్యము (వరిధాన్యము) యొక్క యన్నము?) సక్త్వాఢకమాపణీయానాం; ఆపణీయానాం సక్తూనా మాఢకమిత్యర్థః=(అంగడి యందలి పేలపిండియొక్క యాఢకము; = పరిమాణవిశేషము) ఇత్యాది స్థలంబుల లో శాలీనాం, అనెడి సమాసబహిర్భూతషష్ఠ్యంతంబునకు కేదారోదనం, అనెడి సమాసం బులో నంతర్భూతంబైన ఓదనం, శబ్దంబుతో నన్వయంబు కలిగినట్లులును; ఆపణీయా నాం. అనెడి షష్ఠ్యంతవిశేషణంబునకు సక్త్వాఢకం, అనెడి సమాసంబులో నేకదేశ వర్తియైన సక్తుపదార్థంబుతో నన్వయంబు సంభవించినయట్లులును, పైనిం జెప్పిన మహాకవుల తెలుఁగుప్రయోగంబులు క్వాచిత్కంబులై యుండవచ్చునని తెలిసికొన వది. విశేషణంబులయందుకే ప్రథమావిభక్తిగాక విశేషణంబుల ద్వితీయాదివిభక్తులను ప్రథమావిభక్తి మహాకవి ప్రయోగంబులఁ గాన్పట్టెడిని కావున నే యుదితము సూరకవీం ద్రుఁ డిట్లు లక్షణపద్యంబును రచియించుచున్నాఁడు. కII అనఘను క్రియతోఁ బొసి యుఁ। దగు పెక్కువిభక్తులం బ్రథమయెందును భక్తగణనయమానవిస్తుం।దగజాది ప్రకృతి దిశలనలమెననంగన్, కవిసంశయవిచ్ఛేదము. ప్రయోగము - త- చII ఆహీనబాహుబల పారఘురుల్ మఘుకటభాగ్ధి । త్యపసుల నెల్లఁ బ్రముద్యమునె, నిర్గ-గ్మ, ఇన్యు

త్యపకులనెల్ల, అనెడిద్వితీయాంతవిశేష్యంబునకు ఘనుల, అను ప్రథమావిశేషణముప యోగింపఁబడియె. ఉ॥ పూనిప్రతిజ్ఞ చేసి కృతపుణ్యుఁడు లక్ష్మణుతోడ జెల్మియుఞ్ భార- ఆర-7ఆ. క॥ మాతండ్రి పరాశరసుతు| చేతంబలరించె ననుజ్ఞకులపరత్రా| పేతుఁడగుధర్మతనయుఁడు| ప్రీతినొందంబడియె బంధుబృందయుతముగన్, భార-ఆశ్ర-1ఆ. క॥ నీదుకులమ్మునకుఁ బగ్రంబతో సమునిరాక్షసముగదుపడపాడగుము నృపకులోత్తమయు, డర్జునుతోడను| గాదనక రణంబుసేయఁగా నేకనుఁడే, భార-ఆది-6ఆ. (నృపకులోత్తముఁడగు నర్జునుతో, అనిపాఠాంతరము) క॥ తండ్రీ ఘనోత్కచుఁడు మా|తండ్రి గలుగఁగాద తల్లిద్రౌపదితోడన్| చంద్రములహరిదీశ్వరులైన- సంద్రములాగుడఁ దెచ్చెగంధమాదనమునకున్,. జైమి-1ఆ. పైపద్యంబులయందు లక్ష్మణుతోడన్, పరాశరసుతుచేతన్, అర్జునుతోడన్, ద్రౌపదితోడన్, అను తృతీయాది విశేష్యంబులనుఁ గ్రమంబుగా కృతపుణ్యుఁడు, తండ్రి, నృపకులోత్తముఁడు, తల్లి, అను ప్రథమావిశేషణంబులు ప్రయోగింపఁబడియె. అనేకోబలపతి విశేష్యవిశేషణానాం ప్రథమాస్యాత్, అనిన నన్నయభట్టారకునిసూత్రంబులో విశేషణానాం, అన్న బహువచనసామర్థ్యంబుచే నొక్క షష్ఠ్యంతవిశేష్యంబునకే ప్రథమాంతంబు విశేషణంబుగానుండుట గాక తక్కినకొన్ని షష్ఠీతరవిభక్త్యంతంబులకుఁ గూడఁ బ్రథమాంతంబులు విశేషణంబుల నుండవచ్చుననియు సీ॥ గీ॥ ఆద్యుఁడు హిరణ్యగర్భనందనుండతండె, ఆము-3ఆ. అనిన పవితాపితామహాని వచనము నిర్మూలమనియు, సప్తమ్యంతవిశేష్యంబునకుఁ బ్రథమాంతంబు విశేషణంబు కూడదనియుఁ జెప్పెను.

28 సూ.—భవత్యర్థవ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథమయగు.

అగు మొదలగునవి భవత్యర్థములు ॥ విద్యాశాలియగుపురుషుని సకలజనులు సన్మానింతురు ॥ భూతదయాపరులగు మహాత్ములకు శ్రేయంబుగలుగును ॥ అతిమానుష మత్యద్భుత మతిదుష్కరమయిన కేశవార్జునకృతి.

వ్యా—'అగు', 'అవు', 'ఐ', (భూతార్థకవిశేషణంబులు) అయిన, 'ఐన' (భూతార్థకవిశేషణంబులు) కాని, (వ్యతిరేకార్థకవిశేషణము) ఇత్యాది భవత్యర్థకంబులచే (విశేష్యంబులతో) నెడపఱుపంబడిన విశేషణంబులకుం బ్రథమయగు. ఉ. విద్యాశాలియగుపురుషుని సకలజనులు సన్మానింతురు., ఇట 'విద్యాశాలి', అను విశేషణంబు 'పురుషుని; అను ద్వితీయాంతవిశేష్యంబునకు సంబంధించియున్నందున ద్వితీయాంతంబు కావలసియున్నను 'అగు', అనిన భవత్యర్థకధాతుజవిశేషణంబుతో వ్యవహితంబగుటంజేసి ప్రథమావిభక్త్యంతంబైయుండె. 'అగు', అనుభవత్యర్థకంబులేనియపుడు 'విద్యాశాలిని పురుషుని సకలజనులు సన్మానింతురు' అని ద్వితీయాంతంబుగ నుండును. ఇట్లే 'భూతదయాపరులగు మహాత్ములకు శ్రేయంబు గలుగును; అతిమానుషమత్యద్భుతమతిసుప్రసిద్ధమయిన కేశవాఖ్యసంసృతి' ఇత్యాదిస్థలంబులయందు నీసూత్రముచేతం బ్రథమావిభక్తి విశేషణంబులకు గలుగుటఁ దెలిసికొనునది.

29 సూ.—భవత్యర్థకంబువ్యవహితవిశేషణంబునకును దానిముందువిశేషణంబులకయిపదంబును బహుళంబుగానుప్రయుక్తంబగు.

అతులుఁడయియప్రమేయుఁడౌ హరినిఁగొలుతు

వ్యా—భవత్యర్థకంబులైన 'అగు' 'ఔ' శబ్దంబులు విశేష్యంబునకు నవ్యవధానంబుగఁ బూర్వమందున్న విశేషణంబులపైనను. ఎడముగానున్న విశేషణంబులపై 'అయి' 'ఐ' అనుక్త్వార్థకావ్యయంబులు ప్రయోగింపఁబడును. ఉ. అతులుఁడయియప్రమేయుఁడౌ హరినిఁగొలుతు ఇందు 'హరిని', అను విశేష్యంబునకు 'అప్రమేయుఁడు', అనునది సమీపవిశేషణంబుగావున దానిపైని భవత్యర్థకమైన 'ఔ' అనునది ప్రయోగింపఁబడె 'అతులుఁడు' అను విశేషణంబు హరికి దూరవర్తియగుటంజేసి దానిపై 'అయి', అనునది చేర్పంబడియె.

30 సూ.—అయిపదానుప్రయోగంబులేనిచోఁ దుదివిశేషణంబునకేనివిశేషణంబులన్నింటికేని మీఁదసముచ్చయార్థంబువిభాషం బ్రయోగింపఁబడు.

ఆద్యుఁడప్రమేయుఁడునగు హరినిఁగొలుతు ॥ ఆద్యుఁడు నమేయ గుణుఁడునౌ హరినిఁగొలుతు ॥ ఆద్యుఁడప్రమేయుఁడునగు హరినిఁగొలుతు

వ్యా—'అయి' అనుపదము దుత్థవిశేషణంబుపైఁ జేర్పనియప్పుడు తుది విశేషణంబునకుఁగాని, విశేషణంబులన్నింటికిఁగాని సముచ్చయార్థకశబ్దంబు విభాషగా యోజింపఁబడును. ఉ. ఆద్యుఁడప్రమేయుండునగు హరినిఁగొలుతు ఇయ్యెడ 'ఆద్యుఁడు' అనువిశేషణంబుకంటె 'అయి' పదంబు మానంబడినందునఁ దుదివిశేషణంబైన అప్రమేయుఁడు, అనుదానికి సముచ్చయార్థకంబైన 'ను' శబ్దంబు చేర్పంబడినది. 'ఆద్యుఁడునమేయగుణుఁడునౌ హరినిఁగొలుతు' ఇచ్చట నన్నివిశేషణంబులకును సముచ్చయార్థక 'ను' శబ్దంబు చేర్పఁబడియె. 'ఆద్యుఁడప్రమేయుఁడగు హరినిఁగొలుతు' ఈవిధి వైభాషికంబు గావున నీయుదాహరణంబునందు విశేషణంబులలో దేనికిని సముచ్చయార్థక 'ను' శబ్దంబు చేర్పంబడలేదు.

(31) సూ.—ధాతుజవిశేషణవ్యవధానంబునవిశేషణంబులన్నింటికయిపదంబను ప్రయుక్తంబగు.

ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యొసంగెడు దేవుని నభినుతింతు ॥ ఇచట మఱియుం బ్రయోగవైచిత్ర్యంబుగలదది ప్రయోగంబుల నెఱుంగునది.

వ్యా—విశేష్యంబునకుఁ దద్ధాతుజన్యార్థకవిశేషణంబు వ్యవధానంబుగాఁ బూర్వంబందుండినచోఁ దక్కినవిశేషణంబు లన్నింటిపైని 'అయి' పదంబు చేర్పంబడు: ఉ. ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యొసంగెడు దేవుని నభినుతింతు. ఇచ్చట 'ఒసంగెడు' అను క్రియాజన్యవిశేషణంబుతో విశేషణవిశేష్యంబు లెడవెట్టఁబడుచున్నవి కావున 'ఆద్యుఁడు, అప్రమేయుఁడు, అఖిలసేవ్యుఁడు' అను విశేషణంబులన్నింటికిని 'అయి' అనుపదంబు చేర్పంబడియె. (మూలము) ఇచ్చట

మఱియుం బ్రయోగవైచిత్ర్యంబుగలవని ప్రయోగంబుల నెఱుంగునది. (వ్యా) ప్రయోగవైచిత్ర్యంబునా సూత్రంబునం జెప్పినరీతిగా 'అ', వదంబు ఎల్లవిశేషణంబులకును ననుప్రయుక్తంబుగాక కొన్నివిశేషణంబులకును, గడపటివిశేషణంబునకును, ననుప్రయుక్తంబుగాఁగఁ గవిప్రయోగంబులు గ్రంథంబులయందుఁ గలవు కావున 'ఆద్యుఁడు నప్రమేయుఁడు నఖిలనేతృఁడునైన యీసంగమదేవుని సభనుతింతు ఇత్యాది ప్రయోగవైచిత్ర్యంబు లుండవచ్చునని భావంబు.

32 సూ.—భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమయగు.

రాముఁడువచ్చుట - రాముఁడురాఁగా లక్ష్మణుఁడుగాంచె - రాముఁడువిల్లందినం ద్రిలోకంబులాకులంబులగు - రాముఁడు పట్టినప్రతిన వారింపందరంబుగాదు.

వ్యా—భావంబనఁగా ధాత్వర్థము. ధాత్వర్థమందుఁ గ్రియాపరిచ్ఛేదంబులోని ముప్పదియైదవసూత్రంబుచే 'ట', వర్ణకంబును. ముప్పదియాఱవసూత్రంబున 'కజి', వర్ణకంబును, ముప్పదియేడవసూత్రమ్ముచే వ్యతిరేకభావంబున 'మి' ప్రత్యయంబును, విధింపఁబడినవి. కావునఁ బైనిం జెప్పిన టవర్ణకాదులు భావార్థకంబులు. ఆదిశబ్దంబుచే నలువదవసూత్రంబుచే నయిన భావలక్షణార్థంబుసంబంధి 'నుఁ', వర్ణకంబును, నలువదియొకండవసూత్రంబుచేనయిన క్త్వాంత 'న', వర్ణకంబును, నలువదిరెండవసూత్రంబులోని 'డు', వర్ణకంబును, నలువదిమూఁడవసూత్రంబులోని భూతార్థక 'న' వర్ణకంబును, ఇత్యాదిప్రత్యయంబులూహించుకొనునది. ఈప్రత్యయాంతశబ్దంబులతో నన్వయించిన కర్తకుఁ బ్రథమావిభక్తి గలుగును. ఉ. రాముఁడువచ్చుట, ఇచ్చట 'ట', వర్ణకాంతవచ్చుధాతువుతో రామునకు నన్వయంబుకానఁ బ్రథమవచ్చెను. సంస్కృతభాషలో నిట్టి భావార్థకతిఙంతస్థలంబులోఁ గర్తకుఁ దృతీయయగును. రాముఁడువచ్చుట = రామేణాగమ్యతే. ఇట్లు సంస్కృతాంధ్రభాషల శైలిం జేసి కొన్నిచోటులఁ బ్రయోగభేదంబు చూపఁబడె. ఉ. రాముఁడు రాఁగా లక్ష్మణుఁడు గాంచె, ఇచ్చట 'రాఁగ', అనునది నజివర్ణకాంతము. ఈశబ్దంబునకుఁ గ్రియాపరిచ్ఛేదంబందలి నూటపదునేనవసూత్రంబుచే

ఁనుజి, వర్ణకాంతంబైన యగుధాతు వనుపయుక్తంబుకాఁగా ఁరాఁగా, అనురూపం బునిష్పన్నంబాయె. ధాత్వర్థంబైన నచ్చు క్రియకు రాముఁడు కర్తగావున రామశబ్దంబు-కంటెఁ బ్రథమావిభక్తి కలిగెను, ఉ. రాముఁడు విల్లువిఱిచెను త్రిలోకంబు లాకులంబగు, ఇచ్చట ఁఅందినఁ, అనెడి నవర్ణకాంతంబునకు రాముఁడు కర్తగాఁబట్టి ప్రథమవచ్చెను ఉ. రాముఁడు పట్టినప్రతిన వారింపఁదరంబుగాదు, ఇచ్చట ఁపట్టిన, అనెడి క్త్వవర్థక నవర్ణకాంతశబ్దంబుయొక్క యర్థంబునకు రాముఁడు కర్తగావున నచుకటికిఁ రామ శబ్దంబుకంటెఁ బ్రథమవచ్చెను. ఁవానిచేతఁ అందరాని ఫలములు వినకల్లె, ఇట డువర్ణకాంతంబైనతోఁ తేంమధాతువుయొక్క యర్థంబునకు జంబ్రుఁడు కర్తగావున జాబిలిశబ్దంబుకంటెఁ గర్త్రర్థమ్మగు ప్రథమావిభక్తి కలిగెను. ఇట్లు:—రాముఁడు వంచకమును ఫు, రాముఁడుమంచిమి, ఇత్యాదులం బ్రథమ యూహ్యంబు.

33 సూ.—ప్రథమాంతంబులగు యుష్మదస్మద్విశేషణంబులకే కత్వంబున వు-నులును బహుత్వంబున రు-ములునంతాగమంబులు ప్రాయికంబుగనగు.

వ్యా—యుష్మదస్మచ్ఛబ్దంబులైన నీశబ్ద నాశబ్దవిశేషణంబులు ప్రథమావిభక్త్యంతంబులైనయపుడే యేకవచనంబునఁ గ్రమంబుగా నీశబ్దవిశేషణంబుపై వువర్ణాగమంబును, నాశబ్ద విశేషణంబుపై నువర్ణాగమంబునునగు. బహువచనంబున నీశబ్దవిశేషణంబుపై రువర్ణాగమంబును, నాశబ్దవిశేషణంబుపై మువర్ణాగమంబును, దఱచుగాఁ గలుగును.

34 సూ.—ఈయాగమంబులు పరంబగుచుండ పుమత్వంబున కత్వంబగు.

నీవుధన్యుఁడవు - నేనుధన్యుఁడను - మీరుధన్యులరు - మేము ధన్యులము ॥ ఇకారంబుమీఁది పుమువు ప్రథమావిభక్తుల యుత్వంబున కిత్వంబగునను సూత్రముచేత వుములకిత్వంబగు - నీవుసుకృతివి - నేను

సుకృతిని-ఆర్తిహరుండవౌ నినుఁ గొల్చెదను ॥ గర్వగరిష్ఠుండవగుదువన్న
మీరలు పెద్దలు-ఇత్యాదులు ప్రాయికగ్రహణముచే రక్షితంబులయ్యె.

వ్యా—పైనిం జెప్పిన (వు, ను, రు, ము, శబ్దాగమంబులు పరమైనప్పుడు విభక్తి యొక్క- యుత్వంబునకు నత్వంబాగలుగును, (నీవు ధన్యుండవు, ఇచ్చోట నీవు + ధన్యుండు. ఇట్లుండ ధన్యుండనునది 'నీవు, అనిన యుష్మచ్ఛబ్దార్థంబునకు విశేషణంబు గావున, పై ముప్పదియాఱవ సూత్రంబుచే డుమంతకంబుపై పువర్ణాగమంబు గలిగి, నీవు ధన్యుండువు, అని ప్రథమంబున నయ్యెను. పిమ్మట ముప్పది నాలుగవ సూత్రంబున పువర్ణాగమంబునకు, పూర్వంబునందుండిన డుమంతోకారంబునకు నత్వంబుగలుగ (నీవు ధన్యుండవు, అయ్యె. ఇట్లు (నేను ధన్యుడను, మీరు ధన్యులరు, మేము ధన్యులము, ఇత్యాదులందుఁ పైసూత్రంబులచేఁ బ్రక్రియాంశంబులూహింపఁదగును. "చ॥ భరతకుల ప్రసిద్ధులరు భాసురశస్త్రమహాస్త్ర విద్యలం। గరము ప్రసిద్ధులై పరఁగు గాఁకము శిష్యుల రిట్టి మీరుదు।ష్కరముగ నూతిలోఁబడిన" భార-ఆది- క॥ మీరును గుంతియు సహాపరి। వారమహామాత్యభృత్యవర్గులరై నా। నారాజ్యలీలతోఁ జని। సారమతిం జేయుఁడందు సతతోత్సవముల్, భార-ఉద్యో సీ॥ నడుమువడియును నీవు వాయువాసవుల శక్తులు ధరియించిన దుర్జయులరు, భార-శాంతి (మూలము) ఇకారంబుమీఁది వు, ను, వు క్రియావిభక్తుల యుత్వంబున కిత్వంబగునను సూత్రముచేత వుమును కిత్వంబగు. ఉ. నీవు సుకృతివి నేను సుకృతిని; ఆర్తిహరుండవౌ నినుఁ గొల్తునంబుజాక్ష వ్యా—సుకృతిశబ్దంబికారాంతంబు. దీనిపై వునువర్ణాగమంబులు ముప్పదినాల్గవ పురుషంబులయందు రాఁగా "సుకృతి + వు, సుకృతి + ను" అయ్యె పిమ్మట ఇకారంబుమీఁది, అను పైనిం జూపిన తత్సమపరిచ్ఛేదంబునందలి యిరువదియాఱవ సూత్రంబుచే వానికి నిత్వంబువచ్చి (సుకృతివి, సుకృతిని, అని యిట్టి రూపంబులయ్యె ఆర్తిహరుండవౌ నినుఁ గొల్తునంబుజాక్ష, ఆర్తిహరుండవు ఇయ్యెడి (నిను, అనిన యుష్మదర్థంబునకు విశేషణంబుగాన నీపరిచ్ఛేదమందలి ముప్పదియాఱవ సూత్రంబుచే పువర్ణాగమంబును ముప్పదినాలుగవ సూత్రంబుచే డుమంతోత్వంబునకు నత్వంబునుగలుగును (మూలము) గర్వగరిష్ఠుండవగుదు వన్న; మీరు పెద్దలు; ఇత్యాదులు ప్రాయికగ్రహణముచే రక్షితంబులయ్యె (వ్యా) పై ముప్పదియాఱు ముప్పదినాలుగు సూత్రంబులచే (గర్వగరిష్ఠుండవగుదువన్న, మీరు పెద్దలరు' ఇట్లు ప్రాప్తింపఁ పై ముప్పదియాఱవ సూత్రంబులోఁ బ్రాయికగ్రహణంబుచేఁ గ్వచిత్తుగా నాగమపూర్ణ్యంబుగా నుండవచ్చునని తాత్పర్యము. చ॥ నరమునఁ బుట్టితి

భరతవంశముఁ జొచ్చితి నందుఁ బొందుచుఁ | నరుననుఁ గోడలైతి జననాథ్యులఁ బొందితి నీతివిక్రమ | స్థిరులగు పుత్రులం బడసితి సన్నుతాజన్ముల ప్రాపుఁ గాంచితిన్ | సరసిజనాభ యిన్నిటఁ బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్' భార. ఉద్యో. 3ఆ. శా|| కృపాణూన్యంచత్సై గోముఖ| వ్యాఘ్రుఁబంచితియకాక నీవు బుసివే యూహాపితర్కింపఁగన్' కవులషష్ఠము. మ|| జయలక్ష్మీధవుఁడైన నీవు నగహాత్మన్ మాఙ్యభోగంబుల| న్నియు నర్పించితి' జైమిని భారతము. మ|| జననంబొందితి సుగ్రహరినిధనా సర్వోపజాటంబుపై | జనుతేప్రాప్తుఁ బరిశంససేయ సవతంసంబైతి' శకుంతలాపరిణయము (పిల్లలమర్రి పీరన్న ప్రణీతము) క|| ఏనీకు నొకటి చెప్పెద| దానవులమున్ను దివిజులను సవధ్యుం| డైననినుబోఁటివాఁడే మానవుల జయింప విక్రమమునం గలడే, ఉత్తరరామాయణము. తే|| గీ|| అధికతాపపరీతాత్ముఁడైన నాకు| నెట్లునచ్చితి' నైషధము. సీ|| గీ|| రంభనసుగొంచె యోపరిరాట్టులార | వత్సలత మీరు మీ కేల వట్టుదయ్య| పరముని రాష్ట్రుఁడైన నా పజ్ఞుగని | కటుకటా సౌఖ్యజలరాశిఁ గాశిఁ బాసి' కాశీఖండము. మ|| వారిక్రుపంగిపితావిభాసవి| ప్రకమహనీయుఁడైన ననుసర్వగుణోత్తమమూర్తి. ఉత్తరరామాయణము.

35 సూ.—అదిశబ్దంబునకు వునులు పరంబులగునప్పుడును, సంబోధనంబునందును, దానయను నాదేశంబగు.

నీవు చిన్నదానవు - నేను చిన్నదానను - ఓచిన్నదాన.

వ్యా.—అది, అనుశబ్దంబునకు మధ్యమపురుష వువర్ణకంబును, ఉత్తమపురుష నువర్ణకంబునుఁ బరంబగుచుండఁగా 'దాన, అనునది యాదేశంబగు. సంబోధనంబునందుంగూడ నీయాదేశంబు గలుగును. ఉ. నీవు చిన్నదానవు. ఇచ్చట 'నీవు చిన్న + అది + వు' అనియుండ 'అది, అనుదానికి 'దాన' అనునది యాదేశంబయ్యె. నేను చిన్నదానను' ఇచ్చట 'ను, అను నుత్తమపురుషైకవచనము పరంబగుచుండ అది అనుదానికి దానశబ్దాదేశంబు కలిగె. 'ఓచిన్నదాన' ఇచ్చటఁ గూడ సంబోధనయం దాదేశంబు కలిగెను.

36 సూ.—అన్యయుష్మదస్మత్కార్యంబులం దుత్తరోత్తరంబు బలీయంబు.

వాఁడును మీరును ధన్యులరు ॥ మీరును నేనును ధన్యులము.

వ్యా—ప్రథమ మధ్యమోత్తమ పురుషంబులకొన్యంబులను లోకప్రాచో సమావేశంబు గలిగినప్పుడు క్రమంబుగాఁ బరకార్యంబు ప్రబలంబు. అనఁగా నేకవాక్యంబులోఁ బ్రథమ మధ్యమ పురుషంబులకు సమావేశంబు గలిగినప్పుడు క్రియావిభక్తి మధ్యమ పురుషంబుతో నేకీభవించును. మధ్యమోత్తమ పురుషంబులకు నేకవాక్యంబులో సమావేశంబు కలిగినప్పుడు క్రియ యుత్తమపురుషమై యుండునని తాత్పర్యము. ఉ. 'వాఁడును మీరును ధన్యులరు', ఈవాక్యంబునందు 'వాఁడును' అను తచ్ఛబ్దంబును బట్టి ప్రథమపురుషంబును, 'మీరును' అను యుష్మచ్ఛబ్దంబును బట్టి మధ్యమపురుషంబును, ప్రాప్తించుచుండఁ బ్రకృతసూత్రంబుచేఁ గ్రియావిభక్తి మధ్యమపురుషంబుతో నన్వయించినది కావున ముప్పదిమూఁడు ముప్పదినాలుగు సూత్రంబులచేఁ 'రు', శబ్దాగమత్వంబులు గల్గి 'ధన్యులరు', అనురూపంబగును. 'మీరును నేమును ధన్యులము', ఈ వాక్యంబునందు మధ్యమపురుషోత్తమపురుషంబులున్నందునఁ గ్రియావిభక్తులవిధికి సంశయంబు రాఁగాఁ బ్రకృతసూత్రంబున నుత్తమపురుషకార్యంబు ప్రబలంబై ముప్పదిమూఁడవసూత్రంబుచే ముశబ్దాగమంబును, ముప్పదినాల్గవసూత్రంబున నత్వంబును, గల్గినవి. వ్యాఖ్యానంబునఁ జాలోచింపఁగా 'వాఁడునుమీరును ధన్యులరు', అనువాక్యంబునందు 'మీరును', అనిన యుష్మచ్ఛబ్దార్థంబునకు 'వాఁడును', అనినతచ్ఛబ్దార్థంబును బ్రథమాంతంబగుటవలనను, బ్రథమాంతంబు శాస్త్రంబునం జేసి కర్తగానుండుటవిధియౌటవలనను, కర్తకుఁ గ్రియాన్వయ మావశ్యకమగుటవలనను, 'వాఁడును' అనినతచ్ఛబ్దార్థంబునకుంగూడఁ గ్రియతో నన్వయంబు తప్పక యుండవలసియున్నది. కావుననే ధన్యత్వము యుష్మదర్థంబునందు సంబంధించినట్లే తచ్ఛబ్దార్థంబునందుంగూడ నన్వయించుచు, 'మీరును ధన్యులరు, వాఁడును ధన్యుఁడు', అని స్ఫురించుచున్నది, అందున 1 వాఁడును 2 మీరును 1 ధన్యుఁడు, 2 ధన్యులరు, ఇట్లుండ 'రామునూ', అనిన బహువచనాంతమైన యుదాహరణంబునందుఁ బక్షాంతరంబున నామశబ్దంబులను లోపించిన యేకశబ్దంబే శేషించినయట్లుగా 'ధన్యులు' అనిన ప్రథమపురుషంబు లోపించి 'ధన్యులరు' అనినమధ్యమపురుషంబు శేషించినదనియును, భాషాపరిచ్ఛేదంబున తెలుంగులోఁ బ్రథమపురుషమధ్యమపురుషంబులకు సముచ్చయంబున మధ్యమపురుషంబునకు నేకశేషంబు గలుగుననియు, మధ్యమోత్తమ పురుషంబులకు సముచ్చయంబున నుత్తమపురుషంబునకు

సముచ్చయంబు గలుగుననియు, నూహింపవలయును. మ॥ అవమాన్యుఁ డీ సభలోన మాన్యుఁడని సౌహార్దంబునం గౌరవస్థవిర పేర్కొన నిన్నుఁ బాండుతనయుల్ దప్పంగఁ బూజించిరి యవ్వివేకాస్పదులైన పాండవులు మోహాంధుండు భీష్ముండు గోశవనీవుం గడఁగుండు నాకు నెదురై సంగ్రామరంగంబునన్' భార. సభా. 2 ఆ. అను పద్యంబునందు 'నవివేకాస్పదులైన పాండవులు నడఁగుదురు: భీష్ముండు నడఁగును గాని నీవు నడఁగుము' అని పాండవభీష్మకృష్ణులు మువ్వురును గ్రియాశబ్దైక్యంబు స్ఫురింపుచున్నది. ఇటఁ బ్రథమపురుషంబు లోపించి మధ్యమపురుషంబున కేకశేషంబు గలిగినది. తక్కిన పురుషంబులు లోపించినట్లు నడఁగుదురు, అనిన బహువచనంబే తెలుపుచున్నది. ఇట్టి పురుషంబుల సమావేశంబున సంస్కృతభాషకును, ఆంధ్రభాషకును, గొంచెము సాదృశ్యంబున్నందున బాలవ్యాకరణంబులో నుదాహరింపఁబడిన తెలుఁగు వాక్యంబులు సంస్కృతంబులోనికి మార్చి చూపంబడుచున్నయవి. 'వారును మీరును ధన్యులరు' దీనికి సంస్కృతము 'యూయం ధన్యాః' అని యుండును. త్యదాదీనామిథస్సహోక్తౌ యత్పరం తచ్ఛిష్యతే, అను సాంస్కృతిక వ్యాకరణంబునఁ బై వాక్యంబులోని 'యూయం, అను రూపంబు, తేచ(వారును) యూయంచ(మీరును)=యూయం (వారును,మీరును), అను నర్థంబుం గల రూపంబగును. త్యద్ శబ్దంబు మొదలైన శబ్దంబులకు నన్యోన్యము సహవాసంబు గలిగినప్పుడు త్యదాదిగణంబులోఁ బాఠక్రమంబున నేది శబ్దంబు పరంబో యది శేషించి తక్కిన యది లోపించునని యర్థము. త్యదాదులు—త్యద్, తద్, (వాఁడు,అది) యద్ (ఎవఁడు,ఏది) ఏతద్, ఇదం, అదస్ (వీఁడు,ఇది) ఏక, ద్వి, (ఒకటి,రెండు) యుష్మత్ (నీవు) అస్మత్ (నేను) భవత్ (నీవు), అను నీయవి ద్విశబ్దంబు వఱకేకాక భవచ్ఛబ్దము వఱకు నీ వార్తికంబులోఁ ద్యదాదులని వ్యవహరింపఁబడుచున్నవి ఈశబ్దార్థంబులకు సముచ్చయంబు సంభవించినప్పుడు పైగణపాఠంబులోఁ జూపిన క్రమంబున నేశబ్దంబు పరమో యది శేషించి తక్కిన శబ్దంబులు లోపింగు. 'యూయం' అనునపుడు 'తేచ, యూయంచ(వారును, మీరును) అన్న వృత్తి పైనిం జూపఁబడెను. ఈ వృత్తిలోఁ దచ్ఛబ్దార్థంబును, యుష్మచ్ఛబ్దార్థంబును, మిళితంబులై యున్నయవి. పైగణపాఠంబులోఁ దచ్ఛబ్దంబు తరువాత యుష్మచ్ఛబ్దంబు పఠింపబడినందునఁ బూర్వోక్త సూత్రంబుచేఁ దచ్ఛబ్దంబు లోపించి యుష్మచ్ఛబ్దంబు శేషించినది. ఇట్లు 'యూయం' అనిన యుష్మచ్ఛబ్దంబు శేషించినప్పటికి నా రూపంబునకే 'వారును మీరును, అను నర్థంబు చెప్పికొనవలయును. అనఁగాఁ

దచ్ఛబ్దంబు లోపించినను దాని యర్థంబుమాత్రంబు లోపింపక యేకశేషవృత్తిలో నిమిడి యున్నయది. ఇట్లు సంస్కృతంబులో 'తేచ యూయంచ' అనుసుబంతంబులకు నేకశేషము గలిగినప్పుడు పరమైనయుష్మచ్ఛబ్దంబే మిగిలినప్పటికిఁ దచ్ఛబ్దార్థము పోని యట్టులు తెలుంగుబాసశైలిం జేసి 'వారును మీరును ధన్యులగు' అను వాక్యంబులోఁ దచ్ఛబ్దాది పర్యాయంబులైన 'వారును మీరును' అనువానికి నేకశేషంబు గలుగక వాని విధేయవిశేషణంబులకును, వాని క్రియలకును, నేకశేషంబు సంభవించి యర్థముపోనని గ్రహింపవలయును. పైతెలుంగువాక్యంబులో 'ధన్యులగు' అన్నది విధేయవిశేషణంబు. పైసంస్కృతవాక్యంబులో 'యూయం' అనునప్పుడు 'తేచ(వారును)' అన్న యర్థంబిమిడియున్నట్టులే 'ధన్యులగు' అన్నప్పుడు 'ధన్యులు' అనిన ప్రథమపురుషంబిమిడి యున్నయది యనియు, సాంస్కృతభాషాశైలిం జేసి ప్రథమపురుష మధ్యమపురుష సమావేశంబున మధ్యమపురుషంబు శేషించుననియు, మధ్యమపురుషోత్తమపురుష సమావేశంబున నుత్తమపురుషంబునకు నేకశేషంబు గలిగి మధ్యమపురుషంబు లోపించుననియు, లోపించిన పురుషంబులయర్థంబు శేషించిన పురుషంబులలోనే యిమిడి యుండుననియు గ్రహింపనది. కావుననే పైచిన్నయసూరికృతసూత్రంబులో 'ఉత్తరోత్తరకార్యంబులు బలవన్ని' చెప్పంబడినందునఁ బ్రథమాదిపురుషంబుల యర్థంబులు, నిర్బాధంబుగ స్ఫురించునని తోఁచుచున్నది. ఇఁకను మీరును మేమును ధన్యులము, అను తెలుంగువాక్యంబునకు 'వయంధన్యాః' అన్న సంస్కృతవాక్యంబు పర్యాయంబగు (పైవాక్యంబులోని) 'వయం=యూయంచ, వయంచ' (మీరును మేమును), అనిన యస్మచ్ఛబ్దంబునకేనే యుష్మచ్ఛబ్దార్థ మేకశేషవృత్తిచే గ్రహింపబడుచున్నయది. 'ధన్యాః' అనునట్టి ధన్యశబ్దార్థంబునందు లోపించిన యుష్మచ్ఛబ్దంబునొక్క యర్థంబునకు సమన్వయించుచున్నది. (పైవాక్యంబులోని) 'ధన్యాః'= ధన్యాశ్చ ధన్యాశ్చ (ధన్యులగు, ధన్యులము), అని యేకశేషవృత్తిచే నుభయశబ్దార్థంబులకును సమన్వయించును. 'వయం ధన్యాః, యూయం ధన్యాః, అనువాక్యంబులలో లోపించిన యుష్మచ్ఛబ్దార్థతచ్ఛబ్దార్థంబులను సమన్వయించుటకై 'ధన్యాః' అను దానిం గూడ నేకశేషంబైనయట్టులు 'వారును మీరును ధన్యులగు, మీరును మేమును ధన్యులము' అనిన ధన్యశబ్దంబునొద్ద నేకశేషవృత్తి యున్నదనియు, వాక్యంబులో శ్రుతంబులైన పైరేఖానిర్దిష్టతచ్ఛబ్ద యుష్మచ్ఛబ్దార్థంబులతో సమన్వయించుననియు గ్రి

హించునది. ఇక నేక శేషవృత్తిచే బహువచనాంతక్రియలు కాక యేకవచనాంతక్రియ గలిగిన యీక్రింది మహాకవిప్రయోగంబుల వాక్యాంతరంబు చేసికొని పురుషవిపరిణామం (మార్పు) బొందించుకొనవలయును. ఉ. విప్రనులుండె. వెల్వడుము వేగ నునీవును నీనిషాదియుఁ గాఁ, భా. ఆది - ౨ఆ. క. మనకొప్పగు సంజయుఁడే|తనియుపదేశంబు పట్టి ధర్మసుతున్ మనుమ|యని నాశ్రయింపవలయు యతనిఁ బొందిన బ్రదుకుదీవుద ముల్ సుతులుఁగాఁ, భా. ఉద్యో. ౨ఆ. ఉ. నేను నా|పేరయు నాడినట్టిపని నిర్వంకలతోఁ హరి ఉ. ౮ఆ. ఉ|| నా|| ఎలుగులుగా పలుగనిన్నుదుం బుచునాళ్ల|నేండ్రు రాఘవుండు నీవు నన్న|దవ్యభూమిలంపు దక్కింప నేఁడు|జానకి నెట్టు లోంటి విడిచెదనిన, జైమి. ౮ఆ. ప్రథమవాక్యంబునందు వెల్వడుము, అను నేకవచనాంతంబు నిషాదియుఁ గాఁ అను దానితో నన్వయించుటకై వెల్వడునది, అని విభక్తి విపరిణామంబున వాక్యాంతరంబు బొందించుకొనవలయు, ఇట్టి పైనిం జూపిన తక్కుంగల యుదాహరణముల యందును తమ్ములు సుతులు, ఇత్యాదిప్రథమాంతంబులు విభక్తి వచనంబుల విపరిణామంబున నాక్షిప్తంబైన బ్రదుకుదురు, ఇత్యాది క్రియలతో వాక్యాంతరంబున నన్వయించునని యెఱుంగునది.

ఒకానొకరు యుష్మదస్మదర్థంబులకును, అన్యార్థంబులకును, వాక్యంబున సమావేశంబు గలిగినప్పుడు క్రియలకు యుష్మదస్మదర్థంబులే కర్తలగునుగాని యితరంబు కర్తలుకావని చెప్పిరి. అయ్యది న్యాయ్యంబు. సర్వపురుషంబులకు సమావేశంబులోఁ బ్రథమపురుషంబుకంటె మధ్యమపురుషంబును, దానికంటె నుత్తమపురుషంబును, బ్రబలంబైనందునఁ క్రియలా యాయాపురుషవిశేషంబులు గలవియైనను యుష్మదస్మదర్థంబులకంటె నన్యంబులకు కర్తలతో సామానాధికరణ్యము సంభవించుట యాశ్చర్యంబు. అన్వయింపని చో వాక్యంబునకు ననన్వయాపత్తి గలిగి వాక్యదోషంబు సంఘటిల్లును. కావున నే యుష్మదస్మదర్థంబులే కాక తక్కినవి కర్తలైనప్పుడును క్రియ యేకవచనంబులో నుంచిన కొన్ని కవిప్రయోగంబులు గలవు. ఇట్టి యేకవచనాంత క్రియతోను; కర్తల నేకులను సంఘటించినచో భిన్నవాక్యంబు చేసికొని సమన్వయించుకొనవలయును. క. తనరెడుఁజేసిన యర్థంబొరుఁ|డనఘా యుదియొట్లు

చెప్పుమని యడిగినఁ జెప్పనివాఁడును సత్యము చెప్పనివాఁడును ఘోరనరకపంకమునఁ బడుక్, భార-ఆది- 3ఆ. ఇత్యాదులయందు కానవలయును. కర్తలు బహువు గానుండి క్రియ బహువచనంబునందున్నచో నిత్యంబు. ఉదా. బలసంపన్నుఁడునయి శత్రునకు బలహీనుఁడు ధనము కోలుపడినయతఁడు ప్రచ్ఛిన్నద్రవ్యుఁడు నగుచుఁ గాముఁడు | కలచిత్తుఁడు నిద్రలేక యుందురధిపా!, భార- ఉద్యో- 3ఆ. గిర్వాణభాషయందును గర్తృబహుత్వంబున్నను క్రియ యేకవచనంబులో నుండుట గలదు. శ్లో. జయత్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః, రామాయణము. సుందరకాండ. 42 సర్గ. (అతిబలుండైన రాముఁడును లక్ష్మణుండును జయించెను) శ్లో. పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః, పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః, మహాభారతస్థ భీష్మపర్వఘటిత భగవద్గీత-ప్రథమాధ్యాయము. (కృష్ణుండు పాంచజన్యంబును అర్జునుండు దేవదత్తంబును, భీముండు పౌండ్రంబను శంఖంబును, బూరించెను) శ్లో. సఖా గరీయాన్ శత్రుశ్చ కృత్రిమః, మాఘము. 2 సర్గ. 36 శ్లో. (కృత్రిమశత్రువును, కృత్రిమస్నేహితుండును, బలీయుండు) శ్లో. సుతేన భాతి లభేత ప్రతాపేన మహీపతిః, కవల యానంతము దీపకాలంకారము. (చంద్రునిచేత నేసఁగుచున్నయది, ప్రతాపము చేత రాజును ప్రకాశించును.)

37 సూ— ఏకవాక్యంబునందొకానొక్కచోటఁ దక్క సర్వపదంబులు క్రమనిరపేక్షంబుగం బ్రయోగింపంబడును.

పూర్వమిది పరమిదియను నియమమపేక్షింపక వాక్యమందెల్ల పదంబులు వలచినట్లు ప్రయోగింపందగును - ఏనిప్రభృతిశబ్దములు కొన్ని నియమసాపేక్షంబులయియుండు - గాలిచల్లగావీచెను - వీచెనుచల్లగాగాలి - చల్లగాగాలివీచెను - వీచెనుగాలిచల్లగా - గాలివీచెనుచల్లగా - చల్లగావీచెనుగాలి.

వ్యా— వాక్యంబునందు నొకానొకపదంబుతప్ప నన్నిపదంబులు సాపేక్షముతరు

వాని నిష్టమే ప్రయోగింపవలయునని యిటువంటి నియమము నావశ్యకంబుగాకుండు. వాక్యంబునందుఁ బదంబులు వాక్యార్థంబు చెడకుండునట్లుగా యథేచ్ఛం బ్రయోగింపవచ్చును. (సూత్రము) పూర్వోక్తనియమము నపేక్షింపక వాక్యమునఁ బదంబులు వలచినట్లు ప్రయోగింపఁబడును. (వృత్తము) (వ్యా) ఏని ప్రకృతిశబ్దంబులు కొన్ని నియమసాపేక్షంబులయి యుండు; 1. గాలి చల్లగా వీచెను 2. వీచెను చల్లగా గాలి 3. చల్లగా గాలి వీచెను, 4. వీచెను గాలి చల్లగా 5. గాలి వీచెను చల్లగా 6. చల్లగా వీచెను గాలి.

వ్యా—ప్రకృతిశబ్దంబుచేత 'పోలెన్', 'వలెన్', 'అట్లు', 'అయ్యెను', 'పొంటెన్', ఇత్యాది పదంబులు నియమం బపేక్షించి ప్రయోగింపఁబడు. అనఁగా ఏని, శబ్దాదులు తమయర్థంబే పదంబుల యర్థంబులతో నన్వయించునో యాపదంబులయొద్దనే వచనకావ్యమందు గాని పద్యకావ్యమందుఁ గాని ప్రయోగింపఁదగును కాని తమయన్వయం బాకాంక్షించు పదార్థంబులను దూరంబునఁ బ్రయోగింపఁబడఁ గూడదు. ప్రథమోదాహరణంబునందు 'వీచెను' అనుశబ్దంబునందలి క్రియావిభక్తిచే నాకాంక్షితంబైన 'గాలి' అనుకర్త 'వీచు' క్రియతో నన్వయించుచున్నయది. కానఁ గర్తకును, క్రియకును సాన్నిధ్యనియమంబు ప్రాప్తించుచుండఁగాఁ బదార్థంబులకు వ్యవధానంబున్నను దోషంబు లేదనుటంజేసి 'చల్లగా' అను క్రియావిశేషణంబు 'గాలి', 'వీచెను' అనుశబ్దంబులకు మధ్యగానున్నను దోషంబులేదు. ద్వితీయోదాహరణంబునందుఁ గ్రియ మొదలనుండినను 'చల్లగా' అను క్రియావిశేషణంబు క్రియాకర్తల మధ్యనుండి యర్థము నొసంగుచున్నను దోషంబు లేదు. తృతీయోదాహరణంబునందు 'చల్లగా' అనునది క్రియావిశేషణంబుగాఁబున 'వీచెను' అనుక్రియయొద్ద నుండుట యావశ్యకంబైనను దూరస్థితివలన వాక్యంబనర్థకంబుగాదు. చతుర్థోదాహరణంబునందుఁ గూడఁ గర్తనుముందే క్రియయున్నను 'చల్లగా' అనుక్రియావిశేషణంబు దూరస్థంబైనను నశాస్త్రీయంబుగాదు. పంచమోదాహరణంబునందు విశేషణంబు విశేష్యంబునకు ముందుండుట యావశ్యకంబుగాఁబున 'చల్లగా' అనుక్రియావిశేషణంబు 'వీచెను' అనుదానికి ముందుండుట యుక్తంబు. ఇటం గ్రియ తరువాత నున్నను గుణంబే. షష్ఠోదాహరణంబునఁ గర్తకుఁ బూర్వంబునఁ గ్రియయున్నను సరసంబె. సంస్కృతభాషయందుం బలె నాంధ్రభాషయందును వాక్యంబున నన్వయక్రమంబు నపేక్షించి పదంబులు ప్రయోగింప నత్యావశ్యకత లేమిగనుకనే 'వ్యవహితాశ్చసర్వేస్యుః' అని వన్నయభట్టారకపండితాగ్రేసరుండు సూత్రంబు రచియించెను.

ప్రసర్వశబ్దంబులను వాక్యంబు నవ్యవధానావ్యవధానంబుల నపేక్షింపనవసరంబు లేక యథేష్టం బుగాఁ బ్రయోగింపనగునని పైసూత్రార్థము) శ్లో. వ్యవధానంచ సాధుస్యాత్కారకాద్యంత భాగయోః। మధ్యభాగే తత్ప్రయోగో నసాధుహృదయంగమం' వాక్యార్థంబునకు విఘాతంబుసేయక యర్థంబును బ్రకాశింపఁ జేయునట్టి వ్యవధానంబు సమీచీనమే యనియుఁ గ్రియా ప్రయోగంబు కర్తృకారకంబులకుఁ బ్రథమమునఁ గాని కడపటఁగాని యుండవలెననియు, కర్తలమధ్యను క్రియను ప్రయోగించినచో వాక్యంబు నిరర్థకంబగుననియు, వైయాకరణాచార్యులు నన్నయభట్టారకసూత్రంబును గొంత స్పష్టపఱచుచున్నారు. 'నడచె నేనుఁగు గుఱ్ఱము; ఏనుఁగు గుఱ్ఱము నడచెను' అని కర్తృద్వయంబునకు మొదటనైనను గడపటనైనను గ్రియ ప్రయోగింపవలెనుగాని 'ఏనుఁగు నడచెను గుఱ్ఱము' అని కర్తల మధ్యను గ్రియాప్రయోగము సాధువుకాదని వృషపఱుమను నహోబలపతి నన్నయభట్టారకసూత్రంబును వివరించెను. ప్రౌఢవ్యాకరణంబున 'వాక్యార్థజ్ఞానంబునకు నాసత్తియు, (పదంబుల యాసన్నత) యోగ్యతయు, ఆకాంక్షయు, నావశ్యకంబు'లని చెప్పంబడియె. ఇట్టు లక్షణాచార్యులలో నొక్కొక్కరు నన్నయభట్టారక సూత్రంబును శక్తివంచన లేకుండ వివరించిరి. మదీయాభిప్రాయం బేమనఁగా వాక్యార్థజ్ఞానంబునకు నాసత్తి యోగ్యతాకాంక్షా తాత్పర్య జ్ఞానంబులు నాలుగును సహకారులుగా నుండవలయును. కావుననే, శ్లో॥ ఆసత్తిర్యోగ్యతా కాంక్షా తాత్పర్యజ్ఞానమిష్యతే కారణం సన్నిధానం తు పదస్యాసత్తిరుచ్యతే। పదార్థే తత్ర తద్వత్తా యోగ్యతా పరికీర్తితా। యత్పదేన వినా యస్యాననుభావకతా భవే। దాకాంక్షా వక్తురిచ్ఛా తు తాత్పర్యం పరికీర్తితం' అని సిద్ధాంత ముక్తావళియందు సుదాహరింపఁబడెను. అట్టి యాసత్తి యోగ్యతాకాంక్షా తాత్పర్య జ్ఞానంబులు శాబ్దబోధంబునకు (వాక్యార్థజ్ఞానంబునకు) సహకారికారణంబులు. ఏపదార్థంబుతో నేపదార్థంబునకు నన్వయము వీక్షింపఁబడునో యట్టి పదార్థంబులకు నితరపదార్థంబుతో వ్యవధానంబు లేకుండుట యాసత్తి యనంబడును. ఉ. దేవదత్తునిచేతఁ బక్వాన్నము భుజింపఁబడెనన్నచో నిందు 'దేవదత్తునిచేత' అనెడి పదార్థంబునకు 'భుజింపఁబడెఁ' అను పదార్థంబుతో నన్వయంబు వీక్షింపఁబడినది. ఇట్లు పరస్పర మన్వయాపేక్షకలిగిన దేవదత్త పదార్థంబునకును భుజింపఁబడును యనుపదార్థంబునకును నడుమ 'పక్వాన్నము' అనుపదార్థంబు వచ్చి వ్యవధానంబు గలుగఁజేయుచున్నది కావున నీవా

క్యంబాసత్తి లేనియందున నిదర్శనంబు. [illegible] యను వాక్యం బుంట న్యాయ్యంబు. ఇట్లుండవలసిన దానికి [illegible] బడినను అనెడి వేఱొక యనన్వితపదార్థంబు [illegible] వాక్యంబును న్వర్థమొనరించుచున్నయది. కాన నాసత్తి లేని [illegible] గ్రహింపంజనదు. 2. ఒకపదార్థంబుతో వేఱొక [illegible] సంబంధంబు యోగ్యతయనంబడును. ఉ. [illegible]. ఈవాక్యంబున నగ్నిచేఁ దడుపుట యను [illegible] యోగ్యతాకారణంబు లేనియది. కాన నిట్టివాక్యం బుపయోగింపం దగదు. 3. [illegible] వేఱొకపదంబునకు నన్వయజ్ఞానంబు గలుగఁజేయునో [illegible] నపేక్షాసంబంధంబాకాంక్షయనంబడు. ఉ. [illegible] మిత్రుని [illegible]. ఈ వాక్యంబున 'రాజానకు' అ[illegible] నన్వయజ్ఞానంబు లేదుగాన [illegible]ను. 'రాజానకు' అనుచతుర్థ్యంతంబు [illegible] 'మిత్రుని దెచ్చె' అనువాక్యంబులోని మిత్రశబ్దంబుతోఁ [illegible] గాదు. కాఁబట్టి రాజమిత్రశబ్దంబులను నన్వయింపఁగల వాక్య[illegible]. రాజమిత్రుఁడని యుద్దేశించుకొని యిట్టివాక్యంబు ప్రయోగింపవలయును. 4. [illegible] శ్రోతకుఁ దెలియ వలెనని యుచ్చరింపఁబడు [illegible]. ఈ [illegible] దీసికొని రమ్ము (భోజనప్రకరణంబందలి వాక్యంబు) [illegible] సత్వంబును, లవణంబును ఉభయంబును సర్థమనసు [illegible] ప్రకరణము [illegible]ండనును గాని యశ్వంబును దీసికొని [illegible]. అట్టి వాక్యార్థజ్ఞానంబునకుఁ బ్రేరేపించునవి [illegible] గుణంబులు. బాలవ్యాకరణంబులోఁ [illegible] బ్రయోగింపంజను' అని వక్కాణింపంబడినను [illegible] పదవ్యవధానంబు లేకుండఁ బూర్వోక్తాసత్త్యాదికారణచతుష్టయంబు [illegible] గాంచునుండవలయును. ప్రసంగవశంబున వాక్యస్వరూపంబు విషయమై [illegible] నిర్వచించి ప్రదర్శింపంబడియెను.

ఇది కారకపరిచ్ఛేదము.

సమాసపరిచ్ఛేదము

సమాసంబులం గూర్చి తెలియఁజేయు భాగంబు సమాసపరిచ్ఛేదంబనంబడును.

1 సూ — సమర్థంబులగు పదంబు లేకపదంబగుట సమాసంబు.

పృథగర్థంబులగు పదంబు లేకార్థీభావంబు సామర్థ్యంబు - పృథక్ప్రసిద్ధార్థంబులగు పదంబు లేకార్థ [illegible] సామర్థ్యము.

వ్యా — సమర్థంబులనఁగా సామర్థ్యము గలిగిన పదంబులు. సామర్థ్యంబు వ్యపేక్షయనియు, ఏకార్థీభావంబనియు, ద్వివిధంబు. వ్యపేక్షాసామర్థ్యంబు వాక్యంబునందును, ఏకార్థీభావసామర్థ్యంబు సమాసంబునందును, వైయాకరణులచే నంగీకరింపంబడినది. [illegible] సమాసమునం గీకరింపం బడుచున్నది. తమ [illegible] (ఆకాంక్ష) వలన నన్యోన్యంబును సంబంధంబు వ్యపేక్షాసామర్థ్యంబనంబడును. ఉ. దేవదత్తునియొక్క గురువు. ఈవాక్యంబునందు 'గురువు' అను [illegible] దేవదత్తునియొక్క గురువని యాకాంక్ష కలిగి నపుడు 'దేవదత్తునియొక్క' అను పదార్థంబు సమాధానంబుగా సమర్పింపఁబడుచున్నది కావున దేవదత్తపదార్థంబునకును, గురుపదార్థంబునకును నన్యోన్యాపేక్షవలన సంబంధంబు కలుగు. [illegible] వ్యపేక్షాసామర్థ్యంబు. ప్రకృతి [illegible] నన్యోన్యంబును విశేషణ విశేష్యభావంబున [illegible] ఏకార్థీభావసామర్థ్యంబు. ఉ. దేవదత్తుని గురువు. ఈసమాసంబున 'దేవదత్తునకు, గురువునకు' అనిన రెండు పదార్థంబులు గలవు. దేవదత్తుని [illegible] గురువని యర్థంబగుచున్నందున గురువు విశేష్యంబు [illegible] దేవదత్తుఁడు విశేషణంబుగా [illegible] ఏకార్థంబుగా భావింపఁబడినప్పుడును, [illegible] (పదంబులు) మూఁడు నన్యోన్యంబుని

చెనంగొని వేఱియను నెపంబున నేకపదార్థంబుగా భావింపఁబడి నట్టులును, దేవదత్త గురుపదార్థంబులు రెండును విశేషణ విశేష్య సంబంధంబుచేనన్యోన్యంబును మిళితంబులై దేవదత్తసంబంధిగురువని యఖండార్థంబుగా భావింపఁబడును. వాక్యమునందంగీకరింపఁబడిన వ్యపేక్షాసామర్థ్యంబుగాక సమాసంబునందు నేకార్థీభావంబని వేఱొకసామర్థ్యంబంగీకరించుటకుఁ గారణంబేమన నాకర్ణింపుము 'సుందరుండు దేవదత్తునియొక్క గురువు' అనిన వాక్యంబునఁ బైనిం జెప్పిన ప్రకారంబున దేవదత్తగురు పదార్థంబులకు వ్యపేక్షా సామర్థ్యంబు గలదుగదా! ఈవాక్యంబున 'సుందరుండు' అనిన విశేషణంబు దేవదత్తున కన్వయించి సుందరుఁడైన దేవదత్తునియొక్క గురువని తోఁచుచో సౌందర్యము దేవదత్తునకుఁ గలంపఁబడును. (ఏకార్థీభావంబును గూర్చి కారకపరిచ్ఛేదంబునందలి 27 సూత్రంబునొద్ద విస్తరంబుగ వ్రాయఁబడె) 'సుందరుఁడు దేవదత్తునిగురువు' అనిన స్థలంబున దేవదత్తుని గురువనఁగా దేవదత్తసంబంధిగురువని యఖండార్థముగా (ఏకార్థముగా) భావింపఁబడినందున 'సుందరుఁడ'నిన విశేషణంబు గురువుతో నన్వయించుంగాని షష్ఠీతత్పురుషంబులో నేకదేశవర్తియైన దేవదత్తునితో నన్వయింపదు. ఇఁకను 'పార్థివ| ప్రాగ్రసరుండు ధర్మసుతు పన్పిరి నీపనలంపస్యము' భార-అర-6ఆ. 'భూజా|టోపభయంకరుఁ డర్జునకోపానలము' భార-ఉద్యో-1ఆ. ఇత్యాది స్థలంబులయందు 'ధర్మసుతు పన్పు' అనిన సమాసంబులో నేకదేశవర్తియైన ధర్మసుతునితో 'పార్థివ ప్రాగ్రసరుండు' అనిన విశేషణంబును 'అర్జునకోపానలంబు' అనిన ద్వితీయోదాహరణంబులో నంతర్భూతంబైన యర్జున పదార్థంబుతో 'భయంకరుఁడు' అనిన విశేషణంబును నెట్టులన్వయించెనని శంకింపరేని యట్టిప్రయోగంబులు గతికగతికంబులగుటంజేసి క్వాచిత్కంబుగాఁ బ్రయోగింపఁబడునని కారకపరిచ్ఛేదంబునందలి యిరువదియేడవ సూత్రంబువివరించు తఱిని విస్తరంబున నిరూపించి యంగీకరింపఁబడియె. కనుకనే పైని సమాసంబునందుఁ గొందఱకు నేకార్థీభావంబును, వ్యపేక్షయును నుభయంబును నుండునని చూపఁబడె. ఇట్టి యుదాహరణంబులందు నేకార్థీభావంబేకాక వాక్యంబున నుండునట్టి వ్యపేక్షాసామర్థ్యముకూడ నంగీకరింపఁబడినందున 'పార్థివ ప్రాగ్రసరుండు, ధర్మసుతునియొక్క-పన్పు' ఇత్యాది వాక్యంబులందు 'పార్థివప్రాగ్రసరుండు' ఇత్యాది విశేషణంబులు ధర్మసుతునితో నన్వయించినట్టులు 'పార్థివ ప్రాగ్రసరుండు, ధర్మసుతుపన్పు' అనిన సమాసస్థలంబునందుంగూడ విశేషణంబు వ్యపేక్షా

సామర్థ్యంబున నుండవచ్చును. పైని వివరించినయేకార్థీభావంబునే మూలంబులో 1 పృథగ్భూతంబులగు నర్థంబుల కేకార్థీభావంబుసామర్థ్యంబనియు, 2 పృథక్ప్రసిద్ధార్థంబులగు పదంబులకేకార్థంబునందు వృత్తిసామర్థ్యమనియు, లక్షణద్వైవిధ్యంబు చూపి సూరిగారు వివరించిరి అనఁగా 1 వేఱుగానున్నయర్థంబులకు నేకార్థత్వభావన సామర్థ్యంబనియును, 2 వేఱుగాఁ బ్రసిద్ధంబులైన యర్థంబులం దెలియంజేయు పదంబులకు నేకార్థంబునందునునికి సామర్థ్యంబనియుఁ బూర్వోక్తలక్షణద్వయార్థంబు. ఈలక్షణార్థంబు ఉదాహరణసహితంబుగా శాఖానంకృమణంబు చేసి పైని వివరింపంబడియెఁ గావునఁ బునరుక్తంబుగ విశదీకరింపుట యనావశ్యకంబు. పైనిం జెప్పిన సామర్థ్యంబు గలిగిన పదంబులుచేరి యఖండపదంబు కావుట సమాసంబనంబడు. సమాసంబనఁగాఁ గూడికవలననైనది యని యవయవార్థంబు. వాస్తవంబున నాలోచింపఁగా మూలసూత్రంబున 'సమార్థంబులగు పదంబులు' అని సవర్ణదీర్ఘసంధితో నుండవలయును. అయినను 'సమ+అర్థ' ఇట్లుండ శకంధ్వాది గణంబున గణనంజేసి పరరూపసంధికలిగి 'సమర్థ' అయ్యెను. దీనియందలి సమశబ్దంబునకు 'ఏకము' అనివ యర్థము. (సమర్థము=ఏకార్థము) ఏకార్థీభావశక్తిచే మిళితంబులైనపదంబులు సమాసంబనంబడునని లక్షణార్థంబు.

2 సూ—సాంస్కృతికాచ్ఛిక మిశ్రభేదంబుచే సమాసంబు త్రివిధంబు.

సాంస్కృతికంబనియాచ్ఛికంబనిమిశ్రంబనినమాసంబు త్రివిధంబు- అందు సాంస్కృతికంబు సిద్ధంబనిసాధ్యంబని ద్వివిధంబు- కేవలసంస్కృతశబ్దంబుల సమాసంబు సిద్ధంబునాఁబడుఁ - రాజాజ్ఞ - తటాకోదకము- లక్ష్మీవల్లభుఁడు ‖ సంస్కృతసమంబుల సమాసంబు సాధ్యంబునాఁబడు- రాజునాజ్ఞ - తటాకంబునుదకము - లక్ష్మీవల్లభుఁడు ‖ తక్కిన తెనుఁగులసమాసం బాచ్ఛికంబనంబడు ‖ తేనియానతి - చెఱువునీరు - సిరిచె

లువుఁడు ॥ ఉభయంబులుఁ గూడినది మిశ్రసమాసంబగు - రాజుమొదలు - చెఱువునుదకము - సిరివల్లభుఁడు.

1 సాంస్కృతికంబును, ఆచ్ఛికంబును మిశ్రంబును, సమాసంబు త్రివిధంబు 2 అందు సాంస్కృతికంబు సిద్ధంబును, సాధ్యంబును ద్వివిధంబు 3 కేవలసంస్కృతశబ్దంబుల సమాసంబు సిద్ధంబనంబడు; రాజాజ్ఞ, తటాకోదకము, లక్ష్మీవల్లభుండు 4 సంస్కృతసమంబుల సమాసంబు సాధ్యంబనంబడు; రాజునాజ్ఞ, తటాకంబునుదకము, లక్ష్మివల్లభుఁడు. 5 తెనుఁగుపదంబుల సమాసం బాచ్ఛికంబనంబడు; తేనెటీఁగ, చెఱువునీరు, సిరిచెలువుఁడు 6 ఉభయంబులుఁ గలిసిన మిశ్రసమాసంబగు; రాజుమొదలు, చెఱువునుదకము, సిరివల్లభుఁడు.

వ్యా—1 సాంస్కృతికము, ఆచ్ఛికము, మిశ్రము, అను భేదంబులచే సమాసంబు మూఁడువిధంబులు. సంస్కృతశబ్దంబులతోఁ గూడిన సమాసంబు సాంస్కృతికంబు. అచ్చతెనుఁగుపదంబులతోఁ గూడిన సమాసం బాచ్ఛికంబనంబడు. అనేకపదంబులు చేరి [illegible] విశిష్టంబైనసమాసంబునకు [illegible] సంస్కృతశబ్దంబులు [illegible] బ్రితెనుఁగునాగంబునందు [illegible] సిద్ధంబగును. 2 ఈ సమాసంబులు మూఁడింటిలో సాంస్కృతికము సిద్ధంబనియు, సాధ్యంబనియు రెండువిధంబులు 3 కేవలము సంస్కృతశబ్దంబుల సమాసంబు సిద్ధంబగును అనఁగా సంస్కృత సమాసంబాంధ్రవ్యాకరణాపేక్ష లేకయే సంస్కృతంబున సిద్ధంబైనదనియభిప్రాయము. ఉ. రాజాజ్ఞ మొదలైనవి 4 సంస్కృతసమంబుల సమాసంబు సాధ్యంబనంబడును. అనఁగా నాంధ్రవ్యాకరణంబుచే సంస్కృతసమంబులను సమాసముగను సాధించుకొని చేయఁబడిన సమాసంబని భావంబు. ఉ. "రాజునాజ్ఞ" మొదలైనవి. ఇచ్చట రాజశబ్దసమంబు తెలుంగులో రాజు (తత్స-78సూ.) ఆజ్ఞాశబ్దంబు సంస్కృతంబులో దీర్ఘాంతంబు తెలుంగులో హ్రస్వాంతంబగును. (తత్స—54సూ.) రాజు (యొక్క) + ఆజ్ఞ" అని యుండ "యొక్క" విభక్తి లోపంబు గాఁగ సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పది మూఁడవసూత్రంబుచే నుగాగమంబున "రాజునాజ్ఞ" అయ్యెను. పైవలెనే "తటా

కంబుకంఠము" ఇత్యాదులగునవి. "[illegible]భుఁడు" [illegible] మొక్క [illegible]భుఁడని విగ్రహంబు. సంస్కృతభాషలో [illegible] హ్రస్వంబు గలిగె. 'కాళిదాసు, రేవపుత్రుడు, [illegible] (స్త్రీ) [illegible] (పుంస్త్వము) భ్రమరము, భగినీ' (సంస్కృత [illegible]) గ్రామణి పుత్రుఁడు ఇత్యాదిసమాసంబులయందు [illegible] సంస్కృత వ్యాకరణంబుచేత సని [illegible] సంస్కృతసమాసంబులు గాక కేవలము తెలుఁగు [illegible]. [illegible]సమాసం బులయందు సామాంతరంబు [illegible]. ఉ. "[illegible]" మొదలైనవి [illegible] సమాసపరిచ్ఛేదం బునందలి యిరువది నాల్గవసూత్రంబుచే [illegible] గాఁ గలుగును. యొక్క విభక్తికి సమాసంబుగా [illegible] బును జేరిన సమాసంబు మిశ్రంబనంబడును. ఉ. "[illegible]" [illegible] ఇచ్చట "రాజు" తత్సమంబు "ముత్తెల" తెలుఁగు. "[illegible]" ఇచ్చోటనుప కము తత్సమము "సరివల్లభుఁడు" [illegible] వల్లభుఁడు తత్సమము.

3 సూ—తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతోక్తంబయగు.

తత్పురుష బహువ్రీహి ద్వంద్వాదిసమాసంబులెల్లం ద్వివిధం బులయియుండు - అవి ప్రాయికంబుగా నుత్తరపదార్థ ప్రధానంబులయియుండు - అందు తత్పురుషంబు వ్యధికరణ సమానాధికరణంబని ద్వివిధంబు - ద్వితీయాదివిభక్తులతోడి సమాసంబు వ్యధికరణంబనంబడు - నెలతాల్పు - నాతకుఁబహాఁడు - దేవరమేలు - దొంగభయము - రాముని బాణము - మాటనేర్పరి ॥ విశేషణంబునకు విశేష్యంబుతోడి సమాసంబు సమానాధికరణంబనంబడు - ఇదియె కర్మధారయంబనంబడు - [illegible]పురుషుఁడు - తెల్లగు

ట్టము — మంచిరాజు — ఇదిసంఖ్యాపూర్వంబుద్విగువునాఁబడు - ముజ్జ
గములు - ముల్లోకములు ॥ బహువ్రీహి - ముక్కంటి - చలివెలుఁ
గు ॥ ద్వంద్వము - తల్లిదండ్రులు - అన్నదమ్ములు ॥ ప్రాయికంబుగా
ననుటచే సంస్కృతలక్షణంబుఁదొడరని సమాసంబుంగలదని సూచిం
పంబడియె — దానంజేసి చిగురుఁగేలు జుంటిమోవి యిత్యాదులయిన
యుపమాన పూర్వపదకర్మధారయంబులు గ్రాహ్యంబులు॥ ముఖపద్మ
ము - చరణకమలములు - ఇట్టియుపమానోత్తరపదంబులు గలవుగాని
విపరీతంబులుసిద్ధంబులు లేవనియెఱుంగునది ॥ సిద్ధంబుసర్వంబు గ్రాహ్యం
బు - రాజపురుషుఁడు - నీలోత్పలము - పీతాంబరుఁడు - రామలక్ష్మ
ణులు ॥ కేవలసంస్కృతశబ్దము వికృతిశబ్దముతోఁడ సమసింపదు - దా
నంజేసియనేకమాఱు లల్పదంశిత్యాదులు దుష్టములని తెలియునది.

1 తత్పురుషబహువ్రీహిద్వంద్వంబులని సమాసంబు లెల్లం ద్రివిధంబులయియుం డు; అవి ప్రాయికంబుగా నుత్తరాన్యోభయ పదార్థ ప్రధానంబులయి యుండు; 2 అందుఁ దత్పురుషంబు వ్యధికరణంబని సమానాధికరణంబని ద్వివిధంబు; 3 ద్వితీయాదులకు మీఁది పదంబుతోఁడ సమాసంబు వ్యధికరణంబు నాఁబడు; నెలతాల్పు, నెలతక్కువ వాఁడు, దేవరమేలు, దొంగభయము, రాముని బాణము, మాటనేర్పరి. 4 విశేషణంబునకు విశేష్యంబుతోఁడ సమాసంబు సమానాధికరణంబునాఁబడు; ఇదియే కర్మధారయంబునాఁబడు; సరసపు వచనము, తల్లిగుఱ్ఱము, మంచిరాజు. 5 ఇది సంఖ్యాపూర్వంబు ద్విగువునాఁబడు; ముజ్జగములు, ముల్లోకములు. 6 బహువ్రీహి — ముక్కంటి, చలివెలుఁగు 7 ద్వంద్వము — తల్లిదండ్రులు, అన్నదమ్ములు. 8 ప్రాయికంబుగా ననుటచే సంస్కృతలక్షణంబుఁ దొడరని సమాసంబుగలదని సూచింపఁబడియె; దానంజేసి చిగురుఁగేలు, జుంటిమోవి యిత్యాదులైన యుపమానపూర్వపదకర్మధారయంబులు గ్రాహ్యంబులు 9 ముఖపద్మము, చరణకమలములు, ఇట్టి యుపమానోత్తర పదంబులు గలవు గాని విపరీతంబులు సిద్ధంబులు లేవని యెఱుంగునది. 10 సిద్ధంబు సర్వంబు

గ్రాహ్యంబు-రాజపురుషుఁడు, నీలోత్పలము, పీతాంబరుఁడు, రామలక్ష్మణులు. కేవల సంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపదు; దానంజేసి యనేకమాఁలు .లల్పదండిత్యాదులు దుష్టములని తెలియునది

వ్యా—తత్పురుష మొదలైనవానికి లక్షణంబు తెలియఁగ సంస్కృతంబునందు జెప్పఁబడ్డ యట్లేయగును. తత్పురుషంబన:-ఉత్తరపదంబుయొక్క యర్థంబుప్రధానంబు గఁగలది 1సమాసంబులన్నియు-తత్పురుషము-బహువ్రీహి, ద్వంద్వము, అనిమూఁడువిధములు. అమూఁడును గ్రమముగాఁదత్పురుషంబుత్తరపదంబుయొక్క యర్థంబు ప్రధానంబుగఁగలదియు, బహువ్రీహిసమాసఘటకంబుగాని పదంబుయొక్క యర్థంబుప్రధానంబుగాఁగలదియు, ద్వంద్వంబు. సమాసఘటకపదార్థంబు లన్నింటియొక్క యర్థంబును బ్రధానంబుగాఁగలదియు నైయుండును, 2 అందుఁదత్పురుషంబు—వ్యధికరణంబనియు సమానాధికరణంబనియు రెండువిధంబులు 3 ద్వితీయ మొదలు సప్తమివఱకు మీఁదపదంబులతో సమాసంబు వ్యధికరణం బనంబడును. ఉ. నెలతాల్పు (నెలను దాల్చినవాఁడు) ద్వితీయాతత్పురుషంబు. నెలతక్కువవాఁడు (నెలచేతఁదక్కువవాఁడు) తృతీయ. దేవరమేలు (దేవరకొఱకుమేలు) చతుర్థి, దొంగభయము (దొంగవలనిభయము) పంచమి. ఈ పంచమికిఁ గారక పరిచ్ఛేదంబునందలి తొమ్మిదవ సూత్రంబును జూచునది. రామునిబాణము (రామునియొక్క బాణము) షష్ఠి. మాటనేర్పరి (మాటలయందు నేర్పరి) సప్తమి. విశేషణంబు విశేష్యంబుతోఁ గలియు సమాసంబు సమానాధికరణంబనంబడును. ఇదియే కర్మధారయసమాసంబు. ఉ. సరసపువచనము మొదలైనవి. 'సరసము' ఇయ్యది విశేషణంబు, 'వచనము' ఇయ్యది విశేష్యంబు ఇచ్చట సంధిపరిచ్ఛేదంబునందు చెప్పఁబడిన ప్రకారంబునఁ బువర్ణంబు. ఇట్టి తెల్లములు మున్నగు వానియందుఁగ్రహింపునది. సమానాధికరణంబనఁగా నేమి [illegible] అనఁగా రెండుగాని యంతకంటె నెక్కుడైన ధర్మంబులుగాని యొక్క వస్తువును నాధారంబుగాఁ జేసికొనియుండుట. కర్మధారయ సమాసంబు నందుండును. ఉ. సరసపువచనము. ఇట సరసత్వ ధర్మంబును వచనత్వ ధర్మంబును నీరెండును వచనంబు నాధారంబు చేసికొని యున్నవి. కాన సామానాధికరణ్యంబు కర్మధారయంబునందుండును. ఆసామానాధికరణ్యంబు విశేషణ విశేష్యభావంబున్న చోటుననే సంభవించును. 5 సంఖ్యావా

చకశబ్దంబు పూర్వమందుఁగలదై యుత్తరపదార్థ ప్రధాన సమాసంబు ద్విగుసమాసం బనంబడు. ఉ. ముజ్జగములు. (మూఁడు + జగములు) మొదలైనవి. ఇచ్చట జగమను శబ్దంబునకుఁ బూర్వము 'మూఁడు' అను సంఖ్యావాచకశబ్దంబున్న యది. అది, 'జగములు' అన్న శబ్దంబునకు విశేషణంబు. ఈసమాసంబునందు 'జగములకు' ప్రాధాన్యము. ఇట్లే ముల్లోకములు మొదలైనవి. 6 'ముక్కంటి' ఇయ్యది బహువ్రీహిసమాసము. ఇట సంఖ్యావాచకశబ్దంబు పూర్వంబునందున్నను నుత్తరపదార్థంబైన కన్నులకుఁ బ్రాధాన్యంబు కాక విశిష్టసమాసంబుచే శివుండు ప్రధానుండై చెప్పంబడి నందున బహువ్రీహికిని ద్విగువునకును భేదంబు స్పష్టంబగుచున్నయది. ఇట్లే 'చలివెలుఁగు' (చల్లనికిరణములు గలవాడు=చంద్రుడు) మొదలైనవి. 7 తల్లిదండ్రులు (గలరు) ఇయ్యది ద్వంద్వసమాసంబు. ఇచ్చట 'తల్లి, తండ్రి' అను రెండు పదంబుల యొక్క యర్థంబును బ్రధానంబు. 'తల్లి దండ్రులు గలరు' ఇత్యాది వాక్యంబులయందు సమాసఘటకంబులైన మాతాపితృపదార్థంబులు రెండును 'కలుగు' అను క్రియతోఁ గర్తలై యన్వయించినందున ద్వంద్వసమాసంబునందు నుభయపదార్థంబులకును బ్రాధాన్యంబు గలదు. ఇట్లే 'అన్నదమ్ములు' మున్నగునవి. ద్వంద్వసమాసంబునందుఁబలె సమాసఘటక పదార్థంబులన్నింటికిని బ్రధానత యేసమాసంబునందునులేదు. ఇట్టిసర్వపదార్థ ప్రాధాన్య విశేషంబును బట్టియే 'శ్లో' అక్షరాణామకారోఽస్మి ద్వంద్వస్సామాసికస్యచ। అహమేవాక్షయః కాలోధాతాహంవిశ్వతోముఖః' అని భగవద్గీతా దశమాధ్యాయంబునందు శ్రీకృష్ణభగవానులుసమాసంబులలో సర్వపదార్థ ప్రాధాన్యంబునంజేసి ద్వంద్వసమాసంబు సర్వప్రధానుండగు తనస్వరూపంబని సెలవిచ్చిరని శ్రీమధుసూదనసరస్వతీవిరచితశ్రీభగవద్గీతాగూఢార్థ దీపికావ్యాఖ్యయందు వివరింపఁబడినది. 8 మూల సూత్రంబునఁ బ్రాయికంబ (తఱచు)ని చెప్పుటచేత సంస్కృత లక్షణంబు పొందని సమాసంబుంగూడఁగలదని చూపంబడినది. అందుననే 'చిగురుఁ గేలు, జుంటిమోవి' మొదలగు నుపమానము పూర్వమందుఁ గలసమాసంబులాంధ్రభాషాశైలింజేసి గ్రహింపఁదగినవి. ఇందుఁబూర్వపదార్థంబులఁ 'చిగురును, జున్నును' ఉపమానంబులు. ఇయ్యవిహస్తాధరోష్ఠంబులకుఁబోల్పఁబడెను. సంస్కృతంబులో 'హస్తకిసలయము, అధరమధుప్రాపము (మధుకోశము, తేనెపెర) ఇట్లుపమాన వాచకంబు లుత్తరపదంబుగా నుండవలెను 9 'ముఖపద్మము, చరణకమలములు' అను నిట్టి యుపమాన వాచకంబులు కడపటఁ గల సమాసంబులు గలవి

గాని విపరీతము (ఉపమానవాచకంబు పూర్వపదంబులుగాఁ గలవి) లైనవి(పద్మముఖము, కమలచరణములు) సంస్కృత సమాసంబులు లేవని తెలిసికొనునది. 'ఉపమితంవ్యాఘ్రాదిభిస్సామాన్యాప్రయోగే' 2-56 అను సూత్రంబునఁ 'పురుషవ్యాఘ్రము, నృసోముఁడు, రామచంద్రుఁడు ముఖపద్మము, చరణకమలములుఁ ఇత్యాది సమాసంబు సమాసఘటకంబులందు నుపమాన వాచకపదంబు పరమందే యుండవలెను. సాధారణధర్మ వాచకపదంబుకానిచో నుపమానపదంబు పూర్వపదంబుగా నుండఁగూడదు గాని ధర్మవాచకంబు సమాసమిళితంబయ్యె నేని యుపమానవాచకంబు పూర్వ పదంబు కావచ్చును ఉ. 'ఘనశ్యాముఁడు' తటిద్గౌరి మొ. తెలుంగులోఁ గూడ నుపమానోత్తరపదకర్మధారయంబులు మహాకవులచేఁ బ్రయోగింపంబడె. ఉ. మోముఁదమ్మి మోము-దామర, కాఁదీఁగ, మైదీఁగ, కేలుఁదమ్మి మొ. ఉ॥ 'వాడిన మోముఁదమ్మి తెలివాఱిన కన్నులు విన్నఁ బోవ'మను—3ఆ. తే. గీ॥ 'ఒప్పు పుప్పొడి పంక్తులపై నొత్తిగిల్లి। మోముఁదమ్మి తలాడత్తె మోపి యడుగు' వసు—4ఆ చ॥ 'అనయము మ్రోల నేకతమహార్ఘగతిం గనవిన్న రామచంద్రుని నగు మోముఁదామరసిరుల్ గనుపండువుగాఁ గెలంగ,' రామా—2ఆ. సీ॥ 'అన్నువకాఁదీఁగె యంచుఁబు మదినిల్పు జఘనచలంబుపై జగుపుసృష్టి' భాగ-ఆది 3ఆ. సీ॥ 'పాలింపఁ దనువెన వాంఛింపఁ జెన్నొందు నసగు కాఁదీఁగ యల్లాడుచుండు' భార-విరా-4ఆ. మొ. 10 సంస్కృతవ్యాకరణంబునఁ దైన సమాసంబులన్నియుఁ దెలుంగులోఁ వాడవచ్చును. ఉ. రాజపురుషుఁడు (షష్ఠీతత్పురుషము రాజుయొక్క భృత్యుఁడని యర్థము.) నీలోత్పలము (కర్మధారయంబు). పీతాంబరుఁడు (బహువ్రీహి; విష్ణువు). రామలక్ష్మణులు (ద్వంద్వము.) 11 కేవలసంస్కృత శబ్దంబు తెలుఁగు శబ్దంబుతోఁ గలియదు. అందునన్నే, అనేక మాఱులు, అల్పసంతసమునకైనవి దోషయుక్తంబులు. తెఁలుగు విభక్తిచేఁ జిహ్నితంబు గాని కేవలసంస్కృత ప్రాతిపదికంబులకుఁ దెలుంగుతో సమాసంబుగాదని భావము. ఇచ్చటను 'అనేక' శబ్దంబును, 'అల్ప' శబ్దంబును దెలుంగు విభక్తి లేకుండఁ బ్రయోగింపంబడియె. 'అనేకపు మాఱులు, అల్పపుదండు' అనినచో సాధువులగు 'హంసనడకలు, సరణికోఁడు, పాండువిభకోడలు' ఇత్యాదిసమాసంబులయందుఁ బూర్వపదంబుపై విభక్తి జనించి లోపించినది. కావున నవ్వి విసాధ్యంబులుగాని కేవలసిద్ధపదంబులు కావు.

4 సూ—ఆ ఈ ఏ యను సర్వనామంబులు త్రికంబు నాఁబడు.

వ్యా—ఆ-ఈ-ఏ, అను సర్వనామంబులు త్రిక మనంబడును. 'త్రికము' అను దానియందలి 'క' ప్రత్యయంబు సంఘార్థంబునందు వచ్చును ఇట్లే చతుష్కము, పంచకము, షట్కము, సప్తకము, అష్టకము, నవకము, మున్నగునవి గ్రహింపవలెను.

5 సూ—కర్మధారయంబు త్రికస్త్రీసమముగంత ధాతుజ విశేషణపూర్వపదంబులయుండదు.

ఆచందము - ఈచిందము - ఏబ్రాందము - వాఁడిమాట - పోఁడిపాట - బెడిదపుటడిదము - మడిసెబుదశములు ॥ ఈనియమముచే - బల్లిదుఁడుమల్లుఁడు - కానలుఁడు దాపాలుడు - ఇత్యాదుల సమాసంబు లేదు.

వ్యా—కర్మధారయ సమాసంబు—త్రికము, (ఆ-ఈ-ఏ) స్త్రీసమ శబ్దంబులు (ప్రథమైకవచన లోపంబుగల శబ్దంబులు) ముగాగ మాంత శబ్దంబులు, (సూత్రంబులో నిముగంత శబ్దంబుచే మువర్ణకంబును గ్రహింపబడును. చూ. తత్స—39 సూ) క్రియాజన్య విశేషణంబులు, పూర్వపదంబులుగలవియైయుండును. త్రికంబునకు—ఆచందము, ఈచిందము ఏబ్రందము. స్త్రీసమంబునకు—వాఁడిమాట, పోఁడిపాట, ఇన్నట 'వాఁడి పోఁడి' శబ్దంబులను నాచ్ఛికపరిచ్ఛేదంబులోని రెండవసూత్రంబున స్త్రీసమత్వాదిదేశంబునంజేసి ప్రథమైక వచనలోపంబు ఈసూత్రంబునొద్దఁ గర్మధారయోదాహరణంబులు పూర్వోత్తర పదంబులు తెలుఁగుపదంబులైన సమాసంబులే చూఁపబడినవి కాని పూర్వపదంబు తెలుఁగును, ఉత్తరపదంబు సాంస్కృతికంబును నైన కర్మధారయంబునందు నాంధ్రపదంబు 'శ్లో॥ సంస్కృతప దేన పరిమితమాంధ్రపదం కర్మధారయో భవతి' ఆంధ్రశబ్దచింతామణి-హలంత-48సూఁ అను సూత్రంబుంబట్టియు, ఆంధ్రనంపద్యాఁ పద్యాంతంసం స్కృతేనసమస్యతే' అనిన యాథర్వణ కారికను బట్టియు, నాలుపర్ణంబులకంటె మించి యుండఁగూడదని నియమంబేర్పడుచున్నది. కావున 'వాఁడిమియమాభిములు, 'వేఁడిప

యోధారలు' ఇత్యాది మిశ్రకర్మధారయంబులు సాధువులయ్యె. ఉ॥ నాఁడిమయోధ ముల్గలుగువాఁడ పరాంబుధిఁ గ్రుంకెనే నువుల్! నేఁడిటవచ్చె' భార-ఆది.౩౯. ఉ॥ అన్నన బ్రహ్మచారి ముఖమంబు రుహంబు సమంబు మాడ్కిఁగన్' భార-ఆర-౩౮. ఉ॥ మేలిమిదావళంబులును మేటిహయంబులుఁ దమ్ముపిందు నా! ఫలతఁ జుట్టిరాఁగ' భార-కర్ణ-౩, సీ॥ లేఁగు సంధ్యారాగ చీనాంబరముఁ గట్టి కుసుమ గర్భపుఁ జేలు కొప్పుగ తీఁపి' కొంతిబింకము. ఆముక్తమాల్యదయందలి ప్రథమాశ్వాసమున 'క॥ పునుఁ గుంటావిన కావనంబు మిరియంపుఁబొదలు గాన్, అన్నచోట 'పునుఁగుంటావిన కావనంబు' అనునది కర్మధారయంబనియును, 'పునుఁగుంటావి' శబ్దంబుయును వర్ణంబులు గలదిగావున 'కావనంబనెడి సంస్కృత సమంబుతోఁ సమాసంబు యుక్తమనియుఁ గొందఱు చెప్పుదురు. 'పునుఁగుంటావి' అనునది వరిపైరులలో నొకవిధంబగు పైరు. పునుఁగుంటావియనెడి పైరు సంబంధమైన కావనంబని యర్థంబు గాని పైరే కావనంబైన దనిన యర్థము గాదు. కాఁబట్టి సంబంధార్థంబునందు షష్ఠీవిభక్తి యుక్తంబగు గావున 'పునుఁగుంటావియొక్క (సంబంధమైన) కావనంబని షష్ఠీతత్పురుషసమాసంబు చెప్పఁదగినదియు. కర్మధారయంబునకుఁ బ్రసక్తియే లేదు. ఇట్లే మనుచరిత్ర ప్రథమాశ్వాసమునందు సీ॥ కటికిచీఁకటితిండి కరములు నిగిడింప నెవ్వాఁడు గొఁగ కన్నెవన్నెఁజేసను' అనుచోట 'కటికిచీఁకటితిండి' అను పదంబు పూర్వోక్త ప్రకారంబున షష్ఠ్యర్థంబులను మించినది కావునఁ గరంబులనెడి సంస్కృతసమపదంబుతోఁ గర్మధారయం బయుక్తంబనియుఁ జెప్పనామాత్యుని ప్రయోగంబు ప్రామాదికంబనియుఁ గొందఱు తర్కింతురు. 'కటికిచీఁకటితిండి=గాఢాంధకారంబును మ్రింగునట్టి కరము లనిగిడింప=కిరణములనెడి హస్తంబులయొక్క వ్యాప్తి నిగింతచేత' అనివాక్యంబునను వ్యాఖ్యానంబు చేసెను. దీనింబట్టి లోకులు కర్మధారయంబని తర్కించుచున్నారు. తిండిపదంబునకు మ్రింగునట్టి యనిన వ్యాఖ్యానోక్తమార్గంబున ఘాతార్థంబును జెప్పినది కాని తిండి పదార్థంబునకును గరపదార్థంబునకును సామానాధికరణ్యంబున నన్వయంబు రాదు. తిండియన నాహారము; భోజనము కటికిచీఁకటి తిండియనఁగా గాఢాంధకారభోజనము. 'గాఢాంధకారభోజనము' అన్నట్టులు 'కటికి చీఁకటి సంబంధమైన తిండి' (భోజనము) అని సంబంధార్థంబున నన్వయింపవలెను. ఒకవేళ తిండి శబ్దంబునకు ధర్మ్యంబనిన

లాక్షణికార్థంబే యఁగీంకరించినచోఁ గటికిచీఁకటి యనెడుతిండి (భక్ష్యము) అని సామానాధికరణ్యంబున రెండుపదార్థంబులకుఁ గర్మధారయంబు చెప్పికోవలెను. తిండి యనునది స్వతస్సిద్ధంబుగా నామవాచకంబే గాని విశేషణార్థంబుగాదు 'తిండికరము' అనఁగా భోజనహస్తము. భోజనహస్తమను నపుడు భోజనసంబంధమైన హస్తంబనునట్టులు తిండిసంబంధంబైనకరములని సంబంధార్థంబుతోఁ బదార్థద్వయంబును సమన్వయింపఁజేయవలెను. సంబంధార్థంబునందు శేషషష్ఠి గలుగును. 'భోజనముయొక్క హస్తము' అనిన విగ్రహంబు వోలె 'తిండియొక్క హస్తము' అనిషష్ఠీతత్పురుషంబు చెప్పక తప్పదు. భోజనంబునకును. హస్తంబునకును సంబంధంబేమనఁగా భుక్తికి హస్తముసాధనంబు గావున 'రాజపురుషుఁడు' అన్నచో షష్ఠికి సేవ్యసేవక భావమర్థంబయినట్టులు, ఇచ్చట సందర్భవశంబున సాధ్యసాధన భావంబు షష్ఠ్యర్థంబు కావలయు 'ఎంగిలిహస్తము' ఇత్యాది ప్రయోగంబులయందు ఎంగిలి సంబంధంబైన హస్తంబని సంబంధార్థంబున షష్ఠీతత్పురుషంబు వోలె 'తిండికరము' అన్నచోటఁ దిండి సంబంధంబైన కరమని సంబంధార్థంబున షష్ఠీతత్పురుషంబే శాస్త్రంబునఁ జెప్పనొప్పను. కావుననే యీయుక్త వ్యాసయందుంగూడ సంఘటితంబైన యిప్పద్యంబును వివరించుతఱిని నిట్టిసమాసంబేల కనిగెనన్న ప్రశ్నమును, సమాధానంబును ప్రశంసింపఁబడలేదు, మఱియు నీవ్యాఖ్యయందు 'కటికిచీఁకటి తిండికరములన్నచో 'కటికిచీఁకటి భక్షణముగాఁగల హస్తములని' బహువ్రీహ్యర్థక విగ్రహంబు విశదీకరింపఁబడినది. ఈపదంబునకే మనుచరిత్రవ్యాఖ్యానంబునందుఁ గర్మధారయార్థక విగ్రహంబు గ్రహింపంబడినది. కాన నియ్యవి ప్రౌఢమార్గంబునంజేసిన వ్యాఖ్యానంబులుగాని సమాసానుకూలంబుగా లిఖింపంబడిన వివరణంబులుగావు. పైనిం జెప్పినచొప్పున సమాసంబు షష్ఠీతత్పురుషంబే సయుక్తకంబు గావునఁ గర్మధారయంబని భ్రమంజెంది యిట్టిని ప్రామాదికంబని పెద్దనార్యునిపైనెదిరికొన్నదయు గద్దించుట పెద్దతనంబుగాదు. కావుననే తిమ్మకవీంద్రుఁడుసర్వలక్షణసారసంగ్రహమందలి ద్వితీయాశ్వాసచతుర్థలక్షణంబందు 'కటికిచీఁకటి తిండికరముల' అనుసమాసంబు మిశ్రంబునందు లక్ష్యంబుగా నిరూపించెనుగాని దీనిం గర్మధారయంబు కొద్ద నుదాహరింపలేదు. ముఖ్యకాంత విశేషణంబులకు—'బెడిదపుటడిదము (బెడిదము + అడిదము)' సూత్రంబులోని ముగంతశబ్దంబు ముపర్ణకంబునకును గ్రాహకంబు గావున ముపర్ణకాంతంబౌ 'బెడిదము' శబ్దంబు కర్మధారయసమాసంబునకుఁ బూర్వపద

బుగానుండె. సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పదిరెండవ సూత్రంబుచే, బువర్ణంబును, ఇరువది యెనిమిదవ సూత్రంబుచే 'టు' గాగమంబును, గలుగ 'బెడిదపుటడిదము' అయ్యెను. బెడిదపుటడిదము=భయకరమైన ఖడ్గము. సమాసమునకు శబ్దంబులపవిభక్తిలోపంబు శాస్త్రీయంబైనను సంధిపరిచ్ఛేదంబులోని ముప్పదిరెండవ సూత్రంబుచే కర్మధారయంబునందలి మువర్ణకంబునకుఁ బుంపు వర్ణవిధానసామర్థ్యంబున నిచట 'బెడిదము' అనుదాని మువర్ణకంబునకు లోపంబురాదని యెఱుంగునది. మగంతవిశేషణంబునకు—'బెడిదపుటడిదమును' ఇచ్చట 'బెడిదములు + అడిదము' అనియుండఁగా సమాసంబునకు లోపంబురా 'బెడిదము + అడిదములు' అని మగాగమాంత 'బెడిద' శబ్దంబు శేషించె. మువర్ణకార్యంబు ముగాగమంబునకును గలుగును (తత్స-41సూ) గావున సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పది రెండవసూత్రంబుచేఁ బువర్ణంబును, ఇరువదియెనిమిదవసూత్రంబున 'టు' గాగమంబునుగలిగి, 'బెడిదపుటడిదము' అయ్యెను. 'బెడిదములు' అనుచోటఁ సత్సమపరిచ్ఛేదమునందలి నలువదియొకండవసూత్రంబుచే ముగాగమంబని గ్రహింపునది. ధాతుజవిశేషణంబునకు—'మడిసెడుపడములు' ఇచ్చట 'మడిసెడు, అనునది ధాతుజవిశేషణము. మడియుధాతువుపైఁ క్రియాపరిచ్ఛేదంబునందలి నలువదినాల్గవసూత్రంబున 'ఎడు' వర్ణకంబును, ఏఁబదినాల్గవసూత్రంబుచే సకారంబును నయ్యెను. (సూలము) ఈనియమముచే 'బల్లిదుండు, మల్లుండు కావలుండు రావణుండు ఇత్యాదుల సమాసంబులేదు (వ్యా)—ప్రతికాదిపరిగణనచే 'బల్లిదుండు, మల్లుండు, కావలుండు రావణుండు' ఇత్యాది దమంత విశేషణంబులతోఁ కర్మధారయంబు రాదుగావున 'బల్లిదమల్లుండు, కావలరావణుండు' ఇత్యాదికముగా సమాసంబులుండవు. స్పష్టంబుగానే యోజింపనగును.

6 సూ—స్త్రీసమసమటితంబ యెుకానొకండు బహువ్రీహిశ్చమాపట్టెను.

ముక్కంటి - వేగంటి - చలివెలుఁగు - వేవెలుఁగు - మోటబరి - ఇత్యాదులు వ్యవహారసిద్ధంబులు గ్రాహ్యంబులు.

వ్యా—స్త్రీసమంబులైన పదంబులతోఁ గూడిన యెుకానొక బహువ్రీహి గానంబడును. అనఁగా సమాసంబులోని విశేషణవిశేష్యంబుల మీఁది ప్రథమైకవచనంబు

లోపించియుండును (ఉ. ముక్కంటి-వేగంటి చలివెలుఁగు, మోటబరి. ఇత్యాదులు వ్యవహారసిద్ధంబులు గ్రామ్యంబులు' (ముక్కంటి' అనఁగా మూఁడు కన్నుల గలవాఁడు ఇచ్చట (మూఁడు + కన్ను' అనిన రెండు శబ్దంబులును బహువ్రీహిలోఁ గానిపింపక నామవాచకంబులు మాత్రంబే ప్రయుక్తంబగుచున్నందున స్త్రీవాచక శబ్దతుల్యంబులాయె. (మూఁడు + కన్ను" ఇట్లుండ నీపరిచ్ఛేదంబులోని పదునేడవ సూత్రంబును (మూఁడు' శబ్దంబుయొక్క యంత్యాక్షరంబునకు లోపంబును, మీఁద (కన్ను' శబ్దంబులోని కకారంబునకు ద్విత్వంబును నగును పదునూఁడవ సూత్రంబుచే (మూఁడు' అగును. బహువ్రీహియైన (ముక్కన్ను' శబ్దంబుయొక్క సమాసంబునకు నీపరిచ్ఛేదంబునందలి యిరువదిరెండవ సూత్రంబుచే ,టి' వర్ణంబగును. (ము + క్క + టి) ఆచ్ఛికపరిచ్ఛేదంబులోని ముప్పదిమూఁడవ సూత్రంబుచే టివర్ణంబునకుముందు పూర్ణబిందువయి (ము + క్క + ం + టి) (ముక్కంటి' అను విశిష్టరూపంబగు. (వేగంటి' వేయి కన్నులు గలవాఁడు. క॥ 'మొగములు నేగల శేషుం । డగణిత వాగ్గరిమ నోడునని పల్క' గనా । లుగు మొగములు గలయజుఁడేన । యగునాపేరికనపిటనలరుమరు ద్విజులో కవి - 1 ఆ. అనుప్రయోగంబుంబట్టి సమాసంబులోని ,వే, శబ్దంబునకు ,వేయి, అని యర్థంబు. పైవలెనే భాషావైచిత్రిం జేసి సమాసాంతంబైనటివర్ణ(బూహింపుకొనునది. చలివెలుఁగు (శీతకిరణుఁడు) వేవెలుఁగు (సహస్రకిరణుఁడు) మోటబరి (బహుస్థూలవాఁడు యెద్దు) ఇచ్చట (మోట + బరువు ' ఇట్లుండ సమాసాంతంబైన ఇట్టి వ్యుత్పత్తి యందు ,బరువు, శబ్దంబుయొక్క యంత్యవర్ణంబులోపింప సంధిగనిగి (మోటబరి, అయ్యె. అధికమైన బరువుగలయెద్దని యర్థంబు. పైనిం జెప్పిన సమాసాంతంబైన టివర్ణాదులకు వేఱుసూత్రంబులు లేమింజేసియే మూలంబులో వ్యవహారసిద్ధంబులు గ్రామ్యంబులని చెప్పంబడెను.

7 సూ—ఆచ్ఛికశబ్దంబులతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వంబగు.

అన్నదమ్ములు - తల్లిదండ్రులు - ఊరువల్లెలు - ఆలుమగలు। మగఁడును బిడ్డలును - పల్లెయునుగల్లియును - ఇత్యాదులు సమసింపవ సియీాపయమంబున నెఱుంగునది.

వ్యా—ద్వంద్వంబునందు స్త్రీసమంబైన తెలుఁగుపదంబు పూర్వపదంబైయుండు. 'ఉ. అన్నదమ్ములు' ఇచ్చటఁ బూర్వపదంబైన 'అన్న' శబ్దంబు వ్యస్తప్రయోగంబులోఁ బ్రథమైకవచనలోపంబుగలదికావున స్త్రీసమంబు. ఇట్లే 'తల్లిదండ్రులు, ఊరవల్లెల, ఆలుమగలు' మున్నగుద్వంద్వంబులలోని 'తల్లి' ప్రభృతిపూర్వపదంబులు వ్యస్తప్రయోగంబులలో 'వనిత, లక్ష్మి' ఇత్యాదిస్త్రీవాచకశబ్దంబులువోలెఁ బ్రథమైకవచనహీనంబై వాడంబడుచున్నందున స్త్రీసమంబులని యెఱుఁగునది (మూలము) మగఁడును బిడ్డలును, పల్లమును గట్లెమును, ఇత్యాదులను సమసింపవు యీనియమంబున నెఱుంగునది. వ్యా—ద్వంద్వంబులోని పూర్వపదంబు స్త్రీసమంబుకావలెనన్న నియమంబు చేత 'మగఁడునుబిడ్డలును' ఇత్యాదులందలి పూర్వపదంబునకుఁ బ్రథమైకవచనలోపంబు లేనియందున నట్టిశబ్దంబులతో ద్వంద్వంబు ఘటింపనేరదు (మగఁడు బిడ్డలు, పల్లము గట్లెములు) వ్యస్తంబుగానే ప్రయోగింపఁబడును.

8 సూ—సర్వశబ్దంబులు సంబంధంబునందుఁదచ్ఛబ్దంబుతోడ సమసించు.

నావాఁడు - నాయది - ఇంటివాఁడు - ఇంటిది - రామునివాఁడు - రామునిది.

వ్యా—తెలుఁగుశబ్దంబులన్నియు సంబంధార్థంబుతోఁ దుమండ తచ్ఛబ్దపర్యాయంబులైన 'వాఁడు, అది, అవి, ఇత్యాదికముతో సమసించును. (కలియును) 'ఉ. నావాఁడు, నాయది, ఇంటివాఁడు, ఇంటిది, రామునివాఁడు, రామునిది' 'నాయది' సంధిపరిచ్ఛేదంబునందలి నలువదిమూఁడవసూత్రంబున 'నాది' అనురూపాంతరంబు, 'ఇంటిది, రామునిది' పైసూత్రంబుననే 'అది' శబ్దంబుయొక్క 'అ' కారంబునకు లోపంబు.

9 సూ—ధాతుజవిశేషణంబులకు విభక్తి వివక్షింపనపుడు తచ్ఛబ్దంబునుప్రయుక్తంబగు.

వచ్చినవాఁడు - వచ్చినది - రానివాఁడు - రానియది.

వ్యా—క్రియాజన్య విశేషణంబులపై విభక్తి చెప్పఁదలంచు నప్పుడు, 'వాఁడు, అది' మున్నగు తచ్ఛబ్దంబుల ననుసరించి ప్రయోగింపఁబడును. 'ఉ. వచ్చినవాఁడు, వచ్చినది, రానివాఁడు, రానియది, ఇచ్చట 'వచ్చిన' అనునది క్రియాపరిచ్ఛేదంబునందలి నలువదియాఱవసూత్రంబున భూతార్థంబునందు 'న, వర్ణకంబుచే సిద్ధంబైనరూపంబు. 'రాని, అనునది క్రియాపరిచ్ఛేదంబునందలి నలువదియేడవ సూత్రంబున 'నిజ' వర్ణకాంతరూపంబు; క్రియాపరిచ్ఛేదంబునందలి తొంబదియొకండవ సూత్రంబుచే వచ్చునకు రా దేశంబు.

10 సూ—ఎల్లయెడలధాతుజవిశేషణంబులకట్టియనుపదంబు విభాషనను ప్రయుక్తంబగు.

వచ్చినట్టిరాముఁడు - వచ్చినరాముఁడు - వచ్చునట్టివాఁడు - వచ్చువాఁడు.

వ్యా—అన్నిచోటులను గ్రియావిశేషణంబులకు 'అట్టి, అనుపదంబు వైకల్పికంబుగా ననుసరించి ప్రయోగింపంబడును. 'ఉ. వచ్చినట్టి రాముఁడు, వచ్చిన రాముఁడు, వచ్చునట్టివాఁడు, వచ్చువాఁడు,' ఇచ్చట 'వచ్చిన, అనునది భూతార్థకవిశేషణంబు కావున దీనికి 'అట్టి, అనునదియను ప్రయుక్తంబయ్యె. (వచ్చినట్టిరాముఁడు) వికల్పంబుకావున 'అట్టి, పదంబు వెంబడింపలేదు. (వచ్చినరాముఁడు) 'వచ్చు, అనునది తద్ధర్మార్థకవిశేషణంబు. సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పదినూఁడవ సూత్రంబుననుగాగమంబు. (వచ్చునట్టివాఁడు); వికల్పంబుగావున 'అట్టి, శబ్దంబులేక 'వచ్చువాఁడు, అని యగును.

11 సూ—యుష్మదస్మదాత్మార్థకంబులకుత్తరపదంబు పరంబగునపుడుదుగాగమంబు విభాషనగు.

నీదుకరుణ - నీకరుణ ॥ నాదునేరిమి - నానేరిమి ॥ తనదురూపు - తనరూపు.

వ్యా—క్రమముగా యుష్మచ్ఛబ్దంబుయొక్కయు, అస్మచ్ఛబ్దమ్ము యొక్కయు (ఆత్మక, శబ్దముయొక్కయు నర్థంబుగల (నీ-నా-తా, శబ్దంబులకు నుత్తరపదంబు పరంబగుచో దుగాగమంబు వికల్పంబుగా నగును. ఉ. నీదుకరుణ, నీకరుణ; నాదునేరిమి, నానేరిమి; తనదురూపు. తనరూపు. నీదుకరుణ, నీకరుణ, ఇచ్చట నీయొక్క కరుణయనిషష్ఠీతత్పురుషము. (యొక్క, విభక్తిలోపింపఁగాఁ గరుణశబ్దంబు పరంబౌనపుడు నీశబ్దంబునకు దుగాగమంబుగలిగె. దుక్కిత్తుకావున (నీ, శబ్దంబునకు నంతావయవమై చేరె. అందున (నీదుకరుణ, అనురూపంబాయె. వికల్పంబుగావున దుగాగమవిరహితంబైన రూపాంతరంబు (నీకరుణ, అనియగును. ఇట్లే (నాదునేరిమి, ఇత్యాదులందూహించుకొనునది. వక్తకు సమాసరచనయందిచ్ఛ లేనియపుడు (నీదికరుణ, ఇత్యాదికముగా నుండును. ఉత్తరపదంబనియుఁ బూర్వపదంబనియు వ్యవహరించుట సమాసఘటకపదంబులకే గనుక నీసూత్రంబునందు (సమాసమం, దని వేరనుడువనవసరంబులేదు. కొందఱు సూత్రంబులో నేకవచనంబులైనయుష్మదస్మదాత్మార్థకంబులగు-నీ-నా-తా,-శబ్దంబులే గ్రహింపఁబడునవియు, దానం జేసి 'మీదుకరుణ, మీదు నేరిమి, తమదురూపు, ఇత్యాది దుగాగమయుక్త బహుత్వవాచక రూపంబులు సాధువులు గావనియు వివరింప సాహసించుచున్నారు, ఆంధ్రశబ్దచింతామణియందు దీనికి మూలసూత్రము (యుష్మదస్మదాత్మభ్యః ద్వితివర్ణకః సూ. 26, అని హలంత పరిచ్ఛేదంబునందు రచియింపంబడియె. అచ్చటి పూర్వోత్తర సూత్రంబుల ప్రకరణంబునం గూడ నేకవచనంబులైన యుష్మత్ప్రభృతిశబ్దంబులన్న యర్థంబురాదు. (అస్మద్యుష్మద్భ్యాచ్చాదేకత్వ ఇతో నిషీ; హలం. 36. సూ. (పరేషాంతు ధరోక్తమమన్యమవత్; హలం. 37 సూ, ఇత్యాది సూత్రంబులయం దేకవచనంబునందనియు, బహువచనమందనియు వచించును శాస్త్రవిధివిధింపఁబడు చున్నది. దువర్ణకవిధాయక ప్రకృతసూత్రంబునందు నట్టి వచనభేదంబు విశేషించి వివరింపఁబడలేదు. కాన (నీదుకరణ ఇత్యాదులవలెనే (మీదుకరుణ, మీదునేరిమి, తమదురూపు, ఇత్యాది రూపంబులు నిరాంతకంబుగాఁ బ్రయోగింపందగు. కావుననే తే. గీ. దావజాతునిచే రఘునాయకుండు| వ్యాసుచేఁ బాండవులు; కాళిదాసుచేత| భోజుఁడు; ప్రసిద్ధినొందిరిభువినిదమదు కడకలెల్లను గథలుగా నడుగు కతన, అప్పక-1 ఆ. తే. గీ. పంచవర్గంబులను గను

పట్టినట్టి! పొల్లులను నాసికాక్షరంబులను గడిసి! తమదుపంచమములు తృతీయములు నగుచు! నమరుఁబ్రాసంబులను వికల్పార్హ్వయములు, అప్పక- 3త. అనుప్రయోగంబు లప్పకవిగారిచేఁ బ్రయోగింపంబడినవి. సూత్రగతమైన యూష్మత్ శబ్దార్థకంబునకు బహువచనంబులో దుగాగమంబు దృష్టంబగుచుండ నట్టియూష్మత్ శబ్దంబుతో సాహచర్యంబుననున్న యుష్మదస్మచ్ఛబ్దార్థకంబులకు మాత్రంబు దుగాగమంబేల యువాళించి రాకుండును? కాఁబట్టి యిప్పటికి నాధునికకవు లుపయోగించెడి (మీదుః రుః, ఇత్యాది ప్రయోగంబులు ప్రామాణికంబులనియే సృకటింపంబడగు. ఏకవచనంబునందే దువర్ణకమి ష్టమైనచో (యుష్మదస్మదాత్మభ్యః ద్వితీయవర్ణకః, హలం. 26 సూ. అనుసూత్రంబునకు బదులుగా (త్వన్మదాత్మభ్యోద్వితీయవర్ణకః, అనివాగనుశాసనుండు లాఘవంబుగసూత్రం బు నేలరచింపలేదు? అట్లురచించినచో (అర్ధమాత్రాలాఘవంపు తోత్రస్నవంమన్యంతే వై యాకరణాః, అను న్యాయంబున సూత్రంబునందు మాత్రాలాఘవంబునులభించుచుండును. (త్వత్, మత్, శబ్దంబులసాహచర్యంబున సూత్రంబులోని (ఆత్మన్, శబ్దంబును నేక వచనంబనియే గ్రహింపంబడును. కావున నేకవచన బహువచన సామాన్యంబుగా (దు, వర్ణకప్రాప్తి నిమిత్తమే (యుష్మదస్మదాత్మభ్యః, అని యుభయ సూర్థలాఘవంబునకై గురుసూత్రంబును రచియించెను. దానంజేసి వచనద్వయంబందును (దు, గాగమంబు నిర్దిష్టంబని యెఱుంగునది. బహువచనంబునందు (దు, గాగమంబురాదని యనవసర ప్రసంగవాచోయుక్తి విజృంభణంబులు కొందఱు విచ్చలవిడి వెదజల్లుచుందురుగాని యవ్వి యంతస్సారశూన్యంబులు.

12 సూ—గుణవచనంబులగు నల్లాదులకుఁగర్మధారయంబునం దుఁగాగమంబు బహుళంబుగానగు.

నల్లనిగుఱ్ఱము - నల్లగుఱ్ఱము ॥ నల్ల - తెల్ల - పచ్చ - ఎఱ్ఱ - చామ - తియ్య - కమ్మ - పుల్ల - విన్న - తిన్న - అల్ల - ఇత్యాదులునల్లాదులు.

వ్యా—గుణంబును జెప్పునట్టి (నల్ల, మొదలైన శబ్దంబులకుఁ గర్మధారయ సమా

సంబునందు నిగాగమంబు బహుళంబుగాఁ గలుగును. ఉ. నల్లనిగుఱ్ఱము. ఇచ్చట నల్ల + గుఱ్ఱము, అనియుండఁగా నిగాగమంబు కిత్తుకావున 'ఆద్యంతౌటకితౌ' అను సూత్రంబునఁ బూర్వపదంబైన 'నల్ల' శబ్దంబునకు నంతమందువచ్చినది. పాక్షికంబు గావున 'నల్లగుఱ్ఱము' అను రూపాంతరంబులగును. ఇట్లే 'తెల్ల, పచ్చ, ఎఱ్ఱ, చామ, తియ్య, కమ్మ, పుల్ల, విన్న, తిన్న అల్ల' మన్నగు నల్లాదులకు రూపద్వయంబు గ్రహింపఁబడునది. బహుళంబని చెప్పుటచేత 'చక్క, చిక్క' ఇత్యాది గుణవాచకంబులకంటె నిగాగమంబు నిత్యంబును, 'చిన్న, పెద్ద, దొడ్డ, సోగ, కోల' ఇత్యాలయందు నిగాగమాభావంబును, ఉకారాంతంబైన 'సవురు' శబ్దంబుకంటె నిగాగమంబును పూర్వోత్త్వంబున కత్వంబును గలుగునని గ్రహించునది. మూలంబునందు నదంతగుణ వచనంబులనుట యావశ్యకంబు. అందున 'తేనెదమ్మి, వెలిదామర' ఇత్యాదులందు నిగాగమంబులేదు.

13 సూ—ద్విరుక్తంబగుహల్లు పరంబగునపుడాచ్ఛికంబగు దీర్ఘంబునకుహ్రస్వంబగు.

వ్యా—ద్విత్వహల్లు పరంబగునపు డచ్చతెలుంగు దీర్ఘంబునకు హ్రస్వంబు గలుగును.

14 త్రికంబుమీఁది యసంయుక్తహల్లునకుద్విత్వంబుబహుళంబు గానగు.

అక్కన్య - ఆకన్య ॥ ఇక్కాలము - ఈకాలము ॥ ఎల్లోకము- ఏలోకము - అయ్యశ్వము - ఆయశ్వము ॥ బాహుళకముచే నూష్మ రేఫంబులకు ద్విత్వంబుగలుగదు – ఆరూపము – ఈశబ్దము – ఏషండము - ఆసుకృతి - ఆహయము.

వ్యా—'ఆ, ఈ, ఏ' అను త్రికంబులకంటెఁ బరంబై యొంటిగానున్న హల్లునకు ద్విత్వంబు బహుళంబుగాఁ గలుగును. ఉ. అక్కన్య. ఇచ్చట గన్యాశబ్దంబుతో

వైపనసూత్రంబుచే నాకారంబు హ్రస్వపనంబై 'అ+కన్య,' ఇట్లుండఁ బ్రకృత
సూత్రంబునఁ గకారంబునకు బాహుళకంబై ద్విత్వంబుగలిగి 'అ+క్కన్య,' అయ్యెను
తరువాతఁ బనుమూఁడవ సూత్రంబుచేఁ బూర్వపద దీర్ఘాకారంబు హ్రస్వంబయ్యెను.
(అక్కన్య) ద్విత్వంబు బాహుళకంబుగావున రానియప్పుడు హ్రస్వంబు గలుగదు.
ఇట్లే 'ఇక్కాలము' ఈకాలము; ఎల్లోకము; ఏలోకము; అయ్యశ్వము, ఆయశ్వము,
ఇత్యాదులయందుఁ బ్రక్రియ ప్రాప్తేతిని నూహించునది. (మూలము) బాహుళకముచే
సామ్యరేఫంబులకు ద్విత్వంబుగలుగదు. ఉ. అరూపము, ఈశబ్దము, ఏమండము, ఆసు
కృతి, ఆమాయము. (వ్యా) బాహుళకమునుబట్టి శషసహరేఫంబులకు ద్విత్వంబుగలు
గదు. మూలంబులోని రేఫశబ్దంబు శషసరేఫంబులనుసు గ్రాహకము. దానంజేసి 'ఆహ్రాఁ
గ, ఇత్యాదిశషసరేఫస్థలంబులందు ద్విత్వంబు రాదు. కొందఱు 'ఆకడ, అక్కడ, ఈ
కడ, ఇక్కడ; ఏకడ, ఎక్కడ, అనురూపంబు లీసూత్రంబుచే సాధువులనియు, వర్ణ
లోపంబుగాని ఆడ, ఈడ, ఏడ, అనెడి రూపంబులు గ్రామ్యంబులగుటంజేసి యగ్రా
మ్యంబులనియుఁ, జెప్పించుచున్నారు. ఇందులకుఁ బ్రమాణంబులు. తే. గీ, 'తగిలి వర్ణం
బులెక్కడ నక్కడలుగ! నియమమొందిన పలుకనవి యొతలంప! గ్రామ్యమగుచుండె
నొరుల కాగ నోకనాఁడు| జెప్పఁదగునది కలధౌతశిఖరిసదన' ఆ. వె. 'ప్రాకటముగఁ
గ్రామ్యల నాడనీడ| యనుచుఁ బల్కుచోటఁ నాడనీడ | యనిన వర్ణలోపమగు
పలుకులను పలుకులనంగ రాదు నిలకడంప, సర్వల - అచ్చ. పత్రిక, సీ. పంచాకుమ
[illegible]తోఁ పెంచావుమయ్య వాటిదెన్ను తోడ మమ్మారలంది | యోగగొంటూరమ్మ యే
డాలున నాడాలు సూసేటివారు చేసేటివారు| నాతిరాలితోఁ బాడిగవోకుమీ యీడే
కదాయమ్మ యినతిసేసె| పంపేరు తెంపేరు పాడేరు సూసేరు యిందాము కందాము
పొందుమిస్తి ఆ. అయ్యది దవ్వనెగడు సమునలె నిమునలె| నాడనీడ నేడ నచ్చ నిచ్చ|
మోయగాయ చేసమోన దాడ్యామయ| గద్ద సంగ గ్రామ్యమయ్యె, ఆంధ్రభాషాభూ
షణము. ఇట్లు పైగ్రంథంబులయందు ఆడ, ఈడ, ఏడ, అనునవి గ్రామ్యంబులని
చెప్పుట యను లేసర్వ మూలకంబులు ఈత్రిందు మహాకవిప్రయోగందులయునికి, యొఱింగి
బుద్ధిమంతులు శాస్త్రీయరూపంబులని గ్రహింతురుగాక !! 'రగడ, అంబిమనను జిగురు
నకునగు నెకంటకమాడ| జాలుపమనె వెల్లొకచోటఁ గంటకమాడ, మను. 8ఆ,

తరువోజ. వీనేడనించారిదు లేప వారలపు నెప్పుడు పెంచి ... నేను నీసకను, భార-ఆర- 2ఆ. ౘ. అనమున నీ రెఱుంగక మహాగ్రహస్ఫూర్తిఁ గనంగిచె ...బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు కౌరవసేన యేఁపెరయుం! ... భార-విరా-౫ఆ.

15 సూ—కృతహ్రస్వంబగు త్రికంబుమీఁది చోటు శబ్దంబునో త్వంబున కత్వహ్రస్వంబులు విభాషనగు.

అచ్చోటు - అచ్చటు - అచ్చొటు ॥ ఇచ్చోటు - ఇచ్చటు - ఇచ్చొటు ॥ ఎచ్చోటు - ఎచ్చటు - ఎచ్చొటు ॥ వీనిద్విత్వంబునకు వక్ష్యమాణవిధిచేఁ బాక్షికంబుగలోపంబగు - అచటు - అచోటు - ఇచటు - ఇచోటు - ఎచటు - ఎచోటు ॥ ముచ్చోటులు - ముచ్చటులు - ముచ్చొటులు - అనురూపంబులు ప్రయోగంబులం గానంబడియెడి.

వ్యా—పదుమూఁడవ సూత్రంబుచే హ్రస్వంబును బొందిన 'అ, ఇ, ఎ' శబ్దంబులమీఁది చోటుశబ్దంబు నోకారంబున కకారహ్రస్వంబులు విభాషగానగును. ఉ. 'అచ్చోటు, అచ్చటు, అచ్చొటు' 'అచ్చోటు' ఇచ్చటఁ బదునాల్గవసూత్రంబుచే ద్విత్వంబును, పదుమూఁడవసూత్రంబుచే హ్రస్వంబును గలుగు. 'అచ్చటు' ఇచ్చట ద్విత్వహ్రస్వంబులపిదపఁ బ్రకృతసూత్రంబున 'చోటు' శబ్దంబుయొక్క యోకారంబున కకారంబయ్యె. 'అచ్చొటు' అకారంబు వైభాషికంబుగాఁపుడు బక్షంబున నోకారంబు హ్రస్వంబయ్యె, ఇట్లే 'ఇచ్చోటు, ఇచ్చటు' ఇచ్చొటు, ఎచ్చోటు, ఎచ్చటు, ఎచ్చొటు' ఇత్యాదులయందుఁ బ్రక్రియాంశంబు నూహింపవలయు. (సూలము) వీని ద్విత్వంబునకు వక్ష్యమాణవిధిచేఁ బాక్షికంబుగ లోపంబగు. వ్యా—ప్రకీర్ణకపరిచ్ఛేదంబునందు నెనిమిదవసూత్రంబందలి వక్ష్యమాణవైకల్పికద్విత్వలోపవిధిచేఁ గ్రింది 'చ' కారంబునకు లోపంబు వైభాషికంబు. ఉ. అచటు, అచోటు; ఇచటు, ఇచోటు;

ఈచోటు, ఏచోటు. (మూలము) 'ముచ్చోటులు, ముచ్చొటులు, ముచ్చోటులు' అను రూపంబులు ప్రయోగంబులం గానంబడియెడి. వ్యా—అనఁగా హ్రస్వంబులైన 'ఆ, ఈ, ఏ, అను వానిపైనివచ్చు 'చోటు' శబ్దంబుయొక్క యోకారంబున కత్వ హ్రస్వంబులు విధింపంబడెను. కాన 'మూఁడు' శబ్దంబుపైనివచ్చు 'చోటు' శబ్దంబునంతత్వ హ్రస్వంబులు ప్రయోగింపఁబడినవి. 'క॥ కటకట సేరినపెన్నై | త్రుటి జొత్తిలియున్న మోముతోఁ డంగొనుకే | ప్పటఁ బడియున్నాఁడో యామ్చోటఁ జూపెడువారలేర చూంచెదవానిన్ భూర. 'తే॥ గీ॥ పరిణయములు కేక్లుగడిగి ముచ్చట్లు చూడి | పీఠమున నుండి కాళ్లువాఁ బృథివిమోపి | యర్థినాపోశనమును బ్రాణాహుతులును | గొనిగృహస్థుండు మానియె కుడువవలయు' ప్రజ్ఞా-ఆచా-కాం. తమ్ము—ంగలవానికిఁ బ్రయోగంబులు సులభము.

16 సూ—ఉత్తమపదం బగు చోటు శబ్దముటాక్షరమునకు లోపంబు విభాషనగు.

చోటుశబ్దం బౌపవిభక్తికంబు గావున దాని యంతిమాక్షరంబు సప్తమ్యాదేశమయిన యకారంబుతోడం బాక్షికంబుగ లోపించుననియర్థము ॥ అచ్చోనున్నాఁడు - అచ్చోటనున్నాఁడు - ఒకచోనుండె - ఒకచోటనుండె.

చోటుశబ్దంబౌపవిభక్తికంబుగావున దానియంతిమాక్షరంబు సప్తమ్యాదేశమైన యకారంబుతోడం బాక్షికంబుగ లోపించునని యర్థము. ఉ. అచ్చోనున్నాఁడు, అచ్చోటనున్నాఁడు; ఒకచోనుండె, ఒకచోటనుండె.

వ్యా—సమాసంబులో నుత్తరపదంబైనట్టియు, అచ్ఛిద్రపరిచ్ఛేదంబులోని 'ముప్పది, యొనిమిదవసూత్రింబుచే నంతంబునందకారాదేశంబుగలిగినట్టియు 'చోటు' శబ్దంబుయొక్క యకారయుక్తటకారంబునకు లోపంబు వైకల్పికంబుగానగును. అనఁగా

కోటుశబ్దం బౌపవిభక్తికంబుగావున దానికడపటి యక్షరంబైన టకారంబు సప్తమీవిభక్తియం దాదేశంబైన యకారంబుతో సహితంబు వైకల్పికంబుగా లోపించును. 'అచ్చోటునన్నాఁడు' ఇచ్చట నాచ్ఛికపరిచ్ఛేదంబులోని ముప్పదియొనిమిదవ సూత్రంబుచే సప్తమీవిభక్తికత్వంబు రాగా నకారయుక్తటకారంబునకుఁ బ్రకృత సూత్రంబుచే వైకల్పికలోపంబు. లోపాభావంబున 'అచ్చోటునన్నాఁడు' ఇట్లే 'ఒకచోనుండె, ఒకచోటునుండె' ఇత్యాదులు

17 సూ—సమానాధికరణంబగు నుత్తరపదంబు పరంబగునపుడు మూఁడుశబ్దము డువర్ణంబునకు లోపంబును మీఁదిహల్లునకు ద్విత్వంబునగు.

మూఁడుజగములు ముజ్జగములు - మూఁడులోకములు-ముల్లోకములు.

వ్యా—సమానవిభక్త్యంతపదంబులలో నుత్తరపదంబు పరంబగునపుడు 'మూఁడు' శబ్దంబు డువర్ణంబునకు లోపంబును, మీఁదిహల్లునకు ద్విత్వంబునునగు. ఉ. మూఁడుజగములు, ముజ్జగములు. ఇచ్చట 'మూఁడు + జగములు' అనియుండు 'జగములు' సమానాధికరణంబు (బాహ్యత్వానియందు బ్రాహ్మణత్వంబువలె జగత్తులయందు జగత్త్వరూపధర్మంబును, త్రిత్వరూపధర్మంబును నున్నందునఁ బైరెండుధర్మంబులకు జగత్తులేకాధికరణంబు) కావున డువర్ణలోపంబుగలిగి పై జకారంబునకు ద్విత్వంబు గలుగఁగాఁ బదునూఁడవసూత్రంబుచే 'మూ' శబ్దంబునకు హ్రస్వంబుగలిగె. లోపము వికల్పంబుగావునఁ బక్షంబున మూఁడుశబ్దంబు ప్రకృతిభావంబుతోనుండు. ఇట్లే మూఁడులోకములు, ముల్లోకములు. కొన్నిపొత్తంబులలో మూలసూత్రంబునందు 'డుజ్వర్ణంబునకు' అని పాఠముగలదు. అయ్యది ప్రామాదికంబు. నకారాదియైన యుత్తరపదంబు పరంబగునపుడు పూర్వపదాంతిమడకారంబునకు నకారంబగు ఉ. రెన్నాళ్లు (రెండు + నాళ్లు) మూన్నాళ్ళు (మూఁడు + నాళ్లు, వేన్నీళ్లు)(వేఁడి + నీళ్ళు.) (క॥ పదివేనఁబైనుప్పొద్దున । పదపడ రెన్నాళ్లు [illegible]

భార- ఆది. 1అ. : తే|| గీ|| చెంగుమాసినమూన్నాళ్లు నిగ్గుతోడ | బతికిలోకస మార్గంబు పరిహరించి' కాశి- 2ఆ. సీ|| గీ|| వరవర్ణోత్తమునేడు మూన్నాళ్ళనుండి | యుసురుగొన వెంటఁబరిగెడు నసురయొకఁడు' మను-4 ఆ. తే|| గీ|| ఏళ్ళనీళులనొండె వేన్నాళ్ళనొండెఁ | గడుపటోపిటోమినఁనొండెఁ గలుగుసుద్ధి' మార్కం. 8ఆ.

18 సూ—ద్విగువున నేకవచనంబు ప్రాయికంబుగాఁగదు మిశ్రంబునకుఁ గాదు.

✓ముచ్చిచ్చు - ముక్కారు - ముప్పాతిక - ముత్రోవ - ముప్విధములు

వ్యా—ద్విగుసమాసంబున నేకవచనంబు తఱచుగాఁ గలుగును. మిశ్రసమాసంబునఁ గలుగదు. ఉ. ముచ్చిచ్చు. ఇచ్చట సంఖ్యావాచకంబగు 'మూఁడు' శబ్దంబు పూర్వపదంబయి యుత్తరపదార్థప్రాధాన్యంబు గలిగినందున ద్విగువయ్యె. 'మూఁడు + చిచ్చు (లు)' ఇట్లుండఁ బనునేడవసూత్రంబున మూఁడుశబ్దాంత్య వర్ణంబునకు లోపంబును, పర 'చ' కారంబునకు ద్విత్వంబును గలుగఁ బనుమూఁడవసూత్రంబున మూకారంబు హ్రస్వంబయ్యె. (ప్రకృతసూత్రంబున నేకవచనంబు, ఇట్లే 'ముక్కారు, ముప్పాతిక, ముత్రోవ' ఇత్యాదులు. సీ|| గీ|| మున్ను ముచ్చిచ్చునువిచారిఁ గొన్నచోటు | కనుపపులు వేల్పుపడుచులుఁగన్నచోటు' మను- 2ఆ. 'తా|| వా|| వేల్పు సేరుకడలివెలఁదు కముత్రోవసరిమ్మగనఁగ నొప్పు విజగంగ, ఆంధ్ర—దేవ. 'క|| పిఁకఁబఱతెంచినల్లుడఁ| దాఁకినఁగడు నగ్గపరోరతిరిశిరహతిన | మూర్ఖకలు' భార- ఆది- 4. 'ముప్విధములు' విధాశబ్దంబు సంస్కృతికంబుగావున మిశ్రసమాసంబు. అందున నేకవచనంబురాలేదు. విధాశబ్దంబు కంధరాదులలోనిది. (దూ—తత్స-66సూ) కావునఁ గ్లీబత్వంబై తత్సమ పరిచ్ఛేదంబునందలి నలువదియనసూత్రంబుచే ముగాగమంబునొందె.ఒకానొకచో మిశ్ర. ద్విగుసమాసంబేకవచనాంతంబు ప్రయోగంబులం గానంబడియెడి. క|| తక్కినసైన్యములని లోఁ | జిక్కి పరాఙ్ముఖత నొలఁగెశివుఁడును భీతిణ్ | బొక్కుచు నలసతమయి నల్దిక్కులదరిగి నిలిచి యావులింపుచునుండన్, ఉ. హరి- 6 ఆ. ఉ|| అస్త్రార

నిజప్రభావములు సూపెడుగద్దియ మీఁద నెక్కి- ముల్లోకము గాన యేలుగతి లోలవిలోచన యేమి చెప్పఁగల౯, పాం - 1 ఆ. 'ముకుళితహస్తాగ్రమునను,' జైమిని-7 ఆ.

19 సూ—కొండొకచో సమాసంబులందు నామ్వాదికనుమ్వాదుల మువర్ణంబులు పవర్ణంబులగు.

నాఁపచేను - పాఁపతేఁడు ॥ కనుపపులు - జనుపనార॥ నాము - పాము - ప్రేము - వేము - అమ్ము - ఎమ్ము - ఇవి నామ్వాదులు ॥ కనుము - ఇనుము - ఉడుము - ఎనుము - జనుము - మినుము - ఇత్యాదులు కనుమ్వాదులు.

వ్యా—కొన్నిచోటుల సమాసంబులయందు 'నాము' మొదలైనశబ్దంబులయు, 'కనుము' మొదలైనశబ్దంబులయు, మువర్ణంబులకు గ్రమంబుగాఁ బువర్ణంబును, (పు) పవర్ణంబునునగు. ఉ॥ నాఁపచేను. 'నాము + చేను' ఇట్లుండఁ బూర్వశబ్దాంత్య మువర్ణంబునకుఁ బువర్ణంబు గలుగునయ్యది ఉత్తుగావునఁ దత్సమపరిచ్ఛేదంబులోని పం దొమ్మిదవసూత్రంబున దీర్ఘంబుపై నర్ధానుస్వారంబు గలిగెను. ఇట్లే 'పాము, (పాఁపతేఁడు) ప్రేము, (ప్రేఁపసజ్జ) వేము,(వేఁపచెట్టు)అమ్ము, (అంపకోలలు) ఎమ్ము, (ఎంపగూఁడు); ఇత్యాదులు. పవర్ణంబునకు ఉ. కనుపపులు. 'కనుము + పులు) : (గడ్డి)ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున మువర్ణంబునకు 'ప' వర్ణంబువచ్చెను. ఇట్లే 'జనుము' (జనపనార) ఇనుము, ఉడుము, ఎనుము, మినుము' ఇత్యాదులూహ్యంబులు. సీ॥ తనుసీమరపుఁ బెగ్గ తడవులనిడుపడు పాఁపతేఁడన శేషఫణికిసంజ్ఞ' ఆంధ్రభా-పాతాళభోగివర్గము. క॥ అను టయమునసలింగమునిడు | తనపట్టున ప్రేఁపసజ్జనంతపుబరణిఁ' మను-1 ఆ 'ఆ॥ వె॥ ఒక్కయెలుఁగుతేఁడు నక్కకొమ్మును నిట్టి | గోఁటదంబులున్న నాఁపపప్పు | పిలిక అల యంపకోలలు పెలపిండ్లు | గానుకిచ్చి కరయుగంబు మొగిచి' మను-4 ఆ. సీ॥ గి మున్న మున్నిన్నున విగాళిఁగొన్న చోటుఁ కనుపపులు [illegible]

మను-2 ఆ. 'ఉ॥ నరనాథ పాత్రముకల్ జనపదాన తెఱంగున విప్రముఖ్యకిన్' ఇత్యాదులు.

20 సూ—నిక్కలాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు.

నిక్కలి - కవ్వడి - పువ్విలుకాఁడు ॥ ఇత్యాదులు.

వ్యా—'నిక్కలి' మొదలైన సమాసంబులయందుఁ బూర్వపదం బాద్యక్షర శేషంబగుటయు, నుత్తరపదాదివర్ణంబు ద్విత్వంబు నొందుటయు' నిత్యాదికార్యంబులు ప్రయోగశరణంబులై యుండును. ఉ. నిక్కలి, కవ్వడి, పువ్విలుకాఁడు మొదలైనవి. 'నిక్కము + కలి' ఇచ్చట 'నిక్కము' శబ్దంబాద్యక్షరంబుతో శేషించె. ఉత్తరపదాదియైన కకారము ద్విత్వంబునొందె. 'కవ + వడి + కాఁడు' ఇచ్చట కవశబ్దంబాద్యక్షరశిష్టంబగుటయు, ఉత్తరపదవకారంబు ద్విత్వంబొందుటయు, తత్సమపరిచ్ఛేదంబులోని పదునొకండవ సూత్రంబు చేనయిన కాప్రత్యయంబు లోపించుటయుఁ గలిగె. 'కవ్వడి' శబ్దం బికారాంతంబు గావునఁ దత్సమపరిచ్ఛేదంబునందలి నలువదినాలుగవ సూత్రంబుచేఁ బ్రథమైకవచనలోపంబు. 'పువ్విలుకాఁడు' ఇచ్చట సమాసంబునందుఁ దద్ధితపరిచ్ఛేదంబునందలి పదునొకండవ సూత్రంబుచే 'కాఁ' ప్రత్యయంబు గలుగంగ దువర్ణకంబు. 'క- నాకు నిక్కలియయ్యెడు । శోకింపకు మహాత్మ నీవు సుందరిపుత్ర్యా । శ్లోకముజితశోకునతులప్ । వేసంగ్రబియుని బొందఁగలుగు వేగమె నీకున్' భార-ఆర-6 ఆ. 'క॥ కడఁగి ద్రుపదానుజుఁడును । వ్వడికవ్వడి నేసెనూఱు వాఁడిశరంబుల్' భార-ఆర-6 ఆ. 'ఉ॥ పువ్విలుకాఁడు నాహృదయమున్ నొగిలించుచున్నవాఁడు' ఉ-రా-7ఆ.

21 సూ—ఆకారంబున కామ్రేడితంబునకుందదర్థకంబున కయి యాయియనుశబ్దంబులు విభాషనగు.

వక్ష్యమాణ విధిచేతనయి యనుదాని కైకారాదేశంబునగు ॥ ఆయయికాలమ్ము - ఆయాయికాలము - అయ్యాయికాలము - అయ్యా

యీకాలము - ఆయైకాలము - అయ్యైకాలము - ఆయాకాలము - ఆయక్కాలము - అయ్యాకాలము - అయ్యక్కాలము.

వ్యా—తచ్ఛబ్దార్థ మిచ్చునట్టి యామ్రేడితాకారంబునకు 'అయి' 'ఆయి' అను శబ్దంబులు పర్యాయంబుగ నగును. (కాలము) వక్ష్యమాణవిధిచేత నయినను దానికైకారాదేశంబగును. వ్యా—క్రియాపరిచ్ఛేదంబునందలి నూటముప్పదవ సూత్రంబుచే 'అయి' శబ్దంబునకైకారాదేశంబు గలుగును. ఉ. అయయికాలము, ఆయాయికాలము, అయ్యాయికాలము, అయ్యాయికాలము, ఆయైకాలము, అయ్యైకాలము, ఆయాకాలము, ఆయక్కాలము, అయ్యాకాలము, అయ్యక్కాలము, 'ఆయయికాలము' (ఆ + ఆ + కాలము) ఇచ్చటఁబరంబైన ఆకారంబునకు 'అయి' ఆదేశంబును, సంధిపరిచ్ఛేదంబులోని మూఁడవసూత్రంబుచే యడాగమంబును గలిగెను. 'ఆయాయికాలము' పరంబయిన ఆకారంబునకు వైభాషికంబైన ఆయి ఆదేశంబు. 'అయ్యాయికాలము' పరాకారంబునకు యడాగమమును ఆయి ఆదేశంబులు కాఁగాఁ బదునాల్గవ సూత్రంబుచే ద్విత్వంబును, పదుమూఁడవ సూత్రంబుచే మొదటి ఆకారంబునకు హ్రస్వంబునయ్యె. 'అయ్యాయికాలము' యడాగమంబును, పరాకారంబునకాయి ఆదేశంబును గాఁగ, బదుమూఁడు పదునాలుగు సూత్రంబులచే హ్రస్వద్విత్వంబులు. 'ఆయైకాలము' ఇచ్చట బరాకారంబున కాదేశంబయిన 'అయి' కి క్రియాపరిచ్ఛేదంబులోని నూటముప్పదవ సూత్రంబుచే నైకారాదేశంబును, సంధిపరిచ్ఛేదంబులోని మూఁడవ సూత్రంబుచే యడాగమయకారంబును నయ్యెను. 'అయ్యైకాలము' యడాగమయకారంబునకుఁ బదునాలుగవ సూత్రంబుచే ద్విత్వంబును, పదుమూఁడవ సూత్రంబుచే మొదటి ఆకారంబునకు హ్రస్వత్వంబునునయ్యె. 'ఆయాకాలము' అయి' 'ఆయి' ఆదేశంబులుభయంబును విభాషగాన, బరాకారంబు ప్రకృతితోనుండ యడాగమంబుగలిగె. 'ఆయక్కాలము' ప్రకృతితోనుండిన పరాకారంబుమీఁది కకారంబునకుఁ బదునాల్గవ సూత్రంబున ద్విత్వంబును, పదుమూఁడవ సూత్రంబున నాకారంబునకు హ్రస్వత్వంబునునయ్యె. 'అయ్యాకాలము' ప్రకృతితోనుండిన పరాకారంబునకు యడాగమంబురాఁగాఁ బదునాలుగవ సూత్రంబుచే యకారంబునకు ద్విత్వంబును పదుమూఁడవ సూత్రంబుచే మొదటి ఆకారంబునకు హ్రస్వత్వంబును గలిగెను. 'అయ్య

క్కాలము' పరాకారంబుమీఁది కకారంబునకుఁ బదునాల్గవ సూత్రంబుచే ద్విత్వంబును, పదుమూఁడవ సూత్రంబుచేఁ బరాకారంబునకు హ్రస్వత్వంబును, పైసూత్రంబుల (14-13)చేత నేకరూపంబుగా యడాగమయ కారంబున కుద్విత్వంబును, మొదటి యాకారమునకు హ్రస్వత్వంబును గలిగె.

✓22 సూ—బహువ్రీహిని సమాసాంతకార్యంబులుం గానంబడియెడి.

ముక్కంటి - కడలిరామాలి - నలువ - గట్టువిలుకాఁడు.

వ్యా—బహువ్రీహి సమాసంబుయొక్క యంత్యంబున 'టి' కారంబు మొదలైన కార్యంబులు చూపట్టెడిని. ఉ. ముక్కంటి; కడలిరామాలి; నలువ; గట్టువిలుకాఁడు. 'ముక్కంటి' (మూఁడుకన్నులు గలవాఁడు=ఈశ్వరుఁడు) అను బహువ్రీహియందు సమాసాంతంబగుచు 'టి' వర్ణంబయ్యె. ఆచ్ఛిక పరిచ్ఛేదంబునందలి ముప్పదిమూఁడవ సూత్రంబుచే 'టి' వర్ణంబునకు ముందు పూర్ణబిందువు గలిగె. 'కడలిరామాలి' ఇచ్చట 'మాలు' శబ్దంబుకారాంతంబైనను బహువ్రీహిఘటకంబు గావున నికారాంతంబు సమాసాంతంబయ్యె. సముద్రుఁడను రాజుయొక్క గర్భముగలది=లక్ష్మి. ఇకారాంతంబగు మాలిశబ్దంబును గలదు. అపనంబుతో సమాసంబుచేసినప్పుడు సమాసాంతకార్యం బనవసరంబు. అప్పుడు షష్ఠీతత్పురుషంబుచే నీయర్థంబు లభించును. 'నలువ' ఇచ్చట నుత్తరపదంబు 'వా' శబ్దంబు. నోరర్థము. నాలుగునోళ్లు గలవాఁడన్న బహువ్రీహియందు 'వా' శబ్దంబుహ్రస్వంబయ్యె. వృత్తియందు 'నాలుగు' శబ్దంబునకు హల్లుపరంబుకాఁగా 'నలు' ఆదేశంబయి 'నలువ' అను రూపంబు సిద్ధించె. 'గట్టువిలుకాఁడు', పర్వతంబు ధనుస్సుగాఁ గలవాఁడను బహువ్రీహియందు 'క' కారంబు సమాసాంతంబయ్యె.

23 బహువ్రీహిని స్త్రీవాచ్యంబగుచో నుపమానంబుమీఁది మేనకుఁ బోఁడియగు.

అలరుఁబోఁడి - ననఁబోఁడి - పూఁబోఁడి - విరిఁబోఁడి.

వ్యా—బహువ్రీహి సమాసంబుచేత 'వనిత' వాచ్యమైనపు డుపమానపదంబు మీఁది 'మేను' శబ్దంబునకు 'బోఁడి' శబ్దాదేశంబగు. ఉ. అలరుబోఁడి; ననబోఁడి పూఁబోఁడి; విరిబోఁడి. 'అలరుబోఁడి, పుష్పంబువంటి మేనుగలదియును బహువ్రీహి యందు 'మేను' శబ్దంబునకు 'బోడి, అనునది యాదేశంబయ్యె. ఇట్లే 'ననబోఁడి, ఇత్యాదులు బహువ్రీహిసమాసంబులనియు, వానియందలి 'మేను, శబ్దంబునకు 'బోఁడి; అనునది సర్వాదేశంబైనదనియు, సూరిగారి యాశయంబు. వాస్తవంబున నాలోచింపఁగా 'అలరుఁబోఁడి, తీయఁబోఁడి, పూఁబోఁడి ఇత్యాదులయందు 'పోఁడి, శబ్దంబుగాని 'మేను,శబ్దంబున కాదేశంబుగావచ్చిన 'బోఁడి, శబ్దంబుకాదు. 'మేను, శబ్దాదేశంబైన 'బోఁడి, శబ్దంబనిసమ్మతించినచో మించుబోఁడి,ఇత్యాదులుసాధువులగునుగాని,మించుఁ బోణి, ఇత్యాదిణకారఘటితరూపంబుల సాధువులగును. 'పోఁడి, శబ్దంబని గ్రహించి నచోఁ బ్రకీర్ణక పరిచ్ఛేదంబులోని పదుమూఁడవ సూత్రంబునందు నదంగ్యాదులలో 'పోఁడి, శబ్దంబున్నది కావున 'పోణి, అనుణకారఘటితరూపంబు సాధువగుటయేకాక 'మించుబోణి' ఇత్యాదిరూపంబులు శాస్త్రీయంబులగును. కావుననే యీక్రిందిప్రయోగంబు సాధువగుచున్నది, సీ॥ గీ॥ మేటిరతులకుసురతాణి మించుఁ బోణి, తా రా—4ఆ. మఱియు 'పోఁడి' శబ్దంబుపరంబగుచుండ నుదంతంబులకే గాక సరాఁ జంతపూర్వపదంబులకు నుగాగమంబగును. అందున శా॥ అమ్మా మీగలుబోఁడ బాగ్రిణులా బాహాజన్ములో ద్రోపదక ! దయ్యంబోఁడి నరింపఁగా పసుపుకే తేఁ జూమనాదిత్యులో' పాంచా—3ఆ. ఇత్యాదుకారాంత పూర్వపదస్థలమ్ములందుఁ బూర్ణానుస్వారంబసాధువగు. 'అలరుఁబోఁడి, ననఁబోఁడి, విరిఁబోఁడి' ఇత్యాదులందుత్తర పదంబు 'పోఁడి' శబ్దంబుకావునఁ బూర్వపదంబునకు నుగాగమంబురాఁగాఁ బకారంబునకు సరళాదేశంబగుచో నాదేశసరళంబునకు ముందునర్ధబిందువును, పక్షంబునఁ బూర్ణానుస్వారంబును గలుగును. కనకఁబైసమాసంబులందలి పూర్వపదంబుపై నర్ధానుస్వారాదులుండవలయును. సూరిగారి మతంబునఁ బూర్వపదంబుపై నర్ధానుస్వారంబు 'మించుబోణి' ఇత్యాదులందు ణకారంబును నశాస్త్రీయంబులు కావలసివచ్చును. కాఁబట్టి 'అలరుఁబోఁడి' ఇత్యాదులు బహువ్రీహిసమాసంబులనుకొని ప్రకృతసూత్రంబుచేబహువ్రీహిని 'మేను, శబ్దంబునకు 'బోఁడి' శబ్దాదేశంబు కలుగునన్నవిధికి సూరిగారిభ్రమ

యేటూలంబని గ్రహింపవలయును. 'మ॥ సుమనోవల్లరి యూనుధానరసియై సొంపారె పృథుదార్ఢ్యదియై । కోమరుం బ్రియపుగంధయై చిగురుటాకుంబోఁడి నీకేతగుఁజా" వసు. 'శా॥ పూవుంబోఁడి సుధాంశు బింబసుసుమాపూర్ణాభిషేకప్రియా । రావీలోత్పలవల్లి నాలెంగనుంగల్వాన్న ప్పనాళీజనుల్, వసు-3 ఆ. 'అలగుంబోఁడులు గూడి సన్నుదానకేవజ్ఞక్షణాబాలనే । పలుయుంటుంపను దీపూపనుని పెం డైలంబి పస్వి పుపా । టలగంధయిటిరమ్ము' పాంచా-4ఆ. 'మ॥ మెలుఁగుంబోఁడులు పిటసాని నర్తై మిస్నెటబంగారుతా । -మరిపుష్పాల్ గ్రహింపఁబోవరత్నానికి పరిణయము-॥ఆ. 'మ॥ ఆయుఃస్థలో । ముఁగుంబోఁడినసించె నోర్తుబహుకుంభిబింబితాంగ్రాకృతిఁజా, వరాహ-9 ఆ. 'మ॥ చిగురుంబోఁడి రయుంగదే యదుపతిస్త్రీలెవ్వరేనిందులే। రుగదా' కళా-3ఆ. 'క॥ యౌవనముకొలిగినప్పుడే । పూవుంబోఁడులపుఁ బహుల్భోగంబులుగా । కావిభవంబులపుఁ గోయో' కళా-4ఆ 'క. అలగుంబోఁడుల కోపలు । నలగుంబోఁడుముఖు సీను నగ్గలమును చుఁజా । పలపూవాడక యుండుము । తేఁపూవున కెంచి వికచతామరసాక్షీ' పా-1ఆ. 'వేల్పుంబువుంబోంఢు' యయా-1ఆ 'క॥ ఎ । పృష్టానవలరినమకలం బట్టువువారలకుచేను పూవుంబోఁడీ' యు సు 3ఆ 'క॥ మనుష్యమ్తికచే వింటం । ననపూఁతుఁజాగారపంచి తలిరుంబోఁడీ' యు సు 3ఆ. 'మ॥ అలరుంబోఁడులమిన్న గొముఖునుఘామయంపంపు రాబిల్క-వా' నిర్వా, 2ఆ. 'క॥ పలుపముల్రాయును నీ । చిగురుంబోఁడెనమ్మితలుకొ త్తింగఁజా' నిర్వా 3ఆ. 'క॥ తులువలనడకలు తపఁబడె । దళిరాకుంబోంఢ్లనడలు తపఁబడవోవఁగఁజా' అచ్చ-బాలకాం. 'క॥ రాకోమరుఁజూచి యాన్నిగు । రాకుంబోఁడితయు నలంతినైయుల్లమునో' అచ్చ-బాలకాం.

24 ద్వంద్వంబునందు ఋకారంబునకు రవర్ణంబు విభాషనగు.

మాతృపితలు - మాతాపితలు - ఇత్యాదులు.

వ్యా—ద్వంద్వసమాసంబునందుఁ బూర్వపదాంతంబైన ఋకారంబునకురవర్ణంబు (క్రావడి) వైకల్పికంబుగా నగును. ఉ. మాత్రపితలు; మాతాపితలు. 'మాతృపితలు' ఇచ్చటఁ బూర్వపదంబైన 'మాతృ' శబ్దంబు ఋకారాంతంబు. ఈసమాసంబు సిద్ధసమాసంబు. 'ఆనఙృతోద్వంద్వే' అనుసూత్రంబుచే నుత్తరపదంబు పరంబగుచుండఁ బూర్వపద ఋకారంబునకు విధింపబడుచున్న యానఙాదేశంబును బాధించి యంతకుమున్న ప్రకృతసూత్రంబుచే రేఫాదేశంబు కలుగునని భావంబు. రేఫాదేశంబు రానియపుడు 'ఆనఙృతోద్వంద్వే' అనుపూర్వోక్త సాంస్కృతిక వ్యాకరణసూత్రంబున నాఋకారంబున కానఙాదేశంబుగలిగి 'మాతాపితలు' అగును. ఈరేఫాదేశంబు 'ద్వంద్వేగీర్వాణికేదీర్ఘాత్పరతోపివికల్పతః' అనుకారికచేతను గీర్వాణద్వంద్వ సమాసంబునందు (సిద్ధసమాసమందు) దీర్ఘంబుతరువాత వచ్చుఋకారంబునకు రేఫాదేశంబు కలుగునని చెప్పుటచేత 'మాత్రపితృబుద్ధినంభోధపుత్రిఁగొలుతు, ఇత్యాది కవిప్రయోగంబులు సాధువులయ్యె. హ్రస్వంబుతరువాతవచ్చు ఋకారంబునకు నీసూత్రంబుచే రేఫాదేశంబుగలుగదు. అందున 'పితాపుత్రులు, అన్న యానఙాదేశయుక్తరూపంబే సాధువగును గాని 'పితపుత్రులు, అని రేఫాదేసంయుక్తరూపంబు శాస్త్రీయంబుకాదు. గీర్వాణద్వంద్వసమాసంబునందు (సిద్ధసమాసము) హ్రస్వంబుతరువాతిపూర్వపదసంబంధి ఋకారంబునకు రేఫంబు రాదుకావుననే యీక్రిందిపద్యంబునఁ బితృశబ్దంబు రేఫాదేశాంతము కాలేదు. 'క॥ నామములఁ బితృపితామహ। నామంబులమ్రగ బిరుదనామంబుల సాంగ్రామికులెటిఁగింతురుసము। నామెున నీమొనను జూడ్కులకరకయున్నె., మఱియు నీరేఫాదేశంబు సంస్కృతద్వంద్వంబునందు నానఙాదేశంబువోలె సమాసచరమావయవమైనపదము (కడపటిపదము) పరంబగునప్పుడే దానికిఁ బూర్వంబైన పదంబుయొక్క ఋకారంబునకు వచ్చునుగాని బహుపదంబులు మేళగించిన ద్వంద్వంబునందు ఋకారాంతపదంబు కడపటిపదంబునకుఁ బూర్వంబుగాదుండనిచోఁ బ్రకృతరేఫాదేశంబు రాదని యెఱుంగవలయు. కావుననే రేఫాదేశరహితంబులైన యీక్రింది ప్రయోగంబులు సాధువులగుచున్నవి. తే॥ గీ॥ మాతృపితృదారపుత్రక భ్రాతృశతస। హస్రకంబులు సంస్కృతిననుభవింపఁ। బడియె నందులనెవ్వనికడలువాఁడు ॥ నరుఁడనిత్యత నూహించుటరయనిరవు' క॥ మాతృపితృపరుషులకగ। నేతెంపుగ, ఇచ్చటి ద్వంద్వంబునం

ను మాతృశబ్దంబు కడపటిపదంబునకు ముందురాలేదు. కావున రేఫాదేశయుక్తంబు గాని యానఙాదేశయుక్తంబుగాని కాలేదు. (ఉ॥ క్షత్రియసంస్కృతులై ధరణిగావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ। క్షత్రియ వైశ్యశూద్రులనఁగాఁ గలనాలుగు జాతులకౌ స్వచా। రిత్రము దప్పకుండఁగఁ బరీక్షితుఁగావిన యట్లురాజుమాం। ధాతృరఘుక్షితీశులు మదంబునఁ గావిరె యేయుగంబునకౌ, భార-ఆది. 2 ఆ. ఈపద్యంబునందు (మాంధాతృరఘుక్షితీశులు), అనిన ద్వంద్వంబునందు మాంధాతృశబ్దంబు రేఫాదేశయుక్తంబై భారతంబునందున్నట్లు తెంచియుండినను సూరకవి. (గీ॥ ఋౠకారాంతశబ్దంబు ద్వంద్వమైన। రేఫమగుదుఁ బ్రవర్తిల్లు దృష్టముగాను। పత్రివరహయవాగ్వసూనేత్రముఖను। రాభినందితపాదాబ్జయన్న యట్లు, కవిసం-ప్రథమ-28 ల. అనుపద్యలక్షణంబునకు లక్ష్యంబుగాఁ జూపెను. అప్పకవి పైపద్యచతుర్థపాదంబునందు మాంధాతృశబ్దంబు భారతరచనాసమయంబున ఋకారాంతంబుగానే రచింపఁబడినదని యెంచి రేఫశ్లిష్టమైన యక్షరంబులకు రేఫశ్లిష్టంబుగానియక్షరంబు ప్రాసంబుగానుండవచ్చు నన్నదానికిఁ బైపద్యం బుదాహరణంబుగా నిరూపించెను. కొన్ని ప్రాచీన భారత పుస్తకంబుల రేఫయుక్తంబుగాను, మఱికొన్నిటియందు రేఫరహితంబుగాను మాంధాతృశబ్దం బుండవచ్చును కావునఁ బూర్వోక్తకవు లిద్దఱును ఉభయపక్షంబుగా నభిప్రాయపడిరి శాస్త్రంబున (మాంధాతృరఘుక్షితీశుల అన్న ద్వంద్వంబులో రఘుక్షితిశబ్దంబు సమాసచరమపదంబు (కడపటిపదంబు) కానదానికిఁ బూర్వంబునందున్న మాంధాతృశబ్దంబునకు రేఫాదేశంబు రావచ్చును. ఆ యాదేశంబు విభాష గావున మాంధాతృశబ్దంబు ద్వంద్వంబందు ఋకారాంతంబుగానుండవచ్చును. (మాతాపితలు), అన్న ద్వంద్వంబునందు రేఫాదేశాభావంబునందు నానఙాదేశంబు వలె (మాంధాతృరఘుక్షితీశులు), అన్నచోటున రేఫాదేశంబురానియపుడు నానఙాదేశంబు రాదు. (ఆనఙ్కృతో ద్వంద్వే, అను సూత్రంబుచే విహితంబైన యానఙాదేశంబు విద్యాసంబంధవాచకంబులును, యోనిసంబంధవాచకశబ్దంబులును, నైన ఋకారాంతపూర్వపదంబులకే వచ్చును. (మాతాపితలు), అనుచో మాతృశబ్దంబు యోనిసంబంధవాచకంబు. (హోతాపోతలు), అను ద్వంద్వంబునందు హోతృశబ్దంబు విద్యాసంబంధవాచకశబ్దంబు. కావున నానఙాదేశంబు సాధీయంబు మాంధాతృశబ్దంబు విద్యాయోనిసంబంధవాచకంబులలో నేదియుంగానియందున రేఫాదేశాభావపక్షంబున

ఋకారాంతయుక్తంబే సాధిష్ఠంబగు. కావున నప్పకవి ఋకారాంతంబని యెంచి రేఫశిష్ట ప్రాసంబునకు నుదాహరణంబుగాఁ జూపుట సర్వపక్షంబుల రమణీయంబని యెంచవలయు. శ్లో॥ పితుర్దశగుణం మాతా గౌరవేణాతిరిచ్యతే, అను శాస్త్రంబున మాతజనకునికంటెఁ బూజ్యతమురాలుగాన 'మాతాపితలు' ఇత్యాదిద్వంద్వంబులందు జననీవాచకశబ్దంబు ముందుండుట శాస్త్రీయంబు.

25 సూ.—సమాసవిభక్తికి లోపంబగు లట్టునకుఁ గాదు.

రామునిబాణములు ॥ సరసపువచనములు ॥ వేవెలుఁగు ॥ గుణముల ప్రోక.

వ్యా.—సమాసంబులయొక్క విభక్తికి లోపంబుగలుగును. తత్సమపరిచ్ఛేదంబు నందలి ముప్పదియొకండవ సూత్రంబుచే విభక్తులకు విహితంబైన లడాగమంబునకు లోపంబుగలుగదు లడాగమంబుకేవలకావున విభక్తికి నాద్యవయవమై సమీపంబునఁ జేరెను. వృషభాదులకు జన్మకాలంబున లేకుండి మధ్యకాలంబున శృంగంబు లుద్భూతంబులైనను శృంగావయవవిశిష్టంబునందే వృషభవ్యవహారంబు శాస్త్రలోకసమంజసమగు నట్లులు లడాగమవిశిష్టంబైనవిభక్తియందే విభక్తిత్వసత్త్వంబు పర్యాప్తంబగునుగాని లడాగమంబువిడిచిన కేవలవిభక్తియందుఁ దాదృశవ్యవహారంబు రానేరదు. కాఁబట్టి సమాసవిభక్తికి లోపంబు విధింపుచో లడాగమయుక్తస్థలంబులో లడాగమవిశిష్ట విభక్తికి లోపంబు ప్రాప్తింపుచున్నది. 'ప్రాప్తిపూర్వకోహినిషేధః' అను శాస్త్రంబునఁ బ్రాప్తింపుచున్న లడాగమలోపంబు రాదనియుఁ, గేవలవిభక్తికే వచ్చు ననియు నపూర్వంబుగా నిషేధంబు సూత్రితంబయ్యె. తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదిమూఁడవ సూత్రంబుచే విహితంబైన నిగాగమంబునకు లోపనిషేధంబు చెప్పంబడలేదు. నిగాగమంబు డుమంతంబునకు విధింపంబడినది. కాన నిగాగమంబు ప్రకృతికి నవయవంబుగాని విభక్తికి నవయవంబుగాదు. కనుక లోపంబునకుఁ బ్రసక్తియేలేదు. 'ఉ. రామునిబాణములు' ఇచ్చట రామునియొక్క బాణంబులని విగ్రహంబుండఁగాఁ బూర్వోత్తరపదంబుల సంబంధంబైన యొక్క, ప్రథమావిభక్తులకు లోపంబుగలిగె. అనంతరము 'రామునిబాణ' అనువిశిష్టంబుకంటెఁ బరిగి ప్రథమావిభక్తి యుదయించె ఇట్లు

తక్కినయుదాహరణంబులయందును బూర్వోత్తరపదవిభక్తులు లోపించుననియు విశిష్ట సమాసంబుకంటెఁ దిరిగి యూయావిభక్తి యుప్పతిల్లుననియు నూహించు కోవలయును. సరసపువచనములు' ఇచ్చట, సరసములు + వచనములు' ఇట్లు కర్మధారయవిగ్రహం బుండఁ బ్రికృతసూత్రంబునఁ బూర్వపదబహువచనంబునకు లోపంబుగలిగె. తత్సమప రిచ్ఛేదంబునందలి నలువదియవ సూత్రంబుచే ముగాగమంబు ప్రకృతికి విధింపంబడినది కావునఁ బ్రకృతసూత్రంబున దానికి లోపంబు ప్రసక్తింప లేదయ్యె. తత్సమపరిచ్ఛేదం బునందలి నలువదియొకండవ సూత్రంబుచే ముగ్గకకార్యంబు ముగాగమంబునకును నగు ను గాన సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పదిరెండవ సూత్రంబుచే ముగాగమంబునకుఁ బు వర్ణంబయ్యె. పువర్ణంబైనచో 'సరసపువచనములు, అను విశిష్టరూపంబగును 'వేవెలుఁగు, ఇచ్చటఁ బూర్వపదంబైన 'వే, శబ్దంబునకు సహస్రమర్థంబు. దీనికంటెఁ బ్రథమావిభక్తి యుప్పతిల్లి సమాసంబుకానఁ (బహువ్రీహి) బ్రకృతసూత్రంబున లోపంబుకలిగె. 'గుణ ములప్రోక గుణములయొక్క ప్రోక, ఇట్లు విగ్రహవాక్యంబుండ యొక్కాదివిభక్తులు లోపించె. లట్టునకు లోపంబునిషేధింపంబడినది కావున సమాసఘటితలకారంబునకు లోపంబురాలేదు. ఇచ్చట సమాసశబ్దంబు వృత్తికి నుపలక్షణంబు. కనుక 'జాలరి, ఇత్యాదితద్ధిత వృత్తియందు విభక్తి లోపంబుగలిగె.

26 సూ—కర్మాదులకుఁ బ్రాధాన్యవివక్షయందు ధాతుజవిశే షణంబులుకర్తతోడంబోలె వానితోడసమసించు.

రాముఁడురక్షించిన భృత్యుఁడు - రాముఁడువాలినేసిన బాణ ము - రాముఁడుగోవునిచ్చిన విప్రుఁడు - రాముఁడు వెడలిన వనంబు- రాముఁడు వసించిన పర్ణగృహము - రాముఁడు వసించినచోటు.

వ్యా—కర్తముఖ్యముగా నెఱవేఱుచునట్టి వ్యాపారంబు కర్మాదికారకంబుల పై నారోపింపంబడినచో ధాతుజ విశేషణంబులు కర్తనుంబలెఁ గర్మాదికారకంబుల కును విశేషణంబగునని యర్థము. ఉ. 1 రాముఁడు రక్షించినభృత్యుఁడు, 2 రాముఁడు వాలినేసిన బాణము, 3 రాముఁడు గోవునిచ్చిన విప్రుఁడు, 4 రాముఁడు వెడలిన వనం బు, 5 రాముఁడు వసించిన పర్ణగృహము, 6 రాముఁడు వసించిన చోటు (1) ఇటఁబూర్వ

ర్థంబైన రక్షించుట, రామునిచే ముఖ్యంబుగా నెఱవేర్పందగ్గది. అయిన నట్టిరామనిష్ఠమైన రక్షణ భృత్యునిపై నారోపింపంబడినది కావున, భృత్యుని రక్షించిన రాముఁడు, అన్నవాక్యంబున 'రక్షించిన' అనునది రామునకుంబలె 'రాముఁడు రక్షించిన భృత్యుఁడు, అను ప్రకృతవాక్యంబులోఁ గూడ, 'రక్షించి' అనునది భృత్యునికి విశేషణంబయ్యెను. ఈవాక్యంబున రాముఁడు కర్తయును భృత్యుఁడు కర్మంబునుగాన నియ్యది కర్తృవ్యాపారంబుపై నారోపించినందులకు నుదాహరణంబు (2) ఈవాక్యంబునందు 'ఏయుట, (కొట్టుట) అను ధాత్వర్థంబును నెఱవేర్పఁగా రాముండు ప్రధానుండు. అయినను నట్టిక్రియను నెఱవేర్చుటకుఁ బ్రధానంబుగా బాణమే వివక్షింపంబడినది కావున 'బాణముతో వాలినేసిన రాముఁడు, అన్నవాక్యంబున 'ఏసిన, అను విశేషణంబు రామునికింబలె 'రాముఁడు వాలినేసిన బాణము' అను, ప్రకృత వాక్యంబునంగూడ 'ఏసిన, అనువిశేషణంబు బాణంబునకు సంబంధించె. కొట్టుటలో రాముఁడు కర్తయును బాణంబుకరణంబును నైనందున నియ్యది కర్తృవ్యాపారము కరణంబుపై నారోపింపంబడినందుకు నుదాహరణము (5) ఇచ్చోట 'ఇచ్చు క్రియ రామునిచేఁ ప్రధానంబుగా నెఱవేఱుపఁదగినది. అయినను నట్టిక్రియ విప్రుఁడు నెఱవేర్చినట్టులు వివక్షింపంబడినది కావున 'విప్రుని కొఱకు గోవునిచ్చిన రాముఁడు, అన్నవాక్యంబున 'ఇచ్చిన, అనునది రామునికింబలె 'రాముఁడు గోవునిచ్చిన విప్రుఁడు, అన్న ప్రకృతవాక్యంబు నంగూడ 'ఇచ్చిన, అన్నది విప్రునికి సంబంధించె. ఇచ్చుటయనఁ ద్యాగంబు త్యాగక్రియకుఁ గర్త రాముఁడును త్యాగంబునకు నుద్దేశభూతుఁడు విప్రుఁడును గాన వాక్యంబు సంప్రదానంబుపైఁ గర్తృధాత్వర్థ మారోపింపఁబడినందులకు నుదాహరణము (4) ఇచ్చోటవెడలుట, (నిర్గమించుట) అను క్రియ చేతనంబునే నెఱవేర్పఁదగినది కాన రామునకుఁ బ్రధానంబై సమన్వయించును. అయినప్పటికిఁ బ్రకృతసూత్రంబున నట్టిచేతన వ్యాపారంబు అచేతనంబైన వనముపై మోపఁబడినందున 'వనమునుండి వెడలిన రాముఁడు, అన్నవాక్యంబున 'వెడలిన, అను శబ్దంబు రామునకుంబలె 'రాముఁడు వెడలిన వనంబు, నీప్రకృత వాక్యంబునఁగూడ 'వెడలిన, అన్నదియచేతంబైన వనంబునకు విశేషణంబుగా సమన్వయించినది. ఇచ్చోట రాముఁడు వనంబునుండి విడిపోయినందున 'వనము, అపాదానకారకంబయ్యె. కర్తృక్రియ యపాదానకారకంబుపై సంక్రమింపఁజేసినందులకు

ను నియ్యఁగ యుదాహరణంబు. (౫) ఇచ్చోట వసించుటకు ముఖ్యంబుగా రాముఁడు కర్త. అట్టి వాసక్రియ పర్ణగృహంబుపై నారోపింపఁబడినది కాన (పర్ణగృహమందు వసించిన రాముఁడు, అన్న వాక్యంబున (వసించిన, అనునది రామునికింబలె (రాముఁడు వసించిన పర్ణగృహము, అన్న ప్రకృతవాక్యంబున నైతము (వసించిన, అన్న విశేషణంబు పర్ణగృహంబునను సమన్వయించినది. ఇచ్చట రామునకుఁ బర్ణగృహమాపశ్లేషికాధారంబుగావున, గర్తృక్రియ యధికరణకారకంబుపై సంబంధింపఁ జేసినందులకు నియ్యది యుదాహరణము. (౬) కేవలము గాక రణంబునఁ గూడఁ బైదానియందుంబలెఁ గర్తృక్రియ యధికరణంబుపై నారోపింపఁబడినది. సంస్కృతవ్యాకరణంబునందుం గూడఁ గర్తృవ్యాపారంబు కర్మాదికారకంబుపై నారోపించుటగలదు గాని తెనుంగుభాష (రాముఁడు రక్షించిన భృత్యుఁడు, ఇత్యాదివాక్యంబులలో ,రక్షించిన' అనుదానికి రాముఁడును, భృత్యుఁడును, కర్తలైనట్టుల (In construction) సంస్కృతభాషయందు నేక క్రియలకుఁ గర్తయును, కర్మాదికారకంబునకును నన్వయంబులేదు. మఱియు సంస్కృతభాషయందుఁ గర్తృవ్యాపారంబు కర్మాదికారకంబులపై సంక్రమింపఁ జేసినప్పుడు కర్మాదికారకపదార్థంబులకు శక్త్యాధిక్యము భాసిల్లుచున్నట్టులు స్ఫురించుచుండును. తెలుంగుభాషయందుఁ గర్తృక్రియ నారోపణవలన నట్టిసత్త్వంబు స్ఫురించుటలేదు. స్పష్టముగ కొన్ని సంస్కృతభాషయందలి వాక్యంబు లుదాహరింపంబడును. 'ఉ॥ అసిశ్ఛినత్తి' (కత్తి నఱకుచున్నది) వాస్తవంబున వాక్యంబిట్టులుండవలెను. 'శూరః అసినా ఛినత్తి' (శూరుండు లెస్సగాఁ గత్తితో నఱకుచున్నాఁడు) ఇట్లు నఱకుటకు దేవదత్తుఁడు కర్తయును, కత్తి కరణంబునైనను మొదటనిచ్చిన యుదాహరణంబునందుఁ గత్తియే నఱకుటకుఁ గర్తగాఁ జేయంబడినది. అందున శూరునిప్రయాసమవసరంబు లేకుండనే కత్తి స్వయంబుగ నఱకునంతటి శక్త్యతిశయంబు గలదని స్ఫురించుచున్నది. 'కాష్ఠాని పచంతి' (ఇంధనంబులు వండుచున్నవి) ఇచ్చట వండుట మనుష్యుని వ్యాపారంబైనను నయ్యధికరణంబులైన యింధనంబులపై సంక్రమింపఁజేయుటవలన వానియందు శుష్కత్వమార్దవాదిశక్త్యతిశయంబున్నట్టులు తెలియును. (స్థాలి వండుచున్నది) ఇటవండుట యొకానొక దేవదత్తుని వ్యాపారంబైనను నయ్యది యధికరణకారకంబైన స్థాలిపై నారోపించినందున దానియందు (స్థాలియందు) వేగముగ వెచ్చనై యన్నంబుడుకునంతటి పలుచనితనము మొదలైన శక్త

త్యాతీతీయంబు కలదని విశదపడుచున్నది. పైవాక్యంబులఁ గర్త్రాద్యపాదానంబు కర్మాదికారకంబులపై నారోపింపఁబడినను 'రాముఁడు రక్షించిన భృత్యుఁడు' ఇత్యాది వాక్యంబులందు గర్తయైన రాముఁడును, కర్మకారకంబైన భృత్యుఁడును వాక్యాంతర్గతులైనట్లులు 'సాధ్వసిశ్ఛినత్తి' ఇత్యాది వ్యాకరణంబులయందు ఖడ్గాదికార కారకంబులతోఁ బాటు శూరాదికర్తలు వాక్యాంతర్గతులు గాలేరు. ఇట్లు భాషాస్వరూపం బునఁ గొన్ని భేదంబులు కలవు.

ఇదిసమాసపరిచ్ఛేదము.

తద్ధితపరిచ్ఛేదము.



విభక్త్యంతంబులైనశబ్దంబులమీఁద భావార్థమత్వర్థాదులయం దుఁ బ్రయోగించుప్రత్యయంబులు తద్ధితంబులనంబడు. ఇట్టిప్రత్యయం బులను విధించుభాగంబు తద్ధితపరిచ్ఛేదంబు.

1 తనవర్ణకంబు త్వార్థంబునందగు.

త్వార్థంబనఁగా భావంబు - ప్రవృత్తిజన్యబోధంబునందుఁ బ్రకారం బుభావంబు ॥ రామునితనము - రాముతనము - మనుమనితనము - సీతతనము - గొప్పతనము - కొంటెతనము - నల్లఁదనము - పుల్లఁదనము.

వ్యా—'తన' ప్రత్యయంబు త్వార్థంబునందుఁ గలుగు సంస్కృతంబులో 'రామత్వం, పాత్రత్వము' ఇత్యాదులయందు 'త్వ' ప్రత్యయంబు తెలియఁ జేయునట్టి భావార్థంబునందుఁ దెలుఁగుభాషలో 'తన' వర్ణకంబగు. (సూత్రము) త్వార్థంబనఁగా భావంబు, ప్రవృత్తిజన్యబోధంబునందుఁ బ్రకారంబు భావంబు. వ్యా—ప్రవృత్తినిమిత్త

బుట్టినయర్థజ్ఞానంబులో విశేషణంబుగాఁదోఁచునది భావంబనంబడు. ప్రత్యయంబునకు ముందున్న శబ్దంబు ప్రకృతియనంబడును, ఉ. రామునితనము, రాముతనము. తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదిమూఁడవసూత్రంబుచే నిగాగమంబు వైభాషికంబు. రామునియొక్క ధర్మంబని యర్థము. ఇట 'యొక్క' అనుషష్ఠీవిభక్తికిముందు రామశబ్దంబున్నయది. కావున ప్రకృతి. రామశబ్దంబునకు రాముఁడర్థము. రాముఁడనఁగా రామత్వము (రామునితనము) గలపురుషుఁడని విస్పష్టార్థము. రామునియందు రామత్వము (రామునితనము) విశేషణంబుగా భాసించుచున్నది గావున నట్టియర్థంబు భావంబనాఁబడు. కానిక్రియాపరిచ్ఛేదంబులోని ముప్పదియేడవసూత్రంబునందలి భావశబ్దార్థంబును, ప్రకృతసూత్రంబునందలి భావశబ్దార్థంబును నొక్కటియేయని భ్రమింపవలదు. 'మనుమనితనము' తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదినాల్గవసూత్రంబుచేఁ దేనుఁగుడుమంతంబు గావున నిగాగమంబు నిత్యంబు. కావున 'రాముతనము' అన్నయట్లు 'మనుమతనము' అని పక్షంబున ననఁగూడదు. మనుమునియొక్క ధర్మము ఇట 'యొక్క' ప్రత్యయంబునకుముందు 'మనుము' శబ్దంబున్నయది. కావున నయ్యది ప్రకృతి. మనుముఁడనఁగా మనుమనితనంబుగల పురుషుఁడు ఇట్లే 'సీతతనము' (సీతాత్వము) గొప్పతనము (మహత్త్వము) కొంచెతనము (న్యూనత్వము) నల్లఁదనము (నీలత్వము) పుల్లఁదనము (ఆమ్లత్వము) ఇత్యాదులు. నల్ల పుల్ల శబ్దంబులవంటి గుణవాచకంబులు గావున 'తన' వర్ణకంబు పరంబగునప్పుడు సంధిపరిచ్ఛేదంబులోని ముప్పదియేనవ సూత్రంబున నుగాగమ ప్రాప్తిచే నర్ధానుస్వారాది కార్యంబులు గలవయ్యెను.

2 సూ—ఇటవిశేషంబుత్సర్గంబునకు విభాషనుబాధకంబగు.

స్పష్టము.

వ్యా—ఈతద్ధిత ప్రకరణంబునందుఁ గ్రిందవచ్చునట్టి విశేషసూత్రంబులు (అపవాదసూత్రంబులు) 'తన' వర్ణకవిధాయకంబైన పూర్వోక్తసామాన్య సూత్రంబునకు వికల్పంబుగా బాధకంబులగు. అనఁగాఁ జిన్నాదులు మున్నగువానికి నీక్రింద 'తిక' వర్ణకాదులు విశేషించి విధింపఁబడినను బక్షంబున 'తన' వర్ణకంబు తప్పక కలుగునని భావంబు.

3 సూ—చిన్నాదులకు ఱికవర్ణకంబగు.

చిన్నఱికము-కన్నెఱికము ॥ చిన్న - కన్నె - చుట్టము - దొంగ - పేద - మిండ - లంజె - ఇత్యాదులు చిన్నాదులు.

వ్యా—చిన్నమున్నగు శబ్దంబులకు 'ఱిక' ప్రత్యయంబువచ్చును. ఉ. చిన్నఱికము (చిన్న + ఱికము) కన్నెఱికము; చుట్టము, దొంగ, పేద, మిండ, లంజె, మొదలగునవి చిన్నాదులు గావునఁ బైవానికింబలె ఱిక ప్రత్యయంబూహించునది. పక్షంబునఁ బ్రథమసూత్రంబుచే 'తన' వర్ణకంబగు. ఉ. 'చిన్నతనము, కన్నెతనము' ఇత్యాదులు. 'చుట్టము' శబ్దంబునకు 'తన' వర్ణకంబుపరంబైనపుడు తద్ధితవృత్తి కాన మువర్ణకంబు లోపించెడిని. ఉ. చుట్టతనము సంధిపరిచ్ఛేదంబులోని ముప్పదియేనవసూత్రంబుచే 'సరసపుఁదనము, సరసపుందనము, సరసపుద్దనము' అన్నయట్లు 'చుట్టపుఁదనము, చుట్టపుందనము, చుట్టపుద్దనము' అనియుఁ దద్ధితవృత్తి యగుటను మువర్ణకలోపంబు రానిరూపంబులు తనవర్ణకంబు పరంబగునపుడీ శబ్దంబునకుఁ బక్షంబునను. తద్ధితవృత్తియైనను 'తన' వర్ణకంబుపరంబగుచో దక్కిన ప్రత్యయంబులందుంబలెఁ బ్రథమావిభక్తి మువర్ణకంబునకు లోపంబు సామాన్యంబుగా రాదు ఈయర్థము, సంధిపరిచ్ఛేదంబులోని ముప్పదియేనవ సూత్రంబుచే 'తన' వర్ణకంబు పరంబగునపుడు పుంపులకు (సంధి—పరి—32 సూ॥ చే మువర్ణకస్థానీయములు) నుగాగమంబు విధించుటంజేసి, యను మేయింపఁబడుచున్నయది. తన వర్ణకంబు సయితము పరంబగుచో మువర్ణకంబునకు లోపంబుగలిగెనేని సంధిపరిచ్ఛేదంబునందలి ముప్పదియేనవ సూత్రంబులో 'తన' వర్ణకంబు పరంబగునపుడు మువర్ణకస్థానీయంబులైన పుంపులెట్లు లభించును? కాన నిదియే తనవర్ణకంబునకుముందు మువర్ణకలోపాభావంబునకు జ్ఞాపకమగుచున్నదని యెఱుంగవలెను. భావార్థ విహితమైన యీఱికప్రత్యయంబు శకటరేఫఘటితంబని లాక్షణికులమతంబు. అప్పకవి—ద్వితీయాశ్వాసము-అకారసీసమాలిక 'ఇద్దఱుపదఱుముఁ బెద్దఱికంబున గద్దఱియద్దఱ కట్టెదుఱను' శకటరేఫనిర్ణయము. శ్లో॥ ఉభావియంతస్సర్వే చకియంతః కతిచాగ్రితః । జ్యేష్ఠత్వశిష్టత్వాద్యాశ్చ పూర్వాశ్శకటాఃస్మృతాః' ఇద్దఱు' ఇందఱు, అందఱు, ఎందఱు కొందఱు, ముందఱ, ఇత్యాదులును, 'పెద్దఱికము, కన్నెఱికము' ఇత్యాది ఱికప్రత్య

యాంతంబులును, శకటరేఫయుక్తంబులని శ్లోకతాత్పర్యము. ద్విరేఫ వర్ణదర్పణము తే॥ గీ॥ సర్వకతి చిద్వికీయదియచ్ఛబ్దవాచ్య | ములటికప్రత్యయంబులఁ బూర్వకథిత | పరశవర్ణ పరంబునగురువెకాని | లఘువు లేవర్గచంద్ర కలాపవినుత' కనుక 'చిన్నటికము, కన్నెటికము, చుట్టటికము, రావటికము మాలటికము, పేసటికము' ఇత్యాదులందుశకటరేఫంబు బహుకవిసమ్మతంబైనను టికప్రత్యయందు లఘురేఫఘటితంబును గవిప్రయోగంబులఁ గానంబడియెడి. చ॥ అనయముగఁ దల్లికక్క సెటియండ్రను దక్కఁగన్గిఁబట్టి చు | ట్టరికమువారి కిన్నెరయెడాఁదు రహస్యములీవిజాంతర | స్మరవికృతి ప్రివర్తనలమాటలు వీనివినంగ నాప్రుతె|పరఁగను నెచ్చెంబల్ చెలికిఁ బ్రాణములిచ్చిన నప్పుడీబుసే' ప్రిభా- ౩ఆ. అలఘుకౌముదియందు బ॥ సీతారామాచార్యులవారు టికప్రత్యయంబు భయరేఫఘటితంబులలోఁ బరిగణించిరి.

4 సూ— ఉత్వంబునకత్వంబుటికము పరంబగునపుడగు.

తొత్తటికము - వెడ్డటికము - వెజ్జటికము.

వ్యా— 'టిక' ప్రత్యయంబు పరంబగునపు డుకారాంతశబ్దంబు లకారాంతంబులగు. ఉ. తొత్తటికము, 'తొత్తు + టికము' ఇచ్చటఁ దొత్తుశబ్దంబునందలి యుకారంబున కత్వంబుగలిగె. ఇట్లే వెడ్డటికము (వెడ్డుశబ్దము; వంచన) వెజ్జటికము (వెజ్జుశబ్దము) ఇత్యాదులూహించునది.

5 సూ— పేర్వాదులకిమివర్ణకంబగు.

పేరిమి - కడిమి ॥ పేరు - కడు - ముచ్చు - మేలు - చెలి - పోఁడి - వాఁడి - వేఁడి - ఇత్యాదులు పేర్వాదులు.

వ్యా— 'పేరు' మొదలగుశబ్దంబులకు 'ఇమి' ప్రత్యయంబగుగును. ఉ, పేరిమి (పేరు + ఇమి ఇట్లే కడిమి (కడు) ముచ్చిమి (ముచ్చు) మేలిమి(మేలు) చెలిమి(చెలి) పోఁడిమి (పోఁడి) వాఁడిమి (వాఁడి) వేఁడిమి (వేఁడి) ఇత్యాదు లూహింపవలెను. 'చెలి' మొదలగు యికారాంతశబ్దంబులకు 'ఇమి' ప్రత్యయంబు రాఁగా సంధిపరిచ్ఛేదం

గుటలోని పదునొకండవసూత్రంబుచే నపదాదిస్వరంబు పరం బగునప్పుడు సంధి నిత్యంబై 'చెలిమి' (చెలి + ఇమి) పొడిమి (పొడి + ఇమి) ఇత్యాది రూపంబు లయ్యెడి.

6 సూ—నవర్ణకంబు గుణవచనంబులగు నల్లాదులకగు.

నల్లన - తెల్లన ॥ నల్ల - తెల్ల - పచ్చ - ఎఱ్ఱ చామ - తియ్య - కమ్మ - పుల్ల - చప్ప - విన్న - తిన్న - అల్ల - ఒయ్య - తిమ్మ- చక్క - వేక - ఇత్యాదులునల్లాదులు.

వ్యా—గుణంబును జెప్పునట్టి 'నల్ల' మొదలగు శబ్దంబులకు 'న' ప్రత్యయంబు వచ్చును. ఉ॥ నల్లన(నల్ల + న) ఇట్లే 'తెల్ల, పచ్చ ఎఱ్ఱ, చామ, తియ్య,కమ్మ, పుల్ల చప్ప, విన్న, తిన్న, అల్ల, ఒయ్య, తిమ్మ, చక్క, వేక' ఇత్యాదులు గ్రహింప లెను. పక్షంబున నీపరిచ్ఛేదంబులోని రెండవసూత్రంబుచే విశేషసూత్రంబు సామాన్యసూత్రంబును వికల్పంబుగా బాధించును గాన బక్షంబున 'తన' వర్ణ కంబగు. సంధిపరిచ్ఛేదంబులోని ముప్పదియైదవసూత్రంబుచే నుగాగమంబు మొదలగు కార్యంబులు కలిగి 'నల్లదనము, తెల్లదనము' మొదలగురూపంబులు పాక్షికంబులై యుండును.

7 సూ—ఇకవర్ణకంబగ్గలాదులకగు.

అగ్గలిక-ఒమ్మిక॥ అగ్గలము-ఒమ్ము.

వ్యా—'అగ్గలము' మొదలైన శబ్దంబులకు ఇకప్రత్యయంబువచ్చును ఉ. అగ్గలిక. 'అగ్గలము + ఇక ఇట్లుండినప్పుడు (తద్ధిత) గాన విభక్తిలోపంబురాగా సంధి పరిచ్ఛేదంబులోని పదునొకండవసూత్రంబుచే నపదాదిస్వరనిత్యసంధికలిగి 'అగ్గలిక' అనురూపంబయ్యె 'ఒమ్మిక, ఒమ్ము + ఇక' ఇన్నటి మువర్ణము నామవాచకంబులోనిది. విభక్తిమువర్ణకంబుగాదు కావున లోపంబురాదు.

8 సూ—మగంటిమ్యాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు.

మగంటిమి - మగతనము - పేదఱికము - ఒజ్జనము-కోటరము-కోడంట్రము - కోడంట్రికము - కోడఱికము - కోమలికము - చెలికారము - తెలుపు - ఎఱుపు - పసుపు - నలుపు ॥ ఱికాదులు రానిపక్షమందుఁ దనప్రత్యయంబన్నింటికగు - చిన్నతనము - ముచ్చుఁదనము - నల్లదనము - అగ్గలంపుఁదనము - ఒజ్జతనము.

వ్యా—'మగంటిమి' మొదలైనశబ్దంబులు ప్రయోగంబులననుసరించి గ్రహింపఁ దగ్గవి. ఉ. మగంటిమి ఇచ్చట 'మగ' శబ్దంబుపై 'టిమిక్' ప్రత్యయంబు, తత్సమపరిచ్ఛేదంబులోని పంచోమ్మిమనసూత్రంబుచే నీప్రత్యయంబు బిందుపూర్వకంబగు. 'మగతనము' పక్షంబున 'తన' వర్ణకంబు. 'పేదఱిమి' భావార్థంబునందు ఱిమిప్రత్యయంబు తే॥ గీ॥ తగునెయర్జున యీపంచతనమునీకు । దండిపై లెమ్ము మనసు పేదఱిమి విడిచి 'భార-భీష్మ- 1 ఆ. 'ఒజ్జనము' ఒజ్జశబ్దంబుపై 'న' ప్రత్యయంబు 'కోటరము' 'కోడలు' శబ్దంబుపై 'టర' ప్రత్యయంబు రాఁగా వృత్తియందు నాద్యక్షరశేషంబై కోటరమగు. 'కోడంట్రము' 'కోడలు' శబ్దంబుపై బిందుపూర్వకట్ర ప్రత్యయంబు రాఁగా' వృత్తియందు నంత్యవర్ణలోపంబు 'కోడంట్రికము' 'కోడలు' శబ్దంబుపై బిందుపూర్వక ట్రికప్రత్యయంబు రా వృత్తియందు నంత్యవర్ణలోపంబు 'కోడఱికము' 'కోడలు' శబ్దంబుపై ఱికప్రత్యయంబు రాఁగా వృత్తియందు నంత్యవర్ణలోపంబు రూపాంతరంబు కోటఱికము. చ॥ 'పలుకు వెలందిమే యునికి పజ్జలఁ గోటఱికంబు సేయునే! కలికనుంగుటూడి గపుగత్తియసింహు' రామా- 1 ఆ. కోటరము శబ్దంబువోలెనిది టకారఘటితంబును గలదు. 'కోమలికము' (చక్కఁదనము) కోమలిశబ్దంబుపై క ప్రత్యయంబు. అపదాదిస్వరసంధి. (చూ-సంధి-11 సూ) 'చెలికారము' చెలిశబ్దంబుపై భావార్థంబునందు 'కార' ప్రత్యయంబు. 'నయగారము' (మృదుత్వము) నుడికారము, (మాటచమత్కృతి) 'గాలగారము' ఇత్యాదులు పైదానివలె గ్రహింపవలె. 'తెలుపు, ఎఱుపు, పసుపు, నలుపు' అనునవి 'తెల్ల, ఎఱ్ఱ, పచ్చ, నల్ల' శబ్దంబులపై నైనరూపంబులు.

ఈశబ్దంబులయందు 'ద్విత్వలకారాదులకు లోపంబును, పూర్ణంబు పరంబగునపుడు ప్రకృతికి నుకారంబును, ఇత్యాదికంబు బుద్ధిసూక్ష్మతచే నూహించునది. (మూలము) తికాదులు రానిపక్షమందుఁ తనప్రత్యయంబన్నింటికగు. వ్యా—'తిక, మున్నగు ప్రత్యయంబులు రానియప్పుడు తనప్రత్యయంబన్నింటికగు. ఇయ్యది యీపరిచ్ఛేదంబులోని రెండవసూత్రంబుచే లబ్ధంబైనయది. ఉ. చిన్నతనము, ముచ్చుఁదనము, నల్లఁదనము, అగ్గలంపుఁదనము, ఒజ్జతనము. అగ్గలంపుఁ దనముఁ 'ఇచ్చట' అగ్గలిక శబ్దంబునందుఁబలె మువర్ణక లోపంబు తనప్రత్యయంబు పరంబగునపుడు రాదని యెఱుంగునది.

9 సూ—అరమరాదులకు స్వార్థంబునందికవర్ణకంబగు.

అరమరిక - ఆమిక ॥ అరమర - ఆము - అల్లిబిల్లి - గండి - నడవడి - నాడు - నివ్వాళి - పొత్తి - మాన - మెలి - వాలు - ఇత్యాదులరమరాదులు.

వ్యా—'అరమర,' మొదలైనశబ్దంబులకుఁ బ్రాతిపదికార్థంబునందు 'ఇక,' వర్ణకంబుగలుగును. ఉ. అరమరిక (అరమర + ఇక) ఆమిక (ఆము + ఇక) అల్లిబిల్లిక (అల్లిబిల్లి + ఇక) ఇట్లే 'గండి, నడవడి, నాడు, నివ్వాళి, పొత్తి, మాన, మెలి, వాలు' మున్నగునవి గ్రహించునది. అరమరశబ్దంబునకు 'అరమర' మనురూపాంతరంబును గలదు. ఉ. తామది నమ్మకున్నది విదర్భనరేంద్ర తనూజనిన్నుఁ సు| త్రాముఁడవందు నీయరమరంబున బోమనసీమనీకు' నై వ- 8 ఆ.

10 సూ—ఉకవర్ణకంబు చిఱుతాదులకు స్వార్థంబునందగు.

చిఱుతుక - నాతుక ॥ చిఱుత - నాతి - నెలఁత - మొఁత - పడఁతి - మడఁతి - పొలఁతి - వెలఁది - నిప్పు - ఎమ్ము - ఇత్యాదులు చిఱుతాదులు.

వ్యా—చిఱుత, మొదలైనశబ్దంబులకుఁ బ్రాతిపదికార్థంబున ఉక, ప్రత్యయంబువచ్చును. ఉ. చిఱుతుక (చిఱుత + ఉక) సాతుక (సాతి + ఉక) ఇట్లే సెలఁత, మెలఁత, పడఁతి, మడఁతి, పొలఁతి, నెలఁత, నిప్పు, ఎమ్ము, మొదలైనవి గ్రహించునది. ఉ॥ కనుంగొనల నిప్పుకల్ మెఱయఁ గ్రాలఁగ నాసుహృదాంకృతి. ... మహా-యు-కాం. క॥ పరిపెనగనగనగనమనుము నిప్పుకలు కుప్పలుగ ఱాపాఁడుఁరేత. చ॥ ... ము నిప్పుకల్ చెదరఁజూముచుఁ గోఱలనుంటబూరఁగా. రా. ద్వి॥ బూడ ... పుప్పు నిప్పుకలతో సెగడి యారయవిరహులకగ్నియై నిగిడె, రంగ. తక్కుంగల ప్రయోగంబులు సులభము.

11 సూ—కాక త్తియవర్ణకంబు లుపుంస్త్వస్త్రీత్వంబులమతుబర్థంబునం దాటాదులకగు.

కా ప్రత్యయాంతంబునకు మగాదిగణగణనంబునం జేసి డుజ్జగు- ఆటకాఁడు - ఆటకత్తియ ॥ అట - అడపము - ఎమ్మె - ఓయారము- కటారి - కొల్లు - చెలిమి — చేరువ - చోరవ-జట్టి-జాగర-జూదము - తిండి - తేర - దొడ్డ - నీటు - నేస్తము- బేరము-వగ-విలు-వెచ్చము- సొగసు-ఇత్యాదులాటాదులు·

వ్యా—ఆట, మొదలైనశబ్దంబులకు కలవాఁడు, కలది, అనునర్థంబులందుఁ గ్రమంబుగాఁ బుంలింగ స్త్రీలింగంబులందు కా, ప్రత్యయంబును, కత్తియ, ప్రత్యయంబునగు. (మూలము) కా ప్రత్యయాంతంబునకు మగాదిగణగణనంబునంజేసి డుజ్జగు. వ్యా—కా ప్రత్యయాంతంబు మగాదిగణంబులోఁ బఠింపంబడినంపున నామ్నికపరిచ్ఛేదంబులోని నాలుగవసూత్రింబుచే డుజ్' ప్రత్యయంబగు. ఉ. ఆటకాఁడు, ఆటకత్తియ, ఇట్లే అడపము, ఎమ్మె, ఓయారము, కటారి, కొల్ల, చెలిమి, చేరువ, చోరవ, జట్టి, జాగర, జూదము, తిండి, తేర, దొడ్డ, నీటు, నేస్తము, బేరము, వగ, విలు, వెచ్చము, సొగసు, ఇత్యాదులు గ్రహించునది. అడపకాడు అడపకత్తియ. (అడపము + కాఁడు, కత్తియ) వృత్తియందు ముపర్ణకలోపంబు. ఓయారకాఁడు

(శృంగారము + కాఁడు) నేస్తకాఁడు (నేస్తము + కాఁడు) వెచ్చకాఁడు=విటుఁడు (వెచ్చము + కాఁడు), వీనికివృత్తియందు మువర్ణకలోపంబు. గీ॥ సురలఁగూఁకటికూడు ముమ్మ్రుచ్చులవుఁగీడు। రిక్కలకు ఱేఁడువెలుఁగుల యిక్కజోడు। లచ్చిసైదోడు రేపోటి వెచ్చకాఁడుఁ చంద్రుఁడలరారె పక్కనౌసాంద్రుఁడనఁగ' కవి- ౩ఆ. జూదకాఁడు (జూదము + కాఁడు) వృత్తియందు మువర్ణకలోపంబు. రూపాంతరంబు—జూజకాఁడు. ఇట్లే జూజకత్తియ. క- కలసెపఁ బతిఁ నతఁడిచ్చుట। మెలఁగుట మాతఁడ్రిడి విన్న మేలుస నేర్పే। వులలోన సురియద్రిప్పిన ।కలఁపనబిండైనఁ జెలిమికత్తెలునగరె, ఉ. హరి ౫ఆ.

12 సూ—కాకత్తియలకకారంబునకుగకారంబు కొండొకచోఁ గానంబడియెడి.

అందగాఁడు - అందగత్తియ - కొండెగాఁడు - కొండెగత్తియ- బేరగాఁడు-బేరగత్తియ ఇత్యాదులు.

వ్యా—కా-కత్తిప్రత్యయంబులయందలి కకారంబునకుఁ గొన్నిచోట్ల గకారంబుగానంబడుచున్నయది. ఉ. అందగాఁడు, అందగత్తియ. (అందము + గాఁడు గత్తియ) వృత్తియందు మువర్ణకలోపంబును బ్రకృతిసూత్రంబునఁ బ్రత్యయకకారంబునకు గకారంబునుగలిగె. ఇట్లే కొండెగాఁడు, కొండెగత్తియ. బేరగాఁడు బేరగత్తియ, మొదలైనవి యూహించునది.

13 సూ—కాకత్తియలు కొండొకవానికిస్వార్థంబునంజూపట్టెడు.

చెలికాఁడు - చెలికత్తియ - హెగ్గడికాఁడు - హెగ్గడికత్తియ.

వ్యా—'కా-కత్తియ, ప్రత్యయంబులు కొన్నింటికిఁ బ్రాతిపదికార్థంబునందుఁ గనఁబడుచున్నవి. ఉ, చెలికాఁడు (చెలియనియర్థము) హెగ్గడికాఁడు, హెగ్గడికత్తియ' ఈప్రత్యయంబులు ప్రాతిపదికార్థమందే యగును; కావఁ బరఁగిన హెగ్గడి,

(అంతఃపురరక్షకభటుఁడు) శబ్దంబుకంటె స్వార్థంబునందు నీప్రత్యయంబును వక్ష్యమాణంబగు పదునాలవసూత్రంబుచేఁ గలుగును. ఉ. హెగ్గడీఁడు. తే॥ ఆతఁడు తెచ్చిన రత్నభూషాంబరాదు | లందుకొన హెగ్గడీలతో. నానతిమ్ము' సత్య-4 ఆ.

14 సూ—కావర్ణకంబుతిర్యక్కులకుఁగానంబడియెడి.

ఇబ్బందిగాఁడు - ఒంటిగాఁడు - కొమ్ముకాఁడు - పరికాఁడు - ఇత్యాదులుమృగవిశేషవాచకంబులు.

వ్యా—కాప్రత్యయంబు పశుపక్షివాచకంబులయందు గానంబడు. ఉ॥ ఇబ్బందిగాఁడు (పెద్దపులికిని చిఱుతపులికిని బుట్టినపులి) పండ్రెండవసూత్రంబుచేఁ బ్రత్యయకకారంబునకు గకారంబు. ఒంటిగాఁడు (పంది) ఈశబ్దంబునందుఁ బ్రత్యయకకారంబునకు గత్వంబు కవిప్రయోగంబులఁ గానంబడదు. సీ॥ అనురక్తిఁ బేఁచు నూతనసారసాటోప మొంటికాండ్రఁ దెంపులోఁ గనెదట, హ. న- 2ఆ. ఇప్పద్యంబునందలి ఒంటికాఁడు, శబ్దంబునకు హరిశ్చంద్ర కథాపక్షంబున బందియనియు, నలకథాపక్షంబున నేకాకియనియు నర్థము. కొమ్ముకాఁడు, (వరాహము) సీ॥ నరక హేతుహిరణ్యాహరణవృత్తిఁ జరించు కొమ్ముకాని భజించుకొడవలెల్ల .వసు- 1ఆ. పరికాఁడు, (తెగకుముఖ్య మైనయేనుఁగు) చ॥ దంతి ముట్టినపరికాఁడు మొత్తము వడింబఱతెంచిన మాద్రికానాప గా! తనయుఁడులోను గారథికదంబము బిట్టపరెక్కసముద్ధతిన్, భార-భీష్మ-1ఆ. చ॥ అనిలజనంబునం బఱచు నప్పుడనాగ మెదిర్చి క్రమ్మఱం జిచినపరికాఁడువోలె, భార-ఆది-4ఆ. చ॥ పులియుఁడు బూనిగాఁడు సుగపోతుల రాజును మాతిగాఁడు, మను-4ఆ.

ఇయ్యవి శునకభేదంబులు. పక్షివాచకంబునకు నుదాహరణము. బట్టికాఁడు, (చిలుక, గోరువంక) సీ॥ గీ॥ చనును శుకసంజ్ఞ బట్టికాఁడనఁగ ఆంధ్రభా-సింహ-వర్గ. సీ॥ అది శ్యేనసామాన్యమని కొందఱందురు తోనిగాఁడనఁగఁ బుంశ్యేనమొప్పు, ఆంధ్రభా-సింహావర్గు. వ॥ గటి గాఁడు ప్రూరేపు శ్వేతంబుగాన్పించి వెన్నతాయి పక్షి శ్వేతపరిస్ఫుట!

వెంగపరడుగిపిలి నామనపాతుకాఁడును లంకికొటిగాఁడు, కొంకటి కుస్వైకుటాక కళ్కరడు సీల్లచ్చిగాఁడును జల్లపిట్ట, ఆంధ్రభా-సింహావర్గు

15 సూ—అటమటాదులకు మతుబర్థంబునం దీవర్ణకంబు పుంస్త్వంబునం దగు.

ఈప్రత్యయాంతంబు మగాదిగణంబు ॥ అటమటీఁడు - కమ్మతీఁడు అటమటము - కమ్మతము - కన్నడము - కొండెము - బానసము - బూటకము - మందడి - మన్నెము - సుంకము - ఉక్కివంబునకు వలోపంబునగు ॥ ఉక్కీఁడు - ఇత్యాదులు.

వ్యా—'అటమాట, మొదలైనశబ్దంబులకుఁ బుంలింగంబునందు 'కలవాఁడు' అనునర్థంబున 'ఈ' ప్రత్యయంబువచ్చును. (మూలము) ఈప్రత్యయాంతంబు మగాది గణంబు. వ్యా—ఈ. ప్రత్యయాంతంబు మగాదిగణంబులోనిది. ఉ. అటమటీఁడు 'అటమటము + ఈ' ఇట్లుండఁ వృత్తి (తద్ధిత) గావున ముగర్ణకంబునకు లోపంబుగలిగి 'అటమట + ఈ' అనియుండెడె సంధిపరిచ్ఛేదంబులోని పదునొకొండవసూత్రంబున నపదాదేస్వరనిత్యసంధిచే 'అటమటీ' అయ్యె. తద్ధితాంతంబు గావునఁ బ్రాతిపదికసంజ్ఞ గలదయ్యె. ఈప్రత్యయాంతంబు మగాదిగణంబులోనిది గావున నాచ్ఛికపరిచ్ఛేదంబులోని నాల్గవసూత్రంబుచే డుక్ ప్రత్యయంబుగలిగి 'అటమటీఁడు (మోసకాఁడు)' అయ్యెను. 'అటమటము' శబ్దంబునకు 'అటమటం' అనియు రూపంబుగలదు. చ॥ 'అటమటంబుఁ జెందెదేల' రసి-5 ఆ. 'కమ్మతీఁడు = కృషీవలుఁడు (కమ్మతము + ఈ + డు) ఇట్లే. కన్నడము, కొండెము, బానసము, బూటకము, మందడి, మన్నెము, సుంకము, ఇత్యాదులందుఁ బైనిఁజెప్పిన ప్రక్రియనూహింపనది. (మూలము) ఉక్కివంబునకు వలోపంబునగు. వ్యా—'ఉక్కివము' అను శబ్దంబునకు వకారలోపంబును అనఁగా, నీప్రత్యయంబుతో సముచ్చయంబుగా వకారలోపంబుగలుగును. ఉ. ఉక్కీఁడు. 'ఉక్కివము + ఈ' వృత్తి గావున ముగర్ణకలోపంబును, బకృతవాక్యంబుచే వకారలోపం

బును గాఁగా; ఉక్కి + ఈ' అయి యాపదాదిస్వర నిత్యసంధిచే ‹ఉక్కీ' ఆయెను. ఈప్రత్యయాంతంబు మగాదిగణంబుగావున డుక్ వర్ణకంబుగల్గి ‹ఉక్కీఁడు' అయ్యెను. రూపాంతరంబు ‹ఉక్కివుఁడు' అనియుఁ గలదు. ప్రత్యయభేదంబులచేఁ ద్విరూపంబులలోఁ గొంచెమర్థభేదంబునుగలదు. ఉక్కివుఁడు = కపటముగలవాఁడు. ఉక్కీఁడు = మూర్ఖుఁడు. ఉ॥ ఉ। క్కీలయి నేర్పులేక తమకించి పయింబడినొచ్చు వారు' నిర్వ-3ఆ. ఉ॥ ఉక్కివుఁడై నీకొడుకు నల్లమునిన్నిటు లాడఁగూడునే ‹భార- ఉద్యో-2 ఆ. ఉ॥ ఉక్కివులెందునుం గలరె యొప్పరువోఁధృతరాష్ట్రనంద నుల్' భార- ఉద్యో-4ఆ.

16 సూ—ఈప్రత్యయంబు కొన్నింటికి స్వార్థంబునందగు.

మొక్కలీఁడు - కల్లరీఁడు

వ్యా—‹ఈ, ప్రత్యయంబు కొన్నిశబ్దంబులకుఁ బ్రాతిపదికార్థంబునందువచ్చును. ఉ. మొక్కలీఁడు. ‹మొక్కలి' అను ప్రాతిపదికార్థంబుకంటె స్వార్థంబునందు ‹ఈ, ప్రత్యయంబుగల్గి యపదాదిస్వరనిత్యసంధియు, డుక్ వర్ణకంబును, గలిగి ‹మొక్కలీఁడు, అయ్యె. ‹మొక్కలి (మూరుఁడు), అనియే యర్థము. ఇట్లే కల్లరీఁడు. (అసత్యవచనుఁడు) కల్లరికాఁడనియు రూపంబుగలదు.

17 సూ—అరివర్ణకంబు మతుబర్థంబున జాలాదులకగు.

జాలరి - ఒఱపరి॥ జాల - ఒఱపు - కల్ల - చదువు-జూదము-టక్కు - తగవు - తీరుపు - తెంపు - తెరువు - నేరుపు - మతకము-వెరపు - వేఁట - సిగ్గు - సుంకము - ఇత్యాదులు.

వ్యా—‹అరి, ప్రత్యయంబు ‹కలవాఁడు, కలది, అనునర్థంబున ‹జాల, మొదలగుశబ్దంబులకుఁ గలుగును. ఉ. జాలరి, వలగలవాఁడని యర్థము. అనఁగాఁ బల్లెవాడని భావము. జాలకాఁడనియు రూపంబుగలదు. 'ఒఱపరి (ఒఱపు + అరి) సౌందర్యవం

తుఁడు. ఇట్లే కల్ల, చగువు, జూదము, టక్కు, తగవు, తీరుపు, తెంపు, తెరువు, నేరుపు, మతకము, వెరవు, వేఁట, సిగ్గు, సుంకము ఇత్యాదులందు గ్రహింపవలెను., జూదము, మతకము, సుంకము, ఈశబ్దంబులపై నరివర్ణకంబు ప్రయోగించినప్పుడు వృత్తిమూలకమైనమువర్ణకలోపంబుగలిగి యపదాదిస్వరనిత్యసంధిచే ‘జూదరి, మతకరి, (మాయావి) సుంకరి (సుంకముతీయునతఁడు), ఇట్లు రూపంబులేర్పడు. అప్పకవి సీ॥ ఇద్దఱు పడఱుచుఁ బెద్దఱికంబున గద్దఱి యద్దిఱికట్టెగుజూను, అని అకారసీసమాలికలో గద్దఱి, శబ్దంబు శకటరేఫయుక్తంబనిపచించెను. ‘గద్దె (ఉన్నతపీఠము + అరి,) ఇట్లుండ నపదాదిస్వరనిత్యసంధిచే ‘గద్దరి, అయినదనియు, ఉన్నతపీఠము గలాఁడని వాచ్యార్థంబైనను ధిట్టతనముగలవాఁడని లాక్షణికార్థంబునందు నియ్యది క్రమంబుగాఁ బ్రయోగింపఁబడుచున్నదనియు, కొందఱులాక్షణికులమతంబు. ‘గద్దరికాఁడు, అనియు రూపంబు గలదు. ‘కా, ప్రత్యయంబు స్వార్థంబునందయ్యెడిని.

(18) సూ—ఇవర్ణకంబోయూరాదులకు మతుబర్థంబునందగు.

ఓయూరి - అక్కసి। ఓయూరము - అక్కసము - కడలు - చాగము - జోగము - తమకము - తుటారము - బండారము - బిత్తరము - బిటారము - బేహారము - మచ్చరము - మిటారము - విన్నాణము - వెక్కసము — ఇత్యాదులు.

వ్యా—‘ఓయూరము, మొదలైనవానికి ‘కలవాఁడు కలది, అనునర్థంబునందు ‘ఇ, ప్రత్యయంబువచ్చును. ఉ. ఓయూరి. (ఓయూరము + ఇ) వృత్తిగావున మువర్ణకలోపంబు. ‘అక్కసి (అక్కసము + ఇ)’ మువర్ణకలోపంబు. ఇట్లే, ‘కడలు (కడలి) చాగము, జోగము, తమకము, తుటారము, బండారము, బిత్తరము, బిటారము, బేహారము, మచ్చరము, మిటారము, విన్నాణముఁ వెక్కసము, ఇత్యాదులం దూహించునది.

(19) సూ—తవర్ణకంబు కులవాచకంబునకు స్త్రీవాచ్యం బగు

నపుడు మతుబర్థంబునందగు.

కొఱవత - చాకిత ॥ కొఱవ - చాకి - బోయ - వాని - వ్రే - సాలె - ఇత్యాదులు కులవాచకంబులు.

వ్యా—త, ప్రత్యయంబులను విశేషణంబును జెప్పుశబ్దంబునను స్త్రీవాచ్యంబగునప్పుడు కలది, అనునర్థంబునందు వచ్చును. ఉ. కొఱవత. కొఱవ, అనఁగానొకానొకహీనజాతి. అట్టిజాతిగలది యనున్నయర్థంబునందు కొఱవత (కొఱవది), అగును. 'చాకిత = రజకస్త్రీ (చాకి+త) ఇట్లే బోయ, వాని, వ్రే, సాలె, కుమ్మరి, గొల్ల, మాల, ఇత్యాదికులవాచకంబులందు గ్రహింపునది.

20 సూ—తవర్ణకంబుపరంబగుచో నొకానొకచో నెత్వంబు చూపట్టెడి.

చెంచెత - మాలెత.

వ్యా—త, ప్రత్యయంబు పరంబగునపుడు కొన్నిచోటులఁ బ్రాతిపదికంబు తుద 'ఎ' కారంబు గానంబడు. ఉ. చెంచెత (చెంచు+ఎ+త) చెంచుజాతిస్త్రీ. ఇట్లే మాలెత. (చండాలస్త్రీ) చెంచితయను రూపంబును గొందఱమతంబునఁగలదు. క॥ చెంచితలం బింఛపత్రచేలాంచితలన్ (భాగ-స్క-౦-10-పూ. సీ॥ చెంచునింటికి బోయి చెంచెతకుఁ బ్రియంబు, కాశీ-5 ఆ. క॥ త్రోయక విప్రుఁడు మాలెతఁ। గాయజ సుఖకేళిఁ గలిసి కష్టాత్ముఁడగున్। ప్రాయశ్చిత్తము సేయక। పోయినఁ జండాలజాతిఁ బొందు నిజముగన్ (విజ్ఞా-ప్రా-కాం.

21 సూ—యువతి విటీరజస్వలలు గుబ్బెతమిండత ముట్టుతలు నాఁబడుదురు. స్పష్టము

వ్యా— తెలుగునందు యువతి, శబ్దంబునకు గుబ్బెత (యౌవనవతి), అనియును

'విట' శబ్దంబునకు 'మిండత (విటురాలు)' అనియు, 'రజస్వలా' శబ్దంబునకు 'ముట్టుత (రజస్వలాస్త్రీ)' అనియుఁ బ్రయోగంబులు.

22 సూ—నగాదులకు బహువచనాంతంబులకు స్త్రీవాచ్యంబగున పుమమత్వర్థంబునం దాఁడి వర్ణకంబగు.

నగలాఁడి ॥ నగ - చిన్నె - కులుకు - వన్నె - దొమ్మి - ఎమ్మె ఇత్యాదులు నగాదులు.

వ్యా—బహువచనాంతంబులగు 'నగ' మొదలైనశబ్దంబులకు స్త్రీయర్థమైనపుడు 'కలది' అనునర్థంబున 'ఆఁడి' వర్ణకంబువచ్చును. ఉ. నగలాఁడి (నగలు + ఆఁడి) నగలుగలయాఁడుది యనియర్థము. ఇట్లే చిన్నె, కులుకు, వన్నె, దొమ్మి, ఎమ్మె, ఇత్యాదులం మాహించునది.

23 సూ—నగాదులకు బహువచనాంతంబులకుఁ బుంస్త్వంబున మతుబర్థంబ ఆకారంబగు.

ఆప్రత్యయాంతంబు మగాదిగణంబు ॥ నగలాఁడు - చిన్నెలాఁడు.

వ్యా—బహువచనాంతంబులగు 'నగ' మొదలైనశబ్దంబులకుఁ బుంలింగంబునందు 'కలవాఁడు' అను నర్థంబున 'ఆ' కారప్రత్యయంబువచ్చును. (సూ) ఆప్రత్యయాంతంబు మగాదిగణంబు. వ్యా—'ఆ' ప్రత్యయాంతంబు మగాదిగణంబులోనిది కావున డుమ్ వర్ణకంబు. ఉ. నగలాఁడు (నగలు + ఆ + డు) నగలుగలవాఁడని యర్థము. ఇట్లే 'చిన్నెలాఁడు' శబ్దంబూహించునది.

24 సూ—ముక్కులోనగువానికిం దద్భావద్యోతకంబగు మతుబర్థంబునం దిఁడివర్ణకంబగు.

ముక్కిడి-ముక్కు లేనివాఁడని యర్థము। ముక్కు-వాలు-వెరవు-సిగ్గు-ఇత్యాదులు ప్రయోగంబుల నెఱుంగునది.

వ్యా—'ముక్కు మొదలైనశబ్దంబులకు ముక్కు మొదలైనవానిలేమిని సూచించునదియును 'లేమికలవాఁడు, లేమికలది' అనునర్థంబున 'ఇఁడి' ప్రత్యయంబువచ్చును. ఉ. ముక్కిఁడి (ముక్కు + ఇఁడి) ముక్కు లేమికలవాఁడనియర్థము, ఇట్లే వాలు, వెరవు, సిగ్గు' ఇత్యాదులు కవిప్రయోగంబులవలన గ్రహింపవలెను.

25 సూ—మానార్థంబగు నేకత్వంబునం బేఁడువర్ణకంబగు.

తూమెఁడు - ముంతెఁడు - ఏత్తెఁడు - వీసెఁడు - జేనెఁడు - మూరెఁడు - కుండెఁడు - గంపెఁడు.

వ్యా—పరిమాణార్థకశబ్దంబునకు నేకవచనంబున 'ఎఁడు' ప్రత్యయంబు వచ్చును. ఉ. తూమెఁడు(తూము + ఎఁడు) ఒకతూము పరిమాణంబుగలదని యర్థము. ఇట్లే ముంతెఁడు ఏత్తెఁడు వీసెడు, జేనెఁడు, మూరెఁడు, కుండెఁడు, గంపెఁడు, అడుగెఁడు' ఇత్యాదులందు నేకపదార్థపరిమాణంబని గ్రహించునది. క॥ నీనుడువులకే నడుగెం। డైనను దాఁటనని సత్యమాడెను, రుక్మాం-శఅ.

26 సూ—ఎఁడువర్ణకంబు పరంబగునపుడు లివర్ణంబులోపించు.

కమికెఁడు - కొండిదెఁడు - దోసెఁడు - పిడికెఁడు - పుడిసెఁడు - సందెఁడు.

వ్యా—'ఎఁడు' ప్రత్యయంబు పరంబగునపుడు 'లి' వర్ణంబులోపించును. ఉ. కమికెఁడు [కమికిలి (వంపఁబడిన వ్రేళ్లుగలపుడిసిలి) + ఎఁడు] ఇచ్చటఁ బ్రకృతనూత్రంబున లివర్ణలోపంబును, అపదాదిస్వరనిత్యసంధియుఁ గలుగ 'కమికెఁడు' అయ్యె. ఇట్లే 'కొండిదెఁడు, (కొండిదిలి + ఎఁడు దోసెఁడు (దోసిలి) పిడికెఁడు (పిడికిలి) పుడి

పేఁడు (పుడిసిలి) సందేఁడు (సందిలి,) ఇత్యాదులూహింపునది 'దోలి, శబ్దాంబునకు. 'ఏఁడు, వర్ణకంబుపరంబగునపుడు వివర్ణలోపంబులేదు. ఉ. దాలేఁడు. (దాలి + ఏఁడు)

27 సూ—దఘ్నార్థంబునబంటికొలఁదులగు.

మోఁకాలిబంటి - మోఁకాలికొలఁది ॥ ఱొమ్ముబంటి - ఱొమ్ము కొలఁది,

వ్యా—దఘ్నార్థము=దఘ్నప్రత్యయార్థంబు. సంస్కృతవ్యాకరణంబున 'ప్రమాణేద్వయసచ్ దఘ్నఞ్ మాత్రచః' అను సూత్రంబునఁ బ్రమాణార్థంబునందు దఘ్నప్రత్యయము విధింపంబడియె. కనుకఁ బ్రమాణార్థంబునందు 'బంటి, కొలఁది, అనునవియగును. ఉ. మోకాలిబంటి, మోకాలికొలఁది. (మోకాలివఱకుఁ బ్రమాణంబు గలయది) వృత్తియందు నౌపవిభక్తికమైన 'ఇ,కారంబుగల్గి 'మోకాలి,అయ్యెను. (జాను దఘ్నము) ఇట్లే 'ఱొమ్ముబంటి, ఱొమ్ముకొలఁది. ఇత్యాదులందూహింపునది దఘ్నార్థమందుఁ దత్సమపదంబులమీఁద సైతము 'బంటి, ప్రత్యయంబుగానంబడియె డిని సీ॥ కటిబంటినెత్తురు కాలువల్ వలువలు దడియ నేడ్చుచుఁ జొచ్చి దాఁటిదాఁటి, రామా-8-ఆ. మఱియు మాత్రప్రత్యయంబు తత్సమపదంబులమీఁదఁ గాక తెలుఁగుప దంబులమీఁదను బ్రామర్థ్యార్థంబునఁ (అధిక్యంబున) గానంబడుచున్నది. ఆ-దీ॥ సమ దవృత్తిఁ గేరిపలిపెఁ జకోరచాయంబుచదలు దమమాత్రంబుగాఁగ, నిర్వ-6 ఆ. తే॥ ప్ర ఘనభూమి । మెదడుప్రోవులమయమయ్యె మిక్కుటముగ, హరి-ఉ. 10 ఆ.

28 సూ—అర్థవిశేషంబులవర్ణకాంతరంబులును మహాత్ప్రయోగంబుల నెఱుంగునది.

మంటమారి - తిండిపోతు - తాచ్ఛీల్యంబున మారిపోతువర్ణకంబులు ॥ అడప-తాంబూలకరండవాహి-మతుబర్థంబునందప్రత్యయంబు ॥

పెండ్లిము - ఊఢ - పెండ్లిశబ్దంబునకు మతుబర్థంబునందము ప్రత్యయంబు॥ ఇత్యాదులూహ్యంబులు.

వ్యా—అర్థవిశేషంబులయందు (భిన్నార్థంబులయందు) నితరమైన ప్రత్యయంబులును, మహాకవి ప్రయోగంబులయందుఁ బెరసికొనవలె. ఉ. మంటమారి, గింజిపోతు (మూ) తాచ్ఛీల్యంబున మారిపోతు వర్ణకంబులు. వ్యా—స్వభావంబున 'మారి, పోతు, ప్రత్యయంబులుగలుగును. సీ॥ మంటమారులుగాని మహనీయబావములప్రదాతలుగానియట్టి ఘనులు' పట్ట-1 ఆ. తే॥ గీ॥ అనుమనపంటి పెనుపంట నాడంగాని గెంటపములాడినటియు నమ్మంటమారి, వసు-4ఆ. ఇచ్చట 'మారి, వర్ణకంబు స్వభావంబును దెలుపు చున్నయది. (మూ) 'అడప-తాంబూలకరండవాహి, మతుబర్థంబునంద ప్రత్యయంబు. వ్యా—'అడప (అడపము + అ) తాంబూలపుబరణిగలది అనఁగాఁ దాంబూలపుబరణిని వహించునది. 'అడప, అనుశబ్దంబునకు 'తాంబూలకరండవాహి అనియర్థంబు వ్రాయుట యయుక్తమనియు, 'అడప, శబ్దంబు అడపమునందుకొని యుండు పడఁతి, యేయర్థంబుగాన 'తాంబులకరండవాహిని, అని సూరిగారు స్త్రీలింగంబుగాఁ బ్రయోగింపవలయును గాని వాహియనుట యుక్తంబు గావనియుఁ గొందఱందురు 'తాంబూలకరండవాహి, అనునది స్త్రీలింగంబునగును. సంస్కృతవ్యాకరణంబులో 'కర్మణ్యణ్, అనుసూత్రంబుచే ద్వితీయాంతం బుపపదంబగునుండ ధాతువుకంటె 'అణ్, ప్రత్యయంబు విధింపంబడి 'కుంభకారః (కుంభంకరోతీతి కుంభకారః), అయినట్లులె 'తాంబూలకరండంవహతీతి తాంబూలకరండవాహః, అని యణ్ ప్రత్యయాంతంబు పుల్లింగరూపంబగును. 'టిడ్ఢాణఞ్, అనుసూత్రంబున జీప్ప్రత్యయంబువచ్చి 'కుంభకార శబ్దస్త్రీలింగంబు 'కుంభకారీ, అయినట్లులు, తాంబూలకరండవాహ, శబ్దస్త్రీలింగంబు 'తాంబూలకరండవాహీ, అగును. కాఁబట్టి 'అడప, శబ్దంబు స్త్రీలింగంబనియే యూహింపనది. పుల్లింగము 'అడపకాఁడు, అడపశబ్దంబు పుల్లింగంబులోఁగూడ నున్నటులు ప్రయోగంబు కానిపింపదు. స్త్రీలింగంబుగాను

ఊన్నందులకు లక్ష్యంబు గలదు చ॥ కలికి వరాట రాజదప్పకపరమీఁదైము వెట్టైవఁ చనక । నలునడపంబు వానికి ఘణాగరవల్లి దవాంతరంబునక । బగితపుఁ దేలు మైనమునఁబన్ని' నైష - 7 ఆ (సూ) పెండ్లము - ఊఢ ; పెండ్లిశబ్దంబునకు మతుబర్థంబునం దము ప్రత్యయంబు. ఇత్యాదులూహ్యంబులు. వ్యా — పెండ్లము = ఊఢ (వివాహము చేసి కొన్న భార్య) 'పెండ్లి కలది' అను నర్థంబునందు 'పెండ్లి + అ' ఇట్లుండ నపదాదిస్వర నిత్యసంధి గలిగి లోకవ్యవహారంబునఁ గ్లిబత్వనూలక మువర్ణకంబుచే 'పెండ్లము' అయ్యెను. సంస్కృతభాషలో 'కళత్ర' శబ్దంబు వలెనే తెలుఁగులో నీశబ్దంబు భాషా శైలిం జేసి నపుంసకలింగంబయ్యె. గ్రంథకర్తృమూలంబునందు 'అము' ప్రత్యయమని మువర్ణకంబుగూడఁ తద్ధితప్రత్యయంబు లోనిదియనుట యవిచారితరమణీయంబు. (ఒకానొకచో మతుబర్థంబున నవర్ణకంబు చూపఁబడె' ప్రౌఢవ్యా. క॥ అనిలజ నీకిట్లనిప ! ల్కను జనునే తలఁప తేడి కడుపునఁ బులి పుట్టునె యిట్టి దివ్య తేజం । బున వాఁడెప్పమాన్వయమునఁ బుట్టునె ।' భార - ఆది-6 ఆ. (తేజంబున వాఁడు=తేజముగలవాఁడు.)

ఇది తద్ధితపరిచ్ఛేదము.

క్రియాపరిచ్ఛేదము.



క్రియలను జెప్పునట్టి భాగము క్రియాపరిచ్ఛేదంబు.

(1) సూ — ధాతువునకు.

ఇది యధికారసూత్రంబు - ఇందు నెయ్యది యుపక్రమింపంబడునయ్యది ధాతువునకగునని యెఱుంగునది.

వ్యా— ఈసూత్రంబునకు నిచ్చటఁ బ్రత్యేకంబుగ వ్యాఖ్యానం బక్కఱలేదు. ఇగుడాతి సూత్రంబులలోనికి చేరి ప్రత్యయాదివిధిసూత్రంబుల వ్యాఖ్యానంబులో వినియోగించు సూత్రంబుగావునఁ నే యధికారసూత్రంబని మూలంబున సూచింపఁబడినది. ఇగుడాతివిధిం పంబడు లడాదిప్రత్యయంబులు ధాతువునకని యెఱుంగునది.

(2) సూ— వర్తమానంబున లట్టగు.

వర్తమాన క్రియావృత్తియగు ధాతువునకు లడ్విధానంబగు || వర్తమానంబనఁ బ్రారబ్ధాపరిసమాప్తంబు - అప్పటికి ముగియకుండున దది.

వర్తమానక్రియావృత్తియగు ధాతువునకు లడ్విధానంబగు. వర్తమానంబు నాఁ బ్రారబ్ధాపరిసమాప్తంబు. అప్పటికి ముగియకుండునది.

వ్యా— ఈసూత్రంబులోనికి 'ధాతువునకు' అనిన దిగుడాత్యధికారసూత్రం బనువర్తించును, 'వర్తమానంబున' అనునది యనువర్తించిన 'ధాతువునకు' అనుదానితోనన్వయించును. కాని 'వర్తమానకాలమునందు లట్టగును' అని యర్థము చెప్పఁగూడదు. 'వర్తమానంబున ధాతువునకు' అనఁగా వర్తమానకాలమునందు జరుగుచున్న క్రియయం దుండునట్టిధాతువునకు లట్టగునని విశదార్థంబు. ఈయర్థంబె 'వర్తమానక్రియావృత్తియగు ధాతువునకు లడ్విధానంబగు' అనినవాక్యంబులో మూలంబున నర్థంబు స్పష్టపఱుపంబడినయది. కారకపరిచ్ఛేదంబున జాతివ్యక్తిలింగసంఖ్యాకారకంబులనెడి పంచకము ప్రాతిపదికంబునకే యర్థంబనియు, ప్రత్యయాదులు, అగ్నికి సహజంబులైన దహనప్రకాశశక్తులను బ్రకటింపఁజేయుటలో ఘర్షణంబు సాధనంబైనట్టులు పైనిం జెప్పిన నామవాచకార్థంబులను స్ఫుటీకరింతురనియు, చెప్పంబడినది. అట్లే 1 క్రియాత్వ 2 క్రియా 3 సంఖ్యా 4 కాల 5 కారకాత్మకంబగు పంచకంబు ధాతువునకే యర్థంబులు లకారంబులుమాత్రము ద్యోతకంబులు. (అన్యంబులచే నాన్యంబైనయర్థంబును స్ఫుటీకరించుటలో సాధనమైనవి) ఎట్లనఁగా:— 1 క్రియాత్వసామాన్యంబైనజాతియు (బ్రాహ్మణత్వాదిజాతివంటిది) 2 క్రియయును (వండుట భుజించుట మొద

లైనవి) 3 సంఖ్యయు (ఏకవచనము, బహువచనము) 4 కాలము (వర్తమానము, భూతము, భవిష్యత్తు, తాదర్థ్యము) 5 కారకము (కర్తృకారకము మొదలైనవి) స్వక్రియోపారనాత్మనే పదనిమిత్తే యనుసూత్రస్థంబగు భాష్యంబునఁ గర్తృకర్మాదులు ధాత్వర్థములని విశదపఱుపఁ బడినవి, ఇయ్యవి ధాతువునకే యర్థంబులు. ఈయర్థంబులను ధాతువులమీఁది లడాదిప్రత్యయంబులు సహాయంబులై ప్రకాశింపఁజేయునని (ద్యోతకములు) వైయాకరణుల సిద్ధాంతము. నేత్రేంద్రియంబునకు గోచరింపనివస్తువులరూపంబు ప్రకటింపఁజేయుటలో 'సూక్ష్మదర్శిని' యనెడి దర్పణవిశేషము (మైక్రాస్కోప్) సాధనమైనయట్లులు పైనిం జెప్పినధాత్వర్థపంచకంబును స్ఫుటీకరించుటలో లడాదిప్రత్యయంబులు సాధనంబులు కానఁ బ్రకృతంబున వర్తమానకాలంబు ధాత్వర్థంబులోనే యంతర్భూతమైనది. దానంజేసియే వర్తమానకాలికపదార్థంబునందలి క్రియను దెలియఁజేయు ధాతువునకు లట్ప్రత్యయంబగునని తెలిసికొనవలయును. కాని, లట్ప్రత్యయంబునకు వర్తమానకాలంబు వాచ్యార్థముకాదు. వర్తమానంబనఁగాఁ బ్రారంభింపంబడి పరిసమాప్తి నొందనిదియని యర్థంబు. ఉ. ఘటంబున్నది. ఇచట వాక్యంబు ప్రయోగించుకాలంబున ఘటంబుండుచున్నట్లు తెలియుచున్నది కావున వర్తమానకాలంబు.

(3) సూ.—భూతంబున లిట్టగు.

భూతక్రియావృత్తియగు ధాతువునకు లిడ్వర్ణకంబగు ॥ భూతంబనా విద్యమానధ్వంస ప్రతియోగి - ముందుండి యిప్పటికి లేకుండునది.

భూతక్రియావృత్తియగు ధాతువునకు లిడ్వర్ణకంబగు. భూతంబనా విద్యమాన ధ్వంసప్రతియోగి.—ముందుండి యిప్పటికి లేకుండునది.

వ్యా—భూతకాలంబునందు లిడ్వర్ణకంబుగలుగును, అనఁగా భూతకాలికంబైన వస్తువుయొక్క క్రియను దెలియఁజేయుధాతువునకు 'లిట్' ప్రత్యయంబువచ్చును. భూతకాలంబనఁగా వాక్యంబు ప్రయోగించుకాలంబునకుముందే నాశనంబునకు ప్రతియోగియైనది. ఉ. ఘటంబుండెను. ఇచ్చట వాక్యంబు ప్రయోగించుకాలంబునకుఁ బూర్వంబునందు ఘటంబుండినట్లు తెలియుచున్నది. కాన వర్తమానకాలంబునందు

దానిధ్వంసంబు (నాశనము) ఉండుచున్నట్లు తెలియుచున్నది. అట్టిధ్వంసంబునకు విరోధి యీవఱలో గతించిన ఘటంబగును. అనఁగా ఘటంబుండిన భూతకాలంబులో దాని నాశనంబుండలేదు, కావున నాశనంబునకు ఘటంబు విరోధియయ్యెను. 'రావణుండు గతించెను' అనువాక్యంబులోఁ బ్రవృత్తికాలంబున రావణుని నాశనము స్ఫురించుచున్నది. రావణుండుండిన కాలంబులో వానిలోఁ గూడ వానియభావంబుండుట యసంభవంబు కావున వర్తమానకాలంబునందలి వాని యభావంబునకు రావణుండు విరోధియయ్యెను. కాన నిట్టిది భూతకాలంబనంబడును.

(4) సూ—భావిని లృట్టగు

భావిక్రియావృత్తియగు ధాతువునకు లృడ్వర్ణకంబగు ॥ భావినా విద్యమానప్రాగభావప్రతియోగి - అప్పటికిఁ బుట్టకుండునది॥

భావిక్రియావృత్తియగు ధాతువునకు లృడ్వర్ణకంబగు. భావినావిద్యమానప్రాగ భావప్రతియోగి—అప్పటికిఁ బుట్టకుండునది.

వ్యా—కాఁబోవునట్టి వస్తువుయొక్క- క్రియయందునునట్టి(క్రియానుబోధము) ధాతువునకు లృట్ప్రత్యయంబు గలుగును. వస్తూత్పత్తికి ముందుండుచున్న యభావంబు ప్రాగభావమనంబడు. అట్టిప్రాగభావంబునకుఁ బ్రతియోగి (విరోధి)ఘ. ఘటము కాఁగలదు. ఇచ్చట ముందుజనింపఁగలిగిన ఘటంబుయొక్క యభావంబిప్పటి వాక్యప్రయోగకాలంబునందుండుచున్నట్లు స్ఫురించుచున్నది. ఘటము పుట్టుటతోడనే ఘటోత్పత్తికి ముందున్న యభావము (ప్రాగభావము) నశించును. ప్రాగభావనాశనంబునకు భావిఘటంబు విరోధి. అట్టి విరోధియే ప్రతియోగియనంబడు.

(5) సూ—తద్ధర్మాదులందులాట్టగు.

తద్ధర్మాదిక్రియావృత్తియగు ధాతువునకు లాడ్వర్ణకంబగు ॥ తచ్ఛీలసంభావనా సంప్రశ్న సాతత్యవర్తమాన భావ్యాశీరాదు లాదిపదగ్రాహ్యంబులు.

తద్ధర్మాది క్రియావృత్తియగు ధాతువునకు లాడ్వర్ణకంబగు. తచ్ఛీల సంభావనా సంప్రశ్న సాతత్య వర్తమాన భావ్యాశీరాదులాది పదగ్రాహ్యంబులు.

వ్యా—తచ్ఛీలస్య తద్ధర్మస్య=అది (ఒకానొకటి) ధర్మంబే వస్తువునకో యట్టివస్తువు మొదలైనవానియందలి క్రియను దెలియఁజేయునట్టి ధాతువునకు లాట్ప్రత్యయంబగు, ఉ. పుష్పము పరిమళించును. పుష్పంబునకుఁ బరిమళంబు ధర్మంబు. ఇటు 'పరిమళించును' అను క్రియ పుష్పమునకు స్వాభావికధర్మంబైనయట్లు దోఁచుచున్నదిగావునఁ దద్ధర్మక్రియయని గ్రహింపవలెను. తచ్ఛీల (ఒకానొక ధర్మము స్వభావముగాఁ గలిగినవస్తువు) సంభావన (ఊహ) సంప్రశ్నము (పృచ్ఛచేయుట=అడుగుట) సాతత్యము (ఎల్లప్పుడునుండుట) వర్తమానము (వాక్యప్రయోగకాలమందుండునట్టిది) భావి (వాక్యప్రయోగకాలంబునకుఁ దరువాత రాఁబోవునది) ఆశీస్సు (దీవన) మొదలైనవి సూత్రంబులోని 'తద్ధర్మాది' శబ్దంబునందలి 'ఆది' శబ్దంబుచే సంగ్రహింపఁబడినవి.

(6) సూ—ఆశీశ్శాపసంప్రార్థనవిధులందు లూట్టగు.

ఆశీరాదులందు ధాతువునకు లూడ్వర్ణకంబగు.

ఆశీరాదులందు ధాతువునకు లూడ్వర్ణకంబగు.

వ్యా—ఆశీరర్థము (దీవన) శాపము (తిట్టు) సంప్రార్థన (వేఁడుట) విధి (ప్రేరణము=భృత్యుఁడు మొదలైనవానిని బ్రవర్తింపఁజేయుట) ఈయర్థంబులయందు లూట్ప్రత్యయంబు గలుగును.

(7) సూ—వ్యతిరేకంబున లజియగు.

వ్యతిరేకవిశిష్టక్రియావృత్తియగు ధాతువునకు లజివర్ణకంబగు.

వ్యతిరేకవిశిష్టక్రియావృత్తియగు ధాతువునకు లజివర్ణకంబగు.

వ్యా — వ్యతిరేకంబుతోఁ గూడినపదార్థంబులయొక్క క్రియను దెలియఁజేయు నట్టి ధాతువునకు 'లపి' ప్రత్యయంబువచ్చును. ఉ. దేవదత్తుఁడు పఠింపఁడు. ఇచట పఠించుటయను వ్యతిరేకము పఠింపమి. దానితోఁ గూడినవాఁడు దేవదత్తుఁడు. వానిక్రియ ప్రకృతవాక్యంబునందుఁ బఠింపమియే. దానిని 'పఠు' వ్రమన్న ధాతువు 'పఠింపఁడు' అనునది. కాన లక్షణసమన్వయంబు.

8 సూ — లకారంబునకును బ్రత్యాహారముముఙ్గగు.

లఙాదులకారంబులం దొక్కొక్కటికి ముఙాదులాదేశంబులగు ॥ ఇందు ఙకారంబు ప్రత్యాహారార్థంబు.

లఙాదిలకారంబులందొక్కొక్కటికి ముఙాదులాదేశంబులగు ఇందు ఙకారంబు ప్రత్యాహారార్థంబు.

వ్యా — లకారంబనగ లఙ్వర్ణకంబు మొదలుగాని లూఙ్వర్ణకంబు వఱకునుండు ప్రత్యయంబులని యర్థము. 'లట్టు', 'లిట్టు', 'లృట్టు', 'లాట్టు', 'లూట్టు', వీనియన్నింటి యందును లకారంబు సామాన్యంబు గాన లకారంబనుటచే లఙాదిప్రత్యయంబుల న్నిటియు నర్థంబగును. అట్టిప్రత్యయంబులకు 'డుఙ్' మొదలైనవి యాదేశంబులగును. లట్ప్రత్యయప్రథమపురుషంబునందు నేకవచనార్థమునందు 'డుఙ్' బహువచనమందు 'రు' అగును. లట్ప్రత్యయంబుయొక్క మధ్యమపురుషంబున నేకవచనార్థంబునందు 'వు' బహువచనమందు 'రు' అగును. లఙ్వర్ణకంబుయొక్క యుత్తమపురుషంబున నేకవచనార్థంబునందు 'ను' బహువచనంబునందు 'ము' అగును. 'ముఙ్' అని యుచ్చరించుట ఙకారంబు ప్రత్యాహారార్థంబని గ్రహింపవలెను. ప్రత్యాహారార్థంబనఁగా 'డుఙ్' మొదలైనప్రత్యయంబులలో నున్నట్టి ఙకారంబుతోఁ జేర్చి పలుకగా నైన రూపంబు. 'డుఙ్' ప్రత్యయంబులోని డువర్ణంబును 'ముఙ్' లోని ఙకారంబుతోఁ జేర్చిపలుకఁగా 'డుఙ్' అగును. దీనికే ప్రత్యాహారంబనిపేరు. ఇట్లు చేర్చినందువలన నర్థం బేమన డుఙ్ మొదలుకొని ముఙ్ వఱకును నుండు ప్రత్యయంబులు, అనఁగా 'డుఙ్, రు, వు, రు, ను, ము' అనిన ఆఱుప్రత్యయంబు లన్నియు, సంగ్రహింపంబడును.

9 సూ—అందు వరుసను రెండేసి ప్రథమమధ్యమోత్తమంబులనంబడు.

డుజ్ - రు - ప్రథమము ॥ వు - రు - మధ్యమము ॥ ను - ము - ఉత్తమము.

డుజ్—రు; ప్రథమము. వు రు; మధ్యమము-ను- ము; ఉత్తమము.

వ్యా—స్పష్టము.

10 సూ—వానిలో రుములు బహువచనంబులు పెఱ యేకవచనంబులు.

వ్యా—పై సూత్రంబులో 'రు, ము' ప్రత్యయంబులు సర్వబహువచనంబులు తక్కుంగల 'డు, వు, ను' ప్రత్యయంబులు సర్వైకవచనంబులు.

11 సూ—నామయుష్మదస్మదర్థములు క్రమంబున ప్రథమమధ్యమోత్తమంబులగు.

వ్యా—యుష్మదస్మచ్ఛబ్దార్థంబులు గాక తక్కిన నామార్థము గలదైన పురుష ప్రథమపురుషంబును, యుష్మదర్థంబునందు మధ్యమపురుషంబును, అస్మదర్థంబునందు నుత్తమపురుషంబును నగును.

12 సూ—అమహదర్థంబునందు డుజ్జునకు రునకు వర్ణకబాధంబుమీఁద దివియగు.

వ్యా—అమహదర్థంబునందు డుజ్జు 'వసు, దు' వర్ణకంబును 'రు' వర్ణకంబునకు 'వు' వర్ణకంబునను, 'ఉన్న' అనెడి సహాయక్రియపైని 'డుజ్జు' నకును 'రు' వర్ణకంబునకును క్రమంబుగా 'ది-వి' అనునవి యాదేశంబులగు నుపులసదాహరణంబులు.

అంపపింపుఁగలను. అంపపింపుఁగలవు. ఉన్నానుబంధంబునకుదాహరణంబు. మేఘము వర్షించుచున్నది. మేఘములు వర్షించుచున్నవి.

13 సూ—ఉదంతంబులకు లట్పరంబగునపుడున్నానుబంధంబగు.

ఉదంతంబులగు ధాతువులకు లట్పరంబగునపుడు - ఉన్న - అనుశబ్దంబనుప్రయుక్తంబగు.

ఉదంతంబైన ధాతువునకు లట్పరంబగునపుడు 'ఉన్న' అనుశబ్దంబనుప్రయుక్తంబగు.

వ్యా—ఉకారంబంతంబునందుఁ గల ధాతువునకు లట్పరంబగునపుడు 'ఉన్న' అనునది. ముఖ్యధాతువు ననుసరించి పూర్వంబగు.

14 సూ—ఉన్నశబ్దంబుపరంబగునపుడు చువర్ణకంబగు.

వ్యా—'ఉన్న' శబ్దంబు పరంబగునపుడు 'చు' ప్రత్యయంబు వచ్చును.

15 సూ—దివీతరంబగుపుష్షుపరంబగునపుడున్నానుబంధంబునకు దీర్ఘంబగు.

ప్రథమము - వాఁడువండుచున్నాఁడు - వారువండుచున్నారు- అదివండుచున్నది - అవివండుచున్నవి ॥ మధ్యమము - నీవువండుచున్నావు - మీరువండుచున్నారు ॥ ఉత్తమము - నేనువండుచున్నాను- మేమువండుచున్నాము.

వ్యా—ది-వి అను ప్రత్యయంబులుగాక 'డు రు-వు-రు-ను-ము' అనునవి పరంబగునపుడు 'ఉన్న' అను సహాయక్రియకు దీర్ఘంబు గలుగును. ('డుమ్ము' అనఁగా డువర్ణకంబును ముష్టు యొక్క ఇకారంబుతోఁ జేర్చి పలుకఁగా నైన రూపంబు. ఇట్టిది

ప్రత్యాహారమునంబడును) వర్తమానకాలిక క్రియావృత్తియైన ౘండు, ధాతువునకంటెం ప్రత్యయంబు. దీనికి నెనిమిదవసూత్రంబుచేఁ బ్రథమపురుషైకవచనంబు వివక్షింపంబడి నప్పుడు ౘుట్, వచ్చును. (వండు + డు) వండుధాతువుదంతంబుగావునఁ బదు మూఁడవసూత్రంబుచే నున్నానుబంధంబగు. (వండు + ఉన్న + డు) పదునాల్గవ సూత్రంబున చువర్ణకంబగు. (వండు + చు + ఉన్న + డు) పదునేనవసూత్రంబుచే ౘున్న, అనుదానికి దీర్ఘంబగు (వండు + చు + ఉన్నా + డు) డుట్టిత్తుగావున బిందు పూర్వకంబగు. వాఁడు వండుచున్నాఁడు. బహు - వారు వండుచున్నారు. దీనికిఁ బ్ర క్రియ యేకవచనంబున కిచ్చినయుదాహరణంబునందుంబలెనూహించునది. ౘఅదివండు చున్నది. అవివండుచున్నవి, ఇచ్చట ౘది-వి, వర్ణకంబులుపరంబైనందున నీపదునేనవ సూత్రంబునన్నానుబంధంబునకు దీర్ఘంబు నిషేధింపంబడినది. ౘనీవువండుచున్నావు మీరువండుచున్నారు, యుష్మచ్ఛబ్దార్థంబునందు నేకవచనబహువచన సమావేశం బులఁ మధ్యమపురుషమైనందుల కుదాహరణంబులు. ౘనేనువండుచున్నాను. మేము వండుచున్నాము, అస్మచ్ఛబ్దార్థంబునందు నేకవచనబహువచనంబులు కర్తలు గాన నుత్తమపురుషంబు.

16 సూ—లిఙ్లోట్లుల డుట్టున కెను నువర్ణంబులగు.

లిడాదేశంబగు డుట్టునకు - ఎను - అనునది లడాదేశంబగు డుట్టునకు - ను - అనునద నాదేశంబులగు.

లిడాదేశంబగు డుట్టునకు 'ఎను' అనునదియు, లడాదేశంబగు డుట్టునకు 'ను' అనునదియు నాదేశంబలగు.

వ్యా—స్పష్టము. భూతంబున 'ఎను' వర్ణకంబు నెత్వంబున కత్వంబు కొండొకచోఁ గానంబడియెడి. శా॥ అయ్యో నీసుతుఁగ్రొత్తనున్నకొని పోయన్ భీతివాహాకఁ గన్' పంచ - 1ఆ (వేంకటనాథకవి) మ॥ అని శాపావధిఁజెప్ప ముగ్గురుఁను పోయన్ బోవ నాలోన' పంచ- 4 ఆ. శా॥ అయ్యన్నాలవజాము చొచ్చెఁ దడవాయన్ వచ్చి విచ్చేయు' పంచ-4 ఆ ఇయ్యవి ప్రామాదికంబులు.

17 సూ—భూతంబునందు నాగమంబగు.

భూతార్థవృత్తియగు ధాతువున కిగాగమంబగు.

భూతార్థవృత్తియగు ధాతువున కిగాగమంబగు.

వ్యా—భూతార్థంబును తెలియఁజేయునట్టి ధాతువునకు, ఇకారంబంతాగమంబగు. వర్తమానాదికాలంబులను ధాతువే బోధించుననియు తెంపసూత్రంబునఁ జెప్పంబడియె.

18 సూ—లిట్టున్నుష్టుపరంబగునపుడు తిసర్ణకంబగు.

ఇకారంబుమీఁద నునుపు క్రియావిభక్తులయను సూత్రముచే డిజ్ఞానకిత్త్వంబగు ॥ ప్ర - వండెను — వండిరి॥ మ - వండితివి - వండితిరి॥ ఉ - వండితిని - వండితిమి.

ఇకారంబుమీఁది నునుపు క్రియావిభక్తులయను సూత్రంబుచే డిజ్ఞాన కిత్త్వంబగు.

వ్యా—భూతార్థంబు వివక్షింపబడినప్పుడు 'వండు + లిట్' ఇట్లుండును. ఎనివిధపసూత్రంబున డున్నును. పురుషాదిపసూత్రంబున డున్నునకు 'ఎను' వర్ణకంబును గు. 'వండు + ఎను' ఇట్లుండ అపదాదిస్వరనిత్యసంధిగాఁగ 'వండెను' అను ప్రథమ పురుషంబయ్యెను. 'వండు + రు' ఇట్లుండ బహుసేవసూత్రంబున ధాతువునకు ఇగాగమంబగు. ఇక్కు కిత్తుగావున ధాతువునకు నంతాగమంబుకాఁగా 'వండు + ఇ + రు' అని యుండెను అపదాదినిత్యసంధిచే 'వండి + రు' అయ్యెను. 'ఇకారంబుమీఁది నునుపు క్రియావిభక్తుల, అను తత్సమపరిచ్ఛేదంబునందలి యురునదియాదిసూత్రంబుచే 'రు' వర్ణకంబు. క్రియావిభక్తిగావున నిత్యంబురాఁగా 'వండిరి' అను ప్రథమపురుష బహువచనరూపంబయ్యె. మధ్యమము—వండితివి. 'వండు + లిట్' ఇట్లుండ నెనిమిద పసూత్రంబుచే మధ్యమపురుషైకవచనంబున వు వర్ణకంబుగాఁగా 'వండు + వు అయ్యె'

పదునేనవసూత్రంబుచే నిగాగమంబును, పదునెన్మిదవసూత్రంబుచే వువర్ణకంబునకు ముందు తి, వర్ణకంబు రాఁగా వందు + ఇ + తి + వు, అనియుండె. ఇకారంబు మీఁది, అను తత్సమపరిచ్ఛేదంబులోని యిరువదిరెండవసూత్రంబుచే వు, వర్ణకంబు యొక్క యుత్వంబునకు ఇత్వంబుగలిగి వందితివి (వందు + ఇ + తి + వి) అను విశిష్టరూపంబయ్యె. బహువచనంబునఁ బైప్రక్రియచే వందితిరి, వందితిని, వందితిమి. అను మధ్యమపురుషైకబహువచనరూపంబులను బైయుదాహరణంబునందలి సూత్రప్రక్రియయే యూహింపవలెను.

19 సూ — కలజ్యనుబంధంబు ల్యట్పరంబగునపుడగు.

ల్యట్పరంబగునపుడు ధాతువునకు - కలజీ - అనునదియను ప్రయుక్తంబగు.

ల్యట్పరంబగునపుడు ధాతువునకు కలజీ, అనునది యనుప్రయుక్తంబగు.

వ్యా — భవిష్యదర్థంబునందు ధాతువునకు కలజీ, అనునది యనుసరించి కూర్చంబడును.

20 సూ — జీత్తుపరంబగునపు డుత్వంబున కత్వంబగు.

జీత్తుపరంబగునపుడు ధాతువు నుత్వంబున కత్వంబగు.

జీత్తుపరంపగునపుడుడు ధాతువు నుత్వంబున కత్వంబగు.

వ్యా — కలజీ, ప్రత్యయంబు జీత్తుగావునఁ బ్రకృతంబైన వందుధాతువు యొక్క ఉకారంబునకు అత్వంబుగలుగును. ఉ. వందఁగలఁడు. వంద + కల + డు, ఇట్లుండె నిరుపదియొకండవసూత్రంబున ధాతువునకు నుగాగమంబువచ్చి వందను + కల + డు' అగును. సంధిపరిచ్ఛేదంబునందలి పదునాలవసూత్రంబుచేఁ గకారంబునకు గకారంబును, పదునేడవసూత్రంబుచే బిందువుగలిగి వందఁగలఁడు, అయ్యెను. బహువచనము వందఁగలరు.

21 సూ — గల-జీఁ-డు-లు పరంబులగునపుడు నుగాగమంబగు.

ద్రుత కార్యంబు ॥ ప్ర- వండఁగలఁడు - వండఁగలరు - వండఁగలదు - వండఁగలవు ॥ మ - వండఁగలవు - వండఁగలరు ॥ ఉ-వండఁగలను - వండఁగలము.

ద్రుతకార్యంబు ప్ర॥ వండఁగలఁడు - వండఁగలరు. వండఁగలదు-వండఁగలవు, మ॥ వండఁగలవు - వండఁగలరు ఉ॥ వండఁగలను - వండఁగలము.

వ్యా— గలజీ-పదంబులు, అనునవి పరంబగునపుడు ధాతువునకు నుగాగమంబు వచ్చును. ద్రుతకార్యంబనఁగా ద్రుతప్రకృతికంబును బట్టివచ్చు సరళాదికార్యంబులు మూలంబునందలి యుదాహరణంబులయందుఁ బైసూత్రంబులోని వండఁగలఁడు, అను రూపంబునొద్దఁ గనఁబఱిచిన సూత్రప్రక్రియయే తక్కిన పురుషంబులయందును నూహించుకొనునది.

22 సూ — లాట్టుగుఙ్షు పరంబగునపుడు దుగాగమంబగు.

ప్ర - వండును - వండుదురు॥ మ - వండుదువు వండుదురు ఉ - వండుదును - వండుదుము ॥ లాడర్థంబులయందోలి నుదాహరణంబులు వక్కాణించెద ॥ తద్ధర్మంబు - కులాలుఁడుకుండలు వానును ॥ తచ్ఛీలంబు - జ్వాలనజ్వాలంబు లుష్ణంబెగయును॥ సంభావన- ఇప్పుడు వాఁడింటనుండును ॥ సంప్రశ్నము - ఉందునాపోదునా ॥ సాతత్యము - సర్వంబునం దీశ్వరుఁడుండును - సర్వంబీశ్వరునియందుండును ॥వర్తమానంబు - మేననిప్పుడుంబులకలు వొడమెడును - వక్ష్యమాణవిధిచేఁ బ్రాయికంబుగ వర్తమానంబునందెడు గాద్యాగమంబులగు ॥ భావి- వాఁడుతేపువచ్చును ॥ ఆశీస్సు - శుభంబగును ॥ వచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లాట్టు గానంబడియెను.

ప్ర-వండును - వండుదురు. మ- వండుదువు - వండుదురు. ఉ—వండుదును- వండుదుము. ఆయర్థంబులయందలి యుదాహరణంబులు వక్కాణించెద. తద్ధర్మంబు— కులాలుండు కుండలు వానును. తచ్ఛీలంబు - జ్వలనజ్వాలంబులుప్పరంబెగయును. సంభావన - ఇప్పుడు వాఁడింటనుండును. సంప్రశ్నము — ఉండునా పోవునా. సాతత్యము- సర్వంబునం దీశ్వరుఁడుండును ; సర్వంబీశ్వరునియందుండును. వర్తమానంబు - మేన నిప్పుడుం బులకలు వొడమెడును. వక్ష్యమాణవిధిచేఁ బ్రాయికంబుగ వర్తమానంబునం దెడుగాద్యాగమంబులగు. భావి - వాఁడు రేపువచ్చును. ఆశీస్సు - శుభంబగును, పద్యార్థంబుల నొకానొకచో భూతంబున లాట్టు గానంబడియెను.

వ్యా—ప్రథమమధ్యమపురుషైకవచనద్యోతకంబులగునవి (రు, వు, దు, ను, ము,) పరంబులగునప్పుడు ధాతువునకు దుగాగమంబు గలుగును. వండు + లాట్ ఇట్లుండఁ బ్రథమపురుషైకవచనంబుగావున నెనిమిదవసూత్రంబుచే డుబ్వర్ణకంబు రాఁగా వండు + డు, అనియుండె పదునాలవసూత్రంబుచే డుబునకు నువర్ణంబాదేశంబై వండును, అయ్యెను. దుగాగమంబు విధించుప్రకృతసూత్రంబులో డుబుపరిహరింపఁబడినందున దుగాగమంబు రాలేదు. వండుదురు, ఇట వండు + లాట్ ఇట్లుండఁ బ్రథమపురుషబహువచనంబు గావున రువర్ణకంబు లకారంబునకు నాదేశంబై ప్రకృతసూత్రంబున ధాతువునకు దుగాగమంబు గలిగి పైరూపంబు సిద్ధించె. ఇట్లే మధ్యమోత్తమపురుషంబులయందును సూత్రప్రక్రియయూహింపునది. లాట్ప్రత్యయంబున కర్థంబులైన తద్ధర్మతచ్ఛీలాదులను నుదాహరణంబుల కర్థవివరణంబునరుసగా నీయఁబడును. తద్ధర్మంబు - కులాలునకుఁ గుండలు వానుట కులధర్మంబు. తచ్ఛీలంబు - అగ్నిజ్వాలలూర్ధ్వముఖంబులగుట సహజము. సంభావన - ఊహ. వాఁడు గృహమందుండుట నిశ్చయింప శక్యంబుకానిది. సంప్రశ్నము - అడుగుట. సాతత్యము - సతతంబు నుండుట. ఈశ్వరుం డెల్లప్పుడును సర్వజగంబును విడనాడక యుండునని యర్థంబు తోఁచుచున్నది. వర్తమానంబు - ఒడలు గగుర్పొడుచుచున్నదని యర్థము. క్రిందను జెప్పఁబోయెడి యిరువదిమూఁడవసూత్రంబుచే ఎడు, గాగమంబును, ఎడిగాగమంబును, తఱచు వర్తమానకాలంబునం దగును. భావి- భవిష్యత్కాలము. వచ్చును= రాఁగలఁడని యర్థము. ఆశీస్సు - దీవన. ఆశీస్సునందు అయ్యెడును, అగుతన్, అనియు నిరువదియావ

మాత్రంబుచే నుండందగును. సీ॥ తే॥ అపరజనకార్థిసీమరామాభిధాన । హారికహీన గుణాపోత్రితహారశిరాళి । గిరిమథనయత్నమున దోఁచు సిరియ శేష ! రాజ్యము లొసంగెఁదిరుమల రాయమణికి' వసు.-1 ఆ వ॥ స । ర్వకళాకాంతుఁడు పోత్రిమ దిర్మలపహారాయత్కుమావల్లభుఁ, వసు - 1 - ఆ. సీ॥ తే॥ ప్రథనజయమిచ్చెఁ దిరు మలరాయమణికి, వసు 1 ఆ. శా॥ సా॥ ఖ్యారూఢిఁ విలసిల్లువేంకటనగాధ్య క్షుండురక్షించు గొ। బ్బూరి తిమ్మనృపాలసింహుఁ నరసింహోర్వీశ చూడామణిఁ, రామా-1ఆ. స॥ సాం। పెసఁగెడు ఫుల్గరాయఁడు జయోన్నతులిచ్చె నృసింహశౌరికిఁ రామా-1ఆ. మ॥ ఎలమిన్నిత్యముఁ బ్రోచుఁ గృష్ణవసుధాధీశుఁ నృసింహాత్మజుఁ' కళా-1ఆ. ఇచ్చుధాతువునకు నర్థంబులైన 'అను, పలుకు, వాక్రుచ్చు, చెప్పు, ఇత్యాదు లకు భూతకాలంబున నొకానొకప్పుడు లాట్ప్రత్యయంబు ప్రయోగంబులఁ గానంబడి యెడి. తే॥ గీ॥ సర్వతీర్థాభిగమనంబు సర్వవేద । సమధిగమము సత్యంబుతో సమము గావు। ఎఱుఁగుమెల్లధర్మములకునెందుఁ బెద్ద। యండ్రుసత్యంబు ధర్మజ్ఞులైన మునులు' భార- ఆది. 4ఆ. క॥ మౌనమున పృథజ్ఞానము । దానంబున నభ్యుదయము ధర్మనిరత యా। శానిగ్రహణంబున నర। కానీకాహరణ సౌఖ్యమగునండ్రుబుధుల్' భార-శాంతి- 6, తే॥ సత్యబోధకం బెంచఁ బ్రశస్తమైన। కృత్యమరయంగ లేదండ్రునిత్యమస్తు। సమ్యగధి గమసిద్ధికి సంయమప్రసిద్ధలాగమతంత్రప్రసిద్ధులాగ' భార- అశ్వ- 2ఆ. తే॥ వినుము నేకవిధంబుల విస్తరిల్లు । ధర్మములయం దొకండునుసలుప నిష్ఫలంబు లేదాత్మమోక్ష ఫలంబిగ్గైన । ధర్మముత్తమమండ్రు తత్త్వజ్ఞులధిప' భార- శాంతి - 4ఆ. క॥ ఋతు వతియై పుత్రార్థము । పతిఁగోరిన భార్యయందుఁ బ్రతికూలుండై । ఋతువిఫలత్వము సేసిన। నతనికి మఱిభ్రూణహత్య యగునండ్రు బుధుల్' భార-ఆది-3ఆ. తే॥ గీ॥ పౌరు షంబుచూపె ఫలమండ్రుకొందఱు । ట్లనక దైవమిచ్చునండ్రు కొంద్ఱు। ఫలము' భార. పై నుదాహరింపబడిన 'అండ్రు' ఇత్యాదిలాట్ప్రత్యయాంతంబులకు 'అనిరి' అని భూతకాలమర్థము.

23 సూ—లాట్టు రుణ్ణుపరంబగునపుడెద గాగమంబును బ్రథమ మువర్ణకంబు పరంబగునపుడెదు గెదాగమంబులును బహుళంబుగానగు.

ప్ర - వండెదను - వండెదిని - వండెదరు ॥ మ - వండెదవు - వండెదరు ॥ ఉ - వండెదను - వండెదము.

వ్యా—తద్ధర్మార్థకంబులయందుఁ బ్రథమపురుషైకవచనంబైన డుబ్బు తప్ప 'రు, వు, రు, ను, ము, అనునవి పరంబగునప్పుడు ధాతువునకు ఎదగాగమంబును, ప్రథమపురుషనువర్ణకంబు పరంబగునప్పుడు ధాతువునకు ఎడిగాగమంబును, ఎడుగాగమంబును దఱచుగగలుగును. 'వండు + లాట్, ఇట్లుండ సెనిమిదవసూత్రంబుచే డుబ్బును, పదునాఱవసూత్రంబుచే దానికి నువర్ణకంబును రాఁగా 'వండు + ను, అనియుండె. ప్రకృతసూత్రంబుచే నువర్ణకంబునకు ముందు ఎదుగాగమంబును, ఎడిగాగమంబును ధాతువునకుఁ గలుగఁగా వండు + ఎదు + ను—వండు + ఎడి + ను, అని యుండె. ఈయాగమంబులు కిత్తులుగావున ధాతువునకుఁ దుదనుజేరె. అపదాదిస్వరనిత్యసంధిచే వండెదును—వండెడిని, (ఇచ్చట 'ఇకారంబుమీఁదినును వుక్రియా, అను తత్సమపరిచ్ఛేదంబునందలి యిరువదియాఱవసూత్రంబుచే నువర్ణకంబున కిత్వంబు) అనురూపంబులాయెను వండెదరు, వండు + లాట్, అనియుండ సెనిమిదవసూత్రంబుచే రువర్ణకంబు గలిగి ప్రకృతసూత్రంబున నెద గాగమంబురా నీరూపంబయ్యె. ఇట్లే మ-వండెదవు. వండెదరు. ఉ- వండెదను, వండెదము, ఇత్యాదిరూపంబులయందును నూహించునది.

24 సూ.—లిఙ్లోట్లు లవకారంబునకు లోపంబు విభాషనగు.

వండితి - వండితివి ॥ వండుదు వండుదువు ॥ వండెదవు - వండెను.

వ్యా—భూతక్రియయొక్కయు, తద్ధర్మక్రియలయొక్కయుఁ బ్రత్యయవకారంబునకు లోపంబు వైకల్పికంబుగా నగును. భూతంబునకు — వండితి, వండితివి. ఇట్లుండఁ బ్రకృతసూత్రంబునఁ బాక్షికవకారలోపంబురాఁగా వండితి + ఇ' అని యుండె. అపదాదిస్వరనిత్యసంధిచే వండితి, అయ్యె వండుదు, (వండుదువు) వండెను (వండెదవు), ఇత్యాదులందుఁ బైధానింబలె నూహించుకొనవలయును సీ॥ ఇభ రాజగమన నీవంగుల కరిగితత్యుకుచాభోగయుండున్నదాన । వబల యెవ్వరిచేత

నపుంసకులలోఁ బట్టుపడితి శివానేత్రుం బాయమున్న । యెగ్గులన్ని యింగితంబుల యుపాయంబులలో నున్నదానవే, భార-అర-౨ ఆ. ఉ॥ నోచితి । యెల్ల భాగ్యమానములున్ని యుట్లు ప్రోలెడు సూతనందనా, భార-ఉద్యో-౨ ఆ.

౨౫ సూ—తిర్యగచేతనంబులు నామ్యంబులగు నప్పుడు కర్తల ప్రథమబహువచనంబున కేకవచనంబగు.

చిలుకలు వలికెను ॥ చిలుకలు వలుకును ॥ చిలుకలు వలికెడును ॥
మేఘములు గర్జిల్లెను. మేఘములు గర్జిల్లును. మేఘములు గర్జిల్లెడును.

వ్యా—పశుపక్ష్యాదితిర్యగ్జంతువులును, జ్ఞానహీనంబైనపదార్థంబులును నగు నర్థము నచేతనంబులు కర్తలబహువచనంబునకు నేకవచనం బాదేశంబగు. పలుకు + రు, ఇట్లుండఁ బ్రకృతిసూత్రంబున నేకవచన దుగాగమంబు పలుకు + ను, అయ్యె. పదునాలవసూత్రంబున నెను, వర్ణకంబు గలిగి పలుకు + ఎను, అయ్యెను. అపవాదస్సావకాశ్యసంజ్ఞయు, ఎను బలియైనసూత్రంబుచే లకారంబుయొక్క ఉత్వంబున కిత్వంబును గలిగి 'పలికెను' అయ్యె. పలికినవని యర్థము. (పలుకును, పలికెడును ఇరువదియెనిమిదవసూత్రంబుచే నెడు గాగమంబు) ఇత్యాదులు బాల్యుని కర్తాకారంబులు. (మేఘములు గర్జిల్లెను, ఇత్యాదులయందుఁ బైప్రక్రియ యూహించుకొనవలయును. పైసూత్రంబునకు లక్షణాంతరంబు.

తే॥ గీ॥ పృథివి స్థావరతిర్యక్ప్రభృతులకెల్ల । క్రియలయందు నేకవచనముల్ కీర్తితములు। జేయుమనుజాదిక్రియల్ దలపనేక। వచన బహువచనంబులు వలయు సీర, స-క్రి-రూ ప్ర ౧ ల. క॥ మా సమ్ముఖమున శిరస్సులు। గూసెంగల యుంగ దనుజులు జనాయుల్, నీ సింబళిమొయిళులు పరి। మోసెంపమునందు బ్రాహ్మణులు పస్వవుల్లై, భార- విరా-౪ ఆ తే॥ గీ॥ పక్షి మృగజాతులెల్లను భ్రమసియుట్టు। నట్టుగలగొన చెనరెమ్మ్రుష్టిళియవరెం। గురుబలంబును దెవరె నంబరముదిశలు। బూరటిల్లంగఁ జెంగెవజానమున, భార-వి రా ౪ ఆ శా॥ ఆకంపించె జగత్త్రయంబు దశలల్లాడెన్ సముద్రంబులు। క్షోభించెన్ భయమ్మందె భూతములు ఖేదిల్లెం గులక్ష్మాధ్రముల్, కాపించెను నట్టుపెగ వసుంధరాస్థలి మహోరగ నాథుఁడును భ్రమింగె గూర్మముం। దలచె నథంబు సూచి సురసంఘము ।

మొగ్గ దిగంతరంబుల! తూలినవారెక్ మరుస్సుతుడు దర్పమెలర్పనహార్య ముద్ధతిం బెలుకగ గోత్రశైలములు పెల్లవరెక్ గలగెంబయోధులుక్, భాస్క-యు-కాం.

26 సూ—లూట్టునవ్వాన కెడు తవర్ణంబులు క్రమంతాంతంబులగు.

ఆశీస్సు - మీకు మేలుగలిగెడును - మీకుమేలుగలుగుతను ॥ శాపంబు - నీకు రాక్షసత్వంబుగలిగెడును - నీకురాక్షసత్వంబుగలుగుతను ॥ సంప్రార్థనంబు - హరినను గృపంగాంచెడును - హరినను గృపంగాంచుతను.

వ్యా—ఆశీస్సు, శాపము, సంప్రార్థనము, విధి, వీనియందలి డుష్టునకు నకారంబంతమందుఁ గల ఎడు, త, వర్ణంబులగును. ఆశీస్సు. మేలనుభవించువానికి నిష్టంబు గావునఁ బైరెండు వాక్యంబులును, ఆశీర్వాదార్థంబునందు ఎడు, త, వర్ణంబులు వచ్చినందులకుదాహరణంబులు. శాపము-ఇచ్చట రాక్షసత్వం బనుభవించువానికి ననిష్టంబు గావున నారెండు వాక్యంబులును శాపార్థంబునందు ఎడు, త, వర్ణంబులు గలిగినందులకుదాహరణంబులు. సంప్రార్థనము—ఇచ్చట హరితన్ను రక్షింపవలెనని ప్రార్థించుచున్నాఁడు కావున నట్టి యర్థంబునందుఁ బైప్రత్యయంబులని యెఱుంగునది. శాపంబునకు- క॥ పతిహీనలైన భామిను । లతిఘనవతులయ్యుఁ గులజలయ్యును ననలంకృతలయ్యెడు మాంగల్యరహితలయ్యెదుఁ గృపణావృత్తి నిదియు మొదలుగాక్, భారత. ఆది. 4 ఆ. ఆశీస్సునకు— ఉ॥ వారిజవైరికులేశ నీకుసం । పూర్ణమనోరథంబులను బుణ్యఫలంబులు నిమ్ముచుండెడిక్' భారతము.

27 సూ—విధియందు లూట్టునకు మాఱుగానది యనుతచ్ఛబ్దంబును ముందు నుగాగమంబునునగు.

మైత్రుండు నానిర్దిష్ట కార్యంబు చేయునది - వానికి నీవు బోసటయ యియ్యుడునది.

వ్యా—విధ్యర్థకంబునందు (తనకు లోఁబడినభృత్యాదులను గార్యమందుఁ బ్రవర్తింపఁ జేయుటవిధి) లోట్టునకు బదులు 'అది' అను శబ్దంబును, దానికి ముందు ధాతువునకు 'ను' గాగమంబును, గలుగును, ఉ. మైత్రుండు నానిర్దిష్ట కార్యంబుచేయునది. మైత్రుండు నానిరూపించిన కార్యంబు చేయుటవిధియని యర్థము. ఇచ్చట మైత్రునిఁ గార్యంబునందుఁ బ్రవర్తింపఁజేయుట స్ఫురించుచున్నది. 'చేయు + లోట్' అనియుండఁ బ్రకృతసూత్రంబుచే 'అది' శబ్దంబును, ధాతువునకు నుగాగమంబును నయ్యెను. నువర్ణకిత్తు కావున 'చేయు' ధాతువునకును జేరి 'చేయునది' అను రూపంబయ్యెను. వానికి నీవు బానిసయయియుండునది. ఇచ్చట నీవు బానిసయయియుండుమని యర్థము. ఇచ్చట 'ఉండునది' అనునది ప్రార్థనార్థంబును దెలియఁ జేయుచున్నది. ఇరువదితొమ్మిదవసూత్రంబున బానిసవయియుండుమనియుఁ జెప్పనొప్పును.

28 సూ—ఎడు, తల ద్రుతంబునకు నచ్చు పరంబగునపుడు మకారంబగు.

నీకు మేలుగలిగెడు మనియెను - నీకు మేలుగలుగుత మనియెను.

వ్యా—'ఎడు, త' అనువాని ద్రుతంబునకు నచ్చుపరంబగునపుడు మకారంబు గలుగును. ఉ. నీకు మేలుగలిగెడు మనియెను; నీకు మేలుగలుగుత మనియెను. ఇచ్చట సంధిదశయందు 'ఎడు, త' వర్ణంబులు మకారాంతంబులయ్యెను విభాగావస్థయందు 'కలిగెడున్ + అనియెను; కలుగుతన్ + అనియెను' అని నకారాంతంబులుగాఁ జెప్పవలెను.

29 సూ—లోణ్మధ్యమపురుషకు ముఞ్జులగు.

ఆశీస్సు - దీర్ఘాయువగుము - దీర్ఘాయువులరగుఁడు ॥ శాపంబు- రాక్షసుండవగుము - రాక్షసులరగుఁడు ॥ సంప్రార్థనంబు - నన్ను రక్షింపుము - నన్ను రక్షింపుఁడు ॥ విధి - నాచెప్పిన పనిచేయుము - నాచెప్పిన పనిచేయుఁడు.

వ్యా—'ఆశీస్సు, శాపము, సంప్రార్థనంబు, విధి' ఈయర్థంబులయందు లూ ట్లనగ్య మపురుషంబుయొక్క, యేకవచనబహువచనంబులకుఁ (వుపర్ణక రుపర్ణకంబులకు) గ్రమంబుగా మువర్ణకడుఙ్వర్ణకంబులగు. అశీస్సు-'దీర్ఘాయువగుము' ఇటఁగారకపరిచ్ఛేదంబులోని ముప్పదియాఁడు ముప్పదినాల్గుసూత్రంబులచే 'దీర్ఘాయువవు' అనుట యాశీర్వ్యకంజైనను నిచ్చటిరూపంబు పూర్వోక్తసూత్రంబులోని ప్రాయిక గ్రహణంబుచే రక్షితంబయ్యె. 'అగుము, కమ్ము, అవుము, కమ్ము' అని యేకవచనంబునందును, 'అగుఁడు, కండు, అవుఁడు, కాఁడు' అని బహువచనంబునందును రూపాంతరంబులు. తొంబదియాఱవసూత్రంబున నొప్పఁ జూచుకొనునది. 'దీర్ఘాయులరగుఁడు' బహువచనము. దీర్ఘాయుఁడగుకండని యర్థమ్ము.' శాపసంప్రార్థనవిధులందు నిట్లే గ్రహించుకొనునది. విధ్యర్థంబునందు లూ ట్టుయొక్క పురుషత్రయంబునందును, ఇరువదియేడవసూత్రంబుచే 'అది' శబ్దంబు విధింపంబడి యుదాహృతమైన 'నీవుబాసటయయియుండునది' ఇత్యాదికమైనమధ్యమపురుషాదివాక్యంబు ప్రకృతసూత్రంబున 'నీవు బాసటయయియుండుము' అని పక్షంబున నిర్విశేషంబుగానుండునట్లు లూ ట్టుయొక్క పురుషత్రయంబునందును విధ్యర్థంబునంగాక తక్కిన యాశీశ్శాపసంప్రార్థంబులయందు 'ఎడు, త' వర్ణంబులు, ఇరువదియాఱవసూత్రంబుచే విధింపంబడఁగా 'నీవు దీర్ఘాయువయ్యెడు, నీవుదీర్ఘాయువగుత, ఇత్యాదికమైనరూపంబులును, ప్రకృతసూత్రంబునఁ బర్యాయంబుగా మువర్ణకడుఙ్వర్ణకాంతరూపంబులును, ఆశీరాద్యర్థంబులయందు నగునని తెలిసికొనునది. ఈ సూత్రంబు, ఇరువదియాఱు ఇరువదియేడు సూత్రంబులకు బాధకంబుగాదని యెఱుంగునది. కేవలతుమున్నంతంబుచేతను సైతము శాపార్థము తెలుపంబడు. అన్వయక్రమంబుచేఁ గ్రియావాచకంబు వాక్యాంతంబునందే యుండవలసినది. కావున శాపక్రియాబోధకంబైన తుమున్నంతంబుకూడ వాక్యాంతంబునందే ప్రయోగింపవలెను. చ॥ శిశువునిదిక్కునంబోవమి సర్పముఖంబులఁజెలువెల్లిని। త్యమును బలాశిసంగతులు దప్పక త్రిమ్మరునట్టి నాలిభూ। తమ ! పవమాన ! నీకుఁగలదా। మఱిభూతదయార్ద్రబుద్ధి? యుక్తమకడనీవుఁ గొమ్మలనపల్చుట నీవడి ధూళిపాలుగాఁ, కవి-2 ఆ. 'వనసుఁడాని పాముగ..వ, సే॥ గీ. నీకజారాతినినుఁ దనసెలవుగూల నేలసృజియించె విధిసృజియించుఁగాక। యేలజైవాతృకునిఁజేసె నేలతప్పుఁ। బుడమి

బాపిచిరాయునకా బెడగునుమును, నసు - 4 ఆ. తే॥ గీ. అలగువిటుకొండ ! బాలసిరి గలిగినట్టి । దొరకొమరునందమఁ బొగుగనఁ గ్రుఁగ్లిపడుచు । తొంగొలుంగక మునుసలఁ దొరువరులను । బూనియేతువె నీప్రాన్కిబగ్గిగాను, నీలా-3 ఆ. క॥ సారసాస్యంబునఁ బలుమాఱు । విరిఁబోఁడులనెల్ల మిసలవెతవెట్టుదువు నీ । దొరతనము గ్రుంగిపోవను ! మారుఁడా నీ చేతివిల్లు మంటంగలయక, నీలా-3 ఆ. చ॥ బలితపుటామునందమిందుఁ బ్వేఁగఁ గైకొని యొజ్జముద్దియక । గలిసినదోస కారిసనికాదె నిసుంగని తమ్మికొమ్మ నీ । వ్యాబత్తల వంచుచుండునది చాలదొ కూటిడి నీకునెంతకుఁ । జలవలజోడ నీసప్పుగుసన్నముగా నిఁక నిందురాకుమీ, నీలా-3 ఆ. క॥ జతలేనిప్రావుగల్గుటు । కతినలపైఁ బెల్లురేఁగి యలజడి మీఱక । వెతపెట్టుదురేయిఁక నీ । బ్రదుకుబయల్గాను నాఁకపయ్యెరకట్టా, నీలా- 3 ఆ. తే॥ గీ. మున్నుకొన్నాళ్ల పలుగాకి మూఁకలోనఁ । గలిసిమెలఁగిన తెంగెల్లఁగాని పింపఁ । జేడియలమీఁదఁ గ్రుడ్లెల్లసేయరావు । కోయిలాయింక నీయిల్లుగూలిపోను, నీలా-3 ఆ. తే॥ గీ. తమ్మిరుఁబోఁడుల వెంపమల్లలపిల్లఁ । గూఁకనీడుకొంను నెంతయుఁగొంతలేక । యాగడంబునఁ బరివిచ్చిగాఁ దెచేమి । యక్కటా నెమ్మినీ మాట యడఁగలియ. నీలా-3 ఆ. క॥ నెమ్మిగొఁబలుమాఱు మోడుముఁ । గమ్మనిప్రాఁదేనెలాని కడుఁగ్రొవ్వి యహా । కొమ్మలఁగలఁపఁగ జూరెదు । తుమ్మెద నీబ్రదుకుపెద్దగుప్పలు పట్టక, నీలా-3 ఆ.

30 సూ—ఉభయప్రార్థనంబున దుగాగమంబున కత్వంబగు.
మనమువందుదము.

జేత్ప్రపరంబగునపు డుత్వంబున కత్వంబగు నను సూత్రముచే ల జీపరంబగు నపుడత్వంబు ॥ ప్ర - వండెదు - వండెదు - వండదు - వండవు ॥ మ - వండవు - వండరు ॥ ఉ - వండను - వండము.

వ్యా—నీవును నేనును (మనము) గర్తలైనపుడు, ఇరువదిరెండవసూత్రంబుచే గాకువునకు విధింపంబడిన దుగాగమంబున కత్వంబగును. ఉ. మనము వండుదము.

పండుదుము, అనునవి బహుళగాఁ బ్రకృతసూత్రంబుచే నత్వంబుగలిగె. ఇంతకుమున్న వ్యతిరేకార్థకలకారంబుకర్తృకర్మక లకారంబులకు నుదాహరణంబులు క్రమంబుగా నీఁబడియె. ఇప్పుడు వ్యతిరేకంబునకు నుదాహరణంబులు మూలంబున నీయంబడెను. ఈవ్యతిరేకార్థకంబునందు ధాత్వంతిమోకారంబునకు నిరుపదియనసూత్రంబుచే నత్వంబు గలిగి పండఁడు, మొదలగు రూపంబులయ్యె.

31 సూ.—మధ్యమ ముదుజ్జులు ముజ్జనాఁబడు.

వ్యా—మధ్యమపురుషంబునందలి ము, డుర్, అనునవి ముజ్జు, అనఁబడును. అనఁగా ముజ్జకంబులతో డుడు నకారంబుచేర్పఁగా డుజ్జు రుజ్జు, ఇత్యాదికంబులతో డె ముజ్జు, ప్రత్యాహారంబని యెఱుఁగునది.

32 సూ.—వ్యతిరేకంబున ముజ్జునకు రంబగునపుడు కుజేయఁగు.

నీవు పండకుము - మీరు పండకుఁడు.

వ్యా—వ్యతిరేకార్థంబునందు మధ్యమ పురుషైకవచనంబులు పరంబగునపుడు ధాతువునకుఁ గజేవర్ణకంబగు. సవిప్రత్యయంబు శీఘ్రకావున నిరుపదియనసూత్రంబుచే ధాతువుయొక్క ఉకారంబునకు, అకారంబయ్యె.

33 సూ.—సంప్రార్థనంబున ముజ్జునకదాదులు విభాషను ప్రయుక్తంబులగు.

వండుము - వండుమా - వండుమి - వండుమీ - వండుఁడ - పండుఁడా - వండుఁడి - వండుఁడీ ॥ అ - ఆ - ఇ - ఈ - ఎ - ఏ - ఒ - ఓ- అమ్మ-అయ్య-ఇత్యాదు లదాదులు.

వ్యా—సంప్రార్థనార్థంబునందలి మువర్ణకదుగ్వర్ణకంబులకుఁ జివరను హ్రస్వాకారంబు మొదలైనవి. విభాషగాఁ జేర్పంబడును. 'వందుము' 'వందుము + అ' అని పదవిభాగము చేయవలయును. 'వందుమా' 'వందుము + ఆ' అని విభజింపవలయును. ఇట్లే 'వందుమి' ఇత్యాదులయందుఁ బదవిభాగమూహించునది. 'వందుమ' ఇత్యాదుల కర్థం బేమనఁగా వందుటకు నిన్నుఁ బ్రార్థించుచున్నాఁడనని యర్థంబు.

34 సూ—ఎదాదులను ప్రయుక్తంబులగు నప్పుడు ముజ్ఞనకు వుజీరుజీయగు.

వినవె - వినవే - వినరె - వినరే - వినకువె - వినకువే - వినకురె - వినకురే - వినవమ్మ - వినరమ్మ - వినవయ్య - వినరయ్య.

వ్యా—'ఎ, ఏ, ఒ, ఓ, అమ్మ, అయ్య, (ఎదాదులు) అనునవి మువర్ణకదుగ్వర్ణకంబులపైఁ బ్రయోగింపంబడునపుడు ముజ్ఞులకుఁ గ్రమంబుగా వుజీ (ఏకవచనంబున) రుజీ (బహువచనంబున) అగును. 'వినవె' ఇట 'వినుము + ఎ' ఇట్లుండఁ నెదాదులలోని ఎకారంబు పరమైనందున మువర్ణకంబునకు వుజీవర్ణకంబుగలిగి 'వినవు + ఎ' ఇట్లయ్యె. వుజీ జిత్తుగావున నిరువదియవసూత్రంబుచే ధాతువుయొక్క ఉకారమకారముకాఁగా 'వినవె' అయ్యె. 'వినవే' ఇత్యాదులయందు నిట్టిప్రక్రియ యూహించునది. 'వినకువె' ఇట 'విను + ము + ఎ' ఇట్లుండఁ బ్రకృతసూత్రంబున 'విను + వు + ఎ' అయ్యెను. వ్యతిరేకార్థంబుకావున ముప్పదిరెండవసూత్రంబున మువర్ణకస్థానీయంబైన వుజీకిఁ, బూర్వంబునందు 'కుజీ' వర్ణకంబుగల్గి 'విను + కు + వు + ఎ' అయ్యెను. 'జిత్తుపరంబగు' అను నిరువదియవసూత్రంబుచే 'కుజీ' జిత్తుగావున వినుధాతువుయొక్క యుకారంబున కత్వంబుగలిగి 'వినకువె' అయ్యెను. వుజీవర్ణకంబునకు ముందున్న కుజీయొక్క ఉకారంబు ప్రత్యయసంబంధికాని, ధాతుసంబంధి కాదు. కావున నిరువదియవసూత్రంబుచే నత్వంబు రాదయ్యె. ఈపరిచ్ఛేదంబునందుదాహరింపంబడిన 'ధాతువునకు' అను ప్రథమ సూత్రంబు తక్కినసూత్రంబులయందుంబలె 'జిత్తుపరంబగు' అను పైయిరువదియవసూత్రంబునందుంగూడ ననువర్తించునని స్మరించునది. 'వినవే,'

ప్రత్యయములందుఁ బదవిభాగము 'వినుము + ఎ, వినుఁడు + ఎ; వినవము + ఎ, వినవుఁడు + ఎ, వినుము + అమ్మ, వినుఁడు + అమ్మ, వినుము + అయ్య, వినుఁడు + అయ్య' ఇట్లు సేయవలయును.

ప్రార్థనంబునందు ప్రత్యయాంతక్రియలమీఁదఁ గదకదవు ప్రయోగంబులన్నాదులను ప్రయుక్తంబులగు. ప్రోవఁగదన్న ప్రోవఁగదవన్న, ప్రోవఁగదయ్య ప్రోవఁగదవయ్య, ప్రోవఁగదమ్మ, ప్రోవఁగదవమ్మ, ప్రోవఁగదె ప్రోవఁగదే, ప్రోవఁగదవె ప్రోవఁగదవే 'సుకీర్తి మానఁగదన్న' భాగ-10-స్కం-పూ. 'చెప్పఁ గదయ్య' భాస్కరశతకము ఉ॥ తుదియొప్పుమ మద్విరహంబు రాశికిం । చెప్పఁగదమ్మ 'భాగ-10, స్కం, పూ; శా॥ తండ్రీ నాకు ననుగ్రహింపఁగదె వైష్యంబందుఁ బ్రార్థించినన్, మను-5ఆ. క॥ నీపాదకమల సేవయు । నీపాదార్చకులతోడి నెయ్యము నితాం । తాపార భూతదయయును । దాపసమందార నాకు నీయఁగదే' భాగ-10-స్కం-పూ. ఉ॥ పురంబుఁ జేసెనిం। కెవ్విధిఁ గాంతుఁ దెల్పఁగదవే తెరువేది, మను-2ఆ. 'ప్రౌఢ—క్రియా—ప.

35 సూ—ట ణ్యర్థకంబు భావంబునందగు.

భావంబనఁగా ధాత్వర్థంబు - వండుట - వంచుట - వినుట - కనుట.

వ్యా—ట ప్రత్యయంబు ధాతువుయొక్క యర్థంబునందగు. ఇచ్చట భావశబ్దంబు ణిజంతమైన భూధాతువుకంటె 'ఎరవ్' అనుసూత్రంబుచే నప్రత్యయంబు రాఁగా నిష్పన్నంబైనది. భూధాతువునకు 'అగుట' అర్థము. దానిపైని ణిచ్చునకుఁ బ్రేరణంబర్థంబు. కావున 'అగు' ధాతువుయొక్క ప్రేరణరూపంబు 'కావించుట', కాఁబట్టి ప్రేరణార్థకణిజంతంబైన భావశబ్దంబునకు 'కావించుట' అని యర్థంబగును. కావించుట యనఁగా నుత్పత్తి నిజేయుట. 'ఘటమును గావించెను' అనువాక్యంబునకు 'ఘటోత్పత్తి నిజేసెను' అని యర్థంబగు. 'వండెను' అనుచోఁ గూడ వంటను గావించెనని

యర్థము. ఫలమును వ్యాపారమును (ఫలవ్యాపారయోర్ధాతుః, అను కారికచేత (కారకపరిచ్ఛేదంబునందలి ప్రథమసూత్రవ్యాఖ్యయందుఁ జూపఁబడినది) ధాతువు నకు నర్థంబులు కాఁబట్టి వ్యాపారంబె ఫలంబునాఁబడు. వ్యాపారశబ్దంబు నకుఁ గావించుట, చేయుట, అనునవి పర్యాయపదంబులు. ఫలవ్యాపారంబులు ధాతు వునకు నర్థంబులు గావున వ్యాపారంబును జెప్పనిధాతువే జగంబునలేదు. అనఁగా గావించుట లేక చేయుట, అన్నయర్థంబిముడని ధాతువులేదు. ఉ. 'పండు' అట పంట చేయుట. నడచుట, అనఁగా నుత్తరదేశసంయోగంబును జేయుట. (ముందు చాటితో సంబంధము) పైనుదాహరింపఁబడిన పండుధాతువునకు పంట ఫలము. చేయుట వ్యాపారము. నడచు ధాతువునకు నుత్తరదేశసంయోగము ఫలము. చేయుట వ్యాపారము. ఫలంబులు భిన్నంబులైయుండుఁగాని వ్యాపారంబుమాత్రము సర్వధాతువులకు సామాన్యార్థంబె యగును. ప్రకృతసూత్రంబున వ్యాపారార్థంబునందు, అనఁగా గావించుటలేక చేయుట, అనినధాత్వర్థంబునందు ట ప్రత్యయంబువచ్చునని ఫలితార్థము. చేయుట యనునది ధాతువునకే యర్థంబైనను బ్రకృతసూత్రంబుచే విధింపబడిన ట ప్రత్యయంబు పూర్వోక్తధాత్వర్థంబునే యనువదించునని భావము. పండు, పంటచేయుట (చేయుటయను ధాత్వర్థంబునందు ట ప్రత్యయంబని యనుకొనునది.) ఇప్పుడు గాయ పరిపాకమును గావించుటయనఁగా ఫలత్వావస్థను క్రమముగా నెదిగినందున నెదుగుటయనెడివ్యాపారద్వారంబునఁ బంటయనుఫలంబును దానే కలిగించుకొన్నదని భావము. చేతనాచేతనంబులగు సర్వవస్తువులయందును సక్రియలుండుననుట యవశ్యంబంగీకర్తవ్యంబు. ఇచ్చట శలాటువునందు ఫలత్వావస్థం గారణంబైనక్రియ యంగీకరింపకతీరదు. అట్టిక్రియ యెద్దియనఁ బక్కగ నెదుగుటయేయని యూహించుకొనవలయు. లోకంబులోఁ గాయ ముదురునంతవఱకు నెదిగినంగాని పండదుగదా! కాన నిట నెదుగుట భావంబు (భావ = వ్యాపారము = క్రియ) అట్టివ్యాపారంబునకును, నట్టానివలనం గలిగినపంటకును శలాటువే యాశ్రయంబైనది. కాన నిట ఫలవ్యాపారంబులు రెండింటికిని ఫలంబునందు సామానాధికరణ్యంబు కలిగినందున పండు, ధాతువకర్మకంబయ్యె. ఫలవ్యాపారంబులకు వైయధికరణ్యంబు కల్గినచో ధాతువు సకర్మకంబగు

'దేవదత్తుఁడు వంటకమును వండెను' అన్నయుదాహరణంబునందు ఫలము విక్లిత్తి (వంట=మెత్తఁబడుట) వ్యాపారం బెద్దియనఁగా నధస్సంతాపన (స్థాలి క్రిందను మంటగావించుట) పూత్కారా (ఊదుట) దికము. ఈవ్యాపారము దేవదత్తునియందును, విక్లిత్తియనెడి ఫలము వంటకమందును, నుండి వ్యధికరణంబైనందున (భిన్నాశ్రయకము) నిట వండు ధాతువు సకర్మకంబయ్యెనని యెఱుంగునది. ఇట్లు సకర్మకాక క్రియాస్థలంబుల ఫల వ్యాపారంబులు బుద్ధిసూక్ష్మతచే గ్రహించుకొనవలయును. ప్రకృతసూత్రంబున విధింపంబడిన టప్రత్యయంబు ధాత్వర్థంబైన వ్యాపారంబునే స్పష్టీకరించునుగాని యేలిక ముపలైనశబ్దంబులందు నికవ్యక్కాయులవోలెఁ గర్త్రాదికారకార్థంబును దెలుపదని తాత్పర్యము. ఈమార్గము భూవాదిసూత్రస్థభాష్యనాగ్వధాతుకేయసూత్రస్థశబ్దేందుశేఖరవైయాకరణభూషణాది సంస్కృతవ్యాకరణగ్రంథంబులందు సిద్ధాంతీకరింపంబడినదియే సూరిగారనుసరించిరని యెఱుంగునది.

36 సూ—కడివర్ణకంబు పురార్థయోగంబునవిభాష ను భావంబునందగు.

వండకమునుపు - వండుటకుమునుపు - చేయకమునుపు - చేయుటకుమునుపు - మునుపు - ముందు - మున్ను - తొల్లి.

వ్యా—'పురార్థము' అనుపదంబుతో సంబంధించినపుడు భావార్థకంబునందు వైకల్పికంబుగా 'కడి' ప్రత్యయంబువచ్చును. ఉ. 'వండకమునుపు', ఇట 'మునుపు' అనునది పురార్థంబు వండుధాతువాయర్థంబుతో సంబంధించినదికావున 'కడి' ప్రత్యయంబుగలిగెను. (వండు + క + మునుపు) జేర్చునపు ముందున్నయుత్వంబునకు నిరువది యవసూత్రంబుచే నత్వంబుగలిగి 'వండక' (వండ్ + అ + క + మునుపు) అయ్యె. ఇట్లే రస్కంగల యుదాహరణంబులు గ్రహించునది.

37 సూ—వ్యతిరేకభావంబున మిఱియగు.

వ్యతిరేక విశిష్టక్రియాభిధాయి ధాతువునకు మిఱియగు
వండను - వండమి.

వ్యా—వ్యతిరేకభావార్థంబునందు 'మిఁజి' అనునది యగును. అనఁగా వ్యతిరేకక్రియార్థకధాతువునకు 'మిఁజి' వర్ణకంబగు. ఉ. 'వండమి, పండమి' ఇచ్చట 'వండు' ధాతువునకు 'మిఁజి' వర్ణకంబు రాఁగా జిత్తుగావున నిరుపదియవసూత్రంబున వండుధాతువు నుత్వంబున కత్వంబు రాఁగా 'వండమి' (వండ్ + అ + మిఁ) ఇత్యాదులయ్యె. వండకుండుట, పండకుండుట యర్థంబులు.

38. సూ—సమానాశ్రయంబులం బూర్వకాలంబునందిది వర్ణకం బగు.

ఏకాశ్రయంబులగు క్రియలలోపల నెయ్యది పూర్వకాలికంబగుం దద్వాచియగు ధాతువునకు ఇవర్ణకంబగు - ఇదియె క్త్వార్థంబునాఁ బడు॥ వండి - పండి - విని - కని ॥ సమానకర్తృకంబులనక సమానాశ్రయంబు లనుటం జేసి చైత్రునిచేత మైత్రుండు కొట్టంబడియె నిత్యాది సిద్ధంబయ్యె.

వ్యా—ఈసూత్రంబునందు సమానశబ్దంబునకు నేకత్వంబర్థంబు. అనియె 'ఏకాశ్రయంబులగు' అనెడి మూలవాక్యంబుచే స్ఫుటపఱుపఁబడినది. ఒకవస్తువు నాశ్రయించు క్రియలలో నేది ముందు జరిగినదో యట్టి ముందు జరిగిన క్రియను చెప్పునట్టి ధాతువునకు 'ఇ' వర్ణకంబుగలుగును. ఇట్టి ధాతువును క్త్వార్థకంబని వాడుదురు. ఉ. 'వండి, పండి' విని కని, 'దేవదత్తుఁడు వండిభుజించె' ఈవాక్యంబున వండుటయు, భుజించుటయు రెండుక్రియలుగలవు. వీనిలో 'వండుట' మొదటజరిగినదికావునఁ దదర్థకంబయిన వండుధాతువుకంటె 'ఇ' ప్రత్యయంబుగల్గి యపదాదిస్వరనిత్యసంధిచే 'వండి' (వండు + ఇ) అయ్యెను. ఇట్లే 'పండి' ఇత్యాదులందు నూహించునది. సంస్కృతవ్యాకరణంబులో నేకకర్తృకయు కలిగిన రెండుక్రియలలో ముందుజరిగినక్రియపైఁ క్త్వాప్రత్యయంబు వచ్చునని 'సమానకర్తృకయోః పూర్వకాలే. అ 3- పా4. సూ 21, అని చెప్పంబడియె. అట్లు తెనుంగులోఁ జెప్పినచో మూలంబులో నుదాహరించినవాక్యంబున దోషంబుగలుగునని గ్రంథకర్తచే 'సమానాశ్రయంబులని చెప్పంబడియె. చైత్రునిచేత మైత్రుండుకొట్టం

బడిమడిసె, ఈవాక్యంబునందుఁ గొట్టుటయు మడియుటయు రెండుక్రియలుగలవు. కొట్టినవాఁడు చైత్రుండు. మడిసినవాఁడు మైత్రుండు. గాన రెండుక్రియలకుఁ గర్తలు భిన్నులెరి. దానంజేసి మూలంబులో సమానకర్తృకంబులనిన చోఁ బైవాక్యంబు సిద్ధింపకపోవును. సమానాశ్రయంబులనినయెడలఁ గొట్టఁబడినవాడును, మడిసినవాఁడును మైత్రుండేకాన మొదటజరిగిన 'కొట్టఁబడు' అనుదానికంటె 'ఇ'ప్రత్యయంబువచ్చును. అనఁగా కొట్టుక్రియయును, మడియుక్రియయును, మైత్రినిమీఁదనే జరిగినదికాఁబట్టి మైత్రిఁడే యాశ్రయంబాయె. సంస్కృతంబులో నీవాక్యంబు తెలుంగునందుంబలెఁ గ్త్వార్థకంబుతో రచింపవలనుపడదు. 'చైత్రేణహతో మైత్రో మమార', అని కర్మార్థకక్త ప్రత్యయాంతంబుతో రచింపంబడును. భాషల శైలినిజేసి వాక్యంబులు తాత్పర్యంబులో నేకంబైనను రచనంజేసి భిన్నంబులగును.

39 సూ—కజివ్యతిరేక క్త్వార్థంబునందగు.

వండక - పండక - కొట్టక - తిట్టక.

వ్యా—వ్యతిరేకక్త్వార్థంబునందు 'కజి', అనునదియగును, 'వండు + క, ఇట్లుండ 'జీత్తుపరంబగునపు డుత్వంబున కత్వంబగు, అను నిరుపదియవసూత్రంబుచే 'వండక, అయ్యె. ఇట్లే తక్కుంగలవి యూహించునది,

40 సూ—తుమర్థ భావలక్షణంబులందును జీయగు.

భావలక్షణంబునా నన్యక్రియకు లక్షణభూతంబగు క్రియ - తుమర్థంబందును భావలక్షణంబు నందును ధాతువునకు నజివర్ణకంబగు ॥ తుమర్థంబు - చైత్రుండు వండను బోయెను ॥ పాకక్రియార్థము పోయెనని యర్థము ॥ భావలక్షణము - చైత్రుండు వండనతిథివచ్చెను । ఇచట వంటలక్షణమువచ్చుట లక్ష్యము.

146

వ్యా—పూర్వోక్తంబైన మహ్వాద్యాదిసూత్రంబునందుంబలె నీసూత్రంబు

వండని భావశబ్దంబును ణిప్రత్యయాంతంబైన భూధాతువుకంటె నప్రత్యయంబు రాఁగా నైనరూపంబని యెఱుంగునది. భావంబనఁగా భావన. అనఁగా గావించుట (చేయుట) క్రియయని పర్యవసానార్థము. తుమర్థంబునఁగును, భావమునఁగును అనఁగా ప్రసిద్ధంబుగాఁ దెలియఁబడు కాలముగలయొక క్రియ యజ్ఞాపకకాలముగల (తెలియని కాలముగల) వేఱొక క్రియయందలి కాలంబునకు జ్ఞాపకంబగు. అట్టియప్పుడు ప్రసిద్ధక్రియావాచకంబుకంటె నవర్ణకంబగును. ఏ క్రియనిమిత్తముచే నొకక్రియ జరుగునో యాక్రియకు తుమర్థంబనాఁబడు. తుమర్థంబునకు - చైత్రుండు వండనపోయెను. ఇట వండుట యను క్రియనిమిత్తము పోవుట యను క్రియ జరిగినదికాన వండుధాతువుకంటెఁ దుమర్థమందు నవర్ణకంబు రాఁగా వండను, అగును. వండునిమిత్తమని యర్థము. భావలక్షణమునకు - చైత్రుండు వండనతిథివచ్చెను. ఈవాక్యంబునందు వండుటయు, వచ్చుటయు రెండుక్రియలు గలవు. వీనిలో వండుక్రియ ప్రసిద్ధకాలంబుగలది. సర్వసామాన్యంబుగా నెంతప్రొద్దెక్కినపిమ్మట వండుట యారంభింతురో యట్టికాలంబు సర్వలోకులకుఁ దెలిసినవిషయంబు. అతిథివచ్చినట్టికాలంబు నిరూపింప శక్యంబుకానిది. వండునట్టికాలంబునందు నతిథివచ్చెనన్నచోఁ బ్రసిద్ధంబైన వంటసమయంబునంజేసి యతిథియొక్క యాగమనసమయంబు తెలియ సులభంబగు. కానఁ బ్రసిద్ధకాలక్రియను (వండుట) దెలియంజేయునట్టి వండుధాతువుకంటె నవర్ణకంబుగాఁగ వండను, అయినది. ఇట వండుక్రియ జ్ఞాపకము (అతిథివచ్చుకాలము దెల్పుచున్నది) (అతిథి) వచ్చుట లక్ష్యంబు. చైత్రునివండుటచే నతిథివచ్చినకాలంబు తెలుపంబడుచున్నది. ఇట్లే: కోళ్లుకూయఁగా మైత్రుండేగెను, ఆవులుపిదుకంబడుచుండ దేవదత్తుండు వచ్చెను. ఇత్యాదు లూహించునది.

41 సూ—చేదర్థంబునందు వృత్తంబగు భావలక్షణంబునందు నవర్ణకంబు ద్రుతాంతంబగు.

వానలుగురిసినం బంటలుపండును ॥ వాఁడురమ్మనిననఁబోయి

తిని,

వ్యా—చేదర్థంబునందున్నట్టి భావలక్షణంబునందు ద్రుతాంతంబైన నుప్రత్యయంబువచ్చును. చేదర్థంబనఁగాఁ గార్యకారణభావాదికము. ప్రథమోదాహరణంబునందుఁ బంటలుపండుట కార్యము. (దానికి) వానకురియుట కారణంబు. కావునఁ గారణక్రియావాచకంబైన కురియు ధాతువునకంటె ద్రుతాంతంబైన నువర్ణకంబు గలిగె. ద్వితీయోదాహరణంబునందు (పోవుట, కార్యంబు. (దానికి) వాఁడు రమ్మనుట కారణంబు కావునఁ గారణక్రియావాచకంబైన (అను, ధాతువుకంటె ద్రుతాంతమైన నువర్ణకంబు గలిగె.

42 సూ—ఆనంతర్యంబున నువర్ణకంబు ద్రుతాంతంబగు.

జాబిలితోఁతెంచుడుంగువలయలు వికసిల్లె.

వ్యా—అంతరము = ఎడము. అనంతరము = ఎడములేనిది. ఆనంతర్యంబునఁ (అవ్యవధానంబు తోఁచుచుండ) గారణక్రియావాచకంబుకంటె నకారాంతంబగు నువర్ణకంబగు. ఉ. జాబిలితోఁ దెంచుడుం గువలయంబులు వికసిల్లె. చంద్రుఁ డుదయించిన తత్క్షణమునందే కలువలు వికసించినవని యర్థము. ఇటఁ గలువలు వికసించుటకు జంద్రుఁడుదయించుట కారణంబు కావునఁ దద్వాచకంబైన (తోఁతెంచు, ధాతువుకంటె ద్రుతాంతంబగు నువర్ణకంబు గలిగె.

43 సూ—చువర్ణకంబు ద్రుతాంతంబు క్రియాన్వయంబున శత్రర్థంబునందగు.

చూచుచుంబోవుచున్నాఁడు - చూచుచుంబోయెను - చూచుచుంబోవఁగలఁడు.

వ్యా—నకారాంతంబైన చువర్ణకంబు క్రియాంతరసంబంధంబునందు వర్తమానార్థంబందగు. (శత్రర్థము) శతృప్రత్యయంబు సంస్కృతవ్యాకరణంబున లట్టునందు (వర్తమానార్థమందు) విధింపఁబడెను. ఉ. చూచుచుంబోవుచున్నాఁడు; చూచుచుంబోయెను; చూచుచుంబోవఁగలఁడు. పైవాక్యంబులలోని (పోవు, ధాతువు క్రమంబు

గా వర్తమానభూతభవిష్యత్కాలంబుల కుదాహరణంబు. అట్టిక్రియాసంబంధంబు. 'చూచు, ధాతువునకంటె వర్తమానార్థంబునందు నకారాంతంబైన చువర్ణకంబు గలిగె.

44 సూ—తృవర్ణకార్థంబు నందెడి యెడువన్నియఁగు.

ప్రహరించెడివాఁడు - ప్రహరించెడువాఁడు - ప్రహర్తయనియర్థము.

వ్యా—"ణ్వుల్ తృచౌ, అ 3-పా1-సూ133' అనుసూత్రంబునఁ గర్త్రర్థంబునందు ధాతువునకంటెఁదృచ్ప్రత్యయంబు సంస్కృతవ్యాకరణంబునందు విధింపంబడియె. కావునఁ దృవర్ణ కార్థంబునందు (కర్త్రర్థమందు) 'ఎడి, ఎడు' వర్ణకంబులగును. వన్నియ వర్ణకశబ్దభవంబు. ప్రత్యయంబనియర్థము. ఉ. ప్రహరించెడివాఁడు; ప్రహరించెడువాఁడు. ఇటఁబ్రహరించుధాతువు. ఎడివర్ణకంబును, ఎడువర్ణంబును, కర్తయనునర్థంబునవచ్చెను. ప్రహరించుటకుఁ గర్తయనిభావము. ప్రహర్త, తృచ్ప్రత్యయాంతంబు మూలసూత్రంబున తృవర్ణకార్థంబునందు' అనినుడువుఁటంబట్టి తృవర్ణకాంతరూపము' 'ప్రహర్త' నివర్ణనార్థమీఁ బడియె.

45 సూ—వానికిలోపంబు బహుళంబుగానగు,

ప్రహరించువాఁడు - ప్రహర్తయని యర్థము.

వ్యా—'ఎడి, ఎడు' వర్ణకంబులకు లోపంబు బహుళంబుగాఁ గలుగును. ఉ. 'ప్రహరించువాఁడు, ప్రహరించెడువాఁడనియర్థము. 'ఎడి' ప్రత్యయంబుపుట్టి లోపించినను లుప్తప్రత్యయమైకవచనంబులైన 'వనిత' ఇత్యాదులందుఁ బ్రత్యయార్థంబువోలె 'కృతసంస్కారోననస్యతి' అనున్యాయంబున నిటఁగర్త్రర్థంబు లోపింపదు. 'ప్రహరించెడువాఁడు' ఇత్యాదులందలి తచ్ఛబ్దంబు సమాసపరిచ్ఛేదంబులోని తొమ్మిదవసూత్రంబుచేననుప్రయుక్తంబయ్యెనని యెఱుంగునది,

46 సూ—ఉన్నకలజిన, వర్ణకంబులు భవద్భావిశతృక్తవదర్థంబులందగు.

ఉన్నవర్ణకంబు వర్తమానార్థకశత్రర్థంబునందగు - కలజివర్ణకంబు భవిష్యదర్థకశత్రర్థంబునందగు - నవర్ణకంబుక్తవదర్థంబునందగు- ఇవిసత్త్వాభిధానంబునందగునని యెఱుంగునది - సుబంతవాచ్యంబు సత్త్వంబునాఁబడు - వండుచున్నవాఁడు - వండఁగలవాఁడు - వండినవాఁడు.

వ్యా—ఈసూత్రంబునందుఁ గ్రమాలంకారంబూహించునది. 'ఉన్న' వర్ణకంబు భవదర్థంబునందును (భూధాతువుకంటె వర్తమానార్థంబునందు శతృప్రత్యయంబుప్పతిల్లగాఁ 'భవత్' అనియగును. అందున వర్తమానార్థకశత్రర్థంబునందని మూలంబున వివరింపంబడియె.) 'కలజివర్ణకము భావిశత్రర్థంబునందగును. (భవిష్యదర్థవిహితశతృ ప్రత్యయార్థమందు) మూలంబునవర్తమానార్థకశత్రర్థంబునందు 'భవత్' అను వర్తమానార్థకశత్రంతము ప్రయోగించినట్లు లిచ్చటఁగూడ భవిష్యదర్థకశతృ ప్రత్యయార్థంబందుఁగూడ సూత్రంబున 'భవిష్యత్' అనిప్రయోగించి 'భవద్భవిష్యత్ క్తవదర్థంబులందగు' అని సూత్రింపఁబడినచో నధ్యేతలకు (చదువరులకు) సుబోధంబుగనుండును. 'లృటస్సద్వా' అ 3. పా 3 సూ 14. అను సూత్రంబున భూధాతువుకంటె భవిష్యదర్థంబున శతృప్రత్యయంబురాఁగా 'భవిష్యత్' అను రూపంబాయె. నవర్ణకంబుక్తవత్ప్రత్యయార్థంబునందగు. 'నిష్ఠా' అ 3 – పా–2–సూ–102. అను సూత్రంబునఁ గ్తవత్ప్రత్యయంబు భూతకాలంబునందు విధింపంబడెను. సంస్కృతంబులో భూతకాలంబునందుఁ గ్తవత్ప్రత్యయంబుపోలె (గతవాన్ = వెళ్లినవాఁడు) తెలుంగునందు భూతకాలంబున నవర్ణకంబు గలుగునని భావంబు. పైనిఁజెప్పిన 'ఉన్న, కలఁజిన' వర్ణకంబులు సత్త్వాభిధానంబునందుఁ గలుగునని తెలిసికొనునది' సత్త్వంబనఁగా ద్రవ్యము (పదార్థము) ద్రవ్యంబు వాచ్యంబగునప్పుడే వచ్చును. ద్రవ్యము (రాముఁడు, సిరి, జ్ఞానము' ఇత్యాదికము) సుబంతంబుచేఁ జెప్పంబడును గాన 'సుబంతవాచ్యంబు సత్త్వంబునాఁబడు' అనిమూలంబున నుడువంబడెను. వండుచున్నవాఁడు, ఇట 'ఉన్న'

వర్ణకంబు వర్తమానార్థమందు పదునాల్గవసూత్రంబుచే 'ఉన్న' శబ్దంబుపరంబగునపుడు వండుధాతువునకుఁ జువర్ణకంబైన పైరూపంబు సిద్ధించె. 'వండఁగలవాఁడు', ఇటగలజివర్ణకంబు భవిష్యదర్థంబందగు. ఊత్వయిది పదంబగునపుడు ఏడవదియగుసూత్రంబున ధాతూత్వంబున కత్వంబును, ఇరువదియొకండవ సూత్రంబున ధాతువునకు నుగాగమంబును గల్గి క్రమకార్యంబుగాఁ బైరూపంబగు. 'వండినవాఁడు', ఇచటి ఇవర్ణకంబు భూతార్థంబందగు. పదునేడవసూత్రంబుచే భూతార్థకంబైన వండుధాతువునకు నిగాగమంబు. పదార్థబోధకమైన పదంబులేకుండ నీప్రత్యయంబులు రావుగావున 'వాఁడు', అనుపదార్థబోధకశబ్దంబను ప్రయుక్తంబయ్యె. (సమాసపరిచ్ఛేదమందలి తొమ్మిదవ సూత్రంబు మూఁడవది) పదార్థకబోధకశబ్దంబుతో మిళితంబైనప్పుడే యీప్రత్యయంబులు వచ్చునని చెప్పుటచే 'వచ్చుచున్నరాముఁడు', ఇత్యాదులందు వచ్చుచున్న + రాముఁడు, అని వేఱుగఁ బదవిభాగము చేయవలెను. రాముడను పదార్థబోధకశబ్దంబు వేఱుపఱుపంబడినప్పుడు 'వచ్చుచున్న' ఇత్యాది 'ఉన్న' వర్ణకాంతంబులు ప్రకృతసూత్రంబునఁ బదార్థంబును విడిచి స్వతంత్రముగ నుండనేరవు, ప్రకృతపరిచ్ఛేదంబులోని నూటపదునేడవసూత్రంబుచే నకారంబునకు లోపంబుగలిగి 'వచ్చుచున్నాఁడు, వండఁగలాఁడు, వండినాఁడు, అనురూపాంతరంబులగును.

47 సూ—వ్యతిరేకత్వవర్ణకార్థంబున నిడియగు.

వండనివాఁడు - ఎడిప్రభృతివర్ణకాంతంబులేవి సుధాతుజవిశేషణంబులని ప్రాచీనులు వ్యవహరింతురు.

వ్యా—వ్యతిరేకక్రియావిశిష్టార్థంబున 'ఇడి', వర్ణకంబగు..'ని', ప్రత్యయంబు పరంబగుమంద నిరువదియారవసూత్రంబుచే ధాతూత్వంబున కత్వంబు. ఎడిమొదలైన ప్రత్యయంబులేకున్న అంతమందుగలశబ్దంబులు ధాతుజవిశేషణంబులని పెద్దలు వాడుదురు. నలువదినాల్గవసూత్రంబునందలి '1 ఎడి, 2 ఎడు' వర్ణకంబులు 3 నలువదియైదవసూత్రంబుచే విధింపంబడినలోపంబు ప్రత్యయంబుకానుండినను 'ప్రహరించువాఁడు, ఇత్యాదులందు లోపంబు ప్రత్యయార్థంబైన కర్త్రర్థంబును జెప్పుచున్నదని

ప్రత్యయంబులలో గణింపఁబడి యేడును జెప్పంబడియె. నలువదియాఱవసూత్రంబుచే (4 ఉన్న 5 కలడి 6 న, వర్ణకంబులు నలువదియేడవసూత్రంబుచే (7 నిడి, వర్ణకంబు. ఇయ్యవి యేడునుగలశబ్దంబులు ధాతుజవిశేషణంబులనంబడును.

48 సూ—లకారాదులు సకర్మకంబునకుం గర్తృ కర్మంబులందును లాంతికిం గర్త యందునగు.

సకర్మకంబు నాఁ గర్మాకాంక్షాపకంబు - అకర్మకంబునాఁ గర్మాకాంక్షానుత్థాపకంబు.

వ్యా—(లట్టు, లిట్టు, లృట్టు, లాట్టు, లూట్టు, మొదలైన పూర్వోక్త ప్రత్యయంబులు సకర్మధాతువులకుఁ గర్త్రర్థమందును, గర్మార్థమందును; అకర్మకధాతువులకుఁ గర్త్రర్థమందును, గలుగును, సకర్మకంబనఁగాఁ గర్మకుఁ బ్రశ్నంబును గలిగించునది' అకర్మకంబనఁగాఁ గర్మనిమిత్తంబైనశంకను గలిగింపనిది.

49 సూ—పడుబ్యను బంధంబు కర్మంబు నందగు.

కొట్టఁబడుచున్నాఁడు - కొట్టఁబడుచున్నది ‖ కొట్టఁబడుట - కొట్టఁబడనివాఁడు.

వ్యా—కర్మార్థంబునందు (పడుజి అనునది ముఖ్యక్రియననుసరించి ప్రయోగింపంబడును. 'ఉ. కొట్టఁబడుచున్నాఁడు' ఇట సకర్మకమైన 'కొట్టు' ధాతువునకువర్తమానకర్మార్థంబులు వివక్షింపఁబడినప్పుడు రెండవసూత్రంబుచేతను నలువదియెనిమిదవ సూత్రంబుచేతను లట్టురాఁగా నేకవచనవివక్షయందు నెనిమిదవసూత్రంబుచే డుజ్వర్ణకంబును, ప్రకృతసూత్రంబునఁ గర్మార్థంబున 'పడుజి' యు, (ధాతువునకుఁ గలిగి (కొట్టు + పడు + (డు) 'పడుజి' జిత్తుగావున నిరువదియవసూత్రంబుచే ధాతూత్వంబున కత్వంబును కలడి, పడుఙ్టుబు' అనిన యిరువదియొకండవసూత్రంబుచే ధాతువునకు నుగాగమంబును గలుగ (కొట్టక + పడు + (డు, ఇట్లుండె. డుఙ్టులడాదేశంబు

గావునఁ బదమూఁడవసూత్రంబుచే 'ఉన్నా' నుబంధంబును పదునాల్గవసూత్రంబుచే 'ఉన్న' శబ్దంబునకు దీర్ఘంబును, 'కొట్టక్' అనునది దుృతప్రకృతికంబుగావున సంధి పరిచ్ఛేదంబునందలి పదునాలు పదునేడుసూత్రంబులచే ద్రుతనిమిత్తకకార్యంబును రాఁగా 'కొట్టఁబడుచున్నాఁడు' అనినవిశిష్టరూపంబు వెలయుచుండు. 'కొట్టఁబడుచున్నది' ఇటఁ బదునేనవసూత్రంబులో 'దవీతరంబ'నుటచే 'ఉన్న' కు దీర్ఘంబు రాలేదు. పండ్రెండవసూత్రంబుచే నమహదర్థంబునందు 'ఉన్న' శబ్దంబుకంటె 'ది' వర్ణకంబు గలిగె. 'కొట్టఁబడుట' ఇటఁ గర్మార్థమందు బ్రకృతసూత్రంబుచే 'పడుజీ' అనుబంధంబును, క్రియార్థంబునందు ముప్పదియేడవసూత్రంబుచే 'ట' వర్ణకంబునుగలిగె. 'కొట్టబడనివాఁడు' ఇట వ్యతిరేకకర్త్రర్థంబుననలువదియేడవసూత్రంబుచే'నిజీ' వర్ణకంబురాఁగా నిరువదియవసూత్రంబుచే 'నిజీ' జిత్తుగావున 'పడు' యొక్క యుత్వంబున కత్వంబుగల్గె. 'ఎడి' ప్రత్యంబుమొదలు 'నిజీ' ప్రత్యయంబువఱకు నేడునునంతంబున, గలవి ధాతుజవిశేషణంబులు గావున సమాసపరిచ్ఛేదంబులోనితొమ్మిదవసూత్రంబుచే(ప్రథమ) విభక్తివివక్షయందు 'వాఁడు' అనిన తచ్ఛబ్దం బనుప్రయుక్తంబయ్యె.

50 సూ.—గురువిరహితంబులయియయాంతంబులయిన యేకస్వరద్విస్వరంబులయించుగ్వక్రంబులకియుడాగమంబువిభాషనగు.

ఏకస్వరధాతుద్విస్వరధాతువులమీఁదియించుగ్వక్రంబులకియుడాగమంబు విభాషనగు - గురుమంతంబగు ధాతువునకును యాంతంబగుధాతువునకునుమీఁది యించుగ్వక్రంబులకియుడాగమంబురాదు ॥ భుజ్ - ఇయ్ - ఇంచు - భుజియించు - పక్షంబున - భుజించు ॥ గుణ - ఇయ్ - ఇంచు - గుణియించు - గుణించు - ఇంచుగ్వ్యవధానంబునం జేసి సంస్కృతధాతువులు వక్రపరకంబులు లేవనియెఱుంగునది ॥ యాచ్ - అర్థ - ఇత్యాదులుగురుమంతంబులు ॥ వ్యయ - ఇదియాంతము - యాచించు - అర్థించు - వ్యయించు ॥ జి - ఇంచు - అనుచోనిత్యంబగుటంజేసియయుగాగమంబురాఁగా. యాంతంబగుటంజేసి యియుడాగ

మంబు లేదని యెఱుంగునది ॥ కృతాకృతప్రసంగినిత్యంబునాఁబడు ॥ నగు - ఇయ్ - ఇంచు-నగియించు-నగించు ॥ నగు - ఇయ్ - ఎను - నగియెను - నగెను ॥ పడు - ఇయ్ - ఎను - పడియెను - పడెను - ఇత్యాదులెఱుంగునది.

వ్యా—గురువర్ణకంబులు లేనియట్టియు (శ్లో॥ 'సానుస్వారో విసర్గాంతో దీర్ఘో యుక్తపరశ్చయః । గురుమేతం విజానీయాదన్యేతులఘవస్మృతాః ॥ అన్నరీతిచేదీర్ఘము, పూర్ణబిందువు, విసర్గము, హల్లులకూడికకుఁ బూర్వాక్షరము గురువగు) యకారాంతంబులు కానియట్టియు, ఏకాచ్కు (ఒకయచ్చుగలిగిన) ధాతువులకును, పూర్వోక్తధర్మంబులు గలద్వ్యచ్కు (రెండచ్చులుగలిగిన) ధాతువులకును, అంత్యంబైనయించుక్కునకును, వక్రంబులకును (ఏ, ఓ) ఇయుడాగమంబు విభాషనగు. గురువర్ణంబులుగల ధాతువులయొక్కయు, యకారాంతధాతువులయొక్కయు, ఇంచుగ్వక్రంబులకునియుడాగమంబుగలుగదు. 'భుజ్' ఇది సంస్కృతధాతువు అఱువదిమూఁడవసూత్రంబుచే నించుక్కు గలుగఁగా 'భుజ్ + ఇంచు' ఆయ్యెను. (ఇంచుక్కుకిత్తుగావున ధాత్వంతంబునందుఁ గలిగె) 'భుజ్' అనుధాతువు గురువులేనిదియు, యకారాంతంబుకానిదియునై యొకయచ్చుకలదికావున (ఉకారము) దీనికంటెఁ బరంబైనయించుక్కునకు నియుడాగమంబుగలిగె. ఇయుట్ టిత్తుగావున నించుక్కునకు బూర్వమందువచ్చె. భుజ్ + ఇయ్ + ఇంచు = భుజియించు ఇయుట్టు వైభాషికంబుగావునఁ బక్షంబున నించుగాగమంబు మాత్రంబేకలిగి 'భుజించు' అయ్యె. 'గుణ' ఈశబ్దంబు రెండచ్చులుగలది. అఱువదిమూఁడవసూత్రంబుచే దీనికి నించుక్కుగలుగంగ 'గుణ + ఇంచు, అనియుండె, ఈధాతువు గురువర్ణంబులేనిదియు, యకారాంతంబుకానిదియుఁగావునదీనియించుక్కునకు నియుడాగమంబురాఁగా 'గుణ + ఇయ్ + ఇంచు' అనియయ్యె. అపదాదిస్వరనిత్యసంధిచే నియుడాగమంబు పరంబగుచుండ 'గుణియించు' అయ్యెను. పక్షంబున 'గుణించు' సంస్కృతధాతువునకును, ప్రత్యయసంబంధమైన వక్రిమంబునకును,మధ్యనియుడాగమంబెడమాటచేత సంస్కృతధాతువునకు వక్రంబెదురౌట సంభవింపదు. 'యాచ్' దీనియందు దీర్ఘంబుండుటం జేసి గురుమంతంబు. 'అర్ధ' రేఫధకారసంయోగంబుచేతఁబూర్వం

బునందున్న అకారము 'సంయోగేగురు' అను సూత్రంబున గురువుకాఁబట్టి 'అర్థ' శబ్దంబు గురుమంతంబయ్యె. 'వ్యయి, ఇట్టిగుర్వక్షరంబులోను, సంయుక్తాక్షరంబులోను నున్నధాతువులకు సూత్రంబున నిషేధింపంబడినందున నియుడాగమంబు రాదు. యాచించు, అర్థించు, వ్యయించు, 'జి + ఇంచు, జిధాతువునకు నలువదిమూఁడవసూత్రంబుచే నించుక్కు రాఁగా నలువదినాల్గవసూత్రంబుచే ధాతువునకు నయుగాగమంబుకల్గి 'జి + అయ్ + ఇంచు, అయ్యె. అపవాదవిషయనిత్యసంధిచే 'జయ్ + ఇంచు, అయ్యె. ఇప్పుడు 'జయ్' అనునది యాంతంబుగావున నియుడాగమంబు రాదు కావున నేఁబదియవసూత్రంబుచే నించుక్కునకు నియుడాగమంబు రాదు జయించు.

ఇంచుక్కునకు నియుడాగమంబు చేసినను చేయకున్నను జిధాతువునకు నయుక్కు రానవచ్చును. అయుక్కు చేసినపిమ్మట 'జయ్, అనునది యాంతంబు గావున నించుక్కునకు నియుడాగమంబు రాదు. కనుక నియుడాగమంబు నిత్యంబుగాదు. అయుగాగమంబు నిత్యంబు' ఇటువిచారణీయాంశంబింపుక కలదు గురువర్ణంబులేనియట్టియు, యకారాంతంబు గానియట్టియు, ఏకస్వరధాతువుమీఁది యించుక్కునకు నియుడాగమంబు నేఁబదియవసూత్రంబుచే విధింపంబడియె. నలువదినాల్గవసూత్రంబుచే నికారాంతమైనధాతువునకు నించుక్కు పరంబౌనపుడు, అయుగాగమంబు విధింపంబడినది. ప్రకృతంబున నలువదిమూఁడవసూత్రంబుచే జిధాతువునకు నించుక్కు రాఁగా 'జి + ఇంచు, ఇట్లుండె. ఏఁబదియవసూత్రంబుచే విహితంబైన యియుడాగమంబు 'భుజియించు, ఇత్యాదిధాతువులందు నయుగాగమంబు రానిస్థలంబులయందు సావకాశంబైనది. ఏఁబదియవ సూత్రంబులోని యియుడాగమంబు వైభాషికంబుగావున నట్టియాగమంబు రానిచో నిరాగమంబుగా 'జయించు, అనుచోట నయుగాగమంబును సావకాశంబైనది. ఇయుడాగమంబు వైభాషికంబైనను, అయుగాగమంబు ప్రాప్తించుచోటుల (జి + ఇంచు, ఇత్యాదుల) నియుడాగమంబునకు సమావేశంబు కలుగవచ్చునా లేదా యన్నసంశయంబున మానసంబు డోలాయితంబగుచున్నయది. ఒకలక్ష్యంబున రెండుశాస్త్రంబులకుఁ బ్రాప్తి కలుగుచున్నప్పుడు శాస్త్రద్వయంబులో నేదిప్రవర్తింపవలెనో నిర్ణయించుటకై యీక్రిందిచెప్పనట్టిపరిభాష సంస్కృతవ్యాకరణశాస్త్రీయపరిభాషేందుశేఖరంబున రాజిల్లుచున్నయది. ఇయ్యది తెలుపనంపుడు నవవశింపఁ

జేయవలెను. 'పూర్వపరనిత్యాంతరంగాపవాదానా ముత్తరోత్తరం బలీయః', అర్థంబు. భిన్నస్థలంబులయందు సావకాశంబులైనశాస్త్రంబులకు నొక్కచో సమావేశంబు కలుగునేని పూర్వశాస్త్రంబునకన్నఁ బరశాస్త్రంబును, పరశాస్త్రంబునకన్న నిత్యశాస్త్రంబును, నిత్యశాస్త్రంబునకన్న నంతరంగశాస్త్రంబును, బలీయంబులు. అపవాదశాస్త్రంబన్నింటికంటె బలిష్ఠము. వాస్తవంబున నాలోచించితిమేని ప్రకృతోదాహరణంబునఁ బూర్వపరత్వవిచారణచేతనే సాధ్యంబగును. కావున నదివిశదీకరింపఁబడుచున్నది. తనకుంగలవి యీసూత్రవ్యాకరణంబున వివరింపనావశ్యకంబులు 'జి + ఇంచు, అనియుండఁగా భిన్నస్థలంబునందు సావకాశంబులైనయియుడాగమాయుగాగమంబులిచ్చటఁ బ్రాప్తించుచున్నవని చూపంబడియె. ఇయుడాగమ విధాయకశాస్త్రం బేఁబదియవసూత్రంబనియు, అయుగాగమవిధాయకశాస్త్రం బలువదినాల్గవదియనియు నిదివఱలోనే గణియించిచూపంబడియె. ప్రస్తుతలక్ష్యంబున నేఁబదియవసూత్రంబుచేఁ బ్రాప్తించుచున్న యియుడాగమంబు నలువదినాల్గవ సూత్రంబుచేఁ బ్రాప్తించుచున్న యయుగాగమంబుపరంబై పూర్వోక్తపరిభాషచే బాధించి ప్రవర్తించును. ఇపుడు 'జయ్ + ఇంచు' అనియుండు, ఇట్టిస్థితియందు 'జయ్' అనునది యాంతంబుగావున నేఁబదియవ సూత్రంబుచే నియుడాగమంబునకుఁ బ్రాప్తియేలేదు. ఒకవేళ ప్రాప్తికి నవకాశంబున్నను బాధింపఁబడిన శాస్త్రంబునకు 'సకృద్గతౌ విప్రతిషేధేనయద్బాధితం తద్బాధితమేవ' అనున్యాయంబుచేఁ జరిగి పునరుజ్జీవనంబు కలుగదనియే సామాన్యంబుగా శాస్త్రకారుల సిద్ధాంతంబు. ఇట్లుశాస్త్రంబులకుఁ బూర్వాపరత్వ విచారణచేతనే యయుగాగమంబు సిద్ధించి యిష్టసిద్ధి కలుగుచున్నతటి శాస్త్రనిత్యత్వపర్యంతానుధావనంబు నిరర్థకంబనియే మామకాశయంబు. ఇంతియకాక నిత్యశాస్త్రంబు పూర్వంబైనప్పుడే 'కృతాకృతప్రసంగినిత్యం' అనునట్టిపరిభాషయొక్కయవతరణంబు న్యాయంబుగాని పరశాస్త్రంబు నిత్యంబైనచో నవసరంబులేదు. అయినను 'ద్విర్బద్ధంసుబద్ధంభవతి' అను న్యాయ్యంబున నయుగాగమశాస్త్రం బియుడాగమశాస్త్రంబుకంటెఁ బరమాటయకాక నిత్యంబును నయిబలిష్ఠమైనదని సూచించుటకై నిత్యత్వవిచారణ నీయెడ గ్రంథకర్తచేఁ జేయఁబడినది. కృతాకృతప్రసంగియనవర్థంబేమనఁగా, (కృతేనఅకృతేనప్రసంగికృతాకృతప్రసంగి) అన్యశాస్త్రంబులచేత లక్ష్యంబు

సంస్కరించినను, సంస్కరింపకున్నను వేటిలోకశాస్త్రంబునకుఁ బ్రసక్తిగలిగినచో నట్టి ప్రసక్తిగలశాస్త్రంబు నిత్యంబనివ్యాకరణశాస్త్రంబున వ్యవహరింపంబడు, 'జి + ఇంచు' అనిన యియుడాగమరహితస్థితిలో నఱువదినాల్గవసూత్రంబుచే జిధాతువునకునించుక్కు పరంబైనది కావున నయుగాగమంబు రావచ్చును. ఒకవేళ యేఁబదియవసూత్రంబుచే నియుడాగమంబు చేయఁగా 'జి + ఇయ్ + ఇంచు' అనునప్పుడుకూడ నయుగాగమంబు జిధాతువునకు రావచ్చును. కొందఱు 'జి + ఇయ్ + ఇంచు' అనిన యిట్టిస్థితిలో జిధాతువునకు నియుడాగమంబు పరంబైనదికాని జిధాతువునకు నించుగాగమంబు పరంబుకాలేదనియు, ఇంచుగాగమంబు పరంబైనప్పుడే యఱువదినాల్గవసూత్రంబున నయుగాగమంబు విధింపంబడినందున నియుడాగమపరత్వంబులో నయుగాగమంబురాదనియు, అందున నిత్యత్వలక్షణంబు సరిపడదనియు నాక్షేపింతురు. అట్లనవలదు. ఇయుడాగమంబు టిత్తుకావున 'అన్యంతౌటకితౌ' అనుసూత్రంబున నించుక్కునకు నాదిమావయవంబై చేరినది. అవయవి యించుగాగమంబును, దానియవయవం బియుడాగమంబును గాఁబట్టి యియుడాగమవిశిష్టంబైన యించుగాగమమందు (ఇయ్ + ఇంచు = ఇయించు) ఇంచుక్త్వగర్మంబు రా సులభంబు. గడువు (కంతి) దేవదత్తునికి మధ్యకాలంబున నుత్పన్నంబైనగడువిశిష్టునియందే దేవదత్తత్వవ్యవహారంబుక్షయంబైనట్టులించుగాగమంబునకు మధ్యకాలంబున నియుడాగమంబుత్పన్నంబైనను, ఇయుడాగమ విశిష్టంబునందే యించుక్కుధర్మంబు 'యదాగమాస్తద్గుణీభూతాస్త ద్గ్రహణేనగృహ్యంతే' అనినలోకన్యాయసిద్ధ సంస్కృతవ్యాకరణీయపరిభాషయొక్క యవతరణంబున నప్రతిహతంబై యుండు. కావున 'జి + ఇయ్ + ఇంచు' అనియుండఁగా నఱువదినాల్గవసూత్రంబునన యుగాగమంబునకుఁ బ్రాప్తిగలదు. అందున నయుగాగమశాస్త్రంబు నిత్యంబునాబడు. గారోక్తంబైన 'పూర్వపరనిత్య' అనుపరిభాషచే జిధాతువునకు నించుక్కుపరంబగుచుండ ననిత్యంబైన యియుడాగమంబును దొలఁగించి నిత్యంబైన యయుగాగమంబుచేన పిమ్మటను 'జయ్' అనునది యకారాంతంబయ్యె. కాననిప్పుడియుడాగమంబు రా 'జయించు' అనురూపంబు సిద్ధించునని గ్రథకర్తృభావంబు. 'నగు' ధాతువునకు డెబ్బదియవసూత్రంబుచేఁ బ్రేరణంబున నించుక్కురాఁగా 'నగు + ఇంచు' ఇట్లుండెనగు ధాతువు గురుశూన్యంబును, అంత్యయకారశూన్యంబును నైద్విస్వరధాతువుకాఁబట్టి దీని

కంటెఁ బరంబైనయించుకున్నకు నియడాగమంబురాఁగా ౹నగియించు, (నగు + ఇయ్ + ఇంచు) అయ్యెను. ఇయుడాగమంబువైభాషికంబుగావున రూపాంతరంబు నగించు నగుధాతువునకంటె భూతంబునలిట్టురాఁగాఁ బ్రథమపురుషైక వచనవివక్షయందు నెనిమిదవసూత్రంబుచే లకారంబునకు డుజ్జుగలిగి ౹నగు + డు, ఇట్లుండె. పదునాఱవ సూత్రంబున డుజ్జునకు ౹ఎను, వర్ణకంబుగలిగి ౹నగు, + ఎను, అయ్యెను. ఇప్పుడేఁబది యవసూత్రంబుచే ౹ఎను, వర్ణకంబుయొక్క నక్రంబునకు (ఎకారంబునకు) ఇయుడాగమంబుకలిగి ౹నగియెను, అను రూపంబు సిద్ధించెను. ఇయుడాగమంబు పాక్షికంబు గావున రూపాంతరంబు. ౹నగెను, ఇట్లే ౹పడెను, పడియెను, ఇత్యాదులందు సూత్రిప్రక్రియయూహించునది. మూలంబున ద్విస్వరధాతువుల కనుటంజేసి ౹శయనించు, ఇత్యాదులయందు నియుడాగమంబు రాదని యెఱుంగునది.

51 సూ—పడ్వాదులనవర్ణకంబున కత్వంబునుగడహల్లునకుద్విత్వంబునువిభాషనగు.

పడ్డ - పడిన - పడ్డను - పడినను ‖ పడు - ఇడు - చెడు - తగు - అను - కను - కొను - తిను - మను - విను - చను - ఇవిపడ్వాదులు.

వ్యా—పడుమొదలైనధాతువుల నవర్ణకంబునకు, అత్వంబును, కడపటి హల్లునకు ద్విత్వంబును వైకల్పికంబుగానగును. ఉ. పడ్డ - పడిన - పడ్డను - పడినను - ౹పడు, ధాతువు. దీనికంటె నలువదియవసూత్రింబున భూతార్థంబునందు నవర్ణకంబును, (పడు + ను) పదునేడవసూత్రింబున ధాతువునకి ౯ాగమంబును రాఁగా ౹పడి + న, అయ్యె. ప్రికృతసూత్రింబున నవర్ణకంబునకత్వంబును, డకారంబునకు జడ్డయురాఁగా ౹పడ్డి + అ, అయ్యె. ఇప్పుడపదాదిస్వరనిత్యసంధిచే ౹పడ్డ, అను రూపంబేర్పడె' అత్వద్విత్వంబులు వైభాషికంబులుగావున నయ్యవిరానిచో ౹పడిన, అనురూపంబయ్యె. ౹పడుఁ ధాతువునకంటె నలువదియొకండవసూత్రింబుచే ద్రుతాంతంబైన నవర్ణకంబురాఁగా ౹పడు + నను, అయ్యెను. పదునేడవసూత్రింబున ధాతువున

కిఁ గాగమంబు రాఁగాఁ బడినను, అనురూపంబయ్యె. ప్రకృతసూత్రంబున నవర్ణకంబున కత్వంబును, డకారంబునకు జడ్డయు రాఁగాఁ బడ్డ+అను, అయ్యెను. అపదాదిస్వర నిత్యసంధిచేఁ బడ్డను, అయ్యె. ఇట్లే ఇడు, చెడు, తగు, అను, కను, కొను, తిను, మను, విను, చను, మున్నగు ధాతువులయందు రూపంబులూహింపునది. (శ్లో|| ఇంతొక్కఁడు గలఁడు నాకుఁ బగతుండీయూరు లోకంబులం । గింకం దానొకరుండు గల్చు కడిమిం గీర్తింపఁబడ్డాఁడు, ఉ. హరి (ఎఱ్ఱాప్రెగ్గడ) కీర్తింపఁబడ్డాఁడు, దీని ప్రథమ రూపంబు. కీర్తింపఁబడినవాఁడు, ప్రకృతసూత్రంబున నవర్ణకంబున కత్వంబును, డకారంబునకు జడ్డయు రాఁగాఁ బడ్డవాఁడు, అయ్యెను. ఈరూపంబున నవర్ణకస్థానీయంబైన అకారంబు నవర్ణకంబువంటిది కావున దీనికంటెఁ బరంబైన తచ్ఛబ్దవకారంబునకు నూటపదునేడవ సూత్రంబుచే లోపంబుగల్గి బడ్డాఁడు, అనురూపంబయ్యె. తగినవాఁడు, అనురూపంబునకు తగ్గవాఁడు, అనురూపాంతరంబుండునుగాని తగ్గాఁడు, అనునది యనభిధానంబున నుండదు.

52 సూ—క్రియాఫలంబు కర్తృగామియగుచోఁ గొనుధాతువను ప్రయుక్తంబగు.

ఇదియె యాత్మనేపదార్థంబని వ్యవహరింతురు — వండుకొనుచున్నాఁడు.

వ్యా—వండుట, మొదలైన క్రియలయొక్క ఫలంబు కర్తనుబొందిన యెడల కొను, ధాతువు ముఖ్యధాతువు ననుసరించి ప్రయోగింపఁబడును. ముఖ్యక్రియతోఁ గొను, ధాతువును మేళగింపుటయే యాత్మనేపదార్థంబని వాడుదురు. వండుకొనుచున్నాఁడు, అనుక్రియకు దేవదత్తుఁడు కర్తయని యూహింపవలెను. వండు, క్రియయొక్క ఫలంబైన భోజనాదికంబు దేవదత్తునకే చెందినట్లు సూచింపఁబడుచున్నది. దేవదత్తుఁడు తనభోజనంబునిమిత్తము వండునప్పుడే యిట్లు చెప్పవలెను. ఇచ్చట వండుక్రియయొక్క ఫలము కర్తయైన దేవదత్తుఁడు భుజించుటయు కాని, ఫలవ్యాపారయోర్ధాతుః, అనుచోటఁ జెప్పఁబడిన వంట (విక్లిత్తి) కాదు (కారకపరిచ్ఛేదంబు

నందలి ద్వితీయసూత్రవ్యాఖ్యయొద్దఁ జూచుకొనునది.) ఈసూత్రంబున నిట్లు పెద్దలచే సిద్ధాంతీకరింపఁబడినది. (శ్లో॥ యస్యార్థస్యప్రసిద్ధ్యర్థమారభ్యం తేపచాదయః।తత్ప్రధానంఫలం తేషాంనపచాదిప్రయోజనం, అర్థము—ఏఫలంబు (భోజనరూపమైనది) ముఖ్యముగా సిద్ధించుట నిమిత్తము పాకక్రియలారంభింపఁబడునో యాఫలము (భోజనరూపమైనది.) పాకక్రియలకు ముఖ్యంబైన ఫలముగును. పచాది (పచా + ఆది=పాకముమొదలైనది=విక్లిత్తి ప్రయోజనముకాదు.

53 సూ—కొనుధాతువుపరంబగునపు డిగాగమంబుబహుళంబుగానగు.

వండికొనియె - వండుకొనియె ॥ బహుళంబనుటచే యాంతంబునకునిత్యంబు - చేసికొనియె.

వ్యా—కొనుధాతువు పరంబగునపుడు ధాతువున కికారంబుబహుళంబుగాఁగలుగును. 'వండు' ధాతువున కాత్మనేపదార్థమందు 'కొనుధాతువనుప్రయుక్తంబయ్యె. (వండు + కొను) ప్రకృతసూత్రంబున 'కొను' నకుఁ బూర్వమందున్న వండున కిగాగమంబుగలిగి యపదాదిస్వరనిత్యసంధిచే 'వండికొనియె' అయ్యె. భూతార్థకంబైన 'ఎను' వర్ణకంబుయొక్క వకారంబు (ఎ) పరంబగుచుండ నేఁబదియవసూత్రంబున 'కొను' నకియుడాగమంబు. (ఇగాగమంబునకు—చ॥ గూ। డికొనివఁ జూచి యంతయు వడిఁ జనుదెంచిరి ధర్మసూనుసాం। తకు' భార-కర్ణ-1ఆ. బహుళగ్రహణంబుచేత యకారాంతధాతువునకు (కొను' పరంబగునపుడు నిత్యంబుగ నిగాగమంబగు 'చేసికొనియె, ఇట 'చేయు' ధాతువుయాంతంబు. నిత్యంబుగా నిగాగమంబురాఁగా నేఁబదినాల్గవసూత్రంబుచే యాకుసకారంబు. (చేసికొని, చదువుకొని' ఇత్యాదిక్త్వాంతంబులకు బదులుగా (చేసుక, చదువుక' ఇత్యాదిక్త్వాప్రత్యయాంత సంగ్రహరూపంబు లనంతామాత్యతిమ్మకవ్యప్పక వ్యాదిలాక్షణికులచేఁ దమగ్రంథంబులయందు వాడంబడినవి.

రూపంబు సూత్రింపబడిన నిరూపింపంబడలేదు క॥ యాదవులంతస్థలు నౌఁ। బరఁగను
శతసహాలు నేటపడు నూప్పలనన్ । సారసతత్కారము గూడుక! సరి సేఁబడియొయ్యెన్ఘ్న
సంఖ్యాభరిత్రిన్.' అనంతునిఛందము, క॥ శమిత్రాఘుసంఘ్ఘధారయు। సమానమునఁ దు
దినిగొమ్మ సంధిల్లెమళ। బ్దములు వికృతిబొల్లటకారము పట్టుక సంశిపెంపుఁబ్రాయము
తోడన్, అప్ప-5ఆ. క॥ మగువయనిశము సిరులన్। బాముకొనినృపతితిలకం। బాదుక
రాఁబెరుగుచుండె నంతగణంకన్' రుక్మి-1ఆ. చ॥ తనకెనదైన బాలుఁడాఱ్బుక
మెల్లనె గొల్లలిండ్లకుం। జని (రుక్మి-2ఆ. చ॥ కదిసె రొయ్యత్రైపాటములు గట్టిగఁబట్టుక
యాఁడెమ్మిఁదికిన్। రుక్మి-3ఆ. తే॥ గీ॥ అంటజేయకనవ్వినతోఁడలనఁగ। నిసుకతిన్నియ
ములు సొంపెసఁగెనచట' రుక్మి-4ఆ. చ॥ జలజసమూహములో పదములస్వేనఁ బట్టుక
వచ్చెనిచ్చగన్' రుక్మి-5ఆ. ఆ॥ వె॥ వెలఁదిచేతివిడెము విభునకునిచ్చెం జని। విభునిచేత
విడెమువెలఁది కొనఁగ। జేసికల్లసములు చెప్పకొయింటొయత। మానవతిన్ను తొలసమాని
నట్లు' రుక్మి-5ఆ. తోటకము॥ మంమకబున్న ప్రమోదముపెంచెన్। మించినపాముల
మేన్చిలుకేసెన్' అచ్చ-యుద్ధ-కాం. శ॥ మందోదరిప్రా। పట్టికపట్టుక తెచ్చినాని
ముందఱనిలిపెన్' అచ్చ-యుద్ధ-కాం. శ॥ కొమ్మలఁగూడుక ప్రాన్విరి। కొమ్మలపైని.
శివ-1ఆ. మ॥ కలకంఠంబులు శారికల్ శుకములుం గాదంబముల్ భృంగముల్। బల
ముల్ గూడుక వెంటనంటి' శివ-1ఆ. మ॥ గరకంఠస్తుక క్రోలఁగాంచి తేస్త్రాస్త్ర
కందర్పనం। హరుఁజక్రాయుధుఁ బన్నగాంగదు నుపస్త్రీ శ్రీ ముని। న్వానిఁగాఁ
జూచెదవు' భాస్క-ఆర-కాం. చ॥ వలఁబడి చిక్కుటొండె పలవ్రన్నను పోవుట
యొండెఁగాక' పంచ-సుహృ. మ॥ శరధుల్ చుట్టుక సుస్మహార్త మునినా జన్మస్థలిన్
వ్రాలుచున్' జైమి-7ఆ. చ॥ నీపయిన్। మిగులఁగనాగ్రహించి బొమ్మిన్నినగట్టుక
పోయి ధర్మజా। ప్రస్ఫురువులైన శంఖలిఖితద్విజ సత్యులపెక్కుమ్మనన్, జైమిని- 4 ఆ.
సీ॥ 'ఒగినేఱుతలమోచి యొంటెద్దుఁబట్టుకశివుఁడు మాతోఁగృషిసేయఁగలఁడె' పట్టా,
1ఆ. చ॥ తనమణులన్నియును న్మనుషుపంబలశార సురల్ స్మరించిరం। చుసుబరించిమేరు
గిరిచుట్టును జుట్టుకయాక్రమించెనో' పట్టా-1ఆ. క॥ 'ఖైమిషయుషునవు నిప్పినఁ

గాముఁడుకోపించి యిటకుగదుముకొరాఁగా, పట్ట్భ-4ఆ. క॥ 'అరాజుకళయుఁ గనుఁ గొని। వారిజముఖి తనను మోహమునందుకొ యున్నన్, పట్ట్భ-నల-4 ఆ. సీ॥ సుత్రాము బట్టి యీడ్చుకవచ్చి యిట్టి క్రేలఁగట్టింతుమే యొక్క గడియలోన, రాజశే-2ఆ. ఉ॥ 'గుమ్ముకపాఱనేసెఁ బువ్వుఁగోలఁగుభృత్తి లకోఁబువట్టె, రాజశే-2ఆ. సీ॥ 'అదియును గాక మేనంతయుఁ గాళ్లిపట్టుక రాఁబోడంగ నీవిక్రుతియేల' రాజశే-3ఆ. సీ॥ 'కొంగ వాల్చిజనులం గళులఁబట్టుక జబ్బలంటఁ గట్టిడవెజ్ఞానరయువారు, ఆము-6ఆ. క॥ క్రేళ లంటిముద్దుబెట్టుక, హంసప్ఆ. తే॥ గీ॥ ఆకపముతూటు వోడుచుకయైనఁ జనును హంస-4ఆ. ఉ॥ అహం। కారము మీఱఁగంకణము గట్టుక యుండెడు నిష్పడజ్ఞనుం। జ్ఞార, సుభ-3ఆ. సీ॥ గట్టలయొకివిూఁడుగన్న వాల్గంటిని జెట్టపట్టుక యేలినట్టి దిట్ట, ఆంధ్రభా-స్వర్గవర్గము.

54 సూ—ఇకారవక్రంబులు క్త్వంబులందలివి పరంబులగు-చో యా కృసకారంబగు.

చేయు - చేసిరి - చేసి - చేసికొను - చేసెను - చేసెడిని - ఇత్యాదులెఱుంగునది.

వ్యా—పూర్వసూత్రంబులయందు విధింపంబడిన ఇకారవక్రింబులు పరంబగు నప్పుడు పూర్వంబునందలి యాకుసకారాదేశంబగు. ఉ. చేసిరి. ఇట చేయు + లిట్, అనియుండఁగా నిమిత్తసూత్రంబుచేత బహువచనవిషయంబు రువర్ణకంబాదిష్టంబై చేయు + రు, అయ్యె. పదు చేయునసూత్రంబున ధాతువునకిగాగమంబురాఁగా చేయి + రు, అయ్యె. ఇకారంబువిూఁది, అను తత్సమపరిచ్ఛేదంబునందలి యిరువదియాఱవసూత్రంబుచేఁ గ్రియావిభక్తి యుత్వంబున కిత్వంబుగ్గా చేయి + రి, అయ్యె. ప్రకృతసూత్రంబున యాకు సకారాదేశంబు చేసిరి చేసి, ఇత్యాద్యుదాహరణంబులయందు యాకు సాదేశంబు తెలిసికొనునది. అనుప్రయుక్తమైన కొనుధాతువునకు భావార్థకరూపంబు

కోలు, అనియగును. ఉ. ఇచ్చుకోలు, పుచ్చుకోలు. ఆధునికకృతులం గొండొకచో భావార్థంబునను యాకు సకారంబు గానంబడియెడి. అయ్యది యవిచారమూలకంబు ఉ. శ్రీసతిచన్నుఁ గ్రేవలను జెక్కులనొక్కటఁ బత్రిభంగముల్ । వ్రాసుటకున్విరించి నిటలంబుల నొక్కట భావ్యవర్ణముల్ । వ్రాసుటకున్జతుర్భుజవిలాసము పూనినవేల్పు సత్కృపో । ల్లాసమెలర్పఁ బ్రోచు శుభలక్షణుఁ గొప్పులవల్లభూవరున్. రా జరాజాభిషేకము. 1ఆ.

55 సూ—చువర్ణకంబుపరంబగునపుడన్వాదులకుత్వలోపంబేని నుస్థానంబునబిందువేనివిభాషనగు.

అన్చున్నాఁడు-అంచున్నాఁడు - అనుచున్నాఁడు ॥ అన్చును — అంచును - అనుచును ॥ అను - కను - కొను - తిను - మను - విను ఇవియన్వాదులు.

వ్యా—చువర్ణకంబు పరంబగునపుడు 'అను, మొదలైనధాతువులయొక్క ఉత్వంబునకు లోపంబుగాని 'నుఁ వర్ణస్థానంబున బిందుసున్నగాని వైకల్పికంబుగా నగును. ఉ. అన్చున్నాఁడు. ఉకారలోపంబు. 'అంచున్నాఁడు, నువర్ణంబునకుఁ బూర్ణబిందువు. 'అనుచున్నాఁడు, బిందులోపంబులు వైభాషికంబులుగావునఁ బ్రకృత రూపము. ఇట్లు 'కొను, తిను, ఇత్యాదులయందు గ్రహించునది. 'చను, పూను, ధాతువులకుఁ గూడఁ బ్రకృతసూత్రంబున నుత్వలోపపూర్ణబిందువులు వచ్చునేమోయని శంకించుకొని కొందఱనభిధానంబునఁ బూర్వోక్తధాతువులకు నకార్యంబులు రావని నిషేధించిరి. అహోబలపతి 'పూను' ధాతువునకుఁ బ్రేరణార్థక చుక్కపరంబగునప్పుఁ డకార్యంబులు రానొప్పునని చెప్పుచు 'క॥ పూంచెనన్మంచెనన్మన్చెన। టంచుఁ బ్రయోగింపఁ జెల్లునమరశ్రేణీ। మంచిమనోరథనికరము। పూంచెరమాధిపుఁడు భక్తపోషకుఁ

డనఁగన్, (ముద్దరాజు రావభద్రకవి॥ క॥ కాఁచనమాలాలంకృత | చంచత్తనులీల మెఱయ జవనాశ్వములం | బూంచినరథమున మణిమయ|పంచాననకేతు వెత్తె బంధుర ఫణితిన్, భార-విరా. 4ఆ. అనుపద్యంబులు నిదర్శనంబులుగాఁ జూపెను. కాన ఁచను, నసుమాత్రముత్వలోప పూర్ణబిందువులు కవిప్రయోగంబులఁ గానంబడవు. ఁపూను, ధాతువునకు వర్తమానార్థక చువర్ణకము పరంబగునపుడుమాత్రము ఁచను, నసుంబలెఁ బైకార్యంబులు చూపట్టవు. ఁపూనుచు, అనుదానియందలి ఉత్వలోపంబు నకు— క॥ అనిలజవాశ్వంబుల బూ | న్చినరథములనెక్కి ధారుణీశగరుమధు సూ| దనుఁ దోడ్కొనిచను దెండని | పనిచితి తదాగమనకాంక్షఁ బ్రార్థివుఁడుండెన్., భార- సభా- 1ఆ.

56 సూ—ఉన్నశబ్దంబుపరంబగునపుడుండు ధాతువునకులోపం బగు.

ప్ర - ఉన్నాఁడు - ఉన్నారు - ఉన్నది - ఉన్నవి ॥ మ - ఉన్నావు - ఉన్నారు ॥ ఉ - ఉన్నాను - ఉన్నాము ॥ ఉన్నవాఁడు.

వ్యా—ఉన్నశబ్దంబు పరమైనపుడు ఁఉండు, ధాతువునకు లోపంబుకలుగును. పదుమూఁడవసూత్రంబుచే లట్టుపరంబగుచుండ విధింపంబడిన ఉన్నానుబంధంబునుఁ నలువదియాఱవసూత్రంబుచే వర్తమానార్థంబైన ఉన్నవర్ణకంబు పరంబగునపుడును ఁఉండు, ధాతువునకు లోపంబగునని భావము. ఁఉన్నాఁడు, ఉన్నారు, పదునేనవ సూత్రంబున ఁఉన్న, కు దీర్ఘంబు. ఁఉన్నది, ఉన్నవి, పదునేనవసూత్రంబున నిషేధింపఁబడినందున దివులు పరంబగుచుండ దీర్ఘంబురాలేదు. తక్కినవిభక్తులయందు దీర్ఘంబు యథాపూర్వంబు.

57 సూ—చేదాద్యర్థనాంతంబయినయుండున కున్నాదేశంబువిభాషనగు.

ఉన్నను - ఉండినను.

వ్యా—చేదార్థకంబైన ప్రత్యయాంతంబైన ఉండు, ధాతువునకు ఉన్న, అనునది వైకల్పికంబుగానగును. ఉన్నను, ఇచ్చట ఉండు, ధాతువునకు నలువదియొకండవసూత్రంబుచే ద్రుతాంతంబైన నవర్ణకంబు రాగా ఉండు + ను, అయ్యెడనపటి ద్రుతంబునునిచి నవర్ణకవిశిష్టంబైన ఉండు, నకు నీసూత్రంబుచే నున్నాదేశంబురాగా వైరూప్యంబు సిద్ధించె. ఉండినను, ఉన్నాదేశంబు పాక్షికంబుగావున నియ్యది రూపాంతరంబు. పదునేడవసూత్రంబుచే నుండుధాతువునకు కిగాగమంబు.

58 సూ—తిద్రుట్లుపరంబులగునప్పు డన్వాదులనుస్థానంబునను న్నయునుండునుబులోపంబునువిభాషనగు.

అందురు - అంట - ఉందురు - ఉంట - పక్షంబున - అనుదురు-అనుట - ఉండుదురు - ఉండుట - ఇత్యాది.

వ్యా—తి, దు, ట, అనునవి పరంబగునప్పుడు అను, మొదలైనవానియొక్క నుకారస్థానంబున నున్నయును, ఉండు, ధాతువునకు వైయత్తరంబులు పరంబగునప్పుడు డువర్ణకంబునకు లోపంబును, వైకల్పికంబుగానగును. ఉ. అందురు. ఇచ్చట అను, ధాతువుకంటెఁ దద్ధర్మాదుల వినతయందు లాట్ప్రత్యయంబును, ఎనిమిదవసూత్రంబుచే లకారంబునకుఁ బ్రథమపురుష బహువచనవివక్షయందు రువర్ణకంబువచ్చి అను + రు, అయ్యె. లాట్టురుజ్ఞు, అను నిరువదిరెండవసూత్రంబుచే ధాతువునకు దుగాగమంబుగద్ది అను + దు + రు, అనియుండఁ బ్రకృతసూత్రంబున దువర్ణంబు పరమైనందునను స్థానంబున నిండునున్నగలిగి వైరూప్యంబు సిద్ధించె. పక్షంబున అనుదురు, అను' ధాతువుకంటె భావార్థమందు ముప్పదియేడవసూత్రంబున ట, వర్ణకంబురాఁగా అను + ట, అయ్యె. ప్రకృతసూత్రంబునను స్థానంబున నిండునున్నగలిగి అంట, అయినది. ఉందురు, ఉండు ధాతువునకు లాట్ప్రత్యయంబుగద్ది ప్రథమపురుష బహు

వచనవివక్షయందు రువర్ణకంబుగల్గి 'ఉండు + రు' అయ్యె. ఇరువదిరెండవసూత్రంబుచే దుగాగమంబుగలిగి 'ఉండు + దు + రు' అయి ప్రకృతసూత్రంబున దులోపంబుగల్గి పైరూపంబాయెను. 'ఉండు' ధాతువునకు భావార్థకటప్రత్యయంబురాఁగాఁ బూర్వంబందలి డువర్ణకంబునకు వైభాషికలోపంబుగల్గి 'ఉంటు' అయ్యె.

59 సూ — ఇటబిందువుమీఁది తదలకునిత్యవైకల్పికంబులయి టడలగు.

అంటివి - అనితివి - అండురు - అందురు ॥ ఉంటివి - ఉండితివి - ఉండురు - ఉందురు.

వ్యా — సున్నయును దులోపంబునువచ్చిన యనాద్యాదులరూపంబులందును ఉండు ధాతువందును 'తి, దు, లు' పరంబులగునపుడు బిందువుమీఁదనున్న తకారంబునకు నిత్యంబుగా 'ట' కారంబును. దకారంబునకు వైకల్పికంబుగా డకారంబునుగల్గును.

ఉ. అంటివి. ఇట 'అను' ధాతువునకు భూతంబున త్రిబురాఁగా మధ్యమపురుషైకవచనవివక్షయందు ఇరువదిమూఁడవసూత్రంబున 'వు'వర్ణకంబురాఁగా 'అను + వు' అయ్యె పదునెన్మిదవసూత్రంబుచే పూర్ణంబునకునుముందు 'తి' వర్ణకంబాగమంబుగల్గి 'అను + తి + వు' అయ్యె. తత్సమపరిచ్ఛేదంబున "ఉకారంబుమీఁదనున్న క్రియాపదముల" అను నిరువదియాఱవసూత్రంబున వువర్ణకాకారంబునకిత్వంబుగల్గి 'అను + తి + వి' అయ్యెను. ఏఁబదియెనిమిదవసూత్రంబున 'తి' వర్ణకంబునకు ముందున్ననుస్థానంబునఁ బూర్ణబిందువుగల్గి 'అం + తి + వి' అయ్యెను. ప్రకృతసూత్రంబునఁ దకారంబు బిందువుపైనున్నది కావున 'ట' వర్ణకంబుగల్గి పైరూపంబు సిద్ధించెను. 'అనితివి' నున్నకంబునకుఁ బూర్ణానుస్వారంబు రానిపక్షంబున 'అను' ధాతువునకుఁ బదునేడవసూత్రంబున నిగాగమంబు. 'అందురు' అనురూపసిద్ధి యేఁబదియెనిమిదవసూత్రంబునందే చూపంబడియె. 'అందురు' ఇటఁ బ్రకృతసూత్రంబున బిందువుమీఁది దకారంబునకు డకారంబు డవర్ణంబు పాక్షికంబు గావున "అండురు" అనినరూపాంతరంబుండు. "ఉంటివి" ఇట "ఉండు" ధాతువునకు మధ్యమపురుషైకవచనవివక్షయందు ఇరువదిమూఁడవసూత్రంబున "ఉండు + వు" అయ్యెను. పదునెనిమిదవసూత్రంబునఁ దివర్ణకంబును, తత్సమపరిచ్ఛే

దంబునందలి యిరువదియాఱవసూత్రంబుచే పూర్వార్ణకోకారంబున కిత్వంబునుగల్గి "ఉండు + తి + వి" అయ్యెను. ఏఁబదియేనిమిదవసూత్రంబుచే వైకల్పికదు లోపంబుగలిగె. "ఉం + తి + వి" ఇట్లుండె ప్రకృతసూత్రంబున బిందుపుమీఁది తకారంబునకు నిత్యటకారంబుగల్గి "ఉంటివి" అనురూపంబయ్యె. "ఉండితివి" దు లోపంబురాని పక్షంబునఁ బదునేడవసూత్రంబుచే "ఉండు" ధాతువున కిగాగమంబు. "ఉండురు" ఉండుధాతువునకుఁ బ్రథమపురుషబహువచనవివక్షయందు నెనిమిదవసూత్రంబుచే రువర్ణకంబును, (ఉండు + రు) ఇరువదిరెండవసూత్రంబుచేదుగాగమంబును, (ఉండు + దు + రు) ఏఁబదియేనిమిదవసూత్రంబుచే వైభాషికదులోపంబును గలుగఁగా, (ఉం + దు + రు) ప్రకృతసూత్రంబున బిందువుమీఁది దుగాగమ దకారంబునకు వైకల్పికడకారంబుగలిగె (ఉండురు). తే॥ గీ॥ క్షితినినుత్తమపురుషుంబు చెప్పుచోట। నంద మైయుండకుండు మార్కొందుననఁగ। నుండుమార్తురనేన మార్కొందుననఁగ భుజగశేయూర కాశికాపురవిహార" కవి—ప్రథమ-9 ల. క॥ గాండీవకన్యానాహన। పాండిత్యముదలఁప కతనిభండనమున మా। ర్కొందుననిరొయుకఁడు" భార- ఉద్యో-1ఆ. ఉ॥ ఎండకువానకోర్చి తనయిల్లు ప్రవాసముపోటనాకయు। కొండుననలంగుచుఁ, భార-విరా- 1 ఆ క॥ పాండవులం బాంచాలురఁ। జండభుజావిభవ మెసఁగ సమయించి కృతా। ర్థుండనయి పెంపుఁ గేజము। గండున్నెనొండుల్కె కార్యముపలఁపక" భార-సౌప్తి- 1ఆ. సీ॥ గీ॥ తిట్టునట్టికేను తెచ్చికొనఁగ। వచ్చనే స్వదేశవస్తుల మెమూది కొండమెల్ల పనులురండువేగ, భార-హాస-1ఆ.

60 సూ—ముజ్జుపరంబగునపుడుకోశబ్దంబుకొనుసకుబహుళంబుగానగు.

బహుళంబనుటచే దీనికినో కానోకచోనతిచారంబని యెఱుంగునది.

వ్యా—మధ్యమపురుష ముజ్జకడుజ్జవర్ణకంబులు పరంబగునపుడు "కొను" నకు "కో" అనుపదంబు బహుళంబుగాఁ గలుగును. అతిచారంబు—సూర్యరమీపస్థగ్రహంబు భీతగ్రహమైనందున శీఘ్రగతికినతిచారంబని జ్యోతిర్వేత్తలుజ్యోతిశ్శాస్త్రంబున

వ్యవహరింతురు. శ్లో॥ వక్రాతిచారయుక్తానాం పూర్వరాశిగతంఫలం । బృహస్పతేస్తుతన్నాస్తియుక్తరాశిగతంఫలం॥ ఇత్యాదివిద్యామాధవీయ గ్రంథాదులయందు వక్రగ్రహంబును, అతిచారయుక్తగ్రహంబును, వక్రగతియు, నతిచారంబును కలుగక మున్న నేరాశియందుండునో యారాశిఫలంబే యిచ్చుననియు బృహస్పతిమాత్రము వక్రగతియుక్తుండైనను అతిచారయుక్తుండైనను వక్కినగ్రహంబులవోలెఁ గాక స్థితరాశిఫలంబునే యిచ్చుననియుఁ జెప్పంబడినది, కాఁబట్టి 'అతిచార' శబ్దంబు జ్యోతిశ్శాస్త్రపారిభాషికపదంబు. ఇచట నాశబ్దంబునకు లాక్షణికార్థంబు చెప్పుకొనవలె, సూర్యసమీపస్థంబై భీతంబైనగ్రహంబునకు మితిమీఱినగతి పుట్టునుగాఁబట్టి యిచ్చటను సూత్రంబులోఁ జెప్పఁబడ్డ నియమంబుయొక్క మితిమీఱి వేఱొకచోటను సైతము ప్రవర్తించుటయని యర్థంబు చెప్పుకొనవలయు. సూత్రంబులో జెప్పినమువర్ణకడుజ్వర్ణకంబులయొద్దఁగాక తక్కిన 'మిడి, నుడి' ప్రత్యయాదిసమావేశంబునందును నీయాదేశంబు కానంబడియెడి. దానంజేసి 'చదువుకొనేర్చెను, కైకొమి, ఇచ్చుకొలు, పుచ్చుకొలు' ఇత్యాదిప్రయోగంబులు రక్షితంబులయ్యె. 'సీ॥ గీ॥ అన్నసెవ్వతెకందుకో నలవిగాదు । గాదురాళతెకాని యక్కాంచనాలి । నాలితనములు మానవేనాతియేల। యేలవాడుదుమాడుమా యేలలీల' రాజశే- 2ఆ. శా॥ వాదింతున్నహహవేదశాస్త్రకలనాశైయాత్యసంసిద్ధిన । నవ్వేదవ్యాసులతోడసైన మదిసంవీక్షించి యెవ్వోట నేఁ గాదన్నన్ మఱినిర్వహింపఁగ నశక్యంబేరి కస్మత్సవచ । స్త్రీదాంపత్యమునాకనాక యనుకో సిగ్గయ్యెడున్ భూవరా.' రాజశే- 3ఆ.

61 సూ—ముజ్జుపరంబగునపుడుదీర్ఘంబునకు హ్రస్వంబును మువర్ణకంబునకుమాముడియునగు.

కొమ్ము - కొనుము - కొండు - కొనుఁడు.

వ్యా—'ము, డుజ్జు' లు పరంబగునపుడు దీర్ఘంబునకు హ్రస్వంబును మువర్ణకంబునకు ద్విత్వంబునుగలుగును. ఉ. కొమ్ము-కొండు, 'కొను' ధాతువునకు నావసూత్రంబుచే నాశీరాద్యర్థంబులయందు లుప్తుగాఁగా నెరిమినసూత్రంబుచే మధ్యము

పురుషవాచకములందు పునర్ణకారవర్ణకంబులుగల్గి యిరువదితొమ్మిదవసూత్రంబుచే పునర్ణకంబునకును, రువర్ణకంబునకును గ్రమంబుగా ముడుజులాదేశంబులయి 'కొను + ము' 'కొను + డు' ఇట్లుండె. అఱువదియవసూత్రంబుచే 'కో' శబ్దాదేశంబుగల్గ కొ + ము, కొ + డు అయ్యె. ప్రకృతసూత్రంబుచే ముడుజులు పరంబగునపుడు హ్రస్వంబుగలిగి కొ + ము 'కొ + డు' అయ్యె. ప్రథమోదాహరణంబున ముకారవర్ణకంబునకు మాముడియు (ద్విత్వము) ప్రకృతసూత్రంబుచేఁ గలిగెను. ద్వితీయోదాహరణంబున (కొ + డు) డుజుడిత్తుగావునఁ దత్సమపరిచ్ఛేదంబునందలి పంతొమ్మిదవసూత్రంబుచే డుజ్వర్ణకంబునకుముందు పూర్ణబిందువేకల్గి 'కొండు' అనిరూపంబు సిద్ధించె. అర్ధబిందువేలరాదనఁగా 'అఁట, ఇఁక, చుఁడు' అనుశబ్దంబులక్కు, అనెడిసంధిపరిచ్ఛేదంబునందలి యిరువదియెనిమిదవసూత్రంబుచేఁ బరిగణితంబైన 'అఁటా' ది శబ్దత్రయంబునందప్ప నుడితోలి హ్రస్వంబుమీఁద ఖండబిందువుండదుగావున కొండు అనినమాటలలోఁ బ్రథమహ్రస్వంబుమీఁద నెఁడున్న యొకాని యఁడున్న యుండదు.

62 సూ.—రువర్ణకంబుపరంబగునపుడు సున్నమీఁదితదడలయుత్వంబునకులోపంబువిభాషనగు.

పోషింత్రు - పోషింతురు - కొండ్రు - కొండురు - కొండ్రు - కొండురు.

వ్యా.—రువర్ణకంబు పరంబగునపుడు సున్నమీఁది 'త, ద, డ, ల యుత్వంబునకు వైకల్పికలోపంబు. 'పోషింత్రు' ఇట 'పుష్, ధాతువు సాంస్కృతికంబు. అఱువదిమూఁడవసూత్రంబుచే నింపుక్కు రాఁగా "పుష్ + ఇంచు" అనియుండె వదునాఱవసూత్రంబుచే లఘూపధంబైన "పుష్" ధాతువుయొక్క యుకారంబునకు గుణంబు (ఓ) రాఁగా "పోషించు" అయ్యె. దీనికంటెఁ తద్ధర్మాది వివక్షయందు నెనిమిదవసూత్రంబుచేరువర్ణకంబుగలిగి "పోషించు + రు" అనియుండె. ఇరువది రెండవసూత్రంబుచే దుగాగమంబుగలిగి 'పోషించు + దు + రు, ఇట్లుండె. నూటయెనిమిదవసూత్రంబునఁజూవిశిష్ట దుకారంబునకు దకారా దేశంబయి "పోషింతురు" అయ్యె. ప్రకృతసూత్రంబున సున్న

మీఁది తుద్రేకారంబునకు లోపంబుగ్గా (పోషింత్రు), అనురూపంబయ్యె. ప్రకృతసూత్రవిధి వైభాషికంబుగావున నుత్వలోపాభావంబున "పోషింతురు" అనియుండె. (కొను, ధాతువునకు లాట్టు. ఎనిమిదవసూత్రంబుచేఁ బ్రథమపురుష బహువచనవిభక్తి యందు రువర్ణకంబు. (కొను + రు) ఇరువదిరెండవసూత్రంబుచే దుగాగమంబు (కొను + దు + రు) ఏఁబదియెనిమిదవసూత్రంబుచే నుస్థానంబు వైభాషికబిందువు (కొం + దు + వు) ప్రకృతసూత్రంబున నున్న మీఁది దుగాగమోకారంబునకు వైభాషికలోపంబు. (కొంద్రు) ఉత్వలోపంబు వైభాషికంబుగావునఁ బక్షంబున 'కొందురు' అనియుండె. ఏఁబదితొమ్మిదవసూత్రంబుచేత నున్న మీఁది నకారంబునకు వైకల్పికనకారంబును, (కొంనురు) ప్రకృతసూత్రంబుచేత నకారంబుమీఁది యుకారంబునకు వైభాషికలోపంబును గలుగంగ 'కొంన్రు' అయ్యె. ఉత్వలోపంబు పాక్షికంబుగావున రూపాంతరంబు 'కొనురు' తే॥ గీ॥ ఉండురందుగు కందురుకొందురనఁగ । నుంతురెంతురు తగభుజియింతురనఁగఁ। దగుఁగ్రియలమీఁది రేఫంబు దాపలిదెస। యక్షరముతోడ శ్లిష్టమై యలరునభవ. సర్వ-సంధి_40 ల. తే॥ మమ్ము రక్షించితని యేలమాటిమాటి । కభినుతింపంగ దక్షవాటాధనాథ । తల్లిదండ్రులు రక్షింపఁదలఁపకుండ్రె । ప్రబలభీమేశ బహువిధోపద్రవముల, భీమఖండము. సీ॥ నటమంద్రుఁ గొందఱు నటుకేని యొండెలు వారి గాండల నెల్లఁ బ్రబలపలదె, కవికర్ణరసాయనము. అ. వె॥ తగిలి రుజయు జరయు దైవవశంబున। నయ్యెనేని దానిననుభవింత్రు' భార-ఆదిప. ఆ. వె॥ బలముగలవానిఁ బట్టుదురు బలహీను । లొక్కటైకమూఁకనిర్జింప నుత్సహింత్రు' భార- అర.

63 సూ —సంస్కృతంబునకంగలాదుల కించుక్కగు.

సంస్కృతధాతువులకంగలాదులకించుగాగమంబగు ॥ పచించు - వచించు - త్యజించు - భజించు ॥ అంగలించు॥అంగల-అడక - ఆరగ - ఆవుల - ఉంక - ఉగ్గడ - ఓసర - కార - గాల-జాడ - తిలక - తులక - పంక - పరిక - పలవ - అప్ప - ఒప్ప - ఆల - ఇత్యాదులంగ గ్రాహ్యంబులు,

వ్యా—సంస్కృతధాతువులకును, 'అంగల' మొదలగు తెలుఁగుధాతువులకును, ఇంచుగాగమంబగు. ఉ. 'పచించు' ఇట 'పచ్' ధాతువు. దీనిమీఁద నించుగాగమంబు రాఁగా 'పచించు'. ఇట్లే 'వచించు, త్యజించు, భుజించు' ఇత్యాది సంస్కృతధాతువు లూహ్యంబులు. 'అంగలించు' 'అంగల + ఇంచు' ఇటనపదాదిస్వరనిత్యసంధి. ఇట్లే 'అడక, ఆరగ, ఆవుల, ఉంక, ఉగ్గడ, ఓసర, కారు, గాల, జాడ, తిలక, తులక, పంక, పరిక, పలవ, అప్ప, ఒప్ప, ఆల' ఇత్యాది తెలుఁగుధాతువు లూహ్యంబులు. 'అప్ప + ఇంచు' ఈసూత్రంబున నిట్లుండ డెబ్బదితొమ్మిదవసూత్రంబుచే వైభాషిక గుగాగమంబుగలిగి 'అప్పగించు, అప్పించు, ఒప్పగించు, ఒప్పించు' 'ఆలించు' దీనికి 'ఆలకించు' అనురూపాంతరంబుగలదు. ఈధాతువు 'ఆలక్షమ్' అను సంస్కృతశబ్దంబు వలనఁగలిగినది. ఈయించుగాగమయుక్తంబైన 'హరించు' ఇత్యాదిధాతువులందు నించు గాగమసంబంధి యికారంబుగాని, యట్టి యికారయుక్తహల్లుగాని యతిగానుండ వచ్చును. ఇంచుగాగమసంబంధి యికారయుక్తహల్లు యతిగానుండుట నిర్వివాదాంశం బగావున నించుగాగ మేకారంబు యతిగానున్నందులకు మహాకవిప్రయోగంబు ప్రదర్శింపంబడియెడి. ఉ॥ వీరలు దైవశక్తి ప్రభవించినవారను నేమిసందియం । బీరమ ణీయకాంతినుపమింపఁగవేల్పులెకాక' భార-ఆది-. 5ఆ. సీ॥ ఏనుఁదియ్యమున నటించిన హరుఁడైన మరునికన్నుల సన్నఁదిరుగునవిన' నృసింహ-1ఆ (హుళక్కి పెగడ) ఉ॥ నాకవి భుండులేఖతతి యచ్చెరుపాటుననన్నె చూడనే । నేకమలాప్త నందనువధించెదఁ గార్య మునిర్వహించెదన్' భారతము. క॥ తెంపరియై మదియింత చ । లింపక యనిలోనఁ దెగియె నెవ్వఁడతఁడు' హరికథాసారము. (అల్లసాని పెద్దన్న)

క॥ ఇంచియనునచ్చుహల్లును । దంచితముగ సంధిగూడునప్పుడభిన్నం । బెంచఁ గబాలుఁడుహరిఁబలి । కించెనన్ రెండుఁజెల్లు నెలమిఁగృతులన్. లక్షణచూడామణి. క॥ కొంచకపోషించె న్వీను । తించె ననఁగ భిన్నవిరతి యిటులు చెలంగున్' లక్షణ చూడామణి. క॥ కాకుస్వరయతియగు నితఁ । డే కదలక జలధిఁ బవ్వళించెననఁగ బ్ర శ్నాకలితదీర్ఘమున నితఁ। డేకవ్వడిరథముగడిపె నిమ్ములననఁగన్' అనంతునిఛందస్సు. క॥ మించి మదించినరిపుల హ । రించక సత్కీర్తి యీమహీతలమెల్లన్ ।నించక దీనుల దయఁ బో । షించక ప్రఖ్యాతిగలుగునే నరనాథా' దశకుమారచరిత్ర. క॥ పంచ

శరుం డపుడని చా | లించె మహాప్రధనభూమి నీక్షించిమదో | దంచితుండై శంఖము పూ | రించెం గలగిరులు దిక్కరివ్రజముదరన్' ప్రద్యుమ్నోపాఖ్యానము. ఉ॥ అంచితమైనకూర్మి నమరాధిపుండట్లు సమీరుచేతం బుత్తెంచిన రత్నహారము ధృతిన్ ఘనశీలుండు రాఘవుండు పా | టించి ధరించి పొందుపటియించినయుజ్జ్వల తారకాళిచే మించిన యభ్రమండలము మీఱెమనోహరదివ్యమూర్తియై, భాస్కర-యు-కాం, తే॥ గీ॥ సుడుసుపైం గ్రియనడుమను సుడుసువచ్చి | భిన్నయతియగు రానిచోం బెఱయతియగు | నెనసులచ్చిని హరి వరియించె ననంగ | రిపులనెల్లను బోరహరించెననంగ అప్ప- ౩౮. అనియప్పకవి యియుడాగమపటితస్థలంబులో నించుగాగమేకారంబు యతిగానుండవచ్చునని యుం గానిచో నించుగికారయుక్తమైనహల్లు యతిగానుండందగునని యు విభజించి దీనికి భిన్నయతియని నామాంతరంబిడుచు ననంతునిఛందంబునందలి పూర్వోక్తంబైన "క॥ కాకుస్వరయతియగు నితం | డే కదలక జలధిం బన్నించెననంగం బ్ర | శ్నాకలితదీర్ఘమున నితం | డే కన్నడిరథము గడిపె నిమ్ములననగన్" అనిన యీపద్యంబును నభేదవిరతిప్రకరణంబులో శకారడకారంబులకు చెల్లినన్నింటులకు నుదాహరణంబుగాం జూపెను. ఇయ్యది యెంతయు వింతగానున్నయది. ఆపద్యంబులో "పన్నించెన్" అనుదానిలోని యించుగాగమేకారంబునకు "ఇతండే" అనుపదంబు తుదియేకారము కాకుస్వర యతిగానుండినందులకు గ్రంథకర్తగమే నుదుపుమండంగా శకారడకారంబులకు భేదయతిచెల్లునని పద్యార్థంబునకు విరుద్ధంబైనయంశంబునకు నిదర్శనంబుగాం జూపంబడియె. గ్రంథకర్త కాకుస్వరయతికి నుదాహరణంబని మొదలుపెట్టుచుండంగాం బద్యార్థంబునైనను బరికింపక యనంతుని వాక్యంబు శకారడకారంబుల యభేదవిరతికి నుదాహరణంబని దృష్టాంతీకరించుట బధిరశ్రవణంబునొద్దం బట్టినశంఖధ్మానంబును స్మరింపంజేయుచున్నది. కాన నప్పకవి వచనంబొప్పందగినది గాదు. ఇంచుగాగమేకారంబు సర్వవిధంబుల లాక్షణికాదృతంబగుటంజేసి నిరతంబును విరతిగానుండందగు.

64 సూ—ఇడుబులకించుక్కపరంబగు నప్పుడయుగవుగరుక్కలగు.

జి - జయించు ॥ నీ - నయించు ॥ ద్రు-ద్రవించు ॥ లూ - లవించు ॥ ధృ — ధరించు ॥ తౄ - తరించు.

వ్యా— ఇ-ఉ-ఋ, వీనికి నించుగాగమంబు పరంబగునపుడు క్రమంబుగానికారంబునకు నయుక్కును, ఉకారంబునకు నవుక్కును, ఋకారంబునకు నరుక్కును గలుగును. "జయించు" జిధాతువికారాంతంబు. దీనికి నించుక్కు పరంబుకాఁగా నయుగాగమంబుగలిగి "జి + అయ్ + ఇంచు" అనియుండె. ధాతుసంబంధంబైన యికారంబునకు నయుగాగస్వరంబు పరంబుకాఁగా నపదాదిస్వరనిత్యసంధి (సంధిబ. 11సూ) చే "జయించు" అనురూపంబయ్యె. ఇట్లు నయించు (నీ + అయ్ + ఇంచు ద్రవించు (ద్రు + అవ్ + ఇంచు) లవించు) (లూ + అవ్ + ఇంచు) తరించు (తౄ + అర్ + ఇంచు) మున్నగు శబ్దంబులందుఁ గిత్తులైన యయుగాగమాదులు ధాతువునకు నంతావయవములుగా రాఁగాఁ బైనింజెప్పిన యపదాదిస్వర నిత్యసంధి గల్గును. 17/6

65 సూ—నిర్జినామంబుల కయుగాగమంబుగలుగదు.

నిర్జికి నామధాతువుల కయుగాగమంబుగలుగదు ॥ నిర్జించు - స్తుతించు ॥ ఈజ్ఞాపకంబుచేతనే నామంబులకు ధాత్వవివక్షయందించుగాగమంబగునని యెఱుంగునది॥ శయనించు - పయనించు.

వ్యా—"నిర్జి" అనుపసర్గయుక్తధాతువునకును, నామధాతువులకును, ఇంచుగాగమంబు పరంబగునపు డయుగాగమంబు గలుగదు. ఉ. నిర్జించు (నిర్జి + ఇంచు) నుతించు (నుతి + ఇంచు) స్తుతించు (స్తుతి + ఇంచు) నుతిస్తుతిశబ్దంబులు నామంబులైనను ధాతుత్వవివక్షచే నించుక్కు గలిగె. (సూ) ఈజ్ఞాపకంబుచేతనే నామంబులకు ధాతుత్వవివక్షయందించుగాగమంబగునని యెఱుంగునది. వ్యా — ఈసూత్రంబునందు నామవాచకంబుల కయుగాగమంబు నిషేధింపంబడుచున్నది. "ధాతువునకు" అనుక్రియాపరిచ్ఛేదప్రథమసూత్రింబుపై యిరువదినాల్గవసూత్రంబులోఁ గూడ ననువర్తించునగాన ధాతుసంబంధంబైన యికారాదులకే యించుక్కుపరంబగునపుడయుగాగమంబు

వచ్చును. ధాతువులసంపర్కా నామవాచకంబులకంటె నించుగాగమంబుకాదు. కావున నించుగాగము పరత్వావస్థలో విధింపబడిన యయుగాగమంబును స్వతస్సిద్ధంబుగానే నామంబులకు, ప్రాప్తింపదు. ఇట్లుండఁ ప్రాప్తింపని యయుగాగమంబును నామవాచకంబులకంటె రాదని నిషేధింపుటంజేసి నామవాచకంబులకు ధాతుత్వారోపణయందు నించుగాగమంబువచ్చునని యనుమేయింపంబడుచున్నది యనితాత్పర్యంబు. ఉ. శయనించు. శయనశబ్దంబు. సంస్కృతభాషలోనిది శీఙ్ ధాతువువలననైన యకారాంతనామవాచకంబు. దీనికి ధాతుత్వారోపంబువలన నఱువదిమూఁడవసూత్రంబుచే నించుక్కు గలిగెనని యెఱుంగునది. రూపాంతరంబు "శయించు" చ॥ అమలనివాతసౌధములయందు మనోజ్ఞమరాళతూలతల్పముల శయించి" భార-ఆర-౯ఆ. "పయనించు" పయనశబ్దంబు ప్రయాణశబ్దవైకృతంబు. దీనికి ధాతుత్వారోపణయందు నించుక్కయ్యె.

66 సూ—సంస్కృతంబునకు లఘూపధంబున కించుక్కు పరంబగునపుడు గుణంబగు.

అ-ఏ-ఓ- ఈమూఁడును గుణంబులునాఁబడు - ఋస్థానికంబగు గుణంబు రపరంబయియుండు॥ సంస్కృతధాతూపధలకు - ఇ - ఉ - ఋ - అనువానికి సొరిదిని - ఏ - ఓ - అర్ - అనుసవియించుక్కు పరంబగునపు డగునని యెఱుంగునది॥ ఛిద్ - ఛేదించు - భిద్ - భేదించు ఘుష్ - ఘోషించు - పుష్ - పోషించు - వృష్ - వర్షించు హృష్ - హర్షించు.

వ్యా—హ్రస్వమ్ము, ఉపధ (శబ్దముతుదనుండి రెండవయక్షరము) గాఁగలిగిన సంస్కృతధాతువునకు నించుక్కు పరంబగునపుడు గుణంబు (అర్, ఏ, ఓ, ఇవిగుణసంజ్ఞగలవి) గలుగును. మూలంబునఁజెప్పిన -అ, వర్ణముగుణసంజ్ఞగలది. అనఁగా "అర్" అనునది గుణంబని భావము. ఋకారస్థానంబునందు వచ్చినగుణాక్షరం బెప్పుడును రేఫపరమంబుఁ గ్గొన అకారంబే (అర్) యగును. ఉదా. ఛిద్, భిద్, ఈధా

తువులందుఁ గడపటినుండి రెండవయక్షరం బికారంబుగావున నేకారంబనెడి గుణా క్షరంబువచ్చి 'ఛేదించు' అయ్యెను. 'ఘుష్, పుష్, ఈధాతువులకు నుపధాక్షరం బుకారంబుకావునఁ బైనిం జెప్పిన క్రమప్రకారంబున నోకారంబువచ్చి 'ఘోషించుఁ, పోషించు, అయ్యె. వృష్, హృష్, ఈధాతువులకు నుపధాక్షరంబు ఋకారంబుగావున 'అర్, అనుగుణంబుగల్గి 'వర్షించు, హర్షించు, అయ్యె.

67 సూ—స్పృశికి గుణంబు విభాషనగు.

స్పర్శించు - స్పృశించు.

వ్యా—స్పృశధాతువునకు గుణంబు వైకల్పికంబునగు. ఉ.'స్పృశించు, స్పర్శించు ఇచ్చటఁ బక్షంబున ఋకారంబున 'అర్, అనెడిగుణంబు కలిగెను.

68 సూ—లిఖ, భుజ, రుచ, కృశంబులకు గుణంబులేదు.

లిఖించు - భుజించు - రుచించు-కృశించు - కుచధాతువునకు గుణంబులేదని యొకండు వక్కాణించెనది గ్రాహ్యంబుగాదు.

వ్యా—'లిఖ, భుజ, రుచ, కృశ, అనుధాతువులకు గుణంబులేదు. ఉ. లిఖించు, మొ. "సంకుచించు" అనిగుణరహిత రూపంబుండును. ప్రయోగము గీ. సుందరత్వము నకుఁ జోటిచ్చి తాసంకు । చించెననఁగఁ గడుఁ గృశించెనడుము, కవిక-1 ఆ. 'సంకోచించు, అనియుగుణయుక్తరూపంబు ఘంటాపథంబుగా వ్యవహరింపంబడు చున్నయది.

69 సూ—సృజికి నిర్మితిని గుణంబులేదు.

చతుర్ముఖుండు ప్రజలను సృజించె ॥ అతండు విషయంబుల విసర్జించె.

వ్యా—సృజ్ ధాతువునకు 'పుట్టించుట' అనునర్థంబున గుణంబులేదు. ఉ. చతుర్ముఖుండు ప్రజలనుసృజించె. ఇచ్చట నిర్మాణార్థంబు కావున గుణంబులేదయ్యె. అతండు విషయంబులవిసర్జించె, భోగంబులను విడిచెననియర్థంబు. ఇచ్చటనిర్మాణార్థంబు కాదు కాన ధాతుబుకారంబునకు 'అర్' అను గుణంబుగలిగె.

70 సూ—సర్వంబునకుం బ్రేరణంబునందించుక్కగు.

పచింపించు - వచింపించు - ఆవులింపించు ॥ వండించు - పండించు.

వ్యా—సర్వధాతువులకు (సంస్కృతధాతువులకును, తెలుఁగుధాతువులకును) ప్రేరణంబునందు (చేయుంచుట యను నర్థంబునందు) ఇంచుక్కగలుగును. ఉ. పచింపించు (పచించునట్లుచేయుట) వచింపించు (మాట్లాడునట్లుచేయుట) ఆవులింపించు (ఆవులించునట్లుచేయుట) వండించు(వండునట్లుచేయుట) పండించు(పండునట్లుచేయుట) "పచింపించు" ఇచ్చటఁ బచించుధాతువుకంటెఁ బ్రేరణార్థకంబైన యించుక్కరాఁగా 'పచించు + ఇంచు' అనియుండె. ఎనుబదియేడవసూత్రంబుచే మొదటి 'ఇంచు' లోని చకారంబునకుఁ బకారంబుగలిగి పైరూపంబేర్పడె. ఇట్లుతక్కంగల వానియం దూహ్యము. ప్రేరణార్థంబునే ణ్యర్థంబనియు, ణిజర్థంబనియుఁ జెప్పుదురు. తెలుంగులోఁ బ్రేరణార్థంబునందు నించుక్కగలుగునట్లు సంస్కృతవ్యాకరణంబునఁ బ్రేరణార్థంబునందు ణిచ్ప్రత్యయంబు గలుగును. కానఁ బ్రేరణంబునకు ణిజర్థంబనివ్యవహారంబు గలిగె.

71 సూ—రంజాదుల యించుక్చకారంబునకు సబిందుకంబునకప్రేరణంబున ద్విరుక్తలకారంబగు.

రంజిల్లు - భాసిల్లు - వర్థిల్లు - విలసిల్లు - రాజిల్లు ॥ ఈయాదేశయోగంబునభిదాదులకర్మకంబులగు - భేదిల్లు - కంపిల్లు - సంధిల్లు.

వ్యా—ప్రేరణార్థంబులేని రంజిధాతువు మొదలైనవానియొక్క యించుగాగమచకారంబునకు దాపటిసున్నతో సైతంబు లకారద్విత్వంబాదేశంబగును. ఉ. రంజిల్లు, భాసిల్లు, వర్ధిల్లు విలసిల్లు, రాజిల్లు, 'రంజిల్లు' ప్రయోగంబున 'రంజి' ధాతువునకు నఱువదిమూఁడవసూత్రంబుచే నించుక్కగలిగి 'రంజించు' అనియుండ ననుస్వారంబుతోఁ గూడ నించుక్చకారంబునకు లకారద్వయంబుగలిగి పైరూపంబయ్యె. ఇట్లే భాసిల్లు మున్నగునవి యూహించునది (సూ) ఈసూత్రయోగంబున భిదాదు లకర్మకంబులగు. వ్యా—ఈద్విలకారాదేశంబు గలిగినప్పుడు 'భిదిర్'ధాతువుమొదలైనవి యకర్మకంబులగు. ఉ. భేదిల్లు, కంపిల్లు. సంధిల్లు, సంస్కృతంబున భిదిర్ ధాతువువిదారణార్థంబుగావున సకర్మంబు. తెలుంగున నించుగాగమంబునకు లద్వయంబు చేర్చుటం జేసి యకర్మకంబయ్యె. భేదిల్లువ్రయ్యుట, బ్రద్దలగుట. 'కంపిల్లు' కంపధాతువు సంస్కృతంబునందును నకర్మకంబే. దీనియించుక్కునకు లద్వయంబుచేర్చినందునఁ బైధాతువునందుంబలె విశేషంబులేదు. 'కంపించు, అనియు నకర్మకార్థకంబుగలదు. 'సంధిల్లు' సంధిశబ్దంబు నామవాచకంబు. దీనికిధాతుత్వవివక్షయందు నఱువదియేనవసూత్రంబుచే నించుక్కురాఁగా 'సంధించు' అయ్యె. ఇచ్చట ననుస్వారంబుతోసహితము చకారంబునకు లద్వయంబు చేర్చినందున నకర్మకంబగు.

72 సూ—ఇంచుక్కు పరంబగునప్పుడు రంజాదుల యించుక్కునకు లోపంబగు.

లాదేశంబున కపవాదంబు ॥ రంజించు - భేదించు-సంధించు.

వ్యా—అఱువదిమూఁడవ సూత్రంబుచేత 'రంజ్' మొదలగుసంస్కృతధాతువులకు స్వార్థమందించుక్కురాఁగాఁ బ్రేరణార్థంబునందు రెండవయించుక్కు డెబ్బదియవసూత్రంబుచేతఁ జేసినయప్పుడు మొదటియించుక్కుయొక్క చకారస్థానమందు డెబ్బదియొకండవసూత్రంబుచేత విధింపంబడిన ద్విత్వలకారంబును బాధించిప్రకృతసూత్రంబుచే సర్వేంచుగ్లోపంబగునని భావము. ఉ. రంజించు, (రంజిల్లఁజేయుట) భేదించు (భేదిల్లఁజేయుట) సంధించు (సంధిల్లఁజేయుట) 'రంజ్ + ఇంచు (స్వార్థమందు) + ఇంచు (ప్రేరణార్థమందు)' ఇట్లుండ ద్విలకారదేశంబును బాధించి మొదటిస్వార్థకేంచు

క్కు నకు లోపంబు రాఁగాఁ బైరూపంబయ్యె. 'సంధిల్లు' అనునది యకర్మకంబు. ఉ. ఉల్లమునందు నక్కుటిలమూనుట మీకులమందుఁ గంటిమం। చల్లన మేలమాడున చలాత్మజమాటకు లేతనవ్వుసం । ధిల్లగిరీటి, మను- 1ఆ. ఇట్లు 'ఘటిల్లు' అనునది యకర్మకము సకర్మంబుఘటించు. ఉ. వానిపాపము వానినేఘటించును. ఇట్లుసకర్మకాకర్మక భేదంబు జాగ్రత్తతో నూహించునది.

73 సూ—చుగాగమం బాచ్ఛికంబున కసంయుక్తనలడరాంతంబునకుం బ్రేరణంబున బహుళంబుగానగు.

పూను - పూనుచు - పూనించు ॥ తేలు - తేలుచు - తేలించు॥ మగుడు - మగుడుచు - మగిడించు ॥ కుదురు - కుదురుచు-కుదిరించు ॥ విను - వినుచు-వక్ష్యమాణంబుపుగాగమంబు - వినిపించు ॥ బాహుళకంబుచేఁ గొన్నింటికి జుగాగమంబులేదు - అను - అనిపించు॥ తిను - తినుపించు ॥ కను - కనిపించు - దీనియత్వంబునకు దీర్ఘంబునగు - కానిపించు.

వ్యా—నకారలకారడకారరేఫలద్విత్వంబు తుదినిలేనియట్టి యచ్చ తెనుంగుశబ్దంబునకుఁ బ్రేరణార్థంబునఁ జుగాగమంబు బహుళంబుగానగును. ఉ. పూను - పూనుచు - పూనించు - తేలు - తేలుచు - తేలించు. మగుడు - మగుడుచు - మగిడించు - కుదురు - కుదురుచు - కుదిరించు. 'పూను' ఇత్యాది ప్రేరణార్థంబు లేని రూపంబు. ఈధాతువు నకారద్విత్వంబు తుదలేనిదికావునఁ బ్రేరణార్థమందుఁ జుగాగమంబుగల్గి 'పూనుచు' అయ్యెను. చుక్కు వైకల్పికంబుగావునఁ బ్రేరణంబునఁ బాక్షికంబుగా 'పూనించు' అయ్యె. ఇట్లే తక్కుంగలవియూహ్యంబులు. 'మగిడించు' 'మగుడు + ఇంచు' ఇట్లుండ నపదాదిస్వరనిత్యసంధియు, నెనుబదియేనవసూత్రంబుచేఁ గకారంబుమీఁది యుత్వంబున కిత్వంబునుగల్గి పైరూపంబేర్పడియె. ఇట్లే 'కుదిరించు-వినిపించు - అనిపించు - కనిపించు' ఇత్యాదులందు నెనుబదియేనవసూత్రంబుచే నిత్వంబూహించునది. (మూ) విను - వినుచు వక్ష్యమాణంబు పుగాగమంబు వినిపించు,

వ్యా—వక్ష్యమాణంబనఁ జెప్పంబోవునది. అనఁగా. డెబ్బదినాల్గవసూత్రంబుచే విధింపఁబడి పుగాగమంబు. (మూ) బాహుళకంబుచేఁ గొన్నింటికిఁ జుగాగమంబు లేదు. అను-అనిపించు. తిను-తినిపించుకను-కనిపించుదీనియత్వంబునకుదీర్ఘంబునగు-కానిపించు. వ్యా-బహుళశబ్దంబు (ద్వన్ద్వమనోజ్ఞాదిభ్యశ్చ,(5అ-1పా-133సూ) అనినసూత్రంబందలి మనోజ్ఞాదిగణంబులోఁ బఠితంబైనది కావున భావార్థంబునందు వుఞ్ ప్రత్యయంబు నొంది బాహుళకంబాయె. బహుళత్వంబుచేతనని యర్థంబు. డెబ్బదినాల్గవసూత్రంబుచేఁ బుగాగమంబేకాని ప్రకృతసూత్రంబునఁ జుగాగమంబు, రాదనుట. 'కానిపించు అనుదానియందలి దీర్ఘమున్నప్పము.

74 సూ—అట్లుపుగాగమంబును మాన్వాదులకగు.

మాను - మానుపు-మానుచు॥ మను-మనుపు-మనుచు- బాహుళకంబున దీనికించుక్కు లేదు.

వ్యా—చుగాగమంబువోలెఁ ప్రేరణంబున మాన్వాదులకుఁ బుగాగమంబు బహుళఁబుగానగును. మానుపు – మానుచు. (మానఁజేయుట – విడిపించుట) మనుపు – మనుచు (బ్రదికించుట) బహుళమని చెప్పుటచేత మనుధాతువునకుఁ ప్రేరణంబున నించుక్కుగల్గి 'మనించు' అనిగాదు. మానుధాతువునకు ' మానించు ' అగును. [చూ-77సూ)

75 సూ—చుక్పువర్ణంబులు పరంబగునపు డిత్వంబున కుత్వంబగు.

వ్యా—చుగాగమ పుగాగమంబులు పరంబులగునపు డికారంబున కుకారంబగును ఉ. బిగియు - బిగుచు - వడియు - వడుచు - మెలియు - మెలుచు - బిగియు - బిగుపు - తెలియు - తెంపు - కలియు - కలుపు. (క. పదపడిచేతులు బిగిచిన, వి-పు-6ఆ. వలవలకన్నీరువడవకమ్మ, అని- 2ఆ. చ. కేలఁగేల్ । మెలిచిన బెళుకుఁ బేడిసలమిన్నలచిన్నల వెన్నుఁ దన్నుబల్ । సాలపులమాపు' రస- 3గ.

76 సూ—అట్లు చుక్ప్వగాగమంబుల డంగ్వాదిమాయ్వాదులకగునగుచో వానికడ వ్రాలు లోపించు.

అడఁగు - అడఁచు - అడఁగించు॥ మాయు - మాపు - మాయించు॥ అడఁగు - కరఁగు - కలఁగు - నలఁగు - ఇత్యాదులడంగ్వాదులు ॥ మాయు - ఉడుగు - కడఁచు - కుడుచు - బిగియు - ఇత్యాదులుమాయ్వాదులు॥ ఆఁగుప్రభృతు లుభయగణంబులు - బాహుళకంబునంజేసి కొన్నింటి కించుక్పుక్ప్వగాగమంబులు మూఁడును గొన్నింటికందు యథాసంభవముగా రెండును గొన్నింటికొక్కటియు నగునని యెఱుంగునది.॥ ఆఁగు - ఆఁచు॥ ఆఁపు - ఆగించు ॥ రేఁగు రేఁచు - రేఁపు - రేఁగించు ॥ పాయు - పాచు - పాపు ॥ విఱుగు - విఱుచు ॥ చూచు- చూపు॥ నేరుచు- నేరుపు ॥ మేయు- మేపు ॥ లేచు లేపు ॥ కలియు - కలుపు ॥ తడియు - తడుపు - తెలియు - తెలుపు॥ ఇత్యాదులెఱుంగునది.

వ్యా—ప్రేరణంబునందు బాహుళకంబున 'అడఁగు' ప్రభృతులకుఁ జుగాగమబును, మాయుప్రభృతులకుఁ బుగాగమంబునగును. అప్పుడు ధాతువుల తుదియక్కరంబులకులోపంబుగల్గును. ఉ. అడఁగు అడఁచు - అడగించు. ఇచ్చటఁ జుక్కుపరంబగునపుడు గువర్ణంబులోపించె. ఇట్లే 'కరఁగు - కలఁగు- నలఁగు' ఇత్యాదులూహ్యము 'మాయు - మాపు - మాయించు' ఇటఁ బుగాగమంబు పరంబగునపుడుయువర్ణంబులోపించె. ఇట్లే 'ఉడుగు- కడచు- కుడుచు - బిగియు' ఇత్యాదుల నంత్యవర్ణలోపంబు. (మూ) ఆఁగుప్రభృతు లుభయగణంబులు. బాహుళకంబునంజేసి కొన్నింటి కించుక్పుక్ప్వగాగమంబులు మూఁడును గొన్నింటికందు యథాసంభవముగా రెండును గొన్నింటి కొక్కొక్కటియునగునని యెఱుంగునది.

వ్యా — ఆఁగు మున్నగుధాతువులకుఁ జుగాగమపుగాగమంబులుభయంబును వచ్చును. ఈప్రకరణంబులోని సూత్రంబులందు డెబ్బదియూఁడవసూత్రంబులోని బహుళగ్రహణ మనువర్తించినందునిందుగాగమ పుగాగమంబులలో లక్ష్యానుసారంబుగా (యథాసంభవముగా) నొక్కొకచో మూఁడును, వేఱొకచో రెండును, ఇంకొకచో నొక్కొక్కటియునగు. ఉ. ఆఁగు- ఆఁచు- ఆఁపు- ఆఁగించు- ఆఁగు మొదటి రూపము. 'ఆఁచు' ఇచ్చోజుగాగమంబు. 'ఆఁపు', ఇచ్చటఁ బుగాగమంబు. 'ఆఁగించు, ఇట నిందుగాగమమ్ము. ఆఁగుధాతువు 'ఆఁగించు, శబ్దపర్యాయంబై సకర్మకంబునగును. 'క. ద్రోఁగుమఁదూపులుతూపుల। నాఁగుచుదుస్తర శరతతు తారుణవారిం। దోఁగుచు, రామా- 8ఆ. 'రేఁగు - రేఁచు - రేఁపు - రేఁగించు, ఇచ్చట యథాపూర్వంబుగా మూఁడునుగల్గెను. 'పాయు - పాచు - పాపు, ఇచ్చటఁ జుగాగమపుగాగమంబులు రెండేసుటిల్లె. 'విఱుగు - విఱుచు, ఇచ్చోటఁ జుగాగమంబు మాత్రంబయ్యె. 'చూచు - చూపు. నేరుచు - నేరుపు మేయు - మేపు లేచు - లేపు. కలియు - కలుపు. తడియు - తడుపు. తెలియు - తెలుపు, ఇచ్చోఁ బుగాగమం బొక్కటియే యయ్యె.

77 సూ — ఇంచుక్చుక్పు గాగమంబులు పరంబులగునపుడాగమాదేశలోపంబులు పెక్కుదెఱంగులం గానంబడియెడి.

అగు - కావించు ॥ వచ్చు - రావించు - రప్పించు ॥ విన్నపము - విన్నవించు ॥ మోఁకాలు - మోఁకారించు ॥ కేక - కేకరించు ॥ పలవ - పలవరించు - పలవించు ॥ ఆల-అలుకించు - ఆలించు ॥ ప్రక్క - ప్రక్కలించు ॥ నొచ్చు - నొంచు - నొప్పించు ॥ ఉండు - ఉనుచు - ఉంచు ॥ డిగు - డించు - డిగించు ॥ పెరుగు - పెనుచు - పెంచు ॥ తునుగు - త్రుంచు ॥ మునుఁగు - ముంచు - మునుచు ॥ మొగుడు - మొగుడుచు-మొగుచు - మోడుచు - మొగిడించు ॥ చొచ్చు - చొనుపు - చొప్పించు ॥ చినుఁగు - చించు - చింపు ॥ త్రెగు - త్రెంచు-

తెంపు॥ తిరుగు - త్రిప్పు ॥ చచ్చు - చంపు ॥ నిలుచు - నిలువరించు - నిలుపు ॥ కొను - కొలుపు ॥ పోవు - పుచ్చు - పనుచు - పంచు - పనుపు - పంపు - అనుచు - అంచు - అనుపు - అంపు- అనుప్రయుక్తంబగు పోవునకుంబుచ్చు మాత్రంబగు - మోసపోవు - మోసపుచ్చు ఇత్యాదులెఱుంగునది.

వ్యా—ఇంచు గాగమంబును, చు గాగమపు గాగమంబులును పరంబగునప్పుడు ధాతువులకుఁ బరిపరివిధంబుల నాగమంబులును, ఆదేశంబులును, వర్ణలోపంబులును లోకంబునఁ గానిపించెడిని. ఉ. (అగు - కావించు, నించుక్కు పరంబగునపు డగుధాతువునకుఁ గావాదేశంబు) వచ్చు — రావించు - రప్పించు, ఇచట వచ్చునకు రావురప్పులు వైకల్పికంబుగా నాదేశంబులయ్యె. ఇట్లే (విన్నపము - విన్నవించు మోఁకాలు - మోఁకారించు - కేక - కేకరించు, పలవ - పలవరించు - పలవించు, ఆల - ఆలకించు, ఆలించు వ్రక్క - వ్రక్కలించు. నొచ్చు-నొంచు-నొప్పించు. ఉంగు- ఉనుచు ఉంచు. డిగు-డించు-డిగించు. పెరుగు-పెనుచు-పెంచు తునుగు-తుంచు. మునుఁగు—ముంచు-మునుచు-మొగుడు—మొగుడుచు-మొగుచు- మోడుచు - మొగిడించు. చొచ్చు చొనుపు - చొప్పించు. చినుఁగు—చించు—చింపు! త్రెగు—త్రెంచు. త్రెంపు. తిరుగు—త్రిప్పు. చచ్చు—చంపు. నిలుచు—నిలువరించు—నిలుపు, కొను—కొలుపు ఇత్యాదులందు మూలధాతువులను, ప్రేరణార్థకరూపంబులను, బరికించి వానియందలి వర్ణవికారంబుల సూక్ష్మబుద్ధిచే నూహించునది. (సూ) పోవు- పుచ్చు-పనుచు-పంచు-పనుపు. పంపు. అనుచు,అంచుఅనుపు-,అంపు అనుప్రయుక్తంబగుపోవునకుంబుచ్చుమాత్రంబగు. ఉ. మోసపోవు—మోసపుచ్చు, ఇత్యాదులెఱుంగునది. వ్యా—(పుచ్చు—పనుపు ఇత్యాదులయందలి చు గాగమపు గాగమవిశిష్టరూపంబులు ప్రేరణార్థంబునందును వెండియు నీరూపంబుల యాద్యక్షరలోపంబు వైకల్పికంబుగానగు. ఉ: (అనుచు) ఇత్యాదులు, వేఱొకశబ్దంబుతో నేకీభవించిన పోవుధాతువునకు (పుచ్చు, అనురూపం బేగాని వేఱొకంబగునుగాని తక్కినపూర్వోక్తపదము ప్రయోగములాదేశంబులు గానేరవు. ఉ, మోసపోవు. ప్రేరణార్థకంబు మోసపుచ్చు. (మోసపనుచు-మోసపంచు) ఇత్యాదులసంభవంబులు.

78 సూ—అన్వాదులకించుక్కు పరంబగునపుడు పుగాగమంబగు మానునకు విభాషనగు.

అనిపించు ॥ అను - కను - తిను - విను ॥ మానిపించు మానించు.

వ్యా—'అను- కను- తిను- విను' యన్నగుధాతువులకు నించుక్కు పరంబగునపుడు పుగాగమంబు నిత్యంబుగను, మానునకు వైభాషికంబుగను గల్గును. ఉ. అనిపించు 'అను + ఇంచు' ఇట్లుండఁ బ్రకృతసూత్రంబునఁ బుగాగమంబును, ఎనుబదియేనవసూత్రంబున నువర్ణకంబుమీఁది యుకారంబునకికారంబును రాఁగాఁ బైరూపంబుసిద్ధించె. ఇట్లే కనిపించు-తినిపించు- వినిపించు' ఇత్యాదులు. 'మానిపించు-మానించు' ఇటఁబుగాగమంబు వైభాషికంబుగావున రూపద్వయంబు.

79 సూ—అడ్డాదులకించుక్కు పరంబగునపుడు గుగాగమంబగు నప్పాదులకు విభాషగు.

అడ్డము - అడ్డగించు ॥ అడ్డము - ఓర-చిత్తము - పంతము - పెల్ల - బోర - మట్టము - మేళము - ఇత్యాదులడ్డాదులు ॥ అప్ప- అప్పగించు - అప్పించు ॥ అప్ప - ఒప్ప - పల్లము - కోపము ॥ ఇవి యప్పాదులు.

వ్యా—'అడ్డము- ఓర- చిత్తము- పంతము- పెల్ల- బోర- మట్టము- మేళము' మొదలైనవానికినించుక్కు పరంబగునపుడు గుగాగమంబునిత్యంబుగను, 'అప్ప- ఒప్ప- పల్లము,కోపము' మొదలయినవానికి నించుక్కుపరంబగుతఱి గుగాగమంబు వైభాషికంబుగను గలుగును. ఉ. అడ్డగించు—సువిభక్తిపుట్టని యగ్గలశబ్దంబుకంటె నఱువదిమూఁడవసూత్రంబుచే నించుక్కుపుట్టి ,అగ్గలించు, అయినట్లులిచ్చటఁ గేవలంబైన (మువర్ణకంబులేని) యడ్డశబ్దంబంగలాదిగణపఠితంబని యెంచఁబడినందున నఱువదిమూఁడవసూత్రంబుచే నించుక్కు చేయఁగాఁ బ్రకృతసూత్రంబున గుగాగమంబంతాగమంబగుటం జేసి

పైరూపంబయ్యె. ఇట్లే చిత్తగించు- పంతగించు-మట్టగించు- మేళగించు' ఇత్యాదులందు ముత్వర్ణకోత్పత్తికిఁ బూర్వమందే కేవల ప్రాతిపదికంబుకంటెనఱువదిమూఁడవసూత్రంబుచే నించుగాగమంబుగల్గిన దనిగ్రహింపవలయు. 'అప్పగించు- అప్పించు' ఇటఁగుగాగమంబు వైభాషికంబువుగానరూపద్వయంబు. ఇట్లే 'ఒప్ప- ముప్పగువానికి గ్రహించునది.

80 సూ.—ఆడోడుకూడులడకారంబునకుం జుక్కు పరంబగునపుడు రేఫంబగు.

ఆడు - ఆరుచు - ఆడించు ॥ ఓడు - ఓరుచు - ఓడించు । కూడు-కూరుచు-కూడించు.

వ్యా—'ఆడు- ఓడు- కూడు' ఈధాతులయందలి డకారంబునకు నించుక్కుపరంబగునపుడు రేఫంబుగల్గు. ఉ. ఆడు= ఆరుచు= ఆడించు= 'ఆరుచు' ఇచ్చోనాడు ధాతువునకంటె డెబ్బదిమూఁడవసూత్రంబుచేఁ జుగాగమంబురాఁగాఁ బ్రకృతసూత్రంబున ధాతుడకారంబునకు రేఫంబుకలిగె. 'ఆడించు' డెబ్బదిమూఁడవసూత్రంబుచేఁ జుగాగమంబు బహుళంబుగావునఁ బక్షంబుననించుగాగమంబు. ఇట్లే ఓడు- ఓరుచు- ఓడించు. కూడు= కూరుచు= కూడించు.

81 సూ.—చెడునకుం జుక్పు గాగమంబులును డాకలఘు రేఫంబునగు.

చెఱుచు - చెఱుపు.

వ్యా—'చెడు' ధాతువునకుఁ బ్రేరణంబునఁ జుగాగమపుగాగమంబులు వైకల్పికంబుగనగుటయకాక ధాతుడకారంబునకు రేఫంబుగలుగు. ఉ. చెఱుచు= చెఱుపు- ఇం గ్రమంబుగాఁ జుగాగమపుగాగమంబులు పరంబగుచో నలఘురేఫంబు గలిగె.

82 సూ.— పడునకుం జుక్కును డాకలఘు రేఫంబునగు.

పఱచు

వ్యా.— పడుధాతువునకుఁ జుగాగమంబును, డకారంబునకు శకటరేఫంబును, గల్గు. ఉ. పఱచు- ఇట 'పడు' ధాతువునకుఁ జుక్కు పరంబగునపుడు శకటరేఫంబు గలిగెను. ఇందలి శకటరేఫం బుకారాంతంబు. క. 'భంగించియితరకాంతఁదొలంగుట తప్పారడంబఱచి పురుషులకుణ్, కళా= 7ఆ.' అనినకళాపూర్ణోదయ పద్యంబున ద్వితీయపాదస్థంబైన 'పఱచి' శబ్దంబు శాస్త్రంబున నుకారాంత ఘటితంబయ్యె నేని యతియ శాస్త్రీయంబగును గావున నిందలి శకటరేఫంబకారాంతంబుగను నుండవచ్చును.

83 సూ.— శబ్దపల్లవంబగు పడునకించుక్కు విభాషనగునగు చోడాకులఘు రేఫంబగు.

వెలువడు - వెలువరించు - వెలువఱుచు ‖ చొప్పడు - చొప్పరించు - చొప్పఱుచు.

వ్యా.— రెండుశబ్దంబులు చేరి యపూర్వార్థబోధకంబై వేఱొక యఖండశబ్దంబగుట శబ్దపల్లవంబు (రెండుశబ్దంబులసంయోగంబునఁ జిగిర్చిననూతనశబ్దంబు) నాఁబడు. 'శబ్దపల్లవంబగుపడునకు, అనఁగా 'శబ్దపల్లవంబులో నంతర్భూతంబగు పడునకు, అని యర్థము. అట్టిపడుధాతువునకు నించుక్కు విభాషగానగును. దానికిఁదోడుగా డాకు లఘురేఫంబుగలుగును. ఉ. వెలువడు-వెలువరించు-వెలువఱుచు. 'వెలువడు' (వెలి + పడు) ఇటనించుక్కుపరంబగునపుడు ప్రకృతసూత్రంబున లఘురేఫంబయి 'వెలువరించు' అను రూపంబయ్యె. పక్షంబునఁబూర్వసూత్రంబుచేఁ జుగాగమశకటరేఫంబులు గలిగి 'వెలువఱుచు' అయ్యె. ఇట్లే చొప్పడు- చొప్పరించు- చొప్పఱుచు.

(84) సూ.— ప్రేరణంబునందించుక్కు మీఁద నించుక్కులేదు.

ఇటనుటంజేసి ప్రేరణార్థంబయిన యితరాగమంబు మీఁదం బ్రేర

ణార్థేంచు గాఁగమంబగునని యెఱుంగునది ॥ నోచ్చు - నోంచు - నోంపించు ॥ చచ్చు - చంపు - చంపించు.

వ్యా—ప్రేరణార్థకంబైన యించుగాగమంబు పైనిఁదిరిగి. ప్రేరణార్థకంబగు నించుగాగమంబు రాదు గాని ప్రేరణార్థకంబులైన చుగాగమపుగామంబులపైనిదిరిగి ప్రేరణార్థకంబయిన యించుగాగమంబు రావచ్చునని భావము. ఉ. నోచ్చు= నోంచు-నోంపించు. 'నోంచు, డెబ్బదియేడవసూత్రంబుచే నోచ్చునకుఁ ణుగాగమంబుగల్గి. 'నోంచు,అయ్యె. దీనిపైనిందిరిగి ప్రేరణార్థకంబైన యించుక్కు రాఁగా నెనుబదియేడవసూత్రంబున నోంచుచకారంబునకుఁ బకారంబుగల్గి 'నోంపించు, అయ్యె. 'చచ్చు, దీనికిడెబ్బదియేడవసూత్రంబునఁ ణుగాగమఘటితరూపంబు 'చంపు , అయ్యె దీనిపైనించుక్కు గలిగి 'చంపించు, అయ్యెను.

85 సూ—ఇత్వంబుగాని యెత్వంబుగాని కూడుచో ననాద్యంబయిన యుత్వంబున కిత్వంబగు.

నిగుడు - నిగిడి - నిగిడె ॥ మగుడు - మగిడి - మగిడె ॥ ఉడుగు - ఉడిగి - ఉడిగె - మునుఁగు - మునిఁగి - మునిఁగె.

వ్యా—ధాతువు మొదటలేని యుకారంబున కికారంబొండె నెకారంబొండె, దర్వాతఁబ్రాప్తించినచో నయ్యుదియికారంబగు. ఉ. నిగుడు. నిగిడి- నిగిడె. 'నిగుడు, దీనికి ముప్పదియెన్మిదవసూత్రంబుచే ధాతువుపైనివర్ణకంబుగల్గి యపదాదిస్వరసంధిచే 'నిగుడి, అనికాఁగాఁ బ్రకృతసూత్రంబున గకారంబుమీఁది యుకారంబున కిత్వంబు గల్గి 'నిగిడి, అయ్యె ,నిగుడె' నిగుడుధాతువుపైని బదునాఱవసూత్రంబుచే భూతార్థక (ఈవక్ష్యమాణగ్రంథము రంగయాఖ్యశిష్యసాహాయ్యశూన్యంబుగా రచింపఁబడినది.) లిడాద్దేశముజ్ఞునకు ఎనువర్ణంబు, ఆదేశముకాఁగా "నిగుడు + ఎను" అయి యపదాది స్వరసంధిచే "నిగుడెను" అనురూపంబు సంభవించినపిదపఁ బ్రకృతసూత్రమున 'గ' కారమున కిత్వముగలిగి 'నిగిడెను' అయ్యెను. ఇట్లు 'మగిడి' 'మగిడెను' 'మునిఁగి' మునిఁగెను' ఇత్యాదులూహ్యంబులు. ధాతువుత జియఁదు నికారముగాని యెకారము

గాని యాదేశముగాఁ జేరినచో మొదటియుకారమునకుఁగాక తక్కినయుకారమునకు నిత్యమువచ్చునని యర్థము చెప్పుటచే ఉదరి మునిఁగి ఇత్యాదుల తొలియుకారమునకు నిత్వంబురాలేదు. ఉ. సాత్యకి డిభకుపైసాయకదళకంబు నిగిడింప' ఉ. హరిర ఆ ఉ॥ ఉత్పలగంధినన్నుడిగియొడ్లనుబంపుము' భార. విరా. ౨ ఆ.

86 సూ—ముజ్జీత్తులు ముత్తునాఁబడు.

వ్యా— ఆశీ, శ్వాప సంప్రార్థనవిధులయందలిముడుజ్జులును, లజి, కలజి, నుజి, రుజి, వుజి, ఇత్యాదిజీత్తులును, ఈ తెలుఁగువ్యాకరణంబున ముత్తు' అనుసంజ్ఞతో వాడఁ బడునని యర్థము.

87 సూ—ప్రేరణేంచుక్కు పరంబగునపుడు పకారంబు చకారంబునకగు.

పచించు - పచింపించు ॥ వచించు - వచింపించు ॥ పిలుచు - పిలిపించు - వలచు - వలపించు॥ పత్వంబు హెచ్చునకుం గలుగదు మెచ్చునకు విభాషనగు ॥ హెచ్చించు - మెప్పించు - మెచ్చించు.

వ్యా—ప్రేరణేంచుక్కు అనఁగా, చేయుట యనునర్థమందుఁ గల్గినయించుగాగమంబు. (70 సూత్రంబున) అదిపరంబగునపుడు ధాతుచకారంబుపకారంబగు. ఉదా. పచించు, పచింపించు॥ వచించు వచింపించు॥ పిలుచు పిలిపించు॥ వలచు వలపించు పత్వంబు హెచ్చునకుంగలుగదు- మెచ్చునకు విభాషనగు. హెచ్చించు, మెప్పించు. మెచ్చించు ఇట "పచించు + ఇంచు॥ అనియుండఁగా, ఇంచుగాగమంబునకుఁ పూర్వమందున్న పచించు, శబ్దంబుతుదిచకారంబుపకారంబయి ఉకారసంధిగలిగి "పచింపించు" అయ్యె. పచించునట్లుచేయుటయని యర్థము—ఇట్లన్యంబులు నూహ్యంబులు.

88 సూ—ఆగమాన్య చకారంబుల కద్విరుక్తంబులకు ముత్తుపరంబగునపుడు పవలగు,

ఆగమంబు - పచింపఁడు - పచింపుము ॥ అడఁపఁడు-అడఁపుము ॥ అన్యము - పిలువఁడు - పిలువుము.

వ్యా—ఇంచుగాగమ చుగాగమ చకారంబులకునుభయంబులకును, ద్విత్వంబులేని ధాతుసిద్ధచకారంబునకును, ముడుజ్జులును, జేత్తును, బరంబగుచో, పకారవకారంబులగు, ఆగమచకారంబునకు పకారంబును, అన్యచకారంబునకు (సిద్ధచకారంబునకు) వకారంబును వచ్చునని క్రియాన్వయము. సాధ్యసిద్ధచకారంబులకు క్రమంబుగాఁ బకారవకారంబులగు నని ఫలితార్థము ఉదా. ఆగమంబు. పచింపఁడు పచింపుము॥ అడఁపఁడు. అడఁపుము. అన్యము. పిలువఁడు. పిలువుము.

"పచింపఁడు" ఇట పచించులోనిచకారంబు డెబ్బదవసూత్రంబున విధింపఁబడిన యించుగాగమంబుదిగావున నట్టిచకారంబునకు పకారంబుగలిగెను.

"అడఁపఁడు" ఇచట అడఁగుధాతువునకు డెబ్బదియాఱవసూత్రంబునఁ జుక్కురాఁగా నాగమచకారంబైనందునఁ బైరూపంబు సిద్ధించె. ఇట్లు శాస్త్రసాధ్యంబులైన చకారంబులుపకారంబులగుటకు నుదాహరణంబు. పిలువఁడు,— పిలుచు, చకారము సూత్రసాధ్యము కాక సిద్ధంబైనందున వకారంబయ్యె.

89 సూ—ఖండబిందువు మీఁది సిద్ధ చకారంబునకు ముత్తుపరంబగునపుడు పకారంబు ప్రాయికంబుగనగు.

తలఁపక - త్రేఁపక - తోఁపక ॥ ఏఁచునకు వైభాషికంబు - ఏఁపక - ఏఁచక ॥ నోఁచునకుం గలుగదు - నోఁచక.

వ్యా—ముడుజ్జులును, జేత్తులునో బరంబగుచో నర్ధానుస్వారముమీఁది సిద్ధచకారంబునకు (88) సూత్రాంశమునవకారము రాక యీసూత్రమునఁ బకారంబే వచ్చునని పూర్వవిధికి నపవాదము. అర్ధానుస్వారము, అనునాసిక్యమునకు గుఱుతు. అనగా నాసికతో నుచ్చరింపవలసియున్న యచ్చునకుఁ దర్వాత నర్ధానుస్వారము చిహ్నముగా నుంపఁబడును. ఉచ్చరించుటలో నిట్టి యచ్చు కేవలము ముఖమునకే కాక "సూ॥ ముఖనాసికా

వచనోఽనునాసికః॥" అనుసంస్కృతవ్యాకృతిసంప్రదాయంబున నాసికకునుసయితమర్ధభాగముగాఁ జెందియుండునన్న యర్థంబు సూచింపనర్ధబిందువు వ్రాయఁబడుచున్నది. అర్ధబిందులేఖనంబున నట్టి స్వర మనునాసికమనినబహుశాస్త్రప్రసిద్ధార్థమే ప్రకటింపఁ బడుంగాని దానంజేసి క్రొత్తవింతలేమియు లేనందుల దీనినవాద్యవర్ణంబులైనయలఘురేఫాదులగణంబులఁ బరిగణించుట యవిచారితమూలకంబని గ్రహించునది. విశేషంబుగా నేతద్విషయంబస్మత్ప్రచితంబయినచతురాస్యకోశకంబులో నిషద్ధశీనీవ్యాసంబునఁ జర్చింపఁబడెంగాన నయ్యది చూడందగు. "ప్రతిజ్ఞానునాసిక్యాఃపాణినీయాః" అను సంప్రదాయంబనుసరించి సాంస్కృతికవ్యాకరణవ్యాఖ్యాతలగుభాష్యకారాదులయుపదేశవశంబునఁ దెలిసికొనినట్లుతే యీయాంధ్రభాషయందును బొత్తంబులలో గురుపరంపరానుసారంబునఁ బ్రవహించుచున్న యర్ధానుస్వారచిహ్నంబులంజేసి యానునాసిక్యము గ్రహింతురుగాక!

ఉదా—తలఁపక. త్రేఁపక. తోఁపక॥ ఏఁచునవునైభాషికంబు. ఏఁపక. ఏఁచక॥ నోఁచునకుంగలుగదు. నోఁచక॥ "తలఁచు" ధాతువుచకారమర్ధానుస్వారము[illegible]వతిది యయినందున జీత్తైనకజివర్ణకంబుపరంబగుచో, పకారంబుగన్ని (20) సూత్రంబునఁ బకారోపరియుకారంబున కత్వంబుగన్ని "తలఁపక" అయ్యె. ఇట్లుతలఁపని, తలఁపను తలఁపరే, తలఁపకురే ఇత్యాదులూహ్యంబులు

నోచునకుమాత్రము పకారంబురాక నోఁచ, నోఁచని ఇత్యాదిరీతినిమండును "ఉ. చొక్కపుఁబ్రాయమున్మిగులసోయగముంగల ప్రాణనాయకుం। డెక్కువవళ్యత౯ రతుల నేకటఁ దీర్చి సమేలమొప్పఁగా। నక్కునగారవించి ప్రియమందగనోఁచని యింతి దైనయా। చక్కదనం బదేమిటికి జవ్వనమేటికి నేర్పులేటికి౯॥ మను. 3 ఆ.

90 సూ—ఆగమ చకారంబునకు నెఱసున్న మీఁది. దానికి దుక్కు పరంబగునపుడు పకారంబు విభాషనగు.

ఆకర్ణింపుదురు - దంపుదురు - చింపుదురు ॥ పత్వంబు రానిపక్షంబున వక్ష్యమాణతాదేశంబు ॥ ఆకర్ణింతురు ॥ దంతురు ॥ చింతురు.

వ్యా—నిండుసున్నతర్వాతి సాధ్యచకారంబునకు దుగాగమంబు పరంబగుచోఁ బత్వంబువికల్పంబుగా నగును.

"ఆకర్ణింపుదురు॥ఇట, 'ఆకర్ణించు' అనుదానికంటె (6) సూ—నఁ దద్ధర్మార్థంబులందు లాట్టురాఁగా బిమ్మటఁ ప్రథమపురుషమందొండె మధ్యమపురుషమందొండె బహుత్వము వివక్షితమయినపుడు (8) సూ—న రువర్ణకంబు గల్గుచో, "ఆకర్ణించురు" ఇట్లుండును. (22) సూ—న దుగాగమంబురాఁగా, "ఆకర్ణించుదు + రు" అనియుండు. దుగాగమంబు పరంబుకాఁగా నిండుసున్నమీఁది చకారంబునకుఁ బ్రకృతసూ—న పకారంబుగల్గి "ఆకర్ణింపుదురు" అయ్యె. పత్వవిధి వైభాషికంబు గావున నియ్యది ప్రాప్తింపనితఱిని "ఆకర్ణించుదురు" శబ్దంబులోని 'చుద్' అనువర్ణంబులు లుభయంబులకును తకారహల్మాత్రమొక్కటియే యాదేశంబై 'ఆకర్ణింతురు' అను రూపంబుసిద్ధంబగు. పక్షంబున (62)సూ—న 'అకర్ణింతురు' అగు ఆకర్ణించెదరు దంచెదరు ఇత్యాదులునుండవచ్చుంగాని ఆకర్ణించుదురు, దంచుదురు, ఇత్యాదిప్రయోగంబులుప్రామాదికములని యెఱుంగునది.

91 సూ—అగు వచ్చు చొచ్చుచూచులకు ముత్తుపరంబగునపుడు కా, రా, చొరు, చూడు, లగు.

అగు - కాఁడు ॥ వచ్చు - రాఁడు - రమ్ము ॥ చొచ్చు- చొరఁడు - చొరుము ॥ చూచు - చూడఁడు - చూడుము.

వ్యా—అగు ప్రభృతులకు ముదుజ్జులును, జీత్తును బరంబగుచోఁ, కాదులు యథాసంఖ్యముగా నాదేశంబులగునని యర్థము. "అత్యంతౌటకితౌ" అను సూత్రంబున భావ్యకైయటశేఖరాదులయందు ద్వంద్వసమాసములోని పదార్థంబులకును, సముచ్చయార్థకశబ్దఘటితంబులైనవాక్యంబులలోని పదార్థంబులకును లోకమర్యాదననుసరించి

యథాసంఖ్యాన్వయము రానేరదని శంకించుకొని "యథాసంఖ్యమనుదేశస్సమానామ్" అనిపాణిని ప్రత్యేకముగా సూత్రమొనరించినందున నీవ్యాకరణశాస్త్రంబున మాత్రము క్రమాన్వయము చెల్లవచ్చునని వ్రాయఁబడినది. ప్రకృతంబున బాలవ్యాకరణంబులో సూరిగారు పాణినివలె ద్వంద్వాదులయందు సాహిత్యమును నిరసించి ప్రత్యేకముగా నన్వయము చెల్లునన్న యర్థంబును సమర్థించునట్టి పారిభాషికసూత్రమును రచింపకున్నను, యట్, రుక్, ఇత్యాదులయందు, 'ఆద్యంతౌటకితౌ' అనుసూత్రార్థమును స్మరించుకొని కార్యంబులు నిర్వహించుకొన్నట్టులే యిట్టిస్థలంబులయందుఁగూడ శాస్త్రాంతరసిద్ధంబగు యథాసంఖ్యసూత్రమునర్థమ్ము జ్ఞప్తినుంచుకొని యీవ్యాకరణమందును క్రమాన్వయము చేసికొనవలయునని గ్రంథకర్త తాత్పర్యము. లోకమందుమాత్రము శాస్త్రజ్ఞుల మతంబున సాహిత్యార్థమును దిరస్కరించునట్టి ప్రత్యేకాన్వయము సమన్వయింప నేరదని తలంచునది.

ఉదా__అగు - కాఁడు - వచ్చు - రాఁడు. రమ్ము॥ చొచ్చు-చొరఁడు చొరుము॥ చూచు. చూడఁడు - చూడుము.

"రమ్ము" ఇట, వచ్చునకు లోడ్మధ్యమపురుషైకవచనము వివక్షితమయినపుడు 'వచ్చు + ము' ఇట్లుండఁ బ్రకృతసూత్రమున రాదేశము రాఁగా, 'రా + ము' అని యయ్యె. తర్వాత (61) సూత్రమున దీర్ఘంబునకు హ్రస్వంబును మువర్ణకంబునకు ద్విత్వంబు సంభవించి పూర్వోక్తరూపం బేర్పడె

92 సూ__ఇచ్చునకు సర్వంబున కీయగు.

ఇచ్చు - ఈఁడు ఇమ్ము ॥ ఈయయను నదేశంబు నొకానొకచోఁ గానంబడియెడి - బలిమినీ యనిభూమివలయ పతుల.

వ్యా__ము, డుజు లను, జీక్తు లను బరంబగునపుడు. ఇచ్చుధాతువునకు "ఈ" అనునది సర్వాదేశంబగు.

ఉదా— ఈడుఇమ్ము॥ ఈయుయను నాదేశంబు నొకానొకచోఁ గానంబడియెడి. బలిమినీ యనిభూమిపలయుపతుల.

వ్యా— మఱియు క్త్వార్థకంబుగానీయుశబ్దంబుతోలియకారంబునకు హ్రస్వంబుగలిగి యకారంబునకు ద్విత్వంబునుం జూపట్టెడి. ఉ॥ పయ్యెదఁబాపి గుబ్బలను బాహులఁబట్టఁగనిచ్చి మోవిపైఁ! దియ్యని మోవియున్ననుదీరఁగఁ గ్రోలఁగనిచ్చి యిప్పుడో! తొయ్యలినీవిముట్టినను ద్రోచవవేమఁగునిచ్చి యంకుశం! బియ్యక కయ్యమాడఁదగునే! ననునీగతి నేఁపఁబాడియే॥ శశిబిందుచరిత్రము.

93 సూ— తేతేరులు తెచ్చునకగు.

తెచ్చు - తేఁడు - తేరఁడు - తెమ్ము - తేరుము.

వ్యా— ము, డుజ్జులను, జీత్తులునుబరంబగుచోఁ దెచ్చుధాతువునకు 'తే', కాని తేరు కాని సర్వాదేశంబగు. ఉదా- తెచ్చు-తేఁడు. తేరఁడు. తెమ్ము. తేరుము క॥ ఏనొకరుండనవచ్చెదఁ! గాని బలముతేను నీవుగఱపినశస్త్రాస్త్రానేకవిధవిలాసము! దానవలయు నేన గాదెతథ్యంబగయన్॥ భార, ఉద్యో. ర ఆ.

94 సూ— చావు నోవులు చచ్చు నొచ్చులకగు.

చచ్చు - చావఁడు - చావుము ॥ నొచ్చు - నోవఁడు - నోవుము ॥ వక్ష్యమాణంబు ద్విత్వంబు - నోవ్వఁడు.

వ్యా— ము, డుజ్జులును, జీత్తులును, బరంబగుచోఁ, 'చచ్చు' నకుఁ జావును నొచ్చునకు నోవును నాదేశంబగు.

ఉదా— చచ్చు-చావఁడు చావుము॥ నొచ్చు-నోవఁడు—నోవుము. వక్ష్యమాణ ద్విత్వంబు. నోవ్వఁడు. (వ్యా) ప్రకీర్ణకపరిచ్ఛేదములోని యాఱవసూత్రమున నోవులకు ద్విత్వంబును సమాసపరిచ్ఛేదములోని 13 సూ—న నాదిస్వరంబునకు హ్రస్వంబును గలుగునని తాత్పర్యము.

క॥ ఎవ్వరులేనడనోకఁడు। నొవ్వంగానడిచెవేని నొప్పికొలందియుఁ, జివ్వక తమనరయుందగు। నొవ్వినవ్వాఁడెగ్గులాడునుత్తమునైనన్ విజ్ఞా. పా౨. కాం. (కేతన)

చ॥ అనఘునిధర్మనందనుని నాసభనమ్మోయిదీవు నొవ్వఁబల్కిన ఫలమందఁజేసెదఁ జలింపక యింతక సేపు నిల్వుమీ। నినులఘుచిత్తుఁగ్రూరు నవినీతుమదాంధునిఁద్రుంచి నన్నుఁ బెంచినగరువంపుఁ దండ్రులకుఁ జిత్తమెలర్ప బుజింబుదీర్చెదన్॥ భార. ద్రో. ౫ఆ.

95 జేత్తుపరంబగునపుడు వాసవువర్ణంబు విభాషను లోపించు.

చాక - చావక - చాకుము - చావకుము ॥ నోక - నోవక - నోకుము - నోవకుము.

వ్యా—కజే, నుజే ఇత్యాదులు పరంబగునపుడు చావునోవుల వుకారంబునకు లోపంబు విభాషగానగు. ఉదా—చాక-చావక-చాకుము-చావకుము॥ నోక-నోవక-నోకుము-నోవకుము.

"చాక" ఇట, కజేవర్ణకంబు పరమగుచో 'చచ్చు నకు, జావుశబ్దమాదేశము కాఁగా (94 సూత్రమున) ప్రకృతసూత్రమున వుపర్ణంబులోపించి పూర్వోక్తరూపంబయ్యె. ఇట్లే నోక, నోన్, చాన్ ఇత్యాదులూహ్యంబులు.

స్రగ్ధర—గాండీవజ్యారవంబుత్కటమయి పెలుచంగప్పినన్ భీమబాహా। దండం బండొప్పశుంభన్గద జడియుచు రౌద్రంబుగాదోఁచినన్వే। పండున్దండ్వంబుమాడ్కిన్ దజెమి కవలు మాద్యద్గతిందాఁకినన్ జాకుండంబోకుండఁ గౌరవ్యులకు వశమె బిట్టోర్చి మార్చిల్లకుండన్॥ భార. ఉద్యో. ౧ ఆ.

శా॥ చాపాచార్యుఁడు భీష్ముఁడుంగృపుఁడునశ్వత్థామయుంగర్ణుఁడున్ ।భూపశ్రేష్ఠుఁడుఁదారుమున్నెఱుఁగరే పోరట్లు కయ్యంబులా। శాపాశంబలుచుట్టి లావెఱుఁగమిం జావేడిమారొక్కండుదిం। తే పో తమ్ముఁగపిధ్వజ ప్రభలయుంధీభూతులంజేయవే॥ భార. ఉద్యో. ౧ ఆ.

శా. ఆకేశిధ్వజుఁడంత నానృపునిరాజ్యంబెల్లఁ జేరన్ ఫలం|
బాకాంక్షింపఁగ గెల్తు మృత్యువు నవిద్యంబట్టుకుండందుదం|
జాకుండన్వలెనంచుయోగనిరతిన్ జ్ఞానాశ్రయుండై మహా
నీకంబున్ రచియించుచందొకటికిన్ దీక్షించితానున్నచోన్|| ఆముక్త. ౩ఆ

క. చాకున్న నీదుముక్తులు| శ్రీకాశీక్షేత్రమెవ్వరికి నిదినిక్కం|
బీకుఁగరమిచ్చు శిఖరా| లోకనసూత్రమున ముక్తులుసురంగాక్షీ|| కాశీఖండము

క. బలమున నీతోఁ దొరయఁగ| నిల నెవ్వఁడుగలఁడు నీమహితభుజశాఖల్|
తలఁపఁగఁ బ్రళయాంతకుదంష్ట్రిలు వీనిందగిలినళమె చాకుండంగన్||
భార స్త్రీప. ౧ ఆ.

క. మూఁకలుచుట్టలు కొడుకులుఁ| జాకుండు తెఱంగుఁగనుము సరగనటంచున్|
డాకొని యొత్తిఁగిఁపు నటుల్| గాకుండిన దురమొనర్పఁ గారమ్మనుమీ||
అ. తె. రా. యు. కాం.

క. నాలుగుదిశలను దాన| జ్వాలానళిగవిసెనుండి చానోపఁగృపా|
లోలానన్నొక్కసరి| తూఁకలముఁ జేరంగనెత్తికొనిషామ్మదయున్||
భార. ఆరణ్య ౨ ఆ.

క. నోనేసి సూతుహాయసం| తానముఁ జంపుటయు శల్యతనయుఁడవిరథుం|
డై నిరుపమానమగుతన| మానమువాహనముగాఁగ మదమెలరారన్||
భార. ఉద్యో. ౧ ఆ.

సీ. అర్జుని పైఁగూర్మి నతని నోనేయఁడు

సచరాచరంబయిన జగములెల్ల తే. నొక్కరుఁగడై కండంగినఁ జిక్కవటుచు| దివ్య బాణజాలంబుల దీటుకొలిపి| ప్రాణములు డాపఁడీతనిపాటిదొరలఁ| గానమే రాజ్యములయందుఁ గౌరవేంద్ర|| భా. ఉద్యోగపర్వ. ౮ ఆ.

గీ. బలములచ్చెరువందు నట్లలవు మెరయ। నీసుతుండనిలజుఁ దాకినిశితసాయ।
కములనొప్పించిరథకురంగములనొంచి।సూతునోనేయఁగ్రోధనిస్ఫూర్తినతఁడు.
భార. ద్రో. ४ ఆ.

96 సూ—అగున కనుకనులకు ముజ్జీత్తులు పరంబులగునపుడుకా నాకానలు విభాషనగు.

అపదాద్య సూత్రముచే గాకువకారంబు - వక్ష్యమాణంబౌత్వంబు - కమ్ము - అగుము - అవుము ఔము ॥ కండు - అగుఁడు - అవుఁడు - ఔఁడు ॥ నాఁడు - అనఁడు । కానఁడు - కనఁడు.

వ్యా—ముజ్జు (ముడుజ్జులు) పరంబగునపుడు అగునకు "కా" అదేశంబును జీత్తుపరంబగునపుడు అనునకు 'నా' యును కనునకు 'కాన' యును నాదేశంబులు సూత్రోక్తక్రమంబుననగు. (మూలము) అపదాద్యసూత్రముచే గాకు వకారంబు వక్ష్యమాణంబౌత్వంబు.

వ్యా—అచ్చికపరిచ్ఛేదములోని 27 సూ-మున, అగుధాతుగకారంబునకు వికల్పంబుగా వకారంబును ప్రకృతిపరిచ్ఛేదములోని 103 సూత్రమున. అవునకు బహుళంబుగా, ఔకారంబును నాదేశంబులగునని భావము.

ఉదా—కమ్ము-అగుము. అవుము ఔము॥ కండు-అగుఁడు-అవుఁడు-ఔఁడు నాఁడు-అనఁడు-కానఁడు-కనఁడు॥

వ్యా—'కమ్ము' ఇటఁబ్రకృతసూత్రంబున మధ్యమపురుషైకవచనము పరంబగుచో నగునకు వికల్పంబుగా, 'కా' కారమువచ్చి 'కా + ము' అనియయ్యె 61 సూత్రమున హ్రస్వంబుగలిగి ముత్వంబునకు ద్విత్వంబురాఁగాఁ బైరూపంబేర్పడె. కాదేశము వైభాషికంబగుటంజేసి యభావపక్షంబున 'అగుము' అనురూపంబు. 'అవుము' అచ్చికపరిచ్ఛేదములోని 27 సూత్రమున వత్వంబు. 'ఔము' ప్రకృతపరి-ములోని 103

సూ-న, జాత్వంబు. 'కండు' (ప్రకృతసూత్రమున దుజ్ఞుపరంబగుచో, కాదేశము రాఁగా కా + డు అనియుండు.

61 సూత్రమున హ్రస్వంబురా 'క + డు' అనియుండు. ఇట డువర్ణకంబు జిత్తు గాన జిత్తు బిందుపూర్వంబగు ననుసూత్రమునఁ బూర్ణబిందువు రాఁగ, 'కండు' అని యుండు. సంధిపరిచ్ఛేదములోని 21 సూత్రమునఁ దొలి హ్రస్వంబగుకకారముమీఁద, చేరనున్న యుండదని స్మరించునది.

"నాఁడు" అనుధాతునకు వ్యతిరేకంబున లజిరాఁగ నది జిత్తుగాన, ప్రకృత సూత్రంబున నా దేశంబువికల్పంబుగానయ్యె. ఇట్టే 'కానఁడు' అనుచోటఁ గానా దేశంబునయ్యె.

ఉ. కావున లోకసంక్షయము గన్గొని యొల్లెడ నిర్మలుండవై। నీవును శాంతి యుక్ సమతనిష్ఠ యుఁ మీని గుహాప్రవేశసం। భావనాత్మదర్శనవిభాసివికమ్మని నందదీయ వి। ద్యావచనంబులం జనకుఁడట్టిఁడయై వెలిఁగెంగృతార్థతన్॥ భార. శాంతి. ౭౫౮

97 సూ—నేరుచునకు లిడ్లాట్టులు ముత్తుం బరంబులగునపుడు రుచులకు లోపంబు బహుళంబుగానగు.

నేచెను - నేరిచెను - నేచును - నేరుచును ॥ నేరఁడు - నేరువఁడు.

వ్యా—లిడ్లాట్టులు పరంబగునపుడు నేరుచునకురువర్ణలోపంబును, ముత్తుపరంబగునపుడు (ముదుజ్ఞులును జిత్తులును) చువర్ణలోపంబును బహుళంబుగానగునని క్రియాన్వయము.

ఉదా—నేచెను నేరిచెను-నేచును-నేరుచును-నేరఁడు-నేరువఁడు.

వ్యా—నేచెను. లిట్టు (భూతప్రథమపురుషైకవచనంబు) గాన రేఫలోపంబు. నేరిచెను. 85 సూ-న రేఫోపరియుకారంబునకు నికారంబు. నేరఁడు. ఈసూత్రంబున

(వ్యతిరేకార్థకలజిజీత్తుగావున) చునర్ణలోపంబురాఁగా 20 సూ-న, రేఫోపరియుకారంబున కత్వంబు. నేరువఁడు 88 సూ-న, సిద్ధచకారంబు గావున వకారంబు.

క॥ ద్యూతక్రీడకుఁగొండొక। నేతుంగపటమున నొప్పనిజనంబులు నా చేతిధన మెల్లఁగొని పరి। భూతియొనర్చిన విరక్తిఁ బొడమి వెడలితిన్, భార. విరా ౧ ఆ. లోట్టు గావునఁ బ్రకృతసూత్రమున రేఫలోపంబుగలిగి "నేచుదున్" అనియుండ 108 సూ-న చునులకు, చకారంబాదేశంబయి "నేతున్" అయ్యె.

ద్విపద.— నీతలలందంద నేలపైఁగూల్ప। నేతునే వీక్షింపనిర్జరవైరి. రంగనాథుని రామాయణము.

కం. కాచికొనివచ్చితగనా। నేచినయట్లచటనచట నిలిపితిమునినా।
ధానేటును భంగంబును। నైచిత్తము శోకమునకు నగ్గంబయ్యెన్॥
భార మౌసలప. ౧ ఆ.

"నేచినయట్లు"— ఇటఁ బ్రకృతసూత్రంబులోని నిష్ఠగ్రహణంబు భూతకాలంబునకు నుపలక్షణంబు గావున భూతార్థకంబైనక్త్వవదర్థంబున విధింపఁబడిన నప్రత్యయము పరముగాఁగ రేఫలోపంబయ్యె.

98 సూ.— పోవునకు దుమ్మత్తులు ముజ్జుంబరంబులగునపుడు వులోపంబుంబొద పదలును విభాషనగు.

పోదురు - పోవుదురు - పోఁడు - పోవఁడు - పోవుము ॥ పొదము - పదము - పొమ్ము.

వ్యా— దుమ్మత్తులు పరంబగునపుడు పోవునకు వులోపంబును, ముజ్జుపరంబగునపుడు పొదపదలును సూత్రస్థపదక్రమంబున నాదేశంబులగు.

ఉదా— పోదురు-పోవుదురు-పోఁడు పోవఁడు॥ పోవుము పొదము-పదము పొమ్ము.

"పోదురు" ఇటఁబోవుధాతువుమీఁదిలోట్టునకుఁ బ్రథమమధ్యమపురుషంబులలో నెద్దానిలోనంగాని బహుత్వము వివక్షితముకాఁగా "పోవు + రు" అయ్యె. పిమ్మట (22) సూత్రమున దుగాగమంబును బ్రకృతసూత్రమున వులోపంబును గలిగి పైనినిరూపింపఁబడిన రూపంబయ్యె.

'పోఁడు' పోవునకు వ్యతిరేకార్థమందు (7) సూ-న లజియుప్పతిల్లి లజియుట్టు గావునఁ బ్రకృతసూత్రమున వులోపంబుగలిగిన రూపంబు

"పోదము" పోవునకు ముఙుపరంబగునపుడు పోదాదేశము. కం॥ యదుకుల విద్వేషణుఁడై। మదమునవర్తించు కంసుమర్దించి భవత్సదనంబుఁ జూడవచ్చెనఁ। బోద మీస్యందనముఁ దోనుము బురమున కనఘా॥ భాగ ౧౦ స్కం. పూర్వభా.

కం॥ ఇదె! మాటికిఁ బెనఁగొనియెదుఁ। గోదమాలినవలపు తేఁటికోదమా! చెలిపై నెదమానినయెరపూనుచుఁ। బోదమా! పరికింత మలరుఁ బోదమాటునకుఁ॥

అచ్చతె. ర. అరణ్యకాం

సీ॥ అనిబల్కి కేవునవార్చి యొక్కమ్మడిఁ గదలి యొండొరుమీఱి పోదఁడు పోదఁడు। బలిమిమై బోదువుఁడు పట్టుఁడుకొట్టుఁడం చేత్తెంచిరోషరియమ్మెంచిదిండ్లు॥

అ. తె. రా. యు. కాం

"పదము"—చం॥ ఉడుపతిబారికి స్వేచ్ఛయాఁటయానని పేరుటూమనిఁ।
ముడివడుకంతుసేనలకు మయ్యెలగుట్టయినట్టి యింటురా।
నడఁగక తాపవహ్ని ఘనమై హరిణేక్షణముల్లుపుచ్చితో।
అడఁచినచందమాయెఁ బదమా! యెలదోఁటఁ జరింపకింటికిఁ॥

మను. 3. ఆ.

99 సూ—అగ్గుపోవ్వులకడ వ్రాలకిద్వక్రంబులు పరంబు లగునపుడు యకారంబగు.

వక్ష్యమాణంబైత్వాంబు - అయి - ఐ - అయిరి - ఐరి ॥ పోయి పోయిరి - పోయెను - పోయెడు.

వ్యా—ఇటుఁ దక్షిణసూత్రంబులయందుం బలె సాంస్కృతిక వ్యాకరణంబందలి యథాసంఖ్యసూత్రమ్ము స్మరించి తత్సామర్థ్యంబునఁ గ్రమాన్వయమును జెప్పికొనిన యట్టులుగాక లోకమర్యాద ననుసరించియే ద్వంద్వవిశిష్టార్థముతో ద్వంద్వవిశిష్టార్థమును సమన్వయింపఁజేసికొనవలయును. దేవదత్త యజ్ఞదత్తులు చరస్థిరాస్తులు భాగించుకొనిరి యన్నపుడు క్రమాన్వయము లేక లోకమర్యాద ననుసరించి దేవదత్త యజ్ఞదత్తులుభయులును జరస్థిరాస్తులుభయములను బంచుకొనిరి యన్న యర్థము చెప్పికొనినయట్టులే యిటఁగూడ నగుపోవు లుభయంబులతోడను నివ్వక్రమంబు లుభయంబులు సంబంధించి యగు పోవుధాతువుల యుభయంబుల తుదివర్ణంబులకును నికారవక్రంబు లుభయంబులను పరంబగునపుడు యకారాదేశంబగు. ఇట నికారసాహచర్యంబునఁ దాలుస్థానిక వక్రంబే (ఎ) గ్రహింపంబడును.

(సూత్రాలను) వక్ష్యమాణంబైత్వంబు. (వ్యా) 103 సూత్రమున బహుళంబుగా, ఐకారంబు. ఉదా—ఐ-అయి-అయిరి-ఐరి॥ పోయి-పోయిరి-పోయె-పోయెదు॥ "అయి" (38) సూత్రంబునఁ బూర్వకాలమం దివర్ణకంబు రాఁగా 'అగి, అయి ప్రకృతసూత్రమున నికారము పరమయినందున నంత్యంబగుగకారంబునకు యకారంబు గలిగె. అగు ధాతుగకారంబునకునపదాద్యసూత్రమున వచ్చిన వకారంబును గ్రహింపఁబడియకారంబు గలుగు. 'అయిరి' ఇట అగుధాతువునకు లిట్ప్రథమపురుషబహువచనంబు వివక్షితము గాఁగ 'అగు + రు' అయ్యె. పిదప 17 సూత్రమున నిగాగమంబుగలిగి తత్సమపరిచ్ఛేదములోని 26 సూత్రమున రువర్ణకంబున కిత్వంబు వచ్చినందున 'అగిరి' అయి ప్రకృతసూత్రమున యత్వంబు రాఁగా 'అయిరి' అనిసరూపనిష్పత్తిసిద్ధించె. 103 సూత్రమున బహుళంబుగా నైకారంబు ప్రాప్తించి 'ఐరి' అయ్యెను.

ఇట్లే 'పోయిరి' అనురూపంబు. పోయితివి పోయితిరి ఇత్యాదిరూపంబులు, 17 సూత్రంబున నిగాగమంబును, 18 సూత్ర-నఁ దివర్ణకంబును గలిగి ప్రకృతసూత్రమున యత్వంబురాఁగా నైనరూపంబులు. కొండఱాధునికకవులు 'పోతివి' 'పోతిరి' యిత్యాదిరూపంబులు వర్ణహీనంబుగా తమకబ్బంబులఁ బ్రయోగించెదరు. అయ్యది యతిసాహసంబు.

ఉ. అక్కట మందభాగ్యునకునట్టి తనూభవరత్న మెవ్విధిన్
డక్కు విధాతనిర్దయుఁ డొడంబడునే? కడుమేలివస్తువుల్
పెక్కుదినంబులునిక్క యరిబృందముపిల్చినఁ బోటుబంటనై
యక్కడ కేఁగపోయితి మహారణభూషణుఁ గోలుపోయితిన్.

భార. ద్రోణప, 2 ఆ.

చ. పలుకునెయిట్లు గొంతి విని బమ్మెరపోయితిమింత దిట్టిదం|
బులుగునె మాటలయ్య మఱియుం బుణ్యుఁడు కృష్ణుఁడు కార్యవాదముల్|
వలికెడునట్టివారు తెగఁ జాటిరి ధర్మజవారిరాశికిన్|
జెలిమిగఁ గట్టువాసె మనచేనగుకర్జముచంద మెట్టిదో|| భార- ఉద్యో-4 ఆ.

100 సూ— అగునకువక్రంబుగూడుచో దీర్ఘంబగు.

వక్ష్యమాణంబు ద్విత్వంబు - ఆయెను - అయ్యెను - ఆయెడు- అయ్యెడు.

వ్యా— అగుధాతువు తుదియచ్చునకు సంధివశంబున నెత్వంబుగూడఁగా దక్కిన యచ్చునకు, అనఁగా నాదియగు నకారమునకు దీర్ఘంబగునని భావము.

(మూలము) వక్ష్యమాణంబుద్విత్వంబు. (వ్యా) ప్రకీర్ణకపరిచ్ఛేదములోని 6 సూత్రమున, నాయేలాదులలోనిది గాన మీఁదిహల్లునకు ద్విర్వచనంబు.

ఉదా— ఆయెను. అయ్యెను-ఆయెడు-అయ్యెడు. (ఆయెను, అగుధాతువుపుట్టు డుజునకు 16 సూత్రమున నెనువర్ణకంబుకలిగి యణ్వసంధిచే (అగెను, అయ్యె. ఇపుడు 99 సూ-న యత్వంబును ప్రకృతసూ-న నాద్యచ్చునకు దీర్ఘంబును రాఁగా నిర్దిష్టరూపంబయ్యె: (అయ్యెను, ప్రకీర్ణకపరిచ్ఛేదములోని 6 సూత్రమున యద్విత్వంబును సమాసపరిచ్ఛేదములోని 13 సూత్రమున నాద్యచ్చునకు హ్రస్వంబును గాఁగాఁ బూర్వోక్తరూపంబు

101 పిలుచు మొదలగు వానికి ముత్తు పరంబగునపుడు కడ్రావు బహుళంబుగ లోపించు.

పిలఁడు - పిలువఁడు - పిలుము - పిలువుము - లేచు నకు ముజ్ఞు పరంబగునపుడు చులోపంబగు - లెమ్ము - లెండు ॥ పిలుచు - నిలుచు తలఁచు - ఇత్యాదులు.

వ్యా—పిలుచు ధాతువులోనుగాఁ గల ధాతువుల తుదివర్ణము, ముడుజ్ఞులును, జిత్తులును బరంబగునపుడు లోపించు. ఉదా—పిలఁడు. పిలువఁడు॥ పిలుము-పిలువుము (వ్యా) 'పిలఁడు' ఇటఁ బిలుచునకు వ్యతిరేకంబున 7సూ-న లజ్ప్రత్యయము రాఁగాఁ బ్రకృతసూత్రమునఁ జువర్ణంబులోపించి (20) సూ—న లకారోపరియుకారమునకు నత్వంబుగలిగె. (సూ) లేచునకు ముజ్ఞుపరంబగునపుడు చులోపంబగు, లెమ్ము. లెండు పిలుచు-నిలుచు తలఁగుఇత్యాదులు. (వ్యా) 'లెమ్ము' ఇటలేచునకు మధ్యమపురుషైకవచనంబు వివక్షితమయినపుడు, వువర్ణకంబునకు (29) సూ-న ముపర్ణకంబాదిష్టంబయి ప్రకృతసూత్రంబునఁ జువర్ణలోపంబుకలిగి (61) సూ—న హ్రస్వంబును ముద్విత్వంబు నుబ్రాప్తింపగాసైనరూపంబు. 'లెఁడు' లేచునకు (29) సూ—న లోట్టురువర్ణకంబున కు బహుత్వంబున డుజ్ఞుగలిగి ప్రకృతసూ-నఁ జులోపంబును (61)సూ-న హ్రస్వంబు రాఁగా డుజ్ఞు జిత్తుగాన 'జిత్తుబిందుపూర్వంబగు' నన్న సూత్రమున డువర్ణకంబునకు ముందుఁ బూర్వబిందు వుప్పతిల్లె. సంధిపరిచ్ఛేదములోని (21) సూత్రమున నడితోఁ హ్రస్వంబు మీఁద ఖండబిందువు నిషేధింపఁబడినందువనిటనర్ధానుస్వారము 'వండుఁడు' ఇత్యాదులందుంబలె రాదని యెఱుంగునది.

పిలుము. పిలువుము ఇత్యాదులందుంబలెఁ బిలుఁడు- పిలువుఁడు మొదలగువాని యందును జువర్ణలోపంబు బహుళంబుగాఁ బైసూత్రంబున నయ్యెడును.

కం. పిలుఁడీ! కడయకకర్ణుని! బలవిక్రమశాలి యతఁడు పదిదివసంబుల్ ।
గలనికి రాఁడు నదీసుతు! పలుకులకుంగవలి సచివబంధుయుతము గాన ॥

కం. నిలుఁడునిలుఁడనుచువారలఁ।బోలుపుగఁ జెనకుఁడనుచుఁగూడఁబురికొల్పుచున
త్తులువ తొలివేల్పుఁబైకొని।బలితపుఁబ్రానొకటి మీఁదఁ బడవైచుటయున్॥
ఆ. తె. రా. యు. కాం.

కం. చులుకఁదనంబున విప్రున। కలుకంగాఁదగదు గురుఁడవై యుండుదునం।
చలయక తెలిపితిఁగాకిటు। నిలుమీ! నీరంగము నేత నిజముగ నేనిన్॥
భార. ఉద్యో. ౪ ఆ.

చ. నిలునిలు మెండుఁబోఁగలవు నీ విటువాఁటినఁ జావు దప్పదే।
యలవుఁజలంబుఁబోవిడిచి యాసభ నించుకశంక లేక నీ
పలికినయన్నియున్ మఱచి భంగపుఁజచ్చుట దెచ్చికొంటి పె।
ద్దలు వగఁ బొందఁ నన్నకును దమ్ములకుం బలవంపు గాని నీ? భా. ద్రో. 3 ఆ.

కవిసంశయవిచ్ఛేదము — పరిశిష్ఠ — తరం. కం॥ నిలువుము కొలువుము పిలువుము। గెలువుము విడువుమనఁగాఁదగిన బహుశబ్దం। బులకుం ద్రుతీయువర్ణము। తొలఁగిన దోషంబులేదు తుహినాంశుధరా॥

ఉ. బుద్ధులు చెప్పబెల్ల నట పొవ్విడు మెమ్మెయినైన సౌఖ్యసం।
సిద్ధియొనర్ప నాకు వెడచేసినఁ దాపము రూపుమాపు నా।
వృద్ధియుఁకోరుదేనియవివేకివు నీవని నన్ను నిట్లసం।
బద్ధములైనవాక్యములు పల్కక వే పిలిపింపుకొమ్మరీన్॥ భార. విరా. ౨ ఆ.

వెఱమనకుంగూడ నంత్యవర్ణలోపంబు కవిప్రయోగంబులఁ గానంబడు.

తే. గీ. చెంచునంటికిఁబోయి చెంచెతకుఁ బ్రియము।
చెప్పనమ్మించి తలమీఁదఁజేయివెట్టి॥
వెఱకుమని తన్ముఖంబున నెఱుకు తోని।
గాంచి యాతనితోడ పక్కుంబుఁజేసి॥ కాశీఖండము.

కవిసంశయవిచ్ఛేదాది గ్రంథకర్తల యభిప్రాయమువలె జేసి యూపిలుగా ప్రభృతి గణంబులో నన్నిధాతువులును మువర్ణాంతములే గ్రహింపఁదగినట్లు అర్థంచుననిఁ కొంద

అందురు. కాని బాలవ్యాకరణపుస్తకంబులు కొన్నిటిలోఁ 'దలఁగు'నుమఱికొన్నిటిలోఁ 'దలఁచు'ను ముద్రింపంబడియె.

'తలఁడుతలండ'నిన కతిపయకవుల గద్యంబులయందలి ప్రయోగంబులుమాత్రమర్థ సందర్భమునుబట్టి తలఁగునకు సాధకంబగునుగాని తలఁచునకు సాధకంబుగాఁ గనఁబడు చుండలేదు కాన సుధీమణులు శోధింతురుగాక!! ఇట్లు సూత్రస్థబహుళగ్రహణంబున "స్థితస్యగతిశ్చింతనీయా" యనున్యాయంబు ననుసరించి సత్కవిప్రయోగంబులు సమర్థించుకొనునది. సంధిపరిచ్ఛేదములోని (౧3) సూత్రమునొద్ద "మీరు తలఁడు" అను నుదాహరణవ్యాఖ్యచూడందగు.

102 సూ—లాఁతిచో సహితము కాదేశాదులు కానంబడియెడి.

కావుతను - కాతను ‖ అగుట, కావుట ‖ అగుదును - కావుదును ‖ కానను - కావునను ‖ అనుదును - అనవుదును - నావుదును- ఇత్యాదులెఱుంగునది.

వ్యా—ముదుజ్జులును, జీత్తులును బరంబగునపుడు, అగునకుఁ గాదేశంబును, అనునకు నాదేశంబును, (96)సూ-న విధింపంబడియె. అట్లు ముత్తుపరంబగునప్పుడేకాక 'తను' వర్ణకంమును (26సూ) టవర్ణకంబును (35 సూ) భావలక్షణార్థంబందలి ననువర్ణకంబును, (41 సూ) బరంబగునపుడు అగునకుగాదేశంబును, దునువర్ణకంబు పరంబగునపుడు, అనునకు నాదేశంబును బహుళంబుగానగు. వానికి వుగాగమంబు బహుళంబు. ఉదా. కావుతను. కాతను‖ అగుట కావుట‖ అగుదును-కావుదును‖ కానను-కావునను‖ అనుదును- అనవుదును-నావుదును ఇత్యాదులెఱుంగునది.

"కావుతను" అగుధాతువుమీఁదిలాట్టుదుజ్జునకు (26) సూత్రమున ద్రుతాంతంబయినతవర్ణంబు రాఁగాఁ బ్రకృతసూత్రంబునఁగాదేశంబగుచో వుగాగమంబు బాహుళకంబుగాఁ గలుగఁ బైనిర్దిష్టరూపంబయ్యె. 'కాతను' వుగాగమాభావమందు రూపంబు,

ఉ. ఉల్లమునందు నక్కటికమూనుట మీకులముం గంటివం|
జల్లన మేలమాడునచలాత్మజమాటను లేతనవ్వు సం
ధిల్లఁ గిరీటిఁ బాశుపతదివ్యశరాఢ్యునిఁ జేయుశాంబరీ|
ధిల్లుఁడు కృష్ణరాయల కభీష్టశుభప్రతిపాది గావుతన్॥

మను. ౧ ఆ.

శా॥ శ్రీతోఁ బుట్టి సుధామయూఖుఁడమృతశ్రీతోఁ జెన్నొందుపుష్పంబు తో|
భ్రాతారుణ్యము వెలర్పఁగా ముద్దుచుపంపా హేమకూటాశ్రయ|
ఖ్యాతబ్రహ్మము ప్రోచుఁగావుత! విరూపాక్షాహ్వయంబౌ కవీ|
టీతిమ్మప్రభు వేంకటాద్రిహృదయాటీకంబు లోకంబులన్॥ రాఘ ౧ ఆ.

తే. గీ. ఉపనిషత్తులు చోటులై యోలగింపఁ | బుండరీకాసనమున, గూర్చుండి మదికి| నింపు వేడుక వీణవాయించుచెలువ|నలువరాణి మదాత్మలో వెలయుఁగాత॥ మను ౧ ఆ. గీ. "అఖిలభూతములకు నానందమగు గాత"—మార్కం. ౨ ఆ.

ఇయ్యవి యాశీరర్థమందుఁ దదర్థక్రియలకు ననుప్రయుక్తంబగునందురు. 'కావుతన్' అనునది ముఖ్యక్రియగాఁగూడఁ బ్రయోగింపఁబడందగు. కావుననే మొదటనుదాహరింపఁబడిన మనుచరిత్రపద్యంబులో "శుభప్రతిపాదిగావుతన్" అని కేవలస్వతంత్రక్రియగానే యాంధ్రకవితాపితామహాదులు ప్రయోగించియున్నారు. క్రియాపరిచ్ఛేదములోని (26) సూత్రములో 'డుజ్' ప్రత్యాహారంబు గ్రహించిన సామర్థ్యంబునంజేసి సమస్తపురుషవచనంబులందును నెడుతవర్ణంబులు ఘంటాపథంబుగా నుండనొప్పు. కాన (1) అతండు శుభప్రతిపాది గావుతన్ (2) వారు శుభప్రతిపాదులు గావుతన్ (3) నీవు శుభప్రతిపాదివి గావుతన్ (4) మీరలు శుభప్రపాదులరు గావుతన్ (5) నేను శుభప్రతిపాదిని గావుతన్ (6) మేము శుభప్రతిపాదులము గావుతన్॥ అనినపురుషవచనంబులన్నిటికిని భేదంబులేక యప్రతిహతంబుగా, 'కావుతన్' అనుతనంతక్రియసమన్వయించును. ఇట్లే (1) యతఁడేలుతన్ (2) వార లేలుతన్ (3) నీ వేలుతన్ (4) మీరేలుతన్ (5) నే నేలుతన్ (6) మే మేలుతన్॥ ఇత్యాదిస్థలంబులందు 'ఏలుతన్' ఇత్యాదితనాద్యంతాదిక్రియలు పూర్వోక్తస్థలంబులందును, 'గావుతన్' అను

తనంత క్రియవోలె సర్వపురుషవచనంబులతో సామానాధికరణ్యంబు సమకూరఁగా వి జృంభించుచుండుండదగు. పురుషవచనంబుల భేదంబును దెలియంజేయునట్టి వేర్వేఱుప్ర త్యయంబుల నొందక యన్నిటియందును సమానాకారంబైన "ఏలుతణ్" ఇత్యాదిశబ్దం బుల యర్థంబునకు యుష్మదస్మదాదిశబ్దార్థంబులతోడి సంబంధము లోకవిరుద్ధంబని శం కింతులేని సావధానచిత్తంబునఁజిత్తగింపుఁడు. సంస్కృతభాషలోఁగూడ సమానప్రత్య యాంతవయిన శబ్దంబులయర్థంబులకు యుష్మదస్మదాది శబ్దార్థంబులతోడి సంబంధము గానంబడుచుండు. అయ్యది నిదర్శనంబుగా నిచ్చటఁ బ్రదర్శింపఁబడును.

తేన విద్వతా భూయతామ్ = సవిద్వాణ్ భవతు.

త్వయా ,, ,, = త్వంవిద్వాన్ భవ.

మయా ,, ,, = అహంవిద్వాణ్ భవాని.

తైర్విద్వద్భిర్భూయతామ్ = తే విద్వాంసో భవంతు.

యుష్మాభిః ,, ,, = యూయంవిద్వాంసోభవత.

అస్మాభిః ,, ,, = వయంవిద్వాంసోభవామ.

ఇత్యాదుల "భూయతామ్" ఇత్యాద్యనేకశబ్దంబులయర్థంబులకే పైనింజూపిన విధంబున యుష్మదస్మదాది శబ్దార్థంబులు కర్తలుగా సంబంధించుట కరతలామలకంబై కానఁబడుచున్నది. ఇంకను విశేషం బేమనఁగా భాషాపరిపాటింజేసిసంస్కృతభాషలో నకర్మకధాతువులయందే యిట్టిరూపంబులు కనంబడును. మఱియుఁ దిజ్ప్రత్యయంబు కర్త్రర్థమందు రాక భావార్థమందు వచ్చినందునఁ దాదృశతిజంతము, స్వార్థంబును జెప్పు నట్టి యవసరంబునఁ బ్రథమాంతపదంబునకు నర్థంబైనకర్తను నాకాంక్షింపనందున భాషా శైలింజేసి "కర్తృకరణయోస్తృతీయా" అనుసూత్రంబునఁ గర్తతృతీయాంతమై యుండు ను. ప్రకృతంబుననో, యాంధ్రభాషామర్యాద ననుసరించి సకర్మకంబులును నకర్మకంబు లునైనయుభయవిధధాతువులకు నాశీరాద్యర్థంబులు విషయంబగుచోఁ గర్త్రాద్యర్థమందు దుజ్బువిధింపఁబడినందునసట్టిదుజ్బునకాదేశంబైన తనాదివర్ణకంబు ప్రథమాంతపదంబునబో ధింపఁదగు కర్త్రాదికము నాకాంక్షించుచుంటంజేసియిట్టిస్థలంబులందుఁ గర్త ప్రథమాంతము లోనుండును. ఇట్టులు సంస్కృతాంధ్రభాషలలోఁ గర్తృవాచకంబులైన యుష్మదస్మ దాదిశబ్దంబులుభిన్న భిన్న విభక్తులలోనున్నను దదర్థంబులుమాత్ర మేకవిధతిజంతమ్మునలతోఁ

కర్తలుగా నన్వయించుచున్నందున సాదృశ్యము స్పష్టమగుచున్నది. సంస్కృతభాషలో గూడ ఫలితార్థములో యుష్మదాదిపదంబులు ప్రథమాంతములుగానే యన్వయించుచుంట చూపఁబడ్డది కావునఁ బూర్వోక్తదృష్టాంతానుసారంబున, 'జేయునది' మొదలగు విధ్యర్థకక్రియలును దనాద్యంబులై యాశీరాద్యర్థకక్రియలును నాంధ్రభాషామర్యాదం జేసి యఖిలపురుషవచనంబులతోడ నన్వయించుట యబ్బురంబుగాదనియెఱుంగునది. లోట్టు డుజ్జున కెడుతవర్ణంబులు విధించిన (26) సూత్రము సామాన్యసూత్రమనియు, లోట్టు మధ్యమపురుషంబునకు ముడుజ్జులు విధించిన (29) సూత్రము విశేషసూత్రమనియు నెంచి మధ్యమపురుషములో మాత్ర మేకత్వబహుత్వములందుఁ గ్రమంబుగా ముడుజ్జులు గలుగును గాని (26) సూత్రమునఁ దనాదివర్ణకములు గలుగనేరవని కొందఱు శంకింతురు. అయ్యది ప్రమాదమూలకంబు. అట్లయ్యేనేని డుజున కెడుతవర్ణంబులని ప్రత్యాహారంబు గ్రహించి తత్సామర్థ్యమును సూచించునట్టి గ్రంథకర్తతాత్పర్యంబునకు విరోధంబు సంభవించు. ఇదియునుంగాక యింకొకవిశేషంబు గలదు. (27) సూత్రము లోట్టునవిధ్యర్థంబు విషయంబగుచో సర్వపురుషవచనంబులయందును నదిశబ్దంబును విధించుచున్నదిగదా!! కావునయ్యది వ్యాపకంబుగాన సామాన్యసూత్రము గావలయును. (29) సూత్రమన్ననో, లోట్టులో నేకదేశంబగు మధ్యమపురుషంబులకు ముడుజులను విధించుచు వ్యాప్యంబయినందున విశేషసూత్రము కాకతీరదు. ఇట్లు పరస్పరంబును సామాన్యవిశేషభావంబు స్పష్టపడఁగా సమీపవర్తియైన (27) సూత్రంబును ననంతరన్యాయంబున (29) సూత్రమున బాధించును గాని (27) సూత్రమును దాఁటి దూరవర్తియైన (26) సూత్రార్థము నెట్లు బాధింపఁజాలును?

కాఁబట్టి (26) (29) సూత్రంబులకుఁ బరస్పరంబును బాధ్యబాధకభావకల్పనంబు సమంజసముగాఁ గనఁబడదు. వాస్తవంబును బరిశీలింపఁగా సమీపవర్తియైన (27) సూత్రమును సయితము (29) సూత్రము బాధింపదనియే గ్రంథకర్తతాత్పర్యమయినట్టులు ధ్వనించుచున్నది. ఏలయనఁగా (27) సూత్రమునొద్ద "వానికి నీవు బాసటయయియుండునది" యని మధ్యమపురుషైకవచనస్థలంబున నదిశబ్దంబు సంభవించుననుటకు నుదాహరణమీఁబడినది. పైనిం జూపినవిధంబున నిట్టిస్థలంబునందు విశేషవిధియైన (29) సూత్రమున మధ్యమపురుషంబునందు ముడువర్ణకంబు రాఁగా "నీవు బాసటయయి యుండుము" మని యుండందగును గాని యిచ్చట నదిశబ్దంబు విధ్యర్థమందు సంభవించి

పూర్వోక్తంబులయిన యుదాహరణవాక్యములెట్లు సాధువులు కాంజాలును? కాన (27) (29) సూత్రములకు నయితము బాధ్యబాధకభావంబు లేకుంట గ్రంథకర్తృభావంబయినట్లు స్పష్టపడుచున్నది. ఇట్లు (29) సూత్రంబున (27) సూత్రకార్యంబునకే భంగంబు సంప్రాప్తింపనిస్థితిలో దూరస్థితంబైన (26) సూత్రకార్యంబునకు భంగమ్ము సంభవించునన్న పూర్వపక్షోక్తి పృష్ఠతాడనంబున దంతభంగంబు సంభవించునన్నలోకోక్తి వంటిదియై మిగుల హాస్యాస్పదంబగును గాని వేఱొండు కాదు. శంకాకారులమతంబున నైతము "నీవు శుభప్రీతిపాదివి గావుత" "మీరు శుభప్రీతిపాదులరు గావుత" అనిన యిట్టి మధ్యమపురుషస్థలంబులందుం దనంతమయిన యగు ధాతువు సాధువనక తీరదు. కాంబట్టి సర్వపురుషవచనంబులయందును నాశీరాద్యర్థవిషయంబున దుప్రత్యాంతమయిన యెడుతవర్ణంబులును, విధ్యర్థవిషయంబున నదిశబ్దంబును నిరాంతకముగాం బ్రవర్తిల్లచ్చును. ఈయర్థమే చిన్నయసూరివిరచితమైన శబ్దలక్షణసంగ్రహమందలి క్రియాపరిచ్ఛేదములో —

(53) సూ — తవర్ణకం బాశీస్సులందు సర్వవచనంబుల కగు.

(54) ఎడువర్ణకంబొండెనగు.

అనునీసూత్రంబులందు స్పష్టముగా వివరింపంబడినది. ఒకవేళను శంకాకారులు పూర్వకవిప్రయోగంబులోం బ్రథమపురుషక్రియలయందుంబలె మధ్యమపురుషక్రియలయందు నెడుతవర్ణంబులు గానంబడవందురేని యట్టి గట్టిప్రశ్నం బుత్తమపురుషంబునకును సదా సాధారణంబై సంబంధించుంగావున నప్పుడు (26) సూత్రమందలిదుటు ప్రత్యాహారగ్రహణంబు మీఁదుమిక్కిలి వ్యర్థంబై మఱింతసామర్థ్యంబుగలదయ్యెడిని. కాన నింక విస్తరంబుతోం జాలును. కవిప్రయోగంబులు గనుంగొనంజాలని స్వదౌర్బల్యదోషంబును శాస్త్రంబునం దారోపించుట యుక్తంబుగాదు గావున నిబ్బహుశాంత్రోక్తిమయప్రపంచంబునం బండితపుంగవులు పరమశ్రద్ధాపూర్వకంబుగాం గవిప్రయోగంబులు గవేషింతురుగాక!? ఇట్లు పైనిం జూపిన యీశాస్త్రంబు లప్రతిహతంబైన యీశాస్త్రంబులై పరిఢవిల్లుచుండంగా నయ్యవి గ్రహించిన యుత్తమపురుషుండు నానార్థదాయకంబై హృద్యంబగుపద్యంబును గేవల మధ్యమపురుషార్థంబునుమాత్రమే యీంజాలి యాకారాంతబగునట్టి క్రియతో విక్రియనొందింపక, సమస్తపురుషార్థసాధనంబున బద్ధకంకణంబయి నాంతంబగునట్టి సత్త్రాశయక్రియతో సత్క్రియనొనరింపసాహసింపండుసని యెన్నుకొని మద్విరచితంబైన బాల్యముక్తావళియందలి పద్యంబు

నట్టు లనవద్యంబుగావించితి. పండితులు దీనిం బరిశీలింపఁగాఁ బ్రార్థితులు. శా. శ్రీజార్జి ధ్రువసార్వభౌమ! కరుణాసింధూ! విశేంబాయక| వ్యాజప్రేమఁబితామహీమణియొనర్పం జాలె రాజ్యంబు ము| న్నోజశ్యాలియుఁ దండ్రిమిత్రతకు నుద్యోగించి భాసిల్లె నా| యాజాడన్ ద్విజరాజసంస్ఫురణ దీర్ఘాయుండవై యేలుతన్||

చ|| బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణ సరస్సరస్వతీ|
సహిత మహామహీభరమజస్ర సహస్రఫణాళిఁదాల్చి దు|
స్నహితరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్యయైన య|
య్యహిపతి దుష్కృతాంతకుఁడనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్||

భార. ఆది. ౧ ఆ.

ఉ|| దేవమనుష్యలోకములఁ ద్రిమ్మరుచు న్విపులప్రతాపప|
భావితశక్తిశౌర్యులు నపారవిషోత్కటకోపవిస్ఫుర|
త్పావకతాపితాఖిలవిపక్షులునైన మహానుభావులై
రావతకోటిఘోరఫణిరాజులు మాకుఁ బ్రసన్నులయ్యెడున్|

భార. ఆది. ౧ ఆశ్వా

పైపద్యంబులలోఁ గ్రమంబుగా నేకవచన బహువచనంబుల భేదంబులేక యాశీరాద్యర్థంబున నెడువర్ణకంబు ప్రయోగించుట కానంబడియెడి. ఇట్లు తద్వర్ణకంబును నిరాతంబుగాఁ బురుషవచనభేదంబు నెంచక యుపయోగింపందగు.

'అగుట, కావుట'—ఇట (35) సూ—న భావార్థంబున నగు ధాతువునకు టవర్ణకము రాఁగాఁ బ్రకృతి సూ—న బహుళంబుగాఁ గా దేశవు గాగమమ్ములు సిద్ధించి పైరూపంబులయ్యె. 'అగుడును' కావుడును'—(42) సూత్రమున నానంతర్యార్థమున 'నగు' నకు డునువర్ణకంబునందుఁ బ్రకృతిసూత్రమునఁగా దేశవు గాగమంబులు బహుళంబులు. 'కానను, కావునను'—అగుధాతువునకు (41) సూ—న భావలక్షణంబున నైన 'న' వర్ణకంబు పరమగుచోఁ బ్రస్తుతవిధిని కాదేశమును విభాషగా వుగాగమంబును నయ్యె. 'వాఁడు రమ్మనినఁబోయితిని'—ఇత్యాది భావలక్షణార్థకనవర్ణకస్థలంబులందు వాఁడురమ్మనెను. కానఁబోయితిని.' అని పర్యవసన్నార్థము చెప్పఁదగియుంటంజేసి

'కానన్, కావునన్' అనునవి యంబులు భావలక్షణార్థకసమర్థకాంతమ్ములని రూపింపఁగునది. 'ఇయ్యవి ప్రయోగించినప్రదేశంబులందుఁ పూర్వోక్తార్థంబులకుఁ గార్యకారణ భావంబు ఫలితార్థంబుగాఁ దోఁచుచుండు. (1) 'అనుడును(2) అనవుడును (3) నావుడును'—అనుధాతువునకు (42) సూ—న డుమువర్ణకంబు. (2)న రూపమందు బాహుళకంబునంజేసి వుగాగమంబును, ధాతునకారోపరియుకారంబును కత్వంబునయ్యె. (3) న రూపమందు నాదేశవుగాగమంబులు.

103 సూ—ఆచ్ఛికంబు లందయియవులకు వ్రకతమంబులు బహుళంబుగానగు.

అయిదు - ఐదు ॥ అయిరేని ॥ ఐరేని ॥ అవుడు - ఔడు ॥ గవుసెన - గౌసెను.

వ్యా—అచ్చతెలుఁగుమాటలయందున్న 'అయి' అనుశబ్దస్వరూపమ్మునకు ఐకారంబును 'అవు' అనుదానికి ఔకారంబును బహుళంబుగానాదేశంబులగునని యర్థము.

ఉదా—అయిదు-ఐదు॥ అయిరేని-ఐరేని॥ అవుడు-ఔడు॥ గవుసెన గౌసెన॥ (వ్యా) అవుడు-ఔడు. (పెదవిక్రిందిచోటు) గౌసెన—(వీణె మొదలగువానిమీఁది యొఱ) ఉ॥ కట్టిననీలిదిండ్లు సెలకట్టియవిండ్లును విండ్లగౌసెనల్। చుట్టినొసళ్ళపైనిడిన జొంజుఱుపల్లసిగల్గటీతటిం। బెట్టినమోటకత్తులును మేనులఁగార్కొనుకప్పులేర్చిచేఁ। బట్టినవేఁటయమ్ములును బాగగువాగరికల్ వహోగ్యనుల్॥ మను. ౪ ఆశ్వా.

104 సూ—కలుగున కస్వర్థంబునందు లట్టుపరంబగునపుడు కలయగు.

ప్ర - కలఁడు - కలరు - కలదు -కలవు ॥ మ - కలవు - కలరు ॥ ఉ - కలను - కలము.

వ్యా— అస్త్యర్థంబునందు అనఁగా ఉన్కికరణార్థంబైన "అసభువి" అనిన ధాతు పాఠములోని యసధాతువునకు. అగుట, ఉండుట, అనునవి యర్థములగు. లోకములో "అస్తి" అను సంస్కృతశబ్దంబునకు కలదు. (లేక) ఉన్నది అనియు "నాస్తి" అను దానికి "లేదు" అనియు నర్థము బాలగోపాలము ప్రసిద్ధములుగదా!! ఈయర్థము లందు కలుగుధాతువు సదా యకర్మకంబగును. పైనిం జెప్పిన యకర్మకార్థములందలికలు గు ధాతువునకు వర్తమానార్థకలకారము పరమయ్యేనేని "కల" అనెడి యాదేశంబగును ఉదా— (కలఁడు' ఇచ్చట వర్తమానకాలము వివక్షింపఁబడినపుడు మొదట (కలుగు + ల, ఇట్లుండె. ఏకత్వము భావింపఁబడినపుడు, ౧ సూ—ముచేత "కలుగు + డు" అని కాఁగాఁ బ్రకృతసూత్రమున (అస్త్యర్థమైనందున) కలాదేశము కలిగి "కలఁడు" అనిన రూపంబు సిద్ధించె. ఇట్లు కలదు (ప్ర-బ కలదు (అమహద-ఏ) కలవు (అమహద-బ); కలవు (మధ్య-ఏ) కలరు (మ-బ) కలను (ఉత్త-ఏ) కలము (ఉత్త-బ) ఇత్యాదులందూహ్యంబు. ఇందులకుఁ గవిప్రయోగంబులు, తే. గీ. మానినాథ! కుటుంబజంబాలపటల! మగ్నమా ద్యశ గృహమేధిమండలంబు! నుద్ధరింపంగనౌషధ మొండుగలదె! యుష్మదంఘ్రిరజోలే శమొకటి దక్క|| మను. ఆ. ౧ (కలదె = ఉన్నదా?) ఉ|| ఓ సరసీరుహాక్షి! వినవోరతిఁ గొంగట నీవుచేర్చునిం! పాసురభర్తకైనఁ గలదా? వలదంచుఁ బెనంగనేమి సన్న్యాసినె యొక్కతేత హతహా మసపొగ్గదుక్కేనిపైననా| శ్వాసితదుఃఖితే మనసి పర్వము సహ్యమన్న నెఱుంగవే|| మను. ఆ. ౩ గీ|| ఇట్టివిక్రమంబు నిట్టిసామర్థ్యంబుఁగలదె? యొరులకిజ్జగం బునందు భార. ఆది. ౬ ఆ. కలుగుసనకు ఓపుట అనునర్థముగలదు; అది యస్త్యర్థము గామిన్నను కలాదేశంబు గానంబడియెడి. తే. గీ. సింహకవచంబు దొడిగినఁ జెనఁటికిసు కృ| గంధగజ గంధమునకును గలదె? నిలువ|| హరి ఉ. ౬ ఆ. (నిలువఁగలదె? నిలువనో వునా?) పొందుట యర్థమిచ్చినపుడు ఆస్తిశబ్దార్థము కానందునఁ గలుగునకుఁ గలాదేశం బురాదయ్యె. ఆ. గీ. జనులనతిని జనుల సతతంబుఁబూజింపు| మన్నదానమునధరామ రేంద్ర| వరులఁదనుపుమఖిలనసుమతిప్రజకెల్ల| గరుణఁ గలుగుమమ్మ కమలనేత్రి? భా ర. అది ౯ ఆ. (పొందు)

105 సూ— త్రర్థంబు నం గలాదేశంబు విభాషనగు.

ఎడియెడులకు లోపంబిటనిత్యంబు - కలవాఁడు - కలుగువాఁడు.

వ్యా—"ణ్వుల్ తృచౌ" [అ 3 పా ౧ సూ ౧33] అనుసూత్రంబునఁ గర్త్రర్థమందుఁ వృచ్ప్రత్యయంబు ధాతువుకంటె సంస్కృతవ్యాకరణంబున విధింపఁబడియె. కాన, తద్ధంబునందుత్పన్నకార్థమందు అనఁగాఁ గర్త్రర్థమందుఁ గలుగుధాతువునకుఁ గలాదేశంబు వికల్పము గానగును. తృవర్ణకార్థకములైన యెడియెడువర్ణకంబులు [౪౪ సూ] లడ్వర్ణకంబుకంటె నన్యంబులైనందునఁ బూర్వసూత్రమునఁ గలాదేశము ప్రాప్తింప కపోఁగా నీసూత్రముచేత వైభాషికంబుగా విధింపఁబడియె. కాన నిది యప్రాప్తవిభాషయని యెఱుంగునది.

ఉదా—కలవాఁడు. ఇటఁగలుగుధాతువుకంటెఁ గర్త్రర్థమందుఁబ్రకృతసూత్రమునఁ గలాదేశమ్మును, సమాసపరిచ్ఛేదములోనితొమ్మిదవసూత్రమున ననుప్రయుక్తమైన తచ్ఛబ్దంబును, ౪౫ వ సూత్రమున నెడియెడువర్ణకంబునకు లోపంబు బాహుళకంబుగాన నిట నట్ప్రత్యయంబులకు నిత్యలోపంబును [వాఁడు] రాఁగాఁ బైరూపంబు సిద్ధించె. వైభాషికంబు గావునఁ గలాదేశంబుపక్షంబున రాక 'కలుగువాఁడు' అని రూపాంతరంబు. "కలవాఁడు" ఇత్యాదులందని కలశబ్దంబు కలజే వర్ణకంబు రానందున దీనిమీది తచ్ఛబ్దవకారంబునకు వండఁగలాఁడు, ఇకాఁగలాఁడు, త్యాదులందుంబలె (క్రియా పరి) 117 సూత్రంబున వైభాషికలోపంబు రాదని తెలియునది. మఱియు కలవాఁడు, కలవారు, ఇట్టివారు, ఈశబ్దంబులందు దీర్ఘాంతమైన తచ్ఛబ్దవకారంబునకు సర్వంబునకును లుక్కు (సర్వలోపము) కవిప్రయోగంబులఁ గానంబడియెడి.

క॥ అలయక యేఁడులుగడుఁ జె। క్కులుజీవించుట నరగ లుగుటయుంగడువృద్ధుల లక్షణమేజ్ఞానము । గలఁడేనియుఁ బాలుఁడైనఁ గడువృద్ధుమహీశ॥ అరణ్య. భార 3 ఆ. (కలఁడేని-కలవాఁడేని)

క॥ సమరథుఁడు బిరుదులక్ష్మణ। కుమారుఁడుంగదిసి మొనలుగోల్తలఁజేయన్। మిము నెల్లనుపఁ భుజగ। ధ్వజుమనమును గలఁడు గొనఁడగా తులనధిపా॥ భార. ఉద్యో 4 ఆ. (కలఁడు-కలవాఁడు) ఆ॥ చను నెనీకునిట్టి సాహసక్రియఁజేయు। నెల్లవారికంటె

నెఱుకగలవు। గరుభుజుండనాకుఁ గూర్తేనినేయఁగ। వయ్యుయిట్టి చెయ్యువలనఘయింక॥ భార. అర. 3 ఆ. (కలవు-కలవాఁడవు, ఇట వాకారడకారంబులు రెండునులోపించె)

ఆ॥ జంటపన్నిదంబు చఱచితిమట్లుగా। ననినబాములెల్ల ననయమిదియుఁ। దల్లి పంచెనేనధర్మంబునేయంగఁ। దగునె యెఱుకకలరె మగువలెందు॥ భార. ఆది. ౨ ఆ.

క॥ అమితంబగునీతపము గా। హిమమెఱుఁగక యిట్లుచేసెనిది దీనిసహిం। పుము మత్తైన్యంబునిరో। గముగా-పుమ యెఱుకకలరెతెరుణులుధరణిక॥ భార. అర. 3 ఆ.

శా॥ ద్యూతవ్యాముజమునక సభాంగణములో దుర్యోధనుండట్లు దు। ర్నీతిం గూడి యొనర్చినట్టి యఘముల్ నిష్క్రాంప ధైర్యోన్నమ। చ్చేతస్సారుఁడవైన నీకొకనికిం జెల్లెక సహింపంగవి। ఖ్యాతక్షాంతులులేరె ధార్మికులు నిక్కంబిట్టిరే యెవ్వరుక. భార. అరణ్య ౪ ఆశ్వా. [ఇట్టిరే-ఇట్టివారే]

106 సూ—అస్త్యర్థంబునకు లజిమికనివడి, వర్ణకంబులు పరంబులగునపుడు లేయగు,

ప్ర - లేఁడు - లేరు - లేదు - లేవు ॥ మ - లేవు లేరు ॥ ఉ- లేను - లేము ॥ లేమి - లేక - లేని - లేవడి.

వ్యా—లజి [వ్యతిరేకార్థకము ౭ సూ] మి [వ్యతిరేకభావము 3౭ సూ] క [వ్యతిరేకక్త్వార్థకము] ని [వ్యతిరేకతృవర్ణకార్థకము ౪౭ సూ] వడి [కృదంత ౨౨ సూ] ప్రత్యయంబులు పరమైనచో నస్తిధాతువునకు వాంధ్రభాషలో సమానమయిన కలుగు ధాతువునకు 'లే, శబ్దము సర్వాదేశమగును. ఉ. ప్ర. లేఁడు. లేరు. లేదు లేవు॥ మ. లేవు. లేరు. ఉత్త. లేను. లేము. లేమి. లేక లేని-లేవడి. కలుగుధాతువునకు వ్యతిరేకార్థకమునలజివర్ణకము పరమగుచో 'లే, ఆదేశంబును అలకారమునకు ఉత్తమ పురుషబహుత్వవివక్షయందు ముపర్ణకంబును రాఁగా"లేము" అయ్యె. ఇట [క్రియాప] ౬౧ సూత్రిముచేత "లే" కిహ్రస్వమును ముపర్ణకమునకు మాముడియు రాదు. ఆసూత్ర

ములోనిముజ్ఞుశబ్దముచేతడుఙ్ సాహచర్యమునంజేసిమధ్యమపురుషమువర్ణకమే గ్రహింపఁబడును. పైయుదాహరణమందలి మువర్ణకముత్తమపురుషసంబంధిగాన ౬౧ సూత్రము ప్రవర్తింపదు. తక్కిన యుదాహరణములు కరతలామలకసులభంబులుగాన లేమిలేవడిశబ్దంబులుమాత్రమే కవిప్రయోగంబులఁ బ్రదర్శింపఁబడును. "క॥ గురులకుభక్తుఁడు దాతఁడు। కరుణగలఁడు శౌర్యధైర్యగాంభీర్యధురంధరుఁడు మొగమోటమునాసురవరపాపునిలేమికోర్వవచ్చునె చెప్పఁడా" భార. ద్రో. ౫ఆ (లేమి=కలుగమి) వ॥ "తొలంగఁద్రోయరానిలేమికి మదినోర్చుపాయంబులేమికిం గొంతచింతించి" విక్ర. ౫ఆ (లేమి=దారిద్ర్యము) "సీ॥ నిదురలేవడిఁగెంపు సెరయుకన్గవతోడఁ బోడిపోడిమైన మేపూఁతతోడ" రసి. ౫ఆ. "మ॥ లేవడిం। బడియుండదగదంచుసత్వగరిమన్ మధ్యంబుగన్పట్టఁగా" చంద్రా ౧ఆ "లేవడియెంతేనిజీవనంబు" వై ౧ ఆ. "ఉ॥ లేవడియైనభుక్తిగొని లేవడిగంబడదాఁకకొంతయున్" పాండు. ౪ఆ.

107 సూ—వ్యతిరేకంబునందు వలచునకొల్ల విభాషనగు.

ప్ర-ఒల్లఁడు-ఒల్లరు-ఒల్లదు-ఒల్లవు॥మ-ఒల్లవు-ఒల్లరు॥ఉ-ఒల్లను-ఒల్లము॥ ఒల్లమి - ఒల్లక - ఒల్లని॥ పక్షంబున వలవఁడిత్యాది॥ ఒల్లమికొల్లఁ బాటని ప్రయోగంబులుం గానంబడియెడి.

వ్యా—వలచుధాతువకర్మకమైనపుడు పరిమళించుట, సకర్మకమైనపుడుకోరుట కామించుట అని యర్థభేదంబులుగలది. ఈసూత్రమున సకర్మకార్థకమైన "వలచున"కే వ్యతిరేకార్థమందు వికల్పముగా, ఒల్లాదేశము విధింపఁబడియె: పైయుదాహరణములన్నియు 'వలచు' నకు వ్యతిరేకార్థమందు, అనఁగాఁ గోరకుండుట కామింపకుండుట అను నర్థములందు నైనవని తెలిసికొనునది. ఒల్లఁడు (కామింపఁడు) ఈరీతిగా నర్థమూహించునది. పక్షంబున వలవఁడు (కామింపఁడు) ప్ర. బ. వలవరు. అ. మ. ప్ర. వలవదు. అగు ప్ర. బ. వలవవు. ఇత్యాది ఒల్లమి. పక్షంబున వలవమి. మేలిమి + కూడుగూరలుఇత్యాదులందు "మి" వర్ణమును, సుఖము + పాటు ఇత్యాదులందు మువర్ణమును వృత్తియందు లోపించి "మేలికూడుగూరలు" "సుఖపాటు" ఇత్యాదులైనట్టులు

ఒల్లమి + పాటు అనుదానిలో నంత్యవర్ణము లోపించి "ఒల్లఁబాటు" అగును. ఇట లుప్త శేషంబునకు పుగాగమంబువచ్చుట విశేషంబు. ఇది తలఁబ్రాల్వాడులలోఁ బోలిం పఁబడ్డది. (చూ. సంధిప. సూ ౨౬) ఉ॥ ఒల్లరు రాజదేవులును నొడ్డులురాచినచంద నంబుమే। నెల్లఁ జెమర్పఁగా నకట! యేను శ్రీమంపడి నిల్చినిల్చి యుల్లల సమార్గనం బొనరునట్లుగ నెట్టులకేనిరాచిమి। తల్లికిభక్తిఁ బెట్టెడువిధంబునఁ బెట్టుదు; బ్రిహ్మఁ దిట్టుదుర॥ భార. విరా. ౨ఆ. ఉ॥ భాగ్యము గాదె నీచరణపద్మము లెప్పుడుఁ జేరి కొల్వఁగా। యోగ్యతగల్గెనేని ననునొక్కని నొల్లవొ కామసౌఖ్యవై। భాగ్యము నీమ నంబునఁ జిరంబొ నిజంబెఱుఁగంగఁజెప్పు సౌభాగ్యము గుందునే మగలపై నొకయించుక దృష్టినిల్పినఁ॥ విరా. ౨ఆ. ఉ॥ ఒక్కొకవేళఁ బద్మముఖులొల్లమిసేయుదురొక్కవేళ బె న్మక్కువనాదరింతురు క్షణక్షణముల్ జనరాజచిత్తముల్ । పక్కనవేసరంజ నదుపాయములందగు నిచ్చకంబులం। జక్కఁగఁజేసి డాసిపతిచిత్తముపట్టి సుఖింపఁగాఁ దగుఁ॥ మను. ౩ ఆ. గీ॥ఎవ్వరికిఁగాఁగఁ గనకజీము వెల్లసుఖము। గోరకము వారలందఱుపి రెవచ్చి ప్రాణములునర్థములునొల్లఁబాటుచేసి కయ్యమునఁ జావనఱుమటగంటిగాదె పశ్ర, ఆ. ౧ (ఇట నొల్లమియొక్కయర్థముకంటె విశేషంబుగలదు. ఒల్లమి=అపేక్ష లేమి; ఒల్లఁబాటు = ఆపేక్షింపఁబడనిది అని కర్మార్థము)

108 సూ—చువర్ణంబుతోడ దుగ్దకారంబు తకారంబగు.

పిలుతురు - పిలుతురు - అడఁతురు - కడతురు - చింతురు పెంతురు - పచింతురు - వచింతురు॥ చేతురు - కోతురిత్యాదుల సాధువులని యెఱుంగునది.

వ్యా—నిలుచుధాతువుకంటెఁ దద్ధర్మాదికాలప్రథమపురుష బహువచనంబు వివక్షింపఁబడి లాట్టునకు రువర్ణకంబు గలుగంగ నిలుచు + రు ఇట్లుండె. క్రి. ప. ౨ సూత్రంబున ననువర్తమానధాతువునకును నంతావయవము దుక్కరాఁగా నిలుచు + రు అని యుండె. ఇట్టి యవస్థయందు చువర్ణమును దాని పైహల్మాత్రదకారంబు నుభయంబును నపహరించి తకారంబుగ నగ "నిలుతురు" (నిలుచున్ దరు = నిలుత్

తురు = నిలుతురు) అయ్యె. 'చినుగు' నకు 'చించును' ను 'పెరుగు' నకు 'పెంచు' ను ప్రేరణరూపంబులు; చించుదురు, పెంచుదురు అనువానిలోని చవర్ణహల్మాత్రదకారంబునకు (చుట్) తకారము రాఁగా 'చింతురు' 'పెంతురు, అయ్యె. క్రి. ప. ౬౨ సూత్రంబునఁ దకారంబుమీఁది యుకారంబునకు వైభాషికలోపంబునం జేసి 'చింత్రు' 'పెంత్రు' అని రూపాంతరములగు. ఇట్లు పచింత్రు, వచింత్రు ఇత్యాదులూహ్యంబులు. చేయునకును, కోయునకును దుక్కు రాఁగా, చేయుదురు. కోయుదురు అనురూపంబులలోఁ జువర్ణంబు లేమింజేసి యీసూత్రమునఁ దకారము రాదు. 'చేతును' ఇత్యాది తకారఘటితరూపంబులు కవిత్రయేతరకృతులందుఁ గొన్నిటం గానిపించెడిం గాని యవి యార్యస్వీకార్యంబులు గానందున నుపాహార్యంబులుగావయ్యె. కవిబ్రహ్మకవితయందు నిదియె కంటంబడినది. మ॥ బలియుం డాసాబగుండు భావభవదర్పభ్రాంతుఁడై వచ్చి నిశ్చలసర్వాంగతనున్న నన్నరసి నీచందంబుగాకున్న నాకులతం బొందెడునప్డు మంటపము సంక్షోభింపఁగాఁ జేతుఁ గట్టలుకం బెబ్బులిఁగోల వేసినటులు ప్రాకారమేపారఁగా విరా. ౨ ఆ.

109 సూ—పడుజికొను లోకానోకచో స్వార్థంబునందనుప్రయుక్తంబులగు.

చొచ్చు - చొరఁబడు॥ నిలుచు - నిలువఁబడు॥ కూడు - కూడఁబడు॥ పండు - పండుకొను.

వ్యా—కర్మార్థముతోఁ జనపుడు ౮౯ సూత్రమునఁ "బడుజి" యుఁ, క్రియాఫలము కర్తను జెందినపుడు ౫౨ సూత్రమునఁ "గొను" ధాతువును ముఖ్యధాతువుయొక్క వెనుకను జేర్పంబడు. అట్లైనను గొన్నిధాతువులపైనట్టి యర్థభేదంబు తెలుపకయే యజాగళస్తనసామ్యంబుగాఁబడుజికొనులు ముఖ్యధాతువుల ననుసరించియుండు. క॥ ఇత్తెఱఁగున సభ లోపలఁ। దత్తఱమునఁ గూడఁబడిన దర్పితసామం। తోత్తములలోన విపదుఁడు। మత్తద్విపలీలమనసు మండనిటులనున్॥ ఉ. వా. ౫ ఆ.

గీ॥ "జామిపండుకొనియెడి జాణరోచి" విజ. అర్థాంతరమందు శయనించుటర్థము. అపుడు పండుధాతువకర్మకంబుగానఁ గ్రియాపరిచ్ఛేదాంతమందుఁ జెప్పినచొప్పున

సోత్తు నేపదార్థములేనందున స్వార్థమందుఁ గొనుధాతువనుప్రయుక్తంబగుట యుక్తంబు.

110 సూ—తెంచుధాతువగ్వాదుల కనుప్రయుక్తంబగునగుచో నుత్వంబుపయిని దానితకారంబు దకారంబగు.

అగుదెంచు - నెగయుదెంచు - పోవుదెంచు॥అగు - నెగయు- పోవు-చొచ్చు - పుచ్చు - తోఁచు - నడచు - పఱచు - మొలచు-వీచు - ఇత్యాదులు.

వ్యా—"తెంచు" అనుక్రియ, పైనిజెప్పిన అగు, నెగయు, పోవు, మొదలైన గణపఠితధాతువులకు ననుప్రయుక్తంబగు. అగుమొదలైనధాతువులతోఁ దెంచుధాతువు ఘటింపఁజేయంబడు. అపుడుఅగు మొదలైన ధాతువులయుకారంబుమీఁది తెంచుధాతు తకారంబు దకారంబగు. ఈతెంచుధాతువు స్వార్థమందే వచ్చును గాని తన (తెంచు) యర్థమైన ఛేదనంబును తెలియంజేయదు. ౧౧౯ వ సూత్రమునుండి "స్వార్థమున" నను పదంబిట ననువర్తించునని యెఱుంగునది. "అగుదెంచు" ఇటగకారముమీఁది యుకారముకంటెఁ దెంచుధాతుతకారంబు పరమైనది గాన దకారంబయ్యె. ఉ॥ అంత సరోరుహాప్తుఁ డుదయంబగుదెంచె. నిర్వ ౬ ఆ. గీ॥ బంధనంబులెల్లఁ బాయుఁడుభీముఁడు। నీరిలోననుండి నెగయుదెంచె॥ భార. ఆది ౫ ఉ॥ సూరెలునున్న మంత్రులను జుట్టములం గడుఁగూర్చు మిత్రులన్। సారబలుండు నూచి మునిశాపదినంబులువోవుదెంచెనం। భోరుహమిత్రుఁడస్తగిరిఁబొందెడునం చొగిఁదత్ఫలావళుల్। వారలకెల్లఁ బెట్టియనవద్యుఁడు దానొకపండుఁజెచ్చెరన్॥ భార. ఆది. ౨ఆ

111 సూ—అభ్యాగతి నరుగ్వాదుల కయ్యదియనుప్రయుక్తంబగు నగుచో గువర్ణంబు విభాషను లోపించు.

అరుదెంచు - అరుగుదెంచు ॥ ఏతెంచు - ఏగుదెంచు - చనుదెంచు.

వ్యా—ఆగమనార్థమిచ్చుచో నరుగు మొదలైన ధాతువులయంతంబునఁ దెంచు సంధింపఁబడును. అపుడు ధాతుగుకారము వికల్పముగా లోపించు.

"అరుగు + తెంచు" ఇట్లుండ గువర్ణంబునకు వికల్పములోపంబుగాఁగ (అరు + తెంచు), ౧౧౦ సూత్రమున నుకారంబుమీఁది తకారంబుదకారంబుకాఁగా "అరుదెంచు" అరుగుదెంచు" ఇత్యాదులయ్యె "ఏతెంచు" ఇట ఏగుధాతుగువర్ణములోపింపఁగా, తెంచుధాతుతకారంబు, ఏకారముకంటెఁ బరమైనది (ఉకారముమీఁది తకారమునకె దకారమువచ్చును) కాన దకారము రాలేదు. క॥ కృష్ణమృగాజినధరునరు। జోష్ణద్యుతి తేజుఁబంకజోద్భవదృశుం। గృష్ణద్వైపాయనునగత। తృష్ణామయుఁ గాంచిరరుగుదెంచు మహాత్ముల్॥ భార ఆది ౭ ఆ. వ॥ చంపకాపురంబున కరుదెంచునారు॥ జై. ౪ ఆ. "అరుగుదెంచు" అను దానికి స్వార్థమందును బ్రయోగనైరళ్యము గానిపించెడిని. గీ॥ హంసకేతనుపాలికి నరుగుదేర" జై. అ ౪ ఆ. (అరుగుదేర – పోవఁగా) "పరాశర నందనుండేగుదెంచె" (వచ్చె) ఏగుధాతువుకంటెం గూడ స్వార్థమునఁదెంచు గానంబడి యెడి చ॥ ఈ। యహితుల వెల్లడించి సవనాశ్వముతోఁ బురికేగుదెంచి యు। ష్మహిప తిఁగాంచి యాతనిక్రమం బపుడేమని విన్నవించెదల్॥ (పోయి) మ॥ అరదంబెక్కి ప్రమోదమేర్పడఁగనయ్యక్రూరుడే తెంచుమల్॥ వి. పు. ౭ ఆ "చనుదెంచు" నను పోవు అనునర్థంబునఁబ్రయోగంబుగలదు॥ వ॥ ధర్మజవాసుదేవులచేత ననుజ్ఞాతుండై హస్తిపు బును నిర్గమించి నిరర్గళప్రయాణంబులసపుత్రపాత్రుండై చనుదెంచి కతిపయవాసరంబు కు, పావనికాంచె॥ జై. ౨ఆ.

112 సూ— అయ్యాదిపరంబగునపుడు చువర్ణంబులోపించు.

చొచ్చు – చొత్తెంచు॥ పుచ్చు – పుత్తెంచు ॥తోఁచు – తోఁతెంచు.

వ్యా—స్వార్థమును, ఆగమనార్థమును స్ఫురింపుచుండ విధింపఁబడి యుభయ విధంబుగానున్న పూర్వోక్త తెంచుధాతువు పరమయినపుడు ముఖ్యధాతువుయొక్క తుది చువర్ణంబు లోపించును "చొత్తెంచు" ఇట "చొచ్చు + తెంచు" ఇట్లుండఁ బ్రకృత

సూత్రంబున నుకారాంతచకారద్వయంబునకు లోపము రాఁగా నాద్యక్షరశేషంబైన చోకారంబుమీఁది తకారంబునకు "నెత్తఱి" (నెఱ + తఱి) ఇత్యాదిశబ్దంబులయందుం బలె ద్విత్వంబై "చోత్తెంచు" అనురూపంబగును. ఇట్లే "పుత్తెంచు" ఊహించునది. సంధి. పరి. 38 వ సూత్రముచేతనే "చొత్తెంచు" "పుత్తెంచు" ఇత్యాదులందుఁ దకారద్విత్వంబువోలె నాద్యక్షరశేషంబై చుద్విత్వంబునకు లోపంబగునుం గానఁ బ్రకృతచువర్ణలోపవిధాయకసూత్రంబు క్రియాపరిచ్ఛేదమందు ననవసరమని యందురేని యట్లనవలదు నడతెంచు (నడచు + తెంచు) పఱతెంచు (పఱచు + తెంచు) ఇత్యాదులందు నాద్యక్షరశేషత్వంబు గాకుండ ముఖ్యధాతువుల తుదివర్ణమే లోపించుటకై సూత్రారంభం బవశ్యకర్తవ్యంబు. ఈసూత్రంబు లేనిచో "చొత్తెంచు" వోలె (నడచు + తెంచు) "నత్తెంచు" ఇత్యాద్యనిష్టరూపంబులు సంధి. పరి. 39 సూత్రమునఁ గావలసివచ్చును. తద్దోషనివారణార్థమై దీనికిఁ జారితార్థ్యంబు గలదని తెలిసికొనందగు.

113 సూ—అద్దానికి ముత్తుపరంబగునపుడు తే తేరులగు.

అగుదేఁడు - అగుదేరఁడు - అగుదెమ్ము - అగుదేరుము.

వ్యా—పైనిం జెప్పిన యుభయవిధార్థకతెంచుధాతువునకును, ముజ్జును, జేత్తును, పరంబగునపుడు 'తే' అనునదియు, 'తేరు' అన్నదియు పర్యాయంబుగా సర్వాదేశంబు లగును. వ్యతిరేకార్థమునఁ బ్రథమపురుషైకవచనవివక్షయందు లజేవర్ణకంబునకు నెనిమిదవసూత్ర [క్రి. సూ-పరి] మున డుజ్వర్ణకము రాఁగా "అగుదెంచు + డు" అనియుండు జేత్తైనలజేవర్ణకముముత్తుశబ్దార్థములో నంతర్భూతము గావున నియ్యది పరమగుచుండఁగాఁ దెంచునకుఁదేశబ్దము సర్వాదేశమయి "అగుదేఁడు" అనురూపంబు సిద్ధించు. ఈడు జుజేత్తు కావున బిందుపూర్వకంబగు. 'తే' అను దీర్ఘంబుకంటెఁ బరమైనందున నరసున్న యేకాని నెఱసున్న యుండదు. క్రి. పరి ౭౧ సూత్రములోని ముజ్జుశబ్దముచేతను మధ్యమపురుష బహువచనముజ్జె గ్రహింపఁబడినందున వ్యతిరేకార్థకలజేవర్ణస్థానీయమైన యీప్రథమపురుషైకవచన డుజ్జుపరంబగుచోఁ బూర్వోక్తసూత్రముచేతను హ్రస్వంబు రాదు క॥ పదియేనేఁడులబాలుని। సదమలగుణుఁగాకపక్షసంయుతునేని। ట్లుచయతఁబుత్తేఁజాలను। సదయుఁడనగు రాముపలన సంయమివర్యా॥ భాస్క, గా.

'అగుదేరఁడు' ఇటఁ బక్షంబునఁ దేర్వాదేశము. 'అగుదెమ్ము' ఇట లోణ్మధ్యమపురుషైకవచనము. మువర్ణకంబు పరంబగునపుడు తెంచునకు, తేశబ్దాదేశమయి 'అగుదే + ము' అనియుండఁగా క్రి. పరి. ౬౧ వ సూత్రమున ధాతువునకు హ్రస్వంబును, మువర్ణకంబునకు ద్విత్వమ్మును గలిగి 'అగుదెమ్ము' అనియయ్యె. పక్షంబునఁ దేర్వాదేశమయి "అగుదేరుము" అగును ,,అగుదెమ్ము" నకు బహువచనరూపంబు 'అగుదెండు' అనియుండు. మధ్యమడుజ్జుపరమగుచో 'దే' శబ్దంబునకు హ్రస్వము గలిగి డుజ్జుజేర్తైనందున [అగు] దెండు అని పూర్ణబిందువేయగును. ఇఁక, అఁట, చుఁడు అనుశబ్దములందక్కనుడి తొలి హ్రస్వముమీఁద నరసున్నయుండదన్న నియమంబున నిట నర్ధబిందువు రాదు. శా॥ అన్నా లక్ష్మణనిన్నుఁ బుణ్యనిధనే నజ్ఞాననైపక్కతి। న్నన్నా పాపమువచ్చి ముట్టుకొనియెన్నా పాలిదైవంబవై। యిన్నీచుం బరిమార్ప వేగఁబఱతేవే నన్ను రక్షింపుమీ। యన్నంగ్రక్కునఁజేరవేయరుగవేయత్యుగ్రశీఘ్రంబునన్॥ భాస్క. రా.

114 సూ—భూతంబున లజికి లిడంతరంబగు నగుధాతువను ప్రయుక్తంబగు.

వాఁడురాఁడయ్యెను - వారురారయిరి - అదిరాదయ్యెను - అవిరావయ్యెను ॥ నీవురావయితివి - మీరురారయితిరి ॥ నేనురానయితిని - మేమురామయితిమి.

వ్యా—లజికిన్ = వ్యతిరేకార్థకప్రత్యయాంతధాతువునకు, భూతంబునన్ = భూతార్థమందు లిడంతంబగునగుధాతువు = భూతార్థకప్రత్యయాంతమయిన యగుధాతువు, అనుప్రయుక్తంబగు = [వ్యతిరేకార్థకక్రియను] అనుసరించి ప్రయోగింపఁబడును. ఉ. వాఁడు రాఁడయ్యెను. ఇట "రాఁడు" అన్నది వ్యతిరేకార్థకమైన లజిప్రత్యయాంతరూపము. "అయ్యెను" అనునది భూతార్థకమయిన యగుధాతువు రూపము. భూతకాలమందలి వ్యతిరేకార్థమును బోధించుచో భూతార్థకమైన యగుధాతువు సాహాయ్యము లజిప్రత్యయాంతమునకుండవలయునని నిష్కృష్టార్థము రాఁడయ్యెను=రాలేదు

అని యర్థము. ఇట్టే తక్కినవియూహింపవలయును. క॥ మనలోఁ గయ్యంబేటికి। నని ధర్మసుతుండు సెప్పెనది మీపతికై। కొనఁడయ్యె రోగి పథ్యాశనమునకుం జొరనిభంగి సంజయయెట్లున్ భా క ౧ ఆ. తే. గీ. ప్రియుఁడు రాఁడాయె సత్యభామ యెడఁ గాఁగ। నెన్నిమాయలు పన్నెనో యెఱుగరాదు। గాయఁగాఁజొచ్చె శశిమింటనాయ నంగుఁ। డేయఁగాఁజొచ్చె సఖి చక్రియేఁడియునఁగ॥ అప్ప ౨ ఆశ్వా.

శా. రావైరాగ్యముఁ బూని నీవు కడు నిర్దాక్షిణ్యచిత్తంబునన్। రావైతేఁ జవిగాని యింటులకు హారాహారిగాఁ బోరియేలాహాలాయము సేయఁగా బ్రదుకు నీవాచారవంతుండవై। చావోయెక్కుడు నీయొపంగలుగువాంఛన్ భూసురగ్రామణీ॥ మను. 3 ఆ. శా. రాఁడయ్యెన్ హృదయేశుఁ డీశ్వరహ భారంబెట్లు సైతున్ క్షణం। బేఁడై యున్నది యేటికిందడసెనో యేవిఘ్నముల్ పుట్టెనో। నేఁడే తేరఁ బ్రయత్నమున్న నకటా నీచేత జెప్పింపఁడె। వాఁడేరీతి సెటింగెనో యపుడనన్నావస్త్రిచ్చి యట్లాడఁగన్॥ ప్రభా. ౪ ఆ.

115 సూ— నుజ్యంతంబగుధాతువు క్రియావిశేషణంబుల కనుప్రయుక్తంబగు నుజికి విభాషనగు.

కాను - అనునది నుజ్యంతంబగునగు ధాతువు రూపంబు.

వ్యా—క్రి. పరి. ౪౦ సూత్రముచేతను. ధాతువునకు నుజివర్ణకంబు విధింపఁబడియె. అగుధాతువునకు నుజివర్ణకంబు రాఁగా క్రి. పరి. ౯౧ సూత్రముచేతను కాదేశము గలిగి 'కాను' అనురూపంబగు. ప్రకృతసూత్రమున 'కాను' అన్నది క్రియావిశేషణంబులకు నిత్యంబుగను, నుజ్యంతమైన ధాతువునకు వికల్పముగాను జేర్పఁబడును.

116 సూ—దానికి హ్రస్వంబు విభాషనగు.

లెస్సగాను - లెస్సగను - న్యాయ్యముగాను — న్యాయ్యము

గను - ఇట సరళంబునిత్యంబు ॥ చూడఁగాను - చూడఁగను - చూడను - ఇట స్వత్వంబులేదు.

వ్యా—క్రియావిశేషణంబులకుం గాని నుజిప్రత్యయాంత ధాతువులకుం గాని తుదం జేర్పఁబడిన "కాను" అనుశబ్దముయొక్క దీర్ఘమునకు హ్రస్వము విభాషగానగును. ఉ. "లెస్సగాను జదివె" ఇత్యాదివాక్యంబులందు లెస్సశబ్దము 'చదివె' ఇత్యాదిక్రియలకు విశేషణము గాన 'కాను' అనునదియనుప్రయుక్తంబగును(అనుసరించిప్రయోగింపఁబడును.) సంస్కృతభాషలో మాత్రము 'తత్ప్రత్యనుపూర్వమీపలోమకూలం' (అ ౪ పా ౪ సూ ౨౭) ఇత్యాదిస్థలంబులలో నకర్మకధాతుక్రియావిశేషణంబులు సయితము ద్వితీయాంతములేయగునని భాషాపరిపాటీవిశేషము. ఏవిభక్తియు నిరూపింప శక్యముకానిచో సామాన్యముగఁ బ్రాతిపదికార్థమందు ప్రథమావిభక్తియే న్యాయ్యంబు గాన 'లెస్స' అను ప్రథమావిభక్తికం బైఁ బరంబైన కానుశబ్ద కకారంబునకు సంధి. ప. ౧౩ సూత్రమున నిత్యంబుగా సరళగకారంబై పైరూపము సిద్ధించె. ఆసరళాదేశసూత్రములో బహుళగ్రహణఫలంబేమనఁగా నిట్టిక్రియావిశేషణస్థలంబులలో సరళాదేశనిత్యత్వార్థమని యెఱుంగునది.

"న్యాయ్యముగాను" విశేషణమైనపుడు "ధర్మపథ్యర్థన్యాయాదనపేతే" (అ౪ పా ౪ సూ ౯౨) అనుసూత్రముచేత ద్వియకారముతో నుండవలయు. న్యాయము నుండి తొలంగనిదియని యర్థము. "న్యాయముగానున్నది" యని యేకయకారముతోఁ బలుకుట యవిచారితరమణీయము. ఇచ్చట నేకయకారముతోనున్న న్యాయశబ్దము విశేష్యమే కాని క్రియావిశేషణము గానేరదు. కనుకనే యప్పకవి ౨వ యాశ్వాసమందు సీ॥ క్షయ్యజయ్యన్యాయ్యసాహాయ్యసాన్నాయ్యధాయ్యపాయ్యములనికాయ్యమనను। గ్రాహ్యశబ్దమునను గియ్యలు గలవని తెలిసి ప్రాసములను నిలుపవలయు" అని నిరూపించెను. విశేషణాద్యర్థవిశేషములయందే క్షయ్యాదిశబ్దంబులుయద్వయవిశిష్టంబులని యప్పకవిగారి తాత్పర్యముగాని యర్థాంతరమందు క్షయ, జయ, న్యాయ, ఇత్యాదులేకయకారముతో కొన్ని యుండవనికాదు. "చూడఁగాను" ఇట చూచుధాతువునకు ౪౦ వ సూత్రమున నుజివర్ణకంబును, ౯౧ వ సూత్రమున 'చూచు' నకు 'చూడు'

వ్యా—క్రి. పరి. ౮౬ సూత్రముచేత విహింపఁబడిన చున్న, కల, న, వర్ణకం బులకంటెఁ బరమైన తచ్ఛబ్దవకారంబునకు లోపమువికల్పముగానగును. (ధాతుజవిశేష ణంబునకు విభక్తివిధానవివక్షయందు సమా. పరి. ౯ సూత్రముచేతను తచ్ఛబ్దంబను ప్రయుక్తంబగునని స్మరింపఁగొనునది) "వండుచున్నవాఁడు" ఇచటవండుధాతువుకంటె ౮౬ సూ. న, వర్తమానార్థకశత్రర్థమందు చున్న, వర్ణకంబును క్రి. పరి. ౧౮ సూ౹౹న ధాతువునకు చువర్ణకమును సమా. పరి. ౯ సూ. న, తచ్ఛబ్దానుప్రయోగంబును గలిగి పైరూపం బేర్పడె. పక్షంబునఁ బ్రకృతసూత్రమున తచ్ఛబ్దవకారమునకు లోపంబు రాఁగా "వండుచున్న + ఆఁడు" అనియుండి, అకారసంధిసూత్రస్థబహుళగ్రహణంబున నిట సంధి నిత్యంబైవచ్చి "వండుచున్నాఁడు" అనియేరూపంబగును. కాని వండుచున్న యాఁడు' అని వైకల్పికాకారసంధిచే నవిష్టమైన రూపాంతరము చెప్పఁగూడదు. కొందఱు ప్రకృతసూత్రమునఁ దచ్ఛబ్దవకారంబునకు లోపంబుగలిగి "వండుచున్న + ఆఁడు" అనియుండ నిది యపదాదిస్వరసంధిస్థలంబుగావున అకారసంధిసూత్ర మును బాధించి సంధి. పరి. ౧౧ సూ. న, అపదాదినిత్యసంధి రాఁగా "వండుచున్నాఁడు"అన్నరూపంబు సర్వవిషయంబులను సులభంబనియు "బాహుళకంబుచే నిటసంధినిత్యంబు" అనిన మూలకారునివచనం బతిపేళలంబనియు శంకింతురు కాని యట్లనవలదు. "వచ్చుచు న్న + వాఁడు" అన్నదిపదద్వయఘటితంబు "వచ్చుచున్న" అన్నది యొకపదంబును "వాఁడు" అన్నది వేఱొకపదంబునని తెలిసికొనవలయు. "వచ్చుచున్న" ఇత్యాది ధాతుజవిశేషణంబులకంటె విభక్తి యుత్పత్తిల్లి తచ్ఛబ్దంబుతో సమాసంబైనందున లోపించినది. కనుకనే సమాసపరిచ్ఛేదంబులోని ౯ వ సూత్రమున విభక్తివివక్ష గలిగి అయ్యది లోపించినను "సాధనము" ఇత్యాదులువోలెఁ బదచ్ఛేదకాలమందు నేకపదం బుగానే చెప్పుకొనవలయు. "వచ్చుచున్న + ఆఁడు" అనుచోటు పదద్వయసంధిస్థలంబు గాన నపదాదిస్వరనిత్యసంధి చెప్పఁగూడదు. అట్లు కానిచో "వచ్చిన + అది" అన్న చోటునం గూడ నపదాదిస్వరనిత్యసంధి గలిగి "వచ్చినది అన్న యేకరూపంబేయగు నుంగాని "వచ్చినయది" అన్నరూపాంతరము లేకుండవలసివచ్చు. కాన నకారసంధి సూత్రములోని బహుళగ్రహంబుననే వచ్చుచున్నాఁడు. వండినాడు. వండఁగలాఁడు ఇత్యాదులందు నిత్యాకారసంధి యని యెఱుంగవలయు. "వండుచున్నారు" ఇత్యాదు లయందుఁ దక్కిన యుదాహరణములయందుం గూడ పైరీతిగానే సూత్రప్రక్రియ,

యొంచుకొనవలయు. గీ॥ తొంటిచందఁ గని యిప్పుడు దోఁచి పాండుసుతులు రాజ్యంబు సేయంగఁ జూచినారు। నాకు నీఁదిఱు నేయుక నాఁటిమాట। లెక్కఁడివి ద్రోణభీష్మ లీదికక్కసుమ్ము॥ ఉద్యో. ౩ ఆ॥ గీ॥ చనువెయిమ్మాటలాడ సజ్జనులకాఁడు। పుట్టువులఁ తోడ నీవునుబుట్టినాఁడ। నల్లుగాక యహీనవంశాభిజాత। నైపతిప్రీతవగు నన్ను నడుగ దగునె॥ విరా. ౨ ఆ॥ గీ॥ అంతశౌర్యశ్రీయంబైనయట్టిమేటి। వీడునాకాహవస్థల హృన్నీతధామ। కాంతిఁజూపవేయొపనని కదనిచ్చి। నాఁడు నెట్టెసూవు మదనుగుణక మమ్ము॥ రాఘ. ౨ ఆ॥ (రామాయణార్థమందు 'వచ్చినాఁడను' అని యేకపదము భారతార్థమందు వచ్చి = ఏతెంచి, నాఁడు = నాఁడే అని పదద్వయము.

118 సూ— ధాత్వాదులకు ధాతువు లనుప్రయుక్తంబులయి విలక్షణార్థాభిధాయకంబులగు నీయవి శబ్దపల్లవంబులు నాఁబడు

కూరుచుండు - నిలుచుండు - పరుండు - పన్నుండు - ఆఁకొను ఈకొను - ఈయకొను - ఇయ్యకొను - రక్కొను - త్రెక్కొను - మేకొను - మయికొను - మేలుకొను - మేలుకను - మేలుకాంచు అలవడు - ఏరుపడు - చొప్పడు - వెలవడు - తలపోయు - వాపోయు - ఆవోవు - కొంపోవు - కొనిపోవు - విజయంచేయు - కయివ్రాలు - తూపొడుచు - ఇత్యాదులు - శబ్దపల్లవంబులు.

వ్యా— ధాత్వాదులకు = క్రియలు మొదలైనవానికి (ఆదిశబ్దముచేతను నామవాచకములు గ్రహింపఁబడును) ధాతువులు = క్రియలు జతపఱుపఁబడినచో శబ్దద్వయమేళనంబునకుఁ బూర్వమందున్న యర్థముకంటె నితరార్థము బోధించుచున్నవై యయ్యవి వ్యాకరణపరిభాషం జేసి శబ్దపల్లవములనంబడు. అనఁగా ననేకశబ్దంబులనుండి చిగిర్చినవి (అంకురించినవి) యని భావము. ఉదా— (౧) కూరుచుండు (కూరిచి + ఉండు) కేవలకూరుచ ధాతువునకుఁ గ్రిందుపడుట యర్థము. క్రియాంతరమేళనానంతరమందు కూరుచుండు = ఆసీనుండగుటయని యర్థము విలక్షణమయ్యె. "నడచుచుఁ గూరుచుండుచును" కాశీ ౫ ఆ. (౨) నిలుచుండు (నిలిచి + ఉండు) = నిలఁబడియుండు.

కేవలనిలుచుధాతువునకు (౧) నిలఁబడు ౨ ((ప్రతిష్ఠితమగు (౩) ఉండు (౪) శేషించు (౫) అడ్డపడు అనిన యనేకార్థములు గలవు కి౹౹ గ్రంథాంతరము మెళగించినపిమ్మట "నిలుచుండు" శబ్దమునకు నిలఁబడుట యొక్కటియే యర్థమయి తక్కుంగలయర్థములు స్ఫురింపవని తెలియునది. నిలుచుశబ్దార్థమైన నిలఁబడుట "నిలుచుండు" అన్నధాతుమి శ్రంబునకును నర్థమై నిలిచినను తక్కిన "ప్రతిష్ఠితమగు" ఇత్యాద్యర్థము లీశబ్దంబునకు శబ్దపల్లవత్వావస్థయందు స్ఫురింపకుండుటయే విలక్షణార్థాభిధాయకత్వమని తెలియందగినది. ఇట్లే తక్కినధాతువులకును సౌకర్యంబున విలక్షణార్థబోధకత్వమూహింపవలయును. (౩) పరుండు; పన్నుండు (పడి + ఉండు) (౪) ఆఁకొను (ఆకలి + కొను) ఉ॥ ఆఁకొని యేడ్చుఁ బేఁజిఱుతలన్నముపైఁ దనకొంగులాగఁ బోల్లాఁకటఁ సోలుచుండెడు నిజాంగనదురవశఁ జూడఁడే నితాంతాకలనావిభంగభయసంభ్రమగద్గదభాష్పనేత్రుఁడై పేకొని దేహి యంచడుగఁజేరునె కాలినపొట్టకెప్పుడున్॥ భర్తృహరి నైతి. ౫౧ ప. ఉ॥ ఎండకు వానకోర్చి తనయిల్లు ప్రవాసముచోట నాకటన్౹ కొండువలంగు సున్నిదురకుండకయే దప్పెను దప్పివుట్టినన్౹ ఏకుండనయెట్లో కోయునక కార్యముపుట్టినచోట నేలినా౹ తండ్రా కచాయఁజూపినను చత్పరతంబని సేయఁటొప్పగున్॥ విరా, ౧ ఆ. (ఇట "ఆఁకొందును" అనుదానిలో దకారంబు సున్న పైనున్నందున క్రి. పరి. ౫౯ సూత్రమున డకారంబై "ఆఁకొండు" ననియగు) (౫) ఈయకొను (ఈయ = అపేక్ష + కొను) అంగీకరించుట (౬) ఈకొను (౭) ఇయ్యకొను ధాతువులు రెండును వెనుకటిదాని రూపాంతరములు (౮) రక్కొను = రెక్కొనురూపాంతరము (రేకు + కొను) వర్ధిల్లుట. ఉ॥ ఎక్కడవింటి రాజునగచాపునితో నెదిరించి పడ్డనాఁ డెక్కడనుండితీవు మఘుఁ డెక్కడనుండెను మందమారుతం బెక్కడనుండె సిగ్గువడరేమిపుడాతఁడు దృష్టరేఖనే౹ రక్కొనిక్రమ్మఱం బ్రతికిరాఁజనవార్ల యినారుగా! శశి॥ విజ. ౩ ఆ॥ (౯) త్రెక్కొను (త్రెంచు + కొను) చంపు; ఉ॥ అక్కట తండ్రిలేనిమము నప్పుడు యించినతాత నిమ్ముయిన్౹ త్రెక్కొనఁగాదతంబు సముద్దీప్తభుజాబల శౌర్యశాలినై! యిక్కడిసేనఁ జక్కడి వెనేసియుఁ జూతు నకాకనగర్వమున్౹ దక్కుటకోర్వఁజాలుదునె సర్వజాతమ్ములు క్రూరకర్మలే॥ భీష్మ ౩ ఆ. (౧౦) మేకొను (మే = శరీరము) + కొను = సమ్మతించు; ఉ॥ అక్కట కౌరవాన్వయ మహాంకమిం కెడునట్లు పుట్టినిఁ౹ దొక్కరుఁడైనఁ గౌనహాతక్కక మేకొనఁడ

రయ్యె నర్జునుం। డెక్కటిదానవాలుఁగమునిం దఱుఁదీవ్రశరాగ్నిఁగాల్పఁ డేం। పెక్కన పాండు నందనుల యేడ్తెఱ దొల్లియుఁ దానెఱుంగరే॥ ఉద్యో. ౪ ఆ.

(౧౧) మైకొను (మై + కొను) సమ్మతించు; (౧౨) మేలుకొను (మేలు + కొను) నిద్రఁ దేఱియు (౧౩) మేలుకను = నిద్రతేఱు; క॥ నానావుంజాలమాగధ। గానధ్వను లెసఁగ మేలుకని విక్ర. ౪ ఆ. (౧౪) మేలుకాంచు "యోగనిద్రారతినొంది మేలుకాంచి లోకంబులు గావింపఁ జాలఁడు॥ భార. శాం. ౬ ఆ. (౧౫) అలవడు (అలవు = పరిశ్రమ) అభ్యాసమగు తగు; క॥ తలఁపఁగఁబువ్వులకతనం। దలకెక్కె న్నారయనువిధంబున హరివాస్తరలకును టన్నెట్టి తేర్పితి। నలవడితిమి నన్యతములు మైతిమి ధరణీశా॥ హరి. ఉ ౮ ఆ [౧౬] ఏర్పడు [ఏర్చు = చక్కఁబఱచు] + పడు) = తేటపడు; అతని నేర్పడ నాకుఁ జెప్పవలయు" భార. ద్రో. ౫ ఆ [౧౭) చొప్పడు [చొప్పు + పడు] సరిపడు; ఉ॥ ఎక్కడఁ జొచ్చవచ్చు గిరులేనియుఁ గాననభూములేనిఁదా। రెక్కియుఁ జొచ్చియుం। బగతురేడ్తెఱఁగిట్టి చలంబునం గల। ల్గొన్నిక్కకతక్కరట్లయిన దుర్గతి వాసిలుఁబోవ నిచ్చునే। రుక్కునఁబోరిన సుగతియుండె జయంబుననొండెఁ జొప్పడున్॥ శల్య. ౧ ఆ। [౧౮] వెలవడు [వెలి + పడు] బయలు పడు; క॥ నలుఁడును ధరణీరాజ్యము॥ నలఁగ్రక్క సర్వంబునపహృతంబైనఁ గడున్। నలరదమయంతిఁ దోడ్కొని। వెలుపడియెన శేషరాజ్యవిభవస్మృతుఁడై॥ ఆది ౨ ఆ। [౧౯] తలపోయు [తలఁపు + పోయు] చింతించు; [౨౦] వాపోవు [వాయి + పోవు] ఏడ్చు; క॥ అని యడుగుమండ బాలిక। కనునలు మూయుఁ బెదవివిడిచి కటకట వాపో। యెను మొగ్గవాలుచందం। బున నడుమొగ నెత్తికొనుచుఁ బోట్లుమీఁదన్ కళా. ౬ ఆ॥ [౨౧] ఆపోవు [ఆడట + పోవు] [౨౨] కొంపోవు (కొని + పోవు) తీసికొనిపోవు; క॥ చంపినఁ జంపుము నన్నటు। కొంపోకుండినను జాలు॥ ప్రభా ౩ ఆ॥ (౨౩) కొనిపోవు॥ వెనుకటిదాని యొదటిరూపము; (౨౪) విజయంచేయు (విజయము + చేయు) వచ్చు; పోవు॥ మనకీతిరి విచిత్రకథా। రసవృత్తిం బడనెఱుంగరా॥ యనుస్తా। సనుయమయ్యోనభోషు। ధ్యసమీపంబునకుఁ దరణియరదము వచ్చెన్॥ విజయుంచేయుఁగు నిర్వ. ౭ ఆ. (౨౫) క్రేవాలు (క్రే + వ్రాలు) ఒరగు "బలుసుఁబంపలచాయఁ గనర్చిపంక్తి క్రేవ్రాలిన రాజనంబులకు" విక్ర. ౪ ఆ. (౨౬) తూకొను [తూ + కొను) ఉమియు; "తూయని పలుమారు

విక్రి. రా ఆ. ఇట్లు శబ్దపల్లవంబులు విలక్షణార్థములఁ దెలుపునన్న యంశంబు విశదపఱుపఁ గవిప్రయోగంబు లుదాహరింపఁబడియె. సంస్కృతభాషయందు శబ్దపల్లవముల న్న వ్యవహారమే లేదుగాని యేతాదృశశబ్దంబులు గలవు ఉ దా. బ్రహ్మీభవతి స్వీకరోతి, సత్యాపయతి, పుత్రీయతి, దుఃఖాకరోతి, ఉపవీణయతి, అనుకూలయతి, ఉపశ్లోకయతి' సంసర్గయతి, విరజీకరోతి ఇత్యాదులు భాషాసాదృశ్యంబు కనంపడ లిఖింపఁబడినవి.

119 సూ—చేదర్థయోగంబునల్ప్రట్టునకు లిట్టగు.

ఆబుషీశ్వరుండువచ్చె న్నాఫలించుఁ గార్యముల్ ॥ వాఁడు తేపు వచ్చెనేని నీవు కార్యంబుదొరఁకొనుము.

వ్యా—చేదర్థమనఁగా హేతుహేతుమద్భావంబు. అట్టి కార్యకారణసంబంధము దోఁచుచో భవిష్యత్కాలవాచి ధాతునకు భూతకాలరూపంబగు. ప్రథమోదాహరణమందు మునీశ్వరుఁడువచ్చుట కారణంబు. పనులు నెఱవేఱుట కార్యంబు. కావునఁ గారణమైన మున్యాగమనమును దెలుపునట్టి వచ్చుధాతువునకు భూతకాలరూపంబు గలిగె. వచ్చుధాతువుపైని నాకారంబుచేదర్థప్రతీతిం దెలుపునని యెఱుఁగునది. రెండవయుదాహరణయందు (రేపు) వచ్చుటకారణంబు. పని మొదలుపెట్టుట కార్యంబు. వాఁడు వచ్చినంగాని కార్యమారంభింపవలదని భావము. వచ్చుధాతువునకు చేదర్థవాచకంబైన యేనిశబ్దముతో సంబంధమున్నందునఁ గార్యప్రారంభకారణంబైన వచ్చుధాతువునకు భూతరూపంబు గలిగెనని తెలియఁదగినది.

గీ॥ ఎట్టియపరాధమొనరించెనేని తల్లి। కొడుకుశపియింప దిబ్బంగిఁ గ్రూరబుద్ధి।
వతిపసత్యంబుఁ జెప్పుమెవ్వతెవు నీవు। నావుడుఁనుశాపభీతి నన్నలినినేత్ర॥
కాశీఖండము.

ఉ. మాయలఁ నింద్రజాలములు మాధవుఁడిందును గొన్నిపన్నినం
బాయపుర్జు చెప్పదానవారణ నీవెటులాడితేనియుఁ

తో నుదాహరణముగ నీరీతిగా వాక్యమిచ్చినచో సుగమముగా నుండును. క॥ తనయులు దాసప్రాయు తజ్జనకుం డరుదెంచి చూచుజనులకు సమభా। వారూఢిమానితానం । తనవోత్సవముగ నొనర్చెఁ దత్పరిణయముల్॥ రాఘ. ౨ఆ. ధృష్టద్యుమ్నాదిపుత్రులును, ద్రుపదుండు తానును, ఆద్రౌపదీవివాహము నొనర్చెనని యన్వయము. ఇచట క్రియాపదార్థముతో సంబంధించి యేకవచనాంతముగా నున్నది గాని తనయుల సముచ్చయమునం జేసి బహువచనాంతముగా నుండలేదు. ఇట్లనేకప్రయోగంబులు భాగవతాదిగ్రంథములయం దున్నవి గాని గ్రంథవిస్తరంబునకు భీతిల్లెద.

(21) సూ—అగతికంబులగు భ్వాదులకిందు యోగంబు లేదు.

భూ - స్మృ - కృ - రేక్న - లోక్న - లోచ - పచి - లప - ఇత్యాదులకు గతివిరహితంబులగు ధాతువులకీభావం బ్రయోగంబు లేదు॥ ప్ర - పరా - అప - సమ్ - అను - అవ - నిస్ - నిర్ - దుస్ - దుర్ వి - ఆఙ్ - ని-అధి - అపి - అతి - సు - ఉద్ - అభి - ప్రతి - పరి - ఉప - ఊరీప్రభృతులును సాక్షాత్ప్రభృతులును గతిసంజ్ఞకంబులు. ప్రాదులిరువదిరెండు నుపసర్గంబులనంబడు॥ ప్రభవించు - ఆవిర్భవించు - ప్రసరించు - సంస్కరించు - భస్మీకరించు - సాక్షాత్కరించు - అతిరేకించు - ఆలోకించు - ఆలోచించు - ప్రపంచించు - ప్రలపించు - ఇత్యాదు లార్యప్రయోగంబుల నెఱుంగునది.

వ్యా—పైనిం జూపఁబడిన ప్రాదులిరువదిరెండును క్రియాయోగమందు గతిసంజ్ఞయు నుపసర్గసంజ్ఞయు గలిగియుండును. మూలవాక్యంబునందు నూరీప్రభృతులకును, సాక్షాత్ప్రభృతులకును గతిసంజ్ఞయున్నట్లును ప్రాదులకు నుపసర్గసంజ్ఞమాత్రమే యున్నట్లును విభజింపఁబడినరీతిని దోఁచుచున్నది. ఇచ్చటి యుపసర్గశబ్దంబు గతిసంజ్ఞకుం గూడ నుపలక్షణంబు; లేక యీవాక్యంబునకు నీరీతిగా నన్వయించుకొనవలయు. "ఉపసర్గంబులు నాఁబడు" అనుమూలవాక్యమందు సముచ్చయనకారంబునకుఁ బ్రశ్లేషము సేయవలయును. "ఉపసర్గంబులును నాఁబడు" అనిపదచ్ఛేదము చెప్పికొనందగు

ఉపసర్గంబులును = ఉపసర్గసంజ్ఞ గలవియును సముచ్చయమునచేతను నూరీప్రభృతులకును సాక్షాత్ప్రభృతులకును మునుపుగాఁ జెప్పఁబడినగతి సంజ్ఞ యిట ననువర్తించి ప్రాదుల కు గత్యుపసర్గసంజ్ఞలు రెండునుగలవియని యర్థమగును. అట్టియర్థమే కానిచో సూత్రంబున గతిసంజ్ఞాశబ్దంబులచేతం బురస్కరింపఁబడని 'భూ, ప్రభృతిధాతువులకే తెలుంగునందుఁ బ్రయోగంబు లేదన్నంగునఁ బ్రాదులకు గతి సంజ్ఞ లేమింజేసి ప్రసరించు ఆలోచించు ఇత్యాదిప్రయోగంబులు తెలుఁగున లేకపోవలసివచ్చును. కాన ధాన్యపలాలన్యాయంబున నిట నుపసర్గసంజ్ఞ నక్కాణింపఁబడ్డది గాని గతిసంజ్ఞయే ముఖ్యంబు "ఆవిర్భవించు" "ఆవిష్" అన్నశబ్దంబులూరీప్రభృతులలోనిది గతిసంజ్ఞగలిగి ప్రయోగార్హంబయ్యె. "భస్మీకరించు" ఇట భస్మశబ్దంబూరీ ప్రభృత్యాదులలో లేసంబున గతిసంజ్ఞ లేకున్నను చ్విప్రత్యయాంతము గావున "ఊర్యాదిచ్విడాచశ్చ" అనుసూత్రంబున గతిసంజ్ఞ గలిగి ప్రయోగ యోగ్యంబయ్యె. ఇట్లు స్వీకరించు, బ్రహ్మీభవించు. ఏకీభవించు, ఇత్యాదులు తెలియందగు. "సాక్షాత్కరించు" ఇట్లు నమశ్శబ్దము సాక్షాత్ప్రభృతులలోనిది గాన గతిసంజ్ఞ గలిగి "నమస్కరించు" అయ్యె. విసర్గస్థలంబున గతిసంజ్ఞ లేనందున "నమఃకరించు" అని కాదు. సాక్షాత్ప్రభృతులాకృతిగణంబగుటంజేసి ధిక్, హుం. ఘీం ఇత్యాదిశబ్దములతో ధిక్కరించు, హుంకరించు, ఘీంకరించు, ఇత్యాదులు గృహీతంబులయ్యె. మనశ్శబ్దంబు నమశ్శబ్దప్రత్యక్షుంబే కావున నమస్కరించు అన్నట్లు 'మనస్కరించు' అని ప్రమాదంబున లోకులు ప్రయోగింతురు. కొందఱాధునికులు జంకుకుశంకులేని కవులు 'ఉపూర్షించు' ఇత్యాదులు ప్రయోగించుచున్నారు. అయ్యవి సకళంకప్రయోగంబులు. "ఆర్యప్రయోగంబుల నలుఁగునది" యన్నమూలవచనంబునకుఁ దాత్పర్యమేమనఁగా నవధానముతో వినుండు ఈసూత్రస్థమయిన యగతికశబ్దంబునకు నేకదేశము గాని లేక యనువృత్తి గాని చేయవలయు: ఇపుడు గతిసంజ్ఞాశబ్ద విరహితములయిన ధాతువులకు నిందుఁ బ్రయోగంబు లేదన్నయొక యర్థమే కాక యగతికంబుల అనఁగా నకృతకంబుల = కవిప్రయోగశరణంబులు కాని ధాతువులకు నీభాషయందుఁ బ్రయోగంబులేదన్న యర్థాంతరమును నగును కవిప్రయోగములుండెనేని గతిసంజ్ఞాశబ్దరహితంబులైనను సాధువులరిదియే యర్థతాత్పర్యము. కను తేజరిల్లుచు, ఈక్షించు, భ్రమించు, స్మరించు, హరించు, బోధించు, రక్షించు ఇత్యాదులు లక్షితంబులయ్యె. పూజరిల్లుచు, పరాజయించు, అతీక్షించు, దుర్భ్రమించు, ఇత్యాదులు

సగతికములయినను గతిప్రయోగాభావంబునంజేసి దుర్గతికములయ్యెనని సూత్రకారుని తాత్పర్యము సత్, అలం, పురః, తిరః, ఇత్యాదిశబ్దంబులకు విశేషసూత్రంబుల సంస్కృతవ్యాకరణంబున గతిసంజ్ఞ విధింపఁబడినందున సత్కరించు, అలంకరించు, పురస్కరించు, తిరస్కరించు, ఇత్యాదులాంధ్రసమ్మతములైనవి యని తెలియందగు.

122 సూ— వలయ్వాదిక్రియలకుం గర్తృయగు భావంబునందు నుజియగు.

వలయ్వాది క్రియులకుం గర్తృభూత క్రియావృత్తియగు ధాతువునకు నుజివర్ణకంబగు ॥ వాఁడుచూడవలయు - వారలుచూడఁగావలయు - నీవుచూడవలయు - మీరుచూడవలయు - నేనుజూడవలయు - మేముచూడవయు ॥ మనముచూడవలయు - వలయును - వలదు - కూడును - కూడదు — చెల్లును - చెల్లదు - తగును - తగదు - ఇత్యాదులు వలయ్వాదులు.

వ్యా—వలయు, వలను మొదలైన యీక్రిందిగణములోని ధాతువులకుఁ గ్రియయేకర్తగానున్నచో నట్టి క్రియావాచకశబ్దంబునకు నుజివర్ణకంబగును. పూర్వమందుఁడు మర్థభావలక్షణార్థములయందు ౪౦ సూత్రమున నుజివర్ణకము విధింపఁబడినది ఇపుడో క్రియకుఁ గర్తృత్వార్థమందు నుజివర్ణకము విధింపఁబడ్డది యని భేదము తెలిసికొనవలయు ((౧) జాతి (౨) వ్యక్తి (౩) సంఖ్యా (౪) కాల (౫) కారకంబులైదును ధాతువునకే యర్థములనియు, దీనిమీఁద ప్రత్యయము తొద్యశ్యార్థస్ఫోటకరణములో సహాయమగుననియు (ద్యోతకము) క్రి. పరి. ౨ సూత్రము వివరించుటచేని జెప్పంబడియె. కావున ధాతువునకు సహజార్థమైన కర్తృత్వమును నుజివర్ణకంబు స్ఫోటకరించుఁనని (ద్యోతకమని) తెలియందగినది.

ఉ—'వాఁడు చూడవలయు' అన్న వాక్యంబునకు వాఁడు చూచుట యావశ్యమని యర్థము. "వాఁడు" అన్న శబ్దము చూచుధాతువునకుఁ గర్తగా నన్వయించును

చూడక' అనునది వలయుధాతువునకుఁ గర్తగా సంబంధించునని యెఱుంగునది. ఇట్లు 'వారలు చూడఁగావలయు, ఇత్యాదివాక్యములయందు 'వారలు' అన్నబహువచనాంతము చూచుధాతువుతోడను' చూచుధాతువు కర్తగావలయు ధాతువుతోడను నన్వయించును గావున వలయుధాతువు సదా యేకవచనాంతముగానే యుండునని తెలియందగు — గీ॥ నిన్ను నిత్యసత్యనిరతుఁగా నెఱింగి యు। కార్యమునకు వలనుగలుగు టెఱిఁగి పనుపవలసె మాతభావముపేక్షించి। దేవహితము దీని దీర్పవలయు॥ ఆది. ౫ఆ॥ క॥ అపనది యట్టిదైవము। దగనిచ్చినయవ్వరంబుదప్పనెమనక। విగతభయవాసయోగ్యం। బుగనొక్కెడఁజెప్పుమిపుడ పోవఁగవలయున్॥ విరా ౧ ఆ॥ గీ॥ వలదుకుక్కలవిడువంగ వలవదేయ। నడిచి మొలపిడియమ్ముకఁ బోవునవమ్ము। బంకమునగొరిజదిగఁబడి పఱవలేవు। మమ్మలివ్వేళ రేగటిమన్నులందు॥ మను ౪ ఆ. వచ్చుధాతువువలయ్యాదులలోనిదని తెలియందగినది. కనుకనే యీపద్యములోని పాకునశబ్దము 'వచ్చు' నకుఁ గర్తయైనది ఇట్లు చను. అను ఇత్యాదులు గీ॥ చనునె? యిట్టిపలాడ సజ్జనులకాఁడు॥ పుట్టువులతోడ నీవును బుట్టినాఁడ। నట్లుగాక యహీనవంశాభిజాత। నై ప్రతివ్రతనగు నన్ను నడుగఁ జనునె॥ విరా ౨ఆ॥ గీ॥ ధర్మదేవత నీమసత్కర్మమునకు। మెచ్చి యెంతయుఁ బ్రీతిమై నిచ్చినట్టి। వరముగలుగంగ మన మీమివర్తనమున। నెచటనుండిన నొరులకు నెఱుఁగనగునె? విరా ౧ ఆ॥ (మూలము) సకర్మకంబునకున్వకూపప్రేరణార్థంబులు రెంటును గానుపద్వ్యణుబంధంబులం దొక్కొక్కటితోడ రెంటితోడం గూడుచోనగునవి గూడుంగూడ రూపంబు లెట్టి వయ్యె। వాని సొంపది నుదాహరించెద.

(పైసూత్రవృత్తి యందు)

కర్త్రర్థకము.

మొత్తుఁడు – వంటకమును – వండెను

ఆత్మనేపదకర్త్రర్థకము.

మొత్తుఁడు – వంటకమును – వండుకొనియెను

కర్మార్థకము.

మైత్రునిచేత - వంటకము - వండఁబడియెను

ఆత్మనేపదకర్మార్థకము.

మైత్రునిచేత - వంటకము - వండుకొనఁబడియెను

ప్రేరణకర్త్రర్థకము.

చైత్రుఁడు - మైత్రునిచేత - వంటకమును - వండించెను

ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము.

చైత్రుఁడు - మైత్రునిచేత - వంటకమును - వండించుకొనియెను

ప్రేరణకర్మార్థకము.

చైత్రునిచేత - మైత్రునిచేత - వంటకము - వండింపఁబడియెను

ప్రేరణాత్మనేపదకర్మార్థకము.

చైత్రునిచేత - మైత్రునిచేత - వంటకము-వండించుకొనఁబడియెను"

వ్యా. సకర్మకమైన వండుధాతువునకు స్వరూపార్థమందు నాలుగురూపంబులు నిరూపింపఁబడును,

స్వరూపార్థకరూపము. వండెను (౧)

అనఁగా ప్రేరణార్థములేనిది

ఆత్మనేపదార్థమందుఁ గొన్వనుబంధ మొక్కటియే

చేర్పఁగా..........................వండుకొనియె (౨)

కర్మార్థవిపక్షయందుఁ బడ్వనుబంధం బొక్కటియే

చేర్పఁగా..........................వండఁబడియెను (3

రెండును గూడుచో అనఁగా

ఆత్మనేపదకర్మార్థము లుభయంబును వివక్షింపఁబ

డఁగా..........................వండుకొనఁబడియెను (౪)

ఇట్లు స్వరూపార్థకరూపంబునకుఁ గొనుపడుశబ్దంబులలో నేకైకశబ్దసంఘటన చేతను, నుభయశబ్దసంఘటనచేతను మూఁడురూపంబులగు.

ఇంకను సకర్మకమైనవండుధాతువునకే ప్రేరణార్థమందు నాలుగురూపంబులును జూపంబడును.

ప్రేరణార్థకరూపము......వండించెను. (౧)

ఆత్మనేపదార్థమునుఁ గొన్వనుబంధ మొక్కటియే

చేర్పఁగా... ....వండించుకొనియెను.

కర్మార్థవివక్షయందుఁ బడ్వనుబంధ మొక్కటియే

చేర్పఁగా........ ....వండింపఁబడియెను.

ఆత్మనేపదకర్మార్థము లుభయంబును వివక్షింపఁబ

డఁగా......................వండించుకొనఁబడియెను.

ఇట్లు స్వరూపార్థకము (వండెను) ప్రేరణార్థరూపము (వండించెను;) అన్నవి గాక తక్కినవి కొనుపడుశబ్దంబులు పర్యాయముగా ఘటనచేతను యౌగపద్యముగా ఘటనచేతను ౬ రూపంబులగు.

స్వరూపప్రేరణార్థకరూపంబులు రెండును గూడఁగా నన్నియు నెనిమిదిరూపంబులు పైనిం జూపినవిధంబునఁ దెలియందగు.

(౫౨ సూ—చే, కొనుధాతువును ౮౭ సూ—చే, పడుజియుఁ జేర్పఁబడును)

123 సూ—గతిబుద్ధిప్రత్యవసానార్థశబ్దకర్మాకర్మకంబుల కప్రేరణంబునం గర్తయగునది ప్రేరణంబునం గర్మంబగు.

పోవు మొదలయినవి గత్యర్థకంబులు ॥ తెలియు మొదలయినవి బుద్ధ్యర్థకంబులు ॥ తిను మొదలయినవి ప్రత్యవసానార్థకంబులు ॥ విను - చెప్పు - చదువు - మొదలయినవి శబ్దకర్మంబులు ॥ అకర్మకంబులు

ప్రసిద్ధంబులు ॥ మైత్రుండు గ్రామంబుం బొందెను - చైత్రుండు - మైత్రుని గ్రామంబుం బొందించెను ॥ లోఁతిచోసహిత మిక్కార్యంబు గానంబడియెడి ॥ మైత్రుండు పుడమి నేలెను - చైత్రుఁడు మైత్రునిం బుడమి నేలించెను.

వ్యా—"యే గత్యర్థకాః, తే ప్రాప్త్యర్థకాః" (గమనార్థకధాతువులు పొందుట యన్న యర్థమిచ్చును) అని వైయాకరణుల సమ్మతియున్నందునఁ బొందు మొదలైనవి శేఖరాది గ్రంథకర్తల మతంబున "సుఖం ప్రాప్తః" ఇత్యాదులం దుం గాక తక్కినచోట్ల గమనములేక తమయర్థము సంభవింపనందున గత్యర్థకములు॥ ప్రత్యవసానంబు = భక్షణంబు॥ శబ్దము కర్మకారకంబుగాఁ గల ధాతువులు శబ్దకర్మంబులు నాఁబడు॥ మాటను వినెను. పాఠమును జెప్పెను ఇత్యాదివాక్యములందు కర్మార్థక ద్వితీయాంతములైన మాటయు పాఠమును అక్షరరూపమైన ధ్వనులే కాన, విను-చెప్పు ఇత్యాదులు శబ్దకర్మంబులయ్యె. అకర్మకధాతువులు సంస్కృతవ్యాకరణవ్యాఖ్యాతలు శ్లోకంబున సంగ్రహముగాఁ జెప్పియుండిరి. దాని నిందుం బొందుపఱచుచున్నాను॥ శ్లో॥ (౧) వృద్ధి (౨) క్షయ (౩) భయ (౪) జీవిత (౫) మరణం। (౬) లజ్జా (౭) సత్తా (౮) స్థితి (౯) జాగరణం। (౧౦) శయన (౧౧) క్రీడా (౧౨) రుచి (౧౩) దీప్త్యర్థం। ధాతుగణం తమకర్మకమాహుః॥ వర్ధిల్లుట, క్షీణించుట, భీతిల్లుట, జీవించుట, చచ్చుట, లజ్జించుట, ఉండుట, నిలుచుట, మేల్కొనుట, శయనించుట, క్రీడించుట, రుచించుట, ప్రకాశించుట యీ యర్థములుగల ధాతువులకర్మకంబులగునని యర్థము. సూత్రార్థము—గత్యర్థకాది పూర్వోక్త ధాతువుల ప్రయోగంబులోఁ బ్రేరణార్థము లేనియపుడు కర్తయైనది ప్రేరణార్థసమావేశమందుఁ గర్మంబగును. "ఉ. మైత్రుండు గ్రామంబుం బొందెను" ఇటఁ బొందుధాతువునకు స్వరూపాగమము ఈదళయఁగు మైత్రుండు కర్తయైనట్లు స్పష్టపడుచున్నది. "మైత్రుండు మైత్రునిం గ్రామంబుం బొందించెను" ఇటఁ బొందుధాతువునకు ౭౦వ సూత్రమునఁ బ్రేరణార్థ [illegible]య్యె. కానఁ బ్రేరణంబు లేని పూర్వవాక్యంబులోఁ గర్తయైన మైత్రుండు ప్రేరణంబుగల యీ వాక్యంబులోఁ బ్రకృతసూత్రంబునఁ గర్మంబైనందువలన ద్యోతక మైత్రశబ్దము ద్వితీయాంతమయ్యెను.

ఇట నీసూత్రము లేకుండనే చైత్రాదులుకర్మంబులై ద్వితీయనొందునని యిట్లు శంకింపరాదు. ఉదా—"చైత్రుండు మైత్రునిం గ్రామంబుం బొందంగాఁ బ్రేరేచెను" ఈవాక్యంబులోఁ బ్రేరేమధాతువు సకర్మకంబు గాన నీధాత్వర్థంబునకు మైత్రుండు కర్మకంబై కార. పరి. ౨వ సూత్రమున మైత్రశబ్దము ద్వితీయాంతమగుట కరతలామలకంబుగాఁ గానిపించెడిని. కాన "ప్రేరేమ" నకు నీవాక్యంబులో మైత్రుండు గర్మంబైనట్టులే, చైత్రుండు మైత్రునిం గ్రామంబుం బొందించెను॥ అన్నవాక్యములో సహితము ప్రేరేమధాతువునకుఁ బర్యాయశబ్దంబై పొందుధాతువుకంటెఁ బ్రేరణార్థకమైన యించుగాగమంబున్నందునఁ బూర్వవాక్యంబునందుం బలె నిటను మైత్రుండు కర్మంబగుట న్యాయసిద్ధంబగుచుండఁ బిష్టపేషణంబుగా నీసూత్రారంభమనావశ్యకంబని నక్కాణించుచున్నారు. అదియుక్తంబు; కాని దేవదత్తుఁడు అన్నమును వండుటకై యజ్ఞదత్తునిం బ్రేరేచెను. అన్నవాక్యమందుగూడఁ బూర్వవాక్యమందు మైత్రుండు వలె నిట యజ్ఞదత్తుండు "ప్రేరేమ" నకుఁ గర్మంబైనందునఁ బ్రేరణేంచుగాగమాంతమైన పొందించుధాతువునకు మైత్రుండు కర్మంబై "చైత్రుండు మైత్రునిం గ్రామంబుంబొందించెను" అన్నట్టులే యిటఁ బ్రేరణేంచుగాగమాంతమావండించు ధాతువునకు యజ్ఞదత్తుండు కర్మంబై "దేవదత్తుండు అన్నమును యజ్ఞదత్తునివండించెను (వండఁబ్రేరేచెను") అన్న యనిష్టప్రయోగంబు సంభవించును. కావున నీసూత్రారంభమావశ్యకంబు. పైనింజూపినవిధంబునఁ బ్రకృతసూత్ర మక్కరలేకయే యెల్లెడలను బ్రేరణేంచుగాగమాంతస్థలంబులలోఁ గర్త కర్మంబగుచున్నందున "ప్రాప్తె సత్యారభ్యమాణో విధిర్నియమాయ భవతి" [(ప్రాప్తించుచుండఁగాఁ జేయంబడిన సూత్రము నియమముకై యగును) అన్న న్యాయంబున నిపుడీసూత్రము నియమార్థమగును. "గత్యర్థకాదిధాతువులే ప్రేరణేంచుక్కగలవియైనపుడు కర్తగర్మంబగును గాని తక్కినధాతువులు ప్రేరణేంచుక్కగలవియైనను గర్తకర్మంబుగాదు" అనిన నియమంబీ సూత్రమున్నచో నేర్పడును. ఇపుడు వండు మొదలయిన తక్కినధాతువులు ప్రేరణేంచుక్కగలవియైనను యజ్ఞదత్తుఁడు కర్మంబుగాక కర్తగానే యుండి యాఖ్యాతముచేతఁ జెప్పఁబడనందున [విభక్త్యంతమైన క్రియచేత ప్రథమాంతార్థమై దేవదత్తుండే యాకాంక్షితుండై యజ్ఞదత్తుండట్లు గానందున] కార. పరి. ౩ సూత్రంబున ననభిహితుఁడైన

యజ్ఞదత్తునిం దెలుపునట్టి యజ్ఞదత్తశబ్దంబునకుం బెం దృతీయావిభక్తి గాఁగ "దేవదత్తుఁడు యజ్ఞదత్తునిచే వండించెను" అనిన ప్రయోగమగునని యెఱుంగునది. ఈసూత్రము నియమార్థమని సంస్కృతవ్యాకరణ వ్యాఖ్యానములలోను నహోబల పండితీయము లోను వ్రాయంబడినది. సంస్కృతవ్యాకరణంబులో దీనిమాతృకసూత్రమునొద్ద నైదు విధములైన ధాతువులను ప్రేరణార్థకములైనపు డైగుదాహరణంబులను స్పష్టార్థమీ శ్లోకంబునం జూపంబడినవి. శ్లో॥ శత్రూనగమయత్స్వర్గం। వేదార్థం స్వానవేదయత్। ఆశయచ్చామృతం దేవాన్వేదమధ్యాపయద్విధిం। ఆసయత్సలిలే పృథ్వీం। యస్స మే శ్రీహరిర్గతిః॥ దీనికిఁ బ్రతిబింబంబుగాఁ బద్యంబొనర్చి యుదాహరణపంచకంబు చూపంబడును. క॥ అరులం బొందించెను సుర।పురి; స్వీయుల శ్రుతులయర్థమును నెఱిఁగించెన్;। సురలం ద్రావించెసుధన్;। సరసీజాసనుని శ్రుతులఁ జదివించె; వసుం।దర నీటనుంచె నే శ్రీ। హరి; యాతఁడు నాకు శరణమనలక్ష్యముతో॥ చ॥ నునుజిగురాకుమేయఁ దటి నోరికెలంకులఁ దేటికుట్టినన్। నవరుహశాఖలం గునకువన్వనిఁ బాలుపికాంగనం బికం। బనవయమొప్పమాన్పఁగతి నాత్మముఖంబు ముఖంబుఁగూర్చిచుం।బనమొనరించెసందుసుడిమాయలుగా మగవారికృత్యముల్॥ వసు. 3ఆ. ఇటఁ గూడుధాతువు పొందుధాతువునకుఁ బర్యాయము. క్రి. పరి. ౮౦ సూత్రమున కూడించు కూర్చుటలు ప్రేరణరూపంబులు. [పురుషపికంబుతన మోమును (భార్య) మోమునఁగూడునట్లు చేసి అనిద్వికర్మకము] ఉ॥ కపటపునిద్రవోవుతఱిఁ గౌఁగిటనానుచు మోవిమోవిఁజే।రుపుచును గొన్నిరాత్రులు వరుందనియించె లతాంగియంతఁ ద। త్కపటముగాంచియుం గనని కైవడి వట్లయొనర్చెఁ గొన్నిరే। లపుడత,డాపలేక నగవల్లనతానును నవ్వె వేడ్కతోన్॥ కళా ౭ ఆ॥

(మోవిని మోవిని జేరునట్లు చేయుచును)

మ॥ అవిచారంబని పల్కనోడుదుము ధర్మాభిజ్ఞ నీయగ్రసం। భవుఁడస్త్యున్నత శక్తియుక్తుఁడు మహీభారసహిష్ణుండు భా। గ్యవదౌహిత్రుఁడు పాత్రుఁడీయనుఁడు లోకఖ్యాతుఁడుండంగనీ। భువనేశత్వభరంబుఁ బూన్పదగునే పూరున్ జఘన్యాత్మజున్॥ భార, ఆది. 3ఆ "జఘన్ పూరున్" భార, శా. ౨ఆ. ఇత్యాదిస్థలంబులలోఁ బూరు

ధాతువునకుఁ బొందుట, ధరించుట, యనునర్థములు సందర్భవశంబున నున్నందునని చ్చటను 'బూను' నకు పొందుట యర్థము చెప్పవలయు. అందున పొందించుట యర్థమిచ్చునట్టి ప్రకృతపద్యములోని ప్రేరణార్థకపూన్చు ధాతువు సమావేశంబునఁ బూనుంను గర్మంబగును. వహించుటయర్థము చెప్పుకొన్నచో "నీవహాఽర్హ" అనువా–చే ప్రేరణార్థకణిజంతవహధాతుసమావేశమందుఁ గర్తకుఁ గర్మత్వనిషేధమున్నందుననిచ్చటనుబూరువు కర్మంబుగాక కర్తయై యనభిహితుఁడైనందున (విభక్త్యంతక్రియచే నాకాంక్షితుఁడు కానందున) కార. పరి. 3 సూత్రముచేతఁ దృతీయావిభక్తివచ్చి "పూరుచే" అని ప్రయోగింపవలసివచ్చును. పూనునకాదివర్ణలోపము రాఁగా నూనునకు ధరించు ఇత్యాద్యర్థములు శబ్దరత్నాకరమందు॥ ఈప్రయోగంబు ప్రామాదికంబని చెప్పవలసివచ్చునుకాననిట సందర్భవశంబునఁ బూన్చునకుఁ బొందించుట యర్థంబని యూహించునది "భీష్ముండు ధర్మజునకు ధర్మంబుల వినిపించెన్; జనని పుత్రునకు నన్నమును దినిపించెన్" ఇత్యాది ప్రయోగంబులు కార. పరి. ౨౧ సూత్రమునను, లేక "అన్యస్యాఽకర్మకత్వేపి చ్ఛానా" అన్న నన్నయభట్టీయ సూత్రమునను గర్మార్థమందు ధర్మజ, పుత్రశబ్దములకంటె షష్ఠివచ్చి సాధువులయినవని తెలియందగు. అథవా "కన్వాదియోగంబునం బ్రయోజ్యకర్తకు షష్ఠినిత్యంబుగానగు॥ అనినసూత్రంబున నిచ్చట విను, తినుల సమావేశంబునందు "ధర్మజ, పుత్రులకు" షష్ఠియయ్యె.

124 సూ.—అనభిహితకర్తకొకానొకచో షష్ఠి బహుళంబుగానగు.

రాముఁడు మిథిలంగనియె ॥ రామునకు మిథిలగనంబడియె – రామునిచే మిథిలగనంబడియెను ॥ మైత్రుండుతత్వంబుం దెలిసెను – చైత్రుండు మైత్రునకుం దత్వంబుదెలిపెను ॥ కన్వాదియోగంబునం బ్రయోజ్యకర్తకు షష్ఠినిత్యంబుగానగు – విశ్వామిత్రుండు రామునకు మిథిలం గానిపించెను – కృష్ణుండర్జునునకు విశ్వరూపంబుం జూపెను.

అకర్మకంబున కప్రేరణంబునం దాత్మనేపద కర్మానుబంధంబులు లేమిం జేసి రూపభేదంబు లయినవని యూహింపఁగునది.

కర్త్రర్థకము.

మైత్రుఁడు - మనియెను

ప్రేరణకర్త్రర్థకము.

చైత్రుండు - మైత్రుని మనిచెను

ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము

చైత్రుండు - మైత్రుని - మనుచుకొనియె

ప్రేరణకర్మార్థకము.

చైత్రునిచేత - మైత్రుండు - మనుపఁబడియెను

ప్రేరణాత్మనేపదకర్మార్థకము.

చైత్రునిచేత - మైత్రుండు - మనుచుకొనఁబడియె

రెండియుం బ్రేరణాంబునం దించుగాగమంబు గలిగినచో సకర్మకంబునకుం బండ్రెండు నకర్మకంబునకుం దొమ్మిదియు భేదంబులని యూహించునది.

వ్యా—ఆఖ్యాతముచేత (ప్రసమాంతమైన యన్వయము, ఏది ఇత్యాదిశబ్దములు ద్వారమున) నాకాంక్షితము కాని యట్టి కర్తకు కార. పరి. 3 సూత్రముచేత చేతవర్ణకంబు ప్రాప్తించు చుండఁగా నీసూత్రంబు దానికి బాధకంబుగా నారంభింపఁబడియె.

ఉదా—"రామునకు మిథిలగనంబడియె" ఇది సకర్మకమైనకనుఁగొనుధాతువుకంటె క్రి. ప. ౪౯ సూత్రమున కర్మార్థమునందుఁ బడుశబ్దగ్గంబు విధింపఁబడి "రాముఁడు మిథిలంగనియె" అన్నకర్తృప్రయోగవాక్యములోఁ గర్మంబైన మిథిలానగరము కర్మప్రయోగవాక్యములో నాఖ్యాతముచేత నభిహితమైనందున (ఏదికనఁబడెను అనిప్రసమాంతకింశబ్దముచేత నాకాంక్షితమైనందున) కార. ప. ౧సూత్రముచేత సుశబ్దార్థమందుఁ బ్రథమయును కర్తయైన రాముఁడు ఆఖ్యాతముచేత నభిహితుండు కానందున కార. పరి

౩ సూత్రముచేత చేతనార్థకంబును ప్రాప్తించుచుండఁగా నీసూత్రంబుచే తదర్థకంబునకు మాత్రము బాధకంబై షష్ఠి వచ్చి పైవిధంబుగా వాక్యంబయ్యె. ఇది బహుళంబుగానఁ బక్షంబునఁ దృతీయయు వచ్చి "రామునిచే"— అనియు ప్రయోగింపందగు. "చైత్రుండు మైత్రునకుం బథ్యంబు దెలిపెను" తెలుపుధాతువు తెలియుధాతువు ప్రేరణంబుగాన [బుద్ధ్యర్థకము] ౧౩౩ సూత్రముచేత మైత్రుండు కర్మంబగుట ప్రాప్తించుచుండఁగా నీసూత్రంబున బాధింపఁబడి షష్ఠి వచ్చినదని యెఱుంగఁదగ్గది. సూత్రములోని బహుళగ్రహణమున నొకానొకచో ద్వితీయయునగు. ఉదా. క|| కడుఁదడవు విద్రబోయితి| బడఁతీ! నను దెలుపవలదె బలియుఁడొకరుఁడె| కృష్ణుజనమునఁబట్టిబలం| బెడలఁగ ననుదిగిచె నాతఁడెవ్వఁడు సెపుమా|| భా. ౧౦స. ౭ ఆ. "కన్యాదియోగంబునన్" అన్న సూత్రంబునకుఁ దాత్పర్యమేమనఁగా సంస్కృతవ్యాకరణంబున "దృశేశ్చ" అను వార్త్తికము చేతఁ బ్రేరణార్థకమా ణిజంతదృశిధాతువు సమావేశంబునఁ గర్త్తకుఁ గర్మత్వము విధింపఁబడి "దర్శయతి హరిం భక్తాన్" (మైత్రుఁడు హరినిభక్తులను జూపెను; ఇది ప్రతిపదార్థాంధ్రీకరణము) అని యప్రేరణంబునఁ గర్త్తయైన భక్తులు (భక్తా హరింపశ్యంతి=భక్తులు హరినిఁ జూచుచున్నారు) ఇపుడు ప్రేరణంబునఁ గర్మంబగుట యుదాహరింపఁబడియె. సంస్కృతవ్యాకరణానుసారంబుగా నాంధ్రభాషయందుం జూడ గత్యాద్యర్థకధాతువులకుఁ బ్రేరణంబునను ప్రేరణమందలి గర్త్త కర్మంబైనట్టులే దృశ్యర్థకధాతువులకుఁ గూడఁ బ్రేరణంబున నప్రేరణంబందలి కర్త్త కర్మంబగుట ప్రసక్తమగుచుండ నీసూత్రముచేతను సూరిగారు షష్ఠిని విధించుచుండిరని యెఱుంగనగు. ఉ. విశ్వామిత్రుఁడు రామునకు మిథిలం గానిపించెను. ఇట నప్రేరణంబునఁ గర్త్తయైన రామునకు (రాముఁడు మిథిలంగనియె) నీవాక్యంబున షష్ఠి వచ్చెను. కను, విను, తిను ఇత్యాదులు కన్యాదులు కనుధాతువునకుఁ బ్రేరణంబున ౭౦ సూ-చే నించుక్కును ౭౧ సూ-చేత ఙబుగాగమంబును ౭౨ సూత్రము క్రిందివాక్యముచేత నకారంబునకు దీర్ఘత్వమును ౭౫ సూ-చేత, నకారముమీఁది యుకారమునకు నిత్యంబును గలుగంగా "కానిపించు" అగును. ఈధాతువునకుఁ బ్రేరణార్థమే కాకుండ "ప్రత్యక్షమగు" అని యకర్మకార్థంబును గలదు. ఆ|| కానిపించి యేమి కావలయును వరం| బడుగుమనిన నేను నాత్మశక్తి| కొలఁది నతులు నుతులు సలిపెతుంబురు గాన| కలనవలన గెలువవలయునంటి|| కళా ౩ ఆ|| ఇట్లై రెండవయుదాహరణమందును నర్జునశబ్దంబుమీఁద షష్ఠియయ్యె "మూ

"పెను" చూచునది క్రి. ప. ౭౬ సూ-చేఁ బుగాగమంబు గలిగి చువర్ణంబు లోపింపఁ గాసైనది.

(సూ) అకర్మకంబున కప్రేరణంబునం దాత్మనేపదకర్మానుబంధంబులు లేమిం జేసి రూపభేదంబు లేదని యెఱుంగునది.

వ్యా—అకర్మకధాతువునకుఁ గర్మసంబంధము లేనందునఁ గర్మార్థమందు ౪౯ సూ-చే విధింపఁబడు "పడుజే" "కొను" ఇత్యాద్యకర్మకధాతువులకుఁ జేర్పఁబడదు. ఆంధ్రభాషాశైలిం జేసి యకర్మకంబులగు మనుప్రభృతి ధాతువులకుఁ "గొను" అన్న యాత్మనేపదానుబంధంబును జేర్పఁబడదని తెలియవలయు. ఒకానొకచో నకర్మకధాతువునకు సయితము పడుజేకొనులు ౧౦౯ సూత్రమున స్వార్థమందు సూత్రము. రానవచ్చును నిలఁబడు పండుకొను ఇత్యాదులు.

కర్త్రర్థకము,

మైత్రుండు మనియెను } ఇది యకర్మకంబు గాన నాత్మనేపదచిహ్నంబగు కొనుశబ్దమును కర్మార్థలాంఛనంబైన పడుజేయు లేనందున నొక్కటియే రూపంబు.

ప్రేరణ కర్త్రర్థకము చైత్రుండు మైత్రుని మనిచెను } క్రి. ప. ౭౩ సూ-మున చుక్కు ను ౧౫ సూ-మున నుకారముమీఁది యుకారమున కికారంబును గలిగెను.

చైత్రుండు మైత్రుని మనుచుకొనియె. } ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము. ప్రేరణంబున సకర్మకమైనందునఁ "గొను" అను నాత్మనేపద చిహ్నము చేర్పనయ్యెను

చైత్రునిచేత మైత్రుండు మనుపఁబడియె } ప్రేరణకర్మార్థకము. ప్రేరణంబు సకర్మకమైనందున "పడు" అను కర్మార్థచిహ్నంబు చేర్పనయ్యెను.

చైత్రునిచేత మైత్రుండు మనుచుకొనఁబడియె } ప్రేరణాత్మనేపదకర్మార్థకము సకర్మకము గనుక నుభయంబును కొనుపడుజులు చేర్పఁబడియె.

ఇట్లెల్ల యకర్మక ధాతువులకును, అప్రేరణంబునందు అనఁగా స్వరూపార్థమందు నాత్మనేపదకర్మానుబంధములు లేనందున నేకవిధమైన రూపంబును, ప్రేరణార్థ

మందు ప్రేరణరూపంబును (౧) కొనుపదుబులు వెవ్వేఱుగాఁ జేర్చుటంజేసి (౨) రూపంబులను నుభయంబును జేర్చుటంజేసి (౧) రూపంబును మిళితంబై యైదురూపంబు లేర్పడు. (మూలము) రెండిటయుం బ్రేరణంబునందు నిందుగాగమంబు గలిగినచో సకర్మకంబునకుం బంఫ్రెండు నకర్మకంబునకుం దొమ్మిది యుభేదంబులని యూహించునది.

వ్యా—మొదటి ప్రేరణార్థమందుఁ జుగాగమంబును తిరిగి ప్రేరణార్థమందు నించుగాగమంబును గలిగెనేని సకర్మకధాతువునకు ద్వాదశరూపంబులు నకర్మకధాతువునకు రూపనవకంబును నగును. క్రి. పరి. ౮౮ సూత్రమ్మునఁ బ్రేరణేంచుకు కంటెఁ దిరిగి ప్రేరణేంచుకు సంభవింపనేరదు గానఁ బ్రేరణచుకు కంటె ప్రేరణేంచుకు రావచ్చునని భావము. ఈవఱలోఁ బ్రేరణచుగాగమరూపంబులతోఁ గూడ నకర్మకమైన వసుధాతువునకు నైదురూపంబులు చూపఁబడియె. తిరిగి ప్రేరణంబునఁ జుగాగమాంతరూపంబుకంటె నిచుకు చేసి నాల్గురూపంబులును నిరూపింపంబడును.

(౧) యజ్ఞదత్తుండు చైత్రునిచేత మైత్రుని ననిపించెను. పునఃప్రేరణకర్త్రర్థకము ఇట నాఖ్యాతముచేత యజ్ఞదత్తుం డభిహితుండై చైత్రుండనభిహితుం డగుటం జేసి కార. పరి. 3 సూత్రమ్మునఁ జైత్రశబ్దంబుకంటెఁ జేతవర్ణకంబయ్యె.

(౨) యజ్ఞదత్తుఁడు చైత్రునిచేత మైత్రుని ననిపించుకొనియె (పునఃప్రేరణాత్మనేపదకర్త్రర్థకము)

(3) యజ్ఞదత్తునిచేత చైత్రునిచేత మైత్రుండు ననిపింపఁబడియె. (పునఃప్రేరణకర్మార్థకము) ఇటఁ గర్మార్థకమైన యాఖ్యాతంబుచేతను గర్మంబైన మైత్రుండభిహితుఁడై ప్రయోజకప్రయోజ్యులైన యజ్ఞదత్తచైత్రులిరువురును ననభిహితులైనందున కార. పరి. 3 సూత్రమున యజ్ఞదత్తచైత్రశబ్దములకంటెఁ జేతవర్ణకంబులు గలిగె. మైత్రుం డభిహితుండైనందున సుకార్థమందుఁ బ్రథమసూత్రమ్మునఁ బ్రథమావిభక్తియయ్యె.

(౪) యజ్ఞదత్తునిచేతఁ జైత్రునిచేత మైత్రుండు ననిపించుకొనంబడియె. (పునఃప్రేరణాత్మనేపదకర్మార్థకము) వెనుకటిరీతిగానే తృతీయాప్రథమావిభక్తులు దద్విధాయకసూత్రమ్ములఁ గలుగునని యూహించునది.

సకర్మకధాతువులనుం గూడఁ బ్రేరణార్థములు రెండింటియందు నుపయోగించి పంద్రెండురూపంబులను స్పష్టార్థము దాహరించెద.

(౧) మైత్రుండు తత్త్వంబుం దెలిసెను (కర్త్రర్థకము) (౨) మైత్రుండు తత్త్వంబుం దెలిసికొనెను (ఆత్మనేపదకర్త్రర్థకము) (౩) మైత్రునిచేతఁ దత్త్వంబు తెలియంబడెను. (కర్మార్థకము) (౪) మైత్రునిచేతఁ దత్త్వంబు తెలిసికొనంబడియెను. (ఆత్మనేపదకర్మార్థకము) (౫) చైత్రుండు మైత్రునకుం దత్త్వముం దెలిపెను (ప్రేరణకర్త్రర్థకము) ఇట క్రి. పరి. ౧౨౪ సూత్రముచేఁ బ్రయోజ్యకర్తయైన మైత్రునిఁ జెప్పునట్టి మైత్రశబ్దమునకు షష్ఠి గలిగినది. (౬) చైత్రుండు మైత్రునకుం దత్త్వంబుం దెలుపుకొనెను (ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము) (౭) చైత్రునిచేత మైత్రునకుం దత్త్వంబు తెలుపంబడియెను (ప్రేరణకర్మార్థకము) (౮) చైత్రునిచేత మైత్రునకుం దత్త్వంబు తెలుపుకొనంబడియెను (ప్రేరణాత్మనేపదకర్మార్థకము) (౯) యజ్ఞదత్తుండు చైత్రునిచేత మైత్రునకుం దత్త్వంబుం దెలిపించెను (పునఃప్రేరణకర్త్రర్థకము) (౧౦) యజ్ఞదత్తుండు చైత్రునిచేత మైత్రునకుం దత్త్వంబుం దెలిపించుకొనియెను (పునఃప్రేరణాత్మనేపదకర్త్రర్థకము) (౧౧) యజ్ఞదత్తునిచేత చైత్రునిచేత మైత్రునకుం దత్త్వంబు తెలిపింపఁబడియెను. (పునఃప్రేరణకర్మార్థకము) (౧౨) యజ్ఞదత్తునిచేతఁ జైత్రునిచేత మైత్రునకుఁ దత్త్వంబు తెలిపించుకొనఁబడియెను. ఇట్లు తక్కిన సకర్మకంబులకు నూహ్యంబులు.

ఇది క్రియాపరిచ్ఛేదము.



శ్రీ వేదాంతదేశికాయ నమః
[illegible]

కృదంతపరిచ్ఛేదము.

1 సూ—కృత్తులకర్థంబులు యథావ్యవహారంబుగ గ్రాహ్యంబులు.

ధాతువునకు విహితంబగుడుమిఞ్భిన్న ప్రత్యయంబుకృత్తునాఁబడు కృత్తులకువక్ష్యమాణంబులకు భావకర్తృకర్మాద్యర్థంబులు మహాజనవ్యవహారానుసారిగా నెఱుంగునది. ॥ఆఁక - బంధనము ॥ మొలక - నవోద్భిదము ॥ ఏలిక - పాలకుఁడు ॥ కోరిక - వాంఛయు వాంఛితంబును మూఁక - సంఘము॥ ఆడిక - నింద ॥ ఓడిక - ప్రోతస్సు.

వ్యా—కృత్ప్రత్యయంబులకు భావకర్మార్థంబులు పెద్దల వ్యవహారమును ననుసరించి తెలియందగినవి. కాని సూత్రంబులలో నాయాయియర్థములం జేర్చికాని, క, ఇక, ఇత్యాదికృత్ప్రత్యయంబులు విధింపఁబడవని భావము.

ఈతాత్పర్యమే "కృత్తులకు వక్ష్యమాణంబులకు భావకర్తృకర్మార్థంబులు మహాజనవ్యవహారానుసారిగా నెఱుంగునది" అని మూలమందే వివరణము చేయఁబడినది.

(మూలము] ధాతువునకు విహితంబగు డుమిఞ్భిన్నప్రత్యయంబు కృత్తునాఁబడు

వ్యా—"ధాతువునకు" అనిన క్రియాపరిచ్ఛేదమందలి ప్రథమసూత్రము క్రియాపరిచ్ఛేదమందే కాకుండఁ గృదంతపరిచ్ఛేదంబునందుం గూడ నధికారసూత్రముగా వర్తిల్లునని భావము. కృత్ప్రత్యయంబునకు లక్షణంబేమనఁగా డుమ్, ఱు, వు, రు, ను, మిఞ్ అనునవి దక్క ధాత్వధికారమందలి ప్రత్యయంబులు కృత్తులు నాఁబడునని యర్థము. డుమ్ములోని డువర్ణంబును మిఞ్ఞులోని ఇకారంబుతోఁ గూర్పఁగా "డుమిఞ్" అనిన ప్రత్యాహారం బేర్పడినది. [క్రి. ప. ౧ సూ] సూరిగారిచేత "కృదతిఙ్" అనిన

పాణినీయసూత్రమే యాంధ్రీకరించి యిట్లు వ్రాయఁబడినది యని తెలియందగు. భావాద్యర్థంబుల కుదాహరణము. ఆఁక॥ బంధనము. ఇట అడ్డగించు అర్థముగలయాఁగు ధాతువుకంటె నీపరిచ్ఛేదములో 3 సూత్రముచేతఁ గవర్ణకము రాఁగా "ఆఁగు + క" ఇట్లుండె. కవర్ణము పరమగుచుండ ధాతుగకారమునకు ౨ సూత్రముచేతను లోపంబై "ఆఁక" యయ్యె దీనికి నడ్డగించుట యర్థము గాన భావార్థమున కుదాహరణము. ఉ. దా "మొలక" నవోద్భిదము; దీనికిఁ బర్యాయపదంబుగా నిచ్చిన "ఉద్భిత్" అను శబ్దము "ఉద్భినత్తి భువఁ బీజంచ" [భూమిని బీజమును భేదించి వెలువడునది] యన్న యర్థమందు "సత్సూద్విష..............భిదచ్ఛిదయుజనీరాజాముపసర్గేపిక్విప్ అ3 పా ౨ సూ ౬౧] అనుపాణినీయసూత్రంబున ననుపసర్గ సూనకర్త్రర్థమందుఁ గ్విప్పు రాఁగా నైన రూపంబుగావున మొలక శబ్దంబును మొలుచుధాతువుకంటెఁ గర్త్రర్థమందు గవర్ణము వచ్చినది యని తెలియవలయు. ఉద్భిచ్ఛబ్దము బుత్యాగాసులలోనిది గాన నవోద్భిదము అని యయ్యె. ఆఁగు, మొలుచు, ధాతువులకంటె ౩ సూత్రమున నొక్కవర్ణకమే విధింపఁబడినను "ఆఁగు" కంటె భావార్థమందును "మొలుచు" కర్త్రర్థమందును నయ్యది యైనట్లు మహాజనవ్యవహారంబున దెలియఁదగినదే కాని సూత్రంబున విశేషించి యర్థములు పేర్కొనంబడవు. మొలక మొలచునది. [మొలచుటకు కర్త] ఇట్లే మూఁగుధాతువు కంటెఁ గవర్ణకము కర్త్రర్థమందుఁ గలిగి "మూఁక" = [సంఘము = మూఁగునది] అయ్యెనని యూహింపవలయు. "ఏలిక" పాలకుఁడు ఏలుధాతువుకంటె ౧౭ సూత్రమున ఇక వర్ణకము కర్త్రర్థమందుఁ గలిగె. [ఏలుటకుఁ గర్త యని యర్థము] కోరిక వాంఛయు వాంఛితంబును; కోరుధాతువునకు ౧౭ వ సూ-న భావార్థమందు ఇక వర్ణకము రాఁగా వాంఛ యర్థమగును. (కోరుట యర్థము) ఆ ధాతువుకంటెనే కర్మార్థమందు ఇక వర్ణకము కలిగియు "కోరిక" యనియగు. దీనికి వాంఛితము అర్థము (కోరఁబడినది); ఆడు [నిందించుట] ధాతువునకు భావార్థమందిక వర్ణకము రాఁగా "ఆడిక" = (నింద] యగును ఓడిక [=స్రోతస్సు 'ఓడు' నకుఁ గర్త్రర్థమందు ఇక వర్ణకము [ప్రవహించునదియని ప్రవహించు క్రియకుఁ గర్తయైనట్లు తోఁచుచున్నది]; ఇట్టులొక ప్రత్యయమే భావకర్మాద్యనేకార్థములయందు వచ్చుట యర్థమునుబట్టి యూహింపనది. ఇట్టి ప్రాతిపదికంబులకర్థములును, నిదర్శనముగాఁ గవి ప్రయోగంబులును, శబ్దరత్నాకరనిఘంటువులలో శాఖోపశాఖలుగాఁ బ్రకటింపఁబడును. కావునట్టి వ్యాకరణ శేషసూన్యశబ్దంబుల

కర్థము నిచ్చట నెత్తి వ్రాయుట యనావశ్యకము. ఏకధాతువునకే భావకర్త్రర్థవిశేషములయందు నేకప్రత్యయంబే గల్గినను, నొకధాతువునకే ప్రత్యయభేదంబులఁ బొలిపదికార్థభేదమున్నను, వ్యాకరణమ్మునంజేసి రూపవిశేషంబులున్నను, నట్టిస్థలంబుల నెంచి ప్రయోగంబులు ప్రమాణముగా వ్రాయంబడు ఇచ్చటఁ గోరికశబ్దము భావార్థమందును గర్త్రర్థమందును నిక వర్ణకంబుగలదైనందున నర్థవిశేషములయందుఁ బ్రయోగనిదర్శనమావశ్యకము. క॥ ఈకథ యెవ్వరుచదివినఁ। గైకొన్నను విన్నఁగోరికను వ్రాసినవా। రేకాలముశంభునికృప। నాకల్పముగందురైహికాముష్మికముల్ ॥ [ఇచ్ఛయర్థము; భావార్థము] "తగఁగోరికదీర్చెఁ బులిందకోటికిఁ" ఉ. రా. ౭ ఆ॥ [వాంఛితము కర్త్రర్థమందు ప్రత్య]

2 సూ—ఇటం గృత్కగతపవేములు పరంబులగునపుడు కగచయవలకు లోపంబగు.

కృత్సంబంధులగు కాదులు పరంబులగునపుడు ధాతువునంతంబులగు కగచయవలకు లోపంబగు ॥ మీఁదిలక్ష్యంబులం జూడంబడు.

వ్యా— స్పష్టము.

3 సూ—కవర్ణకంబులు గ్వాదులకగు.

అలుగు - అలుక ॥ ఆఁగు - ఆఁక ॥ ఎఱుఁగు - ఎఱుక - ఇట బిందులోపంబు· ఇట్లు గొన్నింట గ్రహించునది ॥ కడఁగు - కడఁక ॥ కలఁగు - కలఁక ॥ కాఁగు - కాఁక ॥ తునుగు - తునుక ॥ నడచు - నడక॥ నలఁగు - నలఁక ॥ పోవు - పోక॥ మడఁగు - మడఁక ॥ మలఁగు - మలక॥ మునుఁగు - మునుక ॥ మూఁగు - మూఁక॥ మొలచు - మొలక ॥ వచ్చునకు - రా - రాక ॥ వంగు - వంక ॥ వీఁగు-వీఁక ॥ ఇక కఫులుపరంబులగునపుడు కనునకు దీర్ఘంబగు- కానుక-కినియుముది

యుల కుత్వంబునగు - కినియు - - కినుక ॥ ముదియు-ముదుక ॥ ఇత్యాదు లలుగ్వాదులు.

వ్యా—"ఎఱుక" ఎఱుఁగు ధాతువునకీ సూత్రమునఁ గవర్ణకము రాఁగా ౨వ సూత్రమునఁ బ్రత్యయకకారపరత్వమందు ధాతుగకారమునకు లోపంబు. బిందువునకు నులోపంబిట విశేషము. ఇదిపరిచయమర్థమిచ్చుచో భావార్థమందుఁగ ప్రత్యయమును దక్కినజ్ఞానము, సోదె, గుఱుతు, జ్యోతిశ్శాస్త్రము ను అర్థములనవుడు కరణార్థమందుఁ [సాధనార్థమందు] గవర్ణకమనవలెను. దీనిచేతను యుక్తాయుక్తము మొదలైనవి తెలియఁబడునని వ్యుత్పత్తి చెప్పందగును. యుక్తాయుక్త వివేచనకు జ్ఞానము సాధనముగదా! పరోక్షమైన సంగతి తెలియుటకు సోదె సాధనము. [కరణము.] వస్తునిశ్చయంబునకు గుఱుతు సాధనము. ఆగతానాగతములు తెలియుటకు జ్యోతిశ్శాస్త్రము సాధనము. సాధనములైన జ్ఞానాదులను తెలుపుచున్నందున నెఱుకశబ్దము కరణార్థకము. ఉ॥ ఎఱుక పెట్టికేఁడు ధనము॥ (పరిచయము అర్థము: భావార్థము) క॥ చదివినయెఱుకలకుపరియెచదుననియెఱుకల్ లక్ష్మి. క ౭ ఆ (జ్ఞానము కరణార్థకము) గీ॥ భూతిడాఁచినపుఁబూసి త్రిశూలహ! స్తంబుడాఁచి చేత సజ్జయమర! వెలఁది మేనఁగల్గువీరుండు వెలఁది యైఁ! యెఱుకయెఱుక యనుచు నేగుదెంచె॥ నీర. ౨ ఆ॥ (సోదె; పరోక్షార్థజ్ఞాన సాధనము) సీ॥ ఇటునేలజేజేల కెఱుకైనచెంగావిసుదపంజదగు కొండఁజూచినాఁడ॥ కా ౫ ఆ॥ (గుఱుతు; వస్త్రమందలినీరుఁ జెంగావి బ్రాహ్మణులని తెలియుటకై సాధనమైనగుఱుతు) గీ॥ రాజునకుఁ గీడుపుట్టెడు రాజ్యమడఁగు! ననుచు నెఱుకచెప్పెడు జ్యోతిషాధములను! గుడుపుకొఱకువిప్రాకృతిఁగొన్న శూద్రుఁ! బాపహస్తదండము గొనఁబాడిగలదు॥ విజ్ఞా-ప్రా-కాం॥ (జ్యోతిశ్శాస్త్రము; పరోక్షార్థము దెలియఁగా సాధనము.) "తునుక" ("తునిఁగినది" అన్న యర్థము గావునఁ గర్త్రర్థమందిటఁ గవర్ణకము; గువర్ణలోపమే కాక పూర్వవర్తిబిందువునకు లోపము.) "మడఁక" మడత, మడుఁగు వస్త్రము అర్థము; మడలునదిఅనివ్యుత్పత్తివలనఁ గర్త్రర్థమందుఁ గవర్ణకము; "మలఁక" "మలక" ఇట్లు అర్ధబిందుసహితమును బిందురహితమును నయిన రెండుశబ్దములును "మలఁగు" వలననైన రూపములే మొదటిదానికి చిక్కు,

చుట్టు, మెఱిక. ఈయర్థములు భావార్థమునైనవి. రెండవదానికి మురక, మూకుడు; ఇట ద్రవ్యమర్థమయినందున మఱఁగువాఁడు, మఱఁగునది అనివ్యుత్పత్తిం జేసి కర్త్రర్థక ప్రత్యయాంతములు. "మూఁక" "మొలక" ఇయ్యవి కర్త్రర్థకములని పూర్వమందుఁ జెప్పంబడియె. "కానుక" కర్మార్థమందు రూపము (రాజుచే శ్రద్ధతోఁ గనఁబడునది = చూడఁబడునది] రూపాంతరము "కాన్క"; ౧౨ సూ—న పక్షాంతరమందు నిక వర్ణకము "కానిక" ఇదియుఁ గర్మార్థకరూపము. "కానుపు" అనునది కనుధాతువునకుఁ బ్రసవించుటర్థమున్నందునఁ దదర్థమందు ౧౧ సూత్రముచేత, బువర్ణకముగలిగి యీసూత్రమందలి సూరిగారివచనంబున నాదివర్ణదీర్ఘంబగు. "ముదుక" కర్త్రర్థమందుఁ గవర్ణకము [ముదియునది ముదియువాఁడు] "ఎట్టిగాఁ గడఁగితి మూడుకాళ్ళముదుక న్వరియింప" జై. ౪ ఆ॥ "కినుక" రూపాంతరము "కిన్క" కినియునను ౧౧ వ సూత్రమునఁ బువర్ణకంబును నుత్వంబును గానిపించెడిని. గీ॥ అనుచు గ్రేఁగంటు నీరసం బంకురింపఁ గినుపు కిలికించితము నాత్మఁ గీలుకొనఁగ॥ కాశీ ౪ ఆ. [కినుపు = కినుక]

4 సూ—ఇమివర్ణకంబు కలుగ్వాదులకగు.

కలుగు - కలిమి ॥ ఓరుచు ॥ ఓరిమి॥ కూరుచు - కూరిమి ॥ నేరుచు - నేరిమి॥ వ్రేలుచు - వ్రేలిమి । బడియు - బడిమి ॥ బ్రిదుకు బ్రిదిమి ॥ ఒడ్డు - ఒడ్డిమి ॥ తాలు - తాలిమి

వ్యా—"కలిమి" ఇటఁగలుగునకు బ్రకృతసూత్రమున నిమివర్ణకంబును "ఇమి" పరంబుగాఁగా రెండవసూత్రమున నంత్యగువర్ణంబునకు లోపంబును అపవాదనిత్యస్వర సంధియుఁ గలిగె. "కలిమి" భావార్థకమైనచోఁ గలియుటయర్థము "ఇట్టిమహిమ కలిమికిఁ గతమెయ్యది" భార. ఆ. ౪ ఆ॥ [కలుగుట] ఈధాతువునకు నధికరణార్థమందును ఇమివర్ణకము వచ్చును. క॥ కలిమియుమట్టులఁ జేర్చును॥ భార. శాం. ౧ ఆ (కలిమి = సంపద; దీనియందు సుఖముగలుగునని వ్యుత్పత్తి) "కల్మి" రూపాంతరము. "ఓరిమి" ఇత్యాదులందు నీసూత్రమున నిమివర్ణకమును రెండవసూత్రముచేత నంత్యవర్ణ

లోపమనని యూహింపనగును. “సూరిమి” (దీనిచేతఁ బ్రియపడుదురు అని వ్యుత్పత్తి! గనుక కరణార్థమందుఁ బ్రత్యయము. స్నేహము అర్థము). బడియు-బడిమి=(దృష్టిదోషపరిహారార్థము దిగఁదీయుట) తాలు-తాలిమి॥ “తాళు” అని ధాతువుగానున్న పుడల ఘులకారముతో నుండును. ఈళకారము కృదంతత్వావస్థయందు లఘులకారమయి “తాలిమి” అగు. రూపాంతరము „తాల్మి" క॥ ఈతాల్మిలేదుబ్రాహ్మణ! జాతికినీవెవ్వఁడవు నిజంబనవుడు నేఁ సూతజుఁడననియె నొప్పుము! నాతండామునివరేణ్యుఁడతికుపితుండై॥ భార. శాం. ౧ ఆ॥ ఉ॥ ఉత్తమభక్తి సేవలగనోపి యొనర్తు బ్రియంబు తాల్మియుఁ॥ మెత్తదనంబు సంతతము మేలుగఁదాల్తుసమస్తభంగులఁ॥ భార। ఆర. ౫౩.

5 సూ.— తజ్వర్ణకంబు చేయాద్యులకగు.

చేయు - చేఁత॥ అలయు - అలఁత॥ కూయు - కూఁత॥ కోయు - క్రోఁత॥ గీయు - గీఁత॥ నేయు - నేఁత॥ పూయు - పూఁత॥ పోయు - పోఁత ॥ మూయు - మూఁత॥ మేయు - మేఁత ॥ మ్రోయు - మ్రోఁత॥ రోయు - రోఁత॥ లాయు - లాఁత॥ వ్రాయు వ్రాఁత॥ వ్రేయు - వ్రేఁత.

కూయుధాతువు మొదలయిం దిప్రత్యయాంతము గీ॥ అకట! నాఁడు కూయి సాలికూయిని లాఁతి! వారికైన నరయవలయుననిన! నన్నుఁగీనుకుండు తన్నాఁగ నెట్టులు! చూడనేర్చు ధర్మనూనుఁడపుడు॥ విరా. ౨౩. ఇటు లనేకస్థలంబులందుం గూడఁ బక్వతి ప్రత్యయ విభాగం బూహింపవలయు!

వ్యా॥ “చేఁత” చేయుట. ఇట భావార్థకమునఁ బ్వర్థకము; క॥ వారొకయాగ్రహవృత్తిం! గూరి యధర్మంబుసేఁతకుం జాలరుదు! ర్వారబలులయ్యుఁ బాండుకు!మారులు శాంతాత్ములందుఁ మహి జనులెల్లన్॥ భా. ఉద్యో. ౧౩. (అధర్మంబుసేఁతకున్=అధర్మముచేయుటకు) కృత్యము అనునర్థమందుఁ గర్మార్థకము (చేయఁబడునది); ఉ॥ పూఁ

తపించినంటి వలపుం బచరించు కులంబు నీతికిన్। లేఁతగదమ్మ యిత్తెఱఁగ లేమ సురాంగన లెల్ల నిట్టిని। చేఁతను మెత్తురమ్మ దయ సేయక తిన్నని మేను వెన్నెలన్। వేఁతురటమ్మ యింతకును వేదురు సెల్లునటమ్మ యింతికిన్॥ మను. 3 ఆ "అలఁత" ఈ ధాతువునకు ౧౧ సూ-చేఁ బువర్ణకంబును, ౧౨ సూ-చే నిక వర్ణకంబును గలిగి "అలపు" "అలయిక" అని రూపంబులగు. "గీఁత" (గీయఁబడునది అనిన కర్మార్థమందుఁ దజ్వర్ణకము; గీఁటు అర్థము) 'మూఁత' మూయుట అన్న యర్థమందు భావార్థకము; మూకుడు మొదలైన మూయు పదార్థములు అర్థమైనపుడు కర్త్రర్థకము. 'మేఁత' పశువుచే మేయఁబడు తృణాదికమర్థము గానఁ గర్మార్థకము. 'రోఁత' జుగుప్స అర్థము; రోఁతలు (బహువ) తిట్లు అర్థము. ఇటఁ గర్త్రర్థకము. "వ్రేఁత" వేయుటయు, కార్యకారణాభేదోపచారంబుచేత వ్రేయుటవలన (గలిగిన) దెబ్బయు నర్థములు; క॥ ఆసూర్యభానుఁడీ క్రియ వ్రేసినయప్పరిఘునను జవిభుఁడధిక బలోల్లాసమునఁ బుచ్చుకొని పాడి। చేసెన సురులార్వన తని శిరమొక వ్రేతన్॥ నిర్వ 8 ఆ॥ (దెబ్బచేత) భావార్థప్రత్యయమైనను నీయర్థమందుఁ గార్యము కారణముతో నభిన్నమన్న బుద్ధిచేత నిటు ప్రయోగింపఁబడియె. ఈగణంబులోని ధాతువుల యుకారమునకుఁ దకారము పరమగుచో రెండవ సూత్రమున లోపంబు గలిగె. తజ్జుచేత్తుగాన బిందుపూర్వకంబగు. హ్రస్వముమీఁది యాబిందువు పూర్ణబిందువునగు.

6 సూ—కువవర్ణకం బడంగ్వాదులకగు

అడఁగు - అడఁకువ॥ ఎఱుఁగు - ఎఱుకువ॥ కలఁగు - కలఁకువ॥ నలఁగు - నలఁకువ॥ పెనఁగు - పెనఁకువ॥ పొలయు - పొలకువ॥ మఱచు - మఱకువ॥ మెలఁగు - మెలఁకువ-లోఁగు - లోఁకువ॥ వేగు - వేకువ.

వ్యా—కువప్రత్యయకకారము పరమగుచో (౨) సూత్రమున ధాత్వంత్యవర్ణమునకు లోపమగు.

“ఎఱుకువ” — ఎఱుఁగుధాతువునకుఁ గువవర్ణకంబు గల్గగా, ‘ఎఱుక’ శబ్దమందుంబలె బిందువుచోఁ గూడ ధాతువర్ణంబు లోపించు. దీనిచేతఁ దోయఁబడునన్న వ్యుత్పత్తిగానఁ గరణార్థమంబుఁ బ్రత్యయము ‘నలఁకువ’ — శ్రీనుకు సాధనంబుగాన వ్యాధియను నర్థమునఁ గరణార్థమందును; శ్రమ, బాధ ఇత్యాద్యర్థములందు భావార్థమందును; బ్రత్యయము, ‘పెనఁకువ’ — దీనియందు (యుద్ధమందు) పెనఁగులాడుదురన్న యర్థమ్మున నధికరణంబునఁ గువప్రత్యయము. తక్కిన మేళనాద్యర్థములయందు భావార్థమునని తెలియునది. ‘సాలువ’ — దీనియందు సంచరింతురన్న వ్యుత్పత్తి నిమార్గము, ఇత్యాద్యర్థములందు నధికరణార్థకము ‘పోఁబడి’ అర్థమందు భావార్థకము. ‘లోఁతువ’ — అడఁగునది ఇత్యాదివిశేషణార్థమునఁ గర్త్రర్థమందుఁ బ్రత్యయము. విశేష్యంబగుచో భావార్థకము. ‘వేఁగువ’ — ఈకాలమునుఁ దెల్లవాఱుచుండుంగానఁ బ్రభాతార్థమందు నధికరణార్థకము ‘వేగువచో’ హం. స. ౨ ఆ.

7 సూ — టవర్ణకం బాడ్వాదులకగు నగుచో నంతలోపంబగు.

ఆఁడు - ఆఁట॥ ఊరు - ఊట॥ ఊటుడు - ఊటుట॥ ఏఁకరు - ఏఁకట॥ ఓను - ఓట॥ తివురు - తివుట ॥ తేఁకు - తేఁట॥ త్రిమ్మరు - త్రిమ్మట॥ పండు - పంట॥ పాడు - పాట॥ మండు - మంట॥ వండు - వంట॥ వేసఱు - వేసట॥ అనుప్రయుక్తంబయిన యాటశబ్దంబు ప్రాయికంబుగాఁ గ్లీబసమంబగు ॥ కోలాటము - పోరాటము - మంద్రాటము॥ ఇత్యాదులు.

వ్యా — “ఆట” ఆడుధాతువునకుఁ బ్రకృతిమాత్రమున భావార్థమందుఁ డప్రత్యయంబును ధాత్వంత్య వర్ణమునకు లోపమునునయ్యె. ఇట్లు తక్కినవి యూహింపనలయు. ‘ఊట’ — ఊరెడు నీరు॥ (౨) మాలగ॥ — ఇయ్యర్థములందుఁ గర్త్రర్థకము ‘ఊటుట’ — ఊగడించుట ఇట భావార్థకము. ఉ॥ అంతలు చేసిపోనడచి యక్కట సంజయా చేతఁ జెప్పవు! త్రెంతురె యిట్టియాటుట మాడఁ బ్రియమందె యుధిష్ఠిరుండు దానంతన మ్మాత్రిక్రీడ్వకన వైనను కోపము డిస్స్వారోహీ! యూ సంకల్పమాహిమనుత్తి

నాశఁడు సెంమసెయన్నదమ్ములన్॥ భార—ఉద్యో 3 ఆ. గీ॥ ఉన్నయప్పుడు దొడకింమకయులేని యట్లుగాఁగ। మాటిమాటికిఁ బరికించి మందడీల। కెల్లనూఁటు యగుచు వర్తిల్ల నేర్తు॥ భార—వి—౧ ఆ; సాహాయ్యముగా నుండువాఁ డర్థముగానఁ గర్త్రర్థకము "తేట"—తేరినపదార్థము—ఇత్యాద్యర్థములయందుఁ గర్త్రర్థకము. 'పాటు'—పాడఁబడునదియర్థము గానఁ గర్మార్థకము. 'మంట'—జ్వాల యర్థమ యినపోఁ గర్త్రర్థకము—'మంద్రాటము'—క్లీబసముంబుగాన మువర్ణకముగలిగినది సంతాపార్థమున భావార్థము. శా॥ పంద్రెండేఁడులు నీగతింజనఁగ జంభద్వేషిము ఖ్యామరుల్ । మంద్రాటం బిగియేల చెప్పెదము కామాస్వంపి కీసేమముల్ । గుంద్రాయై నఁ జెమర్చునింతెకకటా! గోపాలచూడామణీ । గంద్రో కానరో వారుచెప్పఁ దగదా। కైలాస వానంయముల్ ॥ ఉ—హ—౨ ఆ. (కంద్రో—కందురో, 'అంద్రు' అన్నట్లు 'కంద్రు' అనురూపంబు, క్రి పరి. ౫౯—౬౨—సూత్రములనగు.)

8 సూ—టువర్ణకంబు పడ్వాదులకగు నగుచో నవి యాద్యక్షరశేషంబులయి దీర్ఘంబునొందు.

పడు - పాటు ॥ చెడు - చేటు - అడుచు - ఆటు ॥ కఱచు - కాటు॥ పొడుచు - పోటు॥ వయిచు - వాఁటు॥ ఏయు - ఏఁటు ఓడు - ఓటు - వ్రేయు - వ్రేటు,

వ్యా—పాడు—ఇటఁ బ్రకృతసూత్రంబునఁ బడు యొక్క యాదివర్ణమయిన పకారంబు మిగిలి దీర్ఘంబై టువర్ణకంబుతోఁ బైరీతిగారూపంబు నిలిచె. ఇయ్యది యాపదయర్థమిచ్చుచో దీనియందుఁ బడుగుదు (శ్రమపడుదురు) అని వ్యుత్పత్తిగాన నధికరణార్థకము. గీ పాండుసుతుల కిన్నిపాటులు పాటిల్లె ॥ భీష్మ ౧ఆ.

ఆటు—'అడుచు' వను నాద్యక్షరంబు మిగిలి దీర్ఘంబుతోఁ డువర్ణకాంతమయిన రూపంబు. కాటు—దంశనార్థమయినప్పుడే కఱచునకు నిట్టిరూపంబు. బోధనా

ర్ధకమయినచోఁ "గలుపు" అనియగు. మూలములో 'కలుచు' అని యుకారమధ్యము ప్రామాదికము. 'కలిచు' అని యుండవలయు. వాటు—పయిచునకుఁ డువర్ణకమును, ఆది వకారమునకు దీర్ఘమును. ఈధాతువునకుఁ క్రియాపరిచ్ఛేదమందలి (౧౦౩) సూత్రమున 'వైచు' అగు. ఏటు—బాణప్రయోగము. వ్రేటు—దీనికిరూపాంతరము వేటు. కొట్టు నఱుకు, అర్థము. వేయువలన వేటు అనురూపంబయినదని చెప్పంగూడదు. అపుడు విశ్లేషంబర్థమగుం గాని కొట్టుట యర్థము కాకపోవలసి వచ్చును.

9 సూ—పవర్ణకంబు తిరియ్యాదులకగు.

తిరియు - తిరిపము॥ కలియునకత్వంబునగు - కలపము ॥ పొలయు - పొలపము॥ మురియు ॥ మురిపము॥ సొలయు-సొలపము॥ వలియు - వలిపము.

వ్యా—తిరిపము తిరియునకు నీసూత్రమునఁ బవర్ణకము రాఁగాఁ దత్పరత్వంబున ధాతుయుకారమునకు ౨ సూత్రమునలోపంబు. కం. పరిసెలఁత లెన్నియేనియుఁ. దెరువుల ధనమునుగడించి తెచ్చుకొనఁగ నో! తరళాక్షి! యొక్క దాసరి తిరిపపుబాపనికి వలచితిరుగుట తగునే!॥ పర ౩ఆ. భిక్షయర్థముగాన భావార్థకప్రత్యయము సీ. కడదిరిపంబవై కాంతయునీవును దేశంబులం దెల్లఁ దిరిగితిరిగి॥ కవిక ౨ఆ. భిక్షుకుఁడు కర్త్రర్థకము. దీనికి వృత్తియందు 'ము' లోపము. గీ॥తిరిపజోగిఁ దగునె? దేవుఁ డనఁగ. వీర ౧ ఆ. కలపము—కలియునకుఁ బువర్ణకంబును ౨) సూత్రమున యులోపంబును నికారమునకత్వంబును గలుగంగఁ బైరూపంబయ్యె. కలయుధాతువును దిరియ్యాదిగణములో భావించినందున, కలపము అను రూపంబు సులభంబైనను కలియుధాతువునలనం గూడ నట్టిరూపంబు సిద్ధించుటకై యత్వంబు విధింపంబడియె. "కలుపు, కలుపుఁగోలు ఇత్యాది సాధారణప్రయోగంబులంబట్టి, ఇట్లు ఇకారమధ్యము గాను వ్రాయఁబడియె" నని బ. సీతారామాచార్యులుగారు కలియుధాతువుగూడ సుప్రసిద్ధమయి యున్నట్లు వ్రాయుచున్నారు. శబ్దరత్నాకరమందుఁ గలపము శబ్దము

నకు (౧) కలపుట (౨) పరిమళద్రవ్యములనుజేర్చి కలపినచందనము, అని కలయుధాతువు రూపముతోడనే యర్థవివరణము చేయఁబడినది. కాన ధాతుద్వయంబునుండియు నీరూపంబు నిర్వివాదంబు. క. తలయంటె నొకతె యొకతెకు గలపంబునఁ జేసితాపిగ్గెన నూనెన్. య ర ఆ. (కలపుట) సీ. కలపంబు లభినవగంధంబులుగఁ గూర్చి తనువున నలఁదుదు ననువుగాఁగ. భార. వి ౧ ఆ. (పరిమళవస్తుమిళిత చందనము.)

10 సూ—తవర్ణకం బావులించు లోనగువానికగు.

ఆవులించు - ఆవులింత॥ ఇగిలించు - ఇగిలింత॥ ఓకిలించు - ఓకిలింత॥ కుళ్ళగించు - కుళ్ళగింత ॥ కుసిలించు - కుసిలింత॥ కొక్కరించు - కొక్కరింత॥ కొప్పరించు - కొప్పరింత॥ గిలిగించు-గిలిగింత॥ ఇత్యాదులెఱుంగునది.

వ్యా—ఆవులింత—ప్రకృతసూత్రమునఁ దవర్ణకంబురాఁగా (౨) సూత్రమునఁ జుకారమునకు లోపంబు. ఇట్లు ఇగిలింత, గిలిగింత ఇద్యాదులం దూహించునది.

గీ॥ ఆవులింత, తుమ్ము, హాసంబు, నిష్ఠీవ। నంబు, గుప్తవక్త్రనములుఁగాఁగ।
సలుపవలయు నృపతికొలువున్నయెడల బా। హిరముగైనఁ గలని కెగ్గులగుట॥
భార. వి ౧ఆ.

సీ. కటికిచీఁకటి తిండికరముల గిలిగింత, సెవ్వాఁడు దొగకన్నె నవ్వఁజేవకు మను ౧ ఆ. ఈయర్థమందె గిలిగిలింతయనియుఁ బ్రయోగంబుగలదు. సీ. లలిఁగపోలంబులు గిలిగిలింతలు పుచ్చి।నవ్వింపఁ గలకలనవ్వినవ్వి హరి. పూ ౫ ఆ.

11 సూ—పువర్ణకంబు మాయ్యాదుల కగు.

మాయు - మాపు॥ మేయు - మేపు॥ అడుచు - అడుపు॥ ఇంచు - ఇంపు॥ ఏఁచు - ఏఁపు॥ ఏచు - ఏపు॥ కను - కానుపు ॥ కాచు - కాపు॥ చూచు - చూపు-తలఁచు - తలఁపు॥ తోఁచు - తోఁపు॥

తేఁచు - తేఁపు॥ త్రోఁచు - త్రోఁపు॥ ప్రాఁచు - ప్రాఁపు॥ పెనుచు పెనుపు॥ పొలుచు - పొలుపు॥ ప్రోచు - ప్రోపు॥ మెచ్చు - మెప్పు॥ మోచు - మోపు॥ వలచు - వలపు॥ వాఁచు - వాఁపు॥ ఇత్యాదులు మాయ్యాదులు

వ్యా—మాపు—మాయుధాతువునకు నీసూత్రమునఁ బువర్ణకంబు రాఁగా (౨) సూత్రమున (యు) లోపము. మాయుట యర్థమయినపుడు భావార్థకము "మసిత మార్చుటొప్పదు కడుమాపునైన"

మాపు—రాత్రి; ద్వైతప్రపంచము సుషుప్తిదశంబున నీకాలమందు నశించును. అనఁగా దైనందినప్రళయము దీనియందు జరుగుచున్న వ్యుత్పత్తిం జేసి యధికరణార్థమందుఁ బ్రత్యయము. (శర్వరీశబ్దఫలితార్థకము) అట్టి రాత్రికి సమీపస్థము గాన లక్షణావశంబున మాపుశబ్దమునకు సాయంకాలమును నర్థమగు. ఉ. మాపటివేళ నీవు వనమ్యము వెల్వడివచ్చి గోవ్రజ| ప్రాపితధూళిధూసరిత భాసితకుంతలమై సరోరుహోద్దీపితమైన నీమొగము ధీరజనోత్తమ! మాకు వేడ్కతోఁ| జూపిమనంబులన్ మరునిఁజూపుదుగాదె క్రమక్రమంబునన్. భాగ. ౧౦ స్కం. (మాపటివేళ (రాత్రి) మరుని జూపుదుగాదె యని ప్రధానక్రియతో నన్వయము). సీ. అరుణోదయమున శౌచాదులన్నియుఁ దీర్చి పరుస రేపటిసంధ్య వార్చవలయు| నాదిత్యుఁ డరుగుచున్నప్పుడు మాపటి (సాయంకాల) సంధ్యావిధానంబు సలుపవలయు. విజ్ఞా ఆచా. కాం. ఏఁచు ఏపు -(బాధ) "కుసుమాయుధు నేఁపుల కింతయోర్వలేక" మార్క. ౪ ఆ. ఏచు-ఏపు-(ఆధిక్యము) ఉ, ఉమా| వల్లభుఁ డాదినాయకుఁడు వాసవసంస్తుఁడు వెండికొండపై| నెల్లగణంబులుం గొలువ నేపునఁ బర్వతరాజపుత్రితో| నల్లలితాత్ముఁడై సకలసంపదలం గొలువుండె—వీర ౧ ఆ. కను కానుపు- ఇక. క. పు. లు పరఁగునపుడు కనునకు దీర్ఘంబగు. అనుతృతీయసూత్రాంతర్గణసూత్రము దీర్ఘము.

12 సూ—ఇకవర్ణకం బుజ్వాదులకగు

అంజు - అంజిక॥ అమరు - అమరిక॥ ఆగయు - అరయిక॥ అలయు - అలయిక॥ ఆడు - ఆడిక॥ ఓడు - ఓడిక॥ ఓపు - ఓపిక కను - కానిక॥ కూడు - కూడిక॥ కోరు - కోరిక॥ పొందు - పొందిక॥ పోలు - పోలిక॥ తూను తూఁగుననగు. తూనిక ఇత్యాదులు అంజ్యాదులు.

వ్యా—అంజిక (వెఱపు) ద్వి, ఇంజనేయుఁ డభీకుఁకాకృతినిలుచు। నంజిక మీచందమరయవచ్చితిని—రా. కిష్క–౦. కాం.

ఆడిక—(నింద). సీ. కువలయంబునఁ దనంతుఁ గూల్చు నాడిక బంధు జీవమా మోద గాఁ జేయనిసతి.

కానిక—ఇక. క-పు-లు పరంబగునపుడు కనునకుదీర్ఘంబగుఅనుత్రితీయసూత్రాంతర్గణసూత్రమునదీర్ఘము-"వృషముగాఁ।నికయిచ్చి కరుణఁజనింపఁబలికి"కోరిక-క.౦. ఈకథనెవ్వరు చదివినఁ। గైకొన్నను విన్నఁగోంకకనుఁవ్రాసినవా। రేకాలము శంభునికృప। నాకల్పముగందు రైహికాముష్మికముల్. పరునాయనసూత్రమున రూపాంతరము కోరికి.

13 సూ—అప్పాదులకు నజ యగు.

అప్ప - అప్పన॥ ఉజ్జ - ఉజ్జన॥ ఒప్ప - ఒప్పన॥ గట్ట - గట్టన గడ - గడన॥ దీవ - దీవన॥ పాట - పాటన॥ మన్న - మన్నన॥ పీచు - పీచన॥

వ్యా— అప్ప, ఒప్ప, ఉజ్జ, ఇత్యాదులు క్రియాపరిచ్ఛేదములోని ౬౩ సూత్రమందలి యాఁగలాదులలోనివి. అకారాంతములయిన యీధాతుఖండములకు నించుగాగమంబు పరంబగుచుండఁగాఁ గ౯. పరి ౭౯ సూత్రమున నుగాగమంబు వైభాషికంబుగాన అప్పగించు, ఒప్పగించు. అనియు, పక్షంబున సంధి. పరి ౧౦ సూత్రమున నప

దాదిస్వరంబుగాన నకారమునకు నిత్యసంధి గలిగి అప్పింపు, ఒప్పింపు, అనయు నగును గదా! అట్టియింపుగాగమాంతములయిన పైధాతువులలో నేకదేశవర్తులయిన, అప్ప ఒప్ప, ఉజ్జ (ఉజ్జగిల్లు) ఇత్యాద్యకారాంతధాతు ఖండములకును, వీచు, ఇత్యాద్యుకారాంత ధాతువులకును నజిప్రత్యయంబుగలుగు ధాతుశబ్దంబులపై వచ్చుటంజేసి నజిప్రత్యయంబు కృత్ప్రత్యయప్రకరణంబులో గణింపఁబడియె. అప్ప + న = అప్పన. అప్పనము (విభాషగాఁ గ్లిబసమంబు) కం. ఘనములజాలెలు దతనపుఁ। బనితసనోపరుస సామ్ముఁబనిచిన గణనా। ఘన కీవచ్చుఁగదా యిది। యనికోమపకొమిరెనాని యప్పన గొనుమఁట. శుక ౧ ఆ. (అనుమతి)

అప్పనము—ద్వి. దొరలుసామంతులు దుర్గాధిపతులు। నరియప్పనము లీయరని నిశ్చయించి॥ రా. అ. కాం.

(రాజులకర్పించెడి కానుక.)

పాట + న — పాటన — ఉ. పాటన సేయమిం గరుల పైఁ బశిర్ణపత్రపంకలా। లాటికమై పరస్మితవిలాసపుఁ జంద్రికడొంకి వాడుటం। దేటదొలంగి విన్ననగునీముగ మో యనమాసిచంద్రుఁ డో। పాటలగంధి! వ్రాలెనిదభానరుచిం దనకందుమీఁగఁట. (అలంకారము) మను 3 ఆ. వీచు + న వీవన ఇట నజిప్రత్యయంబు జేత్తుగానఁ గ్రియాపరిచ్ఛేదములోని ౨౦ సూత్రమున నుత్వమ్మున కత్వంబును, క్రి పరి. ౮౮ సూత్రంబున చకారమునకు వకారము రాఁగా వీవనయయ్యె. సీ. ధ్వజమువాహనము వీవన యునాదిగఁ దెక్కురూపులై గరుడుఁ డారూఢిఁగొల్వ॥ కళా. ౮ఆ. (విసనకఱ్ఱ)

14 సూ— బడి ధాత్వంతములకగు.

ఏలుబడి - కట్టుబడి - కనుబడి - కొనుబడి - గిట్టుబడి - చెల్లుబడి - చేరుబడి - తగులుబడి - తీఱుబడి - పెట్టుబడి - పోబడి - మ్రొక్కుబడి - వచ్చుబడి - సాగుబడి.

వ్యా—కట్టుబడి—బంటునకిచ్చెడి మాన్యము. సీ. ఇరుకైజీతపు చెక్కుటేలకు

గుజ్జుపఱుపుమామిడి కట్టుబడిగఁజేసి. చంద్రభానుచరి. పోబడి-ఇటఁ బోవుధాతువువర్ణమునకు నిత్యలోపంబనియు నెఱుంగునది. జాడయుద్ధము. సీ. పోయెఁబో పోయిన ప్రోయాలి పోబడి వెదకిపట్టుటద్యేల విహితమయ్యె.

15 సూ—గడచేర్యాదులకగు

చేరుగడ - తిరుగడ - తీఱుగడ - తేఱుగడ - తేగడ - మనుగడ - విడుగడ - మీనుగడ.

వ్యా—(చేరుగడ)— సమీపము దిక్కు. శరణము సీ. వగఁత్రియము సఫలంబు సాధింప, సమ్యక్పితృస్థితుంగావరింప। నైహికసుఖము లుపార్జింపవలసిన వారికి విప్రుల చేరుగడలు. (సమీపములు, సాంగత్యము లని ఫలితార్థము) భార. ఆను 13 ఆ. కం. నాకలకయే మానవ! కౌరవులను మఱియు నీజగంబుల కెల్లన్। జేరుగడనీవ నీపలు। కారయ వేనంబుగాదె యఖిలంబునకున్. భార. ఉద్యో. 3 ఆ. (దిక్కు) కం. ఆదియుమధ్యము నంతము। నాదేవేశునకులేమి నవ్వియుఁ దంతడీ। వేదములకు నానావిధ। వాదములకుఁ జేరుగడ భవత్కేపిన్నృపా!॥ భార. శాం. ౪ ఆ (శరణము, దిక్కు) తిరుగడ (మఱిపెట్టినగొట్టము.) తీఱుగడ (సమాప్తి) "నేఁడుసంగ్రామంబునకుఁ దీఱుగడ యగుఁ గాకని" భార. భీష్మ. ౨ ఆ. కం. పనులయెడమేలు గాంచిన। మనుగడ యగ్గలముసేసి మన్నింపుము రా। జనయజ్ఞభృత్యకోటిం। గొనియాడుము నేఁత పేరుగ్రుచ్చి కొలువునన్. భార. ఆశ్ర. ౧ ఆ. (మనుగడ—జీవనోపాయము) తేడగ—అఱిగిన నాణెము. విడుగడ. విడుదల. "జనకాత్మజాతంబున నాబలారికిన్। విడుగడఁ జేసె॥ నిర్వ ౭ ఆ.

16 సూ—ఇకి కోర్యాదుల కగు.

కోడికి - పూనికి - పోలికి - మనికి - మినికి - [illegible]

క్రోరికి క్రోర్కి—యనియుం గలదు. ఉ. అకట! యజాతశత్రుఁడను నప్పలు కిప్పుడు నిక్క—మయ్యె వానికిఁగురునాథ యిట్టులతనిం దెగఁజూచుట కోరకాజిఁబట్టి కొను గోరితివ్వానము దెప్పర మెంతయు నిత్తెఱంగు గోర్కి—కిఁ గత వేమి పాండవుల గెల్చి ధరణ సగమీఁ బలంచితే. భార. ద్రో. ౧ఆ.

పాలికి—క|| పెనుఁ బ్రాంపిలోపలను బ్రుంగిన ధేనువు నెత్తఁబోలికిని శల్యుండమ్మెత్తనసభ జబలమునఁ గలఁ గనియట్లుగ నిలిపె శౌర్యగర్వము మెఱయన్|| భార. శల్య. ౧ఆ.

17 సూ.—వు వర్ణకంబు మాన్యాదులకగు.

మను - మనువు. కాచు - కావు. కొలుచు - కొలువు. చచ్చు - చావు. తడయు - తడవు. నిలుచు - నిలువు. నోచ్చు - నోవు. పూచు - పూవు. ప్రిచ్చు - ప్రివ్వు

వ్యా—కావు-కాచు + వు; ఇట్లుండఁ, ఈ సూత్రమున వుప్రత్యయ వకారము పరమగుచుండఁ ధాతుచకారమునకు లోపంబు. సీ. కనదోయిఁ దిన్నఁగాఁ గాటుక తీరిచి న గుటిపై నునుఁగావు కుదురుకొల్పి|| చంద్రా. ౨ఆ. కావు—కాపని (రక్షణార్థమైన) బొట్టు. నోవు—నోచ్చునకు వుప్రత్యయంబు పరమగుచోఁ, జుద్వయ లోపంబును బూర్వంబునకు దీర్ఘంబునగు. 'వేదన' వ్యాధి, యర్థము. కం కౌరవపాండవులం దెవ్వా వ్వాఁడలమం జావు నోవువచ్చిన మేలు! గీర్వరము చిత్తమునని ట్లాయుమా నీకుదుఃఖమగునక్లైనన్|| భార. ఉద్యో. ౩ఆ. ప్రకీర్ణకపరిచ్ఛేదములోని ౬ సూత్రమున నూయేఁగాదులలోనిది గాన నోవునకారంబునకు ద్విత్వంబును, సమాసపరిచ్ఛేదములోని ౧౩ సూత్రమున దీర్ఘాక్షరంబు హ్రస్వంబునై "నొవ్వు" అగును. నొవ్వు—తే. వాయు సంగంబులందు దుర్వ్యాప్తిఁ గదిరి| నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు చెలుము| పందు తెవలేదుఁ గ్రమమున నెండుఁబఱఁచి| తనువు క్రమానగఁజేసి జీవుని వెలార్చు|| భార. అశ్వ. ౧ఆ. (నొవ్వు-వేదన)

18 సూ—అ వర్ణకంబు గిఱ్ఱాద్యుల కగు.

గిఱ - ఊఁద - ఎండ - కాయ - చదియ - తునియ - పరియ - పాయ - పిడుచ - మీఁట - మూఁడియ - వదర - వ్రియ్య.

వ్యా—చదియ—వలఁగుడు. ద్వి. కటములు చదియలుగాఁగఁ బడగలొత్తియు న॥ హరిశ్చ. ౧ఆ.

వదర—వదరుఁబోతు. ఆ. పేర్చినోరుమూయఁ బెడతలవాపోయె। దిట్టవదర గలఁడె యొసటుస్సైన॥ లక్ష్మీ. ౪ఆ. కం. పదునాలుగులోకంబులుఁ। బొదలింపం దుర్పింపనలసి పాపవులెంద్రెు। తుదఁ దారొక్కటియగుదురు। వదరులఁ జేయుదురు భేదవాదులనెల్లన్॥ ఉ. హరి ౨ ఆ.

19 సూ—అకవర్ణకంబు మాఱ్ఱాద్యుల కగు.

మాఱు - మాఱకము - అమ్ము - అమ్మకము. అంపు - అంపకము. పంచు - పంపు - పంపకము. వండుడకారంబు టకారంబగు - వంటకము. తోము - తోమకము. అద్దు అద్దకము.

వ్యా—తోమకము-తోముట మూలంబునఁ గ్రావడి మున్నప్రమాదమూలకంబు. న॥ పిడుకగోలుపంపుఁ దోమకంబునం బుటపుటనై-ఆము ర ఆ.

20 సూ—డువర్ణకం బాఱ్ఱాదుల కగు నగునపుడు పకారంబు చయులకగు.

ఆఱు - ఆఱుడు. అమ్ము-అమ్ముడు. అల్లు - అల్లుడు. ఎక్కు-ఎక్కుడు. క్రుమ్ము-క్రుమ్ముడు. చోపు-చోపుడు. తొక్కు -తొక్కుడు॥ తోను - త్రోపుడు॥ దంచు - దంపుడు॥ దాఁచు - దాఁపుడు॥

డిగు - దిగుడు॥ దోఁచు - దోఁపుడు॥ పేంచు - పెంపుడు - ప్రేఁపుడు ప్రాఁకు - ప్రాఁకుడు॥ మ్రాయు - మ్రాపుడు ॥ రాచు - రాపుడు ఇత్యాదులు.

వ్యా—ఎక్కుడు- ఆరోహణము (భావార్థమందు) వాహనము (ఆరోహింపనాశ్రయము; అధికరణార్థమందు); ఉ॥ ఎక్కుడినారోకో గరుడుఁ డెక్కుడుగాఁ గలవారు॥ ఉ. హరి ౬ ఆ.

దోఁపుడు—కలఁతయర్థము. దోఁపుధాతుసంభవము. భావార్థమందు డువర్ణకంబు. గీ॥ కలయఁ జోఁపుడు వెట్టింపగరియుఁ గిరియు। గాసరముఁ గేసరియు దుష్టికడితియొలుఁగు। బూరియు మొదలగు మెకములు కలఁకఁ దోలఁక। బెదరి నలుదిక్కులకుఁ బాఱె నదరిబెదరి॥ ఉ. రా. ౨ ఆ.

పెంచు, పెంపుడు. ప్రేఁపుడు—పెంచుధాతువునకే డువర్ణకంబు పరంబగునపుడు "ప్రేఁచు" ఆదేశంబై పరిష్కృతిసూత్రమునచే చకారమునకుఁ బకారంబగు. కర్త్రర్థకప్రత్యయము. ప్రేఁపుడు-పెంచువాఁడు, వర్ధిల్ల జేయువాఁడు; అధికుఁడని ఫలితార్థము. కం॥ సన్నపువారల (అల్పులను) నధిపతి! మన్నించినఁ బ్రేఁపుడైనమంత్రి కిఁ బ్రతుకే। మున్నది? మనుమున్నయతఁడు। సన్నకసన్నదటువాసి చనకున్నఁ జెడుఁ॥ పంచ. నా ౧ ఆ. మాపుడు-మలినము. కం॥ వలపలిదిక్కునకింముక। మలగంగాఁ దటిమి కులుచమాపుడుపుట్టం। బలపడఁగట్టి జటావల్కలమున నవ్వీఁగనున్నఁగనగప్పి తగ॥ భార. వి ౧ ఆ.

21 సూ—ఉవర్ణకం బకుక్యాదులకగు.

అడుకు-అంటు-ఒప్పు-ఒలుగు-ఒసఁగు.

వ్యా—అడుకు (లు) బడ్డునావబోసివేఁచికొట్టినవి. ఈయర్థమందు నిత్య బహువచనాంతము, కం॥ అడుకులు దన్ను [illegible]

సా॥ డొడలెఱుఁగక పాండుసుతులు సుడిగొనఁగవలసె నిప్పుడొకసాత్యకిచేఁ॥ భార. ద్రోణ ४ ఆ

ఒఱగు—ఒఱసుఎందు మూలములో నకారమస్య ము ప్రామాదికము. "ఒఱగు మీఁదటఁజేరి" కళా ౫ ఆ.

ఒసఁగు—ఈవి, త్యాగము, బహుమానము. గీ॥ చూచిసామాజికులు తమసొమ్ము లెల్ల|నొసగులుగనై॥ ప్రభా ४ ఆ.

22 సూ—వడిభృతులిట్లెఱుంగునది.

వడి; కొలువడి-గెలువడి-నటపడి. వ్యతిరేకంబున లేవడి. వి; తనవి-తెలివి- విరివి. అవు; తగవు - నగవు - ఉఱవు. ఇ: చేయి - వ్రాయి. కలి; కనుకలి - వినుకలి· ఇత్యాదులు మహాజనవ్యవహారంబుల నెఱుంగునది.

వ్యా—కొలువడి- కొలుచు + వడి; ఇట్లుండ, (౨) సూత్రమున, వకారాదిప్రత్యయపరత్వమ్మునఁ జులోపమని యెఱుంగునది. ఇట్లే, గెలువడి (గెలుచు + వడి) నడపడి (నడచు + వడి); ఇత్యాదులందు వడిప్రత్యయవకారంబు పరంబగుచోఁ జలోపంబు.

లేవడి—కలుగునకీసూత్రమున వడిప్రత్యయంబురాఁగాఁ క్రి. పరి. ౧౧౬ సూ. న, వడిపరత్వమున "లే" అనునాదేశంబు. లేమియర్థము. సీ. నిదురలేవడిఁ గొంపు నెరయుకన్ననతోడఁ బొడిపొడియైన మేపూతతోడ॥ గని ౫ ఆ. దారిద్ర్యమునన ర్థము. మ॥ లేవడిం। బడియుండెందగదంచు సత్వగరిమన్ మన్యంబు గన్పట్టఁగా॥ చంద్రా ౧ ఆ.

తనివి—తనియుధాతువునకు విప్రత్యయము పరమగుచుండఁగా వకారాదిప్రత్యయముగాన (౨) సూత్రమున 'యు' లోపంబు ఇట్లే తక్కినవానికిని నూహింపవలయు.

బాలవ్యాకరణ, గుప్తార్థప్రకాశిక.

తగవు-తగుట, న్యాయము క॥ కమలనమ్మియునిలిచినను [illegible] నిక్క-మేను నమ్మితి యును సుశీలకుశలతకాదు। యెవ్వడైనను బుద్ధిసౌసివు। తడవి [illegible] తగవు తగమియుణ్॥ భార. శాం. ౨ ఆ. (తగుట) గీ॥ చేటుగాలమైనఁ జెట్టుమాటలు గాక గాని తెరువు నట్టికజనములను। తగవుల్లతోఁ [illegible] విడువవు। నీకులనిమన మున నిశ్చయించు॥ భార. ఉద్యో. ౨ ఆ (తగవు-న్యాయము.)

ఉఱవు-ఔచిత్యము, ఉచితము, అధికము, అర్జనములు. ద్వి. [illegible] కోరసములకు నెలనెలపంట। యుంటవేదవిరహలనుడికించుచుంట॥ ౦. యు. ౯౦ (ఉఱవేద-ఔచిత్యముపోయి)

ఈశబ్దముల లఘురేఫయుక్తమును గానంబడియెడి. క॥ గురుమునకుణ్ వధురయుఁ బు।ష్కరముఁ బ్రసూనంబుఁ దగినకలరకులుమీకే। గురవగునదగొనుము హరి॥ యురవగు గోవర్ధనంబు నేనయొసఁగెదణ్. ఉ. హరి ౪ ఆ. (ఉరవు-ఉచితము).

కనుకలి-చూపు॥ చం॥ కనుకలినిట్లు చిత్రఫలకంబునఁ గాంచినయంతి సమ్మదం బునఁ గడునింతకెంతపరిప్రాప్తి వహించెనో॥ ప్రభా. ౩ ఆ.

వినుకలి-వినికి దీనివిన్నయువ్వినుకలియొట్టులైనన్ [illegible] సహించితి॥ హరి. ఉ ౩ ఆ.

ఇది కృదంతపరిచ్ఛేదము.

ప్రకీర్ణకపరిచ్ఛేదము



1 సూ—పదాద్యంబులు ఋ ఌ వర్ణంబులు రల తుల్యంబులు.

అతఁడు ఋషి - ఇటసంధిలేదు ఆఋషి- ఇట యడాగమంబు లేదు. వచ్చెఋషి - వచ్చెన్ ఋషి - వచ్చెనుఋషి. ఇటద్రుతమునకు లోపసంశ్లేష స్వత్వములు.

(వ్యా) పదంబు మొదటిఋకారమును, ఌకారమును, రేఫముతోడను లకారముతోడను, క్రమంబుగా సమంబులగు. సంధియందు నియ్యవి యచ్చువంటివిగాకహల్లువంటివియగునని భావము.

కం॥ ఆఋషిపుత్త్రుఁడుగట్టిన। చీరలు మృదులములు నవ్యశిష్టములుమనో।హరులు నాతనిపృథుకటి। భారంబున నొక్క కనకపట్టము వ్రేలున్॥ భార. ఆరణ్యపర్వ ఇట ఋకారంబు స్వరంబువంటిదిగాదు గాన సంధి. పరి. (3) సూ-న యడాగమంబు రాలేదు.

కం॥ ఝషకేతుద్వేషునకుఁ గి।బ్బిషపర్వతవృషున కమృతవిషనిధిజామా। త్రిషునకు ఋషిపూ।జితునకు విషమాక్షున కింద్రముఖదివిజపక్షునకున్॥ ఋకారంబు హల్లువంటిదిగాన "ఇషునకుఋషి" అనుచోట షష్ఠీవిభక్తి ద్రుతంబునకు సం. పరి. (౧౭ సూ-న, లోపంబుకలిగె. ఇట్లు స్వత్వసంశ్లేషంబు లూహింపునది.

చ॥ రతిపతిశర్మకర్త ఋతురాజబలావళి నెంచియేగుచు। ర్తుతులమధించి కైకొని సమానధనంబుల ముద్రవెట్టుచోఁ। బ్రతినవదీపికాశిఖికరంగెడు లక్కయుఁబోలెమంజు।లస్థితమయి తేఁటిముగ్గలపుఁ దేనియ గ్రాయుటఁ గంటివేచెలీ! వసు. ౩ఆ.

౨ సూ.—అచ్ఛికంబులం దుత్తమంబులగు ర లు డు ముందటి యేత్వంబునకు హ్రస్వంబు విభాషనగు.

నల్లేరు—నల్లెరు-పల్లేరు-పల్లెరు-పెన్నేరు-పెన్నెరు-మానేరు-మానెరు-ఆడేలు-ఆడెలు-కుందేలు-కుందెలు-తోఁడేలు-తోఁడెలు-నాఁగేలు-నాఁగెలు-నేరేడు-నేరెడు-మారేడు-మారెడు-పూరేడు-పూరెడు-తంగేడు-తంగెడు.

(వ్యా)—మూఁడచ్చులుగల యచ్చతెనుఁగు పదంబులందుఁ దృతీయంబులగు రు, లు, డు, లు పరంబులగునపుడు, పూర్వమందలి యేకారంబు విభాషను హ్రస్వంబగునని యర్థము.

నల్లేరు—ఇది మూఁడక్షరములుగల తెలుఁగుపదము.

ఇట రువర్ణంబు తృతీయంబు. అట్టి రువర్ణమునకు ముందుదియైన యేకారము, (లకారద్వయముమీఁదిది) వికల్పంబుగా హ్రస్వంబగు. కావున, నల్లేరుశబ్దము హ్రస్వముఖ్యంబును నగును. ఉదా. నల్లెరు.

కుందేలు— ఈమాట మూఁడక్షరములుగలది. ఇందు లువర్ణంబు మూఁడవది, అట్టి లువర్ణంబునకు ముందరియేకారము (దకారముమీఁదిది) విభాషను హ్రస్వంబుఁగాఁగా, కుందెలు' అనియాదిహ్రస్వముఖ్యంబగు. ఉ. ఇందుల కిమ్మెయిన్మనుజా లెన్నఁడువత్తురె పచ్చిరేనితఁగా| నంతముఁబొందెనిర్భరముసఁ కయనింతురయిట్టిపంటయుల్| కుంభము| సాచ్చివేగఁబని కొమలివారలఁ జంపితెచ్చినా| కుంపటవంటిపొట్టము రసాత్కటమానస మాంసఖండముల్|| భార, ౬ ఆ.

తోఁడేలు—క|| వలబోరినవానినిభటు| లలుగులపాలాడిరథపుకైపట్టిరి చే| బ్బులిమహిషమేలుఁగుఁగేఁటిఁ దోఁ| డెలుమొదలగువానిఁ గొన్నిటిని వేఁటకరుల్|| మ. ౪ ఆ.

నేరెడు — ఉ॥ ఆరమణీయజంబువునయందనిశంబును భూరిసింధుర। స్వాగఫలంబులన్నగము మైఁబడి వ్రియ్యఁగఁ దద్రసంబు సొం। పారఁగ ప్రవాహనదియై దనిజాప్తిఁ బ్రదక్షిణించియు। న్నేరెడుమ్రానిమూలమున నెక్కొనియుండు జగత్ప్రశస్తమై॥ స్వారో. 3 ఆ. గీ॥ నేరెటేటియసల్ దెచ్చి నీరజాప్తు। సానఁబట్టిన రాపాడి చల్లి మెఱిచి। పదునుసుగనిడిచే సెనో పద్మభవుఁడు। వీనిఁ గ్రాకున్నఁ గలదె? యీ మేనికాంతి॥ మను. 3 ఆ.

తంగెడు — సీ॥ కెలకులనున్న తంగేటిజున్ను గృహమేధి యపమానుఁడంగ సిద్ధార్థపేటి॥ మను; ౧ ఆ. ఇట్లుతక్కినవి యూహించునది.

3 సూ — ఉయ్యాల పయ్యెద తాయెతులం ద్రిక్కనామంబులం దుయాకుం దాలవ్యవక్రయోగంబు లేదు.

స్పష్టము.

(వ్యా) — ఉ॥ ఆక్కటికంబుమాలి ప్రజనాఁడిడినోఁవుదునోంపనైతినా। త్రిక్కరణంగి పోదురు పరిత్తులనూళులు వోవుకైవడిన్॥ (వాసిష్ఠరామా॰ 6 ఆ.) ఇత్యాది ప్రయోగంబులం జేసి త్రిక్కశబ్దము తక్కశబ్దమునకుఁ బర్యాయపదంబు.

ఉయ్యాల, పయ్యెద, తాయెతు వీనియందుం గాక తక్కిన నామవాచకములందు యకారమునకు, దాలవ్యవక్రయోగంబు లేదు. తాలవ్యవక్రమనఁగా "ఏదైతోః కంఠతాలు" అనుటం జేసి, ఎకారయోగంబు లేదని యర్థము. ఒకారము, "ఓదౌతోః కంఠోష్ఠం" అనుట నోష్ఠ్యవక్రముగాన, దద్వ్యావర్తనార్థమై తాలవ్యవక్రంబని చెన్పంబడియె. ఉయ్యాల ఇత్యాది శబ్దత్రయంబునం బలెఁ బయ్యెద, తొయ్యలి ఇత్యాదులందును మధ్యాక్షరంబున నెత్వంబుండునని భ్రమగలుగఁగాఁ దన్నివారణార్థ మీ సూత్రంబు రచియింపఁబడియె. ఈసూత్రార్థము కొంచెము చర్చింపఁదగియున్నది.

ఉయ్యాల, పయ్యెద, తాయెతులందక్క నామంబులందని సూత్రమునందు వక్తవ్యార్థకమయిన తక్కశబ్దముతో నామవాచకములనుండి (ప్రాతిపదికంబులనుండి) యుయ్యాలా ప్రత్యయంబయిన్ను వర్జింపఁజేసి "వర్జితయుక్త మన్యపర్యాయకరణే, కథాగ్రాన్యకః,"

నఞ్ యుక్తమివయుక్తంచయత్కించిద్దృశ్యతే,తత్రతత్సాదృశ్యాద్భిన్నే తత్సదృశే, అధికరణే=ద్రవ్యే,కార్యంవిజ్ఞాయతే॥ హి=యతః, తదాఅర్థావగతిః=అర్థప్రతీతిరస్తి) అను పరిభాషాన్యాయంబున నఞ్ యుక్తస్థలంబునందు నివశబ్దయుక్తస్థలంబునందుంబలె భేదసాదృశ్యంబులు తోఁచుచుండుంగావ నామంబులందుంబలె (ప్రాతిపదికంబులందు) నుయ్యేలాదిత్రయంబున నఖండశబ్దత్వరూపధర్మంబు (ఏకపదత్వము) సాదృశ్యంబున స్ఫురించుచున్నది. ఇయ్యవి యవయవార్థశూన్యములయిన యఖండశబ్దంబులని సూత్రకారుని తాత్పర్యము. ఈసూత్రమప్పకవ్యాదిగ్రంథకర్తలమతంబునకు నత్యంతవిరుద్ధము. కాన నయ్యది యిచ్చట నుద్ఘాటింపఁబడుచున్నది. అప్పకవీయముఁ ద్వితీయాశ్వాసము,
గీ॥ ధరణి నుయ్యేల, పయ్యెద, తాయెతులను। గలయకారంబులకు వక్రములు నిజంబు. ముద్దరాజు రామనవానిమూఁటినిపద। మధ్యయాలని చెప్పె నిమ్మాటమిథ్య॥ తే॥ ఊయెల కాకగుటచేత నుయ్యేలయ్యెఁ॥ బయిని నెదకునిక్కవక్రోక్తిఁ బయ్యెదయ్యెఁ॥దల్లికాపునకై। కట్టఁదగినసరులు। తేలఁబల్కఁగ.దాయెతుల్ దేశ్యములను॥ ఉయ్యెల లోనగుశబ్దంబులు కవిలోకసంజీవనియందు ముద్దరాజు రామన్న యేకపదంబులని భ్రమనెంది యాశబ్దంబులలోని మధ్యయకార మెత్వంబుగలదనిలక్షణంబునెప్పెగాని యయ్యది యవిచారితరమణీయంబనియు, పేలాశబ్దభవంబైనయేలశబ్దంబుపరిష్వంగాంగంబునొందఁగా, ఊఁచు + ఏల „ఉయ్యెల'' యనియు, ఎదకుఁబయినుండునన్న వ్యుత్పత్తినిజేసి „పయ్యెద''యనియు తాయి (తల్లి) + ఎత్తులు (నందలు) అనుచోఁ దల్లిరక్షకై కట్టినదండలన్న యవయవార్థమునఁ డకారమును దేల్చిపలుకగాఁ „దాయెతు'' లనియు శబ్దనిరూపణంబు సూపి, ఏల మొదలగువానికిఁ బదద్వయమధ్యంబున సంధిలేమింజేసి యడాగమంబు గలిగెంగాన,కృష్ణునియేలలు, రామునియెద, లక్ష్మనియెత్తు, ఇత్యాదులందుంబలెఁ ప్రత్యేకలక్షణసూత్రమనావశ్యకంబన్న తాత్పర్యంబున నప్పకవీంద్రుండిట్లు ఖండించె. శబ్దరత్నాకరమందును „ఊయేల, శబ్దమునొద్ద „ఊఁచు + ఏల అనిఁయవయవార్థము చూపఁబడినది' ఇట్టి వాస్తవార్థంబును బరిశీలింపక సూరిగారు, „తే॥ దాయెతులు నుయ్యెలయుఁ బయ్యెద, యనుదక్కఁ। గలుగదెత్వంబు మధ్యయకారమునకు',॥అనిన కవిలోకసంజీవని ననుసరించి యేకపదంబులన్న భ్రమమూలంబున నీసూత్రమురచించెనని యెఱుంగునది. ఈసూత్రంబున నుయ్యేలాదిశబ్దత్రయంబునం గాకతక్కిన నామంబులందు మధ్యయకారమునకెత్వములేదని విధింపబడ్డదిగాని యుయ్యేలాదులందు సర్వదా యెత్వమే యుండునని

నియమింపఁబడలేదు గాన (౮)' (౨) సూత్రములప్రకారమున నెత్వరహితములైన యుయ్యాలాదిపయ్యదశబ్దంబులును బరస్పరవిరోధంబులేక గ్రంథకర్తమతంబునరక్షితంబులయ్యె. అప్పకవి యెత్వయుక్తములైనయుయ్యాలాదిత్రయంబునకే తనగ్రంథంబునఁ గవిప్రయోగంబుల జూపెను అంతమాత్రమున నెత్వములేనియుయ్యాలాదులతనిమతంబున నప్రమాణంబులనియూహింపఁదగదు. అతండుస్థాలీపులాకన్యాయంబునఁనట్టులుదాహరించెనని యెఱుంగునది.

ఉయ్యేల—చ॥ కలిదమయింతిఁబాపసమకట్టి సతింబతివాయనోపఁడా। లలనను దీర్ఘసౌహృదబలంబున నిట్టులురెంటఁజేసి య। న్నలుఁడువిమోహరజ్జులఁబెనంగి గతాగతకారియైన యు। య్యేలనుబోలె నూఁగడకయెంతయుఁ బ్రొద్దువినిశ్చితాత్ముఁడై॥ భార. ఆర. ౨ ఆ.

పయ్యెద—సీ॥ పలఁబడఁజక్కన్నల్ వలెనున్నజిలుగు పయ్యెదలోని గబ్బపాలిండ్లు మెఱయ॥ య. 3 ఆ.

తాయెతు—సీ॥ ఒకయింతియొరగినసికఁమీఁద ముడిపువ్వు బెత్తులు దొరయఁదాయెతులు చుట్టి॥ చం. భా. చరి.

గీ॥ ఇమ్ముగా మేల్పసిండి తాయెతులు మొల్ల। విరిసరుల్ దట్టముగఁజుట్టివేసినట్టి యొరసనమీఁదఁ బైచెంగులునిచికట్టి। నట్టి బురుసారుమాల్ హజాయల్ బిట్టుదనర॥ రసి॥ ౧ ఆ.

4 సూ—ఊయెల యూయాలల చాఁపుల నొండొంటికింగుఱుచయొండెనగు.

ఉయేల - ఊయెల - ఊయేల - ఉయాల - ఊయల - ఊయాల - వక్ష్యమాణంబు యద్విత్వంబు - ఉయ్యేల - ఉయ్యెల ఉయ్యాల - ఉయ్యల.

(వ్యా)—ఊయేల, ఊయాల. ఈ రెండు పదంబులలోని దీర్ఘంబులకుఁ బర్యాయం బున హ్రస్వంబు విభాష నగునని యర్థము. ఒక్కొక్కటియే హ్రస్వంబు వికల్పంబున నగుంగాని రెండుదీర్ఘంబులు నొక్కమాఱుగా హ్రస్వంబులు గావని ఫలితార్థము.

ఉయాల—సీ॥ నిలువుటద్దములు గంటలయుయ్యాలలు హంసతూలికపాన్పులు దోమతెరలు॥ షా. 3 ఆ.

పైనింజూపినవిధంబుల సంధిని వర్ణవికారంబులు గల్గెనని యూహించు మనది. పయ్యద శబ్దమునొద్ద నిట్లులే బ. సీతారామాచార్యులవారు వ్రాసిరి.

5. సూ—పయ్యెద పయ్యాద.

(వ్యా)—"పయ్యద" అని యకారమన్యముగాను నుండవచ్చునని యర్థము. సంధిని వర్ణవికారమని శబ్దరత్నాకరము.

సీ॥ గాలివేగమునఁ బయ్యద కొంగుపడలిన. .షా ౫ ఆ!

6. సూ—ఉయేలాదులం దొలియచ్చుమీఁది హల్లునకు ద్విర్వచనంబొండె నగు.

ఉయ్యేల - ఊయేల-ఊయేల - ఊయెల - ఊయాల - ఊయల - ఆయె - ఏలిదము - ఓయు - ఓయారము - కోపు (ధనుర్గ్రహము) జాజర - తీనియ - తీయము - తేప (ప్లవము) తేమ - తోయలి- దీవియ - నూవు - నోవి - నోవు - పూవు - పేయు - మోక (అంకురము) మోటిక - మోవు - వీయము - ఇత్యాదు లూయేలాదులు.

[వ్యా)—ఊయేల మొదలగుశబ్దంబులయందుఁ బ్రథమస్వరంబుమీఁది హల్లునకు ద్విత్వంబుపక్షంబున నగు. ఉదా. ఉయ్యేల. ఇటఁ బ్రకృతమాత్రమున బ్రథమస్వరం బైన యూకారముకంటెఁ బరంబైన యకారమునకు ద్విత్వంబురాఁగా సమాసపరి ॥౧౩ సూత్రమున, ఊకారమునకు హ్రస్వంబు. ఇట్లు ఊయాల, ఊయల శబ్దంబు లీగణంబులో నిమగుటంజేసి ద్వితీయహల్లునకు ద్విత్వంబురాఁగాఁ సమాసపరి. (౧౩) సూత్రమున దీర్ఘం

టునకు హ్రస్వంబుగలిగి, ఉయ్యాల, ఉయ్యల' అనురూపంబులునగు. సీ॥ జోదలఁజవలేటి లేఁదరఁ గలుబాలుఁడగుచందమామ నుయ్యాలలూఁపు॥ హరి. ఉ. ౬ ఆ. ఉయ్యాల శబ్దము; ఊయేలయొక్క రూపాంతరమని శబ్దరత్నాకరము. ఇట్లు తక్కినశబ్దములు వికారాంతరములని యూహింపనది. క॥ పలుమరుతలయంటితెగఁ। నలుఁగిడిదోయిళ్ళజలమునఁ బోఁకాడిం చిలిలింజన్నిమ్చుచు; ను।య్యాలనూఁపుమఁ దేనుపఁపాడఁగ నావర శిశువుఁ॥ కళా. ౬ ఆ. సీ॥ ఉయ్యాలతొట్టిలోనునిచి చేతులుపట్టి యూఁచియూడెదు పాటనుబ్బనేర్చె॥ వి. పు॥ ౭ ఆ ఏలిదము. క॥ బాలుఁడని తలఁచిరివుతో। నేలిదమునఁ గలసియునికి యిదికార్యమె॥ భార. ఆది. ౬ ఆ.

ఎల్లిదము—పూర్వమందుంబలె నిటఁ బ్రక్రియ యూహించిపది.

చ॥ అనవిని యింద్రుడిట్లనియె నగ్నికినిమ్మరివోయిచెప్పు మ।జ్జనపతితోడ నాపలుకు సమ్మతిఁజేయక తక్కనేని నే। బనిచెదవజ్రముఁ జమునిపాలికి నన్నరనాథువేగ మే। యనుచుటకింత యెల్లిదమె యాతనికిన్ మనయాజ్ఞ దూరయక।భార. ఆశ్వ ౧ ఆ.

ఉ॥ ఇంతలుకన్నులుండఁ దెరువెవ్వరివేఁడెదు భూసురేంద్రయే। కాంతమునందునున్న జనరాండ్రనెపంబిడ పల్కరించులా। గింతియుకాక నీవెఱుఁగవే మునువచ్చిన క్రోవచాప్పనీ। కింతభయంబులే. కడుగ నెల్లిద మైతిమె మాటలేటికిఁ॥ మను ౨. ఆ.

జజ్జర—జాజరశబ్దము పకృతగణంబులోనిది గాన ద్వితీయాక్షరమురకు ద్విత్వంబు రాఁగాఁ దాలవ్యమునకు సమా-పరి-(౧౩) సూ-న, హ్రస్వము. ద్వి॥ వలదువసిష్ఠ యీ విట్టి జజ్జరల। (పంచనలకు) కలఁగునే కౌశికుఁడల్పునిరీతి॥హరిశ్చ ౧భా.

తక్కిన యీగణాంతర్భూతశబ్దంబులును నిట్లే ప్రయోగింపంబడు.

7 సూ—అకారంబు క్రింది అకారంబునకుం దుదినులుల క్రింది నలలకు లోపంబు బహుళంబుగ నగు.

అట్టు - అటు. గొట్టియ - గొటియ. కన్ను - కను. నన్ను - నను. పల్లు - పలు. విల్లు - విలు.

(వ్యా) గొజ్జియ- ఇత్యాదులయందుఁదుదికానిచోటను అకారలోపంబునకై అకారము ద్వంద్వంబునం జేర్పఁబడలేదు.

ఆలు—సీ॥ ఇందుబింబముఁజూచి చెందుప్ప. గలుగుసావి (అని) యఱులెత్తినా కంగ నాసపడిన॥ కాశీ ౩ ఆ:

గొజ్జియ—ఉ॥ అవని నారగపంట్లలు। గొజ్జియల వాడియునుపఱుపఁగన్. భార. ౨౦. ౪ ఆ.

పలు—సీ॥ పలురాకమునువచ్చి బాలువేలువుమన్నఁ బంప్లులేమన్న నభావ్యుఁడనియె॥ భాగ ౯ స్కం:

8 సూ—అక్కటాదులజడ్డకు లోపంబు విభాషనగు.

ఆకట - అక్కట. అక్కట - అట్టిక - అట్టుక - అట్టె - అయ్యో - అయ్యారె - అవ్వారి - ఇట్టిక - ఉప్పసము - ఉమ్మి - ఎక్కసక్కియము - ఎక్కసెక్కియము - ఎక్కిరింత - ఎడ్డ - ఎన్నిక - ఎమ్ముక - కజ్జాయము - కట్టా - కట్టిక - కప్పురము - కమ్మటము - కమ్మతము - కువ్వాడము - కొట్టిక - కొమ్మ - కొయ్యగూర - గయ్యాళము - గుజ్జరాతి - చిట్టి - చిన్న - చిమ్మట - చెన్నఁటి - చెప్పము - చెప్పఁడు - చెమ్మట - చెల్లియలు - జవ్వాజి - జాబిల్లి - తమ్మటము - తమ్మలము - తల్లి - తుమ్మికి - తువ్వర - తెల్లి - దవ్వ - దివ్వియ - నవ్వ - నిద్దుర - నివ్వరి - నివ్వాళి - నువ్వ - నెట్టిక - నెమ్మలి - పవ్వళించు - పిన్న - పుల్లియ - పువ్వ - పెద్ద - పొట్టి ప్రాకెన్న - ప్రెగ్గడ - బెగ్గడు - బొమ్మ - బొమ్మికము - బొమ్మిడికము - బొమ్మిడీకము - మజ్జ - మత్తాబు - మల్లారము - ముక్క - ముద్దియ - మెట్టిక - మొక్కరము - మొగ్గరము - మొల్లాము - రడ్డి - లొట్టిపిట్ట - వట్టి - వయ్యాళి - సన్నియ - సవ్వడి -

సివ్వంగి - అట్టు - ఇట్టు - ఎట్టు - అప్పుడు - ఇప్పుడు - ఎప్పుడు - అన్ని - ఇన్ని - ఎన్ని - కొన్ని - మమ్ము - మిమ్ము - తమ్ము - అమ్మ - అక్క - అవ్వ - అయ్య - అప్ప - అచ్చోటు - ఇచ్చోటు - ఎచ్చోటు - అచ్చటు - ఇచ్చటు - ఎచ్చటు - ఇత్యాదులు కక్కటాదులు.

(వ్యా)— అక్కటాది గణమందలి శబ్దములయొక్క సంయుక్తాక్షరములను లోపంబు విభాషనగు.

అర్థంబుం దెలుపఁగా బద్ధకంకణంబులైన నిఘంట్వాదులు పెక్కులున్నందున "లఘ్వర్థంహ్యర్థానాదిశ్యంతే" అనుసమర్థ సూత్రస్థపతంజలివచనప్రకారంబున గ్రంథలాఘవార్థము సంస్కృతవ్యాకరణంబున సర్వశబ్దార్థనిర్దేశము సలుపంబడని యట్టులే ప్రకృతంబునను గ్రంథవిస్తరభీతిం జేసి గణపరిగణితంబులైన శబ్దంబులకెల్లను నర్థప్రదర్శనంబు లేకుండ స్థాలీపులాకన్యాయంబునఁ గవి ప్రయోగంబులతోఁ గతిపయంబులైన శబ్దంబులకే యర్థంబు లుదాహరింపఁబడుచున్నయవి.

అటె—కం॥ సహస్రాంశు పనుచువాఁడటె । విహితానుష్ఠాన పరులువీరటె పాలో । కహితంబటె యిది మనకుఁ । మహనీయమ కాకయెట్లు మానఁగవచ్చున్॥ భార. ఉద్యో. ౧ ఆ: (అటె=ఆశ్చర్యము. టవర్ణలోపంబు.)

ఎకిరింత—(వాహనము) సీ॥ రేవెలుంగునుదాల్చుం దేవేరియుదుగ్గ కెకిరింతయై మింట మెకముదక్క॥ రాము. ౨ ఆ: ఇటఁగలోపంబు. గిజిఁగాఁడు——(పచ్చపిట్ట) ఉ॥ కూరిర వనేభదంత హతకుడ్య, పరచ్యుత వజ్రపఙ్క్తిఁ బోల్పారు మునుంగుఱుంబురువులంచు వెసంగొనిపోయి పొంత శృంగ । గార వనద్రుమాళి గిజిఁగాడులు గూకులఁ జేర్చుదీపికల్ । గారపిఁ గృష్ణరాయమహికాంతిని శాత్రవపత్తనంబులన్॥ మను. ౧ ఆ: (ఇటజలోపంబు) జవాజి-సీ॥ కసటువోఁ బీరెండఁ గరఁగి కజ్జలనంటి గమగమవలచు చొక్కపుజవాజి॥ వసు. ౨ ఆ: (వకారలోపము) జాబిలి—తరల॥ పలుదెఱంగులఁ బోవుచందురుఁ బట్టవన్నిటికన్నియై । యులిగి వేవెసువెంట నేగెడునట్టి జాబిల్లి

(చందురుఁడు) మేపరుల్ | బలెజడల్ గడునీటఁ దేలుచుఁ బైపయిం జనుదేరఁగా | నిలువుటఁ దలవచ్చు కొమ్మల సమ్యోగంబులు పొల్పగున్ || య. 3 అ: (లకారలోపము.

ప్రెగడ — కం|| తగనీలో నూహింపుము | దిగవిడువకు ధర్మతనయు దృఢమతివై పొం | దగు చందము కొడుకులకుం | బెగడలకుం జెప్పితీర్పు పెంపేర్పడఁగన్ || భార ఉద్యో. ౨ ఆ: (వయాళి — విహారము; వాహ్యాళిశబ్దభవము) చ|| అవికలవేణియిట్లు వలమాంక బిసాంకుర పన్నగాళికిన్ | జలమరి చల్లగాలికిని జక్కరశాణపుఁ దేజిదోలుపూ | నిలుతువయాళికిన్ జిగురు విందులనీలి గయాళికిన్ హలా | హాళి గుళికాభయర్మ్యఘనాళికి నాళికి లోఁగియాత్మలోన్ || వసు. 3 ఆ: (యలోపము)

9 సూ — జడ్డక్కరంబుతోఁ బదాదిస్వరంబుగూడుచో జడ్డకు లోపంబు లేదు.

ఆఱ్ఱెత్తె - కన్నదరె - నన్నడిగె - పల్లొత్తె - విల్లందె.

(వ్యా) సంయుక్తాక్షరంబునకు నజాదిపదంబులతో సంధి గలుగుచో లోపంబు గలుగదని యర్థము.

ఇట్లు మిఱ్ఱెక్కి, మిన్నేఱు ఇత్యాదు లూహింపనగు. శా|| ఏమీ పార్థుఁడు నీవు దండిమగలై యీవమ్చు కౌరవ్య సం | గ్రామక్షోభము బాహుదర్పమునఁ దీర్పం బెద్ద మిఱ్ఱెక్కి మిమ్మెమ్మెల్ల స్వాఁగంది చూచెదముగా కీసారికిం బోయిరా | భీముం డిత్తఱి రిత్తమాటలకుఁ గోపింపండు నూ పెంపటన్ || (ఇట శకటరేఫంబునకు లోపంబు రాలేదు.) భార. ఉద్యో 3 ఆ.

మిన్నేఱు — మ|| అనిలం బప్పురిఁ బౌరచిత్తముల కత్యానంద మొందంగ న ర్థిని మిన్నేటి తరంగలన్ బెనఁగుచున్ || భార. ఆది ౮ ఆ:

కన్నాకు — సీ|| ఎఱచు కూఁతలు ముట్టెయెత్తి బిట్టాలించి గములకైఁ గన్నాకయ గాలి యుఱయు|| మను. ౪ ఆ. క|| కన్నాకు మనకు భీష్ముండి | న్నరపరుఁగావవలయు

నె మ్మెయి నైనన్ ॥ దన్నుం గాచిన నితఁడు జగన్నుతుఁడీరణమునం బగవాసఁగింపన్ ॥ ఇట వలోపము రాలేదు. భార. భీ ౧ ఆ:

క॥ "వలుఁగిడి దోయిళ్ళ జలమునన్ బోర్కాడిం । చిలలిం జన్నిచ్చుము" ౭ శా ౬ ఆ: సీ. పంకనిళ్కంకుఁడై పారదారికవృత్తి వదలక పల్లొత్తు వానినెడసి॥ వసు ౧ : ౫.

10 సూ—హాదులయు నీలుగు లోనగువాని తొలి హల్లునకు లోపంబు బహుళంబుగ నగు.

హాడపము - అడపము - హారిదళము - అరిదళము. హాలఁది- అలఁది-నీలుగు - ఈలుగు. నీలుగు - నెగయు - పొందు - పొనరు పూను పొదవుల కాదిలోపంబొకండు వచియించె నది యవిచారమూల కంబు.

(వ్యా)—హకారాది శబ్దములయొక్కయు, నీలుగు మొదలగు శబ్దములయొక్కయు మొదటిహల్లునకు లోపంబుఁ బహుళంబుగా నగును.

ఆ॥ పూనె నెగ సెఁబొవవెఁబొనరెఁ బొందెటనన్న । పలుకులందు మొదలఁ గలుగు నట్టి । వ్యంజనంబులడఁగి వానిపై స్వరములు । నిలుచు వలసినపుడు నీరజాక్ష॥ అని యప్పకవి ద్వితీయాశ్వాసమందు వ్రాయుచు "కం॥ మానవతి యిట్లుమానిన ।మానక్రోధములచేత మరలిచిచింతా । ధీనగతి నుండమదిలో । నూనినప్రేమమునవంబు జొపరుఁ డనియెన్"॥ అను పారిజాతాపహరణములోని పద్యమును బూనుధాతువు వాద్యక్షర లోపంబునకు నుదాహరణముగాఁ జూపి. 'పొదవు'నాదివర్ణలోపంబునకు, „క॥తదనంతరం బకర్రివ్మ్ము ల !యదువిభుఁడు కృపావిధేయుఁడై వాణీశ! త్రిదశేశుల కాశ్చర్యం।బొదవ మనిచె నుభయసైన్య యోధులనెల్లన్॥అను చిత్రభారతాదిపద్యంబుల నుదాహరించెను. ఒదవునకుఁ గలుగు, ఉపయోగించు యుక్తమగు, అను నర్థములు శబ్దరత్నాకరాది నిఘంటువులంగు వ్రాయఁబడినవిగాని పొదవునెత్తుకొని యర్థములుగాని కవిప్రయోగంబులుగాని [illegible] లేదు! కాన శబ్దరత్నాకరాదులందుగును ప్రాచ్యులోనవు ప్రాశ్నిక

నిఘంటువులందును బొదవుయొక్క నామరూపంబులు గగనకుసుమాయమానంబులై కానంబడక యున్నయవి. కాని యప్పకవీయమందు మాత్రము ద్వితీయాశ్వాసమందే పొదవునకు నృసింహపురాణములోని పద్యయములు లోపము రానందులకు నుదాహరణముగాఁ జూపుటలో మూఁడవదిగా నీపద్య ముదాహరింపబడియె.

"క॥ అదియట్లు కాదెనిప్పుడఁ। జెదలంటునె దేవదేవ శ్రీరమణీశు । మదినుంచు కొన్నవానిని । బొదవునె యాపదలు రవినిఁ బొందునె తమముల్॥" ఈపద్యమే శబ్దరత్నాకరములోనను "మది నునిచిన యుత్తమునిఁ। బొదవునె యాపదలు సూర్యుఁ బొదువునె తమముల్" అని యు।త్తరార్థమందలి యీపన్యాత్ర పాఠభేదముతోఁ బొదువు ధాతువునకు సకర్మకార్థమైన క్రమ్ముటయొద్ద నుదాహరింపఁబడినది. ఇట్టి యప్పకవీయ శబ్దరత్నాకరంబులందలి పాఠభేదములలో నేది యుక్తియుక్తమో కొంచెము చర్చించి చూతముగాక!! సూర్యునిఁ జీకట్లు క్రమ్మని విధంబున శ్రీహరిని ధ్యానించు నుత్తముని నాపదలు క్రమ్ముకొనసేరవనిన పైపద్యార్థము నాలోచింపగాఁ నిట సకర్మకార్థకమయిన పొదువు ధాతువుగాని పొదవుగాదు. ఇప్పద్యంబునఁ బొదవు ధాతువేయునిన నాయప్పకవీయ లక్ష్యపద్యప్రకారముగ నాదివర్ణము లోపించి దనరూపాంతరమనఁబడునట్టి యొదవు శబ్దమువోలె నకర్మకమై పైనిఁజూపిన యర్థత్రయమునె తెలుపును గానఁ బైపద్యమునందు నర్థసమన్వయంబు లేకపోవును. ఆదివర్ణలోపములేని తజని బొదవునకు గ్రమ్ముటయు నర్థ ముండునన్నచో "ఏకదేశవికృతమనన్యవత్" అను న్యాయంబున జరగునకు జరుగును, నడచునకునడుచునుంబోలెఁ బొదవునకుంబొదువు ధాతురూపాంతరము కావలసివచ్చును. అప్పుడు పొదువునకు నున్నయర్థము లన్నియు వినిగమనావిరహంబునఁ బొదవునకును చెప్పక తీరదు. అట్టియర్థములు పొదవున నున్నట్లు కవిప్రయోగంబులఁగానంబడదు. కావున "అదిరిపాటున వెసవిచ్చి పొదవికొనిన" పొదవి "యొండొండ దివియును భువియు దెసలుఁ। బొదవికొనియుండు చీఁకటి ప్రోవువలన" అనినట్టి తిక్కన యప్పకవ్యుదాహృతనృసింహపురాణ పద్యములందును "బొదవు" పాఠము ప్రామాదికముగాఁ దోఁచుచుండు. అకర్మకమైనపొదవునకు నాత్మనేపదార్థకమైక కొను ధాత్వను ప్రయోగం బయుక్తంబైనందునను, సకర్మకార్థమే (క్రమ్ముట) యిట సందర్భోచితమగుటచేతను. పిప్పన్యాయమున బొదువు పాఠమే సమంజసంబు

పుటీయు, శబ్దరత్నాకరమందు, ఒనవుధాతువు వైకృతమని యుద్ఘోషింపఁబడుచున్నయది. అపసరశబ్దంబువలన, ఓసరుధాతువైనట్లియ్యది యొవ్వనశబ్దంబువలన నైనట్లు గ్రంథకర్తల తాత్పర్యముగా స్ఫురింపుచున్నది. ఇట్టులు పరాపేక్షలేక గీర్వాణవాణ్యంశంబున స్వయంభువుగా నవతరించిన యొనవుధాతువు పూర్వపక్షులమతంబున దేశ్యంబై నిఘంట్వాదులయందును నామరూపంబులు లేని పొదవుధాతువునకు రూపాంతర మెట్టులు గాఁజాలును కావుననే? "ఒనవుధాతువు పొదవుయొక్క రూపాంతరమని వ్రాయఁబడినట్లీధాతువు పొదవుయొక్క రూపాంతరమని శబ్దరత్నాకరాదులయందు లిఖింపబడనేలేదు. కర్తిమ్ముట్ల పోనప న్యాయముచ్చనట్టి పొదవుధాతువు వైకృతమేయని సాధింతురేని యపుడు పొదువు గూడఁదాన్యశాస్త్రమందు వైకృతమనవలసివచ్చును. నిఘంటువులందు "పొదువు" దేశ్యఁబనియే వ్రాయఁబడినది. కాన వైకృతమని ప్రసిద్ధిఁజెందిన యొనవు పొదవువలనఁ గానేరదు. ఒనవునొద్దఁగాని వేఱుగాఁగాని పొదవు నిఘంటువులందు నెత్తుకొనఁబడనందున దాని సత్తయు సంశయాస్పదమై యున్యోల లూఁగుచున్నయది. కాన. ఆ॥ "పూనె నెగసెఁ బొదివెఁ బొనరెఁ బొందె" ననియే యప్పకవీయ లక్షణపద్యము చదివినచో సలక్షణముగా నుండును. అపుడు, 'ఒనవు' నొద్దఁ బొదువుయొక్క రూపాంతరమని వ్రాసిన శబ్దరత్నాకరము శాస్త్రానుకూలముగా నుండును. పూను ధాత్వర్థము వివరింపుతఱిని నీపద్యము శబ్దరత్నాకరములోఁగూడ నకార మధ్యంబగు పొదవు శబ్దముతోడనే వ్రాయఁబడినది. కాని యది ముద్రాప్రమాదము కావచ్చును. అట్లే కానిచో నొదవునొద్దఁగాని వేఱుగాఁగాని గ్రంథకర్త యీశబ్దము నేల యెత్తుకొని వ్రాయకుండును? బాలవ్యాకరణపుస్తకములందుఁగూడ నీసూత్రము నొద్ద నీశబ్దము నకారమధ్యముగానే దిద్దుట యుక్తంబగుంగాన గ్రంథవిస్తరంబుతోఁ జాలును. ఒకవేళ ప్రాచ్యనశబ్దవైకృతమైన పొదవు శబ్దం బొకటి యున్నదనియు నందుననే దాని రూపాంతరమైన యొనవు వైకృతముగా వ్రాయఁబడినదనియు నచ్చటంగాని వేఱుచోటంగాని యీశబ్దము నెత్తుకొని వ్రాయకునికి శబ్దరత్నాకరాది గ్రంథకర్తల ప్రమాదమనియుఁ గొందఱందురేని "ధాతోరర్థాంతరే వృత్తే! ధాత్వర్థేనోపసంగ్రహాత్, ప్రసిద్ధె రవివక్షాతః। కర్మణోకర్మికా క్రియా" అను వైయాకరణమర్యాదంజేసి సకర్మకధాతువు శ్లోకోక్తకారణంబులచే నకర్మకార్థము నీనచ్చుంగాని యకర్మకధాతు నిష్పన్నంబైన ప్రోచ్ఛనశబ్దంబుయొక్క వైకృతం బగువాస్తి ముకమునకు పొదవునాకుచ్చు

పైనుదాహరింపఁబడిన పద్యంబులుసమన్వయింపఁగాఁ ‘గమ్యాట’ ఇత్యాదిసకర్మకార్థము నెట్టులీఁజాలునో తెలియకున్నది. కాఁబట్టియయ్యదివిచారింపఁగా విద్వద్బృందంబునకే విడుచుచున్నాఁడనుగాన సుధీమణులు శోధింతురుగాక. మఱియు బాలవ్యాకరణమందు బూనుపొదవులకు నాదిలోపంబుచెప్పిన గ్రంథకర్తవచనం బవిచారమూలకంబని సాహసించి వ్రాయఁబడినది. ఆదిలోపంబుగల పూను ధాతువునకును, పొదవురూపాంతరమే యని భావింపఁబడిన యొదవునకును నర్థవిశేషంబులందు ధారాళముగా సుకవిప్రయోగంబులు గానవచ్చుచున్నయవి—

ఉ॥ పూని వృకోదరార్జునులు భుగ్నలుగాఁ జెడచేతఁ గన్నినీ రూనఁగనెత్తికొంచుఁ జని యుగ్రవనంబునఁ దుఃఖమగ్నుఁడై॥ భార-ఉద్యో-3ఆ:

కం॥ హీనప్రజ్ఞుఁ డకార్యము | లైనవిచేసి తుదిఁగచు నతుల ప్రజ్ఞా| సానుపదారూఢుఁడువగ | నూనఁడు దురితమనువజీతి కోడక యునికిన్॥ భార-శాం-3 ఆ: (పూనునకాదిలోపంబు)

గీ॥ అతనినుందఱఁ బార్శ్వంబులందు బిఱుఁద | నొక్కయమ్మడిఁ జెక్కుంద్రు రుక్కుమీఱి | యురవడించిన దేవిపై నుగ్రదివిజు | లొదువఁ జేరల్కఁ జెదవు లొండొండ యదర॥ మార్క-౬ఆ: (పొదువు నాదిలోపంబు)

క॥ పొర్థునపమూ | ర్థకశేబర మెదురఁగని రొదవుశోకమునన్ జై. ౭ఆ. పొడవుస కాదిలోపమున్న వారి మతంబున)

ఇట్టులసామాన్య కవిప్రయోగంబు లుండఁగాఁ బరిశీలింప కవిబ్రహ్మవాక్యన కెదురాడిన చిన్నయసూరి వచనంబు చిన్నయసూరి వచనంబుగాఁ జెల్లందగు.

ఇట్టి యభిప్రాయమె పూను ధాతువునొద్ద శబ్దరత్నాకర గ్రంథకర్తయు వెల్లడించె. ఇట్టు, పొచ్చెము, పంచు, చెనయు, ఇత్యాదులకు నర్థవిశేషములందు నాదిలోపంబు చూపట్టు. పొచ్చెము (న్యూనము) కం॥ ఇచ్చటి బంధులు నీవును | వచ్చిరుగడి వినుమనుంప వయిదూళ్ళును మా | కిచ్చినను జాలునంటిని | జొచ్చెముకా దింతవట్టు బూరణమునుమీన్॥ భార. ఉద్యో 3 ఆ;

ఓచ్చెము—గీ॥ అధ్వరారంభమిం తొప్పనయ్య దక్షు। శివునిఁ దోడ్తేని రాయెఁ గ్రొ-యొచ్చెంబకాని॥ కాశీ. ౭ ఆ: పంచు-అజ్ఞాపించు-వ॥ తనశిష్యులైన, పైల వైశంపాయన సుమంత జైమినులం బంచి క్రమంబునఁ జతుర్వేదసూత్రంబులఁ జేయించి వేదవ్యాసుం డై-భార. ఆది ౧ ఆ:

మద్విరచితమయిన జార్జిముక్తావళియందలి యీపద్యంబును రాజభక్తిసూచకంబుగా నీసందర్భంబునఁ జేర్పఁబడు.

చెనయు-పోలు—చ॥ తనసతి జహ్నువింజెనయు బారయుస్త్రీయ సురద్రుమసంఖ్యసం। పనులు రమాభకన్యయు సుధామయవాక్కును గల్గు జార్జిపా। వనగుణరత్నుఁ జూచి యొరుపచ్చ సహింపక సాగరుండు తా, భనివిడిఁ గాంచితెన్ను! పతిభాగ్యవత్త్వపసుంధరామణీ!॥

ఎనయు—చ॥ వినినజనంబు లీతఁ డవివేకి యునన్ వలదింతరజ్జుల। ర్జును బలశౌర్యసంపదలు చూచి యెఱుంగమె? మున్న నిన్న నా। తఱిఁగలనం జగం బెఱుఁగదా యతఁ డద్భుతవిక్రమోజ్జ్వలుం। డెనయుదె నీవు పౌరుషవిహీనుఁడ వద్ది విజేంద్రనందనున్॥ భార. కర్ణ. ౨ ఆ:

11 సూ.—ఆరాటాదులం బ్రథమేతర దీర్ఘంబునకు హ్రస్వంబు విభాషనగు.

ఆరాటము - ఆరటము. ఆరాటము - కకూర్చితి - కేళాకూళి - కౌమారుఁడు - కౌమారిత - గంబూరము - పెండారము - బంగారము - బేహారము విటతాటము - సంతోషము.

(వ్యా)—ఆరాటము లోనగు శబ్దంబులందు మొదటి దీర్ఘమునకుంగాక తక్కిన దీర్ఘంబులకు హ్రస్వంబు వికల్పముగా నగు.

ఆరటము-(పరితాపము) క॥ పటునఖర శైత్యమున నారటముడిపిసురారిసేలురసికున్నృసింహున్॥ పాండు. ౫ ఆ:

కక్కుఱితి-(లోభము) చ॥ కిఱుకులఁ బెట్టి వీరి నవకించి తొలంగెదమన్న వట్టి కక్కుఱితియకాని దైవ మనుకూలముగాదు॥ జై. ౬ ఆ:

సీ॥ మనసు కక్కుఱితి మెల్లనలేచి చేతులఁ గాంతుని జబ్బగాఁ గౌఁగిలించు, మను ౩ ఆ:

12 సూ—ఓయారాదులం దొలిదీర్ఘంబునకు హ్రస్వంబు విభాష నగు.

ఓయారము - ఒయారము - ఓయారపు - కేళాకూళి - కోలె- గూడారము - గోరువంకపక్షి - జోహారు - నీలుగు - పేఁడ - బేహారము - దీర్ఘమధ్యమ్ము - మాఱు - మూలుగు - మోఱకు - వీటతాటను - వీడియము. ఇత్యాదులు.

(వ్యా)—సూత్రార్థము స్పష్టము.

ఒయారము—గీ॥ రతివిలాసంబున గను నొయారమునఁ బొదలి| చంద్ర: ఉయ్యాలాడులం దున్కింజేసి ఒయ్యారము. సీ॥ హారముల్ మెఱయ నొయ్యారంబులుగ గ్రుచ్చి యంచంచ వింతగా నలవరింతు॥ భార. విరా. ౧ ఆ:

గోరువంక—కం॥ గోరువంక యన్నమాటల| మరునంకఁ దలంకుగన్గి మనువనుఁ దమలో | సెరువింక నేమిగలదని | యిరువంకల నగలఁ బొగిలి రెంతయువంతన్॥ విక్ర ౭ ఆ:

మ॥ శరసంధానముతోనె కొన్ని యడుగుల్ జౌజన్యనం బాఱయ | ద్ధరశృంగాగ్రాని క్రోధముల్ దివియు దోర్దండంబులం జేఁదియే | సిగిబోయల్ దనుమించు నార్చి పరగం జిట్టాసలం దాయుమన్ | గోరువంకల్ మొఱపెట్టినట్లు గుణముల్ ఘోషింపరోషించుచున్॥ వసు ౪ ఆ: (ఈ శబ్దము సప్రకాశ శకటరేఫశబ్దములలోఁ బఠించె నది చింత్యంబు)

13 సూ — అడంగ్వాదుల డాకు ణకారంబు విభాషనగు.

అడఁగు - అణఁగు - అడఁచు - కడఁగు - చిల్లాడము - తడగము - నాఁడెము - పోఁడి - మిడుఁగు - నడఁకు - మిడుఁగురు ఇత్యాదులడంగ్వాదులు.

నణఁకు — క॥ గణపాద నిహతిచేతను । నణఁకెగిరెడు తెరులతోడ వసుధంబడి తెరుగ॥ వీర. ౪ ఆ:

మిణుఁగురులు — (అగ్నికణములు) చ॥ మిణుగురులు లెల్లెడం జెదరమింటను ఘంటలు పర్వఘుంటికా । ఘుణఘుణభూరి నిస్వననికాయమునన్ హరివంతరాళముల్ । వణఁక మహోగ్రశక్తిఁ గొని వారకదారకుమీఁదనైవ దాగుణగతినింగి నుండినిజరోమలతోఁబడు మిక్కుటైనచెన్॥ భాగ. ౧౦ స్కం ఉ:

14 సూ — దక్కులోనగువాని దాకు డకారంబు విభాషనగు.

దక్కు - డక్కు - దక్కు - దగ్గఱు - దాఁగు - దాఁకలి - దిగు - దిగ్గియ దూయు - దెందము - దెప్పరము - దెప్ప - దొంగ - దొప్ప - ఇత్యాధులు.

(వ్యా) — ఉ॥ డక్కెను రాజ్యమంచు నకటా! యిటు తమ్ముని భాగమీక నీ వెక్కటి మ్రింగఁజూచెదవు యెట్లులుగుల్ వినుమీను శోలతల్ । గ్రక్కున నామిషంబు చవిగాను మ్రింగెడు చాడ్పునూచె! యిట్లుక్కివుఁడైన నీకొడుకు నుల్లము నునటు లాఁడగూడునే?॥ భార-ఉద్యో. ౨ ఆ;

డక్కు — ఉ॥ అక్కట మందభాగ్యనను నట్టితనూభవరత్న మెవ్విధిన్ । డక్కెనె ధాతనిర్దయుఁడు డొంబము నేకను మేలివస్తువుల్ । పెక్కగినంతు లుచిక్కియుదిబ్బంవ

ము పిల్చినఁ బోటుబంటనై ! యెక్కడఁ గేలపోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్. భార-ద్రో-౨ ఆ:

15 సూ.—ఏతాదులకు మువర్ణకంబు పరంబగునపుడు దీర్ఘంబు విభాషనగు.

ఏతము - ఏతాము - ఏతము కళ్లెము - గాలము - గుడ్డము - గోణము - గోతము - జాజము - జుంజము - జోతము - తణగము - బొండ్లము మండము - లాతము - వీణము. ఇత్యాదులు.

వ్యాఖ్యానము-సీ॥ వాలారు గోరుపెట గాలాము చేసెనే జేజేహిరణ్యాక్షు శిశుకమునకు॥ పాండు. ౨ ఆ: (గాలాము=బడిశెము)

జాజాము—(పాలికలయందుఁ బోసిన నవధాన్యములనాఱు) గీ॥ శర్వరీచంద్రపరిణయ సముదితాంకు । రార్పణక్రియలందు వియద్విభాగ । పాలికలదోఁచు కొత్త జాజాలమొలక । లనఁగఁదారక లొండొండ యంకురించె॥ కవి ౪ ఆ:

లాతాము—సీ॥ కకపాల కేదార కటకముద్రితపాణిఁ గుఱుచలాతాముఁ గూర్చిపట్టి॥ మను. ౧ ఆ: [సన్యాసులు చేతఁబట్టెడు దండము.]

వీణాము—[సన్నవస్త్రము] కం॥ పన్నీట జలకమాడెను । సన్నని వీణాముగట్టెను విరులు దుఱిమెన్ । సన్నముగ నలఁదెఁ గస్తురిఁ । జన్నుల ముత్యాల బన్నసరములు దాల్చెన్॥ జై ౩ ఆ:

16 సూ.—పదాంతంబులయి యసంయుక్తంబు లయిన నులురుల యుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు.

ఇందు నురుల కుత్వలోపంబు ప్రాయికంబుగ హల్పరకంబులకుఁ జూపట్టెడు॥ మాన్పిన్పడె - మినువడె - మిన్వడె - వత్తురువారు - వత్తు

ద్వారు - కారుకొసయె - కాళ్ళ్యనియె - గ్రామములు - గ్రాముల్ - వనములు - వనముల్.

(వ్యా)—పదము తుదనున్న, ను, రు, లు, వర్ణంబులు సంయుక్తములు గాని యప్పుడు, వాని యుకారంబునకు లోపంబు బహుళంబుగానగు. ఇందు నువర్ణ, రువర్ణ ముల యుకారమునకు లోపంబు హల్లు పరంబగుచోఁ దఱుచు గాను, అవసానమందు విరళంబుగాను, నగును.

ప్రాన్పడు— స్తభించు —ధాతుజవి శేషణంబైన యను శబ్దముయొక్క యుకారమునకు లోపంబు ప్రాయికంబగు. సీ॥ సలుపుము దమనుఁ డన్నమ్మునిఁ బత్నియుఁ దాను నుపాసించి తద్వారమున॥ భార. అర. ౨ ఆ:

కం॥ అన విని నిరుత్తరుండయి । మనుజేంద్రుఁడు గొంతసేపు ప్రాన్పడి తలఁపుల్ పెనఁగొన నిద్రాహీనిం । దనువలయఁ గవిదురుతోడఁ దానిట్లనియెన్॥ భార. ఉద్యో. ౨ ఆ

శా॥ పాలోమీప్రభృతుల్ కుమారినిటు సంభావింపఁగా మున్నది । క్ష్మాపుర్ రాజు నలంకరించి శుభలగ్నంబుం బ్రతీక్షింపఁగా। నాలోఁ దాను దదగ్రసన్మణివి శేషాన్వేష సన్నద్ధుఁడో । నాలోకాప్తుఁడు చేరెరాగ మహీవాన్ రత్నాకరప్రాంతముల్॥ వసు. ౬ ఆ:

ఏతత్సూత్రోదాహరణ సందర్భంబున మద్విరచితంబైన జాజీముక్తావళిలోని యిప్పద్యంబులనుగూడ సంధించి యీగ్రంథంబున నిట్టి త్రిచతురపద్యసంఘటనాద్యాగంబునఁ బరిపాలనా గౌరవముం గుఱిచి త్రికరణశుద్ధిం దెలెపెద.

మ॥ పొగ కార్మబ్బులు మంటచాల్మెఱపులుం బోగారు కన్నీటియే। టిగముల్ సప్పిన దాండ గోపతిప్రసుల ఘాటీవృష్టు లేఁచన్ మహా। యుగమైతోఁచిన దుర్దినాళి బహుదుర్యోగంబు మాయించిబల్ । సుగమ్మంగాశ్చేదు వాగిలేయ [illegible] [illegible]

చ॥ ధులియవఁదగ్గచోటను గడుంభ్రమఢిల్లి యటండు; మానులి ! య్యులజగ దీశ్వరుండలఘులీశ్వరుఁడై తన కూర్మిపృష్ఠనుం। దెలిమినహింయనట్లు నహియించుచుఁజేసి ధులీశ్వరాఖ్యతోఁ । బిలిచిరి ధర్మజాదులను బేర్వడు మాగతి జార్జిభూపతీ!

మొదటిపద్యములోఁ గార్మబ్బులు, చాల్మెఱపులు, కన్నీటి, గముల్నవ్వి, బల్ము గము, చంద్రికల్ (అవసానంబున) అనుచోట్లను; రెండవపద్యమందు, 'పేర్వడు' అను చోటను, రు, లు, ను వర్ణంబులను లోపంబని తెలియందగు లువర్ణాంతమైన ధాతుజవి శేషణముయొక్క యుకారమునకును. లోపంబు వికల్పంబుగాఁ గానంబడు.

క॥ చిట్టుములు నోకిబింతలు ! నట్టంబుగఁ బొడమోఁజవులు దప్పెం గోర్కుల్। బిట్టొడవెఁ బిఱుఁదులుం జను । కట్టులు నడుబలిసెనపు ను గ్రాల్గంటులకున్॥

అచ్చ. రా. బాల. కాం.

సీ॥. విరహాగ్ని నీరీతిఁ గరఁగెనానా నసం బనినట్లు వెన్నగాచిన ఘృతంబు। పాలఁబోల్ వయసు నీపాలుజేయుట కిదె గానవాలన్నట్టు గానవాలు॥

తారా. శశాం. విజ. 3 ఆ:

17 సూ—అచ్చికంబులం బదమధ్యంబుల న ల డ ర లయుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు.

కినుక - కిన్క॥ కానుక - కాన్క॥ చిలుక - చిల్క॥ కాలువ కాల్వ॥ అడుగు - అడ్గు॥ కడుపు - కడ్పు॥ పెరుగు - పెర్గు కూరుకు - కూర్కు.

(వ్యా)— అచ్చతెనుఁగుమాటల నడుమనున్న, న, ల, డ, ర, వర్ణంబులమీఁది యుకారమునకు లోపంబు బహుళంబుగా నగు

కిన్క—(కోపము) పంచచామరము॥ అనంగొఱంతలేని కిన్కనక్కడింది శ్లోగు! గ్రన్నవకొబికంబువింపవా బునారసంబులూని॥ అచ్చ-రా-యు॥

చ॥ అళికులవేణి కీలెడఁగి యాచెలివెండియు నేకతంబునన్ । బాలతుకరాల యీచిగురుబోడి సుచారిత్రహాసనాయకో । జ్జ్వలరుచిఁగంటిరే యనినఁ జంద్రముఖుల్ చెలువున్వుఁబూనిరా । లలనలజూచి, కిన్కయుఁ గలంకయుఁ గొంకునునంకురింపఁగన్॥ వసు. 3 ఆ:

కాన్క—(కానుక) సీ॥ సుమలుగాఁ బొలుసుపూగముల జెన్నొందు పూగములఁ గొన్నింటిఁ గైకాన్కఁ జేసి॥ హంస:

కాల్వ—శే॥ గీ॥ కడలి కోఁతుల కొకతోట కాల్వయయ్యె॥ అచ్చ. రా. యు.

18 సూ—లాఁతియచ్చునకు సహితె మొకానొకచో నుడినడుమ లోపంబు గానంబడియెడి.

కలికి - కల్కి - ములికి - ముల్కి - బుడిపి - బుడ్పి
పొలఁతి - పొల్తి.

(వ్యా) తెలుఁగుమాటల నడుమనున్న శక్తిన యచ్చులను క్వచిత్తుగా లోపంబగు.

కల్కి—(1. ఒప్పిదము 2. మనోజ్ఞురాలు) సీ॥ ఈకల్కి మదనునిచేకటారి యొకాకకాను పేరటపిడి గాంచనేల? తా-శ-విజ 3 ఆ: సీ॥ అతాౖసవృత్తి చెన్నలరి నూతనరాగమహిమఁ గుల్కెడు కల్కి మానికములు. వసు. ౬ ఆ:

ముల్కి—(బాణము) వ॥ తనరాజీవశరం బెఱుంగదు నిశాతత్వంబు లేఁగల్వతూ । పునసుం జాలదు వేగలీలయని యాపూముల్కి లెగ్గించి క్రొ । న్ననవిల్కాఁడు నవాంబుజోత్పల వితానంబీను మీనాక్షిలో । చనము ల్వింటు ఘటింపఁజొల్చెనవి నిస్తంద్రాంబకఖ్యాతులన్॥ వసు. ౨ ఆ:

19 సూ—అబ్బురాద్యులం దుత్వంబునకు లోపంబు విభాషనగు.

అబ్బురము - అబ్రము - అబ్బురము - కప్పురము - అప్పుడు ఇప్పుడు - ఎప్పుడు - చప్పుడు - నెత్తురు. ఇత్యాదులు.

(వ్యా)—అబ్బురములోనగు తెలుఁగుమాటల నడుమనున్న యుకారము వికల్పంబుగ లోపించును.

అబ్రము—ఉ॥ కాయను మేటితప్పు కొడుకాయను నిద్దపుఁ బూతమావి మో కాయనుఁ బంజరంబుఁ జిలుకాయని నబ్రపు సోయగంబుఁ బ్రో । కాయనుఁ బల్కువేమి యలుకాయనుఁ బంతము దీఱునోటుకై। కాయను నేరయిట్లు దుడుకాయనుఁ బాయఁగ గోరకాయనుక్ అన్య. గా. అయో.

కప్రము—(కర్పూరము) ఉ॥ చెన్నగునన్నదీపులినసీమల దాగిలిమూత లాడు దుక్ । వెన్నెలరేలఁ గప్పురపు విప్పుట నంటుల నీడనీగురా। కన్నెలగోయునన్నెలకుఁ గన్నెలు పూయుఁ గదీయువాసనల్ । మన్ననఁగాంచి కప్రపు దుమారము రేచుసమీర డింభముల్॥ వసు. ౧ ఆ:

20 సూ—చుక్కరక రువర్ణకంబున కుముందఱిదువర్ణంబు నుత్వం బునకులోపంబు విభాషనగు; నగుచోఁ దత్పూర్వంబు గురువుగాదు.

అదురుచు - అద్రుచు॥ ఎదురుచు - ఎదుర్చు॥ పదురుచు - పద్రుచు.

(వ్యా)—రువర్ణమునకుఁ జుగాగమంబు పరమగుచుండ రువర్ణముముందఱిదువర్ణ ముయొక్క యుకారమునకు లోపంబు వికల్పంబుగానగు. అట్లులోపించుచో దకారరేఫ సంయోగమునఁ బూర్వస్వరము గురువు గాదు. ఇట్టిద రేఫసంయోగంబే యన్యోన్యంబును బ్రాసంబుగాఁ జెల్లుననియు నియ్యది లఘుద్విత్వప్రాసంబని పేర్వడుననియు నప్పకవీయ తృతీయాశ్వాసమందు నిట్లు చెప్పంబడియె.

లఘుద్విత్వప్రాసము—తే॥ గీ॥ భువిలఘుద్విత్వ సంజ్ఞకంబులయు కొన్ని । య్యూ

దఁబడని క్రొరలతోడనొకటికొకటి | ప్రాసములకగుఁ దమలోనఁ బత్రయుగము | విద్రిచినతాత్మజుఁడు దిక్కుల ద్రిపననఁగ||

అద్రుమ — కం|| ఇలయును నింగియు నద్రువం| జెలఁగ మహాంబు వారిసేవల గురుచా | నలుక నొసర్చిన నక్కడ | బలరిపుఁడే తెంచి తోడుపడె నడ దనొక్కో|| భా. ర. ద్రో ౨ ఆ: కం|| పదిగడల దుద్రిపఁగ నార్చుచుఁ | బదిమోముల జోదుకలనఁ బడ్డలుండెనుచున్ | బదివింశుల. గైకొనియు | ప్పదితేరుల ఱేనికొడుకు బడలఁగ నేసెన్|| కం|| నొప్పినడి వాఁడుదద్దయు | నుప్పరమదుద్రివంగ నార్చి యొకవాలుంమూ | పప్పాల ముద్రిమ్మరి పయిన్ | గుప్పున నడరింప సొమ్మగాని యుండు నెడన్|| అచ్చ. రా. యుద్ధ కాం.

ఇట, "అద్రువన్" అను శబ్దంబునఁ జూగాగము ప్రకారంబునను, క్రి-పరి-౧౦ సూత్రంబున "యానుపద్, కూరుపన్" ఇత్యాదులయందుబలెఁ బకారంబు రాక సిద్ధనకారంబునకుం బోలెఁ బ్రయోగంబులనకారంబు కానంబడు ఇటుఁ బ్రెరణార్థమును గనంబడును.

చ|| ఎదిరిచినకాలపాకమున నీగతి నీమదిఁ గోర్థవల్లికన్ | బదిరిచిన వారు ఉ-హరి. ౪ ఆ:

ఇట్లు, అదురిచు, ఎదురిచు, పదురిచు, అనుచోట్లను దకార రేఫసంయోగంబునకు ముందున్న యకారంబును, ఎకారంబును లఘువులే కానఁ బద్యలక్షణభంగంబు గల్గలేదు. కొందఱు మిత్రశాస్త్రవాది బనంబులలోని రేఫాంతసంయోగంబునకు ముందున్న స్వరమును గూడవలసినచోఁ బద్యలక్షణంబున నొకానొకప్పుడు లఘువులుగా నెన్నుకొనవచ్చునందురు. అయ్యది పూర్వోక్తస్థలంబుల విశేషించి లఘుత్వమును విధించిన ప్రకృతసూత్రాప్పకవ్యాది లక్షణంబులంజేసి నిరాకరంబని తెల్లంబగుచున్నయది. విక్రమార్కుని సభలోని నవరత్నంబులలో నొక్కండని ప్రసిద్ధిం జెందిన వరాహమిహిరాచార్యుండు మాత్రము బృహజ్జాతక గ్రంథంబును వ్యాకరణయుక్తంబుగాఁ జిత్రవృత్తంబులతోఁ గావ్యంబు భాతిని రచియించి ద్విత్రిప్రదేశంబులందు నిట్టిసంయోగంబునకు ముందున్న వర్ణమును లఘువుగా నిట్టు లెంచుచుండు.

బృహ—ప్రవ్రజ్యాయోగాధ్యాయము-శాలినీవృత్తము-శ్లో॥ జన్మేశో? న్యైర్య ద్యదృష్టోర్కపుత్రం । పశ్యత్యార్కిర్జన్మపం వాబలోనం । దీక్షాం ప్రాప్నోత్యార్కి ద్రేక్కాణసంస్థే । భౌమార్క్యంశే సౌమ్యదృష్టేచ చంద్రే॥—ఈశ్లోకంబులో ద్వితీయ పాదంబున ద్వితీయగణంబుగా నుండవలసిన తగణంబునకు దరేఫసంయోగంబున భంగము గలుగుచున్నయది. తేల్చి పలుకవలయునని గ్రంథకర్త తాత్పర్యంబు. ఇట్టిదిజ్యోతిశ్శాస్త్రగ్రంథంబులందే యాథాతథావముగాఁ గనంబడు. దీనికి మూలంబు గానరాదు.

21 సూ—జూదాదుల దాకు జకారంబు విభాషనగు.

జూదము - జూజము - అపుదు - జవాడ - జాడి - జాడు - విరవాడ.

(వ్యా)—ప్రకృతిసూత్రంబునఁ గొన్ని తెలుఁగుశబ్దంబుల దకారమునకు జకారము వికల్పంబుగా విధింపంబడుచున్నయది. సంస్కృతభాషలో సయుక్తయుదకార జకారంబుల సాక్షికోచ్చారణంబునంజేసి 'దంపతీ' అనియు జంపతీ అనియు నీశబ్దమును ద్వివిధంబుగాఁ బలుకవచ్చును ప్రాకృతభాషయందుఁ గేవల దకారమునకు జకారవిధి లేదు గానివకారసంయుక్త సాంస్కృతికదకారమునకు-సూ-త్వధ్వద్వధ్యాం క్వచిచ్చఛజఝాః॥ అనుసూత్రమున జకారంబు క్వాచిత్కముగా విధింపంబడియె. ఇట్లు భాషాంతరములయందును దకార జకారములకు మైత్రి క్వచిత్తుగానుండు.

22 సూ—నిందయం దామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వదీర్ఘంలకుగి గీ లగు.

కుంభకర్ణుఁడు - గింభకర్ణుఁడు॥ రావణుఁడు - గీవణుఁడు.

(వ్యా)—రెండవపర్యాయంబున నుచ్చరించు మాటయొక్క మునటిస్వరము హ్రస్వంబయ్యెనేని, గి, వర్ణంబును, దీర్ఘంబయ్యెనేని గీ, వర్ణంబును నిందయందుఁ గ్రమముగా నగు.

ఉ॥ అంచహొయిమాయిజోడు సలరారఁగఁ జేసి కడిందికొరికె । గాంచి పెదంద రక్కసి కొలంబున కొల్లను మేలుబంతియై । మంచపుఁగోడు తాలుపరిమన్కి బిడావపు

మెట్టు నెంతయుం । గొంచక యెత్తినట్టి నినుఁ గోఁతులుగేఁతులు గెల్వఁజాలునే? అచ్చం రా. యు. కాం.

క॥ డింభక సర్వస్థలముల । నంభోరుహనేత్రుఁ డుండు ననుచు మిగుల సం। రంభమునఁ బలికెదవి । స్తంభమునఁ జూపఁగలవె సక్రిం గ్రక్రీ॥ భాగ. ౭ స్క:

ఆ॥ వె॥ ఎసఁగుభసలములను గిసలయములను నీర । జాతములనుగీరజాతములను విగ్రహింపనీని విరహాంచితోఁ సురా । వెలఁది వెనలె విపిన వీథులనును॥ వసు. ౩ ఆ

ఇటఁ జక్రి భసల శబ్దముల మొదటి హ్రస్వమునకు, గికారమును, "కోఁతులు నీరజాతములను" అను మాటల మొదటిదీర్ఘమునకు సూత్రరీతిని గికారంబును నయ్యెనని యెఱుఁగనది.

23 సూ —పాదంబునం బ్రథమద్వితీయాక్షరములు వళిప్రాసంబులనాఁబడు.

(వ్యా)—పద్యపాదము యొక్క మొదటియక్షరంబునకు వళి యనియుఁ రెండ యక్షరమునకుఁ బ్రాసమనియు, లక్షణగ్రంథములయందు సంజ్ఞ గలవని యర్థము.

24—సూ—యవలలు లఘ్వలఘువులు మైత్రిం బొరయు రేఫంబులుపొరయవు.

వ్యా— యకారవకారలకారములు లఘువులును నలఘువులును యతిప్రాసములందు నన్యోన్యముఁ జెలిమిగల్గియుండు. అట్లు లఘ్వలఘువులైన రేఫంబులుమాత్రము మైత్రితోనుండనేరవు.

ఉదా—క॥ అన్నలుఁ దమ్ములుఁగలుగుట । యున్నతుగాఁ జేయు నెంతయును నృపతిందా । నన్నదయునీరియును సం । పన్నంబులు గాఁగ వారిఁ బాటింపవలెన్ భా-శాం ౨ ఆ: (ఇటయతిమైత్రి)).

క॥ వేమేలసంస్కరింపుడి । సామాన్యకల్పమునకుండి నావఁగినొల్లక నాయిచ్ఛ గాఁ యనునటు । డేయు గయుఁ బూనినవఁగి నెప్పుడు నైనన్, భా-శాం. ౩ ఆ: ఇట మైత్రి యయ్యె దయకార మైత్రి.

సీ. ఎలమావి కొమ్మల యుక్కు- తెలతెల నాక్కెకో నెలపోటుఁ గూకలు నెక్కొనేని ల ఘువ్వలను అకారములను నిట యతిమైత్రి — రాజశేఖరచరిత్ర.

కం. కానీష్టైశ్వర్య । శ్రీ నాగంపంగఁ నగుని శేషంబున సం । భావితుఁ డు నహుషుఁ డని చని । నాగవిభుఁ గని తొలుము మునులా నతనికి నమ్మికన్॥ భాగ-ఉద్యో-౧ ఆ:

శా॥ [illegible] పాపేటిరుచి [illegible] । [illegible] శిరః కంపంబు తోఁ [illegible] । హా! [illegible] ॥ శకుంతలాపరిణయము: ౨ ఆ: (ఇట హాృపమైత్రి).

క॥ పలుచోటులఁ జలుభంగులఁ! [illegible] ప్రసిద్ధ [illegible] । [illegible] ॥ భార-భీష్మ-౩ ఆ: (లఘ్వలఘులకారములకుఁ బ్రాసమైత్రి).

ఉ॥ అంబురుహాక్షు [illegible] । [illegible] గెల్చుటు [illegible] । [illegible] । [illegible] సంభ్రమించువాఁడ॥ పరిభాగతి ౨ ఆ: (ఇట లఘ్వలఘువులను యతి).

మఱియు శ్లేషకావ్యములయందు లఘువుపైనట్టి యాయకారవకారములే యర్థాంతరంబున నలఘువులుగాఁ జూపట్టు. లఘ్వలఘులకారము లట్టుకావు.

క॥ అమరనగరమునవపుష [illegible] విచిత్రపీఠ్యతనయుఁ [illegible] । [illegible] । [illegible] ॥ రాఘ-౧ :

ఈపద్యమందు "నృపసత్తముని యతివ"—(నృపసత్తముని + అతివ)=రాజశ్రేష్ఠుఁడైన ధృతరాష్ట్రుని భార్య యని భారతార్థమందు లఘువైన యకారమే "నృపసత్తము"= దశరథునియొక్క. "నియతివశతన్"=అనివృష్టసంప్రాప్తిని వని రామాయణార్థమందున లఘుయకారమయ్యె.

గీ॥ అలఘుమానసీయబల విడిపింపుమా | మాయావులబలు మేటిగాన తనచ | గొరి గలువకలుపి తానొప్పు సుయోధను | నృపతి మార్గము నరయనను వర్ణించి రాఘవుఁ డు ఆ:

ఇట—"నీయబల"—(నీ + అబల)=నీకాంతయైన సీతనని రామాయణార్థమందు లఘువైన యకారము, "అలఘుమానసీయబల"—గొప్పదియైనట్టియు, పూజ్యమైనట్టియు, బలముగలవాఁడా యని భారతార్థమందు నలఘువయ్యెను. "మాయావుల" (మా + ఆవుల)=మాయొక్క, ఆవులని భారతార్థమున లఘుయకారము. "మాయావుల" = మాయావంతులలోనని రామాయణార్థమున నలఘుయకారము.

గీ॥ అలరుచుండెడి సప్తవిజిత హేమాద్రిని వహ | నగరమునతంస మఖిలధరానగరము లను | లలితజయసంపదల బొల్చు నిలువయోధ్య | లఘుగభీరాంబు పరిఖాకలాపము గను॥ హరిశ్చంద్రనలోపాఖ్యానము ౧ ఆ:

ఈపద్యమందు "లలితజయ సంపదలఁబొల్చు నిలువయోధ్య"—(నిలువు=అయోధ్య)=జయసంపదలకు నిలుకడయైన యయోధ్యానగరమని హరిశ్చంద్రార్థమందు వకారమలఘువు. జయసంపదలఁబొల్చు నిలు + పయోధ్యలఘు గభీరాంబు పరిఖాకలాపము= జయసంపదలచేనొప్పునట్టి గృహమువంటిదియు, సముద్రమువలె గొప్పలోతు నీరుగలఁగునగడ్త భూషణముగాఁ గలదియునని నలార్థమందుఁ బ్రథమాంతమైన యిలుశబ్దము ముకారంబైఁ బరమయినపయోధిశబ్ద పకారంబునకుఁ బన్యపాదసమాసంబున సంధివశంబున నైన వకారంబుగాన లఘువు.

కం॥ పలుసగరుగ గుల నుదా | బలవిత్రి ప్రౌఢిఁదోలి బహుచక్రశ్రీ | వెలయు మహోన్నతుఁడా ! ప్రియమూఁగుఁ దిగ్గొను సనిఁడఁ బరపు నరనభుజ॥ హరిశ్చం- నద్మగతి

ఇట "పలుపగతురగముల" — (పలు + పగతురగముల) = అధికమాపగవారిసమూహములను అని హరిశ్చంద్రార్థమందుఁ బగతుశబ్దముయొక్క పకారాదేశమగు వకారము లఘువు.

పలువగ + తురగముల = అనేకవిధములైన గుఱ్ఱములనని వలార్థమందున లఘువకారము — లఘ్వలఘువులైన యవలు పద్యంబున వెవ్వేఱుచోటులనుండి యతిప్రాసంబులయందుఁ జెలిమినొందుటయే కాక, పైనిం జూపిన పద్యంబున శ్లేషకావ్యంబులయం దయ్యవి యొక్కచోటనే యభేదంబు నొందుచుండు. ల, ళ లు మాత్రము వెవ్వేఱుచోటున నుండుచు యతిప్రాసంబులందుఁ బరస్పరమును జెలిమినొంది నిలుచుండుఁగాని శ్లేషస్థలంబుల నభేదంబు నొంద నేరవు.

శకటరేఫము.

సంస్కృతవ్యాకరణంబున వకారయకారములు మాత్రము లఘువులు, అలఘువులు, యని రెండువిధములుగా నున్నవి. లఘువనఁగా లఘుతరోచ్చారణ గలది యని యర్థము. "యస్యోచ్చారణే జిహ్వాగ్రోపాగ్రమధ్యమూలానాం శైథిల్యం స లఘూచ్చారణః" అని వ్యాకరణమునందు వివరింపఁబడినది. లఘూచ్చారణః॥ అనఁగా లఘుతరోచ్చారణమని శబ్దేందుశేఖరమందు స్పష్టపఱుపఁబడియె. నాలుకయొక్క చిట్టచివర, చివర, మధ్యప్రదేశ మూలప్రదేశములందును మిక్కిలి శైథిల్యపలుకఁబడువర్ణము లఘువనఁబడును. ఇట్టివి సంస్కృతభాషలో యకారవకారములు మాత్రమే యున్నవి. ఆంధ్రవ్యాకరణకర్తలు యకారవకారములే కాక రేఫముకూడ లఘుత్వాలఘుత్వభేదములతో నున్నట్లుకనుఁగొనిరి. లఘురేఫము జిహ్వాగ్రోపాగ్రమధ్యమూలములందు లఘుతరముగాఁ బలుకవలయుననియు, శకటరేఫము జిహ్వాగ్రాదులయందు గౌరవముగా నుచ్చరింపవలయుననియు, భేదంబుచెప్పుదురు. కనుక లఘురేఫము కోమలవర్ణముగా, నలఘురేఫంబు పరుషవర్ణంబుగాఁ బెద్దలుగ్రంథంబులందు లెక్కించిరి. శ్లో॥ వవర్ణావర్జితాః స్పర్శాః స్వస్వవర్గాంత్యశేఖరాః। లఘురేఫణకారౌ చ కోమలాః పరికీర్తితాః॥ అనియహోబలపండితీయము ఇట్లు లఘురేఫము కోమలవర్ణమనుటవలన శకటరేఫము పరుషవర్ణమని స్పష్టమగుచున్నది లఘురేఫమీక్రిందిశ్లోకమునఁ జెప్పఁబడినహ్రస్వస్వరములతో సంబంధించినప్పుడే పొరు

వ్యమును బోధింపనుగాని కేవలస్థితిలోఁ గోమలత్వమే సహజగుణముగాఁ గలదని ప్రతాపరుద్రీయరత్నాపణవ్యాఖ్యానము. శ్లో॥ రేఫేఽయస్యకస్యాపి। యోగఆన్యత్తృతీయయోః। స్యాత్తరాభ్యాంతుల్యయోర్వా। పరుషాష్టగణాశ్శ్మశా॥ అని వర్ణాంతరంబులతో సంబధించినప్పుడుగాని రేఫంబునకుఁ బరుషత్వగుణము రాఁ నేరదని చెప్పుచు, శ్లో॥ మాంసకీకససంకీర్ణాః। ప్రసరద్రుధిరాపగాః। వసాకర్దమితాయుద్ధే। భువోంద్రసుభ్రైకృతాః॥' అను శ్లోకంబునఁబరుషంబయిన బీభత్సరసమునకు రేఫసంయోగ ముదాహరణముగాఁ జూపఁబడినది. శ్లో॥ అత్యుద్ధతగసారౌద్రబీభత్సౌపరికీర్తితౌ॥ అని బీభత్సరసమత్యుద్ధతముగావున నట్టిరసమును దలియఁజేయుటకు రేఫసంయోగంబు సముంజసంబని గ్రంథకర్తతాత్పర్యము. ఇట్లు సంయుక్తరేఫమును, అలఘురేఫంబును బారుష్యగుణము గలదిగావున రౌద్రబీభత్సరసములకుఁ దగినవియనియు, కేవలరేఫంబు కోమలంబుగావున శృంగారాది సుకుమారరసంబులయం దుపయోగింపఁ దగినదనియుఁ బర్యవసానము తేలుచున్నది. "శ్లో॥ రసాశ్శృంగారబీభత్సౌ తథావీరభయానకౌ । రౌద్రాద్భుతౌ తథాహాస్యకరుణౌ వైరిణౌమిథః" అని శృంగారబీభత్సములకుఁ బరస్పరవిరోధంబు గనుక శృంగారరసంబులో నుపయోగింపఁదగిన లఘురేఫంబునకును బీభత్సరసంబులో నుపయోగింపఁదగినయలఘు రేఫంబునకును నట్టిరసంబులకుంబోలె మైత్రి చెల్లదని గ్రంథకర్తల తాత్పర్యము. కోమలపరుషత్వంబులచే నన్యోన్యవిరోధంబుగల లఘురేఫశకటరేఫంబులకు యతిప్రాసములలో మైత్రి హాస్యాస్పదమని పెద్దలచే నిషేధింపఁబడినది.

హూణభాషలోఁగూడ నొక్కయక్షరమునే లఘురేఫంబువోలెఁ దేలికగాను నలఘురేఫంబువోలెఁ గఠినముగాను నుచ్చరించు సంప్రదాయంబు కలదు. ఇ. జి.

(1) క్రైట్, రివిడ్ ఇత్యాదిశబ్దంబులో (ర) గురుత్వముగా నుచ్చరింపఁబడును.

(2) హియర్, నియర్ ఇత్యాదిశబ్దంబులో (ర)వర్ణము తేలికగాఁ బలుకఁబడును. హూణభాషలో నొక్కయక్షరమునే లఘుగురుత్వములతో వాడుచుండఁగా తెలుగునం దవి సౌకర్యమునకై రెండువర్ణంబులుగా నుచ్చారణభేదమును బట్టియే యేర్పఱుపఁ బడినది. ఇట్టిభేదం బితరభాషలలోఁగూడ ననాదిగఁ జూపట్టుచున్నందున మనభాషలో నట్టిభేదంబును నిరాకరించుటకై నిరాకరంబయిన యలఘుక్రమంబు స్వీకరింపకుందురని విశ్వసించుచున్నాఁడను.

25 సూ—రేఫంబులు లఘ్వలఘువులుం దక్కంగల విశేషంబులు నార్యవ్యవహారంబులఁ దెలియుట శ్రేయంబు.

వ్యా—లఘువనియు నలఘువనియు రేఫంబు ద్వివిధంబు. ఆభేదము సర్వలక్షణసారసంగ్రహము, అప్పకవీయము మున్నగు నితరగ్రంథముల సాహాయ్యంబునఁ దెలియఁదగు. కావున నట్టి భేదవివరణంబు గ్రంథవిస్తరభీతిం జేసి యిటవిరమించెద.

ఇంకను నార్యులచేత నవలంబింపఁబడిన విశేషంబులం దెలిసికొని వ్యవహరించుట శ్రేయోదాయకము. "మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని చ శాస్త్రాణి ప్రథంతే వీరపురుషాణ్యాయుష్మత్పురుషాణి చ భవంతి అధ్యేతారశ్చ ప్రవక్తారో భవంతి" యను భాష్యకారవచనంబున మంగళార్థముగాఁ గ్రంథాంతమందు శ్రేయశ్శబ్దము ప్రయోగింపఁబడినదని యెఱుంగునది.

మహాభాష్యప్రారంభమున గ్రామ్యభాషానిరసనంబొనర్చి వ్యాకరణప్రయోజనంబును దృఢపఱచినట్టు లీసూత్రము నొద్ద సందర్భానుకూలంబు గాన నార్యులకు ననాదరణీయముగాని గ్రామ్యభాషను ఖండించి వ్యాకరణప్రయోజనంబును దృఢపఱుచుటయె కాక యింకను గొన్ని విశేషంబులు చర్చించి యార్యవ్యవహారంబు శ్రేయోదాయకంబని ప్రదర్శింపఁబడును.

గ్రామ్యభాషాఖండనము.

శ్లో॥ సారశ్లేష విశేషచిత్రపరిణామోదాత్తసద్రూపకై।
ర్వ్యాఘాతవ్యతిరేకవద్భిరుపమిత్యన్యోన్యదృష్టాంతకైః।
ఏతైరర్థగుణైర్నవైర్ఘటితైస్సమ్యగ్గుణో జృంభితై।
ర్నిర్దోషైర్వివిధైరలంకృతిగణైర్గమ్యో రసో రాజతే॥

(సాహిత్యరత్నాకరము).

ఉపమ, ఉత్ప్రేక్ష, సారాలంకారము మొదలగు నలంకారములును, మాధుర్యము మొదలగు గుణములును గవివాక్యములయందు ఘటిల్లినందున రసమావిర్భవించి గ్రా

జిల్లుచుండునని పైపద్యముయొక్క ఫలితార్థము రసప్రవృత్తిగలదియే వాక్యమని చెప్పం దగుఁ గానిరసహీనంబగుశబ్దంబు వాక్యనామంబునకున ర్హంబుగాదని "సాహిత్యరసప్రవృత్తిః" అను సాంస్కృతశబ్దచింతామణియందలి ద్వితీయసూత్రము రసప్రాధాన్యము నుద్ఘోషించు చున్నది శ్లో॥ గుణాలంకారశ్రీకులపరికరో భావవిభవః! స్ఫురద్రాగారంభః కరి మగళితవేద్యాంతరమతిః। సుఖం వా దుఃఖం వాऽపి విషయతు యోऽనోऽస్వాస్యనయత్వ మం దానందాత్మా పరిణమతి పూర్ణో రసభరః॥—అనియు, శ్లో॥ రసో వాక్యార్థస్సన్ విలసతి పదార్థాః పునరమీ విభావాద్యాయస్మిన్ కిల దధతి విశ్రాంతిముచితాం। అతో భావా ఏవ క్రమసముచితానోవ్యభివా రసీభావం బిభ్రత్యథ చపటుతాం తంతవఇవ॥—అని యు, గుణాలంకారసంపదగల పదార్థసామగ్రియే విశిష్టరసోత్పత్తికిఁ బ్రధానంబని ప్రతాపరుద్రీయప్రబంధకర్తయగు విద్యానాథపండితుఁడును నిరూపించియుండెను. ఇట్లు వి త్తద్రసోచితంబులగు వర్ణంబుల పొందికతో నింపగుపదంబుల మేళనంబునఁ గా వ్యంబునకు జీవితస్థానీయమును బ్రహ్మసంప్రతిభంబగు రసముండియుండునని సర్వాలంకారికులును నైకకంఠ్యంబునఁ దమతమ తాత్పర్యంబులను జాటుచుండుట వీను లార వినుచున్నారము.

"శ్లో॥ మహాజనో యేన గతస్స పంథాః" యను న్యాయంబున మహాజనులు సంచ రించునదియే మార్గంబుగాని యన్యంబు మార్గంబుగాదని స్పష్టపడుచుండఁగా వర్తమాన కాలంబున జనులకు సుబోధ్యంబయి లౌకికవ్యవహారములకుపయోగించుచుఁ బామరులను రంజించునట్టి గ్రామ్యభాషయే గ్రాహ్యభాషయనియు, పరిబంధభాష ప్రతిబంధభా షయనియుఁ గొన్ని వాక్యంబులు కర్ణగోచరంబులగుచున్నవి. గ్రామ్యభాష పామరులు సర్వదా వ్యవహరించునట్టి భాషగానున్నది, కాఁబట్టి యిట్టిభాషనుఁ బామరులే సర్వదా శరణంబు. పండితులు పామరులతోడి సంబంధదోషంబుననో, శాస్త్రీయభాష పామ రులకుఁ దెలియదన్న కారణంబుననో గ్రామ్యభాష కొంతయుపయోగించుచున్నను గ వితారచనాదిక్రియాకాలంబులయందు గ్రామ్యంబును దూరంబుగా నెంటి శాస్త్రీయం బగుభాషను నాదరించువారు గానున్నారు.

మనకాళ్ళను వ్రేళ్ళను బడుచు దుమ్ముమొదలగునపరిశుద్ధపదార్థములు మన గృ హములయందుఁ జిరపరిచయంబుతోనున్నను సమయమువచ్చినప్పుడెల్లను వానిని సమ్మా

గ్జని వస్తువు (చీపురు) తోఁదుడిచి దూరముగా విడనాడుచున్నారముగదా! సస్యము తోఁ గలుపు మిక్కిలి బలిసి పెరుఁగుచున్నను దానిని బ్రయత్నపూర్వకముగాఁ బరిహరింపుచున్నారము. పంకిలంబగు నుదకంబునఁ గతక రేణు(ఇండుపపొడు)రసం బుపయోగించి పంకంబు నడఁగించి నిర్మలోదకంబును గ్రహించునట్లు, లోకవ్యవహారదశయందు నపశబ్దములు సుశబ్దంబులకంటెఁ బ్రజానురాగంబును సంపాదించి తలయెత్తికొని విచ్చలవిడిగాఁ బ్రవర్తిల్లుచున్నను, యుక్తసమయములందు శాస్త్రజ్ఞాన ముపయోగించి వానినడఁగింపవలయు నేకాని యెంతమాత్రము చెప్పనేరనట్లు పురికొల్పఁగూడదు.

లోకమున సర్వజనులు నానందమునకై ప్రయత్నించుచున్న సంగతి తేటతెల్లమేగదా! అట్టి యానందము సంపాదింపవలయునన్నచో గుణాలంకారాదుల పరిపోషణంబుగల కవివాక్యములనే మనము శరణమొందవలయును గాని యసభ్యగ్రామ్యములవలన నది సాధ్యంబుగానేరదు. గ్రామ్యభాషకును రసంబునకును, (అనఁగా నానందంబునకును) నరకమునకు నాకలోకంబునకును గల యంతరంబు గలదు. గ్రామ్యభాష యనెడి నామంబుననే రసహీనత స్పష్టపడుచుండఁగా నట్టిభాషయే సాధుభాషిక్యంబైనచో గురుకులశిక్షితులైన పండితులవలెఁ బామరులే యధికారమును జూపుచుండుట నిందకైన సందియంబుండదు. ఈపామరులు (పా + అమరులు) పండితులవలెనే నాకయమరుల కన్నను దమకుఁ బాకారమెక్కుడు గలదన్న కారణంబునఁ దాము నాకారులమయితిమని (దేవేంద్రులము మేము) విజృంభించి పాకారి తేనట్లొప్పక యమరులమయితిమని సమితము రాజ్యంబు సేయఁ జూతురని తోఁచుచున్నది. దేవానాంప్రియులు దేవతాసురుల నుభయులను సమానముగా నాదరింతురుగదా! వ్యాకరణ శాస్త్రప్రయోజనం బుపన్యసించు ప్రకరణంబునఁ బతంజలి భగవాను లిట్లు నొక్కి వక్కాణించుచున్నారు. 'తస్మాద్బ్రాహ్మణేన న మ్లేచ్ఛితవై నాపభాషితవై। మ్లేచ్ఛో హవా ఏష యదపశబ్దః। మ్లేచ్ఛామాభూమేత్యధ్యేయం వ్యాకరణం। మ్లేచ్ఛ అవ్యక్తే శబ్దే అని సిద్ధాంతకౌముదిధాతువులయందు వ్రాయబడియున్నది. 'అస్ఫుటే అపశబ్దే చేత్యర్థః' అనియు నర్థము వ్రాయఁబడినది. 'నమ్లేచ్ఛితవా ఇత్యస్య పర్యాయో నాపభాషితవా ఇతి;' అని కైయటము. తవై ప్రత్యయము కృత్యప్రత్యయము గాన నిచ్చటఁ గర్తృత్వమును జెప్పును

బ్రాహ్మణునిచేత నపశబ్దము పలుకఁబడఁగూడదు. మ్లేచ్ఛుఁడనఁగా నపశబ్దము గాన
నది యవలంబించినవాఁడు బ్రాహ్మణుఁడుగూడ మ్లేచ్ఛుఁడగును. అట్లు మ్లేచ్ఛులము గా
కుండుటకై వ్యాకరణాధ్యయనము సేయవలయునని యర్థము. పైనివ్రాసిన భాష్య
తాత్పర్యము చూడఁగా గ్రామ్యభాషావలంబనమున బ్రాహ్మణుఁడే మ్లేచ్ఛుఁడగునని
స్పష్టపడుచున్నందున వేఱే మ్లేచ్ఛజాతి లేక మనమే మ్లేచ్ఛులమై శ్లో॥ ఏకత్రివాను
రాగశ్చేత్ త్రిర్యఙ్మ్లేచ్ఛగతోపివా॥ యోషితో బహువక్తిశ్చేద్రసాభాసస్త్రిధామతః॥
అని నిర్ణయించిన యాలంకారికులఁగూడ సులభముగాఁ జేజిక్కు పైశ్లోకంబునఁ దిర్య
గ్జంతువులతో సాహచర్యంబుగాఁ బరిగణింపఁబడి ప్వంప్వంబునఁ దులఁదూగుచున్న మ్లే
చ్ఛులకు దాహరణమై రసాభాసమున కాస్పదమగుదుము. మఱియు వ్యాకరణశాస్త్రప్ర
యోజన ప్రకరణమునందే పతంజలిభగవద్వాక్యమిట్లు చాటుచున్నయది. "అథవాభూ
యా నపశబ్దాఃప్రాప్నోతి। భూయాంసో పశబ్దాః। అల్పీయాంసశ్శబ్దాః। ఏకైకస్యహిశ
బ్దస్యబహవో పభ్రంశాః। తద్యథాగౌరిత్యస్య శబ్దస్యగావీగోణీగోతాగోపోతలికే త్యేవ
మాదయో బహవో పభ్రంశాః! అథయో వాగ్యోగవిత్ అజ్ఞానంతస్యశరణం॥ శ్రు॥ సక్తు
మివతితఉనా। పునంతో యత్రధీరా మనసావాచమక్రత। అత్రాసఖాయస్సఖ్యానిజా
నతే। భద్రైషాంలక్ష్మీర్నిహితాధివాచి॥ లోకములో నొకశబ్దంబునకు దేశము, జాతి,
కులము, పురుషుఁడు మొదలగుభేదంబులను బట్టి యనేకవిధంబుగా నపశబ్దంబులు ప్ర
యోగించుటవలన ధర్మముకంటె నధర్మమే యధికంబగుచుండుననియు, శాస్త్రచోదిత
మైన యొక 'గో' శబ్దంబునకు, 'గావి, గోణి, గోత, గోపోతలిక,' మొదలగు నపశబ్దం
బులు పెక్కులు లోకవ్యవహారమునందుఁ గానవచ్చుచున్నవి యనియు, లోకములో బుద్ధి
మంతులు పెంటతో మిళితంబైన పరిశుద్ధధాన్యములను జల్లెడతో జల్లించి విడదీయునట్లు
వ్యాకరణవేత్తలు వ్యవహారమునందు గ్రామ్యప్రాబల్యంబున నపశబ్దంబులతోఁ గలసిమెలసి
యున్న సుశబ్దంబులను వ్యాకరణజ్ఞానమున వేఱుపఱిచి గ్రహించునట్టి బ్రహ్మప్రతిపా
దక శబ్దమునందు భేదబుద్ధిలేక సమానజ్ఞానులయి సఖ్యంబుల నొందుచుండుదురనియు న
ట్టివారి వాక్కులయందే భద్రంబైలక్ష్మి నివసించుననియుఁ బైవాక్యంబులకు ఫలితార్థము.
కాఁబట్టి యనేకగ్రంథప్రమాణంబులఁ బరిశీలించినను యుక్తియుక్తంబులగు వాక్యంబుల
విమర్శించినను శాస్త్రమర్యాదకు వెలుపలైన గ్రామ్యభాష రసాభాసంబునకుఁ బుట్టిని
యి గర్హణీయంబుగాని గౌరవయోగ్యంబుగాదని స్పష్టపడుచున్నది. నాటకంబులందు

నీచపాత్రగణముల సంభాషణంబు గాన నీ గ్రామ్యంబునకుఁ గావలసినంత యవకాశమిచ్చి యుత్తమపాత్రంబుల యందుమాత్రము రిత్త సేయవలయును.

ఇంక నుత్తములు ప్రయోగించునట్టి సంభాషణంబుననే గ్రంథరచన చేయవలయునన్న యంశముగూడఁ గొంతచర్చించి చూతము.. 'శ్లో॥ శతేషుజాయతే శూరః॥ సహస్రేషుచపండితః' అను న్యాయంబునఁ బామరసంఖ్యకంటెఁ బండితసంఖ్య మిక్కిలి స్వల్పంబుగదా! పామరులతో సంబంధంబునంగాని, శాస్త్రీయముగా మాటాడినచోఁ బామరులు తెలిసికొనలేక నవ్వుదురన్న సిగ్గునంగాని పండితులును వ్యవహారమునందు నితరు లుపయోగించినంత గ్రామ్యంబు నుపయోగింపకున్నను నుత్తములు మీఁద నపశబ్దంబులను సయితము క్రియాభాగంబులో వాడుచుందురు. లోకవ్యవహారమునందు నొకవేళ వ్యాకరణయుక్తంబుగా మాటాడినను నట్టిమాటలు రసవంతంబయిన యొకయుత్తమ గ్రంథంబును రచించుటకు నెంతమాత్రమును జాలియుండవు. వ్యవహారావస్థలో మనకు వలసిన వస్తువులను వాడుకొనుటకు నవసరము దీర్చునట్టిమాటలు వ్యాకరణయుక్తముగ నుపయోగించినంతమాత్రముననే మనము ప్రాఁజదువుల బ్రహ్మలమనిపించుకొందు మేని, మన గృహాధిష్ఠానదేవతలయిన స్త్రీలు సయితము కొంచెము వ్యాకరణాంశము మనకంటెఁ దక్కువగాఁగ నట్టి ద్రవ్యగుణక్రియల పేర్లను బ్రతిదినసంబును బ్రయోగించుచుందురు గాన వారునుగూడఁ జదువులసరస్వతీ దేవతలనియే చెప్పంబడియుందురు. ఇట్లు ప్రతి గృహంబును బ్రహ్మణీబ్రహ్మలతో నిండారుచుండును. కావునఁ నిట్టి పేలపిండివంటి పేలవంపుమాటలతో నిండిననీరసగ్రంథంబులను నాకర్ణించినవారు కావ్యరసామృతంబును గర్ణపుటంబులతోఁ జూఱలాడి జుఱ్ఱెడువిబుధాగ్రగణ్యులగుదురని యెన్నిటికిని దలఁపఁగూడదు. మనముత్తములనుకొన్న జనులు మాటాడుభాషగూడ గ్రామ్యాంశసంకీర్ణమై గ్రాంథికశైలికి ననువుగా నుండనందున గురుకులవాసముచేసి సముపార్జించిన సరస్వతీ కరుణాకటాక్షంబు ననుసరించియే గ్రంథంబులు రచియింపవలయునని సిద్ధాంతమగుచున్నది.

మఱియు, పతంజలిభగవానులు శాస్త్రీయములుగాని శబ్దంబులు ప్రయోగింపనర్హంబులు గావని భూవాది సూత్రభాష్యంబున నిట్లు వాక్రుచ్చి యుపసంహరించిరి. ॥ఏతేషామప్యాణవయత్వాది నివృత్త్యర్థః పాఠః కర్తవ్యః। కేవలరాణవయత్వాదయః।

ఆజ్ఞాపయతి వర్ధయతీతి । శిష్టప్రయోగాదాజ్ఞాపయత్యాదీనాం నిష్పత్తిర్భవిష్యతి । సదా పశ్యం శిష్టప్రయోగ ఉపాస్యః। యేపిపశ్యంతే తేషామపివిపర్యాసనివృత్త్యర్థః। లోకేహికృష్యర్థేకసిం ప్రయుంజతే।దృశ్యర్థేనదిసిమ్॥ లౌకికవ్యవహారదశయందుఁ బ్రయోగించినంతమాత్రమున సిద్ధములైన "ఆజ్ఞాపయతి, వర్ధయతి" ఇత్యాదులును, కృషధాత్వర్థమందు "కసి" శబ్దంబును, దృశిర్ ధాత్వర్థమందు "దిసి" శబ్దంబును లౌకికులు ప్రయోగింపఁగా నట్టిశబ్దంబులును శిష్టసమ్మతములు గానందున శాస్త్రీయములు గావని తొలఁగించుటకై భూధాతువు మున్నుఁగాఁగల ధాతుపాఠోక్తధాతువులెల్లను నానుపూర్వివిశేషంబుతోఁ బఠింపఁబడినవని పూర్వోక్తభాష్యతాత్పర్యము. ఈభాష్యంబును నాలోచింపఁగా గీర్వాణభాషయందుఁగూడ వ్యావహారికభాషాసాంకర్యంబున వికృతి సంభవించునో శిష్టప్రయోగంబులును వ్యాకరణాదులును బరిశీలించుకొని శబ్దదోషంబులు తొలఁగింపవలయునని తోఁచుచున్నందున నాకీతిని శిష్టులయిన నన్నయభట్టారకాదిప్రయోగంబులను దత్ప్రణీతవ్యాకరణాదులను జూచికొని పామరబృందముచేతఁ బరిగృహీతమయిన రసాభాసభాషను బాలాంధ్రోక్తి సరసభాషాసధూభిసారస్యంబునే రసికులాస్వాదింతురు గాక!!

అర్ధానుస్వారము.

అర్ధానుస్వారము తనకుముందున్న స్వరము (అచ్చు) ననునాసికమని సూచించుటకు నిర్ణయింపఁబడినచిహ్నమయి యున్నది. సంస్కృతశబ్దంబులయందుఁగూడ (అభ్రి, ఆఆవః॥ ఊఁ ఇతి।విద్యార్థి ఖతి॥ సయ్యన్తా ఇత్యాదిశబ్దంబులయందు నర్ధచంద్రాకార చిహ్నంబులు దేవనాగరగ్రంథంబులందు ననునాసికంబులయిన యక్షరంబుల శిరంబులపయి వ్రాయఁబడుచున్నయవి. అనునాసికాక్షరము సూ॥ ముఖనాసికావచనో ననునాసికః అనుసూత్రప్రకారంబున ముఖనాసికం బుభయముయొక్క మేళనంబుతో నుచ్చరింపఁ బడుఁ నదిగాన నట్టియక్షరముయొక్క పరముభాగ ముచ్చారణలో నాసికముఁ జెందిన దని పెద్దలు పూర్వదృష్టిని దానిని సూచించుటకై యర్ధచంద్రాకారరేఖలను చిహ్నములు

గా నేర్పఱచి యుండ వచ్చును. నాగరగ్రంథంబులయందు నక్షరంబుల శిరంబులపయి నున్న యా రేఖలే యనునాసికములయిన తెలుంగువర్ణంబులలో వానిపార్శ్వంబునకుఁ గాలక్రమంబున జరిగియుండవచ్చును. అనునాసికాక్షరముయొక్క యుచ్చారణము ముఖంబునకును నాసికకును సమభాగంబుగాఁ జెందునని సూచించుటకే గాక వేఱొక లాభంబునకైకూడఁ దెలుఁగువర్ణంబుల పార్శ్వంబులయందే యర్ధచంద్రరేఖలు వ్రాసియుందురు. హ్రస్వంబులయిన యనునాసికాక్షరములతరువాత వైకల్పికముగా నిండుసున్నలు వచ్చునుకాన మునుపు నిరూపింపఁబడిన యరసున్నలే నిండుసున్నలగునని చదువరులకు సులభముగా బోధపడుటకై యట్లు గావించియుండవచ్చును. సున్న తెలుఁగుభాషలోఁ బార్శ్వమందును, సంస్కృతంబున వర్ణంబుల శిరంబునందును వ్రాయుట సంప్రదాయంబుగా నున్నదిగదా?

తెలుఁగుభాషయందు మాత్రమేనే సంస్కృతభాషయందు సయితము విరళంబుగాఁ గొన్ని శబ్దంబులయందు ననునాసికవర్ణంబులపయిని నిండుసున్నలు వచ్చుట శాస్త్రీయము గావున నర్ధచంద్రరేఖలు పూర్ణానుస్వారములుండునట్టి యక్షరంబుల శిరంబులపయినే వ్రాయఁబడుట పరంపరగా వచ్చుచున్నదియని తోఁచుచున్నది. అట్టి శబ్దంబులెవ్వియనఁగా (1) సమ్రాట్ సంమ్రాట్ (2) పుస్కోకిలః, పుంస్కోకిలః (3) పుస్పుత్రః, పుంస్పుత్రః, (4) శార్ఙ్గిశ్ఛింధి శార్ఙ్గింశ్ఛింధి (5) చక్రిస్త్రాయస్వ; చక్రిఁస్త్రాయస్వ ఇత్యాదులందు। సూ॥ అత్రానునాసికః పూర్వస్యతువా। సూ॥ అనునాసికాత్పరోనుస్వారః॥ అనుసూత్రంబులచే ననునాసిక పూర్ణానుస్వారంబులు వికల్పంబు నగుచున్నవియని పండితలోకంబునకు విశదమయియున్నదియ యగు. భాషయొక్కరీతి ననుసరించి తెలుంగులోఁ గొన్నిశబ్దంబులందే హ్రస్వంబు లనునాసికంబులై (అరసున్నగు ఉత్తులతోఁగూడినవియై) వికల్పంబుగాఁ బూర్ణానుస్వారయుక్తంబులగుటయు, సంస్కృతంబులో, బైని జూపినరీతిని గొన్నిశబ్దంబులందు మాత్రమే యచ్చులనునాసికంబులై వికల్పంబుగా నిండుసున్నలగుటయు సంప్రదాయంబుగా నున్నయది. కాని సంస్కృతంబున నింకొక విశేషంబు కలదు. శ్లో॥ "అహోనునాసికా నహారా। నాదినోహరఘుశస్స్మృతాః। ఈషన్నాదా యణోజశ్చ। శ్వాసినస్తు ఖఫాదయః." అను శిక్షావచనంబు నుదాహరించుచు [illegible] ఘోషయోః। నహోత్యప

లక్షణ మైచస్సర్వస్య ప్లుత ఇ కారస్యచానునాసికస్యా దర్శనాదిత్యలం॥' అని శబ్దేందు శేఖరంబున నాగేశపండితుఁడు. అప్రత్యాహారములో నివియైనందునఁ బ్రాప్తించిన యానునాసిక్యధర్మంబును ప్లుత ఇకారంబునకును రేఫ హకారంబులకును. ఐ ఔ లకును, నిషేధించుచున్నారు తెలుఁగుభాషలో నట్లుగాక, పైఁడి, పైఁట, సైఁపు, సైఁనము, జౌఁగాక, కౌఁగలి, కౌఁజు, ఇత్యాదులయందు నైకారమునకును నౌకారమునకును గూడ ననునాసికత్వము కానిపించుచున్నది. అనఁగా నర్ధానుస్వారములుండుచున్నవి. ఇంతియె కాక సంస్కృతంబునవలెనే తెలుఁగులో సయితము కొన్నిశబ్దంబు లర్ధానుస్వారము నొందినప్పుడే (అనఁగా అనునాసికధర్మము కలిగియున్నప్పుడే) యుక్తమయిన యర్థంబు నిచ్చుచుండును గాని యట్లుకానిచో విపరీతార్థమగుచుండును. "ఊఁ"॥ అనుశబ్దం బనునాసికమయిన సమయంబుననే ప్రశ్నంబును, కథయొక్క వినికిని, దెలుపుచున్నయది లేనిచో నిదియపార్థకంబగును, "ఆఁ, ఆఁ," అనుశబ్దంబునందు నాకారము అనునాసికమయినపుడే 'ఆఁగు' మన్న యర్థము నిచ్చును గాని యటుకానిచో విపరీతార్థ మిచ్చును ఏఁచు, వెలుఁగుఁ పెరుఁగు, పాఁడి, యిత్యాదులలోనఁ బైనిజూపినరీతిని ననునాసికములయినపుడే క్రమముగా బాధించుట, కిరణము, వర్ధిల్లుట, క్షీరసంపద. యనునర్థంబుల నిచ్చును గాని యట్లుకానిచో వేఱొకయర్థంబుల నిచ్చును, మఱియు నచ్చెఁ గమలాక్షుఁడు, మెచ్చెఁ దాశరసాక్షుఁడు, ఇత్యాదిశబ్దద్వయసంధి స్థలంబులందును లోపించిన నకారముయొక్క యానునాసిక్యమును సమీపస్థలములయిన 'ఎ'కారములు తెలుపునని యే యట్టిచోటను నర్ధానుస్వారములు వాగనుశాసనులుచే వ్యాకరణంబున విధింపఁబడినవి. అర్ధానుస్వారము తెలుఁగునఁ దీసివేయంబడెనేని లోపించిననకారముయొక్క యనునాసికధర్మమును సమీపస్థమయిన 'ఎ'కారము తెలుపకపోవలసి యుండును మేమట్టి స్థలంబులయందు సయితము నాసికాసంబంధముతో నుచ్చరింపుమని పట్టుదలతోఁ గొందఱుందురేని శాస్త్రమందు దయచేతను వారు పలుకవలయునేకాని యట్లుకానిచో నెవరేమిసేయఁగలరు. "సయ్యన్తా; సవత్సరః; పుల్లింగమ్: వి ల్లిఖతి' ఇత్యాదులందు ననునాసికములకు బదులుగా వచ్చినవిగాన నట్టిస్థలములయందలి యకార వకారలకారంబుల నాసికాసంబంధంబున నుచ్చరింపవలయునని శాస్త్రము బోధించుచున్నను నాయావగ్గంబులను నాననునాసిక్య ముచ్చారణశ్రమకుఁ గారణము గాన మేము తీసివేయుదుము

మనియుఁ బ్రైసలంబులందు ముక్కుతోఁగాక కేవలము ముఖంబుతోనే పలుకుదుమనియు నెవ్వరైన బ్రిబుద్ధులు వితండవాదంబునకు డీకొందురేని వారిముక్కును బలాత్కారముగాఁ బట్టి పట్టించుట యెవ్వరితరమగును? అనునాసిక్యము లేదనియు, అరసున్న లేదనియు నంటే యెగుటువారి ముక్కును బట్టుకొని ప్రతిబంధిపఁ బ్రయత్నించుచున్నారుగదా? శాస్త్రవిశ్వాసము చేతను, లోపించిన యనునాసికాక్షరంబుల గుణంబును భాషాశైలింజేసి యూదేశవర్ణంబులును సమీపస్థవర్ణంబులును దెలుపుట యుక్తంబగునన్న యుక్తిచేతను, మనసాక్షి బోధింపగాఁ బల్కవలసినదేగాని లేనియెడ నెవ్వరట్లుం జేయింప సమర్థులగుదురు? అరసున్న (లేక) యానునాసిక్యము లేదనినవారి క్రిందిస్థలంబులయొద్ద నెట్టిసూత్రంబును బన్నుదురో యడుగుచున్నారము. బా. క్రి. సూ. 89 "ఖండబిందువుమీఁది సిద్ధపకారంబునకు ముత్తుపరంబగునపుడు పకారంబు ప్రాయికంబుగా నగు" ఉదా. తలఁపక; త్రేఁపక, సోఁపక; అరసున్నలు లేనివారి మతంబునందు నెట్టిపకారంబునకుఁ బకారము రావలసియుండునో యెట్టిపకారమునకు|| సూ|| 88. ప్రకారమున వకారము రావలయునో తెలియక బుద్ధి డోలాయమాన మగుచుండును. అరసున్న యున్నయెడల 'ప్రతిజ్ఞానునాసిక్యాః పాణినీయాః' అనున్యాయంబున శిష్యపరంపరాప్రవాహముగా వ్రాయఁబడుచున్న యర్ధబిందువు తరువాతి పకారంబును దెలిసికొని సూత్రమును సులభముగా నుపయోగింతురు.

గీ. ధామకలితుండనై శూరతరుఁడగునరుఁ
డొప్పెసఁగురుచిరయశో మహోదయతను|
రాఘవపాండవీయము. ద్వితీ. 80 పద్యము.

ఇట భారతార్థమందు సగురు చిర యశోమహోదయతిన్; ఘనమయిన చిరకీర్త్యతిశయములతోఁ గూడిన వాఁడవుటచేత; రామాయణార్థమందు. గురుచిర యశోమహోదయతన్, ఒప్పెసఁగున్ అని వ్రాయఁబడినది. రామాయణార్థములోని యెసఁగు శబ్దములో నరసున్నయున్నందునను, భారతార్థములోని సాంస్కృతికసగురు శబ్దములో నరసున్న లేనందునను, పద్యపాకసమయంబునఁ బరస్పరవిరుద్ధంబయినయనునాసికత్వానునాసికత్వగర్భంబు లొక్కమాఱుచ్చరింపఁగా శక్యంబులుగానందునను, నిట శ్లేషార్థమెట్లు సాఁగునని యెవ్వరైన శంకింతురేని సావధానచిత్తంబుతో వినుండు. ఆగ

నున్న తనకుఁ బూర్వమందున్నయచ్చు, అనునాసికమయినట్లు గుఱుతని యీవఱలోఁ జెప్పియున్నాఁడను. కాబట్టి యొసఁగుశబ్దములోని 'అ'కారము నిత్యముగా ననునాసికముగాన ననునాసికముకానేరదు. కాని సంస్కృతమయినసగురుశబ్దములోని 'అ'కారము, అనునాసికముగూడఁ గావచ్చును. ప్రమాణము. 'అ, ఇ, ఉ, ఋ ఏషాం వర్ణానాం ప్రత్యేకమష్టాదశ భేదాః' అని "ముఖనాసికావచనో౽నునాసికం, అనుసూత్రము క్రింద వ్రాయబడినది. యత్నపూర్వకముగా సర్వదాయనునాసికము కావలయునని యుచ్చరింపఁబడినయచ్చు, అననునాసికము గానేరదు కాని సామాన్యముగా నుచ్చరింపఁబడిన యచ్చునుభయంబును గావచ్చునని సంస్కృతవ్యాకరణశాస్త్రమందుఁ బారిభాషికంబుగా మర్యాద సేయఁ బడినది. కాబట్టి యొసఁగు శబ్దములోని సకారము సానునాసికమయిన నుసగురు శబ్దములోని సకారము నిరనునాసికముగానఁ బన్న్యాసము యంబున సకారము నిరనునాసికముగ నుచ్చరింపఁబడెనేని సానునాసికంబునకును గ్రహణంబుగలిగి రామాయణభారతార్థంబు లుభయంబును బొసంగును. ఇట్లు కిరణవాచకమైన వెలుఁగుశబ్దములోని లకారముమీఁదనున్న 'ఉ' కారము సర్వదా యనునాసికముగాన ననునాసికము కానేరదు గాని, యావరణవాచకమైన వెలుగుశబ్దములోని "ఉ" కారము నిరనునాసికమయినందున శాస్త్రంబున ననునాసికముకూడ గ్రహింపవచ్చును. కావుననే వెలుగుమొదలగు శబ్దంబులకు నానార్థంబులుచెప్పిన నిఘంటుకారుల వాక్యంబును సమంజసంబగుచున్నది. సామాన్యముగా నుచ్చరింపఁబడినవర్ణం బనునాసికంబును గావచ్చుటకుఁ బరిభాషేందు శేఖరములోని నూటతొమ్మిదవపరిభాషలో నిట్లు వ్రాయఁబడియున్నది, "అభేదకా గుణాః। అసతియత్నే స్వరూపేణోచ్చారితో గుణో భేదకో నవివక్షిత ఇత్యర్థః"॥ గుణశబ్దము చేతను దాత్తానుదాత్త స్వరితములే కాక యానునాసిక్యముగూడ నర్థమగుననుటకు "యథాకృతీ మాస్తథాపంచమా। అనునాసిక్యమేషామధికో గుణః"॥ అను పతంజలి భగవద్వాక్యంబు ప్రమాణంబుగాఁ బరిఢవిల్లుచున్నది. కావున నుపాయాంతరంబులేమింజేసి పైనిం జూపిన సాంస్కృతికవ్యాకరణ సంకేతిత సంప్రదాయంబు ననుసరించియర్థించువున్న శ్లేషస్థలంబులయందు నిట్లుసవరణమగునని యుభయభాషానిరంకుశమైన యగాధపాండిత్యముగల నూరకవీంద్రాదుల యభిప్రాయమగునట్లు స్పష్టమగుచున్నది. పైనింజూపిన భాష్యకారులవచనంబున సానునాసిక్యధర్మము గౌణధర్మము గాని ముఖ్యధర్మంబు గానందునఁ బన్న్యపతనపక్ష

యంబున నట్టిధర్మంబును వివక్షసేయుచున్నను శ్లేషార్థంబునకుం గొఱంత కలుగదనియే నాతాత్పర్యము. ఇట్లు ప్రమాణంబులు చూపినను ననునాసికంబుల (అనఁగా నరసున్నల) నంగీకరింపనివారికి జలభారావస్థలోఁగాక శాస్త్రీయావస్థలో నాసికతోఁ బ్రయోజనంబులేనందున నది యున్నను లేనిదియై "నవిద్యతేఆసికాస్థితి. యస్యాసా"॥ అనువ్యుత్పత్త్యర్థమునుబట్టి నాసికాశబ్దంబు (లేనిది) మాత్రము తన్మతంబున సాధువయి యవయవంబు నిష్ఫలంబగుంగాక!!

పూర్ణానుస్వారము.

ఉదా:—(1) వంక (2) కంచె (3) పంట (4) వంట (5) కొంత (6) కొంప ఇత్యాదులయందుఁ గచటతపలకు ముందున్న పూర్ణేందుబింబాకారము పూర్ణానుస్వార మనంబడును. ఆబాలగోపాలమును బేరుప్రతిష్ఠలఁనొంది విబుధులసంఘూడఁ గడుపునిండాగఁ జేయుచుంటటి యానందంబును గొల్పంజాలుచుఁ గువలయంబునకుఁ గన్నులపండువయ్యెడి యీపూర్ణేందుబింబాకారము తెలుంగుప్రపంచంబున వెలుంగుచుండఁగా నిట్టి యాకారము నామమాత్రావశిష్టమేకాని విధిచోదితంబుగాదని తెలుంగున సున్నకు సున్న పెట్టునట్టి యాధునికవాదం బొకటియడరుచుండెడి. ఆవాదసారాంశ మేమనఁగా:—

(1) అంకః (2) క్రౌంచః (3) ఘంటా (4) దంతః (5) కంపః, ఇత్యాదిస్థలంబులందు నిట్లు ప్రథమావస్థలోఁ బూర్ణబిందువుండఁగా "అనుస్వారస్యయయి పరసవర్ణః" అనుపాణినిసూత్రంబునఁ (బనమన్యమంటలి) పూర్ణబిందువునకు యయ్‌ప్రత్యాహారములోని వర్ణముపరమగుచుండఁగా సున్నకుఁ దద్వర్ణముయొక్క వర్గములోని పఞ్చమాక్షరము నిత్యముగా నాదేశమగుననుటచేత (1) అఙ్కః (2) క్రౌఞ్చః (3) ఘణ్టా (4) దన్తః (5) కమ్పః, అని క్రమమున సంస్కృతభాషలో ఙ, ఞ, ణ, న, మ, లాదేశములగుచున్నవిగదా? అనఁగాఁ బూర్ణబిందువునకుఁ గంఠ్యములగు (గుట్టురల్) క, ఖ, గ, ఘ, ఙ, లు పరమగుచో ఙకారమును; తాలవ్యములౌ (పలటల్సు) చ, ఛ, జ, ఝ, ఞ, లు పరమగుచో, ఞకారమును; మూర్ధన్యములౌ (లింగ్వల్సు) ట, ఠ, డ, ఢ, ణ, లు పరమగుచో ణకారమును; దంత్యములౌ (డెంటల్సు) త, థ, ద, ధ, న, లు పరమగుచో నకారము; ఓష్ఠ్యములౌ (లాబ్యల్సు) ప, ఫ,

బ, భ, మ, లు పరములగుచో మకారమును, య, వ, ల, లు పరములగుచోఁ గ్రమముగాన
నునాసికములగు. య, వ, ల; లును నాదేశములగున (సున్నకు) నియర్థము.

“అంకః”—ఇచట బిందువునకుఁ గకారము పరమగుచుండఁగాఁ బరసవర్ణ
మువచ్చుననుటచేతఁ గంఠ్యంబులై (గట్టురల్స్) కవర్గీయంబులైన యీయు వర్ణంబులును
(1) (2)
స్థానాభ్యంతరయత్నవశంబున సవర్ణంబులౌటంజేసి బిందుస్థానంబునఁ బ్రాప్తంబగుచుండిన
ను, “నాసికానుస్వారస్య” అని యానునాసిక్యగుణంబుగల (నేసల్) బిందువునకున
నట్టి గుణంబుగల యంతరతమ (సదృశతమ) వర్ణంబే యాదేశమై రాఁదగినది గావున
“యథాత్మృతీ యస్తథాపంచమా అనునాసిక్యవర్జితమ్। అనునాసిక్యమేషా మధికోసుః”
అను తుల్యాస్య సూత్రస్థభాష్య ప్రకారంబున ననునాసికంబులగు ఙ మ ఞ ణ న లై
దింటిలోఁ బ్రకృతంబునఁ గంఠ్యత్వాదిధర్మంబునఁ గకారమునకు సవర్ణంబును బా
హ్యప్రయత్నమైన యానునాసిక్యగుణంబునంజేసి బిందువునకు నంతరతమంబును (సదృశత
మంబును) నైన ఙకారమే యిట నాదేశమైన “అఙ్కః” అనురూపం బేర్పడెనని
యెఱుంగునది. ప్రకృతంబున నాదేశమైన ఙకారమందుఁ బరవర్ణమైన కకారమందలి

(1) (2)
కంఠ్యత్వంబును స్థానియైన బిందువునందలి యానునాసిక్యంబు నిట్టిధర్మద్వయంబును
నమరుచుండుట స్పష్టమగుచున్నది. ఇట్లే “క్రౌఞ్చః”-అనుచోటను బిందువునకు బర

(1) (2)
వర్ణమైన చకారమందలి తాలవ్యత్వంబును స్థానియగు బిందువునందలి యానునాసిక్యంబు
నుగలిగిన ఞకారమాదేశమయినది.

[1] [2]
ఘుణ్టః—ఇచట మూర్ధన్యత్వానునాసిక్యధర్మద్వయముగల ణకారమాదేశము.

[1] (2)
దన్తః—ఇక్కడ దంత్యత్వానునాసిక్యధర్మద్వయముగల నకారాదేశము.

[1] [2]

కమ్పః—ఇట బిందువునకు నోష్ఠ్యత్వాను నాసిక్యధర్మద్వయముగల మకారాదేశము.

ఇట్లు గీర్వాణభాషావ్యాకరణకర్తయైనపాణిని మునీంద్రుఁడు తన సంపూర్ణానుభవంబునంజేసి "అనుస్వారస్యయయి పరసవర్ణః" అనుసూత్రంబును రచియించి సంస్కృతపదంబులందలి బిందువునకు ననునాసికంబులగు పంచమవర్ణంబు లాదేశంబులుగా విధిచె. ఆసూత్రము సంస్కృతభాషానిమిత్తమే రచియింపఁబడినను యుక్తాయుక్తమైన మనయనుభవంబును బరిశీలింపగాఁ దెలుంగుభాషయందుఁగూడ నల్లసూత్రం బుపయోగింపకతీరదు. తెలుంగువ్యాకరణమున సూత్రము లేదనుకొన్నను దెలుంగుభాషలో సానుస్వారంబులనుకొన్న ప్రదేశంబులందు ననునాసికముతో పంచమవర్ణంబుల పలుకుబడియే బలాత్కరించి యనుభవసిద్ధంబుగాఁ గానంబడెడి. అందున (1) వంక (2) కంచె (3) వంట (4) కొంత (5) కొంప—ఇత్యాదిపదంబులు (1) వఙ్క (2) కఞ్చె [3] వణ్ట [4] కొన్త [5] కొమ్ప—అని ఙ, ఞ, ణ, న, మ, లతో సంయుక్తములు సేసి లిఖింపవలయు. ఇట్లు పరుషసరళంబులకు ముందు సున్నలనుకొన్న ప్రదేశంబులెల్లఁ బంచమవర్ణంబులతో నిండియుండునని గ్రహించునది. మఱియు, పంచ, సంజ-ఇత్యాదిదంత్య చ, జస్థలంబులందుఁ దాలవ్యమైన ఞ-కారము బిందువునకుఁ బరవర్ణములైన దంత్య చజలకు సవర్ణము గానందున నిచ్చట బిందువునకు ఞ కారము రానేరదు. అట్టి చ, జ, లకు దంత్యమైన నకారమే సవర్ణంబుగాన నట్టి శబ్దంబులు నకారయుక్తంబులు సేసి, పన్చ, సన్జ, ఇత్యాదివిధంబుగా వ్రాయవలయును. వఙ్క ఇత్యాదితెలుంగు శబ్దంబులు సంస్కృతపదంబులవోలె పంచమవర్ణయుక్తంబులు కానసే యీవక్ష్యమాణంబులగు నాంధ్రకవితాపితామహాది ప్రయోగంబులు సంగతములగుచున్నవి:—

(1) ఉ॥ అఙ్కముఁజేరి శైలతనయాస్తనదుగ్ధము లానువేళ బా
ల్యాఙ్కవిచేష్టఁ దొండమున నవ్వలిచన్గ బళింపఁబోయి యా
వఙ్కఁగుచంబుగాన కహివల్లభహారముఁ గాంచిలే మృణా
ళాఙ్కురశంక నంటెడుగజాస్యునిఁగొల్తు నభీష్టసిద్ధికిన్॥

మను ౧౪

(2) ఉ॥ పాణ్డవ వంశవర్య పటుపాపవినాశని యైనయిక్కథన్
నిణ్డుమనంబుతో వినుట నీవు కృతార్థుఁడ వైతిశాశ్వతా
ఖణ్డసుఖాత్మువిష్ణు నధిక స్థిరభక్తి సమాశ్రయింపు నీ
కొణ్డొకఁడేల యిమ్మెయి మహోన్నతిఁజేయు జగత్త్రయంబునన్॥ భార-
శాం ౯, ఆ

మొదటిపద్యమునందు (1) అఙ్క (2) అఙ్కుర, ఇత్యాదిపదంబులందుఁ బైని నుదాహరించిన సాంస్కృతిక వ్యాకరణసూత్రమననుసరించి ఙకారము తప్పనందునఁ బ్రాసస్థానంబున ఙకార కకారసంయోగంబుండకతీరదు. వఙ్కశబ్దంబు తెలుంగు శబ్దంబైనను సాంస్కృతిక భాషాసంప్రదాయానుసారంబుగాఁ బ్రాసస్థానమందు ఙకార కకారసంయోగంబు గల్గినందుననే సంయుతప్రాసంబునఁ బద్యంబు శాస్త్రీయమై సమంజస మగుచున్నయది. అట్లె రెంవడపద్యమునందుఁ బాణ్డవేత్యాదిశబ్దములందుఁ బాణినీయ వ్యాకరణంబున ణకార డకారసంయోగంబు ప్రాసస్థానంబున నుండకతీరదు. నిణ్డు' ఒణ్డుఁ ఈతెలుంగుశబ్దంబులందును సాంస్కృతికవ్యాకరణ సంప్రదాయంబున, ణకార డకార సంయోగంబుండినందుననే నాల్గుపాదములయందును సంయుతప్రాసంబైనందున బద్యంబుశాస్త్రీయంబై రమణీయంబగుచున్నయది. ఇట్లేతక్కిన వర్గాక్షరములయందును నూహించుకొనునది. అని యిట్లు కొందఱు తమవాచోయుక్తులు విజృంభింపఁ జేయుదురుకాని యీమతంబు నన్నయభట్టారక తిక్కనసోమయాజి ప్రభృతి సకలవిద్వద్వరేణ్యులకును సమ్మతంబుగాదు. పంచమవర్ణంబులురాక తెలుంగుశబ్దంబులందు బిందువులే నిల్చునని ప్రాచీనులతాత్పర్యంబు. పైనింజూపినపద్యంబులయందుఁ బ్రాసంబెట్లుసంగతంబందురేనివినుండు. పైపద్యంబున, ,,అఙ్కము" ,,అఙ్కుర" ఇత్యాదిశబ్దంబులయందు
(1) (2)
ప్రాసస్థలంబున నానునాసిక్య కంఠ్యత్వధర్మద్వయంబుగల ఙకారంబును వెంబడించి కేవల
1)
కంఠ్యత్వధర్మంబుగల కకారంబునివ్వటిల్లుచున్నది. అనఁగాఁ బ్రాసస్థానీయమైన ,,ఙ్క' అనునట్టి విశిష్టమందు నానునాసిక్యం బొకధర్మంబును గంఠ్యత్వధర్మంబులు రెండును గల్గియుండుట స్పష్టమగుచున్నయది. ఇటఁ బ్రాసస్థానంబున నొకయానునాసిక్యంబును)
ద్విగుణకంఠ్యత్వంబును దేజరిల్లుచుండు. (హియర్ ఇన్ది ప్లేస్ ఆఫ్ ప్రాస (ఙ్క'

దేరిజ్ వన్ నేసల్ సౌండ్ ఎండ్ టు గటరల్ సౌండ్స్) ప్రాచీనుల మతం బున ‹‹వంక›› అనునట్టి తెలుంగుశబ్దంబున సాంస్కృతికసూత్రము ప్రవర్తిల్లక పంచమ వర్ణము రానందునఁ బ్రాసస్థానమందలి బిందుపూర్వక కకారమందు(ంక)నాను నాసిక్య ధర్మమొక్కటియు(బిందువునందు) కంఠ్యత్వధర్మంబొక్కటియు (కకారమందు) వర్తిల్లుచుండు. (హియర్ ఇన్ది ప్లేస్ అఫ్ ప్రాస (ంక) నన్ నేసల్ సౌండ్ అండ్ వన్ గట్టరల్ సౌండ్, అనఁగా నేకాన నాసిక్యంబునుద్వితీయకంఠ్యత్వంబునుగల ‹జక›, అనుశబ్దముకంటె, నేకాను నాసిక్యమును నేకకంఠ్యత్వమునుగల ‹కం' అనుశబ్దం బొకకంఠ్యత్వధర్మంబునఁ దక్కువయగుటస్పష్టపడుచుండుఁగాన నిటనెట్లుప్రాసంబుచెల్లు నని ‹సాధునిరుల‹ు కొందఱతాత్పర్యము. కాని యిట్టుఁ గంఠ్యద్విత్వంబులోనొక్కటి తగ్గినంతమాత్రమునఁ బ్రాసభంగంబు రాదేరదనిపూర్వులయభిప్రాయము: ఇటస్థాలీ పులాకన్యాయంబున నీక్రిందిభాగతప్రయోగంబు ప్రమాణంబుగాఁ జూపెద:—

ఉ॥ క్షత్రియవంశ్యులై ధరణిఁ గాఁవఁగఁ బుట్టినవారుబ్రాహ్మణ । క్షత్రియవైశ్యశూద్రు లనఁగాఁగల నాలుగుజాతులన్ స్వధా । రిత్రము దప్పకుండఁగఁ బరీక్షితిగాచినయట్లు రామమాం । భారతఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె? యేయుగంబునన్॥ భా-ఆది ౨ ఆ: ॥శ్లో॥ సక్షత్రియస్త్రాణసహస్సతాంయ । స్తత్కార్ముకం కర్మసుయస్యశక్తిః। వహన్ద్వయీంయద్యఫలేర్థజాతే । కరోత్యసంస్కారహతామివోక్తిమ్॥ కిరాతార్జునీయము. 3 స:—ఈభారవి కవికృతశ్లోకమందలి క్షత్రియశబ్దంబునను ‹‹క్షతాత్ త్రాయతేక్షత్రిమ్'' అనియు, క్షతః (క్విప్ప్రత్యయాంతపంచమ్యంతము) త్రాయతే క్షత్రిమ్ (క్షత్రియగలం) అనియుద్వివిధంబుగా ఘంటాపథవ్యాఖ్యయందు వ్యుత్పత్తి వ్రాసి తజ్జాతియందుఁబుట్టినవాఁడుగాన క్షత్రియుఁడని (క్షత్రాద్ఘః అ ర పా ౧ సూ ౧౩౮) మూలకారుని యభిప్రాయము వెల్లడింపఁబడియె. కావున భారవిప్రముఖసమస్త కవులమతమందును క్షత్రియశబ్దమందుఁ దకారద్విత్వంబుతప్పను. అందునఁ బైపద్య ములోఁ బ్రథమద్వితీయపాదములందుఁ బ్రాసస్థానమున ‹‹త్రి'' అనుచోటున. దకార ద్విత్వంబు అనఁగా ద్విగుణదంత్యత్వంబుండక (డబుల్ డెంటల్ సౌండ్) తీరదు. (క్షత్+త్ర). మూడవపాద ప్రాసస్థానములోని చారిత్రపదమందలి త్రశబ్దమునందు ‹అనచిచ'' అను పాణినీయసూత్రమునఁ దకారద్విత్వమును చేరఁగాఁజూచినను, వాల్గన

పాదమందలి మాంధాతృశబ్దములోని తృశబ్దమునందు ద్వితీయతకారము రానేరదు. ఇచట మాంధాతృశబ్దముయొక్క ఋకారమునకు సమాసపరిచ్ఛేదమందలి యిరువదినాల్గవసూత్రమున ద్వంద్వంబున రేఫాదేశమగుటయోగ్యంగావునఁ దెలుంగువ్యాకరణంబున నైన రేఫవర్ణంబు పరమగుచో "అనచిచ" అను సాంస్కృతిక వ్యాకరణసూత్రమునం దకారద్విత్వంబు తేఁజూచుట దుర్ఘటంబు. అందున మాంధాతృశబ్దమందలి త్రశబ్దమునందు ద్విగుణదంత్యత్వము లేకపోఁగా దంత్యద్విత్వముగల తక్కిన మూఁడుపాదములలోని ప్రాసంబులతోఁ జతుర్థపాదప్రాసం బెట్లు మైత్రిగాఁగూడుకొని సహజంబయి శాస్త్రీయంబగునగు? కాఁబట్టి ద్విగుణదంత్యత్వకంఠ్యత్వాదులు (డబుల్ డెంటల్ సౌండ్ ఎన్ను డబుల్ గట్టురల్ సౌండ్ ఎన్ను)

నన్నయభట్టారకాదుల మతంబునఁ బ్రాసాదులలో నవివక్షితములన్న సిద్ధాంతము స్థిరపడుచున్నది. అందుచేఁ బైపద్యములోని చతుర్థపాదమందలి ప్రాసంబు దోషనిరాసంబయినదని యూహించునది. అట్లే ప్రకృతంబున "అజ్జ, అజ్జర" ఇత్యాదులయందుఁ బ్రాసస్థానమున ద్విగుణకంఠ్యత్వాదులున్నను

"వంక" ఇత్యాదులందు యనేకకంఠ్యత్వమున్నను

అట్టి ద్విత్వంబవివక్షితము గాన నయ్యవి ప్రాసాదులలోఁ బరస్పరంబు ప్రతిఘటంబులయి చెల్లవచ్చునని పర్యవసానంబు తేలుచున్నది. కావున నీయాక్రిందిపద్యములయందు ప్రాసము సంగతమగుచున్నది.

క॥ మిన్నేఱు పాదమునఁ బా।రం నాభిని నీసుమశరు నెనంగాంచిన నీ।సాన్నిధ్యము దొరకుట్లై। సన్నుతి సేయుదురు నిన్ను సనకాదులజా॥ పైపద్యమునందు రెండవపాదంబునం గాక తక్కినపాదప్రాసములయందును (నకారము దంత్యమును నాసిక్యముగావున) నకారద్వయమందు దంత్యతాద్విత్వనాసిక్యతాద్విత్వంబులు

వెలయుచున్నవి. రెండవపాదమందు "తంనాభి"

అనుచోటున ద్విగుణనాసిక్యమును నేకదంత్యత్వంబును

వినబడుచున్నవి. ఇట్టి పద్యద్వితీయపాదప్రాసస్థానంబున నురడఁబడగిన ద్విగుణదంత్యత్వములో నొక దంత్యత్వధర్మంబునకు లోపంబు వచ్చినను నయ్యది యవివక్షితమైనందున నే యనునాసికప్రాస సంజ్ఞను బ్రాసంబు చెల్లవచ్చునని లక్షణవేత్తలు "తే॥ తమన్దాము ద్విత్వంబులై తనరునవియుఁ బూర్ణబిందువులు డాపలఁ

బోరయునవియుఁ| గలసి యనునాసికప్రాసములను బేర|న. ను. లమరుఁగావ్య ము ల యందుఁ దెనుఁగుఁదాము'' అని శాసించుచున్నారు. స్థిరమైన నకారము మకారమును బరమగుచోఁ బూర్వనకారమునకు బిందువు సయితము రాఁదగునన్న మతంబున నిట్లు లక్షణపద్యము రచియింపఁబడియె. (సంధిపరి [19] సూత్రవ్యాఖ్యలోఁ జర్చించినయంశమును జూడుఁడు) కం॥ తెమ్మలను మల్లికాకుసు| మమ్ములమరువాదిపత్త్రిమాత్రికలను భ| క్తింమురసంహరు పూజలు| సమ్ముదమునసలుపఁ గలుగు సకలార్థమ్ముల్. కం॥ ఇమ్మహిని మునులచేవెల| సెందును కావ్యములు "నానృషిః కురుతే కా! వ్యమ్మను వచనార్థంపుఁ| సమ్మతిఁగలివేళ సకవిజనులేమానుల్॥ [అప్పకవి] ఇట మొదటిపద్యముయొక్క తృతీయపాదమందలి ప్రాసస్థానంబునను రెండవపద్యములో ద్వితీయపాదప్రాసస్థానంబునను నుండఁదగిన యోష్ఠ్యస్వీత్వమ్ములో   నొకటి తక్కువయైనను నవివక్షం జేసి యనునాసికప్రాసమను పేరున ప్రాసంబు విధింపంబడియె.

ఇకను బ్రాసస్థానములోని "జ్క" అనుశబ్దంబు సంయుక్తంబును, వేఱొక ప్రాసస్థానమందలి "ంక" అనుశబ్దంబసంయుక్తంబును నగుచుండఁగా, సంయుక్తాసంయుక్తంబులకు నెట్లు సంయుక్తప్రాసంబు చెల్లునని శంకింతురేని వినుండు. [1] అనుస్వారము [ం] [2] విసర్గము (ః) (3) జిహ్వామూలీయము (ంక) [4] ఉపధ్మానీయము (ఃప) "అఇఉణ్" సూత్రములో, అకారము తర్వాతను శర్వర్ణముల నడుమందును [శ, ష, స] పఠింపవలయునని "హయవరట్" సూత్ర భాష్యమందు నుద్ఘోషింపంబడియె. అట్లుపఠింపుటం జేసి యను స్వారాదులచ్చులనియు హల్లులనియుఁగూడ శాస్త్రంబున వాడంబడును. ఉపధ్మానీయము (ఃప) హల్లుగూడ నైనందులకు ఫలంబిట్లు మహాభాష్యంబున ప్రకాశింపఁబడియె. "ఉః జ" (ఆర్జవే) అనుధాతువునకుపధ్మానీయ ముపధ (   )గాన నట్టి యుపధ్మానీయమునకు "ఝలాంజశ్ఝశి" అనుసూత్రంబున "బ" కారంబు రాఁగానైన సుబంతం "ఉబ్జకః" అనియుండు. దీనికి సంబోధనాంతము "ఉబ్జక!" అనియగును. (ఇట మూ(డం కెప్లితమునను గుఱుతు.) (ఇచ్చట "గురోరనృతో నంత్యస్యాప్యేకైకస్య ప్రాచామ్" అ ౮ పా ౨ సూ ౮౬) అనుసూత్రమున బకారజకారసంయోగమునకు ముందుండి గురువైన యుబ్జకశబ్దమందలి యు [ఉ] కారము ప్లుతంబునమ్మనని యుదాహరించి

పిమ్మటను "పూర్వత్రాసిద్ధమ్" అనుశాస్త్రము ననుసరించి, పూర్వంబైన ప్లుతంబుచేయు నట్టి సమయంబునఁ బరశాస్త్రాదేశమైన బకారంబసిద్ధంబుగాఁగా బకారస్థానియైన యు పధ్మానీయంబే యుదాహరణమందుఁ గనఁబడుటంజేసి హల్ సంయోగమునకు ముందు న్నయు [ఉ] కారము కానందున నియ్యది గురువుగాదనియు నందువఁ బ్లుతంబు రాద నియుఁ బతంజలిభగవానులు శంకించుకొని శర్వర్ణంబుల (శ, ష, స) మధ్యమందుఁ బఠిం పఁబడినందున నుపధ్మానీయానుస్వారాదులు హల్లులనియు నిట నుపధ్మానీయ జకార సంయోగంబునకు ముందుండుటంజేసి గురువగుచున్న యుబ్జకశబ్దము మొదటి యు [ఉ కారమునకుఁ బ్లుతంబు నిర్బాధమనియు సమాధానంబుచెప్పిరి. అట్లే ప్రకృతంబునను, న నుస్వారము శర్వర్ణములనడుమను [శ, ష, స] బఠింపఁబడుటంజేసి హల్వర్ణంబు గావున "ంక" ఇత్యాదులయందలి బిందుకారాదుల సంబంధము సంయుక్తంబై యన్యపాద ములయందలి జకారకకారాది సంయుక్తంబునకుఁ బ్రతిభటంబగుచుండ సంయుతప్రాసం బునకుఁ బైపద్యంబులందు భంగంబు కలుగనేరదు. అనుస్వారము హల్లుగావుననే బిందు పూర్వకమైన యీక్రింది థకారాదిప్రాసంబులు, ఈహకారమకారాది సంయుక్తములు వోలె సంయుక్తంబులైనందున వానికి ముందక్షరమ్ములు [అనఁగాఁ బాదాదివర్ణంబులు) హ్రస్వంబును దీర్ఘంబునుగూడఁ గావచ్చును.

ఉదా:—కం॥ అంఘునకుఁ గొఱయె వెన్నెల। గంధర్వాంగనల పొందు గాదని సం సారాంధువునఁ గూలెపకట దివాంధము వెఱఁగుగని గొంది నడఁగెవభంగిన్॥ మను ౨ ఆ:

కం॥ బ్రాహ్మణుఁడింద్రియపరగతి। జిహ్మపరతైకనిపుణచిత్తజనితతా।జిహ్మగము లపాలై చెడు। బ్రహ్మానందాధిరాజ్యపదవీచ్యుతుఁడై॥ మను 3 ఆ.

ఆ॥ వె॥ క్రింపజడ్డలును బిఱుంపబిందువులును। నూఁదప్రాసములనునుండెనేని। హ్రస్వమొకటినిడుదయక్షరంబొక్కటి। వాని మొదలనిలుపవచ్చునెందు॥ అనిలక్షణ గ్రంథంబులయందు బిందువులను విశేషించి పేర్కొనుట యక్షరోద్దేశపక్షగ్రాహులకు స్పష్టార్థమేకాని వేఱుప్రయోజనంబులేదని తెలియునది.

ఇచటఁ గొందఱు బుద్ధిమంతు లిట్లు శంకింతురు:—పైనిజూపఁబడిన భారతాది పర్వగతపద్యముయొక్కపాఠంబు "మాం। ధాతృరఘుక్షితీశు లు మునంబునఁ గాంచిరే

రేమఘంబునకే॥" అని యిట్లు మాంధాతృశబ్దపాఠంబు ఋకారయుక్తమైనే యుండవలె యునుగాని "మాం। ధాత్రవసుక్షితీపులు" అని రేఫయుతతోఁ బఠింపఁగూడదు. కావు ననే యప్పకవి "వ॥ మాంధాతృశబ్దము ఋకారాంతము గనుకఁ దకారమ్రుక్కింద నున్నది వట్రువసుడిగాని ఱకారవడిగాదు" అనియుద్ఘోషించును సంయుతాసంయుత ప్రాసంబునొద్ద నీపద్యమును ఋకారాంతమాంధాతృశబ్దపాఠముతో నుదాహరించెంగదా కాఁబట్టి పద్యములోని "మాంధాత్రవఘుక్షితీశు" లన్న యభూతపూర్వపాఠంబును బహిష్కరింపకొని పూర్వోద్దిష్టంబయిన వాచోయుక్తిపాటవప్రకటనంబు వృథాప్రయాసం బేకాని వేఱొకటిగాదని కొందఱువాంఛపరశంక శంకించెదరు. అటులనవలదు. మేమిా వఱలో సమాసపరిచ్ఛేదములోని (24) సూత్రమునొద్ద నీపద్యముదాహరించి ప్రకృతం బున వక్తవ్యాంశము శబ్దసాధుత్వనిర్ణయంబేయని యెంచుకొని ఋకారయుక్తపాఠం బును రేఫయుక్తపాఠంబును నుభయంబును వ్యాకరణప్రకారంబునసాధువులని స్థూలదృ ష్టిని "తుష్యతు దుర్జనః" అను న్యాయంబున సిద్ధాంతముచేసితిమిగాని పద్యలక్షణంబు నకు భంగంబుగలిగింపకుండ నేపాఠము సాధ్యముగానున్నదో నిశ్చయించి ప్రదర్శించు ట యవశిష్టంబైనది. ప్రకృతవక్తవ్యాంశంబునకుఁ బెక్కులుదాహరణపద్యంబులున్నను "ఏకక్రియాన్వయార్థకరీబభూవ" అను న్యాయంబున రేఫయుక్తపాఠంబే పద్యలక్షణంబు నకు సమన్వయంబుగా గానున్నదని చర్చాపూర్వకంబుగా నిశ్చయించుటకుంగూడ నా పద్యమే యిప్పటి వక్తవ్యాంశంబున కుదాహరించితిమి. కావ సావధానమనంబున నాకర్ణింపవలయు. తే. గీ. రలలు తమక్రిందజడ్డలై క్రాలుఁ బ్రాలు। బ్రాసవర్గంబులైవాని బాసిదైనఁ। గూడియైనను బేర్చుచుఁ గలను నిలుమ। సంయుతాసంయుతప్రాససంజ్ఞఁదనరి॥ ॥ అప్పకవీయము 3 ఆశ్వాసము॥ అర్థము, ఱకారవడితోఁగాని లేక లకారవడితోఁగాని సంయుతములైన హల్లులతోఁ గేవల (అసంయుతము లు) హల్లులుగూడఁ బ్రాసంబులుగా నుండఁదగునని ఫలితార్థము.

పైలక్షణపద్యంబునూపి భారతములోని ప్రకృతపద్యంబును ఋకారయుక్తమాం ధాతృశబ్దముతో రేఫసంయుతమునకు నిటు లుదాహరణముగానిచ్చె:—

ఉ. క్షత్త్రియవంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ

క్షత్త్రియవైశ్యశూద్రులనఁ గాఁదగునాలుగుజాతులన్ స్వధా

క్షేత్రముఁ దప్పకుండఁగఁ బరీక్షితుఁ గాచినయట్లు రాముఁడో
ధాత్ర్యరసుక్షితీశులు ముదంబునఁ గాచిరె? యేయుగంబునన్. భా. ఆది-౨ ఆ.

ఈపద్యమునందు "క్షత్త్రియ, చారిత్ర" అని తక్కిన పాదములందుఁ బ్రాసము రేఫసంయుక్తంబై నాల్గవపాదమునందు "మాంధాత్ర" అని రేఫహల్లుతో సంయుక్తముగాక కేవలమును బ్రాసతకారము ఋకారాచ్చుతో నున్నను నైలక్షణపద్యము ననుసరించి ప్రాసంబు చెల్లునని యప్పకవి తాత్పర్యము. ఈపద్యము రేఫశ్లిష్టము నొద్ద నుదాహరించుట కేవలముఁ బ్రమాదాయత్తము. రేఫసంయుక్తాక్షరము రేఫహీనాక్షరమును బరస్పరముఁ బ్రాసముగా నుండఁదగియున్నను "క్షత్త్రియ, చారిత్ర" అని హ్రస్వపూర్వకమైన సంయుక్తతకారముతో "మాం| ధాత్ర" అనుచోటున సంయుక్తముగాని తకారము దీర్ఘపూర్వకంబై యెట్టులు ప్రాసంబుగా నుండ జాలును? ఆ. వె. క్రిందజడ్డలును బిలుందబిందువులును| మూఁదిప్రాసములకు నుండెనేని| హ్రస్వమొకటి నిడుదయక్షరంబొక్కటి| వాని మొదల నిలుపవచ్చు నెందు|| అను లక్షణపద్యము ననుసరించి సంయుక్తప్రాసంబునకును బిందుపూర్వకప్రాసంబునకును బూర్వమందే హ్రస్వదీర్ఘనియమము లేక యచ్చు నిలిచియుండవచ్చును గాని సంయుక్తముగాని కేవలప్రాసాక్షరమునకుఁ బూర్వమున నటులుండఁగూడదని లక్షణము చాటుచుండఁగాఁ బ్రకృతంబున "క్షత్త్రియ" ఇత్యాదులయందు హ్రస్వపూర్వకమైన సంయుక్తతకారప్రాసంబునకు "మాం| ధాత్ర" అను నాల్గవపాదమందు సంయుక్తముగాని కేవల తకారప్రాసంబు దీర్ఘపూర్వకంబై ప్రతిఘటంబుగా నెట్టులుండఁజాలును? ఒకవేళ గీ. రలలుతమక్రింద జడ్డలై క్రాలువ్రాలు...|| అనునదివిధ "ఆ. వె. క్రిందజడ్డలును బిలుందబిందువులును...", అనునట్టివిధిని సయితము బాధించి ప్రవర్తిల్లును గాన నిట్టిదీర్ఘపూర్వకమైన యసంయుక్తతకారము హ్రస్వపూర్వకమైన సంయుక్తతకారప్రాసంబులు బ్రతిఘటించి ప్రాసంబుగా నుండవచ్చునందు రేని యటులు వచింపఁగూడదు.

శా. నాతోమార్కొనలేరు నిర్జరపురీనాగేంద్ర బృందారకా
రాతుల్నిర్జితులైరి దేవసంఘములు ఘోరక్ష్మాధర సంగ్రామ కుం
డిస్త్రైలోక్యమునందుఁ గల్గఁడు రణంబెవ్వాఁట లేకుండఁగాఁ
జేతుల్వేయు వృథాభరంబకుమవచ్చెన్ దేవ యీమేనికిన్. (పో. ము. హరివంశము.

గీ. వాక్త్రినేత్రాంగనాశచీశక్తులధిక । సంభ్రమంబునఁ గుంభనికుంభదైత్య [కలిడి.
హంత్రిఁబూజింపుదురుత్ర యామంత్రములను । స్తోత్రములుచేసి మంగళారాత్రి
శ్రీవేదాంతదేశికాయనమః. (దేవీవిజయము.

ఇత్యాదిసోదాహృత పద్యంబులందే దీర్ఘపూర్వకంబులును, సంయుక్తంబులును; బిందుపూర్వకంబులునైన ప్రాసస్థలంబులలో సావకాశమైనట్టి ,,గీ. రలలు తమక్రింద జడ్డలై క్రాలు ల్రాలు॥ అనునట్టివిధి చరితార్థమైనందున ఆ॥ వె॥,,క్రింపజడ్డలను బిలుంప బిందువులను॥ అనెడివిధినెట్టులు బాధింపఁజాలును? కాఁబట్టి ,,మాం। ధాత్రరఘుక్షితీశులు ముదంబున గాంచిరె? యేయుగంబునన్'' అను రేఫయుక్తమే పద్యలక్షణానుకూలంబుగాననట్టిపాఠంబే ప్రశస్తంబు. ఈ,,మాంధాత్ర'' పద్యంబునఁ బకృతపాదత్రయంబునందలి ప్రాసములు హ్రస్వపూర్వకంబులైనను జతుర్థపాదంబున దీర్ఘపూర్వకంబైనను సర్వత్రసంయుక్తస్థలంబుగానఁ బూర్వోక్తవిధిచేతను నిర్బాధంబని యెఱుంగునది. ఈసమస్తము ప్రశస్తముగా నవలోకనము సేసియేయడిదము సూరకవి ,,గీ॥ ధరబుకారాంత శబ్దంబు ద్వంద్వమైన। రేఫమగుమఁ బ్రిపర్తిల్లు పృథయుగాను। పత్రిపరహాయ వాగ్వధూస్తేత (వాగ్వధూస్తేత్రు-వాణీపతి) ముఖసు। రాభిపందరిపాదాబ్జయన్నయట్లు'' కవిసంప్రథమ 28 ల అనుపద్యలక్షణంబునకుఁ బ్రకృతపద్యములోని మాధాంతృశబ్దంబు రేఫాదేశయుక్తంబగుట యుక్తంబుగానెంచి యుదాహరణముగా నిర్దేశించె. కావున నట్లు ఖండించి నిశ్చయించిన యడిదము సూరకవీంద్రునియాశీపంబే విశిపంబై ప్రబలీనందులకు నెంతయు సంతసించుచున్నారము.

ఈప్రకరణమందే, శా. లోకత్రాణరతిందదాదిను మహీలోకప్రవేశోత్క భా। షాక్షిప్తప్రథమద్వితీయపద......అను రాఘవపాండవీయములోని పద్యమందలి ద్వితీయప్రాసంబును లకారశ్లిష్టమున కుదాహరణముగా నిలెండు సూపుటయు పేఱొక ప్రామాదంబు. "బుదుపధాచ్ఛ్వక్పిచ్చృతేః" (అ 3 పా ౧ సూ ౧౧౧) ఇత్యాది సూత్రంబులవలన నయ్యది యచ్చుగాని హల్లుగాదు మఱియు నితండు కవికర్ణరసాయనములోని పద్యంబును బ్రమాణముగాఁ జూపి మాంధాతృశబ్దంబునఁ గ్రొవడినిషేధించును బుకారాంతమని సాధించుట ద్వంద్వసమాసమందు బుకారాంతములకు రేఫాదేశము

నన్నయంశము మఱచినట్లు తోఁచుచున్నది. కావనే యీమాంధాతృశబ్దంబు భారతరచనా సమయంబున ఋకారముతో నున్నదనియుఁ బూర్వోక్త రాఘవపాండవీయపద్యపాదప్రాసంబు లకారశ్లిష్టమనియు భ్రమియించి యేతత్కవిప్రయోగమూలకంబుగా రేఫ లకార సంయుతప్రాసంబులు కేవల హల్లులతోఁగూడ హ్రస్వపూర్వకత్వ దీర్ఘపూర్వకత్వాదిసకల నియమముల నుచ్ఛేదించి యథేచ్ఛముగాఁ బ్రాసములై యుండవచ్చునని యెంచి యీకవి "గీ॥ పాఁడిద్రచ్చఁగనిమ్మ నాతండ్రికన్న! । వేఁడుకొనియెద నందాఁకఁ బండ్లుదినుము" అని తేటగీతిని రచియించి యుదాహరణముతోఁ బ్రకృతాంశమును వికృతంబుగాఁ దేటపఱుచుచుండె. కాఁబట్టి ప్రమాదబాహుళ్య భూయిష్ఠంబైన యీప్రకరణంబున నితం డుదాహరించిన ఋకారయుక్తపాఠంబు భ్రమాస్పదంబనియు స్వవాదంబునకు ముఖ్యాధారంబగు రేఫయుక్తమాంధాతృశబ్దపాఠంబే ప్రమాణంబనియుఁ బ్రదర్శించుటకై ప్రసక్తానుప్రసంజన వశంబున నింతవఱకుఁ జర్చింపఁబడియెంగాన నిఁక విస్తరంబుతోఁ జాలును.

(2) అథవా, బ్రహ్మం బుపాదానకారణంబుగాఁగల యీప్రపంచంబు తత్త్వవేత్తృదృష్టికిఁ గనంబడక కారణమైన బ్రహ్మంబే భాసిల్లునట్టులు. అనుస్వారం బుపాదానంబుగాఁగల పంచమవర్ణంబాంధ్రతత్త్వవేత్తలదృష్టికిఁ గానిపింపక కారణమైనయనుస్వారంబే యలరారుచుండెనని యూహించెద. వెండియు వేఱొకకారణంబుంగలదని సే

1 2 3

యించెదను. అవర్ణాతీతమయి, సద్వృత్తరూపరేఖావిలాపంబున నేకజన్మంబెత్తి ముక్తా

4 5 6

త్మయైన యనుస్వారం బడుగిడినచోటునఁ బంచమవర్ణంబులై వికృతరూప రేఖావిలాసంబునఁ బలుపుట్టువులు (ముఖనాసికం బుభయమున జనించినవి) పుట్టి యంతేవాసులైన (మాతంగజాతీయములును, వర్గాంత్యములును) ఙకారాదులం జొనుపుట యర్హంబుగాదని యాంధ్రవిద్యావిశారదులైనబ్రహ్మణ్యులు సంశయించివానిని బహిష్కరించిరి. పూర్ణంబైన యాలోకంబు (నిండువెలుంగు=బ్రహ్మము) చింతించి యాత్మోపకారం బగునని తెలిసిన పరిజ్ఞాతలు నిష్ఫలంబైన యీలోకంబును సేవగించి నట్టులు గుణజ్ఞులైన (శాస్త్రాభిజ్ఞులు) (ముముక్షులు) ముంగరలైన (నాసికయందు గల గిరవని భాగము) పూర్ణానుస్వారంబునసే స్వకార్యసాఫల్యంబగునని [illegible] దానిని స్థానప[illegible]

నాఁటి యాంధ్రభాషారహస్యవేత్తలు సర్వదా లోకులనోళ్లఁబడుచుండెడి (ముఖస్థానాభ్యంతరప్రయత్నవంతములైన) యీయంత్యవర్ణంబులం బాటించరోరి ఱిగాని యంతటిపరిపూర్ణులు వీని గుట్టుమట్టులు జాడం గట్టఁజాలకపోయిరి యని యనంగూడదు.

ఙకారాదివర్ణంబు లాదేశంబు కాకుండనే యనుస్వారమాత్రమునఁ దెలుంగునఁ గార్యసాఫల్యమెట్లులగునని వారుతలంచిరో వినుండు.

(1) అఞ్చః వఙ్క్తః — ఇత్యాదులయందు "అనుస్వారస్య యయి పరసవర్ణః" అను పాణినీయసూత్రంబున ననుస్వారాదేశంబయిన ఙకారాదులు, తత్సమభాషాభాగంబున నట్టిశబ్దంబులు తెలుంగులోనికి నేతెంచినతోడనే, తమకుస్థానియైన యనుస్వారస్వరూపంబు నాంధ్రభాషానుర్యాగంజేసి యొందుచుండెడి. (1) రోచి, రోచులు (2) వీచి, వీచులు (3) వాజి, వాజులు — ఇత్యాదులయందు నాంధ్రభాషాపరిపాటింబట్టి భాషాంతరీయమైన దంత్య చ, జ, లచేతను సయితము ప్రాతిపదికంబులోని సాంస్కృతిక తాలవ్య చ, జ, లకు వికారంబుగలిగినప్పుడు తత్సమత్వంబు నకు భంగంబు కలుగకయుండఁగా నిప్పుడను నాసికవర్ణంబులు తమస్థానియైన బిందుస్వరూపంబును నొందినంత మాత్రమున నట్టి తత్సమత్వవ్యవహారంబునకుఁ గొఱంత రానేరదనియే వారి తాత్పర్యము.

---

(1) అనుస్వార, విసర్గ జిహ్వామూలీయో, పధ్మానీయములు, 'అ ఇ ఉ ణ్' అనెడి సూత్రములోని యకారము తర్వాతఁ బఠింపఁబడెనని భాష్యము స్మరించునది; అనింద్యమైనదనియు నర్థాంతరము.

(2) వర్తులాకారమయినది; మంచిప్రవర్తనయు, మంచిరూపము, విలాసముగలదని యర్థాంతము. (3) ఏకస్యాం=నాసికాయాంజన్మ: (సర్వనామమునకు వృత్తియందు పుంవత్త్వము) నాసిక యొకదానియందే పుట్టినది; ఒకజన్మమే యెత్తి అనుటచే జన్మాంతరమునకుఁ దగిన పాపములేక పుణ్యముగలదనియు నర్థాంతరము. (4) ముత్యమువలె నున్నది; జీవన్ముక్తమయినదనియు నర్థాంతరము. (5) వర్గములోనైదవ వర్ణంబులు, అంత్యవర్ణములోనివనియు నర్థాంతరము. (6) వ్రాయుటలో భేదముగలవని ఫలితార్థము; చెడ్డరూపుఁ జేష్టయుఁ గలవని యర్థాంతరము.

అజ్క — అనెడి జకారఘటితశబ్దంబున "జ్క" అనునట్టి విశిష్టములో నుండిన జకారమందు సానునాసిక్యకంఠ్యత్వములు, గ్రింది కకారమందుఁ గంఠ్యత్వము నున్నది గాన నట్టిసముదాయమందు నేకానునాసిక్య ద్విగుణకంఠ్యత్వంబులు వెలయుచుండు నని యీవఱలోఁ జెప్పితిని.

తెంక — అనెడి యనుస్వారయుక్తరూపమందున్న "ంక" అనునట్టి సముదాయములో నుండిన బిందువునకు సానునాసిక్యధర్మంబును, తత్పూర్వతికకారముందుఁ గంఠ్యత్వము నున్నవి గావున నట్టిసంఘాతమందు నేకానునాసిక్యకంఠ్యత్వములు వర్తిల్లుచుండు. కనుక పైరూపద్వయంబులోఁ దారతమ్యము విమర్శించినచో నుభయత్ర యనునాసిక్యకంఠ్యత్వములు సమానములుగానే యుండెంగాని రెండవరూపంబునఁ గంఠ్యద్విత్వంబు మాత్రంబుండ నేరదు. అక్కః — ఇత్యాదిశబ్దంబులయందు "అచోరహాభ్యాంద్వే" అనుసూత్రంబునఁ గకారమునకు ద్విత్వంబగుంగాన నొకమతంబున నుచ్చారణలోఁ గంఠ్యద్విత్వంబు స్ఫురించుటయు, "సర్వత్రశాకల్యస్య" అను శాకల్యునిమతంబున నేకకంఠ్యత్వమే స్ఫూర్తివిషయమగుటయు, నెట్లుండునో యట్లే యంకశబ్దాదుల నుచ్చరించుచో గీర్వాణవ్యాకర్తల మతంబున ద్విగుణకంఠ్యత్వంబును నాంధ్రవ్యాకర్తలమతంబున నేకకంఠ్యత్వంబును స్ఫురించుననిన మతభేదంబుగలదు. వర్గీయాక్షరములకు ముందున పంచమవర్ణంబులే యుచ్చారణంబులో సంభవించుట (అనఁగా ద్విగుణ కంఠ్యత్వాదులు = యనుభవసిద్ధంబుగా నున్నది గాని బిందూచ్చారణ మట్టు లేదని యందురేని యాకర్ణింపవలయు. సంస్కృతభాషలో "త్వఙ్ కరోషి. త్వంరోషి" ఇత్యాదిపదాంతస్థలంబున వర్గీయవర్ణంబులముందు బిందుపూర్వకంబుగా నుచ్చారణంబులో ననుభవసిద్ధంబని యే కదా పాణినిచేత "వాపదాంతస్య" అను సూత్రమున విధింపఁబడినది. అందున నెచ్చటను వర్గవర్ణంబులకు ముందు బిందువుచ్చారణంబులో లేదని పలుకఁగూడదు. మఱియు ప్రకృతాంశములో గీర్వాణభాషను స్పష్టాంతముగా స్వీకరించుకొన్నవారికిని "వచ్చెం గమలాత్ముఁడు", ఇత్యాదిపదాంతస్థలంబునఁ దెలుంగుభాషలోఁగూడ బిందుపూర్వకంబుగా నుచ్చారణలో ననుభవసిద్ధంబే యనకతీరదు. సంస్కృతభాషలోఁ బోలెఁ దెలుంగుభాషలో మేమును నేకపదంబునందును బిందు ననుభవసిద్ధంబు గాదం [illegible] ని మఱువుదురేని యట్టులు సర్వత్ర ప్రవర్తమాన్యంబున బిందుపూర్వకంబు [illegible] ప్రతిపాదించు కృతప్రాకృతవ్యాకరణంబై.

షడ్భాషాచంద్రికయందు వకారాదిశబ్దంబులకు ‘‘రవలామగశ్చ’’ (అ ౧ పా ౪ సూ ౬౧) అనుసూత్రమున రేఫలోపంబుగలిగి ‘‘సోః,, (అ ౨ పా ౨ సూ ౧౩) అనుసూత్రమునసైన ‘‘వకో,, అను రూపంబునకు ‘‘స్వరేభ్యోవక్రాదౌ,, (అ ౧ పా ౧ సూ ౪౧) అనుసూత్రంబునఁ బదమధ్యంబునఁ గల్గినబిందువునకు ‘‘వర్గేఽంత్యః,, (అ ౧ పా ౧ సూ ౪౬) అను సూత్రంబునఁ బాక్షికత్వంబంగీకరింపఁబడినది. మఱియు, ‘‘ఙ ఞ ణ నానాం,, (అ ౧ పా ౧ సూ ౪౧) అను సూత్రంబున (పరాఙ్ముఖః—పరంముహో) [కఞ్చుకః—కంచుఓ) ఇత్యాదిశబ్దంబులయందుఁ బాణినీయవ్యాకరణంబునసైన ఙకార ఞకారాదులకుఁ బ్రాకృతవ్యాకరణంబున వాల్మీకిమహర్షి చేత బిందువు విధింపఁబడియె. వ్యాకరణంబులోఁ బదాంతమునందుంబోలెఁ బ్రాకృతవ్యాకరణములోఁ బదమధ్యంబునను బిందూచ్చారణము పాక్షికంబుగా ననుభవసిద్ధంబైనట్టులు కరతలామలకంబుగా నిట్లు గానిపించుచుండె. సాంస్కృతికశబ్దంబులు శాస్త్ర ప్రకారంబునఁ బ్రాకృతభాషలో సంస్కరించుకొనుచోఁ బదమధ్యంబందలి పంచమవర్ణంబులిట్టులు పాక్షికంబుగా బిందువులగుచుండఁగాఁ నట్టి పంచమవర్ణపక్షపాతంబుం బాయుందొఱి తెలుంగులోనికిం దెచ్చుకొన్న సాంస్కృతికపద [తత్సమపద] మధ్యమందుఁ గువలయానందంబైన బిందువే యెల్లప్పుడు నిందుధర్మంబౌ (ఇందుక్=ఈతెగునందు; ధర్మంబు=న్యాయము; చంద్రిసదృశమనియు నర్థాంతరము) ననియెంచి యాంధ్రవ్యాకర్తలగు నన్నయభట్టారకాది సర్వజ్ఞులు (ఈశ్వరులును) సర్వదా దానిని శిరసావహించిరి.

అందువనే యాంధ్రతత్త్వవేత్తలమతంబున ననుస్వారయతి బిందుయతులు వేఱుగాఁ జేర్కొనంబడినవి. పంచమవర్ణంబులే యిందు నుచితంబైనచో ననునాసికాక్షర, సంయుక్తయతి భేదంబుననే గతార్థమగుంగాదె!! అఙ్క—ఇత్యాదిశబ్దంబులయందలి కంఠ్యత్వతాల్వాదుల యుచ్చారణభేదం బప్పష్టభేదంబని యాంధ్రతత్త్వవేత్తల మతంబున నియ్యది యవివక్షితంబయ్యె. కావునసే ‘‘శత్రర్థేతూతశ్చానోః’’ ఆం. శ. సంధిపరి. సూ. ౧౨ ‘‘తస్యాప్యచ్చ పూర్ణబిందురపి’’ (సంధి. ప. సూ. ౧౩=బాలవ్యాకరణక్రియాపరి. సూ. (౫౫) వర్తమానార్థకమైన మవర్ణకము పరమగుచో, అను మొదలగుధాతువులయొక్క ఉత్వంబునకు లోపంబుగాని లేక, మకారస్థానంబున బిందువున్నగాని యగునని సూత్రద్వయంబునకు ఫలితార్థము.) అని పైనింజూపిన బిందువిధా

యేకసూత్రంబు చరితార్థంబగుచున్నది, తెలుంగులో సాధుని కులమతప్రకారంబున బిందువు రాక పంచమవర్ణంబే విధియైనందున నిట్టిచకారమెప్పుడును దంత్యంబేయగుం గాన నియ్యది పరమగువపుడు (తమమతంబులోఁ బచ్చ, సజ్జ ఇత్యాదులుంబోలె) దంత్యానునాసిక్యధర్మద్వయంబుగల నకారమె నిత్యంబగుచుండఁగా మొదటిసూత్రమునకైన యుత్వలోపమే సార్థకంబై రెండవసూత్రమునకైన బిందువిధానంబు వ్యర్థంబగును ఇట్టి పాక్షికబిందువిధానంబునఁ బ్రాచీనులమతంబులోఁ దెలుంగున బిందువేకాని పంచమవర్ణంబులులేవని సిద్ధాంతమగుచున్నయది. కనుకఁ దెలుంగులోనికి ఙకారఞకారముల పూర్వముగా తేవలసినయవసరంబులేదు. మఱియు, ‟పఱచ్చు" ఇత్యాదిశబ్దములయందు నిట్టులు దంత్యంబౌచకారాదులకు ముందు దంత్యానునాసికంబైన నకారమే విధాయకంబుగావున సాధువికులమతంబున మీఁదుమిక్కిలి యింకొకయనర్థంబును జొరంబడును.

శా॥ ప్రాంచద్భూషణ బాహుమూలరుచితోఁ బాలిండ్లువ్రేఁగానఁబై
యంచుల్ మోవఁగఁగౌఁగిలించి యధరంబాసింపహా !! శ్రీహరీ!
యంచున్ బ్రాహ్మణుఁడోరమోమిడి తదీయాంసద్వయంబంటి ప్రా
ఙ్మంచుం ద్రోచెఁగలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్॥ మను. ౨ ఆ.

ఉ. అంచితవాసనాకలిత యానము దేరఁగఁ బంచినన్నె
క్కించి సహోదిరాధుఁడయి కేల్ దనకేలనమర్చి సత్కథా
సంచయవర్తనుండగుచుఁ జారుముఖాబ్జవికాసమొప్పఁ బ
ర్తించుచుఁ బుణ్యలోకములు ప్రీతివెలర్పఁగ నాకుఁజూపినన్॥ భార. అను. ౨ఆ.

మొదటిపద్యమున మొదటిపాదములోని ‟ప్రాంచత్" అనుశబ్దంబు సాంస్కృతికంబైనందునఁ దాలవ్యమగు చకారమునకు ముందుబిందువు ఞకారమై ‟ప్రాఞ్చత్" అని ప్రాసస్థానంబున ఞకార చకార సంయోగముండును. తక్కిన మూఁడుపాదములలోని ‟అంచు" శబ్దంబు తెలుఁగైనందున దంత్యమైన యుపాంత్యచకారమునకు ముందున్న బిందువు నవీనులమతంబున నకారమై ‟అన్చు" అనురీతిని బ్రాసస్థానమున నుండవలసివచ్చును. ఇట్లే అంచిత సంచయశబ్దంబులు ప్రథమతృతీయపాదముల సాంస్కృతికములు గావననునాసికవర్ణఘటితములై ‟అఞ్చిత" ‟సఞ్చయ" అని యుండవలయు ద్వితీయపాద

ములోని ,,ఎక్కించి'' శబ్దము తెలుఁగైనను తాలవ్యచకారము గాన ఇ కారద్యుక్తమై ,,ఎక్కిచ్చి'' అని నవీనుల మతము నన్వయించును. నాల్గవపాదమందలి ,,వచ్చిందు,, శబ్దములోని చకారము సంస్కృతము గాన నిట్టుపాస్థానము నకార నకార సంయోగ మున్నను నవీనుల మతము ననుసరించియుండక తీరదు. ఇట్లు రెండుపద్యంబుల యందును మొదటిపాదమున ఈ కార, చకార సంయోగంబుల వేఱుగా చెప్పియున్న నకార, నకార సంయోగంబున్నను సమానములుగా లేనందున నాంధ్రకవితాపితామహులు పూర్వకవిప్రయోగంబులు లక్షణగ్రంథముల ననుసరి పడక యను లక్షణంబులను తెలుపుదురు. మఱియు, నపూర్వముగా నాపాసత్తిసయుతము సంభవించునని తెలుపుటకై స్పష్టార్థమిట్లు క్రింది ననలక్షణబద్ధంబు రచియించి చూపఁబడుచున్నయది. కం॥ వనజాక్షి సత్వరింగా। న్పనుజ చ్యాంతర నమునందు నోఁచిన నోముల్। గనుగొన్న పంటచేన। న్వనుచేర్దలు దల్పమందు నుడివమ్మనునే! ఇట నాల్గవపాదములో, ప్రాచీనులకు సమ్మతమైన యతివోలె ద్వితీయపాదములో సయితము (నవీనుల మతమున) నకార నకార సంయోగమునం జేసి నకారయతి యూన్నమైన దోషాపత్తి గుపాలించును అందునఁ బ్రాచీనకవికృతప్రయోగంబునను ననుస్వరము, నపూర్వంబైనన కారాపత్తి వలన లక్షణభ్రష్టంబును బ్రబలి, కృతినాశ్రుతా భ్యాగమునకు లక్షణగ్రంథముల లో కాయితం బయ్యెడిని. ఇంక నతివిస్తరంబుతోఁ జాలుంగావున నిట్టుల బ్రహ్మణ్యులైన ప్రాచీనప్రబంధకర్తల దర్శనంబునకు భీతిల్లి సంభాషణ వ్యక్తి సంయోగంబులు పరిపాలనముల్ చేసినవారలు, ననాద్యంతంబై పరిపూర్ణంబై వపరబ్రహ్మ ప్రపంచంబునందలి నిపుణాదిస్వరూపం జేప విచిత్రంబైన యిబ్బహుశాంధ్రోక్తిమయ ప్రపంచంబునం బ్రబలమై ప్రకాశిల్లుంగాక!!

అజాదిసంధి నిరూపణము



శ్లో॥ సంహితైకపదే నిత్యా। నిత్యా ధాతూపసర్గయోః। ని
త్యా సమాసే వాక్యే తు। సా వివక్షామపేక్షతే॥

అనువచనంబున సంస్కృతభాషలో వచనకావ్యమందు సంధి సంభావమని యిచ్చను బట్టియున్నది. సంహితయున్నప్పుడే సంధి గలుగును గాని వేఱొకప్పుడు గలుగదు. సంహితయనఁగా నుచ్చారణలో వర్ణముల కత్యంతసాన్నిధ్యము. సంహితా నామ స్వభావ సిద్ధా మాత్రాతిరిక్త కాలవ్యవధాయేన రాహిత్యం, అని వ్యాకరణశాస్త్రవ్యాఖ్యాతలు

చెప్పినారు. అర్ధమాత్రకాలముకంటె వర్ణంబులమధ్యను నెక్కుడుకాలము వ్యవధాన మయినప్పుడు సంహితలేదని వ్యాకరణవేత్తలు నిశ్చయించిరి. సంహితాశబ్దమును సంధిశబ్దమును నొకధాతువు ననుసరించియే పుట్టినవిగాన, బాఠకుడు వాక్యము చదువునప్పుడు గ్రుక్కయాపినచోటులనెల్ల నర్ధమాత్రాకాలముకంటె నెక్కువయెడముండునుగాన సంధియుండఁగూడదు. శ్రోతలకు వాక్యముయొక్క యర్థము బాగుగఁ దెలియుటకైతవ యిచ్చవచ్చిన చోటులనెల్లను నాపుచు సంధిలేకుండఁ జదువవచ్చును. పద్యంబులలోని వాక్యంబులకుమాత్ర మిట్టివిధి చెల్లదు. సర్వదా పద్యంబు సంధియుక్తంబుగానే యుండవలయు. పద్యంబులో సంధి లేకుండెనేని పెద్దలచేనది యతిభంగమను నొక్క గొప్పదోషముగాఁ బరిగణింపఁబడియె. ఇట్టి సూచారము చిరకాలమునుండియు రూఢమయి యున్నది. ఉదాహరణముగా శంకరమండన మిశ్రులవివాదములోని శ్లోకంబులు శంకర విజయమునుండి యొత్తిచూపుచున్నాఁడను.

శ్లో॥ కర్మకాలే న సంభాష్య
గృహంమూర్ఖ సంప్రతి
అహో ప్రకటితం జ్ఞానం
యతిభంగేన భాషిణా

శ్లో॥ యతిభంగే ప్రవృత్తస్య
యతిభంగో నదోషభాక్
యతిభంగే ప్రవృత్తస్య
పంచమ్యంతం సమస్యతాం॥ (8వ సర్గ, 27, 28, శ్లోకములు)

మండనమిశ్రులు మొదటిశ్లోకమునందు .నసంభాష్య—అహం, అనివిసంధిగాఁ బలుకుటను విని శ్రీపాదశంకరులు దానిని యతిభంగదోషముగానెంచి యాక్షేపింపఁగా మిశ్రులవారు తగినసమాధానముచెప్పలేక యతిభంగమందు ప్రవర్తించినతనకు శ్లోకములోనియతిభంగము దోషముగాదని వక్రశ్లేషముగానుత్తరము చెప్పిరి. కావునఁ బద్యగతం బైనవాక్యంబునందు సంధితప్పక యుండవలయు.

నుజ్వ్యంతభవత్యర్థవిమర్శనంబు.

ఉ॥ మాకనతిప్రియుండవు సమస్తవిదుండవు చెప్పుమయ్య యీ
లోకములోనివర్తనములుం దగువాని నెఱుంగుదక్షునిం
బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యుఁబురోహితుండుగాఁ
జేకొనువారమట్టి బుధసేవితుఁగానఁగమాకు నంపుగా॥ భార. అది. ౭ ఆ.

పైపద్యంబున రేఖతో నిరూపింపఁబడిన "కొను" అను శబ్దంబు నుజ్వ్యంతంబగు భూ (అగు) ధాతువు. అగుధాతువునకు నుజీ పగమును గ్రి. పరి. (91) సూత్రమునఁ గాదేశము రాఁగానైన రూపంబు. ఈక్రియాపరిచ్ఛేదములోని (40) సూత్రమునందు మర్థమందును, భావలక్షణార్థమందును, నుజీనర్థకంబు విధింపఁబడియున్నదిగదా!! ప్రకృతప్రయోగమందలి యగుధాతువున కేయర్థమందు నుజీనర్థకంబు సంఘటింపునో కాంచవము విచారింతముగాక!! యజ్ఞదత్తుండు పురోహితుండుగాఁ (అగుచు) వలంచుచున్నవాక్యంబున ముఖ్యక్రియయగు తలంచుటకును, బురోహితుండగుటకును, యజ్ఞదత్తుండేకకర్తయైనట్టులు "బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ జేకొనువారము" అను వాక్యంబునఁ జేకొను క్రియకును బురోహితుండగుటకును నొకరు కర్తగానందునఁ దుమర్థంబిట సందర్భయుక్తంబుగానేరదు. ప్రకృతపద్యంబునఁ బ్రకరణసందర్భమునం జేసి యుధిష్ఠిరాదులం చేకొనువారును, బ్రాహ్మణముఖ్యుఁడు పురోహితుండగువాఁడుఁ గాన నగుధాతు చేకొనుధాతువులకుఁ గర్తలు వేర్వేఱగుచుండుట స్పష్టమగుచున్నది. "బ్రాహ్మణ ముఖ్యుఁడు పురోహితుండుగా యుధిష్ఠిరాదులు ప్రోపదిని జేకొనిరి" యనువాక్యంబునఁ జేకొనుధాతువునకుఁ గర్మము ద్రోపదియై పురోహితుండగుటకుఁ గర్తయైన బ్రాహ్మణ ముఖ్యుఁడు ప్రథమాంతపదముచే బోధింపఁబడినట్లు యీవాక్యమున నుండలేదు గాన నిట భావలక్షణార్థంబును బొసంగనేరదు. ఈవాక్యంబున రేఖానిర్దిష్టములైన రెండు క్రియలలోఁజేకొను క్రియలక్ష్యము. "కాఁగ" (అగు) అను క్రియలక్షణము. ఈలక్ష్య లక్షణక్రియలకు రెండింటికిని బ్రథమాంతములచేతఁ జెప్పంబడి యుధిష్ఠిరాదులును, బ్రాహ్మణముఖ్యుఁడును గర్తలుగా నన్వయించుచుండిరి గావున భావలక్షణార్థము సమంజస

మగుచుండును. ఇఁకను "బ్రాహ్మణముఖ్యుఁబురోహితుండుగాఁ జేకొనువార" నన్న పద్యవాక్యంబందునో!! బ్రాహ్మణముఖ్యుఁడు చేకొనుధాతువునకుఁ గర్మంబుగానన్వయిం చుచు ద్వితీయాంతపదంబుచేఁ దెలుపంబడుచుండెంగాని ప్రథమాంతంబునఁ "గాక" అనుక్రియతో నన్వయించుచుండలేదుగాన నియ్యది భావలక్షణార్థంబున కుదాహరణంబు గా నుండనేరదు. అందునఁ బైపద్యమందలి యగుధాతువునకుఁ (కాక) దుమర్థభావలక్ష ణార్థంబులలో నేదియు సందర్భింపక యున్నందునఁ గారకపరిచ్ఛేదములోని (3౨)సూ త్రమున బ్రాహ్మణముఖ్యశబ్దంబునకుంబోలె విశేషణమైన పురోహితశబ్దంబునకు బ్రథ మావిభక్తి సంగతంబుగాఁ గానిపింపదు. ఒకవేళ బ్రాహ్మణముఖ్యుఁడు చేకొనుధాతువు నకుఁ గర్మంబైనందున నీపద్యవాక్యంబులో "గాక" క్రియకుఁ గర్తగాకున్నను బురో హితుండట్టి క్రియతోఁ గర్తగా నన్వయించుచున్నందున నిట భావలక్షణార్థంబున నుజి ప్రత్యయంబురాఁగాఁ గారకపరి. (3౨) సూత్రంబునఁ బ్రథమావిభక్తియుండవచ్చునందు రేని యస్లిననలదు. అట్టి భావలక్షణార్థమే యీపద్యంబున గ్రహింపబడినచోఁ, "బ్రా హ్మణముఖ్యుఁడు పురోహితుండుగా నజునాదులు ద్రౌపదిం జేకొనిరి" యన్నవాక్యం బునఁ గర్మంబైన ద్రౌపది బ్రాహ్మణముఖ్యునికంటె వేఱుపదార్థమైనట్టులు, ఇచ్చటం గూడఁ గర్మంబైన బ్రాహ్మణముఖ్యుఁడు ప్రథమాంతపదబోధ్యుండైన పురోహితుండు గాక వేఱొకండుగా నున్నట్టులు తోఁచిపద్యంబున నపార్థము సిద్ధించును.

అనఁగాఁ బైపద్యమందలి చేకొనుక్రియనులక్ష్య (జ్ఞాప్య) క్రియఁగాను, దానికిఁ "గాక" అనునుజీవర్ణకాంతభవతి (అగు) క్రియను లక్షణ (జ్ఞాపక) క్రియఁగాను భావించి యీలక్షణక్రియకుఁ గర్తగాఁ బురోహితుండన్వయించునని దొంచికారక.ప. 3౨సూత్రమునఁ బ్రథమవచ్చునని భావలక్షణార్థముచెప్పికొన్నచో నట్టియెడనీవాక్యం బునకు, నజునాదులు వేఱొక పురోహితుండు దగ్గరనుండఁగాఁ బూర్వోక్తదృష్టాం తవాక్యమునందలి (ద్రౌపదినిబోలె) నొకబ్రాహ్మణముఖ్యునిఁజేకొన నుద్దేశించిరియన్నపరి హాస్యార్థమాయి పురోహితుండు బ్రాహ్మణముఖ్యునికంటె వేఱుగానున్నట్లు తోఁచును. సిద్ధాంతములో బ్రాహ్మణముఖ్యునే పురోహితుండగుటకు నుద్దేశించినటులతోఁచుచు న్నందున నిట్టిస్థలంబులందుఁ "గాక" అనుక్రియ యుద్దేశ్యవిధేయభావముం దెల్పం గాని భావలక్షణార్థంబున బోధింపదు, ఇటవేఱొకండుగాక బ్రాహ్మణముఖ్యుఁడే పు రోహితుండని సామానాధికరణ్యముతోఁచుచున్నందున "సామానాధికరణ్యాద్భిన్నాద్వి

భోద్వితీయాభవిష్యతి, కటంకరోతిభీష్మముదారంశోభనందర్శనీయమితి" అని "అనభిహితే" (అ. 2 పా. 3 సూ. 1) అనుసూత్రంబునఁ బతంజలిభగవానులు కర్మవాచకంబైన కటశబ్దంబునకు విశేషణంబులైన భీష్మాదిశబ్దంబులకంటె ద్వితీయావిభక్తిగలుగునని నిశ్చయించినట్లే యిచ్చటంగూడఁ గర్మవాచకంబైన బ్రాహ్మణముఖ్యశబ్దమునకు విధేయవిశేషణమైన పురోహితశబ్దంబుకంటె ద్వితీయావిభక్తి యుత్పత్తిల్లునని సిద్ధాంతపఱచుట న్యాయంబుగదా! ఒకవేళఁ "గాన్" అను నుపవర్ణకంబు కర్త్రర్థకమని యెంచి పురోహితపదార్థమును దానికిఁ గర్తగానున్నట్టులు వివక్షచేసినను, కారకప్రకరణస్థప్రథమసూత్రంబున, ప్రథమావిభక్తికిని గర్త్రర్థక బ్రాహ్మణముఖ్యునితో సామానాధికరణ్యమునకుఁజేసి ద్వితీయసూత్రంబునద్వితీయావిభక్తికిని, పురోహితశబ్దముకంటె ప్రసక్తి కలుగుచుండఁగా, శ్రీ. ప. 50 సూత్రమున వ్యాకరణాంతరస్థ నిత్యత్వన్యాయంబంగీకరించినరీతిని నిచ్చటఁ బరత్వన్యాయం బవలంబించుట యుక్తంబుగాన "విప్రతిషేధేపరంకార్యం" (అ.1 పా. 4 సూ.2) అనుశాస్త్రంబునఁ "గర్మంబునద్వితీయయగు" అను పరసూత్రమందలి ద్వితీయావిభక్తియే యిట నిస్సంశయంబుగా నివ్వటిల్లుననుట యొప్పుకొనకతీరదు. కావున నిఁక విస్తరంబుతోఁ జాలును. అందునసర్వవిధంబులను "పురోహితునిఁగా" అను ద్వితీయాంతమే యుండవలయును పైనింజూపిన చర్చంజేసి యిట్టిస్థలంబులందు వ్యాకరణంబునవిధించిన కుమర్థముగాని భావలక్షణార్థముగాని సందర్భపడనందున "న్యాయముగాను" ఇత్యాదులయందుఁ "గాను" శబ్దంబు క్రియావిశేషణమన్న యంశమును మాత్రము సూచించినరీతినే యిట్టివిశేషణంబున కనుప్రయుక్తంబైన యీశబ్దంబు [గాను] విధేయవిశేషణమన్న సంగతినే బోధింపంగాని యన్యదర్థంబును దెలుపదన్నయంశం బార్యవ్యవహారంబులఁ దేటపడుచున్నది. కావుననే యీక్రింది ప్రయోగంబులు సాధువులగుచున్నవి.

చ॥ పరిచరుఁగాఁగనేలెనఁగపాయచరిత్రునిఁ శాకశాసన | స్ఫురదురుగర్వితాహితుని సముజ్జ్వల మేరుసమానగాత్రునిన్ | బరమపవిత్రునిన్ మునిసుపర్వవరస్తుతిపాత్రునిన్మనో | హరఫల శేముషీకబళితాంబుజమిత్రుని వాయుపుత్రునిన్॥ శ్రీరంగమాహాత్మ్యము.

ఉ. శ్రీగజగామినీమణిని సీతనుగా నిరపాయిఁగాఁ ద్రిలో
కీగృహమేధిఁగాఁ గరుణ కేతనఁగాఁ భవరోగవైద్యుఁగా

నాగురువాననిన్నె మది నమ్మితి వేఱొక వేల్పుఁగొల్వనీ
వేగతి కావవే రఘుపతీ! శరణాగత వజ్రపంజరా!! వజ్రపంజరశతకము.

కం. ఏవానిబంధుమిత్రులు జీవనమ్ములనుదప్పిఁ జెందు నుకృశునిం | గావాని నెన్నఁగాఁదగుఁ| గేవలతనుకార్శ్యయుతుఁడు కృశుఁడె నరేంద్రా!! భార. శాం. ౧. ఆ.

కం. ధృతి నెవ్వని నేనిఁ బురో| హితుఁగాఁ బుణ్యమునఁబడసి యిక్ష్వాకులలో| ప్రథితులైనపతులు రాజ్యో| న్నతినొప్పమఁజేసి రుర్వినానాక్రతువుల్|| ఆది. భార. ౭ ఆ.

కం. అన్నలుదమ్ములుగలుగుట| యున్నతుఁగాఁ జేయు నెంతయును నృపతిం దా మన్ననయు నీగియును సం| పన్నంబులుగాఁగ వారిఁ బాటించుటగున్|| భా. శా. ౨ ఆ.

ఇత్యాదిప్రయోగంబులు పరిశీలింపఁగా విశేష్యము ద్వితీయాంతమయ్యేనేని విధేయవిశేషణత్వసూచకంబైన నుజీవర్ణకాంతభూ (అగు) ధాతువున కుపపదంబై ద్వితీయాంతవిశేషణమే విశేష్యానుసారంబుగా నుండవలయునని తేటపడుచున్నది.

విశేష్యము ప్రథమాంతమయ్యేనేని, యపుడనుప్రయుక్తంబై ననుజీవర్ణకాంతభూ (కాను) ధాతువుతో విశేషణమును ప్రథమాంతమై యుండందగు.

తే. బోఁటి యొకతె పెండ్లి పాటపాడఁగఁజొచ్చె| నాఁపరానివిరహతాపమునను| బేరుగూర్చి తాను పెండ్లికూఁతురుగాఁగ| గోత్రధరుఁడు పెండ్లికొడుకుగాఁగ|| ఇత్యాదులుదాహరణంబులు. ప్రకృతమందలి "బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగా" నన్న పద్య ప్రయోగంబునకు శరణంబేమని యడుగుదురేని, యిట యతిప్రాసాదుల బాధ లేదుగాన "బ్రాహ్మణముఖ్యుఁ బురోహితేంద్రుఁగా" (పురోహితశ్రేష్ఠునిగా) ననియే సంప్రదాయపాఠంబున్నట్లూహించినచో మేలుగానుండును. అటుగాక యీప్రథమాంతపాఠమే సాధువుగా నుండందగునన్న యభినివేశమున్నయెడ "స్థితస్యగతిశ్చింతనీయా" యనున్యాయంబున నీక్రింద యగతికగతి నవలంబించి సవరణచేసికొనం జను:—

శ్లో| "యామాహుస్సర్వభూత ప్రకృతిరితియయా ప్రాణినః ప్రాణవంతః" అను

శాకుంతలీయశ్లోకంబునందును, శ్లో॥ "విభుర్విభక్తావయవంపుమానితిక్రమాదముం నారద ఇత్యబోధిసః" అనిన శిశుపాలవధయందలి శ్లోకంబునందును, క్రమంబుగా "యాం" అను ద్వితీయాంతమునకు "సర్వభూతప్రకృతి" శబ్దంబు విధేయవిశేషణంబైనను, ద్వితీయశ్లోకమందు "అముం" అనిన ద్వితీయాంతమునకు "నారద" శబ్దంబు విధేయవిశేషణంబైనను, నిపాతంబైన యితిశబ్దంబునభూతప్రకృతినారదులయందలి కర్మత్వంబు చెప్పంబడినందునఁ క్రమంబుగాభూతప్రకృతినారదశబ్దంబులకంటెఁ బ్రాతిపదికార్థమందుఁ బ్రథమావిభక్తి "సూ॥ నిపాతేనాప్యభిహితే కర్మణినకర్మవిభక్తిః, పరిగణనస్యప్రాయికత్వాత్" (అధికరణం ౫ అ ౨ సూ. ౨౨) అనుసూత్రమున వామనాదిప్రాచీనుల మతంబునందుఁ బ్రవర్తిల్లఁగాఁ బ్రథమాంతములైనభూతప్రకృతినారదశబ్దంబు లెట్లుసాధువులుగాఁ దలంపఁబడియెనో యట్లే ప్రకృతంబునఁ "బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగా" ననుపద్యమందు ద్వితీయాంతమయిన బ్రాహ్మణముఖ్యశబ్దంబునకుఁ బురోహితశబ్దంబు విధేయవిశేషణంబైనను "కాను" అనునవ్యయాంతావ్యయం బితిశబ్దార్థకంబని (అని యనియెడి యర్థముగలదని) యంగీకరించి యట్టి యవ్యయంబునఁ బురోహితుని యందలి కర్మత్వము చెప్పంబడినందునఁ బురోహితశబ్దంబుకంటెఁ బ్రాతిపదికార్థమందుఁ బ్రథమావిభక్తి ప్రవర్తిల్లినదని సౌకర్యంబున సవరించుకొనినచో "బ్రాహ్మణముఖ్యునిఁ బురోహితుండని చేకొనువార" మనిన సరసార్థంబున నట్టి ప్రథమాంతపురోహితశబ్దంబు సమంజసంబయ్యెడునని యెఱుంగునది.

ఇట్టిలింకను వ్యాకరణసూత్రపరికాగంబున నిర్ణయింపశక్యముగాని సశేషవిషయంబు లార్యులపదప్రయోగవిన్యాసంబు పరిశీలించి నిశ్చయించికొనుచు శాస్త్రమర్యాదం బ్రవర్తిల్లుట పరమశ్రేయంబు.

(మంగళము) శ్లో॥ శ్రీస్తనాంచితకస్తూరీ పంకసంకలితోరసే
పంకజాక్షాయనాథాయ వేంకటేశాయమంగళమ్॥

వ్యా — లక్ష్మీదేవిస్తనములయందుఁ బూజ్యమైయున్న కస్తూరిపంకముతో మిళితంబైన వక్షస్థలంబునాటిల్లఁగాఁ బంకజనేత్రుండై ప్రభువగుమన్న వేంకటేశ్వరస్వామికొఱకు మంగళంబయ్యెడుమని యాశాసించుచు గ్రంథకర్త "శలా వేంకటనాయకః" అను న్యాయంబును స్మరింపించుచుండెను.

శ్లో॥ సర్వపాపాని వేం ప్రాహుః। కట స్తద్దాహ ఉచ్యతే । సర్వపాపదహో యస్మా ద్వేంకటాచల ఇత్యభూత్ — అనిన బ్రహ్మాండపురాణవచనంబున సర్వపాపదాహకంబగు "వేంకట" బిరుదంబుతోఁ బ్రబలియున్న భగవానుని స్మరించినచో జ్ఞానాజ్ఞానకృతసకల దుర్దోషంబులును దొలంగునన్న దృఢవిశ్వాసంబున భక్తభాగధేయంబగు వేంకటనామధేయంబుననే పైశ్లోకంబును గ్రంథకర్త యనంబడుచిన్నయసూరి సమకూర్చెనన్న తత్త్వంబును దెలియునది. ఈశ్లోకంబున "శ్రీస్తనాంచిత.....తోరసే" అను శబ్దంబు బహువ్రీహిసమాసంబు. ఉరశ్శబ్దాంతమైన బహువ్రీహికి సంస్కృతవ్యాకరణంబున సమాసాంతమైన కప్ప్రత్యయంబు "ఉరఃప్రభృతిభ్యః కప్" (అ.౫ పా.౪ సూ.౧౫౧) అను సూత్రంబునఁగలిగి "శ్రీస్తనాంచితకస్తూరీ। పంకసంకలితోరస్కాయ" అని యిట్లుండవలయును. శబ్దసాధనంబునకు యత్నంబుచేసినం బద్యలక్షణంబునకు భంగంబు గలుగును. ఒకవేళ "సమాసాంతవిధిరనిత్యః" అనుపరిభాషవలనంబునఁ గప్ప్రత్యయం బనిత్యంబని యంగీకరించినచోఁ బూర్వోక్తప్రయోగంబు సాధువగునంటు వేని యటు లనందగుఁ బ్రాచీనకవికృతమైన యొకమహాగ్రంథములో నెచ్చటనైన నిట్టి వలుసుండెనేని యచ్చటనిట్టి యనిత్యత్వపక్షం బంగీకరించి దోషపరిహారంబు చెప్పినం బాగుండునుగాని ప్రకృతంబున రచియించినయొక్కయనుష్టుప్ శ్లోకములోనే యిట్టి యనిత్యత్వపక్షావలంబనం బగతికంబై తోఁచెడిని. "ద్విత్రిభ్యాంపాద్దన్మూర్ధసుబహువ్రీహౌ" (అ.౬ పా.౨ సూ.౧౯౭) అను సూత్రమునందైన యనిత్యత్వజ్ఞాపకత్వమున "శ్లో॥ చతుర్దశసహస్రాణి। రక్షసాంభీమకర్మణాం। త్రయశ్చదూషణఖరత్రిమూర్ధానోరణేహతాః" ఇత్యాద్యుత్తరరామచరితాదిపూర్వకవిప్రయోగంబులుసయితము సాధువులనుట యిష్టములేక వ్యాఖ్యాతలచేత నన్యథా సవరింపఁబడినవి. ఇంతియకాక, ఉరశ్శబ్దాంతమైన బహువ్రీహిలోఁ గప్ప్రత్యయంబునకు ననిత్యత్వపక్షంబంగీకరించినానినరీతి యేకవిప్రయోగమందును గానరాకున్నయది. శ్లో॥ వ్యూఢోరస్కో వృషస్కంధస్సాలప్రాంశుర్మహాభుజః॥ అను కాళిదాసప్రయోగంబును "వ్యూఢోరస్కేన, మహోరస్కేన" అనిన హయవరట్ సూత్రస్థ భాష్యకారప్రయోగంబులును, నురశ్శబ్దాంత బహువ్రీహివిషయములోఁ గప్ప్రత్యయంబున కనిత్యత్వపక్షం బంగీకరించి యీపూర్వోక్త ప్రయోగంబును సాధువుగాఁ జేయుటకు ప్రబలప్రతిబంధకంబులుగా నున్నవి గావున నియ్యదియిట్టి యనన్యసాధారణవ్యాకరణగ్రంథమునకు రచనాకర్తయనిపించుకొనుసూరిగారియెడ నాశ్చర్యజనకంబనక తీరదు.

గ్రంథకర్తృత్వవిచారణ.

(మూలము)—క॥ మును మదుపజ్ఞంబగుచుం। దనరిన వ్యాకృతిని సూత్రతతి నొకకొంతం। దెనిఁగించి యిది ఘటించితి। ననయము బాలావబోధమగు భంగిఁ దగన్॥

వ్యా—మదుపజ్ఞమ్=మమ-ఉపజ్ఞా-మదుపజ్ఞమ్,, అని సంస్కృతసమాసము. ఉపజ్ఞ' యనఁగా వేఱొకరి యుపదేశము లేకుండనే తనచేత మొట్టమొదట దెలియంబడిన యంశంబని సంస్కృతవ్యాకరణంబునఁ గర్మార్థమందుఁ గప్రత్యయము. వాల్మీకి మహామున్యాదులచే నుపదేశములేకయే తనంత తాను స్ఫురించి చేయంబడినట్టి శ్లో॥ మానిషాదప్రతిష్ఠాంత్వ। మగమశ్శాశ్వతీస్సమాః॥. ఇత్యాది శ్లోకము వంటిదని భావము. ఇట విశేష్యమైన వ్యాకృతశబ్దము స్త్రీలింగమైనను ,,ఉపజ్ఞోపక్రమంతదాద్యాచిఖ్యాసాయామ్,, అను సాంస్కృతికసూత్రంబున నపుంసకమగును. తత్సమపరి. (86) సూత్రమిచట ననావశ్యకము. తనరిన వ్యాకృతిని=ఒప్పిన (గీర్వాణభాషలో మున్ను తాను రచియించిన) వ్యాకరణంబున నని యర్థము. మొట్టమొదటఁ దాను గీర్వాణభాషలో రచియించిన యాంధ్రవ్యాకరణములోని సూత్రములను బాలురకు సుబోధార్థమై తెనిఁగించి వెల్లడించితినని పద్యతాత్పర్యము. మఱియుఁ దాను బహులక్ష్యంబులు పరిశ్రమతో సంగ్రహించి గీర్వాణభాషలో నీతెలుంగువ్యాకరణంబును మొట్టమొదట రచియించితి నన్న తాత్పర్యముగల మాటలుగూఁడ గ్రంథాదియందును గ్రంథాంతమందును వచ్చుపడియున్నవి గాని యవ్వియి యీపద్యార్థముతోడనే గతార్థములని యూహించి పరిత్యజించితిరి. ఇటులు పద్యార్థమువలననే కాక యీబాలవ్యాకరణరచనకుఁ బూర్వమున నాంధ్రభాషావిషయమై గీర్వాణభాషలో నొకసూత్రగ్రంథము। తాను వ్రాసినచొప్పు గ్రంథాద్యంతంబులయందును ,,ద్విర్బద్ధం సుబద్ధం భవతి,, అనున్యాయంబున దృఢపఱుచుకొనుటకుఁ బౌనఃపున్యంబునం జెప్పుచుండుట కానిపించుచున్నయది. పద్యంబులోని మదుపజ్ఞశబ్దంబున ,,బాలవ్యాకరణమునకు మూలాధారమయిన సాంస్కృతికసూత్రకోశంబు నేనే మొదట రచియించితిని గాని వేఱొకరు రచియింపలేద,, నివనిషేధార్థమును వెల్లడించుట తోఁచుచున్నది, ఈగ్రంథకర్తకు నేలయింత యనుమానమో వింతగానున్నది. కాళిదాసాదికావ్యకర్తలు గాని, పాణిన్యాదిశాస్త్రకర్తలుం గాని వారిగ్రంథ

కర్తృత్వమునసైనకీర్తింజేసి విబుధు లుపజ్ఞాశబ్దంబు నుపయోగించుటతక్కసర్వసామాన్యముగా నిట్టిపదంబును దమంతతాము వాడుకొన్నరీతి కానరాకున్నది. ఇంతియకాక యీచిన్నయసూరిగారుసైతము నీతిచంద్రికయొక్క గ్రంథకర్తృత్వవిషయమై యిట్టిమ దుపజ్ఞశబ్దంబు నుపయోగించుకొని వివక్షించుకొనుటలోనింత శ్రద్ధవహించినట్లు కనంబడదు. ఇంతశ్రద్ధతో వక్కాణించుకొనుటయే గాని యాకోశం బేకోశస్థానమందును గోచరింపక యున్నది. శబ్దలక్షణసంగ్రహమను పేరను సప్తపత్త్రియైన యొకపాత్తంబుమాత్రము తెనుంగున వ్రాయంబడిన సూత్రంబులతో నుదాహరణాదివిరహంబుగా ముద్రితంబై కనంబడు. ఈమూలపద్యంబునొద్దను బ్రసంగవశంబునం జెప్పంగా నవసరంబైన యొక యంశంబుగలదు, శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిలుగారును, పరవస్తు చిన్నయ్యసూరిగారును సమకాలికులుగాన నొకప్పుడిద్దఱును దటస్థించి వ్యాకరణశాస్త్రప్రస్తావనం జేయంగా సూరిగారి పాండిత్యంబున కోడి శాస్త్రిలుగా రెంతయునోర్వలేక సూరిగారి ప్రసిద్ధిని భంగపఱుపదలెననియెంచి తత్కృతమైన బాలవ్యాకరణంబు నెట్టెట్టులో సంగ్రహించి, స్వప్రణీతమైన సంస్కృతగంథమున కయ్యది తెలుంగేకాని వేఱొకవిశేషంబు లేదని యనిపించుటకై యిటీవల సోదాహరణవివరణంబుగా హరికారికాగ్రంథంబును రచియించిరి యన్న కింవదంతియొకటి వాటిల్లుచుండు ఇది యెంతవఱకు నమ్మందగినదో కొంచె మాలోచింతము.

(1) వేదశాస్త్రాధ్యయంబునకు నిర్ణీతంబైన బ్రాహ్మణవర్ణంబునంబుట్టినది మొదలు గురుకులశిక్షనొంది యనేకసభాస్థలుల శలాకపరీక్షలిచ్చి యాతీతీతి రాజాస్థానంబులందు యావజ్జీవమును బండితుఁడుగా నెన్నికగాంచిన కృష్ణమూర్తిశాస్త్రిలుగారి వంటి పెద్దభారతయోధు తెలుంగుపండితుఁడైన సూరిగారికోడెనన్న వాక్యంబును విన్నతోడనే ;శ్లో॥ బాధితంపృశ్యతామత్ర స్తేనబాధోనదృశ్యతే। జీవన్నాఖుర్నమార్జారం। హంతి హన్యాత్కథంమృతః॥ అపిపాసపతాస్త్రీణావిద్ధశ్చేన్నమమారయః నిష్ఫలేషునిసన్నాంగోనజ్ఞతీత్యత్రికాప్రమా"॥ అనునట్టి వేదాంతపంచదశీస్థ ప్తదీపాంతభాగమందలి శ్లోకద్వయంబును నీసందర్భమున మాకు జ్ఞప్తికివచ్చి హాసంబువొడముచున్నది.

బ్రాహ్మణేతరుండు తానుజదివినజదువు బ్రాహ్మణుని చదువుకొసహస్రతమాంశంబున్నను నంతేమట్టెంత గాఁదోఁచి బ్రాహ్మణుఁ డెంతోచదివినంగాని యాశిక్షా

పతేనికీర్తినిసులభంబుగా సంపాదించును. కూపోదకంబు తానుప్పనగాక యించుక రుచిగానున్నచో గంగోదకంబును మీఱియున్నదనినయతిశయోక్తిని సంపాదించును. శాస్త్రిలగారిని సూరిగారు మీఱినారన్నవాడుకకూడ నట్టిదేయని మాతాత్పర్యము. ,,ఆ.గీ. శిష్టకులకలశజలనిధి। శీతకరఃకృష్ణమూర్తిసంఖ్యావాన్। పద్దర్శనీస్వతంత్రి। స్తనోతి హరికారికావళీంవృత్తిమ్" అనితనగ్రంథాదిని షడ్దర్శనములయందుసుస్వతంత్రుండని నిర్భయంబుగాఁ బ్రకటించుకొనిన కృష్ణమూర్తిశాస్త్రిలుగారివంటి పెద్దపండితుని తనకే శాస్త్రమందుఁ బరిశ్రమగలదో యాసంగతిని గ్రంథాదియందుఁ దెలియంజేయుజంకిన చిన్నసూరిగారు మీఱెనన్నమాట యెట్లుపొసంగును. ఇందుమించుగా గ్రంథకర్తలు గురుకులశిక్షగా శాస్త్రాభ్యాసం బొనర్చినచో నట్టితమరొకగ్రంథంబును రచింపవలసి వచ్చిన సమయంబున రచనకుందగినంత సంభారము తమయొద్దఁ బూర్తిగానున్నది యని బుధులకుసూచించుటకై యెంతోయుత్సాహముతో స్వకీయమైన శాస్త్రపాటవంబును బ్రరోచనాపూర్వకంబుగాఁ బ్రశంసించుకొనుట తఱుచు సంప్రదాయంబుగా నిటివేలనున్నయది. శ్లో. ,,అహంచనాట్యశ్రీతి పారదృశ్వా। సుధామునస్తస్యకవేశ్చవాచః" అని ప్రతాపరుద్రీయమందు సూత్రధారుఁడు తనపాండిత్యంబును శ్లో. ,,యేనస్వైరమభాణిపాణినిమతం ప్రాణాదికాణాదవాగ్గుంభే." అని సాహిత్యరత్నాకరంబున ధర్మసూరియును శ్లో. ,,పాతంజలేమహాభాష్యేకృతభూరిపరిశ్రమః." అనిశబ్దేందుశేఖరప్రారంభంబున నాగేశపండితులును, శ్లో. ,,శ్రీమజ్జ్ఞానేంద్రభిక్షోరధిగతసకలబ్రహ్మవిద్యాప్రపంచః" ఇత్యాదికముగా రసగంగాధరమందు జగన్నాథపండితరాజును శ్లో. ,,వాణీం కాణభుజీమజీగణదవాసాసీచ్చ వైయాసికీమ్" అని మల్లినాథసూరియును, నిట్టులనేకులు బుధులు ప్రకృతకృత్యంబునకుఁ గావలసినసంభారము తమయొద్దమెండుగా నిండియుండెనని సూచించుటప్రరోచనామూలంబునఁ బ్రసిద్ధమైయున్నది.

కాఁబట్టి సూరిగారు గురుశిక్షతో సంస్కృతవ్యాకరణమే చదివియుండెనేని యట్టివలసినశాస్త్రపరిశ్రమ సంభారము తనకుఁ బ్రబలంబుగా నున్నది యనిశాస్త్రసంప్రదాయాంశంబులతో నిండియుండిన యిట్టిబాలవ్యాకరణంబు రచియించుసమయంబున నుత్సాహంబుతోఁ గృష్ణమూర్తిశాస్త్రిలుగారువలెఁ జెప్పుకొనియుందురుగానియిట్టులు తెలిసినను మౌనంబుతోనుందురని యెవ్వరును ననుకొనరు. ఈతెలుంగువ్యాకరణంబు కేవలమును సంస్కృతవ్యాకరణమును జదివినంతమాత్రమున రచియించుటకు నలవియైనది

గాక శాస్త్రాదులయందు నిష్కృష్టమైన యనుభవపరిపాకంబునం జేయందగిన గ్రంథంబన్న సంగతి నిర్వివాదాంశంబు. ఇంతగొప్పగ్రంథమును రచియింపసాధనంబైన శాస్త్రజ్ఞాన మేగురునివలనఁ దనకులభ్యమైనదో యాగురుని నమస్కరించుమార్గంబున గ్రంథాదియందు బుజువుచేసికొనుభారం బీసూరిగారికి నవశ్యకర్తవ్యంబై యున్నది. నిజంబుగా నీపొత్తంబు రచియింపఁగలిగినంత శాస్త్రజ్ఞానమే యుపదేశమైనచో బ్రాహ్మణేతరుడైనను తనకింత ప్రతిభనుగలిగించిన గురుశేఖరుని నీతనిమనస్సాక్షి బహువిశ్వాసంబుతో వేనోళ్లను గ్రంథాదియందుఁ బొగడంగాఁ బొడుచుఁగాని యటులుగాకసన్నసనగా విశ్వాసహీనతతో గురునిం దలంపనీక యూరకుండదని నావమ్మకము. ఇట్టి గ్రంథము చేయుట కృతపాండిత్యంబుగలిగి బుద్ధికుశలతతో "నీతిచంద్రిక" లోనైన వచన రచనాదికము సల్పుటవంటిదిగాదు. సూ. "కృచ్ఛగహనయోః కషః" (అ-7 పా 2 సూ 22) అను సూత్రంబునకు "కష్టం శాస్త్రం; దురవగాహమిత్యర్థః" అని వైయాకరణు లుదాహరించుటంజేసి శాస్త్రంబు సామాన్యంబుగాఁ జొరఁబడశక్యముగానిదియని చెప్పుదురు. అనఁగా నెంతోచిరకాలము సత్త్వగుణంబుతో గురుకులవాసముచేసి చదివినంగానియబ్బునదిగాదని భావము. బ్రాహ్మణునికే యెంతోకష్టమైయుండగాఁ వేదాంగమైనవ్యాకరణంబు బ్రాహ్మణేతరునికి లభించుట యింక నెంతదుర్ఘటమో చెప్పవలసినది యేమున్నది? "ఛందోవత్సూత్రాణిభవంతి" అను వృద్ధిరాదైచ్ సూత్రస్థభాష్యంబునం జేసియు, వైశేషికాది సూత్రములవోలెఁ గాక వేదాంగమైనందున వ్యాకృతి సూత్రములే వేదమువంటివియని కైయటాదులు వివరించుటంజేసియు నిప్పటికాలంబునం బెను నట్టి పూర్వకాలంబున ఛాందసత్వంబు మెండుకావున బ్రాహ్మణులు శ్లో॥ "భాసం నచాస్యాహమనుప్రదాతు । మలం ద్విజో మంత్రి మివాద్విజాయ" అను సుందరకాండీయ వచనప్రకారంబున శిఖాయజ్ఞోపవీతంబులులేని జాతనివారికివ్యాకరణ సూత్రంబు లుపదేశించుట కాలధర్మప్రాయంబైనందున దుర్ఘటంబు. పవిత్రకాలమందేకాక జాత్యాశౌచాదులయందు మామకగురుచరణారవిందంబులు వ్యాకరణశాస్త్రపాఠంబు చెప్పకయుండుట స్వానుభవంబయి యున్నది. ఇట్టిస్థితిలో నెంత కడుపుకక్కుటితికిఁ జొరంబడినవాఁడైనను వ్యాకరణశాస్త్రమునఁ బఠనపాఠనాదులు జరిగింపఁగలిగినంత విద్వాంసుఁడైన బ్రాహ్మణుండు "ఛందోవత్సూత్రాణి భవంతి" యను భాష్యకారవచనంబును భస్మముపాలుసేసి యొడలు గగ్గురుపాటొందక జాతనివారికి నియమపూ

ర్వకంబుగా నిప్పటినవనాగరక కాలంబునసయితము హిందూదేశంబున వ్యాకరణవిద్యా స్వీకారంబు సేయింపఁగా సాహసింపఁడనియే యెల్లరతాత్పర్యమైయుండునని నేఁదలంచెదను. ఒకవేళ నట్టి బహువాత్సల్యంబుగలిగినగురువు పుణ్యవశంబున లభింప వ్యాకరణ శాస్త్రపాటవంబబ్బినచో నట్టిగురుని నమస్కారపూర్వకంబుగాఁ దనశాస్త్రపరిశ్రమంబు ఋజువుగాఁగ గ్రంథాదియం దేల వెల్లడింపకొనకయుండును? బ్రాహ్మణులుమాత్ర మందఱును గురువందనపూర్వకంబుగా నబ్బినవిద్యాపరిశ్రమమును ఋజువుగాఁగఁ జేసి కొనుచుండిరా? యని యనంగూడదు ''బ్రాహ్మణేన నిష్కారణో ధర్మః షడంగో వేదో ధ్యేయో జ్ఞేయ శ్చేతి'' యనెడియాగమప్రామాణ్యంబున బ్రాహ్మణుఁడనిపించుకొన్న వానికి వేదంబును వ్యాకరణాదిషడంగంబులును జదువుకొనుట సహజముగానివింత గానందున ఋజువుభారంబవసరంబులేదు. గురునమస్కారరూపంబైనమంగళం బొకప్పుడు విప్రునకు మానసికంబైయుండవచ్చును. బ్రాహ్మణేతరునికింగూడ గురువందనము మానసికమైయుండవచ్చు నందురేని, తనకులంబున కెన్నండును లేనియద్భుతజ్ఞానవైభవంబునుగలిగించినగురునియెడ భక్తివిశ్వాసంబులు మిక్కిలి పెనంగులాడితమ్మునుబ్రకటించుకొనకమానవని నా తాత్పర్యము. కాఁబట్టిసహజపాండిత్యమునే ''పంకసంకలితోరసే'' యనిన యపప్రయోగంబుగూడ దృష్టపఱుచుచున్నది. కాఁబట్టి యీయనశ్రుతపాండిత్యము గలబుద్ధిశాలియనందగునుగాని గురుకులవాసముచేసి శాస్త్రమభ్యసించినవాఁడని చెప్పుటకుఁ దగినయాధారంబులెన్నివిధిబులను గానరాకున్నవి. ఇట్టి సహజపాండిత్యశాలి గురుకులవాసశిక్షితుండైన శాస్త్రులవారిని నోడించెనన్నమాట దేహంబునబండబలంబుగలపురుషుఁడు గురుకులంబున సామువిద్దనేర్చి ప్రగల్భుఁడైనయొకమల్లశిరోమణిని మర్దించెనన్నవచనంబువోలె హాస్యాస్పదమైనపుక్కిటిపురాణంబుగాని వేఱొకటిగాదు.

2. శాస్త్రుల్లవారు చిన్నయసూరినిజూచి యోర్వలేకపోయిరి యన్నమాట యెంత సందర్భముగానుండునో విమర్శింతము. లోకములో నెల్లరకును దమకొప్ప దృష్టికి నాగిన వస్తువునుజూచి నప్పుడె యోర్వలేమి పుట్టునుగాని తక్కువ వస్తువును గాంచిన ద్వేషంబు గలుగనేరదు. శాస్త్రులవారికి బహువిద్యలయందు లోకోత్తరప్రజ్ఞ గలదన్నయాయన యశంబునకు నెదురాడువారు కనంబడరు. ఈయనచాటుధారగాను ధణుభావలయందును జెప్పిన చమత్కార పద్యంబులు వచ్చిన పెక్కురువిద్వాంసులు పస్తావనా వశంబునఁ జదివి యానందింతురు. ఈయన యుపాసించిన గణపతి దేవత

పరప్రభావంబును లోకాతీత ప్రతిభ గలిగినది యన్నంత యనన్యసామాన్యప్రజ్ఞయబ్బి నట్లు ప్రసిద్ధిగలదు. బ్రాహ్మణేతరుండైనను, చనిపోయిన చిన్నసూరికింగూడ బుద్ధిశాలి యై నందున సంస్కృతాంధ్ర సాహిత్యదృష్టిద్వయంబును మిక్కిలి విశాలంబే యందము. అయినను నింతలో కొత్తరప్రజ్ఞగల యీయనదృష్టికి నచ్చియయ్యవి యనూయపడునం తటివిగానుండనేరవు. "వివాదశ్చ వివాహశ్చ సమయోరేవ శోభతే" యను న్యా యంబున సమానస్కంధులకే యోర్వలేమిని ద్వేషంబు గలుగును. సింహంబు తన ఘనతకుందగిన యేనుంగునుజూనియే ద్వేషించునుగదా। శ్లో. "సంత్యన్యేపి బృహ స్పతి ప్రభృతయస్సంభావితాః పంచషాస్త్రాః ప్రత్యేషవిశేషవిక్రమరుచీ రాహుర్న వైరాయతే" యనిన భర్తృహరి సుభాషితంబు ననుసరించి శాస్త్రిలవారికి ననూయస హేతుకంబుగాదు. చాతని జాతి తెలుంగు పండితుఁడుచేసిన యొక తెలుంగు వాక్యరణం బున సంస్కృతపండితుండైన బ్రాహ్మణుఁడు తనయశస్సుపోయినదని యెంచుకొనఁడు. సంస్కృతపండితునిసృష్టి తెలుంగునందు నంత ఘనంబుగాఁ బోవనేరదు కాననే సం స్కృతపండితులు తెలుంగుకవుల సంఖ్యలోఁ దక్కువ యగుటకుఁ గారణంబు. మఱియు నీయుగంబున నొరులకు బ్రహ్మద్వేష మున్నంతగా బ్రాహ్మణుని కితరద్వేష ముండ నేరదు. వీఁడు మిక్కిలి బ్రాహ్మణులు సంయుతము తమ నిష్పక్షపాతద్విజ భావముం బొగడించుకొనుటకై "బోద్ధారో మత్సరగ్రస్తా" యను న్యాయంబున స్వజాతినే వంచిం పంజూచి తమ శివాచార ధర్మంబుల వెల్లడింపఁ జూచుకొందురు. ఈనడుమ నీబాల వ్యాకరణంబు స్వోత్పత్తి కీర్త్తికింపగునటులు తన పూతగంధప్రభావంబునఁ బాదజుండైన మాశిష్యుని మానసమ్మును మహిమపరుచికిం జొనిపి పూతిగంధిం జేయుసమయంబునఁ బరులపంచలపాలై యాగూనోటం బలుకఁజాలక కన్నీరు మున్నీరుగాఁగఁ బలవించు మాపలుకుం బడంతి పసుపాట్లు పాటింపలేక జాలింగీలించిన డెంకంబున శిష్టరక్షణకుల భూషణుండైన గోలూరి లక్ష్మీనరసింహమూర్తి బి. యే గారట్టిమాచతురాస్యవశ్యదే వతనుల్లంబు గంజిల్ల మన్నించి యూరడించి మరల బ్రహ్మముఖంబున వర్ధింపఁచుఁ బ్రా చీనకాలంబుననుండియుఁ బ్రసిద్ధిం జెందిన యామేబ్రాహ్మీనామధేయ భాగధేయమ్మును విడనాడనీయక పలు తెలుంగుల సార్థకత నెందించిరి గావున స్వస్థుండైన (సర్గస్థుఁడు లేక తన్నుం బొందిన) యాసుహృద్వరేణ్యుని శ్రీమన్నారాయణుం డాదరింపఁగా నిట్లు కృతజ్ఞభావంబుతోఁ బ్రసక్తానుప్రసంజనవశంబున బ్రస్తావింతుముగాక!!

శా. ఏ. (ఏలూరియనియునర్థము) లక్ష్మీనరసింహమూర్తి చితిశాయిన్ శంకరాచార్యజం
ఘాలుంజేసినభాతి భీతికతనన్ గాలాడమున్నట్టి దు
ష్కాలంబందుఁ గరావలంబనములన్ సాధూపకారం బతం
డ్రాళుండై యొనరించు; స్వస్థునతనిన్ నారాయణుం డోముతన్.

కావున నంతటి బహువిద్యా పటిష్ఠుండైన కృష్ణమూర్తిశాస్త్రులవారు చిన్నసూరిపాండిత్యముఁజూచి యీసుం జెందిరి యన్న పలుకు పరిహాసాస్పదం బయ్యెడి.

3 ఇఁకను సూరిగారురచియించిన బాలవ్యాకరణంబు నెట్టెట్టులో సంగ్రహించి శాస్త్రులవారు సంస్కృతము చేసికొనిరి యన్నయంశ మెంతనిజంబో చర్చింతము.

ఒకభాషలో వచనరూపముగానున్న గ్రంథమును వేఱొకభాషలో శ్లోకరూపమున ఛందోబద్ధంబుగాఁ జేయునపుడు, ధారాశంబైయుండుట మిక్కిలి కష్టంబు అట్టి స్థితిలోఁ గృష్ణమూర్తిశాస్త్రులవారు రచియించిన హరికారికలు శైలిలోఁ బ్రవాహరూపంబున నున్నయనియనుట మతిమంతులకుఁ దోఁపకమానదు.

అయ్యవి లక్షణబద్ధంబైనను నితరాపేక్షంజేసి యిటుకాట మనుభవింపక స్వయంభువుగా నుప్పతిల్లినకీతితోఁ గనంబడునని నిస్సంశయంబుగాఁ జెప్పందగు శ్లో. పటుత్వం సత్యవాదిత్వం। కథాయోగేన బుధ్యతే। అస్తబ్ధత్వమచాపల్యం ప్రత్యక్షేణై వగమ్యతే" యనిన వచనప్రకారంబున మాటాడించి కదుపుటచేతను ముఖవర్చస్సు గనుంగొనుటచేతను మనుష్యుని స్వరూపస్వభావాదులు మతిమంతులకు సునాయాసముగాఁ బొడకట్టునట్లు కవితాసరస్వతీ పదపదార్థంబులం బరిశీలింపఁగా నట్టి యనుభవశాలులకు ముంజేతి కంకణంబువోలెఁ గనంబడి స్వయంభవభాషాంతరీకరణగ్రంథంబులు సుప్పన వెల్లడికాకమానవు. శాస్త్రికృతహరికారికా సంస్కృతగ్రంథంబును సూరికృతాంధ్రగ్రంథంబును నొక్కకాలంబున రెండుచేతులందును నుంచుకొని పరిశీలించితిమేని భాషాభేదంబుగాక సూత్రక్రమంబునందును సూత్రవృత్తులయందును నడుమనడుమను వివరణవాక్యములయందును నాకారంబున కుడియెడమచేతులు వోలెనుండి పౌర్వాపర్య వివరణం బెన్నుటకు సామాన్యంబుగాఁ గష్టంబైతోఁచును. రెండుగ్రంథములలోనివి యుదాహరణంబు లొక్కటియే యయియున్నవి. సంధిపరిచ్ఛేదములోని (18) సూత్రము క్రిందను "ఛందోయి" యని శాస్త్రులవారి గ్రంథములో నుదాహరణముండంగా దానికి

బదులుగా బాలవ్యాకరణంబులో "కందోయి" యని యుదాహరింపఁబడియె. అచ్చటచ్చట "నంతయు రామమయ" మనుదానికి బదులుగా "నంతయుఁ గృష్ణమయము" అనినట్లు బాలవ్యాకరణంబున వేఱుగా వ్రాయంబడిన యుదాహరణంబులు పదిసంఖ్యకంటె నెక్కువగా నుండవు. ఈగ్రంథములు చూఁడగా శాస్త్రి సూరులిద్దఱిలో నెవ్వరో యొకరు శ్లో. "యస్యాశ్చోర శ్చికురనికరః కర్ణపూరో మయూరః" అనిన ప్రసన్నరాఘవనాటకములోని శ్లోకంబునఁ జెప్పంబడిన కవులలో నాదికవీంద్రుని పదవిని నధిష్ఠింపకతీరదు. శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిగారే సూరిగ్రంబును హరించినట్లు కనంబడినచో నిపుడు శిష్టశబ్దంబునకు శాసింపఁబడువాఁడని యర్థము చెప్పవలయును. బ్రాహ్మణద్రవంబును సూరిగారపహరించినరీతిఁతోఁచినచో నిపుడు, పరవస్తు—పరద్రవ్యమైన; చిత్—జ్ఞానముయొక్క, నయ—తీసికొనిపోవుటయందు, సూరి—పండితుఁడని, అనఁగాఁ బరద్రవ్యమైన జ్ఞానరూపవ్యాకరణగ్రంథమునుహరించినవాఁడుగాన పేరు యానత్తును సార్థకంబుచేసికొనెనని శ్లాఘింపవలయును.

4. శ్లో. ఆర్యా "శ్రీమత్కదంబవర్యః సిరలసదైశ్వర్య యుక్చిరంజయతు। ఇనగాలగోత్ర ధర్మస్ఫురిత శ్రీకాళహస్తినగరీశః॥ శ్రీమద్వరదామరకుల। ధామావరసూక్తిత స్నేహం। సుమతిర్వ్యాత్తిం నన్ననసూత్రాణాం కృష్ణమూర్తిరిహకుర్వే॥ అని యినగాలగోత్రస్థుఁడైన దామర చినరామన్నయనెడి కమ్మకులస్థుఁడు కాళహస్తి సంస్థానాధిపతి రచియింపుమనఁగా హరికారికాగ్రంథమును నతనికిఁ గృతియిచ్చి చేసినట్లు గ్రంథాదియందున్నది. సూరికృతమైన యీబాలవ్యాకరణంబును దొంగిలి (1840—1885) సూరిగారు జీవించియుండఁగానే శాస్త్రిలవారు (1790—1870) సూత్రములను సంస్కృతముచేసి యాయుదాహరణంబులతోనే చినరామరాజునకు గృతియిచ్చెనని చెప్పవలయును. అంత పండితేంద్రుఁడు సూరివ్యాకరణంబును దొంగిలించి సంస్థానాధిపతికిఁ గృతియిచ్చెననుట కుబేరుఁడు దారిద్ర్యబాధను గుచేలునియింటికిఁ గన్నమువేసి వెంటనే యాదొంగ సొమ్మును నొకగొప్పరాజకీయాధికారికి నమ్ముటవంటిది. ఇంతియగాక సూరిగారే కం. మునుమదుపజ్ఞంబగుమందనరినవ్యాకృతిని...... ఇత్యాది వాక్యంబులతో దాను మొదట సంస్కృతములోఁ జేసిన వ్యాకరణగ్రంథము దెనిఁగించితినని తెలుపుచున్నారు. కాన సూరి కృతమైన సంస్కృతగ్రంథంబునకు మరల శాస్త్రిలవారు వేఱుమాటలతో సంస్కృతముచేసి గాని లేకదొంగిలించిన సూరికృతగ్రంథము మొదటను దాను రచియించినట్లు సూచించునట్టి పంచపశ్లోకంబులను బూర్తిచేసిగాని సూరిజీవితకాలములో సంస్థానాధిపతికిఁ గృతియిచ్చిరి యని చెప్పవలసియుండును! ఈ

యంశం బెంతనిజంబని నమ్మఁదగియున్నదో విమర్శింపఁగా బుద్ధిమంతులకే విడిచెదను. వాగనుశాసనుండు సంస్కృతంబులో రచియించిన యాంధ్రవ్యాకరణంబునకు నాంధ్రశబ్దచింతామణి యనియుఁ గృష్ణమూర్తిశాస్త్రిలవారు గీర్వాణభాషలోఁ జేసిన యాంధ్రవ్యాకరణంబునకు హరికారికలనియుఁ బేరువిందుముగాని సూరిగారు పద్యాదులలోఁ దాను సంస్కృతభాషలో రచియించినాఁడ నన్నయాంధ్రవ్యాకరణంబునకు నామకరణం బేమియుంచిరో బాలవ్యాకరణస్థపద్యంబులోఁ జెప్పికొనియుండిమనవీనులకు విందుచేసినవారుకారైరి. ఒకవేళ నయ్యది నామరూపంబులులేని వ్యాకరణంబై యుండవచ్చును. హరిశబ్దంబునకుఁ గృష్ణమూర్తి యర్థముగాన గృష్ణమూర్తిశాస్త్రిలవారు దాను రచియించిన కారికలనియు మహాభాష్యంబునకున్న హరికారికలతో సమానములనియు సూచించుటకై హరికారికలని శ్లేషార్థనామంబుంపఁబడినది. మఱియు "అదియే హరిభట్టకృతమై యథర్వణాదులచేఁ బేర్కొనఁబడిన కారికావళియైన పక్షమునఁ జిన్నయసూరి తనవ్యాకరణములో సూత్రములన్నిటిని హరిభట్టకృతగ్రంథమునుండి బొంగిలించి తనపేరటఁ బ్రకటించినట్లు స్పష్టమగును. అయినను మూలగ్రంథములోఁ జూపఁబడిన లక్ష్యములు కొన్ని యథర్వణాచార్యుల కీవలి యాధునికగ్రంథములోనివి యగుటచేత వ్యాఖ్యానమమాత్రమేకాక మూలగ్రంథముసహితము కృష్ణమూర్తిశాలస్త్రివారే రచియించిరేమోయని పలువురు సందేహపడుచున్నారు. అట్టిగ్రంథమును రచియింపఁగల సామర్థ్యమావిద్వత్కవికిఁ గలదనుటకు సందేహములేదు." అని రాయబహదూర్ వీరేశలింగకవిగారు శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిలవారే యీవ్యాకరణము రచియించినట్లు తమ రచియించిన కవిచరిత్రమున, కృష్ణమూర్తిశాస్త్రిలవారిజీవితమును వ్రాయునట్టి ప్రకరణంబులోఁ దెల్పుచున్నాను. ఈకృష్ణమూర్తిశాస్త్రిలవారు సకలశాస్త్రాధ్యయనంబొనర్చి సంస్కృతభాషలో యక్షోల్లాసమును కావ్యంబును, నల్లవీపల్లవోల్లాసము మదనాభ్యుదయమను భాణములను, రామాయణకథను జెప్పునట్టుకంకణబంధంబును. హరికారికలను, నీలశైలనాథీయమును; ఆంధ్రభాషలో సర్వకామదాపరిణయమును వేంటాచలమాహాత్మ్యమును, వీక్షారణ్యమాహాత్మ్యమును, పంచతంత్రమును, వసుచరిత్రవ్యాఖ్యానమును రచియించిరని యీయనజీవితలేఖన ప్రకరణంబునఁ గవిచరిత్రలోనే వ్రాయఁబడి యున్నది. సంస్కృతాంధ్రభాషలయందు నింతయఖండసరస్వతీకరుణాకటాక్షులధైశ్వర్యంబుతోఁ దులదూఁగుచున్న శాస్త్రిలవారు, పట్టుమని యొకగ్రంథంబునైనను సొంతముగా వ్రాయ

లేనిసూరిద్రవ్యము నపహరింపవలసినంత యూపదను నవసరంబులేను గాన సూరిగారే యీ మన వ్యాకరణంబును దొంగిలించి ప్రకటించికొంట నిశ్చయము.

5. గ్రంథము-లోనికి దిగి యింకను స్థాలీపులాకన్యాయంబున విమర్శింతము గాక

సంధిపరి-లోని (18) సూత్రమునొద్ద "చందోయి" యని శాస్త్రిలవారి వ్యాకరణంబులోను, „కందోయి" యని సూరివ్యాకరణంబులోను నుదాహరింపఁబడిన భేదంబని యీవఱలోఁ జెప్పితిని. ఇప్పటి ప్రాపంచిక జ్ఞానంబునఁ దక్కువ యనుభవంబుగల శాస్త్రిలవారు „చందోయి" యని యుదాహరింపఁగా, నట్టి యుదాహరణంబు చదివి పాఠశాలలోని బాలురు నవ్వుదురని యెంచి చెన్నపురిశాస్త్రపాఠశాలలో నాంధ్రోపాధ్యాయుండై లౌకికజ్ఞానంబునఁ బూర్ణుండైన సూరిగా రాయుదాహరణంబును జూచి తీసివేసి „కందోయి" యనిబహిరంగముగాఁ జనువఁదగిన యుదాహరణముగాదిద్దినట్టులు స్పష్టపడుచున్నది.

6 శ్లో శబ్దాద్యహ్రస్వతో నార్ధ బిందుః పోద్రుతేస్య। విసేకాఁటావస్యదాత్వ ద్రుతస్సంశ్లేష భాక్చన॥-సంధి-పరి; ఈసూత్రంబున „ఇఁక, అఁట" అనురెండుశబ్దములందుఁదప్పఁ దక్కినశబ్దంబుల మొదటి హ్రస్వముమీఁద నర్ధబిందు వుండదని శాస్త్రిగారు

ఇఁక, అఁట, మఁడు-అను శబ్దంబుల, దప్పఁ దక్కినశబ్దము మొదటి హ్రస్వము మీఁదనరసున్నలేదని సూరిగారు. శాస్త్రిగారి సంస్కృతశ్లోకసూత్రములోఁ మఁడుశబ్ద ముదాహరింపఁ బడలేదు.

సూరికృతవ్యాకరణంబును సంగ్రహించియీయన హరికారికలనుజేసినపక్షమున మాఁడుదాహరణంబులలో నొకదానినివిడవరు. శ్లో. విసేకాఁటముఁడూ నాత్వస్యదోస్సంశ్లేష భాగ్ద్రుతః" అనియే రచింతురు

అమర్చిన పదార్థములో నత్తవ్రేలు పెట్టుట సులభముగాన హరికారికలనుజను వుకొనిన తరంవాతనైన జ్ఞానాభివృద్ధిచేతను 'మఁడు' శబ్దముజేర్పఁబడ్డది బంగారునొరకిన తర్వాతఁ దంకపుఁబోడి యుపయోగించుట పశ్యతోహరునికి సుకరము గదా!!

7. శ్లో॥ముగంతసర్వనామాయే స్త్రీసమ్యగ్ధాతుభేదకైః। సుపూర్వపదకైః కర్మధార యోహ్యత్రదృశ్యతే॥ సమాసపఃహారకారిక; ఈకారిక బాలవ్యాకరణసమాసపరిచ్ఛేదము లోని (5)సూత్రమునకు సంస్కృతము: బాల-సమాస- (5)సూ- ‟కర్మధారయంబుత్రిక స్త్రీసమముగంత ధాతుజవిశేషణ పూర్వపదంబయి యుండును. అని సూత్రము కారిక లోనున్న ‟ సర్వనామాయే" అను శబ్దంబునకుఁ దెలుఁగుసూత్రములోని త్రికశబ్దంబాం ధ్రీకరణంబు. ‟సర్వనామ-అయే" అని ‟సర్వనామాయే" అనుపదంబునకు భేదము. ఆ, ఈ, ఏ, అను మూఁడువర్ణంబులకుఁ గ్రమంబుగా సంస్కృతసంధి చేసినచో ‟ఆ + ఈ=ఏ; (గుణము) ఏ + ఏ—అయే; (ఇటనయాదేశము) సర్వనామములైన ఆకారమును, ఈకారమును, ఏకారమును, బూర్వపదము గాఁగలది కర్మధారయముండు ననియర్థము.

ఇట ఆ, ఈ, ఏ, అను సర్వనామములనుటకు ‟సర్వనామాయే" అని గ్రంథ కర్తశాస్త్రిగారు బహుబ్రమాసముతోఁ గ్లిష్టముగా సూత్రమును రచియించినస్థితి బుధులకు స్పష్టముగాఁదోఁచుచుండు.

ఇట్టిస్థితిలో సూరిగారు —‟ఆ, ఈ, ఏ, అను సర్వనామంబులు త్రికంబునాఁ బడు"అని (4) సూత్రముగా రచించి పైని నేనువ్రాసిన (5) సూత్రమును జేసెను.

శాస్త్రులుగారుగూడ నిట్లు, ఆ. ఈ, ఏ, లకుఁ ద్రికసంజ్ఞ యుంచిసాంస్కృతిక సూత్రమును రచించెనేని పైనిఁజూపిన క్లిష్టకల్పనయవసరములేదుగదా! సూరిచేసిన బాల వ్యాకరణమునే శాస్త్రిగారుమాచి సంస్కృతముచేసినయెడల సౌకర్యముగానున్న త్రిక సంజ్ఞనుమాని ‟సర్వనామాయే" అని క్లిష్టపదంబు నుపయోగించుకొనునా! ఎప్పటికిని నుపయోగింపరని పామరులకుసయితే మిథ్యాదితెలిసినవిషయంబు. కానిసూరియుంచిన త్రికసంజ్ఞకుఁగూడ శాస్త్రులవారి శ్లోకరచనామార్గమే కనుసన్నచేసినదని యెల్లరకుఁ దోఁపకమానదు. శ్లో॥ బహుళంద్వేసర్వనామాయేసంయోగినోహలః। ఈ క్తత్రయా త్కృతహ్రస్వావ్చోటోహ్రస్వో న్నతద్వయోః॥—సమాస—హరికారక: (బాల-సమా ౧౮-౧౫) ఈకారికయుత్తరార్ధమున కర్థము-కృతహ్రస్వంబగుపూర్వోక్తత్రయంబు మీఁది,అనఁగా, ఆ, ఈ, ఏ,లమీఁదిచోటు'నోత్వంబునకత్వహ్రస్వంబులువి భావనగు'

అనియీకారికలోఁ బ్రయోగింపఁబడినత్రయశబ్దంబే, ఆ, ఈ, ఏ, లకుఁ ద్రికసంజ్ఞనుం బడలసినదని సూరికినుపదేశించెనని నాయభిప్రాయము శ్లో॥ ఆదీదేత్సర్వనామానస్త్రి కాఖ్యాః కర్మధారయః। త్రికధాతుస్త్రీసదృశు॥గంతభేదకపూర్వకః॥ అని, ఆ, ఈ, ఏ, ల కుఁ ద్రికసంజ్ఞనిడియేకసూత్రశ్లోకమురచించుకొంటశాస్త్రిలవారికినసాధ్యమైనపనిగాదు. ఈసందర్భమున మాకు "అర్థోర్వివిధో యోనిరన్యచ్ఛాయాయోనిశ్చ" (అధికరణం 3 అధ్యాయః 2 సూత్రం 7) అను వామనసూత్రప్రకారంబున స్వయంభువైన మొదటికవీశ్వరునితోఁ నీడ నాధారముచేసుకొని రెండవవాఁడు కవిమ్మన్యుండంతకంటెఁ గొంచెము మెఱుఁగువెట్టినరీతిని జెప్పవచ్చునని వామనసూత్రాభిప్రాయము ప్రస్ఫుటిపచ్చు చున్నది; కానఁ బైసూత్రప్రకారంబున శాస్త్రిలవారి వ్రాఁతశైలి యయోనిసంభవమై శుద్ధమైనదనియు చిన్నయసూరివ్రాఁతపుట్టుక యన్యచ్ఛాయా యోనిసంభవమైసంకీర్ణమైనదనియుఁ దత్త్వవేత్తలకుఁ దెల్లమగును.

(8) శ్లో॥ శృంగారభూషణమతేద్రుతాదపిపరోద్రుః॥ హరికా. 8 అచ్సంధి. (బాల. సూ. 21 కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు గానంబడియెడి శ్లో॥ ప్రత్యేకంలాండుజువురు। నముఙ్స్యాద్ధూర్వహేరితం॥ హరి. క్రియా. 2 బాల. సూ. 8. లకారంబునకు డుజు, వురు, నుము ఙ్గు.) శ్లో॥ లిడ్లేటోర్వస్యలోపస్స్యాద్వా తిర్యగ్జడవాచినోః। తయోర్బహుత్వేప్యేకత్వంప్రపదమేవస్థిధూర్వహః॥ దీనికిసరియైన బాల క్రియా. సూ. 24-25), పూర్వోక్తంబైన శాస్త్రికృతసూత్రశ్లోకంబులలో ద్రుతంబుమీఁద ద్రుతంబుండుట శృంగారభూషణుని మతంబనియు, లకారంబునకు డుజాదులగుననిన యిత్యాదులు ధూర్వహునిచేఁ జెప్పంబడియెననియు, నాయామతకర్తలుద్ఘాటింపఁబడిరి. సంస్కృతవ్యాకరణశాస్త్రమందు బహుపరిశ్రమగలిగిన శాస్త్రిలవారు "లోపశ్శాకల్యస్య" "త్రిప్రభృతిషుశాకటాయనస్య" ఇత్యాది సూత్రములయందు నాయా మునిమతంబులు వెల్లడించిన పాణినిమహర్షిశైలిచూచి యాంధ్రవ్యాకరణంబునందుఁ బైనింజూపిన మతకర్తలనామంబు లుద్ఘాటించిరి. సూరిగారిగ్రంథమే యీయనకు గతి యయ్యనేని తద్రచితసూత్రములలోలేని నామంబు లుద్ఘాటించుట యెట్లుశక్యంబగును? శాస్త్రికృతహరికారికలను జూచితనవ్యాకరణంబును రచించినారనియనఁబడిన సూరిగారేల యీమతకర్తలనామంబుల స్వీకరింపలేదని శంకింతురేని, యానామంబు లనవసరంబులన్నతలంపునను, క్రొత్తసాంకేతికమైనంతున సంస్కృతవ్యాకరణశైలి మిక్కిలి

యనుభవంబులేనందునను నట్లుసేయరైరి. ఇంతియకాక యాదికవియైన వాల్మీకిమహామునికి "మానిషాదే" యిశ్లోకంబువోలెఁ దనంతటనే తనకీవ్యాకరణంబు స్ఫురించినదన్న సంగతిని సూచించునట్టి గ్రంథాంతపద్యంబులోని "మదుపజ్ఞ" శబ్దముయొక్క వాస్తవార్థంబునకు లోపంబు గలిగినచో స్వకీర్తికింగూడ లోపంబుగలుగునన్న కారణాంతరంబునం గూడననేకులు పూర్వులు వ్యాకరణకర్తలున్నటు తన్నామంబు లుదాహరింపకయుండిరనియుఁ దోఁచుచున్నది. కావున సూరికృతగ్రంథమునకుఁ బూర్వమందే యనేకప్రాచీనగ్రంథకర్తలమతంబులు శ్రద్ధతోఁ జదివి శాస్త్రిలవారు స్వగ్రంథంబును నొనరించినటులు సూత్రగత తన్నామంబులేచాటుచున్నవి. శ్లో॥ "పరుషా వా స్వరూపేణ। ప్రథమాంతో పరిస్థితాః। కాకా సంబోధనేచాపి। హ్యవ్యయే కర్మధారయే। అవేశనార్థకే శబ్దే। ఇతిశృంగారభూషణః". ఇత్యాది కారికాంతరములయందును శృంగారభూషణాది వ్యాకరణకర్తల మతము స్పష్టపఱుపఁబడుచున్నది.

(9) శ్లో॥ లోట్స్యాల్లజ్ వ్యతిరేకే స్యాల్లకారా అత్రవర్ణితాః॥ (2) శ్లో॥ అనుబంధోల్పటికలజ్ త్రజిత్యదుతో భవేత్ ॥7॥ (హరి. కా. ఇత్యాదికారికలయందు లజ్, కలజ్ నుజ్. పడుజ్, ఇత్యాదులు హల్మాత్రమైన జకారమే యనుబంధముగాఁ (ఇద్వర్ణము) గలవి హరికారికలయందు గ్రహింపఁబడినవి. ఇట్టి జకారాదులయందు "అనుక్తమన్యతో గ్రాహ్యమ్" అను న్యాయంబునంజేసి "హలత్యమ్" అను పాణినీయసూత్రమున నిత్సంజ్ఞ విధింపఁబడుచున్నయది. కనుక నిత్సంజ్ఞ సులభంబు. బ్యాలవ్యాకరణమందు లజి, కలజి, నుజి, పడుజి, అని యిటు లికారాంతములుగా గ్రహింపఁబడినవి. ఇట్లు పైనిం జూపినలజాదులికారాంతత్వరహితంబుగా శాస్త్రిగారు గ్రంథమందును, నికారాంతత్వముతో సూరిగారి గ్రంథమందును గానంబడుచుండు. ఇట్టియంశమును శాస్త్రిగారి గ్రంథకర్తృత్వంబునే ధ్రువపఱుచుచున్నది. క్రియాపరిచ్ఛేదములో సయితము నుజ్' మిజ్, అని యిట్లు జకారానుబంధముతోడనే యుచ్చరించుచో. దత్సమ. పరి. సూ. (22 మునొద్దనున్న "జిత్తు బిందుపూర్వంబగు" ననుసూత్రంబున బిందువుగలిగి చూడంను చూడంమ్మి' ఇత్యాదివిధంబుగా దుష్టరూపంబులగునని భీతిల్లి యావర్ణకంబులు "జి' శబ్దాంతములై జిత్తులయ్యెనేని యట్టిదోషంబు రానేరదని యూహించి సూరిగారిట్లు' చేయుట స్పష్టమగుచున్నది. ఇయ్యది సూరిగారి పాణినీయవ్యాకరణమందలి శ్రుతపాం

డిత్యగంధమును జాటుచుండు. నక్ (రామునిచేతను) నిక్ (రామునిని) నక్ (రామునకు (కుజ్ కలఁకులు ఇత్యాదులయందు సంస్కృతవ్యాకరణ సంప్రదాయానుసారంబుగా హల్మాత్రమే యనుబంధముగా నొనరించుకొనినందున "హలన్త్యమ్" అను సూత్రంబున నిత్సంజ్ఞరాఁగా లోపంబుగలిగె. ఇట నుజి, మిజి, యని యుచ్చరింపబడెనేని "జి" అను సముదాయంబునకు నేసూత్రంబున నిత్సంజ్ఞగలుగునో తెలియకున్నది, "ఉపదేశేజనునాసిక ఇత్" అనుసూత్రంబున నొకవేళనికారంబున కిత్సంజ్ఞవచ్చుననుకొన్నను నుపదేశాంత్యముగాని జకారంబున కెవిధమున నిత్సంజ్ఞసంభవించును! "జీత్తు పరంబగు నపు డుత్వంబున కత్వంతగు," ననుసూత్రంబుననే జిశబ్దమునకు నిత్సంజ్ఞయున్నట్లు తెలియబడునందు రేని యిది యిత్సంజ్ఞానువాదకంబుగాని విధిసూత్రంబుకానేరదు. ప్రధానమైనవిధి ననుసరించియేకదా! యనువాదసూత్రము సార్థకంబగును. కాననే పాణినీయంబున "ఆదిర్ఞిటుడవః" ఇత్యాది సూత్రంబులు వర్ణసంఘాతంబునకు నిత్సంజ్ఞను విధింపఁగారచియింపఁబడినవి. ఒకనికి 'రాముఁడని' నామకరణముంచినపిదప "రాముని రావింపుమా" యనిన నర్థమగును గాని నామకరణముచేయని యెడ నెట్లు తెలియును. నామకరణంబుపొందని మనుజుండుండునా? కనుక నిత్సంజ్ఞ విధించు సూత్రము సూరిగారికి నావశ్యకము. ఇట్టిభావంబుననే "ననుచోః కురిత్యాదావనువాదే కథముదిత్త్వమితిచేన్న; వ్యాకరణాంతరే ఏషాముదిత్సంజ్ఞకత్వే నాదోషాత్" అనియణుత్సూత్రశేఖరంబున శంకించుకొనివ్యాకరణాంతరం బిత్సంజ్ఞను విధించినట్లు సమాధానము వ్రాయఁబడినది. అయ్యాదిసంస్కృతవ్యాకరణంబునం గాని మఱియెచ్చటం గాని గగనకుసుమంబై కానరాదు. అందుననే సూరిగారిట్టి వ్యాకరణంబు రచియించిరియనఁగా సంశయమ్మగుచున్నది. శాస్త్రిలవారి పక్షంబునఁ బైసింజూపిన వర్ణకంబు జిత్తులయ్యెనేని బిందుపూర్వంబులై "చూడఁను, చూడంమి" ఇట్లుదుష్ట రూపంబులేల కావుండు? నని శంకింపవలదు. "అత్రజిత్యదుతోభవేత్" హరి. క్రియా. 7 (అత్రధాత్వధికారే జితిపరే ఉతఅద్భవేదిత్యర్థః). ఈధాత్వధికారమందు జిత్తుపరమగుచో నుత్వమున కత్వమువచ్చునని "అత్ర" శబ్దప్రయోగంబునంజేసి ధాత్వధికారములేనిచోటనే జిత్తుబిందుపూర్వంబగునని స్పష్టమగుచుండుఁ గాన, బిందువురాదని తెలియునది. ఇట్లుండ నశాస్త్రీయమార్గము చిన్నసూరిగారేల త్రొక్కెనో వింతగానున్నది.

10 శ్లో॥ తద్ధర్మాదిషు లేడాశీ । ర్వ్యాపసంప్రార్థనే విధౌ । లోట్ స్యాల్లజ్ వ్యతిరేకే స్యాల్లకార అప్రమస్మృతాః॥ [హరికా-క్రి. 1] ఇట్లు తద్ధర్మాదులయందు లేనట్టియు ఆశీరాదులయందు లోట్టనియుఁ బాణినీయప్రసిద్ధంబులై లేట్ లోట్ లకారంబులను శాస్త్రిగారు స్వీకరింపఁగా నిచ్చటి తెలుంగుసూత్రములందుఁ గ్రమంబుగా దీర్ఘ లకారంబులకై యింతదూర పర్యంతానుధావన మేలయని యూహించి లాట్టనియు, లూట్టనియుఁ బ్రాచీనశాస్త్రకర్తలచేత నాదరింపఁబడని మార్గంబు సూరిగారు ద్రొక్కిరి. వీరికి సంస్కృతవ్యాకరణంబునందు నింతటి గ్రంథము చేయఁగలిగినంత యనుభవ ముండెనేని చిరపరిచితమైన పూర్వశాస్త్రమార్గమును విడువరని నానమ్మకము.

11 శ్లో॥ ఆర్యా॥ నిడు నడు కడు చిఱుకుఱుగత । డఱయోః ప్రాణేపరేతు టౌ ద్వ్యస్తః । గసడదవాః పరుషాణాం । పరతః ప్రథమాంతతస్తు బహుళం స్యుః॥ హరికా. సంధి. ౨౫ శ్లో. అర్థము—"కుఱు, చిఱు, కడు, నడు, నిడు, శబ్దముల ఱ, డ, ల కచ్చుపరంబగునపుడు ద్విరుక్తటకారంబగు"(బా. వ్యా. సంధి. ౧౧ సూ.) ఇయ్యది పైనిం జూపిన శ్లోకపూర్వార్థమున కర్థము ఉదా. కుఱు + ఉసురు=కుట్టుసురు; చిఱు + ఎలుక=చిట్టెలుక; ఇత్యాదిక్రమంబుగా, కుఱుచయైన యుసురుగాడ్పు, చిఱుతయైన యెలుక; ఇత్యాదికముగాఁ గర్మధారయ సమాసముదాహరణము. అర్థము—"ప్రథమమీఁది పరుషములకు గ స డ ద వ లు బహుళముగానగు" (బా వ్యా. సంధి ౧౨ సూ.) ఈసూత్రము పైశ్లోకముయొక్క యుత్తరార్థమున కాంధ్రీకరణంబు ఉదా—

వాఁడు,.. కొట్టె	వాఁడు గొట్టె వాఁడు కొట్టె	ఇత్యాదులు— వ్యస్తపదస్థలంబు లుదాహరణంబు.

ఇట్లు పైనిం జూపిన సూత్రశ్లోకములోని పూర్వార్థమున కుదాహరణంబు కర్మధారయ సమాసస్థలంబనియు, ఉత్తరార్థమున కుదాహరణంబు వ్యస్తపదస్థలంబనియు, గరతలామలకంబై తెల్లమగుచున్నదిగదా! ఈశ్లోకపూర్వార్థసూత్రము తర్వాతఁ జెప్పంబోవునట్టి కర్మధారయప్రకరణ సూత్రముల సహమును, (బా. వ్యా. సూ. 27. 28 29. 30) జతింపఁదగ్గది యైనను, కుఱు, చిఱు, కడు—ఇత్యాదిశబ్దంబులను "గసడదవాః" అనుశబ్దంబును లఘువర్ణభూయిష్ఠంబులగుటం జేసి యనుష్టుప్ శ్లోకములో

నీమిశ్చుట దుర్ఘటంబును విరసంబునని తెలిసికొని ఛందోనిరోధంబున సమాసప్రకరణ భంగ దోషమునకు సహితము తలయొగ్గి శాస్త్రులవారిటు నార్యావృత్తములో వ్యస్త సమస్తస్థలంబులువిషయంబులుగాఁగల రెండుసూత్రములను దేజస్తిమిరంబులంబోలెఁజేర్ప వలసినవారైరి. సంధిప్రకరణ మంతయు యథాపూర్వముగా ననుష్టుప్ శ్లోకమయమై యున్నను నియ్యది యొకటియే ఛందోనిరోధంబున నార్యావృత్తముగారచింపంబడియె. వ్యస్తస్థలంబు లక్ష్యంబుగాఁగల గ స డ ద వ విధాయకసూత్రమును, సమస్తస్థలము లక్ష్యముగాఁగల టద్వయ విధాయకసూత్రమునుఁ దమ ప్రకరణశైలింబట్టి యన్యోన్యవిరుద్ధంబులైనను గ్రంథకర్తకు ఛందోనియమంబున విధిలేక, గ స డ ద వ లును, నిడు, నడు, కడు, చిఱు, కుఱువర్ణమ్ములును లఘువులుగాన, సమరసత గలిగించి రెండుసూత్రములు నొక్కయార్యావృత్తములోఁ జొనుపఁగాఁ గక్కుఱితిం జెందవలసివచ్చెనని భావము! ఈశ్లోకక్రమంబుననే ప్రకరణవిరోధదోషంబునకు బద్ధులై సూరిగారుకూడ, 12—13 సంఖ్యతోఁ దమ సూత్రమ్ములను బన్నుచున్నారు ఛందోబాధలేక వచనశయ్యతో సూత్రములు వ్రాయునట్టి సూరిగారికింగూడ నేల యీప్రకరణభంగదోషమునకుఁ బాల్పడవలసివచ్చెనో కారణము గానరాదు. హా! కారణము గానరాదననేల? కారణము బోధపడుచునే యున్నది. ఛందోనియమంబునంజేసి యాపత్కాలంబున మర్యాదందప్పికంటకమార్గంబునంబడిన శాస్త్రులవారి సహవాసము చేసినచోఁ, దాను లోకకంటకుండనగుదునన్న యాసంగతి, యథోద్దేశపక్షగ్రాహియై యమాయికుండైన సూరిగారికిఁదెలియకయే యట్లొనర్చినట్లుబోధపడుచున్నది. ఓనిష్పక్షపాతబుధోత్తములారా! శౌర్యచౌర్యపదంబులకు నాదివర్ణంబునంగూడఁ బోఁడిమిగల యతిస్థానంబుల భేదము గానరాకున్నను, వాఁడిమిగల ప్రాసస్థానంబున భేదము బయల్పడక మానదుసుండీ కాఁబట్టియీగ్రంథమ్ముల యుత్పత్తి పౌర్వాపర్యంబు చదువరులే భావింతురుగాక!

12 శ్లో॥ ఏతేలడడాదయః కర్తృకర్మణోః స్యుస్సకర్మకాత్ । పరస్మాత్కర్తరి; పడు ఘ్నబంధస్తు కర్మణి॥ హరి. క్రి

లకారాదులు సకర్మకంబునకుం గర్తృకర్మంబులందును, లాఁతికిఁ గర్తయందునగు. (బా. వ్యా. క్రి. ప. సూ 48)

పైసూత్రశ్లోకములోని „పరస్మాత్" అను పదమునకు సకర్మకధాతువుకన్న నితరమైన ధాతువుకంటె, అనఁగా నకర్మకధాతువుకంటెఁ గర్త్రర్థమందు లడాదులగు!

ననియర్థము. ,,ఇటసకర్మకాత్" అనుపదంబువోలె ,,అకర్మకాత్" అనుపద ముండెనేని బాగుండుగాని ఛందోనిరోధంబునంజేసి శ్లోకములో నిముడుట వలనుపడక సందర్భవశంబున నట్టియర్థ మిచ్చునట్టి, పరశబ్దము ప్రయోగింపఁబడినది. యనిస్పష్టమగుచున్నది. చిన్నసూరికృతమా తెలుఁగుసూత్ర మిచ్చుట మిక్కిలి వింతగానున్నది. సూత్రశ్లోకములోని ,,పరస్మాత్,, అనుచోటను ,,లాఁతికి,, నని,లాతి శబ్దము ప్రతిబింబముగా నుండెడి. తెలుఁగుసూత్రము వచనరూపమైనందున నిటనకర్మకపదంబు నుపయోగించుకొనుట సులభంబు. ఇచ్చట గీర్వాణసూత్రాంధ్ర సూత్రంబులలో నెయ్యది మొదట జనియించినదో కుశాగ్రీయమతులకు వెల్లడికాక మానదు. చిన్నసూరిగారే కృష్ణమూర్తి శాస్త్రిగారికంటె ముందునఁ దనవ్యాకరణమును రచియించుకొని యుండెనేని ,,లడాదులు సకర్మకంబునకుం గర్తృకర్మంబులందును, నకర్మకంబునకుం గర్తయందు నగునని యకర్మకశబ్దంబుతో ,,లఃకర్మణిచ భావేచాకర్మకేభ్యః" అను పాణిని సూత్రమువోలె ధారాళముగా సూత్రమును నిర్మించుకొనుంగాని యటుగాక తానిపుడకర్మకశబ్దమును స్వసూత్రములో నుపయోగించినయెడ, శాస్త్రిగారు భవిష్యత్కాలమందుఁ దన గ్రంథమ్మును దొంగిలించి యీసూత్రమును సంస్కృతము సేయునపుడు ఛందోనియమమునఁ జేసిఁ యయ్యో! శిష్టులైన శాస్త్రులగారు తనశ్లోకములో నకర్మకపదం బిముడనందున జిక్కువడుదురని ముందే తెలిసికొని కనికరంబున నాయనచేతికి వరఁటిపం డొలిచి యందించినరీతిని సూరిగారు స్వకీయసూత్రములోఁ బరశబ్దపర్యాయమైన లాతిశబ్దంబు నుపయోగించునా?

శాస్త్రులవారియందలి భక్తిచేత నట్లే యొనరించెనేని సూరిగారికి గీర్వాణవ్యాకరణపటుత్వమేకాక భవిష్యత్కాలమును సూచించునట్టి యోగపటుత్వము సయితము యోగించినదని నిశ్చయముగా నొప్పికొనందగును. ఇట్టి సూరిగారి యోగపటుత్వమే శాస్త్రిగారికి జరిగినట్టి దుర్యోగ కటుత్వంబునకుం గారణం బయ్యెంగదా! ఓ సోమజ్ఞశిఖామణులారా! పైనింజూపిన హరికారికాగ్రంథమందలి సూత్రముయొక్క పౌర్వాపర్యవిమర్శనంబునంగూడ నాయన గ్రంథమె ముం దుదయించినరీతి యిటులుస్పష్టపడుచుండఁగాఁ దత్కారత్వము శాస్త్రులగారిమీఁదనే యొరఁగఁగాన సూరిగారిపై నట్టి తత్కారత్వం బొంగక యిఁక నేమి యొటగనై యున్నదో వారే యాలోచింపందగు.

(13) శ్లో॥ పుంలింగాన్మహతోడుక్ స్యాత్॥ హరి. తత్స. మ ప: పుంలింగ మగు మహద్వాచకమునకు డుక్కగు. బా. వ్యా. తత్స 22 సూ;

(2) మానార్థాదేడురేకత్వే॥ హరి. తద్ధి. ప: మానార్థంబున కేకత్వమునం దేడువర్ణకంబగు. బా. వ్యా. తద్ధి. 25 సూ.

(3) నల్లాదిభ్యోగుణేభ్యోనః। పేర్వాదిభ్య ఇమి ర్భవేత్॥ హరి త. ప నవర్ణకంబు గుణవచనంబులగు నల్లాదులకగు. పేర్వాదుల కిమివర్ణకంబగు బా. వ్యా. తద్ధి. ౬-౭ సూ.

శ్లో॥ పైనింజూపిన సూత్రశ్లోకములయొద్దను సంస్కృతవ్యాకరణసంప్రదాయమెఱింగిన శాస్త్రిలవారుఁ 'జ్యాప్ప్రాతిపదికాత్" (అ ౪ పా ౧ సూ ౧) "ధాతోః" (అ 3 పా ౧ సూ ౯౧) "సమర్థానాం ప్రథమాద్వా" (అ ౪ పా ౧ సూ ౮౨) ఇత్యాది పాణినీయ సూత్రములలోని పంచమ్యంతములువోలెఁ దామును బంచమ్యంతము లుప యోగింపఁగా సూరిగారు తమ తెలుంగుసూత్రములలో షష్ఠీవిభక్త్యంతములు ప్రయోగించిరి. అందున "మహద్వాచకమునకు డుక్కగు" ఇత్యాది స్థలంబులందు షష్ఠీవిభక్తి వలన స్థాన్యాదేశభావముతోఁచి "మహద్వాచకశబ్దస్థానమున డుక్కగు,, ఇత్యాదివిధంబుంగా నర్థము సంభవించి దోష ముప్పతిల్లును కావుననే శాస్త్రిగారి సంస్కృతసూత్రములలోఁ బాణినీయవ్యాకరణ మర్యాదతోఁ బంచమ్యంతము పయోగింపఁబడినవి అట్టి పంచమ్యంతములయొద్ద "ల్యబ్లోపేకర్మణ్యధికరణేచ,, అను వార్తికంబున "పుంలింగాన్మహతోడుక్ స్యాత్,, అను సూత్రమునకు ".పుంలింగమహద్వాచకమతి క్రమ్యడుక్ స్యాత్,, అనఁగాఁ బుంలింగమగు మహద్వాచకమును దాఁటి డుక్కగునని యర్థమై దోషము లేకపోవును. ఇత్యాదిస్థలంబులయొద్ద "పుంలింగమగు మహద్వాచకము కంటె డుక్కగు". నని పంచమీవిభక్తితో సూత్రము రచింపవలసినది కంటెవిభక్తి సందర్భంబువంజేసి యుద్ధకశంబుగఁ బరశబ్దము తోఁచును. ఒకవేళ షష్ఠీవిభక్తికి సామీప్యముగాని యానంతర్యముగాని యర్థము చెప్పినను "మహద్వాచకమునకు డుక్కగు" ఇత్యాదులయందు మహద్వాచక సమీపమున డుక్కగునని కానిలేక మహద్వాచకము తర్వాత డుక్కగునని కాని యర్థము సందర్భవశంబున నగునందురేని యవ్యది యసమం

జనంబు. "నహి బ్రాహ్మణకంబల ఇత్యాదౌ బ్రాహ్మణసమీపవర్తీ అన్యదీయః కంబలః ప్రతీయతే; నవా చిత్రగుశబ్దాత్ చిత్రగవీనాం సమీపవర్తీ వృక్షాదిః ప్రతీయతే... కింబహునా బ్రాహ్మణస్యకంబలః; చిత్రాగావోయస్యేతి వ్యస్త ప్రయోగోపి తత్రానిష్టః" అనిన హలంత్య సూత్రప్రౌఢ మనోరమావలనను, బ్రాహ్మణస్యకంబల ఇత్యాదావసత్యపి ప్రకరణాదౌ స్వస్వామిభావాది ప్రతీతివదనంతరసమీపాది శబ్దప్రయోగమంతరా సామీప్యాద్య ప్రతీతేః తస్యషష్ఠ్యర్థత్వాభావాత్" అనిన యచ్ఛబ్దరత్నమువలనను షష్ఠీవిభక్తికి సామీప్యము మొదలైన యర్థము లశాస్త్రీయములుగాన సందర్శింపనేరవని యిట్టులు వ్యాకరణశాస్త్రంబున ఘోషింపఁబడుచుండెను. కావుననే "నాకుఁదమ్ముఁడు" ఇత్యాదులయందు నాసమీపమునఁ దమ్ముఁడు; ఇత్యాదివిధంబుగా నర్థము కానేరదని యెఱుంగనది ప్రకృతంబున నిదానించి చూఁడఁగా, తెలుఁగు సూత్రములోని షష్ఠీవిభక్తి ప్రయోగంబున సూరిగారికి సంస్కృతవ్యాకరణశాస్త్రంబున శ్రుతపాండిత్యమై యుండవచ్చునేమోకాని యీవ్యాకరణము రచింపఁజాలినంత విశ్రుతపాండిత్య చాకచక్యం బుండనేరదని కరతలామలకంబుగాఁ గానంబడుచున్నది. యేమిట్టిస్థలంబులందు సూరిగారివ్యాకృతిజన్మంబునకు మాతృస్థానీయమైన శాస్త్రులవారి పరికారికావళి యిప్పటికిలభింపనియందునఁ "గద్యమ్ముదుర్జనః" అను న్యాయంబున సడలుగా వివరింపవలసివచ్చెను. వాస్తవంబుగా సూరిగారే యీవ్యాకరణంబును స్వకీయప్రతిభతో రచించినారనిన నమ్మకంబున "ప్రమాదో ధీమతామపి" అను న్యాయంబుతో సమాధానము నేసికొని మామానసంబిట్టిదోషంబుల నుప్పాటించి పురోభాగిపదవిం బొందఁగా మున్ను సాహసింపదయ్యె. ఈ గ్రంథపరిసమాప్తిసమయంబున శాస్త్రిసార్వభౌమప్రణీతమైన మాతృగ్రంథము కాకతాళీయంబుగా దొరకి యందలి సారస్యంబును గ్రంథకర్తృపరిశ్రమంబును నామనంబునకుం బట్టఁగా బ్రహ్మానందమగ్నతంజెంది "శ్లో॥ యేనామ కేచిదిహనః ప్రథయంత్యవజ్ఞాం। జానంతి తేకిమపి తాన్ప్రతినైష యత్నః। ఉత్పత్స్యతేస్తి మమకోపి సమానధర్మా। కాలోహ్యయం నిరవధిర్విపులాచపృథ్వీ" అని నుడివిన భవభూతికవివాక్యం బిచట సందర్శింపఁగా శ్లో॥ గతానుగతికోలోకోనలోకః పారమార్థికః। అటన్నలోకోక్తింజేసి యథార్థంబును యథాయథలు సేయుచుండు లోకంబును నంధగోలాంగూల న్యాయంబున ననుసరించి యింకనుప్రమా

దంపడకయిపుడు స్థూలారుంధతీ న్యాయంబున హేయాంబును బరిహరించుటయు నుపాదేయంబును బరిగ్రహించుటయుఁ గలిగినందున ధన్యతం గాంచితిని.

(14) శ్లో॥ సర్వత్ర నద్రుతః క్త్వార్థే వ్యతిరేకే తువాభవేత్। ఉత్తరస్య కొనో ధాతోః కం బుధాః కేచిదూచిరే॥ హరి. ప్ర. ప. అర్థము-క్త్వార్థకము ద్రుతప్రకృతికముగాదు. వ్యతిరేకక్త్వార్థకము వికల్పంబున ద్రుతప్రకృతికమగును. అనుప్రయుక్తంబైన కొనుధాతువునకుఁ గొందఱిమతంబునఁ గశబ్దము సర్వాదేశమగును.

కం॥ అనఘుయిదియేటిపతమే। మనుపమదుఃఖితులమగుట నాధారములే। కనుసంతానోచ్ఛేదం। బనద్రవేలెదమనవలోకముల తెరువుచనన్॥ భార. ఆది. ౨ ఆ. కం॥ కాఱడవిఁబఱిమమృగముల। నూఱడకందిగిచి డస్సియున్నతనిశ్రమం। బాఱంగనెడఁబరితాపము। దీఱంగఁబైవీచెనన్న దీపనసంబల్॥ భా. ఆది. ౪ ఆ. ఇత్యాదిప్రయోగంబులు చూచి వ్యతిరేకక్త్వార్థకము వికల్పంబున ద్రుతప్రకృతికమనియు, కం॥ యు[illegible]లంతస్థలు సాబరఁగును శషసహలు బేటపడు నూష్మలనన్। సొరిదిన్ హకారముగూడుక। సరి నేఁబదియెయ్యెవర్ణసంఖ్య ధరిత్రిన్! అప్ప. ౧ ఆ. ౫౪ ప. గీ॥ చేశఁజీనలైదు చేరెడుఏసహాలు। చేసెదంతజిత్తుచేక టొకటి। చేఁదుకొనియెఁగృష్ణు జేర్చుకయనునిట్లు। వఱలుఁగొన్ని దీర్ఘనక్రిపుఁబు॥ అప్ప. ౨ అ. ౧౨౧ ప. ఇత్యాదిప్రయోగంబులుకాంచి యనుప్రయుక్తమగు కొనుధాతువునకుఁ గశబ్దాదేశమనియు శాస్త్రిగారి యభిప్రాయము. ఈమతంబు బహులాక్షణికులకు సమ్మతముగాదు. అందుననే చిన్నసూరియు నిట్టియభిప్రాయము నిమ్మనట్టి తెలుంగుసూత్రమును దన బాలవ్యాకరణంబున నెత్తికొని వ్రాయలేదు. ఈ హరికారికా సూత్రప్రకారంబునఁ జిన్నసూరికృత నీతిచంద్రికయందుఁ బ్రయోగంబును కానరామికి నిదియే హేతువని తోఁచునది. సూరికృతవ్యాకరణమునే సంగ్రహించి శాస్త్రులవారు తమగ్రంథమును రచియించిరేని యాసూత్రమ్మునలేని యీసూత్రమున్నెట్లెట్లు లిఖింపఁజాలుదురు? ఈ సూత్రకారిక యొక్కటియే తమది శాస్త్రులవారు సూరికృతగ్రంథమునకుఁ జేర్చినాదియని యనిపించుకొనిరి యని యొవ్వరైనఁ బరవస్తుబంధు లందురేని మాశాస్త్రులవారి రీయేక శ్లోకింబట్టియైన స్వపరస్తుబంధులని సమ్మతింపఁబడినందులకు నెంతయు సంతసించుచున్నారము.

ఓగుణగ్రహణపారీణులారా! ఈసారాంశమ్ములు పదునాలుగు లోకంబులె యంగక్షీర నీరస్వరూపభేదంబును బోలె గ్రంథద్వయస్వరూపభేదంబు నచ్చటచ్చట గనంబఱచి యింక విస్తరభీతిని విరమించుచున్నాఁడను, గ్రంథంబుల పౌర్వాపర్య సంబంధము తెలుపఁగా నియ్యవియే పరిశీలనాపటిష్ఠ బుద్ధులకుఁ జాలునని నే నెంచెదను.

శ్లో॥ స్థానే స్వశిష్య నివహే వినియుజ్యమానా; విద్యాగురూంహి గుణవత్తర మాతనోతి. ఆదాయ శుక్తిషు బలాహకవిప్రకీర్ణై! రత్నాకరో భవతి వారిభిరంబురాశిః॥-అనెడి భట్టమురారికవి వచనప్రకారంబునఁ దమరు శిష్యవిద్యాప్రభావమూలమునఁ గీర్తిముక్తాఫలమ్ముల నార్జించి రత్నాకరుల మగుదమన్న గొప్ప యభిలాషతోఁ గొందఱు పెద్దలు శిష్యులనుగాని శిష్యకల్పులనిగాని చేర్పఁగా నట్టితలంపునకు వ్యతిరేకంబున మునుపున్న గురువుల నామరూప గౌరవము సైతము కబళింపఁగా నందని పండ్లకు నఱ్ఱులు సాచి వారలు కాలవ్యత్యాసాది దోషంబున నగస్త్యమహామునుల మగుదుమనియుత్సహింతురు. అందుననే పరమార్థంబుగా విద్యాదానంబు సేయునపుడు మన శాస్త్రములయందు సత్త్వాదిగుణముల నెంతో పరిశీలించి శిష్యరూప విద్యాపుత్రార్జన మొనరింపవలయు నని యుద్ఘోషింపంబడియె. స్వారోచిషమను సంభవ పంచమాశ్వాసంబున బ్రహ్మమిత్ర మహాముని గంధర్వుని శిష్యునిఁగాఁ జేర్చుకొనక యుండుటకుఁ గారణమేమో బుద్ధిమంతులకు స్ఫురింపక పోదు. ప్రకృతంబున సమకాలికుఁడై చెన్నపురీవాసియైన చిన్నసూరిగారు నియమపూర్వకంబుగా విద్యను స్వీకరింపఁ గృష్ణమూర్తిశాస్త్రిలవారితో మేళవింపక పోయినను శాస్త్రిలవారు కాళహస్తిలోనుగాఁగల ప్రసిద్ధస్థానములయందు నాస్థానపండితులు గానఁ గాలక్రమంబున నుభయులకు సమావేశమైనదన్న కింవదంతి నిశ్చయమనందగు. కాని యత్తఱిని సూరిగారు బ్రాహ్మణపండిత శిరోమణి యెడ ద్వేషముతో నుండెననుటకంటె సరసుఁడైనందున నుచితమైన వేషముతో నుండెననుట సంగతంబు. వీరి సాంగత్యసమయంబున సూరిగారు శాస్త్రిప్రణీతమైనహరికారికలసంప్రదాయాంశంబులు కొన్ని ధ్రువముగా వినియుండెనని నానిశ్చితాభిప్రాయంబు. అట్లేకానియెడ నీగ్రంథస్థకారికా సూత్రములు తెనిఁగించుట సైతము సులభంబుగాదు. కాఁబట్టి శ్రీశాస్త్రిప్రణీతమైన హరికారికావళీ గ్రంథమును స్వహస్తపరహస్త సాహాయ్యంబున సూరిగారు తెనిఁగించెననుట విశ్వసనీయము కాని స్వప్రణీత మనంబడియు నామధేయంబై యదృష్టచరంబైన సంస్కృతభాషావేషముతోని తన గ్రంథప్రాప్య

కృతి సూత్రముల నాంధ్రీకరించెననుట యెంతమాత్రమును విస్రంభపాత్రముగాదు. ఈ బాలవ్యాకరణ పుస్తకంబు నిజంబుగా శాస్త్రిసూరుల జీవితదశలలోనే ప్రకటితమయ్యె నేని చెన్నపురీ రాజకీయకలాశాలయందు నాంధ్రోపాధ్యాయుండౌటంజేసి లౌకికజ్ఞానము మెండుగాఁగల సూరిగారు గ్రంథముద్రణాదులవలని లాభంబు నెఱింగిననిపుణుండుగాన శాస్త్రులవారిలోకములో మంచపుఁబొడుగరయై వృద్ధత్వమున నున్నారో లేరో యన్న కాలములో నచ్చొత్తించి ప్రకటించియుండవచ్చునని నాయభిప్రాయము అట్లయ్యెదేని, ప్రకృతోక్తం బయినయంశంబుననును, గ్రంథాంతమందలి యీపద్యా గంబుననును, బరస్పరవిరోధము పొసంగుననిన చో నటులన్యోన్యవ్యాఘాతము లేనియర్థ మే సూరిగారి యంతర్యామి దేవుని తాత్పర్యమైనట్టులు పద్యంబునను వివరించి యీ గ్రంథకర్తను సత్యసంధునిఁగాను సరసకీర్తి బంధునిఁగాను జేయుదముగాక!! పద్యంబు సమీపమున నెదుటఁ గనంబడుటకై తిరిగి వ్రాయంబడు. కం॥ మును మదుపజ్ఞంబగు చం॥ దనరిన వ్యాకృతిని సూత్ర తతియొక కొంతం॥ దెనిఁగించి యిది ఘటించితి॥ నన యము బాలానబోధమను భంగిఁ దగన్-॥అర్థము-మును=ముందుగాఁ మదుపజ్ఞంబగుచు న్—ఇట స్త్రీలింగమైన యుపజ్ఞాశబ్దముగాదు. ప్రకరణసందర్భమునంజేసి పుంలింగమై న యుపజ్ఞశబ్దము. "ధీరోమనీషీజ్ఞః ప్రాజ్ఞః" అనునమరకోశమున "జ్ఞః" అనఁగాఁ బండితుఁడు. సూరియని యర్థము. ఉపజ్ఞుఁడనఁగాజిన్నసూరియని యర్థము. ఈశబ్దము, ఉపగ్రహము, (చిన్నగ్రహము) ఉపనది, (చిన్ననది) ఉపాఖ్యానము, (చిన్నకథ) ఇత్యాదిశబ్దములనంటిగని దగ్గఱఁజేరి తెలిసికొనువాఁడనియు నపజ్ఞశబ్దమున కర్థము: ఉప జ్ఞుడనెడి యుపజ్ఞుడనిశిష్టరూపకము. దగ్గఱఁజేరి తెలిసికొను చిన్నసూరి యనియర్థము ఇటులుపజ్ఞశబ్దమునకుఁ జిన్నసూరియు, సమీపముననుండి తెలిసికొనువాఁడును నగునర్థము గాన "మదుపజ్ఞంబగుచున్"—నేననెడి శాస్త్రిసమీపవిద్యాగ్రాహి యైన చిన్నసూరిని గలపుకుమనని యర్థము. పెద్దపండితుఁడైన కృష్ణమూర్తిశాస్త్రుల వారియొద్దను మెల్లమెల్లఁజేరి వారికారికల సంప్రదాయాంశములను బొత్తమునను సంగ్ర హింపుటచేతను, స్వనామానుకృతను, నభయవిధంబులను దన్నును జిన్నసూరి యను కొనుటయుక్తంబుగా నున్నది; తనరిన—ఒప్పినట్టి; వ్యాకృతిని సూత్రతతి—ఇట "వ్యాకృతి"—అనఁగాఁ వ్యాకర్తకృష్ణమూర్తిగారర్థము—శాస్త్రికృష్ణమూర్తిగారని ఫలితార్థము. ఇటు, వ్యా—వ్యాకర్త లేక వ్యాకరణియని యర్థము. శబ్దశాస్త్ర లేక శాస్త్రియని ఫలితార్థము. "కృ-తి"—అనుచోటను, కృష్ణమూర్తి శబ్దములోని యాద్యంతాక్షరములు, అచ్, ముఙ్, ఇత్యాది ప్రత్యాహారములయందుం బోలె సం యుక్తములని తెలియుంగునది. శాస్త్రి కృష్ణమూర్తియని యర్థము. ఇటులు పదమున

కొక్కొక యర్థమును స్వీకరించుట లోకవ్యవహారములోనే కాక కావ్యములయందుఁ గూడఁ బ్రసిద్ధముగా నున్నది. శ్లో॥ కథాప్రసంగేన జనైరుదాహృతా । దనుస్మృతాఖండలసూనువిక్రమః॥ తవాభిధానాద్వ్యథతే నతాననః స్సుదుస్సహాన్మంత్రపదాదివోరగః॥—కిరాతార్జునీయము-౧ సర్గ:—ఈశ్లోకంబున, "తవాభిధానాత్" అనుచోటను, త—తార్క్ష్యుఁడు; న-వాసుకి యని యర్థము. "నామైకదేశే నామగ్రహణమ్" అను న్యాయంబున గ్రహింపఁబడినది యని వ్యాఖ్యానము- ఇటులు పదంబులలోని యొక్కొక యక్షరమును స్వీకరించి యా సత్పదార్థమును జేకొనినట్లే ప్రకృతంబున "వ్యా—కృ—తి" శబ్దమునకు వ్యాకర్తయగు కృష్ణమూర్తిగారనిన యర్థము సులభంబగును. కృష్ణమూర్తిశాస్త్రిగారని ఫలితార్థము- వ్యా—కృ—తిః, నీః—నాయకః, ప్రణేతేతి యావత్, యేషాంతాని సూత్రాణి; వ్యాకృతిని సూత్రాణి; ఇట వ్యా—కృ—తి—నీశబ్దము బహువ్రీహిసమాసంబున, నపుంసకలింగసూత్రశబ్దమునకు విశేషణమైనందున "హ్రస్వోనపుంసకే ప్రాతిపదికస్య" (అ ౧ పా ౨ సూ ౪౭) అను సూత్రమున వ్యాకృతినీశబ్దము హ్రస్వాంతంబయ్యె. "సేనాన్యాద్యామ్న్యాభ్యః" (అ ౭ పా ౩ సూ ౧౧౬) ఇత్యాదులందు నీశబ్దమునకు ధాత్వంశముగాఁ బ్రయోగము గలదు. "వ్యా—కృ—తి—నీః" అనుపదము— సేనా—నీః, అగ్ర—ణీః, గ్రామ—ణీః — ఇత్యాదులవంటిది. వ్యా—కృ—తి—ని సూత్రాణాం తతిః— వ్యా—కృ—తి—ని సూత్రతతిః—అనఁగాఁ గృష్ణమూర్తిశాస్త్రిగారు ప్రణేతగాఁగల సూత్రముల సముదాయమని యర్థము—అథవా— శిష్టాచ—సా ఆకృతిశ్చ వ్యాకృతిః—'ప్రాదయోగతాద్యర్థే ప్రథమయా' అనువార్తికంబున సమాసంబు. అనేక జాతిరిత్యర్థః; యత్ర హి తద్భిన్నేష్వభిన్నం ఛిన్నేష్వచ్ఛిన్నం సామాన్యభూతం సశబ్దః నేత్యాహ "ఆకృతినానసా"— అను భాష్య ప్రయోగ ప్రమాణంబునను, నిఘంట్వాది ప్రమాణంబునను, ఆకృతిశబ్దంబునకు జాతియనిన యర్థముగలదు. వ్యాకృతిం ప్రకృష్టజాతిం నయతీతి— విద్వత్త్వేన విధిత్వేన విశేషమార్గ ప్రవర్తయతీతి వ్యాకృతినీః—క్విప్ ప్రత్యయః; బ్రాహ్మణాద్యజాతి శ్రేష్ఠ ఇతి యావత్; బ్రాహ్మణజాతి శ్రేష్ఠుఁడనిన యర్థము— ఇట వ్యాకృతినీశబ్దమునకు సేనానీత్యాది శబ్దములకుఁబోలెఁ దెలుఁగున హ్రస్వంబై "వ్యాకృతిని సూత్రతతి" యని షష్ఠీ సమాసంబగు. ప్రకృష్టజాతి (బ్రాహ్మణజాతి) శ్రేష్ఠుని సూత్రసముదాయమని యర్థము. సందర్భవశంబున, కృష్ణమూర్తిశాస్త్రులు

గారు చేసిన హరికారికారూపసూత్ర సముదాయమనిన యర్థము తోఁచును. మఱియు విశిష్ట (అనేక మైనఆకృతి, జాతి)గలవారలగు అనఁగా బ్రాహ్మణులగు శ్రేష్ఠుఁడైన బహువ్రీహిసమాసపక్షము కూడ సాధువైన సాభ్యసమాసంబున సేనానిశబ్దము వోలె హ్రస్వాంతమగును. ముందుగాఁ జిన్నసూరియైన నేమ శాస్త్రులవారివద్దను జేరి తెలిసికొనువాఁడను గాఁగా నొప్పిన కృష్ణమూర్తిశాస్త్రి ప్రణీతసూత్ర సముదాయమును బాలురకు సుబోధకమగు రీతిని నింపుగంత తెనిఁగించి ప్రకటించితినని భావము. ఇట్టి విశేషార్థ మిమ్ముటకొఱకే "వ్యా—కృ—తి—ని సూత్రతతి" అని రచియించుట యందు సత్యప్రేరకుఁడైన యంతర్యామి భగవానునిచే సూరిగారి జిహ్వ బలాత్కరింపఁ బడినదని మనస్సాక్షి బోధించుచున్నది. ఒకవేళ సరసులైన చిన్నసూరిగారు బుద్ధిపూర్వకముగానే యిట్టివిశేషార్థము స్ఫురింపగా నట్టులు రచియించియుందురు. అటులే కానియెడఁ "సనరిప వ్యాకరణసూత్ర తతియొక కొంతకు" అని ధాంశ్నైలితో నిటులేల రచింపఁబడలేదు? కాఁబట్టి సత్యవాదులైన చిన్నసూరి గారెంతయు మెచ్చుకొనందగుదురు సూరిగారు హరికారికల నాంధ్రీకరించిన యీకృతి విశదంబగుంగాన బాలవ్యాకరణంబునకు హరికారికాంధ్రోక్తి యనిన బిరుదం బీయంబడు. ఇటు లాంధ్రవ్యాకరణసూత్రతతిని సంస్కృతాంధ్ర భాషలలో రచియించిన శాస్త్రిసూరులవిద్వత్త్వంబు శివకేశవుల తత్త్వంబువోలె జగంబుల జేగీయమానం బగుంగాత!

శాస్త్రిగారి నామంబుతో స్వంస్వంబున నున్న సూరిగారి నామంబు కొనియాఁడఁబడుంగాత!!

ఆర్యా॥ శ్రీకల్లూర్యన్వయ వేంకట రామకృష్ణశాస్త్రిణా రచితా । జేజీయాద్గుప్తార్థప్రకాశికా హరికారికాంధ్రోక్తేః ॥ఆర్యా॥

(గ్రంథాంతమందుఁ గృతినాయకుని నించుక స్మరించెద.)

"శ్లో॥ సదృశంచేష్టతేస్వస్యాః। ప్రకృతేర్జ్ఞానవానపి। ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కింకరిష్యతి॥"—అనునట్టి గీతావాక్యంబున బ్రకృతివశంవదుండనై "ఆత్మావైపుత్రనామాసి" అనిన శ్రుతివచనంబున విశ్రుతంబైన మామకీనవాత్సల్యపాత్రప్రథమతేజస్సారాంశం బంతర్హితంబైన సమయమ్మునందు దుర్భరంబౌ ప్రథమగర్భశోకంబున మున్నీరగు కన్నీటితో వ్రాసినపద్యంబు లనవద్యంబులై యెసంగఁగా "శ్లో॥ ఏకోరసఃకరుణఏవనిమిత్తభేదా।ద్భిన్నఃపృథక్పృథగివాశ్రయతే వివర్తా।నావర్తబుద్బుదతరంగమయాన్వికారా।నంభోయథాసలిలమేవ హి తత్సమస్తమ్॥" "శ్లో॥ విపదస్సంతునశ్శశ్వ। ద్వాసు సంకీర్త్యతేహరిః।" ఇత్యాద్యుత్తరరామచరితాదులయందలి భవభూతికవీంద్రాది వాచోయుక్తుల ప్రకారంబున రాగివిరాగిసాధారణంబౌ కరుణారసంబు గరిష్ఠంబగుటయే కాక (1)వైరాగ్య, [2]బోధో, (3)పరమశ్రీలను వర్ధిల్లంజేయునట్టి పుట్టినిల్లగుచుఁ బురుషార్థంబునకును బరమాస్పదంబగుటం జేసి యర్హంబై సందునఁ దద్రసకల్లోలమయంబులగు కతిపయపద్యంబులను మాత్రమే యీగ్రంథాంతమందుఁ బొందుపఱిచి కృతినాయకుండైన యీతని సత్కీర్తిశరీరంబు కల్పాంతస్థాయిగాఁగ నాశాసించుచు భక్తిపురస్సరంబగు నేతత్కృత సకలోపచారంబులవలని ఋణంబునుండి పరిశుద్ధుండనయ్యెదంగాక!!

కృతిపతిపద్యములు.

మ. శుభకృద్వత్సర మింతనీ కశుభమై చోద్యంబు గానుండెనీ
కభయంబీయదె? జ్యేష్ఠపుత్రిమణికిన్ జ్యేష్ఠంబయో! శుక్లప
క్షభవంబౌ నతృతీయ భానుదినమే కల్పాంతమై కానిపిం
పభవద్బాలుడు ఖేదమున్ గుదికె సుబ్రహ్మణ్య! జ్యేష్ఠాత్మజా! ౧

మ. పసుపుంబూసిన మోముదమ్మివిరిపై బత్స్యమ్ముటుంబోఁగి క్రొం
బసిబొట్టోడికగట్టి నక్రువులచిమ్ముల్ స్వీయ వాత్సల్యధీ
రసమైపొంగఁగ నాయమ్మ యపుడుక్ మాత్రుష్ఠ నీకైవనీ
రసవృద్ధాంగన నూజడింపఁగదె! సుబ్రహ్మణ్య! జ్యేష్ఠాత్మజా! ౨

మ. బహుపుత్రుల్ తుదముట్టఁబోతురను బేభ్రాంతి షిల్లీశ్వరుం
డు హామూర్ఖమానను జ్యేష్ఠపుత్రుజకీడుం జూచి దానిందపో
మహాత్ముండై తన కావహించుకొని యూగమ్రింపెక్ సెబాసంచు! శ్రీ
మహాహుండై నీపిత మేస్తితో మొలఁగు సుబ్రహ్మణ్య! ...జా! 3

మ. అనయంబంజలిఁ జేర్చి భక్తి మెయిఁ గృష్ణా! కృష్ణ! కృష్ణా! యటం
చునుమాయిముల్ గాను వేళలందు శ్రీమత్తో శోకించునవ్వేళలం
దును విష్ణుక్ స్మరియించితీవు కరివాత్సల్యుండైన యాతండుపూ ౪
జను నిమ్నుం గనుగొంపఁడాయొగద! సుబ్ర...జా!

మ. అనుమానింపక వెన్నదొంగ నననీతాంగ నిన్ను దొంగిలిం
చెనె! లోకస్థితికర్త తానట; పరిజాక్షేమం బిటుల్ నల్పునీ
యనసామందును? జారచోరులకు రాజ్యంబిచ్చినక్ సౌఖ్యజీ
వనముల్ గేస్తుల కెల్లు నిచ్చాతిరు? సుబ్ర...జా! ౫

మ. ఎవఁడో నిర్దయ దేవుఁడయ్యె! పదునాల్గేఁడుల్ వయస్సైన నై
దవఘారంబున విద్య నేర్చి నినునంతర్ధానముం జేసి మా
కపమానంబు నొసంగె నట్టి ఖలుఁడా హా! బిడ్డలం గన్న గ
ర్భవిశేషం బెఱుఁగండొ! వంధ్యుఁడొకొ! సుబ్ర...జా! ౬

మ. లలితాస్యంబు విశాలఫాలశిరము వ్రాల్గందోయి మేల్మల్లెమొ
గ్గలచాలుల్ మఱపించుపల్వరుస శ్రీకంఠస్వరంబుల్ గరాం
గుళిదీర్ఘత్వముఁ జంపకం బెనయు ముక్కుం గల్గు నిన్నున్న వా
రలు జైవాత్రుకజన్మవన్కనిరి సుబ్ర...జా! ౭

మ. చెడుమాటల్ వలుకంగ నేరవు ముఖశ్రీఁ జూడ నవ్వొల్కునె
ప్పుడు నాచార్యులయొద్ద భక్తిభయసంపూర్తిం బ్రవర్తిల్లె దీ
పుడమిం బువ్వులబంతివోలెఁ గడు సొంపుం జూపి చేదాఁటినీ
బడి సైదోడులఁ గుందఁ జేసెదవు సుబ్ర...జా! ౮

మ. తనువేసఁట్విని రోగపీడఁ జతురబ్దంబుం గళాంకూరితేం
దునిభుండై నిజమర్త్యవంశజమణీ దుర్గాప్రసాదాగ్రణీ
పునరుజ్జీవితుఁడైన నీపితకు నూరొప్పకుండ హా! నీశరీ
రఘపాతంబు పిరంగిదెబ్బగద! సుబ్ర...జా! ౯

మ. తిను నీవేళను పాలు దెచ్చు జనయిత్రిం జూచి “నేనొల్ల; నా
యనకున్ నీరసి కుంచితమ్మ? యిట దోహస్థాలిఁ జూపింపు” మం
చును రోగంబునఁ బథ్యమైనను బయస్సుం గోరి యా శంకిల్లునీ
ప్రణుత శ్రీ [illegible] యబ్రమగు సుబ్రహ్మణ్యా...జా! ౧౦

మ. జననీమంగళగౌరిదేవియుఁ గనిష్ఠభ్రాతయున్ సోదరీ
జనయుగ్మంబును గల్గుభంగకర సంసారాబ్ధిదుర్నీతిసరిం
చినవెన్కన్ సతయేండ్లకున్ స్వగృహలక్ష్మీదేవితోఁ గూడి య
బ్బనినుంగాంచఁగ దాయ యయ్యెవిధి సుబ్ర...జా! ౧౧

మ. బలురారాఘ్రుల బోరుకొల్పుయమునా భాగీరథుల్పోలెనూ
ర్మిలతాలోల భుజార్భటింగలఁగినీమేనత్తలిట్టుల్ వ్యథా
జలధిం జేరఁగ నింతనిద్ర తగునే? చాలించిలే! తేఱుపన్
వలె వీరిందలచెడ్డతాడులను సుబ్రి..జా! ౧౨

మ. కుదుముం జేతికినీయఁ బందుగని నాకుం దోడుగానుండి యీ
యిడుమల్ గూడు నరణ్యరోదన భవంబిమ్మాగతిన్ సల్పఁచుం
డెడిసీతల్లియులక్ష్మిదేవి పదుబల్ సీతమ్మశోకంబుఁ గో
ల్పడఁజేయంగల పెన్నిధీ! చనితె? సుబ్ర...జా! ౧౩

మ. దినముం శార్ఙ్గవలింగమూర్తి నశుభాద్రిచ్ఛేదివజ్రంబు నీ
జనకుం డెంతో భజింప నీవుగని మృత్స్నన్ లింగమున్ జేసికొం
చును బాల్యంబునఁ దొక్కుపల్కుల "నమస్సోమాయ" యన్నట్టి
మేల్పనసం జెప్పి సపర్య సల్పితివి సుబ్ర...జా! ౧౪

మ. సొలపోపూజల నీపఠించిన "నమస్సోమాయ" యన్వేదవా
క్యలలామంబున కుప్పులూర్యభిజనవ్యాసర్షి భీమన్నశా
స్త్రిలుగారున్ జెవియొగ్గియొక్కెడ "నమస్సోమాయ" యన్నామమా
పలయున్నీ కని ముద్దు సేకొనరె? సుబ్రి...జా!! ౧౫

. మును నీమూఁడవయేఁటిప్రాయమున నిన్ భూరిజ్వరంబేఁచ లీ
ల్లను లాలింపుచు లంఘనాహములు సల్పంజూచి నాళింజపం

ర్లను జేజేయనుచుం గ్ స్వాఖ్యానమునఁ జో నైవేద్యసత్కాలు యా
పనతో నాఁకలి కేవ ల్గిర్గితివి సుబ్రహ్మ........జా! ౧౬

మ. ప్రీతివర్షంబుఁ "గలాంపరీక్షుం గృతార్థత్వంబు చేకూర్చు; దు
ర్గతియుం దూలెడు" నన్న నమ్మికను మార్కండేయ మహానిప్రతి
ష్ఠిత మాహేశ్వరలింగమున్ సఖులతో సేవించుటల్ నీకు సు
వ్రతమై యొప్పెఁ బ్రదోషకాలముల సుబ్ర........పుజా! ౧౭

మ. అవనిన్ "శ్రీఘుపరప్రదాయి" యను విఖ్యాతిం బిసాళించు చం
ద్రవతంసుండు కృపామృతంబెసఁగ మార్కండేయ బాలుం జిరా
యువుతోఁ గాచిన లీల భక్తు దయనీయుర్ సన్ను నీశం ప్రీక
ర్మపశం బారసి మన్పఁడాయెనో కో! సుబ్రహ్మ........జా! ౧౮

మ. ఇలవైయాకరుణుల్ ఘనానుభవులోయీ! సూత్రమందర్థ మా
త్రలఘుత్వంబు సుతోత్సవంబువలె శాస్త్రజ్ఞాని కానంద బా
హుళిక ప్రాపకమంద్రు నీపిత సమోహుండై తదీయోక్తిలో
పలిపుత్రోత్సవ మెచ్చుచు న్వగచు సుబ్ర........జా! ౧౯

మ. క్షితిసాదావెలనాఁడి భూసురులలో శ్రీవేదశాస్త్రార్థ సం
గతి పూతంబగు వీరభద్రపుర విఖ్యాతాగ్రహారాజనో
న్నతకల్లూర్యభిధానవంశమును నంటందోషమా! బాలక
ల్పతరూ! వేంకటవీర సద్గురుద సుబ్రహ్మణ్య! జ్యేష్ఠాత్మజా! ౨౦

మ. రవియెండాక దివిన్ గ్రహావళిపయిన్ రాజ్యంబు చెల్లించునో!
యవదాతాంశుఁడు తారకాదయితుఁడై యానందముం బొందునో
ధ్రువుఁడున్ సప్తఋషీంద్రమండలిపయిన్ దూఁగాడునో! కీర్తిగా
రవమూర్తింగనుమంతదాఁకభువి సుబ్ర........జా! ౨౧

సోమశబ్దంబునకు నీశ్వరుండును నర్థమైనందున స్వమాతృనామం బౌ కామసోమదేవీ శబ్దంబునకుఁ గామేశ్వర సతియనియు శ్లేషార్థంబెంచి భక్తుండౌ కృతికర్త నిజనామానురూప్యంబౌ స్వదేహరుజాపారావారంబును నపారం బౌ కరుణాకటాక్షంబునఁ గంటినిఱెప్పవోలెం గాచి తరింపించిన మాతృజగన్మాతల నిద్దఱను దన్నామంబుననే యిటు స్మరించుచుండు.

క॥ ఏఖ్యాఖ్య యమాట నీకును। నాకూమిరి తల్లి కర్ధనారీశ్వర శ
క్తీ! కామేశ్వరసతి! నా।ధీ కొలుచుం గామసోమదేవ్యంబ మిమ్ముల్.

క॥ శ్రీకామసోమదేవీ। స్వీకృతవామార్ధదేహ వేంకటశాస్త్రి
శ్రీకరసోము న్నతిప్రీతి। నేకాగ్రమనంబుతోడ నే ధ్యానింతున్.

ఇది శ్రీమజ్జననీ కామసోమదేవీ కరుణాకటాక్షలబ్ధాయురారోగ్య
భాగధేయ వాగనుశాసనాదశవింశతి వ్యాకృతసంస్కృతాంధ్ర
సరస్వతీ విశేష కల్లూరి వ్యాసనామక కౌండిన్యసగోత్ర వేంకట
రామశాస్త్రి నామధేయ ప్రణీతంబైన శిష్టుకృష్ణమూర్తి
శాస్త్రి పండితవర్యోపజ్ఞ హరికారికాంధ్ర
భూత బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశి
కాఖ్యవ్యాఖ్యానంబు.



శ్రీరస్తు.

ఈక్రిందిసూత్రకారికలు శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిలవారిచే రచియింపఁబడినవి. ఆంధ్రవ్యాకరణమును గుఱించిన యీకారికలు సంస్కృతభాషలో వ్రాయఁబడఁగాఁ జిన్నసూరిచేఁ దెలిఁగింపఁబడి బాలవ్యాకరణమను పేరున వాడఁబడుచున్నవి కాని స్వయముగా సూరిచేఁ దెలుంగువ్యాకరణము రచింపఁబడలేదు. ఈయంశమునకుఁ దగిన హేతువులు గుప్తార్థప్రకాశికావ్యాఖ్యానాంతమున "కం॥ మునుదుపజ్ఞంబగుచుం దనరిన" యను సూరిగారి కందపద్యమునొద్దఁ జర్చాపూర్వకముగా వ్రాయఁబడినవి. బాలవ్యాకరణసూత్రమందలి సంఖ్య యీసంస్కృతసూత్రకారికయొద్ద వ్రాసి చూపఁబడును. ఈసూత్రసంఖ్యకు సమానమైన బాలవ్యాకరణమందలి తెలుంగుసూత్రపుసంఖ్యను జూచుకొన్న యాసూత్రార్థమును గ్రహింపఁగా నిచ్చటి హరికాసూత్రార్థము సులభము బోధపడును. కావున నీకారికలకుఁ దెలుంగర్థము వేఱ వ్రాయ నవసరములేదు. తెలుంగుసూత్రముయొక్క సంఖ్య యీకారికాసూత్రము మొదటను నింగిలీషుసంఖ్యాంకమునఁ జూపఁబడును. సూత్రములయందలి లేఖనస్ఖాలిత్యములు నాచే దిద్దఁబడి లోకోపకారార్థము ప్రకటింపఁబడుచున్నయవి. ఈసంస్కృతసూత్రంబులు ఛందోబద్ధంబులగుటం జేసి కంఠపాఠమునకు వీలైనందున విద్యార్థి యావృత్తి నేసి తెలుంగువ్యాకరణమును జిహ్వాగ్రమం దుంచుకొనవచ్చును. బాలవ్యాకరణములోని యుదాహరణము లీగ్రంథములోనివేయని యెఱుంగునది.

కల్లూరి వేంకటరామశాస్త్రి.

ఆంధ్రశబ్దచింతామణివృత్తి
హరికారికావళి
(గుప్తార్థప్రకాశికానుబంధము).



సంజ్ఞాపరిచ్ఛేదము.

శ్లో॥ శ్రీసతీస్తనశైలాగ్రవాసి ప్రత్యగ్రవారిదం
కంచనద్విజరాజాంకం కమలాశ్రితమాశ్రయే॥ ౧

శ్లో॥ శ్రీమత్కదంబవర్యః స్థిరలసదైశ్వర్యయుక్చిరంజయతు
ఇన గాలగోత్రధర్మస్ఫురితశ్రీకాళహస్తినగరీశః॥ ౨

శ్లో॥ శ్రీమద్వరదామరకులధామావరరామ సూక్తితస్సోహం
సుమతిర్వృత్తిం నాన్నవసూత్రాణాం కృష్ణమూర్తిరిహకుర్వే 3

శ్లో॥ అతులామత్కృతిస్సేయ మభ్రాంతవినుతాకృతిః।
దిగంతవ్యాపినీజ్యోత్స్నా ధినోతురసికావళిం। ౪

శ్లో॥ మాత్సర్యమలినవృత్తి నుత్సార్యమదీయకృతిరియంజ్యోత్స్నా
కోకానివ సవివేకాన్ లోకానిహరంజయతుచకోరాన్వా॥ ౫

శ్లో॥ జయతి సకలవిద్యాజన్మభూమిర్జగత్యాం
జనితసరసచేతస్సంప్రతోషాద్యభాషా
తదనుసరణలీలాదత్తపీయూషమసీషా
తరళయతిచకోర్షంతావదేవాంధ్రభాషా॥ ౬

శ్లో॥ శ్రీరామాయణభారతాది వచనోదారార్థ వల్మీకభూ
పారాశర్యముఖాన్ ప్రణమ్య కవితాధారానిదానీంతనాన్॥।

ధీరా నంతరమిత్రమాత్రపదవీహూనానతీవాద రా ౬
దారాధ్యప్రకృతార్థ సార్థపుటనాచానాయుసమ్యగ్యతే॥ ౭

శ్లో॥ యేకేచనప్రకృతిమత్సరిణో మనీయ
గ్రంథం సదర్థమపిసంప్రతి దూషయంతి
బుద్ధ్వాపిస్వాత్త్వవచిత్రిస్థితిమాత్మజంత
స్తేపీహభూరికవితుల్యతే యమాప్రణమ్యాః॥ ౮

శ్లో॥ శ్రీయామహానామతేస్సుత్రిశస్త్రుఘ్నభరతార్కజైః
విభీషణాంగదశ్రేష్ఠైస్సహితం రామమాశ్రయే॥ ౯

శ్లో॥ శిష్టకులకలశజలనిధిశీతకరః కృష్ణమూర్తిం సంఖ్యావాన్
షడ్దర్శనీస్వతంత్ర స్తనోతి హరికారికాపఞ్చింన్నత్తిం॥ ౧౦

శ్లో॥ (7) తాంవ్యదంత్యభేదేన చవౌతు విక్రుతౌద్విధా
(8) ఇతీదె దేద్వయ యుతౌ తాలవ్యౌతౌనచాస్యతే॥ ౧౧

శ్లో॥ (9) ఆదాదుదూ దోదోదాద్గా దంత్యావేవా (10) త్రకేచన
వదంతి తత్త్వంబహుషు।సమేచంతోపధాచజో॥ ౧౨

శ్లో॥ నతదస్మన్మతాహూఢం ।తదభావేపిసంగతేః
కేచిద్రాజ్ఞోపి సర్వత్ర । నతచ్ఛేష్టమసంగతేః॥ ౧౩

శ్లో॥ (12) ప్రథమాశైశట్టియొక్క వ్యతిరిక్తం విభక్తంయః
ఆశీరాద్యర్థమొనుతా వృత్తమొకవచాంపిచ॥ ౧౪

శ్లో॥ అతీశద్ధర్మాత్రర్యర్థ ప్రథమైకనచాంస్యాపి
శత్రానంతార్యామునుచేదా।ద్యర్థాస్తాస్వాపి (తాను) నేస్యాపి (వేను)౧౫

శ్లో॥ దేశ్యైవాద్యాసచైవాన్యైప్రజాతప్రకృతయః స్మృతాః
(13)శభాస్త్రవతిరిక్తాస్తుశబ్దావిద్భిరుదీరితాః ౧౬

(14) హ్రస్వాత్పరః ఖండబిందుః పూర్ణబిందుర్విభాషయా।
(15) దీర్ఘాదు పరిపూర్ణానుస్వార స్స్యాధ్యోనచక్వచిత్ ౧౭
(16) సమేత రేషుశబ్దేషు వైకృతేషు ప్రదృశ్యతే॥
అనుస్వారస్తు పరుషాత్ సరళాదపిపూర్వభాక్ ౧౮
(17) వుపూవో వోయకారాద్యానసంత్యే వాత్రకుత్రచిత్।
శబ్దా అవోఢృవోఢవ్యా నాద్యా యూం వోవుపూముఖాః ౧౯
(18) ద్విధాంతస్థాభవం త్యత్రలఘుర్వోక్ లఘువోమతాః।
(19)తత్సమా(20)తద్భవా(21)దేశ్యా(22)గ్రామ్యా చేయంచతుర్విధా
(23) గ్రామ్యాపి గ్రాహ్యతాంయాతి। యద్యార్యవ్యవహారభాక్

ఇతిసంజ్ఞా పరిచ్ఛేదః

—సంధిపరిచ్ఛేదము—

(1) అచ్యుతస్సంధి (2) రాద్యాన్యవిభక్తేశ్శతృచోస్తువా ౨౧
(3) ప్రాణాత్పరస్య ప్రాణస్య సంధ్యభావే యడాగమః! (4)
అతస్సంధిస్తు బహుళం (5) కిమాదీత్తో విభాషయా॥ ౨౨
(7) మధ్యక్రియేతస్సంధిస్స్యాత్।(8) క్త్వార్థేతో నైవసర్వదా।
(9)దుర్తపక్రృతి కానాంతు సంధిర్నేఽకాదికాస్వినా॥ ౨౩
(10) భవేచ్చ ప్రాయ శస్సంధిః ప్రాణస్యామ్రేడితేపరే।
(11) అనంద్వవర్గతే సంధిరపదాది స్వరేప్యచః॥ ౨౪
(12)నిమునదుకదుచిఱుకుఱుగత। డటయోః ప్రాణేపరేతుటాద్వాస్తః।

(13) గసడదవాః పరుషాణాం। పరతః ప్రథమాంతతస్తు బహుళం స్యుః॥
[14] వైకృతేభ్యస్సాంస్కృతిక పరుషాణాం న తే మతాః।
[15] ద్వంద్వే పదోపరిస్థానాం। పరుషాణాం భవంత్యమీ॥ ౧౬
[16] ద్రుతప్రకృతికాద్యాంతి। పరుషా స్సరళాత్మతాం
వాదేశసరళాద్యస్య ద్రుత స్సంశ్లేషబిందుభాక్॥ ౧౭
(18) వా స్యాత్తాం లోపసంశ్లేషౌ। ద్రుతస్య సరళే స్థిరే।
[19] వర్గయుక్సరళేషు స్యాత్పూర్ణబిందుః ద్రుతతః క్వచిత్॥ ౧౮
[20] లోపో బహుళమంతే స్యాద్ద్రుతాచ్చో పి ద్రుతస్య వా।
[21] శృంగారభూషణ మతే ద్రుతాదపి పరో ద్రుతః॥ ౧౯
[22] శబ్దాద్య హ్రస్వతో నార్ధబిందులోపో ద్రుతస్య చ।
(23) వినేకాంటా వస్మదాత్మ ద్రుత స్సంశ్లేషభాక్చ న॥ ౨౦
[24] ద్రుతలోపస్సమాసేషు। (25) స్త్రీసమానాము తాంతునుక్॥
పుంప్వోశ్చ పరుషే తద్వత్సరళే చో పరిస్థితే॥ ౨౧
సోయం క్వచిత్ స్థిరేపి స్యాన్న స్యాన్న లుగడాదిషు।
[26] సేషు (సమాసేషు) ద్రుతస్య న స్వం (28) టుగచ్యుతః కర్మ
ధారయే॥ ౨౨

(29) తత్ర పేర్వాది శబ్దానాముచ్యయం స్యాద్విభాషయా।
[30] ఆఛారుగపి వేదాదౌ (31) రుచ్ఛాత స్తత్ర తత్సమే॥ ౨౩
([illegible]) పుంపూస్యాతాంచ మోంత్ర। (27) నుగ్లుప్త ద్రుతల ద్రాలుషు।
(33) తద్ధర్మభేదకస్యోతో। భవేద చినుగాగమః॥ ౨౪
(34) నుగోత్తర చిషష్ఠీస। [35] ఉదంత స్త్రీసమస్య చ।
పుంప్వోరపి గుణార్థస్యాదంత స్యాపిత నేపరే॥

63ప్రాతాద్యాద్యాచ్ఛ రేవర్ణాలుప్యాంతే బహుళంతుసే[సమాపే]
[37] పరుషేలుప్త శేషస్య భవేదపి నుగాగమః॥ ౨౭
(38) ఆద్య శేషస్యక్రొత్తస్య। నుగ్ద్వేపరహాలః క్వచిత్
(39)కేషాంచిత్కే షుచిన్నుక్చ॥ లోపోద్విత్వంచదృశ్యతే॥ ౨౮
(40) భవత్యామ్రేడితపరే కడాదా ప్రథమాదచః॥
సర్వేషా మపివర్ణానా। మదంతంటద్వయంయుతం॥ ౨౯
॥[41] విభక్తిలోపో బహుళం॥ పరే త్వామ్రేడితే భవేత్।
[42] యథాప్రియోగంగాప్రిహ్యస్స్యస్తుత్తుముర్వాదయోబుధైః
[43] సమాస ఇచ్ఛేతత్రోఽవలనా నాంసతాంమతం।
[44] అలిగంద్వింద్వేందుషుస్యా దెందోర్క్నైవేతికేచన॥ 3౦
[45] అతస్తు బహుళంలోపో। వృత్తావద్యవిశబ్దయోః।
(46) వాలోపఃపూర్ణబిందుశ్చ। పడ్వాదిషుప రేషుమోః॥ 3౧
॥[47]మోర్మధ్యమస్యలోపోవా।పఠయోర్హాల్వీరామయోః।
[48]వాస్యాల్లోపస్తుసర్వత్రి। వ్యతిరేకస్తు మధ్యమోః॥ 3౨
[49] ఆమ్రేడితేపరే మధ్య ముడుజ్లోపోవిభాషితః॥ ॥
[50] విసర్గలోపో నుకృతా [51] వోన్నమోత్రోభవేత్తువా
అన్యత్రాప్యేతదిష్టంస్యా దితికేచిద్బభాషిరే।
[52] ద్వేహాలోంత్యస్యానుకృతౌ(53)మోహామాదేర్ద్వయంతువా
(54) ఉతోనామ్న ఇతౌవుగ్వా(55) క్యాంతేసంధిర్నదోషభాక్

ఇదిసంధిప్రికరణమ్॥

ఆ ధ త త్స మ ప రి చ్ఛేదః



(1) డుమూవులూచ ప్రథమా॥ (2) నుద్వితీయాతతఃపరా
(3) చేతతోడా (4)కొఅకుకైచ। చతుర్థీత్వథ (5) పంచమీ॥
కంటెపలన పట్టీతి। (6) షష్ఠీలోపలయొక్కకు॥ ౩౬
॥(7) సప్తమీనాందు;(8)నుక్తాదేః॥ (9) షట్టియొక్కకయీన్వినా
(10) చేత లోపల తోడానాం శేష ఆద్యక్షురస్యవా॥ ౩౭
(11) డు రేకపచనేమురు్వ। స్తథానశ్చాథవాచకః।
(12) లుబహూనాం [13] తదితరే సర్వేచోభయవాచినః॥
(14) ఓస్యాదామంత్రణేతస్య (15) యిక్సిగ్రిక్చార్థభేదతః॥
(16) మైత్ర్యాంచరిక్సికాజ్ఞేయా। వేషాందీర్ఘోపి దృశ్యతే॥ ౩౮
స్వాతంత్ర్యేణప్రయోగోఽస్యాత్రచిత్కవి సమ్మతేః!
స్త్రీతిర్యగ్జడభిన్నాస్తద్భేదకామహదాహ్వయాః॥ ౩౦
(18) మితాౖదిక్లీబమహతాం। పుంలింగసమతాతువా
మిత్రం పరిధానం శరణం పాత్రమిత్యాదితద్గణః॥ ౪౧
(19) జిద్బిందుపూర్వో(20)డుమంత।సంజ్ఞో డుజ్ప్రకృతిర్మతః ।
(21) పుల్లింగస్యమహద్వాచినామ్నాంత్యస్యాతఉద్భవేత్ ॥ ౪౨
(22)పుల్లింగాన్మహతో డుజ్ స్యాత్ ।(23)నుమంతస్యనిగాగమః।
ద్వితీయా ద్యేకవచనే। సర్వత్రాపి విభాషయా॥ ౪౩
(24) సత్రైలింగ డుమంతస్యా నుదతంస్యతునిత్యతః॥
ఆర్యా॥(25) యస్తుడుమంతస్యోపరి।నుస్సంఘటితస్తదుత్వమిత్వం॥
స్యాత్ ॥

[26] ఉతఇత్వంస్యాదేః పర। భాజాంకునువు క్రియావిభక్తీనాం
(27) ఈధాతుయుష్మదర్థేభ్య స్తాసామోర్నేత్వమిష్యతే॥ ౪౫
(28) కువర్ణకేనగోరుచ్చ। (29) తయోరం దానుగాగమః
(30) వ్రమ్యోరాగమయోరందా నుగ్భవేత్తు విభాషయా॥ ౪౬.
(31) బహుతాయాం ద్వితీయాదివిభక్తీనాం లడాగమః।
(32) సంబుద్ధ్యంతపదాంతోతోద్వా(33) తస్యేతశ్చదీర్ఘతా॥ ౪౭
(34) లోపోవా సంబుద్ధిడుజః। కృతో త్సంస్కృతనామతః।
(35) నైసర్గికోదంత నామ్నా వాద్యాయాం తస్యతూఃప్లుతః౪౮
(36) సంబోధనేస్యాదే కాన్యవచనే త్వారగాగమః।
(37) ఆరశ్మధ్యమయోగేవా(38)దంతదీర్ఘాద్యలోపధాత్॥ ౪౯
పరస్యమహాతో లస్యవిభక్తే రేఫఇష్యతే।
(39) అదంతానా మమహాతాంక్లీబానాంచ మువర్ణకః॥ ౫౦
(40) తేషాంమ్వన్యవిభక్తౌముక్త (41) స్యమోః కార్యమిష్యతే।
(42) మోర్మద్విత్వంపూర్ణబిందు।పూర్వోర్వాబుర్వావిభాషయా॥౫౧
(43) ముగాగమస్య లోపస్స్యాల్లులయోర్నే చకుత్రచిత్।
తత్పూర్వస్వర దీర్ఘేణ సహావైభాషికోమతః॥ ౫౨
(44) శ్లో॥ రైగ్లావుగ్యంతనామభ్యః ప్రథమైకం తులోపభాక్
(45) బహుష్విదుద్వ(46)కృత్వామిదంతోపోత్తమఇత్తథా ౫౩
(47) నోపోత్తమే ద్రుద్రలడో షధేష్వపినవాదిషు।
(48) గవోకారాంతశబ్దానాం। సర్వతాఒపి వువర్ణకః॥ ౫౪
(49) విభక్తౌ వుగ్వ్యభిన్నాయాం।గోర్నిత్వంబహుళంతువాం।
(50) ఉకారాంతాత్తు బహుగం। మహాతస్స్యాద్వువర్ణకః ౫౫

(51) అపిప్రసూం వినాక్రూమస్య వస్యాత్ర ప్రయోగతః
రంతశబ్దస్యతు స్త్రీవద్భావోత్వం చభవేత్తథా॥ ౫౬
(53) విధాతృ ధాతృసవితృ నేతృదాతృ మహాత్సనా।
[54]హ్రస్వోనామాంత్యదీర్ఘస్య।(55)భవేన్నైకాతురస్యసః॥ ౫౭
(56) వృద్ధాదేర్వాడుజోలోపో (57(బహుళంమోర్వాధాదిషు ।
(58) స్త్రీలింగప్రథమైకస్య । లోప (59)ఏకబహుత్వయోః॥ ౫౮
ప్రయోగోదేవసురయోః క్రమాదాదిత్యవాచినోః
(60) సురోనిత్యంవాసురః। స్త్రీసమస్సంస్కృతసేనతు॥ ౫౯
(61)దూతాదౌబహుళంస్త్రీత్వం।(62)భువోజాయత్తదిష్యతే।
(63) నావేతినౌపదస్య స్యాద్భ్యాభతౌల్యంకేచిదూచిరే॥ ౬౦
(64) ఓత్వంవాస్యాచ్ఛరైగ్లావో (65) రైకారస్త్రీ సదృగ్భవేత్।
(66) భిక్షాద యోభజంత్యత్ర బహుళంక్లీబ తుల్యతాం॥ ౬౧
కందరానాసికా దంష్ట్రాగ్రీవోల్కా పాదుకావిధా ।
ఇత్యాదయస్తు భిక్షాద్యాజ్ఞేయాస్తత్ర ప్రయోగతః ౬౨

ఇతఃపరం హలంతాః॥

---

(67)హలంతం ప్రథమైకాంత తుల్యం నామాత్రకథ్యతే ।
(68) ఏషాము గాగమోద్విత్వం । భవేదంత్యహలస్సమం॥ ౬౩
(69) దీర్ఘాత్పరస్య తుహలోబహుళం ద్విత్వమిష్యతే ।
(70) ద్విత్వేణైకాంత సదృశం । నావస్యాన్మతుబాదికం॥ ౬౪
(71) తదీయాంత్యమలోపస్స్యా (72) ల్లోపోనస్యాన్మదాదిపో॥

(73) ఋత్విగాద్యా ఆమంతేన షద్భశాస్స్యు ర్విభాషయా॥ ౬౫
(74) కేచిన్మహాత్త్వే మతుపస్త స్యానాదేశమూచిరే।
(75 స్త్రీ)త్వంస్యాత్పుష్కరాదే(76)ర్బ్రహ్మణో మహతస్తథా॥ ౬౬
(77) పుంసస్తథాత్మే మన్నాంతమర్త్య సంజ్ఞాసుతద్బహు।
(78) రాజశబ్దస్స్వార్థపరో । మహాత్త్వే రాజురూపభాక్॥ ౬౭
(79) ఇంద్రజిజ్జగతో స్తస్యలోప ఇష్టో విభాషయా ।
80) సాంతాంతసస్యలోపో(81)థద్వితీ య్యైకాంతతుల్యతా॥ ౬౮
సాంతానాం మహతాం వాస్యాదంత్యలోపో పివాభవేత్
(82) నిత్యంసలోపస్త్రీత్వంచ వేధసోథపురోధసః॥ ౬౯
స్యాతాంతేవా [83) సకారస్య ద్విత్వంవామనఆదిషు।
84జాయత్తద్వ్యహ్నాదో రూపం కతిచిత్కవయో వదన్॥ ౭౦
(85) స్త్రీలింగాస్స్వస్వని యత స్త్రీప్రత్యయ సమన్వితాః ।
(86)క్లీబానాంతుమహత్యన్య స్త్రీలింగానాం విశేషణే॥ ౭౧
(87) భవచ్ఛత్రాదయో నాత్రిప్రయోగ సరణౌమతాః॥

ఇతితత్సమప్రకరణం॥

అథాచ్ఛికప్రకరణం॥

శ్లో॥ (1) తత్సమేతరభాషే యమచ్ఛేతికవయోవదన్॥ ౧
(2) స్త్రీసమాఃప్రాయశః క్లీబసమాఃశబ్దాస్స్యు రాచ్ఛికాః॥
(3) ఆద్యప్రకృతి తుల్యాస్స్యుబల్లిదాద్యా (4) మగాదయః।
మహాంతఃకించకైరాద్యాఢు జాతో నోత్వగామినః॥ ౨

(5) పగతాదేర్బహుషులోపో (6) డుమంతేషు కేషుచిత్ ।
తద్వత్త్రత్వా క్వార్ణబిందుపూర్వకోడశ్చదృశ్యతే॥ 3
(7) కాప్రత్యయాద్బహుషులో । రౌతులఘ్వల ఘూతయోః
లఘోరాదా బిందుపూర్వడకారఃకవిసమ్మతః॥ ౪
ఆర్యా॥(8) ర్రేప్రభృతిబహువచనతః ప్రాగ్డు(9)ఙ్యాఙ్తోస్తుసోరువర్ణ
స్స్యాత్
(10) ఆల్వాదేర్బహులోపో బింద్వాదిడశ్చపూర్వలోర్భవతి ౫
(11) చెయువోస్స్యాదలఘుర్లో బహుత్వస్యవిభాషయా॥
(12) డలయోష్టరయోర్లో పోబహుష్వోర్బహుళంమతః॥ ౬
సమయోః కోటిపిప్పల్యోరే తత్కార్యంచదృశ్యతే।
(13) అయుక్తానా ముదంతానాం డలరాంబహుళం భవేత్।
అలఘులోత్రిచబహువచనేపరతఃస్థితే॥ ౭
[14] డతోరలఘులోపనిత్యం బహుశ్లిష్టాద్విరుక్తయోః।
(15) సంయోగేఖండఖం(బిందుః)పూర్ణంసర్వత్రైకపదేభవేత్॥
(16) సలలో (లకారసహితలుకారస్యల్లు) ర్బహుష్వోవ
విభక్తికగతస్యచ।
డువర్ణఃపూర్ణబిందుస్తు। దాదౌచబహుళంభవేత్॥ ౯
(17) క్వదిన్నామశ్లిష్టబహుః సమంబహు యుతంముహుః
(18) కలనుప్రభృతేనుః కుజ్ఝవేన్నిత్యం బహుష్వయం॥ ౧౦
(19) గుజ్రేనుగోనునో (20) లోపశ్చేన్వాదేర్నో బహ్వాదితే
(21) రేయ్యాద్యంత్యాక్షరస్యాపి। లోపోబహుషు నేష్యతే॥ ౧౧
(22) బహుష్వావుపరిభృత్యంత్యాక్షర లోపోవిభాషయా

(23) ఏత్వం నామాంతవృత్తస్య బహుళంస్యాదియస్యచ॥ ౧౨
ఇయే కేచిదిలోపంతు। వదంతినహిమేమతం।
ఏతత్తుముత్తియపదే। దృశ్యతేకవిసమ్మతేః॥ ౧౩

ఇతఃపరం సర్వనామాని॥

అథసర్వనామప్రకరణం

శ్లో॥ (24) వికృతౌసర్వనామాన్యన్నీన్ని కొన్ని న్ని పెక్కు—ఘు।
పల్వయే(పలు—అ—ఈ—ఏ) నీనామనతా। తద్వత్సంఖ్యార్థకాలపి॥ ౧౩
అన్యాదిషట్చమహతి। సంఖ్యాద్యాద్యాబహుత్వగాః।
అమహత్యేకవచనా న్యాదయస్సర్వతస్సమాః॥ ౧౪
(25) సంఖ్యావాచకశబ్దస్య పూరణార్థేనగాగమః।
(26) మహత్యామహతోవాస్యాత్సర్వనామక్రియాబహు। ౧౬
అత్రవాశబ్దఇవార్థకః॥ బహు బహువచన మిత్యర్థః॥
(27) అసంయుక్తాపదాద్యస్య గస్యవస్స్యాద్విభాషయా॥ ౧౭

ఇతిసర్వనామప్రకరణం॥

అథోపవిభక్తిప్రకరణం

---

(28) విభక్తౌతునిమిత్తేయో। స్స్యురాదేశాగమాః కృతాః।
ఇటిలితి వ్యవహృతావర్ణాజౌపవిభక్తికాః॥

(29) ఏతేమాద్యేకవచనే ప్రాయోనామసు కేషుచిత్ ౧౮
అవదన్నత్ర కతిచిదమినోపవిభక్తికాః॥
ఇతినాస్మన్మతారూఢం। లక్ష్యలక్ష్మవిరోధతః। ౧౯
[30] ఊర్వ్యాదేరిత్వ [31] మధటి। రంత్యాదేశోంతిమాగమః
పర్యాయేచణ కేషాంచి దుభయం బహుళంభవేత్॥ ౨౦
[32] హ్రస్వాదుపరి లేః పూర్ణో బిందుః ప్రాగ్బహుళంబవేత్
[33] పదాద్యహ్రస్వాదుపరి లేః ప్రాఙ్నిత్యం సఇష్యతే॥ ౨౧
(34) అంతాగమస్తిరట్ట్వా (అట్టు) దే। రేఫపకోపిలోపభాక్॥
(35) విభక్త్యోపరతో గోయి ప్రభృతేరతిమోపితిః॥ ౨౨
(36) ఆర్యాటితో ర్యత్వముతో (37) త్వం! టాపోరష్టిక్రిందు
మీందుముందూనాం।
(38) బహుళమదోపవిభక్తికసప్తమ్యాశ్చాపితత్తృతీయాయాః ౨౩

ఇత్యాచ్ఛికప్రకరణం

అథకారకప్రకరణం

శ్లో॥ (1) ప్రథమానామసంబోధనోక్తార్థేష్వ (2) థకర్మణి।
ద్వితీయాస్యా (3) త్కర్తరిచ। కరణేచేతవర్ణకః॥ ౧
(4॥ హేత్వర్థేకరణార్థేచ బహుళం చేతవర్ణకః।
గ్రహ్యాదియోగ జన్యాయాః। పంచమ్యాశ్చైవమిష్యతే॥ ౨
(5) టానసహార్థే కరణే తోడస్తుల్యార్థయుజ్యపి।
(6) ప్రాయస్తోడో వచ్యముఖ్యకర్మణాస్యాచ్చ కుస్తథా॥ ౩

(7) ఆఖ్యాతురుపయోగార్థే తోడవర్ణశ ఇష్యతే।
(8) సంప్రదానేచతుర్థీస్యా (9) దపాయోభవనంభయం॥ ౪
ప్రమాదగ్రహణత్రాణ। విరామాంతర్ధివారణం।
పరాజయోజుగుప్సాచ యతస్స్యాద్వలనస్తతః॥ ౫
దృశ్యతేకుత్రచిత్షష్ఠీ చతుర్థీస్థానసంగతా।
భవేదస్యాస్తుపంచమ్యాష్షష్ఠీ। చావ్యత్రకుత్రచిత్॥
(10) ఉండిశబ్దోనుప్రయుక్తో వలన స్యక్వచిన్మతః
(11) ఉండాద్వితీయాస్తమ్యా। ప్రాయికేవలనస్యతు॥ ౬
(12) కంటెన్యార్థాదియోగోత్థపంచమ్యా (13) జసిపోపినః॥
నిర్ధారా 14) హేతుగుణ క్రియయోః షట్ఠిరిష్యతే। ౭

(15) శేషేపి షష్ఠ్యాయుక్తో- (16) నిర్ధారణేలోపలోభవేత్।
(17) షష్ఠమ్యాధారస్య (18) జడో దంతస్యచనవర్ణకః। ౯
(19) భేద్యవద్భేదకస్యాపి। లింగసంఖ్యా విభక్తయః।
(20) బహుళం స్త్రీసమమ్వాంత । భేదకే బహుత్రైకతా॥ ౧౦
(21) అపరస్యా విభక్తేః స్యాద్విభక్తి రపరాక్వచిత్। -
(22) జడాత్తృతీయాస ప్తమ్యోర్ద్వితీయా బహుళంభవేత్
(23) నడజ్జడాజో (24) బహుళం । ద్వితీయా యాన్యదాదమా।
(25) కాల్యాధనోస్తుప్రథమా। ప్రాయికత్వేనదృశ్యతే। ౧౧
(26) యత్సర్వనామసంఖ్యాభి ధానతద్భేద్యసంగతే।
ప్రాగుక్తం తద్ద్వితీయాదేః ప్రథమాబహుళంభవేత్॥ ౧౨
(72) క్వచిత్షష్ఠీభేదకస్య ప్రథమాస్యాద్వినాషయా।

(28) భవత్యర్థవ్యవహితభేదకస్యాపి సాభవేత్॥ ౧3

(29) విశేషణస్యాసన్నస్య భవత్యర్థో భవత్యయః।
తతః ప్రాగ్భేదకానాం స్యాద్బహుళంచానుషంగవాన్ ౧౪

[30] అయేరను ప్రయోగస్యాభావేంత్యస్య సముచ్చయః।
విశేషణస్య సర్వేషామపి వోపరివాభవేత్॥ ౧౫

(31] విశేషణానాం సర్వేషాంధాతుజన్యవిశేషణే।
వ్యవధాయకతాంప్రాప్తేను ప్రయుక్తో భవేదయః॥ ౧౬

ప్రబంధౄణాం ప్రబంధేషు ప్రయోగసరణిః పరం॥
విచిత్రా దృశ్యతే తత్రాద్యసమ్మతిం పరిశీలయేత్॥ ౧౭

(32) భావార్థకాదిసంబంధే ప్రథమా కర్తురిష్యతే॥

(33) యుష్మదస్మద్భేదకానాం సుసంతానాంపునూరుమూ। ౧౮
అంతాగమా ప్రాయశః స్తః క్రమాదేకబహుత్వయోః।
34] పునరుమ్వాగమేషు ప్రాగుత్వమత్వమిహేష్యతే॥ ౧౯

(35) దానాదేశోదిశబ్దస్యపున్వోస్సంబోధ నేపిచ।
(36) బల్యన్యయుష్మదస్మద్విధేయే ష్వతోఽత్ర రోత్తరం ౨౦

(37) కతిచిత్స్వంతరే నైకవాక్యే సర్వపదాన్యపి।
ప్రయోజ్యాసక్రమాపేక్షాంవిన్నైవేతి జగుర్బుధాః ౨౧

ఇతి కారకప్రకరణము॥

అథసమాస ప్రకరణము.

---

(1) ఏకపద్యంసమాసస్స్యాత్సమర్థపదసంగతం
(2) సాంస్కృతికమిశ్రాచ్ఛికాఖ్యాభిస్త్రివిధోమతః॥ ౧
[3] ప్రాయస్తత్పురుషాదీనాం సంస్కృతోక్తం హిలక్షణం।
(5) ముగంతసర్వనామాయే స్త్రీసదృగ్ధాతుభేదకైః।
సపూర్వపదకః కర్మధారయో హ్యత్రదృశ్యతే।
[6] క్వచిత్ స్త్రీసమసంబద్ధో బహువ్రీహిశ్చదృశ్యతే॥ 3
(7) ప్రాయఆచ్ఛికశబ్దేనస్త్రీసమోద్వంద్వఇష్యతే।
(8) సమస్యంత సర్వశబ్దాస్సంబంధేతు తదాసహ॥ ౪
(9) విభక్తేస్తుతీవష్ఠాయాం। ధాతుజన్యవిశేషణాత్।
తచ్ఛబ్దానుప్రయోగ (10) స్తస్యాట్టిర్వాసర్వతస్తథా॥ ౫
(11 పదేపరేయుష్మదస్మదాత్మార్థానాం డుగత్రవా।
(12) నల్లాదినాంగుణానాం నిగ్బహుళంకర్మధారయే ౬
(13) ద్విరుక్తహలిదీర్ఘస్య హ్రస్వస్స్యాదాచ్ఛికస్యతు॥
(14) బహుళంద్వేసర్వనామాయే రసంయోగినోహలః॥ ౭
(15)ఉక్తత్రయాత్కృతప్రహస్యాచ్చోటోప్రాగ్నస్వోచ్చతద్వదోః
(16) పోలోభలేదుత్తరస్యచోటు శబ్దస్యటస్యవా॥ ౮
(17) ఉత్తరస్మింత్సమానాధికరణేతుపచేదుజః!
మూండుశబ్దస్యలోపస్స్యాత్ । హలోద్విత్వంతథోపరి॥ ౯
(18)ద్విగోస్స్యాదేకవచనం। ప్రయోమిశ్రస్యనైవతత్।
19) క్వచిత్తేష్షు కనుమ్వాదినామ్వాదిగతహః పపజ్॥ ౧౦
(20) యథాప్రయోగం విజ్ఞేయాః। కవ్వడ్యాద్యాస్సతాంమతే।

(21) ల దర్థకామ్రేడితస్యభవేతామాయ్యయాచవా॥ ౧౧

(22) బహువ్రీహౌ సమాసాంతకార్యమప్యత్రదృశ్యతే।

(23) బహువ్రీహౌస్త్రియామర్థేమేనోర్హ్యో డిస్తులోపరి॥ ౧౨

[24] ద్వంద్వేభవేద్ధృకారస్యాన్యతరస్యాంరవర్ణకః

(25) సమాసస్యవిభక్తేస్స్యా ల్లోపోసస్యాల్లటస్తథా॥ ౧3

(26) ప్రాధాన్యస్యవివక్షయాం కర్మాదీనాంతుధాతుజాః।

సమస్యంతే భేదకాస్తైః కర్తృవత్కవిసమ్మతేః॥ ౧౪

(కర్త్రాతుల్యం కర్తృవత్ ॥)

ఇతిసమాసప్రకరణం.

తద్ధితప్రక్రియా.

శ్లో॥ (1) త్వార్థేతనో (2) త్రతుస్యాద్వి శేషో వ్యోత్సర్గబాధకః।

(3) చిన్నాది భ్యోఽక్కిశ్చస్య (4) దుత్వస్యాత్వంతికేపరే॥ ౧

(5) నల్లాదిభ్యోగుణేభ్యోనః। (6) పేర్వాదిభ్యఇమిర్భవేత్।

[7] ఇకవర్ణోగ్గలాదిభ్య (8) మగటిమ్యాదయస్తథా॥ ౨

(9) చిఱుతాదేరుకస్స్వార్థే (10) రమరాదేరికస్తథా।

(11) పుంస్త్వేకా కాత్తియ, స్త్రీత్వ అటాదేర్మతుబర్థకః॥ 3

(12) కాకత్తియకకారస్య కుత్రచిద్లోపిదృశ్యతే।

(13) [illegible] [14] [illegible] ౪

(15) ఈ స్యాదటమటాదిభ్యః। పుంస్త్వేతుమతుబర్థకః

(16) స్వార్థే కేషాంచిదేషో (17) రిజ్లాలాదేర్మతుబర్థకః॥ ౫
(18) ఇవర్ణకఒయూరాదేర్మతుబర్థే
(19) తవర్ణకః। వాచ్యాయూంతు స్త్రీయూంతస్మిన్నిష్య తేకులవాచినః॥ ౬
(20) కుత్రచిద్ద్విశ్యతేచైత్వం। పరేతే (21) యువతిర్విటీ।
రజస్వలాగుబ్బెతమిం। డతముట్టుతచక్రమాత్॥ ౭
(22) బహ్వాంతేభ్యోవగాదిభ్యః। స్త్రీయూమాండిర్మతౌమతః।
(23) ఆపుం (24) సిండిస్తుముక్త్వాదేరభావద్యోతకస్థితః॥ ౮
(25) మానార్థాదెండు రేకత్వే। [26] లేలోకపఎండువర్ణకె
(27) దఘ్నార్థేబంటికొలందు। (28) అర్థభేదేషుచాపరే॥ ౯

ఇతితద్ధితప్రక్రియా.

అథక్రియాప్రకరణం.

శ్లో॥ (1) ధాతోః [2] ర్లడ్వర్తమానేస్యా [3] ద్భూతేలిడ్ [4 ల్భృట్చభావిని।
(5) తద్ధర్మ్యాదిషు లే [6] డాశీశ్యాపసంప్రార్థనేవిధౌ॥ ౧
లోట్స్యా [7] ల్లజ్ వ్యతిరేకేస్యాల్లకారాఅత్రపణ్మతాః।
(8) ప్రత్యేకంలాంఖు జురి వు రు। ను ముఙాస్వర్థధార్వహారితం॥ ౨
(8) ద్వాద్వాకర్మాచ్చప్రథమ। మధ్యమోత్తమ సంజ్ఞికాః।
(10) రుమూతత్రిబహుత్వోక్తా వితరేత్వేకత్వోక్తితః॥ ౩
(11) ప్రథమాద్యానామయుష్మ। దస్మదర్థేషు తేత్రయః।
(12) డుక్రోర్గువూ అమహాతి ఢిపీ ఉన్నానుబంధతః॥ ౪

(13) నఙోదంతాల్లటిపరే॥ [14] పరేతూన్నేచువర్ణకః॥
(15) దీర్ఘఙన్నానుబంధస్య పరేఘుణిదిపీత రే॥ ౫
(16) క్రమాద్భనేతాం విఙ్లేటోఘుణిఞిన్నైనునువర్ణకౌ॥
(17) ఇగాగమస్యాద్భ్వతే (18) లిఙ్వ్యజిస్యాత్తు, తివర్ణకః ౬
(19) అనుబం లృటికల [20] ఙిత్రజిశ్యమతోభవేత్
[21] నుక్కాలఙ్ప్రఘుణౌ [22] లేటః। పరేకుఞిఘగాగమః ౭
లేఙ్దృశ్యతేచభూతార్థే వచ్యత్రానాంక్వచిత్క్వచిత్।
(23) లేడ్రుఞ్యాదక్ర్యధమనౌ ప్రాయస్యైఘగకస్తథా। ౮
(24) లిఙ్లేటోర్వాన్య లోపస్స్యాద్వా (25) తిర్యగ్ఙడవాచినోః।
తయోర్బహుత్వేపేకత్వం ప్రథమేనప్టిపూర్వహః। ౯
(26) లోటోఘుఞోద్రుతాంతౌతు। స్యాతామెఘుశవర్ణకౌ।
(27) విధావదీతితచ్ఛబ్దస్తుశః పూర్వంచనుగ్భవేత్। ౧౦
(28) పరస్యాచ్ఛేదేఘ తయోటుఞితాదఞ్క్రస్తదాభవేత్।
(29) లోఙ్మధ్యవుర్యోర్మఘుణౌ(30) ముకోత్వముభయార్థనే। ౧౧
(32) ముఘుణోః పరయోర్మధ్యే వ్యతిరేకరుఙుచ్యతే।
అదాద్యనుప్రయోగోపితయోస్స్యాత్ప్రార్థనేమతః॥ ౧౨
(34) ఎదాద్యనుప్రయోగేతు। భవేతాంప్రుఙుణౌతయోః।
(35) భావే టస్స్యా (36) త్తుప్రార్థనేసయోగేకజ్వర్ణకస్తువా।
(37) వ్యతిరేకవిశిష్టాయాక్రియా తద్వాచినస్తుమిఙ్। ౧౩
(38) ఏకాశ్రయాణాం ప్రాక్కాలే।
భావక్త్వార్థఇ। (39) కఙ్ క్రియాంత్॥ ౧౪
(40) చేదర్థేనోద్రుతాంత స్తద్వద్వా త్తేభావలక్షణే।

[41) అనంతర్యైనాంతడు [42] న్నజ్ఞుమర్థేభావలక్షణే॥ ౧౫

(43) చువర్ణకోదుత్రితాంతస్యా చ్ఛత్ర ర్థేతుక్రియాన్వయే।

(44) త్రర్థేత్వేడు రెడిః స్యాతాం। (45) తయోర్లుగ్బహుళంభవేత్ ౧౬

(46) భవద్భవిష్యచ్ఛత్రర్థ క్త వదర్థేషుసక్రమం।

ఉన్న:కలజస్తు (47)నిజ్వ్యతి రేకత్రర్థతోభవేత్॥ ౧౭

ఏతేసత్వాభిధానేషుభవంతి॥ సత్వంనామ సుబంతవాచ్యం

(48) ఏతేలడాదయః కర్తృకర్మణోః స్యుస్సకర్మకాత్।

పరస్మాత్కర్తరి (49) పడు జ్ఞనుబంధస్తుకర్మణి॥ ౧౮

(50] అగురూణామయాంతానా మేకాచ్కానాంద్వ్యచామపిః

ఊపరీయుద్భవేదించు గ్వకారిణాంతు విభాషయా॥ ౧౯

(51) అత్వంపడ్వాదినస్యస్యాద్విత్వమం త్యహలశ్చవా!

(52] కొనోరనుపత్రియోగ స్స్యాత్కర్తృగామి క్రియాఫలే॥ ౨౦

(53) కొనావిగ్బహుళం (54) యస్యోవిహితేకారవకత్రియోః।

(55) అన్వాదేరుత్వలోపశ్చా। బిందుస్సనోన్కె ర్విభాషయా॥ ౨౧

(56) వోండోశ్చేదాద్యర్థనాంతస్యోన్న(57)ఉన్నేన్యలుగ్భవేత్।

[58) బిందురనాద్యనుస్థానే తిదుటేషూండు డోశ్చలుక్ ౨౨

(అత్రచశబ్దోవార్థః) శ్లో॥ (95) నిత్యావైకల్పికావత్రి।

బిందూపరితదోష్టడా।

అత్ర=అస్మిన్విషయే; (60) కోశబ్దోమధ్యముకుజోః పరయోర్బహ

హుళంకొనోః ౨౩

(61) తయోర్ఘ్యిరస్య హ్రిస్వస్స్యోన్మోర్దిత్వ మపికథ్యతే

(62) బిందూపరిస్థ తథ్థోలోపస్స్యా ద్రావిభాషయా। ౨౪

ఇంచుకర్నంచస్స్యాతధాతూనా। మ్ముంగలాదే స్తథాత్రచ।

ఏరోరు రించుక్యయవర్ (65) నిర్జినామ్నాం నాచాయిహ॥ ౨౫

(66) లఘూపధానాం ధాతూనామాద్యాయా స్వాదికోగుణః।

67 స్పృశేర్వాస్యా (68) ద్భుజరుచలిఖానాం నకృశేరపి॥ ౨౬

(69) నిర్మితౌనసృజే (70) రించుకస్సర్వస్యప్రేరణేభవేత్

(71) రంజాదించుకస్స్య బిందుయుతస్యా ప్రేరణాద్విలం॥ ౨౭

ఏతదాదేశయోగేన కంపాదేస్స్యాదకర్మతాః

(72) పరేత్విం చుకి రంజాదౌ। రించుకోలోప ఇష్యతే।

(73) చుగసంయుక్తనలడ। రాంతస్యబహుళం భవేత్।

అచ్ఛస్య ప్రేరణే (74) తద్వన్నామ్నాన్వాదేస్తుపు గాగమః॥ ౨౯

(75) చుష్వోరేరు (76) రడంగ్వాదిమాయ్యాదీనాంచచుక్పరా।

తథాతదాతదీయాం త్యాఘురలోపో పిదృశ్యతే॥ ౩౦

(77) ఇంచుక్చుక్పుఘుపరతో దృశ్యంతేబహురూపకాః।

లోపాదేశాగమాస్తత్ర ప్రాక్ప్రయోగో గతిర్మతః॥ ౩౧

అనుప్రయోగేపోవోస్తు పుచ్చుమాత్రమిహేష్యతే।

(78) అన్వాదేరించుకి పరేపుగ్నానో రేమనాభవేత్॥

(79) గుగడ్డాదేరత్రతుస్యా దప్వాదేస్తు విభాషయా॥ ౩౨

[80] ఆడోరోడోశ్చకూడోచ్చ డస్యరస్యాత్పరేచుకి

[81] చెచోర్ఢస్యాలఘూరస్యాచ్చు క్వగాగమయో స్తథా॥ 33

(82) పడోశ్చగలర (83) శ్శబ్దపల్లవస్యాస్య వేంచుకి

డకారస్యలఘూరేఫో [84] సేంచుకాస్యాత్ప్రేరణేంచుకి॥ 3౪

[85) ఇకారైకారయోర్యోగే నాడ్యోత్వస్యేత్వమిష్యతె।

[87] ప్రేరణేంచుకిచః పోనహేచ్చోర్మెచ్చోస్తువాభవేత్॥ 3౫

[87] సంజ్ఞామజ్మధ్యముడుజో [88]ముఃజ్జితాంముదితోభవేత్

[89] ద్విరుక్త భిన్నాగమాన్యచయోర్మ్రతి పరేఽపవా॥ ౩౯

[90] అర్థబిందోస్సిద్ధచస్య ముటిపో బహుళంభవేత్॥

[91] పూర్ణబిందో రాగమస్యచకారస్యతువాదుకి॥ ౩౭

(92) వచ్చోటశ్చోచోరగోశ్చో చోటశ్చోదుః కాశ్చోరురుర్మతి।

(93) స్యాదిచ్చోరీస్తుసర్వస్య। [94] తెచ్చోస్తే తేరురిత్యపి॥ ౩౮

శ్లో॥[95]చావునోపూ చచ్చునోచ్చో(96)జీటితివాలుక్తయోస్తుహోః।

(97) ముత్యగోరనుకన్వోశ్చ కా, నా, కానా భవంతివా॥ ౪౯

(98) స్యాదుని చోవ్బటహుళంలోపః। లిడ్లోటోర్మతి నేరుచోః।

ముటిపోవోర్దుజ్మతోశ్చ। వోర్లుక్స్పోదపదాచవా॥ ౪౦

(99) ఇతివకేనిపరేపో వారగోరంత్యస్యయోభవేత్

(100) తతానిగోర్వక్రసంబంధే దీర్ఘత్వమపిచేష్యతే॥ ౪౧

(101) పిలుచ్చాద్యంతాకురస్య। బహుళంపుతిలుగ్భవేత్।

(102) ఉదితాదితరత్రాపి కాద్యాలేచోశ్చలుజ్మజి॥ ౪౨

(103) భవేతామయ్యపూ వక్రతహా బహుళమాచ్ఛికే।

(104) భవేత్కలస్తు కలుగోరస్త్యర్థేపరతోలటి॥ ౪౩

(105) తర్థినేవాస్యాత్కలాదేశో (106) స్త్యర్థేలజివడౌతథా।

హానాకేవర్ణకే పిస్యాల్లయాదేశో పరార్థకః॥ ౪౪

(107) వాభావేవలచోరొల్లో। దుగ్ధస్తస్యాచ్చునాసహ

(108) పదుజ్కనూక్వచి తాస్వర్థేద్యశ్యేతే నుప్రయోగినా॥ ౪౫

(110) అనుప్రయుక్తస్తెంచుస్స్యాదగ్వాదేస్తత్తఓశ్చదః।

(111) సోరుగ్వాదేర్గతౌ తద్వల్లోపస్స్యాద్వాతదాతుగోః॥ ౪౬

(112) అపితస్మింశ్చలోపస్స్య (113) త్తేతేరూఅపితన్మతి।

(114) అనుప్రయోగ్యగుభూతే లజస్స్యాత్తు లిడంతకః ౪౭

(115) అనుప్రయుక్తోగుర్భావభేదకస్య నుజంతకః।
స్యాన్నుజోనుప్రయోగీవా [116] హ్రిస్వస్త్రస్యాపివాభవేత్ ౪౮
[117] కలాన్ననర్థకా దున్నాల్లోపస్తచ్ఛబ్దవస్యవా।
118) ధాత్వాద్యనుప్రయుక్తాస్తుదృశ్యంతే ధాతవోహియే॥ ౪౯
విలక్షణార్థదా ఏతేశబ్దపల్లవసంజ్ఞకాః।
[119] చేచ్ఛబ్దార్థస్యసంబంధేప్యటో లిడపిసమ్మతః॥ ౫౦
[120] తల్లిఙ్గసంఖ్యాభిధాయివచనం ధాతుభేదకమ్।
(121) ఆత్మార్థేభిహితే ణ్యాదేరగతే కర్తృనోగతిః॥ ౫౧
(122) నలయ్యాదిక్రియా కర్తృభావవృత్తేస్తునుజ్మతః।
(123) గతిబుద్ధ్యదనార్థాయే కర్మకాశ్శబ్దకర్మకాః॥ ౫౨
తేషామపిరణేకర్తా ప్రేరణేకర్మభావభాక్।
(124) క్వచిత్కర్తురనుక్తస్య షష్ఠీచబహుళంభవేత్॥ ౫౩
కన్వాదియోగేప్రయోజ్యకర్తుర్నిత్యం జమిష్యతే॥ ౫౪

ఇతిక్రియాపరిచ్ఛేదః

అథకృదంత పరిచ్ఛేదః.

—:♦:—

శ్లో॥ [1] యథావ్యవహృతిర్జ్ఞేయాః కృతామర్థామనీషిభిః।
సంక్షిప్తపరిత్యయోధాతోర్విహితః కృదితీష్యతే॥ ౧
వక్ష్యమాణాభావకర్తృకర్మాద్యర్థాః కృతామిహా।
సహాజనస్యపిజ్ఞేయా వ్యవహారానుసారతః॥ ౨

(2] లుక్కృత్కగతపవేమిషుకగచయవానాంపరే

(3) వ్వలుగ్వాదేః।కస్స్యాత్ దికకపుషుకనో। రాదేరాః; కినియుముదియు

నశ్చిరః॥ 3

(5) చేయ్యాదే స్త (4) జ్కలుగ్వాదే (6) రడంగ్వాదే (7)రిమిః

(8) కంవః॥

టవర్ణకస్స్యాదాడ్వాదే ర్భవేదపితతోంత్యలుక్॥ ४

(8) పడ్వాదిభ్య ష్టుస్తథాద్యా। శ్శిట్పాదీర్ఘా భవంత్యపి।

(9) తోభవేదావులించ్వాదే (10) స్త్రియ్యాదేః పవర్ణకః॥ ५

(11) పుర్మాయ్యాదే (12) రికోంజ్వాదే (13] ర్నజప్వాదే (14)

స్తతోబడిః।

ఏల్వాదే [15] రస్తుగిర్వాదే (16) ర్వ్యన్మన్వాదేస్తథాభవేత్॥६

(17) కోర్వాదిభ్యఇకిస్తద్వ (18) చ్ఛేర్వాదిభ్యోగడోమతః।

(19) మాఙ్వాదేస్స్యాదకో (20) డుస్స్యాదాఙ్వాదేస్తత్రిపక్ష్యయోః॥ ७

(21) అడుర్వాదేరురవుపీ (వి, ఇ) (22) వడికల్యాదయః పరే।

వర్ణకాలత్రవిజ్ఞేయాస్సుకవివ్యవహారతః॥ ८

తూనుశ్చేకశ్చతూగో స్స్యాత్ చూచిఙ్శ్చూచుడుకిస్తథా।

క్లేబేనుయుక్తఆటస్స్యాత్। పెంచోర్డ్రాప్రేపురిత్యపి।

లేవడిర్వ్యతిరే కస్స్యాత్ ప్రబంధ్యాణాం ప్రయోగతః॥ ९

ఇతికృందత పరిచ్ఛేదః॥

అథ ప్రకీర్ణకపరిచ్ఛేదః.

శ్లో॥ (1) ఋకారశ్చ ఇకారశ్చపదాద్యారలసంమితౌ।
ఏకారఉత్తమరుఙుడుషువా ప్రహ్వాశ్ఛిక్రే॥ ౧

(3) ఉమ్యోరుపయోర్యదతావాతోస్వాన్యాంతస్త్రాలు
(3) వక్రయుగ్యోస। ఊచే లోయాలస్థిత దీర్ఘస్తాపే కైకశస్తుహ్రస్వావా॥ ౨
(7) అకారేచఅకారస్యన్లోన్ను లోప్వబహుళంచలుక్॥ 3
(8) వాక్ర్కటాదేర్వలుక్స్య (9) ల్లుజ్ఞద్విత్వస్యపదాద్యచి॥
(10) నీలుగ్వాదే రాద్యహల్లుగ్ఘాదీనాం బహుళంతువా॥ ౪
(11) ప్రథమేతర దీర్ఘోః వారాటాదా ప్రహ్వతాంభవేత్।
(12) తదోయారాద్యాద్యద్యస్థో (13) డంగ్వాదేర్డఃశ్చణశ్చవా॥ ౫
(14) వైతాదీనాం హూతుద్ఘో। (15) దక్వాదేర్దస్య వాతుడః।
(1)6 పదాంతాయుక్తసులుహ్లోపో బహుళమిష్యతే॥ ౬
(17] శుద్ధాంధ్రపదమధ్యేతు నలయోర్డలయోరపి!
దృశ్యతేప్రాయకోలోప। ఉతఃప్రాక్ర్కవిసమ్మతః॥ ౭
(18) క్వచిత్క్వచిత్తథాన్యాచామపితత్రప్రదృశ్యతే।
(19) వాఋరాదేసుతోలోపో (21) జూదాదేర్ధస్యజస్తథా॥ ౮
[20] చుక్పరేరా భవేద్దూతోలుగ్వానాది స్తతోగురుః।

---

(1) కినియుముదియున ఇతిసమాహారద్వంద్వమ్। మధునఇతివత్ నపుంసకలింగే ఉకారాంతశబ్దస్య షష్ఠ్యేకవచనమ్। ఏః=ఇకారస్య; ఊః=ఉత్వంభవతి. ముదియు ధాతుసాహచర్యాత్ కినియుధాతోరపి ద్వితీయస్యైవ ఇకారస్య ఉత్వమితిజ్ఞేయమ్. [టిప్పణి,)

బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశికాపర
పార్థమన్యుశ్రీమహోత్సవము.

(ఇది కల్లూరి వేంకటరామశాస్త్రి కృతము.)

(2-2-1916 దేశమాత పత్రికనుండి)

(ఇయ్యది రాక్షసనవత్సర భాద్రపదమాసమందలి సంపుట 4 సంచిక (7) యాంధ్రసాహిత్య పరిషత్పత్రికమోమున నెఱ్ఱవాఱుచున్న వఝ్ఝలచినసీతారామస్వామి శాస్త్రిమణి సమారోపిత గుప్తార్థప్రకాశికా వ్యాఖ్యాదోషములకు సమాధానములు)

శ్లో॥ వఝ్ఝలాన్వయభూరాంధ్రగవ్యం చద్గ్రామ్యధర్మధీః
సీతారామస్వామిశాస్త్రీనమ్యాత్తే సవ్యపాణినా॥

విబుధవశంవదులారా

విజయనగరేవాసులైన శాస్త్రులవారి పాణిని లిఖితమూలకంబుగా గ్రహణంబుసేసికొని యుగ్రతావ్యగ్రతా సమగ్రంబగు సముద్ధతముఖంబున ముక్కులు గఱవఁగాఁ దుర్లక్ష్యియాడఁచుఁ జిందులుత్రొక్కుచు స్ఫుటాటోపభయంకరమగుధాటి వాటిల్లుచున్నమాటలబి భీషి కలతో విజయముచేసి మహోన్నతపదవిని బెచ్చు రేగుచున్నయుపన్యాస సీమాలక్ష్మి పూర్వోక్త పత్రికారత్నంబునఁ బరిఢవిల్లుట కంటిరే పైని జెప్పిన రాక్షసాబ్దశూన్యమాసమున శీర్షోదయ మొందిన దీనిమేన నట్టిదుష్కాల వాసనలు తలముస్కలుగా నంటుకొన్నట్లు కానిపించెడు. దీనికి గుణములయందు శూన్యతాబుద్ధియు, దోషములయందు మాన్యతాబుద్ధియు సహజంబగు చుంటస్పష్టపడుచుండు. ఇయ్యది బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామ శాస్త్రులవారివలన నుద్భవిల్లినగుప్తార్థప్రకాశికా వ్యాఖ్యాలక్ష్మిని దత్ప్రియశిష్యుం డైన సుంకరరంగయ్య గారిదియన్న యూ

మినసంపద నుపయోగించుకొని బలిసిధిక్కరించుచు లేనిపోని దోషం బులుమోపి "విప్రాః పశ్చిమబుద్ధయః" అనున్యాయమ్మును "దోషా గుణా గుణాదోషాః" అనువచనార్థమును సత్యపఱుపఁ జూచుచున్నది. ఏమీ దీనికిసూదిబెజ్జమంత నోరును, నాకసమంతయాఁకలియు గానం బడుచుండు. తలకుఁదగని యింతయాశ "దరిద్రాణాం మనోరథాః" అను న్యాయమ్మున నందనిమ్రాఁకులకు నఱ్ఱులసాఁచుటవంటిదియేకాని యొంతమాత్రమును దీని పెదవిపాటునకు నైనను నవకాశముండ నేరదు. ఇట్టి కోపాసూయావేశంబులుగల సీమాలత్కులు కాలమహిమనుముం దు బయల్వెడలి శివాలాడుచు దృశ్యాదృశ్యజ్ఞానంబుగల కోమలాం గుల కనుమూసి గంతలుగట్టి నష్టముగలిగింప వచ్చునన్న దురాలోచ నము సేసియే గ్రంథకర్తగారుతాముపండితులయ్యును "ఆపరితోషాద్వి దుషాం నసాధుమన్యే ప్రయోగవిజ్ఞానమ్" అను కాళిదాసోక్తిని మన మున నిడుకొని సత్పురుషులనందరిగి తమకు గౌరవంబునపేర్మిగల కొం దఱు సజ్జనులకడకు స్వగ్రంథమునంపి వినయసంపదతోవేఁడి తెప్పించిన తదీయాభిప్రాయములు గ్రంథారంభమున వారిగుణగణాతిశయములు శాశ్వతముగా నుల్లసిల్ల ముద్రింపించిరి. కావున నట్టిసత్పురుషకల్పులు బ్రహ్మశ్రీలు—

(1) వావిలికొలను సుబ్బారావుగారి నిబ్బరపుసూక్తి ముక్తాఫలము దానముగాఁగాంచి యబ్బురపుశుభంబులు చుబ్బనచూఱవోట్టుచు,

(2) చెన్నాప్రగడ భానుమూర్తిగారి మహోదార హృదయాబ్జవితీ ర్యమాణశుభానుమోదనభారతిం గనుంగొని ప్రచండమార్తాండ ప్రభా ఛ్ఛటలు ప్రకటించుచు,

(3) జయంతిరామయ్యపంతులుగారి సుమనోమనోభి రామస్వభావ పతిపావిత ప్రశంసా బహుపసులు జయ్యింబైన శ్రీరామరక్షనొందుచు,

[4] కస్తూరి శివశంకర శాస్త్రులగారి సదాచార సంపద్ఘుమఘుమాయమాన మాన సార్పిత బహుమానోక్తిం జేకొని లోకశివంకరత్వము వెల్లడిసేయుచు,

[5] వేదము వేంకటరాయశాస్త్రిగారి సహృదయ హృదయంగమ సౌజన్యసముత్సృజ్యమాన సంస్తుతిం గైకొని సూరీంద్ర సామరస్యంబు సల్పుచు,

(6) రావు బహదూర్ కందుకూరి వీరేశలింగము పంతులగారి సహజసరససౌమనస్యపూర్వకశ్లాఘనముం గ్రహించి యపారంబగు బీరంబుల నెఱపుచు,

[7] ఆకుండివ్యాసమూర్తి శాస్త్రులగారి గభీరాశయ సుభగంభావుకసంభావన సంపాదించి భవ్యాసమానసౌరస్య సంపదలు బయల్పఱుచుచు,

ఇటులు నిర్భీకపండితాదరణపర్యాప్తిం జెంది దాడి వెడలిన యీగ్రంథరాజశిరోమణి గుప్తార్థరాజ్యమ్మును వ్వొత్తుగ నెగురం దన్ను గానిపోవంగా సామాన్యద్విజశక్తికి శక్యంబగునే మహర్షులచే మన్నింపంబడు మహాభాగధేయరత్నమును భిక్షావందనమ్ములబిగిని బుష్టిపూర్తిం గాంచిన యొకయతిమూర్తి యడ్డమై యతిహాన ముసేసినచో గొఱంత గలుగునే? కులగిరులు శిరసావహించిన యీరత్నగర్భామండలి నొక గులకరాగుట్ట యెదిరిననేమి కొదువగలిగెడు గాంబట్టి యింతమాత్రన నీగ్రంథరాజమునకు లోపం బెంతమాత్రమును నొదవదు.

అయినను, కలహంబనెడి యోదనంబేకాక యరణ్యంబునం బ్రాణి రసహితంబైన యోదనంబునను నుండి "కనుదోయి" లోని కనుపదమును సహితమును, ప్రథమావిభక్తి యని త్రోవం గానలేక దిగ్భ్రాంతిం జెంది కనుదోయిం దెలియలేని యీయాండుసీమాలక్ష్మినే

కాకినింజేసి దయార్ద్ర హృదయంబగుపండితమండలి దవ్వున విడుచుట యుక్తంబు గాదుగాన నీవఱలోమంచి చెడ్డలమర్మంబు లేర్పరించి పలువు రను బాగుసేసి యాకఁతేఁచిన పిల్లలతల్లియని పించుకొన్నలోకకుటుం బిని యానీపత్రికామ తల్లిక హితోపదేశమునకుం దీనిం జేయివట్టుకొని మెల్లమెల్లఁగాఁ జేర్పఁ జూచెదముగాక! లోకములో నొక శుభకార్య ము తలపెట్టుకొన్న సమయమున నాదిని దేవతాస్మరణము శిష్టాచా రముగా నున్నందున నిట్టి విద్యారంభ కార్యంబు జరిగించునట్టి యెద నునంగూడఁ దీర్థ స్వార్థము లుభయమునుగలసి వచ్చుటకై, దేవతావి. ద్యాశబ్దములయొద్ద వ్రాసిన ప్రతివాదుల మనంబందలి ప్రధానాక్షేపణ మునే మొట్టమొదట నెత్తుకొని బోధ సేయింపఁదలంతుముగాక!

ఈసీమాలక్ష్మివ్రాఁతలయందు నెంతమాత్రమును మాన్యతలేక కేవలమును గుణశూన్యతయే స్థిరీకరించుచున్నారము గావున "వజ్రం వజ్రేణభిద్యతే" న్యాయమునఁ దిరిగి మేమును శూన్యమాసమునే సు ముహూర్త సమయముగా నెంచుకొని యుత్తరించుచున్నారము.

పూర్వపక్షము.

(4) స్త్రీలింగమ్ముల ప్రథమైకవచనమునకు లోపంబగు" తత్సమ: (57) సూత్రమునకు స్త్రీలింగములనఁగా "స్త్రీవాచకము" లనియర్థము చేయుట కేవలము పొరపాటు. అట్లుకానిచో దేవతావిద్యాదిశబ్దములు స్త్రీవాచకములు కామింజేసి "దేవత" "విద్య" అనురూపములు సిద్ధిం పనేరవు. వ్యాఖ్యాత యిట్లపార్థము చేయకుండినచో స్త్రీవాచకములు గాకున్ననుఁ నవిస్త్రీలింగములేగాన మూలమునుబట్టి సాధ్యములగు.

సమాధానము.

చూచితిరా! యీాయగాధ సంస్కృతపాండిత్యము! దేవతావి ద్యాశబ్దములు స్త్రీవాచకములు గాకున్నను స్త్రీలింగములట! స్త్రీలింగ

మయినది స్త్రీవాచకమేల కాదో! తెలియకున్నది. స్త్రీవాచకముగాకు న్నను, స్త్రీలింగమగు ననుమాట సహోదరుఁడు గ కున్నను, సోదరుఁ డగు; గ్రామ్యము గాకున్నను, అపశబ్దమగును; ఏకముచేయఁ గాకు న్నను, పుణ్ణిచేయియగును, అనుటవంటిదై పరిహాసాస్పదమగుచున్నది. మఱియు, లింగమనునది శబ్దమునకు, జెందుంగాని యర్థమునకు సంబం ధింపదని ప్రతిభటుల తాత్పర్యమయినట్టులు తోచుచుండు. అయ్యాది యశాస్త్రీయము, అపార్థము శాస్త్రమార్గమాలోచింపఁగా "దేవత, విద్య" అన్నవి స్త్రీవాచకములు కానిచో, టాప్ప్రత్యయమెట్లు సంఘ టిల్లును స్పష్టార్థమిక్రింద నీశబ్దముల ప్రక్రియకొంచెము సూచింపఁ బడును. "దేవాత్తల్" అను సూత్రమున (5—4—27) దేవశబ్దముకంటె స్వార్థికమైనతల్ ప్రత్యయమురాఁగా "దేవత" అని హ్రస్వాంతము తద్ధితాంతమగును. విదధాతువు కంటె "సంజ్ఞాయాంసమజ, నిషద నిపత, మన, విద, షుఞ్, శీఙ్, భృఞిణః (3—3—99) అనుసూత్ర మునఁ గరణార్థమందు, క్యప్ప్రత్యయమురాఁగా "విద్య" అనిహ్రస్వాం తము కృదంతమగును. ఇపుడు, తలంత దేవతశబ్దమును, కృదంత విద్య శబ్దమును నగునదంత ప్రాతిపదికములు స్త్రీవాచకములు గావుననే "అజాద్యతష్టాప్ (4—1—4) అనుసూత్రమునఅజాదిప్రాతిపదికములును, అదంతప్రాతిపదికములును స్త్రీవాచకములగుచో స్త్రీత్వమునకు ద్యోత కమగు టాప్ప్రత్యయ మగును♦ అనిఫలితార్థము! సహజంబులైన దహ నప్రకాశశక్తు లగ్నియందుగూఢములై యుండఁగా నయ్యవిప్రకటింపఁజే యుటలో శుష్కేంధనము సాధనమైనట్లు ప్రాతిపదికంబులకే సహజా ర్థమైన స్త్రీత్వమును, టాబాదులుస్ఫుటీకరించుచు ద్యోతకములనిపించు కొనును ప్రాతిపదికార్థప్రాతిపదికంబులకు వాచ్య వాచకభావము సం బంధము. ప్రత్యయార్థ ప్రత్యయములకు ద్యోత్య ద్యోతకభావము సం బంధము. కాఁబట్టి. "దేవత, విద్య" అనుశబ్దములు స్త్రీత్వవాచకము

లుగాననే యాకారాంతములై స్త్రీలింగములని చెప్పంబడు. "ఆకారాంత స్త్రీలింగో దేవతాశబ్దః" అను శబ్దమంజరీ పాఠమునం జేసి లింగము శబ్దమునకే కాని యర్థమునకుం జెందదని ప్రతిభటుల తాత్పర్యముగాం బోలు!! అయ్యది శబ్దమంజరీపాఠకుజ్ఞానమే. ఆజ్ఞానము సంస్కృత వ్యాకరణగంధమును మూర్కొన్నదిగాదని స్వశక్తి నిబయల్పఱుచుచున్నది. ఇంకను దేవతాదిశబ్దములర్థములోఁ బుంవ్యక్తిని దెలియం జేయునవు స్త్రీవాచకము లెట్లగునని శంకింతురేని వినుండు. "స్త్రియామ్॥ [4—1—3] అనుసూత్రమును వివరించుసమయమున మహాభాష్యకారులు "స్తన కేశవతీ స్త్రీస్స్యా। ల్లోమశః పురుషః స్మృతః। ఉభయోరంతరంయచ్చ। తదభావే నపుంసకమ్। లింగాత్ స్త్రీపుంసయోర్జ్ఞానే। భ్రూకుంసేటాప్ప్రసజ్యతే॥ అనున్యాయమున స్తనకేశచిహ్నములం బట్టి స్త్రీలింగమనియు, శ్మశ్రురోమకళా చిహ్నములం బట్టి పుల్లింగమనియు నిర్ణయము సేసితిమేని స్త్రీవేషధారియై వర్తిల్లి పురుషునిం జెప్పెడి భ్రూకుంసశబ్దమాకారాంత స్త్రీలింగముగావలసి యతివ్యాప్తి తటస్థించుననియు, ఇష్టస్థలములైన ఖట్వావృక్షాదిశబ్దములయందు స్త్రీపుంసలింగత్వాదులు సంభవింపక యవ్యాప్తి వచ్చుననియు శంకించికొని వ్యాకరణశాస్త్రమందు శాస్త్రీయలింగము (లేక) పారిభాషికలింగము ముఖ్యము గాని స్తనకేశ శ్మశ్రురోమకళాదిస్వరూపమగు లౌకికలింగము ముఖ్యము గాదని పరిష్కరించిరి. "స్త్రియామ్" అనుసూత్రమును వివరించునట్టిప్రకరణమందే భాష్యకారులు "సంస్త్యాన ప్రసవౌ లింగమాస్థేయౌ స్వకృతాంతః [స్వసిద్ధాంతతః] సంస్త్యానే స్త్యాయతేర్డ్రట్ స్త్రీ సూతే సప్ప్రసవే పుమాన్ ।" అని లింగలక్షణమును సిద్ధాంతపఱచిరి స్త్యై ధాతువుకంటె డ్రట్ ప్రత్యయంబు గలిగి స్త్రీశబ్దసిద్ధియగుననియు సూఙ్ ధాతువుకంటె డుమ్సున్ ప్రత్యయమును, ధా

తుస కారదీర్ఘో కారములకుఁ గ్రమముగా సకార హ్రస్వము లాదేశ ములై, పుంశబ్ద సిద్ధియగుననియు, నీవ్యాకరణ శాస్త్రమున స్త్రీశబ్దము నకు సత్త్వరజస్తమోగుణములయపచయమును (క్షయము) "పుం" శబ్దమునకు సత్త్వాదిగుణముల యుపచయము (వృద్ధి) నర్థములనియుఁ బుంస్త్రీశబ్దములు భావప్రధానములనియుఁ బైశ్లోకార్థమును స్పష్టపఱి చిరి. ఈశ్లోకములోని పుం స్త్రీశబ్దములచేత నుపచయాపచయములే కాక యుపలక్షణంబుగ సత్త్వరజస్తమోగుణముల సామ్యావస్థయు గ్రహింపఁబడునని వ్యాఖ్యాతలు విశ్వములోని సర్వపదార్థములును సాంఖ్యమతమునందు న్యూనాధిక భావంబునన ంగాంగిత్వము నొందిన సత్త్వ రజస్తమోగుణముల యుపచయమునువక్త ప్రధానముగా నెంచినచోఁ దద్వాచకశబ్దము పుల్లింగమగుననియు, అట్టిగుణముల యపచయమును వక్తయుద్దేశించినచోఁ దాదృశపదమును స్త్రీలింగమగుననియు, నిట్లేసా మ్యావస్థ ముఖ్యముగా వక్తభావించెనేని నపుంసకలింగమగుననియు, భావము. మనయెదుట నొకవృక్షముం జూచి యావృక్షమువిషయమై "అయంపదార్థః" అనిప్రయోగించితిమేని వృక్షము సత్త్వాదిగుణత్రయపరి ణామమే కాన నపుడు మనము ప్రయోగించిన ప్రకృతవాక్యములోని పదా ర్థశబ్దమందలి పుల్లింగమున వృక్షస్వరూపమున సత్త్వాదిగుణ సముదా యమునకుం జెందిన యుపచయమర్థమగును. "ఇయంవ్యక్తిః" అనిప్రయో గించితిమేని స్త్రీలింగమైన వ్యక్తిశబ్దము యొక్క ప్రయోగంబున వృక్ష రూపమున సత్త్వాది గుణత్రయమందలి యపచయమర్థమగును." "ఇదంవస్తు" అనివాక్యముపయోగించితిమేని వృక్షాత్మకమున సత్త్వా దిగుణత్రయ మందలిసామ్యావస్థ నపుంసకమైనవస్తు శబ్దమునఁ జెప్పం బడును. ఇట్లే విశ్వములోనిసర్వపదార్థములయందును సత్త్వాదిగుణముల యుపచయాపచయ సామ్యావస్థలువివక్షింపఁబడినచోఁ గ్రమముగా

బూర్వోక్తములైన లింగత్రయబోధక వాక్యము లుపయోగింపందగు మఱియు, లింగమున విశ్వమయమైన సత్త్వాదిగుణముల యుపచయాపచయ సామ్యావస్థలు బోధింపఁబడుచున్నందున లింగమునశబ్దార్థమునకుం జెందుంగాని శబ్దమునకుం జెందదన్నట్లు భాష్యమందే తాత్పర్యము స్పష్టపఱుపఁబడినది. ఇట్టి భాష్యతాత్పర్యమే "స్త్రియామ్। అనుసూత్ర మందలి స్త్రీత్వమును వివరించునసమయమున ‹‹అచేతనఖట్వా వృక్షాది సాధారణం లింగంతు సత్త్వాదీనాంగుణానాం ఉపచయాపచయస్థితిరూపం క్రమేణపుంస్త్రీ నపుంసకాఖ్యం. ఏ కార్థేశబ్దాన్యత్వాదృష్టంలింగాన్యత్వమితి భాష్యోక్తేరర్థనిష్ఠం కేవలాన్వయి. ఇయంవ్యక్తిరిదంవస్త్వయం పదార్థఇతి త్రివిధవ్యవహారస్య పదార్థమాత్రే సత్త్వాత్॥ అనిశబ్దేందుశేఖరమందు వివరింపఁబడినది. విశ్వమందలి సర్వపదార్థములయందును నుపచయాపచయసామ్యావస్థ లెట్లుండుననఁగా:—సృష్టికింబూర్వమున సామ్యావస్థలోనున్న సత్త్వరజస్తమోగుణము లాత్మయొక్క నియామకత్వములేకయే, తమంతతాము న్యూనాధికభావమున నంగాగిత్వము నొంది శబ్దస్పర్శరూపరసగంధాత్మకంబగు జగదాకారముగాఁ బరిణమించెనని గదా సాంఖ్యమతము. (ఇట్టి సాంఖ్యమతనిబంధనలు "ప్రవృత్తేశ్చ॥ (2-2-2) "అంగిత్వా నుపపత్తేశ్చ (2—2—8) ఇత్యాది సూత్రములయం దుద్ఘాటించి శాంకరబ్రహ్మసూత్రభాష్యమున ఖండింపఁబడినవి) అందున స్వయముగానే యుపచయాపచయ సామ్యావస్థలను బొందునట్టిశక్తులు సత్త్వరజస్తమోగుణముల యందున్నందునఁ దత్పరిణామములైన జగత్పదార్థములయందును నయ్యవి గూఢములై "కారణగుణాః కార్యేసంక్రామంతి॥ అనున్యాయమున మృద్దర్శనము ఘటశరావాదుల యందున్నట్లు లిమిడియుండునని సాంఖ్యమతతాత్పర్యము. ఇట్టి తాత్పర్యమే "శ్లో॥ ప్రవృత్తిరితి సామాన్యం। లక్షణంతస్యకథ్యతే। ఆవిర్భావ

(ఉపచయ) స్తిరోభావ (అపచయ) స్థితిశ్చే (సామ్యావస్థా) త్యథభివ్యక్తే ప్రివృత్తిమంతస్సర్వేర్థా । స్త్రిస్నృభిశ్చప్రివృత్తిభిః” అని హరికారికయందు వెల్లడింపఁబడినది. ఇఁకను సాంఖ్యమతమున లోకములోని సర్వపదార్థములును సత్త్వరజస్తమోగుణ పరిణామములే కాన నట్టి యుపచయాపచయసామ్యావస్థలను బర్యాయముగా వక్తవివక్షించినచో దేవతాది శబ్దములకుం గూడఁ బున్నపుంసకలింగము లేల రాఁగూడదని శంకింతురేని యట్లనవలదు. శిష్టలోకవ్యవహారపరంపరంజేసి “లింగమశిష్యంలోకాశ్రియత్వాల్లింగస్య” అను న్యాయమున నొకానొక శబ్దముచే నుపచయాపచయ సామ్యావస్థలలో నొక్కొక్కటియే వివక్షింపఁబడి యొక్కొక్కలింగమే తత్పదార్థమునందుఁ దెలుపంబడును. దారశబ్దమున నుపచయమాత్రమె వివక్షింపఁబడి పుల్లింగము తెలుపంబడును. అప్ శబ్దజ్ఞానశబ్దములచేతఁ గ్రమముగా నపచయ సామ్యావస్థలుమాత్రమే భావింపఁబడి స్త్రీలింగ నపుంసక లింగరూపార్థములగును ఒకానొకశబ్దమున ధర్మద్వయమును పర్యాయముగా వివక్షింపఁబడి లింగద్వయమునునగు. నక్షత్రవాచకమైన యుడు శబ్దము నక్షత్రపదార్థగతమైన సామ్యాపచయములను బోధించు నపుంసక స్త్రీలింగములను బర్యాయముగాఁ దెల్పును. నక్షత్రశబ్దము నపుంసకార్థమునే బోధించును. తటశబ్దము పర్యాయముగా మూఁడులింగములను వచించును. ఒకానొకచోఁ బారిభాషికలింగముతోఁ గూడ నైకమత్యమునొంది “లోమశః పురుషస్మృతః॥ అనున్యాయమున మేహనాది చిహ్నవిశిష్ట పదార్థమును గూడ నొక ప్రకరణంబున శబ్దము బోధించును. “పశునాయజేత॥ అనుచోటఁ బశుశబ్దము శాస్త్రీయమైన సత్త్వాదిగుణముల యుపచయమునే కేవలమును దెలుపక పుంశ్చిహ్నమైన శేఫస్సుంగూడ (అర్థసిద్ధమగునట్లు) బోధించును. కావుననే పుల్లింగమై, మన్యుశ్రీకి శాస్త్రీయమై యుప

యోగించుచుండు. ఇట్టి తాత్పర్యమే "తత్సంభవేతు శాస్త్రీయ విశిష్టే లౌకికే శాస్త్రీయ మపిశబ్దాత్ బుధ్యతే; తథానుభవాత్। అని శబ్దేందు శేఖరమందు నుద్ఘోషింపఁబడినది. "శ్లో॥ అయమైంద్రీముఖం పశ్య రక్తశ్చుంబతిచంద్రమాః॥ ఇత్యాదిస్థలమందు స్త్రీపుంసకలింగములైన యైంద్రీచంద్రమశ్శబ్దములచే శాస్త్రీయముతోఁ గూడ లౌకికలింగము భావన సేయఁబడినందుననే "చంద్రమశ్శబ్దగతపుల్లింగేన, ఐంద్రీశబ్దగత స్త్రీలింగేనఁ తత్ప్రతిపాద్యేంద్రి సంబంధిత్వేన చోపస్కృతాద ప్రస్తుత పరవనితా సక్తపురుషవృత్తాంతః ప్రతీయతే" అను కువలయానంద గ్రంథప్రకారమ్మున, లోకములోని నాయికా నాయకులు వ్యంగ్యరీతిని బోధింపఁబడి సమాసోక్త్యలంకారము సిద్ధించుచుండు.

మఱియును, లింగమ్మర్థనిష్ఠమై శబ్దసంబంధి కాదుగనుకనే యైంద్రీచంద్రమశ్శబ్దములచే వ్యంగ్యసరణిని నాయికానాయక పదార్థములు బోధింపఁబడి యలంకార సమన్వయంబగును. లింగము శబ్దసంబంధియే కేవలము నయ్యేనేని నాయికాద్యర్థములను బోధింపనందున నలంకార సమన్వయం బెట్లగును ? కావున దేవతావిద్యాదిశబ్దములచేతఁ బదార్థ గతఁ స్త్రీత్వమే బోధింపఁబడును. అనఁగా లౌకికలింగముతో నైకమత్యమును బొందని చోటుగాన శాస్త్రీయలింగమైన సాంఖ్యమతప్రకారసత్త్వాది గుణముల యుపచయరూప స్త్రీత్వమును "శ్లో॥ సంస్త్యానప్రసవౌలింగ మాస్థేయౌస్వకృతాంతః(స్వసిద్ధాంతతః) సంస్త్యానే స్త్యాయతేర్డ్రట్ స్త్రీ సూతేః సప్ప్రసవేపుమాన్॥" అను పూర్వోక్తభాష్యసిద్ధాంతప్రకారమున నట్టి దేవతా విద్యాదిశబ్దము వచించును. ఇట్టి విద్యాదిశబ్దములే యాలంకారికప్రకరణములో వచ్చినయెడ సందర్భానుసారముగా లౌకికలింగము సైతము భావింపఁబడి నాయికగూడ వ్యంగ్యార్థమై "విద్యానాథః" ఇత్యాదిస్థలములందు విద్యలు స్త్రీలువోలె నాతనిని

మోహించి వశమందున్నవి యన్న లౌకిక స్త్రీ లింగార్థముగూడ వ్యా గ్యాంబగును. కాబట్టి తత్సమపరిచ్ఛే 67 సూత్రమును వివరించుచో బ్రహ్మశ్రీ వేంకటరామశాస్త్రిలుగారు స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకమని యర్థము చెప్పుట బ్ర॥ సీతారామస్వామిశాస్త్రిలుగారు మాత్రిముగాక స్త్రీపురుషాదులందరును జయజయశబ్దములతో మెచ్చుకొనందగియున్నది. ఇంకను శబ్దమునకుం జెందక లింగమర్థమునకే చెందెనేని "అకారాంత స్త్రీలింగో విద్యాశబ్దః" ఇత్యాదిస్థలములందు స్త్రీలింగః॥ అన్నది విద్యాశబ్దమున కెట్లు విశేషణమగుట యుక్తమందురేని "శ్లో॥ రామేతద్వ్యతికరం నామ । మానభంగః పినాకినః । శౌర్యభంగో రావణస్య మదభంగస్యవాలినః" అన్నచోటునం బలెవాచ్యవాచకములకు నభేదాధ్యవసాయంబున యుక్తంబయ్యెడి. కనుకనే "పుల్లింగశ్శబ్దఇత్యాది వ్యవహారస్తు వాచ్యవాచకయోరభేదాధ్యవసాయాత్" అని చంద్రికశాదివ్యాఖ్యానములయందు "స్త్రియామ్" అను సూత్రమందలి శేఖరమునొద్దం జాటబడుచున్నయది. లింగ మర్థమునకే సంబంధించి శబ్దమునకుం జెందదు గనుకనే "అస్థ్యాదిషునపుంసకగ్రహణం శబ్దగ్రహణం ద్రష్టవ్యమ్ । యుక్తంపునరిదం విచారయితుమ్ । నస్వనేనాసందిగ్ధే నార్థగ్రహణేన భవితవ్యమ్। నహినపుంసకం నామశబ్దోస్తి" అని "స్వమోర్నపుంసకాత్" అను సూత్రమందలి మహాభాష్యమందు లింగమర్థనిష్టముగాని శబ్దనిష్ఠముగాదని డిండిమఘోషంబుతో ఘోషింపంబడియె. ఇట్లుండగా స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకమని వివరించుట గ్రంథకర్తృ తప్పేమున్నది. అయ్యది యొప్పుంకుప్ప యనంగవలయు. ఉత్తరకుమారప్రజ్ఞలతో "అపార్థము, అపార్థము" అని పలుమాఱు పలుకంగ నేశాలము గడచిపోవదుసూ!! అపార్థముగాదు. ఇదిగో ఇప్పుడు సపార్థము పార్థమస్య శ్రీమహోత్సవమునకుం బార్థుండు లేకుండుటయెట్లు సంఘు

టిల్లు. పెండ్లికిఁ బెండ్లికొడుకు లేకుండ నన్నవారు ప్రమత్తు లనిపించు కొనరా? కావున నటులాడువారి మాట ప్రామాదికము, అతిసాహసము, దుస్సాహసము, మూఢోక్తి, ఇచ్చట నాడువారిమాట యనుటం జేసియు, అతిసాహసమనుటం జేసియు నీక్రిందిసంగతి స్మరణంబునకు వచ్చుచుండుననియు లోకములోఁ గొందఱు శాస్త్రినామధేయులు పురుషపదార్థలక్షణం బిసుమంతయులేకుండె వామాచారవర్తనులై ప్రతీపదర్శినీరసజ్ఞత్వమున గుణమ్ములయందు దోషము లారోపించి వ్యర్థముగా శుష్కకలహంబునకుఁ గాల్ద్రువ్వుచు నిష్కళంక స్వభావంబుగల పతివ్రతారత్నములను నయుతము ప్రమాదసటసంబులతోఁ గన్నుప్రామి ముఖంబులందుఁ దిలకాకృతి నిడుచుండఁగా నట్టి సజ్జనారులయెడ లింగమర్థనిష్ఠమయినచోఁ బుల్లింగమైన శాస్త్రిశబ్ద మెట్లు సమన్వయించుననియు, నెవ్వరయిన శంకింతురేని సావధానముగా నాకర్ణింపుఁడు. అట్టి వారియెడ "శాస్త్రమస్యాస్తీతి॥ అని సద్ధితంబై తద్ధితంబుతో (ప్రత్యయము) వ్యుత్పన్నంబైన శాస్త్రిశబ్దము సమన్వయింపఁగూడదు. ప్రకరణ సందర్భమున నట్టియెడ స్త్రీలింగశాస్త్రిశబ్దము సమన్వయించినచో సర్వశాస్త్రమతంబులకును నవిరోధమై సామరస్యంబు గలుగుచుండు. శాస్త్రిశబ్దము స్త్రీలింగ మెట్లంటిరేని. "గ్రసిత, స్కభిత, స్తభిత, త్తభిత, చత్త, వికస్తా, విశస్తృ, శంస్తృ, శాస్తృ ....(7-2-34) అను సూత్రమున "శాసితృ" రూపముగాక శాస్తృశబ్దము వైదికప్రకరణంబున నిడాగమరహితముగా నిపాతింపంబడియె. (1) జగత్ప్రభోరప్రభవిష్ణువైష్ణవమ్ (2) "తంతస్థినాంసం నగరోపకంఠే॥ (3) "త్రియంబకం సంయమినందదర్శ॥ (4) "నిర్మాణమేవహితదాతవలంబనీయం। మాంపూతనాత్వ ముపగాన్ని పతాతిరేధి॥ ఇత్యాది వైదికశబ్దములు లోకమునందు బ్రయోగింపఁబడినట్లు ఇడాగమరహితమయిన శాస్తృశబ్దము గూడ

శ్లో॥ అంబేతిగౌరీ మహమాహ్వయామి। పత్నఃపితుర్మాతర్యేవ సర్వాః। కథంనులక్ష్మీ మితిచింతయతం। శాస్తారమీడే భవమోచనాయ॥ శ్లో॥, పాత్రస్ఖలితవృత్తీనాం। (పాత్ర × అస్ఖలిత) శాస్త్రమార్గప్రవర్తినామ్। (శాస్త్ర × అమార్గ) అర్థాంగీకృతదాంపత్య। మహాంసేవేమహోమహః॥ ఇత్యాద్యప్పదీక్షితాదుల కాలభైరవస్తుతిశ్లోకప్రయోగంబులంబట్టి లోకమున వ్యవహరింపందగు. అథవా, "ఆగమశాస్త్రమనిత్యమ్॥ అను పరిభాషంజేసి "సాగరంతర్తుకామస్య॥ అనుచోటంబలె శాస్త్రశబ్దంబును ప్రాచీనులమతంబున లోకప్రయోగార్హమై యామోదింపందగు. ఇట్లు ద్వివిధంబున ఋకారాంతమైన శాస్త్ర శబ్దము ప్రయోగార్హముగాన «ఋన్నేభ్యోఙీప్॥ (4-1-5) అను సూత్రమున శ్లో॥ కుత్రాలయోమండనపండితస్యే। త్యేతాస్సప్రచ్ఛజలాయగంత్రీః॥ ఇత్యాదిస్థలంబుల గంత్రీప్రభృతి శబ్దములువోలె శాస్త్రీశబ్ద మీకారాంత స్త్రీలింగరూపము నిర్వివాదమ్ముగా నుండందగు. పుల్లింగమైన "శాస్త్రీ" అను శబ్దముయొక్క ప్రథమావిభక్త్యేకవచనమును, శాస్త్రశబ్దము యొక్క స్త్రీలింగ ప్రథమైకవచనరూపమును నుభయంబును "శాస్త్రీ॥ అని యిట్లు దీర్ఘాంతముగా సమానాకారముతో నుండును. "నామంబుల తుది దీర్ఘంబునకు హ్రస్వంబగు॥ [తత్స; 54] అను సూత్రమున హ్రస్వమురాఁగా నుభయరూపంబులును సమానాకారములై "శాస్త్రి" అనియిట్లు హ్రస్వాంతత్వముతో నుండును. హ్రస్వజ్ఞానంబు గలయెడ నీసూత్రంబుననైన హ్రస్వంబు మఱంతసార్థకంబగు. ఇట్లు తెలుంగువ్యాకరణ మనుగ్రహించుటంజేసి తక్కిన విభక్తివచనంబులయందు సయితము స్త్రీశాస్త్రి పుంశాస్త్రిభేదము గానరాకుండు. ఉష్ట్రకప్వరంబు లొక్కపోలికనున్నను, పరీక్షాసమయము సంభవించునపుడు తారతమ్యము తెలియక మాననట్లు స్త్రీపుంస లక్షణభేదంబు గోచరింపక

మానదు. అట్లైనచో మీపార్థమన్యశ్రీమహోత్సవంబునకు స్త్రీలింగ శాస్త్రిశబ్దార్థము పనికివచ్చునా? యని యెవ్వరైన నడుగుదురేని యా లక్షణభేదము పెద్దలు విచింతురుగాక! అంతవఱకును వారి నమన శ్లోకాదులయందును నుభయవ్యక్తులకును సరిపడునట్టి శబ్దములె ప్రయోగించి కృతార్థుల మగుదుము. అయ్యో! పాపము. శ్లో॥ సురలోకోద్యోదవాద్యే। స్త్రియాంక్లీబే త్రివిష్టపమ్॥ శ్లో॥ "భిస్సాస్త్రీ భక్తమంధోన్నమోదనో స్త్రీసదీదివిః॥ అనిన యమరనిఘంటువున్నైన నెపుడేని ప్రతివాదులు నోటంబెట్టినచో స్త్రీవాచకమన్నచోట నింతసందేహము వీరిం బాధింపకుండును. "భిస్సాస్త్రీ" "అన్నచోటునంగూడ" భిస్సా-అన్నము. స్త్రీ-ఆఁడుది, "అనియే వీరి తాత్పర్యము చేసికొందురేని యికను బరప్రయత్నము నిష్ఫలము. ఏమీ!" యీవిమర్శన మహజ్ఞానము. ఈప్రేలపిండికి నింత సంతర్పణకోలాహలమా ? చాలు! చాలు! ప్రకృతంబునఁ బూర్వోక్తమహాభాష్యశేఖరాది గ్రంథంబుల ప్రామాణ్యమున లింగమర్థనిష్ఠముగాని శబ్దనిష్ఠముగాదు గాన బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులుగారు స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకమని వివరించిన సరణి సర్వవిధములను సర్వోత్కృష్టమై సమరరంగంబున సమ్ముఖీనంబగు పార్థనిష్ప్రపత్కంబువోలె సార్థకమై పరమ తేజంబునఁ బరిఢవిల్లుంగావుత! మఱియు, నీసమాధానము ప్రతివాదుల మతమునకుఁ దప్పో యొప్పో యీపత్త్రికాధిపతిగారి పేర నేమన్నవ్రాయుదురో! యొకటి రెండుపక్షంబుల కాలము పరీక్షించి తక్కిన యంశములకుఁ దిరిగి సమాధానము వ్రాసితీరుదుముగాక!

[సశేషము]

ద్వితీయ ప్రత్యభియోగము.

—:o:—

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిరచిత బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశికాపరపార్థమన్యు శ్రీమహోత్సవశేషము.

(చిరకాలమునుండి దాసరిపదముగాఁ బాడుచున్న క్లిష్టతమద్వంద్వార్థము విడనాడి తత్సమ ప [39] సూత్రమున గ్రంథకర్త వ్రాసిన కర్మధారయార్థసారాంశము నెఱుంగఁజాలక బ్ర॥శ్రీ॥ వఝ్ఝల చినసీతారామస్వామి శాస్త్రులుగారు గ్రంథములు సుబంధములు కాక మునుపే రాక్షస సం॥ ర భాద్రపదమాసాంధ్రసాహిత్యపరిషత్పత్రికలో దోషోద్ఘాటనసేసి ప్రబంధమగుటయే కాక గతించిన యాంధ్రపరిషత్తుపండితుల యొద్దఁ బల్మాఱిసూత్రార్థము చూపించినట్లు తెలిసినందునను, అందున దృశ్యాదృశ్యజ్ఞానులు నిజముగా గ్రంథకర్త ద్వంద్వార్థము తెలియంజాలకయే పొరపడియుండవచ్చునని శాస్త్రులవారి మనోరథమునకనుకూలముగా సంశయించుచున్నందునను, మామిత్రులు సూత్రమందలి ద్వంద్వార్థక్లేశమును గర్మధారయార్థసౌలభ్యమును విశదపఱుపుమని కోరుచున్నందునను, నయ్యది ప్రకటింపఁబడుచున్నయది.)

శ్లో॥ వఝ్ఝలాన్వయభూతాంధ్రగవ్యం చద్గ్రామ్యధర్మధీః
సీతారామస్వామి శాస్త్రినమ్యతే సవ్యపాణినా॥

ఈవఱలో స్త్రీలింగములవిషయమై వ్రాయఁబడిన బాల. వ్యా తత్స: ప.(57) సూత్రముక్రింది స్త్రీవాచకశబ్దముగుఱించి తగుశాస్త్రీయయుక్తులతో సమాధానమీఁబడినది (ఫిబ్రవరి 2 తేది-16సం॥.) దేశమాతలో, కాన నపుంసకలింగములఁగూర్చి కథింపఁబడిన యీసూత్రముయొక్క (తత్స-39) వ్యాఖ్యసారాంశమును లింగసందర్భమునసే

వివరించిబోధించుటయు న్యాయంబైనందున నీయుపన్యాసమందే "స్త్రీవాచకంబు"నకును సమాధానం బంశర్యాతమగాఁగ నట్టికథాక్రమంబు నకును నవతారించుచున్నారము.

ప్రతి వా దు ల పూ ర్వ ప క్ష ము.

"అమహన్నపుంసకముల కదంతములకు మువర్ణకంబగు" నను (తత్సమ39) సూత్రమునకు హ్రస్వాకారమంతమందుగల యమహత్తులైన నపుంసకలింగశబ్దములకు మువర్ణకంబు వచ్చునని యీగుప్తార్థప్రప్రకాశికలో నర్థము వ్రాయఁబడియున్నది. అట్లయినచో స్త్రీలింగమగు వృక్షశబ్దమునకు మూలములో నుదాహరింపఁబడిన "వృక్షమనురూప మెట్లుసిద్ధించును? మఱియు, దైవతము వృషభము, మొదలగు ననేకశబ్దములగతి యేమగునో తెలియకున్నది.

ప్రత్యుత్తరము.

ప్రతివాదులు "వృక్ష"మిత్యాదిరూపము కుదురక దోషమువచ్చునని యుద్ఘాటించుచు ముసుంగులో మెసంగినట్లు చెప్పుదురుగాని "యిదమిత్థ" మ్మని యీసూత్రమునకు నిట్లు వివరింపవలెనని కంఠోక్తిగా ఖండించి స్వాభిప్రాయమును స్పష్టపఱుపరైరని మేమాలోచించుచుండఁగా, నట్టితఱి మ॥ శ్రీ మైనముపాటి హనుమంతరావుగారికిఁ దమసందేహమును నివారించుకొనుటకై ప్రశ్నసేయ బ్ర॥ శ్రీ॥ వ॥ చిన సీతారామస్వామిశాస్త్రులవారికిట్టిదివిధంబున నీసూత్రమునకు (తత్స39) నర్థము వ్రాసిరని హనుమంతరావుగారు కాకతాళీయముగా నేతెంచి మాకు దానినందఁజేసిరి. సీతారామస్వామి శాస్త్రులుగారి సూత్రార్థవివరణము "అదంతములగు నమహత్తులకును నపుంసకలింగశబ్దములకును మువర్ణకమగుననియర్థము. అమహత్వనపుంసకత్వములు సన్నియోగశిష్టములు కానక్కరలేదు" అని ఈవిధముగా వ్రాయఁబడినది. అనఁగా "హ్రస్వా

కారాంతములగు నపుంసకలింగశబ్దములకు ముపర్ణకమగును." అని యిట్లు సముచ్చయార్థమున రెండు వాక్యములుగాఁ బై సూత్రమును వివరింపవలసినదని వీరిముఖ్యాభిప్రాయ మైనట్టులు స్పష్టపడుచుండెడి. ది 18—2—16 సం॥రం తేదిని (అనగా రాక్షస సం॥ర మాఘ శుం౧ర శు॥ న) హనుమంతరావుగారు పృచ్ఛసేసి యుత్తరము వ్రాయఁగా బ్ర॥ శ్రీ॥ వ॥ చినసీతారామశాస్త్రులుగా రీయమావాస్యనాఁడు ప్రత్యుత్తరము వ్రాసిరి. కృష్ణపక్షమంతయు నెక్కుడా లోచించి కాలయాపనతో వ్రాసిన వీరివ్రాఁతదృష్టి నాలోచింపఁగాఁ గృష్ణపక్షప్రతిభ నే వెల్లడించుచున్నదియని చదువరులే తెలిసికొందురు. పైఁగా "సన్నియోగశిష్టములు కానక్కరలేద"ని సంస్కృతపదము పెద్దబ్రహ్మండముగా నుపయోగించినారు. ఈపదమిట్టిసందర్భమున సార్థకమో? లేక ప్రయోక్తలకు మీఁదుమిక్కిలి మఱింతయనర్థకమో? యన్నయంశము తర్వాత విచారింతము. కాని ప్రకృతమున నిట్టిసమాసము సంస్కృతవ్యాకరణాధీనముగాన దీనిక్లిష్టాక్లిష్టస్వభావములును దీనియావశ్యకత్వానావశ్యకత్వంబులును గొంచెము పరికించి చూతముగాక! అమహాత్ములకును నపుంసకలింగశబ్దములకును ముపర్ణకమగునని యర్థమువివరించిన శాస్త్రిలవారి వచనశైలిచూడఁగా సముచ్చయార్థమున ద్వంద్వము చెప్పవలసినదని విశదమగుచున్నయది.

(1) ప్రథమపక్షమున. సముచ్చయార్థమున దంద్వసమాసము సాధించుట వైయాకరణమతమునఁ గుందేటిశిరమున శృంగమును మొలిపించుటగాని వేఱొకటిగాదు "గౌణ్యసంభవాత్॥ (అ 2 పా 3 సూ 3) అనుసూత్రమును వివరించుచోట "నహ్యేకశస్యోత్పత్తిస్సంభావయితుంశక్యాశ్రీమచ్ఛంభుసభిపాదానుసారిణో జీవన్తు॥ అని శంకరభాష్యమునఁ బలికినట్లు, వైయాకరణులు జీవించియుండఁగా సముచ్చయార్థ

మున ద్వంద్వము జరుపుట సామాన్యముగా సులభంబుగాదు. "పరస్పర నిరపేక్షస్యానేకస్య ఏకస్మిన్నన్వయ స్సముచ్చయః॥ అని సిద్ధాంతకౌముది యందు సముచ్చయపదార్థమును వివరించి గ్రంథకర్త సమాసము లేదని నిషేధించె. "పరస్పరనిరపేక్షస్యేతి" అనిప్రతీకమందుకొని "తత్త్వం చైకస్యక్రియాన్వయోత్తర మపరస్యాన్యత్రాత దన్వయాత్" శబ్దేందు శేఖరమందుఁ గారణంబు స్పష్టపఱుపఁబడినది. సమాసఘటకంబులైన పదార్థము లన్యోన్యమును సంబంధింపక ప్రత్యేకప్రత్యేకముగాఁ గ్రియతో స్వతంత్రములై యన్వయించుచుండగా నట్టి పదార్థములకు సమాసముగలుగ నేరదని కారణంబు పైవ్యాఖ్యానమందు విశదపఱుపఁబడినది. ఇట్టి యర్థమే "యదాపరస్పరనిరపేక్షాః పదార్థాః క్రియాయాం సముచ్చీయంతే తదా సముచ్చయశ్చార్థో యథాగామశ్వం పురుషమిత్యాదావాక్యే పరస్పరానుపేక్షాగవాదయో నయనక్రియయా సంబధ్యంతే॥ అని "చార్థేద్వంద్వః" అను సూత్రమున భాష్యమునొద్దఁ గైయటునిచే వివరింపఁబడి సమాసము నిషేధింపఁబడియె. మువర్ణకమును బొందుటలో నమహాదర్థముల యపేక్ష నపుంసకార్థములకును, నపుంసకార్థముల యపేక్ష యమహాదర్థములకును నెంతమాత్రమును లేనందున నేకార్థీభావరూప సామర్థ్యమ్ము లేమిం జేసి ప్రకృతసూత్రమున ద్వంద్వంబు దుర్లభంబు పరస్పర సాహిత్యమ్ము లేక యమహత్తులును నపుంసకార్థములును దీర్ఘంబునకుఁ దీర్ఘంబును బ్రసాదంబునకుఁ బ్రసాదంబునునై వేర్వేఱుగానునికి లోకానుభవంబై యుండఁగా నట్టిపదార్థములకు ద్వంద్వంబెట్లు సంఘటిల్లెను ఇట్టి శాస్త్రీయాంశమాలోచించియే "షడ్దర్శనీస్వతంత్రః" అని నిర్భయముగాఁ బ్రకటించుకొన్న శిష్టుకృష్ణతిక్క శాస్త్రులుగారు మున్ను శ్లో "అదంతానామ హాతాంక్లీబానాంచ మువర్ణకః" అని ద్వంద్వం బొనరింపక స్వకారిక రచియించుకొనిరో, లేక

బులోఁ గూడ నెక్కడనైనను నపుంసకలింగములకు ద్వంద్వంబు సంఘ టిల్లునా? అమహాత్ములలో స్త్రీలింగములున్నందున నమహాత్ములకును నిర భ్యంతముగా ద్వంద్వము గూర్పగలమని యెవ్వరైనను శాస్త్రులవారు మతాంగంబులు నల్పినను, వారు జంకక యట్టి యమహాత్ములతో నపుంసకలింగములకు నెట్లు ద్వంద్వంబు దొరకొల్ప సాహసింతురు? పోనిం డు. అట్టి లోకాతీతప్రజ్ఞగల స్వాములున్నయెడల నపుంసకలింగము లకుం గూడ ద్వంద్వంబు దాకొల్పు సూత్రంబులుపన్ని యింకనుముందు మువ్వర్ణకంబు లంటింపనిండు. అట్టివారి పౌరుషంబు లెట్లునాఁగి సఫలం బగునో చూచెదముగాక! ప్రకృతమ్మునందు సముచ్చయార్థమున సామ ర్థ్యంబులేమింజేసి ద్వంద్వసమాసము నమకూరదని సిద్ధాంతకౌముది యందే ప్రదర్శింపఁబడియెంగాన నట్టి గ్రంథగంధంబు నాఘ్రాణింపని దోషజ్ఞులకు నయ్యదిస్పష్టార్థమిం యుదాహరించి వివరించెద. ద్వంద్వ సమాసప్రకరణము;—"తత్రేశ్వరం గురుంచ భజస్వేతిసముచ్చయేః భీతూమటగాం చానయేత్యన్వాచయేచ నసమాసః; అసామర్థ్యాత్" ఈవాక్యమున "ఈశ్వరంభజస్వ; గురుంభజస్వ" అని ప్రత్యేకప్రత్యేక ముగా నీశ్వరుండును; గురుండును భజనక్రియతో సంబంధించుచుండ రెండువాక్యములు ఫలితార్థమ్ములై యీశ్వరునకును గురుపదార్థమున కును నెంతమాత్రమును సంబంధములేనందున నిచ్చట సముచ్చయార్థ ముగాన ద్వంద్వమురాదని నిషేధింపఁబడియె. అనఁగా నీశ్వరునకును గురువునకును నొకరిసంబంధమొకరికి లేకుండ నొక్కొక్కరినే వేర్వే ఱుగా భజించుట తోఁచుచుండి యీపదార్థములకు నితరేతరయోగంబు లేనందున సామర్థ్యములేమింజేసి యిచట నితరేతరయోగద్వంద్వమునకుఁ బ్రసక్తిలేదని గ్రంథకర్తతాత్పర్యము. కాఁబట్టి యిచ్చట "ఈశ్వరగు రూభజస్వ" అని చెప్పినచో నెట్లుద్వంద్వము శాస్త్రీయమో! యట్లే

ప్రకృతమ్మునను నొకదానియపేక్ష నింకొకదానికి లేకుండ మువర్ణకము బొందఁజాలిన యమహత్తునకును నపుంసకమునకును నితరేతరయోగ ద్వంద్వ మశాస్త్రీయమని స్పష్టపడుచున్నయది.

శ్లో॥ "చాన్వాచయసమాహారే తరేతరసముచ్చయే" అనిన యమరనిఘంటువు చెప్పినచార్థములలో "చార్థేద్వంద్వః" అన్న సూత్రముచఁ బతంజలిచే నితరేతర యోగసంహారములయందే సామర్థ్యము గలదని ద్వంద్వము చెప్పఁబడినది. ఈయమరనిఘంటువును వివరించుత తని లింగభట్టీయమునందును నితరేతరయోగార్థమునకు నీక్రిందివిధమున నుదాహరణమీయఁబడినది:—"ఇతరేతరయోగమనఁగా పరస్పరసాపేక్షములైనయవయవార్థములకు, ఒకక్రియతో సంబంధముఁగలుగుట; ఎటువలెనంటే:—దేవదత్తయజ్ఞదత్తాభ్యా మిదంకార్యం అని ఇక్కడ దేవదత్తయజ్ఞదత్తులు కూడుకొని కార్యముచేయవలెనుగనుక, అవయవార్థములు పరస్పరసాపేక్షములు"—అనియున్నది. పైయుదాహరణములో దేవదత్తయజ్ఞదత్తులు కార్యనిర్వహణమున మిళితులైనట్లు స్పష్టపడుచున్నది. అట్లు ప్రకృతమున మువర్ణకప్రాప్తియందు నమహత్తులకును, నపుంసకలింగములకును బరస్పరసాపేక్షత యవసరమ్ములేదు గదా! కావున "ఎవరికివారే యమునాతీరే" అనిన గ్రామ్యలోకోక్తి రీతిని నున్న యమహత్తులకును, నపుంసకములకును నితరేతరయోగం బెట్లు శాస్త్రీయమయ్యెను? ఇట్టి యితరేతరయోగద్వంద్వము నామమాత్రమున మనోరమముగాఁ గనఁబడి యుపోస్నానము పరికింపఁగా ఘృత కోశాతకిని స్మరింపించుచుండును. ఇట్టి ద్వంద్వంబొక్కటియే నామమాత్రన మధురంబయియుండినదననేల? ఇంకను నామమాత్రసమాధుర్యులైన ప్రతిద్వంద్వులు తమ యాంతరంగిక కటుస్వభావమును బ్రకటించుకొనుచు వృథాద్వంద్వయుద్ధమునకు డీకొని తలమెత్తి పూనులను సైతము తల

పడినవారై తుట్టతుదకు నాహూని పాదములం దమతలపడినఫలం బందిన వారు లోకములో నెందఱుండలేదు? ఉండనిండు. అనవసరంబైనట్టి యట్టి పరిత్రిద్వంద్వాల ద్వంద్వయుద్ధమిప్పుడు పోనిండు. ప్రస్తుతంబగు నవసరంబైనయీ యమహాన్నపుంసకద్వంద్వయుద్ధమెంత పౌరుషముగలదో! చూచుటకురండు. నిజంబుగా నమహాన్నపుంసకసూత్రమున నితరేతయోగద్వంద్వమే చెప్పఁకొన్నచో, "ఇతరేతరయోగేప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తే గమ్యతే ఏతత్, ప్లక్షోపి న్యగ్రోధసహాయో న్యగ్రోధోపి ప్లక్షసహాయ ఇతి" అనిన చార్థేద్వంద్వ (2—1—29) సూత్రస్థభాష్యమువలన "ప్లక్షన్యగ్రోధౌ" ఇత్యాదిలక్ష్యములయందుఁ బ్లక్షన్యగ్రోధములు క్రియాసంబంధములోఁ బరస్పరసహాయములుగా నున్నట్లుతోఁచినరీతిని నమహాన్నపుంసకములును నవినాభావముగా నున్నట్లుతోఁచి యత్తఱిసే మువర్ణకమునొందును. అపుడు "(1) పాణిపాదము (2) కుశకాశము (3) కురుకురుక్షేత్రము (4) మధురాపాటలిపుత్రము:—ఇత్యాది స్థలములయందే యమహాన్నపుంసకములు ప్రకరణవశమునఁ బరస్పరసాపేక్షములై యేకక్రియతో సంబంధించుచుండఁ దద్వాచకములకు మువర్ణకముగలిగి సూత్రవ్యర్థతలేకపోవుంగాన(1) పదము (2) కాశము (3) కురుక్షేత్రము (4) పాటలిపుత్రము ఇత్యాది ప్రత్యేకస్థలములయందు మువర్ణకము సిద్ధింపక పోవును. (1) రామలక్ష్మణులు వనమునకేగిరి ఈద్వంద్వమున రాముఁడును, లక్ష్మణుఁడును, నొండొరులవిడనాడకయే వనమునకు నేగినట్లు తోఁచును. (2) పార్వతీపరమేశ్వరులకు నమస్కారము—ఇట నన్యోన్యమును విడనాడకయుండిన పార్వతికిని బరమేశ్వరునకును నమస్కారము చేసినట్లు గోచరించును (3) అగ్నిషోములకీహోమద్రవ్యమునిచ్చెద—ఇక్కడ నవినాభావముగానున్న యగ్నిని సోముని వైశిష్ట్యమందు దేవతగాభావించి యిద్దఱకును నేకాహుతియే

యిచ్చినట్లు స్ఫురించుంగాని వేర్వేఱు దేవతలుగా భావించి ప్రత్యేకప్రత్యేకముగా నాహుతులిచ్చినట్లు గోచరింపదు. ఇట్టి శాస్త్రీయతాత్పర్యమే శబ్దేందుశేఖరమందు సిద్ధాంతమున నుద్ఘోషింపఁబడినది "ద్వంద్వః ప్రథమాంతానామేవ, నపరినిష్ఠితవిభక్త్యంతానామ్. చైత్రేణమైత్రేణచ కృతమితి వాక్యేఽవయవకర్తృత్వస్యైవ ప్రతీతేః। చైత్రమైత్రాభ్యాంకృతమితిసమాసే సముదాయకర్తృత్వస్యైవప్రతీతేః। తస్యవాక్యస్యసమాససమానార్థకత్వాభావేన తస్యతద్వాక్యత్వాభావాత్, అతఏవ యదగ్నయేచప్రజాపతయే చేత్యాదావ్యస్తే ప్రత్యేకందేవతాత్వప్రతీతః అగ్నిషోమాభ్యామిత్యాదౌ సముదాయేదేవ తాత్వప్రతీతిరితి వ్యవస్థాసిధ్యతి, తస్యాపితద్వాక్యత్వేతు సమాసవత్రాపిసముదాయే దేవతాత్వప్రతీతిరేవస్యాత్ ॥—అర్థము—ద్వంద్వముయొక్క యర్థమును దానివిగ్రహవాక్యముయొక్క యర్థమును సమానములు కానేరవు. "చైత్రమైత్రులచేతఁ గార్యం బొనరింపఁబడెను" నన్న సమాసస్థలమున జైత్రమైత్రులిద్దఱును నేకీభవించి పనిచేసినట్లు దోఁచుచుండును. "చైత్రునిచే మైత్రునిచేతను గార్యమొనరింపఁబడెను" నన్నవాక్యస్థలమున నట్టివిశేషము స్ఫురింపక ప్రత్యేకప్రత్యేకముగాఁ గార్యకర్తృత్వము తలంపఁబడును. అట్లే అగ్నికొఱకును బ్రజాపతికొఱకును నాహుతి నిచ్చెదనన్న వాక్యమున నగ్నియుఁ బ్రజాపతియు వేర్వేఱుగా దేవతలయి ప్రత్యేకప్రత్యేకమాహుతులు గొన్నట్లు తోఁచును. అగ్నిషోములకొఱకు నాహుతినిచ్చెదనన్నచో, అగ్నిషోములపై నిద్దఱియందు దేవతాత్వము ప్రతీతివిషయమై యొక్కటియే యాహుతి యిచ్చినరీతిని గోచరించును. అని పైవాక్యములకు ఫలితార్థము. కావునఁ బ్రకృతసూత్రమున ద్వంద్వము సేసినచో నేకార్థీభావరూపసామర్థ్యవశమున నమహాన్నపుంసకపదార్థము లన్యోన్యమును గ్రియాన్వయములో విడనాడనట్లు తోఁచి "హ స్త

పదము" ఇత్యాదులందులనే మువర్ణకముగలుగు. అథవా, "నటునిహ స్తమును బదమును నృత్యమున మనోజ్ఞముగాఁ బ్రవర్తిల్లె ? ఇత్యాది లక్ష్యములయందు నమహన్న పుంసకములు, ఏకక్రియలోఁ బరస్పరసాహిత్యముననున్న చోటులందునే మువర్ణకముగలిగి "పదము" ఇత్యాదిప్రత్యేకశబ్దమునందు మువర్ణకము రాకపోవును. ((1) (2) "ఇతరేతరయోగే ప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తే" అన్న భాష్యమునఁ జకారద్వయ సమనుకారద్వయమున్న నసాహిత్యము తోఁచును.)

(2) రెండవపక్షంబున ద్వంద్వాభిమానులు "యేనవిధిస్తదంతస్య" [1—1—72] అనుసూత్రమందలి "యేనవిధిస్తదంతస్యేతి చేత్ గ్రహణోపాధినాంతదంతోపాధిప్రసంగః"అనినవార్తికమందు విశేషణార్థకమైన యుపాధిశబ్దము భావప్రధానముచేసి విశేషణత్వమర్థము చెప్పినట్లును, "సప్తమ్యధికరణేచ" (2—3—36) అన్నసూత్రమందలి "కారకార్హాణాంచ కారకత్వే" అనువార్తికమందుఁ గారకశబ్దము భావ ప్రధాననిర్దేశమని కారకత్వ మర్థము చెప్పినట్లును. "యస్మాదధికంయస్యచేశ్వరవచనం తత్రసప్తమీ" (2—3—9) అను పాణినిసూత్రమును వివరించుతఱిని "యస్యచైశ్వర్య మీశ్వర్యతా ఈశ్వరభావ స్తస్మాత్కర్మప్రవచనీయ యుక్తాదితి" అని భాష్యమందు నీశ్వరశబ్దము భావ ప్రధానము నేసి యీశ్వరత్వపరముగా నర్థాంతరము చెప్పినట్లును, "తే॥ గీ॥ పరఁగుఁగఠినాద్రి జడలుతజ్జరఠకమఠ...(వసు 1—28) "సీ" ఘనసీధురక్తలోచనయుక్తిఁ గడనుండుమాతంగతతి నంటుమలినమెల్ల" (వసు 1—16) ఈపద్యములయందుఁ గ్రమమ్ముగా జడశబ్దము భావప్రధానమని జడత్వమర్థాంతరమునందు జెప్పినట్లును, మత్వర్థీయప్రకరణమునినచ్ ప్రత్యయాంతమైన మలినశబ్దమునకు మాలిన్యమర్థము నేసినట్లును, ప్రకృతసూత్రమందలి యమహన్న పుంసకశబ్దములు భావప్రధాన

ములనియెంచి యమహత్త్వనపుంసకత్వవాచకములకంటె ముపర్ణకము వచ్చుననియర్థము చెప్పఁదుమగాన నిపుడుమాయితరేతరద్వంద్వ మేల కుదురదనిశంకింతురేని వినుండు. [శత్సమ ప: 57 సూత్రములో స్త్రీలింగముల ప్రథమైకవచనమునకని జాతివివక్షచే బహువచనముండినరీతి నీసూత్రమందును భావప్రధానమైన యమహన్న పుంసకశబ్దమును బహువచనముగా నున్నయది శబ్దార్థములకునభేదసంబంధముగాన 57 సూత్రమున నర్థసందర్భమునకై స్త్రీలింగములనఁగా స్త్రీవాచకములని శబ్దపరముగా నర్థముచెప్పినట్లే, యమహత్త్వనపుంసకత్వవాచకము లని నయర్థము చెప్పఁబడియెనని యెఱుంగునది] అట్లైనచో ధనము వనము ఇత్యాది లక్ష్యములయందు నమహత్త్వనపుంసకత్వములు పరస్పరమును విడనాడక యున్నందునఁ బ్రకృతకర్మధారయార్థమున కభేదమైనద్వంద్వార్థముకుదిరినను. వాదములోఁ బ్రతిపక్షచారులకు నీడనివాసముగల్గించు "వృక్షము" కుదురుట యెట్లు? వారివిద్యాకృషికి ముఖ్యమై యుపాయమునకుఁ బనికివచ్చు "వృషభము" కుదురుట యెట్లు? ఇంతియకాక, "దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనంతు దైవతమ్" అనుకీర్తిని దమసజ్జనహేలనామాత్రమున నధీనమయి తెనుంగుజగమును మునింగిపోనీక పట్టుకొని పరమునకుఁ బనికివచ్చు "దైవతము" కుదురుటయెట్లుతటస్థపడును? కాఁబట్టి ప్రతివాదులకుఁ గేవలముద్రవ్యప్రధానమయినద్వంద్వముకుదురునట్టిసూత్రమక్కఱకువచ్చుఁగాని వట్టిభావమే ప్రధానమైన ద్వంద్వమాలోచించినచో ఫలంబెంతమాత్రమును లేదు

3 ఇంకను ద్వితీయపక్షంబునఁ బ్రతిభటులు–"న హ్యైకక్రియాయిత్వరూపం సాహిత్యమస్తి వాచ్యం క్రియాభేదేపి ధవఖదిరౌపశ్య ఛింధీత్యాదౌ ద్వంద్వదర్శనాత్। సాహిత్యస్యా నుభవాచ్చ। అతఏవ రాజపు**రోహితౌ స్వారాజ్యకామౌ యజేయాతామిత్యత్ర లక్షణాభావాత్ ద్వంద్వ**

ఆశ్రీయతే। తస్మాత్సాహిత్యంనార్థః। కింతువాస్తవభేదో యత్రతత్ర ద్వంద్వః" అనియుక్తావళీశబ్దఖండయందు ద్వంద్వఘటక పదార్థములకు వాస్తవభేదమే యుండినంజాలుంగాని క్రియాన్వయములో బరస్పరసాపేక్షత యనవసరమని చెప్పినందునను (1) "శ్లో॥ సంఘైక శేషద్వంద్వేషు। కేచిత్సామర్థ్యలక్షణమ్। ప్రత్యాశ్రయమనస్థానం క్రియాణాం ప్రతిజానతే॥ వృషలైర్న ప్రవేష్టవ్యమిత్యేతస్మిన్న్ హేయథా। ప్రత్యేకం సంహతానాంచ। ప్రవేశః ప్రతిషిధ్యతే" అని వాక్యపదీయమందు లక్ష్యానుసారమున ద్వంద్వైకశేషాదులయందుఁ బ్రత్యేకవాక్యపరిసమాప్తియు, సముదాయవాక్యపరిసమాప్తియు, ఒక్కచోటనే యుభయమును నంగీకరింపవచ్చునన్న వచనమున "లోకములో శూద్రులులోనికి రాఁగూడ" దనినని షేధవాక్యమందు శూద్రుఁ డొక్కొక్కండును అనేకులునులోనికి రాఁగూడ" దని ప్రత్యేకసముదాయవాక్యపరిసమాప్తు లుభయమును నర్థమగునట్లు "శ్లో॥ వ్యవాయలక్షణార్థత్వా। దట్కుప్వాఙాదిభిస్తథా। ప్రత్యేకంవా సమస్తైర్వా। ణత్వంనప్రతిషిధ్యతే॥ అనియట్కుప్వాజితిసూత్రమునణత్వముపోలె, "నుమ్విసజనీయశర్వ్యవాయేఽపి" (8—3—58) అనుసూత్రమున నుమాదులతో నొక్కొక్కటితోడను, అనేకములతోడను గూడ నెడముండ తజేనిషత్వము చ్చుచుండఁగా "నుమైవవ్యవాయే। విసర్జనీయేనైవవ్యవాయే। శరైవ వ్యవాయేఽతి। కింవక్తవ్యమేతత్। నహి। కథముచ్యమానంగంస్యతే। ప్రత్యేకంవాక్యపరిసమాప్తిః దృష్టేతి" అనిపైసూత్రమందలి భాష్యమునందు సూత్రస్థద్వంద్వమునఁ బ్రత్యేకవాక్యపరిసమాప్తి యంగీకరించినందునను(2) బ్రకృతసూత్రమున ననుశ్లోలక్ష్యానుసారమునఁబ్రత్యేకవాక్యపరిసమాప్తి యంగీకరించియమహాత్ములకంటెముసర్వకముకునుసపుంసకముల [illegible] (సూత్రద్వంద్వసూత్రము) చెప్ప

దుమందు రేని లక్ష్యముగుదిరెడిగత్యంతరము లేమిం జేసి యల్లైయిత రేతర యోగార్థము వెడల ద్రోతురుగాక! ఇట్లు ద్వంద్వవాదులమతమందులక్ష్యము కునురనందున నేకార్థీభావరూపసామర్థ్యత్యాగమును (1) నేకవాక్యసాధ్యార్థమును వాక్యద్వయముచేత సాధించుటం జేసి వాక్యద్వయాపత్తిరూపగౌరవమును [2] స్పష్టమగు.

[4] చతుర్థపక్షంబున నట్లొప్పుకొనినను, ద్వంద్వవాదులకు "భక్షితేఽపిలశునే" అనున్యాయమున నింకను ద్వంద్వసంఘటన దుర్ఘటంబు. లోకములో సామాన్యశేషవాచకములకు ద్వంద్వము రానేరదు. [1] దర్వ్యఘటములు—ఘటము దర్వ్యములలో నంతర్భూతముగాన దర్వ్యశబ్దము సామాన్యవాచకము, ఘటశబ్దము విశేషవాచకము. కాన నిట్టి ద్వంద్వ ముండనేరదు. (2) వృక్షరసాలములు వృక్షము సామాన్యవాచకము, రసాలము విశేషవాచకము. ఇటువంటివని జెప్పిన ముక్తావళ్యాది గ్రంథప్రకారమున వాస్తవభేదము లేనందున నైద్వంద్వము రానేరదు. అట్లైయిచ్చటఁ బ్రసిద్ధముగా, ధనస్సు వనస్సు, దారు, ఇత్యాదులే నపుంసకములగుగాన నిట్టి జడములు, అమహాత్తులలో నంతర్భూతములైనందున నమహాన్న పుంసకశబ్దములు సామాన్యవిశేషవాచకములై ద్వంద్వము గగనకుసుమాయమానమగు. ఒకవేళ "యదిసామాన్యవిశేషవాచినో। ర్ద్వంద్వోనభవతీత్యుచ్యతే। శూద్రాభీరమ్। త్వణోలపమితి నసిధ్యతి। నైషదోషః। ఇవతావచ్ఛూద్రాభీరమితి ఆభీరాజాత్యంతరాణి। గోబలీవర్దమితి। గావఃశత్కాలితపుంస్కా వాహాయచ, విక్రయాయచ, స్త్రియఏవావశిష్యంతే" అను త్యదాదీనిసర్వైర్నిత్యమితి సూత్ర (1—2—72) స్థభాష్యమున "గోబలీవర్ద" మన్నచోట గోత్వజాతిలో బలీవర్దములు [వృషభములు] తద్భూతములైనందున గోశబ్దము సామాన్యవాచకము బలీవర్దశబ్దము విశేషవాచకమైనను నిట గోశబ్ద

ము ననాపుల్లే గ్రహింపఁబడి స్త్రీపుంసత్వభేదమున ద్వంద్వమెటులు సమ్మతిం పఁబడియెనో యట్లే ప్రకృతమునను సమహచ్ఛబ్దమునఁ బుంవాచకములగు వృషభాదిశబ్దములు స్వీకరింపఁబడి యున్న పుంసకభేదమునంగీకరించి ద్వంద్వము చెప్పఁబడునని ప్రతిభటులందఱేనివినుండు. ప్రతివాదులు గోబలీవర్దాదులవలె ద్వంద్వముకుదిరినదనుకొని దూరదృష్టిలేక ప్రాకృతలోక ప్రశంసయెడనోరెత్తియెఱుంగని మానిపుంగవులకు సైతము శృంగభంగముగా వింతుమనియుత్సహించుటయే కాని యందలియర్థమాలోచించుకొన్నచో ననర్థమే సంభవిల్లును. ఈసమాసమున స్త్రీపుంసత్వభేదము నెంచి ద్వంద్వము సిద్ధమైనను బలీవర్దములు [వృషభములు, గోజాతిలోనివేయైనట్లిచట నపుంసకములుగూడ నమహత్తులలోనివేయగును. అందున నమహత్తులై, నపుంసకములైన ధనవనాదిశబ్దములకే మువర్ణకమువచ్చుంగాని తమ "దైవతము" సిద్ధింపకపోవును. కానఁ దమయీయమహాన్నపుంసకద్వంద్వము గోబలీవర్దాదులద్వంద్వము వంటిది యనుకొని యీ పద్ధతింబడుటయు వెనుకటిపద్ధతింబడుటకంటెనునన్యాయ్యంబగును. మేమిట నపుంసకశబ్దమున నమహాన్నపుంసకములు గ్రహింతుమనుటకు వీలుపడదు, నపుంసకశబ్దమునఁ బ్రసిద్ధులైన ధనవనాదిజపములే విషయమగుంగాని మిక్కిలి క్వాచిత్కములై యప్రసిద్ధములైన మహాన్నపుంసకములు ఝషితి స్ఫూర్తివిషయంబులుగావు. కనుక నే స్థానివత్సూత్రభాష్యస్థమైన "సామాన్యాతిదేశే విశేషానతిదేశః॥ [101] అను బరిభాషను వివరించుతఱిని బరిభాషేందుశేఖరమున సామాన్యోపస్థితికాలేనియమేన విశేషోపస్థితిజనక సామగ్ర్యభావోఽస్యాబీజమ్, తేనానద్యతనభూతరూపే విశేషే విహితయోస్తయో [లఙ్లిటో] ర్నాఽతిదేశః, అని "ఆశంసాయాం భూతవచ్చ" [3-3-132] ఇతిసూత్రమునందలి భూతశబ్దమున ననద్యతనభూతపరోక్షానద్యతనభూత కాలవిశేషములు గ్రహింపఁబడవని

వర్ణింపఁబడియె. అట్లైయిట మహాన్న పుంసకములు గ్రహింపఁ బడజాలవు. ఇంతియకాక యమహాన్న పుంసక సూత్రమందలి యమహాత్తుల సాహచర్యమునఁజేసి నపుంసకములుగూడ నమహాత్త్వధర్మమున సదృశములైనవే గ్రహింపఁబడుచుండును గాని సదృశములుగాని యప్రసిద్ధకార్పాచిత్రమహాన్న పుంసకము లెట్లు గ్రహింపఁబడును కనుకనే "సమాచరణంచ సదృశయోరేవేతిసహచరితశబ్దేన సాదృశ్యవానుచ్యతే। రామలక్ష్మణావిత్యాదావపి సాదృశ్యమేవనియామకమ్। సదృశయోరేవసహావివక్షా తయోరేవసహప్రయోగశ్చత్యాస్సర్గాచ్చ అనిసహచరితాసహచరితయోరితిపరిభాష [103]యొద్దఁబరిభాషేందుశేఖరమందును, "ద్విత్రిశ్చతురితికృత్వోఽర్థే (8—3—43) అనుసూత్రమందలిశబ్దరత్నమందును, "అన్యగోస్సహయోనార్థ ఇతిగౌరేవాసీయతే న శ్వోనగర్దభ ఇతి" అని కర్మప్రవచనీయయుక్తేద్వితీయేతి సూత్రస్థభాష్యమునందును, ద్వంద్వఘటితపదార్థములు సదృశములే లోకప్రసిద్ధములని చాటఁబడినది. కాన, అమహాన్న పుంసక సూత్రస్థనపుంసక గ్రహణమున నమహాత్తులతో సాదృశ్యములేనింజేసి మహాన్న పుంసకము లర్థముకానేరవు.

(5) అథవా, పంచమపక్షమునఁ బ్రతివాదులిట్లనవచ్చును. ప్రకృతమందు నపుంసకశబ్దమున మహాన్న పుంసకములు గ్రహింపఁబడక సాదృశ్యవశమున ధనవనాదులైన యమహాత్తులే స్వీకరింపఁబడియె నేని యమహాత్పదముననే కార్యసిద్ధియై నపుంసకగ్రహణమునకు సార్థకతలేనందున నపుంసకగ్రహణమై యర్థాన్యథానుపపత్తిం జేసి యమహాద్గ్రహణంబున ధనవనాదిజాత నపుంసకములును, వృషభాదిసంస్కృతపుంలింగములును, నర్థముచెప్పి యిటనపుంసకపదమునకు మహాన్న పుంసకములే యర్థము చెప్పుదుము. ఈయంశమునకు "సప్తమీవిశేషణే బహువ్రీహౌ॥ (2—2—35) అనుసూత్రమందలి యీశేఖరము దృ

ష్టాంతము:—"సప్తమ్యంతస్య కర్త్రాద్యన్వయద్వారైవక్రియాన్వయాత్ విశేషణత్వేనసిద్ధేర్వైయధికరణ్యేపి సమాసజ్ఞాపనార్థం సప్తమీగ్రహణమ్। విశేషణగ్రహణంచ బ్రాహ్మణవసిష్ఠన్యాయేన తదతిరిక్తవిశేషణపరమ్। తదాహ॥ అతఏవేతి॥-దీని తాత్పర్యము. "శ్లో॥ కర్తృకర్మవ్యవహితా। మసాక్షాద్ధారయత్క్రియామ్॥ ఉపకుర్వత్క్రియాసిద్ధౌ శాస్త్రేఽధికరణంస్మృతమ్" అనిన వాక్యపదీయవచనమును సరించియు, "యస్యయద్ద్వారా కారకత్వమ్। తస్యతద్ద్వారైవ క్రియాన్వయ ఇతి వ్యుత్పత్తేః।" అనిన కారక శేఖరము ననుసరించియు, నధికరణకారకములైన సప్తమ్యంతార్థములు సంయోగాది సంబంధమునఁ గర్తృకర్మములతో నన్వయించియే క్రియతో నన్వయించును. కటమ్మునఁ జైత్రుండు శయనించు,—ఈవాక్యములో సప్తమ్యంతార్థమైన కటము చైత్రునితో సంయోగసంబంధమున సంబంధించి చైత్రనిష్ఠశయనక్రియకు నాధారమ్మయ్యెను. ఇట జైత్రుండు కటసంయుక్తుం డగుటం జేసి చైత్రునిశయనక్రియకుఁ గటమాధారమయ్యెంగానఁ జైత్రునివిశేషణాంశములోఁ గటమ్మంతర్భూతమయి క్రియావిశేష్యకశాబ్దబోధముగలిగెను. కావున నధికరణసప్తమ్యంతార్థములు క్రియతోనన్వయించునపుడు తప్పక కర్త్రాదులతో సంబంధించిన పిమ్మటచే యన్వయింపవలయు. అనఁగా సప్తమ్యంతార్థములైన కటాదులు సర్వదా విశేషణములుకాకతీరదు. ఇట్లుండఁగా "సప్తమీవిశేషణే" అనుసూత్రమునందు విశేషణగ్రహణముననే యిష్టార్థము సిద్ధించుచుండఁగా సప్తమీగ్రహణము వ్యర్థమయి వ్యధికరణబహువ్రీహియుంగూడఁ గలదన్న యంశమునకు జ్ఞాపకమయ్యె. సూత్రమున విశేషణగ్రహణము సప్తమ్యంతార్థవిశేషములకన్నఁ దక్కినవిశేషణములపరమ అని పైదానియర్థము. అట్లె ప్రకృతసూత్రమందును సాహచర్యమున సాదృశ్యమంగీకరించి యామహాత్ములైన ధనవ

నాదులే గ్రహింపఁబడినచో సూత్రస్థమగు నమహద్గ్రహణము ననే యభీష్టార్థసిద్ధి యగుచుండఁగా నపుంసకగ్రహణము వ్యర్థమయి మహన్నపుంసకములను యోగ్యమగుట ప్రతివాదులందు లేని యట్లయినచో వారు నభిధత్సులను చిరజీవులగుదురుగాక!

మేవివాదమును నమహన్నపుంసకసూత్రమున ద్వంద్వమంగీకరించినచో, (1) ఆత్యంతమనుకరించిన నర్థాభావరూపసామర్థ్యమునకు బాధ.

(2) ఏకవాక్యసాధ్యార్థములో వాక్యద్వయముచే సాధించుటంజేసి వాక్యద్వయాంతర్గౌరవము-అని చెప్పితిమి.

(3) ఇవుడు, సాహచర్యాదిసకు ననిత్యత్వ మంగీకరించి సాదృశ్యత్యాగము.

(4) నపుంసకగ్రహణాసక్తి యోగ్యమునంజేసి ప్రకృతార్థజ్ఞానంబును సంభవించు.

ఇట్లు ప్రతివాదుల ద్వంద్వపక్షమున ద్వంద్వమేకాక ద్వంద్వద్వయము సంభవిల్లుచున్నయది.

కాఁబట్టి, ద్వంద్వపక్షాంగీకారమున సౌలభ్యము కానరాదు. కాన నయ్యది యపార్థమగు.

ఇఁక గ్రంథకర్త మతమందలి కర్మధారయసమాసముయొక్క విమర్శనము

"అమహన్నపుంసకములు కర్మధారయమునకు మువర్ణకంబగు." (తత్స. మ 39 సూ అను సూత్రమందు "సంజ్ఞాసాపేక్షసామానాధికరణ్యే వైయధికరణ్యస్యాన్యాయ్యత్వాత్॥ అనున్యాయమున "మహద్వాచకములు కానివై నపుంసకలింగమై హ్రస్వాకారాంతములగు వానికి మువర్ణకమువచ్చును." అనిన సామానాధికరణ్యమే సమీచీనముగా నున్న

యదియని మా తాత్పర్యము. లోకములో బ్రాహ్మణకవులు, క్షత్రియ సార్వభౌములు—ఇత్యాదిస్థలములయందు "సంఖ్యావాన్ పండితః కవిః" "చక్రవర్తీ సార్వభౌమః"॥ అని యమరుండు క్రమముగా బ్రహ్మవర్గమందుఁ గవిపర్యాయములును, క్షత్రియవర్గమందుఁ జక్రవర్తిపర్యాయములును గేవలమును జెప్పుటచేతనే కాక, కవులు బ్రాహ్మణులే యగుటయుఁ, జక్రవర్తులు క్షత్రియులే యగుటయు, వేదశాస్త్రాదులయందుం గూడఁ బ్రసిద్ధంబుగాన "బ్రాహ్మణులైన కవులు, క్షత్రియులైన సార్వభౌములు" అని సామానాధికరణ్యమున లోకప్రసిద్ధికి ననుకూలముగా నర్థము సేయుట మంచిదిగాని గతిలేని వైయర్థ్యరూపసామర్థ్యము నెంచుకొని బ్రాహ్మణేతరులైన భోజరాజాదులు గూడఁ గవులున్నందునను, క్షత్రియేతరులైన యగ్బరు లోనగు చక్రవర్తులున్నందునను, "బ్రాహ్మణులును, కవులును (భోజరాజాదులు) క్షత్రిలును, సార్వభౌములును (అగ్బరులోనగుచక్రవర్తులు)" అని ద్వంద్వార్థము వివక్షించుట హాసా స్పదమైనయర్థమగుటంబగు. అట్లే ప్రకృతమునను, నపుంసకములు మహాత్ములుద్విత్వాములున్నను, అమహాత్ములునపుంసకములు లెక్కకుమీఱి యుండుట సుప్రసిద్ధము కాఁబట్టి సుప్రసిద్ధమార్గ మెంచి సామానాధికరణ్యమున నేకవాక్యములు చేసి చెప్పుట ఘంటాపథంబుగ మనంబునకల్పు టవంటిదియై పండితశ్లాఘనీయంబగు. అట్లయినచో, మా "వృషభము" ను "దైవతము" ను గుఱుకుట యెట్లందురేని వినుండు. లోకములో నొక దేవదత్తుఁడు సత్యభామానామకంబగు స్త్రీచిహ్నములం దాల్చి కథాక్రమమునందుపుడో నిప్పటిప్రత్యక్షప్రమాణము ననుసరించి "సత్యభామ శ్రీకృష్ణునితో సరససల్లాపములు సల్పినది, శ్రీకృష్ణుని వియోగంబున విలపించినది" అని ప్రస్తుతదశలోని స్త్రీలింగమున వ్యవహరింపఁబడునుగాని పూర్వపుంలింగమున వాడుట కలుగదు; కనుకనే "శ్లో॥ స

నకేశవతీస్త్రీస్యాత్। ల్లోమశః పురుషస్స్మృతః। ఉభయోరంతరంయచ్చ।
తదభావే నపుంసకమ్। లింగాత్ స్త్రీపుంసయోర్జ్ఞానే। భ్రూకుంసే
టాప్ప్రసజ్యతే॥ అని భాష్యమున స్త్రీవేషధారిపురుషవాచకమునందుఁ
డాప్ప్రత్యయాపత్తి యీఁబడినది. ఒకచైత్రుండు ప్రారబ్ధవశమున మ
తాంతరమందుఁ గలిసి నామాంతరముం బొందినచోఁ బ్రస్తుతావస్థకుం దగి
నగౌరవమే చేయఁబడును గదా! ఇట వృషభాదులకును నైనసంస్కృ
తజన్మములోఁ బుంలింగకీర్తి నొందినను. నపుంసములైన ధనవనాదు
లతో సమానముగా నమహన్నామముఁ దెలుఁగున ధరించి నపుంసక
"మువర్ణక" చిహ్నమున కుద్దేశింపఁబడుతఱిని బూర్వదశలోని పురుషో
త్తమకీర్తి యెట్లు రానేరదు? స్త్రీలమహత్తులలో సర్వసాధారణముగాఁ
గణింపఁబడినను, ప్రత్యేకముగా మహతీసంజ్ఞ యుంచుటం జేసియు, (57)
సూత్రమునం జేసియు నపుంసకత్వకార్యము సంభవింపదు. తిర్యక్కు
లకు "నమహత్తు" అనన తెలుంగువ్యాక్రియసంజ్ఞచేతనే జడంబు
లకుంబోలె నపుంసకత్వము సిద్ధంబయ్యె. మేము సూత్రమున ద్వంద్వ
ము చెప్పి సంస్కృతలింగమునం గొని మువర్ణక ముంతుమని ప్రతివాదు
లనంగూడదు. సంస్కృతపాండిత్యమున నాఱితేరిన సర్వోత్కృష్టులమ
నువారికే లింగములు దెలిసికొనుటలో భంగము గలుగుచుండఁగా
నొక్క తెనుంగుననే మునింగినవారికి సంస్కృతలింగప్రభావము మిక్కి
లి యయోమయముగాఁ గనంబడునని వేఱచెప్పనేల? బ్రహ్మభూయ
బ్రహ్మహత్యాశబ్దములకు నొకటియే ప్రత్యయమైనను లింగంబున భిన్నం
బులగుచున్నవిగదా! తెలుఁగునఁ దిర్యగ్జడంబులు నపుంసకములగు
ననుకొన్నచో సులభంబు. సంస్కృతమునఁ దిర్యక్కులైన వృషభా
దులు తెలుంగున నంతలో నపుంసకములెట్లగునని వింతపడవలదు.
సంస్కృతమునఁ బుంలింగములైన దూతాదులకుఁ దెలుఁగున స్త్రీత్వ
మ్ము దొరయుచున్నయది. విశ్వకర్మాదులవంటి వారికి స్త్రీత్వము(75సూ)

స్థిరపడుచున్నయది. సంస్కృతంబునఁ జతుర్ముఖుండయిన యా బ్రహ్మయ్యసహితము (76) విధివశంబున బ్రహ్మక్కయయ్యె వేయేల? వేదజనకుండగు శిరశ్ఛేదకుండైన యాబ్రహ్మ మాయొద్ద దలయెత్తుకొని తిరుగునా? యని తలవిరియంబోసికొని తిరిగెడు బ్రహ్మ స్త్రీలుకూడ నీతెలుంగువ్యాకరణప్రశంశను. బ్రహ్మస్త్రీలగుచుండఁగాఁ దర్యక్కులయిన వృషభాదు లీ తెలుంగున నపుంసకములగుట యేమిచింత? కాఁబట్టి యమహాత్తులై నపుంసకములైన యదంతములకు మువర్ణకమగు నన్న యేకవాక్యము నిర్బాధకంబగు. ఇఁకను మా "దైవతము" కుదురుట యెట్టులందు రేని యయ్యది మీద్వంద్వమతమందే దుర్లభమ్ము. ని॥ "బృందారకా దైవతాని పుంసివా దేవతా స్త్రియామ్" అనునమర నిఘంటువ్రసంజేసి యదంతమహద్వాచకపుంలింగము గాన (39సూ) ముబాధించి (21_2) సూత్రములచేత, నుత్వముబులు గ్రమంబుగా రావలయు. కావున "దైవతము" అని, యేసంప్రదాయమున నగునో ప్రతివాదులచేఁ దెలుపందగు. "అదంతములగు నమహన్నపుంసకములకు మువర్ణకమని యర్థముచెప్పినచో నిఁక నదంతమహన్నపుంసకములైనమిత్రాదులగతి యేమందు రేని వినుండు. ఇట్టి క్వాచిత్కమహత్తులయెడంగూడ నదంతనపుంసకత్వరూపసాధారణధర్మబాహుళ్యంబున నీసూత్రమే యుపలక్షణముగా జెల్లును.

(1) "గోత్రోక్షిక్" (7_1_90) అనుసూత్రములోని గోశబ్దము "ఔతోఽమ్శసోః॥ అనుసూత్రమువివరించుతఱిని, కైయటుండు "ఓత్తోణిదితిషత్రవ్యమ్, గోతఇత్యోకారాంతోపలక్షణార్థంవా వ్యాఖ్యేయమ్! వర్ణనిర్దేశేహితపరత్వప్రసిద్ధమ్" అని తపరకరణమ్మునఁ ద

క్విన యోకారాంతములు కుపలక్షణమని వచియించె. "గోత్రః" అనుత పరకరణమున గోశబ్దములోని గకారమవివక్షితమని శబ్దరత్నశబ్దేందు శేఖరవిషమీప్రభృతివ్యాఖ్యలు చాటుచుండు.

(2) అథవా, "ద్యోశ్చన్ద్రధిర్వక్తవ్యేతివార్తికే ద్యోశబ్దస్యోపాదానాదస్యాకారాంతాభావఇతివాచ్యమ్। ఉపలక్షణతయా వ్యాక్యానేనాదోషాత్॥ అని శేఖరంబున ద్యోశబ్దమోకారాంత సామాన్యమునకు పలక్షణమని చెప్పంబడియె.

(3) "ఙ్యాబ్గ్రిహాణం స్త్రీప్రత్యయమాత్రోపలక్షణమ్। తేనబ్రహ్మబంధూకరా యువతితరేత్యాదేస్సిద్ధిః। అనిశబ్దేందు శేఖరమున "ఙ్యాప్ప్రాతిపదికాత్" అను సూత్రములోని ఙ్యాబ్గ్రిహాణమాఙ్ప్రత్యయతి ప్రత్యయములు కుపలక్షణమని తెలుపంబడె.

(4) "విధ్యత్యధనుషా" (4-4-83) అనుసూత్రమున శేఖరమందు "ధనుషేత్యత్ర ధనురితి। కరణమాత్రోపలక్షణం ధనురితి। తేన విధ్యతిఖడ్గేనేత్యాదావపిన।" అని సూత్రస్థధనుశ్శబ్దము ఖడ్గాదికరణమాత్రమున కుపలక్షణమని వక్కాణింపంబడియె. ఈయుపలక్షణము వాక్యపదీయమందు— ద్వి—కాం శ13:—విధ్యత్యధనుషేత్యత్ర। విశేషేణ నిదర్శ్యతే। సామాన్యమాశ్రయస్త్వత్ర ద్రవ్యః కశ్చిత్ప్రతిపాదకః॥314:—శ్లో॥ కాకేభ్యో రక్ష్యతాం సర్పిరితి బాలోఽపి చోదితః ఉపఘాతపరే వాక్యే న శ్వాదిభ్యో న రక్షతి"— ఈసూక్తమును కాకులు ముట్టకుండ రక్షింపుమన్నచో కాకులవలననే కాక కుక్కలాదులవలనంగూడ బాలుండు రక్షించునట్లు శాస్త్రమందును నైతము లోకదృష్టాంత

మున విశేషపరవాక్యము సందర్భవశమున సామాన్యపరమగునని స్పష్టపఱుపంబడియె. అట్లె యీసూత్రమందును మాకు సుపలక్షణం బగు. మఱియు "గోతోణిత్" (7-1-90) అనుసూత్రములోని తపరకరణహేతువున గోశబ్దములోని గకార మవివక్షితమని యెంచి యీసూత్రమోకారాంతసామాన్యమున కుపలక్షణమనివ్యాఖ్యాతలన్నట్లు ప్రకృతసూత్రమును మహాన్నపుంసకములయెడ నుపలక్షణమనుటకు మాకు నుదగినంత వాచోయుక్తి వఱలుచున్నయది. ఈసూత్రమున నమహాన్నపుంసకశబ్ద మవివక్షితము. "అదంతములకంటె మువర్ణకమగు (39)సూ. అనియే సూత్రరచనచాలును, మిత్రము వృషభము, ధనము-ఇత్యాది మహదమహాన్నపుంసకరూపములు సిద్ధించును. సూత్రమందలి యమహచ్ఛబ్దము త్యజించినచో మహాన్నపుంసకములైన మిత్రము—ఇత్యాదులయందు వారికి మువర్ణకమిష్టమేకాన మహత్ పుంసలింగములైన రామశబ్దాదులపై మువర్ణకాపత్తి చెప్పవలయు అట్లైనపుంసకగ్రహణము సూత్రమునమానినచో నమహత్పుంలింగములైనవృషభము-ఇత్యాదులయందుం బ్రతివాదులకు మువర్ణకమిష్టమేకనుక మహత్పుంలింగములయందే మువర్ణకాపత్తియునవలయును. మహత్పుంలింగములైన రామశబ్దాదులపైని నెంతమాత్రమును మువర్ణకాపత్తి చెప్పంగూడదు. "పుంలింగంబై మహద్వాచకంబైన నామంబు తుదియుత్వంబున కుత్వంబగు" (21)సూ అనునీసూత్రమున నంతరంగమగు నుత్వంబు రాంగా నదంతత్వంబు లేమింజేసి రామశబ్దమునకు మువర్ణకము రాదు. అనైమిత్తికమును బాత్రిపదికములోని కార్యమునుగాన నుత్వమంతరంగము. పంచమ్యంతనిమిత్తకమును, బహిర్భూతసంఖ్యాకారకాపేక్షమును ప్రాతిపది

కము తర్వాతికార్యమునగాన మానర్థకము బహిరంగము. కావుననే యీబాలవ్యాకరణమందు (21) సూత్రము వ్రాసిన తర్వాతనే (22) వ సూత్రము వ్రాయఁబడినది. (21) సూత్రములోని పుంలింగ మహద్వాచకగ్రహణమే (39) సూత్రములోని యమహన్నపుంసక గ్రహణము జాగిశ్చిన యమాగమును బోధించుచున్నయది. కాన న య్యది యవివక్షితము. అందు నీసూత్రము "గోత్రోరీత్" ఇత్యాదుల వోలె నుపలక్షణమని యెఱుంగునది ప్రతివాదు లీసందర్భమునఁ బ్ర త్యక్షక్రియసాహిత్యరత్నాకరాదులయందలి (1] యవివక్షితవాచ్య (2) వివక్షితాన్యపరవాచ్యధ్వనులం జూడం దగు. కాన, ఇట్టి వివక్షలేని యమహన్నపుంసకద్వంద్వము నెంతో నమ్మికొని ద్వంద్వయుద్ధంబు నకు డీకొని ప్రతికలయొందంగూడ "నపార్థమపార్థ" మని బొబ్బరించెడి ప్రతివాదుల మహాత్మ్యమును, బోధమయమును నెంతశ్లాఘింపఁదగియున్న వో యందఱువస్త్రలే భావింతురుగాక!! ఇంత యుపలక్షణవివరణము గ్రంథ కర్త పద్యసూత్రవ్యాఖ్యయం దేల చేయలేదందురేని, మాకుఁ గైయ టాచార్యప్రతిష్ఠ చెప్పించుటకై యట్లు చేయకుండిరని నేనూహించెద. "గోత్రోరీత్" సూత్రమును వివరించుతఱిని బతంజలియును నీసూత్ర మాకారాంతముల కుపలక్షణమని స్పష్టీకరింపలేదుగాని "ఔతోమ్" సూత్రస్థభాష్యసరణిం జేసి కైయటాచార్యుండు స్పష్టపఱిచె. కనుక గ్రంథకర్తలవివరణము కొన్నిచోట్లగంభీరశయ్యను వ్యంగ్యముగా నుం డెడిని. అయ్యది యాలోచింపక ప్రాజ్ఞస్వాములపార్థమనియెదరు. ప్రజ్ఞ స్వాములయినచో దీర్ఘచిన్తనము లేనందున వివరించి తమసామర్థ్య మును వెల్లడించుకొందురు. మీరు కైయటాచార్యులయినచో గ్రంథ

కర్తలు మేమును జీవించియుండగానే పతంజలిప్రతిష్ఠకుఁ దగుదరని యా! మీ తాత్పర్యమందురేని వారు పతంజలిప్రతిష్ఠకుఁ గాదఁగాని "ఆర్యశ్లో॥ బ్రహ్మశ్రీ కల్లూరి। శ్రీవేంకటరామశాస్త్రినామ సో। నైవ పతంజలిమూర్తి। స్సపతాంజలిమూర్తి రార్యవర్యేషు॥ అనిన యార్యావృత్తముంజేసి యార్యపద్యాలయందుఁ బడునట్టిదోసిలి గలవారనిన ప్రతిష్ఠకుఁ దగుదురని మా తాత్పర్యము "దాశ్వాన్"ఇతి సూత్రస్థమైన "చరిచలిపతీ"తి వార్తికంబునఁ బాక్షికంబుగఁ బతశబ్దము సిద్ధమైనందున "పత (పెద్దలపై) పడునట్టి, అంజలి=దోసిలిగలవారని యర్థము. అనఁగా యోగ్యులకు నమస్కరింతురని భావము. మేము యోగ్యులము కాము నియా! మీ తాత్పర్యమని యనవలదు. మీరు యోగ్యులే కాదు ఆగర్భశ్రీమంతులన్నట్టులు గేహ నామము చేతనే వఙ్ఞులై పుట్టినారు. కాఁబట్టి తమకునమనము తప్పకుండఁ జేయవలయును, కాని యొకవిశేషముగలదు. స్త్రీవాచకం బవాచకంబనియు, ఉపలక్షణం బవలక్షణంబనియు ఒప్పులకుప్పలు తప్పులకుప్పలనియుఁ దమరీపాండిత్యమునంజేసి యెక్కడనల్లరిసేయుదురో యని భయభక్తులలో మొదటిశబ్దము తమవంటి వారియెడ నుపయోగింతురు. రెండవశబ్దము తక్కినవారియెడ నుపయోగించి నమనము సేయుదురు.

స్త్రీవాచకము.

విరోధులిఁకను "స్త్రీవాచక" మన్నపద మాంధ్రవ్యవహారమునుమఱచి యహోబలపండితాదుల మతమునకు వ్యతిరేకముగా గ్రంథకర్త ప్రయోగించినట్టులీ మాఘఫాల్గునాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ

దరిగి సోల్చుంతసముగా వ్రాయుచున్నారు. అఫాల్గునసమానస్థపత్రికాంశ
మునకు ఫాల్గునుండే ["ఫలేర్గుక్చ" సూ-ఉణాది-శిపా: ఫల్గునః పార్థః
(క్షాల్గునో ఫాల్గునః) సమాధానము చెప్పుట న్యాయ్యంబుగా నట్లు
సేయంబడుచున్నయది మేమూనజులో ఫిబ్రవరి 2 దేశమాతపత్రికలో
"తత్సంభవేను శాస్త్రీయలింగస్వ లౌకికేశాస్త్రీయామపి శబ్దత్తో బుధ్యతే
తథానుభవాత్" అనుకేఖరపత్ర్యుయుదాహరించి "శునాయాజేత" ఇత్యా
దులయందు లౌకికలింగముకూడ గ్రహింపబడునని వచించితిమి. అ
హోబలపండితాదు లెచ్చటి ప్రకరణమున నవసరమైనందున "స్తనకేశవ
తీస్త్రీస్యాl ల్లోమశః పురుషస్స్మృతః" యనువచనంబున 'స్త్రీవాచక,
పదముచే లౌకికలింగవిశేషమునుం గ్రహింయించిరి. అందున సంస్కృత
శబ్దములయెడ శాస్త్రీయలింగము "స్త్రీ వాచక,, పదంబుచే నర్థముకా
నేరదని చెప్పవచ్చునా? ఈతత్సమప్రకరణస్థస్త్రీలింగశబ్దమున (57సూ)
శాస్త్రీయలింగమే యర్థము చెప్పకతీరదు గాన దానియర్థవివరణశబ్దమై
సన్నిధానవర్తియైన స్త్రీవాచకశబ్దములోని స్త్రీశబ్దమునం గూడ శాస్త్రీ
యలింగమే యర్థమగుంగాని దేశ్యప్రకరణమందలి లౌకికలింగవైశిష్ట్య
మును దెలుపంజాలదు. రాజమహేంద్రవురివాసియగు దేవదత్తుండు
"శాస్త్రిలవారితో మాటాడుచుంటి"నన్న యొతన్మాత్రివాక్యమే యుప
యోగించినచో సన్నిధానవర్తులయిన రాజమహేంద్రపురవాసి శా
స్త్రులుగారితోనే మాటాడుచున్నయర్థము ప్రతీతమగుచుండుంగాని విజ
యనగరములోని శాస్త్రులవారిదోసని యనుకొనరాదు. బ్రహ్మక్షత్రియ
వైశ్యశూద్రులన్నచో నిచ్చటి బ్రహ్మశబ్దమునకు బ్రాహ్మణుండే యర్థమ
గును. బ్రహ్మశ్రీలు సీతారామస్వామి శాస్త్రులు గారనిన
చో శాస్త్రులు గారు బ్రాహ్మణోత్తారసంపదగలవా
రనియునాయన బ్రహ్మయంతవారుగాన, గ్రంథములో లేనిపోనితప్పులు

నట్టి బ్రహ్మాలడ్డుగా నడ్డగింతురనియుఁ దోఁచును. అడవికేగి చైత్రుండు మైత్రునితో "స్థాణుహంసముచూచితివా? యనియనినచో "మ్రోడనిన యర్థమగును. తీర్థక్షేత్రములకేగి యీవాక్యమే ప్రయోగించినచో నట్టి వట్టి మొద్దన్న యర్థము చెప్పుకొనవచ్చునా? "శ్లో॥ గౌరిసాత్వరితంమ మాద్యపురితం దూరీకరోతుస్వతశ్చిత్రంస్థాణురశోకతా ముపగతో మూలోజ్ఝితోనీరసః" అనిన సాహిత్యరత్నాకరస్థ రసవదాద్యలంకారప్రకరణములోని శ్లోక ముచదివినచో నుభయార్థమును దోఁచును. "పశువాయజేత" అన్నచోట లౌకికలింగము గూడ నర్థము చెప్పినందున (వృషః) అన్నచోటం గూడనట్టి లౌకికలింగ మర్థమగునని దోషము చెప్పవచ్చునా? సందర్భాదులువిడిచి యర్థము చెప్పగూడదు గదా! వెండియుఁ బ్రతివాదులు "శ్రీకంఠము శ్రీకంఠమే, చాపఖండము చాపఖండమే" యన్నట్లు స్త్రీలింగమునకు స్త్రీలింగమే యన్నయర్థము వ్రాయఁగూడదా! యని యనవలదు. స్త్రీలింగమనఁగా నర్థమునకే చెందును. అర్థముపైని బ్రత్యయకార్యము జరుగనేరదు గాన నిచ్చట శబ్దార్థములకు నభేదసంబంధమున నట్టిమాట ప్రయోగింపఁబడియెనని తెలుపుటకై స్త్రీవాచకమనిన ప్రతిపదము వ్రాయకతీరదు. సమాసప్రకరణస్థమైన "స్త్రియాః పుంవద్భాషితేతి (6—3—34) సూత్రాదులవృత్తిలోనే స్త్రీవాచక పుంవాచకశబ్దములు సిద్ధాంతకౌముదిలో శబ్దపరముగాఁ ప్రయోగింపఁబడినవి. అయ్యవి సంస్కృతవ్యాకరణమున సుప్రసిద్ధమైన మాటలు సిద్ధాంతకౌముదీగ్రంథగంధ మేమాత్రమైనను మూర్కొన్నవారిట్టిచోటను దప్పుపట్టరు. మఱియు, విరోధులు, దారశబ్దమును బుంవాచకమనియు ననుటకుసాహసింతురని గ్రంథకర్తపైపెద్దగాదోషము మోపి యీమాసపుఫాల్గునాంధ్రసాహిత్యపరిషత్పత్త్రికలో వ్రాసిరి. దారశబ్దము

పుంవాచకమని సంస్కృతపరిచయమిసుమంతయైనను నున్నవారెల్లరు ను సునాయాసముగా నొప్పుకొందురు. ఈస్వల్పాంశమునకు సాహస మేయవసరము లేదు. సి॥ భార్యాజాయాథ పుంభూమ్ని దారాస్స్యాత్తు కుటుంబినీ॥ యనియమరమే ఘోష పెట్టుచున్నయది. పుంవాచకమనఁ గాఁ బుంలింగశబ్దమనఁ; స్త్రీవాచకమనఁగా స్త్రీలింగశబ్దమని యర్థమగు ను. దారశబ్దము పులింగశబ్దముగాదా। అందుఁదప్పేమున్నది? శ్లో॥ దా రాన్ పద్మభువ స్త్రీలోక జననీంవందేగిరాం దేవతామ్॥ అని ప్రతాపరు ద్రీయము. ఈస్త్రీవాచకపుంవాచకశబ్దములు విరోధులకు నెంతో య యోమయముగానున్నట్లూహించెద తన్నను. 60 సూ—సురశబ్దము.. స్త్రీతుల్యంబగు. 61 సూ.—దూతాదులకు స్త్రీత్వంబు బహుళంబుగన గు. 71 సూ—స్త్రీత్వంబున మతుబాదులు...75 సూ—విశ్వకర్మాదు లకు స్త్రీత్వంబగు, 76—సూ—బ్రహ్మశబ్దమునకు స్త్రీత్వంబగు—ఇ త్యాదిసూత్రములలో స్త్రీశబ్దమునకు నాఁడుదియర్థముగాక "స్త్రీ" అనఁగాసందర్భవశమున స్త్రీలింగమర్థము చెప్పికొన్నట్లు స్త్రీవాచకశబ్ద ములోని స్త్రీశబ్దమునకుంగూడ సందర్భవశమున స్త్రీలింగమర్థమగు. అందు స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకము పర్యాయమగు. 'స్త్రీ శబ్ద పుం' శబ్దములకు స్త్రీలింగపుంలింగము లర్థము కావుననే స్త్రీలింగశబ్దము నకు స్త్రీవాచకమనియుఁ బుంలింగశబ్దమునకుఁ బుంవాచకమనియు సం స్కృతవ్యాకరణంబున ఘంటాపథంబుగా వాడంబడినవి.

మఱియు, నీనిష్కారణద్వేషులు, స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచ కమని వివరించుట యహోబలపండితాదిసకలాంధ్ర వైయాకరణులమ తంబునకుఁబ్రబలవిరోధమని బొబ్బరించెదరు. అయ్యది దుస్సాహసము. 57 సూ. "వికృతౌచ స్త్రీలింగా స్త్రీలింగక సర్వనామధేయాస్స్యుః॥ (ఆంధ్రి-శ-చిం-అజం-పరి) వ్యా-వికృతౌచయే స్త్రీవాచకాశ్శబ్దాః

తేసర్వే“ స్త్రీలింగకవిశేషణవిశేష్యాభిధాయినస్స్యుః॥ (అహోబల యము) ఇట స్త్రీలింగశబ్దమునకు స్త్రీచలేనాకశబ్దము స్పష్టార్థమై ః ర్యాయపదముగా నుపయోగింపఁబడినది. ప్రతివాదులు, ఈసూత్రవ్యా ఖ్యయందు “సీతభక్తవత్సల, పంటచెలిపట్టి లోకైకభద్రచరిత” అని యుదాహరించుటంజేసి “స్తనకేశవతీస్త్రీస్యాత్॥ అనున్యాయమున ని చ్చట స్త్రీలింగశబ్దపర్యాయముగా వ్రాయఁబడినను, సీస్త్రీవాచకశబ్ద మువలన లౌకికస్త్రీత్వమేగ్రహింతుమని వితండవాదము నేయువలనుపడ దు. 60 సూ. “ఉభయవిధమహతీనామ్” అనుసూత్రమున వ్యాఖ్య యందు “స్త్రీలింగవిశేణస్యప్రాప్తత్వాత్, అస్త్రీలింగవిశేషణవిధానప వ సూత్రస్య తాత్పర్యమ్” (అహో-తీయము) అర్థము-అప్రాణివాచక ములై స్త్రీలింగములయిన యమహతులకు స్త్రీలింగవిశేషణము, (ఈప అలోనే) ప్రాప్తించుచున్నందు నస్త్రీలింగముగాని విశేషణమును విధిం చుటయందీసూత్రము చెల్లుననిన తాత్పర్యమును నహోబలపండితులు వివరించిరి (59) సూత్రమున స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకములని వి వరించుటంజేసి, యప్రాణివాచకములైన యీస్త్రీలింగామహత్తులు, ప్రతి వాదులమతమందు స్త్రీవాచకములు కానందున “వికృతౌచ” అనుపూ ర్వసూత్రముననిట స్త్రీలింగవిశేషణము వారిమతమునఁ బ్రాప్తింపనేరదు గదా! ప్రతివాదుల మతంబున అక్క, అమ్మ, ఇత్యాదులే స్త్రీవాచక ములగుంగాన నట్టి వానికేపూర్వసూత్రమున స్త్రీత్వమువిధింపఁబడఁగాఁ బ్రకృతంబైన యమహతీవిశేషణంబులకు నట్టివిధిచెల్లనందున (60) సూ త్రమువ్యాఖ్యానమున స్త్రీలింగవిశేషణ మేసూత్రమునఁ బ్రాప్తించు నని వ్యాఖ్యాత యారీతిన్వ్రాసెనో చెప్పవలసినభారము ప్రతివాదుల శిరంబున నే యొరగుచున్నయది, మామతంబుననో! [59] సూత్రము

లోని స్త్రీలింగశబ్దమును వివరించు స్త్రీవాచకశబ్దమున నెల్ల స్త్రీలింగపదములను గ్రహింపబడినందున మహతీవిశేషణములవలె సమహతీవిశేషణములను స్త్రీలింగములతోట ప్రాప్తించుటంజేసి గ్రంథము సమన్వయించుచున్నయది. ఇంతియకాక, [61 సూ.] "నియతస్త్రీప్రత్యయస్తు సర్వాసామ్। అను సూత్రవ్యాఖ్యయందు "సరస్వత్యాతు, 'మిన్నేటి శివజటావాసిని, ఇత్యుదాహృతమ్, తత్రైన కేవలం స్త్రీసమత్వమ్, కింతు స్త్రీవాచకత్వమవ్యాహతమె. నేతితద్రూపమపినార్థ్యేన "ధరాపరాగపటలాక్రాంతంబుమిన్నేటిరూపంతూభయేతిసూత్రేణ సమంజసమితి జ్ఞేయమ్, అని వ్రాయబడినది. అనగా, మిన్నేటిశబ్దము (గంగ) స్త్రీసమమేకాక యవ్యాహతముగా స్త్రీవాచకమునుగాన (59) సూత్రమునసే శివజటావాసిని, అన్న దీనిని విశేషణంబు స్త్రీలింగమయ్యెననియు, "ధరాపరాగపటలాక్రాంతంబు, అన్న మిన్నేటివిశేషణము (60) సూత్రమునన స్త్రీలింగమయ్యెననియు, దుందుభిధ్వానంబుతో నమహతియైనగంగపదము స్త్రీవాచకమని యహోబలపండితులే యుద్ఘోషించుచుండిరి. మఱియు "అనుతామితి సామాన్యవిధ్యేషీ స్త్రీవాచకాదమహన్నామ్నోయం ప్రత్యయః। 'అనుతాం స్త్రీనామసమానామ్, ఇతిసూత్రేణసోఽప్యేకత్వానికమున్నసామాన్యవిశిష్టస్య మోద్ధారాపాస్త్రత్వాత్తతో యాంతద్వ్యతిరిక్తేభ్య ఏవనామభ్య ఇతినిర్ణయః (అహో పే 279) ఇత్యాదులందు స్త్రీవాచకశబ్దము స్త్రీలింగశబ్దపర్యాయముగాక మహతీవాచకమేయర్థమయ్యెనేని కాంత, ఇత్యాదులందేసులోపము గలిగి గంగ, విద్య, ఇత్యాదులందు సులోపంబురాక మున్నకాపత్తివచ్చును. ప్రతివాదులు బ్ర॥ శొంఠి భద్రాద్రిరామశాస్త్రులుగారి యహోబలపండితీయాంధ్రీకరణమున్నైనను గ్రహింపలేకపోయిరని బాలిశు

చున్నారము. ప్రతివాదులు గ్రంథకర్తయే యీసందేహముతీర్ప వల యునని చున్నారు. కాని గ్రంథకర్తయేకాదు బ్రహ్మయైనను వీరిసందేహముతీర్ప లేడనియెంచి గ్రంథకర్త భీకల్లిదాగుండ వలసివచ్చెనని మేమెంచెదము. ప్రతివాదులమతంబున మహా- వాచకములైన "అమ్మ" ఇత్యాదులే స్త్రీవాచకములుగాని. యమహతీవాచకమైన, మి న్నె ను, స్త్రీ వా చ క ము గా దు గా నఁ బూ ర్వో . క్త మై న య హో బ ల పం డి తీ య ము ను సుప్పార్థప్రకాశికావ్యాఖ్యానము వోలె నపార్థంబయ్యెఁగని. ఒక్క-యహోబలపండితీయమే యపార్థమన నేల? వారను గ్రహించియొక్క-కంటితోఁ జూచియు జూడనట్లున్నం దున నీప్రపంచ మీరీతినున్నది గానిగట్టి గాఁదలంచుకొని రెండుక న్నులును విప్పిచూచినచో నీప్రపంచమంతేయు నపార్థమై యొకయరని మినములోఁ దప్పక నిష్పన్నకావలసినదే!! అహోబలపండితుఁడే యిపు డున్నచో నీప్రతిభటులయెదుట నున్నోత్తుంగనూపుప్రాణంబు (హో) లెగిరిపోయి యబలపండితుఁడు నిస్సంశయముగాసగునని మేమెంచెదము. లోకములోఁ బ్రచ్ఛన్నభ్రుద్వేషాభి రాములెంతవారైనను నున్నారు గదా! కాని ప్రకృతంబున "రోశబ్దంబొందు సంబోధనంబున స్త్రీవాచ కంబునకుఁ బరంబుగనగు" (ప్రౌఢ. శబ్ద-౧౫ సూ) "అస్త్రీమామిత్యర్థ ర్వణవచనే స్త్రీవాచకవ్యతిరిక్తానా ముదంతానామితి వ్యాఖ్యానాన్న తన్నాదిభ్యోప్యువర్ణకవికల్పోపిరుద్ధః॥ (అహో-296) ఇత్యాదిస్థలంబు లందు స్త్రీవాచకశబ్దంబున వెనుకంబలె నెల్ల స్త్రీలింగంబులును గ్రహిం పఁబడినచో, రోశబ్దమున "అక్క-రో ఇంతిరో, ఇత్యాదులువోలె 'లత రో, ఇత్యాద్యమహతీవాచకములుగూడ సాధువులుగావలసివచ్చునని ప్రతివాదులందురేని వినుండు. "తత్సంభవేతు శాస్త్రీయవిశిష్టేలౌకికే

శాస్త్రీయ మపిశబ్దతో బధ్యతే 'తథానుభవాత్' అను స్త్రియామితి సూత్రస్థపూర్వోక్త కైశిక ప్రకారంబున వేమిదివఱలోఁ జెప్పినట్లు పారిభాషికలింగమునకు లౌకికలింగము నను నొక్కొక్కచో లోకానుభవంబు నంజేసి గ్రహింపవలయుంగాన, వేదశాస్త్రంబులందుబలె నీయాంధ్ర వ్యాకరణంబునందును బ్రకరణ సామర్థ్యలోకా నుభవంబులంజేసి పారిభాషికస్త్రీత్వమే కాక స్త్రీవాచక, స్త్రీశబ్దముంచే నొక్కొక్కచో లౌకికలింగవిశేషము నయితము గ్రహింపవలయునని యహోబలపండి తాదిత్రయ కరణుల తాత్పర్యమైనట్లు స్పష్టపడుచుండును. అథవా "ఉభయగతిరిహ భవతి" అనిన భాష్యము కైయటస్థపరిభాషావశంబున "కర్తరికర్మవ్యతిహారే కర్త్రేప్సితతమేభ్యః కరణే, ప్రతిషిద్ధంచానధికరణ వాచి" ఇత్యాదౌ క్రియాలౌకికార్థః ఏవ (సంస్కృతవ్యాకరణంబున) నీతెలుఁగువ్యాకరణమందును నొక్కొక్కచోట స్త్రీవాచక స్త్రీశబ్దములచేత లౌకికార్థము గ్రహించుకొనఁదగునని విస్తరంబుతోఁ జాలును. కాఁబట్టి ప్రతివాదులు సంస్కృతవ్యాకరణసాంప్రదాయాంశ భూయిష్ఠంబులైన యహోబలపండితీయాదిగ్రంథంబుల పఙ్క్తుల యర్థ మ్మేఱయంజాలక పుస్తకరూపము చూచినంతమాత్రముననిట్టి వెఱ్ఱిమొఱ్ఱి యాక్షేపణములకుం దగిన పాండిత్యము కుదిరినను దశమాంతా హారితకీ" ఇనన్యాయముగ నివర్తనము ఖండంబుల లోకోపకారార్థమవతరించితిమని ఘోషించుకొంచున్నదోషులైన గ్రంథకర్తృనామధేయులు "నవాగ్ర" మని యన్యగారికిన్ ప్రసంగంబు చేయుట, విధేయము తోఁచనిచో నెక్కిరించు టవంటిది గుణితమరసాభాసంబునకే కారణంబయ్యెడిని. ఇట్లు స్త్రీలింగశబ్ద మునకు స్త్రీవాచకమనియహోబలపండితీయముంచే వివరించుటం జేసియీ మాఘఫల్గునాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోని ప్రతివాదుల యుపన్యా

సమును వెనుకటి యారాకునసం॥ర భాద్రపదమాసాంధ్రసాహిత్య పరి షత్పత్రికలోని యుప న్యాసమువోలె స్వవచనవ్యాఘాతమై లోకోప యోగము కాకతన యుప పదంబున సం దంబ ిద ాగ్ర!!

ఈవివరణమింకను జాలకుండెనేని యింకొకమాఱు మరల విశ దపఱిచి యాస్త్రీవాచకపదము నీయాంధ్రియున సైరంధ్రియుగాఁగఁ జొప్పించుటయేకాక "నైవపతంజలిమూర్తిః" అనిన పై యా వ్యాప్తి పాదము మొదటను బుంవాచకపదమే యున్నట్లు స్థాపింతురుగాక; వి రోధులు రాకున సం॥రభాద్రపదమాసాంధ్రసాహిత్యపరిషత్పత్రిక ముఖ భాగంబుననే బాలవ్యాకరణప్రశంస యెత్తుకొని యందలి శాస్త్రపరిభా షాపదంబులఁ గొన్ని కనం బఱిచి "పైనుదాహరించిన రీతి గం సామాన్య దురవగాహవిషయంబు లిందనేకములు గలవు అయ్యవి సంస్కృతసా హిత్యమును దర్క-వ్యాకరణశాస్త్రజ్ఞానమును గలవారికే బోధపడును. హైస్కూలుబాలురమాటకేమి అధికమగు పట్టుదలతో వాదించు చున్న మనగ్రాంథిక భాషావాదులలో నెందఱకట్టిజ్ఞానముగలదో నేను జెప్పఁజాలను. ఇట్లె టిత్వకిత్వాదులఫలములును, (సంధి3-25)సంస్కృ తశబ్దముల పుంస్త్రీ నపుంసకలింగాదుల (తత్సమ, 21-39-57సూ) రూపములును, హలంతసంస్కృతశబ్దముల ప్రథమైకవచన ద్వితీయైక వచనరూపములును, (తత్స. సూ 67-70) "ప్రాతిపదికసంబోధనోక్తా ర్థంబుఁ బ్రథమయగు" నను మొదలగు కారకపరిచ్ఛేదసూత్రములును వానివృత్తులలోని క్రియాసిద్ధిం బకృష్టోపకారకంబు కరణంబను మొదల గులక్షణములును, సంస్కృతతద్వ్యాకరణజ్ఞానముగలవారికి గాని యిత రులకు సుబోధములు కానేరవు" అని బాలవ్యాకరణమున వ్యాకరణ

తర్కశాస్త్రపారిభాషికపదము లనేకము లున్నట్లు ప్రకటించి యయ్య
వి తెలిసికొనుటకుఁ దగిన పాండిత్యముగలవా రరుదుగానుందురన్న
తాత్పర్యము ప్రకటించెదరేగాని యిట్టిపదము లపార్థము లనఁగా సాహసిం
పలేరు. అట్టిస్థలిలో గ్రంథకర్త యోషాంబుజాంఘ్రితాదులు వాడిన స్త్రీ
వాచకమనిన పారిభాషికపదము ప్రయోగించఁగా నపార్థమని యనుటకు
నెట్లుసాహసించిరో తెలియకున్నది. ఏతద్వచనములు స్వవచనవ్యాఘా
తములుగాఁ గాబట్టియు "శాస్త్రాద్రోపమాస్సనిగ్రహః" అనున్యాయంబునఁ
గరంతప్రియసస్థలేని నిష్కారణద్వేషమూలకమను రీతినే యుండుం
గదా!! ఈకలికాలంబున బ్రాహ్మణజాతిలోనే బ్రహ్మవిద్వేష
మెక్కువైయున్నదనుటకు గ్రంథములు రచించినవారే నయ్యవి భ
ద్రీకరణమన్యంబున దాము, పాలుమునాపాస్యంబునందును స్వశక్తివం
చనలేకుండ మోసము బ్రాహ్మణ్యము స్వాబలించెడుచు గ్రంథకర్త
యనఁగానే తొల్లి యోగనిద్ర ... సముద్రశాయి దామోదరు
తెల్లరును ద్రుప్పించి లేచి విశ్వ ... మనసానుకొని లోకోద్ధారము
సేయుదుమని చాటుచుఁ దమ ... లు తెలియఁజాలక గ్రంథకర్త
ను రసాభాసముసేయఁ బ్రయత్నించెను. అట్టి తిరికూర్పుండలేనట్టి
సముద్రశాయులకుఁ గొందఱుభక్తులకువలె బాదులు చేరి క్షీరాబ్ధిపత్రం
బులారంభించి పూజాసమస్కారంబులకు లోపంబులేకుండ వారిని
బత్రితోఁ బూజింతురుగాని యీగ్రంథకర్తయుపరి సత్కేవబుద్ధి స్నేహం
బుననుండి న్యాయార్యామార్గంబున నపద్రతుములైన మాకుఁ గళ్యాణగుణంబు
లు గలిగి పండితపక్షపాతియైన లక్ష్మీనరసింహామూర్తి యిష్టదైవమై
యుండఁగా మాకు లోపమేమివాటిల్లును? "లక్ష్మీనృసింహా! మమ దేహి

కరావలంబమ్" అనిన వెంటనే మాకు జంఘాబలసంపదయేల సమకూరదు? కాబట్టి ప్రతిభటుల ధాటీటీకసంబు పరికింతుముగాక!!

సన్నియోగశిష్టము.

ప్రకృతంబున ప్రతివాదులు మ॥ శ్రీ మైనంపాటి హనుమంతరావుగారికి వ్రాసిన యుత్తరములో (తత్సమ 39) సూత్రమున కర్థము తెల్పునపుడు "అమహత్త్వ నపుంసకత్వములు సన్నియోగశిష్టములు కానక్కఱలేదు" అని వ్రాసిరి. ఆసూత్రములోని యమహత్త్వమును నపుంసకత్వమును సన్నియోగశిష్టములని యెవరుపల్కిరి? "సన్నియోగశిష్టానామన్యతరాపాయే, ఉభయోరప్యపాయః" (86) అనుపరిభాష వ్యాఖ్యలయందు "సన్నియోగశిష్టానామ్= సముచ్చయేన విహితానామ్। అని స్పష్టపఱుపఁబడినది మఱియు "ప్రత్యయః" (3—1—1) అనుసూత్రమున శేఖరమందు "యత్తువికారాగమాదేశానాం దేశాంశేనిరాకాంక్షత్వా "త్స్వరశ్చేత్యస్యానుపస్థితౌ, తత్సన్నియోగశిష్టప్రత్యయసంజ్ఞాయా అప్రవృత్తిరితితన్న......... పూర్వాంసీయుటితతో లాదేశే ప్రత్యయ సంజ్ఞాసన్నియోగే నేటో విధీయమానమాద్యుదాత్తత్వం నేయుట ఏవస్యాత్" 'అని వ్రాయఁబడినది. ఇట్లు వ్యాకరణమున నెక్కడఁ జూచినను సన్నియోగశిష్టశబ్దమునకు "సముచ్చయముగా విధింపఁబడినట్టి" యన్నయర్థము పండిత జగద్విదితమైయున్నయది. ఇట్టి స్థితిలో "అమహత్త్వనపుంసకత్వములు సన్నియోగశిష్టములు కానక్కఱలేదు" అని వజ్ఝలసీతారామ స్వామిశాస్త్రిలుగారు సెలవిచ్చిరి ఈసూత్రమందు మువర్ణక మొక్కటియే విధింపఁబడినది

గాని యమమహత్త్వనపుంసకత్వములు సముచ్చయముగా విధింపఁబడ నేలేదు. పరిషత్పత్రికలోనింక ననేకములైన వీరిదురవగాహార్థవాక్యంబులున్నవి గాని యిపుడు విస్తరముతోఁజాలును. శాస్త్రాంతరముల లోని పరిభాషాపదంబులే తెలుంగునఁ బ్రయోగింపఁగూడదనిన శాస్త్రిలు గారు సన్నియోగశిష్టపదము నెట్లు ప్రయోగించిరో! ఒకవేళ, ఏ హేతువుననైనను బ్రయోగింతురుగాక! అర్థమాత్రము శాస్త్రాంతరములోని యర్థముగా గానిపింపక వ్యర్థత్వము సంభవిల్లుచున్నది, ఏ ప్రబలపండితీయగ్రంథములో దీనియర్థసంప్రదాయము వివరింపఁబడినదో సెలవీయఁగోరెదము. ఇంకను బ్రాచీనలక్షణంబులు చాలక వీరల్పకాలములో నవలక్షణగ్రంథము రచింపవలెనని పరిషత్తులయందు ఘోషింప సాహసించుచున్నారట. "సాహసే లక్ష్మీః" అన్నారుగాన వీరు సాహసింతురుగాక! అపుడు తక్కిన వారందఱును సభను నా సా దింతురుగాక!! అట్టితఱిని మేమును జూచెదముగాక!!

ప్రకృతంబున సూత్రమందు వివరణలోపంబున్నచో రణలోపంబు సేయక ప్రతిభటులు తిరిగి ద్వంద్వయుద్ధంబునకుఁ దారసిల్లుదురుగావుత!!

శ్లో॥ హేప్రా [హేప్రష్టః) డపార్థపరతంత్ర పదైకదృష్టే। హం సాజ్ఞనోవిన్నృణవాని స॥ పా॥ కు రాస్థక్ష్ణు విద్ధిత్వముక్త రకుమారసపాదుమార్గ్య। మా మాహ్వహేన సమరాంగణ పార్థమూర్తిక్ష్ణ॥

స॥ పా॥

(సశేషము)



బ్రహ్మశ్రీ కల్లూరి వేంకట రామశాస్త్రి

విబుధవిరచిత బాలవ్యాకరణ

గుప్తార్థప్రకాశిక

1-11-1916 — దేశమాత

— పరిబోధకరణము —

—;o;—

పైనామంబుగల బాలవ్యాకరణవ్యాఖ్య పరిపూర్తిం జెంది వెలువడినసంగతి యెల్లరకును విదితమై యున్నదిగదా! ఈవ్యాఖ్యానములో (తత్సమ 57) సూత్రములోని స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచక మని యర్థము వ్రాయుట కేవలము వ్యాఖ్యాకారుని పొరపాటనియు. అయ్యది యపార్థ మనియు బ్ర॥ వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రు॥ వారిచేత (రాక్షసనం॥ర పుష్యమాసప్రాంతమున వెల్వడిన) భాద్రపదమా సాంధ్రసాహిత్య పరిషత్పత్రికలో వ్రాయఁబడినది. వారు తప్పులని యెంచుకొన్న యంశములలో నిదియేమిక్కిలి పొరపాటని కాఁబోలు! రాటమహేంద్రవరపురస్థగ్రంథకర్తపేర నిట్టియసందర్భ మెట్టులు వ్రాసితిరనిన యిత్యాదిసముద్ధత వాక్యములతోఁ బ్రత్యేకముగాఁ బనిగట్టుకొని యుత్తరములు సైతము విమర్శకపక్షమునుండి పంపఁబడినవఁట. తమపాండిత్యము నందు నింతదృఢవిశ్వాసము గలిగి గ్రంథకర్త పరిశ్రమ నధస్పందమ్మునకు నంటఁద్రొక్కి తమదృష్టికి మీఱినయంశమ్ముల నపార్థమపార్థమని మృదుత్వముఁ జెప్పిన మృగస్వామివాదములతో తమ సామాన్యవిద్యార్థులంబలె కసరి గద్దించుచు "వివాదశ్చవివాహశ్చ సమయోః శేవశోభతే" అనెడిలోకోక్తికి వ్యతిరేకముగా సమానస్కంధతను మీఱజేసిట్టియంతటి సీతారామస్వామి శాస్త్రులవారివంటి యుత్తములతో బహిరంగముగా జేకొని వాదిగించుట యసంగతమును అత్తి

సాహసమును, లజ్జాకరమును నయ్యెడిసని మామానసంబునకుం దోఁచుచున్నను వ్యాఖ్యాతలచేసిన యంశములు లోకులలోఁ గొందఱకు నిజముగా సత్యార్థము లేయని వ్యామోహము గలుగునేమో। యనినతలంపున జేసితిమి. "త్వమేవాహం త్వమేవాహం త్వమేవాహం నసంశయః" అనిన న్యాయమును గ్రంథకర్తతో మాంకునభేదం బయిన మనతాదాత్మ్యబుద్ధియుండుటం జేసియు, నెంతయో బలాత్కృతులమై ది 2- ఫిబ్రవరి 1916 సంవత్సరము తేదిగల దేశమాతాపత్రికాంతర్భాగమ్మున సిద్ధాంతకౌముది, శబ్దేందుశేఖరము, మహాభాష్యము, ఇత్యాదిగ్రంథములు ప్రమాణములుగాఁ జూపుచు స్త్రీలింగపదమునకు స్త్రీవాచకమని యర్థము వివరించుట న్యాయ్యంబే కాని యథార్థముగాదని ధ్రువపఱుపఁబడినది. పిమ్మట యింతటనే ప్రాంతమునఁ బ్రకటింపఁబడిన మాఘఫాల్గునాంధ్ర సాహిత్యపరిషత్పత్రికా మణిలో విమర్శకులు, సంస్కృత వ్యాకరణంబున స్త్రీవాచకపదము స్త్రీలింగపదమునకు వివరణం బగుట యథార్థమే కాని యహోబలపండితుఁడు లిఖితమార్గమునందు స్త్రీవాచకశబ్దమును వాడియుండ లేదని దృఢమనమ్ములోఁ గొన్న యహోబలపండితీయ వ్యాఖ్యానమందలి యంశములెత్తి చూపి యాంధ్రవైయాకరణుల వ్యవహారమునంతను గ్రంథకర్త నుండి స్త్రీవాచకపదమును స్త్రీలింగపదమనిన యర్థమునుపయోగించుట యసమంజసమని తిరిగి వ్రాసిరి. మరల, మేము తమగ్రంథమున యహోబలపండితీయము నందు(279, 317, 320,)పుటలలో స్త్రీవాచకపదమును స్త్రీలింగపద పర్యాయముగా వాడుట ది 2 అగష్టు 1916 సంవత్సరము తేదిగల దేశమాతృపత్రికావార్తాంశములో వ్రాసి ప్రదర్శించితిమి. బ్రహ్మశ్రీ భద్రాద్రి రామశాస్త్రులుగారు కూడ స్త్రీవాచకపదమును స్త్రీలింగమునకు వివరణముగా, నహోబలపండితీయమును జెప్పి నిరూపించి వ్రాసియున్నారు.

(2) మఱియు. మాఘ ఫాల్గున మాసాంధ్రసాహిత్యపరిషత్పత్రికారత్నములోనే విమర్శకమానులు "గుప్తార్థప్రకాశికాకారులు దారశబ్దమును బుంవాచకమ్మని వ్యవహరించుటకును సాహసింతురని తోచుచున్నది" యని వ్రాసిరి. దానికి మే మీస్వల్పాంశమునకు సాహసపర్యంతానుధావన మవసరము లేదనియు, సంస్కృతపరంబైన దారశబ్దము పుంలింగబహువచనముగాన సమానముగానే దానిని బుంవాచక మనవచ్చుననియు నాడే యామాసపత్రికలోనే వ్రాసితిమి. అహో బలపండితులును, తేన దారములు, ఇత్యాదిక మేవరూపమ్, బహుత్వ ఏవ దారశబ్దస్య పుంస్త్వమ్' అని 346 పుటలోఁ బుంలింగమని చెప్పుచుండఁగాఁ బుంవాచక మేల కాఁ గూడదో వింతగా నున్నది.

(3) "అమహాన్నపుంసకముల కదంతములకు మువర్ణకంబగు" నను (తత్సమ 39) సూత్రములోని యమహాన్నపుంసకశబ్దమునకు ద్వంద్వార్థమునువిడనాడి గుప్తార్థప్రకాశికాకారులు కర్మధారయార్థమును లిఖింపఁగానయ్యది గతిలేనిదోషకారి రచన గావున నట్లు వ్రాయఁగూడదని విమర్శకు లాక్షేపించిరి.

మేము ద్వంద్వసమాసపక్షమందు ననేక క్లిష్టదోషములు గనంబఱచి ద్వంద్వార్థమే గతిమాలిన యర్థమని మహాభాష్య, కైయట, కౌముదీ, శేఖర, విషమీ, శబ్దరత్న, పరిభాషేందు శేఖరాది గ్రంథములు ప్రమాణములు గాఁగ స్థిరపఱిచి శాఖాచంద్రమణముగా లక్ష్యసమన్వయపూర్వకమయిన కర్మధారయార్థ సౌలభ్యము వివరించి చూపితిమి.

(4) వారు స్వపక్షమయిన ద్వంద్వార్థమును వచించుటలో నమహత్త్వనపుంసకత్వములు సన్నియోగశిష్టములు కానక్కఱలేదని ప్రయోగించిరి.

అట్టి యోగశిష్ట శబ్దమునకు సాంస్కృతికవ్యాకరణజ్ఞులును సహోబలపండితాద్యాంధ్రవై యాకరణులును నీవటిలో సుప్రసిద్ధముగా వాడిన యర్థము సరిపడకయుండి యిక్కడి యపార్థముగాఁ దెల్ప మగుచున్నందున దాని యర్థ మేమనివిమర్శకుల నడిగితిమి.

(5) 'బృందారకాదైవతాని పుంసివా దేవతాస్త్రియామ్' అను కోశాదులవలనఁ బుంలింగమును నైన స్వతంత్రోదాహృతదైవత శబ్దము నకే స్వమతమంటూ పుంల్లింగక మేలరాలేదో! యంతిమప్రశ్నముగా నడిగితిమి.

ఆగస్టు 2 తేదిని నుదయించిన దేశమాత ప్రతికానంతరత్న మ్మున మే మిదంశములు ప్రకటించిన విషయ మెటువడిన యాంధ్రసాహిత్యపరిషత్ప్రతికాప్రకటనములు మూఁడిటిలోను మాలిఖించిన యంశమునకు బ్ర॥ వ. సీతారామస్వామిశాస్త్రులుగారు ప్రత్యుత్తరంబు లీయలేదు. వారి తాత్పర్యము సయుక్తికముగా వ్యక్తీకరింపఁ గోరుచున్నారము

స॥ పా॥

21—2—1917. దేశమాత,

బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక

విజ్ఞాపన

సుధీమణులారా!

"బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక"యను పేరంబరఁగు వ్యాఖ్యానము నాచేరచింపఁబడి ప్రకటితమయ్యె నన్న సంగతి యెల్లరకును విశదమే కదా! ఆవ్యాఖ్యానములో స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకమని పర్యాపదంబు వ్రాయఁబడఁగా నయ్యది గూడదనియు, "అమహన్నపుంసకముల కదంతములకు మువర్ణక మగు" నన్నసూత్రములోనియమహన్నపుంసకశబ్దము ద్వంద్వసమాసముగా వ్రాయవలసి యుండఁగా నటులు సేయఁబడలేదనియు, నంతగ్రంథము సేసిన గ్రంథకర్త యెడ నెంతమాత్రమును గౌరవమ్ముఁజూపకయౌద్ధత్యమున 'నపార్థమపార్థ' మనిపలుమాఱు విజయనగరనివాసులు బ్ర॥ శ్రీసీతారామస్వామిశాస్త్రులుగారు బొబ్బరించుచు నాంధ్రసాహిత్య పరిషత్పత్త్రికయందుఁ బ్రకటించిరి. విద్యావృద్ధవయోవృద్ధుల వదనంబులు కలవచనంబులతో మెలంగుట యుక్తంబుగాని కలహవచనమ్ములతో నలంగుట న్యాయ్యంబు గాదయుని, వ్యవహారములోనికి దిగినపిమ్మట నావేశమ్ము లవధిని మీఱించు ననియు నేనించుక సంకోచించుచుండ నంతట నాతిరస్కారమును సహింపక "త్వమేవాహంత్వమేవాహ" మ్మనున్యాయంబున నాయెడ నభేదబుద్ధిని సంచరించు సమరాంగణపార్థమూర్తిగారు శాస్త్రులుగారి యభియోగమునకుఁ బ్రత్యభియోగంబు సేసి, ది 2 ఫిబ్రవరి 16 సం॥ రము తేదిగల దేశమాతపత్త్రికలోను, ది 2 ఆగష్టు 16 సం॥ రము తేదిగల దేశమాత పత్రికలోను స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకశబ్దము పర్యాయపదముగా వ్రాయకతీరదనియు, సూత్రాంతరములోని యమ

న్న పుంసక శబ్దమున నిరుపమోగ ద్వంద్వ సాధనము క్లేశహేతువనియు భాష్యకైయట శేఖరాది గ్రంథములు ప్రమాణములుగాఁ జూపి ప్రకటించిరి. పిదప నాలుమాసములు గతింపఁగా నిన్న బవరి నెలలోఁ బ్రకటింపఁబడిన సల సం॥ ర భాద్రపదాశ్వయుజ మాసాంధ్ర సాహిత్యపరిషత్పత్త్రికలో బ్రహ్మశ్రీలు మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయ శాస్త్రులు గారును వజ్ఝల చినసీతారామ శాస్త్రులుగారును వరుసగా ద్వంద్వమును గూర్చియు ద్వంద్వ స్త్రీవాచక శబ్దములను గూర్చియుఁ బార్థమూర్తిగారి యాశయమునకు వ్యతిరేకముగా వ్రాసి ప్రకటించిరి యన్నట్లున్నది. బ్రహ్మశ్రీ సుబ్బారాయశాస్త్రులు గారు నన్ను మంచి వైయాకరణునిగా యీవఱకు వినుచున్నట్లు నాపుణ్యవశంబున మెచ్చుకొనుచు నన్నుం గాని లేక యితరవైయాకరణులం గాని యడిగి సందేహములు తీర్చుకొనవలయునని వ్యాసాంతమునఁ బార్థమూర్తిగారికి నుపదేశించినట్లును వ్రాయఁబడియున్నది. ఇట్టివ్రాఁతయే నామతానుసారులకు సంశయంబున నతిశయిల్లెడి యాశయమ్మును దెలుపఁగా బలాత్కరించినవి. ఉభయవాదులును నేకీభవించి కోరకుండనే సమాతతాము ద్వంద్వవాదులగు సీతారామస్వామి శాస్త్రులుగారికి నుపన్నకల్పమూర్తియై యేతెంచిన బ్ర॥ సుబ్బారాయశాస్త్రులుగారు, గ్రంథమునందు ద్వంద్వసమాసమును బరిహరించిన నాయభిప్రాయమును దెలుపఁబోడు నీశగా నరుదెంచిన పార్థమూర్తిగారిని నన్ను నడిగి ద్వంద్వస్థాపన విషయమైన సందేహములున్నచోఁ దీర్చుకొమ్మనుట మిక్కిలి యసందర్భగర్భవాక్యంబుగదా "యద్యస్తి వీర్యమస్త్యేవ। కర్త్మనకథయిష్యతి॥ యను మురారికవీంద్రుని వచనప్రకారంబునఁ గృత్యమే తెల్పును వేఱొకటి యేటికి? ఇంతియకాక, పార్థమూర్తిగారు ద్వంద్వసమాస బాధకము

లుగా వ్రాసిన ముఖ్యాంశములు కొన్నిటి నంటనైననంటక విడనాడిన వీరివ్యాసము పార్థమూర్తిగారికి సందేహములున్నట్టు లెట్లులారోపింప గలిగెడి? శాస్త్రదృష్టినిజూడక శ్లేశకారియై సూత్రలక్షణంబునకును నాగ్రంథసరస్వతికిని గర్భశత్రునగు నీనిష్ప్రయోజక ద్వంద్వంబింకను నీసూత్రంబును బట్టుకొని యుయ్యెలలూగుచో విచ్చలవిడి విహరింప నిచ్చెదనే? ఈవఱలోఁ బండితులపరామరికకు డాఁగి నెంతో ప్రయోజన కారిగాఁగ భ్రమియింపఁజేసిన యీద్వంద్వము నిపుడు పండిత ప్రపంచమ్మునుండి పటాపంచఁగాఁగ బాఱంద్రోలెదంగాక !! నిరర్థకంబైనయిట్టి యమహాన్నపుంసక ద్వంద్వమ్మునకు శాస్త్రమార్గంబునం గూడ నిత్యత్వమును నెలకొలుపఁ జూచుచుండెడి ప్రస్తుతప్రకరణంబులో "దుర్యోధనార్జునులు శ్రీకృష్ణసహాయమును గోరివచ్చిరి" యిత్యాదిసార్థకప్రకరణవిరోధివాక్య భ్రంశంబులతోనిండిన యీవ్యాసమునకు మహామహోపాధ్యాయబిరుదాంకితులగు శాస్త్రులుగారేకర్తలనఁగా సంశయము వొడముచున్నది. లేనివంకలు దేఁ జూచుచోఁదమలోనివంకలు వెల్వడుంగదా! ఏది యెట్లున్నను దదీయనామధేయ సువర్ణాంకితమై రూపధేయముగాంచిమిఱుమిట్లు గొల్పుచున్న యీవ్యాసంబుస్వయముగా సమాధానంబు చెప్పి గౌరవింపఁదగినదిగాని యన్యథా సేయందగినదిగాదు.

నేనును గాశీపుర నివాసులగు జాగదీశపండేజీవారికిఁ బ్రియశిష్యులును భాష్యాబ్ధిమథన సంగృహీత సుధీభావులును నస్మద్వంశముక్తామణులును నిర్ద్వంద్వులునైన బ్రహ్మశ్రీనరసింహ దీక్షితులవారి శిష్టాచారమార్గగతి విశిష్టచరణారవిందంబులయొద్ద శిక్షితుండనై యించుక శబ్దవిద్యాగ్రంథంబూరుకొన్నవాఁడను గాని యూరకున్నవాఁడనుగాను "శ్లో॥ నిర్ద్వంద్వోహిమహాబాహో। సుఖంబంధాత్ప్రముచ్యతే॥ అను గీతావాక్యప్రకారమునఁనట్లు నిర్ద్వంద్వులైన గురులయొద్దఁ బొత్తముపట్టిననేనారీతిని నిర్ద్వంద్వుండఁగా నేరకున్నను, నీప్రకృత ద్వంద్వమున్ద్రోసి

రాజనిమైన నిర్ద్వంద్వండ నయ్యెద. కావున సముద్ధతులయెడ సమాధానంబు చెప్పందగిన సమరాంగణపార్థమూర్తిగారిని సామవచనంబులతో నించుకవడి నవరించి నేను స్వయముగా నే సుశాంతిమతులగు శాస్త్రులవారికి నభిముఖుండనై గౌరవపూర్వకముగా సమాధానసంధానము గావించి యీవ్యర్థద్వంద్వంబును దప్పనకుఁ దలంగింతుంగాక ఆఱుమాసము లంతకాలయాపనము కానీను. మా రాజకీయకలాశాలయందుఁ బరీక్షాచర్చ జరుగునట్టి సమయము సమీపించినందున నెలవుదివసములలోఁ బ్రత్యుత్తరంబు నిచ్చెద. స్త్రీవాచకశబ్దము గతించిన వ్యాసద్వయంబున మిన్ను మన్నంటుటయె గాక మిన్నేఱుసైత మంటి పూతంబైనది గాన దానిం గూర్చి యించుకంతయే చర్చింపఁబడును. ప్రకృతంబగు స్త్రీవాచకశబ్దమంటిన మిన్నేఱు నల్గురును నను కొనుచున్న మిన్నేఱుగాదంట. మున్నేరునునర్థమెసుంగని మిన్నేఱంట. ఏమి! యీవిశ్వామిత్రార్థము పంట. ఔరా! అద్భుతం బుద్భూతంబయ్యెడి ధర్మంబే వర్ధిల్లుగాత!

ఇట్లు విన్నవించు కల్లూరి వేంకటరామశాస్త్రి
ప్రథమగీర్వాణపండితుఁడు
ఆర్ట్సుకాలేజి
రాజమహేంద్రవరము

18-4-1917 దేశమాత.

(బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక)

బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రి కృతము

ద్వం ద్వో ప శ మ న ము .

—*—

శ్లో॥ పంక్తితాఖండలాఖండ। సమ్మోదామృతదోహదమ్
ద్వంద్వోపశమనంకుర్వే। సోహంసత్కర్మ ధారయః॥

శ్లో॥ మహామహో పాధ్యాయం స।
త్కర్మధారయదూషణమ్
తాతాసుబ్బరాయశాస్త్రి
బ్రహ్మశ్రీభూ షణంబ్రువే.

ఓసుధీమణులారా!

1916 సం॥ రము ఆగస్టు నెల 2 తేదీగల దేశమాత పత్త్రిక యందు "ద్వితీయప్రత్యభియోగ" మను శీర్షికతో (సూ॥ 39. తత్స మ) "అమహన్నపుంసకముల కదంతములకు ము వర్ణకంబగు" నను బాలవ్యాకరణ సూత్రములోని "యమహన్నపుంసకములకు" అనెడి పదంబునఁ గర్మధారయసమాసవృత్తి యందలి యాంతరంగి కార్థమును నుదాహరణ సమన్వయసహితంబుగా 'జాటించి యచ్చటి ద్వంద్వవృత్తి యందలి దుర్లలిత వృత్తిని నాయెడ నఱమరలేని వృత్తితో మెలఁగు చుండు సమరాంగణ పార్థమూర్తిగారు మహాభాష్యకైయట శేఖరవా క్యపదీయవై యాకరణభూషణసారాదిగ్రంథమ్ములు ప్రత్యక్షసాక్షులుగా గ బహిరంగము సేసి దానిని బహిష్కరింపఁగా. ద్వంద్వపక్షపాతులగు వక్ష్యలచిన సీతారామస్వామిశాస్త్రులవారి పక్షము పాతము నొందెనని

భీతిని సంభ్రమించి కేవలమును నట్టి పక్షపాతమ్మే లేకుండఁదలంచి విజయనగరనివాసులు బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రులుగారు 1917 సం॥ రము సెప్టెంబరునెలలో వెలువడిననల సం॥ర భాద్రపదాశ్వయుజ మాసాంధ్ర సాహిత్యపరిషత్పత్రికలో "ద్వంద్వయుద్ధోపశమన" మను పేరంబరంగు నొకవ్యాసమును ద్వంద్వసాధకంబుగా నటించుచున్న దానిని లిఖించిరి యను సంగతి సందర్శించితిరి గదా! (2) కలియుంబడి కలహించువార లలో నోటిపోవుచున్న పక్షంబున "ఆపత్కాలే నాస్తి మర్యాదా" అనున్యాయంబు స్మృతినుంచి కనికరంబు గలిగి దయాళురగు సాధుపుంగవులతో మాటిమాట కైవసగిలకమయ్యియున్నయది. అది యొక్కటియే కాక బ్రహ్మశ్రీ తాతాసుబ్బారాయశాస్త్రులుగారికిని బ్ర॥ వస్ఝలచిన సీతారామస్వామిశాస్త్రులు గారికిని నేకగ్రామేవాసిత్వమును నేకవిద్యాశాలాధ్యాపకత్వమును లోనగు పరస్పర సాహాయ్యకారణంబులు నూనె సముద్రమ్ముగా నిరంబియున్న నని వినియున్నాఁడ జగమ్మునందుఁ బెక్కుప వీరినంటి మంచివైమానసములు సముచితమైన సమన్వత్తితో నినుచుండి యుదాసీనులైయున్నను బైనిం జెప్పిన కారణంబులు వీరిని బలాత్కరింపఁగాఁ బహుళ్ళే సూత్రమునందు సీతారామస్వామిశాస్త్రులవారి ద్వంద్వసమాసవిగ్రహంబును సాధించుటకు నెన్నెన్నియో క్రిందికి మీఁదికి సూత్రయుక్తులన్ని సుబ్బారాయశాస్త్రులుగారు లోటుపాటుల నొగ్గసావధాని లోటుపాటులు గాఁగ సింగారించి పొఁబెట్టి నారిరి. కాని యవియన్నియు శాస్త్రీయములు గానందునను నెన్నఁకకు రాక "కూష్మాండ స్వాహా" యను వేదశ్రుతి కేవలమా నుకూష్మాండంపడియున్నవి. సుబ్బరాయశాస్త్రులుగారికి నిజంబుగా నిష్కృష్టమైన పాండిత్యమే కలిగియున్నదియుందము. అయినను నోటికిపలుకకు పలుకుచున్న వృత్తి

కాపాత్రమునందు గట్టిగానము తెచ్చిపెట్టంజూచెడి తమ సింహనోటి పలుకులు చిత్తమువచ్చినట్లు చిత్తజల్లులుగాఁ జల్లినను నయ్యవి చెల్లాచెదరగుంగాని న్యాయ్యసిద్ధాంతసస్యంబునకు నెట్టులు ప్రశస్యంబగును? అయ్యది యటుండనిండు. (3) ప్రకృతంబునఁ గర్మధారయార్థమున వివరింపఁబడిన యీసూత్రార్థమునకును, క్రింది యుదాహరణములకును సమన్వయముగాదని ద్వంద్వవాదులు గభీరఘోషణములతో లోకులమనస్సులు వ్యాకులపెట్టుచుండిరి. గాన నట్టి సూత్రార్థమెట్టు లెన్నివిధములుగా సునాయాసమున సరియగునో యాప్రథమవ్యాసఘట్టమున విన్నవించి తర్వాతి వ్యాసఘట్టంబులందు ద్వంద్వమతఘట్టనమ్ము గావించెద. రాగద్వేషద్వంద్వాభిమానము మాని సత్కర్మధారయుండనౌ నే నొనర్చెడిన న్యాయంబగు వాచోయుక్తులు మీమనమున నాటునట్లు మననిసేయుదురుగాని నాసత్కార్యార్థమునకు విరుద్ధముగా "ఏవంహి దృశ్యతేలోకే, భిక్షుకోయం ద్వితీయాం భిక్షాం సమాసాద్య పూర్వాం నజహాతి॥ సంచయాయైవ ప్రవర్తతే" యని యజహత్స్వార్థావృత్తి ప్రకరణమందలి సమర్థసూత్రస్థ భాష్యకారవచనరీతిని భిక్షావందనములు సేయుండని స్వాములవారితన మూనిబలాత్కరింపను జుండీ పర్యవసానమున ద్వంద్వవిసంవాదార్థమును గర్మధారయ సంవాదార్థమునుగ్గ్రహించి గుప్తార్థప్రకాశికావ్యాఖ్యానంబునం బ్రకటించువాఁడ సుధీమణులు సావధానస్వాంతులై వినంగ వేఁడుచున్నాఁడ.

(చదువరులకు విసువులేకుండ ఘట్టములుగా విభజించి ప్రకటించెద.)

(4) లోకములో—శ్రీరాముఁడు, శివుఁడు—ఇత్యాదిమహాద్వా

చకముల యందలి మువర్ణకంబు పుంలింగచిహ్నంబనియు, వృషభము, ధనము—ఇత్యాద్యమహద్వాచకముల యందలి 'మువర్ణకమ్ము నపుంసకలింగచిహ్నంబనియు నెల్లరును నెఱింగినవిషయమేకదా!! ఇట్లుండని పుడు ద్వంద్వవాదులు మోపిన పెద్దనేరమేమనఁగా—ధనము, శబ్దము లోని మువర్ణకంబు నపుంసలింగ చిహ్నంబనియు, వృషభము, శబ్దము లోని మువర్ణకమ్ము పుంలింగచిహ్నమ్మనియు ననవలయునని గ్రంథకర్త ను బలాత్కరించి దేశమంతటను నల్లరి సేయుచుండిరి. ఒకరూపుగల వస్తువుచే రెండువిధంబులుగాఁ జెప్పవని బంపంశము. పెట్టినచో నెవ్వ రొప్పుకొంబడుదరు? ఒక్కరీతిరోఁగల శృంగములు దీసికొనివచ్చి దానిని మహిషీశృంగమనియు (గేదెకొమ్ము) నంతలోనే గోశృంగమనియు (ఆవుకొమ్ము) ననుండని బలాత్కరించినచో బలాత్కర్తలకు శృంగభంగమ్మేకాక చవిసలుగట్టికొని పోరినను లోకులామాట పాటింతురే? అట్లే 'ధనము'చోట నపుంసకలింగ చిహ్నంబని బోధింపఁబడిన మకారపుం గొమ్మును నంతలోనే వృషభముచోటఁ బుంలింగచిహ్నమ్మను మనినచో నగుబాట్లు రాకుండునే? కావుననే చిన్నపాఠశాలలో సైతము వృషభము-కాకము-ఇత్యాది తిర్యగ్వాచకశబ్దములును శబ్దలక్షణాన్వయము (పార్సింగు) వివరించునెడల "ధనము, వనము" శబ్దములుపోలె నపుంసకములు గాఁదలంపఁబడుచున్నవి. ఈవిధమ్మున నమహత్తులు నపుంసకశబ్దములు కాకతీరదుగాన, నమహత్తులయిన నపుంసకములని కర్మధారయ సమాసమని గ్రంథకర్తచేత సూత్రము విసరింపఁబడినది. [illegible] బుద్ధము, చైత్రము (భాగ్యము—నిసు।। చైవం దిష్టంభాగ [illegible] (స్త్రీపుంసాత్తిద్వితి) సూత్రముక్రింద వ్రాయఁబడిన లక్ష్యము చైవము, గాని ప్రతివాదులన్నట్లు చైవతము, గాదు. మహద్వాచక చైవత, శబ్దమునకు మువర్ణకము, ఏసూత్రమునఁ గలుగునని శంకింతురేని వినుఁడు.

(5) సూ॥ ౬-౪-౧౭౪॥ 'దాండినాయనహాస్తి నాయనేత్రి' సూత్రస్థభాష్యంబున 'యథాసపుంసకంలింగసర్వనామ'యని నపుంసకలింగము లింగములలో సర్వనామమని చెప్పంబడినందునఁ బుంలింగాది విభక్తులగు "ము" వర్ణకాదులు రానిచో లింగసర్వనామంబగు నపుంసకలింగపు 'ము', వర్ణకమే న్యాయంబున వచ్చును. కనుకనే "సామాన్యే నపుంసకమ్" అనువార్త్తికము న్యాయసిద్ధముగాని యపూర్వవిధి గాదని శేఖరాదివ్యాఖ్యలయందు వ్రాయంబడినది. దానంజేసియే (ఏకవర్ణవర్తిత్వాద్వాచః (వర్తినీత్వాత్, అనుటకు మాఱుగా) అనపరస్మిన్నికర్షేతి సూత్రస్థభాష్యప్రయోగంబును, "సామాన్యే నోపక్రమాత్ స్త్రీప్రత్యయాభావః" అను తత్రత్యకైయట గ్రంథమును, [2] కారకవిభక్తేర్బలవత్త్వాత్ ద్వితీయా" "బలవతీత్వాత్" అనుటకు బదులుగా) అను శేఖరప్రయోగము (3) "శరదః కృతార్థతా॥ (కృతార్థతా, అనవలసియుండఁగా) ఇత్యాది కవిప్రయోగంబులును స్త్రీలింగరూపములకుఁ బ్రతినిధిగా నుంపబడిన నపుంసక రూపములతో సాధువులగుచున్నవి. ఇంతియకాక, (4) 'శాంతో ద్వేగస్తిమితనయనం దృష్టభక్తిర్భవాన్యా" అను మేఘసందేశశ్లోకముయొక్క వ్యాఖ్యయందును, (5) 'దృఢభక్తిరితి జ్యేష్ఠే, అను రఘువంశద్వాదశసర్గస్థ శ్లోకముయొక్క వ్యాఖ్యయందును "దృష్టం భక్తిః యస్యాః" దృఢం భక్తిః యస్యాః॥ అను మల్లినాథసూరి ప్రదర్శితవిగ్రహంబులలో స్త్రీలింగభక్తి శబ్దమునకు సమన్వయములైన నపుంసకప్రత్యయాంత దృష్టదృఢశబ్దములు సంగతములగుచున్నవై యాసమాసంబులు సాధువులగు. ఇట్లే మిత్రము—(మహద్వాచకమగుచో) ఇత్యాదిక్వాచిత్కరూపంబులందుం గూడ సూత్రి మక్కఱలేకయే లింగసర్వనామంబగు నపుంసకలింగము, 'ము, విభక్తిన్యాయప్రాప్తంబగు.

(6) ద్వంద్వవాదులు పైసూత్రములో ద్వంద్వము రచియించి "అదంతనపుంసకములకు మువర్ణకముగు" నని విధి సూత్రము రచియించుకొన్నచో మీఁద మిక్కిలి గొప్పదోషములు సంభవించి యవిధిపడ వలసి వచ్చును. అది యెట్టిదియనఁగా నాకర్ణింపుఁడు.

1 తీర్థంశాస్త్రీ ద్వారక్షేత్రోపాయో పాధ్యాయమంత్రిషు— అను నిఘంటువున నుపాధ్యాయాది మహదర్థముల యందును తీర్థ శబ్దము, నపుంసకముగానఁ బ్రతిభటుల మతమునను 'తీర్థుఁడ' నుటకు బదులుగాఁ దీర్థమన వలసివచ్చును.

3 మహామాత్రాః ప్రధానాని— అనునిఘంటువున మంత్రివాచకమై మహదర్థకమైన నపుంసకప్రధానశబ్దమున 'ప్రధానుఁడు ప్రధానులు' అని కావలసియుండఁగా 'దైవతము' అను నట్టులు 'ప్రధానము' అనవలసి యుండును. ప్రధానశబ్దము మంత్రివాచకమైనపుడు పుంలింగముం గూడఁ గలదందురేని వైకల్పికముగాఁ బ్రధానమన్న రూపము తప్పక యవిధి నొంద వలసివచ్చును.

2 పరంధాముఁడు...ఇత్యాదిప్రయోగంబులు మొదలుగూడ నవిధి సంభవించును. ఇంతియకాదు. అనర్థాంతరంబులో నవధరింపుఁడు. 1 అధికమయి పిత్రార్జితమహాధనము.— ఈవాక్యంబున విశేష్యమహాధనముపోలె విశేషణములైన యధిక పిత్రార్జితశబ్దములుగూడ నపుంసకములై మువర్ణకముం బొందినట్లు— 2 జగన్నాటక ప్రవర్తకుఁడైన దైవమే రక్షకుండు— అన్న వాక్యము సంగూడ దైవవిశేషణములు నపుంసకలింగములు గాన జగన్నాటక ప్రవర్తకంబైన దైవమే రక్షకము— ఇత్యాది భ్రష్టప్రయోగంబులు ఘటిల్లించును. 3 నా మిత్రుండు దయావంతుఁడు— అనుచోట "నామిత్రము దయావంతము" అని యిత్యాదులు సర్వత్రి

యోగమ్ములు ప్రవర్తిల్లు. మేముంగూడ నిట్టిప్రయోగములయెడ లోక న్యాయమే యవలంబింతుమని ద్వంద్వవాదు లనంగూడదు. అట్లయి నచో వీరివిధి యవిధియగును. మామతమునందు విధివాక్య మవసర ములేకుండనే "న కేవలా ప్రకృతిః ప్రయోక్తవ్యా, నాపి కేవలః ప్రత్య యః; అపదంనప్రయుంజీత, అను శాస్త్రీయవచనంబునఁ గేవల ప్రకృతి ప్రయోగింపఁదగదు గాన దైవతాదిక్వా చిత్క-శబ్దములయొద్ద వేఱొక విభక్తికిఁ బ్రాప్తిలేమింజేసి లింగసర్వనామంబగు నపుంసకలింగపు 'ము" వర్ణకమే సునాయాసముగా న్యాయప్రాప్తంబై యవిధినొందవలసిన య వసరములేదు.

(7) ఇఁకను ద్వంద్వవాదులు "అమహత్తులైన నపుంసకము" లనఁగా "ధనమ్, వనమ్"— యిత్యాది నపుంసకములే యగుంగాన "వృక్షః, కాకః,— ఇత్యాది పుంలింగములు గూడఁ దెలుంగున నపుం సకము లేవిధిచేనగునందురో యువధరింపుడు. ఈసూత్రములోని య మహత్పదంబున యావదమహత్తుల నుద్దేశించి "అప్రాప్తేశాస్త్రమర్థ వత్" అను మీమాంసాన్యాయంబునఁ బ్రాప్తాప్రాప్తపర్యాలోచన జేసినచో నపుంసకత్వ మీవిధియే విధించుచుండు. అందున వృక్షాదు లు తెలుంగున నపుంసకములయ్యె. కనుకనే "సర్వాదీనితదంతానిచో క్తసర్వార్థ వాచకత్వ సమానాధికరణ సర్వనామపదవంతీతితత్రప్రాప్తా ప్రాప్తవివేకన్యాయేన సర్వనామపదవత్త్వాంశేపవవిధిః; సర్వార్థవాచక త్వస్యలోకతః సిద్ధేః" అనునబహుప్రీహావితి సూత్రస్థశేఖరము సంగత మయ్యె. అట్లై ప్రాప్తించిన యమహత్సాంజ్ఞగల శబ్దముల ననువదించి నపుంసకత్వ మిచట విధింపఁబడియె.

(8) ఒకవేళ సర్వాదీతి సూత్రమ్మున వ్యస్తపదమ్ములకు నుద్దేశ్య

విధేయభావమ్ము సంగతంబగు. ఇట సమాసస్థలంబుగాన నుద్దేశ్యవిధేయభావంబు పొసంగదందు రేని యట్లనవలదు. "లోహితోష్ణీషాఋత్విజః ప్రచరంతి" అను సమాసస్థలంబున మీమాంసా బాలప్రకాశ మీమాంసాన్యాయప్రకాశాది గ్రంథములయందు నుష్ణీషముల ననువదించి లౌహిత్యము విధింపఁబడుచున్నది గాన నిచటం గూడ సమాసంబున నెల్లయమహాత్ముల ననువదించి నపుంసకత్వవిధి బోధించుచునే మువర్ణకమును విధించుట నిర్బాధంబు. కావుననే "యత్తువృత్తా వుద్దేశ్యవిధేయభావే నానన్వయాదాశీర్విషయేచ తథాఽన్వయాన్న సమాసఇతితన్న వృత్తావపిప్రాప్తత్వాదిపర్యాలోచనేన లోహితోష్ణీషేత్యాదౌతథాన్వయదర్శనాత్ భాష్యేతథాన్వయే వృత్తేరసాధుతయా అనుక్తేశ్చేతిసమాసవాదేమంజూషాయాంవిస్తరః" అను షష్ఠీకారక శేఖరమును 'లోహితోష్ణీషా ఇత్యాదావితి" సోష్ణీషాఋత్విజః ప్రచరంతీతి వాక్యేనఉష్ణీషస్యప్రాప్తత్వాత్తదనువాదేన లౌహిత్యమాత్రస్య విధానాదితిభావః" అను తత్రత్యచంద్ర కలావ్యాఖ్యానంబును "యముద్దిశ్య ఆగమోవిహితః" అను పరిభాషేందుశేఖరస్థయదాగమపరిభాషయందలి గ్రంథమును "లోహితోష్ణీషాఋత్విజః ప్రచరంతీత్యాదౌప్రాప్తాప్రాప్తపర్యాలోచనాయాముష్ణీషాద్యుద్దేశ్యక లౌహిత్యాదివిధాయక శాబ్దబోధస్యాఖిలానుభవసిద్ధత్వాదిత్యన్యత్రవిస్తరః॥ అనెడి యత్రత్యవాక్యార్థచంద్రికయును సంగతంబు లగుచున్నయవి. అందున సమాసస్థలంబైనను నిట నమహాత్ములకు నపుంసకత్వవిధి నిరాతంకమ్ము. ము వర్ణకము నపుంసకలింగ విభక్తియగుటనిర్వివాదమ్ము. కానదైవతాది క్యాచిత్కమహాన్నపుంసనములందు లింగసర్వనామనపుంసకలింగవిభక్తి మువర్ణక

ము న్యాయప్రాప్తంబుగాన "నుపలక్షణ" మని సూత్రము నొద్దనేల వ్రాయలేదన్న ద్వంద్వవాదుల శంకకుం గూడ నవకాశము గున లేక సర్వమును సూత్రముదలి యథాస్థితిగ్రంథంబు రమణీయంబగు. (1) ఇంతియ కాక కర్మధారయము సమాసము సేసి యావదమహత్తులయందు నపుంసకత్వము విధించుచు మువర్ణకము విధించుచున్నందున నమహత్తులకు ము విభక్తి వచ్చునట్లే నపుంసకములకు మువర్ణకము వచ్చునని స్పష్టపడుచున్నది. 1 ఈముఖచంద్రునికి (కర్మ-స) నాహ్లాదకత్వమను రెను" ఈవాక్యమున ముఖమునం జంద్రత్వము విధించుచు నాహ్లాదకత్వము విధించుచున్నందున నాహ్లాదకత్వమున్నది యని యూహించి చంద్రునికి వైసర్గికమైన యాహ్లాదకత్వము లేదని యెవ్వరు నూహింపరు. (2) "ఈకన్యకారత్నమునకుం గాంతిపుంజము రెను" — ఈవాక్యమునం గన్యకయందు రత్నత్వ మతిదేశించి (ఆరోపించి) కాంపుంజమును విధింపంగా గన్యకకుం గాంతిపుంజమున్నదనియు రత్నమునకు లేదనియు నెవ్వరందురు? (3) ఈశాస్త్రి నర్యనారదునకుం గలహాశనత్వమొసంగెను"—ఇట్టివాక్యమున శాస్త్రి నర్యయందు నారదత్వము విధింపంగా శాస్త్రులవారికిం గలహాశనత్వముండినదని యూహించి నారదునికలహాశనత్వమునకు మొదటికే మోసము వచ్చుననుకొందురే? అనుకొనరు. అట్లే "యమహన్నపుంసకములకు మువర్ణకమగు" నన్న వాక్యమున నమహత్తులకే మువర్ణకము వచ్చి కేవలనపుంసకములకు రాదని యెట్టికుశాగ్రీయబుద్ధి కోవిదుండును గలలోనైనను దలంపఁడు. కాన, మిత్రము (మహత్తు) దైవతము —ఇత్యాది మహన్నపుంసకములన్నియు నీసూత్రముచేతనే నిరాతంకముగ సాధువులగు. అనవా ద్వంద్వవాదులు స్వపాండిత్యప్రకర్షముతో నీసూత్రమున మహన్నపుంసకములకు మువర్ణకంబు రాదని సుగ్రీవాజ్ఞ సేసినచో నీసూత్ర

మక్క—అలేకయే దైవతము-ఇత్యాదిమహాన్నపుంసకములకు మువర్ణకము పైనింజూపిన న్యాయమువలనను రాకతీరదు. ద్వంద్వముచేసి సాక్షాత్తు విధివాక్యము సేయరాదా? యనవలదు. పైనిం జెప్పిన రీతిని మిత్రము సౌఖ్యముడు—అనుటకు బదులుగా మిత్రముసౌమ్యము, ఇత్యాద్యపస వ్యవహారయోగంబులు సంభవించెడి కాన సూత్రమునం గర్మధారయార్థము శాస్త్రమార్గమున సుకరమును లక్ష్యానుకూలమును నయి యున్నది. ద్వంద్వమన్ననో! యశాస్త్రీయముల్లేశావహమును లక్ష్యప్రతికూలమును నగుచున్నది. కాన ద్వంద్వ మపార్థకము. పార్థమూర్తిగారి యుపలక్షణపద్ధతియును శాస్త్రీయమని స్థిరపడుటసంభోవుచున్నాడను.

ఇకను మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రిలు గారు నిర్ణయించిన ద్వంద్వసమాసార్థసిద్ధాంతమున "చార్థేద్వంద్వః" "గోస్త్రియోరుపసర్జనస్య ఆద్యంతౌటకితౌ" ఇత్యాద్యనేక సూత్రముల భాష్యములు పూర్వపక్షీకృతమ్ములుగా గాన నయ్యది యశాస్త్రీయమని కరతలామలకముగా దర్యాప్తి వ్యాసఘట్టములందు గనంబడిచెదంగాక!! ఓ సుధీమణులారా! మా కాలేజి యేప్రిలు. ఈయయిదవతేదినిమూయంబడు. గతించిన (21) వ తేదీగల దేశమాతలో బ్రకటించి మనవి చేసినరీతిని మీమనమ్ములు తృప్తినొందింపం బిదప సావకాశుండనై యనంతరగ్రంథము ప్రకటించెద.

ఇది 1 వ్యాసఘట్టము

ఇట్లు సుధీమణివిధేయుడు

కల్లూరి వేంకటరామశాస్త్రి

(సశేషము)

1917 సం ఏప్రిల్ నెల 18 వ తేదీ

(ఈనెల 4 తేది పత్రిక శేషము)

ద్వితీయవ్యాసఘట్టము.

[ద్వంద్వవిగ్రహనిగ్రహము]

శ్లో॥ పండితాఖండలాఖండ
సమ్మోదామృతదోహదం।
ద్వంద్వోపశమనం కుర్వే।
సోఽహం సత్కర్మధారయః॥ ౧

ఆ. గీ॥ గౌరవధీః కల్లూర్యన్వయ వేంకటరామశాస్త్ర్య
హంతు గదేయమ్। తాతా సుబ్బారాయా।
ఖ్యశాస్త్రివరసభి మహామహోపాధ్యాయమ్॥ ౨

ద్వంద్వాము లుదహరించుకొన్న ప్రకృతసూత్రీయార్థవివరణ వాక్యము ద్వంద్వవిగ్రహముపోలిక కైనను బనికివచ్చునా! రాదా! యనునంశ మీఘట్టంబున విమర్శింపబడును.

ఓ సుధీమణులారా!

"అదంతములగు నమహత్తులకును నపుంసకలింగశబ్దములకును మువర్ణకమగు ననియర్థము"—అని సీతారామశాస్త్రిలుగారు (తత్స39) సూత్రార్థమును వివరించిరి. యని ది 2-8-1916 సం॥రము దేశమాత పత్రికలోఁ బార్థమూర్తిగారు వ్రాసి యీవివరణవాక్యము సముచ్చయార్థముఁ దెల్పుచున్నదియు నియు "గౌణ్యాసంభవాత్॥ (అ౨పా3సూ3) అనుసూత్రమును వివరించుతఱిని "నహ్యాకాశస్యోత్పత్తిస్సంభావయితుం శక్యా శ్రీమత్కణభుగభిప్రాయానుసారిషు జీవత్సు" అని శంకరభాష్యము నన్నన్నట్లే వైయాకరణులు జీవించియుండ సముచ్చయార్థమున ద్వంద్వము సాధించుటదుర్లభమ్మనియుఁ బల్కిరి. పార్థమూర్తిగారి యట్టియభిప్రాయము తోడనే నేనును నేకీభవించెద. ఈయభిప్రాయమునకు వ్యతిరేకముగా ద్వంద్వవిగ్రహమునకే మొదలైనవాక్యములను చ శబ్దార్థముతో నన్వయించుట విధియాటంజేసి వైయాకరణీయవివరణ వాక్యమందు గీర్వాణభాషలోని చ శబ్దమునకు బ్రతినిధిగానుండి దదర్థముం దెల్పును, శబ్దమునకు నగానమహత్తుపదమునకు దనునపుంసకలింగశబ్దము లకును నున్నందునని దేమియిత రేతరయోగార్థకద్వంద్వవివరణవాక్య

మనుటకు నెంతమాత్రమును బ్రతిబంధము లేదని బ్రాసుబ్బారాయశాస్త్రి లుగారు ప్రబలముగాఁ బ్రతిజ్ఞ నేయుచుండిరి. నేనుమాత్రము "చ" శబ్దార్థకమైన పూర్వోక్త వాక్యములోని "ను" శబ్దద్వంద్వము వట్టివిఁగ్రహపుష్టికే పనికి వచ్చుంగాని ద్వంద్వవిగ్రహపుష్టికి నెంతమాత్రమును బనికిరాదని నిశ్చయించెద 'చ' శబ్దార్థకమైన 'ను' శబ్దములున్నంతమాత్రముననే ద్వంద్వవిగ్రహమైనచో తెలుంగుభాషలోని 'ను' శబ్దముల యర్థముం దెల్పునవేక 'చ' శబ్దములుగలవిగ్రహమ్ములన్నియు ద్వంద్వ విగ్రహములే కాఁదగియుండును గదా! అట్లు ద్వంద్వవిగ్రహపుష్టికిఁ 'చ' శబ్దపుష్టియే గొప్పయాధారమాలుగాని నీలంచతత్ ఉత్పలంచ—"నీలోత్పలమ్ అనినకర్మధారయవిగ్రహము లోని 'చ' శబ్దమ్ములుచూచి తనకు సముదాయపదార్థము ప్రధానముగానున్నదని ముతియుచు నికను ద్వంద్వవృత్తి కర్మధారయ వృత్తితో విగ్రహమ్మునకు వెనుదీయక డీకొనియుండెను. కాని విగ్రహమ్మున 'చ' శబ్దనానాత్వమున్నంత నే ద్వంద్వమ్ముగా నేరదు. [2] భాష్యకారులును "చార్థే ద్వంద్వః" అను సూత్రమును నివర్తింపుచుతఱి "చార్థ" ద్వంద్వము కర్మధారయమ్ముతోఁ గలియంబడు నని యంతకాలమునందే యాలోచించి ద్వంద్వమ్మును విమర్శించి "కర్మధారయవృత్తికి నీవెల్లప్పుడును శేషంబవే కాన నట్టిశత్రువునకు వృత్తికెనల్లానిద్ద గనత్వపకరుమని తగవుదీర్చి ద్వంద్వమ్మును దప్పునకుం గెంటిరి. కాని కర్మధారయమ్మునకుఁ గర్మనిర్వహణ శక్తియేమాత్రమైనను నుండినచో ద్వంద్వమ్మును దలంగింపవలయుననియే పతంజలి భగవానులు దీనిని శేషముగాఁ జూచిరిగాని యంతకంటె విశేషముగాఁ జూడరైరి. అటులుగాక ప్రకృతసూత్రమ్మున (39)సుఖశితిస్ఫురణంబు కలిగి యంతరంగమునోనిదైన కర్మధారయమ్మును బహిరంగమగు ద్వంద్వవృత్తి జంకక మెట్లుదారసిల్లం జాలెడిని ద్వంద్వనామంబు మతమ్మునం నేక 'చ' శబ్దములున్నంత మాత్రముననే ద్వంద్వవిగ్రహమైన మెక అమహాంతిచన పుంసకానిచ (అమహాన్నపుంసకాని) అనునట్టి మానసకర్మధారయ విగ్రహమందును ననేక 'చ' శబ్దములున్నందున నిట్టివృత్తితో నింత యేల విరోధింపవలెనో తెలియకున్నది. అందువవిగ్రహమందలి 'చ'

శబ్దనానాత్వము నేకాక యర్థసందర్భముం గూడఁ బరిశీలించి విగ్రహభే
దంబు నెన్నవలయునని స్పష్టపడుచున్నయది. ఒక్కవిశేషముగలదు.
వ్యాకరణశాస్త్రీయ తత్త్వమ్మాలోచింపఁగా ద్వంద్వవిగ్రహవాక్యము
ప్రథమా విభక్త్యంతములలోనే యుండవలయుం గాని యన్యథా యుం
డఁదగదు.(౩)ప్రకృతమున ద్వంద్వాదుల విగ్రహవాక్యము "అమహత్తు
లకును నపుంసకలింగ శబ్దములకును" అనిషష్ఠీవిభక్త్యంతములతో నమ
రియున్నది కాన నియ్యది యితరేతర యోగార్థమును బోధింపనేరక
సముచ్చయార్థమునే చాటుచుండెడు కారణమ్ము నాకెఱిఁగింపఁగోరెద.
వ్యాకరణశాస్త్రమందు సాంకేతికములైన కర్మ, కరణాదిపదార్థములకుఁ
గారకములని సామాన్య నామముగలదు. కారకమనఁగాఁ గ్రియతో న
న్వయించునది యనియు, లేక "కారకత్వం క్రియాజనకత్వం భాష్యేక
రోతిక్రియాం నిర్వర్తయతీతి వ్యుత్పత్తిదర్శనాత్ అతఎవషష్ఠ్యాః క్రియా
యామేవాన్వయః" అనుశాస్త్రమర్యాదంజేసి, క్రియను నెఱవేర్చునట
యనియు వ్యుత్పత్త్యర్థము. 'లోకములో సర్వవాక్యమ్మును గ్రియతో స
మాప్తిం జెందెడుంగదా! కావునఁ గ్రియాప్రధానమని యెన్నందగినది.
క్రియలేని వాక్యము విక్రియనొంది వ్యర్థమ్మగు. దానంజేసియే "క్రియలే
నిమాట యేమిప్రయోజనము? ఇత్యాదికముగాలోకోక్తి గలుగుచున్న
ది అట్టి ప్రధానమయిన క్రియచే నాకాంక్షింపంబడి దానితో నన్వయిం
చుంగావునఁ గర్మకరణాదిక కారకంబులకుఁ గ్రియతోడి సంబంధము బ
లిష్ఠమ్మగు "రాముఁడు గురునినుతించె"—ఈవాక్యమున "నుతించె"
అనఁగా నెవ్వరిని నుతించె, ననియాకాంక్షగలిగి 'గురుని, అన్నకర్మప
దార్థమును సమర్పించుటతోడనే యాకాంక్ష (ప్రశ్నము) యస్తమించె,
"రాముండొక్కబాణమ్మున వాలినిగూలించె"—ఈవాక్యమున, కూ
లించె, నన,గా నెవ్వరిని, దేనితోడ, ననియాకాంక్షజనియించి "వాలి
ని బాణమున, ననిసమాధానము సంధించుటతోడనే యాకాంక్షసమా
ప్తిం జెందె ఇట్లే, సంప్రదానాదికారకము లన్నియుఁ బ్రధానమైన క్రి
యనెఱవేఱునట్లు సాధనమ్ములగుచు దానితో నన్వయించుటంజేసి కా
రకములను నన్వర్థనామమ్మునకు నర్హంబులయ్యె (4) ప్రకృతమ్మున
నిట్టి క్రియాకారకమ్ములకుంగల పరస్పర సంబంధమే సామర్థ్యమనంబడు.

"అమహాత్ములకును నపుంసకలింగ శబ్దములకును ముసర్ణకమగు" నన్న యీద్వంద్వవాదుల ప్రస్తుతవాక్యమందును బూర్వోక్తశాస్త్రమర్యాదం జేసి షష్ఠ్యంతములు రెండింటికిని గ్రియయగు 'నగు' ధాతువుతోడి సంబంధము ప్రధానముగాని 'సు' శబ్దార్థముతోడం బ్రధానసంబంధములేదు. అనంగా 'సు' శబ్దార్థము ప్రధానముగా నుండియమహాత్ములనునపుంసకములను మేళగింపనేరదు. గాన ద్వంద్వసమాసము రానేరదు. కనుకనే "అతఏవైత ద్ధకచతుర్థ్యాద్యం తేన సుఖహితాదభిన్నసమాసః॥ ఉభయోరపిక్రియాన్వయేన పరస్పరసామర్థ్యాత్ ।అతఏవ హితేనచతుర్థీసమాసవిధానేతదోగే చతుర్థీజ్ఞాపకమిత్యాకరోక్తం సంగచ్ఛతే॥ అను షష్ఠీకారక శేఖరగ్రంథము సంగతమ్మగు. (అనంగా "దేవదత్తస్య సుఖంభూయాత్" ఇత్యాదవాక్యములయందు షష్ఠ్యంత దేవదత్త శబ్దార్థమునకును బ్రథమాంతసుఖ శబ్దార్థమునకును 'భూయాత్, అనుక్రియతోడనే సామర్థ్యసంబంధముండి యన్యోన్య సామర్థ్యములేనందున దేవదత్తసుఖశబ్దములకు సమాసము రాదనుపూర్వోక్త శేఖరతాత్పర్యము.) ఇంతియకాక "కారకాణాం క్రియాసమర్థత్వాత్। కారకాణాంక్రియయా సామర్థ్యమస్తి।నతేషా మన్యోన్యమ్ తద్యథా, నిశ్రయణ్యాదాభ్యాం కాష్ఠాభ్యాం సామర్థ్యమ్. నతేషామన్యోన్యమ్" అనుచునిచ్చిన మెట్లకు నుభయపార్శ్వములయందలి కఱ్ఱలతోడనే సామర్థ్యసంబంధముండి తమలోఁదమకుఁగట్టి సంబంధములేనట్లులు కారకంబులకుఁ గ్రియతోడనే సామర్థ్యసంబంధముండుగాని యట్టిసంబంధము తమలోఁ దమకులేదనెడి "యన్నైనే" త్యాది సూత్రస్థ భాష్యమ్మును సంగతమ్మగు. (5) అందు నద్వంద్వవాదుల వివరణ వాక్యములోని యమహాన్నపుంసకషష్ఠ్యంతములకు 'నగు' క్రియతోడనే సంబంధము గలిగి పరస్పర సామర్థ్యము లేనందున నియ్యది షష్ఠీవిగ్రహపుష్టికేపనికి వచ్చుంగాని ద్వంద్వవిగ్రహపుష్టికి నెంతమాత్రమును నుపయోగింపఁజాలదు. వేయేల! ఈశ్వరంచ గురుంచభజస్వ—అనునది యితరేతరయోగార్థ బోధకము" అనియితరేతర యోగార్థకముగా నుదాహరింపంబడిన యీశాస్త్రులవారి వాక్యమును శాస్త్రీయముగానేరదు, పైవాక్యమునందునీశ్వరుండును, గురుండును గర్మకారకమ్ములై సందుసందద్వాచకమ్ములు వేర్వేఱుగా ద్వితీయాంత

ములైయున్నయవి కర్మకారకమ్ములను రెండింటికిని "కారకాణాం క్రియా సమర్థత్వాత్॥ అనుపూర్వోక్త భాష్యోక్తిం జేసి భజనక్రియతో నన్వయంబు చెప్పకతీరదు. అందు ననుపసర్జనసమాసము చ్ఛయార్థమునకు విశేష్యభూతములైయీశ్వరపదార్థమును గురుపదార్థమును భజనక్రియతోం బ్రత్యేక ప్రత్యేకముగా నన్వయించుట విధియాటం జేసి చార్థమ్మునకుఁ బ్రాధాన్యములేని యీవాక్యమ్మును నితరేతర యోగార్థ బోధకమ్మంతమాత్రమునుగా నేరదు ఇయ్యది యితరేతర యోగార్థబోధకమ్మైనచో నిక్కడి "చార్థేద్వంద్వః॥ అనుసూత్రమునం బ్రధానమైన చార్థముతోఁ గర్మకారకమ్ములో నీశ్వరగురుపదార్థములు విశేషణములగా నన్వయింపవలయు. అట్లయ్యెనేని సమర్థమ్మయిన సాధ్యసాధన సంబంధమ్ము నమసిపోయి భాష్యవచనమునకు వైరుధ్యంబువాటిల్లు (6) మఱియు ద్వంద్వవాదులయాక్షేపణంబొండు గలదు. "యదగ్నయేచ ప్రజాపతయేచసాయంజుహోతి" యనెడి యీవాక్యములో ననేకచశబ్దములున్నందున నియ్యది సముచ్చయోదాహరణముగాక యితరేతరయోగోదాహరణ వాక్యమ్మని శేఖరకారుని తాత్పర్యమైనట్లు లంగీకరింపకతప్పదనియు, "చశబ్ద శ్రవణాత్పరస్పరసాపేక్షస్యైవపదద్వయస్యాఖ్యాతాన్వయాన్న వాక్యభేదః" అను మీమాంసాన్యాయ ప్రకాశగ్రంథమ్మున నగ్నిప్రజాపతి పదార్థములనేకచశబ్దార్థసమన్వయమ్మునం బరస్పరసాపేక్షత గలిగియే వాక్యభేదములేకుండ దిజాతముతో నన్వయించుననిచెప్పఁబడినందున నీవాక్యము సముచ్చయోదాహరణ మనుటకు నెంతమాత్రమును నవకాశములేదయు, నిట్టియితరేతర యోగోదాహరణ వాక్యమునుదాహరించెడి శేఖరకారుని మతమందే యగ్నీషోమాది దేవతలు వోలె సాహిత్యములేకయే యగ్ని ప్రజాపతిదేవతలు ప్రత్యేక ప్రత్యేకముగా హోమద్రవ్యోద్దిష్టలయినట్లు స్పష్టపడుచున్నందున ద్వంద్వఘటక పదార్థములకు నవినాభావముండకతీరదని వాదించుపార్థమూర్తిగారికీయుదాహరించుకొన్న శేఖరగ్రంథము మిక్కిలి స్వహానభంజకమనియు, శాస్త్రులవారు సెలవిచ్చుచుండెదరు.

(7) శాస్త్రీయదృష్టిని నాలోచించినచో "యదగ్నయేచ ప్రజా

పతయేచే"తి శ్రుతివాక్యమ్ము ద్వంద్వ వాదంబునకు మిక్కిలి భంజకమును పార్థమూర్తిగారి వాదంబునకు మిక్కిలిరంజకమును నయి యుల్లసిల్లెడి అయ్యది యెట్టులనంగా నాకర్ణింపుడు.... యదగ్నయేచ ప్రజాపతయేచ"తి పూర్వోక్త శ్రుతివాక్యములలో చశబ్దములనేకములుగా నున్నంతమాత్రమున శేఖరకారుని మతమందు నయ్యది యితరేతర యోగ ద్వంద్వోదాహరణవాక్యమ్ము కాకతీరదని సాహసించి చెప్పటకు నొకమాత్రమును నవకాశములేదు ద్వంద్వః ప్రథమాంతానామేవ। నపరినిష్ఠిత విభక్త్యంతానామ్ చైత్రేణమైత్రేణచకృతమితివాక్యే అవయవం కర్తృత్వస్యైవప్రతీతేః చైత్రమైత్రాభ్యాం కృతమితిసమాసే సముదాయకర్తృత్వస్యైవప్రతీతేః తస్యవాక్యస్య సమాస సమానార్థకత్వాభావేనతస్యతద్వాక్యత్వాభావాత్ అనిలిఖించి ప్రథమావిభక్త్యంతములతో ద్వంద్వమ్ము నొనరించినచో సమాసవిగ్రహ వాక్యములు సమానార్థకములు గానేరవనియు నిత్యాదికమైన శేఖరకారతాత్పర్యము పార్థమూర్తిగారు (2-8-16) దేశమాతపత్రికలోఁ బ్రకటించియుండిరి ప్రథమాంతములతో నే ద్వంద్వవిగ్రహము సేయవలయుననుటకుఁ గారణము లేమ వాక్ఘట్టంబునందు వ్రాయఁబడును ఇట్లు ప్రథమాంతములతోడనే ద్వంద్వసమాసమ్మొనరింపవలయునని శేఖరకారుండుద్ఘోషించుచుండఁగా షష్ఠీవిభక్త్యంతములతోనున్న యదగ్నయేచప్రజా పతయేచేతి శ్రుతివాక్యమ్మతని మతమందు నితరేతరయోగ ద్వంద్వవివరణ వాక్యంబుగ దీరదనియెట్లు వాకొనఁదరంబయ్యెడు యదగ్నయేచ ప్రజాపతయేచ స్వాయంజుహోతియనునట్టి యీ వాక్యమందును కారకాణాం క్రియాసమర్థత్వాత్ అను భాష్యోక్తింజేసి క్రియాకారక సబంధ మంతరంగము గావునఁ జతుర్థీకారకములైన యగ్నిప్రజాపతు లిద్దఱును ప్రత్యేక ప్రత్యేకము గా జుహోతియను క్రియ తో నన్వయించుచుగాన చ శబ్దార్థమును బ్రధానముగాఁ జేసికొని యట్టియర్థముతో నన్వయింపరు.

(8) మీమాంసాన్యాయప్రకాశమునందు బ్రస్తుతమైన "యదగ్నయేచే"తిశ్రుత్యర్థ మిట్టు విమర్శింపబడియె. అవధానముతో నవధరింపుఁడు.

(1) "అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిస్స్వాహా" యను మంత్రవర్ణ
ముచేతనే శ్లో॥ తద్ధితేన చతుర్థ్యావామాత్రవర్ణేన వాపునః దేవతా
యావిధిస్తత్ర దుర్బలంతు పరంపరమ్ అను శాస్త్రమ్మున విహితమ్మయిన
యగ్నిదైవతపదార్థమును ననువదించుచు యదగ్నయే చ ప్రజాపత
యేచే తిశ్రుతివాక్యమొక్క ప్రజాపతి దేవతనే విధిం
చు చున్నది, యని సిద్ధాంత పక్షము ఈ పక్షమ్మున
ననూదితుండగు నగ్నియొక్క సముచ్చయము
తోఁ బ్రజాపతియొక్కండే విధింపఁబడుచున్నందున నీవేదశ్రుతియందు
వాక్యభేదము లేకయే యర్థసమన్వయంబయ్యెడి. (2) "యదగ్నయేచ"
తివాక్యమే యగ్నిప్రజాపతుల నుభయులను విధించుంగావున నగ్నియు
ననూదితుండు గాఁడని వేఱొకపక్షమ్మున వాటిల్లు. ఈపక్షంబున నగ్ని
ప్రజాపతు లిద్దఱు నీశ్రుతిచేత విధేయులే కావున "శ్లో. అనేకపదసం
బద్ధం। యద్యేకమపి కారకమ్। తథాపి తదనావృత్త్యై ప్రత్యేకం నవిధీయ
తే" యనుశాస్త్రంబున "అగ్నయే జుహోతి. ప్రజాపతయే జుహోతి"
యని వాక్యద్వయమ్ము రచింపక తీరదు. ఇట్లు మీమాంసా న్యాయ
ప్రకాశమున నీశ్రుత్యర్థము నిర్ణయింపఁబడినది. ఈరీతిని దేవతాద్వయ
విధానపక్షమ్మున (౧) "అగ్నయే జుహోతి (౨) ప్రజాపతయే జుహోతి"
అని రెండువాక్యమ్ములు రచింపకతీరదు గాన జుహోతిక్రియతోడనే
సామర్థ్యసంబంధము గలిగి తమలోఁ దమకు నేకవాక్యతైనను నట్టిసంబం
ధము లేక ప్రత్యేక ప్రత్యేకాహుతులు గొనియెడి యగ్నిప్రజాపతి దేవ
తలకు, వాక్యములోని చకారద్వయమ్మును జూచినంతమాత్రముననే
యితరేతరయోగోదాహరణముగాఁగ శేఖరకారమతమాందంగీకరింపక
తీరదని ద్వంద్వవాదు లెట్లు బలాత్కరించెదరో! మిక్కిలి వింతగా
నున్నయది. అందున "యదగ్నయేచ ప్రజాపతయేచే"తివాక్యమితరే
తరయోగోదాహరణముగా నెన్నండును స్మరించుటకునైన వలను
పడదు. కనుకనే "అతశ్చకారస్సముచ్చయం ప్రాధాన్యేన నబ్రూతే
యేనప్రధానస్యైకస్య విధానాన్న వాక్యభేదో భవేత్। కింతు కారకద్వయోప
సర్జనత్వే నైవనతంబ్రూతే। సముచ్చితే అగ్నిప్రజాపతీ ఇతిప్రధానద్వ
యవిధానేచ వాక్యభేదస్స్యాదేవ" —అని మీమాంసా న్యాయప్ర

కాశమందు 'యదగ్నయేచే'తి వాక్యమందలి చశబ్దములకు సముచ్చయార్థమే వివరింపఁబడినదిగాని యితరేతర యోగార్థ మెన్నఁబడలేదు. వాక్యభేదమును దేవతాద్వయవిధానపక్షమున రచింపక తీరదని నిశ్చయింపఁబడినది. ఇట్టిది వీరికి నిదర్శనంబు.

(9) ఇట్లు "యదగ్నయేచ ప్రజాపతయేచ" అను వాక్యములోని 'చ, శబ్దములకు సముచ్చయార్థమే కాని యితరేతరయోగార్థముగానందున నితరేతరయోగోదాహరణ వాక్యముగా నిర్వర్తిల్లుటకు మీమాంసామతమునందుఁ గాని శబ్దశాస్త్రాదివ్యాకరణమతమునందుఁ గాని యెన్నఁడును దీనికి ప్రసక్తిలేదని సిద్ధాంతమగుచున్నది. "యదగ్నయే" చేతిశ్రుతివాక్యము నిరాకాంక్షముగ పండితులు నాశ్రయించినను, దనకు నేవిధమైన యుచ్చార్థములేక సముచ్చయార్థమే నిశ్చితమై, తనకు నేవిధమైన యితరేతరయోగార్థము లేక యనితరసాధారణ దుర్యోగార్థమే నిశ్చితమై యేకవాక్యత లేనందున రెండు చెక్కలుగా వ్రక్కలింపఁబడునట్టి శోచనీయావస్థ తటస్థించుచుండఁగా, నట్టివేదీయ శ్రుతిని నిదర్శనంబుగా నెన్నుకొని శరణుచొచ్చినచోఁ దనకు నేమో! గతులు గలుగునని పేరాసపడిన ద్వంద్వవాదుల యీసూత్రీయార్థ వివరణవాక్యగతి యేమికానున్నదో సుధీమణులే శోధింతురుగాక! ద్వంద్వవాదుల పరిష్కృతసూత్రార్థవివరణవాక్యమునకు శాస్త్రమ్మున రెండు వ్రక్కలై యాపుచెడిన యీవేదవిజ్ఞానోక్తి శరణంబుగాఁ జాలదుగావున "మహాగజాః పలాయంతే। మశకానాంతు కాగతిః" అనిన యీనిర్వేదకారిలోకోక్తియే శరణంబయ్యెడు గావున! కాఁబట్టి "అమహత్తులకును నపుంసక లింగశబ్దములకును" అనిన యీద్వంద్వవిగ్రహభ్రష్టవాక్యమ్ము విజయనగరమునుండి విజయముసేసి యెంతో విగ్రహించుచున్నను శాస్త్రంబున వేఱే యుచ్చార్థములేక సముచ్చయార్థమే దీనికి దిటవ్రాఁతయై తప్పనందున వైయాకరణులు శిరసావహించియుండు సముచ్చయార్థమందు ద్వంద్వంబు దుర్లభంబని ద్వంద్వవిగ్రహమును విగ్రహించిన పార్థమూర్తిగారి వాక్యము సార్థకమయ్యెడు ననుచు శ్లాఘించెదంగాక!

ఇది 2వ, వ్యాసఘట్టము. ఇట్లు సుధీమణివిధేయుఁడు,

(సశేషము) కల్లూరి వేంకటరామశాస్త్రి.

—♦ ద్వంద్వోపశమనము. ♦—

—;c:—

25-4-1917. దేశమాత.

తృతీయవ్యాసపుట్టము.

(ద్వంద్వార్థవివరణము.)

శ్లో॥ పండితాఖండలాఖండ । సమ్మోదామృతదోహదమ్
ద్వంద్వోపశమసంకుర్వే । సోహంసత్కర్మధారయః॥

ఆ॥గీ॥ గౌరవధీః కల్లూర్య । న్వయవేంకటరామశాస్త్ర్య
హంతుగదేయమ్ । తాతాసుబ్బారాయా । ఖ్యశాస్త్రి
వరమభి మహామహోపాధ్యాయమ్॥ ౨

(బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక.)

ఇతరేతరయోగ ద్వంద్వమనియు, సమాహారద్వంద్వమనియుఁ నిట్టినామముల యన్వర్థతచేతనే యీసమాసములయందుఁ బదార్థముల కూడిక ప్రధానమయియుండునని తేటతెల్లమగుచుండఁగా బ్ర॥ తాతా సుబ్బారాయశాస్త్రులవారి ద్వంద్వమునకు నట్టిసముదాయార్థములేదని యు ద్వంద్వములోని వస్తువులు వాక్యార్థములో మాత్రమే బుద్ధికిఁ దోఁచుననియు, మిక్కిలి వింతయైన యర్థమ్మును సమర్థించి లోకులచిత్తమ్ములు సంశయ డోలాక్రీడాయత్తమ్ములుగ జేయుచున్నందున దీని వాస్తవార్థము సప్రమాణముగా మొదటఁ గొంతచర్చించి చూపంబడు. అ౨. పా౨. సూ. ౨౯. "చార్థేద్వంద్వః॥ అనేకంసుబంతం చార్థేవర్తమానంవా సమస్యతేసద్వంద్వః" అనఁగా ననేకపదమ్ములు చ శబ్దార్థమున నమరుచు వికల్పమ్మున సమసించు;

ఆదుర్యాది ద్వంద్వంబనఁబడెడి. ని॥ చాన్వాచయసమాహారేతరేతరసముచ్చయే॥ యనునమర నిఘంటువున నవ్యయమైన చ శబ్దమునకు (1) అన్వాచయము (2) సమాహారము (3) ఇతరేతరయోగము (4) సముచ్చయము— అని నాలుగర్థమ్ములు గలవు.

(1) ఈశ్వరుం డుపాధ్యాయుండును సేవింపఁబడవలయు.— ఈ వాక్యమ్మునఁ జశబ్దార్థ్యాయ 'ను' శబ్దార్థసంబంధ మొక్కరికే యుండఁగాఁ దమలోఁ దమరు మిళితులుగాకుండ నీశ్వరుండు, నుపాధ్యాయుండును వేఱువేఱుగా సేవాక్రియతోఁ నన్వయించుచున్నందున నిట్టి సముచ్చయార్థమున ద్వంద్వము రానేరదు.

(2) భిక్షుంగూర్చి తిరుగుము; గోవునుండిసికొనిరమ్ము;— ఇచట భిక్షాటన మవశ్యము నలుపఁదగినది గానఁ బ్రధానము; ఆవుగనంబడినయెడఁ దోలుకొనిరమ్ము. లేనియెడఁ బ్రయత్నమునఁ బోవలదని భావము గనుకనిట్టి ప్రధానాప్రధాన క్రియార్థలంబునఁ జెప్పందగిన యన్వాచయార్థమందును. ద్వంద్వము గలుగనేరదు. (3) చైత్రమైత్రులు రూప్యసహస్రమిమ్మవలయు ఇటఁ జైత్రమైత్రు లొండొరులు గలిసియే (ఇతరేతరయోగమున) సహస్రము రూప్యము లీవలయునని యిద్దఱకును బరస్పరసాపేక్షత తోఁచుంగాని ప్రత్యేక ప్రత్యేకముగా రూప్యసహస్రమీవలయు ననిఁ దోఁపదు. ఈయుదాహరణమున రూప్యసహస్రమ్ము జెల్లించుటలోఁ జైత్రమైత్రుల పరస్పరసంబంధము స్పష్టమగుచున్నందున ద్వంద్వము రాఁదగు. (4) విప్రుని కొఱకు ఛత్రోపానహ మ్మొసంగఁబడియె ఈవాక్యమున ఛత్రమును బాదుకలును సమాహార (ఈమొత్తము) మొక్కటిగా నిబడినట్లు స్ఫురించి పరస్పరసంబంధము వెల్లడియగుం గాని యొకమాఱు ఛత్రిమును వేఱొకమారు పాదుకలును విడివిడిగా నిబడినట్లు గోచరింపదు ఈలక్ష్య

మునందుంగూడ దానక్రియలో గొడుగునకును, బాదుకలకును (నిమిత్తమ్మునకు) బరస్పరసాహచర్యము ప్రకటితమగు చున్నందునఁ దద్వాచక పదములకు సమాహారద్వంద్వము రాదగియుండు. ఈరీతిని నెచ్చటఁ బదార్థములకుఁ బరస్పరసాపేక్షత యనఁగాఁ గ్రియ నెఱవేఱుటలో సాంగత్యముండునో యచ్చటనే ద్వంద్వము వచ్చునని ఫలితార్థము. ఇట్టిసాంగత్యము ద్వంద్వవిగ్రహములోని ప్రతిపదార్థమును జార్థముతో నన్వయించుశక్తినే యుఱికియుండును. ఈ తాత్పర్యమే కౌముదియందు "మిళితానామన్వయ ఇతరేతరయోగః॥" అనుచు మిళితమ్ములగు పదార్థములు, ఏకక్రియతో నన్వయించుచో నితరేతరయోగాదకమని నిర్వచించి వెల్లడింపఁబడెను. ఇందులకుఁ బ్రతిభటమ్ముగా "పరస్పరనిరపేక్షస్యానేకస్యైకస్మిన్నన్వయః॥, అనినిర్వచించి యన్యోన్య సంబంధములేని పదార్థములేక క్రియతో నన్వయించెనేని సముచ్చయమనియుంగూడ నుదాహరింపఁబడినది. సముచ్చయబోధక వాక్యములోని పదార్థములలో సామాన్యముగా నొక్కదానికే చార్థము సంబంధించు. అందున ద్వంద్వవివరణవాక్యమున ననేక శబ్దప్రయోగంబును, సముచ్చయబోధక వాక్యమున సామాన్యముగా నేక చ శబ్దప్రయోగంబును నుండకతీరదు కనుకనే చార్థేహూత్రస్థమహాభాష్యమ్మున నిట్లుదాహరింపఁబడియె. "ఇతరేతరయోగేప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తేగమ్యతే ఏతత్. ప్లక్షోపిన్యగ్రోధసహాయో న్యగ్రోధోపి ప్లక్షసహాయ ఇతి॥ ప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తే సమాహారే పిక్రియతే ప్లక్షన్యగ్రోధమితి। తత్రాయమప్యర్థః॥ ద్వాభ్యామేకవద్భావోనపరితవ్యోభవతి॥ సమాహారైకత్వాదేవసిద్ధమ్"—ఇట్లు ఇతరేతరయోగసమాహార ద్వంద్వముల వివరణవాక్యములయందుఁ జ శబ్దమ్ము లనేకమ్ములుండి స్వార్థ [చశబ్దార్థ] మైన పరస్పరసహాయ్యము ప్రధానముగా నున్నట్లు స్ఫురింపఁజేయు

చుండెడి. ఇట్టి సహాయ్యమే సాహిత్యమనియు సమాహారమనియు, సముదాయమనియుఁ బర్యాయపదంబులచేత వ్యవహరింపఁ బడుచున్నయది. కనుక ద్వంద్వమునందు సముదాయము సమాసార్థమై ప్రధానముగానుండెను. ఈసమాసంబున సముదాయము ప్రధానార్థమై భాసిల్లుననిన యీతాత్పర్యమే యీసూత్రమును విమర్శించుతఱిని ననేకస్థలంబులందు "సముదాయాత్సిద్ధం। సముదాయాత్సిద్ధమేతత్।కి మేతత్సముదాయాత్సిద్ధమితి। ద్వివచన బహువచనాప్రసిద్ధిరితి చోదితమ్। తస్యాయం పరిహారః........నైకార్థ్యమ్॥ అని పతంజలి భగవానులచేతనను "సముదాయాదతి। ద్వంద్వేన సముదాయరూపోర్థోభిధీయతఇతి ద్వివచనబహువచనసిద్ధిః॥ నైకార్థమితి॥ ఉద్భూతావయవభేదస్సముదాయోభిధేయోనత్వతిరోహితావయవభేదఇత్యర్థః॥ అని కైయటోపాధ్యాయులచేతనను స్పష్టపఱుపఁబడినది. లోకములో నొకటికంటె నెక్కుడుపదార్థములు మేళగించినపుడేగదా! సముదాయ మేర్పడును. అందున నన్యోన్యమును క్రియలో విశేషణమగునట్లు తోఁచినపదార్థములం దెల్పుపదములతో ద్వంద్వసమాసము చేయఁబడును. అట్టులు తోఁచనిపదార్థములం దెల్పుపదములతో ద్వంద్వసమాసము సేయఁగూడదు—"ఈశ్వరుండుపాధ్యాయుండును సేవింపఁబడవలయు, ననిన యీవాక్యమ్మున నీశ్వరునకు నుపాధ్యాయునకును నేకంబైన సేవాక్రియతో సంబంధముండి శాబ్దబోధలో సాహిత్యము తోఁచుచున్నను వారిద్దఱును సేవింపఁబడుటలో నన్యోన్యసాహిత్య [మేళనము] మాత్రముఁ దోఁచనందునఁ దద్వాచక పదంబులకు ద్వంద్వమ్ము రాదు. ఇట్టియర్థమే శబ్దేందుశేఖరమందు "అసామర్థ్యాదతి, అనేక సుబన్తానాం చార్థేస్వత్యభావేనైకార్థీభావరూప సామర్థ్యాభావాత్. అని స్పష్టపఱుపఁబడినది దీనిభావము సముచ్చయార్థబోధక వాక్యఘటకంబులైన పదమ్ములు చార్థమైన సాహి

త్యమంచు, అనఁగాఁ బరస్పరమేళన రూపార్థమందు వర్తిల్లినందున నే కార్థీభావరూపంబగు సామర్థ్యములేమింజేసి సముచ్చయమ్మున ద్వంద్వ మురాఁగూడదు. ఇట్లు ద్వంద్వమునందుఁ దద్ఘటక పదార్థమేళనమే యేకార్థీభావరూపసామర్థ్యమునకు నియామకమని విశదమగుచున్న ది. ఈతాత్పర్యమే చార్థసూత్రస్థమైన శబ్దకౌస్తుభమందును "తత్రసము చ్చయాన్వాచయయోర్న సమాసః। అసామర్థ్యాత్ । ఏకార్థీభా వేహిసతి పుష్పవంతౌపశ్యేత్యాదావివ ఏకపదోపాత్తౌమిలితావేవ అన్వి యాతామ్! నతుప్రత్యేకమ్" అని యుద్ఘోషింపఁబడుచుండు. వైయాకర ణాదిమతమ్మున ద్వంద్వఘటకపదార్థములకు సాహిత్యము విధి ప్రాప్త ముగనక నే తన్మతంబునకు వ్యతిరేకముగా నీక్రిందిరీతిని సిద్ధాంతముక్తా వళి యందు నైయాయికమతంబునఁ "ప్రాప్తిపూర్వకోహినిషేధః। అనున్యాయమ్మును బురస్కరించుకొని సాహిత్యము నిషేధింపఁ బడు చున్నయది. "ద్వంద్వేతుధవ ఖదిరౌఛింధీత్యాదౌ ధవశ్చ ఖదిరశ్చ విభక్త్యర్థద్విత్వ ప్రకారేణబుధ్యతేతత్రనలక్షణా। నచసాహిత్యే లక్ష ణేతివాచ్యం। సాహిత్యశూన్యయోరపి ద్వంద్వదర్శనాత్ । నచైకక్రియా న్వయిత్వ రూపంసాహిత్యమస్తీతివాచ్యం। క్రియాభేదేపి ధవఖదిరౌపశ్య ఛింధీత్యాదౌ తద్దర్శనాత్। సాహిత్యస్యాననుభవాచ్చ। అతఏవ రాజ పురోహితౌ స్వారాజ్యకామౌ యజేయాతా మిత్యత్రలక్షణా భావాత్ ద్వంద్వ ఆశ్రీయతే। తస్మాత్సాహిత్యంనార్థః కింతువాస్తవభే దోయత్ర తత్రద్వంద్వః" పైనింజూపిన నైయాయిక మతమందు ద్వం ద్వసమాస మగుటకుఁ బదార్థముల యన్యోన్యసాహిత్యముగాని యేక క్రియతో నన్వయించుటచే నగునట్టి శాబ్దబోధలోని సాహిత్యము, గాని ప్రయోజకము గాదని యుద్ఘోషింపఁబడుచున్నయది. నైయాయిక మతమందు "కర్మకరులగు చైత్రమైత్రులకు రూప్యమిమ్ము — ఈవాక్య ము చైత్రునికి రూప్యమిమ్ము— మైత్రునకు రూప్యమిమ్ము"

అనిన వాక్యము వంటిదియేయయి ప్రత్యేకముగా రూప్య మిమ్మనిన యర్థముతోంచును. ఒకానొకచోం ప్రకరణసందర్భమునం జేసి పనివాండ్రకు చైత్రుని మైత్రినిం జేర్చెడు సముదాయమునకు రూప్యమిమ్మనియుంగూడ నర్థము కావచ్చునుకాని యట్టియర్థనియమము లేదు. వైయాకరణమతమునం దీవాక్యమునం జైత్రుని మైత్రుని జేర్చియే యాసముదాయమునకు రూప్యమియ్య — అనిన యీయర్థమే ముఖ్యార్థమగు. కేవలము వాక్యమున నున్నచో వేర్వే అనిన యర్థముగానైనం గావచ్చును. "వరహాకట్నము చదివించె, ననంగా నీద్వంద్వమ్మున నిద్దఱకు ముక్తముగకే వరహా కట్నమని యర్థమైనట్లు, అగ్నివాయువులకు నాహుతి యిచ్చెనన్న ద్వంద్వమ్మునం గూడ నగ్నిని వాయువుం జేర్చిన యాసముదాయమునకు నేకాహుతి యిచ్చెనన్నది ముఖ్యార్థము గాని వేర్వేఱుగా నాహుతి యిచ్చెననుట ముఖ్యార్థము గాదు. ద్వంద్వమున సముదాయమే ప్రధానార్థము. పీతాంబరః ఇత్యాదిబహువ్రీహిసమాసములయందు సమాసఘటకంబులైన పదములయర్థమ్ములు ప్రధానములుగాక యన్యపదార్థమ్ములగు కృష్ణాదులు ప్రధానములగునట్లు, కుక్కుటమయూర్యౌ, — ఇత్యాది ద్వంద్వములయందును ద్వంద్వఘటకములైన కుక్కుట మయూర్యాది పదమ్ముల యర్థమ్ములు ప్రధానములుగాక యన్యపదార్థమ్మగు సముదాయమే ప్రధానమ్మగుఁ. కుక్కుటము మయూరియు నిట విశేషణమ్ములై సముదాయము విశేష్యమ్మగు కనుకనే, "అతిమయూరి" [కుక్కుటకులము] — ఇత్యాది సమాసములయందు నుపసర్జనమగుటం జేసి "గోస్త్రియోః, ఇతిసూత్రమున మయూరీశబ్దమునకు హ్రస్వము గల్గెడురీతిని, కుక్కుటమయూర్యౌ అను చోటం గూడ ద్వంద్వసమాసార్థమైన సముదాయము ప్రధానమగుట మయూరీపదార్థముప సర్జనముగాన హ్రస్వమువచ్చునని భాష్యములందెవ్వరైన "ద్వంద్వేచ

ప్రతిషేధో వక్తవ్యః” అనువచనమ్మున నివారింపఁబడినది. ఇట్టి భాష్య
తాత్పర్యమే గోస్త్రియోరితి సూత్రస్థశబ్దేందుశేఖరమందును “యద్యపి
కుక్కుటమయూర్యావితి ద్వంద్వే బహువ్రీహావివ ఏకవిభక్తిత్వ్యుపసర్జన
త్వం ద్వంద్వః బహుశమాంతానామేవేతి చార్థేద్వంద్వ ఇత్యత్రవక్ష్యతే
ఏకవిభక్తిత్వ్యుపసర్జనసంజ్ఞాపి ఉద్భూతావయవభేదసాహిత్యంప్రతి ము
యూరీపదార్థస్య తత్త్వమస్తి। సర్వత్ర ద్వంద్వే సాహిత్యమేవ విశేష్యమితి
చార్థసూత్రభాష్యే స్పష్టమ్। తథాపి భాష్యే ద్వంద్వే నేతి వచనారంభా
న్న దోషః॥ అని స్పష్టపఱుపఁబడినది. ద్వంద్వసమాసార్థము సముదాయమై
ప్రధానముగాఁ బరిగణింపఁబడునని యీయర్థమే॥ ‘ఉద్భూతావయవభేదస
మూహస్య ద్వంద్వే విశేష్యతయోపసర్జనసంజ్ఞాయా అప్రాప్త్యా ద్వంద్వే
చేత్యపి న బహువ్రీహావితి వక్తి తత్త్వమ్ అత ఏవ గోస్త్రియోరితి సూత్రేకు
క్కుటమయూర్యావిత్యాదా హ్రస్వవారణాయ ద్వంద్వే నేతి వచనమా
రబ్ధమితి దిక్॥ అని సర్వనామసంజ్ఞానిషేధకమగు “ద్వంద్వే చ, ఇతి
సూత్రమందలి శేఖరమందును “స బహువ్రీహావిప్యపవదతి। అనువాదకమితి
శేషః। ఇతరేతరయోగద్వంద్వేపి సముదాయస్య విశేష్యతాయాం సాధక
మహ। అత ఏవేతి। సముదాయస్య విశేష్యత్వాదేవేత్యర్థః అని యత్రి
త్యచంద్రకలా వ్యాఖ్యానమందును జాటఁబడుచుండె. మఱియు ద్వంద్వ
మ్మున సముదాయార్థము ప్రధానముగనక్క-చే ఏకవిభక్తిసూత్రమ్మునఁనై
నజ్ఞాపకతం జేసియు (1) తత్పురుషే తుల్యార్థేతి సూత్రస్థ భాష్యమందలి
పరమే కారకే, పరమేణ కారకేణేత్యాది ప్రయోగంబులం జేసియు;
(2) పూరణగుణేతి సూత్రమునందు సమానాధికరణ షష్ఠ్యంతముతో
సమాసనిషేధము సేసిన సారస్యమునం జేసియు (3) సమాసాంతవిభక్తి
తోఁగూడ విగ్రహము సేయుట శాస్త్రీయమని విశదపఱుచున్న యీ
ద్వంద్వవిగ్రహము సూత్రము ప్రథమాంతముతోడనే కాన యద్యథా

నేయంగూడదని నియమింపఁబడుచున్నయది. ఎట్లు యందురేని వినుండు. కర్త్రర్థకకారక విభక్త్యంతోనే ద్వంద్వవిగ్రహంబు సల్పినచోఁ గ్రియాకారక సంబంధమంతరంగము కాన సమయసముదాయంబులో విగ్రహమందలి కారకములకుఁ గ్రియతోడనే సామర్థ్యమున సమ్మేళనంబుండుటచే యవయవియైనార్థంబైన సాహిత్యమును బ్రధానముగాఁ జేసికొని సమాసంబుంచుట సంభవింపకపోవును. (సహాయుక్తే ఇత్యాది సూత్రస్థభాష్యవ్యాఖ్యానాదులం జేసి ప్రథమకాకుండఁ గారకవిభక్తియే కావున ద్వంద్వవిగ్రహస్థ ప్రథమాంతార్థములకున్నైకట్టు క్రియతోడనే సంబంధముండి చార్థమైన సాహిత్యముతో విశేషణాత్వసంబంధమున సమన్వయము సుఘటంబగుటచే యట్లనవలదు. కేవలప్రాతిపదికములకుఁ బ్రయోగములేమిం జేసియు, విభక్తులలోఁ బ్రథమకే ప్రాథమ్యమ్ముగాం జేసియు, ధాన్యపలాలన్యాయంబున వినియామ ప్రాతిపదికార్థక ప్రథమాంతములతో విగ్రహంబు సల్పుట సరసమ్మయ్యెడును. కావున నే "తత్రైకస్యాపి ద్విభక్త్యాకేనచిల్లింగేన నిర్దేశః కర్తవ్యః। యథా కశ్చిదన్నార్థీ శాలికలాపం సతుషం సపలాలమాహరతి। నాంతరీయకత్వాత్ న యానఖాదేవం తావదాదాయ తుషపలాలాన్యుత్సృజతి" అను భాష్యే, (౩—౩—౧౮) సూత్రస్థభాష్యంబును, "సత్త్వభూతోఽర్థో వినాలింగం సంఖ్యాం చ న నిర్దేష్టుం శక్యత ఇతి తయోశ్శబ్దేనోపాదానం॥ శబ్దసంస్కారమాత్రమేవతు సుపాదానే ప్రయోజనమిత్యర్థః॥" అను యుక్తత్వాకై యప్పకర్తను, "తత్ర ప్రాతిపదికార్థమాత్ర వ్యాఖ్యానాయాం ప్రథమాయామవిగ్రహః కేవలాన్న తే" అను ప్రథమానిర్దిష్టమితి సూత్రస్థశబ్దకౌస్తుభమ్మును, "నిర్విభక్తికస్యోచ్చారణాసంభవేన తత్సామర్థ్యయోగాత్ ప్రాథమ్యాదన్వితార్థకత్వా ల్లఘుత్వాచ్చ ప్రథమైవోచ్చారితేత్యవసర్తుం శక్యత్వాదిత్యంతం॥ అనిన ప్రథమానిర్దిష్టమితి సూత్రస్థ శేఖరంబును సంగతంబయ్యెడి. ఇట్టి శాస్త్రప్రమాణంబునం జేసి ప్రాతిపదికార్థమాత్రమే ప్రధానముగాఁగల ద్వంద్వవిగ్ర

హాస్థ ప్రథమాంతముల యర్థము విశేషణమై భావ్యము సాహిత్య ముతో నన్వయించుట సర్వానుభవసిద్ధము. ఇట్టి హస్తిప్రమాణ నద్వ దా ప్రథమాంతములు తోడనే రెండు వలయునని భాష్యతాత్పర్యము అత్తటిని నియమవిధిశక్తిచే హేతుకర్మమునకు ద్వితీయకు నేకవిధశక్తి సూత్రమున నుండునని తలచుకొని గోస్త్రియోః ఇతి సూత్రమున ప్ర స్నాంబు భాష్యంబున శంకించుకొనబడెను. ఇట్లు సద్వివేకంబులను ద్వంద్వమ్మున సాహిత్యము ప్రధానముగా పూర్వ ద్వంద్వవాదు లుదాహ రించుకొన్న "అవమాన్న పునకముంకు ముపర్ణకమున" నన్న ద్వంద్వ స్థలమున సమహాద్వాచకములును సప్రసకవాచకములును నుభయ మ్మును మిళితమైనచోటనే సువర్ణములు గలుగునని యర్థము ముఖ్యం బని యొప్పికొనక తేరదు గాన పాణిపదము, కురుకురుక్షేత్రము, మధు రాపాటలీపుత్రము ఇత్యాదులతో సాధుత్వము సూత్రసార్థక్యము గలిగి నందున, పదము, కురుక్షేత్రము, పాటలీపుత్రము, ఇత్యాదులు సువర్ణ కము లేమింజేసి సమరాంగణపార్థమూర్తిగారు చెప్పినరీతిని సాధువులు గాకపోలసివచ్చును. ఒకవేళ ద్వంద్వవాదులు ద్వంద్వమ్మునకు నిట్టి సముదాయార్థమంగీకరింప మాకు లేని యప్పుడు "సమాసనిర్దేశోయమ్। తత్రసజ్ఞాయతే। కఆదిఃకోంతఇతి। తద్యథా, అజావిధనౌ దేవదత్తయజ్ఞ దత్తౌ॥ ఇత్యుక్తే తత్రసజ్ఞాయతే కస్యాజాధనం కస్యావయఇతి" అనిన యాద్యంతౌటకితౌ, అతిసూత్రస్థభాష్యమ్మును, "యద్యపిదేవదత్తస్య యజ్ఞదత్తస్యచాజా అపయశ్చగనమితివాక్యేపి క్రమవ్యవస్థానాస్తి తథా పి సమాసేసుతరాం నాస్తీతి ప్రతిపాదయితుం సమాసనిర్దేశ ఇత్యుక్తమ్ అనిన యత్రత్యకైయటగ్రంథమ్మును, "యత్రనసాహిత్యస్యనియమేన ప్ర తీతిః పృథగుపస్థితిశ్చ, తత్రాపిచేన్న క్రమవ్యవస్థాకిముపవక్తవ్యం సా హిత్య ప్రతీతావపృథగుపస్థితిశ్చేత్యర్థః" అనిన యుద్యోతమ్మును విరో ధించును ఇంతియగాక, "లక్ష్యైకచక్షుష్కం వ్యాకరణమ్" అను వార్తికమున

లక్ష్యలక్షణే, యను ద్వంద్వస్థలంబున "లక్ష్యంచలక్షణం చైతత్సము
దితం వ్యాకరణంభవతి। కింపునర్లక్ష్యం లక్షణంచ శబ్దోలక్ష్యః సూత్రం
లక్షణం ఏవమప్యయందోషః। సముదాయే వ్యాకరణశబ్దః ప్రవృత్తో
వయవేనోపపద్యతే॥ సూత్రాణిచాప్యధీయాన ఇష్యతే
వైయాకరణఇతి" అనివ్రాయంబడిన పస్పశాహ్నికభాష్యమ్మునిజంబుగా
పస్పశంబయ్యెడు. వేయేలఅన్యపదార్థప్రధానమైన బహువ్రీహివోలెనే
ద్వంద్వమ్మును నవ్యయ చశబ్దార్థమే (సముదాయము) ప్రధానముగాఁ
గలదని యోచుకొనుచుఁ జార్థంబులకుంబోలె ద్వంద్వమ్మునందునుజార్థ
ప్రాధాన్యంబునంజేసి లింగసంఖ్యలుండఁ గూడదని చార్థేసూత్రమున
భాష్యకారులు శంకించుకొని సమాసమ్మున మాత్రము లింగసంఖ్య
లుండుట స్వాభావికంబనిసమాధానముచెప్పిరి. ఇటులు ద్వంద్వము నం
దు నింత ప్రధానశిరోమణిగాఁ బరిఢవిల్లుచున్న సముదాయార్థసంపద
శాస్త్రులవారిచేత నామమాత్రావశేషము గాఁగఁ జేయంబడి
విడువంబడినది. సుబ్బారాయ శాస్త్రులవారి బ్రహ్మ శ్రీ లిపి యే
బ్రహ్మ లిపి శ్రీ యని నమ్మినవారికి నీభాష్యమతమంతయు దూష్య
మతము గావలసినదేగాని సందియమ్ము లేదు. కాని గ్రుడ్డితనముకంటె
మెల్ల కొంత మేలన్నటులు కొంచెము మేలుమాత్రముకలిగినది. శబ్ద
శాస్త్రమతం బింతటితో నస్తమించిపోవునేమో యని స్వయముగా
సకల లోకోపకారార్థ మధికారము చెల్లింపఁగాఁ జనుదెంచిన మహా
మహోపాధ్యాయ సుబ్బారాయశాస్త్రులవారి పాండిత్య రాజ్య సమయ
మ్మున ద్వంద్వసమాసమున నుండి ఛీత్రిల్లితొలఁగిన ప్రధానసాహిత్యా
ర్థము గజోపిమిథ్యా పలాయనమపిమిథ్యా। అనురీతి నవలంబింపకుండ
"వ్యావృత్తాయత్పరస్వేభ్యః శ్రుతౌతస్కరతాస్థితా" యను కాళిదాస
వచనమ్ము ననుసరించి దిలీపమహారాజు మహారాజ్యసమయంబునఁ
బరధనముల నుండి పరాఙ్ముఖమైన తస్కరత్వము శబ్దమును మాత్రమే

పట్టుకొని ప్రేలాడినటులు క్రియాకారిత్వమున నామరూపములేక శాబ్దబోధనైనను బట్టుకొని యూగులాడుచుండుట యెంతో మేలుగాదె శాబ్దబోధలోని సాహిత్యముసైతము వీరిచేత మూలముట్టుగ నిర్మూలింపఁబడవలసినదయేకాని దానింగూడ మఱుమాయము సేయవీలులేకుండఁ బాసకంబులోని పుడుకవోలె గొప్పగడ్డుగా నొక్కటి యడ్డపడియె. అయ్యది యెద్దియనఁగా ఇతరేతరయోగే ప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తేగమ్యతే ఏతత్ ప్లక్షోపిన్యగ్రోధసహాయో న్యగ్రోధోపి ప్లక్షసహాయ ఇతి" యనివాసుదేవ మూర్తిగారుదాహరించినభాష్యములోని సహాయశబ్దప్రయోగమే యెక్కుడు చిక్కుగాఁ దగుల్కొని ద్వంద్వమ్మునఁ బ్రధానశిరోమణిగాఁదలఁ దిప్పగొనుచున్న సాహిత్యార్థమును సాకల్యంబుగ సంహరింపఁగా జేజిక్కనిచ్చినదికాదు శాస్త్రులపరికష్టార్జితపాండిత్య పరిశ్రమయంతయు ద్వంద్వసాహిత్య సంహారార్థమే ధారవోయంబడి మూఁడు వంతులు వ్యాసము నింపఁబడినది. వీరికిసమయస్ఫూర్తిలేకుండెంగాని యియ్యదియు నున్నచో నీశాబ్దబోధసాహిత్యమ్మునకుంగూడ సంహారావస్థ సమకూరును. ఓహాక్ త్యాగే అనుధాతువునకు శాద్వ్యధ్యే తిసూత్రమున ణప్రత్యయముగాని అథవా' భావార్థకఘఞ్ ప్రత్యయము గానిచేయఁగాదాయాఽఽదాయాదిశబ్దమ్ములువోలె హాయశబ్దమయ్యెడు (హాయః త్యాగః) "హాయేన సహితః సహాయః త్యాగీత్యర్థః ప్లక్షసహాయః ప్లక్షత్యాగీత్యర్థః" అనిపైభాష్యమునకు నర్థమ్మె ప్లక్షున్యగ్రోధము రెండోరు విడనాడినవియని భావముగాఁ గా; శాబ్దబోధసాహిత్యము సైతము సమసిపోయి వీరికి ద్వంద్వార్థమున బాధబోత్రిగా విఱుగడమై పోవుంగదా పరప్రతారణార్థము పెడయర్థములం జెప్పిస్వపక్షసాధుత్వముంజూపి కొన్నచో నేమిప్రయోజనము? లోవిమూసిననుమూయ వచ్చుంగాని లోకముఖము మూయ నేవారితరమ్మయ్యెడు వైయాకరణ కిరీటిధురంధరులవిహారంబులీధరా వుండ

లంబున విరామంబు నొందెనొక్కో! ఇపుడు పైనిం జూపిన సూత్రసార్థంబు నవలంబించి సమర్థంబాధిష్ఠానంబునం దుఁదూఁగుచుండెడి ద్వంద్వగర్భ సంభూతసముదాయ సంపదనుపహరింపఁగా నేరికిని జేయాడదు సరియే గదా నోరైననాడదనియే చేప్రతిజ్ఞ వ్యక్తపైదం. కాఁబట్టి ద్వంద్వముఖ్యార్థగము సముదాయము కాకతీరదుగాన. (1) అగ్నీషోములకు నాహుతి యిచ్చె (2) వధూవరులకు వరహారకట్నంబు చదివించె (3) కర్మకరులా చైత్రమైత్రులకు రూప్యమొస్సంగె—ఇత్యాదులందు వరుసగా (1) నేకాహుతియే యగ్నికిని సోమునకును జెందినరీతిని [2] వధువునకును వరునకును వరహారమొక్కటియే చేరినరీతిని (3) చైత్రునకును మైత్రునకును రూప్యంబొక్కటియే సంబంధించిన రీతిని (4) అమహాన్నపుంసకములకును నొక్కటియే మువర్ణకంబు గలిగి (1) పాణిపదము [2) మధురాపాటలీపుత్రము—ఇత్యాదులే సాధుప్రబయ్యెడు. ప్రాథమికబోధనైన ద్వంద్వముఖ్యార్థంబు వీడి గౌణార్థ మవలంబించినను గుణలాభంబు లేదు. (3) వ. వ్యాసఘట్టము.

ఇట్లు సుధీమణివిధేయుడు
కల్లూరి వేంకటరామశాస్త్రి
(సశేషము)



2—5—1917 దేశమాత.

(25 తేదీ పత్రిక శేషము)

(బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక)

ద్వం ద్వో ప శ మ న ము.

చతుర్థవ్యాసఘట్టము (సమాసద్వయ సాలభ్య విచారణము)

శ్లో॥ పండితాఖండలాఖండ। సమ్మోదామృత దోహదమ్।
ద్వంద్వోపశమనంకుర్వే। సోహం సత్కర్మధారయః॥ ౧

ఆ.గీ॥ గౌరవధీః కల్లూర్య। న్వయవేంకటరామశాస్త్ర్యహంతుగ దేయమ్
తాతాసుబ్బారాయ। ఖ్యశాస్త్రి పరమభి మహామహోపాధ్యా
యమ్॥ ౨

ఓ సుధీమణులారా !

పూర్వోక్తంబగు తృతీయఘట్టమ్మునఁ గనంబడి చిసరితిసి ద్వంద్వమ్మునఁ ముఖ్యార్థమయిన సాహిత్యమే స్వీకరించినచో నమహద్వాచకముతోఁ గూడిన నపుంసక శబ్దమునకే సమవ్యాకమువచ్చుంగాని వేర్వేఱుగా రాకపోవునని దోషము చూపఁబడియె. శాస్త్రీయమైన ముఖ్యార్థమును విడుచుటలోనగు పెక్కు చిక్కులకుం జిక్కికొని లక్ష్యసంస్కారము చేసికొనుటకంటెఁ గర్మధారయవృత్తి నవలంబించినయెడఁ గార్యసిద్ధి సులభంబగు. ఒక వేళ వృద్ధిగారైన సూత్రస్థమైన యుద్ద్యోతములోని "మాతాపిత్రోర్భ్రాతృత్వేహాపి త్రిపద్యోర్ధేసాహిత్యంతు క్రియానిష్ఠా"య నిన బ్ర॥ సుబ్బారాయశాస్త్రులవారి యుదాహృతగ్రంథమునకీని శాబ్దబోధ లోనే సాహిత్యముగాని, యనఁగాఁ దల్లి మృతినొందిన దినమందును దండ్రి మృతినొందినదిన మందును నని వాక్యార్థములో మాత్రము గలిసియుండి యుద్దఱకు మరణంబులు వేర్వేఱుకాలమ్ములందు జరిగినట్లుతోఁ

చినరీతిని నీసూత్రమునం గూడ నమహత్తులకును, నపుంసకములకును ము. వర్ణకము వేర్వేఱుగా నేలరాఁగూడ దని శంకింతురేని యనకాశం బుతో నవధరింపుఁడు. వృద్ధిరాదైచ్" సూత్రమునను ను వాక్యద్వయ రూపమగు గౌరవమ్ము లేకుండ "ఆదైచ్" పదము ద్వంద్వమ్మని యెం చుకొని యందున సముదాయము ప్రధానముగాన, ఆ, ఐ, ఔవర్ణ ముల సముదాయమునకే వృద్ధిసంజ్ఞ కలుగుంగాని ప్రత్యేకముగా, ఆకా రాదివర్ణమ్ములకు వృద్ధిసంజ్ఞ కాదని యూహించి భాష్యమ్మున నీవిధము గ నుగ్గడింపఁబడియె 'వృద్ధిగుణసంజ్ఞయోః ప్రత్యేకం వచనమ్। వృద్ధి గుణసంజ్ఞయోః ప్రత్యేకం గ్రహణం కర్తవ్యమ్। ప్రత్యేకం వృద్ధిగుణసం జ్ఞే భవత ఇతి వక్తవ్యమ్। కిం ప్రయోజనమ్। సముదాయే మా భూ తా మితి" యనుచు నిట్లు అ, ఏ, ఓ వర్ణసముదాయమునకు గుణసంజ్ఞయు ను, ఆ, ఐ, ఔ, వర్ణసముదాయమునకు వృద్ధిసంజ్ఞయును నాసూ త్రములయందలి ద్వంద్వమ్మునంజేసి కలుగుననియు నట్లుకలుగఁగూడద నుచు [1] 'గర్గాశ్శతందండ్యంతామ్। అనుచోట సముదాయ వాక్యపరి సమాప్తియును (2) 'దేవదత్త, యజ్ఞదత్త, విష్ణుమిత్రాభోజ్యతామ్, అనుచోట ప్రత్యేకవాక్య పరిసమాప్తియును నీరీతిని రెండున్యాయంబులున్న విగాన,నిచట లక్ష్యానుసారమునఁ బ్రత్యేకవాక్య పరిసమాప్తి న్యాయమ్ము ను (1) "మాలాదీనాంచ" [౬—౨—౮౮] యను సూత్రమున నగు నాద్యుదాత్త విధిరూపజ్ఞాపకమ్మునును (2) నీరెండు హేతువులను బుర స్కరించుకొని వేర్వేఱువర్ణములకే వృద్ధిగుణసంజ్ఞలు చెప్పుదుమన్ని యీ ప్రకరణమ్మున నిశ్చయించిరి!

(1) గర్గదండన న్యాయమేమనఁగా గర్గులందఱునుగలిసి శతధ నము నీయందగుంగాని వారిలో నొక్కొక్కండే శతధనము నీఁదగదు. కాన మొత్తముచేరి యీఁదగిన శతముంగూర్చి దండనక్రియ గర్గులమొ త్తముమీఁదనే సమాప్తిఁజెందునట్లు (1) సమాస (2) సందేహాగాది

సంజ్ఞలు పదసముదాయములో సముదాయార్థమునందే విశ్రమించునుగాని ప్రత్యేకముగాఁ బ్రవర్తిల్లవనుచు నిట్టిస్థంబులందు గర్గదండన న్యాయముదాహరణముగా శాస్త్రమునందు లక్ష్యసంస్కారానుసారమున గ్రహింపఁబడుననిరి.

(2) దేవదత్తాది భోజన న్యాయమేమనఁగా—ఈయుదాహరణమ్మున దేవదత్త యజ్ఞదత్తాదులు ద్వంద్వమందలి పదార్థములయినందున సముదాయమే ప్రధానముగానున్నను, గీతవాద్యనృత్త్యాదులు గలిసి కాఁదగిన నాట్యక్రియవలె సముదాయమందే విశ్రాంతినొందఁదగినది కాక భోజనక్రియ దేవదత్త యజ్ఞదత్తాదులందు వేర్వేఱుగా నే సమన్వయింపఁ దగియుండి తృప్తిరూపఫలమ్మును బ్రత్యేకముగాఁ జేయఁదగినదియైనట్లు వృద్ధిగుణసంజ్ఞాదు లాకారాది వర్ణములయందుఁ బ్రత్యేకముగా విశ్రమించునుగాని వర్ణసముదాయమునను విశ్రమింపఁదగినవి కావనుచు నిట్టిస్థలమ్ములందు దేవదత్తాది భోజన న్యాయము లక్ష్యానుసారమున ద్వంద్వైక శేషాదులయందు దీసికొనంబడుననిరి. ఇట్లు న్యాయద్వయముండఁగా దేవదత్తాది భోజనన్యాయమునే ప్రకృతమున నంగీకరించి 'దేవదత్తయజ్ఞదత్తే' తిద్వంద్వమున సముదాయార్థమే ప్రధానమైయున్నను, భోజనక్రియ నాట్యక్రియవోలె ననేకుల సముదాయము చేతనే నెఱవేర్పఁదగినది కాక దేవదత్తాదులలో నొక్కొక్కరి తృప్తినిమిత్తము తప్పక వేర్వేఱుగానే యెట్లు నెఱవేర్పఁదగియున్నదో యట్లే యీవృద్ధి సూత్రమందును 'ఆదైచ్' అను ద్వంద్వమున సముదాయార్థమే ప్రధానమై ఆ, ఐ, ఔ, వర్ణముల సముదాయమునకు రాఁదగిన వృద్ధిసంజ్ఞ లక్ష్యానుసారమున వేర్వేఱుగా వర్ణములయందు నిల్చియుంపఁ దగినదియని భాష్యమ్మునఁ జెప్పంబడియె. పైనిఁజూపిన ప్రత్యేకపరిసమాప్తి సముదాయపరిసమాప్తి న్యాయంబులు సమానబలంబులైయుండఁ [illegible]

గాన వృద్ధిగుణసంజ్ఞలయెడఁ బ్రత్యేకవాక్యసమాప్తియే చెప్పుట న్యాయమ్మనుటకును ప్రోద్బలకంబుగా నీకారణమ్మును గ్రంథంబుల వచియింపఁబడినది. ఆకారణంబు వినుండు, ౬. ౨. ౮౭॥ సూ. "ప్రస్థే వృద్ధమకర్క్యాదీనామ్" అను సూత్రమున సర్వప్రకరణంబునందు 'ఇంద్రప్రస్థః, ఇత్యాది సమాసస్థలంబుల నింద్రశబ్దమునకు నాద్యుదాత్తమును విధించుచుఁ బూర్వశబ్దము వృద్ధపదమ్ము కాఁగూడదని నిషేధింపఁబడియె. ఇట్టి నిషేధమ్మున 'మాలాప్రస్థః, ఇత్యాదులందుబూర్వపదవృద్ధశబ్దములైన మాలాశబ్దాదులకు నాద్యుదాత్తము రాకపోవుచుండఁగాఁ మాలాదీనాంచ, ౬. ౨. ౮౮॥ అను సూత్రమున నిషేధబాధనార్థమాద్యుదాత్తవిధి సేయంబడినది. అందున, 'మాలాప్రస్థ, శబ్దములోని మొదటిమాకారము వృద్ధిసంజ్ఞ గలదిగాన నాద్యుదాత్తము గలిగిసూత్రము సార్థకమ్మయ్యె. 'వృద్ధిరాదైచ్, సూత్రమున నింకను ద్వంద్వము ఖ్యార్థమే తీసికొన్నచో (ఆ, ఐ, ఔ,) వర్ణముల సముదాయమునకే 'వృద్ధిసంజ్ఞ గలిగి వేర్వేఱువర్ణములకు సంజ్ఞలేనందున 'మాలాప్రస్థ, శబ్దములోని మొదటి కేవలాకారము వృద్ధియనంబడదు. దానంజేసి 'ప్రస్థే, సూత్రమున నిషేధమేతగులక స్వయమ్మగానే యాద్యుదాత్తస్వరమువచ్చుచుండఁగాఁ "మాలాదీనాంచ" ౬. ౨. ౮౮ అనుసూత్రమ్మున నాద్యుదాత్తవిధి వ్యర్థమ్మగు. కాఁబట్టి యీసూత్రమే వృద్ధిసంజ్ఞ వర్ణసముదాయమునకుఁ గాదనియు, బ్రత్యేకవాక్యపరిసమాప్తి న్యాయమ్మున వేర్వేఱు వర్ణములకే సంజ్ఞయనియు జ్ఞాపకంబయ్యె. ఈకారణమ్మున వృద్ధిసూత్రమునందు 'ఆదైచ్, అనుపదము ద్వంద్వసమాసమైనను, (ఆ, ఐ, ఔ) వర్ణములుమూఁడింటిని దెలపిమొత్తమునకు వృద్ధిసంజ్ఞరాక, శ్లో॥ "మాంతాపిత్రోర్మృతేహాని॥ ఇత్యాది ద్వంద్వసమాసములందుఁ బ్రకరణ సందర్భబలమ్మునఁ దలిదండ్రులొక్క మాఱుగాఁగలిసి (ద్వంద్వసాహిత్యార్థము) మృతినొందుట యర్థముగాక వారిద్దఱును

మృత్తినొందిరియని మృత్తిక్రియతోమాత్రమే వారన్వయించినరీతిని ఆ,ఐ, ఔ వర్ణములు వేర్వేఱుగా వృద్ధి సంజ్ఞగలవియనిమాత్రమే తోఁచివృద్ధిప దంబుతో నన్వయించునని వ్యాఖ్యాతలర్థము చెప్పిరి.

శ్లో॥ లక్ష్యస్యలోకసిద్ధత్వా। చ్ఛాస్త్రలింగస్యదర్శనాత్।
అర్థిత్వాదైక్షుభేదేన వృద్ధిసంజ్ఞాసమాస్యతే॥

యని యీయర్థమే వాక్యపదీయమందు సంగ్రహించి చెప్పంబడియె.

లోకములో 'పదమునకు ముఖ్యార్థమును, గౌణార్థమును గలవు గదా! ప్రకరణాదివశమ్మున ముఖ్యార్థము పొసంగని తఱిని గౌణార్థము చెప్పికొనవలసిన కర్తవ్యతీ పక్షమునకేగవలయు. అగ్నీషోమౌ, అను ద్వంద్వమ్మున నగ్నిశబ్దమునకు నీకారమ్మ సోమశబ్దాదికిషకారమ్మును దేవతలనిన ముఖ్యార్థమునందే మొంటఁగల్గినను, 'అగ్నీషోమౌమాణవకౌ, అనువాక్యమ్మున నిద్దఱు బాలకులును నగ్నీషోమదేవతలే యనిన యర్థముగాకుండి తత్తుల్యులన్న గౌణార్థము చెప్పికొనవలసిన కర్తవ్యతకి నొందక తప్పదు. అయినను నివటిలో ముఖ్యార్థ వివక్షయందు గల్గిన యీకారషత్వములును ద్వంద్వార్థమైన సాహచర్యంబును నశింపవు. 'గంగాయాంనైర్మల్యమస్తి—ఈవాక్యమున గంగయందు నైర్మల్యముగలదన్న యర్థమై సప్తమికి ముఖ్యాధారమర్థమగు. 'గంగాయాం ఘోషః,—ఈవాక్యమున గంగయందు గొల్లపల్లె యున్నదన్న యర్థమసందర్భముగాన గంగాతీరమందలి యాధారత సామీప్యసంబంధమున గంగయందు నారోపింపఁ బడినందున గౌణార్థము సప్తమికి నొప్పికొనక తప్పదు. ఇట్లే యన్వయానుపపత్తిగాని తాత్పర్యానుపపత్తిగాని సంభవించినచో లక్ష్యార్థమును స్వీకరింపవలయు. కాఁబట్టి 'మాలానీనాంచేత్యాది జ్ఞాపక సామర్థ్య సాహాయ్యమ్మునంజేసి ప్రత్యేకవాక్య పరిసమాప్తి యంగీకరించి 'వృద్ధి, త్రిసూత్రమునందలి 'ఆదైచ్, అను ద్వంద్వమున ముఖ్యసాహిత్యార్థంబును వీడి యాకారాదివర్ణములు

వేర్వేఱుగా వృద్ధిసంజ్ఞగలవియైనను, వాక్యార్థములో మాత్రము వృద్ధి పదముతో నన్వయించుటయనెడి శాబ్దబోధగౌణసాహిత్యముగలవయ్యె. ఇట్టియంశముననే "మాతాపిత్రోర్మృతేహనీ" తివద్బోధేసాహిత్యం నతుక్రియా నివృత్తౌ ఇతి భావః" యని యుద్యోత మందుఁ బ్రకరణాసందర్భమున నయిన ద్వంద్వమందలి యీశ్లోకములోని గౌణార్థము దృష్టాంతముగానీఁ బడినది. కాననిట్టియర్థమే ముఖ్యార్థమన్న శాస్త్రీయవారివాదము శాస్త్రీయముగాదు. ద్వంద్వమందుఁ దగినంత కారణమున్నచో సమన్వయార్థమయి ముఖ్యార్థమునువీడి యేకక్రియాన్వయిత్వమాత్రరూపాది శాబ్దబోధసాహిత్యము నంగీకరింపవచ్చును. కనుకనే "వాక్యకల్పనేఇతి॥ ప్రాథమికబోధస్తు సాహిత్యావచ్ఛిన్నే సాహిత్యావచ్ఛిన్నస్యైవ। యథా రాజపురోహితౌ స్వారాజ్యకామౌ యజేయాతామిత్యత్ర। ఉత్తరకాలికస్తు రాజాస్వర్గకామః యజేత, పురోహితశ్చ రాజ్యార్థకామో యజేత ఇతి ప్రకరణాదివశాద్బోధః, అని యథాసంఖ్యసూత్రశేఖరమందలి చంద్రికలాదివ్యాఖ్యానంబులును "సమూహ యోరితి। సాహిత్య స్యోద్దేశ్యతావచ్ఛేదకత్వం విధేయతావచ్ఛేదకత్వంచ ప్రాథమికబోధే। తతోయథాసంఖ్య సూత్రసహాయేన లక్ష్యసంస్కార సిద్ధ్యర్థం ద్వితీయోపిబోధః కల్ప్యత ఇతిభావః॥ అని యాద్యంతావితిసూత్రశేఖరమందలి చంద్రికలాది వ్యాఖ్యానమ్ములును ద్వంద్వమ్మునకుఁ బ్రధానమయిన సాహిత్యార్థమును బ్రకరణాది కారణ బలవశమ్మున వీడి యత్కించిత్సాహిత్యాదులను సందర్భము కొలఁది వివక్షించుకొని సమన్వయించుకొనవలయునని బోధించుచున్నయవి.

(1) ఇట్లుండఁగాఁ బ్రకృతంబున, వృద్ధిసూత్రములోని ద్వంద్వమందలి ప్రధానసాహిత్యార్థమును బోఁ దోలునట్టి ప్రత్యేకవాక్య పరిసమాప్తి న్యాయమున్నే సూచించెడు 'మాలాదీనాంచే, త్యాదిజ్ఞాపకాది కారణములవోలె నీసూత్రములోని యమహన్న పుంసకములకు, అను

ద్వంద్వమందు ముఖ్యార్థమును విడిచి ప్రత్యేకవాక్యపరిసమా-
ప్త్యర్థమును జెప్పించెడి తగిన కారణంబులు ద్వంద్వనామమందే గా-
నంబడలేదు. అట్టి కారణంబులు చెప్పనేరక నాడు ద్వంద్వము చెప్పక-
డినచో "దైవాని మట్లుకొనుమనుచు? దైవాని మట్లుకొనుమనుచు?" అను సూత్ర-
ము సారెసారెకును లక్ష్యమును జూపించెను చదివింతును. వినయంతటి
మహాజ్ఞానులు లేరని అభిమానించుకొనువారు నేనేటి సంస్కార-
విహారణపరంబునఁ ద్విరుక్తీకరించెడి స్వాతంత్ర్యము గలదు దైవతము,
కుడుచునే? దైవతమును, గుడుచుట మట్టిభంగం. మిత్రమును గుడు-
చుట దుర్ఘటంబు. మఱియు, ముఖ్యార్థ విధివిశే గౌణార్థ విధిఁ బం-
చుట గోష్ఠిచిమ్మను గోతంద్రోసి యనావాసంకసన్ము నన్నలంబించుట
వంటిది యగు తమ దుర్భావాదంబు తెలిసికొని పలువురును బరిహసింతు-
రేమో యను భీతిని శాబ్దబోధలోని సాహిత్యమే కాని ద్వంద్వమ్మునఁ
బ్రధానమయిన సాహిత్యార్థమే లేదని నాడు కనుమూయఁ గడంగి-
రెరు. ద్వంద్వమ్మని నోటబలుకుదు దానికి సాహిత్యార్థమే లేదనుట
దంపతులని చెప్పుచు వారిద్దఱుకును బెండిలి కాలేదనుటవంటిదయి పరి-
హాస్పదంబయ్యెడి. సాహిత్యార్థమే లేనిచో నయ్యది ద్వంద్వనామమ్ము
నకు నెట్లు తగియుండు? మఱియు, శాస్త్రప్రసిద్ధమయిన ద్వంద్వమం-
దలి సాహిత్యార్థమును బరిహరించుటకై లక్ష్యము కుదుంచనెడి మన
వంటి లక్ష్యైకచక్షుష్కులకు మాటయొక్కటియే కారణంబుగాఁ జాలు-
దు. కన్కనే శ్లో॥ లక్ష్యస్య లోకసిద్ధత్వాచ్ఛాస్త్రైలింగస్య దర్శనాత్॥
అని వృద్ధసూత్రములోని ద్వంద్వసాహిత్యార్థము నిరసించుటకు
మాలాకీనాఢ్యే, త్యాది జ్ఞాపకంబును గారణాంతరంబుగా నీఁబడెను.

"నహి ప్రాణి తూర్యసేనానామేకమంగం సంభవతీతి సామర్థ్యాదేవ
ప్రత్యేక పరిసమాప్తి రంగశబ్దస్య సిద్ధా" అని ద్వంద్వశ్చ ప్రాణీతిసూత్రస్థ
ప్రదీపంబున ప్రత్యేక పరిసమాప్తికిఁ గారణమ్మును వివరించుచున్నది.

అట్లులక్ష్యమ్మగాక శాస్త్రీయమైన కారణాంతరము ద్వంద్వవాదులచే జెప్పఁబడలేదు. కారణాంతరము లేనందున, అమహాన్న పుంసకములకు, అనుద్వంద్వమ్మున ముఖ్యార్థమైన సాహిత్యముతోఁ పకమానదు. అందు ననిష్టంబు సంభవించెకి. ఒకవేళ 'ప్రాతిపదికార్థలింగే, త్యాది సూత్రీయద్వంద్వములయందుఁ బతంజలి భగవానులు వోలె మేమును గారణాంతరములు లేకుండనే లక్ష్యానుసారులమయి దేవదత్తాదిభోజనన్యాయంబునఁ ప్రత్యేకవాక్య పరిసమాప్తి యంగీకరించి ముఖ్యసాహిత్యమ్మను వీడి యీసూత్రమును సమన్వయింతు మందురేని యట్లనవలనుఁ లక్ష్యైకచక్షుష్కులైన మహర్షులకట్టి యధికారముతగుంగానిలక్షణైక చక్షుష్కులై మహామహులైన మనుష్యమాత్రులకట్టి స్వాతంత్ర్యమెట్లు సంభవించెకి? అథవా, "అమహాన్న పుంసకములకు" అనుచోటను ద్వంద్వమనుకొన్నను ద్వంద్వవాదులకు నిష్టసిద్ధి గలుగనేరదు.

(1) గోబలీవర్దమ్ (2) నన్వయచః ప్రాచ్యభరతేషు (౪-౨-౧౧౩ సూ) ఇత్యాది స్థలంబులందు బలీవర్దమ్ములు గోజాతిలోనివే యైనట్లును, భరతులు ప్రాచ్యులలోని వారే యయినట్లును నపుంసకములమహత్తులోనివే యయి దైవతము, అనుమహాన్న పుంసకమ్ములు సిద్ధింపనేరదు. దైవతము, మిత్రము, ఇత్యాదు లొకటిరెండు శబ్దములు గాక నపుంసకములన్నియు నమహత్తులేకాన గోబలీవర్దమ్ (2) ప్రాచ్యభరతేషు ఇత్యాది సామాన్యవిశేషస్థలమందుంబలె నిచటంగూడ లింగభేదరూపమైన కించిద్భేదమునం జేసిన ద్వంద్వముని తోఁచి దైవతము కుదురక పోవును. యద్వా, యట్లైనయెడ నపుంసకగ్రహణమునకు వ్యర్థతగలుగు నను కారణంబున నపుంసక శబ్దమునకు మహాన్న పుంసకములన్న యర్థము చేసికొన్నను ద్వంద్వవాదులకు లాభంబులేదు (1) దైవము జగద్రక్షకుఁడు (2) మిత్రము సౌమ్యుఁడు—ఇత్యాదులందు (1) జగద్రక్షకము (2) సౌమ్యము—అని విశేష్యంబులగు దైవము, మిత్రము

శబ్దములువోలె విశేషణంబులగువీనికిని నువర్ణకము రానేరవచ్చును కర్మధారయ మతమందు మహాన్నపుంసకములకుఁ బ్రత్యేకవిధి లేనందున లోకప్రయోగదృష్టమ్మగు విశేషణస్థలమందలి నువర్ణకమ్మును మువర్ణకము బాధింపకయుండు ద్వంద్వవాదుల మతమందు నపుంసకంబులకు మువర్ణకవిధి మహాన్నపుంసకములయెడనే సఫలముగావున లోకదృష్టంబగు విశేషణస్థలీయ నువర్ణకమ్మునుగూడ బాధించి "దృష్టాంతస్యాపితు పురుషారంభోనివర్తకో భవతి" యనుస్థానివత్సూత్రతాద్యంతౌటకితావిత్యాది సూత్రస్థ భాష్యకార వచనమ్మున నువర్ణకము విధిగా రావలసియుండు. కావున ద్వంద్వమ్మనేక విధంబుల శాస్త్రదూష్యము ను లక్ష్యదూష్యమును నగుచున్నది. అందు నీసూత్రమున ద్వంద్వమ్మ పార్థకమ్ము.

కర్మధారయపక్షము.

"సంభవతిసామానాధికరణ్యేవైయధికరణ్యస్యాన్యాయ్యత్వాత్" అనుశాస్త్రీయన్యాయంబున నమహత్తులౌ నపుంసకములకు మువర్ణకమగునని కర్మధారయార్థమే చెప్పందగు. అమహత్తులౌ నపుంసకములకనఁగా ధనము, వనము—ఇత్యాది సంస్కృతనపుంసకములే సిద్ధించుంగాని వృషభము, వృక్షము—ఇత్యాదులు సిద్ధింపవనెడి ద్వంద్వవాదులయాక్షేపణము పరిహాసాస్పదమగు. తమకున్న లోకానుభవమ్ముతో దైవతము, అనులక్ష్యమును నిండారఁ గన్నుదెఱచి చూచి దానిసిద్ధికై శాస్త్రక్లిష్టంబును గతిపయలక్ష్యభ్రష్టంబును నగు ద్వంద్వమ్మును సూత్రమున గౌరవించుకొన్న ద్వంద్వవాదులు తమయాయట్టి యనుభవమ్ముతోడనే వృషభము, వృక్షము—ఇత్యాదిలక్ష్యమ్ముల యెడంగూడ ననుగ్రహించి కన్నుదెఱచి చూచుచు నమహత్తులౌ నపుంసకమ్ముల ననఁగాఁ బాఠశాలలోని బాలురు సైతముచెప్పెడి శబ్దలక్షణాన్వయ రీతిని దెలుంగున నమహత్తులెల్లను నపుంసకములనుకొనుటన్యాయంబుగాని

యమహాత్ములలో నేకదేశమ్ములగు ధనవనాదులు నపుంసకమ్ములనుకొని తృణీకరించి శంకించుట మిక్కిలి శాస్త్రవిరుద్ధమ్మును లోకవిరుద్ధమ్మును నయ్యెడు. ఈసూత్రమ్మున ద్వంద్వవాదులు స్వానుభూతికి విరుద్ధంబుగాఁ జేయుతర్కవాదమునంజేసి "శ్లో॥ స్వానుభూతావవిశ్వాసే। తర్కస్యాప్యనవస్థితేః। కథంవా తార్కికః స్వస్యతత్త్వ నిశ్చయమాప్నుయాత్॥ బుద్ధ్యారోహేణ తర్కశ్చేదపేక్ష్యేత తథా సతి స్వానుభూత్యనుసారేణ। తర్క్యతాం మాకుతర్క్యతామ్॥ అను వేదాంతపంచదశీచిత్రదీపములోని యీరెండు శ్లోకమ్ములును నీసందర్భమున జ్ఞప్తికివచ్చి హాసమ్ము వొడముచున్నది. లోకములో (1) బ్రాహ్మణకవులు (2) క్షత్రియ సార్వభౌములు (3] వైశ్యవణిగ్రత్నమ్ములు- ఇత్యాదులందు సంఖ్యావాన్ పండితః కవిః" "చక్రివర్తిసార్వభౌమః,, ,,నైగమోవాణిజోవణిక్" అని యమరుండు క్రమముగా బ్రహ్మవర్గునందుఁ గవిపర్యాయములును, క్షత్రియ వర్గునందుఁ జక్రవర్తి పర్యాయములును, వైశ్యవర్గునందు వణిక్పర్యాయములును జెప్పుటచేత నేకాక, కవులు బ్రాహ్మణులేయగుటయు! చక్రవర్తులు క్షత్రియులేయగుటయు వణిక్కులు వైశ్యులేయగుటయు శాస్త్రానుభవంబులఁ బ్రసిద్ధమ్మగాన, బ్రాహ్మణులైన కవులు క్షత్రియులైన సార్వభౌములు, వైశ్యులైన వణిగ్రత్నంబులు. అని సామానాధికరణ్యమునఁ బ్రసిద్ధికి ననుకూలముగా నర్థము సేయుట మంచిదిగాని బ్రాహ్మణేతరులైన భోజరాజాదులుగూడఁ గవులున్నందునను, క్షత్రియేతరులైన యక్బరులోనగు చక్రవర్తులున్నందునను, వైశ్యేతరులైన చారుదత్తాదిద్విజులు వర్తకులున్నందునను, ,,బ్రాహ్మణులును గవులును (భోజ) క్షత్రియులును సార్వభౌములును [అగ్బరు] వైశ్యులును వణిగ్రత్నంబులును చారుదత్త,, అని ద్వంద్వార్థము వివక్షించుట హాస్యాస్పదమైన యథమపక్షంబుగదా అశ్లీలప్రకృతమునను, నపుంసకములు మహా

త్తులు దైవతము లోనగు నొకటి రెండున్నను అమహత్తులు నపుంసకములు లెక్కకు మీఱియుండుట సుప్రసిద్ధము కాబట్టి తదనుకూలముగా సామానాధికరణ్యమ్మున సమన్వయింపఁగానుట సరసమ్ముగనుండి సూరీంద్రశ్లాఘనీయంబగు.

యావదమహత్తులయందును నపుంసకత్వనియమనవిన యీయంశమును (2—8—16] దేశమాత్రతో సూచించి కర్మధారయపక్షము సమరాంగణపార్థమూర్తిగరిచే బ్రకటింపఁబడినది. ముఖచంద్రునికి నాహ్లాదకత్వమును, నిత్యానందయందు ముఖమునకు జాద్రత్వమును విధించి యాహ్లాదకత్వము జెప్పమన్నతఱి, ముఖమందే యాహ్లాదకత్వముగాక చంద్రునికి నైసర్గికమైన యాహ్లాదకత్వము బోధ్యమైనరీతిని నమహత్తులయందు నపుంసకత్వమును విధించి మువర్ణకముం జెప్పఁగా నపుంసకములకు మువర్ణకము నైసర్గికముగా వచ్చునని బోధ్యమై 'దైవతము, ఇత్యాది మహన్నపుంసకములును సాధువులగు నన్న యీయంశము ప్రథమవ్యాసమ్మునందున స్పష్టపఱుపఁబడియె. మఱియు, శాస్త్రంబునం జేసియు వృత్తిఘటకపదార్థప్రధానకంబైన కర్మధారయమ్ము, బహువ్రీహివోలె నన్యపదార్థ [సముదాయ] ప్రధానకంబైనద్వంద్వమ్ముకంటె నంతరంగము కానఁగర్మధారయంబే నిస్సంశయముగాఁ బండితాదరణీయమ్మై నెలకొనందగు. [1]
కనుకనే 'వర్ణోవర్ణేనేతి సూత్రస్థభాష్యమీరీతిం గర్మధారయమ్మునే కొనియాడుచుండెడి. "నైషయుక్తో విప్రతిషేధః। అంతరంగః కర్మధారయః। అంతరంగతా। స్వపదార్థే కర్మధారయోఽన్యపదార్థే బహువ్రీహిః" అను నీభాష్యమ్మున బహువ్రీహివోలె నన్యపదార్థప్రధానకంబుగాన ద్వంద్వమును వర్జింపఁదగు. [2] నిషాదస్థపతి ఇత్యాదిస్థ

ములయందుఁదక్కిన సమాసములకంటెఁ గర్మధారయమునకుఁ బ్రథమోప
స్థితికమ్ముగాన నయ్యదియే యంతరంగమని బోధించుచున్నది. "పూర్వ
పస్యచాప్యబుద్ధబోధా| విదూరప్రాక్ క్షణస్థితే| శక్తిగ్రహాంతరంగత్వాద్బహి
రంగత్వచింతనమ్॥ అనిన యీవైయాకరణభూషణసారీయ కారికను వివ
రించుతఱిని "సమాసఘటక ప్రత్యేకపదశక్త్యుపస్థాపితార్థ మాత్ర విష
యక కర్మధారయీయశక్తిగ్రహస్యాంతరంగత్వేన ప్రథమోపస్థితార్థ
ఏవమోపస్థితిలాఘవాన్నిషాదస్థపతి శబ్దస్య తాత్పర్యమవసీయతే; తేన
విశేషావగతిః" అనిన దర్పణవ్యాఖ్యయును సమాసఘటకపదార్థప్రధా
నత్వంబున నంతరంగము గావున గర్మధారయమ్మే "నిషాదస్థపతిః" అను
చోట నిశ్చయింపఁదగిన దని చాటుచున్నది. [8] నైయాయికమతమం
దును "కర్మధారయస్థలేతు నీలోత్పలమిత్యాదావభేద సంబంధేన నీలప
దార్థ ఉత్పలపదార్థే ప్రకారస్తత్రచ న లక్షణా| అతఏవ నిషాదస్థపతిం
యాజయేదిత్యత్ర న తత్పురుషో లక్షణాపత్తేః కింతుకర్మధారయో లక్ష
ణాభావాత్| నచ నిషాదస్య సంకరజాతి విశేషస్య వేదానధికారాత్
యాజనాసంభవ ఇతివాచ్యమ్| నిషాదస్య విద్యాప్రయుక్తే స్తత ఏవకల్ప
నాత్॥ లాఘవేనముఖ్యార్థస్యాన్వయే తదనుపపత్త్యా కల్పనాయాః ఫలం
ముఖ గౌరవతయాఽదోషత్వాదితి" అని న్యాయసిద్ధాంతముక్తావళి
యును 'లక్షణలేకుండ ముఖ్యార్థము గలదిగాన నిషాదస్థపతి శబ్దము
నొద్ది గర్మధారయమ్మె శాస్త్రీయమ్మని యు, నిట్టికర్మధారయమ్మునకు
శూద్రాంతరుండైనను నిషాదునకు యాగోచిత విద్యాపాటవంబని యే
యూహింపవలయుం గాని ముఖ్యార్థకంబైన కర్మ
ధారయమ్మును విడిచి నిషాదునకు [illegible] చెప్ప
యాగోచితవిద్యాపాటవండెయ్యవనుండైన నిషాదునకు రాజని లాక్షణి
కము చెప్పఁగూడదనియు, ఖండించి. కర్మధారయమ్మునే వ్యాపరించు

చున్నది. (4) ''నిషాదస్థపతిశబ్దేహినిషాదంచ తంస్థపతించేతి కర్మధారయః। నతునిషాదానాంస్థపతిమితి షష్ఠీ తత్పురుషః। షష్ఠ్యర్థే లక్షణాపత్తేః। ఏతావాంస్తువిశేషః। నిషాదస్యాధ్యయన విధిజ్ఞానాభావేనైతస్యైవవిధేస్తత్పురుషే పదయుక్తజ్ఞానాక్షేపకత్వమ్ అని మీమాంసాన్యాయప్రకాశగ్రంథమ్మును బైనిం జెప్పిన న్యాయసిద్ధాంత ముక్తావళి గ్రంథముతో నేకీభవింపించి కర్మధారయమ్మునే శిరసావహించుచున్నది. (5) నిపాత ఏకాజనాఙ్ అను సూత్రమును వివరించుచో ''ఏకాజితి కర్మధారయో వర్తిపదార్థ ప్రధానత్వేనాంతరంగత్వాత్। అని శబ్దేందు శేఖరమ్మును అంతరంగత్వాదితి। యద్యపికర్మధారయ బహువ్రీహ్యోరేకార్థీ భావస్సమానః। తథాప్యజహత్స్వార్థావృత్తిరితిపక్షే అవయవవృత్తి గ్రహాసహకారేణైవసముదాయ శక్త్యాబోధాత్కర్మ ధారయజన్యశాబ్దబోధ సామగ్ర్యపేక్షయా బహువ్రీహిజన్యశాబ్ద సామగ్ర్యా అన్యపదార్థోపస్థితిఘటితతయాగురుత్వేన సామగ్ర్యోర్లాఘవ గౌరవమాదాయ కార్యయోరంతరంగ బహిరంగత్వం బోధ్యమ్" అని యత్రత్య చంద్రకలా వ్యాఖ్యానంబును, అన్యపదార్థప్రధానమ్మై బహిరంగమైన బహువ్రీహి కంటెను ప్రధానార్థప్రధానమ్మయిన కర్మధారయ మంతరంగముగాన, 'ఏనాచ్' అను పదమ్మునఁ గర్మధారయమ్మె శాస్త్రీయ మని శాసించుచున్నది. (6) తత్పురుషోయమితి॥ అంతరంగత్వాద్వర్తి పదార్థప్రాధాన్యాచ్చేతిభావః॥ అనియేతత్సూత్రభాష్యకైయటమును జెప్పెడు. పూర్వోక్తశాస్త్రప్రమాణమ్ములచేఁ బ్రకృతమ్మను ద్వంద్వము బహువ్రీహివోలె నన్యపదార్థ (సముదాయ) ప్రధానమ్మయి బహిరంగముగా నస్వపదార్థ ప్రధానమయి యంతరంగమయిన కర్మధారయమ్మే సర్వశాస్త్రసమీచీనమైనందున ''అహాన్న పునకములకు" అను చోటం గూడఁ బండితపరిగ్రాహ్యంబై పరిఢవిల్లుంగాత అఖిల గ్రాహ్యమ్మైన యీ

యనుగ మమ్ముందలంచుకొని ద్వంద్వవాదులు "నాసూయాకర్తవ్యా యత్రానుగమః క్రియతే" యనుపఙ్క్తి-వింశతితిసూత్రస్థ భాష్యవచనమ్ము నాదరించి యసూయను ద్వంద్వముతోఁ గూడ వీడుచు సంతసింతురుగాక ఒకవేళ పాణినీయమందును, బాలవ్యాకరణమ్మునందును ద్వంద్వమ్ములుగల యనేకసూత్రములగతి యేమందురేని వినుండు. ఆస్థలములంటు ద్వంద్వముగాక వేఱొకగతి లేనందున దేవదత్తాది భోజనన్యాయమ్ముపయోగించి ప్రత్యేకపరిసమాప్తితో ద్వంద్వము చెప్పకొనకతీరదు గతి యున్నచో నగతికగతిమవలంబింపఁగూడదు. కనుకనే 'నిపాతపవాచ్, సూత్రమందును, 'నిషాదస్థపతిం యాజయేత్, అను శ్రుతియందును ననేకసమాసమ్ములు ప్రాప్తింపఁగాఁ గర్మధారయమంతరంగమనివిమర్శించి వ్యాఖ్యాతలచే శిరసావహింపఁబడినది. మఱియు, నీసూత్రమునందు గర్మధారయము చెప్పి యామహాత్ములయందు నపుంసకత్వవిధిపక్షముగాక యుపలక్షణపక్షముంగూడ సమరాంగణ పార్థమూర్తిగారు [2—8—16] దేశమాతలో నుద్ఘాటించిరి. అట్లుపార్థమూర్తిగారు కర్మధారయవృత్తితో నుపలక్షణమని యన్నందులకు బ్ర॥ మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రులుగారును చి॥ సీతారామశాస్త్రులుగారును నెక్కు డాగ్రహించి (1) తమకర్మధారయార్థము (250 పుట) (2) పార్థమూర్తిగారి కర్మధారయ (3) తమకర్మధారయార్థము (265 పుట) (4) పార్థమూర్తిగారు తమకర్మధారయ (275 పుట) ఇట్టులనేకస్థలములందుఁ బ్రయోగమునేము చుండిరి. ఉపలక్షణమనుటయేమిదోషమో! కానరాకున్నది. ప్రాచీనవ్యాఖ్యాతలు తమగ్రంథములయందు వేసవేలుపలక్షణములువ్రాసిరి. చిత్తగింపుఁడు. మిదచోంత్యాదతిసూత్రమును వివరించుచో మనోరమయందు 'తేనత్రపూణీత్యాదాఅని వ్రాయఁగా శబ్దరత్నమందు "త్రపూణీత్యుపలక్షణం తాతా

పిండానామితి నలోపసిద్ధేస్తాని తా నీత్యర్థే శేశ్ఛందసీతి శేలోపే పేతదు దాహరణమ్" అని వ్రాయఁబడినది. అనఁగా "తాతాపిండానామ్" అనుచోట 'తానితాని' అనవలసియుండఁగా "శేశ్ఛందసిబహులమ్" (౬—౧—౭౦) అను సూత్రమున శిలోపమ్మును; నలోపమ్మును గలిగి 'తాతా' రూపము లున్నదని యెఱుంగునది. "నలోపశ్చనసిధ్యతి। అగ్నే త్రీతేవాజినాత్రీషధస్థా తాతాపిండానామ్" అని మిదచోంత్యాదితిసూత్ర భాష్యమున నలోపమున కుదాహరణముగాను నీఁబడినది. ఇయ్యది బ్ర॥ సీతారామస్వామిశాస్త్రిలుగారికింగూడ నుపలక్షణ మని తెలిసికొనుట యబ్రమా ?

(2) దూరాద్ధూతేచ॥ (౮—౨—౮౪ సూ) హూతమాహ్వానంతచ్చసంబోధ నమాత్రోపలక్షణమ్॥ (మనోర) (3) స్థానివదాదేశ.. (౧—౧—౫౬) సిద్ధోలుకితద్వ్యప యే...ఇద ముపలక్షణమ్। అన్యయస్య...(శ—ర) (4) స్థాన్యవయవపక్షేతి॥ ఉపలక్షణమేతత్॥ స్థానిరూపో క్షితిబోధ్యం (శ—ర) [5] అత్రానునాసిక: పూర్వ—[౮-3-౨ సూ] రుప్రకరణ ఇతి॥—రోః పూర్వస్యేత్యుపలక్షణాం రుప్రకరణవిధేయస్య [శ—శే) ఇట్లు గ్రంథకర్తలచే గంఠోక్తములుగా నివి యుపలక్షణమ్ములుగా గ్రహింపఁబడి కై యటశబ్దరత్న శబ్దేందుశేఖరాది వ్యాఖ్యానయందుఁ గోటానుగోట్లు లున్నవి. ఇయ్యది స్వల్పాంశముగాన గ్రంథవిస్తరభీతిని విరమించెద ఇంకొకమాట చర్చించెద (తత్స 21) సూత్రము మహత్పుంలింగ నామమునకే యుత్వము విధించుచున్నది గాన, నదియంతరంగమనియు, నందున మొదటనే యుత్వమువచ్చి 'రాము' ఇత్యాదులు కాఁగా, నకారాంతము కామింజేసి (39) సూత్రమున మువర్ణకము రానేరనందున "నదంతములకు మువర్ణకమగు" (39] నని యేసూత్రము చాలుననియు నిటనహామన్న పుంసకగ్రహణము 'గోత్రా

ణిత్' (7-1-90) సూత్రాదులయందలి గకారాదులువలె నవివక్షితముగాన నియ్యది మహత్త్వంలింగేతరముల కుపలక్షణముగాఁ జెప్పఁదగి వలయుననియు నంతరంగ కర్మధారయవాదులు పార్థసారథిగారు వ్రాయఁగా, ద్వంద్వవాదు లుపలక్షణా వివక్షిత కారణ మాసూత్రములో నే యుండవలయుంగాని యన్యత్రయుండఁగూడదని శంకించెదరు. ఇయ్యది మిక్కిలి యద్భుతము. (1) 'ప్రత్యభివాదే శూద్రే" (౮-౨-౮౩) అనుచోట నధీతభవేత్యస్యాప్యుపలక్షణమ్, అని శేఖరమున వ్రాయంబడిన యుపలక్షణమునకు "ఆయుష్మాన్ భవసౌమ్యేతి వాచ్యోవిప్రోభివాదనే ఇతిమనూక్తేః" అని మనుస్మృతి కారణమని విషమివ్రాయుచున్నది. (2) "అపృక్త ఏకాల్ ప్రత్యయః" (౧-౨-౪౧] అను సూత్రమునొద్ద శేఖరము "అపృక్త ఇతిపుంస్త్వ మవివక్షితమ్" అని వ్రాయుటకుఁ గారణము "హల్ఙ్యాబ్భ్యో దీర్ఘాదితి (౬-౧-౬౮) సూత్రాంతరములోని "అపృక్తంహల్ అను నపుంసకప్రయోగము కారణమని ప్రకాశించుచున్నది. [3] "శతందాయియాతి। ఆవశ్యకాధమర్ణ్యయోణినిః। ఆవశ్యకేణినావశ్యయం నిషేధః సూత్రే ఆధమర్ణ్యగ్రహణేన తత్సూత్రోక్తార్థోపలక్షణాత్॥ అతఏవ అంశంహారీతినిర్దేశ స్సంగచ్ఛతే" ఇట గాదక శేఖరమందు అకేనో, రితిసూత్రమున నాధమర్ణ్యపదమావశ్యకార్థమునుగూడనుపలక్షణముగా గ్రహించుటకు, అంశంహారీతి సూత్రాంతర ప్రయోగము కారణమని చెప్పఁబడియె. (5) "అనుతాంఘిత్యత్ర ఉత్వగ్రహణమోత్కారాంతస్యాప్యుపలక్షణమ్. సర్వత్రోదోతోరితి సూత్రే సహైవవిధానాత్" యని యనుతాం ప్రియామితి నన్నయభట్టీయసూత్రములోని యుత్వమున నోత్వమునుగూడ నుపలక్షణముగా గ్రహించుట సర్వత్రోదోతోరితిసూత్రమందలి యుత్వోత్వముల సాహచర్యము గారణమని [యుహాో] [345 పు]న్నున

వ్రాయఁబడినది. (6) మఱియు, "ఈవంతా ఇత్యదేవకృత హ్రస్వాః ఇత్య్య స్యసర్వోపలక్షణత్వాత్। ఊకారాంతరూపాణి ఉకారాంతరూపవద్జ్ఞేయాని" అని యూకారమాత్రమునకే కార్యకారియైన యీసూత్రము సర్వదీర్ఘోపలక్షణమని (యుహో] (303) మందే ఘోషింపఁబడినది. (7] సమాసఇతి। వృత్తిమాత్రోపలక్షణమ్ సమర్థః పదః విధిరిత్యత్ర పదముద్దిశ్య యో విధీయతే సమాసాదిః ససమర్థః విగ్రహవాక్యార్థాభిధానే శక్తస్సన్ సాధుః ఇతిసూత్రార్థస్య భాష్యే లాభాత్" అని సమానేఖిలు భిన్నైష్వేతి కారిక యందలి సమాసపదము శక్తతావద సర్వవృత్తుల కుపలక్షణముగా గ్రహించుటకు భాష్యకారకృతస్థానాంతరస్థ సమర్థసూత్రార్థము కారణమని వైయాకరణభూషణసారమునఁ జెప్పఁబడినది.

(8] ఇట్లుపలక్షితనావక్షిత్యమ్ములకుఁ గారణమ్ములు ప్రదేశాంతరస్థములే పెక్కులు గ్రంథాంతరములయందుఁగా నేక పరిచ్ఛేదము లోని (21) సూత్రమందలి మహత్పుంలింగ గ్రహణమున (39) సూత్రములోని యమహన్నపుంసక గ్రహణ మనావశ్యకము గాన నవివక్షితమ్మయు మహత్పుంలింగ భిన్నములైన యువంతములకుఁ న్యాది యుపలక్షణ మనుట గ్రంథకర్త దోషమేమో! తెలియకున్నది. అనేకసమాస ప్రాప్తి యున్నచో నంతరంగమ్మని కర్మధారయమే ప్రాచీనులచే శిరసావహింపఁబడినందున విటసన్యాదార్థ (సముదాయ) ప్రధానమ్మై బహిరంగమైన ద్వంద్వమ్మును దలంగించి సత్కర్మధారయమ్ము నాదరించుచు (1) అమహత్పుంయుక్ నపుంసకత్వమని పక్షమునఁగాని (2) లేక యుపలక్షణపక్షమునఁగాని గ్రహించుట శాస్త్రీయమనందగు. ఒకవేళ, దేవదత్తాది భోజనన్యాయమున భాష్యకారులు ప్రత్యేకపదసమాప్తి యనేకసూత్రములయందుఁ జెప్పినందున సమాసమునఁ గత్యంతర మున్నప్పుడు [illegible] జీరకాలాశ్రితద్వంద్వమును విడనాడక యట్టి భోజనన్యాయమే

యుపయోగింతుమని ద్వంద్వవాదులందు రేసి యట్లయినచో స్వేచ్ఛగా భోజనన్యాయ ముపయోగింతురుగాక! బ్రః సుబ్బారాయశాస్త్రులు గారుగాని యాంధ్రసాహిత్య పరిషత్పత్రికాధిపతులుగాని స్త్రీలింగశబ్ద మునకు స్త్రీవాచక మనఁగూడదని యభిప్రాయము తెల్పలేదు. బ్రః వ. చి. సీ. రామస్వామిశాస్త్రులుగారు మాత్రము "మిన్నేను...అమ హతి యనుట యజ్ఞానవిలసిత" మని యంకను పెనగులాడెదరు. (ఆం. సా. ప 241 పు) అట్లయినచో. "ధరాపరాగపటలాక్రాంతము మిన్నేరు రూపంతూభయేతిసూత్రేణ సమంజసమితిజ్ఞేయమ్" అని యుభయవిధ మహతీనామితిసూత్రంబునన మహతి మిన్నేటివిశేషణమునకు నుపజ్ఞకము పత్యంతరముననగు ననుచున్న యహోబలపండితుని కేయీయజ్ఞానవిలసి తమ్ము చెందు. గ్రంథమన్వయించుకొని మాటాడినను బాగుగనుండును. అయినను దీనింగూర్చి పార్థమూర్తిగారే యింకను వ్రాయఁగలరు నా కాప్రశంస యేల? ఈద్వంద్వయుద్ధోపశమన మనువ్యాసము బ్రః మహా మహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రులుగారే వ్రాసిరి యనఁగా నాకు మిక్కిలి సంశయముగానున్నది. దీనియందు ననేకహానశాస్త్రీ యాంశములే కాకుండ "దుర్యోధనార్జునులు శ్రీకృష్ణసహాయమును గోరి వచ్చిరి" యనునట్టి బహుప్రమాదయుక్తవాక్యములు గనంబడు. ద్వంద్వాదిని బూజ్యవాచకముండవలయు. వ్యాకరణశాస్త్రమందు యుధిష్ఠి రుండును నర్జునుండును నుండఁగా ద్వంద్వమున నాదిపదమధిష్ఠింప నర్హు లెవ్వరని విమర్శించి "ఇంద్రపుత్రత్వాద్విష్ణోరంశత్వాచ్ఛాభ త్వాద్వాఅభ్యర్హితత్వమర్జునేప్యస్తి తతః తేననియమస్సిధ్యతీతిభావః అను చుఁ బూజ్యతలో ధర్మరాజునకు దీసిపోఁడని యెంచి ధర్మరాజు పెద్ద వాఁడుగాన భ్రాతుశ్చేతివార్త్తికమున మొదట నుండదగినవాఁడనిభాష్య తాత్పర్యము వ్యాఖ్యాతలు నిశ్చయించి "యుధిష్ఠిరార్జునౌ" అనిరి

పూజ్యుఁడైన ధర్మరాజునెడనే యింతవిచారణ జరుగఁగా శాస్త్రులుగారు ద్వంద్వములో నర్జుని నావలకు ద్రోసి దుర్యోధనుని నాదిపీఠ మెక్కించిరి. ఒకవేళ నర్జునుండు పార్థమూర్తియే కానఁ బకృత వైరముతో నటులుచేసి యాయుపార్థమూర్తినే యాదిని నాదరించిరి కాఁబోలు మఱియు శాస్త్రులుగారికిఁ బూజ్యతాప్రకరణమున ననిత్యత్వ బుద్ధియున్న దేమో! అట్టిదివారికి సహజమైనయెడ దానికి నేనేమియుననఁజాలనుగాని "సర్వ ఏవప్లుత స్సాహస మనిచ్ఛతా విభాషావక్తవ్యః॥ అనినయుగ్మదతిసూత్రస్థ భాష్యమ్మును శాస్త్రత్యాగ స్సాహసం తేన శాస్త్రమత్యజతాభియుక్తస్మరణాత్సర్వ ప్లుతోవిభాషావిధేయఇత్యర్థః అనినకైయటమ్మును దృష్టాంతమై మిక్కిలివిరోధించు నేమో గదా!! "శ్రీకృష్ణసాహాయ్య" మనుట యుక్తమ్ము. ఏమేమో తప్పులెన్నినాఁడనని యాగ్రహింపక స్వధర్మాదులందు మధ్యమత్వము వహించినారాయణనామమ్ము ముఖమునవీడని నరుండనైననన్ను శాస్త్రులుగారుమన్నింతురుగాక! ఓసుధీమణులారా! పూర్వోక్తలోకవేద శాస్త్రములయందు నన్యపదార్థప్రధానత్వాదులుగల బహువ్రీహ్యాదివృత్తులకును స్వపదార్థ ప్రధానత్వముగల కర్మధారయ వృత్తికిని బ్రాప్తియున్నచోఁ గర్మధారయ మంతరంగమని శిరసావహింపఁ బడినది. నేఁటికి నట్టిపూజ్యవృత్తి నిరసింపఁ బడెనేని యన్యపదార్థప్రధానుల కియ్యది కాలముగాని స్వపదార్థ ప్రధానులకు నేమాత్రమును గాలముగాదని యెంతయు జింతనొందెద! ఇట్టితత్పురుషవృత్తికర్మధారయంబును శాస్త్రంబున నేఁచంజాలినపౌరుషవృత్తి వండితేంద్రుం డేడ నైననుండునేమో చూడంగోరెద.

(4. వ వ్యాసఘట్టము,)

(సశేషము.)

(కొంతకాలము నిరీక్షించి ద్వంద్వవాదుల వ్యాసములం లోని ప్రమాద ములుతిరిగిప్రకటింపఁబడు.)

ఇట్లుసుధీమణివిధేయుఁడు
కల్లూరి వేంకటరామశాస్త్రి

17-7-1917

పేరి కాశీనాథ శాస్త్రులుగారి యభిప్రాయము.

బాలవ్యాకరణసుప్తార్థప్రకాశిక

(ఈ 11-7-1917 సం॥రమున ఏప్రిలు4-18-25 తేదులందును మెయి 2 తేది యందును వ్యాసఘట్ట రత్నాకర చతుష్టయంబుతో వెల్వడి, బ్రహ్మశ్రీమహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రి ప్రముఖ విరచిత ద్వంద్వయుద్ధోపశమనవ్యాసంబును దలమున్కలొందించి యడుగంటించు బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రి ప్రణీతముద్రిత ద్వంద్వోపశమనవ్యాసంబును బరికించిన కూలంకష పాండితీధురంధర బ్రహ్మశ్రీ పేరి కాశీనాథశాస్త్రులవారిచే నొసంగబడిన యభిప్రాయము

ద్వంద్వోపశమనమందలి శాస్త్రీయవృత్తి

శ్లాఘన

విబుధేంద్రులారా

"అమహన్నపుంసకములకు సదంతములకు మువర్ణకంబగు" నను బాలవ్యాకరణ సూత్రములోని యమహన్నపుంసకశబ్దము ద్వంద్వముగాఁ జెప్పందగినదియా? లేక కర్మధారయముగా నంగీకరింపదగినదియా? యని యాలోచింపవలసియున్నది. ఇప్పటిఁ గర్మధారయమే శాస్త్రజ్ఞులచేత శిరసావహింపఁదగియుండు. కర్మధారయమే లక్ష్యసంస్కారసిద్ధి నిర్వాహకమై వెలయుచుండెడి, ద్వంద్వసమాసము బహిరంగము యి శాస్త్రమార్గమునకు దూరవర్తి యగుచున్నందున దూరుఁబడఁదగినది.

జగద్రక్షకుండు దైవము సౌమ్యుఁడు మిత్రము, శ్రేష్ఠుఁడు [గురువు] ప్రధానుఁడు (మంత్రి) శూద్రాంతరుఁడు—ఇత్యాదిప్రయోగంబులు ద్వంద్వ సమాసమున సిద్ధింపనేరవు. కానఁబంక్తి తావరిణయము శమ. కర్మధారయవృత్తి పూర్వోక్తప్రయోగములకును సాధకంబుగానఁ బండిత పరిగ్రాహ్యమయినది. అందున బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిలగారిచేత రచియింపఁబడిన గుప్తార్థప్రకాశిక యందు సవివ్చనచేయంబడు కర్మధారయార్థము సర్వవిధంబుల సరసంబగు.

ఇదమేవసర్వరమణీయం నిర్దుష్టమితి ప్రతిశృణోతి వేదవ్యాసనామక కాశీనాథవిద్వత్కవీంద్రః॥ 26-6-1927

కోవిదవర్యులారా! వ్యాకరణాది శాస్త్రములందలి పాండితీచండిమంబున విద్వత్పదంబునకును నుభయభాషాసర్వంకషసాహితీ కవితా కౌశల్యంబులం జేసి కవీంద్రశబ్దంబునకును నర్హులైన గాశీనాథశాస్త్రిల వారి యీయభిప్రాయమును జూచితిరిగదా!! ఇట్టి ప్రతిభావంతులగు పండితరత్నంబులకు వాదతారతమ్యంబు తెలియనగుంగాని యొరులకుఁ బరమార్థంబెట్లు తెలియంగలదు ఒక వేళ నట్టి తారతమ్యపరిశీలనా పాటవము పండితులలోఁ గొందఱకున్నను జాలమందికిఁ బరశ్రేయస్సహనగుణమ్ము గగనకుసుమాయమానంబగుచున్నయది. తత్సమపరిచ్ఛేదంబున విశ్వకర్మాదులకు స్త్రీత్వంబును గంధరాదులకు గ్లీబత్వంబును నతిదేశింపఁబడలేదే? అల్లేప్రకృతసూత్రమున గీర్వాణభాషలోఁ బుంలింగములగు వృషభః వృతః ఇత్యాదులని మిత్తమయి యావదమహాత్ములకును నపుంసకత్వమునతిదేశించి ముఖ్యార్థకము విధింపఁబడుచున్నయది. "ముఖచంద్రునకు నాహ్లాదకత్వ" మగు నన్న వాక్యమున ముఖమునకుఁ జంద్రత్వమతిదేశించి యాహ్లాదకత్వ

మును విధించుచోఁ జంద్రునకు నాహ్లాదకత్వము లోకసిద్ధంబనియు, నట్టి గుణంబు ముఖమందు నారోపింపఁబడు చున్నదనియుఁదోఁచుచున్నట్లు ప్రకృతకర్మధారయ సమాసమందుంగూడ నపుంసకములకు మువర్ణక ములోక న్యాయసిద్ధంబుగాన వేఱవిధి సూత్రమక్కఱ లేదనియు నట్టి మువర్ణకము సంస్కృతభాషలోఁ బుంలింగములగు వృక్ష వృషభాదిశబ్ద ములకు నీభాషనునతిదేశమూలకమగుచున్నదనియు స్పష్టపడుచుండె. ఈసూత్రమున నపుంసకములకు మువర్ణకము గమ్యమానమయి వేఱ సాక్షాత్తుగా విధిసూత్రము లేనందున "అన్యశ్శూద్రః శూద్రాంతరమ్ మయూరవ్యంసకాదిత్వాత్సమాసః" పైనుదాహరింపఁబడిన నపుంసక శూద్రాంతరాది శబ్దములకుఁ దెలుంగున మువర్ణకము రాకలోకప్రయో గానుసారమున డుజ్వర్ణంబుగలిగెడు. ప్రత్యేకముగా ద్వంద్వవాదుల మతమందు నపుంసకములకు మువర్ణకము విధింపఁబడుచున్నయెడ" దృ ష్టాంతస్యాపితు పురుషారంభోనివర్తకో భవతి యను స్థానివత్సూత్రా ద్యంతౌటకితావిత్యాది సూత్రస్థభాష్యంబున [1] శూద్రాంతరము [శూద్రాంతరుఁడు](2) తీర్థము (దీర్ఘుఁడు) [3] సౌమ్యము (సౌమ్యుఁడు,) మిత్రము (4) అధికపూ (అధికుఁడో) పండితరత్నము—ఇత్యాదిక ముగా డువర్ణకాంతములగునేకలోక దృష్టప్రయోగంబులు మువర్ణకం బుతో భ్రష్టప్రయోగములు గావలసివచ్చును. కానఁగర్మధారయమే బహిర్భూతసముదాయ ప్రధానమయిన ద్వంద్వముకంటె నంతరంగమ యినందున శాస్త్రీయ ము ను స క ల ల క్ష్య ని ర్వా హ క ము ను నగుచున్నయది.

[2]స్త్రీలింగపదమన్న యర్థమందు స్త్రీవాచకశబ్దము వర్తిల్లున న్నందులకు భాష్యకైయట శేఖరాదిగ్రంథములే కాకుండ. 279 ,317, 320, పొరటలయందు నహోబలపండితీయంబును బ్రమాణములుగా సమ రాంగణ పార్థమూర్తిగారిచేత ది 2 ఫిబ్రవరి 1916, ది 1 ఆగష్టు 1916

సం॥రపు దేశమాతపత్రికలయందుఁ జూపంబడినవి. "సరస్వత్యాతుమిన్నే
ఋశివజటావాసిని ఇత్యుదాహృతం తత్రన కేవలం స్త్రీసమత్వం కింతు
స్త్రీవాచకత్వమవ్యాహతమే వేతితద్రూపమపిసాధ్వేవ" యని 320పా
రట(అహో) స్త్రీలింగమన్న యర్థమందు స్త్రీవాచకము వర్తించుననుటకు
నుదాహరింపబడఁగా ద్వంద్వవాదులు, మిన్నే ఋకూడమహాతియుని యే
యహోబలపండితుని తాత్పర్యమనియు. అమహాతియనుట యజ్ఞానవిలసి
తమనియుఁ భాద్రపదమాసాశ్వయుజమాసాంధ్ర సాహిత్యపరిషత్పత్రిక
యందు (241పు) శాస్త్రమర్యాదలు మీఱి విచ్చలవిడిగా ననర్థమైన
యర్థములు వ్రాయందొడంగిరి. "ఆపత్కాలేనాస్తి మర్యాదా" అను
లోకోక్తిగలదుగదా!! మిన్నే అమహాతియనుట యజ్ఞానవిలసితమే యయి
నచో ధరాపరాగపటలాక్రాంతంబు మిన్నేఋ రూపంతూభయేతి
సూత్రేణ సమంజసమతిజ్ఞేయమ్" అనియహోబలపండితుండే యమహా
తియైన మిన్నేటివిశేషణము "ఉభయవిధ మమహాతీనామ్" అను సూ
త్రమున మువవర్ణకాంతముగా వికల్పమున నగునని యుద్ఘోషించుచుం
టచేత, నట్టిపూజ్యునకే యీయజ్ఞాన విలసితంబు చెందుచుండుగఁదా!
ఆహా ఏమీ! యీయజ్ఞానవిలసితప్రభావము!! కోవిదవర్యులారా! స్త్రీ
వాచకద్వంద్వార్థ నిర్వాహకుల పత్రికలయందు నాత్మస్తుతి పరనిందల
యుక్తులుదక్క బ్రహ్మశ్రీ తాతాసుబ్బారాయశాస్త్రి ప్రణీత ద్వంద్వ
యుద్ధోపశనంబునకు ఖండనంబుగాఁ బైఁగనంబఱిచిన దేశమాతపత్రిక
లేదులందు వెల్వడిన బ్రహ్మశ్రీ కల్లూరివేంకటరామశాస్త్రి కృతద్వం
ద్వోపశ మనవ్యాసంబునకు సమాధానయుక్తు లెవ్వియుంగానరావు!
కావున సదుత్తరం బీఁబడునేమో! కొంతకాలము నిరీక్షించి సమరాం
గణపార్థమూర్తి నామముసార్థకంబగునటులు, రచింపఁబడిన సమరాంగ
ణ పార్థమూర్తియమ్మను (1) ద్వంద్వోపశమనంబును (2) బుస్తకరూ
పంబున ముద్రింపించి గుప్తార్థప్రకాశికకుం జేర్చి పండితప్రపంచమునఁ

ప్రకటింపఁబడును. అవసరమని మాకుఁదోఁచునపుడెల్లను మాకుఁ బంపఁబడు పండితాభిప్రాయంబులు సత్యార్థప్రదర్శనంబునకై పత్రికల యందుఁ బ్రకటించెదము. కాశీనాథశాస్త్రులవారు పరిపంథిపండితగజపంచాస్యమూర్తులేకాకుండ నామంబున సైతము పంచాస్యమూర్తులుగాన వారియభిప్రాయంబు మొదటఁబ్రచురము సేయంబడియె.

ప్రకృతప్రకరణంబునకుందగిన శార్దూలవిక్రీడితవృత్తము ॥ జేజీయాదమహాన్నపుంసకపదంద్వంద్వేనదుర్గోపితా। త్యక్తంనిర్మిత కర్మధారయసమాసార్థేనసత్సమ్మతమ్। స్త్రీలింగార్థవిశేషరూఢిసరణౌ స్త్రీవాచకాఖ్యంపదం। శాస్త్రజ్ఞైస్సకలైః సమాహితతయా శ్లాఘాపదంప్రాప్నుతాత్ ॥

ఇట్లు బుధేంద్రవిధేయుఁడు
ప్రతివాదిభయంకరము రాఘవాచార్యులు.

బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక
6—2—1928

—:♦:—

కర్మధారయ జయ శ్రీభేరీభాంకరణము.

గీతిః॥ సత్కర్మధారయజయ।
శ్రీభేరీభూరిభాం కృతిర్జయతాత్।
అమహాన్నపుంసకపదా।
ద్భుష్టావసాద్వంద్వవృత్తిరస్తమగాత్॥

విబుధేంద్రులారా!!

బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రుల వారు 1917 సం॥రము ఫిబ్రవరి నలలో వెలువడిన నెలసం॥ర భాద్రప

దాశ్వజయుమాసాంధ్ర సాహిత్యపరిషత్పత్త్రికలో ద్వంద్వయుద్ధోపశమనమను పేరంబరఁగు నొక వ్యాసమ్మును ద్వంద్వ సాధకమ్ము గానటించుచున్నదానిని లిఖింపఁగాఁ బిమ్మట నేను దేశమాతృపత్త్రికలో నాలుగు వ్యాసఘట్టములుగా విభజించి సమాధానము లిచ్చుచు మెయి 2 తేది చతుర్థవ్యాస ఘట్టాంతమునఁ బ్రతిభటులు నావ్రాసినగ్రంథముపై నేమి లిఖింతురోకొంత కాలము నిరీక్షించెదనని సశేషముగా నూరకుండితి. అట్లు మెయినెల 2 తేది నుపరమించిన నావ్యాసంబునకు నిప్పటికి (20—1—18) జరుగుచున్న నవమ మాసమ్మున ననఁగా నీజనవరి నెలలో వెలువడిన పింగళ సం॥ర భాద్రపదదాశ్వయుజమాసాంధ్ర సాహిత్య పరిషత్పత్త్రికలోఁ బ్రతి ప్రసనముగా బ్రహ్మశ్రీ సుబ్బారాయ శాస్త్రిలవారి వ్యాసము శీర్షోదయమయి భూపతనంబు నొందినది. ఇంత యతిదీర్ఘ కాలము తడవయినను దగిన సమాధాన హేతువులుతోఁ దక, యెట్టెట్టో దీర్ఘాలోచనతో లేనిపోని సూత్రమ్ము పన్ని నిమిదగాఁగ నొనర్పఁబడిన యీవట్టిదుర్బల స్థూలకాయ వ్యాసంపు గుట్టును నిట్టికాలాతి క్రమణ దోషమునం జేసి బుద్ధిమంతు లూహింతురేమోయని యులికిపడి మనంబున సంకోచించుచు సుబ్బారాయశాస్త్రిలుగారు తాదృశ దోషమ్మును గప్పుకొనుటకై "నావ్యాసమును వారివ్యాసమును సావధానముగఁజిత్తగించిన యెడల వారియాక్షేపణములు నావ్యాసమున క్కుదగులలేదనియుఁ, దగిలినట్లు తోఁచినవానికి నావ్యాసమునందే సమాధానములున్నవనియు, విమర్శకులగు పండితులకు స్ఫురించును. కావున నేను వేఱుగ సమాధానము వ్రాయనక్కఱ లేదనునది మొదటి కారణము, ఇత్యాదికముగా మూఁడు హేత్వాభాసలు ప్రకటించిరి. గతించిన జూలై 11 తేదిని నుభయభాషాపాండిత్య చండిమోద్దండులగు పేరి కాశీనాథ శాస్త్రిలవారు నావాదంబునకు నామోదంబుగా నిచ్చిన యభిప్రాయంబును బ్రచురము చేసిన ప్రతివాది భయంకర రాఘవాచా

ర్యవర్యుల వాక్యశైలియే తిరిగియీవ్యాసమును వ్రాయఁగాఁ దమ్మును బ్రోత్సహింపఁ జేసెననియు శాస్త్రిలుగారు నిక్కము దాఁపనేలయని వక్కాణించుచున్నారు. అట్టి ప్రోత్సాహోత్పత్తి కాలంబున నిప్పటికిఁ జిరకాలంబయినదిగదా!! ఎంతో చిరకాల మాలోచించి యాలోచించి శాస్త్రిలవారు నీరసంబైన యీవ్యాసమ్మును సారసంబుగాఁ జూపుటకై తమ యావచ్ఛక్తియు ధారవోసిరిగాని తుట్టతుదకు నియ్యది దన మేడికాయవాటమును జెప్పక చెప్పచుండెడు. హేమదుర్గకంబను నామ మాత్రంబునమధురమ్మగు మేడికాయ యేటికి మేటికాయ యయ్యెడు? కాన నది యుక్తంబ. ఈవాదముతో ద్వంద్వముగాఁగ నుండిన స్త్రీవాచక వివాదంబు తన నామమ్మునకుఁ దగునట్లు శుద్ధాంత రంగము నొందినది ఇఁక ద్వంద్వవాదములో నిష్కారణముగా నేతెంచివంచింపఁ జూచిన బ్రహ్మశ్రీ సుబ్బారాయ శాస్త్రిలవారు బాల్యాదిగాఁ దమకబ్బెడు విద్యయంతయు నుపయోగించి వంకలంగనంబఱుచుచు రణరంగంబున మహాశూరులువోలె నెత్తినపడగ పడిపోకుండ నిలఁబెట్టుదమని యెంచిరిగాని యయ్యది యన్యథాయయ్యె. ద్వంద్వమవలంబించినచో మీఁదు మిక్కిలి దోషములు సైతము దొరకొనుచున్నవి. అందున నిదియే కడసారి యని మల్లమొగంబువెట్టుచుఁ గొంచెము "స్ఫటాటోపోభయంకరః" అను వచనమ్మును మాత్రము సార్థక పఱుచుచున్నారు. సుబ్బారాయ శాస్త్రిలవారు తమపేరు ప్రతిష్ఠలకుఁ దగునట్టా మాత్రము స్ఫటాటోపము చేయుటయు సహజముగాని యది వింతగాదు.

సుధీమణులారా! పూర్వాపరవ్యాసంబులందుఁ బ్రతిభటుల స్వవచన వ్యాఘాతంబులును బునరుక్తిదోషమ్ములును దెలియుటకై వారి వివాద సారాంశములతో నుండిన సమరాంగణ పార్థమూర్తియ ద్వంద్వోపశమనవ్యాసంబులు ముద్రింపఁబడుచున్నవి. కానఁ బునరుక్త్యాది దోషంబులతో నిండిన శాస్త్రిలవారి యీవ్యాసమ్మును నిపుడు స్థాలీపులా క

న్యాయంబుననే యుంచుక మొత్తికొని దీని పసబయల్పఱిచెదరుగాక! అవసరమనితోఁచు నెల్లయెడలను విపులంబైన వివరణము స్వల్పకాలములో వెల్వడు పైవ్యాసముల ప్రకటనకాలంబున నచ్చొత్తించి ప్రకటించెద. కాన నవధరింపుఁడు.

(1) ప్రతిభటులశంక:—"ఈప్రథమ వ్యాసఘట్టమున నాకొక సందేహము పొడముచున్నది. బాలవ్యాకరణమందలి డుమువర్ణక విధాయక సూత్రములోని పుల్లింగ నపుంసక లింగశబ్దములు శాస్త్రీయలింగ తాత్పర్యమున వాడఁబడినవని వీరు తలఁచెదరా? లేక లౌకికలింగతాత్పర్యమున వాడఁబడినవని తలఁచెదరా?" యని సుబ్బారాయశాస్త్రుల వారు బాలవ్యాకరణకర్త యభిప్రాయము పైసూత్రములలో లౌకిక లింగమనియా? లేక శాస్త్రీయలింగమనియా? యని రెండు పక్షములుగా నెత్తుకొని శంకించుచున్నారు ఇట్టిశంకచేత వీరు డుజ్విధిసూత్రమును మువర్ణకవిధిసూత్రమును బాగుగాఁ బరిశీలించిరో లేదో యని నాకు సంశయ ముప్పతిల్లుచున్నది. అందమైన యీశంకచందమెట్టిదో తెలియఁగా నీసూత్రముల యర్థమును నించుక చర్చించి చూపెద.

బాల. తత్సమ. సూ. 22 పుల్లింగమగు మహద్వాచకమునకు డుజ్ఞగు. ఇట మిత్రము, దైవతము—ఇత్యాది మహన్నపుంసకములను దప్పించుటకై పుల్లింగశబ్దంబును; వృషభము (వృషభః) మేషము (మేషః)—ఇత్యాద్యమహత్పుల్లింగములను (తిర్యగ్జంతువులను) దప్పించుటకై మహత్పదంబును గ్రహింపఁబడినవి. ఇట్లు డుజ్విధాయకసూత్రములోఁ బుల్లింగశబ్దముచే శాస్త్రీయపుంస్త్వంబును మహత్పదంబుచేఁదిర్యక్సంబంధిభిన్నసురాసురాదినిష్ఠపుంస్త్వంబు నుభయంబును నుభయపదంబులచేతఁ జెప్పంబడినవి డుజ్విధాయకసూత్రములోని పుల్లింగమహత్పదంబు లుభయంబుచేతను శాస్త్రీయలౌకికపుంస్త్వంబు లుభయంబును గ్రమంబుగా గ్రహించు నావశ్యకత స్పష్టపడుచుండ, శాస్త్రులవారికీసూత్రములోని

పులింగశబ్దమున కర్థము శాస్త్రీయలింగమో! లేక లౌకికలింగమో! తెలియక సందేహముగా నున్నదియఁట. గోవును వృషభంబును గొని రమ్ము—అని చైత్రుండు మైత్రునితోఁ జెప్పిన వాక్యములో గోశబ్దంబునకు స్త్రీగవియుఁ బుంగవంబును నర్థముండినను, పుంగవంబును బోధించు వృషభశబ్దమీవాక్యంబున నుంటం జేసి గోశబ్దమ్మునకిట స్త్రీగవియే యర్థమగుంగాని యిదియా? లేక యదియా? యనిన యేశంకయుఁ బొడమదుగదా! అట్లే ప్రకృతసూత్రమందును లౌకికపులింగవిశేషమును బోధించుమహచ్ఛబ్దముండుటం జేసి పుంలింగశబ్దమునకర్థము శాస్త్రీయలింగమే యర్థమగుంగానఁ బులింగశబ్దార్థము శాస్త్రీయలింగమా? లేక లౌకికలింగమా? యన్న యాశంక యెన్నఁడును జేయంగూడదు. కాన శాస్త్రులవారి మొట్టమొదటిశంకయే మిక్కిలి యసందర్భముగా నున్నయది. అంతపండితులగు మహామహోపాధ్యాయ తాతాసుబ్బారాయశాస్త్రులవారిప్రశ్న యసందర్భమనంగలమా? కాదు. మనకే యీప్రారబ్ధశంకసహితము బ్రహ్మాండముగా నడ్డపడ్డదనుకొంట యుక్తము. "గోబలీవర్దమితి। గావఉత్కాలితపుంస్కా (నిష్కాసితపుంస్కాః) వాహాయచవిక్రియాయచ స్త్రియఎవావశిష్యంతే॥ యనినత్యాదా దీనిసర్వేరితి సూత్రస్థభాష్యంబును "స్త్రియఏవేతి॥ తతశ్చాత్రగోశబ్దః స్త్రీగవీణామేవవాచకః॥ అనిన యుత్రిత్యకై యట గ్రంథమును జదివిన శాస్త్రులవారసంగతమైన ప్రశ్న వ్రాయుదురా? ఆరీతిగ నలవడదు. మనకేయర్థముకాలేదు. గగనకుసుమగంధాయమానమైన యీశంకాగంధము శాస్త్రులవారి మానసమధుపంబు నీపొత్తమం దిన్నిదళములవఱకు నాకర్షించి భ్రమింపఁజేసినందులకు నెంతయు వింతనొందుచున్నాఁడ. ఇఁకను మువర్ణకవిధాయకసూత్రార్థమును గొంచెము చర్చింతము.

బా. వ్యా. తత్స. 39 సూ. అమహన్నపుంసకములకదంతము లకు ముపర్ణకంబగు.—ఈసూత్రమందలి నపుంసకశబ్దమున శాస్త్రీయలింగము తలంపఁబడునా? లేక, లౌకికలింగము తలంపఁబడునా? యనిన శాస్త్రులవారి ప్రశ్నము సరియో కాదో యాలోచింతము. ఈసూత్రములోని నపుంసకశబ్దమ్మున గొన్నిచోట్లశాస్త్రీయలింగంబును గొన్నిచోట్లశాస్త్రీయలౌకికలింగంబు లుభయంబును గ్రహింపనగుంగాన నీశబ్దంబునను నేపక్షమని శంకించుట సమంజసముగానేరదు అమహత్తులయందు నపుంసకత్వమతిదేశించు నీసూత్రములోని నపుంసకశబ్దమ్మున దైవతాదిపదార్థములయందు శాస్త్రీయలింగము తలంపఁబడు. మఱియుఁ బ్రకరణాదివశంబున నుభయంబును జేకొనంబడు. అది యెట్లంటిరేని వినుండు కువలయానందము. విషమాలంకారము॥

శ్లో॥ నపుంసకమితిజ్ఞాత్వా। తాంప్రతిప్రేషితం మనః।
తత్తుతత్రైవరమతే। హతాఃపాణినావయమ్॥

"నపుంసకమ్మని యెఱింగి ప్రియురాలింగూర్చి మనము (మనః) పంపఁబడఁగా, నయ్యది యక్కడనే రమించెడి." ఇత్యాదికముగా నీశ్లోకము నాంధ్రీకరించుచో 'మనము, అనుచోట "తత్సంభవేతు శాస్త్రీయ విశిష్టే లౌకికే శాస్త్రీయమపిశబ్దతో బుధ్యతేతథానుభవామ్॥ అనుస్త్రీయామితిసూత్రస్థ శేఖరగ్రంథవచనంబు శాస్త్రీయలౌకికంబు లుభయంబును నవశ్యము గ్రహింపఁదగియుండు. ఇట్లు యథాసంభవముగ సూత్రస్థనపుంసకశబ్దమున శాస్త్రీయలౌకికలింగము లుభయంబును స్వీకరింపఁదగియుండఁగా, ముపర్ణకవిధాయకసూత్రములోని నపుంసకశబ్దమున శాస్త్రీయలింగమగునా? లేక, లౌకికలింగమగునా? యన్న శాస్త్రులవారి యన్యతరపక్షశంకయెట్లు సంగతంబగు? కావునఁ బైసూత్రద్వయమందును నసందర్భశంకలమూలమ్ముగ నగాధపాండిత్యశైలితో వ్రాసిన శాస్త్రులవారి గ్రంథ మయోమయమ్మై కొఱుకఁబడ శక్యముగాక

యున్నది. ఆహా ! శంకయే పెక్కుశంకలను బుట్టించుకొనుచుఁ బ్రబలు
చున్నది.

(2) "శంకావాక్యము:—శాస్త్రీయలింగతాత్పర్యముల వాడఁబడెనను పక్షమున దైవతశబ్దము సహజముగా నంపుంసకలింగమైయుండ దాని నపుంసకత్వసిద్ధికై యగతికగతిభూతమయిన "సామాన్యే నపుంసకమ్" అను ప్రవాద మంగీకరింపనేల? ఈపక్షమున వృషభాదిశబ్దములు నపుంసకములుగఁ దలంపఁబడుచున్నవను వీరివాక్య మెట్లు సంగతంబగును?"

ఉత్తరము:—తత్సమ. 39 సూత్రమునకుఁ బ్రతిభటులు సామాన్యదృష్టితో నర్థము చేసికొనుచు "నమహన్నపుంసకములగు ఋషాదిశబ్దములకే మువర్ణకము గలుగుంగాని నమహన్నపుంసకమయిన దైవతశబ్దమునకును నమహత్పులింగములగు వృషభ వృషాదిశబ్దములకును మువర్ణక మెట్లుసిద్ధించునని శంకించిరి. పిమ్మట నమరాంగణపార్థమూర్తిగారి మతమవలంబించి నేను "సామాన్యే నపుంసకమ్" అనున్యాయంబున దైవతశబ్దమునకు నపుంసకలింగచిహ్నంబగు మువర్ణకంబును పాఠించితి గానిశాస్త్రులవారన్నట్లు నాప్రథమవ్యాసఘట్టమ్మున నపుంసకత్వమును సాధింపలేదు. అట్లే అమహత్పులింగములగు వృషభవృషాదిశబ్దములకు (2½) సూత్రమున మహత్పులింగవిహిత డుజ్వర్ణకము రానేరదు. గాన నీన్యాయవశమ్మున నపుంసకలింగవిభక్తియగు మువర్ణకమ్మునకే పాత్రంబులై తెలుంగున నయ్యవి నపుంసకలింగములగునని సమాధానము చెప్పితి. విశేషవిధానములేనిచో లింగసర్వనామంబగు నపుంసకలింగమ్మయితద్విభక్తి నిరాతంకముగా సిద్ధింపఁగదా! "న కేవలా ప్రకృతిః" ఇత్యాదిన్యాయవచనంబునఁ గేవలప్రకృతిమెట్లు ప్రయోగింపనగు? కావుననే "గుణేశుక్లాదయః పుంసి" యను నమరనిఘంటుశ్లోకమును వివరిం

చుతతిని "గుణఇతి యద్యపిశుక్లంరూపమ్ ఇత్యాదావిశేష్యనిఘ్నత్వేవే ష్యతే; తథాపివిశేష్యానుపాదానే ప్రాప్తస్య సామాన్యే నపుంసకమిత్య స్యాపవాదోయమ్" అని విశేషవిధానాభావంబున నపుంసకలింగమయి తద్వృత్తి వచ్చునని భట్టోజీదీక్షితపుత్రభానోజీ దీక్షితకృతరామాశ్రమి యను నమరవ్యాఖ్యయం దుదాహరింపఁబడియె.

(సశేషము)

బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక

13—2—1918

(పూర్వపత్త్రికా వ్యాసానుసంధానము)

కర్మధారయజయ శ్రీభేరీభాంకరణము.

గీ॥ సత్కర్మధారయజయ। శ్రీభేరీభూరిభాంకృతి జఁయతాత్
అమహన్నపుంసకపదా। ద్భ్రిష్ట్వాసాద్వంద్వవృత్తి రస్తమగాత్।

ఆ॥ గీ॥ గౌరవధీః కల్లూర్య। న్వయవేంకటరామశాస్త్ర్య హంతుగదే యమ్
తాతాసుబ్బారాయా। ఖ్యశాస్త్రివరమభి మహామహోపాధ్యాయమ్॥

(౩) మఱియుఁ బ్రథమవ్యాసఘట్టమునందు "ముఖచంద్రునకు నాహ్లాదకత్వమమరెను"నిత్యాది వాక్యములనుదాహరించి యిట ముఖమందుఁ జంద్రత్వాతిదేశముతో నాహ్లాదకత్వము విధింపఁబడురీతిని, నీ సూత్రమునందును నుద్దిష్టములగు సమాహారములయందు నపుంసకత్వాతిదేశముతో మువర్ణకము విధింపఁబడుననియు, బహిర్భూతసముదాయ ప్రధానమగు ద్వంద్వము బహువ్రీహివోలె బహిరంగముగాన స్వపదార్థప్రధానమయి యంతరంగమయిన కర్మధారయమే యీసూత్రమున

శాస్త్రీయమనియు, ద్వంద్వమశాస్త్రీయమెుక్కటియేకాక, మీ. దుమిక్కి-లి లక్ష్యదోషమ్ములుసైతము సమకూరుననియుఁ జెప్పి కొన్నిలక్ష్యము లుదాహరించిరి. శాస్త్రిలవారు కర్మధారయముకంటె ద్వంద్వమే యిట శాస్త్రీయమని సాధించి స్వపక్షసర్వాహణమ్ము కావించుకొనలేదు. వీరు బహుగ్రంథవిసరప్రదర్శనంబుకై యమహన్నపుంసకసూత్రమునఁ బ్రకృతాంశమునకు దూరవర్తియగు నుద్దేశ్యవిధేయభావ విచారణమును సల్పి చిట్టచివరకుఁ గొంచెము ప్రకృత మార్గమునకు దయచేసి యిట్లనిరి. "మఱియు, నపుంసకములకు మువర్ణాగమువచ్చుననియు నమహత్తులు నపుంసకములగు ననియుఁగదా శాస్త్రిలవారి వాదమునందలి ఫలితార్థము. అట్టిస్థిలో నమహత్తులకు నపుంసకత్వాతిదేశద్వారమున మువర్ణకమును విధించుటకంటె నమహత్తులకు సాక్షాత్తుగా మువర్ణకమును విధించుటయే యుచితమయియుండదా?"

ఉత్తరము:—అమహత్తులకు సాక్షాత్తుగా మువర్ణకమును విధించుచో నపుంసకములకుంగూడ సాక్షాత్తుగామువర్ణకవిధి తప్పదు. ద్వంద్వముచెప్పి సాక్షాత్తుగా మువర్ణకము నపుంకముల కెల్ల విధించితిమేని ధనము, వనము ఇత్యాదిలక్ష్యంబులందుంబలె దీనికి బాధక సూత్రము లేనందున "దృష్టాంత స్యాపితుపురుషారంభోని వర్తకోభవతి" యను స్థావత్స్వాత్రాద్యంతెటకితా విత్యాదిసూత్రస్థభాష్య వచనంబుచే నీసూత్రి మీాక్రింది లోకప్రసిద్ధప్రయోగంబులందును బ్రవర్తిల్లెడు. ఉదా-తీర్థుఁడు (గురువు) పదేశించుచున్నాఁడు— అనుటకు బదులుగా, తీర్థయుపదేశించుచున్నాఁడు—అనియగు. తీర్థులు పూజ్యులు—అనుటకు మాఱుగా, తీర్థములు (గురువులు) పూజ్యములు—అనవలసియుండును మనుష్యఏవ=మనుష్యమాత్రమ్! అన్యశ్శూద్రః= శూద్రాంతరమ్; అన్యో రాజా=రాజాంతరమ్-ఇత్యాదులు మయూరవ్యంసకాదయశ్చ" (2-1-72 అను పాణిని సూత్రమున నిష్పన్నములయి సంస్కృతభాషలో నపుం

సకములయ్యె ఈనువర్ణకవిధిసూత్రమున ద్వంద్వవృత్తి చెప్పినచో—మనుష్యమాత్రుఁడు వివేకముగలవాఁడు—అనుచో, మనుష్యమాత్రము వివేకముగలవాఁడు—అని చెప్పవలసియుండును. శూద్రాంతరుఁడు కృషిచేసినాఁడు—అని పలుకకతీరదు. రాజాంతరుఁడు పాలించినాఁడు—అనుచోట, రాజాంతరము పాలించినాఁడుఅన యనవలసియుండును. కోవిదులారా! ద్వంద్వము సూత్రమున రచించుకొన్న యెడల నెంతపరిహాసాస్పదమగు ప్రయోగంబులునోటఁ బెట్టవలసియుండునో! చూచిరిగదా! మఱియు, మిత్రము దయగలవాఁడు—అన్నట్టులే, మిత్రము దయావంతుఁడు—అని దుష్పూర్ణకముతో ననవలసియుండఁగా, మిత్రము దయావంతము—అనుభ్రిష్టయోగంబగు దైవమురక్షించువాఁడు—అన్నట్టులే, దైవమురక్షకుఁడు—అనిదుష్వ్రర్ణకముతో నుండుటవిధియై యుండఁగా, దైవమురక్షకము. అని భ్రిష్టముగా ద్వంద్వపక్షమునఁ బ్రయోగింపనగు ఇట్లు ద్వంద్వమ్మున ననేకదోషమ్ములు సంభవించెడి. నేనిట్టిదోషమును నాపూర్వవ్యాసమ్ములలోఁ జూపఁగా శాస్త్రిగారు వానిని మెల్లమెల్ల నిగజాఱవిడుచుచు "ఇతరశబ్దముల విషయమున నెట్లువ్రాసినను, ప్రధానశబ్దవిషయమునందును నట్లువ్రాయుట యత్యద్భుతముగానున్నది" యని తక్కిన శబ్దములయెడ నర్థాంగీకారమును సూచించుచు నొక్కప్రధానశబ్దము నెడనే మిక్కిలి వింతపడుచున్నారు. శాస్త్రిలవారును ప్రధానశబ్దము నొద్ద నావ్రాసినగ్రంథము జూచి యచ్చెరువందినట్టులే, నేనును ప్రధానశబ్దమునొద్దనే శాస్త్రిలవారు లిఖించిన వాక్యసరణిని సందర్శించి కడుపంతయు నచ్చెఱువగునట్టులు నవ్వుచు నచ్చెరువందుచున్నాఁడను వీరు మిత్రశరణప్రధాన పాత్రాదులు మిత్రాదులుగాన మిత్రాదులలోఁ బరిగణింపఁబడిన ప్రధానశబ్దము మంత్రివాచకమయినపుడు సహితము (18)సూత్రము మిత్రశరణాదులువోలె వికల్పముగాఁ బుంలింగత్వాతిదేశము నొందుననియు,

మిత్రము, మిత్రుఁడు—అగునటులే, ప్రధానము, ప్రధానుఁడు-అను
రూపద్వయంబును గాకతీరదనియు, సాహసించి యుద్ఘోషించుచున్నారు
ఏశబ్దము, ఏయర్థమందు గీర్వాణభాషలోఁ బుంలింగము కాకుండ సర్వ
దానపుంసకమై యుండునో: యట్టిశబ్దమేకదా ప్రయోగానుసారమున
బరిశీలించి మిత్రాదులలోఁ బఠించుకొనఁదగియుండు మిత్రశబ్దము సఖి
వాచకమైనపుడు గీర్వాణభాషలో సదా నపుంసకముగాన నయ్యది
యే, తెలుంగున మిత్రాదులలో వైకల్పికపుంలింగత్వముకై పఠియింపఁ
దగియుండుంగాని సూర్యవాచకమైన మిత్రశబ్దము సంస్కృతభాషలో
స్వతస్సిద్ధముగాఁ బులింగమైయుండ నట్టిమిత్రశబ్ద మీగణంబులోనేల
గ్రహింపఁబడు?, అట్లే ప్రకృతంబునను, ప్రధానశబ్దము సదాగీర్వాణ
భాషలో నపుంసకలింగమైనదియే వైకల్పికపుల్లింగత్వమునకై తెలుఁగు
వ్యాకరణంబున మిత్రాదులలో గ్రహింపఁ దగియుండుగాని మంత్రివా
వాచకమైన ప్రధానశబ్దము సంస్కృతభాషలోనే పుంనపుంసకమై
యుండఁగా నట్టిది పాక్షికపుంస్త్వంబునకై యీగణమ్ములో నెట్లుకెక్కొ
నందగియుండెడి? అమరనిఘంటువులోనే క్షత్రియవర్గమ్మున "శ్లో॥ మ
హామాత్రాః ప్రధానాని॥ అను శ్లోకమునొద్ద గురుబాలప్రబోధికాఖ్య
వ్యాఖ్యలో "శ్లో॥ మహామాత్రః ప్రధానస్స్యాత్॥ అని పుంస్కాండ
మందువాపాలింతుఁడు చెప్పినందున మంత్రిప్రముఖులగు నధికారులర్థమ
గునప్పుడు ప్రధానశబ్దము పుంలింగముగూడ నున్నది యని స్పష్టపఱు
పఁబడియున్నది. అందున గీర్వాణభాషలోనే వైకల్పిక పుంలింగమునైన
మంత్రివాచక ప్రధానశబ్దము తెలుంగువ్యాకరణమునఁ బాక్షికపుంలిం
గత్వమునకై మిత్రాదులలో నెట్లుపరిగణింపఁదగియుండు ఇటులుండ,
మంత్రివాచక ప్రధానశబ్దము మిత్రాదులలోనిదిగాన, ప్రధానము,
ప్రధానుఁడు—అను పుంనపుంసకరూపద్వయముండకతీరనిడన శాస్త్రిల

వారి భాషితంబు దూషితంబు కాక యెట్లు భూషితంబయ్యెడి? మంత్రి
వాచకప్రధానశబ్దము సంస్కృతభాషలోనే పుంలింగమును నైయున్నం
దునఁ దెలుంగువ్యాకరణములోని మిత్రాదిగణంబులోఁ గణియింపఁదగి
నదికాదని యాలోచించియే నేను ప్రథమవ్యాసఘట్టమున "ప్రధానశబ్ద
ము మంత్రివాచకమైనపుడు పుంలింగముంగూడఁ గలదాదురేని వైకల్పి
కముగాఁ బ్రధానమన్నరూపము తప్పక యవిధినొందవలసివచ్చును"—
ఇత్యాదికముగా సిద్ధాంతార్థము ప్రకటించితిని. ఇట్లు చాటుచున్న నా
వాక్యముకు బరిశీలింపక శాస్త్రిలవారు పెడచెవిని బెట్టి పరిహాసపరిపా
టి ప్రకటన పటిష్ఠకటూక్తులు సల్పుటసరియేకదా! నిశ్చితార్థమ్మును నిష్ప
ట్టిం జేయు నిఘంటుకారుల వాక్యములనైన నావాహనములోనికిఁ దెచ్చి
కటాక్షించినట్లు కానిపింపరైరి "కాఁబట్టి మంత్రి యాలోచించినాఁడను"
వాక్యమునకుఁ బర్యాయముగాఁ "బ్రధానుఁ డాలోచించినాఁడని"
యనందగుఁ గాని "ప్రధానమాలోచించినాఁ" డని యెన్నఁడును ననం
దగదు. ఇటులు న్యాయమైన ఘంటాపథసరణి జగజ్జేగీయమానమై తేజ
రిల్లుచుండినను, శాస్త్రిలవారు కంటకంబు, ప్రోవంద్రొక్కుచు మంత్రి
యు సహితము 'ప్రధాన' మని వైకల్పికముగా నపుంసకరూపయుతో నుం
డకతీరదని సాహసించి చెప్పుట యెంతయు వింతగానున్నది. ప్రధానుఁడు
నపుంసకరూపముతో వికల్పకముగానుంట యొకవింత యేకాదు. శాస్త్రిల
వారు స్వప్రజ్ఞాపౌరుషప్రకర్షణంబున గట్టిగాఁ దలంచుకొన్నచో నతం
డునిత్యముగానే నపుంసకరూపముతో నుండితీరును. ప్రధానుని పాట్లే
యట్టిస్థితికి మూఁడినప్పుడు తక్కిన యప్రధానుని పాట్లు వేఱే చెప్పనేల?
ఇప్పటునఁబట్టరాని సాహసికులగు శాస్త్రిలవారి యకుంఠితకంఠారభటిని
దలంపగా "శక్త్యగ్రహేణతద్బోధాభావాత్"—ఇత్యాదికమైన అజి
ఉణ్ సూత్రస్థశేఖరగ్రంథము నెత్తికొని "తథాచ, త్వద్దూషణమపరాద్ధే
షోర్ధ్వాణ నుష్కన్యకంఠాడంబరమనుకరోతి" యనినవిషయవ్యాఖ్యానసరణి

స్మృతిపథమునొందుచున్నది. ఇఁకను నెట్టియర్థముగల ప్రధానశబ్దము మిత్రా దిగణములోఁ బఠింపఁదగునని శంకింతురేని వినుండు. శ్లో॥ "క్లీబే ప్రధానం ప్రముఖప్రవేకానుత్తమోత్తమాః। ముఖ్యవర్యవరేణ్యాశ్చ ప్రబహోఁనవరార్థ్యవత్" (౫౭) అని యమరనిఘంటుతృతీయకాండమున ముఖ్యశబ్దపర్యాయమైన ప్రధానశబ్దము నిత్యనపుంసకమని చెప్పబడినది. మఱియుఁ "కథంతర్హిగార్గ్యః రాజానమపేక్షమాణస్యాశ్వపురుషాభ్యాం సహాసమాసోభవతి। ప్రధానమత్రతదాగార్భ్యవతి। భవతిచప్రధానస్యాసాపేక్షస్యాసమాసః" అనిన సమర్థసూత్రస్థపౌనఃపునిక భాష్యప్రయోగంబును నేతాదృశార్థక ప్రధానశబ్దనిత్యనపుంసకత్వంబునే యుద్ఘోషించుచున్నది. ఇట్టి ప్రధానశబ్దమే నిత్యనపుంసకమిత్రాదిశబ్దసాహచర్యంబున "సహచరితాసహచరితయో స్సహచరితస్యైవ గ్రహణ"మ్మను పరిభాషం జేసి గణంబులో గణియింపఁ దగియుండు విద్వాంసులలో వైయాకరణుఁడు ప్రధానము, లేక, ప్రధానుఁడు గుణవంతులలో వినయవంతుఁడు ప్రధానము లేక, ప్రధానుఁడు—అని యుదాహరణము కాన సంస్కృతభాషలోనే పున్నపుంసకమైన మంత్రివాచక ప్రధానశబ్దము మిత్రాదులలో నుండనేరదు. కాఁబట్టి శాస్త్రులవారి ప్రధానశబ్దవిషయప్రకటితగ్రంథము ప్రధానమయినదికాదు. ఇయ్యదియవిచారితరమణీయమనంబడు. ఇట్లు ద్వంద్వమాసపక్షమునఁ దీర్ఘ, ప్రధానమనుష్యమాత్ర, శూద్రాంతరాదిబహుశబ్దములు మువర్ణకముతోఁ బరిహాసాస్పదమయిన భ్రష్టప్రయోగములు గావలసివచ్చును. కావున ద్వంద్వము దప్పునను నీద్వంద్వము తండ్రితాతలకాలము మొదల్కొని చిరకాలానుభవమున నీద్వంద్వమాసూత్రమును బట్టుకొని వ్రేలాడుచున్నదియని విచారింతురేని శ్లో॥ తాతస్యకూపో యమితిబ్రువాణాః। క్షారంజలంకే పురుషాఃపిబంతి" యను న్యాయమునఁ దండ్రిగారు త్రవ్వించిన కూపమ్మని యుప్పనీటిం ద్రావఁగా నెవ్వరొప్పగొందురు? మఱియుఁ

దీర్ఘుఁడు (గురువు) దైవము జగద్రక్షకుఁడు శూద్రాంతరుఁడు, మనుష్యమాత్రుఁడు—ఇత్యాదులు ముపర్ణకాంతములు కాక సర్వదా డుజ్వర్ణకాంతములే కావలయునన్నందులకు శాస్త్రివారికిఁ దగినప్రయోగములు చూపవలెనఁట జగత్ప్రసిద్ధములై మనుష్యమాత్రుం డెఱింగినయిట్టిరూపములకు ప్రయోగాన్వేషణ మనవసరమనియే యెల్లర తాత్పర్యమయి యుండు ననినేఁ దలంచెద శ్లో॥ "నామేవతేవరద వాంఛితదాత్పభావం। వ్యాఖ్యాత్యతోనవహాసే వరదానముద్రామ్। విశ్వప్రసిద్ధశరవిప్రవలప్రసూతే। ర్యజ్ఞోపసీతవహానం హినఖల్వపేక్ష్యమ్॥" అను కువలయానందస్థ లోకోక్తి ప్రకారంబున జగమెఱింగిన బ్రాహ్మణునికై జన్నిదంబన్వేషింపనేటికి? కర్మధారయవృత్తి పూర్వోక్తమహాభాష్యాది ప్రమాణంబుల ద్వంద్వముకంటె నంతరంగమై శాస్త్రీయమగుటయే కాకడుజ్వర్ణకాంతములగు నేతాదృశలక్ష్యములయెడ మిక్కిలి సాధకమగుచున్నయది. "ముఖచంద్రునకు నాహ్లాదకతయుమరెడు" ననువాక్యమున ముఖమునకుఁ జంద్రత్వారోపణద్వారమున నాహ్లాదకత విధించుచోఁ జంద్రునికి నాహ్లాదకత సిద్ధమని స్ఫురియించునటులు ప్రకృతముననుు, నమహాత్తులకు నపుంసకత్వాతిదేశ ద్వారమున ముపర్ణకమును విధించినందున నపుంసకములకు ముపర్ణకము గల్గుట గమ్యమానమై వానియెడ ముపర్ణకము సిద్ధమ్మగు నిట్లుకర్మధారయ సమాసార్థమున దైవతము—ఇత్యాదినిత్య ముపర్ణకాంత రూపములు సిద్ధించుటయేకాకుండ, ప్రధానుఁడు (మంత్రి), తీర్థుఁడు (గురువు), మనుష్యమాత్రుఁడు శూద్రాంతరుఁడు—ఇత్యాదినిత్య డుజ్వర్ణకాంత రూపమ్ములును సురక్షితంబులయ్యె. సూత్రమున ద్వంద్వసమాస మంగీకరింపఁబడియెనేని నపుంసకములకుంగూడ ముపర్ణకము ప్రత్యేకముగా విధ్యుక్తమయ్యెడుంగాన "దృష్టాంతస్యాపితుపురుషారంభోనివర్తకోభవతి" యను స్థానివత్సూత్రాదులయందలి భాష్యకారవచనమ్మునఁ

బూరోక్త లోకప్రసిద్ధప్రయోగంబులు భ్రష్టప్రయోగములు కాఁకతీర దు. కావున గ్రంథవిస్తరముతోఁ జాలును. మంత్రివాచకప్రధానశబ్దము గూడ మిత్ర్యాదిగణంబులో గ్రహింపఁబడి వైభాషికముగా డుమ్ము వర్ణకములతో ద్వైరూప్యమునొందఁనవిన సుబ్బారాయశాస్త్రివారి వాక్యంబు శోభిల్లనేరదని రెఱుంగునది. దైవము జగద్రక్షకుఁడు—అను ప్రసిద్ధవాక్యము నేనుజూపఁగా, దైవశబ్దవిశేషణములుమువర్ణకాంతములే యయి యుండవలెనన్నందులకుఁ దగిన గ్రంథోదాహరణములు శాస్త్రులవారిచేఁ జూపఁబడలేదు. ఇట్లు ప్రథమవ్యాసఘట్టార్థము మండనాహాణంబయ్యె.

(సశేషము)

బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక

—:*:—

20—2—1918

(పూర్వపత్త్రికావ్యాసానుసంధానము)

కర్మధారయజయశ్రీభేరీభాంకరణము,

గీతిః॥ సత్కర్మధారయజయ। శ్రీభేరీభూరిభాంకృతీర్జయతాత్

అమహాన్నపుంసకపదా। ద్భ్రష్టాసాద్వంద్వ వృత్తిరస్తమగాత్॥

ఆ॥ గీ॥ గౌరవధీకల్లూర్య। స్వాయవేంకటరామశాస్త్ర్యాహంతుగదేయమ్

తాతాసుబ్బారాయా। ఖ్యశాస్త్రివరమభి మహామహోపాధ్యాయమ్॥

(4 ఈద్వితీయఘట్టమునఁ బ్రతివాదులు ప్రయోగించిన మువర్ణక విధాయక సూత్రమందలి వివరణవాక్యము ద్వంద్వవిగ్రహ వాక్యము కానేరదని సమర్థింపఁబడియె. "అదంతములగు నమహాత్తుంకును నపుం

సకలింగశబ్దములకును ముపవర్ణకమగునని యర్థము" అని బ్రౌ॥సీతారామస్వామి శాస్త్రులవారు ప్రయోగించిరి. వైయాకరణమతమందు ద్వంద్వవిగ్రహవాక్యము ప్రథమాంతపదములతోడను, నానాచశబ్దములతోడ నుండవలయునని నేననేక ప్రమాణములు చూపుచుఁ బ్రకృతవాక్యము చశబ్దార్థకను శబ్దనానాత్వముతో నుండినను బ్రథమాంతములతోఁ గాక షష్ఠ్యంతములతో నుండినందున ద్వంద్వ విగ్రహము కానేరదని వక్కాణించితి. అంతట బ్రహ్మశ్రీ తాతాసుబ్బారాయశాస్త్రులవారు, సముచ్చయార్థము వివక్షితమగునపుడు సముచ్చియమానార్థబోధక పదములు రెండింటిలోఁ దుదిపదమునకు మాత్రమే శబ్దసమభివ్యాహార ముండుంగాన "ఈశ్వరంగురుంచభజస్వ" అనునది సముచ్చయార్థ బోధకవాక్యమనియు, నితరేతర యోగార్థము వివక్షిత మగునపుడు సముచ్చీయమానార్థబోధకపదములు రెండిండికిని చశబ్ద సమభివ్యాహారముండుంగాన "ఈశ్వరంచ గురుంచ భజస్వ" అనునది యితరేతర యోగార్థ బోధకవాక్యమనియు ప్రథమావిభక్తి నియమ మక్కఱలేదనియు దృష్టాంతముగా స్పష్టార్థము పైవాక్యద్వయమును జూపుచుఁ బ్రకృతంబున సీతారామస్వామి శాస్త్రులుగారు వివరించిన ముపవర్ణక విధాయక సూత్రమందలి వాక్యము చశబ్దార్థకనుశబ్దద్వయముతో నుండినందున నితరేతర యోగద్వంద్వ విగ్రహవాక్యము కాకతీరదని తొల్లింటి తమ వ్యాసమున సిద్ధాంతీకరించిరి. బ్ర॥ సుబ్బారాయశాస్త్రులవారి మతము ద్వంద్వవిగ్రహము ప్రథమాంతములతోనే యుండవలెనన్న యంశములో నామతమునకు భిన్నమైనను విగ్రహములోని ప్రతిపదమును చశబ్దాంతము కావలెనన్న విషయములో మాత్రము నిస్సంశయముగాన భేదము నొందుచున్నయది అట్టి స్థితిలోఁ బ్రకృతవ్యాసమున శాస్త్రులుగారిట్లు లిఖించుచుండిరి. "సిద్ధేశబ్దార్థసంబంధే" అను వార్తికమును వివరించుచుకట్టని "అనేకంపునః పదార్థం మత్వాపషవిగ్రహః క్రియతే సిద్ధే

శబ్దే అర్థేసంబంధే చేతి, ఆకృతి మిత్యాహ। అథద్రవ్యేపదార్థే కథంవిగ్రహః కర్తవ్యః సిద్ధేశబ్దే అర్థసంబంధే చేతి" అని యిట్లు మహాభాష్యమున (పస్పశాహ్నికము) "శబ్దార్థసంబంధే" అను ద్వంద్వమున విగ్రహము ప్రథమే తర విభక్త్యంతములతోడనే పైనిజూపఁబడినదిగాన నమహాన్న పుంసక సూత్రమందలి సీతారామస్వామిశాస్త్రిలవారి షష్ఠ్యంత ద్వంద్వవిగ్రహము సాధువేలకాదని గొప్ప శంకశాస్త్రిలవారు చేయుచుండిరి. ఇట్లు మహాభాష్యాది గ్రంథములనుండి పెక్కు — వివరణ వాక్యములనును శాస్త్రిలవారు నాయందుంచిన దయతో మహాభాష్యాది గ్రంథములతోఁ బాటిగా నాగుప్తార్థప్రకాశికా గ్రంథమునుండి కొన్ని యిట్టి వాక్యములను నెత్తిచూపిరి పూర్వోక్తములగు భాష్యాదులయందలి వివరణవాక్యములు ద్వంద్వవృత్తి ఫలితార్థమును స్పష్టపఱుచునట్టి ప్రౌఢపఙ్క్తి వాక్యములుగాని నిజంబైన ద్వంద్వవిగ్రహ వాక్యములు కానేరవు అట్లీకాకుండెనేని, చార్థేసూత్రస్థ భాష్యాదులన్నిటికి నివిరోధము వాటిల్లు. కనుకనే "శబ్దార్థసంబంధానా, మన్నైకె యటషష్ఠ్యంతోక్తి నేత్తుకొని యుద్ద్యోతమునందు "శబ్దాశ్చ అర్థాశ్చసంబంధాశ్చేతిద్వంద్వః" అని చాంతప్రథమాంతములతోనే విగ్రహము వివరింపఁబడియె. ఇంతియకాక "శబ్దెఅర్థేసంబంధేచ" అనునదియే నిజంబైన ద్వంద్వ విగ్రహమందు లేవి యపుడు మూఁడుసప్తమ్యంతములును మేళగింపఁగా మూలమైన వార్తికము 'సిద్ధేషుశబ్దార్థ సంబంధేషు, అని బహువచనాంతములతో నుండకతీరదు. అందున మొదట, సమాహార ద్వంద్వము చేసికొని పిమ్మట సప్తమిలోనికి మార్చుకొనవలయును. మఱియు నిదియే నిక్కంబైన ద్వంద్వవిగ్రహమన్నచో ద్వంద్వవిగ్రహములోని ప్రతిపదము తుదను చశబ్దముండవలయునని తీర్పుతీర్చిన శాస్త్రిలవారి మతమునఁ బ్రకృతములగు తమవిగ్రహములన్నిటికిని నొక్కొక్క చశబ్ద ప్రయోగమే యుండుచున్నందున స్వవచన భంగమును

బాటిల్లేదు. కాన వారును నియ్యవిఫలితార్థ వివరణవాకములే యన వలయుంగాని యన్యథా యనంగవలను పడదు. సీతారామస్వామి శాస్త్రులవారి ద్వంద్వవిగ్రహ వాక్యముగూడఁ బైవాక్యమున నోలెఫలితార్థవాక్యమేల కాఁగూడ దందురేని వినుండు "కాకవద్దేవదత్తగృహంపశ్య" అనునటులు చశబ్దద్వయార్థకనుశబ్దద్వంద్వమును గొప్పయానవాలుగాఁ జూపుచు ద్వంద్వవిగ్రహమని యుద్ధరింపఁగాఁ గనఁబము పన్నుకొని వేంచేసిన బ్ర॥శ్రీ సుబ్బారాయశాస్త్రుల వారు సీతారామస్వామిశాస్త్రుల వారి వాక్యము ఫలితార్థకవాక్యముగాని యథాశాస్త్రీయమైన విగ్రహవాక్యము గాదని యిపుడొప్పుకొందురా? ఒప్పుకొనరు. కాఁబట్టి దుర్బలములైన యీదృష్టాంతవాక్యములు సీతారామస్వామి శాస్త్రులవారి ప్రకృతవాక్యము ద్వంద్వవిగ్రహవాక్యమని సమర్థింపఁ జాలవు. అందున ననర్థకవాక్యమనవలయునేకాని యియ్యది ద్వంద్వవిగ్రహ మనుటకు శ్రీసుబ్బారాయశాస్త్రులవారికిని నిపుడు వీలు పడదు. ఎదుటివారిని నెచ్చుగ శంకించుచుంటిమని యెగుబుజంబుల నుప్పొంగు నందడిలో శ్రీశాస్త్రులవారు తమచెప్పిన చశబ్దములనియమము కూడ స్వీయదృష్టాంతవాక్యములలో లేదన్న యంశము మఱచిరి కాఁబోలు!

(5) మూఁడవవ్యాసఘట్టమందు ద్వంద్వసమాసమున సాహిత్యములేక, సముదాయముముఖ్యార్థమని సమర్థింపఁబడియె. అందులకు భాష్యకైయట శేఖరచంద్రకలాద్యనేకగ్రంథములలోని వాక్యజాలము లెత్తి నేను నిదర్శనంబుగాఁ జూపఁగా నట్టిగ్రంథముల నెత్తికొని సమాధానముల్ వ్రాయక శాస్త్రులగారు ప్రత్యేకవాక్యపరిసమాప్తి సముదాయవాక్యపరిసమాప్తి న్యాయములతో ద్విత్రపత్రిసముదాయపరిసమాప్తి నొందించిరి. మఱియు నేనుజతుర్థవ్యాసఘట్టమునఁబ్రత్యేకవాక్యపరిసమాప్తి సముదాయవాక్యపరిసమాప్తి న్యాయములంగూర్చి శాఖా

చంక్రమణంబుగా నుపన్యసించుచు ద్వంద్వ సమాసవిధానసమయమున జార్థమగు సముదాయార్థ మంగీకరింపక తీరదనియుఁ ప్రకరణాదిబలవశ మున భోజనన్యాయాదుల సాహాయ్యముచేత యత్కించిత్సాహిత్యము నంగీకరించి సమన్వయించుకొనవలయుననియు వివరించి వీరికి ద్వంద్వ మున ద్వితీయబోధనైన గౌణార్థము తప్పదని చెప్పితిని. కాన నిపుడు పు నరుక్తులకును స్వవచనవ్యాఘాతములకును మాత్రము నేనుసాహసింపఁ జాల. శాస్త్రిలుగారు తమ వెనుకటివ్యాసములో „ఇతరేతర యోగా ద్యాకారములనుదెల్పు భాష్యగ్రంథమునుజూడ శాబ్దబోధమునందు మాత్రమే సాహిత్యము భాసిల్లవలసి యున్నట్లు విశదమగుచున్నది. 'ఇతరేతర యోగేప్లక్షశ్చన్యగ్రోధశ్చేత్యుక్తే గమ్యతేఏతత్ ప్లక్షోపిన్య గ్రోధసహాయోన్య గ్రోధోపిప్లక్షసహాయఇతి, అను భాష్యగ్రంథమున 'గమ్యతే' అని చెప్పబడియున్నందున సాహిత్యము బోధలో భాసిల్లున నియే యర్థము తేలుచున్నది. ఇచ్చట జ్ఞానార్థకమగు 'గమ్' ధాతువు శాబ్దజ్ఞానమునే బోధించును" అని శాబ్దబోధమునందు మాత్రమేద్వం ద్వమున సాహిత్యమొప్పుకొని యవధారణార్థముతోఁ గ్రియానిష్పత్తిలో లేదనుచుఁ జార్థేసూత్రభాష్యమునకు వ్యాఖ్యానము సల్పిరి. ఆశాస్త్రి లవారే తమ ప్రకృతవ్యాసములో "కొన్నివాక్యములందు ద్వంద్వస మాసఘటితవాక్య బోధితములగు క్రియల నిష్పత్తిలోఁగూడ సాహిత్య ముండిన నుండవచ్చును" అని క్రియానిష్పత్తిలోఁగూడ సాహిత్యముండ వచ్చునని కొంచె మనుగ్రహించుచున్నారు. ఇట్లు శాస్త్రిలవారి పూ ర్వోత్తరగ్రంథ సందర్భవాక్యముల గాంభీర్యము గ్రహింప నలవిగా కున్నది.

(6) ఇఁకను నోరులవిప్రమాదములనుకొని దిద్దఁగాదయ చేసిన శాస్త్రిలవారు తమ ప్రమాద ప్రయోగముల నెట్లు సవరించుకొనిరో కొంచె మాలోచింతము. "దుర్యోధనార్జునులు శ్రీకృష్ణసహాయము

"గోరివచ్చిరి" యను శాస్త్రులవారి ప్రయుక్తవాక్యములో సహాయపద స్థానమున 'సాహాయ్య' మనుట శాస్త్రీయమని నేననఁగా, నిట్లు వారు సెలవిచ్చుచున్నారు. "నేను వ్రాసినది తెనుఁగుభాష తెనుఁగుభాషలో సహాయశబ్దమును నేను పయోగించినట్లు ప్రయోగించుట సుప్రసిద్ధము" అని శాస్త్రీయమగుట కష్టమనియెంచి యీక్రింది తిక్కనసోమయాజి ప్రయోగముల నుదాహరించెదరు.

ఉ॥ వారలఁజూచి కేశవుఁడు వచ్చినకార్యము సెప్పుడన్న న
క్కౌరవనాథుఁ డిట్లనియెఁ గయ్యము సేయువగన్ సహాయముంగోరి

భార ఉద్యో. 1 ఆ

క॥ అనుటయు నాతఁడు వారికిట్లను నేనురణంబునకు సహాయంబొల్లన్

భార. ఉద్యో 1 ఆ ఇత్యాదికములు

పైప్రయోగములు సంస్కృతవ్యాకరణ ప్రసిద్ధము గానివి తిక్కయజ్వ మీఁదఁగూడ మోపుటకంటెఁ బైపద్యములో "సహాయతంగోరి" "సహాయతనొల్లక" అని లక్షణానుసారమున నున్నవియనుకొంటయే యుక్తమ్మగు. ఒకవేళ "గజసహాయాభ్యాంచేతి వార్తికంబున సమూహార్థమునఁ దల్ ప్రత్యయము వచ్చునందు రేని యయ్యది విభిన్నవిషయకమగు భావార్థకతల్ ప్రత్యయము నెట్లుబాధింపఁజాలు! "యువతీనాం సమూహః" అనునర్థమున నణ్ ప్రత్యయపుం వద్భావాదులుగలిగి యౌవన రూపసిద్ధియగునట్లే యువతేర్భావః అను నర్థభేదమునఁ "ప్రాతిపదికగ్రహణే ఇతి పరిభాషంజేసి యువాఖల తీతిసూత్రమునంబలె "హాయనాంత యువాదిభ్యోఽణ్" అనుసూత్రమునందును యువతిశబ్దము గ్రహియింపఁబడి యౌవనమ్, అనురూపము సిద్ధింపదా! కానశాస్త్రులవారిచ్చిన ప్రయోగములు స్వపక్ష సాధకములు కానేరవు. తమప్రమాదమునకు దోడుఁగా దిక్కన్న సోమయాజికూడ నున్నాఁడనుట గ్రాహ్యంబుగాదు.

మఱియు; "దుర్యోధనార్జునులు" అనిన శాస్త్రులవారి ద్వంద్వ ప్రయోగ ముండఁగూడదనియు అల్పాచ్తరమ్ అజాద్యదంతమ్ అభ్యర్హితంచ—ఇత్యాద్యనేకశాస్త్రములచేత "అర్జునదుర్యోధనులు" అని యుండవలెననియు నేననంగా శాస్త్రులవారు రెండుసమాధానములు గ్గడింపనెంచి మొదటిదానియందుఁ దమకేరుచించక రెండవ యుత్తర మిట్లు చెప్పిరి. "లక్షణహేత్వోఃక్రియాయాః" "సముద్రాభ్రాద్ఘః" అను పాణిని నిర్దేశమువలన బూర్వనిపాతప్రకరణమున కనిత్యత్వము గానన నిత్యతావశమున ద్వంద్వములో మొదటదుర్యోధనశబ్దము ప్రయోగింపఁ బడియెనఁట శాస్త్రులవారి యిట్టిసమాధాన వాక్యము మిక్కిలిశోచనీయమ్మగు లోకములో నెక్కడనైనను గవులు ఛందోభంగమునకు వెఱచి యగతికగతిపక్షమునఁ దమరచించుమహాప్రబంధముల యందుఁ గ్వాచిత్కముగా శాస్త్రమును మీఱుటచూచు చున్నారముగాని మనము పోలెమాటాడు రెండుమాటలలోనే తీరికూర్చుండి యథేచ్ఛముగా శాస్త్రాతిక్రమణము చేసినరీతి గానిపింపదు. అట్లయినచో శాస్త్ర ప్రయోజనమేమి కనుకనే రఘు- 19 సర్గ 23 క్లిప్తపుష్పశయనాఙ్లతాగృహా। నేత్యదూతిక్రృతమార్గదర్శనః। అన్వభూత్పరిజనాంగనారతం। సోవరోధ భయవేపథూత్తరమ్

ఈశ్లోకములోని రెండవపాదమున దూతీశబ్దమును శాస్త్రమున దీర్ఘాంతముగాఁ బ్రయోగింపవలసి యుండఁగా ఛందోనిర్బంధమునం జేసి కాళిదాసు హ్రస్వాంతముగాఁ బ్రయోగించియుండ మల్లినాథసూరి యిట్లు వ్యాఖ్యలిఖియించెను. "అత్రజీబంతస్యాపిదూతీశబ్దస్య ఛందోభంగ భయాత్ హ్రస్వత్వంకృతం" అపిమాషంమషంకుర్యాచ్ఛందోభంగంత్యజేద్గిరామిత్యుపదేశాత్"—ఇట్లు పూర్వకవులు విధిలేక ఛందోనిర్బంధమునకులోనై యెక్కడనో శాస్త్రాతిక్రమణమునకుఁ గడుజెకెపడిన ట్లున్నదిగాని విచ్చలవిడి వ్యవహరించినట్లులేదు. మఱియుఁ బూర్వపాని

త్ప్రకరణ మనిత్యమై పూజ్యులంజెప్పెడు పదములు శాస్త్రిలవారు చెప్పిన చొప్పున విచ్చలవిడిగాఁ బ్రయోగింపఁదగియుండెనేని, మరుదాదిదేవతలకంటె నింద్రుఁడు పూజ్యత్వాదులుగలవాఁడు గాన వాలంతములయిన మరుచ్ఛబ్దాదులకంటెఁ బరంబుగ నింద్రశబ్దముండనందున "నేంద్రస్యపదస్యేతి" (7—3—22) శాస్త్రమునకు నట్టి స్థలములందు నవకాశములేదనియు, శివశిరోభూషణత్వాదిధర్మములచే నింద్రునికంటె సోముఁడు పూజ్యుఁడైనందునఁ దద్వాచకమైన సోమశబ్దము ద్వంద్వములో మొదటనుండి యనంతరమున నింద్రశబ్దము సంభవించినను, వృద్ధికంటె నంతరంగమైన యేకాదేశము ప్రథమమునఁ బ్రవర్తిల్లుటంజేసి యాద్యచ్ఛదొరకుట సంభవింపదనియు, దానంజేసి వ్యర్థమైన నేంద్రస్యేతి నిషేధము "పూర్వోత్తర పదనిమిత్తకకార్యాత్పూర్వ మంతరంగోప్యేకాదేశో నేతిపరిభాషకు జ్ఞాపకంబగునని యుద్ఘోషించుచున్న యంతావత్సూత్ర విప్రతిషేధ సూత్రస్థ భాష్యకారవచనము ప్రలాపప్రాయంబు గాదే!! శాస్త్రిలవారు చెప్పినచొప్పున యథేచ్ఛముగా మరుచ్ఛబ్దముకంటెఁ బరమున నింద్రశబ్దము ప్రయోగింపఁ దగుంగాన నేంద్రస్యేతి నిషేధశాస్త్రము సార్థకమగుచుండఁగా శాస్త్రవైయర్థ్యమూలక పరిభాషాజ్ఞాపకత యెట్లుసంభవించెను? పరిభాషేందు శేఖరగ్రంథము చూడఁ బ్రార్థించెద. కాఁబట్టి శాస్త్రిలవారి మాటలు సమన్వయించుచుండలేదు. అందునఁ బూజ్యపార్థమూర్తి వాచకంబైన యర్జునపదమే ద్వంద్వమున మొదటఁ బ్రయోగింపఁదగి యపార్థమూర్తి వాచకమైన దుర్యోధనపదము చరమంబుగాఁ జేయందగినది. చేసినచో శాస్త్రిలవారు చదివినపూర్వోక్త భాష్యాదులన్నియు సార్థకంబయ్యెడి కైయటోపాధ్యాయుఁడన్న ప్రయోగము ద్వంద్వోపశమనవ్యాసమున నల సం॥ర భాద్రపదాశ్వయు జమాసాంధ్రసాహిత్య పరిషత్పత్రిక (258) పొరట (20) బంతిలో శ్రీశాస్త్రిలవారే యుపయోగించినారు. గొప్పవారి ప్ర

యోగము ప్రమాదమై యుండదని యెంచి యితరులు నుపయోగింపఁగానే యయ్యది గొప్ప తప్పయ్యెంగదా! అత్త చేసిన పనులకు నాఱళ్లు లేవు కాఁబోలు! శాస్త్రులవారు తమ కర్మధారయార్థమని పల్మాఱు ప్రయోగించినట్లే నేను నుపలక్షణ సందర్భములో బాగుండునను నభిప్రాయముతో "త్రపుజాతుషోపలక్షణాం, తాతాపిండానా" మనునది మిద చోంత్యాదితి సూత్రస్థ శబ్దరత్నమందుండఁగా నుపయోగించితి. అయ్యది శాస్త్రులవారికి వేఱువిధముగాఁ దోఁచినచో శాస్త్రులుగారువోలె నేనును క్షమార్పణమును బరిగ్రహింపఁగా వేఁడుచున్నాడను ఉపన్యాస స్థాపను విమర్శించుట యావశ్యకము కాదని శాస్త్రులవారట్టులనవలదు. విమర్శకుల యర్హత లోకమునకుం దెలియుటకై యయ్యది మిక్కిలి ముఖ్యము. శాస్త్రివారన్నటు లిటుపిమ్మట తామూరకుండిరేని వారి యుపన్యాసము లన్నియు నీమధ్య మాతో నోడఁబాటులేని శాస్త్రుల వారి మహామానసమందే యుండుంగాత! మామానసంబును నూరకుండుంగాత! వారియందలిగౌరవబుద్ధితోఁ జేసికొనినేనువ్రాసితిగాని మహాప్రచ్ఛన్నవృత్తితో నెక్కసను నధరస్పందము లేకుండఁగాలక్షేపము చేయుచునుంటయే నాయభీష్టంబయ్యెడు. ఇఁకను బ్రతివాది భయంకర రాఘవాచార్య వర్యోదాహృత శార్దూలవిక్రీడితము ప్రకటించి యూరకుండెద.

శ్లో॥ జేజీయాదమహాన్న పుంసక పదంద్వంద్వేన దుర్దోషిణా।
త్యక్తం నిర్మితకర్మధారయ సమాసార్థేన సత్సమ్మతమ్।
స్త్రీలింగార్థవిశేషరూఢి సరణౌ స్త్రీవాచకాఖ్యాపదం
శాస్త్రజ్ఞైస్సకలైస్సమాహిత తయాశ్లాఘాపదం ప్రాప్నుతాత్॥

ఇట్లువిన్నవించు విబుధేంద్ర విధేయుఁడు,
కల్లూరి వేంకటరామశాస్త్రి.

గోదావరీపత్రిక.

15—4—1919

(బాల వ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ పార్థమూర్తియము,)

ఆ. గీ॥ విబుధాదృతగుప్తార్థ। ప్రకాశికాదుర్విమర్శన విదారణ్యా।
వాణీతూణ్యాఽగణ్యా॥ సమరాంగణపార్థమూర్తి రిహజాగర్తి.

శ్లో॥ వజ్ఝలాన్వయభూ రాంధ్ర। గవ్యంచద్గ్రాి మ్యాధర్మధీః।
సీతారామస్వామిశాస్త్రీ। నమ్యతే నవ్యవాణినా.

సుధీమణులారా:—

శ్రీబాలవ్యాకరణ తత్సమపరి (39) సూత్రములోని యమహాన్న పుంసక మనెడిపదము ద్వంద్వము గాని కర్మధారయము గాదనియు, నీఁరి (57) సూత్రములోని స్త్రీలింగమను మాటకు స్త్రీవాచకమని వ్యాఖ్యానము సేయుట గూడదనియు, బ్ర॥ శ్రీ॥ వజ్ఝల సీతారామస్వామిశాస్త్రిల వారిచేత నాక్షేపింపఁబడి రాక్షస సం॥ భాద్రపద మాస మందలి (సంపుట4 సంచిక 7.) యాంధ్రసాహిత్య పరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడినె మఱియు, బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రిలవారికిని గ్రంథకర్తలకును (2) వత్సరంబులు పత్రికాముఖంబునఁ బ్రశ్నోత్తరంబులుజరుగఁగా ద్వంద్వముకంటెఁ గర్మధారయము భాష్యకారకై యటాదిగ్రంథకర్తల మతానుసారంబున మిక్కిలి శాస్త్రీయమగుటయేకాక మీఁదుమిక్కిలి లక్ష్యసంస్కారసిద్ధికిం గూడ సరసంబుగానుంటంజేసి శ్రీసుబ్బారాయశాస్త్రిలుగారు పింగళ సం॥ర భాద్రపదాశ్వయు జమాసాంధ్రసాహిత్య పరిషత్పత్రికలోని తమ

యుపన్యాసములో "మఱియు, నపుంసకములకు ముువర్ణకము వచ్చుననియు, సమహత్తులు నపుంసకములగు ననియుఁ గదా! శాస్త్రిలవారి పాదమునందలి ఫలితార్థము. అట్టి స్థితిలో సమహత్తులకు నపుంసకత్వాతిదేశద్వారమున ముువర్ణకమును విధించుకంటె సమహత్తులకు సాక్షాత్తుగా ముువర్ణకమును విధించుటయే యుచితమైయుండదా? (303,పుట)" యనిచల్లచల్లఁగాఁగా నంగీకారమును దెలుపుచు నూరకుండిరి. బ్ర॥ వ॥ సీ॥ రా॥ శాస్త్రిలుగారును భాష్యాదిగ్రంథములందే కాక తమకోరినరీతిని నహోబల పండితీయాదిగ్రంథములందును స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచకమనివివరించుట సమరాంగణ పార్థమూర్తి నౌ నేనుజూపఁగా నట్టిచోటను రహస్యార్థములు తీయుటకు నెంతో యష్టకష్టములు ననుభవించిరి గాని తుట్టతుదకు స్వవచనవ్యాఘాతార్థములు సంభవించినందున మునివ్రతమే పూని యీమధ్య కాలమున ముక్కుమూసికొనవలసిన వారైరి కాఁబట్టి చాలకాలమునుండి వీరిసందడిలేక విశ్వంబు విన్నఁబోవుచుండెడి. ఇప్పుడు తిరిగి వీరు ముక్కున్నుందెఱచి విజృంభించుచు విశ్వోపకారార్థము గుప్తార్థప్రకాశికావిమర్శనముతోఁ గాళయుక్తి సం॥ర మార్గశీర్ష పౌష మాసములయందలి యాంధ్రసాహిత్యపరిషత్పత్రిక నలంకరించుచున్నారుగాన వీరి వాచామృతధోరణి యెంతసరసంబుగానున్నదో యించుక యాలోచించుటకు మిమ్మును బ్రార్థించుచున్నాఁడను. ప్రకృత విమర్శనయత్నము కర్ణాకర్ణిగా సీవఱలోనే విష్ణుభక్తులవలన విన్నందున విమర్శనసమాప్తియందే సమర్పింతమని భూతపూర్వవాదోపశమనమ్మును నాసమరాంగణపార్థమూర్తియమును దమకు బంపవేదని విన్నవింపుచున్నాఁడను.

సంజ్ఞాపరిచ్ఛేదము 3వ సూత్రము.

ఆర్యా॥ ఆద్యాయాః పంచాశద్వర్ణాః ప్రకృతేస్తు తేదశోనాస్స్యుః

సప్తత్రింశదిహాన్యే చానుప్రవిశంతి శబ్దయోగవశాత్॥ (ఆం. శ. చిం) అప్పకవి. ద్వి. ఆశ్వాసము.

అనిన యప్పకవీయపాఠరీతిని లఘురేఫముతో యతిప్రాసములందు సర్వదా చెలిమిలేక గర్భశత్రువుగానున్న శకటరేఫము వర్ణసమామ్నాయమునందు వేఱుగా లెక్కించి యచ్చతెనుఁగున (37) వర్ణములను టయే న్యాయ్యంబని యీమూఁడవసూత్రమునొద్ద గుప్తార్థప్రకాశికలోఁ జర్చింపఁబడినది. ఈమతము చింతామణివ్యాఖ్యాతయగు యహోబల పండితునకుంగూడ సమ్మతము. ఇట్లుండ, వ॥ సీ॥ రా॥ శాస్త్రిలుగారు చిన్నయసూరిమతము గుప్తార్థప్రకాశికాకారులకుఁ దెలియలేదనియు లఘుయకారవకారములవలె వర్ణసమామ్నాయమున నీయలఘురేఫంబును వేఱుగా గణింపఁబడఁగూడ దని సూరిగారితాత్పర్యమనియు వివరించుచున్నారు. కాని వీరివాక్యంబు సమంజసముగాఁ గనంబడదు. అలఘుయవలతో యతిప్రాసశ్లేషాదులందు నభేదబుద్ధిని మెలంగుచున్న లఘుయ, వలకు వర్ణసమామ్నాయమందలియ, వ, లలో నంతర్భావము చెప్పనలవియగుంగాని సర్వాంశములయందును రాక్షసకృత్యముతో లఘురేఫముపైఁ బగసాధించి పెచ్చురేఁగుచున్న యలఘురేఫమునకు రేఫములో నంతర్భావంబు నొదవఁగా నెట్లు పొసఁగెడు?

స॥ పా॥ (సశేషము.)

22—ఏప్రియల్—1919

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ పార్థమూర్తీయము.)

(పూర్వపత్రికావ్యాసానుసంధానము)

నిజముగా నలఘురేఫమునకు లఘురేఫమునందు నంతర్భావ

మొప్పి గ్రహించుట శాస్త్రసమ్మతమనినచో, నీక్రింది శబ్దమ్ములందును గ్రహణంబు గలిగి దోషాపత్తి తటస్థించెడి.

(1) వరదవచ్చె—ఇట వరములనిచ్చునట్టి (దేవి) యనియర్థంబు గలవరదశబ్దములోని వర్ణసమామ్నాయ స్థలఘు రేఫమున నలఘు రేఫంబును గ్రహింపఁబడును గాన వరద=ప్రవాహము; అనిన శ్లేషార్థమును, ప్రకరణవశమునఁ జెప్పుట శాస్త్రీయమనవలసివచ్చును. (2) కరగుణము—ఇచట హస్తమర్థమిచ్చునట్టి కరశబ్దమునఁ గఱశబ్దమును స్ఫురియించి నలుపుగుణమనిన శ్లేషార్థముగూడ సమ్మతింపవలసి యుండును. (3) గిరిదాటెను—ఇక్కడఁ బర్వతార్థకమైన గిరిశబ్దమున గీచినగుండ్ర రేఖ యర్థముగలగిఱిశబ్దమును దోఁచి యిట్టిశ్లేషమును శాస్త్రీయమనఁ దగియుండు (4) రంకుచేష్టయలవడియెక్—ఇట—"రంకుశంబరరౌహిషాః" అనెడియమరనిఘంటువున మృగవిశేషచేష్ట యని యర్థము చెప్పునెడల జారత్వార్థకమైనఱంకుశబ్దమును విషయమై దుర్బలప్రవర్తనయని నయర్థము తప్పక చెప్పకతీరకయుండెడి. కాఁబట్టి వర్ణసమామ్నాయలోని య, వ, లనంతర్భావము గలలఘు య, వ. లకుం బలెనే వర్ణసమామ్నాయస్థరేఫమున నంతర్భావము గలశకట రేఫమునకును యతిప్రాసశ్లేషలయందుఁ జెల్లుబడి యంగీకరింపవలసి యుండును. అందున రేఫశకట రేఫములకుఁ బ్రబలద్వేష మంగీకరించిన యాంధ్రవ్యాకరణకర్తల మతసిద్ధాంతము భంగాకులమయ్యెను. కాన "సప్తత్రింశ దిహాన్యే" యనినయప్పకవీయపాఠమే సర్వవిధంబులను సరసమ్ముగా నున్నయది "నైవహిలోకే నాన్యస్మిన్వేదేఽర్ధఏకారోఽర్ధఓకారో వాఽస్తి" అనెడి యేఓజ్సూత్రస్థభాష్య ప్రామాణ్యమున వేదశాస్త్రాదులయందుఁ బ్రయోగములేని ఎ, ఒ,వర్ణములకు హ్రస్వములకుంబలె వేదశాస్త్రములకు వెలుపలనున్న యీశకట రేఫమునకును ననాద్యవర్ణములలోఁ బృథక్కుగాఁ బరిగణనమే న్యాయ్యంబు. ఇంతియకాక, (1) కాఱియు

కారికా) (2) గోఅజము (గోరోచనా) (3) పిఱికి (భీరుకః) (4) గఱువ (గురుః)—ఇత్యాదితద్భవములయందు నాంధ్రవ్యాకరణకర్తలు లఘురేఫశకట రేఫములకు నన్యోన్యసంబాధ మొప్పకొనుచుండఁగా, "శకటరేఫము తత్సమతద్భవములయందు లేదు (సంజ్ఞా—18 సూ) అని యతిప్రాసాదములందే కార తద్భవాములందు లఘురేఫస్థానమున శకటరేఫమునకు నెంతమాత్రమును గాల్నిలుప నవకాశములేదని ఘోషించుచున్న సూరి తన మతమున లఘురేఫముచే శకటరేఫము గ్రహింపఁబడునని యేమొగము పెట్టుకొని చెప్పసాహసింపఁ గలఁడు? ఇతరుల మతమందైనను నలఘురేఫమునకు లఘురేఫమునందు నంతర్భావము కొంచెము చెప్పఁదగి యుండుఁగాని యిట్టి సూరిమతమునందుఁ జెప్పుట హాస్యాస్పదమ్మగు బాలవ్యాకరణమునఁ బూర్వోత్తరమాత్ర గ్రంథములకు వ్యాఘాతమ్మును సంభవించెడి. కావున తన్మతమునఁ దెలుఁగున (37) వర్ణములని యనక తీరదు. మఱియు, వర్ణదృష్టిని గాక సాపూర్వమైన పండితదృష్టిని వస్తుతత్త్వము పరిశీలింపఁగా "రేఫయాప్యావమాధమాః" అనిన యమరనిఘంటురీతి నిదెధమం బన్న యర్థ మిచ్చునట్టి రేఫనామమును ననేకవిధమ్ముల సార్థకపఱిచెడి యీపరుషశకటరేఫ కళేబరంబునకు సాధువైనయీవర్ణ సమామ్నాయమందలి రవర్ణమూర్తిచేత గ్రహణంబెన్నటికిని గలుగనేర దనుటయే సయుక్తికముగాఁ దోఁచుచుండు. లఘురవర్ణమునుమాత్ర మధమార్థక మైన రేఫశబ్దముతో వ్యవహరించుచుండలేదా? యనిశంకింప వలదు రశబ్దముకంటె విశేషించి విధింపఁబడిన యిఫప్రత్యయముచేత సిద్ధించిన రేఫశబ్దమునెడల, రిఫధాతువుచేత నిష్పన్నమైన రేఫశబ్దమున కున్న యధమత్వార్థము సెల్లుబడి కానేరదు వేదశాస్త్రప్రపంచమునందును గీర్వాణాంధ్ర పండిత లౌకిక పరిష్కా[illegible] యాకును బ్రవేశయోగ్యతఁజేసి [illegible] త్రంబై యీగవర్ణమూర్తి [illegible]

వేదశాస్త్రములు మొదలగు గ్రంథశాధికారములేక వెలివేయంబడి యుండి కలుషణమైన కల్పములేమి ననుభవించుచు నీమున్యకాలమున నేనా మును నాంధ్రసరిపత్తునలు మాత్రమే కొంచెముగుర్థపత్రిక లభించినంత మాత్రమున విజృంభించిమ స్వరమున నట్టి సర్వవ్యాప కరవణా మూర్తితో విరోధించి యాంధ్రములలోని యామిడిమిడిపం వేశమునకే మొత్తో మొగిరిమొగిరిపడుచున్న శకటరేఫమే యధమమ్మని చెప్పనగుయుంగాని వేఱొకరీతి యెట్లుయుక్తమ్మయ్యెడి. హరిశబ్దమునకు నారాయణమూర్తియుఁ గోతియు నర్థములున్నను నౌచిత్యమును విడిచి విష్ణునియెడ గోతియర్థమును గోతియెడ, నారాయణార్థమును జెప్పఁదరముగునే? శివాశబ్దమునకు సర్వమంగళా జంబుకములర్థములున్నను బార్వతీసందర్భమున జంబుకార్థమును జంబుకప్రకరణమ్మున బార్వత్యర్థమును జెప్పినొప్పునే అట్లేరవర్ణమనినయర్థమిచ్చునట్టి యిఞ్ప్రత్యయాంత రేఫశబ్దమే లఘ్వక్షరమునెడ స్ఫురించెడు ఈశకటాకారవర్ణమునెడ రేఫశబ్దమునకు నీచత్వార్థము సైతము కీనిలక్షణముంబట్టి యొప్పకొనకతీరదు కావున నిట్టి కలహాయమానప్రకృతికిఁ గలయిక కలలోనివార్త గాక యెన్నడేని నైకకంఠ్యమ్మమరునే నారాయణ నామమ్మనస్ఫూర్తింజెంది శ్రీకృష్ణునిం బోలిన యాసురుచిరాక్షరమూర్తితో సురుచిర + అక్షరమూర్తి అనియు తే| జాతివైరమ్ము నొంది ప్రాసంబులందు విశ్రమములందుఁ దమలోన వేఱుగలిగి దేవదానవులట్లన దెనుగులందు మించి రేఫరకారముల్ మెలఁగుఁగృష్ణ" అని యప్పకవి చెప్పినచొప్పున నీయరుచిశకటాధమ.రాక్షస కళేబరమునకు నెట్టులైక్యమ్ము సంఘటిల్లెడు దానంజేసి వేయిరుసూరులు వచ్చి యీశకటరేఫంబును నలపాక భీమపాకంబుల నెంతో పుటపాకశోధితంబు చేసినను వాఙ్మయమున నేవిషయమందును నైకమత్యమును నొందనిదీనిని వర్ణసమామ్నాయములో మాత్ర మెట్టు లెక్కింబు నొందింపఁగలరో తెలియ శక్యంబుగాకున్నయది. కాన విమ

ర్శకులయుక్తి సయుక్తికమ్ముగాదని యెఱుఁగునది ఇట్టులలఘు య, వ, ల తోడనభేద బుద్ధింగాంచిన లఘు య, వ, లత్రోడ సర్వాంశములందును లఘురేఫముపై మచ్చరించెడి శకటరేఫము నకుఁ బోలికిచెప్పుట లజ్జాకరంబనందగు.

స। పా। (సశేషము

గోదావరీ పత్రిక.

29-4-1919

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ పార్థమూర్తియము.)

(పూర్వపత్రికానుబంధము)

ఇకను శకటరేఫమునకు నలఘుల కారము (ళ) తోడ నిదర్శనమును జూపుచున్న యీవిమర్శకుల క్రిందివ్రాఁత చర్చించెదముగాక.

(విమర్శకుల వ్రాఁత)

(1) "అలఘు (ళ కారము) ల కారమును బరిగణింపనపుడచ్చాంధ్రవర్ణసమామ్నాయమున నలఘు రేఫమును మాత్రము పరిగణింప నేలయని సూరిగారు తలంచి యుందురు ఇట్టియభిప్రాయము సూరిగారి కుండుటచేతనే వారాచ్ఛికవర్ణ సమామ్నాయమునఁ జేర్పఁబడిన ళకారము వర్ణాంతరమనియు నలఘులకారము కాదనియు (మా. బాల. సంజ్ఞ 18 సూత్రము.) స్పష్టముగాఁ జెప్పియున్నారు.

(2) అచ్చాంధ్ర వర్ణసమామ్నాయములోని ళకార మలఘువు కాదను నభిప్రాయము చింతామణీకున్నట్లు వ్యాఖ్యానము చేసియుండ

నందునఁ ద్వాద్వివరణకర్తలగు నప్పకవ్యహోబలపండితాదు లలఘుల కారమువలె నలఘురేఫము నేల వర్ణసమామ్నాయములోఁ జేర్పరా దనియు——తలంచి కావలయుఁ నలఘురేఫమును వర్ణాంతరముగాఁ జేర్చుట యుచితమని వ్రాసిరి.

(ప్రత్యుత్తరము)

పైనిఁజూపిన (1) ప్రథమాంశము విమర్శకులొనర్చిన చిన్నసూరి మతానర్ణనమును, (2) రెండవయంశము విమర్శకుల యప్పకవ్యహోబలపండితాది మతవర్ణనమును నైయున్నది. విమర్శకులు వ్రాసిన యీ పైయంశములు రెండును రెండువేలవరహాలు విలువచేయునని ముమ్మాటికిఁ జెప్పనొప్పును. ఈవ్రాఁతవలన వీరియనన్యసాధారణపాండిత్య కీర్తి యవనీమండలమ్మున నతివ్యాప్తిఁజెందుఁగావుత చిన్నసూరి మతోద్ధారమునసలుపుచున్న వీరివ్రాఁత మొదటియంశమునకు భావమేమనఁగా:—వర్ణసమామ్నాయములోని ళకారము వర్ణాంతరముగాని యలఘులకారముగాదని చిన్నసూరియే స్పష్టముగాఁ జాటుచున్నందున, ఏళులు, పాళులు, తాళ్ళు, ఇత్యాదు లందలి యలఘులకారము వర్ణాంతరళకారమున గ్రహింపఁబడదుగాన వర్ణావళిలోని లఘు (ల) లకారముననే, ఏళులు ఇత్యాదులందలి యలఘులకారము గ్రహింపఁబడినట్టులు, ప్రకృతమునను వర్ణావళిలోని లఘురేఫముననే శకట రేఫము గ్రహింపఁబడునని తలంచి యలఘురేఫమును (ఱ) ప్రత్యేకముగాఁ బరిగణింపక తెనుఁగున (36) వర్ణములనియుని సూరిగారి మతమును విమర్శకులు వివరించుచున్నారు. లఘులకారమున నలఘుల కారము (ఏళులు) గ్రహింపఁబడినట్లు సూరిమతమున లఘురేఫముననే యలఘురేఫము గ్రహింపఁబడునని విమర్శకులు దృష్టాంతముఁజూపుచున్నందున నిపుడు లఘ్వలఘులకార వర్ణాంతర ళకారముల భేదము కొంచెము విచారింపనవసరమయ్యెడి. కాన నిసంగోరెద సూరిమతమున నెల

తల, ఇత్యాదులందలి లకారము లఘువును, ఏళులు పాళులు. త్రాళులు—ఇత్యాదులందు (అచ్చి. 13) సూత్రమున సాధ్యమైనది యలఘుళకారమును (ళ) - తళతళ, ఎళావళి, దళవాయి—ఇత్యాదులందలి సిద్ధళకారము వర్ణాంతరళకారమునని వ॥సీ॥రా॥ శాస్త్రులుగారు విభాగించి నిర్ణయించెదరు. మఱియు, నిట్టి, సిద్ధళకారము వర్ణాంతరముగాని యలఘుళకారముగాదుగావున (బాల. ప్రకీ.) 24 సూత్రము నొద్దఁ బ్రాసాది మైత్రికి లక్ష్యము చూపుతఱిని సూత్రార్థప్రకాశికాకారులు తళతళ, వళావళి పదములలోని ళకారము నలఘుళకారముగా నెంచుట ప్రామాదికమనియు ఘోషపెట్టెదరు వీరి విమర్శన మాలోచింపఁగా వెఱ్ఱితీఱెనది. గాన రోఁకలితలఁజుట్టు మన్న సామెతరీతిని సరసమ్మయ్యెడి. అప్పకవ్యహోబలపండితాదులు యరళవలు లఘువులనియు, నలఘువులనియు గ్రంథములయందు నుపదేశింపఁగా వినుచుంటిమి గాని యలఘుళకారము గానిదై వర్ణాంతర సంజ్ఞగల యన్యళకారమున్నదనుట యెచ్చటను గనియు వినియునుండలేదు. అలఘువుగానియీవర్ణాంతరళకారము సూరిగారికి నలభ్యయోగముగా నెచ్చటలభించినదో విమర్శకులు వివరించి పుణ్యముగట్టుకొన్నచో బాగుండును. అట్లననేల? ఇపుడు తెలిసినది. ఒకపుణ్యాహమ్మునఁ జాతనివర్ణస్థుఁడుగానున్న చిన్నసూరిగారు తెల్లఁగాఁ బాత్రముతోఁ ముఁకొని తననామమందలి చిన్న శబ్దము యొక్కరూపాంతరమగు చినశబ్దము చిన్నెగాఁగలనామమ్మున నవతరించిన చినసీతారామస్వామిశాస్త్రిగారి యొద్దకునేగి "సీతారామాభ్యాంనమః" అని సుభిక్షార్థన సేయఁగా నపుడు శాస్త్రిగారు "అవయోరుభయో రిదమక్షయమస్తు" అన్నయాశీర్వచనముతో నిట్టివర్ణాంతరళకారము నాతనిపాత్రమ్మున ధర్మంబు సేసిరియఁట. అందున వారిద్దఱుగాక తక్కిన యప్పకవ్యహోబలాదిపండిత లోకమంతయు నలఘువుగాని యీవర్ణాంతరళకారములకు నపాత్రంబయ్యెనఁట. అయ్యో! అహో!

బలపండితుం డంత వాండుంగూడ వర్ణాంతరళకారమ లఘువుగాదని తెలి యంజాలక తనకవి శిరోభూషణమున "బెళుకుంజూపులు, తళుకుం జె క్కులు" అని యలఘుళకారమునకు నుదాహరణముగాఁ జూపియబ లపండితుండ మ్యోంగదా! అక్కటా! అప్పకవియును సైతము "శతాం ధాః కూపం ప్రవిశంతి" యనున్యాయంబునఁ బెరటిత్రోవం బడి యిట్లు(3) ఆశ్వాసమున వ్రాయుచున్నుండెడి

తే॥ పెద్దళాకును దనకున భేదమగుట। లళలకున భేదమట్లును గలు గుకతన। క్షితినిమూఁడవసరళంబు యతులఁ బ్రాస। ములనులఘ్వలఘు లకారములకునిలుచు-లక్షణము.

ఉద్యో. పర్వ॥ క॥ కొడుకులు దానునుగుజ్జఫు। దళములు కరిఘ టలు భటరథవ్రాతములుం। బుడమిచలింపఁగ్రదుసదుఁడు। గడువేడుక తోడుచూపెఁ గాంతేయులకున్—ఉదాహరణ పద్యము.

ఇట్లప్పకవి డకారములఘ్వలఘువులగులళలతో యతిప్రాసములం దు నిలుచునని చెప్పి "దళము" లోనివర్ణాంతరళకార మలఘువుకాదని యెఱుంగకడకారములకుఁ బ్రాసముగా నుదాహరించె కావున నప్పకవి యుంగూడఁ బప్పులోనే యడుగువేసెంగదా! అహోబలాప్పకవ్యాది గ్రంథకర్తలు చిన్నసూరి మతోద్ధారకులగు శాస్త్రిగారవతరించువఱకు జీవించినచో మేలుగానుండును యట్లుగాక దురదృష్ట వశమున వారు సందేహవిముక్తింజేసికొనకుండనే దేహవిముక్తికిం బాలయిరి వెండియు విమర్శకుల వివరానుసారంబున నింకొక విశేషోక్తిగలదు (2) అప్పకవ్య హోబల పండితాదమతమ్మున నచ్చాంధ్రవర్ణ సమామ్నాయములోని ళకారమలఘువుగాని వర్ణాంతర ళకారముగాదంట కావున నాగ్రంథక ర్తలు లఘ్వలఘులకారములు వోలె వర్ణసమామ్నాయమున లఘ్వల ఘు రేఫలు రెండు నునుండందగుననియెంచి యచ్చతెలుంగున ముప్పది యేడు వర్ణములని లెక్కించిరంట ఇట్లు వీరు "సాహసే లక్ష్మీః" అనుసా

మెతకులంకించుకొని లోననిముడ్చుకొనఁజాలక ప్రాచీనముతోద్ఘాటనమ్ములు నోరికివచ్చినట్లెల్లఁ గ్రక్కఁదొడఁగిరి. అప్పకవ్యహో బాలపండితాదులమతమున విమర్శకులు చెప్పినచొప్పున వర్ణసమామ్నాయములోని దివర్ణాంతరళకారముగాక యలఘువేమైననో "ఏళులు, పాళులు"—ఇత్యాదులందు, ఆచ్ఛికరి 13 సూత్రాదులచే సాధింపఁబడిన యలఘులకారమే భాషాప్రపంచమున నివ్వటిల్లుంగాన, "బెళుకు, తళుకు"—ఇత్యాది శబ్దములందు నలఘువుగాని యీళకారము బ్రతుకుటకు గతిలేక మొదటికే మోసము వచ్చుంగాదే! "అహో మూలచ్ఛేదితవపాండిత్య ప్రకర్షః" అనెడి మల్లినాథ సూరి వచనమల్లికయుల్లమున నుల్లసిల్లెడిని. ఒకవేళ, అప్పకవ్యహోబాలపండితులు సీతారామస్వాముల వారిదర్శనముచేసిన యెడల నలఘువుగాని యీవర్ణాంతర ళకారమును దయాధర్మభిక్షముగా నొసంగుదురని యేరేనియుందుమో! యిట వినుండు.

స॥ పా॥ (శేషము)

6-5-1919 గోదావరిపత్రిక

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ పార్థమూర్థీయము)

—— :o: ——

పూర్వపత్రికానుబంధము.

స్వాములవారి బొజ్జలో మత్సర పదార్థసంపత్తి ప్రాజ్యంబుగాను నక్షురపదార్థసంపత్తి పూజ్యంబుగాను నలరుచుండెడి. ఇంతియకాక, **ఇంకొకసంపత్తి** మితిమీరియున్నది. అదియెద్ది? అలఘువులుగాని యీ

వర్ణాంతరళ కారాక్షరముల సంపత్తియే కానియయ్యాది యున్నను భ్రమ మూలకమైన యీసంపత్తిములోకముల ముప్పునకు మూలంబగుంగాని యొప్పునకుం గారణముగాదని చూపిదీని నాబణీభూతనాణీభూతిత్రో నీస్వాములవారి విమర్శనపుంగుట్ల బొంతనుండి డుల్లనేసి యంతము నొందించుచుంటిమిగాన నట్టియునర్థవర్ణసంపత్తి లోకోపకారులగు నప్ప కవ్యాదులకుఁ జెప్పఁదగదు.

అథవా అప్పకవ్యహోబల పండితాదుల మతమునసిద్ధ (జెళుకు) సాధ్య పళులు ళకారము లుభయములును నలఘువులేయని విమర్శ కులందురేని యట్లయినచోఁ జిన్నసూరి తానును నట్లు సమ్మతింపకయల ఘువుగాని వర్ణాంతరళకార మింకొకటిగలదనుటకుఁ గారణమేమి? లఘు లకారజాతికిని నలఘులకారజాతికిని నుభయమునకుంగాక రెండింటికిం జెడి శ్లో॥ త్రిశంకోరుపభోగాయ నద్యారపిన భూరపి॥ యనునట్లు త్రిశం కుగతిగల వర్ణాంతరళకారమొకటి వర్తిల్లుచున్నదా పళులు॥ ఇత్యాదు లందలి ళకారము నేరీతిని నేముఖమున నలఘూచ్చారణతోఁ బలుకు చుంటిమో బెళుకు ఇత్యాదులందలి ళకారంబును నలఘూచ్చారణతో బలుకుటకు నారీతియు నాముఖమును గాక వేఱొకటియుండు నేమో? విమర్శకులు సెలవిత్తురుగాక। (అచ్చి. ప. 13సూ.) ఇత్యాదిసూత్రము లందు నలఘుశబ్దముచ్చరించి సాధింపఁబడిన (పాళులు) ళకారమే యల ఘులకారమనియుఁ దక్కినచోట్ల (బెళుకు) నున్నసిద్ధళకార మలఘువు గాని వర్ణాంతరళకారమనియుఁ జిన్నసూరిభావమని విమర్శకులందురేని, యయ్యాది యవిమర్శవచనం బయ్యెడి, విలుకాఱు, చెఱుచు, ఇత్యాదు లందుఁ గ్రమముగా అచ్చి. ప. 7సూ. క్రి. ప. 81 సూత్రాదుల నలఘు శబ్దముచ్చరించి యలఘురేఫము సాధింపఁబడినదిగానఁ జిన్న సూరి మతమునవలఘులకారంబునకుం బోలె నలఘురేఫమునకును నట్టి సాధ్యశకటరేఫములేన్యాయంబైన యుదాహరణములైయుండి, విఱుగు, మెఱుగు—ఇత్యాదులందలి శకటాకారరేఫమలఘువుగాని వర్ణాంతర

మనందరియందు ఇట్లుండఁగాసూరిగారుస్వవచనవిరుద్ధముగానంజ్ఞా.ప.18 సూత్రమునొద్ద విఱుగు మెఱుఁగుశబ్దములు లఘురేఫమునకు నుదాహరణములుగా నేలయిచ్చిరో! విమర్శకులుప్రత్యుత్తరమీయవలసియున్నది. మఱియు విమర్శకుల మతానుసారమున లఘులకారముచేత నలఘులకారము గ్రహింపఁబడినను వర్ణాంతరళకారము (బెళుకు) వర్ణసమామ్నాయములో స్వీకరింపఁబడినట్లే స్వమతమున లఘురేఫముచే నలఘురేఫము (చెఱుచు) గ్రహింపఁ బడినను వర్ణాంతర శకటరేఫము (విఱుగు మెఱుగు) వర్ణసమామ్నాయమున దాతాచార్యముద్ర సామెతరీతిని గ్రహించుట తప్పక బలాత్కారముగ యుండెడి. అందున విమర్శకుల మతమున లఘులకారమును లఘురేఫమును నలఘులకామును (సాళువ) నలఘురేఫమును (విలుకారు చెఱుచు) వర్ణాంతర ళకారమును (బెళుకు. తళుకు) వర్ణాంతరరేఫమును (విఱుగు, మెఱుఁగు) దాతాచార్యముద్రరీతిని ద ప్పకధరింపవలసి యుండును. ఇట్లు పైనింజూపిన రీతిని సూరిమతమందుం గూడ వర్ణాంతరళకారమువలె "భక్షితేపి లశునే నరోగశాంతిః" అను న్యాయమున వర్ణసమామ్నాయమున వర్ణాంతర శకటరేఫముసైతము (ఱ) గ్రహింపకతప్పదు గావునసూరిగారు 37 వర్ణములని యేలయన లేదో? వివరించుభారము విమర్శకుల తలపైదొఱఁగినదయ్యో, ఆహా సాక్షరా విపరీతా శ్చేద్రాక్షసాఏవకేవలమ్మను వచనరీతిని విమర్శకుల యథోమయవిపరీత జ్ఞానప్రతిభావమ్మున వర్ణసమామ్నాయమంతయు నలఘుభిన్నవర్ణాంతర ళకారముయమ్మును దాన్య శరేఫమయమ్మును గావలసివచ్చెంగదా !!

సుధీమణులారా! ఆంధ్రభాషను నాంధ్యభాషంజేయు విమర్శకులవితండా వాదమతంబు పోన్లిను. పరిష్కృతమ్మున మూమకరాద్ధాంత

వర్ణసమామ్నాయమందలి ళకారమెల్ల వైయాకరణుల మతమందును నలఘుళకారంబని యంగీకరింపక తీరదు. అలఘువుగాని వర్ణాంతర కాలంబనుట యవిద్యావిలసితవచనంబు ఏళులు, పాళులు, త్రాళులు—ఇత్యాదులయందలి సాధ్యళకారమువోలె, అహోబలపండితుని చేత నుదాహరణములుగా నీయఁబడిన "బెళుకుం జూపులు, తళుకుం జెక్కులు"—ఇత్యాది శబ్దములందలి సిద్ధళకారమ్మును నలఘుళకారంబే కాని యందున విశేషంబేమియు లేదు. అథవా ఏళులు, పాళులు, త్రాళులని బహుత్వమందు డలకాదేశమయిన ళకార మలఘువని సంజ్ఞాప 18 సూత్రమునొద్దఁ జెప్పుటంజేసి, ఆచ్ఛి. ప. 13సూ. ఇత్యాదిసూత్రముల నలఘుశబ్దముచ్చరించి విధింపఁబడిన ళకారమే యలఘువు గాని యన్యమ్ముగా నేరదని వివదపడుచున్నదందురేని వినుండు. ఈసందర్భమున వృద్ధిరాదైచ్ సూత్రస్థమైన యీక్రిందిభాష్యము దృష్టాంతముగా నవసరంబుగావున నయ్యది నుదాహరించెద.

"కింపు నరిదం తద్భావితగ్రహణమ్। వృద్ధిరిత్యేవం యే ఆకారైకారౌకారా భావ్యంతే తేషాంగ్రహణమ్। ఆహోస్విదాదైజ్ మాత్రస్య। కించాతః। యది తద్భావితగ్రహణమ్। శాలీయో మాలీయ ఇతి వృద్ధిలక్షణశ్ఛో న ప్రాప్నోతి॥—సూత్రమ్మున వృద్ధిశబ్దము నుచ్చరించి సాధింపఁబడిన యాకారాదులే వృద్ధిసంజ్ఞగలవియా? లేక సిద్ధసాధ్యములైన యుభయవిధాకారాదులును వృద్ధిసంజ్ఞికములా? యని శంకించుకొని, పాణినీయాది శబ్దములందును శాలీయ, మాలీయాదిశబ్దములందును వృద్ధాదిత్తి సూత్రోక్తమైన ఛప్రత్యయము శాస్త్రీయముగావున సామాన్యముగా నాదైజ్ మాత్రమునకు వృద్ధిసంజ్ఞ చెప్పందగునని పైభాష్యమ్ము తెలుపుచుండెడి. అందున గీర్వాణవ్యాకరణమున సిద్ధసాధ్యములైన యుభయవిధాకారాదులకును సామాన్యముగా వృద్ధిసంజ్ఞవర్తిల్లినరీతిని నాంధ్రవ్యాకరణమందును సిద్ధసాధ్యళకారము లుభయములకును నన్వర్థ

మైనయలఘుసంజ్ఞ శాస్త్రీయమైయుండు. కనుక నేయస్వకవ్యాహారోబలపండి తాదులు దళము, బెళుకుంజూపులు— ఇత్యాదులయందలి సిద్ధళకార మలఘువుగానున్నందుల కుదాహరణము నిచ్చిరి. విఱుగు, మెఱుంగు- ఇత్యాదులందలి సిద్ధశకటరేఫం బలఘువని బాలవ్యాకరణమందును (సంజ్ఞా ప. 13సూ) నుదాహరింపఁబడియె. అట్లు కానిచో, ఏళులు—ఇత్యాదులందలి సాధ్యళకారముఁబోలె (అచ్చ. ప. 13సూ) చెఱుచు— ఇత్యాదులందలి సాధ్యశకటరేఫమే (క్రి. ప. 81సూ) యుదాహరింపఁదగి యుండుంగదా విఱుగు, మెఱుఁగిత్యాదులయందలి సిద్ధశకటరేఫం బలఘువని (సం. ప. 18సూ) యుదాహరించిన మాత్రమున, విలుకాఱు (అచ్చ. ప. 7. సూ) చెఱుచు, పఱుచు, (క్రి. ప. 81. 82 సూ) ఇత్యాదులయందలి సాధ్యశకటరేఫంబెట్టు లలఘువుకాకపోదో! యట్లే, ఏళులు, పాళులు, తాళ్ళులు—ఇత్యాదులయందలి సాధ్యళకారమలఘువని (సం. ప. 13 సూ) యుదాహరించినమాత్రమున, బెళుకు, తళుకు, తళతళ, వళావళి—ఇత్యాదులయందలి సిద్ధళకారమలఘువుకాకపోదని ధీమంతులకుఁ గరతలామలకముగాఁ గనంబడుచుండు. సిద్ధశకటరేఫముఁబోలె (విఱుగు) సిద్ధళకారమ్మును (బెళుకు) సాధ్యళకారముఁబోలె (తాళులు) సాధ్యశకటరేఫమ్మును (చెఱుచు), నలఘువులని యన్యోన్యదృష్టాంతమునఁ దెలియుటకై యట్లు గ్రంథకర్త చే నుదాహరింపఁబడియె. మఱియు, నిట వినుండు. అచ్చ. ప. 13. సూత్రాదులు ఏళులు, పాళులు. ఇత్యాదులందు నలఘుళకారము (ళ) విధింపఁబడుచుండెంగదా!

(సశేషము)

స॥ పా॥

13—5—19 గోదావరీపత్రిక

(బాలవ్యాకరణ)

సుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ సార్థమూర్తియము)

పూర్వపత్రికానుబంధము.

—:o:—

వర్ణసమామ్నాయములోని వర్ణాంశళకార మలఘువు కాకున్న చో గ్రంథకర్త కుఁ బూర్వోక్తోదాహరణములందు విధింపఁబడుటకై యలఘులకార (ళ) మెక్కడనుండివచ్చినది? ఈవిధింపఁబడుళకారము (అలఘులకారము) కాశీనుండి వచ్చినదా? గయనుండి వచ్చినదా? లేక యరబ్బీభాషనుండి యరుదెంచినదా? అథవా వర్ణసమామ్నాయములోని లఘులకారమున నే (ల) యాయలఘులకారము (ళ) గ్రహింపఁబడున ని విమర్శకుల భావమందు లేని యయ్యది రసాభాసభాసంబు. ఆచ్ఛి. స. 13. సూత్రమున ర, డ, లతోఁ బాటిగా లకారమునకు నలఘులకారము (ళ) విధింపఁబడుచుండెడి. లకారమున స్వాయముగా నలఘులకారమునకు గ్రహణము న్యాయ్యంబయ్యె నేని, యీసూత్రమున బహుళముగాఁ బునర్విధానమేల యవసరంబగు? "శ్లో॥ విధిరత్యంతమప్రాప్తే॥ నియమ్యపాక్షికేసతి" యనువచనమునఁ బ్రాప్తింపనితఱివిధించుట యావశ్యకముగాని స్వయముగానే లకారముచేళకారమునకు గ్రహణముసంభవించుచోవిధానవేలయవసరంబు? అందున, వర్ణసమామ్నాయములోని ర డ,లచే లఘులకారము (ళ) గ్రహింపఁబడునన్నచో నట్టిమాట నెట్టిహాస్యాస్పదమో! యట్లే లఘులకారమున నలఘులకారము గ్రహింపఁబడునన్న వచనము రసాభాసవచన మయ్యెడి కాన, ర, డ, లకు ళకార మెట్లుభిన్న [illegible] బో! యీ రీతినే, గీర్వాణభాషయందుంబలెఁగాక, యీ

యాంధ్రమున లకారమునకు ళకారము వర్ణాంతరంబని స్పష్టపడుచున్నది. ఇందులకుఁ బ్రోద్బలకంబుగా నీయహోబలపండితీయ వాక్యంబు (పుట. 133 నీ క్రిందనుదాహరించెద.

"నచైవంళకారస్యాప్యవర్ణాంతరత్వం తత్రిమహేశ్వరసూత్రానుక్తత్వే పిలషయోర్లళయోశ్చైకత్వమితి శాబ్దికశిఖావతంసైరుక్తత్వాత్, ల్లోళ ఇతివాల్మీకిభిరుక్తత్వాత్, ల్లళయోరుచ్చారణస్యలోకవేదయోర్భిన్నత్వేన ప్రతీయమానత్వాచ్చ, నళస్యావర్ణాంతరత్వంవక్తుం శక్యతే" (1) లణ్ సూత్రమందలి లకారముగాక మాహేశ్వరసూత్రములందు ళకారము చెప్పఁబడకున్నను, ల, డ, లకుంబోలె, ల, ళ, లకు నభేదమని వైయాకరణశిఖామణులు చెప్పుటం జేసియు, (2) ప్రాకృతవ్యాకరణమున వాల్మీకిమహర్షి లకారమునకు ళకారము విధించుటంజేసియు, (3) లౌకికభాషయందును, వేదమందును ల, ళ, లకు నుచ్చారణము భిన్నముగా గోచరించుటం జేసియు, లకారముకంటె ళకారము వర్ణాంతరముకాదని చెప్పుట శక్యంబుకాదని పైయహోబల పండితీయ వాక్యమునకు భావము. ఇట్లు పైని బ్రాకృతవ్యాకరణమున వాల్మీకిముని లకారమునకు ళకారము విధించుటచేత లకారముకంటె ళకారము మఱియొకవర్ణమని (వర్ణాంతరము) యహోబలపండితుఁడు రెండవ కారణముగా నెత్తుకొనియె. "లోళః పైశాచ్యామ్" అనుసూత్రము నెత్తుకొని యీవిధి సేయుప్పుడువియు (2ఆశ్వా) కనంబడుచుండెడి. కాఁబట్టి ప్రాకృతభాషయందుబలె నాంధ్రమందును, ఆచ్చి. ప. 13. సూత్రమున లవర్ణస్థానమున ళవర్ణమును విధించుటం జేసి లకారముకంటె ళకారము మఱియొకవర్ణముగాని గీర్వాణభాషయందుంబలె వర్ణాంతరము కాక పోదనిస్పష్టపడుచున్నయది. దానంజేసి గీర్వాణమునఁ గళాః గళః—ఇత్యాదులు కలా, గలః—ఇత్యాదికముగా నైనటులు తెలుఁగునను, జెళుకు, కళుకు—ఇత్యాదులు బెలుకు, కలుకు—ఇత్యాదికము

గాఁ గానేరవు. ఈరీతి తెలుఁగున ల, ళ, లు పరస్పరమును భిన్నములని స్పష్టపడుచుండఁగా, వర్ణసమామ్నాయములోని లకారమున నలఘులకారమున (ళ) గ్రహింపఁబడుచున్నందున నదియే, ఆచ్ఛి. ప. 13—వ సూత్రమున నాదేశమై పాళులు, తాళులు—ఆత్యాదిరూపములు సిద్ధించుననియు "నాచ్ఛికవర్ణసమామ్నాయమునఁ జేర్పఁబడినళకారము వర్ణాంతర మనియు, నలఘులకారముగాదని (మూ. బాల. సం. 18 సూ) స్పష్టముగా సూరిగారు చెప్పుచున్నా" రను విమర్శకుల వచనంబ విద్యావిలాసమూలకమైన యవిమర్శన వచనముగాని వేఱొకటిగాదు. రఁ డ, లకుం బలె, (ఆచ్ఛి. పరి. 13సూ) లకారమునకును భిన్నమైన యలఘులకారము (పాళులు తాళులు) వర్ణసమామ్నాయములోని లఘులకారమున గ్రహించుట కుందేటికొమ్మును సాధించుటను వంధ్యాపుత్రినిఁ బరిగ్రహించుటను బోలుచుండి యొప్పుచుండెడి ఇట్టు లఘులకారమున గ్రహింపఁబడు నలఘులకారము వంధ్యాపుత్రాయమానముగావున దానిదృష్టాంతము ననుసరించి వర్ణసమామ్నాయములోని లఘురేఫమున గ్రహింపఁబడు నలఘులరేఫమును గగనకుసుమాయమానమై వికాసమున విస్తరిల్లుఁగాత! పైనిఁజూపిన చర్చచేత వర్ణసమామ్నాయములోని లఘులకారమున నలఘులకారమును (ళ) గ్రహించుట దుర్ఘటమనియు, ఏళులు పాళులు—ఇత్యాదులందు (ఆచ్ఛి. పరి. 13 సూ) విధింపఁబడిన ళకారము వర్ణసమామ్నాయములోని ళకారమనియు, నది యలఘువే యనియు స్పష్టపడుచుండెడి.

కాన లఘులకారమును (ల) నలఘులకారమును (ళ) బకిరించిన రీతినే, వర్ణసమామ్నాయమున లఘురేఫమునే కాక యలఘురేఫమును (ఱ) బఠియింపఁదగినదియని విశద మయ్యెడి. అటులు సూరి సేయకునికి యవిచారమూలకంబనందగు. ఇఁకను, వర్ణవేదములోని ళకారమలఘువే యైనచో, "వర్ణసమామ్నాయమందలి ళకారము వర్ణాంతరముగాని

యలఘులకారము గాదని యెఱుంగునది" యనిన యీబాలవ్యాకరణ, ములోని బంతివలన వర్ణావళియందలి ళకారము వర్ణాంతర మనియుం నలఘులకారగాదనియుయునని స్పష్టపడుచుండగా నీవాక్యమునకుగతియే మని యెవ్వరైన నడుగుదురేని యవధానముతో నాలింపుఁడు. ఇటనతి దూరదర్శు లయిన వ॥ సీ॥ రా॥ శాస్త్రులుగారు "దశరామశరాః" అనిన వాక్యమును "దశరా। మశరా" అని ఛేదముచేసినట్లే, ప్రకృతమున "వర్ణసమామ్నాయమందలి ళకారము వర్ణాంతరము, గాని, అలఘులకా రముగాదు' అని ఛేదముసేసి యాంధ్రభారతియొక్క పుట్టు ముంచిరిగాని వేఱొకటిగాదు పైనిం జూపినబంతి యేకవాక్యమే యగుంగాని పెక్కువా క్యములు గానేరదు. అవధరింపుఁడు. వర్ణసమామ్నాయములోని ళకార ము వర్ణాంతరముగాని యలఘులకారముగాదు—ఈవాక్యమున, కాని, కాదు—అను రెండుశబ్దములచేత రెండునిషేధములు చెప్పఁబడియె. 'కాని' శబ్దమలఘులకారమునకు విశేషణంబు. రెండునఞర్థములును గూడి భావస్వరూపమునే బోధించెడి. గావున, వర్ణవేదములోని ళకార ము వర్ణాంతరముగాని యలఘులకారము (ళ) గాదు. అనఁగా, వర్ణా తరమైన యలఘులకారమే యని యర్థమగును. విద్యాశాలలోని యీ యుపాధ్యాయుఁడు సుబోధకుఁడు గానిశాస్త్రిగాఁడు—అనఁగా సుబో ధకుఁడైన శాస్త్రియే యని నిషేధద్వయము సుబోధకశాస్త్రియగుట నిస్సంశయమని బోధించును. ఈయనవిద్వాంసుఁడుగాని బ్రాహ్మణుఁడు గాఁడు—అనఁగా, విద్వాంసుఁడైన బ్రాహ్మణుఁడే యను నిశ్చయమును దెల్పును. గ్రంథకర్తలు, ప్రస్తుతాంశము సర్వవిధంబులను నిషేధింపశక్య ముగానిది యనిబోధించుటకై నిషేధద్వయమును బ్రయోగించుట గల దు. ఉదా "శ్లో॥ స్ఫుటతా న పదైరపాకృతా న చ న స్వీకృతమర్థగౌరవమ్॥ —భారవి 2 సర్గ—అర్థగౌరవం న న స్వీకృతం, స్వీకృతమే వేత్యర్థః వై శద్య ప్రసక్తార్థగౌరవాభావనివర్తనార్థం నఞ్ద్వయమ్ సంభావ్య

నిషేధనివర్తకనే ద్వ్యప్రతిషేధా విశిష్టాసనః॥ అనుష్టుంపూర్వధవ్యాఖ్యా నము చూడుఁడు. మఱియు, "నామూలం లిఖ్యతేకించి న్నానపేక్షితము చ్యతే॥ నావిస్తీర్ణం నవిస్తీర్ణం మధ్యానా మసిబోధకృత్॥ ఇత్యాదిని షేధద్వయ ప్రయోగములు పెక్కులు గానంబడుచున్నవి. అట్లె "వర్ణ సమామ్నాయమందలిళకార మువర్ణాంతరముగాని యలఘులకారము గాదు" అనుప్రకృతవాక్యమందును రెండునిషేధములున్నందున, నభావాఽభావము భావస్వరూపము గాఁబట్టి వర్ణాంతరమైన యలఘులకారమే యనిన యర్థమగును. తెలుఁగు వ్యాకరణమునకు వ్యతిరేకముగా గీర్వాణవ్యాకరణమున మాహేశ్వరసూత్రములలోని "లణ్॥ సూత్రమందుల కార మొక్కటియే గ్రహింపఁబడియె. స॥ పా॥

సశేషము.

గోదావరిపత్త్రిక


20—5—19

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్వ్యామర్శన విదారణి.

(సమరాంగణపార్థమహా ర్తియము)

పూర్వ్యప్రతిజ్ఞానుబంధము.



లకారముకంటె ళకారము మఱియొకవర్ణము (వర్ణాంతరము) కాదనెడికారణమున ళవర్ణము మహేశ్వర సూత్రములలో గ్రహింపఁబడదన్యో సంస్కృతమున లకారముకంటె ళకారము మఱియొక వర్ణముగాదు. గనుకనే "అఫాలీత్ అనురూపంబువోలె "అగాళీత్ అవాళీత్" అనుళకారం ఘటితగళ దళ, ధాతురూపంబులును "అతోలాం తస్య" యనెడి పాణినీయసూత్రమందలి లకారగ్రహణమున నవృద్ధి (లకారము) గలిగి సిద్ధించుచున్నవి. లకారముకంటె ళకారము [illegible]

వర్ణము గాదు గావుననే గీర్వాణభాషలో ళకారముతో నుచ్చరింపు శబ్దములు, లకారముతో నుచ్చరించినను శాస్త్రబాధలేదని పర్యవసానము తేలుచుండెడి. అట్లుగీర్వాణభాషలో ళకారము లకారముకంటె నన్యవర్ణము (వర్ణాంతరము) కాకుండుట సుప్రసిద్ధమై యుండఁగా, నారీతిని ళకారము లకారముకంటె మఱియొక వర్ణముకాకుండుట యాంధ్రభాషను వలనుపడదని వర్ణాంతరత్వ నిషేధము నిషేధింపఁబడుచున్నది. అందున బెళుకు వళావళి—ఇత్యాదులు బెలుకు, వలావలి,—ఇత్యాదిరీతిని బలుకఁగూడదు. మఱియు నహోబలపండితీయము మాకు నవసర నైవేద్యప్రాయంబని ప్రగల్భభాషణంబులఁ బ్రకటించుకొనెడి విమర్శకులు లకారముకంటె ళకారము వర్ణాంతరమా లేక, యవర్ణాంతరమా యని విచారణసల్పు ప్రకరణమున నున్న "వళస్యోః వర్ణాంతరత్వం వక్తుంశక్యతే" 133 (పుట) యనిన వాక్యంబునైనను గందోయితోఁ గానరాకుండుట యెంతయు వింతగానున్నయది. పైసంస్కృత వాక్యముకూడ ళకారము (అలఘులకారము) వర్ణాంతరముకాకుండుట (లకారముకంటె) చెప్పశక్యముగాదని రెండునర్థములతోడనే, వర్ణసమామ్నాయములోని ళకారము (అలఘులకారము) లఘులకారము కంటె వర్ణాంతరమే యనిన యవధారణార్థముతోఁ గూడిన ఫలితార్థములు శోభించుచున్నయది. ఇట్లువర్ణసమామ్నాయములోని ళకారము గీర్వాణవాణియందుంబలెఁ గాక లకారముకంటె వర్ణాంతరమనియు నలఘువనియు, నర్థము విశదమగుచుండగా విమర్శకులట్టి యేకవాక్యమును దమయత్న తురశికామండిత పాండిత్యోద్దండ కఠోర కుఠారంబుతో ఖండఖండంబులుగాఁగఁ జెండుబెండాడి "వర్ణసమామ్నాయమునఁ జేర్పఁబడిన ళకారము వర్ణాంతరమనియు" నలఘులకారముగాదనియునని వెఱ్ఱిముఱ్ఱి కూతములు సేయుటయే [illegible] [illegible]

తళతళ వళావళి,—ఇత్యాదులందలి ళకారమును యరలవాక్షాలఘువః అలఘువశ్చేతి ద్వేధాభిధాతిజాతి, వర్ణానాంగురుత్వా లఘుత్వాంచోచ్చారణ గౌరవేణ లాఘవేన ప్రతీయతే. (147పుట) యనిన యహోబలపండితీయవాక్యరీతిని నలఘూచ్చారణకో నుచ్చరించుచుం దమపిండితార్థములుపయోగించి యట్టి ళకారము చిన్నసూరిమతమున నలఘువుగాదనియు గుప్తార్థప్రకాశికాకారులు సూరిమతభేదమును దెలియలేక యలక్ష్యములను లక్ష్యమును సేసిరనియు హోరాహోరిగా నను యాభూతావేశంబునం బోరుచుండి చిట్టచివరకు సిగపట్లగోత్రమునకు పాత్రపడిరెదరు వీరిదుర్విమర్శదృష్టియందు దర్భపోటు లక్షణమే కాని పించెదుంగాని సందర్భపాటులక్షణ మేకోశంబునను గానరాకున్నది. సందర్భపాటేయున్నచో ళకారంబని పలుకుచు నలఘువుకాదందురే ళకారంబని గురూచ్చారణము సేయుచు నలఘువుగాదనుట "శ్లో॥ జిహ్వామేస్తినవేత్యుక్తి ర్లజ్జాయై కేవలంయధా నబుధ్యతేమ యాబోధో బోద్ధవ్యఇతితాదృశీ॥" అనెడి వేదాంత పంచదశీ పంచకోశవివేకమందలి వచనంబురీతిని మాటాడుచునోట నాలుకలేదనుట వంటిదై కేవలమును లజ్జాబ్ధిమజ్జనంబునకు మూలంబైయుండెడిది కానం గాశీపురమందలి బ్రాహ్మణుండు విద్వాంసుడుగాని విప్రుండుగాండు—అనువాక్యమునకుం గాశీవాసి బ్రాహ్మణుడు విద్వాంసుడనియు విప్రుండుగాండనియు నర్థముచెప్పినచో బ్రాహ్మణుడని యొప్పుకొనుచు విప్రుండుగాండని నిషేధించుట యెంతయసందర్భము గానుండునో యట్లె వర్ణసమామ్నాయమందలి ళకారము వర్ణాంతరముగాని నలఘులకారముకాదు—అను వాక్యమునకు వర్ణాళిలోని ళకారము వర్ణాంతరమనియు నలఘులకారము గాదనియు నర్థము చెప్పినచో ళకార (అలఘులకారము) మనియొప్పుకొనుచు నలఘువుగాదనుట యంత యసందర్భముగానుండును. దానంజేసి, ప్రకరణసందర్భమున నుపమానవాక్యమున నిషేధ

ద్వయమని యెంచుకొని, కాశీవాసి బ్రాహ్మణుఁడు విద్వాంసుఁడు గానివిప్రుఁడుగాఁడనఁగా విద్వాంసుఁడై విప్రుఁడేయని సందర్భార్థము చెప్పుకొన్నట్లు ప్రకృతవాక్యమందును ళకారము వర్ణాంతరము గాని యలఘులకారము గాదనఁగా వర్ణాంతరమైన యలఘులకారమే యని ప్రకరణసందర్భార్థము తప్పక చెప్పుకొనవలయు, ఇట్లు వర్ణసమామ్నాయములోని ళకారము, గీర్వాణవాణియందుంబలెఁగాక లకారముకంటె వర్ణాంతరమనియు, నలఘువనియు స్పష్టపడుచున్నది ఈవర్ణసమామ్నాయమందలి యలఘులకారమే (ళ) అచ్చి. పరి 13 వ సూత్రమున, ఏళులు, పాళులు,—ఇత్యాదులందు విధింపఁబడినది. ఆ యలఘులకారము వర్ణసమామ్నాయములోనిదే కానిచోఁ బైయుదాహరణములయందు విధింపఁబడిన య[illegible]ఘులకారము హిందీభాషనుండివచ్చునా? లేక, యరబ్బీభాషనుండివచ్చునా? కాన, బాల. ప్రకీ 24 సూత్రమునొద్ద గుప్తార్థప్రకాశికాకారులు [illegible]ఘుళకారమునకుదాహరణములు గానిచ్చిన తళతళ, వళావళిశబ్దములు. అహోబలపండితాదుల యుదాహరములగు బెళుకు శబ్దాదులుపోలె (148 పు) జగజ్జేగీయమానములగుచున్నవి. వర్ణసమామ్నాయము[illegible]లో లఘుళకారముతోఁ బాటిగా నలఘులకారముపోలె (ళ) లఘురేఫముతోఁ [illegible]టిగా నలఘురేఫంబును (ఱ) బఠితవ్యాబుగాన నన్నకవి చెప్పిన చోఁ [illegible] (?7) వర్ణములనందగు. అయ్యో! ఏమర్శకులు [illegible] వర్ణింపనెంచుకొనిన సూరిమతము తెనుంగుబాసకు [illegible] ([illegible]) మతంబనందగి యింతలోనే యంత మొండెఁగదా! వ॥ [illegible] శాస్త్రులుగారు సూరిమతమును వర్ణించుటవిని యీసూరియ[illegible] యొక యలరుబోఁడి సూరి, హెచ్చరిల్లి, తనమత [illegible] వర్ణించుటకై తన్ను సిఫారసుచేయుమని బలత్కా[illegible]ంచుచున్నది. గ్రంథాది నిసే

త్తుకొనిన "రస్త్వత్రగృహ్యతేద్విపిధః" అనువాక్యంబు మొదట సర్వమంగళము సేయంగానున్న శేషాగ్నిబీజంబే తప్పుల కుప్పయైన యీవిమర్శన గ్రంథమును భరించుంగాత! ఇట్టి వీరి దుర్విమర్శనంబు ప్రకృతంబున "శా" ఈపాండిత్యము నీకుఁ దక్క మఱియెందేఁగంటిమే?" (మను ౫ ఆ) యనిన పెద్దన్నగారి పద్యంబందలి యీ మొదటి భాగమును జ్ఞప్తికిం దెచ్చుచున్నది. స్వాములవారి పెంసిలికి జుట్టుసైత మెరవు కావలసెననెడి సామెతరీతిని సీతారామస్వాములవారి విమర్శనమునకు నక్కరము జ్ఞానముసైతె మెరవుగా నక్కఱ గావలసివచ్చె. ఉట్టికెగురలేని యట్టి విమర్శకులు స్వర్గంబున కెగురుదురఁట. ఏమిరా! యీవర్ణనాతీత పాండిత్య విమర్శనము! వర్ణ= అక్షరములను నతీత=దాఁటనట్టి (అనఁగా నక్షరజ్ఞానము లేనట్టి పాండిత్య విమర్శనము=చదువుగల విమర్శనము) సుధీమణులారా! తక్కిన విమర్శనాంశము లన్నియు, నీరీతినే వర్ణనాతీత పాండిత్యముగలవై యున్నవి. ఐనను. మాన్యులుగాక, సామాన్యులీవిమర్శనమున నేమైన సారాంశమున్నదేమో యని భ్రమింతురని యూహించి యిందలి యంశములు సంగ్రహముగా నెత్తిపొడిచి చూపి "శ్లో॥ అసత్కీర్తన కాంతార పరివర్తన పాంసులామ్। వాచం హరికథాలాపగంగయైవ పునీమహే" యను వేదవ్యాస వచనవాచ్యార్థ ప్రకారమున నీవిమర్శన స్పర్శనంబున నంటిన పాంసుపుంజము నీపుణ్యానదీ తీరవాసినైన నేను స్నానముల పౌనఃపున్యంబునఁ బరిహరించుకొనియెదం గాక.

ఇది ప్రథమాంశము.

స॥ పా॥ (సశేషము)

గోదావరి పత్రిక

27, మే 1919.

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణసార్థమూర్తీయము)

పూర్వపత్రికానుబంధము

—:o:—

బాల. సంజ్ఞ. 4 సూ. వ్యాఖ్య

పైనుదాహరించిన సూత్రవ్యాఖ్య విమర్శనమునందు ఇట్టి సిద్ధాంతము ననుసరించియే కావలయును సూరిగారు బాలవ్యాకరణలోని సంజ్ఞాపరిచ్ఛేదము నందలి నాల్గవసూత్రమున కంఠము పండము ననువాని నడుమ ననుస్వారము నేనిల్పియు, జకారోదాహరణముగా 'పఙ్క్తి' శబ్దమునుదాహరించిరి జకారమునకు 'శార్ఙ్గము, మొదలగునిర్వివాదములగు నుదాహరణములుండఁగానీ, పఙ్క్తి, శబ్దమునుదాహరించుట యనుస్వార పరసవర్ణము లైచ్ఛికములై యుండనగునను స్వాభిప్రాయమును వెల్లడించుటకే యని తోచుచున్నది" యని యీవిధముగా విమర్శకులు వ్రాయుచున్నారు విమర్శకుల పైవాక్యమునకు భావమేమనఁగా:— "అనుస్వారస్యయయి పరసవర్ణః" అనుపాణిని సూత్రము తెలుంగున పక్షయిచ్ఛ ననుసరించి ప్రవర్తిల్లుననియు నందుననే పరసవర్ణ ప్రసక్తి లేక నిర్వివాదముగా నున్నశార్ఙ్గాదిశబ్దములు గాక పరసవర్ణమైన జకారముతోఁగూడిన పఙ్క్తిశబ్దంబును బరసవర్ణమైన ణకారమును వీడి పూర్ణానుస్వారముతోడనే యుండిన కంఠపండశబ్దములును బాలవ్యాకరణమున నుదాహరింపఁబడియె ననియు, సూరిగారితాత్పర్యము వివరింపఁ బడుచున్నయది. విమర్శకులు బిందుపరసవర్ణములు లేనందున శార్ఙ్గశబ్దము నిర్వివాదస్థలమని నిశ్చయించిరిగాని యీస్థలమే గొ

ప్పవివాదమునకు నాస్పదమై ఘట్టస్థలంబుగాఁ గానిపించెడి. శాస్త్రదృష్టి నాలోచింపఁగా శార్ఙ్గశబ్దమందును ననుస్వార పరసవర్ణము లవశ్యకర్తవ్యములగుచున్నవి.

“శౄహింసాయామ్” అనెడి శౄధాతువుకంటె “శృణాతేర్హ్రస్వశ్చ” యనిన యుణాదిప్రథమపాదస్థ సూత్రమున గన్ ప్రత్యయమును, దానికి నుడాగమమును జేయఁగా నకారస్థానమున ననుస్వారమును బరసవర్ణమును గలిగి శృఙ్గశబ్దమగును అట్టి శృఙ్గశబ్దముననే సాధ్యమగునన్న పక్షమందును శార్ఙ్గశబ్దమున ననుస్వారపరసవర్ణము లావశ్యకములై యుండు అథవా “గన్ శకునౌ” అనిన యుణాదిసూత్రమున శౄధాతువుకంటె గన్ ప్రత్యయమును నుడాగమమును రాఁగా శార్ఙ్గశబ్దమగునన్న యీరెండవపక్షమందును నుడాగమన కారమునకు ననుస్వారమును బిమ్మటఁ బరగకార సవర్ణమౌ ఙకారమును విధిగా రాకతీరవు. ఇట్లు శార్ఙ్గశబ్దమున ననుస్వారమునకును బరసవర్ణమునకును నిమిత్తమగు గకారము గణియింపదగి యుండఁగా నట్టి గకారము విమర్శకులనోటికి బట్టరాని యంతకారము గాఁగఁ జుఱ్ఱుమనియెంగాఁబోలు! నయ్యదివిడువంబడినది. “శ్లో॥ చాపశ్శార్ఙ్గంమురారేస్తు శ్రీవత్సోలాంఛనం మతమ్॥

అను నమరనిఘంటువును జదువుకొనియెడు బాలుర నోటికైసైతము శార్ఙ్గశబ్దములోని గకారము కారముగా గనంబడక పట్టఁదగియుండగా వీరినోరామాత్రపుఁగారమును నోర్వలేదే వీరినోరొక్కటే కారమోర్వలేదననేల? వీరియొక్కకన్నను విద్వాంసుల సం“స్కారము”లోఁ గార, ఖిమిడియున్నందున గిల్లిజగడంబున (గొప్పగర్వమున) జగడంబును దెచ్చుచు నట్టికారము నేమాత్రమును నోర్వఁజాలదు. కాని వీరినోరు పరవంచనావాక్కుల కారమును (కటుత్వము) నపశబ్దంబుల కారమును నెంతేని సహించును వీరితత్త్వంబున కయ్యదిపడ్డది. తత్త్వమునకే పడకు

న్నచో వర్ణభ్రష్టమై దుష్టమైన శార్జ శబ్దముచ్చరించి యయ్యది యను స్వారపరసవర్ణములు రాని నిర్వివాదస్థలమని వీరెల్లనిశ్చయించిరి. ఆంధ్రసాహిత్య పరిష్పత్రికలోఁబ్రమాదపడి యాంధ్రపత్రికలో (20—3—19)దిద్దఁబడు తప్పులలో నీశబ్దముకానంబడదు. ఇట్టియంశము వీరి సీతారామనామమునకు వన్నెదెచ్చుచున్నది. తొల్లి సీతారామస్వామి యీశ్వరకోదండమును గారవమున నెన్నకయుండఁగా, లక్ష్యము సేయక నష్టము సేసిరి. ఇప్పుడో! యాసీతారామస్వామి యవతారమగు శాస్త్రిలుగారు విష్ణునిధను వౌశార్ఙ్గమును గారవమున (గ + ఆరవము=గకారధ్వని) గణింపక భ్రష్టము సేసిరి. ప్రచ్ఛన్నలౌనవతారమూర్తు లిట్లు పరకపాటు గాఁబడియుందురు. గిల్లి తెచ్చుకొనిన కలహాములందుఁ దమయోగ్యతం బ్రకటించుకొందురు ఒకవేళ, "విష్ణోరర్ధం మహాభాహుం కౌసల్యాజనయత్సుత" మ్మనురామాయణరీతిని విష్ణ్వంశమా సీతారామస్వామి పూర్వావస్థలో స్వధనువౌ శార్ఙ్గమునే యిపుడు భ్రష్టము సేసికొన్నచోఁ జాలుమూలలేక తనపట్టుకొమ్మనే కొట్టుకొన్నవారగుదురని యేమైన సందురేని, తన్నామక శాస్త్రిలుగారు ప్రకృతమున నట్టివారేయని దృఢముగాఁ జెప్పందగుదురు. వినుండు. వీరు "అక్కాంద ళితేత్యత్ర అను స్వారస్యయయి పరసవర్ణ ఇతి సాధుత్వమూహ్య" మ్మని యిట్లహోబలపతి వ్రాసినట్లు స్వవాదవిరోధియా బిందువుతో వ్రాసెదరు. అహోబలపండితీయములో (218 పు) బిందుఁబ్రవదంతి తంక్వచిత్కేంచి" త్తను సూత్రము వివరించుతఱిని "అక్కాఙ్దళిత" యని ముద్రింపవలసియుండఁగా, ముద్రాదోషమునఁ గకారద్విత్వము వీడి, "న" దకారముల సంయోగముతో ముద్రింపఁబడియె. కానిబిందువుతో నుండలేదు. ఈప్రయోగము "ప్రస" తలపిల్లిత్సాహమొందం దనయజనపరి త్రాణమర్ధించి యక్కాఙ్। దళితాపత్యాను రక్తిస్మహీపునను గ

తీ" అను రాఘ. పాం 2 ఆ 12 పద్యములోనిది. భారతార్థమున, దళితాపత్యానురక్తిన్=పోగొట్టఁబడిన పుత్రవాత్సల్యముగల, అక్కన్ అక్కయాకుంతిని (వ్యాస్వి మ్మాద్రి తానే సహగమనము సేసెననియర్థము) రామాయణార్థమున, అక్కన్దళితాప...క్తిన్=ఆచిగిర్చిన పుత్రవాత్సల్యముగల, మహీపున్=దశరథుని (అనుసరింప నీకవిశ్వామిత్రుఁడు రామలక్ష్మణులందోడ్కొని చనియెనని భావము) భారతార్థమున "అక్కన్" అను ద్వితీయాంత ద్రుతమునకు దళితశబ్దదకారసరళము పరముకాఁగఁ గొందఱమతమున బిందువురాక నకారపుఁబొల్లేయుండునని వివరించుచు నహోబలపతి రామాయణార్థమునంగూడ "కన్దళిత" యను సంస్కృతపదమున "అనుస్వారస్యేతి" సూత్రమున నకారమువచ్చుఁగాన రెండర్థములయందును నకారపుఁబొల్లేకాని బిందువుకాదనియె. ఇట్లుండనీకలహాశనులు ప్రతిపక్షనిర్వాహకమును స్వపక్షనిర్వాహకమును నగు బిందువుతో "అక్కందళిత" యనివ్రాసిరి. బిందువేయున్నచో భుక్త్వం తమితిన్యాయమున నింకశంకయే లేదు. ఇది జుట్టు చేతికిచ్చు న్యాయమున కుదాహరణముగానుండె. కాని "శార్ఙ్గమును" గారవమున(గ + అరవము=గకారధ్వని) నెన్నక భంగపఱచిన యీసీతారామస్వాములు శృంగభంగమొందుటయేకాక యిటబిందువుపెట్టితనపట్టు కొమ్మకొట్టుకొన్నఫలమును భవింపరే స్వపక్షబాధకమెఱుంగనియీవిమర్శనవిదగ్ధత యిట్లుజ్వాలించెడి. ఇట వ్యర్థమౌనీసున్నవిమర్శన జ్ఞానమునెట సార్థకమగుంగాత॥ సత్యమెన్నఁగాఁ బరసవర్ణమాంధ్రమునఁ జెప్పవలదు. అనన్యసాధ్యఫలములేదు. మీఁదుమిక్కిలి ద్వ్యర్థికావ్యముల బాధకమగు. కంఠశోషయేకాని దాని యభావమునఁ బ్రయోగబాధ చూపఁబడదయ్యె. అహోబలపండితుఁడును "అక్కండళిత" అనుచోట నథర్వణాదికారికా ప్రమాణమున బిందువంగీకరించె. అందువనేరాఘువపాండవీయ వ్యాఖ్యాతయుట బిందువేసాధించె. ఇఁకఁబట్టిపట్టిశబ్ద జకారప్రయోగమునకు గతి

యేమనఁగా వినుండు. బిందుపూర్ణము నడుమనున్నను పూర్ణులకుముం దున్నను, వర్గాక్షరము సామాన్యముగానే తెలియఁబడకుండు నంత పరస వర్ణాదేశమే విధింపఁబడును. కీర్తి ప్రతిపాదితమగు గకారమునకుఁ శార్ఙ్గశబ్ద ములందున్న శాస్త్రీయులకే ప్రమాణము. ఆదినఁ బజ్జ్యశబ్దము బాల వ్యాకరణమున నట్లు వ్రాయఁబడినది. ఐనను ఒకటి రెండుదాహరణ ములు "నైకముదాహరణ" మిత్యభియుక్తోక్తిని విధిహేతుగావు. స్త్రీత్వబ హుత్వే" ఇతిసూత్రీయోదాహరణముల దిశయును చూడుఁడు. పజ్జ్యశబ్దమాప్టి నిఘంటువులలో బిందుపూర్వకముగను, శాస్త్రములందున్నైచ్ఛి విధియథ మప్రసిద్ధము. దొంగశంకశబ్దములలో సిక, గలుకంత్యము లైన నేకజాతీ యములు గావుగాఁ బ్రాసములు తెలుగురీతిని గానేరక "దొంగ, శంక" లట్లోయుండును విమర్శకులు పరసవర్ణాదేశమునఁ గప్రయోగబాధ చూపునట్లేని యత్తిత్తి దంటిగిఖ డింగి యనాద్యక్షరమై బ్రహ్మస్వరూప మౌ బిందువునే యుండుంచి పరసవర్ణమును బ్రాయుద్రోలెదరుగాక! విమ ర్శకులెట్లు స్వయంకృతలక్ష్యదోషములకు వ్యాకరణకర్తలయమార్పణ వేఁడి దిద్దుకొంచు ముచ్చటతీఱుదాఁక నెదిరింతురుగాక!

ఇది ద్వితీయాంశము. స॥ పా॥ సశేషము.

గోదావరి పత్రిక

3—6—19

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణి.

(సమరాంగణ పార్థమూర్తీయము.)

పూర్వపత్రికానుబంధము.

బాల. సంజ్ఞ. 10 సూ. వ్యాఖ్య.

ఆ॥ ఎందు వేటకాండ్రె యింతరు లేమను సుతులో
దారసంగసుఖము తప్పద్రోచి
తకటపాండురాజ యశమెన్నవైతతి
కూర్చిగదశరథేశ కుమారోయ.

రాఘ. పాం' 1 ఆ. 28 ప.

ఈపద్యములో భారతార్థమున "పాండురాజ" యని తత్సమమహాసంబుద్ధ్యంత పదము. ఈయర్థమున బాలవ్యాకరణాదులం జేసియుఁ, పండితపామర సామాన్యానుభూతమగు నుచ్చారణ ప్రసిద్ధిం జేసియు, రాజశబ్ద జకారము దంత్యమనక తీరదు. రామాయణార్థమున "అజయశ" మనిపదచ్ఛేదమున నజమహారాజకీర్తి యన్న యర్థము కానం దాలవ్యమని యవశ్యమును సమ్మతింపక తప్పదు. ఉభయవిధోచ్చారణములో జకారములను బద్యపాఠసమయమున నేకవిధముగం జేయుట దుర్ఘటము. నిదర్శనార్థమీక్రిందనిట్లు వ్రాయఁబడు చుండెను. "విభాషాఛందసీ" తి స్వరసూత్రశేఖరమున నుదాత్తాది స్వరములు వేదమందుంబలె లౌకికభాషయందుంగూడ నవ్వటిల్లునని నిర్ణయింపఁగ "శ్వేతోధావతి" యిత్యాదివాక్యములందు నర్థభేదమునం జేసి స్వరోచ్చారణభేదమున్నందు శ్లేషార్థసంపద నాపుటిల్లదని శంకింపకొనుము.

అనఁగానిట, "శ్వా=శునకము, ఇతః=నిచటనుండి" యనునర్థమునఁ బదద్వయము. "శ్వేతః=తెల్లని" యనునర్థాంతరము నేకపదము.

1. అర్థమునందు శ్వన్నుక్షన్నితి సూత్రమునఁ గనిన్ ప్రత్యయాంతమై యేకాచ్కంబౌశ్వేతోద్దాను నిదంతియుగాన నుదాత్తము. ఊడిదమితిసూత్రమున "ఇతః" అను పదమంతోదాత్తము. "శ్వా + ఇతః = శ్వేతః=కునకము దీనినుండి" యనునర్థమిచ్చునట్టి "శ్వేత" యనెడి విశిష్టశబ్దము "ఏకాదేశేనేతి" సూత్రము ప్రవర్తిల్లఁ బాక్షికసర్వోదాత్తము.

2 అర్థమునందు శుక్లార్థకమౌ శ్వేతశబ్దము ఘృతాదిగణస్థముగాన నంతోదాత్తమై యాద్యనుదాత్తమగుచుండె. ఇటు, ఎట్టిదియేది పరుగెత్తుచుండు? నన్నప్రశ్నలు రెండింటికిని "శ్వేతోధావతి" అను వాక్యములోని "శ్వేత" ఇతిశబ్దమొక్కటియే ప్రత్యుత్తరము కాఁజాలెడు. ఎట్టిదియను ప్రశ్నమునకు "శ్వేతః=తెల్లనిది" యనియు, ఏదియనుప్రశ్నమునకు "శ్వేతః=శ్వా, శునకము, ఇతః, ఇక్కడనుండి" యనియుఁ బ్రత్యుత్తరములని భావము. ఇట్లుండఁగా, శుక్లార్థమందునంతోదాత్తోచ్చారణమున భిన్నమగు శ్వేతశబ్దమునకును, శునకాద్యర్థమున సర్వోదాత్తోచ్చారణమున నన్యమగు 'శ్వేత' ఇతి శబ్దమునకును యౌగపద్యముగా నుచ్చారణము శక్యమనుగానందున నర్థద్వయమును బొందుపడదని శంకించుకొని "ఏకశ్రుతిస్స్వర సర్వనామ" యనునటు దాఁడినాయనేతి సూత్రస్థభాష్యమున నట్టిశ్లేషార్థకశబ్దములు నేకశ్రుతితో నుచ్చరించినచో, నన్యోన్యభిన్నములౌ నర్వస్వరములు నట్టినేక శ్రుతిలో నిమిడియుండుఁగాన స్వరోచ్చారణ భేదమునసైన శ్లేషార్థబాధ లేదని నిశ్చయించి, యందుననే కథంపునరేకేనయత్నేనో భయంలభ్యమిత్యాహ "కథం? ద్విగతాఅపిహేతవోభవంతి. తద్యథా:—ఆమ్రాశ్చసిక్తాః పితరశ్చప్రీణితాఇతి। తథావాక్యానిద్విష్ఠానిభవంతి। శ్వేతోధావతి, అలం

బుసానాంయాతేతి" యని పస్పశాహ్నికాంతభాష్యము సంగతమగుచు న్నది యని వక్కాణింపఁబడియె. ఇట్టియేక శ్రుతింజెసియే॥ ఆ॥ గీ॥ కేదారపోషణరతా॥ కాశీతలవాహినీగంగా। కంసంజఘానకృష్ణః। కంబలవంతంనబాధతేశీతమ్॥ ఇత్యాదులయందలి శ్లేషార్థము సమంజసమగుచున్నది. తెలుఁగునందును గాకు స్వరాది శ్లేషస్థలముల నేకశ్రుతిన్యాయ్యంబని వ్యాఖ్యాతల భావన, ఇట్లు 'శ్వేత' అనుశబ్దములో వర్ణముల దంతాదిస్థానభేదమునైన యుచ్చారణ భేదమొకమాత్రమును లేకున్నను, స్వరోచ్చారణభేదముననే యింతచర్చించి యిట్టి శ్లేషస్థలములలో భిన్నములగు స్వరముల యుచ్చారణమాని యేకశ్రుతితో నుభయార్థములను బోసంగునని భాష్యతాత్పర్యము వర్ణింపఁబడినది స్వరోచ్చారణమాత్రభేదముననే శ్లేషసరిపడదని యింతచర్చ జరిగిన పుడుదంతతాల్వాద్యుత్పత్తిస్థానములు వేఱైన వర్ణములయుచ్చారణభేదమే యున్నచో నింక వేఱచెప్పనేల! దంతములకును దాలువునకును నెక్కుడు స్థానభేదమున్నట్టి యూస్థానములనుత్పత్తిల్లిన వర్ణములకును భేదముండినందున నేకీభావము తటస్థింపనేరదు. కావునఁ జైద్యమందలి పాండురాజయశ" మన్నచోట భారతార్థమున బొందురాజ యనిన సంబుద్ధికములోని దంత్యజకారమునకును రామాయణార్థమునఁ బొందఁ దెల్లని, అజయశము అజమహారాజుకీర్తి" యనిన యర్థమందలి తాలవ్యజకారమునకును నుచ్చారణవికారభేదమున్నందున నిట శ్లేషము విశ్లేషమొందఁగా వేఱొకగతిలేక ప్రౌఢవ్యాకరణమున 'నొకానొకచో జకారమునకు నుంబు నగునని సూత్రింపఁబడియె. ఇప్పటికియు నెంతో యుపాసేనఁ జూచె. ప్రజిహ్మాతిమ్మియాట కష్టంబుగదా! "శ్వేత" ఇత్యాదులు దన్త్యోష్ఠ్య భిన్న స్వరముల సంగ్రహించుచు నేకశ్రుత్యుచ్చారణమువలె నిటఁ శుద్ధదంత్యతాలవ్యజకారముల నొక్కమాటుగా గ్రహింప సాధనమా నుచ్చా

రణాంతరము లేమిఁ జేసి ( )సూత్రమునఁ దృష్టింజెందక ప్రౌఢవ్యాకరణకర్త "రాజు వైకృతఁ బని కొందఱందు" రని షష్ఠసూత్రము రచించుకొనియె ఇటనిట్లు పూర్వవైయాకరణులకు నోరాడక యెంతో యుక్కిరిబిక్కిరి యగుచుండఁగా వ్యాకరణసముద్రము సర్వమును మోఁకాలిబంటిగా విహరించెడి మన వ॥ ॥రా॥ శాస్త్రులుగారు శ్లేషలో సఖండాఖండమై శ్రీప్రభృతులవలెనే దంత్యతాలవ్యచజలకు మైత్రియుండనోపునని తలంచిరి. (బాల. సంజ్ఞ. 7 సూ.) కాన పయిరాఘవ పాండవీయప్రయోగము నిర్బాధమయ్యె నని తొండమును దుపాకియునెరుగునట్లు సింహనాదముతో సిద్ధాంతీకరించిరి ఇట్లు విమర్శకుల మతమున దంత్యతాలవ్యచజలు శ్లేషార్థములఁ జెల్లుటయఁను గొప్పసంతర్పణ భోజనోత్సవమందుంబలె సఱుసరిలేనివైనందున నేఁడు మొదలీరీతి నర్థము చెప్పవచ్చు (1) పంచదార (శర్కర) నర్తకుఁడు ఐదుగురుభార్యలతో నున్న పాండవుఁడు యను నర్థమగు. (2) పంచాది (పంచపాక) ఐదు మొదలనియు నర్థమగు. (3) చాటు (రహస్య) భాషణము ప్రియభాషణమనియుఁ నర్థమగు (4). పజ్జను (బుట్టను) దర్శించి సుజనుననియు, నర్థమగు. (5) జర (కత్తిపరుఁబు) నుపమియునర్థమగును. (6) జగతి (తిన్నె) లోకమునర్థమగు. (7) (జడదారి జటాధారిముని) అజ్ఞానులఁ జెప్పువాఁడనియు నర్థమగు ఇట్లు వాఙ్మయమెల్ల విమర్శకుల మతమున సపార్థకమగు. దంత్యతాలవ్య చజలకు యతిపాసమైత్రియే యున్నదని "అద్దంత్యస్థాన్య" ఇతిసూత్రస్థాపహోబలపండితీయమున వివరింపఁబడఁగా నట్టి వ్యాఖ్యాతలన్ని "యఉదాత్తేకర్తన్యే నుదాత్తంకరోతి ఖండికోపాధ్యాయస్తస్మైచపేటాందదాతి అన్యత్త్వాంకరోమీతి" యను వృద్ధిసూత్రస్థభాష్యోక్తరీతిని చపేటాహతిజయించి జన్మమొందినవి. సీ. రా. శాస్త్రులవారి పాండిత్య పాకము నేఁడు "పచామ్యన్నం చతుర్విధ" మ్మనునట్లు ప్రాచీనశిష్టుల పాకయలవేనిని ననుసరింపనందున రుచింపక హేయమై

పైనిం జూపిన లక్ష్యములందు నతివ్యాప్తినిఁ గలిగించుచున్నయది. కావున నట్టి వర్ణనాతీత (అక్షరములు దాఁటినట్టి) పాండిత్యమునకు బరాఙ్ముఖులమైయుపుడు శాస్త్రీయ శిష్టగోష్ఠికి నభిముఖుల మాటుము గాక ప్రకృతపద్యములోని "పాండురాజయశ" మనునొక్కముదాహరణ నిమిత్తమే శాస్త్రము మీఱి దంత్యతాల వ్యజకారముల కభేదమొప్పట యుక్తముగాదు గాన నిట్లు సమన్వయించుకొను టసాధువసందగు లోకములో "ఈ రోగియందు మేహము రాజైయున్నది." యనిన వాడుకకలదు. అందున, పాండుః పాండురోగః రాజా ప్రధానమితియావత్ యస్మిన్ సః" అని బహువ్రీహి చెప్పినచో దాని తత్సమరూపము "పాండురాజుఁడు" నిమబ్వర్ణకాంతమైయుండకతీరదు. (చూ. తత్సమ. 70 సూ.) ఇట్లుండ దీనితో సమానార్థ ఫలములు గలిగి శాస్త్రీయమైన యధికరణార్థక షష్ఠ్యంతము నిట్టిరూపమేల యుండను. మాత రాజుఁడు పరశురాముఁ"డని బాలవ్యాకరణమందును "నమన్మసి రాజుఁడు రాముఁ" డని "డు స్వాత్సదారాజ్ఞ" యను సూత్రమందలి యహోబల పండితీయమందును రాజుఁడు శబ్దము లుండలేదా? ఇన్ని "రాజుఁడు" లు రాజిల్లుచుండఁగానీ పాండురాజుఁడున కేతమమునమున నసూయాగ్ని రాజుచుండనేల కాన "నాసూయా కర్తవ్యా యత్రానుగమః క్రియతే" యనుకంక్త్యవింశ తీతిసూత్రభాష్యోక్తిని నీరాజుఁడు శబ్దము తమ యసూయాగ్నినింక రాజుచుండనీక పైపద్యమున నుభయార్థములందును దాలవ్యజకారముతోఁ బాడిగా మండలీ మనంబులందు రాజిల్లుంగాత!! బహువ్రీహితోఁ బాటిగా బహూకరింపఁబడిన యాధికరణార్థక షష్ఠ్యంత పాండురాజశబ్దమింకను నధికరణాంబు సేసి యన్వర్థమై పండిత మానులం బరాభవించుంగాత!!

ఇది తృతీయాంశము.

స॥ పా॥ స శేషము.

10—6—1919

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారణిః

(సమరాంగణ పార్థమూర్తీయము.)

పూర్వపత్రికానుబంధముః

బాల. సంజ్ఞ. 11 సూ. వ్యాఖ్య.

———:o:———

“ప్రౌఢ వ్యాకరణ సిద్ధాంతమును స్వసిద్ధాంతముగాను దాహరించియు “కన్ను” శబ్దములోని నకారము ద్రుతమని భ్రమించి వ్రాయుటయెంతయు వింతగానున్నది. కన్ను శబ్దములోని నకారము ప్రత్యయాగమాద్యయములలో నేదియు,గాదుగదా! అట్టిస్థితిలో” కన్ను + దోయి” ఇట్లుండఁ ప్రకీర్ణక పరిచ్ఛేదములోని యేడవసూత్రమున ద్విత్వనకారలోపంబు గలిగి కనుదోయి అగును. ప్రకీర్ణకపరిచ్ఛేదములోని పదునాఱవసూత్రమున కను శబ్దముయొక్క ఉకారమునకు లోపము రాఁగా కఱ దోయు, అగును. ఇప్పుడీసంధి పరిచ్ఛేదములోని పదునేడవసూత్రమున నీద్రుతంబునకు...(బా. గు. సం. 43 పుటఁ అని యిట్లు ప్రక్రియచూపి కన్ను శబ్దపుసంక్షేప రూపమగు ‘కఱ’ అనుదానిలోని ప్రకృతిసిద్ధమగు నకారమును ద్రుతమని వ్రాయుటకు గుప్తార్థప్రకాశికాకారు లెట్లు సాహసించిరో తెలియరాకున్నది” యని యిట్లు విమర్శకులు వ్రాసెదరు ఉత్తరము—కళగానిది ద్రుతప్రకృతికమును దాని తుదినకారము ద్రుతమును గాన నిపుడు కన్దోయి లోని ‘కఱ’ శబ్దము ద్రుతప్రకృతికమని నిశ్చయించుటకై తిజ్మధ్యశేష షష్ఠీసుస్కర్మప్రవచనీయజవిభక్తిః” అను వాగనుశాసనీయ కళాసంజ్ఞాసూత్రమునఁ బ్రస్తుతమునకు నవసరమగు నంశమువివరించెద వినుండు. తిజ్మధ్యనామకాస్స్యుర్మధ్యమపురుషాశ్చ యేఽరమాంతాశ్చ” యను క్రియాపరిచ్ఛేద

ములోని యీసంజ్ఞాసూత్రమును సహోబలపతి వివరించినరీతిని నిటఁ దిజ్మధ్యశబ్దమునకు రంజించితివి—ఇత్యాది మధ్యమపురుషక్రియలును, పోయిరి. ఘటించితిమి—ఇత్యాది శేషమాంత క్రియలును నర్థమగు. (1) ఇట్లు పైకళాసంజ్ఞా సూత్రములోని తిజ్మధ్యశబ్దమునకు నర్థములా శేషాంతమాంతక్రియాదుల సాహచర్యమునను, (2) కిందర్థకాదుల సాహచర్యమువలనను, (3) విభక్తులకుఁ బ్రత్యేకముగాఁ బ్రయోగములే నందునను, (4)అనుక్త మన్యతో గ్రాహ్యమ్మను న్యాయమున యుక్తహా ప్రత్యయగ్రహణే యస్మాదితిపరిభాషయుస్థితివలనను, పైసూత్రమందు "శేషషష్ఠీ సుస్కర్మప్రవచనీయజ విభక్తిః" అనుస్థలమున, రాముని యొక్క, రాముడు—ఇత్యాదిషష్ఠ్యంత ప్రథమాంతాదిపదములే గ్రహింపఁబడి, చేసిరి, వచ్చితిమి ఇత్యాది శేషమాంతక్రియాపదములుమాత్ర కళాసంజ్ఞ నొందునుగాని, యొక్క, డు, ము—ఇత్యాదిప్రత్యేక విభక్తులు కళాసంజ్ఞగలవిగా నేరవు. కనుకనే, బాల వ్యాకరణమున, రాఁముడు రామునికయి, నాయొక్క ఇత్యాది విభక్త్యంతములే కళలని చెప్పఁబడినవి (బాల. సంజ్ఞ. 13 సూ.) కాని ప్రౌఢమార్గమున 12వసూత్రములోఁ బ్రథమాదివిభక్తులే కళలని ద్రుతప్రకృతికములనుండి విభజింపఁబడియె. ఇట్లు శాస్త్రచర్చచేఁ బ్రథమాంతాది పదములే కళలుగాన "అన్యేద్రుతప్రకృతయో। యేష్వర్థ్యాను జీవితద్రుతానిత్య" మ్మనుపై సూత్రమునందు "అన్యే" అనుపదమునఁ బ్రథమాంతాదిపదములుగాక తక్కినద్వితీయాంతాది పదములే గ్రహింపఁబడి ద్రుతప్రకృతికసంజ్ఞ గలవియనియు, ద్రుతాంతములనియు నర్థమగు. కాని ద్వితీయాదివిభక్తులు ద్రుతప్రకృతికములనియు, ద్రుతాంతములనియు నర్థమురాదు, కావుననేఁ బాలవ్యాకరణమున, నన్నున్, నాచేతన్—ఇత్యాది ద్వితీయాంతాది పదములే ద్రుతప్రకృతికములని చూపఁబడినవి (బాల, సంజ్ఞ. 12 సూ. ఇట్లు శాస్త్రదృష్టిని ద్వితీయాంతాదిపదములే ద్రుతప్రకృతికములును,

ద్రుతాంతములును గానఁ బ్రకృతమునఁ "గణ్దోయి" లోని 'కన్' శబ్దము ద్రుతప్రకృతికమును, ద్రుతాంతమునుగాక తీరదు. అయ్యది యెట్లనఁగా వినుండు. "కన్ను (లయొక్క)+దోయి" యను షష్ఠీతత్పురుషవిగ్రహ మిట్లుండఁగా "షష్ఠీభర్తృద్వితీయా తుల్యా తత్పురుష సంస్థితానామ్నా" మను (బాలం. పరి.) సూత్రమున షష్ఠీవిభక్తికి ద్వితీయావిభక్తి గలిగినందునఁ "గన్ను (లన్)+దోయి" యనియై "లోపశ్చవిభక్త్యాదే" రితి (బాలం. పరి.) సూత్రమున ద్వితీయకు లోపమువచ్చి "కన్ను+దోయి" యనికాఁగాఁబైనిం జూపినరీతిని నకారోకారములకు లోపమునఁ "గణ్+దోయి" యయ్యె. ఇపుడు "(హే) రాజన్" అనుశబ్దము సంబుద్ధ్యంతమైనట్టులే "ప్రత్యయలోపే ప్రత్యయే" తిసూత్రమున నంతర్వర్తి ద్వితీయావిభక్తికిఁ బ్రత్యయలక్షణము నల్పఁగా స్వాశ్రయనాంతత్వముగల యీశబ్దము ద్వితీయాంతమయ్యె. (సశేషము.)

స॥ పా॥

గోదావరిపత్రిక

17—6—1919

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్విమర్శన విదారిణి.

(సమరాంగణపార్థమూర్తియము.)

పూర్వపత్రికానుబంధము.

బాల. సంజ్ఞ. 12 సూ. వ్యాఖ్య.

—:o:—

అందున నియ్యది కళయనంబడదు. ఇటులిచ్చటి 'కణ్శబ్దము ద్వితీయాంతముకాఁగ, దానిపూర్వదిశ కారకము ప్రసరణానునాసికము లేరగా? ద్రుతముగన్నానే తొలి ప్రాస్వరమీఁద ద్రుతమునకు లోపము లేదనుదా

నికిఁ "గన్దోయి" లక్ష్యము వ్రాయబడినది (చూ. బాల. సంధి 2సూ)ఇట్టి నకారము ద్రుతమనిన గుప్తార్థప్రకాశికాకర్త తప్పేమున్నది? ఇఁకను, ప్రత్యయాగమాన్యయాత్మకమై యుత్వవిశిష్టమైన నకారము ద్రుతసంజ్ఞికంబనిన గుప్తార్థప్రకాశికాకర్త ప్రలంబిత ప్రౌఢవ్యాకరణరీతి నీనకారము ప్రత్యయాద్యాత్మకము గాదందురేని యవధరింపుఁడు. యద్యపిభ సంజ్ఞాభాష్యే (6—4—155 సూ) నదృశ్యతే తథాప్యుదాహరణమేతన్న పరిగణనమితిభాష్యాశ్రత్వాత్ అప్రగహ్యణమిత్యప్రాతిపదికాద్ధాత్వోశ్ఛేఇతి" వార్త్తికస్థశేఖర గ్రంథరీతిని ప్రౌఢవ్యాకరణకర్త యథోద్దేశపక్షపాతులౌ యథాశ్రుతగ్రాహులకుపకారార్థము తఅచుతాదృగ్ నకారము ద్రుతమగునని యుదాహరణ మాత్రముగాఁ జూపె. కాని యంత మాత్రమునవ్యాప్త్యన్యులయ్యది పరిగణనంబని భ్రమింపరు. అటులేకాకుండెనేని యుత్వవిశిష్టమైన నకారమే ద్రుతమని వ్రాసిన ప్రౌఢవ్యాకర కర్త "ఏఁ" అనుచో నిన్నకు లోపింపఁగా నకారపుఁబొల్లునే ద్రుతాంతమగునని స్వవచన వ్యాఘాతముగాఁగ నెట్టుల భిప్రాయపడియె. (చూ ఏని. శబ్ద. ర). కాన ప్రత్యయాద్యాత్మకమనునది యుదాహరణ మాత్రముగాని పరిగణనంబుగాదు. మఱియు, "విభాషే త్యేవసిద్ధే ఇదమపాదానత్వేనబోధనార్థమ్॥ తత్రాపిహి గణే ఒస్త్రీయామితి ప్రాయిక" మ్మను జనికర్తురితికారకసూత్రస్థశేఖర గ్రంథసామ్యమునఁ ప్రత్యయాదులను కారము ద్రుతమగుట ప్రాయికమని ప్రౌఢవ్యాకరణకర్త భావము. అందుననే "కం" తానన్నమాట...నెంతేఁ బూనిన "మ" యతియెంతేదనయార్తి... (నా. పాం. ౧ ఆ) "శా" ఎందేఁజొందముకందళింప...(మను.౩ ఆ)—ఇత్యాది ప్రయోగములందు నుత్వవిశిష్టముకాని "ఏని" నకారము ద్రుతమై సరళాదికార్యములఁ గలిగించెడి కానఁబైనింజూపినరీతిని "కన్దోయి" లోని ద్వితీయాంతకఁ శబ్దనకారము ద్రుతసంజ్ఞికమైబిందుపునొందె "కందోయి" యయ్యె "మిన్వడె" ననుచోటమిఁ

శబ్దము ప్రథమాంతము గాన దానినకారము ద్రుతము కానేరదు. షష్ఠీ తత్పురుషలోని షష్ఠి ద్వితీయాతుల్యయగునని యిట్టింగని విమర్శకులజ్ఞానము నెడవిచారమొందుచునే నేశంకించుకొని యతివ్యాప్తిని వారించెద "ఉ" తదంఘ్రియుంతేజ। నక్కట్టుపయిన్ ఘటించుచును గన్నులు చేరుచుకొంచుఁ జెక్కటన్" (శశా. 4 ఆ) ఇత్యాదులందు షష్ఠీతత్పురుష 'చనుకట్టు' శబ్దరూపాంతరమగు "చన్కట్టు" లోనిద్వితీయాంత 'చన్' శబ్ద నకారము "కన్దోయి" లోని కన్ శబ్ద నకారము వోలె ద్రుతము గాన నిటఁ గకారము సరళమేల కాలేదని ధీమంతులైన శంకింతురేని వినుండు. (1) గసడదవాస్స్యుః ప్రథమామ్రేడితాదితి సూత్రమున (ఆంధ్ర. చిం. సంధి) వాఁడుగొట్టె ఇత్యాదులందుఁ బ్రథమాంతము కంటెఁ బరములగు రూపములకుఁ గసడదవలు విధింపఁ బడియె. మరల "పరుషాణాం గసడదవాస్స్యుః పదాద్ద్వంద్వే" యను సూత్రాంతరమున, (ఆంధ్ర. చిం. సంధి) కూరగాయలు—ఇత్యాదిద్వంద్వములయందు గసడదవలు విధింపఁబడియె. కూరగాయలన్ ఇత్యాదిద్వితీయాంతముల యందు సైతము "ద్వంద్వః ప్రథమాంతానామేవ, నపరిస్మిశవిభక్త్యంతానామితి చాత్ర ద్వంద్వసూత్రస్థభాష్యసమ్మత శేఖరవచనమున ప్రథమాంతములకే ద్వంద్వముగాన నిటఁ బ్రత్యయలక్షణమునఁ బ్రథమాంతమగు కూరశబ్దముకంటెఁ బరమగుకాఁయశబ్దము గకారమునకు (1) గసడదవాస్స్యుః ఇతి మొదటిసూత్రముననే గసడదవలు వచ్చుచుండ, ద్వంద్వమున, బహువిధానము వ్యర్థమై, ప్రత్యయలక్షణప్రాప్తపదత్వకార్యము ప్రత్యాఖ్యాతిం జేసి పరపదసంబంధియే కావలెఁగాని పరపదాది కార్యము కాఁగూడదని జ్ఞాపకమగుచుండెడి. ఇటఁ "కూరగాయలు" అనుద్వంద్వమున గకారరూపకార్యము పరపద సంబంధిగాన స్వాంశమునఁ జారితార్థ్యము గలదు. "చన్కట్టు" అనుచోటఁ బరపదస్థమగు సరళకార్యము పూర్వోక్తజ్ఞాపకమున రానేరదు.

"కఁదోయి" యనుచోటనో ప్రత్యయలక్షణమున ద్వితీయాంతపదా కన్, పదము యొక్క బిందుకార్యము ప్రత్యాసత్తింజేసి యాముదేకాన రాఁజనును కాన సతివ్యాప్తి సవారితిమయ్యె. అందున రామచంద్రుని నగుమోముఁ దామరసిరుల్ గనుపండువుగా" (రా. పాం ౨ ఆ)—ఇత్యాదిప్రయోగములు శంకకు వార్తయే లేనందున సమంజసము లగుచుండె. "మిథ్యాదేక్" అనుచోట విమర్శకులు కళాభావహీన ప్రసరాంతత్వశంక విమర్శన కళాహీనాంతెలుపుచుండుఁ "మిక్" శబ్దము ప్రథమాంతముగానఁ గళయగుఁగదా! ఇంకను పీరి "కందోయి" ప్రక్రియాలక్షణము సంగ్రహముగ ఖండించెద. "కన్నుందోయి" నుండి కందోయి కాదు. ఇట సంయుక్తనువర్ణో కారమునకు హ్రస్వరళ్వమున లోపమగు ననుసూత్రమున (ప్రకీ, 16 సూ) బిందుపునడుమ నద్దుగాన దకారపరత్వములేక ఉకారలోపము కాదు ఇంతియ కాకపక్షమునఁ "గనుందోయి" కావలసివచ్చు. ఉకరనకారలోపములువచ్చినను, విమర్శకమతసమునఁ గళ శబ్దనకారము ద్రుతముగానందునను, బాల. సంధి 22 సూత్రమునను, "కఁదోయి" యిట్లవలక్షణరూపము గలదియగుకాన శాస్త్రిగారి వచనము శాస్త్రీయముకాదు ఇదచర్థాంశము.

బాల. సంజ్ఞ 12 సూ. వ్యాఖ్య,

"ద్వయపద్వాసద్వయేన్య యోరాత్మా,, యనుసూత్రమునను, "న్మమ్యాప్రహస్వశ్చేదేరమి,, యనసూత్రమునను, (హలం. పరి) తా, నా, నీ, ప్రకృతులమీఁద ద్వితీయైకవచనమైన అమ్ విభక్తికి "న్ను,, అనునది యాదేశమై ప్రకృతికి హ్రస్వము వచ్చి "తన్ను" నన్ను, నిన్ను", శబ్దములు ద్వితీయాంతములయ్యె "నీరమోముహాతా,, మను సూత్రముననైన (అజం. పరి) "రాముని" శబ్దములోని "ని, వర్ణమువోలె, తా, నా, నీ, శబ్దములు అమ్ విభక్తిస్థాపక "న్ను,, వర్ణకమును ద్వితీయావిభక్తి యనసకతీరదు. మఱియు, అస్యాకారలుక్చయుక్తస్య,, యనుసూత్రమున (అం.

హాలం. స) పాక్షికనలోపమువచ్చి, తను, నను, నిను, శబ్దములగు. ఇట్లుండ విమర్శకులు పైతన్ను ప్రభృతులు నకారపుఁబొల్లు దిగఁదీసి ప్రకృతులేయని పలుకఁ జొచ్చుచున్నారు. అక్కటా ప్రకృతిచే "తన్నే' మెఱుంగనిధీమన్మణి 'నిన్ను,' ను 'నన్ను,' ను నెఱుంగునా ఇవుడైన నట్టి ప్రాకృతజ్ఞానము పోఁద్రోలి ప్రకృతియని భ్రమయక పైశబ్దములలోని 'న్ను,' వర్ణము ద్వితీయావిభక్తిగాన విమర్శకులు స్వకీయ ప్రకృతిపోలె నయ్యది ద్రుతప్రకృతియని తెలిసికొని తే॥ గీ॥ తన్నునిన్నను పద్యములోని (అప్ప. 5. ఆ) కళాభ్రమ నివారణయత్నము కవిరభసహేతుకమని యెఱుంగుదురుగాక ఇది పంచమాంశము.

బాల సంజ్ఞ. 15 సూ. వ్యాఖ్య.

"దీర్ఘాక్షరము తర్వాతను నిండుసున్న శబ్దముయొక్క పుట్టుకలోనేయుండవలయును గాని వ్యాకరణముచేనిండుసున్న రానేరదు. అరసున్న శాస్త్రముచేత రావచ్చును. ఉ. "తాఁజెప్పె" వాఁడు......అని యిట్లు గుప్తార్థప్రకాశికలో వ్రాయఁబడి యున్నది. "తేంట్లు, గోంట్లు, వేఁటకాండ్రు" మొదలగు శబ్దములలోని నిండుసున్నలు వ్యాకరణము చేతనే వచ్చినవనియు నవిశబ్దముయొక్క పుట్టుకలోలేనే లేవనియు వేఱచెప్పనక్కఱలేదుగదా! ...ఇట్టివిషయములను జ్ఞప్తికిఁదెచ్చుకొనక "వ్యాకరణముచేతనిండుసున్న రానేరదు" అనిగుప్తార్థప్రకాశికాకారులు వ్రాయుట యెంతయు వింతగానున్నది"—ఇత్యాదికముగా విమర్శకులు వ్రాయుచున్నారు.—ప్రత్యుత్తరము;—అక్కఱమీఱిన యీవిమర్శకుల నుద్దారుతొక్కు పలుకులం బరిశీలింపఁగా నప్పకవీయాహోబలపండితీయములు వీరివాణినిమాత్రమే యంటినట్లు తోఁచెడింగాని వీరివాణినే సూత్రమును నంటినట్లు కనంబడదు కారణంబు విన్నవించెద. పరికింపుఁడు తే॥ నిడుదలగు నక్కరములపై నిలిచినట్టి॥ యర్ధబిందువులన్నియు న

రసిమాడ। ధరణిసిద్ధంబులైన సాధ్యంబులైన। ఖండములెకొని ప్రా..గా
ములో గా వ్రుసుమ్ము" (అప్ప. 2 ఆశ్వా)

"దీర్ఘాత్పరశ్చేత్ ఖండ ఏవనతుపూర్ణః" అనియహోబలపండితీ
యము "దీర్ఘాచ్ఛేత్ఖండ ఏవసజ్ఞేయః" అనుసూత్రవాఖ్య) ఇట్లు పైగ్రంథ
కర్తలు దీర్ఘముమీఁద సిద్ధసాధ్య ఖండబిందువులలో నేదమైనను ఖండ
ముగా నేయుండుఁగాని పూర్ణముగాదని చాటుచుండిరి. విమర్శకులమత
మున నప్పకవ్యాదులుగూడ, "తేఁటి, గోఁటు" లలోని యఱసున్న సె
ఱసున్నయై "తేంట్లు, గోంట్లు" అగునన్న సంగతిజ్ఞప్తియందుంచుకొనక
యేకదా! యిట్టి వ్రాతలు వ్రాసిరి. అట్టివారికే జ్ఞప్తిలేనపుడు గుప్తార్థ
ప్రకాశికాకర్తకుజ్ఞప్తి లేకుంట వింతయేకాదు విమర్శనకు లిట్టులోరులని
శాకరించుచుందము మెచ్చుజ్ఞానమున సర్వదాతనరు చుందురుగాక! శా
స్త్రులవారు పైవ్యాఖ్యాతల వాక్యములకు నర్థము తెలిసికొన్నచో, గు
ప్తార్థప్రకాశికా కర్తంగూర్చి యిట్టిశంకయే చేయకపోదురు. ఇదిబాలుర
కు సైతము శంకింపవలసినచోటుగాదు. "దీర్ఘాక్షరము తరువాత నిండుసు
న్న శబ్దముయొక్క పుట్టుకలోనే యుండవలయుఁగాని వాక్యకరణముచే
త నిండుసున్న రానేరదు" అనునీచోటఁ బ్రకరణసందర్భమున వ్యాకర
ణముచేత వైకల్పికముగ రానేరదని స్ఫురించును "హ్రస్వముమీఁద
ఖండబిందువునకుఁ బూర్ణబిందువు వైకల్పికముగనగును" అనునది దీని
పూర్వసూత్రముగాన నియ్యది వైకల్పిక ప్రకరణమని యెఱుంగునది.
"తేంట్లు, గోంట్లు, వేటకాండ్రు— ఇత్యాదులు . పూర్ణబిందువునకు ని
త్యస్థలములుగాని వైకల్పికస్థలములుగావు ఇట్టిసులభప్రకరణస్థలమేశంకసే
యుమన్యోనేని వర్ణనాతీత పాండిత్యవంతులకుఁ బైయప్పకవ్యహోబలపం
డితవాక్యము లింతకంటెను మిగుల శంకింపఁదగి యుండును. మఱియు.
బా. సంజ్ఞ. 14. సూత్రమున హ్రస్వముమీఁది యరసున్న నిండుసు
న్నవిధింపఁబడినందున దీర్ఘముమీఁది యరసున్నకు నిండుసున్న కున్న

స్న ప్రాప్తియేలేదు. అందున నప్రాప్తపూర్ణబిందునిషేధ మయుక్తము గాన లోకానుభవ సిద్ధార్థాను వాదకమగుదగిన 15 వ. సూత్ర మ పూర్వవిధిసూత్రముల (15. 7, అచ్చి. తేంట్లు) నెట్లు బాధింపఁజాలును? కాఁబట్టియిది యర్థమెఱుంగని యూవనాళకాండ ప్రశ్నము గాని వేఱొకటిగాదు. (షష్ఠాంశము)

స॥ పా॥ (సశేషము)

— —

గోదావరిపత్రిక

24—6—1919

(బాలవ్యాకరణ)

గుప్తార్థప్రకాశికా దుర్వ్యాఖ్యాన విదారణి.

(సమరాంగణ సార్వభౌమీయము)

పూర్వపత్రికానుబంధము.

బాల. సంజ్ఞ. 23 సూ. వ్యాఖ్య.

అటు తద్భవములని చెప్పుటచే కఱకంఠుఁడు, ప్రాణగొడ్డముం అనువానికి సామాసికగ్రామ్యత పోవునది. "ప్రాణగొడ్డము అనుపదమందు మఱేవిధమయిన గ్రామ్యతయు లేనందున నదిః యగ్రామ్యమనిరి. "కఱకంఠుఁడు" అనుశబ్దమునందున్ననో తద్భవకల్పనచే సామాసికగ్రామ్యత వారించినను, సందనాంధ్రవర్ణమగు ఠకారముండుటచే శబ్దానికి గ్రామ్యత వారింపలేదు...శబ్దరత్నాకర కోశమునందు జీవగఱ్ఱ కఱకంఠుఁడు" అనుశబ్దములయొద్ద 'అనింద్య' గ్రామ్యములనుటకు గాని అని వ్రాసియున్నాఁడు........"కఱకంఠుఁడు" మున్నగువానికితద్భవకల్పనచేగ్రామ్యత వారించినట్లు...గుప్తార్థప్రకాశికాకారు లభిప్రాయపడి......

ఇట్లువిమర్శకులేదేదో చాటు భారతము చదువుచుండిరి ప్రత్యుత్తరము కఱకంఠశబ్దము గ్రామ్యమా? లేక, శాస్త్రీయమా? యనువిషయమిటఁ జర్చింపఁ బడును "ద్విగుకర్మధారయా" వితిసూత్ర వివరణమునఁ (ఆం. చిం. హలం.) "కఱకంఠశబ్దోమిశ్ర బహువ్రీహిః" అనియు, "తత్ర సమాచ దేశ్యా" అను సూత్రవ్యాఖ్యను (అం. చిం. సఙ్ఞ.) గ్రామ్యాంతర్ద్విధాసాధు కఱకంఠముఖాహితాః" అను నథర్వణ కారికరీతినిగఱకంఠాదిశబ్దము లనింద్య గ్రామ్యములనియు నహోబలపండితీయమునఁ జెప్పఁబడియె. కఱ=నల్లనైన, కంఠుఁడు=కంఠముగలవాఁడని యన్యపదార్థ ప్రధానంబగు నీబహువ్రీహిపదము నీలకంఠశబ్దపర్యాయ (శివుఁడు) మని యథర్వణాదుల తాత్పర్యము. నీలార్థకమౌ తెలుంగు బాసలోని కఱశబ్దమునకును, గీర్వాణభాషలోని కంఠశబ్దమునకును, నన్యపదార్థ ప్రాధాన్యమున సాంస్కృతిక నీలకంఠశబ్దమునకుంబలె బహువ్రీహికలుగుట దుర్లభముగాన నియ్యది. గ్రామ్యమయ్యె. ఈయర్థమే (౨౭ సూ. ఉ) దీని నహోబలపండితుఁడు మిశ్ర బహువ్రీహియనేఁగాని యదియట్లగుట దుర్ఘటమని, ప్రౌఢవ్యాకరణమున స్పష్టపఱుపఁబడియె (చూ. సమా. ప) ఇట్లుమిశ్రబహువ్రీహిదుర్ఘటముగాన సాంస్కృతికములైన గరశబ్దకంఠశబ్దములకే బహువ్రీహియని యూహించి గరకంఠశబ్దభవముగఱకంఠుఁడనిప్రౌఢవ్యాకరణకర్తచేత గ్రామ్యత నివారింపఁబడినది. (చూ. సంజ్ఞ 9. సూ) గరశబ్దము గడ్వాదిభ్యః పరాసప్తమీ యనువార్తికస్థగడ్వాదులలోఁ బఠింపఁబడినచోఁ "గరకంఠః" అనుబహువ్రీహి గీర్వాణవ్యాకరణమున సాధ్యమగునని తద్భావము. కఱకంఠశబ్దము గ్రామ్యమైననున నింద్యమని యథర్వణాచార్యాదులు చెప్పఁగా, నాంధ్రగీర్వాణపదంబులతో మిశ్రబహువ్రీహియైనందున గ్రామ్యమైనదని తద్భావమును వివరించిన యహోబలపండితునే గొప్పదోషినిగా నెంచుచుఁ గఱకంఠశబ్దము గరకంఠశబ్దభవంబుగాన నియ్యది యశాస్త్రీయమైన మిశ్రబహువ్రీహి

గాదని ప్రాచీనవైయాకరణుల వాక్యమును బ్ర॥ సీతారామస్వామి శాస్త్రులవారికి సనామకులౌ సీతారామాచార్యులవారు త్రోసిరాజనిరి పూర్వోక్తరీతిని గ్రామ్యతాని వారణార్థము గరశబ్దము గడ్డాదులవంటిదియని యెంతో పూర్వులకు సాధ్యము గాని గష్టప్రయత్నమున జాతగట్టఁబడిన గరకంఠశబ్దమునుండి కఱకంఠశబ్దమును బుట్టించిన సీతారామాచార్యుల వారి మతమందే యిప్పుడును నీశబ్దము కరతములో రకారమున్నందున గ్రామ్యమైనచోనికను దాతాచార్యులవారి ముద్రణజనమునఁ దప్పినను వీఁపునఁ దప్పదన్న సామెతరీతిని సీతారామాచార్యులవారి మతము నను గ్రామ్యత్వముద్ర గడనశక్యంబుగానందులకుమిగుల విచారింపఁదగి యున్నది. కఱకంఠశబ్దము మిశ్రబహువ్రీహియైనందునఁ బ్రాచీనులమతమందు గ్రామ్యంబయ్యె. సీతారామాచార్యులవారి మతమందన్ననో విమర్శకులు చెప్పినచోనస్వనఁ "గరరము" లో నొత్తురకారము నొత్తుచూడుటచేసి గ్రామ్యమున్నన్ను. కావున నిదముచే యితియుమని ప్రశ్నచేయుచోఁ జెప్పవలెనన్నది. ఎంతో బ్రహ్మప్రయత్నముచేసి శాస్త్రీయమైన బహువ్రీహినుండి సంస్కరింపఁబడినను గఱకంఠశబ్దమును గ్రామ్యత్వము వెన్నంటితగులుట "కృత్వాపి సోమపానేతం నంబిత్వం నైవ ముంచతి" యను వచనరీతిని శాస్త్రప్రకారమున సోమయాజియైనను నంబిత్వము వెన్నాడినట్లుండినందున దీని దైన్యావస్థ కనికరింపఁదగియుండెడి. సామాసిక గ్రామ్యతయు, ఆసాంద్రవర్ణ రకారహేతుక గ్రామ్యతయు ప్రాచీనుల మిశ్రసమాసపక్షముననే యుండెననుట ప్రామాదికవచనము. అట్లయిన్యోనేని సిరి సంభుఁడనుమిశ్రసమాసముకూడ భకారమున గ్రామ్యముగావలసివచ్చును కావున గరకంఠభవకఱ కంఠశబ్దముకూడ "భక్తి తే పింగు వేన రోగశాంతి" రీతిన్యాయంబున రకారస్థితిని గ్రామ్యమయ్యెనేని, యథర్వణాదుల నంద అను టీకాని దీని శుద్ధినొందింతునని యెంతో విశ్వామిత్ర ప్రయత్నము

చేసిన సీతారామాచార్యులవారి మేలిపూన్కి యంతయు బూదింబోసిన వేలిమి యున్కిం జెందవలసియుండు. అందున, గరకంఠభవహా కటకంఠశబ్దము శాస్త్రీయమనవలయుంగాని గ్రామ్యంబనం గూడదు. శాస్త్రీయమైన సాంస్కృతికకంఠశబ్దములోని ఠ కార మనాంధ్రవర్ణముగాన శబ్దమంతయు గ్రామ్యంబయ్యెననుట గీర్వాణపాండిత్య మిళితమా తెలుంగుభాష, తెగులుబాసమై గంగలోం గలిసెననుట వంటిదియై హాస్యాస్పదమయ్యెడి. అంచయాన, అంచపదము—లోనైన శబ్దములు సాంస్కృతికములౌయాన, పదశబ్దములతో నుండినంత మాత్రమున గ్రామ్యంబులయ్యెనే? అర్థసంకర్యాదులంచేసి తమ సాంస్కృతికత్వమునెల్లం దెల్లమినేసి కొనుచున్న యానయాన పదశబ్దము లాంధ్రవర్ణయుక్తము లైనంత మాత్రమునం దద్భవములౌ తెలుంగులనుటకు నోరాదునే? అట్లయైనచో వనితాది సాంస్కృతికములు తెలుంగులన వలసియుండును. ఇంకను, సాంస్కృతిక యానాదిశబ్దములతో మిళితములౌ నంచయానాదిపదములు వైకృతములని నిఘంటువుల నెట్లు వ్రాయంబడియెనందు రేని యాలింపుండు. లోకములో, వనములోని యేకదేశము పుష్పించెనేని వనము పుష్పించెననియు గ్రామములోని యేకదేశమగు గృహము దగ్ధమగుచున్నచో గ్రామము దగ్ధమగుచున్నది యనియుం, గుంటికాలైనచోం గుంటిమనుష్యుండనియుం గ్రుడ్డికన్నైనచో గ్రుడ్డిమనుష్యుండనియు, నేకదేశవర్తిధర్మమును వైశిష్ట్యంబున వ్యవహరించుట గలదు కనుకనే, "ఏకదేశలోపఇతి" అనయవ క్రియాసముదాయే పివ్యపదిశ్యతే। యథాపటో దగ్ధఇతి॥ అవయవేహి పటాఖ్యో వయవీసమవేతఇతి తస్యాప్యసౌదాహః" అను ప్రత్యయస్యలుగితిసూత్రభాష్యస్థకైయటము సంగతమగుచున్నది కావున, అంచయాన, అంచపదము, కటకంఠుండు లోనగుపదముల యవయవములే తద్భవములైనను, నవయవిభూయతములౌ విశిష్టపదములు పూర్వోక్తలౌకిక శాస్త్రీయప్రమాణముల వైకృతములని వ్రా

యంబడిరెు. విమర్శకులు సీతారామాచార్యకృతశబ్దరత్నాకరమున నే కటకంఠశబ్దమునొద్ద గ్రామ్యతాచిహ్నమగు "గ్రా" వర్ణమేల లిఖింపబడినదని శంకింతురేని, యయ్యది స్వమతమునకు వ్యతిరిక్తమైనను బ్రాచీనులౌ నథర్వణాదుల మతరీతినట్లు సేయఁబడెనని యొప్పకతీరదు. గీర్వాణవ్యాకరణగ్రంథములయందును నవీనులు స్వమతవ్యతిరిక్తమగు ప్రాచీనమతమును దమగ్రంథములయం దామోదించినట్లు విలాసముగ వ్రాసిన వ్రాఁతలుగలవు. పరిభాషేందుశేఖరమునందు "నానుబంధకృతమనేకాల్త్వ" మనుపరిభాష వ్యాఖ్యలో "డాణల్విషయేతు సర్వాదేశత్వం వినా అనుబంధత్వస్యైవాభావేన అనుపూర్వ్యాత్సిద్ధ" మ్మనియు, ఏకదేశవికృతమనన్యవ" దితిపరిభాష యారంభమున "నను రామాపిత్యాదౌ వృద్ధౌ కృతాయాంకార్యకాలపక్షేకథంపదత్వం! ఉభయతఆశ్రయ ఆశ్రయణె అంతాదిపద్భావాభావాత్తనియు, బ్రాచీనమతమున వ్రాయఁబడియె. ఇత్యాదులు పెక్కులుగలవు. అట్లే శబ్ద. ర. లో నికటకంఠశబ్దమునొద్ద "గ్రా" వర్ణము ప్రాచీనమతమున వ్రాయఁబడినది. అథవా, అయ్యది ముద్రాప్రమాదాది హేతుకమని యెంచవలెను. ఈ నిఘంటువులో నట్టివి యచ్చటచ్చటఁగలవు మాఱు. చే. వి. ప్రతి. ఆ॥ అమరసైన్యములును దమయంతవర్తింపఁ నేరకునికి నాకు మాఱుమొగము గానొనర్పవలసెగాదె భార. ఉ. ౫. ఆ. ఇది మాఱుశబ్దమునకుదాహరణముగాఁదగదు శరము సం. వి. వ. అ.న. బాణము...ఇత్యాదులు ప్రమాదములోకానొకచోఁగలవు కానఁ బ్రకృతమునగా వర్ణము ప్రామాదికము. మఱియు "నకర్మధారయాన్మత్వర్థీయు" ఇతినిషేధ మనిత్యముగాన సాంస్కృతికమైన చతుర్దంతి శబ్దమునుండి "చౌదంతి" యనువైకృతశబ్దమయ్యెననియు చతుశ్శబ్దభవమగు చౌశబ్దముగాకతక్కినదంతిశబ్దము సాంస్కృతికపదమే యనియు "ద్విగుకర్మధారయా" వితి సూత్రమందలి (హాలం) యహోబలపండితీయమున స్పష్టపఱుపఁబడినది

అట్టి చౌదంతిశబ్దము వైకృతమని శబ్ద.ర. మునఁ వ్రాయఁబడినది. అశ్లేషాం
స్కృతిక కంఠశబ్దయుతపూర్వకంఠభవ అకంఠశబ్ద మహాబల పండి
తాదివ్యాఖ్యాతల మతమున వైకృతంబుగానఁ బ్రౌఢవ్యాకరణకర్త మ
తమునఁ గూడనయ్యది వైకృతమనక తీరదు. కాఁబట్టి గుప్తార్థప్రకాశికా
కారుల యగ్రామ్యతావాదము జగజ్జేగీయమానంబగుంగాత సుధీమణు
లారా! ఈజగంబున నెవ్వరైనఁగొంచెము విద్యాపరిశ్రమచేసి యెట్లో
నలుగురుఁ యోగమనుకొనినఁని యొనర్చిరేని కొందఱు బహుబద్ధ
లుబుసుపోకయీసున నిష్కారణ కలహంబునకుఁ గాల్ద్రివ్వఁబంచింప
యత్నింతురు. అట్లువ్యర్థాతలపడినందునఁ దమతలపడుఫలం బనుభవిం
పకపోరు. (1) ప్రథమాంశమున ళకారము వర్ణాంతరమనియు నలఘుల
కారముగాదనియు నర్థముసేసి యనర్థంబు తెచ్చుకొనిరి. (2) ద్వితీయాం
శమున శార్ఙ్గశబ్దములోని వర్ణంబులనే యెఱుంగకైరి. (3) తృతీయాం
శమున దంత్యతాలవ్యచజలకు శ్లేషమైత్రియొప్పునని హేయంబైన తమ
పండితార్థమును ప్రకటించుకొనిరి. (4) చతుర్థాంశమున నోరులను వం
చింతమన్నతమదుర్గ్రహప్రకృతిందక్క వేఱుద్రుతప్రకృతికము లెట్టివో యెఱుం
గకైరి (5) పంచమాంశమునఁ దన్ను, నిన్ను, నన్ను శబ్దములు ద్వితీయాం
తములన్న విభక్తిజ్ఞానములేక కళలని కలహింపఁగడంగిరి. (6) షష్ఠాంశ
మున వైకల్పిక ప్రకరణసందర్భము తెలియంజాలక "తేఁటి, గోఁటు" ల
యొద్దసున్నసూపి తమతెలివితేట గోఁటులు తెల్లము సేసికొనిరి. (7)
సప్తమాంశమున నేమి గ్రహచారమో కాని శబ్దరత్నాకరములోని
"గ్ర" చారముచూచి వైష్ణవాచార్యులగారి మతమునఁ "గంటకుఁ
డు" గ్రామ్యతపాలెయగునని కంఠశోషమారంభించిరి. ఇట్లు వీరివిమర్శ
నాంశములందుల శైలీభావంబున సప్తసంఖ్యకుఁ దగియున్నవి. విమర్శకు
లకు గ్రంథకర్తనుమించిన పాండిత్యముండవలె. ప్రకృతమున వీరుచాటు
ననుండి మ్రుగ్గులువెట్టఁ జాలుదురుగాని గుప్తార్థప్రకాశిక యర్థము సేసి

కొనకీర్తులుగారు. ఈవిమర్శనమాధాన గ్రంథముగూడ నర్థముసేసికొన లేరు. గంభీరశైలిగల యహోబలపండితీయాదులంగూర్చి వేఱచెప్పనేల? ఈవాక్యము సత్యమానన్న సమయమురాకపోదు మఱియుఁ గొందఱు తాతాచార్య శిఖామణు లమర్చి సిద్ధముసేసిన యధునాతన ప్రణీత గ్రంథముల దించుక వ్రేలువ్రేలాడవేసి సంస్కరించినట్లు ముద్రవేయుదమని కడగుడుంగాని, అట్టిరు స్వకీయముఖతీయ సరస్వతీక్షాలత్వాని ద్రాముద్రాభిరామత్వము మఱచుచుండి, సదాశివశంకరబుధ ప్రార్థనాదత్త స్వాభిప్రాయపత్రమందుఁ దమకలహాశన వ్రతమును, ప్రామాణికమాణిక్యత్వమును, తమయాధీభూతిని, దమయాశాంతతను, సందర్భశుద్ధిలేక ప్రశంసించుకొనుచు నాత్మస్తుతిపరేత్యాది బిరుదంబులకుం బిఱుదీయరని తలంచుచున్నాఁడను.

ఇది సప్తమాంశము.

ఇప్పటికి సర్వము సమాప్తము.

స॥ పా॥



వజ్రాయుధము—ఏప్రిల్ 1925—4సంచిక

దృష్టిసరిగాని వ్రాంతసంతుష్టియగునే?

శ్రీకగోళంబునందుఁ గవికి మూఢత్వదోషంబు సంక్రమించి పో వుచున్నదిగాన నిప్పుడు భూగోళంబునందును గవింమన్యులకు మూఢత్వ దోషము పోవుటకైయీక్రింది యుపన్యాసము వ్రాయఁబడుచున్నది. నసామివచనే ౫-౪-౫ సామిపర్యాయే ఉపపదే క్తాన్తాన్న కః సామికృ తమ్—అర్థకృతమ్ అనత్యన్తగతేరిహ ప్రకృత్యై వాభిదానాత్స్వార్థేణ కన్న ప్రాప్తః ఇదమేవ నిషేధసూత్ర మత్యస్వార్థిక మపికనం జ్ఞాపయతి” ఈసూత్రముచేత నసత్యన్తగతియందలికః ప్రత్యయమునకు నిషేధము చెప్పుటకు వలనుపడదు. సామికృతం ఇత్యాదులకంటె నసమాసమందు సామిపదముచేతనే యనత్యంతగతి తెలియఁబడుచున్నది. సమాసము క్తాన్తముగానందున కః ప్రత్యయముగాదు, “కృద్గ్రహణే గతికారక పూర్వస్యాపి గ్రహణమ్” అను పరిభాషచేత సామిపదముక్తాన్తము అ నుటకు వలనుపడదు. సామిశబ్దముగయుఁ గారకమును గానేరదు. కను కనే యీసూత్రముచేత స్వార్థికమైనకః ప్రత్యయము నిషేధింపఁబడు చున్నది. ఈనిషేధసూత్రమే స్వార్థికమైనకన్ ప్రత్యయము కలదని జ్ఞాపకమగుచున్నది. భాష్యమ్నసామివచనేసామివచనెప్రతిషేధానర్థక్యం ప్రకృత్యభిహితత్వాత్ ।సామివచనేప్రతిషేధోనర్థకః।కింకారణమ్। ప్రకృ త్యభిహితత్వాత్ ప్రకృత్యాభిహితః సోర్థ ఇతికృత్వాకన్న భవిష్యతి॥ అర్థము? సా మి ప ద ము చే ఁ గా ని దా ని ప ర్యా య ప ద ము చేఁగాని నిషేధముకూడదు. ఆయర్థము ప్రకృతిచేతనేఁ సామిఅర్థము చెప్పఁబడినందున కన్ప్రత్యయముకానేరదు.

కైయటః (ప్రదీపః) నసామివచన ఇతి ప్రతిషేధేన స్వార్థికః క న్న స్తీతిజ్ఞాప్యతే॥ నవాసామికృతాదిభ్యో నత్యన్తగతౌ క్తాదిత్యస్యాన త్యన్తగతే ర్ద్యోతనాత్॥ సమాసేభ్యస్తు క్తాన్తత్వాభావాచ్చ కృద్గ్రహణే

గతికారక పూర్వస్యాపి గ్రహణ మితి వచనాత్ సామిశబ్దస్య గతికార కత్వా భావాత్। తస్మాత్ సార్థికస్యైవాసౌకనోనిషేధః స్వార్థికం కనం జ్ఞాపయతి॥' నసామివచనే, యనునిషేధముచేత స్వార్థికం బగుకన్ ప్రత్యయము గలదని జ్ఞాపితమగుచున్నది. సామికృతాదిశబ్దములకంటె న సమాసమందున ననత్యన్తగతియందు కన్ ప్రత్యమునకు ప్రాప్తిలేదు. ఆ సమాసమందు సామివచనముచేతనే అన్యత్యన్తగతి తెలియఁబడుచున్నది. కాననసమాసమందుకన్ ప్రత్యయమునకుప్రాప్తిలేదు సామిశబ్దముగతికారకములలో, నేదియుఁ గానందున, కృద్గ్రహణేగతికారకపూర్వస్యాపి గ్రహణమ్, అనుపరిభాషచేత సమాసమందు ప్రాప్తిలేదు. (కాన్తము కానందున) అందునస్వార్థకమైనకన్ ప్రత్యయమునకే నిషేధమనియువ స్వార్థికమైనకన్ప్రత్యయము గలదనియు జ్ఞాపిత మగుచున్నది. (కైయట చనార్థము) కైయటోపాధ్యాయులవారు వివరించినట్లు స్వార్థికమైనకన్ ప్రత్యయము కలదు గనుకనే కం కావున . నియతాత్మజగత్పావనుధర స్వరూపుబ్రాహ్మణుఁబడయంగా నలయు వాఁడు సంతతి గావించు విచిత్రవీర్యకక్షేత్రములన్॥—భార-ఆది-౮ ఆశ్వా ౧౦౫ పద్యము.

ఇచ్చట స్వార్థమందుఁ గన్ ప్రత్యయముగాన విచిత్రవీర్యశబ్దమున కెంతయర్థమో విచిత్రవీర్యకశబ్దంబునకును నంతే యర్థము స్వార్థమందు గన్ ప్రత్యయము లేనియెడ విచిత్రవీర్యకశబ్దము యుక్తము గాఁ జేరదు. సీ॥ విశ్వకర్మనికూఁతు విశదలావణ్యాసముజ్జ్వలఁ జేకొని మూరిఁబోయి- హరివంశ—ఉ-౮ఆశ్వా—అనులక్ష్యంబును జూపి, విశ్వకర్ముఁడు అను రూపంబుగలదని తద్గ్రంథకర్తగారు నుడివిరి. అదిమూలసూత్రవిరుద్ధంబగుటచే నంగీకరింపఁబడదు. కాని విశ్వకర్మకుకూఁతు, అని సవరించిన చో గణభంగంబు గలుగక, స్వార్థికకన్ ప్రత్యయంబుచే విచిత్రవీర్యకశబ్దంబు వోలె సలక్షణంబుగనే యుండునని యెఱుంగునది. స॥పా॥

వ్యాకరణ విశేషాంశములు

మహారాజశ్రీ శశిలేఖాపత్రికాధిపతిగారి సమ్ముఖంబునకు

1 పత్రికాదిశబ్దద్వైతాద్వైతవిచారణ 5-1-1900

అయ్యా!

ఇంతకుఁ గొంత కాలమునకుమున్ను „పత్రికా" శబ్దము దామ్నీశసయు యుజస్తుతుదసిసిచమిహపతదశనహః కరణే యనుపాణినీయ సూత్రంబునను „సర్వధాతుభ్యఃష్ట్రన్॥ యనిన యుణాది సూత్రంబునను ధాతుప్రత్యయ తకారమేళన వశంబున తానుద్విత కారకంబనియు దానిం దెలియ నేరక కొందఱు ప్రాచీనులు తన ద్వైత సిద్ధికి భంగంబు గలిగించుచున్నారనియు, ఏకతకారంబుతోఁ దనకు సిద్ధించిన పరుష భావంబు చాలక ద్విగుణీకృత పరుషత్వంబునకై పోరాడెనట. దీనిం జూచి „పడిపోవునది. యనియర్థమిచ్చునట్టి „పత్త్రము" వంటి లఘు పదార్థము ప్రతిమయే, లేచి తన ద్వైతసిద్ధాంతమునకై డీకొనుచుండఁగాఁ బున్నామనరకంబువలనఁ గాపాడునన్న పుణ్యార్థమిచ్చునట్టి పుత్త్ర శబ్దము మొదలైనవి గూడఁ దమతక్కువయేమియని కాఁబోలు తకారంబుల దొంతరకై యెంతో కంఠశోషమారంభించెనటఁ. ఈవృత్తాంతము చిరం॥ మాసోదరుండగు కల్లూరి రామమూర్తివలనను మాప్రియ శిష్యుండగు సుంకరి రంగయ్యవలనను, ప్రస్తావనావశంబున నాకర్ణించితిమి ఇట్టిశబ్దంబులు ఏకతకారంబులనియే శాస్త్రసమ్మతి సహితంబుగాఁ మా యభిప్రాయము ప్రకటింతుము గాని ద్వైతవాదులు (రెండుతకారములు తలదియని వాదించువారు) ఈవక్ష్యమాణసదృశస్థలంబులలో నెట్లు గ్రంథసమన్వయంబు గావించుకొని తమసిద్ధాంతమును స్థిరపఱచు కొందురో వినఁగోరెదము

మాఘకావ్యచతుర్థసర్గము షష్ఠశ్లోకము.

శ్లో॥ ఛాయాంనిజస్త్రీచటులాలసానాం మదేనకించిచ్చటులాలసానాం కుర్వాణముత్పింజలజాతపత్త్రైః విహంగమానాం జలజాతపత్త్రైః

ఈశ్లోకమున 3వ పాదంబులో "ఉత్పింజలజాతపత్త్రైః" అన్నచో, ఉత్పింజలజాత=మిక్కిలి యెత్తినవియైన, పత్త్రైః=దళములుగలవి, యనియర్థము. 4వ పాదములో "జలజాతపత్త్రైః" అన్నచో, జలజ=పద్మములనెడు ఆతపత్త్రైః=గొడుగులచే ననియర్థము. ఈశ్లోకములో యమకాలంకారము మల్లినాథసూరిచే వ్యాఖ్యానంబునలిఖింపఁబడెను. మూడవ పాదములో ద్వైతవాదుల మతానుసారంబున, జాత + పత్త్రైః" అని, దళార్థకంబగు పత్త్రిశబ్దములో, తకారద్వయముకలదు. నాల్గవ పాదములో, "జలజ + ఆతప + త్ర" అనుచో, ఆతపాత్ + త్రాయతే=ఆతపత్రిం (ఎండవలన రక్షించునది) అనివ్యుత్పన్నమైన యీశబ్దములో "త్ర" అనునది, త్రైఙ్ పాలనే అనుధాతువువలన నైనదిగాన, ఆతపత్రిశబ్దంబున నంతర్భూతంబగు "పత్ర" అనుదానిలో, ఏకతకారంబుగలదు. ఇట్లు మూడవ పాదములో "పత్త్రి" శబ్దము రెండుతవర్ణంబులతో నీపత్రికాదులుగానుండును చతుర్థపాదాంతమున"పత్ర"అనుశబ్ద స్వరూపము, ఈ త్రకారము, ఏకతకారముతో వర్తిల్లును. యమకాలంకార లక్షణము నెమో "శ్లో॥ ఆవర్త్యతేఽర్థభేదేన। సస్వరావ్యంజనావళిః। యదాతదాస్యాద్యమకం। బహుధాద్యంతమధ్యగమ్।" అని యొకగ్రంథమందును, శ్లో॥ యమకంపౌనరుక్త్యంతు। స్వరవ్యంజనయుగ్మయోః। అని యింకొక యలంకార గ్రంథమందును వ్రాయఁబడెను మొదటవచ్చిన యచ్చులును, హల్లులును అర్థభేదముతోఁ దిరిగి వచ్చుటయే యమకంబనియు, అచ్చులును,హల్లులను మొదట నుచ్చరించిన వర్ణములనే, యింకొక మారుచ్చరించుట యమకాలంకారమనియు, రెండు శ్లోకంబులకుం గలిపియంబుగా ఫలితార్థము. ఇట్టి లక్షణంబునంబట్టి ద్వైతవాదులమతంబున,

మూడవపాదంబున "పత్త్రి" శబ్దంబులో రెండుతకారంబులు సంభవించి నాల్గవ పాదంబున "పత్ర" అనుదానిలో రెండుతవర్ణంబులును పునరుక్తిగా సంభవిల్లనందున యమకాలంకారంబు తమకెట్టులుసిద్ధించె? మఱియు నిచ్చట వ్రాయవలసిన విశేషముండెనేని,శంకించుకొని శ్లో॥ "నామూలంలిఖ్యతేకించి, న్నానపేక్షితముచ్యతే" అనిన స్వకృతనియమము ననుసరించి ప్రమాణము కనుఁగొచి వ్యాఖ్యానముసేయక మల్లినాథసూరి వర్యుండేల యురకుండె? "నానపేక్షితముచ్యతే" అన్నట్లు స్వల్ప విషయమని వ్రాయలేదందురేని, పత్రికలలో ముష్టియుద్ధంబుల పర్యంతము పురికొల్పిన యీాద్వైతాభిమానము (రెండుతకారముల సంబంధమైన యభిమానము) స్వల్పమెట్టు లయ్యె. ఒకపక్షంబున నిట్టి భవిష్యత్ ముష్టి యుద్ధంబులు, పుష్టియుద్ధంబులు గావనియే యాసూరిగారూరకుండిరేమో! పెద్దలాలోచింతురుగాక!! యనిదిక్ప్రదర్శనముసేసి యిప్పటికింతటితో విరమించుచున్నారము.

——— క॥ వేంటరామశాస్త్రి

మహారాజశ్రీ శశిలేఖాపత్రికాధిపతిగారి సమ్ముఖకంబునకు—

(2) సుమనోల్లాసశబ్దసంజీవని 23—1—1900

అయ్యా?

సుమనోల్లాసశబ్దంబు, అసాధువనియు, సుమన ఉల్లాసమనియే యుండవలయుననియు, ఆస్థానపండితులగు చెల్లూరి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రిలుగారు మొదలగు వారిని, తాదృశ శబ్ద పక్షావలంబన రూపదోషంబున నుల్లుంఠన పూర్వకంబుగాఁ దపింపఁజేయుచు 1899 సం॥ డిశెంబరు 24 తేదీని చెన్నపట్టణంబున నుదయించిన సూత్యాలోకము నాదుకనుంగవకుఁ దన తేజంబుమ్రాఁకి మిఱుమిట్లు

గొలుపుచున్నది. అంతటి గొప్పయాస్థానపండితులకే గెడలకందక పాం డిత్యసరసులచే నగాధంబగు చెన్నపట్టణంబుతోఁ జిన్నపట్టణంబగు రాజనరేంద్రపురంబెట్టులు పోరాడఁజాలెడుగాని యయినను, మహారా జశ్రీనిడమర్తిజలదుర్గాప్రసాదరాయ మంత్రిపురుషోత్తమాధిక్రియమాణ పురాణవిద్యాపాఠశాల గీర్వాణభాషాధ్యాపకత్వంబు వహించిన బ్ర హ్మనయినందున సుమనోల్లాస శబ్దంబునకుఁ బ్రాణంబుఁబోసి సుమన స్సోల్లాసంబొనర్పఁగాఁ నుద్యమించుచున్న నాయీయుపన్యాసంబును నిగ్గుదేలుటకై భవదీయ నిష్కళంక శశిలేఖాముఖంబున వన్నెబెట్టఁగాఁ గోరుచున్నాఁడను.

సుమనసాముల్లాస ఇతివృత్తౌ ఉల్లాస శబ్దపూర్వవర్తి సుమన శ్శబ్దసకారస్య రుత్వేయత్వే పాక్షికేలోపే సుమన ఉల్లాస ఏవేతిస్యాన్నతు సుమనోల్లాస యితి యథోక్తవాదినాం వివాదః యత్తు సుమనోల్లాస శబ్ద సాధూకరణార్థం చెట్లూరి వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రిభిర్భావా ర్థకఘఞర్థేక విధానమితి శాస్త్రబలాత్ మనధాతోః కప్రత్యయే మనశబ్దో నిష్పన్న ఇత్యేకః పక్షశ్చ మనధాతోరు పరిక్విప్ ప్రత్యయే మక్ ఇతి ప్రాప్తౌ అర్శఆదిభ్యోచ్ ఇత్యచ్ ప్రత్యయే మనశబ్దో నిష్పన్న ఇత్య న్యః పక్షశ్చ ద్వావుక్తావపి త్వ్యపోద్ధత్య దండెగుంట సూర్యనారాయణ శబ్దశాసితారః ఘఞర్థేకవిధానమితి నాత్ర ప్రవర్తతే। తస్య ఘఞ్ శాస్త్రాప వాదత్వాత్। మనధాతోర్ఘఞ్ ప్రవృత్తేః గర్వోభిమానోహంకారో మానశ్చిత్తసమున్నతిః ఇత్యాదికోశదర్శనాత్ ప్రస్తః విఘ్నః ఇత్యాది స్థలేషు యత్ర ఘఞ్ న విధీయతే తత్రైవ తస్య ప్రవృత్తేశ్చేతి ప్రథమః పక్ష ఖండనంచ పక్షాంతరేపి మనశబ్ద ఏవన సిధ్యతే మనధాతోరు పరిక్విప్ ప్రత్యయే క్విపః కిత్త్వాదను నాసికలోపే తుగాగమే మత్ ఇత్యేవస్యాత్ నతు మక్ ఇతి తస్మాన్మత్వర్థీయ ప్రత్యయే మత ఇత్యేవస్యాత్ మానశబ్దస

స్వరూపమేవన ఘటేతేతిద్వితీయ పక్షఖండనంచాపి న్యాసిరే తదపిచింత్య
ప్రాయమేవ॥

తథాహి ఘఞర్థేకవిధానమిత్యత్ర ఘఞర్థకః బహవోఘఞర్థా
స్సంతి పదరుజేతిస్పృస్థిరే ఇత్యాదిషు కర్తరిఘఞ్ భావేఇతి సూత్రేణ
భావార్థేఘఞ్ హలశ్చేతి సూత్రేణహలంతసామాన్యత యావిహిత
స్యఘఞః కరణాధికరణ యోరిత్యధికారేణ కరణాదికరణార్థ యోరయం
ఘఞ్ కిమేతేసర్వేపి స్వీక్రియంతే ఉతఅన్యతమ ఇతిచేత్ అత్రవార్తికే
అధికరణార్థక క ప్రత్యయాంత ప్రస్థవిఘ్నోదాహరణ
ప్రదర్శనపర భాష్యప్రామాణ్యాత్. హలశ్చేతి సూత్రీయఘఞర్థాకర
ణాధికరణే ఏవగృహ్యేతే। ఉక్తంచైతద్వార్తికస్థ శబ్దేందుశేఖరే "ప్రస్థవి
ఘ్నయోరధికరణేకః। ప్రతిష్ఠంతేఽస్మిన్ ధాన్యానీతి ప్రస్థః విఘ్నంతిత
స్మిన్ మనాంసీతి విఘ్నఇతి భాష్యోక్తేరితి"॥ నచభాష్యోదాహరణవ
శాత్ అధికరణార్థే ఏవకః నకరణార్థే ఇతివాచ్యం॥ హలశ్చేతి సూత్రీ
యఘఞర్థయోర్ద్వయోర్మధ్యే "సన్నియోగశిష్టానాం సహైవప్రవృ
త్తిః సహైవానివృత్తిః" రితి పరిభాషయాఽన్యతరస్య కరణార్థస్య నివృ
త్త్యసంభవాత్. కరణాధికరణార్థక కప్రత్యయస్యాప్రాప్తేరేవ "విఘా
త" ఇతిభావార్థక ఘఞంతసిద్ధిః। భవద్రీత్యా "యత్రఘఞ్ నవిధీయతే
తత్రైవతస్య ప్రవృత్తి" రితినియమేతు విఘాత ఇత్యత్రఘఞ్ ప్రవృత్త్యా
విఘ్నఇతి కాంతరూపం నసిధ్యేత్ ఇతి మూలోచ్ఛేద ఏవస్యాత్. అర్థభే
దాంగీకారేతు బాధ్యబాధక భావాభావేన రూపద్వయంసిధ్యతి. తథా
చ యథాధికరణార్థేన్య పస్పృష్టార్థంతేః విఘ్నఇతికః। భావార్థేవి
ఘాతఇతి ఘఞ్చ। భిన్నార్థవిషయత్వాత్పర స్పరాబాధేనలోకే దృశ్యే
తే। తథా "ఆత్మామనసా సంయుజ్యతే మన ఇంద్రియేణ ఇంద్రియమర్థే
నేతి న్యాయాత్ మనసోఽప్యంత రింద్రియతయా పదార్థనివేదనేపి కరణ
త్వేన సుఖాద్యుపలబ్ధి సాధనత్వేనచ "మన్యతేనే నేతిమన" ఇతి లింగా

భట్టోజిటీకాయాం దర్శనేన చ కర్త్రర్థే "మన" ఇతి కప్రత్యయాంతస్య। భావార్థే "మానశ్చిత్త సమున్నతిరితి ఘఞంతస్య చ ప్రయోగే బాధో నాస్త్యేవ। విఘ్నవిఘాతశబ్దవత్ భిన్నార్థవిషయత్వాత్॥ తస్మాత్ మానశ్చిత్త సమున్నతిరితి" కోశే ఘఞంత మానశబ్దదర్శనేన "మన ఇతి కప్రత్యయాంతస్య బాధ ఇతి యో హేతుః స హేత్వాభాస ఏవ. న సద్ధేతురితి ప్రథమపక్షఖండనానుపపత్తిః॥

2 మన్యతేర్మనుతేర్వా ఉపరికిత్త్వాదను నాసికలోపే తుకి అర్శ ఆద్యచి మత ఇత్యేవ స్యాదితి ద్వితీయపక్ష ఖండనమప్యసంగతమేవ। నలోపవిధాయకసూత్రాభావాత్। నహి అనిదితామితి లోపః। తస్యోపధానకారవిషయత్వాత్॥ న చానుదాత్తోపదేశేతి। తస్య ఝలాదికిత్ జిద్విషయత్వాత్। న చ ధాతోః క్విపి కృదంతత్వాత్ ప్రాతిపదికత్వే సాహాల్ జ్యాదిలోపే "నలోపః ప్రాతిపదికే"తి లోపే తుగితి వాచ్యం। తుకి కర్తత్వేన లోపస్సుప్ స్వరేతి నలోపస్యాసిద్ధత్వాత్। అన్యథా వృత్రహభ్యామిత్యాదావపి తుగాపత్తిః। అత ఏవ కృతి తుగ్ గ్రహణం చరితార్థం। వృత్రహభ్యామిత్యాదౌ పదత్వనిమిత్తకత్వేపి నలోపస్య బహిరంగత్వాభావాత్। భ్యామః పదసంజ్ఞానిమిత్తత్వేపి నలోపస్య తన్నిమిత్తకత్వాభావాదిత్యాది పరిభాషేందుశేఖరగ్రంథశ్చాంతరంగ పరిభాషాస్వనుగచ్ఛతే। తస్మాన్మన్ ఇత్యేవ స్యాదితి రూపప్రదర్శనమప్యనిదర్శనమేవ।

3 యత్త్వేవం విపరీతదాముహేన మన్యతేర్మనుతేర్వా ప్రత్యయో న భవత్యేవ। ఘఞర్థ ఇతి వార్త్తికే "స్థాస్నా పాహా వివ్యధియు ద్ధ్యర్థ"మితి భాష్యే పరిగణితత్వాత్। నిరూపితం చాత్ర వార్త్తికే శబ్దేందుశేఖరే। తథా చ పూర్వోక్త పరిగణితధాతుష్వభావాత్ మనధాతోర్ఘఞర్థే కవిధానమేవ న సంభవతీతి ప్రథమపక్షఖండనం॥ యత్తు మనధాతోః క్విపి అర్శ ఆద్యచి మన ఇతి రూపమితి। ద్వితీయః పక్షస్సోప్యపలాపవత్। క్వాపరతః "అనునాసికస్య క్విఝలోః" ఇతి సూత్రేణ ఉపధాదీర్ఘే అచి "మాన" ఇతి

రూపసిద్ధేః। అతఏవ "సశ్ఛన్యప్రశా" నితిశామ్యతేః క్విపిదీర్ఘే మోనో ధాతోరితినకారే "అప్రశా" నితిచ। నామధాతుప్రక్రియాయామాచార క్విపిదీర్ఘేరాజేవాచరతి రాజానతీతి దీక్షితోదాహరణంచ సంగచ్ఛతే। కించధాతోః క్విబంతసుబంతత్వానంతరం అశ్వఆద్యాకృతి గణపాఠోప్య గతికగతికః అతఏవ వ్యాకరణశాస్త్రమభినివిశమానో మురారిః కవిరాజః శ్లో॥కుర్యుశ్శస్త్రకథామమీయది మనోర్వాంశేమనుష్యాంకురాః స్యాచ్ఛేత్ బ్రహ్మగణోయమాకృతి గణస్తత్రేష్యతే చేద్భవాన్॥"ఇతి ఆకృతి గణోక్తి నిందనద్వారాపరశురామకర్తృకోపమేయభూతశతానందనిందనం సాధయతీతి ద్వితీయపక్షఖండనం।

4 నను బ్రహ్మన్, "సుమనోల్లాసశబ్దసంజీవనీ"తి నామమధురాం భవదీయోపన్యాసకీర్తికాం దృష్ట్వాచిరాన్మనోరథారోహణం కుర్మహే ఇత్యుత్సాహసమ్ముఖినా నామస్మాకం పూర్వస్మాదపిఫలవిఘాతో దృఢతరమభూదహోకథం భవానుపన్యాసేన "సుమనోల్లాసం" సంజీవయతీతి చేత్ సావహితం శృణుత। యథాసుత మాత్మనఇచ్ఛతీత్యర్థే, శుష్కమాత్మన ఇచ్ఛతీత్యర్థేచ కర్మవాచకసుత శుష్కశబ్దాభ్యాంక్యచి సుతీయతేః శుష్కీయతేశ్చకర్తరిక్విప్। తథాసుమనా ఇవాచరతీత్యర్థే కర్తృవాచకసుమనశ్శబ్దాత్ "కర్తుః క్యఙ్ సలోపశ్చే"తి "ఓజసోప్సరసోనిత్యమితరేషాం విభాషయే"తి చాభ్యాంక్యఙిపాక్షికేచ సలోపేకృతేసిష్పన్నాత్ సుమనాయతేః కర్తరిక్విప్ క్యజంతస్థలే అల్లోపయలోపానంతరం "సుతీః, శుష్కీ"రితి వయథా ఈకారాంతౌ ఏవంసుమనాయతేః క్విపి అతోలోపే "వేరపృక్తలోపాద్వలిలోపః పూర్వవిప్రతిషేధేనే"తి యలోపే విజంతక్విబంతాన్యతరవిశ్వపాశబ్దవత్ ఆకారాంతస్సుమనాశబ్దోభవతి। క్యఙిసకారస్యలుప్తత్వాత్। నహియలోపేకర్తవ్యే అల్లోపస్యస్థానివత్వమితివాచ్యం। యలోపేస్థానివత్వనిషేధాత్। ఏవంచసుమనాముల్లాసః సుమనోల్లాసఇతి షష్ఠీతత్పురుషేరూపం నిర్బాధం। పండితాయమానా

నాంసంతోషజనక ఇత్యర్థః। నను ఈదృశప్రయోగోదాహరణస్య కౌము
ద్యామప్రదర్శితత్వాదప్రమాణమేవాస్తు। అస్మాకంతు క్యజంతప్రకృతిక క్వి
బంతంసుతీ, శుష్కీత్యాదేః ప్రయుక్తత్వాత్ విశ్వసనీయమితి చేన్న।
సకలప్రక్రియాసామ్యేన క్యజంతోదాహరణస్యైవ క్యజంతస్యాప్యుపలక్ష
ణత్వేన నిరపేక్షత్వాత్। సర్వప్రయోగాకరత్వేన కౌముద్యాశ్శరణీకర
ణాసంభవాచ్చ। యతో "హ్రస్వనద్యాపోనుడితి" సూత్రభాష్యరీత్యా
హాలంతేభ్య ఆచారక్విపోఽనభిధానే పినిష్ప్రిమాణా రాజానతి, ఇదామతి
త్యాదయః ప్రయోగాః ప్రదర్శితానామ ధాతు ప్రక్రియాయాం।
అథోచ్యతే భవదీయక్య జంతసాధితశ్శబ్దః ప్రబంధ ప్రసిద్ధోనేతి త్వర్హి
యుష్మాకంక్య జంతేష్వపి సమానమేతత్ యదికవేరీదృశగూఢ సౌశబ్ద్యవివ
క్షాయాముత్సాహో జంజన్యతే కో నిరాకరం నిరాకుర్యాత్ యథాపురీ
మవస్కందేతి క్రియాసముచ్చయేలోడర్థ భ్రమదాయినోలిడర్థక గూఢ
ప్రయోగానుదాజహారమాఘః గమికర్మీకృతనైకనీవృతేతి కావ్యకల్ప
నాయాం శాబ్దబోధక్రమమనుససార శ్రీహర్షః నను క్యజ్ ప్రత్యయే
బాధమియానభినివేశః కుతస్తవేతి చేత్ చరమావయవావినా సరూ
పయోః క్యజ్క్య చోరుభయోర్మధ్యే కాదివర్ణపరిపాటి మనుసృత్య
ప్రథమోపస్థిత జకారమూర్ధాభిషిక్తక్యజ్ ప్రత్యయే ప్రథమాతిక్రమణం
కృత్వాజ వర్ణాపేక్షయా అంతేవాసీయశ్చకారః తాదృశాంత్యవర్ణఘటి
తక్యచ్ ప్రత్యయే భవతామపి కోయం మహామోహః అథోచ్యతే అ
స్మాకంక్యచ్ ప్రత్యయచ వర్ణోన తిరస్కర్తవ్యః యఏవప్రకృతిసంబంధ
దశాయాం "చిత" ఇతి శాస్త్రవిధినా పరార్థం వినియుజ్యమానః ప్రత్యయ
మేవోదాత్తమహిమానం కరోతీతి ఏవంతర్హి ఆస్మాకీనః క్యజ్ ప్రత్యయః
స్వయమేవప్రకృతేర పేక్షాం వినా పరబ్రహ్మవత్ పూర్వాంపరమపి ప్రత్య
యస్వరేణ సతిశిష్టస్వరేణచ జిదుపదేశ శక్త్యైవ శాత్ పర మప్యనుదాత్తీకృ
త్యస్వీయ మోదాత్తవిభవేన నిత్యోన్నత్యం కదాపిన జహాతీత్యహో మ

హార్త్తారతమ్యముభయోరిత్యలమప్రస్తుత ప్రశంసయా యద్వా కావ్య ప్రసిద్ధపద్ధతి మనలంబ్యైవసుమనోల్లాస శబ్దేనాంతత్వేన సుమనః పదం ఛింద్మః సుమనసాం=విదుషాం "అల్లా=అంబా" ఆస్తే=నివసతి యత్ర గ్రంథేససుమనోల్లాస ఇతిగ్రంథసంజ్ఞా పరత్వేన రామశబ్దవత్ అధికరణార్థేహాలశ్చేతిఘఞ్ కరణాధి కరణయోరితి బాధకమపిల్యుటం నివర్త్య బహుళకాందధి కరణార్థే హాలశ్చేతిఘఞ్ విదుషాంజ రోరిత్యుత్వేగుణే పూర్వరూపే మనోభిరామ శబ్దవత్ సుమనశ్శబ్దాల్లాశయోః సంధిః అంబార్థ వాచకశ్చ అల్లాశబ్దః అజంత స్త్రీలింగ ప్రకరణే అంబార్థ నద్యోర్హ్రస్వ ఇతిసూత్రోదాహరణ నిరూపణావసరే దీక్షితైరేవకౌముద్యాంన్య రూప్యతేతి ద్రష్టవ్యం విద్వజ్జననీని వాసస్థానమిత్యర్థః విద్వజ్జననీచ సరస్వతీతి రూపాత్ ననుసులభతయాసరస్వతీనివాస ఇత్యేవ నామధేయకర్తవ్యే విద్వజ్జననీనివాస ఇత్యర్థక సుమనోల్లాస శబ్దః కుతో గ్రంథ పరతయా నిర్దిష్టఇతిచేత్ విద్వాన్మాతురస్మిన్ గ్రంథే న్యుపితత్వేన సర్వైః పండితైరాదర్తవ్యోయం గ్రంథఇతిధ్వననార్థం వాచ్యార్థ ప్రధానాత్ ధ్వన్యర్థ ప్రధానశబ్దపవోత్తమ ఇత్యాలంకారిక సమయమత్వాదనాయాసేన సర్వైంరమణీయమిత్యా నందితవ్యం ఏవంచ సమర్థితేన సుమనోల్లాస గ్రంథనామ్నా సాకం శ్రీకుమారాభ్యుకయ వ్యాఖ్యాతా వః॥ శ్రీ। వేంకట సుబ్బయార్యోవిరాజ్జే పఘూచంద్రార్కాం విద్వల్లోకముపతిష్ఠతాం యద్వస్మిన్ యః విషయె కశ్చిత్ప్రతివాదీ పుస్ఫురిషతి నోప్యస్మభ్యంతిష్ఠ తామిత్యుపసంహారామః ఇమావత్ర పక్షద్వయేపి సంగ్రహశ్లోకౌ। శ్లో॥ కర్తుఃక్యజితిసూత్రతోద్య సుమనశ్శబ్దాత్ క్యజంమఃస్మహే తస్మాత్కర్తరికుర్మహేక్విమతోలోపోయలోపః క్రమాత్ లుప్తత్వాత్ క్యజిపూర్వసస్య సుమనోల్లాపోసరీనృత్యతే సమ్యక్సప్త విభక్తిష్వో విజయతేసా విశ్వపాణిబ్దవత్॥

శ్లో॥ యద్వాయత్రసంస్వాతి సుమనసామల్లాస్త ఇత్యూహాత్తో

విద్వాన్గ్రాంధికసంజ్ఞయా౽ధికరణేషుజ్ప్రత్యయాన్న్య స్యతాం।ఆసేదూర్ధ్వమితి ప్రసాధితమిదం రూపం ద్విధాహేబుధాః। సాంతత్వాంసనమేతుసాంతసుమన శ్శబ్దే౽స్తి చేదాగ్రహః॥

రాజనరేంద్ర పురాంతర్గ్రామి కోటిలింగక్షేత్రనివాసి

ది 5—1—1900 }
రాజనరేంద్రవరం } కల్లూరి వెంకటరామశాస్త్రి

'సుమనోల్లాసశబ్ద మసాధువే'యనుట యసాధువే.

9—3—1900

1900 ఫిబ్రవరి 25 తేదీని ముద్రితమైన సూర్యాలోకములో సన్మార్గబోధి నీవ్యాసము, ఈనటిలో సుమనశ్శ బ్దోల్లాస శబ్దంబుల సంధి సూత్రములనుగూర్చి కొన్ని పత్రికలు పాడినపాటయే పాడుచున్నవి. ఇందువింతయేదియులేదు గాన విస్తరించి వ్రాయవలసిన యవసరంబుకనుపడదు. మఱియు వేంకటగిరి సంస్థానపండితులగు సుబ్రహ్మణ్యశాస్త్రిలవారిచే సుమనోల్లాస శబ్దసాధుత్వ విషయమై యుపన్యసింపఁబడిన రెండు పక్షంబులలో, క్లిష్టకల్పనారూపంబగు మనధాతువుపై అర్శఆదం ప్రత్యయము చేయగా 'మన అగునన్న రెండవ పక్షంబు నీసన్మార్గబోధిని లిఖించిచూపి అర్శాదిగణము ఆకృతిగణ మయ్యును దానియందు ఈధాతువును జేర్చుటకు ప్రమాణము వలయునుగదా! అని యసంగర్భము వక్కాణించుచున్నది. అర్శఆద్యాకృతి గణంబులో నీధాతువుచేర్పఁబడ లేదన్న మాట యెంతనిజము? ఆగణంబులో ధాతువులు చేర్పఁబడునా. అర్శఆదులలోఁ బఠింపఁబడిన 'అర్శస్' 'ఉరస్' తుంద ఇత్యాది శబ్దంబులెన్నియు సన్మార్గబోధినీ మతంబున ధాతువులే కాబోలు. ఇవి ధాతువులే నైన చోఁ గుమ్మరివామి

లో దొరకిన సన్నియు నిత్తడి చెంబు లేయగును. నాల్గవ యధ్యాయంబులో మొదటి సూత్రంబగు 'జ్యాప్ప్రాతి పదికాత్' అనిన సూత్రంబు పంచమాధ్యాయాంతము, అధికారమని కౌముదీ శబ్దాధికారమందుఁ జెప్పఁబడినది. 'అర్శ ఆది భ్యోచ్' అనుసూత్రంబో' అయిదవ యధ్యాయములో రెండవపాదములోనిది. కానసీ సూత్రంబులోనికి, ప్రాతిపదిక శబ్దంబు అధికారబుగాని ధాత్వధి కారంబులేదు. అందువలన నీగణంబులో నీధాతువు చేర్పఁబడ లేదన్నమాట యసందర్భ ప్రలాపప్రాయంబు 'ఈ యచ్ప్రత్యయమును బాధించి ఔణాదికమగు 'అస్ ప్రత్యయము వచ్చును' అని యాసన్మార్గబోధినియే సుబ్రహ్మణ్యశాస్త్రులవారి వాదమునందు రెండవ యసందర్భము చూపినది, ఇదియు మిక్కిలి లోకవిరుద్ధమే. మనధాతువుకంటె కృత్ప్రత్యయంబగు, క్విప్పరాగా దీనిపైన నచ్ప్రత్యయమును రానీక బాధించి, తిరిగి కృత్ప్రత్యయంబగు, అస్ప్రత్యయమే వచ్చునా? కాచు, చూచు, మొదలగుధాతువులపై, కృత్తురాఁగా కాపు చూపు, అయిన పిమ్మట నీశబ్దంబులకుఁ గాని యిట్టి యేశబ్దంబులకైనం గాని కృదంతముపై నింకొక కృత్తువచ్చుట గలదా? కృదంతము మీద తద్ధితవర్ణకంబుపుట్టి కాపరి, చూపరి, ఇత్యాదిరూపంబు లేర్పడునుగాని యొక ధాతువుపై 'రుబ్బురోలు కాకి యెత్తుకొనిపోయె' నన్నట్టులు రెండుకృత్తులుపుట్టుట కనియు వినియునులేదు. అపుడు మొదటికృత్తు ఏయర్థమందు వచ్చును? రెండవ కృత్తు కేమి యర్థము? మొదటిది చెప్పిన యర్థమే రెండవదియుఁ జెప్పునా పునరుక్తి దోషంబుసంభవించును. భిన్నార్థమును జెప్పునా. "అన్యోన్య విరుద్ధార్థంబులచే నర్థశూన్యంబగును, కావున, కృదంతముపై కృత్తేపుట్టిన మొదలం జెవులపిల్లి కేగాక యాపిల్లి చెవులపైఁ గూడఁ గొమ్ములు మొలచును. మఱియు నిచ్చట 'అసుక్' ప్రత్యయ మనవలెను గాని 'అక్,' అనుగ్రాహకము, ఇతి యమకాక యీ పత్రికామతంబున మనధాతువుకం

జ్ఞు, క్షిప్వపుట్టి జౌణాదికంబగు అసున్ వచ్చినయెడ అనునాసికన్యాక్వి ఝలోః క్ఙ్ఖితి అని దీర్ఘంబు రాఁగా మానః, మానసీ, మానాంసి అనిన విరుద్ధరూపంబు లేర్పడి మనశ్శబ్ద మనవలసిన చోట మానశ్శబ్దమనుట విధియై 'గండస్యోపరిపిటకా సంవృత్తా' అన్నట్లు రెండవయనర్థంబు సంభవిల్లును మఱియు సుమన ఉల్లాసమనియే భాష్యకారులు ప్రయోగించిరిగాన సుమనోల్లాసమనఁ గూడదని యాక్షేపించు నీపత్రిక, 'అర్శఆది గణ' మనుటకు మాఱుగా, అర్శాది గణమనిపలునూఱు సంధిఁజేసిపలుకుచున్నది అట్టిశబ్దమును దిద్దుకొనక పిచండిల పాండిత్యప్రచండంబగు సూర్యాలోక పత్రికగూడ ముద్రించుకొన్నది. అర్శశ్శబ్దముకూడ సుమనశ్శబ్దమువలెనే సకారాంతముగాన సంధియెట్టులు గూడును? అర్శాది గణమని భాష్యకారులు సవర్ణలోపంబుగా భాష్యంబులోఁ బలికిరో? అర్శశ్శబ్దము కడనేల యీపక్షపాతము. హా! తెలిసినది. అర్శశ్శబ్దముంగాంచఁగానే అరిసెలపిండిపంటజ్ఞప్తికివచ్చి నోరూరితేపికిలోభించిభాష్యకారులీ శబ్దముగూర్చి సంధిచేసికొనిరి. సుమనోల్లాసశబ్దంబు పచ్చివెలగ కాయవలె గొంతుకంబడి కంఠము బిగియంబట్టఁగా సుమన ఉల్లాసమని బహుకష్టంబుగానుచ్చరించి దురహంకారముతో నీరెండు శబ్దంబులను గలియకుండ శిక్షగా నెడఁబాపిరి. భాష్యకారుల యంతటివారికేయంత దురహంకారమున్నప్పుడు పత్రికాధిపతులకు వేఱేచెప్పనేల. వారేసూత్రభాష్యంబులో నవిరని శంకింతురో? ఈ పాణినీయ సూత్రంబుల భాష్యంబులోఁ గాదు. సుమనోల్లాసశబ్దంబు గుదిరిపోయెనుగదాయని యేమియుందోఁచక క్రిందికిం మీఁదికింబన్ను కొన్ని సూత్రంబుల భాష్యంబులోఁ బలికిరి. ఓపండితేంద్రులారా. సకలవిఘ్నంబుల నయుక్తంబయి తెలుఁగు భాషలోనే యుంటింపఁబడిన యీ కుట్టివాంత వ్యాసంబును గగనంబు దొరకినట్లు భావించి ముద్రించుకొన్న సూర్యాలోకమును జూచితిరిగదా! ఇఁకేమిస్మరించెదరు? కొన్ని దివసంబుల క్రిందట నొకా

నొక పండితునిచే సాధింపఁబడి, యాచార్థక క్విప్ ప్రత్యయాంతం బగు సుమనశ్శబ్దంబుపై, క్విజంతంబైన యాకారాంత సుతీ శుష్కీ- శబ్దంబులకుంబలె, క్విప్పుచేయఁగా సిద్ధంబగు నాకారాంత సుమనశ్శబ్దమును, ఉల్లాసశబ్దంబుతో సంధించి, పండితులవలె నాచరించువారి కుల్లాసకరమని యొక పక్షంబును, 'సుమనః + అల్లా + అసః—అని సంధివిభజించి అల్లా శబ్దమంబార్థకంబుగాక, పండితుల తల్లికి నివా సంబైనదని యింకొక పక్షంబును 1900 సం జనవరి 23 తేదీని పొడిచిన శశిలేఖోదయంబు ననుభవించి యభినందింతురుగాక లేకచేతనైనచో నిందింతురుగాక;

మఱియు 1900 సం ఫిబ్రవరి 18 దివసంబున నచ్చుపడిన సూర్యాలోకంబు, కాళహస్తిమాహాత్మ్య శోధనసమయంబున పత్ర, ఛత్ర, క్షత్ర మొదలగు శబ్దంబులకుఁ దకారద్విత్వంబు లుంచుచు 'సర్వత్ర శాకల్యస్య' అనుసూత్రంబు నీద్విత్వ లోపంబునకుగతియని కొందఱువాదించుచున్నారనియు, దేశమెల్లను నిరక్షరమయినప్పుడా వాదము తగుననియు, నిరక్షరమై మునిఁగి పోవుచున్న జగంబును సాక్షరంబుజేయుచున్నది ఆ సూ త్రం బు న ద్వి త్వ లో పం బు ను చె ప్పు చు న్న వాదంబును, ద్విత్వముండవలెనన్న వాదంబును హాస్యాస్పదంబుగాబింబ ప్రతిబింబభావంబునకు యోగ్యంబులేకాని, ఈవఙలో సుమనోల్లాసశబ్దంబునకుఁ బ్రాణంబులోయు బ్రహ్మలవతరించినట్లు, అజాగళ స్తనాయమానంబైన యీతకారప్రపంచంబును శాస్త్రశుద్ధదృష్టిచే లయింపఁజేయు నగ్రగులును నావిర్భవింపఁ గలారాదరుగాక!

ఇట్లు విన్నవించు
ధటా సూర్యప్రదర్శి.

—):o:(—

23—9—1912

4 సూక్తిబ్రహ్మణ్యసారసాక్షి.



ఏకశబ్దంబు మొదలు నవాంతసంఖ్యాపదంబులకు సమాస
సాధుత్వసమర్థనము.

కల్లూరి వేంకటరామశాస్త్రి సమర్పిత స్వాభిప్రాయము

శ్రీవేదమూర్తులయిన బ్రహ్మశ్రీ జంధ్యాల గౌరీనాథశాస్త్రిలవారి
సమ్ముఖమునకు.

గీ॥ త్రిపథగయా ప్రపతంజలి! కైయట నాగేశపండితోక్తిరసైః।
వాచాశ్లేషివ్యాస। సూక్తిబ్రహ్మణ్యసారసాక్ష్యాఖ్యః॥

శ్లో॥ శ్రుతవిశ్రుత జంధ్యాల। శ్రీగౌరీనాథశాస్త్రి వర్యకృతం।
ఏకాదినవాంతాంక। ద్వంద్వాదినిషేధమండనం జీయాత్॥

పావనపురుషాగ్రణీ!! పండితగేయచూడామణీ? పారితోషికంబు గాఁ దయపంపిన యేకాదినవాంతాంకద్వంద్వాది నిషేధనిర్ణయంబనెడి పుస్తకంబును సవిస్తరంబుగా సావధానమనస్కుండనై చదువఁగాంచితిని. ఈకోశంబున సిద్ధాంతపక్షంబున నిరూపింపఁబడినసమర్థులు పండితమౌళులకు మూర్ధాభిషిక్తయుక్తులుగా స్ఫురింపక మానవు. పూర్వపక్షులెవ్వరో విశేషించి పేర్కొనఁబడమింజేసి వారినామధేయరూపధేయంబులు నా మానసంబునకు గోచరంబులు గాకున్నయవి. పూర్వపక్షులు దుర్ధర పూర్వపక్షంబులనుకొన్న నారాయణాస్త్రంబులు వారిమొదల బారాయణమాత్రఫలకంబులే కావున పారాయణాస్త్రంబులని చెప్పనొప్పును గాని నారాయణాస్త్రంబు లెంతమాత్రమును గానేరవు. అదియట్లుండఁగా నాయభిప్రాయంబును వినఁగోరుచున్నాఁడను.

1 ఏకద్విత్రిచతుష్క్రమేణ గణనామేషామివాన్తం యుతామ్

ఇత్యాద్యనర్ఘరాఘవ ప్రిముఖగ్రంథంబులందు “ఏకద్వి” ఇత్యాదిస్థలం బులసూ॥ త్యదాదీని సర్వైర్నిత్యం॥ అనుసూత్రంబున నేకశేషంబెందుకు రాలేదని 37పుటలో పూర్వపక్షులు శంకించుటం గాంచితి.

వారి తాత్పర్యంబిట్లని తోఁచెడిని.

పూర్వోక్తములయిన ప్రయోగంబులలోని త్రిశబ్దాదులు త్యదా దిభిన్నంబులు గాన నయ్యవి త్యదాద్యంతర్గతములై ద్విశబ్దాదులతోఁ జార్థంబున మిళితంబులైనపుడు, ‘సచ, దేవదత్తశ్చతౌ॥ ఇత్యాదులందుఁ ద్యదాద్యంతర్గతంబైన తచ్ఛబ్దంబుమాత్రము శేషించి యాశబ్దంబుమీఁ ద నున్నద్వివచనంబుచేత దేవదత్తశబ్దార్థంబును సహితము దెలిపినట్లు ప్రికృతంబునంగూడఁ బైప్రయోగములలోని ‘ఏక’ శబ్దముగాని ‘ద్వి’శబ్ద ముగాని శేషించి తమమీఁదను బహువచనప్రత్యయంబును బొంది లో పింపఁతగియున్న త్రిశబ్దాదులయర్థంబును నేల నుడువఁజాలవనినప్రశ్నా ర్థంబు కరతలామలకంబుగా స్పష్టపడుచున్నయది. మఱియు “ఏకద్వి” శబ్దంబులు చార్థంబున మిళితంబులైనచో, సూ॥ త్యదాదీనాం మిథస్స హోక్తౌయత్పరం తచ్ఛిష్యతే॥ అనుశాస్త్రంబున ద్విశబ్దంబుమాత్రమె శే షించి లోపింపవలసియుండిన యేకశబ్దార్థంబు నేలబోధింపనేరదనియు రెండవప్రశ్నార్థంబుప్రకాశించుచున్నయది. ఈ రెండుపూర్వపక్షంబులకును నీవక్ష్యమాణంబైన త్యదాదిసూత్రస్థ శేఖరంబే సమాధానంబు సమంజ సంబుగాఁ దెలుపుచున్నయది॥ త్యదాద్యంతర్గతయోరపి, ఏకద్వ్యోర్నైక శేషో నభిధానాత్ ధ్వనితంచేదం సరూపసూత్రభాష్యే, ద్వంద్వోష్యే తయోర్నః। ఏకాదినవాంతానాంద్వంద్వా భావస్యచార్థేఇతిసూత్రశేషే భాష్యేధ్వనితత్వాత్ ఏవంచ ఏకద్వికరణేహేతూ మహాపాతకపంచకేత్య ణావన్మన్యతేకోఽపి। “సాపూయః పంచకారయుక్” ఇతి నైషధపద్యే ఏక ద్వికరణే ఇత్యసాధ్వేవ॥ పైనింజెప్పిన సూత్రశేఖరంబుననాగేశపండితులు సరూపసూత్రభాష్యధ్వనివలనను, చార్థేసూత్రభాష్యధ్వనివలనను, ఏక

ద్విప్రభృతు లయినయంకంబులకుఁ గ్రమంబుగా నేకశేషంబునుద్వంద్వ
సమాసంబును “ప్రయుక్తానామన్వాఖ్యానాత్” అనుభాష్యతాత్పర్యము
వలన లోకప్రయోగ ప్రసిద్ధంబులుగావని స్థిరపఱచు చున్నారు. 1 సరూ
పసూత్రభాష్యధ్వని స్పష్టపడఁగా నీక్రిందను స్థాలీపులాకన్యాయంబుగాఁ
గొంచెము వ్రాసి కనఁబఱుపఁబడును. ఏకద్వ్యాదిశబ్దంబులకు నేకశేషం
బెందుకురాదని శంకించుకొని “సంఖ్యాయా అసంప్రత్యయాదన్యపదార్థ
త్వాచ్చానేక శేషః। సంఖ్యాయా అర్థాసంప్రత్యయాదేకశేషోనభవి
ష్యతి, నహ్యేకావిత్యనేనార్థోగమ్యతే। అన్యపదార్థత్వాచ్చసంఖ్యాయా
ఏకశేషోనభవిష్యతి” అని భాష్యము “ఏకశ్చ, ఏకౌ” అనియేకశేషం
బుచేసినచో నట్టి ద్వివచనాంతమయిన యేకశబ్దంబు, లోకప్రయోగప్ర
సిద్ధంజేసి యసహాయులనెడియప్రకృతార్థంబిచ్చునుగాని యిద్దఱనిన సం
ఖ్యార్థమెంత మాత్రంబును బోధింపఁజాలదనియు, ఇద్దఱనినయర్థంబు ని
స్సందేహంబుగా బోధించుటకు ద్విశబ్దంబే కంకణంబుగట్టుకొని జాగరూ
కంబగుచున్నదియనియుఁ బూర్వోక్తభాష్యతాత్పర్యము. అనఁగాఁ బ్ర
కృతియైన యేకశబ్దం బేకత్వసంఖ్యను దెలుపుచుండఁగా నట్టిప్రకృత్యర్థం
బునకు ననువాదకంబయిన యేకవచనంబే యేకశబ్దంబుపయి వచ్చుట
న్యాయంబుగానఁ బదార్థద్వయంబునుబోధించుచుఁ బ్రకృత్యర్థవిరుద్ధంబ
యిన ద్వివచన ప్రత్యయంబురాదని భాష్యతాత్పర్యము. ఇట్లె నాలుగ
సనయర్థమును ధారాళముగాఁ దెలుపునట్టి చతుర్శబ్దంబు చాకచక్యం
బుతో నివ్వటిల్లఁగా, చతుర్శబ్దార్థమునందు “ద్వౌచ, ద్వౌచ”యని
యేకశేషంబు గలిగించి ప్రకృత్యర్థంబైన ద్విత్వంబునకు విరుద్ధంబయిన
బహువచనప్రత్యయమ్మొంచినచో నట్టి ద్విశబ్దంబు, ఏకశేషంబెందుకురా
దని యడిగినవారలకు, సార్థకత్వంబును గలిగింపక యనర్థప్రదమగునని
యు, భాష్యమం దుద్ఘోషింపఁ బడినది. పైనింజెప్పినకారణంబులవలనవే
దశాంతశబ్దంబులవఱకు నున్నయంకంబులకు నేకశేషంబుగలుగ నేరదు.

కాని యిట్టి దుర్బలంబైన పక్షంబులం గైకొని మొత్తో గగనంబుగా నెంచుకొనుచు సంచరించువారికి వేయాకరు పరిక్షాశలు సాహాయ్యపడనందున నేకాకిత్వంబు సంఘటిల్లి, యేకశేషత్వంబు రాకపోదని నమ్ముచున్నాఁడను.

2. చార్థేసూత్రభాష్యధ్వనియుంగూడ నెట్టులున్నదో కొంచెము విన్నవించుచున్నాఁడను చార్థంబులలో నొకయర్థంబైన సమాహారంబునందు ద్వంద్వప్రకరణమ్మున భాష్యంబులోనిట్లు శంకాసమాధానంబులు వ్రాయఁబడియున్నవి. "ఏకాదశద్వాదశేతికోయం సమాసః॥ ఏకాదీనాందశాదిభిర్ద్వంద్వః। ఏకాదీనాందశాదిభిర్ద్వంద్వ ఇతిచేత్ వింశత్యాదిషు వచనంప్రాప్నోతి।ఏకవింశతిఃద్వావింశతిః" అని చెప్పి "తస్యైకవచనంతదానపుంసకలింగంప్రాప్నోతి। లింగమశిష్యంలోకాశ్రయత్వాల్లింగస్య" అనియుపసంహరింపఁబడినది. పూర్వోక్తభాష్యంబున సమాహారప్రకరణంబులో నేకాదశద్వాదశశబ్దంబులెట్లు సాధువులనిశంకించుకొనుటంబట్టి దశశబ్దంబుకంటెఁ గ్రిందనున్న యేకాదినవాంతసంఖ్యలకునఖండసంఖ్యార్థమందు సమాహారద్వంద్వంబునిషిద్ధంబని ధ్వనించుచున్నది। నవాంతసంఖ్యలలోనే యట్టిసమాహారద్వంద్వంబుండెనేని "ప్రథమాతిక్రమణేకారణాభావాత్" అనున్యాయంబునకు వ్యతిరేకముగా నేకద్వ్యాద్యులనుమీఱి యేకాదశద్వాదశాది సంఖ్యాశబ్దపర్యంతానుధావనంబేల భాష్యకారులుచేసిరి? గావున నవాంతసంఖ్యలలో నొండొంటికి నఖండసంఖ్యార్థమందు సమాహారద్వంద్వంబులేదన్న భాష్యతాత్పర్యంబు నిశ్చితమగుచున్నది. అందులకుఁ గారణంబేమనఁగా "సంఖ్యాయా అల్పీయస్త్వాద్యాదన్య పదార్థత్వాచ్చానేకశేషః అని యేకద్వ్యాదిశబ్దంబులకు నేకశేషవృత్తిని నిషేధించుటలోఁ జెప్పిన సరూపసూత్రభాష్యస్థయుక్తులే యీసమాహారద్వంద్వనిషేధంబునందును హేతువులగుచున్నవియనినా బుద్ధికిదోఁచెడిని.। ఏకాదిశబ్దంబులకు నేకశేషవృత్తిఁ చెప్పి యాశబ్దంబులపైఁ

ప్రకృత్యర్థవిరుద్ధంబగుద్వివచనాదులుంచినను ద్విశబ్దాదులవలన నట్టిద్విత్వా ద్యర్థసంఖ్యలు ఝటితిస్ఫురించినట్లు స్ఫురింపక "ఏకౌ, ఇత్యాదులవలన, ననహా యులన్న యప్రకృతార్థం బెట్లుతోచునో; యట్లే ప్రాకృతంబునందు నే కద్వ్యాదులకు సమాహారద్వంద్వంబు రచించినను, త్రిత్వాద్యఖండసం ఖ్యలను స్పష్టంబుగాఁ జెప్పుటకుఁ బ్రసిద్ధంబులైన త్రిశబ్దాదులు జాగరూ కంబులగుచుండ, నేకద్వ్యాదులకు నొనరించిన సమాహారద్వంద్వంబుల వలనఁ ద్రిత్వాద్యఖండార్థసంప్రత్యయంబు కలుగనేరక తాదృశసమాహార ద్వంద్వఘటకములైనను, నేకద్వ్యాదిశబ్దంబులు వేర్వేఱుగాఁ దమతమ యర్థంబులమాత్రమును బోధించుటలో వినియోగించినందున స్వాభిధాశ క్తి విగమింపఁగా, నన్యోన్యసాహిత్య విశిష్టసంఖ్యాబోధను (సంకలితార్థ ప్రతీతిని) స్ఫురింపఁజేయంజాలవని భాష్యతాత్పర్యము. త్రిత్వాదిసంఖ్యార్థ బోధకంబగు ననన్యసాధారణంబైన స్వార్థప్రత్యయము వహించి రూఢంబు లై విభజనాసహంబుగాఁ ద్రిశబ్దాదులు జగద్గీయమానయశంబులై బద్ధ విల్లుచుండఁగా, నట్టివాని ముందట నెంతో కష్టకష్టకొని సమాహారాది ద్వంద్వంబుల నొందివచ్చినను నేకద్వ్యాది శబ్దంబులు తమలోఁ బ్రత్యేక ముగా నొకదానికిని లేనట్టి పరకీయశక్తిని నన్యోన్యసాహాయ్యంబునఁ ద మకుఁ దెచ్చిపెట్టుకొని లోకంబులో వ్యవహరించుటకు జంకి సిగ్గుపడుం గాని, యట్టి సమాసంబులలో నున్న యయ్యవే, వేర్వేఱుగా జన్మప్రభృ తిఁ దమకు జగదీదితంబైన స్వశక్తిని విడనాడక స్వార్థంబులు భిన్నభి న్నంబుగా వెల్లడించుకొనుటలో నేమిప్రతిబంధము గలదు? కాఁబట్టి యేకాదశాదిశబ్దంబులకు దక్షిణ దక్షిణనవాంగసంఖ్యలకు సమాహా రంబు చెప్పినను, నఖండ సంఖ్యార్థబోధము (విరక్తనయనసంఖ్యాప్రతీతి) శబ్దశక్తి స్వభావంబునంజేసి కలుగనేరదని భాష్యతాత్పర్యమునియమంబు సజాతీయవిషయంబున నొప్పుచునుగాన నేసమాహారాదిద్వంద్వంబులలో నేకాదిసంఖ్యలు దశాదిసంఖ్యలతో సమసించినపుడు సంకలితసంఖ్యార్థబో

ర్థంబు నిచ్చునో, ఆసమాహారాదిద్వంద్వంబులలోనే యేకాదినవాంత
సంఖ్యలు సమసించినపుడు సంకలితార్థంబు నీయఁజాలవని సంకలిత సం
ఖ్యార్థంబుతత్రత్యభాష్యప్రకరణంబునంబట్టి నియమింపఁబడుచున్నది. కాని
ద్వంద్వంబు నియమింపఁబడదు. సమాహారద్వంద్వంబులో ద్రవ్యంబులు
విశేషణంబులును, సాహిత్యము ప్రధానమనియు, ఇతరేతరద్వంద్వంబు
లో సాహిత్యము విశేషణము ద్రవ్యంబులు ప్రధానములుననియు, శా
స్త్రమర్యాదననుసరించి యేకద్వ్యాదిశబ్దంబులకు సమాహారద్వంద్వంబు
చెప్పినచో సాహిత్యప్రాధాన్యమునంజేసి సంకలితసంఖ్యా ప్రతీతి తప్పక
స్ఫురించుననియుఁ. గాన నట్టి స్థలంబులందు నితరేతరద్వంద్వంబే రచిం
పవలయుననియు నట్టి సంకలిత సంఖ్యాప్రతీతికొఱకే "ఏకాదశ, ఏకవిం
శతి" ఇత్యాదులందు సమాహారద్వంద్వంబు చెప్పిన భాష్యసారస్యము
ధ్వనించుచున్నదియనియుఁ జెప్పుటకు నవసరంబు కానిపింపదు. ఏకాద
శాదిశబ్దంబులతో నితరేతరద్వంద్వంబు సేయఁగా నిత్యబహువచనాంత
దశశబ్దాంతసమాసంబులలో బాధ లేకున్నను "ఏకవింశతిః" "ద్వావింశతిః"
ఇత్యాదులందు నితరేతర ద్వంద్వంబువలన సమాసంబులో ఏకవింశతీ
అని ద్వివచనాపత్తి కలుగునను కారణంబుననే సమాహారద్వంద్వంబు
రచింపఁబడినదికాని సంకలనార్థప్రతీతికై కాదు. కావుననే చార్థేసూత్ర
భాష్యంబున నిట్లు వ్రాయఁబడినది. "ఏకాకినాందశాదిభిర్ద్వంద్వ ఇతిచే
ద్వింశత్యాదిషు వచనప్రసంగ ఇతి; నైషదోషః. సర్వోహిద్వంద్వో విభా
షైకవద్భవతి, తదాత్రహ్యేకవచనం తథానపుంకలింగంప్రాప్నోతి,
లింగమశిష్యం లోకాశ్రయత్వాల్లింగస్య" అని యుపసంహరింపఁబడి
నది. పైనిఁజూపఁబడిన చార్థేసూత్రభాష్యములో నేకవింశత్యాదులందు
ద్వివచనాదులువచ్చి రూపమందు దోషంబు గలుగుననియు, కావున స
మాహారద్వంద్వంబు రచింపఁబడెనేని లింగము లోకాశ్రయమయినందు
న నపుంసకలింగముగాక స్త్రీలింగమె యుండవచ్చుననియుఁ భాష్యంబు

నఁ జెప్పఁబడినదిగాని సంకలితార్థప్రతీతి కలుగ నేరదనియాపత్తి యీయఁ బడలేదు. సమాహారద్వంద్వరచనవలన ముఖ్యంబుగా సంకలితసంఖ్యా బోధమే తోఁచునిడ నట్టిదోషోద్ఘాటనంబు సేయక యట్టి సమాసంబుల నితరేతరద్వంద్వంబు నొప్పుకొనుచు వచనంబునం జేసి దోషము వచ్చున ని యెట్లు రూపనిష్పత్తిదోషంబు మాత్రమే చూపఁబడినది? కాన, ఏకాదశశబ్దము మొదలుకొని అష్టాదశశబ్దంబువఱకు రూపనిష్పత్తి దోషంబు లేనందున సమాహారేతరేతరద్వంద్వంబులలో నేదియైనను జేయవచ్చుననియు, సంకలితార్థబోధంబు "ప్రయుక్తానామన్వాఖ్యానాత్" అనున్యాయంబున శబ్దశక్తి స్వభావంబుననే కలుగుననియు, భాష్యకైయటుల తాత్పర్యంబు చార్థేసూత్రమునొద్దఁ గరతలామలకంబుగాఁ గానవచ్చుచున్నది. అందుననే ద్వ్యష్టనసూత్రశేఖరమున "ద్వావింశతిరితి, సమాహారద్వంద్వే స్త్రీత్వం లోకాత్, ఇతరేతరయోగస్తు న. తత్సూత్రభాష్యే ఏవమధ్వనితానభిధానాత్" అని యేకవింశతిద్వావింశత్యాదులయందు నితరేతరయోగంబునకు ననభిధానమని చెప్పుచు నట్టి శబ్దంబులకు సంకలితార్థబోధంబు శబ్దశక్తి స్వభావంబునఁ గలుగునని యభిప్రాయపడి "వస్తుతః సంఖ్యాంతరాణి నిరస్తావయవాన్యేవైకవింశత్యాదీని" అనితుట్టతుదను లిఖింపఁబడినది. కాఁబట్టి యేకద్వ్యాది శబ్దంబులకు సంకలితసంఖ్యార్థమందు సమాహారేతరేతరద్వంద్వంబులకు ననభిధానంబుగాని భిన్నార్థప్రతీతియం దట్టిసమాసంబులు ఘంటాపథంబుగా నొప్పుచుండునని తోఁచుచున్నది. కాన సమహారస్థలంబున సంకలితార్థకల్పనంబు సరసంబుగాఁ గానిపింపదు. మఱియు సిద్ధాంతకౌముదిలోనే ద్వ్యష్టనసూత్రమునొద్ద "ద్వౌచ, దశచ" అని సంకలితసంఖ్యార్థమందు నితరేతరద్వంద్వవిగ్రహంబు రచించి చూపఁబడినను, శేఖరకారులెత్తుకొని సంకలితార్థమం దితరేతరయోగంబుగూడదని యాక్షేపింపలేదు. సమాహారద్వంద్వస్థలంబున సంకలితార్థంబు తోఁచుననన్నచో "ఛత్రోపాన

హం ధరతి, శమీాద్రుపదం ప్రాప్నోతి” ఇత్యాదిసమాసఘటక పదార్థంబులకు సంకలనంబు గలిగి విరుద్ధార్థంబగును. ఈయర్థంబునె, సూ “ద్వ్యేకయోర్ద్వివచనైకవచనే” అను సూత్రకారప్రయోగంబును “సరూపాణాంశేష ఏకవిభక్తావితీయత్యుచ్య మానేద్విబహ్వోరపి శేషః ప్రసజ్యేత” అను సరూపసూత్రస్థభాష్యప్రయోగాదులును దృఢపఱచుచున్నవి. భిన్నార్థస్థలంబున సంఖ్యావాచక పదంబులకు ద్వంద్వంబు నిర్వివాదంబుగా నుండవచ్చునందు రేని “శ్లో॥ ఏకద్వ్యేకరణేహేతూ। మహాపాతకపంచకే। తృణవన్మన్యతేకోప। కామాయుః పంచకారయః॥ అను నైషధకావ్యమునందలి పద్యంబులోఁ గోపము ఏకకరణమందు హేతువనియు, కామము ద్వికరణమందు హేతువనియు, అనఁగా, ఒక బ్రహ్మహత్యనే చేయుటకు గోపము కారణమనియు, సువర్ణస్తేయ గురుతల్పగమనములను రెండు మహాపాతకములను జేయుటకే కామము కారణమయు, లోభమైదుమహాపాతకములను జేయుటకుఁ గారణము గానఁ గోపకామములను దృణతుల్యములుగా లోభము చూచుచున్న పద్యార్థంబులో “కోపకామా” అను ద్వంద్వములో మొదటనున్న కోపము “ఏకద్వ” అను ద్వంద్వములో మొదటనున్న యేకశబ్దముతోను, తర్వాతనున్న కామము తర్వాతనున్న ద్విశబ్దంబుతోను యథాసంఖ్యముగా భిన్నభిన్నపదార్థంబులతో నన్వయించినందున నిచ్చట సంకలితసంఖ్యాప్రతీతిలేదు కాఁబట్టి యేల నాగేశపండితు లీకవిప్రయోగంబును నసాధువని యుపేక్షించినో యుత్తరంబు చెప్పవలయునని శంకింతురేని సావధానచిత్తంబునఁ జిత్తగింపవలయును.

సమాధానము

“ఏకద్వ” అను ద్వంద్వంబులోనున్న “ఒకటి” “రెండు” అను సంఖ్యలతో “కోపకామా” అనుద్వంద్వంబులోనున్న రెండుపదార్థములగు కోపకామములకుఁ గ్రమాన్వయము కుదురదని [illegible]

సూత్రస్థభాష్యకైయటవివరణములు తాత్పర్యమై యున్నది. కనుక న య్యవి యేకదేశంబుగా స్థాలీపులాకన్యాయంబున నుదాహరించుచున్నాఁడను. "ఆద్యన్తౌ టకితౌ" సమాసవిధేర్యోఽయం తత్ర సఙ్ఞాయతే క ఆదిః కోన్త ఇతి తద్యథా—"అజావిధనౌ దేవదత్త యజ్ఞదత్తౌ ఇత్యుక్తే తత్ర నజ్ఞాయతే—కస్యాజాధనా, కస్యావయ ఇతి భాష్యం॥ యద్యపి దేవదత్తస్య యజ్ఞదత్తస్య చాజా అవయశ్చ ధనమితి వాక్యేపి క్రమవ్యవస్థా నాస్తి తథాపి సమాసే సుతరాం నాస్తీతి ప్రతిపాదయితుం సమాస ఇత్యుక్తం, కైయటః॥ సుతరామితి, యతస్స సాహిత్యస్య నియమేన ప్రతీతిః, పృథగవస్థితిశ్చ, తత్రాపి చేత్ క్రమవ్యవస్థా కిము వక్తవ్యం సాహిత్యప్రతీతౌ అపృథగుపస్థితౌ చేత్యర్థః వివరణం॥ "దేవదత్తయజ్ఞదత్తులు అజావిధనులు" అన్న సమాసస్థలంబులో దేవదత్తయజ్ఞదత్తులిద్దఱలో నెవరివి మేకలో యెవరివి గొఱ్ఱెలో తెలియఁబడవని భాష్యము. దేవదత్తునకు యజ్ఞదత్తునకును మేఁకలును గొఱ్ఱెలును ధనమనునట్టి వాక్యమునందును యథాసంఖ్యము చెల్లదు గాన సమాసమందు సుతరాం క్రమాన్వయము లేదని కైయటము. ఈయభిప్రాయమునే వివరణకారులు నాగేశపండితులును సమ్మతించుచున్నారు. దేవదత్తయజ్ఞదత్తులు చరస్థిరాస్తులను బంచుకొనిరి యన్నచోట సాహిత్యమువలన సమాసవిశిష్టార్థముతో సమాసవిశిష్టార్థము సంబంధించునుగాని క్రమాన్వయము లోకమర్యాదననుసరించి కలుగదని గ్రంథకర్తల తాత్పర్యము. కనుకఁ గ్రమాన్వయము లేక దేవదత్తయజ్ఞదత్తు లుభయులును జరస్థిరాస్తులుభయములను భాగించుకొనిరి యన్న యర్థంబుతోఁచును అట్లే సీతారాములను భరతశత్రుఘ్నులు పూజించిరియన్న వాక్యంబునందుఁ గూడ సీతారాముల నుభయులను భరతశత్రుఘ్ను లుభయులు పూజించిరియన్న యర్థంబగుఁగాని సీతను భరతుఁడును రాముని శత్రుఘ్నుఁడుఁబూజించిరియనిక్రమంబు చెల్లనేరదు. ఈయర్థమే "ఆద్యన్తౌటకితౌ" అనుసూత్రమునొద్ద శేఖరమందు వా)

యఁబడినది. "యద్యప్యత్ర మిళితస్య నైకత్రాన్వయ ఇతిద్వంద్వేన ప్రాప్నోతి॥ తథాపిసమూహయో రన్వయబోధోత్తరం యథాసంఖ్యమితి సూత్రారంభ సామర్థ్యాత్పునః ప్రత్యేకమన్వయః లోకేత్వేవం రీత్యా ప్రయోగో సాధురేవేతిభాష్యేస్పష్టం" కావునఁ బ్రకృతమందును "కోప కామా ఏకద్వ్యేకరణే హేతూ" అనినచోటను "కోపకామా" అనిన ద్వంద్వముయొక్క విశిష్టార్థము "ఏకద్వి" అనినద్వంద్వముయొక్క విశిష్టార్థముతో నన్వయించును, "ఏకద్వి"అనుదాని విశిష్టార్థము ప్రకరణసందర్భ వశంబున మూఁడు(మహాపాతకములు) గాన సంకలనంబుచేయఁగాఁ గోపకామము లుభయములు గలిసి మూఁడు మహాపాతకములను జేయ హేతువులగుననిన యర్థంబగునుగాని కోపమొకదానిని (మహాపాతకమును) కామంబు రెండింటిని (మహాపాతకములను) జేయ హేతువులౌనని నక్రియాన్వయంబు రానేరదని శేఖరకారతాత్పర్యము. దేవదత్తుఁడునూఱురూప్యంబులును యజ్ఞదత్తుఁడు రెండునూఱులరూప్యంబులును నీయవలసియున్నపుడు దేవదత్తయజ్ఞదత్తు లుభయులును గలిసి "గర్గాశ్శతందండ్యంతాం" అనుచోటునందువలె నేసముదాయవాక్యపరిసమాప్తిన్యాయంబున మూఁడువందలరూప్యంబుల నీయవలసియుండిరియనిన లోకవ్యవహారముకలుగును. అచ్చటి ప్రకరణసందర్భవశంబున ఘనభాగంబుల న్యూనతాధిక్యంబులు తెలియును. అట్లే ప్రకృతంబునందును గోపకామంబులు మూఁడుమహాపాతకములు సేయుటకు హేతువులనినచోఁగూడ ఉచితత్వమునుబట్టి కోపము బ్రహ్మవధంబునకును, కామము సువర్ణస్తేయ గురుతల్పగమనంబులకును గారణములనిన యర్థంబుతోఁచును కాని కోపము ప్రతేక్యముగా మూఁడింటికి, కామము ప్రత్యేకముగా మూఁడింటికిని గారణములుగాలేవు. "శ్లో॥ కామఏష క్రోధఏష రజోగుణసముద్భవః" అను గీతావాక్యమునఁ గామము కోపము నెడి కార్యరూపంబునఁ బరిణమించుట జేసి "తదనన్యత్వ" న్యాయంబునఁ గోపము రూపాంతరముం బొందినకా

మమే కానఁ గాముంబు మూఁడుమహాపాతకంబులకును గారణంబైనను గోపంబారీతినిగా నేరదు. కనుకఁ గోపకామముల కార్యౌచిత్యమున ననుసరించి తాత్పర్యసమన్వయంబు చేసికొనవలయునని తోఁచుచున్నది. పూర్వోక్తకారణంబులచేత "ఏకద్వికరణే హేతూ" అనుచోటను సంకలనార్థంబు తప్పనందున "త్రయాణాంకరణే హేతూ" అనవలసియుండునని శేఖరకార తాత్పర్యమైనట్లు స్పష్టపడుచున్నది. ఇట్లుశాస్త్రార్థంబు నాలోచింపఁగా నవాంతసంఖ్యలకు సంకలనార్థంబులేని స్థలంబులందు శంకనొందక నిరంకుశంబుగా ద్వంద్వంబు నివ్వటిల్లునని స్పష్టపడుచున్నది. సాహిత్యరత్నాకరము దోషతరంగము, శ్లో॥ "పాథో వాహాపద త్రిసప్తదశదోర్గల్లశ్చవై?" అను శ్లోకమునొద్ద "త్రిసప్తదశదోర్గల్ల ఇత్యత్ర వింశతిదోరితివక్తవ్యే త్రిసప్తదశదో రిత్యపుష్టార్థం ప్రకృతానుపయుక్తార్థ॥ మపుష్టార్థంతదుచ్యతే ఇతిలక్షణాత్" అనియున్నది. "త్రిసప్తదశదోర్గల్లః" ఈస్థలమందు "ఇరువది" అన్నయర్థమును, మూఁడు, ఏడు, పది, అను మూఁడు సంఖ్యల సంకలనంబుచేసి చూపుచు నపుష్టార్థదోషంబునకే యుదాహరణముగా నీఁబడినది. చ్యుతసంస్కారంబునకు నుదాహరింపఁబడలేదు. ఇట, మూఁడు, ఏడు, సంఖ్యలు నవాంతసంఖ్యలలోనివి గావున సంకలనంబులో సమాసంబెట్లు గుదురునో సంశయింపవలసియున్నది, అట్టినిషేధము కేవలమును నవాంతసంఖ్యలకే ద్వంద్వము చేయునపుడు చెల్లును గాని యతీతసంఖ్యా సమభివ్యాహారస్థలంబున నిషేధంబు ప్రవర్తిల్లనేరదని తోఁచుచున్నది. ప్రకృతంబున నవాంతసంఖ్యాతీతమయిన దశసంఖ్యకూడ నున్నందున నట్టినిషేధము చెల్లదని ధర్మాంతర్యాణి తాత్పర్యమయినట్లు ధ్వనించును. కాన సంకలనార్థస్థలంబు కానిచోట్లను నవాంతసంఖ్యలకు ద్వంద్వంబుండవచ్చును.

1 ఏకద్విత్రిచతుష్పంచగుణాభ్యాసాందిషుక్రమాత్. వేదాంతపంచదశీ. పం. భూ.

2 ఏకద్విత్రిచతుష్పదానియుతతేర్దద్యః క్రమాదాతఙవె
६ యాతస్యాస్తుకరగ్రహేయదిచతుస్త్రిద్వ్యేంఘ్రిభిష్టోత్థితా }

కాలామృతము. ౧ బిం ३ బిం

4 ఖంభూశ్చతాః కుచసనోద్రిభవాః ఖశిఖోక్ష్ణ ష్టాద్రీందవోనవనవక్షి
తయో (౧౯౯) గ్గ్యకజో:—శబ్దశాస్త్రవిగంకుశ ప్రజ్ఞాధుర్యుండయిన
గణేశపండితునిప్రహలాఘవగ్రంథము. స్పష్టికరణాధికారము

5 బింబరవేర్ద్విద్వ్యశరతుః (౨౫౨౨) సంఖ్యా—సిద్ధాంతశిరోమ
ణి చంద్రగ్రహణాధికారము భాస్కరాచార్యప్రయోగము ఇతండు శబ్ద
శాస్త్రము గానివాండు శాస్త్రాంతరరతనంబున కుఁ గడవ్యాకరణమును
స్తుతించెను.

6 ఏకదశాద్యాదిభేదాస్స్యు రిద సాధారణ స్స్మృతా —భాస్కరాచా
ర్యకృతలీలావతి మిశ్రవ్యవహారము

7 ఏకద్వ్యాద్యా ది మూషావహాన మితిమహో బ్రూహి మే భూమి భుజః
లీలావతి: మిశ్రవ్యవహారము

8 ద్వ్యాద్యాంతరశ్వాశ్వానాం దశః నేస్యయామాంతరః—వేదాంత
చిత్రదీపము

లీలావత్యాదులలో గేవలసంఖ్యావాచకంబు గాకును ద్వంద్వంబున్నది.

1 అయేబాలేలీలావతి మతిమతి బ్రూహిసహితాన్ ద్విపంచ ద్వా
త్రింశత్త్రినవతిశతాష్టాదశదశ; లీలా. పరి.

2 చతురశ్రేద్విషట్కర్ణా భుజా స్త్ర్యశ్రేద్విషణ్ణవ—క్షేత్రవ్యవ
హారము. లీలావతి

3 ద్వ్యష్టైకాం గల శోకాదయస్ద్విసాః—ర్యసిద్ధాంతము స్పష్టాధి
కారము ఉక్తిమజ్యాప్రకరణము

ఇట్లు దిగంతవిశ్రాంత ప్రచండ పాండిత్య ప్రభాభాసురులై పండి
తలోకబాంధవులగు మహాసూరులు ప్రయోగించినసుకరసహస్రప్రయో

గంబులింకను బ్రవర్తిల్లుచున్నయవి. 47 వ పుటయందుయుక్తిప్రమాణంబులఁ బండితులు చెప్పవచ్చునని యున్నందున రూపసాధనవిషయములోఁ బ్రమాణపురస్సరముగాఁ గొన్నియుక్తియుక్తములైన యుక్తులనువచించి యీవ్యాసమును వ్రాసినాఁడను. ఈనాయుపన్యాసమ్మున న్యాయాభాసములోఁ జెనేని "తంసంతశ్శ్రోతు మర్హంతి। సదసద్వ్యక్తి హేతవః" అను కాళిదాసవచన న్యాయంబునఁ బండితులుపరామర్శించి పరమార్థప్రదర్శనమందు నాకుమార్గదర్శులగుదురుగాక!

ఇట్లు చిన్నవిం ను విబుధవిధేయబంధువు.

కల్లూరి వేంకటరామశాస్త్రి

23—9—12

ఆర్ట్సుకాలేజి.

ఉభయభాషాధ్యాపకపండితుఁడు.

రాజమహేంద్రవరము.

(ఇయ్యదిబందరుపురీవాసులు సర్వదా పండితగోష్ఠీపరాయణ బ్రహ్మశ్రీజంధ్యాల గౌరీనాథశాస్త్రులవారి కిశోరకోశంబుపై నీఁబడిన యభిప్రాయము. ఆపొత్తము తెలుఁగుభాషలో నున్నందునఁ నాంధ్రభాషలోనే యిదియు వ్రాయఁబడినది.)





శుభమస్తు.

5 ప్రమాదిసంవత్సర నిర్ణయపత్రిక.

—◯:o:◯—

ప్రమాదిసంవత్సర శబ్దంబునఁ బ్రమాదు లయిన యుద్దండ
పండితులకు దండంబు 1913.

—:o:—

ఈసంవత్సర నామధేయంబువిషయమయి మహానామధేయులు కొందఱు విద్యాపరిపూర్ణులను నిష్కారణంబుగా నవమానించుచుండ నయ్యది యాలకింపఁజాలక యీయుపన్యాసము నుపన్యసించుచున్నారము. ఈసంవత్సరపంచాంగములలోఁ బ్రమాదిసంవత్సర మని పెక్కురు దైవజ్ఞులు లిఖించియున్న యంశంబును, నట్టులు వ్రాసినంతమాత్రముననే కొంద ఱపూర్వవివేకులు తమపడగలపై నానుకొని యున్న జగాబుడ్లు మునింగిపోవునట్టి వట్టిదుష్కాలంబు సంభవించినది యని యులికిపడి లేచి కోపప్రకోపంబున బుసకొట్టుచు విద్యాపరిపూర్ణులపైని సైతము పలుకఱపుల (అనేకబోధనంబులనుగూడ) నుపయోగించిన విషయంబును, విద్వల్లోకంబునకు విదితంబే కదా! వడ్లగింజలోని బియ్యపుగింజవంటి యీయంశంబునకు నింతయట్టహాసంబు లేమికారణముననో తెలియక యున్నవి. "శ్లో॥ మహావివేకోమనుతే తృణం జగత్." అనుశ్లోకార్థకారణంబుననే యని స్పష్టపడుచుండగా నేమికారణంబుననని వేఱేయడుగ నేల? కేవలమును భటాటోపకర్తలు గాక యనుభవవేత్తలయిన వైయాకరణులు కుశాగ్రీయ బుద్ధిని బరిశీలించినచో 'బ్రమాదిశబ్దములో నిమిడియున్నందునఁ బ్రమాదీచశబ్దంబు వరిగింజవంటిదియు, ప్రమాదిశబ్దంబు వరిగింజలోని బియ్యపుగింజ వంటిదియునని నిశ్చయించి చెప్పుటకుఁ నెం

తమాత్రమును సందియంబు గానంబడదు. కాన సావధానచిత్తంబున నాలకింపఁగావిద్వాంసులు ప్రార్థింపఁబడుచున్నారు.సిద్ధాంత కౌముదియం దే స్వరప్రకరణ ప్రారంభమున "చౌ" అనుసూత్రము క్రిందను వ్రాయఁబడిన "అతద్ధితఇతి వాచ్యం" అనెడి వార్తికంబు తరువాతను నిర్దిష్టంబులయిన "దాధీచః, మాధూచః" అనురూపంబుల నిరుమించుగా న ర్వప్రక్రియాంశంబందును నీప్రమాదీచశబ్దంబు పోలియున్నది. సుబంతంబైన దధిశబ్దంబుగాని మధుశబ్దంబుగాని యుపపదంబైనచో "ఋత్విగ్ద ధృక్" అనెడి సూత్రంబు, అంచ్ధాతువుపైని క్విన్ ప్రత్యయంబురాఁగా నలోపనుమాగమ సంయోగాంతలోపాదులు గలిగి "దధ్యఙ్, మధ్వఙ్" అను శబ్దంబులు ప్రథమావిభక్తియందు "ప్రత్యఙ్" అను శబ్దంబునుబోలె నుండునుగదా! పిదప సంబంధార్థంబునందు, అణ్ ప్రత్యయంబురాఁగా (1) దధి + అచ్ + అ (2) మధు + అచ్ + అ. అని యుండు. ఇట్లు, అంతర్వర్తియైన క్విన్ ప్రత్యయమునుబట్టి నకారలోపంబు రాఁగా భసంజ్ఞయున్నందున, అకారలోపంబును నంత్యాచ్చులకు దీర్ఘంబును "అచః। చౌ॥" అను సూత్రద్వయంబునఁ గ్రమంబుగ వచ్చుచో నాదివృద్ధిగలిగి "దాధీచః। మాధూచః। అను రూపంబులు సిద్ధాంతకంబుగా నుండవచ్చును.

అట్లై ప్రకృతంబునను, "నిగాదో నిగదే! మాదోమద ఉద్వేగే ఉద్భమే." అను నమరకోశంబున నయినమాదమదశబ్దంబులలో నేదిపైనైనను మత్వర్థీయము చేసినచో "మాదీ, మదీ" అను రూపంబులు క్రమంబుగానగును. సహజంబుగా మదీ ధాతువునకే ప్రమాదార్థమున్నను, అగ్నియందలి దహనప్రకాశశక్తులను నింధనంబు ప్రజ్వలింపఁజేసినట్లు ద్యోతకంబగు ప్రశబ్దంబు ధాత్వర్థంబగు ప్రమాదంబును స్ఫుటీకరించుటమాత్రమేగావున మాదాదిశబ్దంబులకే ప్రమాదార్థంబుకలిగి మాదీత్యాది శబ్దంబులకు ప్రమాదవంతుఁ డర్థంబగును.

బొంబాయిరీవర్లోఁగూడమాద్ = అని యర్థంబులు చూపఁబడినవి. "మా దినమంచతి" అను నర్థంబున మాద్యజ్ ఇత్యాదిరూపంబులగు మాద్యజ్ శబ్దంబునకు ప్రమాదవంతునిఁ బొందునదియనిన యర్థంబు గాన బ్రత్యాసత్తివశంబునఁ బ్రమాదవంతుని బొందునది తిరిగి ప్రమాదమే యర్థమై మాద్యజ్ శబ్దము మాదశబ్దంబునకు పర్యాయశబ్దంబగును. ఇట్లు స్వాపతేయశబ్ద స్వశబ్దాదులు సంస్కృతభాషలో పునరావృత్తినర్థము చెప్పచోఁ బర్యాయపదంబులగుచున్నవి. స్వ=ధనము. స్వపతి=ధనపతి స్వాపతేయము=ధనము. ఇట "పథ్యతిథి" అను సూత్రమున ధనపతి యందు సాధువైనదియన్న వ్యుత్పత్తిని బ్రత్యాసత్తివశంబునఁ దిరిగి ధనమే యర్థమయ్యెను. ఇట్లే మాద్యజ్ శబ్దంబునకు ప్రమాదమర్థంబు గాన "మాదీచి ప్రాయేణభవతి" ఇత్యాద్యర్థంబులయందు, అనఁగా నీ సంవత్సరంబు ప్రమాదమందుఁ దఱచుగా నుండునన్న యర్థమందు 'ప్రాయభవః" అను సూత్రంబున, అణ్ ప్రత్యయంబున భ సంజ్ఞగలిగి, అకారలోప చాదిర్ఘాదివృద్ధులచే మాదీచపదంబగు. పిదప, అర్థస్ఫుటత్వముకొఱకుఁ బ్రశబ్దంబుఁ జేర్పఁగాఁ బ్రమాదీచశబ్దంబు సిద్ధంబగును. ప్రశబ్దంబును దరువాత చేర్చినందున, అణ్ణిమిత్తకంబైన యాదివృద్ధి ప్రశబ్దంబునకు రాలేదు.

అథవా, "శమిత్యష్టాభ్యోఘినుణ్" అను సూత్రంబున తాచ్ఛీల్యాద్యర్థకఘినుణ్ ప్రత్యయాంతమయిన ప్రమాదిశబ్దంబు నకారాంతంబై యుండు. ప్రమాదిన మంచతి యనెడు నర్థమందు, ఋత్విక్సూత్రంబున కిన్ ప్రత్యయంబు వచ్చి నమాగమాద ద్యబులుగలుగఁగా ప్రత్యజ్ శబ్దంబువలె ప్రమాద్యజ్ శబ్దంబు సిద్ధించును. (ప్రమాదశీలునిఁ బొందునది యని యర్థము.) పైనఁజూపిన స్వాపతేయ శబ్దంబునంబలెఁ బ్రత్యాసత్తి న్యాయంబునఁ బ్రమాదశీలునిఁ బొందునది ప్రమాదశీలమేయర్థమగును. ప్రమాద్యక్ అస్యాస్తి యనునర్థమందు "అర్శఆది

భ్యోచ్" అను సూత్రంబున అచ్ ప్రత్యయంబు చేయఁగా క్విప్ ప్రత్యయనిమిత్తకంబైన సకారలోపంబును భ సంజ్ఞంబట్టి యకారలోపమును చొప్పించుటను సిద్ధింపఁగా ప్రమాదీచ శబ్దంబు ఘంటాఘంటంబుగా విజృంభించుచుండు.

కాన నేప్రమాదశీలుఁడనిన యట్టి శాస్త్రీయార్థమును శ్లో॥ నిత్యం ప్రమాదశీలత్వాత్ ప్రమాచస్తుగీయతే। నిత్యం ప్రమాదశీలశ్చ అనాచారరతస్తథా" ఇత్యాదివృద్ధహారీతాద్యాది వచనంబులు ధ్రువపఱచుచున్నవి. ఇట్లు ప్రమాదీచ శబ్దంబు తనగర్భంబులో నిమిడియున్న ప్రమాదిశబ్దంబునకుఁ శర్యాయపదంబుగానుండి, ఏకార్థమునే బోధించుట కరతలామలకంబుగాఁ గానిపించుచున్నది. ఇట్టి శబ్దప్రయోగంబులింక నెవ్వియైనఁ గలవాయని శంకింతురేనివిచుండు. ఇట్టియుద్ధతుల ప్రకరణమునందు రఘోద్ధతావృత్తమేరమ్యంబని మెంచి, అట్టివేయుదాహరణముగాఁ జూపుచున్నారము.

శ్లో॥ కీదృశాప్యతిధనార్జనేన యః! స్వాపతేయపతిభావమేత్యసౌ।
పూరుషోత్తమరిపూరుషోత్తమో దృగ్గిరీశ్వర సదృగ్గిరీశ్వరః॥

అర్థము॥ కీదృశాపి=ఎట్టిదైనను, అతిధనార్జనేన=ఎక్కుడు ధనసంపాదనమును, యః=ఎవండు, స్వాపతేయపతిభావం=ధనపతిత్వమును, ఏతి=పొందుచుండునో, అసౌ=ఇతఁడు, పూరుషోత్తమరిపుః=విష్ణుస్పర్థియును, రుషా=కోపమున, ఉత్తమోదృక్=గొప్పతామసదృష్టిగల, గిరీశ్వరసదృక్=శివునితో తుల్యుఁడును, గిరి=సరస్వతియందు, ఈశ్వరః=పతియును, అగును॥ "స్వామీశ్వర" అనుసూత్రమున గిర్ శబ్దమునకు సప్తమి॥ ఏవిధముననైన ధనమార్జించి ధనపతియయ్యెనేని యతఁడే హరిహరబ్రహ్మలతో ధనగౌరవంబునంజేసి తులఁదూగువాఁడని భావము.

ఈశ్లోకంబున స్వాపతిశబ్దంబు మీఁదనే స్వాపతేయశబ్దంబు పుట్టుచుండఁగ

ర్ఘభూత మైనస్వాపతిశబ్దంబుయొక్క యర్థమునే స్వాపతేయపతిశబ్దంబు తిరుగుడుగాఁ జెప్పినదిగాని యందునఁ గ్రొత్తవింతలేమియు లేవుగదా! అట్లే ప్రమాదిశబ్దంబును తనలో నిముడ్చుకొని ప్రమాదీచశబ్దంబు ప్రమాదశీల మనిన యాయర్థమే చెప్పినందున రెండుపదంబులును స్వపతి స్వాపతేయపతిశబ్దంబులువోలె పర్యాయపదంబులుగా నుండందగు. కనుకనే "పరీధావి ప్రమాదినౌ" అని ప్రమాదిశబ్దంబు గ్రంథంబులయందు వాడఁబడినది. ఈరెండింటిలో నొక్క భేదము మాత్రము గలదు. ఈచైత్రమాసము మొదలు ప్రమాదీచశబ్దంబు తనప్రకృతిజ్ఞానాదులను దెలియనీక యాఁకితేఁకిన పండితులను సహితము పొల్లుతో గఱుగఱు మైనవరిగింజవలె మహాకృత్రిమత్వంబున గొంతుకం బడి చిక్కులు పెట్టుచున్నది. ప్రమాదిశబ్దం బన్ననో, దంచి పొల్లుతీసి చేతికందించిన బియ్యపుగింజవలె స్వార్థదానంబున ధారాళంబై యానందము గలిగించుచున్నది. మహాజనులారా! స్వచ్ఛమయిన బియ్యపుగింజ వాడఁదగినదో గఱుగఱు వరిగింజ వాడఁదగినదో! యాలోచింపుఁడీ!! ఇపుడు బియ్యపుగింజవలె స్ఫుటార్థం బైనప్రమాదిశబ్దంబు పంచాంగంబు లంటచ్చినందులకుఁ గదా యింత బహు నిందకు విద్యాపూర్ణు లాస్పదమైరి. ఏమిరా! కలికాలకాలుష్యము!! పోనిండు. కొందఱు పురుషపుంగవులను గఱుగఱు వరిగింజలనే నమలనిండు, మ్రింగనిండు, అఱిగించుకొననిండు. ఎవరి జీర్ణశక్తులెంతటివో యెవరికిఁ దెలియును? వారి వారి పూర్వపుణ్యవశంబున రాలు తిని జఠరంబున భస్మీపటలంబు గావించుకొనువారు లేరా? కాని పిలువని పేరంటంబునకు వచ్చి బియ్యము వాడుకొంట మంచిదిగాదు సుఁడీ! వడ్లే వాడుకొనుఁడీ! వడ్లే వాడుకొనుఁడీ? యని చాటించుట యెందుకు? విద్యాపూర్ణులయందు నింకను ప్రకృతంబున కనవసర మైన లోపంబు లేవేవో మోపఁబడినవిగాని యయ్యవి శ్లో॥ శ్రుతిశ్చభిన్నా స్మృతయశ్చభిన్నా। మహామునీనాం మతయశ్చభిన్నాః॥ అను న్యాయం

బునఁ బరమార్థంబు బహువిధంబులం భాసిల్లుచుండుంగాన నిప్పట్టున స
మాధానంబున కవసరయోగ్యంబులు కావు. 'విరోధికృత్' సంవత్సరం
బునకు "రోధకృత్" అని గ్రంథంబులయం దున్నను నారీతిని వాడితి
మా? ప్రమోదూత మొదలగుసంవత్సరములకు ప్రమోదాది శబ్దంబులు
గ్రంథంబులయందుండఁగా నట్లు వాడుచుంటిమా? కానఁ బ్రమాది
యనఁగూడ దని కొంద ఱందు రేని వినుండు. 'రోధకృత్' అను శబ్దం
బునకు ద్యోతకం బయినవిశబ్దంబు లేనందునను ప్రమోదాది శబ్దంబుల
యందు వర్ణలోపాది వికారంబు లుండినందునను ముఖ్యార్థముయొక్క
స్ఫుటత్వము కాలేదు. కాన వాడఁగూడదు. ప్రమాదిశబ్దంబున కట్టి లో
పంబు ప్రకృతమున రాలేదు. 'ప్ర' శబ్దంబును విడనాడి 'మాది' సంవ
త్సర మని గాని యన్న-చో నప్పుడు పోలిక చెప్పం దగు. ఒకవేళ ప్ర
మాది శబ్దంబుకంటె ప్రమాదీచ శబ్దం బాబాలగోపాలము ప్రసిద్ధంబు
గాన నదియే స్వీకార్యం బందు రేని, మంగళవార మనియు, శుక్రవార
మనియు సర్వవర్ణప్రసిద్ధంబులు గావా? అంత మాత్రమున సంధ్యావంద
నాదిక్రియాకలాపములో "మంగళవారే' శుక్రవారేయని చెప్పుచుంటిమా?
అక్షయసంవత్సర మని వాడుకలో నున్నను శ్లో॥ అబ్దేషు క్షయ
వత్సరోన శుభకృత్సత్కో బ్దసంధాత థా॥ అని గ్రం
థంబులలో నున్నట్లు వైదికక్రియలలో క్షయసంవత్సరమనియే వాడు
చుండ లేదా? కానఁ బ్రమాదీచ సంవత్సరపదములోని ప్రమాది శబ్ద
విచారణము వరిగింజలోని బియ్యపుగింజ విచారణవోలె హాసాస్పద
మైనది గాన నీనిని గొండంతగాఁ జేసికొని వైదికవిద్య లంతరించుచున్న
యిక్కాలములోఁ బరకపాటున నింకను గొందఱు సంస్కారు లుం
డఁగా సంతోషింపక తెలిసీ తెలియని ధోరణులచే వారి నవమానిం
చుట తగదనియు, ఇంత మాత్రమున వైదికాచారంబునకు లోపంబు
రాలే దనియు నెఱుంగునది. మ॥ రా॥ శ్రీ॥ లు నిడమర్తి జలదుర్గా

ప్రసాదరావుగారు, రావుబహదూర్ చిత్రపు వేంకటచలం పంతులు గారు, వేలూరి వెంకట్రామయ్యగారు, కనపర్తి శ్రీరాములుగారును మొదలగు గొప్పగృహస్థులు పీఠస్థ శ్రీ శంకరాచార్య స్వాములవారి చేత నైదుగురు వైదికసంస్కారులను పంచాయతిగా నీపురమందు నేర్పఱిపించి వైదికవిషయమైన ధర్మసందేహములు గలిగినప్పు డావైదిక సంస్కారుల సాహాయ్యంబున, చక్కదిద్దించుటకు యత్నించుచుం డఁగా నట్టిసమయంబున నీపురమందలి కొందఱు సంస్కారులు తమ పూర్వార్జితాధికారము నైదిగురిపాలు చేయుచున్నట్లు భావించి యట్టియేర్పాటులు సాగనీక యొక మిట్టమధ్యాహ్నంబున కొవ్వూరు నకు రేవుదాటించి శ్రీస్వాములవారి నంతర్ధానము నొందించిరఁట. కట్టిపెత్తనంబుమీఁదఁనా వైదికాచారంబులు వర్ధిల్లుట? ఈరాజ మహేంద్రవర ప్రారబ్ధమేమోకాని మొదటి నుండియు కంబళిలో భుజించుచు "సూది బెజ్జమంత నోరును, ఆకసమంత యాకలియు" నన్నట్టు లేకచ్ఛత్రాధిపత్యము చేసి శ్లో॥ భజే సామ్రాజ్య దీక్షితం అన్నట్లు సరస్వతీ సామ్రాజ్య దీక్షితులని భజింపఁదగి యమాయికు లైన గొప్పసంస్కారులం గూడ వంచించి ప్రాయశ్చిత్తంబు చేయింప యత్నించుచుండు. అట్టి పెత్తనంబుననే వైదికవిషయంబులలో నీపురం బున కింత ప్రాయశ్చిత్తగతి పట్టినది. ఇట్టిసద్గతులం బట్టియే యీపురం బున సకల వైదికధర్మంబులు సర్వమంగళం బగుచుండఁగాఁ బ్రమాది సంవత్సర మన్నసుశబ్ద ప్రయోగమాత్రంబుననే యట్టి యాచార భాగ్యంబునకు భగంబు కలుగునా? ఎంత మాత్రమును భంగంబు గలుగనేరదు. సదాచార సంపన్నులారా! తిరుగుడర్థంబును జెప్పి క్లిష్టంబైన ప్రమాదీచ శబ్దంబుకంటె ప్రథమాతిక్రమణే కారణాభా వాత్" అను న్యాయంబున ప్రమాది శబ్దంబె ప్రథమసోపాన స్థానీ యంబై పండితాదరణీయ మైన దని యిట్లు కరతలామలకంబుగాఁ

గనఁబఱచినను సందియం బుండి యెవ్వరేని సభను గోరుకురేని యట్లు సభకు సాగివత్తుమన్న వారి కింకను చెప్పఁగలము. సాగిరామన్న వారికో యిదియే చాలు నని యాదరంబుతో విన్నవించు చున్నారము.

ఇట్లు విన్నవించు విధేయుఁడు
కల్యాణవాణీమణీమండితదశదిశాస్త్రి,
కన్నేపల్లి వేంకటసీతాపతిశాస్త్రి

6 కాళీయశబ్ద నిర్వచనము

31—12—1916

—:o:—

బ్రహ్మశ్రీ కల్లూరి వేంటరామశాస్త్రి కృత కాళీయశబ్ద నిర్వచనంబు

(కాళీయుఁడు భుజంగమూర్తి యగుటంజేసి భుజంగప్రయాత వృత్తం బుననే యాతని నిరుచ్యమాన నామమ్ము ముందు పొందుపఱు చుట న్యాయ్యంబని యెంచి తద్భయనివారకుండైన శ్రీకృష్ణుని నామంబు మంగళార్థముః పూర్వము గాఁగ నట్టులొనర్పఁబడుచున్నయది).

(కాలీయశబ్దమందు దీర్ఘోచ్చారణ క్రమము శాస్త్రీయమా? అశాస్త్రీయమా? అని విచారింపఁబడు)

భుజంగ ప్రయాతవృత్తము—శ్లో॥ సకృష్ణోరసం దూషితం యా మునాయా। భుజంగప్రయాతేర సజ్ఞానపీస్యాత్। అధీనూషితంతస్య కాళీ యునాధః। ప్రగేతుం భుజంగ ప్రయాతే మనామ॥

అర్థము:—శ్రీకృష్ణమూర్తి తనమూలమున, నేసర్పము యొక్క ప్రయాణముగలుగంగ, దూషితమైన యమునానదీ జలామృతమ్మును రసజ్ఞులను ద్రాగంగజేసెనో! యజ్ఞానంబున దూషితమైనట్టి యాసర్పగ్రామణి కాళీయనామమ్ము నీభుజంగ ప్రయాతవృత్తమునఁ బొందుపఱుప నభ్యసింతుముగాక!!

ఆనందగోష్ఠీ సుధీమణులారా!!

యమునానదినుండి భగవంతునిచే బహిష్కరింపఁబడిన కాలసర్పముయొక్క సంజ్ఞాపదంబు కాళియశబ్దముగాని దీర్ఘమధ్యమగు కాళీయశబ్దము గాదనియు, అందుననే యాప్టెనిఘంటువునందు హ్రస్వమధ్యముగా వ్రాయఁబడిన దనియుఁ గొందఱు ధీమంతులు ఘోషించుచుండెదరు. ఆధునికమైన పూర్వోక్తనిఘంటువునందుఁ బైశబ్దములోని ద్వితీయవర్ణము హ్రస్వముగా వ్రాసినంతమాత్రమున దీర్ఘయుక్తము గూడదనుట యాలోచింపఁగా నంత తృప్తికరమైన యుక్తిగాఁ గానిపింపదు. ఆ నిఘంటువునందును గొన్నిశబ్దములందు 'గొంత వ్యుత్పత్తిపక్షముసూచింపఁబడియు, నీశబ్దము నొద్దమాత్రమవ్యుత్పత్తిపక్షమే యంగీకరింపఁబడి నిశ్శబ్దమవలంబింపఁబడినది హ్రస్వమధ్యమగు కాళియశబ్దమే శిష్టప్రయోగమని వాదించువారలు సైతము శ్లో॥ "సంజ్ఞాసుధాతురూపాణి। ప్రత్యయాశ్చ తతఃపరే। కార్యాద్విద్యాదనూబంధమే తచ్ఛాస్త్రముణాదిషు" అను వచనమునం జేసియు "సంజ్ఞాసుధాతు రూపాణీతితు, అనాది శిష్టప్రయోగసాధనే ఉపాయమాత్రమ్, నత్వాధునికక్రియమాణ సంజ్ఞాను గ్రాహకమితిభావః॥ అనెడి ఋశిక్ సూత్రస్థమైన భాష్యప్రదీపోద్యోతమునం జేసియు, నాశబ్దమును నించుకంతైనను వ్యుత్పత్తి పక్షంబునకు వశవర్తింజేసి కాళీయశబ్దము శాస్త్రవాసనా దూరవర్తియని ఋజువుచేసినచో నపుడు "సమానేచార్థే శాస్త్రాన్వితోఽ శాస్త్రాన్వితస్య నివర్తకో భవతి। తద్యథా, దేవదత్తశబ్దో దేవదిణ్ణశబ్దం నివర్త-